శ్రీహర్ష నైషధము

ఆరవ సంపుటము

తెలుగు వ్యాఖ్యానం

శ్రీ ఉడాలి సుబ్బరామశాస్త్రి, ఎం. ఏ.,
రిటైర్డ్ ప్రిన్సిపాల్, వైదిక సంస్కృత కళాశాల, నెల్లూరు



ప్రచురణ

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి
కళాభవన్ - సైఫాబాదు,
హైదరాబాదు-4

SRI HARSHANAISHADHAM - Volume VI (Containing 16th, 17th, 18th and 19th Sargas) - A Sanskrit classic by Sri Harsha of 12th Century A. D. with Telugu commentary by Sri Udali Subbarama Sastry, Retd. Principal Veda and Sanskrit College, Nellore, Andhra Pradesh.

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి
హైదరాబాదు-500 004

ప్రచురణ : 342

ప్రథమ ముద్రణ : 1983

ప్రతులు : 1000

వెల: రూ. 20-00

ప్రతులకు :

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి
కళాభవన్, సైఫాబాద్,
హైదరాబాద్-500 004

ముద్రణ :

పద్మావతీ ఆర్ట్ ప్రింటర్స్,
హైదర్‌గూడ, హైదరాబాద్-500 001

Paper used partly for the Printing of this book was made available by the Government of India at Concessional rate,

తొలి పలుకు

ప్రసిద్ధమైన సంస్కృత గ్రంథాలలోని మూలస్వరూపాన్ని తెలుగు పాఠకులకు పరిచయం చేయాలనే ఉద్దేశంతో అకాడమీ ఇంత వరకు కొన్ని పుస్తకాలను ప్రచురించింది. మృచ్ఛకటికం, ఉత్తరరామ చరిత్ర, ముద్రారాక్షసం, ఆంధ్రరసగంగాధరం లాంటి పఠనీయ గ్రంథాలకు పండితులచే అర్థ తాత్పర్యాలూ, విశేషాలూ వ్రాయించి అందించింది. సంస్కృతంలో బాగా వ్యాప్తిలోనికి వచ్చి తెలుగులో కావ్యాలుగా అవతరించిన గ్రంథాలు అనేకం. జిజ్ఞాసువులకు మూలం లోని ఆంతర్యాన్ని, అది వేసుకున్న తెలుగు వేషాన్నీ తెలుసుకొని తులనాత్మకంగా పరిశీలించవలసిన అగత్యం ఉంటుంది.

ఈ ప్రణాళికను అనుసరించి నెల్లూరు వైదిక కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఉడాలి సుబ్బరామశాస్త్రిగారు శ్రీహర్షుని నైషధానికి తెలుగు అర్థతాత్పర్యాలు సమకూర్చి అకాడమీకి అందించినారు. ఇంత వరకు శ్రీహర్ష నైషధం ఐదు సంపుటాలుగా వచ్చింది. మొదటి సంపుటంలో 1,2,3 సర్గలకు, రెండవ సంపుటంలో 4,5,6 సర్గలకు, మూడవ సంపుటంలో 7,8,9 సర్గలకు, నాల్గవ సంపుటంలో 10,11,12 సర్గలకు, ఐదవ సంపుటంలో 13,14,15 సర్గలకు లఘువ్యాఖ్యానం (మూలశ్లోకం, పదవిభజన, అర్థము, విశేషము, సమాసములు, భావము) ఉన్నది. ఇప్పుడు 16,17,18,19 సర్గలతో ఉన్న ఆరవ సంపుటాన్ని అందిస్తున్నాము. ఇక మిగిలిన సర్గలను త్వరలో పాఠకులు అందుకుంటారు.

శ్రీనాథుని శృంగారనైషధంవల్ల తెలుగు కవితా ప్రపంచంలో విశేష ప్రాచుర్యాన్ని పొందిన శ్రీహర్షుని నైషధం విద్వదౌషధం గానూ, రసకోశంగానూ వాసికెక్కింది. శ్రీహర్షుని నైషధానికి చక్కని వ్యాఖ్యానం తెలుగులో వెలయించిన శ్రీ ఉడాలి సుబ్బరామ శాస్త్రిగారికి అకాడమీ కృతజ్ఞతలను సమర్పించుకుంటున్నది.

హైదరాబాదు.
తేదీ 19-6-1983

ఇరివెంటి కృష్ణమూర్తి
కార్యదర్శి

శ్రీహర్ష నైషధము

షోడశ సర్గ

శ్లో. వృతః ప్రతస్థే స రథై రథో రథీ
గృహాన్ విదర్భాధిపతే ర్ధరాధిపః,
పురోధసం గౌతమ మాత్మవిత్తమం
ద్విధా పురస్కృత్య గృహీతమఙ్గలః. 1

ప. వి. వృతః - ప్రతస్థే-సః - రథైః- అథో - రథీ -గృహాన్-విదర్భాధిపతేః- ధరాధిపః - పురోధసం - గౌతమమ్ - ఆత్మవిత్తమం - ద్విధా - పురస్కృత్య - గృహీతమఙ్గలః.

అర్థము: అథో = అలంకరణములైన పిదప, గృహీతమఙ్గలః - గృహీత = గ్రహింపఁబడిన, మఙ్గలః=శుభసంప్రదాయములు గల్గిన, రథీ=రథము గల్గిన, సః=ఆ, ధరాధిపః=నల మహారాజు, ఆత్మవిత్తమం=ఆత్మ తత్త్వమునుఁ తెలిసిన వారిలో శ్రేష్ఠుడైన, గౌతమం=గౌతమ మహర్షి యను, పురోధసం = పురోహితుని, ద్విధా = రెండు విధములుగా, పురస్కృత్య=పూజించియు; ముందు నుంచికొనియు, రథైః=రథము లతో అనగా రథములయందలి పురుషులతో, వృతః=చుట్టఁబడినవాడై అనగా కూడినవాడై, విదర్భాధిపతేః=విదర్భరాజగు భీముని యొక్క, గృహాన్=భవనములను గూర్చి, ప్రతస్థే=బయలుదేరెను.

సమాసములు :

రథీ—రథః అస్య అస్తీతి=రథీ.

విదర్భాధిపతేః-విదర్భాణా మధిపతిః=విదర్భాధిపతిః, తస్య=విదర్భాధిపతేః.

ఆత్మవిత్తమం-ఆత్మానం వేత్తీతి=అత్మవిత్. అతిశయేన ఆత్మవిత్=ఆత్మవిత్తమః, తం=ఆత్మవిత్తమం.

గృహీతమఙ్గలః-గృహీతం మఙ్గలం యేన సః=గృహీతమఙ్గలః

భావము :

ఇవ్విధముగా నలున కలంకరణ విధి పూర్తియైనది. తర్వాత సంప్రదాయము ననుసరించి మంగళకృత్యములు గూడ జరుపబడినవి. పిదప రథికుడైన ఆ నలమహారాజు తత్త్వవేత్తలలో నగ్రగణ్యుడైన గౌతమమహర్షియను పురోహితునిఁ బూజించి, ముందు నుంచికొని, విదర్భరాజగు భీముని భవనములకు, రథములతోఁ గూడి బయలుదేరెను. ॥1॥

శ్లో. స్వభూషణాంశు ప్రతిబింబితైః స్ఫుటం
భృశావదాతైః స్వనివాసిభి ర్గుణైః,
మృగేక్షణానాం సముపాసి చామరైః
విధూయమానైః సవిధుప్రభైః ప్రభుః. 2

ప. వి. స్వభూషణాంశు ప్రతిబింబితైః-స్ఫుటం-భృశావదాతైః - స్వనివాసిభిః-గుణైః-మృగేక్షణానాం-సముపాసి-చామరైః-విధూయమానైః - సవిధుప్రభైః-ప్రభుః.

అర్థము: సః=ఆ, ప్రభుః=నలమహారాజు, స్వభూషణాంశుప్రతిబింబితైః-స్వ=తనవైన, భూషణ=ఆభరణములయొక్క, అంశు=కిరణముల యందు, ప్రతిబింబితైః = ప్రతిఫలించినవియు, విధూయమానైః = విసరబడుచున్నవియును, విధుప్రభైః=చంద్రుని కాంతివంటి కాంతి కల్గినవియు, మృగేక్షణానాం=లేళ్ల కన్నులవంటి కన్నులుగల స్త్రీలకు సంబంధించినవియునగు, చామరైః=వింజామర లనెడి, భృశావదాతైః; భృశ=మిక్కిలి, అవదాతైః = తెల్లనివియును, అతిశుభ్రము లైనవియును,

స్వనివాసిభిః=తనయందు నెలకొనినవియును, కావుననే, స్వభూషణాంశు ప్రతిబింబితైః- స్వ=తనవైన, భూషణాంశు = ఆభరణ కిరణముల యందు అనగా కిరణములతో కూడిన మణులయందు, ప్రతిబింబితైః= ప్రతిఫలించిన, గుణైః=నలుని శ్రుతము, శీలము మున్నగు గుణములచే, సముపాసి= సేవింపబడెను, స్ఫుటం=స్పష్టము.

వి. భూషణ మణులయందుఁ బ్రతిఫలించిన చామరముల యందు స్వామి సేవకై యావిర్భవించిన తన శీల సౌందర్య గుణత్వము నుత్ప్రేక్షించుట వలన నుత్ప్రేక్ష. వ్యంజకమగు స్ఫుటశబ్ద ప్రయోగముచే నది వాచ్యము.

సమాసములు :

స్వభూషణాంశు ప్రతిబింబితైః :- స్వస్య భూషణాని=స్వభూషణాని, స్వభూషణానా మంశవః=స్వభూషణాంశవః, స్వభూషణాంశుషు ప్రతిబింబితాః=స్వభూషణాంశు ప్రతిబింబితాః, తైః=స్వభూషణాంశు ప్రతిబింబితైః.

స్వనివాసిభిః : స్వస్మిన్ నివసన్తీతి స్వనివాసినః, తైః=స్వనివాసిభిః.

భృశావదాతైః : భృశ మవదాతాః=భృశావదాతాః, తైః=భృశావదాతైః.

మృగేక్షణానాం : మృగస్య ఈక్షణే ఇవ ఈక్షణే యాసాం తాః= మృగేక్షణాః, తాసాం మృగేక్షణానాం.

విధుప్రభైః : విధోః ప్రభేవ ప్రభా యేషాం తే=విధుప్రభాః, తైః విధుప్రభైః.

భావము :

ఆ నలమహారాజునకు తొడిగిన భూషణముల యందు మృగేక్షణలగు పరిచారికలు విసరునట్టి చామరములు ప్రతిఫలించుచున్నవి. అవి చంద్రునివంటి ధవళప్రభలతో నొప్పుచున్నవి. భూషణములయందు ప్రతిబింబించిన యా పరిశుభ్రములగు తెల్లని చామరములు, నలుని యంతరంగమున నుండి యాతని

శరీరమునందలి యాభరణములలోఁ బ్రతిఫలించిన శ్రుతశీలాది గుణములుగా నాతని సేవించుచున్నవో యని భావింపబడినది. అనగా నా తెల్లని చామరము లాతని స్వచ్ఛములగు గుణములుగా భావింపబడినవి. అట్టి చామరముల రూపముగ నాతని శ్రుతశీలాది గుణము లాతనిని సేవించుచున్నవో యని భావము. ॥2॥

శ్లో. పరార్థ్య వేశాభరణైః పురస్సరైః
సహాఽఽజిహానే నిషధావనీభృతి,
దధే సునాసీర పదాభిధేయతాం
స రూఢిమాత్రా ద్యది వృత్రశాత్రవః. 3

ప. వి. పరార్థ్యవేశాభరణైః - పురస్సరైః-సహ- ఆజిహానే - నిషధావనీభృతి- దధే - సునాసీర పదాభిధేయతాం - సః - రూఢిమాత్రాత్ - యది - వృత్రశాత్రవః.

అర్థము: నిషధావనీభృతి=నిషధ దేశపు ప్రభువైన నలుడు, పరార్థ్యవేశాభరణైః - పరార్థ్య=శ్రేష్ఠములైన, వేశ=వస్త్రములు మున్నగువానిని, ఆభరణైః=కిరీటములు, కడియములు మున్నగు భూషణములను ధరించిన వారును, పురస్సరైః=ముందు నడచువారును అగు వరపక్షమునకుఁ జెందిన జనులతో, ఆజిహానే సతి=పోవుచుండగా, సః=ఆ ప్రసిద్ధుడైన, వృత్రశాత్రవః=వృత్రాసురుని శత్రువైన యింద్రుడు, రూఢిమాత్రాత్=సముదాయశక్తిచే, సునాసీర పదాభిధేయతాం- సు=శ్రేష్ఠులైన, నాసీర=ముందు నడచువారు కలవాడను నర్థ మొసంగెడి, పద=పదమునకు, అభిధేయతాం=వాచ్యముగా నుండుటను, యది దధే=ధరించెనో యనునట్లుండెను. కాని యోగముచే ననగా నవయవ వ్యుత్పత్తిచే సునాసీర శబ్ద వాచ్యత్వమునుఁ బొందలేదు. ఏల యనగా- శోభనాః నాసీరాః యస్య సః-యను యోగముచే సునాసీరశబ్దము నలునికే వర్తించును. కాని యింద్రునకు వర్తించదు. ఆ ఇంద్రునకు శోభననాసీరత్వము లేదు. కావున సునాసీరశబ్దము అశ్వకర్ణాదిశబ్దముల వలె రూఢితోడనే యనగా శోభననాసీరత్వమను నర్థమునిచ్చెడి అవయవ వ్యుత్పత్తితో నపసరములేక యింద్రుని బోధించునని యర్థము. ఏల

యనగా నవయవవ్యుత్పత్తిని గైకొనినచో, శోభననాసీరత్వము అనగా శ్రేష్ఠులైన యగ్రేసరులను గల్గియుండుట ఇంద్రునికి నలునిబట్టి చూచినచో సంభవింపదు. అందువలన నలునిముందు నడచువారు, ఇంద్రునిముందు నడచు దేవతలకంటె నుత్కృష్టులని యర్థము.

సమాసములు :

పరార్థ్యవేశాభరణైః- వేశాశ్చ ఆభరణాని చ = వేశాభరణాని, పదార్థ్యాని వేశాభరణాని యేషాం తే = పరార్థ్యవేశాభరణాః, తైః = పరార్థ్యవేశాభరణైః.
పురస్సరైః :- పురః సరన్తీతి = పురస్సరాః, తైః = పురస్సరైః.
నిషధావనీభృతి : అవనీం బిభర్తీతి = అవనీభృత్, నిషధానా మవనీభృత్ = నిషధావనీభృత్, తస్మిన్ = నిషధావనీభృతి.
సునాసీరపదాభిధేయతాం : శోభనాః నాసీరాః యస్య సః = సునాసీరః, సునాసీర ఇతి పదం = సునాసీరపదం, అభిధాతుం యోగ్యః = అభిధేయః, అభిధేయస్య భావః = అభిధేయతా, సునాసీరపదస్య అభిధేయతా = సునాసీరపదాభిధేయతా, తాం = సునాసీరపదాభిధేయతాం.
రూఢిమాత్రాత్ : రూఢిరేవ = రూఢిమాత్రం, తస్మాత్ = రూఢిమాత్రాత్.
వృత్రశాత్రవః : వృత్రస్య శాత్రవః = వృత్రశాత్రవః.

భావము :

శ్రేష్ఠములైన వస్త్రములను భూషణములను ధరించిన వరుని పక్షమునకుఁ జెందిన జనులు నలునకు ముందు నడచుచుండగా నలుఁడు వెళ్లుచుండెను. అప్పుడు ఇంద్రునికి వర్తించు సునాసీరశబ్దము నలునికే యన్వయింపదగినదై యుండెను. వాస్తవములో 'సునాసీర' శబ్దము 'శోభనాః నాసీరాః యస్య సః' అను వ్యుత్పత్తిచే మంచిసేన గలవాఁ డనెడి యర్థము నొసంగుచున్నది లేదా, శ్రేష్ఠులైన యగ్రేసరులు గలవా డను నర్థమునుఁ జెప్పుచున్నది. ఇంద్రుని ముందు నడచు వారికంటెను, నలుని ముందు నడచునట్టి జనులు శ్రేష్ఠములైన వస్త్రా

భరణములతో శ్రేష్ఠులై యున్నందువలన నలుఁడే సునాసీరుఁడు కావలయును. కాన నవయవ వ్యుత్పత్తి యనెడి యోగమునుఁ బట్టి చూచినచో సునాసీరశబ్దము నలునకే సరిపడును. అవయవ వ్యుత్పత్తి చెప్పక కేవలము రూఢి చేతనే యది యింద్రుని చెప్పుచున్నది. ఒకనికి 'అశ్వకర్ణ' యని పేరు పెట్టినచో నా శబ్ద మావ్యక్తిని రూఢిచేతనే బోధించును. అవయవశక్తిచేత నది 'అశ్వపు కర్ణముల వంటి కర్ణములు గలవానినే బోధింపగల్గును కాని యట్టి కర్ణము లావ్యక్తికి సంభవింపవుగాన నా యవయవ వ్యుత్పత్తితో నది వ్యక్తిని బోధింపజాలదు. అట్లే ప్రకృతము సునాసీరశబ్దము శ్రేష్ఠులైన యగ్రేసరులు (ముందు నడచు జనులు) లేని యింద్రునియందు రూఢిచేతను, ననగా సముదాయశక్తిచేతను, శ్రేష్ఠులైన యగ్రేసరులుకల నలునియందు యోగముచేతను ననగా నవయవ వ్యుత్పత్తిచేతను వర్తించుచున్నదని యాశయము. అనగా నలుఁడు బయలుదేరగనే యతనిముందు చక్కని వస్త్రములను, భూషణములను ధరించిన జనులు నడువసాగి రని సారాంశము ॥౩॥

శ్లో. నలస్య నాసీరసృజాం మహీభుజాం
కిరీటరత్నైః పునరుక్తదీపయా.
అదీపి రాత్రౌ పరయాత్రయా తయా
చమూరజోమిశ్ర తమిస్రసమ్పదా. 4

ప. వి. నలస్య -నాసీరసృజాం - మహీభుజాం-కిరీటరత్నైః-పునరుక్తదీపయా - అదీపి - రాత్రౌ -పరయాత్రయా - తయా - చమూరజోమిశ్రతమిస్ర సమ్పదా.

అర్థము. చమూరజోమిశ్రతమిస్రసమ్పదా-చమూరజః-సేనఁధూళితో,మిశ్ర = కలసిన, తమిస్ర = చీకటియొక్క, సంపదా = అతిశయముకలిగిన అనగా గాఢాంధకారము కలిగినను, నాసీరసృజాం= అగ్రేసరత్వమునుఁ బొందించుకొనుచున్న, మహీభుజాం= రాజులయొక్క, కిరీటరత్నైః= కిరీటములయందలి మణులచే, పునరుక్తదీపయా - పునరుక్త = రెట్టింపు గాఁజేయఁబడిన, దీపయా = దీపములు గల్గిన యనగా వ్యర్థములు గావింప

బడిన, దీపములు గల్గిన, తయా = ఆ, వరయాత్రయా = వివాహగృహ మును గూర్చి వరుడు గావించిన ప్రయాణముచే, రాత్రౌ = రాత్రియందు, అదీపి = శోభించుట జరిగినది. కటికచీకటియందును కిరీటరత్నదీపములచే నా యాత్ర ప్రకాశించినదని యర్థము.

సమాసములు :

నాసీరసృజాం - నాసీరం సృజన్తీతి = నాసీర సృజః, తేషాం = నాసీర సృజాం.
కిరీటరత్నైః - కిరీటానాం రత్నాని = కిరీటరత్నాని, తైః = కిరీటరత్నైః.
పునరుక్తదీపయా - పునరుక్తాః దీపాః యస్యాం సా = పునరుక్తదీపా, తయా.
వరయాత్రయా-వరస్య యాత్రా = వరరాత్రా, తయా = వరయాత్రయా,
చమూరజోమిశ్రతమిస్ర సమ్పదా - చమూనాం రజాంసి = చమూర జాంసి, చమూరజోభిః మిశ్రం = చమూరజోమిశ్రం, చమూరజోమిశ్రం చ తత్ తమిస్రం చ = చమూరజోమిశ్ర తమిస్రం, చమూరజోమిశ్రత మిస్రస్య సంపత్ = చమూరజో మిశ్రతమిస్రసంపత్ · తయా = చమూరజో మిశ్రతమిస్రసంపదా.

భావము :

నలుఁడు గావిఁచుచున్న వివాహమునకు సంబంధించిన వరయాత్రయందు, ముందు నడచెడి సేనలవలని ధూళులచే కటిక చీకటి యేర్పడినది. అయినను ముందుఁ బోవుచున్న రాజుల కిరీటముల యందలి రత్నకాంతులు దీపపు కాంతులను వ్యర్థపఱచుచు, నా చీకటినిఁ దొలగించుచు రాత్రి వెలుగుచుండినవి. ॥4॥

శ్లో. విదర్భరాజః క్షితిపా ననుక్షణం
శుభక్షణాసన్నతరత్వ సత్వరః,
దిదేశ దూతాన్ పథి యాన్ యథోత్తరం
చమూ మము ష్యోపచికాయ సత్వరః. 5

ప. వి. విదర్భరాజః - క్షితిపాన్ - అనుక్షణం - శుభక్షణాసన్నతరత్వసత్వరః - దిదేశ - దూతాన్ - పథి - యాన్ - యథోత్తరం - చమూమ్-అముష్య-ఉపచికాయ - సత్వరః.

అర్థము: విదర్భరాజః=విదర్భదేశప్రభువైన భీముడు, శుభక్షణాసన్న తరత్వసత్వరః - శుభక్షణ=వివాహముహూర్తము, ఆసన్నతరత్వ=మిక్కిలి సమీపించుటవలన, సత్వరః=త్వరతో కూడినవాడై, అనుక్షణం=మాటిమాటికి, యాన్=ఏ, క్షితిపాన్=రాజులనెడి, దూతాన్=దూతలను, యథోత్తరం=ఒకరి వెనుక యొకరుగా, దిదేశ=నలుని బిలుచుకొని వచ్చుటకై ఆదేశించెనో, తచ్చయః=ఆ రాజులయొక్క సమూహము, పథి = మార్గమునందు, అముష్య = ఈ నలుని యొక్క, చమూం=సైన్యమును, ఉపచికాయ=వర్ధిల్లజేసెను. వివాహలగ్నము దాటిపోవునసెడి భయముచే భీమనృపతి, రాజులనే దూతలుగా గావించుటచే నాతని యందలి త్వరాతిశయము సూచితము.

సమాసములు :

విదర్భరాజః - విదర్భాణాం రాజా=విదర్భరాజః.
క్షితిపాన్ - క్షితిం పాన్తీతి క్షితిపాః, తాన్=క్షితిపాన్.
యథోత్తరం - ఉత్తరోత్తరం యథా యథోత్తరమ్.
తచ్చయః - తేషాం చయః.

భావము :

విదర్భరాజగు భీముడు వివాహముహూర్తము సమీపించుచున్నకొలది, మాటిమాటికి రాజులనే దూతలు గావించి, నలునిఁ దోడ్కొని వచ్చుటకై యొకరి వెనుక నొకరుగా పంపుచుండెను. అట్లు పంపబడిన రాజులు మార్గమునఁ గలియుచుండుటచే, నీ వచ్చుచున్న నలుని సేన యా జనసమూహముతో వర్ధిల్లసాగినది.

॥౬॥

శ్లో. హరిద్విపద్వీపిభి రంశుకై ర్నభో
నభస్వదాధ్మాపన పీనితై రభూత్,
తరస్వ దశ్వ ధ్వజినీ ధ్వజై ర్వనం
విచిత్ర చీనాంశుక వల్లి వేల్లితమ్. 6

ప. వి. హరిద్విపద్వీపిభిః - అంశుకైః - నభః - నభస్వదాధ్మాపన పీనితైః - అభూత్ - తరస్వదశ్వ ధ్వజినీ ధ్వజైః - వనం - విచిత్ర చీనాంశుక వల్లి వేల్లితమ్.

అర్థము: నభః=ఆకసము, నభస్వదాధ్మాపన పీనితైః-నభస్వత్ = గాలిచే, ఆధ్మాపన=నిండించుటవలన, పీనితైః=లావుగాఁ జేయబడిన, (అందు వలననే సజీవములుగాఁ గావింపఁబడినవిగాఁ గానఁబడు), అంశుకైః= వస్త్రములతో నిర్మింపఁబడిన, హరి ద్విపద్వీపిభిః - హరి=సింహముల చేతను, ద్విప=ఏనుగుల చేతను, ద్వీపిభిః=పులులచేతను (తథా=అట్లే) తరస్వదశ్వ ధ్వజినీ ధ్వజైః-తరస్వత్=వేగముగల, అశ్వధ్వజినీ= గుఱ్ఱపు సైన్యము యొక్క, ధ్వజైః =టెక్కెముల చేతను, విచిత్ర చీనాంశుక వల్లి వేల్లితం-విచిత్ర=నానా విధములగు, చీనాంశుక = చీన దేశములయందు నిర్మింపబడిన సన్నని వలువలనెడి, వల్లి=తీగలచే, వేల్లితం=చుట్టఁబడిన, వనం=అడవిగా, అభూత్=ఆయెను, అడవి ఏవిధముగా సింహములు, ఏనుగులు, పులులు, వృక్షములు మున్నగు వానితోఁ గూడియుండునో అట్లే నలుఁడు వివాహయాత్రను జేయునపు డాతనిపై నున్న యాకసము వలువలతో నిర్మితములగు సింహాదులతో గూడినదై యుండెనని యర్థము.

సమాసములు :

హరిద్విపద్వీపిభిః- హరిశ్చ ద్విపశ్చ ద్వీపీ చ = హరిద్విపద్వీపినః, తైః=హరిద్విప ద్వీపిభిః.

నభస్వదాధ్మాపన పీనితైః- నభస్వతా ఆధ్మాపనం=నభస్వ దాధ్మాపనం, నభస్వదాధ్మాపనేన పీనితాః=నభస్వ దాధ్మాపన పీనితాః, తైః=నభస్వదాధ్మాపన పీనితైః.

తరస్వి దశ్వ ధ్వజినీ ధ్వజైః - తరః ఏషా మస్తీతి తరస్వినః. తరస్వినశ్చ తే అశ్వాశ్చ తరస్విదశ్వాః, తరస్విదశ్వానాం ధ్వజిన్యః=తరస్విదశ్వ ధ్వజిన్యః, తరస్విదశ్వ ధ్వజినీనాం ధ్వజాః-తరస్విదశ్వ ధ్వజినీ ధ్వజాః, తైః=తరస్విదశ్వ ధ్వజినీ ధ్వజైః.

విచిత్ర చీనాంశుకవల్లి వేల్లితమ్- చీనానా మంశుకాని చీనాంశుకాని, విచిత్రాణి చ తాని చీనాంశుకాని విచిత్ర చీనాంశుకాని, విచిత్ర చీనాంశుకాన్యేవ వల్లయః- విచిత్ర చీనాంశుక వల్లయః, విచిత్ర చీనాంశుక వల్లిభిః వేల్లితం=విచిత్ర చీనాంశుక వల్లి వేల్లితమ్.

భావము :

నలుడు వివాహ గృహమునకుఁ బరతెంచునపుడు, అతనిపైన మింట, వలువలతో సింహములను, ఏనుగులను, పులులను, బొమ్మలుగా చేసియుంచి యున్నారు. ఆ బొమ్మలలో గాలి నించుట వలన చాల లావుగా నుండినవై సజీవములుగాఁ గానబడుచుండినవి. మఱియు నా మింటిని నలునితోటి యశ్వ సైన్యమునకు సంబంధించిన ధ్వజములోని చీనాదేశపు విచిత్రములగు పట్టు వలువలు గూడ నంటుచుండినవి. టెక్కెములలోని యీ నునుపైన వలువ లనెడి తీగలతోడను, పూర్వము చెప్పిన వలువతోఁ జేయబడిన సింహ, గజ, వ్యాఘ్రాది చిత్రములతోడను గూడిన యా మిన్ను సజీవములగు సింహాదులతో గూడిన వనమునకు సమానమైనది॥౮॥

శ్లో. భ్రువాऽऽహ్వయ న్తీం నిజతోరణస్రజా
గజాలికర్ణానిలఖేలయా తతః,
దదర్శ దూతీ మివ భీమజన్మనః
స తత్ప్రతీహారమహీం మహీపతిః.

ప. వి. భ్రువా-ఆహ్వాయన్తీం-నిజతోరణస్రజా - గజాలికర్ణానిలఖేలయా-తతః - దదర్శ-దూతీమ్ - ఇవ - భీమజన్మనః - సః - తత్ప్రతీహారమహీం - మహీపతిః.

ప.వి. తతః=వివాహశాలకై బయలుదేరిన పిదప, సః=ఆ; మహీపతిః= నలమహారాజు, గజాలి కర్ణానిలఖేలయా-గజాలి = (ద్వారమందున్న) యేనుగుల సమూహము యొక్క, కర్ణానిల=కర్ణములను విసరుటవలన నుద్భవించిన గాలియొక్క, ఖేలయా=ఆటచే, అనగా కదలికచే, నిజ తోరణ స్రజా-నిజ = తనకు సంబంధించిన, తోరణ స్రజా=బహిర్ద్వార మున వ్రేలాడెడు మాలయనెడు, భ్రువా=కనుబొమ్మచే, ఆహ్వాయంతీం= పిలుచుచున్న, భీమజన్మనః=దమయంతియొక్క, దూతీ మివ=దూతియో యనునట్లున్న, తస్య=ఆ భీమరాజు యొక్క, ప్రతిహారభూమిం= ద్వారభూమిని, దదర్శ=చూచెను.

వి. ద్వారభూమి దూతిక కాకపోయినను దూతికయో యనునట్లు భావింప బడుటవలన ఉత్ప్రేక్ష. ఇవ శబ్ద ప్రయోగ ముండుటవలన నది వాచ్యము.

సమాసములు :

నిజతోరణస్రజా - తోరణస్య స్రక్ = త్రోరణస్రక్, నిజా చ సా తోరణస్రక్ చ = నిజతోరణస్రక్, తయా-నిజతోరణస్రజా.

గజాలి కర్ణానిలఖేలయా - గజానా మాలిః=గజాలిః, గజాలేః కర్ణాః= గజాలికర్ణాః, గజాలికర్ణానా మనిలాః = గజాలి కర్ణానిలాః, గజాలి కర్ణానిలైః ఖేలతీతి=గజాలి కర్ణానలఖేలా, తయా=గజాలి కర్ణానల ఖేలయా.

భీమజన్మనః- భీమాత్ జన్మ యస్యాః సా = భీమజన్మా, తస్యాః= భీమజన్మనః

తత్ప్రతీహారమహీం - ప్రతీహారస్య మహీ = ప్రతీహార మహీ, తస్య ప్రతీహారమహీ=తత్ప్రతీహారమహీ, తాం=తత్ప్రతీహారమహీమ్.

భావము :

వెనుకఁ జెప్పిన ప్రకారము బయలుదేరిన పిదప, ఆ నలమహారాజు ద్వారమందున్న యేనుగుల విపులములగు కర్ణములనుండి యుద్భవించిన గాడ్పులచే కదలుచున్న బహిర్ద్వారపు మాలయను కనుబొమ్మచే పిలచుచున్నట్టి దమయంతి దూతికయో యనునట్లున్న భీమరాజునకు సంబంధించిన ద్వారభూమినిఁ జూచెను. అనగా దమయంతి దూతికయో యనునట్లున్న ద్వారభూమి, తన బహిర్ద్వారపు మాల యనెడి కనుబొమ్మచే పిలచుచున్నట్లున్నదనియు నట్టి ద్వారభూమిని నలుడు చూచెననియు నాశయము. ॥7॥

శ్లో. శ్లథైః దలైః స్తమ్భయుగస్య రమ్భయో
శ్చకాస్తి చండాతకమండితా స్మ సా,
ప్రియా సఖీ వాఽస్య మనఃస్థితి స్ఫురత్
సుఖాగత ప్రశ్నిత తూర్యనిఃస్వనా. 8

ప.వి. శ్లథైః - దలైః - స్తమ్భయుగస్య - రంభయోః - చకాస్తి - చండాతక మండితా - స్మ-సా-ప్రియా-సఖీ-వా-అస్య - మనఃస్థితి స్ఫురత్సుఖాగత ప్రశ్నిత తూర్యనిఃస్వనా.

అర్థము.రంభయోః=ద్వారశోభకై యిరువైపుల నిలిపిన అరటి చెట్ల యొక్క, స్తంభయుగస్య = రెండు స్తంభములకు సంబంధించిన, శ్లథైః = వ్రేలాడుచున్న, దలైః = ఆకులనెడి, చణ్డాతక =వేశ్యలు ధరించెడు మేలిముసుఁగు వలువచే, మణ్డితా=అలంకరింపబడిన, సా = ఆ ద్వారభూమి, మనఃస్థితిస్ఫుర త్సుఖాగత ప్రశ్నిత తూర్యనిఃస్వనా - మనః =నలునియొక్క మనస్సునందు, స్థితి=ఎల్లప్పుడు చింతతో నుండుటచే, స్ఫురత్=వెలుపలికి వచ్చినట్టి, సుఖాగత ప్రశ్నిత=సుఖముగా వచ్చితివా? యను ప్రశ్న రూపమును పొందింపబడిన, తూర్యనిఃస్వనా =తూర్యవాద్య ధ్వనులు గల్గిన వగుచు, అస్య=ఈ నలునికి, ప్రియా సఖీవ=ప్రియమైన చెలికత్తె యగు దమయంతివలె, చకాస్తి స్మ= ప్రకాశించుచుండెను.

వి. అరటియా కనెడి వలువను ధరించిన యా ద్వారభూమి తూర్యధ్వని సంబంధముచే స్వాగతముఁ జెప్పుచున్న దమయంతియో యనునట్లు శోభించినదని చెప్పుటచే దమయంతి గాని ద్వారభూమిని దమయంతిగా భావించుట వలన నుత్ప్రేక్ష.

సమాసములు :

స్తంభయుగస్య - స్తంభయోః యుగం = స్తంభయుగం, తస్య = స్తంభ యుగస్య.

చండాతకమండితా - చండాతకేన మండితా = చండాతక మండితా.

మనఃస్థితి స్ఫురత్సుఖాగత ప్రశ్నిత తూర్యానిఃస్వనా - మనసః స్థితిః = మనఃస్థితిః, మనఃస్థిత్యా స్ఫురన్ = మనఃస్థితిస్ఫురన్, సుఖ మాగతం = సుఖాగతం, సుఖాగతస్య ప్రశ్నః = సుఖాగత ప్రశ్నః, మనఃస్థితిస్ఫురం శ్చాసౌ సుఖాగతప్రశ్నశ్చ = మనఃస్థితి స్ఫురత్సుఖా గతప్రశ్నః, సుఖాగతప్రశ్నః కృతః = సుఖాగతప్రశ్నితః, తూర్యస్య నిస్వనః = తూర్యనిస్వనః, మనఃస్థితిస్ఫురత్సుఖాగతప్రశ్నితః తూర్య నిస్వనః యయా సా = మనఃస్థితిస్ఫురత్సుఖాగత ప్రశ్నిత తూర్యానిఃస్వనా.

భావము ;

ఆ భీమరాజ భవనద్వారమున కిరువైపుల మంగళసూచకములైన రెండు అరటి స్తంభములు నాటబడి యున్నవి. ఆ యరటి స్తంభముల నుండి యాకు లా ద్వారభూమిని దాకుచున్నవి. అందువలన నా ద్వారభూమి మేలిముసుంగు దాల్చిన యువతివలె కానవచ్చుచున్నది. కాన నలుడు నిరంతరము చిత్తమున నుండుటచే నాతనిని సుఖాగమనము నడుగుటకై ప్రశ్నరూపమును పొందిన తూర్యవాద్యముల నాదముతోఁ గూడిన ప్రియసఖియగు దమయంతియో యనునట్లా ద్వారభూమి శోభిల్లినది.

శ్లో॥ వినేతృ భర్తృద్వయ భీతిదాంతయోః
పరస్పరస్మా దనవాప్తవైశసః,

అజాయత ద్వారి నరేంద్రసేనయోః
సమాగమః స్ఫారముఖారవోద్గమః. 9

ప. వి: వినేతృ భర్తృద్వయ భీతిదాంతయోః – పరస్పరస్మాత్ – అనవాప్త వైశసః–అజాయత-ద్వారి-నరేంద్రసేనయోః-సమాగమః-స్ఫారముఖార వోద్గమః.

అర్థము : వినేతృ=నియామకులగు, భర్తృద్వయ=నలభీము లనెడి యిద్దఱు పాలకులవలని, భీతి=భయముచే, దాంతయోః=శమించిన, నరేంద్ర సేనయోః–నరేంద్ర=నలుడును, భీముడు ననెడి రాజుల, సేనయోః =సేనలయందు, పరస్పరస్మాత్=ఒండొరుల నుండి, అనవాప్తవైశసః- అనవాప్త = పొందబడని, వైశసః=హింసగల్గిన, స్ఫారముఖార వోద్గమః–స్ఫార=బిగ్గరయై, ముఖారవ = ముఖములనుండి వెలువడి ధ్వనిగల్గిన, సమాగమః = సమ్మేలనము, ద్వారి=రాజభవన ద్వారము నందు, అజాయత=ఏర్పడినది.

సమాసములు :

వినేతృభర్తృద్వయ భీతిదాంతయోః– వినేతారౌ చ తౌ భర్తారౌ చ= వినేతృభర్తారౌ, వినేతృభర్త్రోః ద్వయం=వినేతృభర్తృద్వయం, వినేతృ భర్తృద్వయాత్ భీతిః=వినేతృ భర్తృద్వయభీతిః, వినేతృభర్తృద్వయ భీత్యా దాన్తౌ=వినేతృభర్తృద్వయభీతిదాన్తౌ, తయోః వినేతృభర్తృద్వయ భీతిదాంతయోః.

పరస్పరస్మాత్-పరస్య పరస్య వ్యతిహారః = పరస్పరః, తస్మాత్= పరస్పరస్మాత్.

అనవాప్త వైశసః- అనవాప్తం వైశసం యస్మిన్ సః = అనవాప్త వైశసః.

నరేంద్రసేనయోః – నరేంద్రయోః సేనే–నరేంద్రసేనే, తయోః= నరేంద్రసేనయోః.

స్ఫారముఖారవోద్గమః— ముఖానా మారవః = ముఖారవః=స్ఫారశ్చ అసౌ ముఖారవశ్చ-స్ఫారముఖారవః, స్ఫారముఖారవాత్ ఉద్గమః యస్య సః=స్ఫారముఖారవోద్గమః.

భావము :

ఆ సమయమున ద్వారమందు నలభీమరాజుల సేనలుగూడ చేరినవి. నియామకులగు వారిరువురు రాజులు సమీపమునం దుండుటవలన, అవి యణగియుండి, యొండొరులతో హింసాకృత్యములకు పూనుకొనలేదు. కాన వాని కంఠములనుండి యట్టి హింసతోకూడిన క్రూరధ్వనులతో వెలసిన సమ్మేళనము వాని కేర్పడలేదు. రాజు లుభయులు నుండుటచే వారికి భయపడి సేన లణగి మణగి యుండినవని యాశయము. ॥9॥

శ్లో. నివేశ్య బంధూ నిత ఇత్యుదీరితం
దమేన గత్వార్ధపథే కృతార్హణం
వినీత మాద్వారత ఏవ పద్గతాం
గతం త మైక్షిష్ట ముదా విదర్భరాట్. 10

ప. వి. నివేశ్య - బంధూన్ - ఇతః- ఇతి - ఉదీరితం - దమేన - గత్వా - అర్ధపథే - కృతార్హణం - వినీతం - ఆద్వారతః - ఏవ - పద్గతాం - గతం - తం - ఐక్షిష్ట - ముదా - విదర్భరాట్.

అర్థము : దమేన=భీమరాజపుత్రునిచే, గత్వా=ఎదుర్కొనబడి, బంధూన్=అల్లుడగు నలుని బంధువులను, నివేశ్య=కూర్చొనబెట్టి, ఇతః ఇతి=ఈ దిక్కునకు రండి యని, ఉదీరితం=చెప్పబడినది, అర్ధపథే=మార్గ మాధ్యమునందు లేదా సగము త్రోవయందు; కృత+అర్హణం=కృత=చేయబడిన, అర్హణం=పూజ కల్గిన, వినీతం=వినయవంతుడును, ఆద్వారతః=ద్వారము నారంభించి, పద్గతాం=రథము నుండి దిగి పాదచారిత్వమును, గతం=పొందిన, తం=ఆ నలమహారాజును, ముదా=సంతోషముతో, ఐక్షిష్ట=చూచెను.

సమాసములు :

అర్ధపథే : పథః అర్ధం అర్ధపథం తస్మిన్ = అర్ధపథే.

కృతార్హణం : కృతా అర్హణా యస్య సః = కృతార్హణః, తం, కృతార్హణం.

పద్గతాం : పద్భ్యాం గచ్ఛతి ఇతి = పద్గః, పద్గస్య భావః పద్గతా, తాం పద్గతాం.

విదర్భరాట్ : విదర్భాణాం రాట్ విదర్భరాట్.

భావము :

భీమ నృపాలుని పుత్రుఁ డగు దముఁడు ప్రత్యుత్థానముఁ గావించి, అల్లుఁడగు నలుని బంధువుల నొకచోట కూర్చుండునట్లు ప్రార్థించి కూర్చొనఁబెట్టెను. సగము త్రోవయందు, మర్యాదఁ జేయఁబడినవాడై, ద్వారము నుండి పాదచారిగా వచ్చుచున్న వినయవంతుఁడగు నలుని భీమరాజు సంతోషముతోఁ జూచెను.

శ్లో. అథాయ ముత్థాయ విచార్య దోర్యుగం
ముదా ప్రతీయేష త మాత్మజన్మనః
సురస్రవన్త్యా ఇవ పాత్ర మాగతం
ధృతాభితోవీచిగతిః సరిత్పతిః. 11

ప. వి. అథ-అయం-ఉత్థాయ-విసార్య-దోర్యుగం-ముదా-ప్రతీయేష-తం-ఆత్మజన్మనః-సురస్రవంత్యాః-ఇవ-పాత్రం-ఆగతం-ధృతాభితోవీచిగతిః-సరిత్పతిః.

అర్థము: అథ = నలుని చూచినపిదప, అయం = ఈ విదర్భరాజు, దోర్యుగం = భుజముల జంటను, విసార్య = చాచి, ఆగతం = సమక్షమునకు వచ్చిన, ఆత్మజన్మనః = తన కూతురగు దమయంతికి, పాత్రం = తగిన, వరం = వరునిగా, తం = ఆ నలుని, ధృతాభితోవీచిగతిః - ధృత = ధరింప

బడిన, అభితః = రెండువైపులను, వీచి = అలల యొక్క, గతిః = నడక గల్గిన, సరిత్పతిః = నదులకు భర్తయైన సముద్రుడు, సురస్రవంత్యాః = గంగనుండి, ఆగతం = వచ్చిన, పాత్రం ఇవ = ప్రవాహమునువలె లేదా ఓడనువలె, ముదా = సంతోషముతో, ప్రతీయేష = కౌగిలించుకొనెను.

సమాసములు :

దోర్యుగం-దోషోః యుగం = దోర్యుగం, తత్ = దోర్యుగం.

ఆత్మజన్మనః- ఆత్మనః జన్మ యస్యాః సా = ఆత్మజన్మా, తస్యాః = ఆత్మజన్మనః.

సురస్రవంత్యాః- సురాణాం స్రవంతీ = సురస్రవంతీ, తస్యాః = సుర స్రవంత్యాః.

ధృతాభితోవీచిగతిః- వీచీనాం గతిః = వీచిగతిః, ధృతా అభితః వీచిగతిః యస్య సః = ధృతాభితోవీచిగతిః.

సరిత్పతిః- సరితాం పతిః = సరిత్పతిః.

భావము :

నలుని చూచిన పిదప నా భీమరాజు తన భుజములను రెంటిని చాచి తన యెదుటకు వచ్చిన తన కుమార్తెకు తగిన వరుడగు నలుని సంతోషముతో కౌగిలించుకొనెను. అది ఇరువైపుల అలల కదలికలు గల సముద్రుడు గంగానది నుండి వచ్చిన ప్రవాహమును లేదా యోడను కౌగలించుకొనినట్లున్నది.

శ్లో. యథావ దస్మై పురుషోత్తమాయ తాం
స సాధు లక్ష్మీం బహువాహినీశ్వరః
శివా మథ స్వస్య శివాయ నందినీం
దదే పతిః సర్వవిదే మహీభృతామ్. 12

ప. వి. యథావత్ - అస్మై - పురుషోత్తమాయ - తాం- సః- సాధు లక్ష్మీం - బహువాహినీశ్వరః - శివాం - అథ - స్వస్య - శివాయ - నందినీం - దదే - పతిః - సర్వవిదే - మహీభృతామ్.

అర్థము: అథ = నలుని కౌగలించుకొన్న పిదప, బహువాహినీశ్వరః - బహు = పెక్కులైన, వాహినీ = సేనలకు, ఈశ్వరః = ప్రభువును, మహీభృతాం = రాజులకు, పతిః = పాలకుడునగు, సః = ఆ భీమరాజు, పురుషోత్తమాయ = పురుషులలో శ్రేష్ఠుడును, శివాయ = మంగళ శరీరము కలవాడును, సర్వవిదే = సర్వమును తెలిసినవాడునగు, అస్మై = ఈ నలునికై, సాధులక్ష్మీం = చక్కని శోభకల్గిన, శివాం = మంగళ శరీరము గల్గిన, స్వస్య = తనయొక్క, నందినీం = కూతురును, యథావత్ = శాస్త్రముననుసరించి, దదే = ఇచ్చెను.

పక్షాంతరమున :

బహువాహినీశ్వరః = పెక్కునదులకు భర్తయగు, సః = ఆ సముద్రుడు, పురుషోత్తమాయ = విష్ణువునకు, లక్ష్మీం = లక్ష్మిని, యథావత్ = విధిననుసరించి, దదే = ఇచ్చెను, తచ్చ = అదియు, సాధు = మంచిది.

అన్యే: మహీభృతాం పతిః = పర్వతములకు భర్తయగు, సః = ఆ హిమవంతుడు, స్వస్య = తన యొక్క, నందినీం = కూతురగు, శివాం = పార్వతిని, సర్వవిదే = సర్వజ్ఞుడైన శివునికి, దదే = ఇచ్చెను, తచ్చ = అదియు, సాధు = మంచిది.

వి. ఇచట విశేషణ విశేష్యములు రెండును శ్లిష్టములుగా నుండుటవలనను, అభిధాశక్తి ప్రకృతార్థము ననగా భీమ-నల-దమయంతీ పరమైన యర్థమును బోధించుటచేతనే క్షీణించుటవలనను, వాచ్యార్థమున కనుపపత్తి లేనందువలనను, లక్షణ కవకాశము లేనందువలన వ్యంజనచే ఉపమాలంకారము ధ్వనించుటవలన నిట ఉపమాలంకారధ్వని.

సమాసములు:- యథావత్ -యథార్హం = యథావత్, పురుషోత్తమాయ- పురుషాణా ముత్తమః = పురుషోత్తమః, తస్మై = పురుషోత్తమాయ.

సాధులక్ష్మీం - సాధ్వీ చ సా లక్ష్మీః చ = సాధులక్ష్మీః, తాం = సాధులక్ష్మీం.

బహువాహినీశ్వర : - బహ్వ్యశ్చ తాః వాహిన్యశ్చ = బహువాహిన్యః, బహువాహినీనా మీశ్వరః = బహువాహినీశ్వరః.

సర్వవిదే: సర్వం వేత్తి ఇతి = సర్వవిత్, తస్మై = సర్వవిదే.

మహీభృతాం - మహీం బిభ్రతి ఇతి = మహీభృత్, తేషాం = మహీభృతాం.

భావము :

ఇవ్విధముగా వరుడైన నలమహారాజును, పెక్కు సేనలకు అధిపతియు, రాజులకు రాజును, అగు భీమనృపాలుడు, పురుషులలో శ్రేష్ఠుడును, మంగళ శోభితమగు శరీరము గలవాడును, సర్వజ్ఞుడు నైన నలమహారాజునకు, చక్కని శోభకలదియును, మంగళ స్వరూపిణియు నగు తన పుత్రికయగు దమయంతిని శాస్త్రప్రకారము దానము గావించెను. అదెట్లనగా, బహువాహినీపతి యనగా పెక్కు నదులకు భర్తయగు సముద్రుడు, పురుషోత్తముడైన విష్ణువునకు లక్ష్మిని విధిప్రకారము దానము చేసిన విధముగాను, మహీభృత్పతి యనగా హిమవంతుడు తన పుత్రికయగు శివ యనగా పార్వతిని సర్వజ్ఞుడగు శివునికి దానము చేసిన విధముగను ఉన్నది.

శ్లో. అసిస్వద ద్యన్మధుపర్క మర్పితం
స తద్వ్యధా త్తర్క ముదర్కదర్శినాం
యదేవ పాస్యన్ మధు భీమజాధరం
మిషేణ పుణ్యాహవిధిం తదా౽కరోత్. 13

ప. వి. అసిస్వదత్-యత్-మధుపర్కం - అర్పితం-సః-తత్-వ్యధాత్-తర్కం-ఉదర్కదర్శినాం-యత్-ఏషః-పాస్యన్ - మధు-భీమజాధరం-మిషేణ - పుణ్యాహవిధిం-తదా-అకరోత్.

అర్థము: సః = ఆ నలుడు, అర్పితం = భీమరాజుచే నీయబడిన, మధుపర్కం = కంచు గిన్నెయం దుంచబడినట్టి, పెరుగు, తేనె, నేయి, అను మూడు పదార్థములు మిశ్రణముచే నేర్పడిన మధుపర్కమును, అసిస్వదత్ = చవి చూచెను, ఇతి యత్ = అనగా పానము గావించె ననున దేది గలదో, ఉదర్క దర్శినాం = వివాహమైన పిదప రానున్న ఫలములను గూర్చి తెలిసిన వారికి, తర్కం = ఒక రహస్యమును, వ్యధాత్ = కలిగించినది, యత్ = ఏలయనగా, ఏషః = ఈ నలుడు, భీమజాధరం- భీమజా = దమయంతి యొక్క, అధరం = పెదవియను, మధు = తేనెను, పాస్యన్ = త్రాగబోవుచు, తదా = ఆ కాలమందు, మిషేణ = మధు పర్కమును పానము చేయుట యను నెపముచే, పుణ్యాహవిధిం = కర్మ ప్రారంభ మున కావించు పుణ్యాహమను కార్యమును, అకరోత్ = చేసెను.

భావము :

వివాహ దిన మనెడి పుణ్యాహమందు మధుపర్కమును త్రాగుట యను నెపముచే నలుఁడు జరుగబోవునట్టి యధరపానమను కార్యమునకు శుభారంభమును కావించెనని యర్థము. వివాహాది మంగళ కార్యములందు అంతటను తొలుత పుణ్యాహక్రియను చేయుట ప్రసిద్ధము కదా !

వి. ఇచట మధుపర్క వ్యాజముచే అధరపానమునకు పుణ్యాహమును చేసినట్లు చెప్పుట వలన అపహ్నవాలంకారము. అట్టి పుణ్యాహమును చేయక పోయినను, చేసినట్లు చెప్పుట వలన ఉత్ప్రేక్ష. పైన చెప్పబడిన యప హ్నవముతో కూడినందువలన సాపహ్నవోత్ప్రేక్ష.

సమాసములు :

ఉదర్కదర్శినాం – ఉదర్కం పశ్యంతి ఇతి = ఉదర్కదర్శినః, తేషాం = ఉదర్కదర్శినాం.

భీమజాధరం - భీమజాయాః అధరః = భీమజాధరః, తం = భీమ జాధరం.

పుణ్యాహవిధిం - పుణ్యం చ తత్ అహశ్చ=పుణ్యాహం, పుణ్యాహే విధిః=పుణ్యాహవిధిః, తం=పుణ్యాహవిధిం.

భావము :

భీమమహారాజు కంచుగిన్నెయందు పెరుగు, తేనె, నేయి-కలిపి చేసిన మధుపర్కమును నలునకు ఈయగా, అతడు దానిని పానము గావించెను. ఆ మధుపర్కపానము, వివాహానంతరము రాబోవు విషయమును తెలిసినవారి కొక రహస్యమును సూచించినది. అదేమనగా ఈ నలుడు వివాహమైన పిదప, దమయంతి పెదవిని పానము చేయగలడు. ఆ పెదవి తేనెవలె మధురమైనది. అట్టి యధరపానమునకు మధుపర్కపానమను వ్యాజముతో ఆ దివమందు శుభప్రదముగా పుణ్యాహమను విధిని చేసికొనెనా! యని ఈ రహస్యమునే ఆ మధుపర్కపానము సూచించిన దని యాశయము.

శ్లో. వరస్య పాణిః పరఘాతకౌతుకీ
వధూకరః పంకజకాంతితస్కరః
సురాజ్ఞి తౌ తత్ర విదర్భమండలే
తతో నిబద్ధౌ కిము కర్కశైః కుశైః. 14

ప. వి. వరస్య-పాణిః-పరఘాతకౌతుకీ-వధూకరః-పంకజకాంతితస్కరః-సురాజ్ఞి-తౌ-తత్ర-విదర్భమండలే-తతః-నిబద్ధౌ-కిము-కర్కశైః-కుశైః.

అర్థము : వరస్య=వరుడైన నలుని యొక్క, పాణిః=హస్తము, పరఘాతకౌతుకీ, పర=శత్రువులను, ఘాత=హింసించుటయందు, కౌతుకీ=కోరిక కల్గినది, వధూకరః=వధువైన దమయంతి హస్తము, పంకజకాంతి తస్కరః, పంకజ=తామరపూవు యొక్క, కాంతి=శోభను, తస్కరః=అపహరించునది, తతః=అట్టి పూర్వాపరాధమువలన అనగా ఒకటి హింసించునది, మఱియొకటి తస్కరించునది అను నేరములవలన, తౌ=ఆ వధువగు దమయంతి యొక్క, వరుడగు నలునియొక్కయు హస్తములను, సురాజ్ఞి=భీముని వంటి మంచిరాజు గల, తత్ర=ఆ,

విదర్భ మండలే = విదర్భ దేశమందు, కర్కశైః = దృఢములైన, కుశైః = దర్భలచే, నిబద్ధౌ హి = కట్టి వేయబడినవా! ఏమి? ధార్మికుడగు రాజు పాలించెడి దేశములయందు దుష్టులు బంధింపబడుదురు గదా!

వి :- దేశాచారము ననుసరించి, వధూవరుల హస్తములందలి దర్భబంధనమునకు, అపరాధము హేతువు కాకపోయినను, అపరాధమును హేతువుగా చెప్పుటవలన ఉత్ప్రేక్ష.

సమాసములు :

పరఘాత కౌతుకీ : పరస్య ఘాతః = పరఘాతః, కౌతుకం అస్య అస్తీతి = కౌతుకీ.
పంకజకాంతి తస్కరః : పంకజస్య కాంతిః = పంకజ కాంతిః పంకజ కాంతేః తస్కరః = పంకజ కాంతి తస్కరః
సురాజ్ఞి : శోభనః రాజా, యస్మిన్ సః = సురాజా, తస్మిన్ = సురాజ్ఞి.
విదర్భమండలే : విదర్భాణాం మండలం = విదర్భమండలం, తస్మిన్ = విదర్భమండలే.

భావము :

ఆ వివాహకాలమునందు దేశాచారము ననుసరించి, వరుని హస్తమునందు దర్భసూత్రముచే కంకణమును కట్టుదురు. దానిని కవి చమత్కరించుచున్నాడు. ఎట్లనగా, ఆ నలుని హస్తము శత్రుహింసయందు ఆసక్తికల్గి హింసయను నేరమును గావించినది. ఆ దమయంతి యొక్క హస్తము తామర పూలను మించిన యందము కల్గియుండుటచే, వాని సౌందర్యమును అపహరించి నేరము గావించినది ఇట్లు వధూవరుల హస్తములు క్రమముగా హింసాచౌర్యము లనెడి నేరములను చేయుట వలన, భీముని విదర్భరాజ్యము ధార్మికరాజ్య మగుటవలన, వారిరువురి హస్తములు గట్టి దర్భలత్రాటితో బంధించబడినవా యని భావింపబడినది. అపరాధులను ధార్మికరాజ్యములలో బంధింతురు కదా! అట్టి బంధనమే వీరికిని జరిగినద్దా యని భావము.

శ్లో. విదర్భజాయాః కరవారిజేన య
న్నలస్య పాణే రుపరి స్థితం కిల
విశంక్య సూత్రం పురుషాయితస్య తత్
భవిష్యతోఽస్మాయి తదా తదాలిభిః. 15

ప. వి. విదర్భజాయాః-కరవారిజేన-యత్-నలస్య-పాణేః-ఉపరి - స్థితం- కిల- విశంక్య - సూత్రం - పురుషాయితస్య - తత్-భవిష్యతః-అస్మాయి - తదా-తదాలిభిః.

అర్థము: విదర్భజాయాః=దమయంతి యొక్క, కరవారిజేన=హస్తపద్మముచే, నలస్య=నలునియొక్క, పాణేః=హస్తమునకు, ఉపరి-స్థితం - ఇతి యత్=పైన యుండుట ఏది గలదో, తత్=ఆ విధముగా పైన ఉండుట, భవిష్యతః=జరుగబోవు, పురుషాయితస్య=విపరీత సురత క్రియ యందు పురుషునివలె స్త్రీ యాచరించు విధానమునకు, సూత్రం= సూచకముగా, విశంక్య=భావించి, తదా=అప్పుడు, తదాలిభిః=ఆ దమయంతి చెలికత్తెలచే, అస్మాయి = మందహాసము గావింపబడినది. విపరీత సురతమందు పురుషునిపై స్త్రీ శయనించును గాన దానికి సూచకముగా నలునిపై దమయంతి హస్తముంచబడినదా! యని భావించి, యప్పటి చెలికత్తెలు మందహాసము గావించిరని యర్థము.

సమాసములు :

విదర్భజాయాః- విదర్భేభ్యః జాయతే ఇతి=విదర్భజా, తస్యాః= విదర్భజాయాః.

కరవారిజేన - వారిణి జాయత ఇతి=వారిజం, కర ఏవ వారిజం= కరవారిజం, తేన=కరవారిజేన.

పురుషాయితస్య : పురుషస్యేవ ఆచరితం=పురుషాయితం, తస్య= పురుషాయితస్య.

తదాలిభిః- తస్యాః ఆలయః=తదాలయః, తాభిః=తదాలిభిః.

భావము :

వివాహమున వరుని చేతిపైన వధువు చేయి యుండుట యాచారముగాన, నిట నలుని హస్తముపై దమయంతి హస్త మున్నది. ఈ విధముగా నుండుట ఒక విషయమును సూచించుచున్నది. అదేమనగా వివాహానంతరము నల దమయంతుల విపరీత సురతకేళియందు దమయంతి నలునిపై శయనించి పురుషుని వలె నాచరించుట యను పురుషాయితమును చేయఁగల దను నంశము. ఈ విధముగా భావించి, యా వివాహ కాలమందు దమయంతి చెలికత్తెలు మంద హాసము గావించిరి.

శ్లో. సఖా యదస్మై కిల భీమసంజ్ఞయా
స యక్షసఖ్యాధిగతం దదౌ భవః
దదే తదేషః శ్వశురః సురోచితం
నలాయ చింతామణిదామ కామదమ్. 16

ప. వి. సఖా-యత్ - అస్మై-కిల-భీమసంజ్ఞయా-సః-యక్షసఖ్యాధిగతం - దదౌ-భవః-దదే-తత్-ఏషః-శ్వశురః- సురోచితం-నలాయ- చింతామణిదామ-కామదమ్.

అర్థము: సః = ప్రసిద్ధుడగు, భవః = భగవంతుడగు శివుడు, యక్ష సఖ్యాధిగతం యక్ష = కుబేరుని తోడి, సఖ్యం = చెలిమిచే, అధిగతం = పొందబడిన, యత్ = ఏ, చింతామణిదామ = చింతామణితో కూర్చబడిన మాలను, భీమసంజ్ఞయా, భీమ = భీము డనెడి, సంజ్ఞయా = పేరుచే, సఖా (ఇతి) = చెలికాడను బుద్ధిచే, అస్మై = భీమ నృపతికై, దదౌ = ఇచ్చెనో, సురోచితం-సుర = దేవతలకు, ఉచితం = తగిన, కామదం = కోరికల నిచ్చునట్టి, తత్ = ఆ చింతామణి మాలను, శ్వశురః = పుత్రిక నిచ్చుటచే మామయైన, ఏషః = ఈ భీమరాజు, నలాయ = నల మహారాజునకై, దదే = ఇచ్చెను.

సమాసములు :

భీమసంజ్ఞయా—భీమ ఇతి సంజ్ఞా = భీమ సంజ్ఞా, తయా = భీమ సంజ్ఞయా.

యక్షసఖ్యాధిగతం: సఖ్యుః భావః = సఖ్యం, యక్షేణ సఖ్యం = యక్షసఖ్యం, యక్షసఖ్యేన అధిగతం = యక్షసఖ్యాధిగతం, తత్ = యక్ష సఖ్యాధిగతం.

సురోచితం: సురాణాం ఉచితం = సురోచితం, తత్ = సురోచితం.

చింతామణిదామ : చింతామణి గ్రథితం దామ = చింతామణిదామ, కామదం-కామాన్ దదాతి ఇతి = కామదం, తత్ కామదం.

భావము :

ఇది మొదలు 38 వ శ్లోకము వఱకును భీమరాజు వరుడైన నలమహారాజున కొసంగిన పెండ్లికానుకలను వర్ణించుచున్నాడు.

పరమ శివుడు తాను కుబేరునితోడి చెలిమి వలన సంపాదించుకొనిన చింతామణిరత్నములతో కూర్చబడినట్టి రత్నహారమును (వ్యోమకేశో భవో భీమః స్థాణూ రుద్ర ఉమాపతిః) అను నిఘంటువు ననుసరించి, తన భీమనామమును వహించె నను అభిమానముతో ఆ భీమరాజున కొసంగెను. ఆ రత్నహారమును దేవతలు ధరింప నర్హులు. అది ధరించిన వారికి సకల కామములను సమకూర్చును. అట్టి హారమును భీమరాజు అల్లుడైన నలమహారాజునకు కానుకగా ఒసంగెను.

శ్లో. బహోర్దురాపస్య వరాయ వస్తున
శ్చిత్తస్య దాతుం ప్రతిబింబకైతవాత్
బభౌతరా మంత రవస్థితం దధ
ద్యదర్థ మభ్యర్థితదేయ మర్థినే. 17

ప. వి. బహోః - దురాపస్య - వరాయ - వస్తునః - చిత్తస్య - దాతుం-ప్రతిబింబ కైతవాత్ - బభౌతరాం - అంతః - అవస్థితం - దధత్-యత్-అభ్యర్థిత దేయం-అర్థినే.

అర్థము: యత్ = ఏ చింతామణి మాల్యము, వరాయ = వరునికై, దాతుం = ఇచ్చుటకు, చిత్తస్య = రాశిగా చేయబడిన, దురాపస్య = దుర్లభమైన,

బహోః = పెక్కైన, వస్తునః = వస్తువుల సమూహమునకు, ప్రతిబింబ కైతవాత్ — ప్రతిబింబ = ప్రతిబింబముయొక్క, కైతవాత్ = నెపము వలన, అంతః = మధ్యభాగమందు, అవస్థితం = ఉన్నట్టి, అభ్యర్థిత దేయం- అభ్యర్థిత = యాచింపబడినదై, దేయం = ఈయదగినదిగా నిశ్చయింపబడిన, అర్థం = వస్తు సమూహమును, దధత్ = ధరించు చున్నదో యనునట్లు, బభౌతరాం = మిక్కిలి వెలుగొందుచుండినది.

వి.- ఆ చింతామణిహారమందు కానవచ్చు ప్రతిబింబము యాచకులు దేనిని యాచించిన దాని నొసంగుటకై సమకూర్చుకొనబడిన వస్తు సమూహముగా భావింపబడుటవలన నిట నుత్ప్రేక్ష. వ్యంజకమును ప్రయోగింపనందువలన అది గమ్యము. ప్రతిబింబకైతవాత్-అని కైతవశబ్దముచే అపహ్నవము చేయుటవలన అపహ్నవము. ఈ అపహ్నవముతో నుత్ప్రేక్ష గూడినది గావున సాపహ్నవోత్ప్రేక్ష.

సమాసములు :

దురాపస్య-దుఃఖేన ఆప్తుం శక్యం = దురాపం, తస్య = దురాపస్య.
ప్రతిబింబకైతవాత్— ప్రతిబింబస్య కైతవం = ప్రతిబింబకైతవం, తస్మాత్ = ప్రతిబింబకైతవాత్.
బభౌతరాం—అతిశయేన బభౌ = బభౌతరాం.
అభ్యర్థితదేయం-అభ్యర్థిత శ్చాసౌ దేయశ్చ = అభ్యర్థితదేయః, తం = అభ్యర్థితదేయం.

భావము :

ఆ చింతామణి మాలయందు పెక్కు వస్తువులు ప్రతిబింబించియున్నవి. అది పరుని కొసంగుటకై చేర్చి పెట్టబడిన యమూల్య వస్తుసంచయముగా భావింపబడినదని యాశయము.

శ్లో. అసిం భవాన్యాః క్షతకాసరాసురం
వరాయ భీమః స్మ దదాతి భాసురం

దదే హి తస్మై ధవనామధారిణే
స శంభుసంభోగనిమగ్నయాఽనయా. 18

ప. వి. అసిం-భవాన్యాః - క్షతకాసరాసురం - వరాయ - భీమః - స్మ - దదాతి-భాసురం - దదే - హి - తస్మై - ధవనామధారిణే - సః - శంభుసంభోగనిమగ్నయా - అనయా.

అర్థము: భీమః=భీమనృపాలుడు, క్షతకాసరాసురం- క్షత=చంపబడిన, కాసరాసురం= మహిషాసురుడు గల్గిన, భాసురం = ప్రకాశించెడి, భవాన్యాః=దుర్గాదేవియొక్క, అసిం=కత్తిని, అనగా దుర్గ భీమరాజున కిచ్చిన కత్తినని భావము, వరాయ=నలునకై, దదాతి స్మ=ఇచ్చుచుండెను, హి=ఏలయనగా, శంభుసంభోగ నిమగ్నయా- శంభు=శివునితోడి, సంభోగ=సురతమందు, నిమగ్నయా=మునింగిన అనగా మహిషాసురుని వధించిన పిమ్మట యుద్ధాసక్తి తొలగిన, కేవలము సంభోగమందు ఆసక్తి గల్గిన, అనయా= ఈ దుర్గచే, ధవనామధారిణే- ధవ=తన ప్రియుడైన శివుని యొక్క, నామ=భీముడను పేరును, ధారిణే=ధరించిన, తస్మై=భీమరాజునకై, సః=ఆ కత్తి, దదే= ఈయబడినది, శత్రువైన మహిషాసురుని చంపిన పిదప ఆ ఖడ్గము తనకు వ్యర్థమని భావించి ఇచ్చినదని భావము.

సమాసములు :

క్షతకాసరాసురం-కాసర ఇతి అసురః=కాసరాసురః; క్షతః కాసరాసురః యేన సః=క్షతకాసరాసురః, తం=క్షతకాసరాసురం.

ధవనామధారిణే, ధవస్య నామ=ధవనామ, ధవనామ ధారయతి ఇతి =ధవనామధారీ, తస్మై=ధవనామధారిణే.

శంభు సంభోగ నిమగ్నయా- శంభునా సంభోగః=శంభుసంభోగః, శంభుసంభోగే నిమగ్నా=శంభుసంభోగ నిమగ్నా. తయా=శంభు సంభోగ నిమగ్నయా.

భావము :

భీమరాజు దుర్గ మహిషాసురుని వధించి తన కొసంగిన ఖడ్గమును వరుడగు నలమహారాజున కొసంగుచుండెను. మహిషాసురుని వధించిన పిమ్మట దుర్గాదేవికి రణాసక్తి తొలగినది. అందువలన శివునితో నేకాంతసురతము ననుభవింప ఆసక్తి కల్గినదై, తన ప్రియుడగు శివుని నామమగు భీముడను పేరును వహించిన భీమనృపతియందు ప్రీతురాలై యా ఖడ్గము నాతని కొసంగినదని యాశయము.

శ్లో. అధారి యః ప్రాఙ్మహిషాసురద్విషా
కృపాణ మస్మై తమదత్త కూకుదః
అహాయి తస్యా హి ధవార్ధమజ్జినా
స దక్షిణార్ధేన పరాంగదారణః. 19

ప. వి. అధారి - యః-ప్రాక్ - మహిషాసురద్విషా - కృపాణం -అస్మై-తం అదత్త-కూకుదః -అహాయి -తస్యాః-హి - ధవార్ధమజ్జినా-సః-దక్షిణార్ధేన-పరాంగదారణః.

అర్థము:- యః = ఏ కత్తి, మహిషాసుర ద్విషా = మహిషాసురుడను రాక్షసునకు శత్రువైన దుర్గాదేవిచే, ప్రాక్ = మునుపు, అధారి = ధరింపబడినదో, తం = ఆ, కృపాణం = కత్తిని, కూకుదః = కన్యాదాతయగు భీమరాజు, అస్మై = ఈ నలమహారాజునకై, అదత్త = ఇచ్చెను, హి = ఏలయనగా, ధవ = ప్రియుడైన భీముడను మఱియొక పేరుగల శివునకు, అర్ధ = ఎడమవైపున సగపాలునందు, మజ్జినా = ప్రవేశించిన, తస్యాః = ఆ దుర్గాదేవియొక్క, దక్షిణార్ధేన = కుడివైపుననున్న సగపు శరీరముచే, పరాంగ దారణః- పర = ఇతరులయొక్క, అంగ = శరీరమును, దారణః = కోయునట్టి, సః = ఆ ఖడ్గము, అహాయి = విడువబడినది. ఖడ్గముతోకూడిన, కుడివైపు శరీరముతో, ప్రియుడగు శంభుని శరీరము ప్రవేశించినచో, దానివలన ఆతని శరీరము కోయబడు నను భావముతో ఆ ఖడ్గము విడువబడినదని యర్థము.

సమాసములు :

మహిషాసురద్విషా-మహిష ఇతి అసురః=మహిషాసురః, మహిషాసురస్య ద్విట్=మహిషాసురద్విట్, తయా=మహిషాసురద్విషా.

కూకుదః-కూకుం దదాతి ఇతి=కూకుదః

ధవార్ధమజ్జినా - ధవస్య అర్ధం = ధవార్ధం, ధవార్ధే మజ్జతి ఇతి = ధవార్ధమజ్జి, తేన=ధవార్ధమజ్జినా.

దక్షిణార్ధేన-దక్షిణం చ తత్ అర్ధం చ = దక్షిణార్ధం, తేన = దక్షిణార్ధేన.

పరాంగదారణః - పరస్య అంగం=పరాంగం, పరాంగం దారయతి ఇతి=పరాంగదారణః.

భావము :

మహిషాసురుని సంహరించిన దుర్గాదేవి ధరించిన ఖడ్గమును కన్యాదాతయగు భీమరాజు నలమహారాజున కొసంగెను. ఆఖడ్గమును దుర్గాదేవి ధరింపక యుండుటకు కారణాంతరము గూడ ఉన్నది. అదేమనగా ఆదుర్గాదేవి యొక్క శరీరమందలి దక్షిణార్ధ భాగము, అర్ధ నారీశ్వరత్వముచే శివుని శరీరమందలి వామార్ధభాగమును ప్రవేశించియున్నది. కావున నామె ఖడ్గమును ధరించినచో, ఆ ఖడ్గము ఆమెకు దక్షిణభాగమందున్న శివుని శరీరమునకు తగిలి, దానిని కోయవలయునను భయము. ఆ భయము వలననే ఆమె ఆ ఖడ్గమును విసర్జించి భీమరాజున కొసంగినదని భావము.

శ్లో. ఉవాహ యః సాంద్రతరాంక కాననః
స్వశౌర్యసూర్యోదయపర్వతవ్రతం
సనిర్ఝరః శాణన ధౌత ధారయా
సమూఢసంధ్యః క్షతశత్రుజాసృజా. 20

ప. వి. ఉవాహ-యః- సాంద్ర తరాంక కాననః-స్వ శౌర్య సూర్యోదయ పర్వత వ్రతం-సనిర్ఝరః-శాణన ధౌత ధారయా - సమూఢసంధ్యః-క్షతశత్రు జాసృజా.

అర్థము: సాంద్రతరాంక కాననః; సాంద్రతర=మిక్కిలి దట్టమైన, అంక= నలుపు వన్నెగల రక్త చిహ్నములనెడి, కాననః=అరణ్యా స్వరూపము గల్గిన, కత్తికి తగిలిన, ఎండిన రక్తపు మరకలు నల్లగా ఉండుట వలన వానియందు నరణ్యత్వ మారోపింపబడినది. శాణనధౌతధారయా- శాణన=పదను పెట్టుటవలన, ధౌత=ప్రకాశ మానమగు, ధారయా= అంచుచే, సనిర్ఝరః=సెలయేటితో గూడినదిగా కానబడుచున్నట్టి, క్షత శత్రుజా సృజా - క్షత=కొట్టబడిన, శత్రుజ=శత్రువుల నుండి ఉద్భ వించిన, అసృజా=రక్తముచే, అనగా ఖడ్గమున కంటిన రక్తముచే నని అర్థము, సమూఢ సంధ్యః-సమూఢ=ధరింపబడిన, సంధ్యః=ఉదయ కాలపు సంధ్యయొక్క శోభను తాల్చిన, యః=ఏ ఖడ్గము, స్వశౌర్య సూర్యోదయ పర్వత వ్రతం- స్వ=తనదగు, శౌర్య=పరాక్రమ మనెడి, సూర్య=సూర్యునకు, ఉదయ పర్వత=ఉదయాద్రి యొక్క, వ్రతం=నియమమును అనగా, నిత్యము సూర్యోదయమును చేయుట అను వ్రతమును అనగా ప్రతిదినము శత్రువులను దండించుటచే, తన ప్రతాపమును వెల్లడి చేయుట అను వ్రతమును, ఉవాహ=వహించెను.

వి. ఖడ్గమందలి రక్తపు మరకలపై అరణ్యత్వమును శౌర్యాదులందు సూర్య త్వాదులను ఆరోపించుట వలన రూపకాలంకారము.

సమాసములు :

సాంద్రతరాంక కాననః-అత్యంతం సాంద్రాః=సాంద్రతరాః, సాంద్రత రాశ్చ తే అంకాశ్చ = సాంద్రతరాంకాః, సాంద్రతరాంకా ఏవ కాననాని యస్య సః=సాంద్రతరాంక కాననః.

స్వశౌర్య సూర్యోదయ పర్వతవ్రతం - స్వస్య శౌర్యం=స్వ శౌర్యం, స్వ శౌర్యమేవ సూర్యః = స్వశౌర్యసూర్యః, స్వశౌర్య సూర్యస్య ఉదయపర్వతః = స్వశౌర్యసూర్యోదయపర్వతః, స్వ శౌర్య సూర్యోదయపర్వతస్య వ్రతం=స్వ శౌర్య సూర్యోదయ పర్వత వ్రతం.

శాణన ధౌత ధారయా - శాణనేన ధౌతా = శాణనధౌతా, శాణన ధౌతా చ సా ధారా చ=శాణనధౌతధారా, తయా=శాణనధౌతధారయా

సనిర్ఝరః—నిర్ఝరైః సహ వర్తతే ఇతి=సనిర్ఝరః

సమూఢసంధ్యః—సమూఢా సంధ్యా యేన సః=సమూఢసంధ్యః.

క్షతశత్రుజాసృజా — క్షతాశ్చ తే శత్రవశ్చ=క్షతశత్రవః, క్షత శత్రుభ్యః జాయతే ఇతి క్షతశత్రుజా, క్షతశత్రుజం చ తత్ అసృక్చ= క్షతశత్రుజాసృక్, తేన=క్షతశత్రుజాసృజా.

భావము:

ఆ ఖడ్గము నిత్యము శౌర్యమనెడి సూర్యునకు నుదయపర్వతమును చేయుచున్నది. అనగా ప్రతిదినము శౌర్యసూర్యోదయమును చేయుటయను వ్రతము నాచరించుచున్నది. ఎట్లనగా ఆ ఖడ్గముపైన రక్తము ఎండి నల్లని మరకలుగ నున్నవి. ఆ మరకలు, అరణ్యముగ నున్నవి. ఆ ఖడ్గము పదను పెట్టుటవలన తెల్లగ తళతళలాడెడునట్టి యంచులు కల్గియున్నది; ఆ యంచులు సెలయేళ్ళుగా నున్నవి. గాయపఱుపబడిన శత్రువుల శరీరముల నుండి కారునట్టి రక్తమును సంధ్యగా వహించియున్నది. కాన నా ఖడ్గము, పైన చెప్పిన విధముగా నడవుల తోడను, సెలయేళ్ళ తోడను, సంధ్యాకాలపు కెంజాయలతోడను, కూడినదై నిత్యము శౌర్యసూర్యునకు నుదయపర్వతవ్రతము నాచరించుచున్నది.

శ్లో. యమేన జిహ్వా ప్రహితేవ యా నిజా
తమాత్మజాం యాచితు మర్థినా భృశం
స తాం దదేఽస్మై పరివారశోభినీం
కరగ్రహార్హా మసిపుత్రికా మపి. 21

ప. వి. యమేన-జిహ్వా-ప్రహితా-ఇవ-యా-నిజా-తం - ఆత్మజాం-యాచితుం-అర్థినా-భృశం-సః-తాం-దదే-అస్మై-పరివారశోభినీం - కరగ్రహార్హాం-అసిపుత్రికాం-అపి.

అర్థము: భృశం=మిక్కిలి, అర్థినా=యాచించునట్టి, యమేన=యమధర్మ రాజుచే, తం=ఆ భీమరాజును, ఆత్మజాం=అతని పుత్రికయైన దమయంతిని, యాచితుం=యాచించుటకు, నిజా=తనదైన, జిహ్వా

నాలుక యోయనునట్లున్న, యా = ఏ, అసిపుత్రికా = కత్తి (దూతిని పంపునపుడు), భీమపుత్రిక, ప్రహితా = పంపబడినదో, పరివారశోభినీం; పరివార = ఒరతోడను, పుత్రిక పక్షమున చెలికత్తెల తోడను, శోభినీం = శోభించునదియు, కరగ్రహార్హాం, కర = చేతితో, గ్రహ = పట్టుకొనుటకు, అర్హాం = తగినదియు, పుత్రికపక్షమున, కరగ్రహ = పాణిగ్రహమునకు అర్హాం = తగినదియు అగు, తాం = ఆ ఖడ్గమును; పుత్రికపక్షమున; అసి పుత్రికను అనగా అసిరూపమున నున్న పుత్రికను అనగా కన్యను, సః = ఆ భీమరాజు, అస్మై = ఇతనికి, దదే = ఇచ్చెను.

వి. ఇక్కడ కత్తియు, కన్యయు ప్రకృతములు గాన ప్రకృత శ్లేషాలంకారము.

సమాసములు:

పరివారశోభినీం-పరివారేణ శోభతే ఇతి = పరివారశోభినీ, తాం = పరివారశోభినీం.

కరగ్రహార్హాం-కరేణ గ్రహః = కరగ్రహః, కరగ్రహాయ అర్హా = కరగ్రహార్హా, తాం = కరగ్రహార్హాం.

అసిపుత్రికాం—అసిరేవ పుత్రికా = అసిపుత్రికా, తాం = అసిపుత్రికాం.

భావము :

భీమనృపాలుడు నలునకు కానుకగా ఖడ్గము నిచ్చెను. ఖడ్గమునకు అసి పుత్రిక యను పేరు కూడ నున్నది. దమయంతిని యాచించుటకై దూతికను పంపునపుడు యమధర్మరాజు, భీమరాజునకై కానుకగా, తన నాలుకవలె తీక్ష్ణమై ప్రాణహరమైనట్టి అసిపుత్రికను ఖడ్గమును పంపెను. దమయంతితో నీయసి పుత్రికను గూడ నలునకు భీమరాజొసంగెను. ఈ యసిపుత్రిక కన్యయై దమయంతివలె వివాహయోగ్యములగు ధర్మములతో నొప్పుచున్నది. దమయంతి చెలికత్తెలు మున్నగు పరివారముతో శోభించుచున్నది. ఈ అసిపుత్రిక యను కన్యయు, పరివారముతో అనగా కత్తినుంచుట కుపయుక్తమగు నొరతో శోభించు చున్నది. దమయంతి ఎట్లు కరగ్రహమునకు అనగా పాణిగ్రహణమునకు తగినదో

అట్లే ఈ యసిపుత్రికయు కరగ్రహమునకు (చేత బట్టుకొనుటకు) తగియున్నది. భీమరాజు కేవలము తనపుత్రికయగు దమయంతినే నలున కీయలేదు. మఱేమనగా నామెతోడ తనకు యముడు కానుకగా పంపినట్టి, యతని నాలుకవలె తీక్ష్ణమై, శత్రువులకు ప్రాణాంతకమైన యసిపుత్రికను సైతము మొసంగెను. తన పుత్రిక అసిపుత్రికయను నిరువురు పుత్రికలను నలున కొసంగెనని యాశయము.

శ్లో. యదంగభూమీ బభతుః స్వయోషితా
మురోజపత్త్రావళి నేత్రకజ్జలే
రణస్థల స్థండిలశాయితా వ్రతే
గృహీతదీక్షై రివ దక్షిణీకృతే. 22

ప. వి. యదంగభూమీ- బభతుః- స్వయోషితాం- ఉరోజపత్రావళి నేత్ర కజ్జలే- రణస్థల స్థండిల శాయితావ్రతే- గృహీతదీక్షైః- ఇవ- దక్షిణీకృతే.

అర్థము. యదంగభూమీ; యత్=ఏ అసిపుత్రిక యొక్క, అంగభూమీ=ఇరు ప్రాంతములు, రణస్థల స్థండిలశాయితా వ్రతే, రణస్థల=యుద్ధరంగ మండలి, స్థండిల=నేలపై, శాయితా=నిద్రించుట యను, వ్రతే= వ్రతమునందు, గృహీత దీక్షైః, గృహీత=గ్రహింపబడిన, దీక్షైః= కత్తి దెబ్బలచే, మరణశయ్య యందు పరుండుటయను వ్రతమునందు దీక్షను చేపట్టిన శత్రువులచే, దక్షిణీకృతే=ఆ వ్రతమునుపదేశించిన, ఋత్విక్కుగా నున్న యసిపుత్రికకు దక్షిణగా ఈయబడిన, స్వయో షితాం=తమ స్త్రీలయొక్క, ఉరోజ పత్రావళి నేత్ర కజ్జలే, ఉరోజ= స్తనములపైని, పత్రావళి=కస్తూరి మున్నగు వానిచే వ్రాయబడిన మకరి కాది పత్రభంగివలె, నేత్రకజ్జలే=కంటియందలి కాటుకవలె, బభతుః= ప్రకాశించినవి. శత్రుస్త్రీలు వైధవ్యమువలన మకరికాది పత్రభంగిని, కాటుకను విడచిపెట్టిరని భావము.

వి. నలుపు వన్నెగల కత్తియొక్క యిఱుప్రాంతములు, శత్రుస్త్రీల మకరి కారి పత్రముగను కన్నులలోని కాటుకగను భావించుటవలన ఉత్ప్రేక్షా లంకారము.

సమాసములు :

యదంగభూమీ—అంగయోః భూమీ=అంగభూమీ, యస్యాః అంగ భూమీ=యదంగభూమీ.

స్వయోషితాం—స్వేషాం యోషితః=స్వయోషితః, తాసాం=స్వయో షితాం.

ఉరోజపత్రావళి నేత్రకజ్జలే—పత్రాణాం ఆవళిః=పత్రావళిః, ఉరో జయోః పత్రావళిః=ఉరోజపత్రావళిః, నేత్రయోః కజ్జలం=నేత్ర కజ్జలం, ఉరోజపత్రావళిశ్చ, నేత్రకజ్జలం చ = ఉరోజపత్రావళి నేత్రకజ్జలే.

రణస్థల స్థండిల శాయితా వ్రతే—రణస్య స్థలం=రణ స్థలం, రణ స్థలే స్థండిలం=రణ స్థల స్థండిలం, శేతే ఇతి=శాయీ, శాయినః భావః= శాయితా, రణస్థలే స్థండిలశాయితా = రణస్థల స్థండిలశాయితా, రణ స్థల స్థండిలశాయితా ఏవ వ్రతం = రణస్థల స్థండిలశాయితావ్రతం, తస్మిన్=రణస్థల స్థండిలశాయితా వ్రతే.

గృహీతదీక్షైః — గృహీతా దీక్షా యై స్తే=గృహీతదీక్షాః, తైః= గృహీతదీక్షైః.

దక్షిణీకృతే—అదక్షిణే దక్షిణే సంపద్యమానే కృతే=దక్షిణీకృతే.

భావము :

భీమరాజు నలున కొసంగిన యా అసిపుత్రిక కిఱువైపులు నల్లగ నున్నవి. అవి యుద్ధ రంగపు నేలపై పరుండుట యను వ్రతమును చేపట్టిన శత్రువులచే అనగా యుద్ధ రంగమున కత్తి దెబ్బలచే మడిసిన శత్రువులచే తమ కావ్రతము నుపదేశించుటచే పౌరోహిత్యము వహించిన అసిపుత్రికకు దక్షిణ నొసంగబడిన తమ తమ స్త్రీల చనుదోయుంపైని కస్తూరికాదులచే రచితమగు మకరికాది పత్ర ములుగను, కన్నులందు తాల్చిన కాటుకగను వెలయుచుండినవి. కత్తి యొక్క యిఱువైపులు నల్లబారి యుండును. మకరికాది పత్రావళియు, కాటుకయు నల్లగా నుండును. కావున ఆ కత్తి యంచులు అట్లు ఉత్ప్రేక్షింపబడినవి. శత్రు స్త్రీలు

భర్తలు చనిపోవుటచే వైధవ్యమును పొందిరి. కాన వారు మకరికాది పత్రావళిని, కాటుకను వర్జించిరని యాశయము.

శ్లో. పురైవ తస్మిన్ సమదేశి తత్సుతా
భికేన యః సౌహృదనాటినాఽగ్నినా
నలాయ విశ్రాణయతి స్మ తం రథం
నృపః సులంఘ్యాద్రిసముద్రకాపథమ్. 23

ప. వి. పురా-ఏవ-తస్మిన్-సమదేశి - తత్సుతాభికేన-యః-సౌహృదనాటినా - అగ్నినా-నలాయ-విశ్రాణయతి-స్మ- తం-రథం-నృపః - సులంఘ్యాద్రి సముద్రకాపథమ్.

అర్థము: తత్సుతాభికేన, తత్ = ఆ భీమరాజుయొక్క, సుతా = పుత్రికయగు దమయంతికి, అభికేన = కాముకుడైన (కావుననే), సౌహృదనాటినా; సౌహృద = మైత్రిని, నాటినా = నటించుచున్న, అగ్నినా = అగ్నిచే, యః = ఏ రథము, పురా + ఏవ = స్వయంవరమునకు ముందే అనగా దూతిని పంపు సమయమందే, తస్మిన్ = ఆ భీముని విషయమందు, సమదేశి = పంపబడినదో, అనగా ఈయబడినదో, సులంఘ్య + అద్రి సముద్రకాపథం; సులంఘ్య = సుఖముగా దాటదగిన, అద్రి = పర్వతములు, సముద్ర = సాగరములు, కాపథం = మెట్ట పల్లములైన ఇఱుకు త్రోవలు గల్గిన, తం = ఆ, రథం = రథమును, నృపః = భీమరాజు, నలాయ = నలునకై, విశ్రాణయతి స్మ = ఇచ్చుచుండెను.

సమాసములు :

తత్సుతాభికేన : తస్య సుతా = తత్సుతా, తత్సుతాయాః అభికః = తత్సుతాభికః, తేన = తత్సుతాభికేన.

సౌహృదనాటినా: సుహృదః భావః = సౌహృదం, సౌహృదం నాటయతి ఇతి = సౌహృదనాటీ. తేన = సౌహృదనాటినా.

సులంఘ్యాద్రిసముద్రకాపథం : సుఖేన లంఘయితుం శక్యాః = సులంఘ్యాః, కుత్సితాః పంథానః = కాపథాః, అద్రయశ్చ, సముద్రాశ్చ, కాపథాశ్చ = అద్రిసముద్రకాపథాః, సులంఘ్యాః అద్రిసముద్రకాపథాః యేనః స = సులంఘ్యాద్రిసముద్రకాపథః, తం = సులంఘ్యాద్రిసముద్రకాపథం.

భావము :

భీమసుతయగు దమయంతిని కామించిన, అగ్నిదేవుడు, తనప్రీతికి సూచకముగా స్వయంవరమునకు పూర్వము దూతిని పంపునపుడు రథము నొకదానిని భీమరాజునకు కానుకగా పంపెను. ఆ రథముచే కొండలను, సముద్రములను, మెట్టపల్లములుగల ఇరుకైనమార్గములను సులభముగా దాటవచ్చును. అట్టి రథమును భీమరాజు తనయల్లుడగు నలమహారాజునకు బహూకరించెను.

శ్లో. ప్రసూతవత్తా నలకూబరాన్వయ
ప్రకాశితాఽస్యాపి మహారథస్య యత్
కుబేరదృష్టాంతబలేన పుష్పక
ప్రకృష్టతైతస్య తతోఽనుమీయతే. 24

ప. వి. ప్రసూతవత్తా - నలకూబరాన్వయప్రకాశితా - అస్య - అపి - మహారథస్య - యత్ - కుబేరదృష్టాంతబలేన-పుష్పకప్రకృష్టతా - ఏతస్య - తతః - అనుమీయతే.

అర్థము. యతః = ఎందువలన, అస్యాపి = ఈ, మహారథస్య = గొప్పదైన రథమునకు పక్షాంతరమున, పదివేలమంది విలుకాండ్రతో పోరఁగల్గిన సామర్థ్యముగల ఒక మహారథునకు, ప్రసూతవత్తా = శ్రేష్ఠమైన సారథిని గల్గియుండుట, పక్షాంతరమున. ఉత్తమమగు సుత్పాదకత్వమును గల్గియుండుట అనగా కుబేరునివలె నుత్తమపుత్రుని గల్గియుండుట, అనలకూబరాన్వయప్రకాశితా-అనల = రథమునొసంగిన యగ్నిచేతను, కూబర =

కాడిని కట్టెడి నొగచేతను, పక్షాంతరమున నలకూబరాన్వయ ప్రకాశితా, నలకూబర=నలకూబరుడను కుబేర పుత్రునిచే, అన్వయ = సంబంధ మున, ప్రకాశితా=ప్రకటింపబడినది. తతః=అందువలన, ఏతస్య= ఈ మహారథమునకు, కుబేరదృష్టాంతబలేన; కుబేర=కుబేరుడను, దృష్టాంత = ఉదాహరణముయొక్క, బలేన = బలముచేత, పుష్పక ప్రకృష్టతా; పుష్పక=పుష్పక విమానముకంటెను, ప్రకృష్టతా= ఆధిక్యము, పక్షాంతరమున, పుష్పక = పుష్పకమను విమానముచే, ప్రకృష్టతా=ఇతరదేవతలకంటె నాధిక్యము, అనుమీయతే=ఊహింప బడుచున్నది. అనగా కుబేరునకు పుష్పక విమాన ముండుటవలన నతని కితరదేవలకంటె ఆధిక్య మూహింపబడునని అర్థము, లేదా పుష్పక విమానముచే అతని, ప్రకృష్టతా ప్ర=ప్రకర్షముతో, కృష్టతా=కొనిపో బడుట ఊహింపబడుచున్నది.

అనగా ఈ మహారథమునకు ఉత్తమ సారథి కల్గి యుండుటచేతను, అగ్నిదేవునిచే నొసంగబడుట చేతను కాడిని వహించు మంచి నొగ యుండుట చేతను కుబేరుని దృష్టాంతముతో పుష్పకవిమానము కంటె నాధిక్యము ప్రకటింపబడినది.

ఈ మహారథునకు నుత్తమ పుత్రుడు కల్గియుండుట యనునది నల కూబరుడను పుత్రుని సంబంధము వలన ప్రకటితమైనది. మఱియు ఆ కుబేరుని దృష్టాంతము కావించుకొనుట వలన నలని మహారథమునకు పుష్పక విమానాదులకంటె వేగాదులందు అధిక్యము సిద్ధించుచున్నది. ఇందు అనుమాన ప్రకారము-

''అయం మహారథః పుష్పకప్రకృష్టో భవితు మర్హతి.
ప్రసూతవత్త్వాది ధర్మసహిత మహారథత్వాత్, కుబేరవదితి.
''ప్రసూతవత్త్వా'' యను దానిని పృథక్పదము గావించి నలకూబరేత్యాది పాఠము ననుసరించినచో-

ప్ర సూతవత్త్వా=ఉత్కృష్టమగు సారథిని కల్గియుండుట, నలకూబరా న్వయప్రకాశితా, నల = నలమహారాజునకు, కూబర = నొగతో,

అన్వయ=సంబంధముచే, ప్రకాశితా=ప్రకటితమైనది, నలునికంటె శ్రేష్ఠుడగు సారథి లేనందువలన, ఆతనిని సారథిగ గల్గియుండుట చేతనే, రథమునకు పుష్పకము కంటెను ప్రకర్ష ఊహింపబడినది.

లేదా

అర్థము: అస్యాఽపి=భీమునిచే నలున కొసంగబడిన, మహారథస్య, మహా=గొప్పదైన, అనగా వేగాది గుణములతో గూడిన, రథస్య=రథమునకు ప్రసూతవత్తా=శ్రేష్ఠమైన సారథిని కల్గియుండుట, యత్=ఎందువలన నలకూబరాన్వయ ప్రకాశితా, నల=నలునకు, కూబర=నొగతోడి, అన్వయ=సంబంధించిన, ప్రకాశితా = ప్రకటితము, శోభితమునై యున్నది. తత్=ఆ కారణము వలన, ఏతస్య=ఈ మహా రథమునకు, పుష్పక ప్రకృష్టతా - పుష్పక=కోరినట్లు వెళ్ళెడి కుబేరుని విమానమునకు వలె, ప్రకృష్టతా=శ్రేష్ఠత్వము, కుబేర దృష్టాంతబలేన-కుబేర=కుబేరుని యొక్క, దృష్టాంత = ఉదాహరణము యొక్క, బలేన=సామర్థ్యము చేత, అనుమీయతే=ఊహింపబడుచున్నది.

ప్రకాశితాఽస్యాఽపి అనునెడ, అపిశబ్దము సముచ్చయార్థము గావున వ్యాప్తి ప్రదర్శనముతోడి పంచావయవ వాక్యములోని ఉపనయ నిగమనములను అది సూచించుచున్నది. మహారథుడైన కుబేరునికిని పుష్పక విమానముచే ప్రకర్ష లేదా ప్రకర్షచే కొని పోబడుట యనునది ఏర్పడినది. ఇట్లు కుబేర దృష్టాంతముచే ముందు ఈ రథమునకు పుష్పకము కంటె ప్రకర్ష ఏర్పడగలదని యూహింపబడుచున్నది, యతః=ఏల యనగా, అస్యాపి= ఈ కుబేరునికిని, నలకూబరాన్వయ ప్రకాశితా, నలకూబరుడను, అన్వయ=సంతానముచే అనగా కుమారునిచే, ప్రకాశితా =శోభితమగు, ప్రసూతవత్తా=జనకత్వము అద్వితీయ సామర్థ్యముచే సాధర్మ్యముతో గూడిన దృష్టాంతము. పై ప్రకార మిచ్చట ననుమాన ప్రకారము.

విమతః మహారథః పుష్పకప్రకృష్టో భవితుమర్హతి. నలకూబరాన్వయ ప్రకాశితప్రసూతవత్త్వాత్. యో యో నలకూబరాన్వయప్రకాశిత ప్రసూత

వత్తావాన్ స స పుష్పక ప్రకృష్టః యథా కుబేరః. అనగా పై యనుమాన ప్రణాళి యందలి విశేషణములు శ్లేషమహిమచే మహారథమందును, మహారథుడైన కుబేరుని యందును సమన్వయ మందును. ఎట్లనగా—

విపక్షమందలి మహారథము పుష్పకమునకంటె నుత్కర్షను పొందుట కర్హమైనది. ఏలయనగా ఆ మహారథము నలునికి నాగతోనున్న సంబంధముచే శోభితమైన మంచి సారథిని కల్గియున్నది. ఏది, ఏది నలుని నాగతోడి సంబంధముచే శోభించిన యుత్తమసారథిని కల్గియున్నదో, అది, అది అనగా అ యా మహారథము పుష్పకమునకంటె శ్రేష్ఠమైనది. కుబేరు డుదాహరణము.

విపక్షమందలి మహారథుడు పుష్పకముచే దేవత లందఱియందు శ్రేష్ఠుడగును. లేదా పుష్పకముచే ప్రకృష్టుడు అనగా చక్కగా కొనిపోబడెడివాడగును. ఏలయనగా ఆ మహారథుడు నలకూబరు డనెడి సంతానముచే శోభించెడి ప్రకృష్టమగు జనకత్వమును గల్గియున్నాడు. ఎవ డెవడు నలకూబరు డనెడి సంతానముచే శోభితమగు జనకత్వమును కల్గియున్నాడో అత డతడు పుష్పక ప్రకృష్టు డగును. అనగా పుష్పకవిమానముచే కొనిపోదగిన వా డగును. అను ననుమానము ననుసరించి పై విషయములు చెప్పబడుచున్నవని కష్టముతో శ్లోకమునకు వ్యాఖ్య చేయవలయును.

వి. పైవిధముగా సాధ్యసాధనాది నిర్దేశము లుండుటవలన నిట ననుమానాలంకారము. రూపక హేతువుగ నిది యుండుటవలన తర్కానుమానముకంటెను విలక్షణమైనది. ప్రసూతవత్తాది విశేషణముతో గూడిన మహారథ శబ్దమునందు శ్లిష్టరూపకము.

సమాసములు :

ప్రసూతవత్తా=ప్రకృష్ట శ్చాసౌ సూతశ్చ =ప్రసూతః, ప్రసూతః అస్య అస్తి ఇతి ప్రసూతవాన్, ప్రసూతవతో భావః=ప్రసూతవత్తా. పక్షాంతరమున; ప్రకృష్టం చ తత్ సూతం చ=ప్రసూతం, ప్రసూతం అస్య అస్తి ఇతి=ప్రసూతవాన్, ప్రసూతవతో భావః=ప్రసూతవత్తా

అనల కూబరాన్వయ ప్రకాశితా - అనలశ్చ కూబరశ్చ = అనల కూబరౌ, అనలకూబరయో రన్వయః = అనల కూబరాన్వయః, అనల కూబరాన్వయేన ప్రకాశితా = అనల కూబరాన్వయ ప్రకాశితా.

నలకూబరాన్వయ ప్రకాశితా, నలకూబర ఇతి అన్వయః = నలకూబ రాన్వయః, నలకూబరాన్వయేన ప్రకాశితా = నలకూబరాన్వయ ప్రకాశితా.

పక్షాంతరమున - కూబరస్య అన్వయః = కూబరాన్వయః, నలేన కూబ రాన్వయః = నలకూబరాన్వయః, నలకూబరాన్వయేన ప్రకాశితా = నల కూబరాన్వయ ప్రకాశితా.

కుబేరదృష్టాంతబలేన, కుబేర ఏవ దృష్టాంతః = కుబేరదృష్టాంతః, కుబేరదృష్టాంతస్య బలం = కుబేరదృష్టాంతబలం, తేన = కుబేర దృష్టాంతబలేన.

పుష్పక ప్రకృష్టతా - పుష్పకాత్ ప్రకృష్టతా = పుష్పకప్రకృష్టతా.

పక్షాంతరమున - పుష్పకేన ప్రకృష్టతా = పుష్పకప్రకృష్టతా.

భావము :

మంచి సారథిని కల్గి యుండుట వలన, అగ్ని దేవునిచే నీయబడుట వలన, శ్రేష్ఠమైన నాగను కల్గి యుండుట వలన నీ మహారథమునకు కుబేరుని దృష్టాంతముగా నుంచుకొనుట వలన పుష్పక విమానము కంటెను నుత్కర్ష యూహింప బడుచున్నది.

నలకూబరుడను సంతానము ఉండుటచే కుబేరుడను మహారథునకు శ్రేష్ఠమైన జనకత్వము వెల్లడి యగుచున్నది. ఆ జనకత్వమే ప్రసూతవత్తా శబ్దమున కర్థము. నలకూబరాన్వయశబ్దముచే నలకూబరుని సంబంధమును దీసుకొనుటవలన కుబేరదృష్టాంతకత్వ మేర్పడుచున్నది. అందువలన ఆతని పుష్పకము కంటెను వేగవత్త్వాదిగుణాతిశయము ప్రకృత రథమున కేర్పడును. ఆ కుబేరునకును, ఆ పుష్పకవిమానముచే, ప్ర = చక్కగా, కృష్టతా = కొని పోబడుట, లేదా, ప్రకృష్టతా = దేవత లందఱిలో నాధిక్యము సంభవించును. దేవతలలో నెవ్వరికిని పుష్పకము వంటి విమానము లేదుగదా! అది యీ కుబే రునికి మాత్రమే యున్నది గాన దానిచే నీతనికి ప్రకృష్టత, ఆధిక్యము ఏర్పడును.

నలునిచే, కూబర=నొగకు, అన్వయ=సంబంధముండుట వలన నీ మహా రథమునకు నలునివంటి యుత్కృష్ట సారథిని గల్గియుండుట యను ప్రసూత వత్త ఏర్పడినది. కుబేరునకు నలకూబరుడను పుత్రునిచే, ప్రసూతవత్త్వము రాగా నలుని మహారథమునకు నలునితో నొగకు సంబంధ మేర్పడుట వలన, ప్రకృష్టసారథిమత్త్వరూప, ప్రసూతవత్త ఏర్పడినది. ఈ శ్లిష్టార్థములకు కుబేరదృష్టాంతమే కారణము కాన విమతమైన మహారథము (విమతుడైన మహారథుడు) పుష్పకప్రకృష్టుడు. ఏల యనగా నల కూబరాన్వయ ప్రకాశిత ప్రసూతవత్త్వమును గల్గియున్నారు. అనగా నలకూబరాన్వయ=నలకూబరుడను సంతానముతో, నలునకు నొగతోడి సంబంధముతో శోభిత ప్రసూత వత్త్వమని యర్థము, ఏది ఏది లేదా ఎవడు ఎవడు నలకూబరాన్వయ ప్రకాశిత ప్రసూతవత్త్వమును గల్గియుందురో, అది అది లేదా అతడు కుబేరుడువలె పుష్పక ప్రకృష్టతను కల్గియుండునని యనుమానముతో కుబేరుని దృష్టాంతము గావించుకొని, శ్లోకార్థమును కష్టముతో గ్రహింపవలయును. ఇట్లే నలుని కొసంగబడిన మహారథము పుష్పక విమానమును మించి శోభించుచున్నదని యాశయము.

శ్లో. మహేన్ద్రముచ్చైఃశ్రవసా ప్రతార్య య
న్నిజేన పత్యాఽకృత సిన్ధు రన్వితం
స త ద్దదేఽస్మై హయరత్న మర్పితం
పురాఽనుబద్ధుం వరుణేన బన్ధుతామ్. 25

ప. వి. మహేన్ద్రమ్-ఉచ్చైఃశ్రవసా - ప్రతార్య-యత్-నిజేన - పత్యా- అకృత-సిన్ధుః-అన్వితం-సః-తత్-దదే-అస్మై-హయరత్నమ్ - అర్పితం-పురా-అనుబద్ధుం-వరుణేన-బన్ధుతామ్.

అర్థము: సిన్ధుః=సముద్రుడు, ఉచ్చైఃశ్రవసా=ఉచ్చైఃశ్రవస్సనెడి గుఱ్ఱముచే, మహేన్ద్రం = ఇంద్రుని, ప్రతార్య = వంచించి, యత్ = ఏ, ఉచ్చైఃశ్రవస్సుకంటెను శ్రేష్ఠమైన, హయరత్నం=శ్రేష్ఠమైన గుఱ్ఱమును, నిజేన =తనకుసంబంధించిన, పత్యా = పాలకుడైన వరుణునితో, అన్వితం= దానముతోఁ గూడిన ధానినిగా, అకృత = చేసెనో, అనగా వరుణున

కొసంగెనో, పురా = స్వయంవరమునకు మునుపే, బంధుతామ్ = చుట్టరికమును, అనుబద్ధుం = నడపుటకు, వరుణేన = వరుణునిచే, అర్పితం = సమర్పింపఁబడిన అనగా భీముని కొసంగఁబడిన, తత్ = ఆ యశ్వరత్నమును, సః = ఆభీమరాజు, అస్మై = ఈ నలమహారాజుకొఱకు, దదే = ఇచ్చెను.

సమాసములు ;

హయరత్నం - హయనాం రత్నం - హయరత్నం, - తత్ = హయరత్నం.
బంధుతాం - బంధో ర్భావః = బంధుతా, తాం = బంధుతాం.

భావము ;

సముద్రమునుఁ జిలుకునప్పుడు ఉచ్చైఃశ్రవస్సనెడి గుఱ్ఱము పుట్టెను. దానిని ఆ సముద్రుఁడు దేవేంద్రుని వంచించి యతని కిచ్చెను. తర్వాత దాని కంటెను శ్రేష్ఠమైన మఱియొక గుఱ్ఱమును తనకు ప్రభువైన వరుణదేవుని కొసంగెను. ఆ వరుణుఁ డా గుఱ్ఱమును స్వయంవరమునకు మునుపే, భీమరాజుతో చుట్టరికమునుఁ గలుపుకొనుటకు, నాభీమున కొసంగెను. ప్రకృతము దమయన్తీ వివాహకాలమం దాభీమరా జాగుఱ్ఱమును నలున కొసఁగెను.

శ్లో. జవా దవారీకృత దూర దృక్పథ
స్తథాఽక్షియుగ్మాయ దదే ముదం న యః
దద ద్దిదృక్షాదరదాసతాం యథా
తథైవ తత్పాంసులకణ్ఠనాలతామ్. 26

ప. వి. జవాత్ - అవారీకృత దూరదృక్పథః - తథా - అక్షియుగ్మాయ - దదే - ముదం - న - యః - దదత్ - దిదృక్షాదరదాసతాం - యథా - తథా - ఏవ - తత్ - పాంసులకణ్ఠనాలతామ్.

అర్థము:- అక్షియుగ్మాయ = ప్రేక్షకుని నేత్రములకు రెంటికిని, దిదృక్షాఽఽదరదాసతాం, దిదృక్షా = చూడగోరిక యందలి, ఆదర = ఆసక్తికి,

దాసతాం = వశమగుటను, దదత్ = కల్గించుచున్న, యః = ఏ గుఱ్ఱము, జవాత్ = వేగమువలన, తథా = ఆ ప్రకారము, అవారీకృత దూరదృక్ప థః; అవారీకృత = దగ్గరగా చేయబడిన (జలరహితముగాఁ జేయఁబడిన) దూరదృక్పథః, దూర = దూరముగా ప్రసరించు, దృక్పథః = నయన మార్గము కల్గిన దగుచు అనగా గుఱ్ఱమును చూచువారి దృష్టిమార్గమునకు పెక్కు యోజనముల దూరము లాగికొనిపోయినదగుచు లేదా, అవారీ కృతదూరదృక్పథః, అవారీకృత = అడ్డములేనిదిగ జేయఁబడిన, దూర దృకృథః = దూరముగా ప్రసరించు నయనమార్గము గల్గినదై అనగా చూడవలసిన వస్తువుచే, చూడగోరినవారి దృష్టి కవరోధ మేర్పడును, కాని ప్రకృతము గుఱ్ఱము వేగముగా వెళ్ళుట వలననే దూరదృష్టి ప్రసర మార్గమున కడ్డు కలఁగలేదని యర్థము, యథా = ఎట్లు, ముదం = సంతోషమును, న దదే = ఈయలేదో - వేగముగా గుఱ్ఱము పరుగిడు చుండుటవలన, ప్రేక్షకులకు చూచుట కవకాశము లేనందువలన నేత్రము లకు తృప్తి కలుగలేదు, అందువలన వారియందు చూడవలయుననుఁ గోరికనే పెంచినదని యర్థము. తథా = ఆ ప్రకారముగనే, తత్పాంసుల కణ్ఠనాలతాం, తత్ = ఆ గుఱ్ఱముచే, పాంశుల = గుఱ్ఱపుగిట్టనుండి యెగుర గొట్టఁబడిన దుమ్ముతోఁగూడుటచే నిండిన, కణ్ఠనాలతాం = కణ్ఠనాలము కల్గి యుండుటను, దదత్ = కల్గించుచు, ననగా లక్షణతో నుత్కణ్ఠనుఁ గల్గించుచు, ముదం = సంతోషమును, న దదే = ఒసంగలేదు. కణ్ఠశోష నొసంగునది యెట్లు సంతోషము నొసంగును?, ఇచ్చట నయన యుగ్మము పాంసుల కణ్ఠనాలము నెట్లు కల్గియుండుననగా దూరముందుండి ఎగర గొట్టబడిన ధూళిచే, దుమ్ముపడిన యంచులు గల్గియుండుట వలన నుత్కణ్ఠతో వర్తించుటవలన నని యర్థము. ఎల్లప్పుడు నీ గుఱ్ఱము దర్శింపఁదగినదని యర్థము.

వి. ఇచ్చట అవారీకృతదూరదృక్పథ-తత్పాంశుల కణ్ఠనాలత్వ శబ్దములలోని శబ్దశక్తిచే, దాహమును పొంది వానియొక్క దృష్టిపథమునందు క్రమముగా జలరాహిత్యము, శుష్కకణ్ఠనాలత్వములు చేయబడుటవలన హర్షాను త్పత్తియును, వస్తువ్యంజనతో బోధింపబడుచున్నవి గాన - వస్తువుచే

వస్తుధ్వని. అవారీకరణాది సంబంధము లేకపోయినను నాసంబంధమును జెప్పుటవలన సంబంధాతిశయోక్తి.

పక్షాన్తరమున నర్థము ;

యః = ఏ గుఱ్ఱము; అక్షియుగ్మాయ = ప్రేక్షకులైన ప్రజలనయన ద్వయమునకు, దిదృక్షాఽఽదరదాసతాం, దిదృక్షా = తన రూపమును దర్శించుటలోని కోరికయందలి ఆదర = ఆసక్తికి, దాసతాం = లోబడి యుండుటను, దదత్ = కల్పించుచున్నదై, జవాత్ = వేగమువలన, అవారీకృత దూర దృక్పథః. అవారీకృత = సమీపముగా గావింపబడిన, దూర = దూరముకల్గిన, దృక్పథః = నేత్రమార్గము కల్గిన అనగా దూరముగా బోవుటవలన నేత్రములకు విషయముగానిదై, యథా = ఎట్లు కనుల జంటకు, ముదం = ప్రీతిని, న దదే = ఈయలేదో (దర్శనము కల్గినందువలన భీతి కలుగలేదని యర్థము), తథా = అట్లే, మఱల తిరిగినవయ్యు నయనమందును ప్రీతిని కల్గించలేదని యర్థము. ఏలయనగా, గుఱ్ఱము తిరిగివచ్చు సమయమున నేత్రయుగ్మమును చూడవలయునను నాసక్తి పొందుట కణ్ఠనాళత్వమును ననగా ఉత్కంఠితత్వమును కల్గించు సంతోషము నొసంగలేదు. తమ్ = ఆ, అశ్వం = గుఱ్ఱమును, దదే = నలుని కొసంగెను. ఆ గుఱ్ఱపు సౌందర్యమునుఁ జూడగోరినవారు ఎంతలో గుఱ్ఱమునుఁ జూడగల్గిరో, యింతలోనే వేగముగా దూరము వెళ్ళుటవలన నది కనఁబడలేదా, ఒకవేళ వెళ్లినపు డా గుఱ్ఱము కనబడలేదు. కాని తిరిగివచ్చునపుడైనను దానిని జూడవచ్చునను కుతూహలముతో నితర కార్యములను వదలి దానినిఁ జూడ ప్రజలెప్పుడు వేచియుండిరో అప్పు డా గుఱ్ఱము తిరిగి వచ్చుచున్నప్పుడును దాని గిట్టలనుండి ధూళి వారి కంటబడుటవలన జూడ శక్యము కాకపోయినది. ఇట్లు గుఱ్ఱము కనబడక పోవుటవలన జనుల కుత్కంఠ తగ్గలేదు. అందువలన వారి నేత్రములకు సంతోషము కలుగలేదు. కాన, జవాత్ = వేగమువలన, అవారీకృతదూరదృక్పథః, అవారీకృత = ప్రతిషేధింపబడని, దూర = దూరమైన, దృక్పథః = నేత్రమార్గముకల్గిన అనగా నేత్రములచే చాల దూరము వెంబడింపఁబడిన

దని యర్థము. ఇట్టి గుల్మము ప్రజల నేత్రయుగ్మమునకు దర్శనమును, తజ్జన్యమగు సంతోషమును నావిధముగా నీయలేదు. ఏ విధముగా ననగా- తన్ను (గుల్మమును) జూడఁ గోరికను కల్గించుచున్నదై, ఆ నేత్రయుగ్మమునకును, ఆ ప్రేక్షకునికి, శుష్కకణ్ఠత్వము నొసంగినది. నిరంతర దర్శనము లేనందువలన పూర్తిగా ప్రీతి కలుగలేదు. కాని పూజ్యులు చెప్పిన విధముగా నేత్రములకును, చూచువానికిని దుమ్మువలన శుష్కకణ్ఠత్వ మేర్పరచినది. చూడవలసిన వస్తువును చూచుటవలన దృష్టికి నిరోధము వచ్చును. ఇచ్చట అధికవేగముతో వెళ్ళుటవలన గుల్మమునుఁ జూడలేకపోవునట్టి దృష్టినిరోధ మేర్పడలేదు. జలరహితమైన దృష్టి గోచరమార్గము పిపాసువైన అనగా దాహము నొందినట్టి ద్రష్టయొక్క నేత్రయుగ్మమునకు సంతోష మొసంగదు. కాని జలమును చూచినచో పారవశ్యమును కల్గించు నను నీ విధముగా నీ శ్లోకమున కర్థమునుఁ జెప్పుకొనవలయును.

సమాసములు ;

అవారీకృతదూరదృక్పథః-అనవారః అవారః సమ్పద్యమానః కృతః= అవారీకృతః, దృశోః పన్థాః దృక్పథః, దూర శ్చాసౌ దృక్పథశ్చ= దూరదృక్పథః, అవారీకృతః దూరదృక్పథః యేన సః=అవారీకృత దూరదృక్పథః, యద్వా-అవారః వారః సమ్పద్యమానః కృతః= వారీకృతః, న వారీకృతః=అవారీకృతః, అవారీకృతః దూరదృక్పథః యేన సః=అవారీకృతదూరదృక్పథః, యద్వా నాస్తి వారి యస్మిన్, సః=అవారిః, అనవారిః అవారిః సమ్పద్యమానః కృతః అవారీకృతః అవారీకృతః దూరదృక్పథః యేన సః=అవారీకృతదూరదృక్పథః

అక్షియుగ్మాయ : అక్ష్ణోః యుగ్మం = అక్షియుగ్మం, తస్మై = అక్షియుగ్మాయ.

దిదృక్షాదరదాసతాం : ద్రష్టుమిచ్ఛా=దిదృక్షా, దిదృక్షాయా మాదరః =దిదృక్షాదరః, దిదృక్షాదరే దాసః=దిదృక్షాదరదాసః, దిదృక్షాదరదాసస్య భావః=దిదృక్షాదరదాసతా, తాం=దిదృక్షాదరదాసతాం.

తత్పాంసులకణ్ఠనాలతాం: తేన పాంసులః=తత్పాంసులః, తత్పాంసులః కణ్ఠనాలఃయస్య సః=తత్పాంసులకణ్ఠనాలః,తత్పాంసు లకణ్ఠనాలస్యభావః-తత్పాంసుఃకణ్ఠనాలతా, తాం = తత్పాంసులకణ్ఠనాలతాం. లేదా, తస్య పాంసులః=తత్పాంసులః, తత్పాంసుల శ్చాసౌ కణ్ఠనాలశ్చ=తత్పాం సులకణ్ఠనాలః, తత్పాంసులకణ్ఠనాలస్య భావః=తత్పాంసులకణ్ఠనాలతా, తాం=తత్పాంసులకణ్ఠనాలతాం.

భావము ;

ఆ గుఱ్ఱము ప్రజలను చూడఁ గోరికను గల్గించుచు, వేగముగా పరుగిడుట వలన దూరప్రదేశములను సమీపప్రదేశములుగాఁ గావించుచు, దూరముగా పరుగిడిపోవుటవలన ప్రజలదృష్టికి కానరానందుచే వారినేత్రములజంటల కానందమును సమకూర్చలేదు. గుఱ్ఱము నిలచి వారికన్నులకుఁ గనఁబడియున్నచో సంతోషము కల్గియుండెడిది. అట్లు గుఱ్ఱము వేగముగా పోవుసమయమునందు దానినిఁ జూడ లేకపోయినను, తిరిగివచ్చు సమయమునందైనను దానిని, జూచుటకై పరీక్షించు చుండిన ప్రజల కాశాభంగ మేర్పడినది. ఏలయనగా ఆ గుఱ్ఱపు గిట్టలనుండి పైకి లేచిన దుమ్ముచే నాగుఱ్ఱము వారిదృష్టులను కంఠనాళములనుఁ గప్పి శుష్కము గావించి, యనగా నుత్కంఠతో నింపి సంతోషమునుఁ గల్గించలేదు. చూడవలసిన విషయముచే దృష్టికి ప్రతిరోధ మేర్పడును. ఇచ్చట చూడవలసిన విషయమైన గుఱ్ఱము వేగముగా వెళ్లిపోవుట వలన దానిచే ప్రతిరోధములు కగలేదు. అందువలన నా గుఱ్ఱము, అవారీకృతదూరదృక్పథమైనది మఱియు నాగుఱ్ఱము నిర్జలీకృతదూర దృక్పథముగూడ నైనది. పాంసులకణ్ఠనాలత్వమునుఁ గల్గించినది. పిపాసువునకు జలరహితమైన మార్గము దృష్టివిషయమైనచో నది వారిదృష్టికి సంతోషమునుఁ గల్పింపదు. ఏలయనగా పిపాసువునకు జలమును వెదకుటయందే పారవశ్య మేర్పడియుండును. మఱియు నందువలన నాతనికి శుష్కకణ్ఠత్వముగూడ సంభ వించును. ఇట్లు గమనకాలమందుగాని యాగమనకాలమందుగాని యాయశ్వము తన వేగాతిశయముచే ప్రజలదృష్టికి విషయము గాకపోవుటవలన నాయశ్వము యొక్క వేగాధిక్యము, ప్రజలకు దానినిఁ జూచుటయందలి యాసక్తినిబట్టి దాని రామణీయకములు సూచితము లైనవి. అట్టి యశ్వమును భీమరాజు నలున కొసంగెనని యాశయము.

శ్లో. దివస్పతే రాదరదర్శినాఽఽదరా
దఢౌకి య స్తం ప్రతి విశ్వకర్మణా
తమేకమాణిక్యమయం మహోన్నతం
పతద్గ్రిహం గ్రాహితవాన్ నలేన సః. 27

ప.వి. దివస్పతేః-ఆదరదర్శినా-ఆదరాత్-అఢౌకి-యః-తం-ప్రతి-విశ్వకర్మణా-తమ్ - ఏకమాణిక్యమయం-మహోన్నతం-పతద్గ్రిహం - గ్రాహితవాన్-గతేన-సః.

అర్థము : దివస్పతేః = దమయంతి యం దనురాగము గల్గిన ఇంద్రునకు, ఆదర దర్శినా = భీమరాజును(గూర్చి యాదరమును(జూపుచున్న, విశ్వకర్మణా = దేవలోకపు శిల్పియగు విశ్వకర్మచే, తం ప్రతి = ఆ భీమ రాజును(గూర్చి, ఆదరాత్ = ఆదరమును(చూపుట వలన అనగా - తనకు ప్రభువగు నింద్రునకు దమయంతియం దనురాగ ముండుటవలన భీమునియందు నాదరము కానవచ్చుచున్నది. అందువలన తనకును, నామె తండ్రియగు భీమరాజునందు నాదరముచూపుట యుచితమని విశ్వకర్మ భీమునిపై నాదరము(చూపెను. యః = ఏ, తాంబూలాదుల యుమ్మిని గ్రహించెడి గిన్నె, అఢౌకి = పంపబడినదో, తం = ఆ విశ్వకర్మచే నొసంగబడినదియు, ఏకమాణిక్యమయం = ఒక్క పద్మరాగమణిచే నిర్మింపబడినదియునునగు, మహోన్నతం = మిక్కిలి శ్రేష్ఠమైనదియు నగు, పతద్గ్రిహం = తాంబూలాదుల యుమ్మిని గ్రహించెడి యాగిన్నెను సః = ఆ భీమరాజు, నలేన = నలునిచే, గ్రాహితవాన్ = గ్రహింపచేసెను.

సమాసములు ;

దివస్పతేః — దివః పతిః = దివస్పతిః, తస్య = దివస్పతేః.
ఆదరదర్శినా — ఆదరం దర్శయతీతి = ఆదరదర్శి, తేన = ఆదర దర్శినా.
ఏకమాణిక్యమయం — ఏకశ్చాసౌ మాణిక్యశ్చ = ఏకమాణిక్యః, ఏక మాణిక్యస్య వికారః = ఏకమాణిక్యమయః, తం = ఏకమాణిక్యమయం.

మహోన్నతం - మహాంశ్చాసౌ ఉన్నతశ్చ = మహోన్నతః, తం = మహోన్నతం.

భావము ;

దమయంతిపై ననురాగముగల యింద్రునికి, భీమరాజుపైని యాదరమును గమనించి విశ్వకర్మ, ఆ భీముని గూర్చి యాదరము చూపి తాంబూలాదుల యుమ్మిని గ్రహించెడి పద్మరాగమణిమయమైన తట్టను బహుమతిగా నతనికిఁ బంపెను. అతి శ్రేష్ఠమగు నా పతద్గ్రహ మనఁబడు తట్ట నా భీమరాజు నలునికిఁ బెండ్లి కానుకగా నొసంగెను ॥27॥

శ్లో. నలేన తామ్బూలవిలాసి నోజ్ఝితై
ర్ముఖస్య యః పూగకణై ర్భృతో న వా
ఇతి వ్యవేచి స్వమయూఖమణ్డలా
దుదఞ్చదుచ్చారుణతారుచా చిరాత్. 28

ప. వి. నలేన-తాంబూలవిలాసినా-ఉజ్ఝితైః-ముఖస్య-యః-పూగకణైః- భృతః-న-వా-ఇతి-వ్యవేచి-స్వమయూఖమణ్డలాత్-ఉదఞ్చదుచ్చారుణతారుచా - చిరాత్.

అర్థము. యః = ఏ, పతద్గ్రహము అనగా వీటికాది గండూషపాత్ర, స్వమయూఖమణ్డలాత్, స్వ = తనవైన, మయూఖ = కిరణములయొక్క, మణ్డలాత్ = సమూహమువలన, ఉదఞ్చదుచ్చారుణతారుచా; ఉదఞ్చత్ = ఉదయించుచున్న, ఉచ్చ = ఉన్నతమైన, అరుణతా = రక్తవర్ణము యొక్క, రుచా = కాంతిచే, తాంబూలవిలాసినా = తాంబూల ప్రియుఁడైన, నలేన = నలునిచే, ఉజ్ఝితైః = ఉమ్మివేయబడిన, ముఖస్య = నోటికి సంబంధించిన, పూగకణైః = పోకముక్కలచే, భృతః = నింపినదా, నవా = లేదా యని, సందిహ్యా = సందేహించి, చిరాయ = చాలకాలమునకు, వ్యవేచి = నిశ్చయింపబడినది.

విశే. కిరణముల రక్తకాంతితో నిండిన తాంబూలపు టుమ్మితట్ట, అతఁడు ఉమ్మి వేసిన తాంబూలపు ముక్కలతో నిండినదా లేదా యని సంశయించి, చాలకాలమునకు నిండినదని నిశ్చయమునకు వచ్చుటవలన, నిశ్చయముతో ముగియు సందేహాలంకారము.

సమాసములు ;

తాంబూలవిలాసినా — తాంబూలమేవ విలాసః = తాంబూలవిలాసః, తాంబూలవిలాసః అస్యాఽస్తీతి = తాంబూలవిలాసీ, తేన = తామ్బూల విలాసినా.

పూగకణైః — పూగస్య కణాః-పూగకణాః, తైః = పూగకణైః.

స్వమయూఖమండలాత్ — స్వస్య మయూఖాః = స్వమయూఖాః, స్వమయూఖానాం మణ్డలం = స్వమయూఖమణ్డలం, తస్మాత్ = స్వమయూఖ మణ్డలాత్.

ఉదఞ్చదుచ్చారుణతారుచా — అరుణస్య భావః = అరుణతా; ఉచ్చా చ సా అరుణతా చ = ఉచ్చారుణతా, ఉదఞ్చన్తీ చ సా ఉచ్చారుణతా చ- ఉదఞ్చదుచ్చారుణతా, ఉదఞ్చదుచ్చారుణతాయాః రుక్ = ఉదఞ్చదుచ్చారుణతారుక్, తయా = ఉదఞ్చదుచ్చారుణతారుచా.

భావము ;

ఆ భీమసేనుడు నలున కొసంగిన పతద్గ్రిహ మనబడు గండూషపాత్ర పద్మరాగయుత మైనందువలన దానినుండి యెఱ్ఱని కిరణములు ప్రసరించుచుండినవి. తాంబూలప్రియుడైన నలమహారాజు ఉమ్మివేసిన పోకముక్కలు మున్నగునవియు నెఱ్ఱగా నున్నవి. ఎఱ్ఱని పద్మరాగపు కాంతులతో నివి మిళితములైనందువలన, వీని భేదము తెలియశక్యము గానందువలన, నా పతద్గ్రిహ మను నుమ్మిపాత్ర యానలుడు ఉమిసిన పోకముక్కలతో నిండినదా లేదా యని చాలకాలము సందేహించి, పిదప నిండినట్లే నిశ్చయింప సాధ్యమైనది. ॥28॥

శ్లో. మయేన భీమం భగవన్త మర్చతా
నృపేఽపి పూజా ప్రభునామ్ని యా కృతా
అదత్త భీమోఽపి స నైషధాయ తాం
హరిన్మణే ర్భోజనభాజనం మహత్. 29

ప. ఛి. మయేన-భీమం-భగవన్తమ్- అర్చతా-నృపే-అపి-పూజా-ప్రభునామ్ని-యా- కృతా- అదత్త- భీమః- అపి- సః-నైషధాయ- తాం-హరిన్మణేః-భోజనభాజనం-మహత్.

అర్థము: భగవన్తం=భగవంతుఁడగు, భీమం = భీమనామముతో నొప్పునట్టి శివుని, అర్చతా=పూజించుచున్న, మయేన=మయుఁడను దేవశిల్పిచే, ప్రభునామ్ని=ప్రభువైన శివునియొక్క నామమును దాల్చిన, నృపేఽపి =భీమనృపాలునందును, యా=ఏ, పూజా=పూజ, కృతా=చేయబడినదో అనగా నాస్వామికి కానుకగా యే మరకతమణిమయమగు పాత్ర యొసంగబడినదో, సః = ఆ భీమరాజు, హరిన్మణేః=మరకతమణి యొక్క అనగా గారుడమణియొక్క (గారుడమణినిర్మితము కాన నన్న మందలి విషమును హరించును) మహత్=గొప్పదైన, భోజనభాజనం =అన్నపాత్రను, అనగా మయకృత పూజా రూపముననున్న దానిని, నైషధాయ=నలునకు, అదత్త=ఇచ్చెను.

సమాసములు :

ప్రభునామ్ని- ప్రభోః నామ యస్మిన్ సః-ప్రభునామా; తస్మిన్= ప్రభునామ్ని.

నైషధాయ: నిషధానాం రాజా=నైషధః, తస్మై=నైషధాయ.

హరిన్మణేః: హరి చ్చాసౌ మణిశ్చ=హరిన్మణిః, తస్య=హరిన్మణేః

భోజనభాజనం: భోజనస్య భాజనం, తత్=భోజనభాజనం.

భావము :

భగవంతుడగు శివుని పూజించు దేవశిల్పియగు మయుఁడు భీముడను భగవంతుని నామమును దాల్చిన భీమనృపాలు విషయమున కానుకగా మరకత మణి మయమగు భోజనపాత్ర నొసంగెను. అది గారుడమణినిర్మితము కాన అన్నమందలి విషములను వారింప గల్గినది. అట్టి గారుడమణిమయమగు భోజన పాత్రమును భీమరాజు నలున కొసంగెను. ॥29॥

శ్లో. ఛదే సదైవ చ్ఛవి మస్య బిభ్రతాం
న కేకినాం సర్పవిషం ప్రసర్పతి
న నీలకణ్ఠత్వ మధాస్య దత్ర చేత్
స కాలకూటం భగవా నభోక్ష్యత. 30

ప. వి. ఛదే - సదా - ఏవ - ఛవిమ్ - అస్య - బిభ్రతాం - న - కేకినాం - సర్పవిషం - ప్రసర్పతి - న - నీలకణ్ఠత్వమ్ - అధాస్యత్ - అత్ర - చేత్ - సః - కాలకూటం - భగవాన్ - అభోక్ష్యత.

అర్థము: అస్య=ఈ గారుడమణిమయమైన పాత్రయొక్క, ఛవిం=కాంతిని, సదైవ=ఎల్లప్పుడు, ఛదే=ఱెక్కయందు, బిభ్రతాం=దాల్చినట్టి, కేకినాం=నెమళ్లయొక్క విషయమందు, సర్పవిషం=పాముల విషము, న ప్రసర్పతి=వ్యాపింపదు, సః=ఆ, భగవాన్=భగవంతుఁడగు నీశ్వరుఁడును, అత్ర=గరుడపచ్చలపాత్రయందు, కాలకూటం= హాలాహలమును, అభోక్ష్యత యది=భుజించియున్నచో, తదా= అప్పుడు, నీలకణ్ఠత్వం=నల్లని కంఠము గలవాడుగా నుండుటను, న అధాస్యత్=ధరించి యుండువాడు కానేరడు, కాని యాపాత్రయందు భుజింపనందువలననే కాలకూటవిషము, ఆతని కణ్ఠమును వ్యాపించి నందువలన, నీలకంఠత్వ మేర్పడినది. ఆ పాత్రయొక్క రంగును ధరించుటచేతనే సర్పవిషము నెమలిశరీరమున వ్యాపించుట లేదు. ఇఁక నా పాత్రయందు భుజించినచో విషవ్యాప్తికి ప్రసక్తి యెక్కడిది ?

సమాసములు ;

సర్పస్య విషం=సర్పవిషం.
నీలకణ్ఠత్వం - నీలః కణ్ఠః యస్య సః=నీలకణ్ఠః, నీలకణ్ఠస్య భావః=
నీలకణ్ఠత్వం, తత్=నీలకణ్ఠత్వం.

భావము :

ఈ గారుడమణిమయమగు భోజన పాత్రయొక్క కాంతిని ఱెక్కల యందు ధరించుటచేతనే నెమలియొడలియందు సర్పవిషము ప్రాకుటలేదు. భగవంతుడగు నా యీశ్వరుఁడు, ఈ పాత్రయందు హాలాహలమును భుజించి యున్నచో, నాతని కంఠమందలి విషము తొలగిపోయినదై యతనికి నీల కణ్ఠత్వము అనగా విషమును కంఠమున వహించుటచే నేర్పడిన నల్లని కణ్ఠమును గల్గియుండుట ఏర్పడియే యుండదు. ॥30॥

శ్లో. విరోధ్య దుర్వాసస మస్ఖల ద్దివః
స్రజం త్యజ న్నస్య కి మిన్ద్రసింధురః
అదత్త తస్మై స మదచ్ఛలాత్ సదా
య మభ్రమాతఙ్గతయేవ వర్షుకమ్. 31

ప. వి. విరోధ్య - దుర్వాససమ్ - అస్ఖలత్ - దివః- స్రజం - త్యజన్ - అస్య-
కిమ్ - ఇన్ద్రసింధురః - అదత్త - తస్మై - సః- మదచ్ఛలాత్-సదా-
యమ్ - అభ్రమాతఙ్గతయా - ఇవ - వర్షుకమ్.

అర్థము: అభ్రమాతఙ్గతయా ఇవ=ఐరావతముగా నుండుట చేతనో యనునట్లు లేదా, అభ్రమాతఙ్గతయా ఇవ, అభ్ర=మేఘమువలె (నల్లని), మాత ఙ్గతయా ఇవ=ఏనుగుగా నుండుటచేతనో యనునట్లు, మదచ్ఛలాత్; మద=మదజలమును స్రవించుటయను, ఛలాత్=నెపమువలన, సదా= ఎల్లప్పుడు, వర్షుకం=వర్షించునట్టి, యం=ఏ, సింధురం=ఏనుగును, తస్మై = ఆ నలునికై, అదత్త=ఇచ్చెనో; సః=ఆ, నలుని కొసంగఁ

బడిన యేనుగు, దుర్వాససం=దుర్వాసుడను మహర్షిని, విరోధ్య= (పుష్పమాలను పారవేయుటవలననే) కోపింపఁజేసి, అస్య=ఈ దుర్వాసునికి సంబంధించిన (అనగా దుర్వాస మహర్షిచే ఇంద్రుని కొసంగ బడినదై, యింద్రునిచే నైరావత కుంభమం దుంచబడిన) స్రజం= మాలను; త్యజన్=తొండముచే భూమియందు పారవైచిన, ఇన్ద్రసింధురః=ఇంద్రుని గజమైన ఐరావతముగా, దివః=స్వర్గమునుండి, అస్ఖలత్ కిం=(ఆ దుర్వాసుని శాపమువలన) భూమిపైఁ బడినదా యేమి ?

వి. నలుని కొసంగబడిన ఏనుగు దుర్వాసుని శాపమువలన భూమిపై బడిన యైరావతముగా భావింపఁబడుట వలన నుత్ప్రేక్షాలంకారము.

"మదచ్ఛలాత్" అని యెల్లప్పుడు మదజలమును వర్షించుటకును నెపముగా చెప్పుటవలన నపహ్నవాలంకారము. ఈ యపహ్నవముతో నా యుత్ప్రేక్ష కూడినది గాన సాపహ్నవోత్ప్రేక్ష.

సమాసములు :

ఇంద్రసింధురః - ఇంద్రస్య సింధురః=ఇంద్ర సింధురః

మదచ్ఛలాత్ – మదస్య ఛలం=మదచ్ఛలం, తస్మాత్=మదచ్ఛలాత్.

అభ్రమాతఙ్గతయా : అభ్ర మివ మాతఙ్గః=అభ్రమాతఙ్గః, అభ్రమాతఙ్గస్య భావః=అభ్రమాతఙ్గతా, తయా=అభ్రమాతఙ్గతయా.

భావము ;

ఆ భీమరాజు నలునకై యొక యేనుగు నొసంగెను. అది యైరావతమగుటచేతనో లేక మేఘమువలె నుండుటచేతనో, మదజలమను నెపముతో నిరన్తరము వర్షించుచున్నదై దుర్వాసుని శాపముచే భూమిపైఁ బడిన యైరావతముగా భావింపబడుచుండినది. పూర్వము ఇంద్రుడు ఐరావతము నెక్కి పోవుచుండగా నాయింద్రు నభినందించుచు దుర్వాసమహర్షి మందారపుష్పములచే మాలనుకట్టి యింద్రుని కొసంగెను. ఇంద్రు డా మాల నైరావతము శిరస్సుపై

నుంచెను. ఆ యైరావత మా మాలను తన తొండముతో లాగి నేల పడవైచినది. అందుల కా దుర్వాసమహర్షి కోపించి, యామాల నెట్లు నేలమీద పడవైచితివో యట్లే నీవును నేలపైఁ బడుమని శాప మిచ్చెనని పౌరాణిక గాథ. ప్రకృత మా నలున కొసంగఁబడిన మదగజ మా యైరావతమా! యని భావింపఁబడినది. ॥31॥

శ్లో. మదాత్ మదగ్రే భవతాఽథ వా భియా
పరం దిగన్తాదపి యాత జీవత
ఇతి స్మ యో దిక్కరిణః స్వకర్ణయో
ర్వినాఽఽహ వర్ణస్రజ మాగతై ర్గతైః. 32

ప. వి. మదాత్-మదగ్రే-భవతా-అథ- వా-భియా-పరం-దిగన్తాత్-అపి-యాత-జీవత-ఇతి-స్మ - యః - దిక్కరిణః - స్వకర్ణయోః - వినా - ఆహ-వర్ణస్రజమ్-ఆగతైః-గతైః.

అర్థము: హే దిక్కరిణః=ఓ దిగ్గజములారా ! మదాత్=బలముచేతి గర్వము వలన, మదగ్రే = నాయెదుట, భవత = యుద్ధమునకు నిలువుఁడు. అథవా = లేదా, భియా = బలములేనందువలన గల్గిన భయముచే, దిగన్తాదపి=దిక్కులయంచులనుండియు, పరం=దూరముగా, యాత= వెళ్ళుడు, జీవత = పరుగిడిపోయి యెట్లో యొక యట్లు ప్రాణములను నిలుపుకొనుఁడు. యః=ఏగజము, ఇతి=ఇట్లు, వర్ణస్రజం=అక్షరముల పరుసను, వినైవ = లేకయే, స్వకర్ణయోః = తన చెవులయొక్క, ఆగతైః = ఆగమనరూపములును, గతైః=గమనరూపములునగు నిటు నటు కదలికలచే, ఆహ స్మ=చెప్పుచుండినదో !

వి. ఇచ్చట గజముయొక్క చెవుల కదలికలను మాటలుగా భావించుటవలన నుత్ప్రేక్ష, వ్యంజకమును బ్రయోగింపనందువలన నది గమ్యము.

సమాసములు :

మదగ్రే- మమ అగ్రం=మదగ్రం, తస్మిన్=మదగ్రే
దిగన్తాత్ - దిశా మన్తః=దిగన్తః, తస్మాత్=దిగన్తాత్.

దిక్కరిణః - దిశాం కరిణః = దిక్కరిణః, తస్య సంబుద్ధిః = (హే) దిక్కరిణః.

స్వకర్ణయోః - స్వస్య కర్ణౌ=స్వకర్ణౌ, తయోః=స్వకర్ణయోః

వర్ణస్రజం : వర్ణానాం స్రక్ = వర్ణస్రక్, తాం=వర్ణస్రజం.

భావము :

ఆ యేనుగు తన రెండుచెవుల నిటునటు కదలించుచున్నది. అందు వలన నది దిగ్గజములను సంబోధించి - ఓ దిగ్గజములారా! బలముచే గర్వమును వహించి మీరు నాయెదుట యుద్ధమునకైనను నిలువుడు. లేదా బలము లేదను భయముచే, నాదిక్కుల యంచులనుండియు దూరముగా పారివెళ్లుడు. ఎట్లైనను ప్రాణములను, గాపాడుకొనుఁడు అని, అక్షర పంక్తియనగా మాటలు లేకయే తన చెవుల కదలికతోడనే దిగ్గజములను బెదరించుచున్నట్లు భావింపఁబడినది ॥32॥

శ్లో. అధత్త బీజం నిజకీర్తయే దదౌ
ద్విషా మకీర్త్యై ఖలు దానవిప్రుషః
శ్రవస్రశమైః కుమ్భకుచాం శిరఃశ్రియం
ముదే మదస్వేదవతీ ముపాస్త యః. 33

ప.వి. అధత్త-బీజం-నిజకీర్తయే-దదౌ-ద్విషామ్-అకీర్త్యై-ఖలు-దానవిప్రుషః - శ్రవస్రశమైః - కుమ్భకుచాం - శిరఃశ్రియం - ముదే - మదస్వేదవతీమ్ - ఉపాస్త-యః.

అర్థము:యః=ఏగజము; నిజకీర్తయే = తన కీర్తికై యనగా తన కీర్తుల యంకురములకై, రదౌ=దన్తములనెడి, బీజం=విత్తనమును, తథా= అట్లే, ద్విషాం=శత్రువులకు, అకీర్త్యై=అపకీర్తికి ననగా అపకీర్తుల మొలకలకై, దానవిప్రుషః=మదబిందువు లనెడి, బీజం=విత్తనమును, అధత్త ఖలు=ధరించెనాయేమి?, దంతములచే శత్రువులను చీల్చివేయుట

వలన తనకు కీర్తి గల్గుచున్నది. అట్లే మదగంధముచేతనే శత్రుగజములు పారిపోవుటవలన వానికి నపకీర్తి కల్గుచున్నది, మఱియు, కుమ్భకుచాం, కుమ్భ = కుంభములనెడి, కుచాం = స్తనములుగలదియు, పక్షాన్తరమున కుంభములవంటి కుచములు గలదియునగు, మదస్వేదవతీం = మదజల రూపమైన చెమటగలదియనగు, పక్షాంతరమున మదజలమువంటి స్వేదము గలదియునగు, శిరఃశ్రియం = శిరముయొక్క శోభను, శ్రవశ్రమైః-శ్రవ = చెవులయొక్క, శ్రమైః = వ్యాపారములచే ననగా నిటునటుచేయు కదలి కలచే ననగా చెవు లనెడి విసనకఱ్ఱగాడ్పులచే, ముదే = స్వేదమును ననగా చెమటను తొలగించుటవలని, సంతోషమునకు, ఉపాస్తి కిం = సేవించెనా యేమి?

వి:- ఇచ్చట దంతములు తెల్లగానుండుటవలన, తెల్లని కీర్తికి బీజముగను, మదబిందువులు నల్లగా నుండుటవలన నల్లని యపకీర్తికి బీజముగను, భావింపఁబడుటవలన నిట నుత్ప్రేక్ష.

శిరోలక్ష్మి యను స్త్రీకి శరీరమునందు గల్గిన స్వేదజలమును తన కర్ణతాలములవలని గాడ్పులనెడి, విసనకఱ్ఱగాడ్పులతో దొలగించి హర్షము చేకూర్చ కపోయినను, చేకూర్చినట్లు భావింపబడుటవలనగూడ నుత్ప్రేక్ష. ఇట్లు ఈ మూడు ఉత్ప్రేక్షల కిట తిలతండులన్యాయము ననుసరించి సంసృష్టి.

సమాసములు ;

నిజకీర్త్యై - నిజా చ సా కీర్తిశ్చ = నిజకీర్తిః, తస్యై = నిజకీర్త్యై.

అకీర్త్యై - న కీర్తిః = అకీర్తిః, తస్యై = అకీర్త్యై.

దానవిప్రుషః - దానస్య విప్రుషః.

శ్రవశ్రమైః - శ్రవయోః శ్రమాః = శ్రవశ్రమాః, తైః = శ్రవశ్రమైః

కుమ్భకుచాం- కుమ్భావేవ కుచౌ యస్యాః సా కుమ్భకుచా, పక్షాంతరమున, కుమ్భావివ కుచౌ యస్యాః సా = కుమ్భకుచా, తాం = కుమ్భకుచామ్.

శిరశ్శ్రియం : శిరసః శ్రీః = శిరశ్శ్రీః, తాం = శిరశ్శ్రియం.

మదస్వేదవతీమ్: మద ఏవ స్వేదః = మదస్వేదః, మదస్వేదః అస్యాః అస్తీతి=మదస్వేదవతీ, తాం=మదస్వేదవతీం, పక్షాంతరమున- మదవత్ స్వేదః=మదస్వేదః, మదస్వేదః అస్యాః అస్తీతి = మద స్వేదవతీ, తాం=మదస్వేదవతీం.

భావము :

ఆ గజమున కున్న రెండు దంతములు తెల్లనై యుండుటవలన నవి తన కీర్త్యంకురములకు బీజములుగా నున్నవి. మరియు నాగజము నుండి స్రవించు చున్న మదోదకములు నల్లగ నుండును గాన నవి శత్రువుల యపకీర్తికి బీజము లుగా నున్నవి. అనగా నా గజమునుండి స్రవించు మదగంధమును మూర్కొనిన వెంటనే, శత్రుగజములు పరుగిడిపోవుచున్నవి. కాన నాగజముయొక్క మదో దకములు, శత్రువుల కపకీర్తికి కారణ మగుచున్నవి. ఆ గజముయొక్క శిరో లక్ష్మికి దాని కుమ్భస్థలములు స్తనములుగా నున్నవి. ఆ లక్ష్మి మదజల మను చెమటను, స్వేదరూప సాత్వికభావముగా వహించియున్నది. అట్టి లక్ష్మి కిరు గడల గజము తన కర్ణములనెడి విసనకర్రలచే వీచుటవలన నా శిరోలక్ష్మి కేర్పడిన చెమట యాఱిపోవుటవలన దానికి హర్షము కూర్చుటకై దానిని సేవించుచున్నదా యనున ట్లది భావింపబడినది. అనగా నాగజమున కున్న దంతములు మిక్కిలి ధవళము లనియు, నది నిరంతరము మదోదకమును వర్షించుచున్నదనియు, దాని శిరస్సు మిక్కిలి శోభించుచున్నదనియు, దాని శిరస్సున కిఱుప్రక్కల కర్ణతాలములు కదలించుటవలన గాలి యేర్పడుచున్న దనియు, వీని నన్నింటిని గల్గిన యాగజము మిక్కిలి శోభించుచున్నదనియు భావము ॥33॥

శ్లో. న తేన వాహేషు వివాహదక్షిణే
కృతేషు సఙ్ఖ్యానుభవేఽభవత్ క్షమః
న శాతకుమ్భేషు న మత్తకుమ్భిషు
ప్రయత్నవాన్ కోఽపి న రత్నరాశిషు. 34

ప. వి: న-తేన-వా హేషు-వివాహదక్షిణీకృతేషు-సఙ్ఖ్యానుభవే-అభవత్-క్షమః - న-శాతకుంభేషు-న-మత్తకుంభిషు- ప్రయత్నవాన్ - కః - అపి - న - రత్నరాశిషు.

అర్థము: తేన = ఆ భీమనృపాలునిచే, వివాహదక్షిణీకృతేషు; వివాహ = పెండ్లి యందు, దక్షిణీకృతేషు = దక్షిణలుగాఁ గావింపబడిన, అనగా వరునికి దక్షిణలుగా నీయబడిన, వాహేషు = గుఱ్ఱముల విషయమున, సఙ్ఖ్యాను భవే = లెక్కను తెలిసికొనుటయందు, ప్రయత్నవానపి = ప్రయత్నము కల్గియున్నను, కోఽపి జనః = ఏ మనుష్యుడుగూద, క్షమః = సమర్థుడుగా, న అభవత్ = కాలేదు, తథా = అట్లే, శాతకుంభేషు = పసిడికానుకల యందును, క్షమః = సమర్థుఁడుగా, న అభవత్ = కాలేదు. మత్తకుం భిషు = మదపుటేనుగుల విషయ మందును, న క్షమః = శక్తుఁడు కాలేదు, రత్నరాశిషు = రత్నరాసుల యందును, న క్షమః = శక్తుడు కాలేదు, గుఱ్ఱములు మున్నగు పెండ్లికానుకలు లెక్కకు మించిపోయి యుండినవి.

సమాసములు :

వివాహదక్షిణీకృతేషు:- అదక్షిణాః దక్షిణాః సమ్పద్యమానాః కృతాః = దక్షిణీకృతాః, వివాహస్య దక్షిణీకృతాః = వివాహదక్షిణీకృతాః, తేషు = వివాహదక్షిణీకృతేషు.

సఙ్ఖ్యానుభవే :- సఙ్ఖ్యాయాః అనుభవః = సఙ్ఖ్యానుభవః, తస్మిన్ = సఙ్ఖ్యానుభవే.

మత్తకుమ్భిషు: కుంభః ఏషా మస్తీతి = కుమ్భినః, మత్తాశ్చ తే కుమ్భి నశ్చ = మత్తకుమ్భినః, తేషు = మత్తకుమ్భిషు.

ప్రయత్నవాన్ :- ప్రయత్నః అస్య అస్తీతి = ప్రయత్నవాన్.

రత్నరాశిషు: రత్నానాం రాశయః = రత్నరాశయః, తేషు = రత్న రాశిషు.

భావము :

ఆ భీమరాజుచే వివాహకాలమునందు వరునికి దక్షిణలుగా నీయఁబడిన గుఱ్ఱములను గాని పసిడి కానుకలను గాని, మదపుటేనుగులను గాని, రత్న రాసులను గాని లెక్కింప నొక్కఁడును సమర్థుఁడు కాఁజాలఁడు. అనగా నా భీమరాజు, వరుఁడైన నలమహారాజున కిచ్చిన కానుక లసంఖ్యాకములు, నపరి మితములు నైయుండినవి. ॥34॥

శ్లో. కరగ్రహే వామ్య మధత్త య స్తయోః
ప్రసాద్య భైమ్యాఽను చ దక్షిణీకృతః
కృతః పురస్కృత్య తతో నలేన సః
ప్రదక్షిణ స్తత్క్షణ మాశుశుక్షణిః. 35

ప. వి. కరగ్రహే - వామ్యమ్ - అధత్త - యః - తయోః - ప్రసాద్య - భైమ్యా - అను - చ - దక్షిణీకృతః - కృతః - పురస్కృత్య - తతః - నలేన - సః - ప్రదక్షిణః - తత్క్షణమ్ - ఆశుశుక్షణిః.

అర్థము: యః=ఏ, ఆశుశుక్షణిః=అగ్ని, తయోః=ఆ నలదమయంతుల యొక్క కరగ్రహే=పాణిగ్రహణమునందు, వామ్యం=వక్రత్వమును, ఎడమ వైపునుండుటను, అధత్త=ధరించియుండెనో, అను=వెనుక, భైమ్యా =దమయంతిచే, ప్రసాద్య=స్తుతిమున్నగు వానిచే ప్రసన్నుఁడుగా జేయఁబడి, దక్షిణీకృతః=అనుకూలుఁడు గావింపబడెను, కుడి భాగ మునం దుండువాడుగాఁ జేయఁబడెను, తతః=తర్వాత, నలేన=నలునిచే సః=ఆయగ్ని, తత్క్షణం=ఆక్షణమున, ననగా వివాహకాలమున, పుర స్కృత్య=ముందుంచుకొనఁబడి, అనగా ఉల్లేఖనాది సంస్కారములచే ముందుంచుకొనఁబడి, ప్రదక్షిణః=మిక్కిలి యనుకూలుఁడుగను, కుడి వైపున నుండువాఁడుగను. కృతః=చేయఁబడెను, పూర్వము ప్రతి కూలమైన యగ్ని యిప్పుడు అనుకూలుఁడుగాఁ జేయఁబడెనని యర్థము. అనగా నన్ని ప్రదక్షిణాది వివాహ సంస్కారము లనుష్ఠింప బడినవని యర్థము.

సమాసములు ;

కరగ్రహే-కరస్య గ్రహః లేదా కరే గ్రహః=కరగ్రహః, తస్మిన్=కరగ్రహే.

ఆశుశుక్షణిః-ఆశు శోషితు మిచ్ఛతీతి=ఆశుశుక్షణిః

దక్షిణీకృతః-అదక్షిణః దక్షిణః సమ్పద్యమానః కృతః=దక్షిణీకృతః

ప్రదక్షిణః-ప్రకృష్టశ్చాసౌ దక్షిణః = ప్రదక్షిణః, పక్షాన్తరమున=ప్రకృష్టా దక్షిణా యస్య సః=ప్రదక్షిణః

భావము ;

అగ్ని, స్వయంవరకాలమునందు నలవేషధారణాదులచే, నలదమయంతుల వివాహమునకు ప్రతికూలుడుగా నుండెను. ఏలయనగా నతడుగూడ దమయంతినిం బ్రేమించి యుండెను గదా ! అందువలన నతడు కాముడుగా ననగా వ్యతిరేకిగా నుండెను. కాని వెనుక, దమయన్తి తన ప్రార్థనాదులచే నాయగ్నిని ప్రసన్నునిం గావించుకొనుటచే నతడు దక్షిణుడుగా ననగా ననుకూలుఁడుగాను, దక్షిణ భాగమున ననగా కుడివైపున నుండువాఁడుగను నాయెను. పూర్వము వాముఁడుగా ననగా నెడమవైపుననున్న యగ్ని యిప్పుడు కుడివైపునకు వచ్చెననియు నర్థము. తర్వాత నలునిచే నాయగ్ని ఆ వివాహ కాలమందు ముందుంచుకొనఁబడినవాడై పూర్వము ప్రతికూలుడైన యగ్ని ఇప్పుడు అనుకూలుడు గావించుకొనఁబడినాడని యొక యర్థము. అగ్నిప్రదక్షిణాది వివాహ సంస్కారాది ధర్మశాస్త్ర విహిత క్రియలు చేయబడినవని మఱియొక యర్థము ॥౩౫॥

శ్లో. స్థిరా త్వ మశ్మేవ భవేతి మన్త్రివా
గనేశ దాశాస్య కిమాశు తాం హ్రియా
శిలా చలేత్ ప్రేరణయా నృణామపి
స్థితే స్తు నాచాలి బిడౌజసాఽపి సా. 36

ప. వి. స్థిరా-త్వమ్-అశ్మా-ఇవ-భవ-ఇతి-మన్త్రివాక్ - అనేశత్-ఆశాస్య-కిమ్ ఆశు-తాం-హ్రియా-శిలా - చలేత్ - ప్రేరణయా - నృణామ్-అపి-స్థితేః-తు-న-అచాలి-బిడౌజసా-అపి-సా,

అర్థము : త్వమ్=నీవు, అశ్మా ఇవ=ఱాతివలెనకవలె, స్థిరా=చలనము లేనిదానవు, భవ=కమ్ము, ఇతి=అను, మన్త్రివాక్=మన్త్రివచనము, తాం=ఆ దమయన్తిని, ఆశాస్య=ఆశీర్వదించి, హ్రియా ఇవ=హీనమైన శిలను ఉపమానము గావించి తనకు సిగ్గు చేతనో యనునట్లు, ఆశు=శీఘ్రముగా, అనేశత్ కిం=అదృశ్యురాలుగా నైనదా యేమి ? ఏలయనగా నక్షరములు ఉచ్చరించిన పిదపనే ధ్వంసము లగుచున్నవి, శిలా=ఱాయి, నృణా మపి=మనుష్యుల యొక్కయు, ప్రేరణయా=ప్రేరణచే, చలేత్=కద లును, తు=కాని, సా=ఆ దమయంతి, బిడౌజసా అపి=దేవేంద్రుని చేతను, స్థితేః=పతివ్రతాధర్మము నుండి, న అచాలి=కదలింపఁబడ లేదు.

వి. ఇచ్చట మన్త్రివచనము సిగ్గుచే నశ్రవ్య మైపోయినదను వాక్యార్థము, మనుష్యులు కదలించినచో ఱాయి కదలును, కాని యింద్రుఁడు ప్రయ త్నించినను నాదమయంతి పాతివ్రత్యమునుండి కదలలే దను ఉత్తర వాక్యార్థముచే సమర్థింపఁబడినది. కాన వాక్యార్థహేతుక కావ్యలింగా లంకారము.

సమాసములు ;

మన్త్రివాక్ - మన్త్రి ఏవ వాక్=మన్త్రివాక్.

భావము :

వివాహమంత్రములో కన్యనుఁగూర్చి "అశ్మేవ త్వగ్గ్ స్థిరా భవ" యను మన్త్రివచనము ఱాయివలె కన్యను పాతివ్రత్యాదిధర్మములనుండి చలింపనీయక స్థిరముగా నుండవలసినదని దీవించుచున్నది. అది యట్లు దీవించి వెంటనే యదృశ్య మనగా నశ్రవ్య మగుచున్నది. అనగా వినఁబడక పోవుచున్నది. శబ్ద ములు ఉచ్చరించినప్పుడే వినఁబడి తర్వాత నవి వెంటనే నశించుచుండుట వాని స్వభావము. ఆవిధముగనే "అశ్మేవ త్వగ్గ్ స్థిరా భవ" యను మన్త్రివచనము, ఆవిధముగ దీవించి నశించిపోయినది. అనగా నంతర్ధానమై పోయినదని యర్థము. అది యట్లన్తరించుట శబ్దస్వభావమైనను కవి దాని నిట చమత్కరించి చెప్పు చున్నాడు. దమయన్తియొక్క పాతివ్రత్యము ఱిక్కిలి స్థిరమైనది. దాని

నింద్రుడు సైతము చలింపఁజేయలేకపోయెను. అట్టి యతినిశ్చలమగు పాతివ్రత్యము ''అశ్మేవ త్వగ్గ్ స్థిరా భవ''యను మన్త్రిమున, జాతిముక్కతో బోల్చఁబడుటవలన నామన్త్రిమే సిగ్గుపడినదో యనునట్లు, మఱుగుపడిపోయినదని చమత్కరింపఁబడినది. లోకమున సిగ్గుఁజెందినవారు ఎవరికిని తలఁజూపక కానరాక యుందురు. ఆ స్థితినే మన్త్రివచనము వహించినదని భావము. అనగా జాతిముక్కను సామాన్యమానవులే చేతితో నెత్తి పారవేయగలరు. అంతటి చంచలమగు వస్తువుతో, నింద్రునివంటివానిచేతనే కదలింపసాధ్యముకాని దమయంతియొక్క పాతివ్రత్యమును బోల్చుట లజ్జాకరముగదా. ॥౩౬॥

శ్లో. ప్రియాంశుకగ్రన్థినిబద్ధవాససం
తదా పురోధా విదధత్ విదర్భజాం
జగాద విచ్ఛిద్య పటం ప్రయాస్యతః
నలా దవిశ్వాస మివైష విశ్వవిత్. 37

ప. వి. ప్రియాంశుకగ్రన్థి నిబద్ధవాససం-తదా-పురోధాః - విదధత్-విదర్భజాం-జగాద-విచ్ఛిద్య-పటం-ప్రయాస్యతః-నలాత్- అవిశ్వాసమ్- ఇవ-ఏషః-విశ్వవిత్.

అర్థము: తదా=ఆ వివాహసమయమందు, విదర్భజాం=దమయంతిని, ప్రియాంశుకగ్రన్థి నిబద్ధవాససం, ప్రియ=ప్రియుడైన, నలునియొక్క, అంశుక=చీరయొక్క; గ్రన్థి=ముడితో, నిబద్ధ=కట్టఁబడిన, వాససం=వస్త్రము గల దానినిగా, విదధత్=చేయుచున్న, విశ్వవిత్= సర్వమునుఁదెలిసిన, ఏషః=ఈ, పురోధాః = పురోహితుఁడైన గౌతముఁడు, పటం= వస్త్రమును, ద్విధా=రెండు ముక్కలుగా, విచ్ఛిద్య=ఛేదించి, ప్రయాస్యతః =అడవియందు, దమయంతిని వదలివెళ్ళఁబోవుచున్న; నలాత్=నలునుండి, అవిశ్వాసం=విశ్వాసరాహిత్యమును, జగాదేవ=చెప్పెనో యనునట్లుండెను. అనగా రాబోవువిషయమును సూచించుటకో యనునట్లు, వారిరువురికి నట్టి ఎడబాటులేక యుండుటకై వారిఱువురి వస్త్రముల యంచులను పురోహితుఁడు ముడివేసెనో యనునట్లుండెను.

కలివలన బాధింపబడిన నలుఁడు జూదమున తన సర్వస్వమునుఁ గోల్పోయి బంధుపరిత్యక్తుఁడై, తన వస్త్రమును కలి పక్షిరూపమున నపహరింపగాఁ దాను వస్త్రవిహీనుఁడై నిద్రించుచున్న దమయంతియొక్క చీరలో సగముఁ జింపుకొని యామెను మహారణ్యమునందు వదలివైచి వెళ్ళిపోయె నను మహాభారతకథ యిట ననుసంధేయము. ఈవిధముగా వారి కెడబాటు లేకుండుటకై పురోహితుఁడు, వారిఉభురి వస్త్రముల యంచులను ముడివైచెనని యాశయము. వివాహకాలమునందు కొన్ని దేశముల సంప్రదాయముల ననుసరించి వధూవరుల వస్త్రముల యంచులను ముడివైచుట సంప్రదాయము ॥37॥

శ్లో. ధ్రువావలోకాయ తదున్ముఖభ్రువా
నిర్దిశ్య పత్యాఽభిదధే విదర్భజా
కిమస్య న స్యా దణిమాక్షిసాక్షిక
స్తథాఽపి తథ్యో మహిమాఽఽగమోదితః. 38

ప వి. ధ్రువావలోకాయ-తదున్ముఖభ్రువా - నిర్దిశ్య-పత్యా-అభిదధే-విదర్భజా-కిమ్ - అస్య-న-స్యాత్ - అణిమా - అక్షిసాక్షికః- తథా - అపి - తథ్యః-మహిమా-ఆగమోదితః.

అర్థము: ''వివాహే ధ్రువ మరున్ధతీఞ్చ దర్శయేత్'' అను శాస్త్రము ననుసరించి, ధ్రువావలోకాయ; ధ్రువ=నక్షత్రమును, అవలోకాయ = చూచుటకై, తదున్ముఖభ్రువా; తత్=ఆ ధ్రువనక్షత్రమునకు, ఉన్ముఖ = అభిముఖమైన; భ్రువా=కనుబొమ్మలుగల్గిన, పత్యా=భర్తయగు నలునిచే, నిర్దిశ్య =ధ్రువుని ''జూడుము'' అని యాదేశించి; విదర్భజా = దమయంతి, అభిదధే=చెప్పఁబడినది. ఏమనగా-అస్య=ఈ ధ్రువనక్షత్రముయొక్క; అణిమా = అణుత్వము, అనగా సూక్ష్మపరిమాణము; అక్షిసాక్షికః = కన్నులు ప్రమాణముగాఁగలదిగా ననగా, కన్నులతో చూడఁదగినదిగా, న స్యాత్ కిం = కాదాయేమి? తథాఽపి = అయినను ననగా నీనక్షత్రము సూక్ష్మపరిమాణముకల దనువిషయమున, కన్నుప్రమాణమైనను,

ఆగమోదితః; ఆగమ = జ్యోతిశ్శాస్త్రమునందు; ఉదితః = చెప్పబడిన; మహిమా = గొప్పపరిమాణము; తథ్యః=సత్యము. దూరత్వదోషముచే కన్నులు ధ్రువనక్షత్రమందు, అణుత్వమునే గ్రహించినను నాకన్ను లీవిషయమునందు జ్యోతిశ్శాస్త్రమునకంటె దుర్బలములు గాన జ్యోతిశ్శాస్త్రమున చెప్పిన ప్రకారము ధ్రువనక్షత్రము గొప్ప పరిమాణమునుఁ గల్గియున్నది. చంద్రుడు మానవ నేత్రములకు, అరచేతి పరిమాణమును గల్గినవాఁడుగ కానఁబడును. కాని యతని పరిమాణము వస్తుస్థితిలో జ్యోతిశ్శాస్త్రము ననుసరించి చాల గొప్పదని తెలియుచున్నది గదా! అట్లే ధ్రువుని పరిమాణమును గూర్చియు తెలియ వలయును. దమయన్తి తా జూడగల్గినను "ధ్రువ ముదీక్షస్వ" యను శ్రుతివచనము ననుసరించి భర్త చూపవలసివచ్చె నని యర్థము.

సమాసములు ;

ధ్రువావలోకాయ – ధ్రువస్య అవలోకః=ధ్రువావలోకః, తస్మై = ధ్రువావలోకాయ.

తదున్ముఖభ్రువా – తస్య ఉన్ముఖీ = తదున్ముఖీ, తదున్ముఖీ భ్రూః యస్య సః =తదున్ముఖభ్రూః, తేన=తదున్ముఖభ్రువా.

అక్షిసాక్షికః – అక్షిణీ సాక్షిణీ యస్య సః=అక్షిసాక్షికః.

ఆగమోదితః– ఆగమేన ఉదితః=ఆగమోదితః.

భావము ;

"వివాహమున ధ్రువ మనున్ధతీం చ దర్శయేత్" అను శాస్త్రము ననుసరించి దమయంతికి ధ్రువనక్షత్రమును జూపవలయును. అందువలన తన కను బొమ్మలను ధ్రువుని వంకకు మరలించినవాడై ధ్రువుని జూడు మని దమయింతి నాదేశించి, నలుడు చెప్పఁ దొడగెను. ఈ ధ్రువనక్షత్రముయొక్క యణుపరి మాణ మనగా సూక్ష్మపరిమాణము కంటికి గానవచ్చుచున్నది. కాని యందువలన ధ్రువనక్షత్ర మణువని చెప్పఁదగదు. అది దూరత్వదోషముచే నణువుగాఁ గానవచ్చుచున్నది. చంద్రుఁడు గూడ మన కన్నులకు, అరచేతి పరిమితిగలవాఁ

డుగా కానఁబడును. కాని జ్యోతిశ్శాస్త్రము ననుసరించి యతని పరిమితి చాల పెద్దది. ఆ విధముగనే ధ్రువుని పరిమాణము గూడఁ చాల పెద్దదని జ్యోతి శ్శాస్త్రమువలనఁ దెలియుచున్నది. కన్నుల ప్రామాణ్యము శాస్త్రప్రామాణ్యమున కంటెను దుర్బలమైనది.

ధ్రువనక్షత్రము సూక్ష్మమైనను, కన్నులకు గానవచ్చును. కాని వేదోక్త మైన మహాపరిమాణము దాని కున్నది. అది సత్యమైనదే. మఱియు వేదము ''ధ్రువ ముదీక్షస్వ'' యని వరునిచే యాదేశింపఁబడి వధువు ధ్రువునిఁ జూడగనే ''ధ్రువం పశ్యామి ప్రజాం విందేయ''యని వధువు ధ్రువునిఁ జూచుచు జెప్పవల యును. ఈ విధముగా నాగమోదితమగు ధ్రువదర్శనము ఆమెకు జరిపింపఁ బడిన దని యాశయము॥38॥

శ్లో. ధవేన సాఽదర్శి వధూ రరున్ధతీం
సతీ మిమాం పశ్య గతా మివాణుతామ్,
కృతస్య పూర్వం హృది భూపతేః కృతే
తృణీకృతస్వర్గపతే ర్జనాదితి. 39

ప. వి. ధవేన - సా - అదర్శి - వధూః - అరున్ధతీం - సతీమ్ - ఇమాం - పశ్య - గతామ్ - ఇవ - అణుతాం - కృతస్య - పూర్వం - హృది - భూపతేః - కృతే - తృణీకృతస్వర్గపతేః - జనాత్ - ఇతి.

అర్థము: పూర్వం = పెండ్లికి మునుపు, హృది = హృదయమందు; కృతస్య = భర్తగా నిశ్చయింపబడిన, భూపతేః కృతే = రాజైన నలుని కొఱకు అనగా నలుని వరించుటకై; తృణీకృతస్వర్గపతేః, తృణీకృత = గడ్డి పోచగాఁ జేయఁబడిన, స్వర్గపతేః = స్వర్గపాలకుడగు నింద్రుని గల్గిన, జనాత్ = నీవనెడి జనముకంటె; అణుతాం = సూక్ష్మముగ నుండుటను, పాతివ్రత్య గుణముచే న్యూనతను, గతామివ స్థితాం = పొందినదో యను నట్లున్న, సాధ్వీం = పతివ్రతయైన, ఇమాం = ఈ, అరున్ధతీం = అరున్ధతీ

నక్షత్రమును, పశ్య=చూడుము; ఇతి=అని, ఉక్త్వా=చెప్పి, సా వధూః=ఆ వధువు; ధవేన=భర్తయగునలునిచే; అదర్శి=చూపఁబడినది.

సమాసములు :

అణుతామ్ : అణో ర్భావః=అణుతా, తామ్=అణుతామ్.

తృణీకృతస్వర్గపతేః : స్వర్గస్య పతిః=స్వర్గపతిః, అతృణం తృణం సమ్పద్యమానః కృతః=తృణీకృతః; తృణీకృతః స్వర్గపతిః యేన సః=తృణీకృతస్వర్గపతిః, తస్య=తృణీకృతస్వర్గపతేః.

వి. స్వాభావికముగా నరుంధతీ నక్షత్రము సూక్ష్మముగా నున్నది. కాని దాని సూక్ష్మతకు నింద్రుని తృణీకరించిన దమయంతి కారణము గాదు. కాని దానిని కారణముగా జెప్పుటవలన నిఁట నుత్ప్రేక్ష. వ్యంజకములగు ఇవాది శబ్దములను బ్రయోగింపనందువలన నది గమ్యము.

భావము :

వివాహమునకు పూర్వమే మనస్సునందు భర్తగా నిశ్చయింపఁబడిన నల మహారాజునకై యింద్రుని గూడ తృణీకరించిన నీకంటెను సూక్ష్మత్వమును, పాతివ్రత్యగుణముచే తక్కువఁదనమును఼ బొందినదో యనునట్లు కానవచ్చుచున్న పతివ్రతయగు నీ యరుంధతిని చూడుమని భర్తయగు నలుడు చెప్పి యా నక్షత్రమను దమయంతికిఁ జూపెను. అరుంధతీ నక్షత్ర మాకాశమున నుత్తరపు వైపు వెలుగుచున్న సప్తర్షి మండలములో వసిష్ఠుని ప్రక్క సూక్ష్మముగా వెలుగుచుండును. వివాహకాలమున దానిని వధువునకు వరుఁడు చూపుట సంప్రదాయము. ఆ యరుంధతీ దర్శనముచే వీరి దాంపత్యము చక్కగా వర్ధిల్లునని నమ్మకము. ఆ యరుందతి స్వాభావికముగనే సూది మొనవలె మిక్కిలి సూక్ష్మముగా నుండగా, తొలుతనే నలునిఁ బతిగా హృదయమున నిశ్చయించుకొని ఇంద్రుని కూడ తృణీకరించిన దమయంతి కంటె తగ్గుదలను పొందినదో యనునట్లు భావింపబడినది. ॥౩౭॥

శ్లో. ప్రసూనతా తత్కరపల్లవస్థితై
రుడుచ్ఛవి ర్వ్యోమ్ని విహారిభిః పథి,
ముఖేఽమరాణా మనలే రదావలే
రభాజి లాజై రనయోజ్ఝితై ర్ద్యుతిః. 40

ప. వి. ప్రసూనతా-తత్కరపల్లవస్థితైః-ఉడుచ్ఛవిః-వ్యోమ్ని-విహారిభిః-పథి-ముఖే-అమరాణాం-అనలే-రదావలేః-అభాజి-లాజైః-అనయా-ఉజ్ఝితైః-ద్యుతిః.

అర్థము: తత్కరపల్లవస్థితైః; హోమమునకై, తత్ = ఆ దమయంతియొక్క, కరపల్లవ = చిగురుఁ గేలునందు, స్థితైః = ఉన్నట్టి, లాజైః = పేలాలచే, ప్రసూనతా = పుష్పత్వము, అభాజి = పొందబడినది. పేలాలు దమయంతి చేతియందు పూలవలెఁ గానఁబడుచుండినవని యర్థము, అథ = పిదప, అనయా = ఈ దమయంతిచే, ఉజ్ఝితైః = అగ్నియందు, విడువఁబడినఁ, (కావుననే), పథి = మార్గమునందు, వ్యోమ్ని = ఆకసమునందు, విహారిభిః = తిరుగుచున్న దేవతలు, విద్యాధరులు మున్నగువారిచే, ఉడుచ్ఛవిః, ఉడు = నక్షత్రములతో సమానమైన, ఛవిః = కాంతి, అభాజి = పొందింపబడినది, తతః = తర్వాత, అమరాణాం = దేవతలయొక్క, ముఖే = ముఖమైన అగ్నియందు, "అగ్నిముఖా వై దేవాః" యను శ్రుతి ననుసరించి దేవతల కగ్ని ముఖమని చెప్పబడినది. రదావలేః = దంత పంక్తియొక్క, ద్యుతిః = శోభ, అభాజి = పొందింపబడినది.

వి. పేలా లనెడియొక్క వస్తువునకు క్రమముగా, కరపల్లవము మొదలుగా గల పెక్కు ఆధారములయందు ఉనికి జెప్పుటవలన పర్యాయాలంకారము. అట్లే పేలాలు, పుష్ప - నక్షత్ర - దంతముల శోభను వహించినట్లు చెప్పుటవలన నిదర్శనాలంకారము. ఈ రెంటికిని అంగాంగి భావముచే సంకరము.

సమాసములు :

ప్రసూనతాం-ప్రసూనానాం భావః=ప్రసూనతా, తాం=ప్రసూనతాం.

తత్కరపల్లవస్థితైః - కరావేవ పల్లవౌ = కరపల్లవౌ, తస్యాః కరపల్లవౌ = తత్కరపల్లవౌ, తత్కరపల్లవయోః స్థితాః=తత్కర పల్లవస్థితాః, తైః=తత్కరపల్లవస్థితైః.

ఉడుచ్ఛవిః-ఉడూనాం ఛవిః=ఉడుచ్ఛవిః

రదావలేః-రదానా మావలిః=రదావలిః, తస్యాః=రదావలేః.

భావము :

వివాహమున లాజహోమము సంప్రదాయసిద్ధము. దమయంతి చిగుళ్ల యందు లాజములు ననగా పేలాలనుఁ బట్టియున్నది. అవి తొలుత పుష్పములుగాఁ గానవచ్చినవి. పిదప నాపేలాల నామె యగ్నియందుఁ బడవేయగా నవి మార్గ మధ్యమున ననగా హస్తములకు నగ్నికిని మధ్య నక్షత్రకాంతిని వహించి యున్నవి. తర్వాత దేవతలకు ముఖమైన యగ్నియందు నవి దంతముల కాంతిని వహించినవని భావము. ॥40॥

శ్లో. తయా గృహీతాఽఽహుతిధూమపద్ధతి
ర్గతా కపోలే మృగనాభిశోభితామ్,
యయౌ దృశో రఞ్జనతాం శ్రుతాశ్రితా
తమాలలీలామలికేఽలకాయితా. 41

ప.వి. తయా-గృహీతా-ఆహుతిధూమపద్ధతిః-గతా -కపోలే-మృగనాభిశోభితాం-యయౌ- దృశోః-అఞ్జనతాం-శ్రుతౌ-శ్రితా-తమాలలీలామ్ - అలికే-అలకాయితా.

అర్థము. తయా = ఆ దమయంతిచే, గృహీతా = గ్రహింపబడిన, ఆహుతి ధూమ పద్ధతిః; ఆహుతి ధూమ = లాజహోమముయొక్క; పద్ధతిః = లేఖ; కపోలే = గణ్డ స్థలమునందు, మృగనాభిశోభితాం; మృగనాభి = కస్తూరియొక్క, శోభితాం = శోభను; గతా = పొందినది; తథా = అట్లే, దృశోః = ఆమె కన్నులయందు, అంజనతాం = కాటుకగా నుండుటను, యయౌ = పొందెను; తథా = అట్లే; శ్రుతౌ = కర్ణమునందు, తమాలలీలాం; తమాల = చీకటి చెట్టు పుష్పముయొక్క, లీలాం = శోభను; శ్రితా = పొందినది. అలికే చ = లలాటమందును, అలకాయితా = ముంగురులవలె నాచరించినది.

వి. ఇచ్చట నొక హోమ ధూమము క్రమముగా ననేకములగు నాధారములను కల్గియున్నందువలన పర్యాయాలంకారము.

ధూమరేఖాదులు కస్తూరికాది ధర్మములను వహించుట ఉపమానిదర్శనములు. ఈ రెంటికిని పై పర్యాయాలంకారముతో సంకరము.

సమాసములు :

ఆహుతిధూమపద్ధతిః- ఆహుతేః ధూమః = ఆహుతిధూమః, ఆహుతి ధూమస్య పద్ధతిః = ఆహుతిధూమపద్ధతిః.

మృగనాభిశోభితాం- మృగనాభిరివ శోభత ఇతి = మృగనాభిశోభినీ, మృగనాభిశోభిన్యాః భావః = మృగనాభిశోభితా, తాం = మృగనాభిశోభితాం.

తమాలలీలాం- తమాలస్య లీలా = తమాల లీలా, తాం = తమాలలీలాం.

అలకాయితా- అలకవత్ ఆచరితా = అలకాయితా.

భావము :

ఆ దమయంతి స్వీకరించిన యనగా నామెపై క్రమ్మిన యా లాజహోమ ధూమముయొక్క లేఖ యామె యొక్క కణతలపై కస్తూరియొక్క శోభను వహించినది. ఆ పొగ నల్లగానుండుటవలన నది యామె కణతలపైఁ గ్రమ్మగనే కస్తూరి వలెఁ గానవచ్చినది. ఆ పొగ కన్నులయందు గ్రమ్మి కాటుకగానైనది. అది కర్ణ

ములపైఁ గ్రమ్మి తమాలపుష్పపు శోభను వహించినది. అది లలాటమందు గ్రమ్మి ముంగురులవలె శోభించినదని భావము ॥41॥

శ్లో॥ అపహ్నుతః స్వేదభరః కరే తయో
ప్త్రపాజుషో ర్దానజలై ర్మిలన్ ముహుః,
దృశోరపి ప్రోద్గత మశ్రు సాత్త్వికం
ఘనైః సమాధీయత ధూమలజ్జనైః. 42

ప. వి. అపహ్నుతః- స్వేదభరః - కరే - తయోః- త్రపాజుషోః- దానజలైః- మిలన్ - ముహుః- దృశోః- అపి- ప్రోద్గతమ్ - అశ్రు - సాత్త్వికం- ఘనైః- సమాధీయత - ధూమలజ్జనైః.

అర్థము: త్రపాజుషోః=సిగ్గునొందిన, తయోః = ఆ వధూవరులయొక్క, కరే=హస్తమందు, స్వేదభరః=సాత్త్విక భావోదయమును సూచించునట్టి యధికమైన చెమట, ముహుః = పలుమాఱు, దానజలైః = ఆ సమయమునకు తగిన, దానములకు సంబంధించిన యుదకములతో, మిలన్=కలియుచు; అపహ్నుతః=ఆచ్ఛాదింపఁబడినది. మఱుగుఁ జేయఁబడినదని యర్థము. దృశోరపి=నేత్రములయందును, ప్రోద్గతం= ఉద్భవించిన, సాత్త్వికం=సత్త్వమను భావముచే నుద్భవించిన, అశ్రు= కన్నీరు, ఘనైః=దట్టములైన, ధూమలజ్జనైః=పొగ యొక్క తాకిడులచే, సమాధీయత=సమాధానము గావింపబడినది. అనగా పరిహరింపఁబడినదని యర్థము.

వి. ఇచ్చట స్వాభావికములగు స్వేదజలమునకును నశ్రుజలమునకును, నాగంతుకములగు దానోదకములచేతను, పొగతో నేర్పడిన కన్నీళ్లతో తిరోధాన మేర్పడుటవలన మీలనాలంకారము. ఒక వస్తువుచే మఱియొక వస్తువు మఱుగుపడినచో మీలనాలంకారము.

సమాసములు :

స్వేదభరః- స్వేదస్య భరః= స్వేదభరః
త్రపాజుషోః - త్రపాం జుషేతే ఇతి = త్రపాజుషౌ, తయోః = త్రపాజుషోః

దానజలైః- దానస్య జలాని = దానజలాని, తైః = దానజలైః.

సాత్త్వికం- సత్త్వాద్భవం = సాత్త్వికం, తత్ = సాత్త్వికం.

ధూమలఙ్ఘనైః - ధూమస్య లఙ్ఘనాని = ధూమలఙ్ఘనాని, తైః = ధూమలఙ్ఘనైః.

భావము :

సిగ్గునొందిన యావధూవరుల హస్తములయందు సత్త్వముచే నేర్పడుచున్న యధికమైన చెమటనీరు, ఆ వివాహకాలమునందు చేయు దానములకు విడువఁబడు నుదకములతోఁ గలసిపోయినది. అందువలన వీరి సాత్త్వికభావము బయటపడలేదు. వారి కన్నులనుండి యుద్భవించిన బాష్పరూపములను సాత్త్విక భావములు, పొగ కమ్ముటవలని కన్నీళ్ళతోఁ గలిసి బయటపడలేదు. ఇట్లు స్వేదాశ్రువులు రెండును ఘర్మజల- ధూమాభిభూత నేత్రజలములచే మిశ్రములై బయటపడక యుండినవని భావము ॥42॥

శ్లో. బహూని భీమస్య వసూని దక్షిణం
ప్రయచ్ఛత స్సత్త్వ మవేక్ష్య తత్క్షణమ్,
జనేషు రోమాఞ్చమితేషు మిశ్రతాం
యయు స్తయోః కణ్టకకుడ్మలశ్రియః. 43

ప. వి. బహూని - భీమస్య - వసూని - దక్షిణం - ప్రయచ్ఛతః - సత్త్వమ్- అవేక్ష్య - తత్క్షణం - జనేషు - రోమాఞ్చమితేషు-మిశ్రతాం- యయుః- తయోః - కణ్టకకుడ్మలశ్రియః.

అర్థము తయోః = ఆ వధూవరులయొక్క, కణ్టకకుడ్మలశ్రియః = పులకాంకురముల సంపదలు, బహూని = పెక్కులైన, వసూని = ధనములను, దక్షిణం = దక్షిణగా, ప్రయచ్ఛతః = ఇచ్చుచున్న, భీమస్య = భీమరాజుయొక్క, సత్త్వం = సత్త్వగుణమును లేదా స్వభావమును, అనగా దానవీరత్వమును, అవేక్ష్య = చూచి తత్క్షణం = ఆకాలమున, రోమాఞ్చం =

పులకములను, ఇతేషు=పొందినట్టి, జనేషు=జనములయందు, ప్రేక్షక జనమునం దని యర్థము. మిశ్రతాం=కలయికను, యయుః=పొందినవి. అంతటి భూరిదక్షిణలను భీము డిచ్చుచుండుటను గాంచి ప్రేక్షకులు ఆశ్చర్యము నొందిరి. అందువలన వారి కందరికిని రోమాఞ్చము లేర్పడినవి. ఆ సందర్భమున వధూవరులకు నన్యోన్యస్పర్శవలన నేర్పడిన సాత్త్వికభావములగు రోమాఞ్చములును నట్టి యాశ్చర్యముచేతనే కల్గినవిగా భావింపఁబడినవై సత్త్వముచేత కల్గినను నావిధముగ భావింపబడక తిరోహితములైనవి.

వి. ఇచ్చటి వధూవరుల సాత్త్వికభావములగు రోమాఞ్చములు, ప్రజలకు విస్మయజన్యములగు రోమాఞ్చములతో సమానములుగ భావింపఁబడుటచే తిరోహితము లైనందువలన మీలనాలంకారము.

సమాసములు :

కణ్టకకుడ్మలశ్రియః- కణ్టకా ఏవ కుడ్మలాని=కణ్టకకుడ్మలాని, కణ్టక కుడ్మలానాం శ్రియః=కణ్టకకుడ్మలశ్రియః.

భావము :

వధూవరుల శరీరమందు పరస్పరస్పర్శాదులచే, పులకాంకురము లేర్పడినవి. భీమరాజు అపరిమితముగా ద్రవ్యములను దక్షిణలుగా దానము చేయుచుండగా నాతని దానశూరత్వమునుఁ గాంచి యాకాలమున ప్రేక్షకసమాజమునకు ఆశ్చర్యము కల్గి, దానివలన వారి శరీరములయందు పులకము లేర్పడినవి. వధూవరుల శరీరములయందలి పులకములు గూడ నిట్టి యాశ్చర్యముచేతనే యేర్పడినవిగా భావింపఁబడినవై ప్రేక్షకుల పులకములలో మిలితము లైనందువలన వీనికి సాత్త్వికభావత్వము తిరోహితమైనదని యాశయము. ॥43॥

శ్లో॥ బభూవ న స్తమ్భవిజిత్వరీ తయోః
శ్రుతిక్రియారమ్భపరమ్పరాత్వరా

న కమ్పసమ్పత్తి మలుమ్ప దగ్రతః
స్థితోఽపి వహ్నిః సమిధా సమేధితః. 44

ప. వి. బభూవ-న-స్తమ్భవిజిత్వరీ-తయోః-శ్రుతిక్రియారంభ పరమ్పరాత్వరా-న-కమ్పసమ్పత్తిమ్- అలుమ్పత్-అగ్రతః-స్థితః- అపి-వహ్నిః-సమిధా-సమేధితః.

అర్థము. తయోః = ఆ వధూవరులకు, శ్రుతిక్రియారమ్భపరమ్పరాత్వరా; శ్రుతి క్రియా = వేదవిహిత కర్మలను, ననగా లాజహోమము, అగ్ని ప్రదక్షిణము మున్నగువానిని; ఆరంభ = ప్రారంభించుటయందలి, పరమ్పరా = ఒకదానివెనుక మఱియొకదానిని, దానివెనుక మఱియొకదానిని తడవు లేక యారంభించుటయందలి, త్వరా = వేగము, స్తమ్భవిజిత్వరీ- స్తమ్భ = సాత్త్వికభావమువలన గల్గిన నిశ్చలాంగత్వరూపమగు స్థితిని, విజిత్వరీ = మఱియొక నెపముతో నోడించుచున్నదిగా ననగా నపలాపము చేయునదిగా, న బభూవ = కాలేదు, అనగా చాలవేగముగాఁ జేయ వలసిన వైదిక కర్మలను వారు స్తంభ మనెడి సాత్త్వికభావమువలన వేగముగాఁ జేయజాలకపోయిరని యర్థము. తథా = అట్లే, సమిధా = సమిధలచే, సమేధితః = రగుల్పఁబడిన, వహ్నిః = అగ్ని, అగ్రతః = ఎదుట, స్థితోఽపి = ఉన్నను, కమ్పసమ్పత్తిం చ = వారిఋవురి కేర్పడిన నధికమగు వణకును, న అలుమ్పత్ = లోపింపఁజేయలేదు. మండుచున్న యగ్ని చలివలని వణకును మాత్రమే తగ్గింపఁగలదు గాని సాత్త్వికమగు వణకును తగ్గింపఁజాలదు. గాఢానురాగమువలనఁ గల్గిన వికారములను నిరోధించుట యసాధ్యముగాన వారిఋవురిలోఁ గల్గిన స్తమ్భకమ్పముల నందఱును దెలిసికొనఁగల్గిరని భావము.

వి. కార్యము ననుష్ఠించుటయందు తొందర, రగుల్పఁబడిన యగ్ని మున్నగు కారణకలాపములున్నను స్తమ్భకమ్పములను నిలుపుట యను కార్యము గలుగనందువలన విశేషోక్త్యలంకారము, సకలకారణము లున్నప్పుడు కార్యము గలుగనియెడల విశేషోక్త్యలంకారము.

సమాసములు :

స్తమ్భవిజిత్వరీ - విజయే శీల మస్యా ఇతి = విజిత్వరీ, స్తమ్భస్య విజిత్వరీ= స్తంభవిజిత్వరీ.

శ్రుతిక్రియారమ్భపరమ్పరాత్వరా-శ్రుతేః క్రియాః=శ్రుతిక్రియాః, ఆరమ్భాణాం పరమ్పరా = ఆరమ్భపరమ్పరా, శ్రుతిక్రియాణా మారమ్భ పరంపరా = శ్రుతిక్రియారమ్భపరంపరా, శ్రుతిక్రియారమ్భపరమ్పరాయాం త్వరా=శ్రుతిక్రియారమ్భపరమ్పరాత్వరా.

కమ్పసమ్పత్తిమ్ - కమ్పస్య సమ్పత్తిః = కమ్పసమ్పత్తిః, తాం= కమ్పసమ్పత్తిమ్.

భావము :

ఆ వధూవరులు, వేదోక్తకర్మలను ననగా వివాహకాలమందలి లాజహోమమును, అగ్నిప్రదక్షిణము మున్నగు కర్మల నాచరించుచు, నొకటి వెనుక నొకటిగా తడవులేక యాచరించుటలోని తొందర, స్తంభమనెడి నిశ్చలత్వరూపమైన సాత్త్వికభావమును మఱుగుపఱచుటకు సమర్థము కాలేదు. ఏలయనగా, వారిరువురిలోను స్తంభమను సాత్త్వికభావ మేర్పడుటవలన వారా వైదిక కర్మలను త్వరగా ననుష్ఠింప లేకపోయిరి. స్తంభమనగా స్తంభమువలె నిశ్చలమగుట. ఆ నిశ్చలత్వము వారి యందేర్పడి వారిని త్వరగా కర్మల నాచరింప నీయలేదని యర్థము. అట్లే సమిధలచే జక్కగా మంటబెట్టఁబడినను, అగ్ని వారి శరీరమందలి సాత్త్వికభావమైన వణకును నిరోధింపలేకపోయినది. ఏలయనగా, చలివలనఁ గల్గిన వణకును అగ్ని తగ్గించును కాని సాత్త్వికభావము వలని వణకునుఁ దగ్గింపజాలదుగదా! గాఢానురాగముచేఁ గల్గిన వికారములను నిరోధించుట యసాధ్యముగాన వారి యతిశయితమగు ననురాగముచేఁ గల్గిన స్తమ్భమును వణకును వారు నిరోధింపజాలకపోయినందువలన నా ప్రేక్షకజనము దానిని తెలుసుకొనగల్గిరని యాశయము॥44॥

శ్లో. దమస్వసుః పాణి మముష్య గృహ్ణతః
పురోధసా సంవిధతేతరాం విధేః

మహర్షిణే వాఽఙ్గిరసేన సఙ్గతా
పులోమజా ముద్వహతః శతక్రతోః. 45

ప. వి. దమస్వసుః – పాణిమ్– అముష్య– గృహ్ణతః– పురోధసా– సంవిధతేతరాం-విధేః- మహర్షిణా- ఇవ- అఙ్గిరసేన- సఙ్గతా- పులోమజామ్- ఉద్వహతః-శతక్రతోః.

అర్థము: దమస్వసుః = దమయంతి యొక్క, పాణిం = హస్తమును, గృహ్ణతః = గ్రహించుచున్న అనగా పెండ్లి యాడుచున్న, అముష్య = ఈ నలునకు, పులోమజాం = శచీదేవిని, ఉద్వహతః = పెండ్లియాడుచున్న, శతక్రతోః=ఇంద్రునికి, మహర్షిణా=మహర్షియగు, అంగిరసేన ఇవ= బృహస్పతిచేత నెట్లో, అట్లే, పురోధసా=పురోహితుడగు గౌతమునిచే, విధేః= వివాహవిధికి, సాఙ్గతా=అఙ్గములతోఁ గూడియుండుట యనగా సమాప్తి, సంవిదధేతరాం= సమ్యగ్గముగా చేయఁబడినది.

భావము :

దమయంతితోఁడ నలుని వివాహమును వారి పురోహితుఁడు గౌతమమహర్షి వేదోక్తవిధి నతిక్రమింపక సమాప్తి గావించెను. అది శచీదేవితో నింద్రునికి వివాహవిధిని బృహస్పతి యెట్లు సాంగముగాఁ గావించెనో, ఆ విధముగా గావింపఁ బడినదని భావము॥ ॥45॥

891.21
S77S

శ్లో. స కౌతుకాఽగార మగాత్ పురన్ధ్రిభిః
సహస్రరన్ధ్రీకృత మీక్షితుం తతః,
అధాత్ సహస్రాక్షతనుత్రమిత్రతా
మధిష్ఠితం యత్ ఖలు జిష్ణునాఽమునా. 46

ప.వి. సః- కౌతుకాఽగారమ్ - అగాత్ - పురన్ధ్రిభిః-సహస్రరన్ధ్రీకృతమ్ - ఈక్షితుం-తతః-అధాత్-సహస్రాక్షతనుత్రమిత్రతామ్–అధిష్ఠితం- యత్ - ఖలు-జిష్ణునా-అమునా.

అర్థము. తతః = వివాహకృత్యము పూర్తియైన పిదప; సః = ఆ నలుఁడు, పురన్ధ్రిభిః = అంతఃపురస్త్రీలచే, ఈక్షితుం = చూచుటకు, ననగా వధూవరుల సరస సల్లాపములను, వారి చేష్టలనుఁ జూచుటకు, సహస్ర రన్ధ్రీకృతం = గడ్డిచేతను, కఱ్ఱలచేతను గూడి పెక్కు గవాక్షులు గలదిగా నిర్మింపబడిన, కౌతుకాగారం = మఙ్గళ గృహమును, అనగా వధూవరులు శయనించుటకై రచితమగు శృంగార వేదికతోఁ గూడినదై గరిక గడ్డియవల గడ్డి మున్నగు నూతనమఙ్గ ద్రవ్యములతోగూడి కుతూహలమును కల్గించెడి గృహమునుఁ గూర్చి, అగాత్ = వెళ్ళెను, యత్ = ఏగృహము, జిష్ణునా = జయశీలుడగు, అమునా = ఈ నలునిచేత (జిష్ణునా = ఇంద్రుని చేతయని ధ్వనించును), అధిష్ఠితం = అధిష్ఠింపఁ బడినదై, సహస్రాక్ష తనుత్ర మిత్రతాం; సహస్రాక్ష = వేయినేత్రములుగల ఇంద్రునియొక్క, తనుత్ర = కవచముయొక్క, మిత్రతాం = సామ్యమును (అనగా వేయి నేత్రములతోఁ జూచుటకై యింద్రుని కవచమందు వేయిరంధ్రములు చేయబడియున్నవని యర్థము) అధాత్ ఖలు = ధరించెను గదా!

సమాసములు :

కౌతుకాఽగారమ్-కౌతుకస్య అగారం = కౌతుకాగారం.

సహస్రరన్ధ్రీకృతం-సహస్రాణి రన్ధ్రాణి యస్య తత్ = సహస్రరన్ధ్రం అసహస్రరన్ధ్రం సహస్రరన్ధ్రం సమ్పద్యమానం కృతం = సహస్రరంధ్రీ కృతం, తత్ = సహస్ర రన్ధ్రీకృతం,

సహస్రాక్ష తనుత్ర మిత్రం- సహస్రాణి అక్షీణి యస్య సః = సహస్రాక్షః, తనుం త్రాయత ఇతి = తనుత్రం, సహస్రాక్షస్య తనుత్రం = సహస్రాక్షతనుత్రం, సహస్రాక్షతనుత్రేణ మిత్రం = సహస్రాక్షతనుత్ర మిత్రం, తత్ = సహస్రాక్షతనుత్రమిత్రం.

భావము :

వివాహవిధి పూర్తియైన పిదపనే యానలుడు అంతఃపురస్త్రీలు చూచుటకై వేయి రన్ధ్రములతోఁ గూడినదిగా నిర్మింపఁబడిన మఙ్గళ గృహమునుఁ బ్రవేశించెను. ఆ మంగల గృహము, గడ్డి పుల్లలు మున్నగు వానితో వేయిరన్ధ్రములు

గలదిగా నిర్మింపఁ బడినదై వధూవరులు శయనించుటకు తగిన శృంగారవేదిక గలదై, గరిక, యవాఙ్కురములు మున్నగు మఙ్గలకరములగు ద్రవ్యములతోఁ గూడి శోభించుచున్నది. ఆ మఙ్గళ గృహము జిష్ణువైన - జయశీలుఁడైన నలునితో గూడినదై వేయికన్నులతోఁ జూచుట కనుకూలముగా నిర్మితమైన వేయి రన్ధ్రములుగల యింద్ర కవచమునుఁ బోలియుండినది. ఆ కవచముగూడ జిష్ణుఁ డనఁబడు నింద్రునిచే నధిష్ఠింపఁబడుచున్నది గదా॥46॥

శ్లో. అథాశనాయా నిరశేషి నో హ్రియా
న సమ్యగాలోకి పరస్పరక్రియా
విముక్తసమ్భోగ మశాయి సస్పృహం
వరేణ వధ్వా చ యథావిధి త్ర్యహమ్. 47

ప. వి. అథ-అశనాయా-నిరశేషి-నో-హ్రియా -న-సమ్యక్-ఆలోకి - పరస్పర క్రియా-విముక్తసమ్భోగమ్ - అశాయి - సస్పృహం-వరేణ-వధ్వా-చ-యథావిధి-త్ర్యహం.

అర్థము: అథ=కౌతుకగృహమునుఁ బ్రవేశించిన పిదప, వరేణ=వరుఁడైన నలుని చేతను, వధ్వా చ=వధువైన దమయంతిచేతను, యథావిధి=శాస్త్రము నతిక్రమింపక, త్ర్యహం=మూడు దినములు, అశనాయా=భోజనేచ్ఛ, నో నిరవశేషి=నిశ్శేషము చేయబడలేదు. అనగా కావలసి నంత భుజింపలేదు. హ్రియా=లజ్జచే, పరస్పరక్రియా=ఒండొరుల చేష్ట, సమ్యక్=చక్కగా, నాఽఽలోకి=చూడఁబడలేదు. తథా=అట్లే, విముక్తసమ్భోగం=సంభోగమునకు విముఖముగా, సస్పృహం=అభిలాషతోడనే, అశాయి=శయనింపఁబడుట జరిగినది. ఆపస్తంబుడు-"త్రిరాత్ర ముభయో రధఃశయ్యా బ్రహ్మచర్య మక్షార లవణాశిత్వఞ్చ" ఇత్యాదిగా మూడు రాత్రులు నేలఁ బరుండుట, బ్రహ్మచర్యము, కారము, ఉప్పులేని యాహారమును సేవించుట-మున్నగునవి నూతన వివాహము పొందిన దంపతులకు విహితములు.

సమాసములు :

అశనాయా-అశన మిచ్ఛతీతి=అశనాయా.

పరస్పర క్రియా-పరశ్చ పరశ్చ=పరస్పరౌ, పరస్పరయోః క్రియా =పరస్పరక్రియా,

విముక్తసమ్భోగం-విముక్తః సమ్భోగః యస్మిన్ కర్మణి తద్యథా భవతి తథా=విముక్తసమ్భోగం.

సస్పృహమ్-స్పృహయా సహితం యథా తథా=సస్పృహం

యథావిధి-విధి మనతిక్రమ్య=యథావిధి.

త్ర్యహం-త్రయాణా మహ్నాం సమాహారః=త్ర్యహః, తం=త్ర్యహం

భావము :

ఆ కౌతుక గృహమునుఁ బ్రవేశించిన వెంటనే వధూవరులు మూడు దినములు సిగ్గువలన నాకలి తీరునంతవరకును భుజింపలేదు. ఆ లజ్జ చేతనే యొండొరుల చేష్టలను చక్కఁగా చూచుకొనలేదు. అట్లే సంభోగమును వర్జించి పరస్పరానురాగము తోడనే యొక్కచోట శయనించిరి. ఈ విధముగా శాస్త్రము ననుసరించి త్రిరాత్రదీక్షను నడుపుకొనిరి. ఆపస్తంబుడును-నూతనముగా వివాహితులగు వధూవరులకు మూడు రాత్రులు నేలమీద శయనము, బ్రహ్మచర్యము అనగా నొండొరులకు సంగమము లేకయుండుట, కారము-ఉప్పు లేనియాహారము మున్నగు వానిని విధించెను. కాన నిట్లు యథావిధిగా వారు త్రిరాత్ర దీక్ష నాచరించిరని యాశయము. ॥47॥

శ్లో. కటాక్షణా జ్జన్యజనై ర్నిజప్రజాః
క్వచిత్పరీహాస మచీకర త్తరామ్,
ధరాఽప్సరోభి ర్వరయాత్రయాఽఽగతా
స భోజయత్ భోజకులాఙ్కురః క్వచిత్. 48

ప వి. కటాక్షణాత్ - జన్యజనైః - నిజప్రజాః - క్వచిత్ - పరీహాసమ్ - అచీకరత్తరామ్ - ధరాప్సరోభిః- వరయాత్రయా - ఆగతాన్ - అభోజయత్ - భోజకులాఙ్కురః- క్వ - చిత్.

అర్థము: భోజకులాఙ్కురః-భోజకుల = భోజ వంశమునకు, అఙ్కురః = కుమారుఁడైన, దమః=దమయంతి సోదరు డగు దముఁడు, క్వచిత్= ఒక ప్రదేశమున, నిజప్రజాః = తన ప్రజలను, కటాక్షణాత్ = కడకంటితో సైగచేయుటవలన, జన్యజనైః=వరునికి సంబంధించిన మిత్ర జనములచే, పరీహాసం=ఎగతాలిని, అచీకరత్తరాం=అధికముగా చేయించెను, తథా=అట్లే, క్వచిత్=ఒకచోట, వరయాత్రయా= వరునితోటి యుత్సవముతోఁడ, ఆగతాన్=వచ్చినట్టి (జనాన్=జనులను) ధరాప్సరోభిః=భూలోకపు టప్సరలగు, సుందరస్త్రీలతో, అభోజయత్= భోజనముఁ జేయించెను.

సమాసములు :

జన్యజనైః- జన్యాశ్చ తే జనాశ్చ=జన్యజనాః, తైః=జన్యజనైః.

అచీకరత్తరామ్ - అతిశయేన అచీకరత్=అచీకరత్తరామ్.

ధరాప్సరోభిః- ధరాయాః అప్సరసః=ధరాऽప్సరసః,తాభిః=ధరాऽప్సరోభిః.

వరయాత్రయా - వరస్య యాత్రా = వరయాత్రా, తయా = వరయాత్రయా.

భోజకులాఙ్కురః- భోజస్య కులం=భోజకులం, భోజకులస్య అఙ్కుర ఇవ, అఙ్కురః=భోజకులాఙ్కురః.

భావము :.

భోజవంశమునకు నంకురమువంటి దముడు, ఒక ప్రదేశమునం దనగా తన తండ్రి దృష్టికి గోచరముగాని చోట నలపక్షమున వచ్చిన మిత్రాదులతో పరిహాస గోష్ఠిని సలుపుటకు తన ప్రజను కంటితో సైగ

చేసెను, ఇచ్చట పరిహాస పాత్రులగు పట్టణములోని ప్రముఖ వేశ్యలను నియోగించెను. ఆ పరిహాసములు శ్లేష-వక్రోక్తి మున్నగువానితో నర్థాన్తరములను ప్రకటించుట మున్నగునవి. వివాహమునందు చిన్నవారిలోనే పరిహాసములు సముచితములు గాన "భోజకులాఙ్కురః" యని దమునికి విశేషణము చెప్పెను - 'క్వచిత్' అని తంత్రిదృష్టి గోచరము గానిచోట దీని నేర్పాటు చేయుటలోను, యువకులమధ్య పెద్దవారి దృష్టిపడని చోట దీనిని జరుపుటలోను ఔచిత్యము భావింపబడినది. అదే విధముగా మఱియొకచోట, నలునితోడ వరయాత్ర గావించిన నలపక్షమునకు జెందిన రాజలోకములను - భూలోకపు అప్సరసలా యనునట్లు దివ్య సౌందర్యముగల దాసీజనముతోడను, స్వైరిణులతోడను, సైరంధ్రుల తోడను తదితరులగు విలాసవతుల తోడను, పురస్త్రీలతోడను, వేశ్యల తోడను, వడ్డనలుఁ జేయించుచు భోజనములను గావింప జేసెనని యాశయము॥48॥

శ్లో. స కఞ్చి దూచే రచయన్తు తే మనో
పహార మత్రాజ్ఞ! రుచే ర్యథోచితం
పిపాసతః కాంశ్చన సర్వతోముఖం
తదాఽర్పయన్తామపి కామ మోదనమ్ 49

ప. వి. సః- కం- చిత్- ఊచే- రచయన్తు- తే-మనోపహారం-అత్ర-అజ్ఞ-రుచేః యథోచితం- పిపాసతః-కాః- చన-సర్వతోముఖం- తదా-అర్పయన్తామ్- అపి-కామమ్-ఓదనమ్.

అర్థము. సః = ఆ దముఁడు, కఞ్చిత్ = నలునిపక్షమునకుజెందిన యొకనిగూర్చి (తనపరిజనముచే) ఊచే = పలికెను, అజ్ఞ! = ఓయీ వరయాత్రలో, బాల్గొనినవాడా! అత్ర = ఈ భోజనపాత్రయందు, లేదా, అత్ర = ఈ వడ్డనఁ జేయువారిమధ్యఁగాని, కాశ్చన = కొందఱుస్త్రీలు, (తవ = నీయొక్క) రుచేః = అభిలాషకు, యథోచితం = ఔచిత్యము నతిక్రమింపక, తేమనోపహారం, తేమన = మజ్జిగపులుసు యొక్క ఉపహారం = సమర్పణమును, రచయన్తు = చేయుదురుగాత; తథా = అట్లే, కామం = వలసినంత, దాహముగల్గిన, తే = నీకు, సర్వతోముఖం =

జలమును, దదతు=ఇత్తురుగాత, పరిహాసపక్షమున-అత్ర=ఈ వడ్డించు స్త్రీలమధ్య, కాశ్చన=కొందఱు స్త్రీలు, అఙ్గరుచేః=స్తనములు, జఘనములు మున్నగు నవయవముల యందలి యభిలాషకు, ఉచితం = తగినట్లు, తే = నీయొక్క, మనోపహారం=మనస్సు నపహరించుటను, రచయన్తు=చేయుదురుగాత, తథా=అట్లే, పిపాసతః=అధరమును బానముఁ జేయగోరిన, తే=నీకు, కామమోదనం, కామ=మన్మథునకు, మోదనం=హర్షమును కల్గించునట్టి, ముఖం=ముఖమును, సర్వతః= అన్నివిధములుగను, అనగా సంపూర్ణభావముతో, అర్పయన్తాం=అర్పింతురు గాత!

వి. ఇచ్చటి భోజనపక్షమునను పరిహాసపక్షమునను జెప్పఁబడిన యర్థములు రెండును ప్రకృతములుగాన కేవలప్రకృతశ్లేష.

సమాసములు :

తేమనోపహారం - తేమనస్య ఉపహారః = తేమనోపహారః, తం= తేమనోపహారం.

మనోపహారం - మనసః అపహారః=మనోఽపహారః, తం=మనోపహారం.

అఙ్గరుచేః - అఙ్గానాం రుచిః=అఙ్గరుచిః, తస్యాః=అఙ్గరుచేః.

యథోచితమ్ - ఉచిత మనతిక్రమ్య=యథోచితమ్.

పిపాసతః - పాతు మిచ్ఛుః=పిపాసుః, తస్య=పిపాసతః

సర్వతోముఖం - సర్వతః ముఖం యస్య తత్ = సర్వతోముఖం, తత్=సర్వతోముఖం.

కామమోదనం - కామస్య మోదనం = కామమోదనం, తత్=కామమోదనం.

భావము :

ఆ దమునియందలి పరిహాసమును శ్లేషభంగితోఁ బలువిధములుగా వర్ణించు చున్నాడు— ఆ దముడు వరునిపక్షమునకు చెందిన యొకనినిఁ జూచి "ఓయి మిత్రమా! ఈ ప్రదేశమందున్న కొందఱు స్త్రీలు దాహముగొన్న నీకు నుదకము నిత్తురు. అట్లే నీయభిలాషకుఁ దగినట్లు మజ్జిగపులుసు వడ్డింతురు. అట్లే వలసి నంతటి యన్నమును వడ్డింపగలరు. కాన సుఖముగా భుజింపు" దని భోజనపక్ష మున భావము.

పరిహాసపక్షమున— ఆ దముఁడు వరునిపక్షమునకుఁ జెందిన యొకనిని జూచి యిట్లు చెప్పఁదొడగెను. ఈ వడ్డించు వనితలలో కొందఱు తమ స్తనములు, జఘనములు మున్నగు నవయవములను జూపుటవలన నీకభిలాషనుఁ గల్గించిన వారై యథోచితముగా నీ మనస్సును హరింతురు గాత. అట్లే యధరపానముగోరిన లేదా చుమ్బనాదులను గోరిన నీకు నధరములు, నేత్రములు మున్నగు చుంబన స్థానములను జూపి వానితో మిక్కిలి యానందమునుగూర్చు తమ ముఖమును నొసంగుదురుగాత. పెక్కు చుంబనస్థానములు ముఖమునందే యుండుటవలన వారు ముఖమునే నీకిత్తురుగాత. ॥49॥

శ్లో. ముఖేన తేఽత్రోపవిశ త్వసా వితి
ప్రయాచ్య సృష్టానుమతిం ఖలాహసత్,
వరాఙ్గభాగః స్వముఖం మతోఽధునా
స హి స్ఫుటం యేన కిలోపవిశ్యతే. 50

ప. వి:ముఖేన-తే-అత్ర-ఉపవిశతు-అసౌ-ఇతి-ప్రయాచ్య-సృష్టానుమతిం-ఖలా-అహసత్-వరాఙ్గభాగః-స్వముఖం-మతః-అధునా - సః - హి - స్ఫుటం-యేన-కిల-ఉపవిశ్యతే.

అర్థము:- హే వరయాత్రిక = వరుని పక్షమునకుఁ జెందిన వాఁడా ! అత్ర = ఈ పఙ్క్తియందు, అసౌ = ఈ జనము, తే = నీ యొక్క, ముఖేన = ముఖముతో, ననగా సమ్ముఖమున, ఉపవిశతు = భోజనమునకై

కూర్చుండునుగాత, అనగా భోజనమునకై కూర్చుండ నిమ్ము, ఇతి=ఇట్లు, ప్రయాచ్య=ప్రార్థించి, సృష్టానుమతిం; సృష్ట=ఒసంగఁబడిన, అనుమతిం = అనుజ్ఞ కల్గిన యొక వర పక్షమునఁ జెందిన వ్యక్తిని, ఖలా=ఒక దుష్ట స్త్రీ, అహసత్=పరిహసించినది. హి=ఏలయనగా, యేన=ఏ సాధనముచేననగా, అవయవ ప్రదేశముచే, ఉపవిశ్యతే=కూర్చొనబడునో, సః=అవరాఙ్గభాగము, అనగా గుహ్య ప్రదేశము, అమునా=తన సమ్ముఖమున కూర్చుండ ననుమతి నొసంగిన యీ వర పక్షములోని వ్యక్తిచే, స్ఫుటం=స్పష్టముగా, స్వముఖం=తన ముఖముగా, మతః=సమానమైనదిగా సమ్మతమైనది. నీ యెదుట భోజనమునకై యీతడు కూర్చుండు ననుటకై "ముఖేన ఉపవిశతు" అని చెప్పగా దానిలో "ముఖేన"యను పదమునకు, సమ్ముఖము=సమక్షము అను నర్థమునే గ్రహించెను. కాని మోము అను నర్థమును గ్రహింపలేదు. ఆ విధముగ సమ్ముఖ మను నర్థమునే గ్రహించి యాతనిని కూర్చుండ నిత డొప్పుకొనెను. అప్పు డా వక్రోక్తి నిపుణురాలగు నొక పరిచారిక, మోముతోఁ గూర్చుండుటకై యిత డనుమతి యొసంగినట్లు భావించి, కూర్చుండుటకుఁ దగిన శరీరావయవమైన గుహ్యప్రదేశ మితనికి మోముగా నుండుటకు సమ్మతమైనదా యని యుపహసించెనని యర్థము.

వి :- "ముఖేన తేఽత్రోపవిశ త్వసౌ" అను నెడ ముఖశబ్దమునకు సమ్ముఖము, ముఖము అను నర్థద్వయము నాధారముగాఁ గొని పరిహసించుట వలన శ్లేషాలఙ్కారము.

సమాసములు :

సృష్టానుమతిః–సృష్టా అనుమతిః యేన సః=సృష్టానుమతిః, తం=సృష్టానుమతిం.

వరాఙ్గభాగః-వరం చ తత్ అఙ్గం చ = వరాఙ్గం, వరాఙ్గస్య భాగః=వరాఙ్గభాగః.

స్వాముఖం-స్వస్య ముఖం=స్వముఖం.

భావము :

ఓయి వరపక్షమునకుఁ జెందిన యతిథీ! ఇతనిని ఈ భోజన పఙ్క్తి యందు నీకు ముఖముతో ననగా సమ్ముఖమునందు గూర్చుండనిమ్ము. అని

ప్రార్థించి యనుమతి నొసంగిన యాయతిథిని, ఒక వక్రోక్తి నిపుణురాలగు వనిత, ఏ గుహ్యభాగముచేఁ గూర్చుండుట ప్రసిద్ధమో, ఆ గుహ్యదేశమును ఈ యనుమతి నొసంగిన వ్యక్తి, తన ముఖమునకు సమానముగా నున్నదిగా సమ్మతించెనా యని పరిహసించెను. ముఖముతోఁ గూర్చుండు మనగా సమ్ముఖమున ననగా సమక్షమునఁ గూర్చుండు మని యర్థము. కాని ముఖముతోఁ గూర్చుండుమని యర్థము వాస్తవికముగా లేదు. కాని ముఖముతోఁ గూర్చుండనిమ్ము అనుచోట యథాశ్రుతార్థమును ''మోముతోఁ గూర్చుండుమని యా పరిచారిక చెప్పగా, దాని కట్లే యని యంగీకరించి కూర్చుండుట కత డనుమతి నొసంగగా, నతడు ముఖముతో గూర్చుండుటకు సమ్మతించెను గానఁ గూర్చుండుటకు సాధనమైన గుహ్యప్రదేశమును తన ముఖముగా నుండుటకు సమ్మతించెనని వక్రోక్తి కౌశలముతో వ్యాఖ్యానించి పరిహసించినదని యాశయము ॥50॥

శ్లో. యువా మిమే మే ప్రితమే ఇతీరిణో
గలే తథోక్తా నిజగుచ్ఛ మేకికా
న భాస్యద స్తుచ్ఛగలో వదన్నితి
న్యధత్త జిన్యాయ తతః పరాఽఽకృషత్. 51

ప. వి. యువామ్ - ఇమే - మే - ప్రితమే - ఇతి- ఈరిణః-గలే-తథా-ఉక్తా-నిజగుచ్ఛమ్-ఏకికా-న-భాసి-అదః-తుచ్ఛగలః-వదన్-ఇతి - న్యధత్త-జన్యస్య-తతః-పరా-ఆకృషత్.

అర్థము: ఇమే = ఈ, యువాం = మీరిరువురు, మే = నాకు, ప్రితమే = అధికమైన ప్రీలు, అనగా నితరులకంటె మిక్కిలి ప్రియురాండ్రు, ఇతి = అని, ఈరిణః = చెప్పుచున్న, జన్యస్య = వరపక్షమునకు సంబంధించిన పురుషునియొక్క, గలే = కణ్ఠమందు, తథా = చెప్పిన ప్రకారముగా, ఉక్తా = చెప్పఁబడిన, ఏకికా = ఆ యిద్దఱు ప్రీలలో నొక్కతెయే, 'హేజన్య = ఓ వరుని మిత్రమా! అదః = ఈ, ''మీ రిద్దఱు నాకు ప్రియతము'' లనెడి మాటను, వదన్-చెప్పుచున్న, (త్వమ్ = నీవు) తుచ్ఛగలః = హారములు లేనందువలన శూన్యమగు కణ్ఠము గలవాడవగుచు, న భాసి = శోభింపవు. ఇతి = అని, (ఉక్త్వా = చెప్పి), నిజం = తనదైన,

గుచ్ఛం=ముప్పది రెండు పేటలు గల హారమును, న్యధత్త = ఉంచెను, తతః=అట్లు హారమునుంచిన తర్వాత, పరా తు=మఱి యొక స్త్రీయో, అదః= ఈ ("ఇమే మే") యను నయుక్తమైన శబ్దమును వదన్ = చెప్పుచు, ఛగలః=మేకగా, నభాసి=కానరావా ? అనగా నిన్ను నీవు మేకనే చేసుకొనుచున్నావు , ఇతి=అని, ఆకృషత్ = ఆకర్షించెను. అనగా నీడ్చెను.

వ్యాఖ్యాన్తరము

ఇమే = ఈ ఎదుటనున్న, యువాం = మీరిఱువురు, మే=నాకు, తేన=ఆకారణముచే, ప్రితమే = మిక్కిలి ప్రియురాండ్రైన స్త్రీలు, ఇతి=అని, ఈరిణః=స్తుతి చేయుచున్న లేదా, నాకు మీదుమిక్కిలి ప్రియురాండ్రు కందు అని పరిహాసముగా మాట్లాడుచున్న, జనస్య= పరపక్షమునకుఁ జెందిన జనము యొక్క, గలే=కంఠమునందు, తథా =ఏ విధముగా నీచే జెప్పఁబడుచున్నదో, ఆ విధముగా చెప్పి, ఏకికా= వారిద్దఱిలో నొక్కతెయే, నిజగుచ్ఛం=తన హారమును, రజ్జుస్థానము నందలి హారవిశేషముగా చెప్పి, న్యధత్త=ఉంచెను. ఇతి=ఇట్లగునా ఏమి ? హేజన్య=ఓ మిత్రమా ! త్వం=నీవు, అదః=పూర్వము చెప్పఁ బడిన, "ఇమే మే" అను పదమును, వదన్=చెప్పుచు తు= మఱల, ఛగలః=మేకగా, న భాసి=ప్రకాశింపవా ? తప్పక ప్రకాశింతువు. మరియు తుచ్ఛగలః, తుచ్ఛ=స్తనశూన్యమైన, గలః=కణ్ఠము గలవాడై, న భాసి=ప్రకాశింపవు. మేకకు కణ్ఠమున స్తనము లుండును. నీవు "ఇమే మే" యని మేకవలె నఱచుచున్నను, కణ్ఠమున స్తనములు లేనందువలన శోభింపవు, మరియు త్రాడులేని కణ్ఠము గలవాడవై శోభింపవు గావున, త్రాటికి బదులు హారమును ధరించుచుంటివి కాన రెండువైపుల వ్రేలాడు హారమే కణ్ఠస్తన స్థానమం దుండును గాత. తతః=తర్వాత; పరా=మఱియొక స్త్రీ త్రాటినివలె నతని హారమునే పట్టుకొని మేకనువలె వానిని దూరమునకు లాగికొనిపోయెను. 'మిమే మే' యని యఱచు మేక త్రాటిచే కణ్ఠమునఁ గట్టి లాగబడుచున్నది. ఆ విధముగా నితడును లాగఁబడుటచే పరిహాసము. మరియు రిక్తకణ్ఠుఁడవై యనగా ఆ హారశూన్య మైన కణ్ఠము గలవాడవై శోభింపవని తనచేతియందున్న, గుచ్ఛం=

చిగుళ్ళపిడికిలిని, న్యధత్త=దాని కణ్ఠమం దుంచినది. పరా=మఱి యొక్కటియో, ఆకృషత్=నోటగట్టి నుంచిన మేకనువలె నాతనిని లాగెనని పరిహాసము. మఱియు ఇట్లు మమ్ములను 'ఇమే మే త్రితమే' యని కొనియాడుచు, తుచ్ఛగలః=హారము లేనందువలన తుచ్ఛమగు గలః=కణ్ఠము గల్గిన వాడవగు నీవు, న భాసి=శోభింపవు, ఇతి=ఇట్లు చెప్పుచున్నదై, గలే=కణ్ఠమందు, హారం=హారమును పరితోషమువలన, న్యధత్త వా=ఉంచినదా యనిగాని యర్థము. లేదా,మనయందలి ప్రేమచే, మీరిద్దఱు నాకు మిక్కిలి ప్రియురాండ్రు అని చెప్పుచు నీవు తుచ్ఛగలు డవై శోభింపవు, నేనుగూడ నిన్ను వరింపవలసిన దానను, అని వరణమాల యొక్క స్థానమున హారమునే, న్యధత్త=వైచెను. మఱి యొక్కతె, అతనినిఁ బట్టుకొని పరిహాసమను నేరముచే సమ్భోగము కొఱకే లాగెనని యర్థము. లేదా 'మిమేమే' యని పరిహాసపక్షమున, 'యువామ్' అను నెడ బిందువునుఁ జార్చి ''యువా''యని స్వీకరించి ఏవం వదన్=ఇట్లు చెప్పుచున్న, యువా=యువకుడవైన, ఛగలః-మేక, లేదా, తారుణ్యము గల మేక యనిగాని యన్వయించుకొనవలయును.

సమాసములు :

త్రితమే - అతిశయేన త్రియౌ=త్రితమే.

నిజగుచ్ఛం- నిజ శ్చాసౌ గుచ్ఛశ్చ=నిజగుచ్ఛః. తమ్=నిజగుచ్ఛమ్.

ఏకికా-ఏకైవ=ఏకికా.

తుచ్ఛగలః- తుచ్ఛః గలః యస్య సః=తుచ్ఛగలః.

భావము ;

వరునిపక్షమున వచ్చిన యువకులలో నొక్క డచ్చట పరివేషణాదులు గావించుచున్న యిరువురు యువతులతో పరిహాసకేళికి దిగెను. ఆ యువకుఁడు ఆ యిఱువురు స్త్రీలను పలచినవాడై మీ రిరువుఱురును నాకు మిక్కిలి ప్రియు రాండ్రు అని అర్థము వచ్చునట్లు ''యువా మిమే మే త్రితమే'' యని పలికెను. అట్లు పలికిన యా యువకునిగూర్చి యా యిద్దఱు స్త్రీలలో నొక్కతె 'యోయువ

కదా! 'ఇమే మే ఇత్యాది మాట్లాడుచున్న నీవు హారశూన్యకణ్ఠుడవై శోభింపక యున్నావని చెప్పుచు తనకణ్ఠమందలి ముప్పది పేటలు గల్గిన గుచ్ఛమను హారము నతని కణ్ఠమునందు వైచినది. ఆ విధముగ హారమువైచినపిదప మఱియొక స్త్రీయో 'మేమే' అనెడి యయుక్తమగు శబ్దమునుఁ జెప్పుచు నీవు మేకవై శోభించుట లేదు. 'మేమే' యని మేక యఱచుట ప్రసిద్ధము కదా! అనగా నీవు నిన్ను మేకనుగాఁ జేసికొంటివి—అని చెప్పుచు లాగికొనిపోయినది. ఇది సంభోగమున కని సూచితము.

మఱియొక పక్షమున :

ఆ వరపక్షమునకుఁ జెందిన పురుషుడు – ఈ నా యెదుటనున్న మీరిఱువురు స్త్రీలును ఉత్తమ స్త్రీలు. మీవంటి స్త్రీరత్నము లెచ్చటనుఁ జూడబడలేదని వారిని స్తుతి గావించెను. లేదా ఎదుటనున్న మీరిఱువురును నాకు సంబంధించిన స్త్రీలు కండని పరిహాసవచనము. ఆ విధముగా పరిహాసముఁ జేయుచున్న యాతని కణ్ఠమున తన ముప్పదిరెండు పేటల హారమును త్రాటికి బదులుగా వైచినదై 'ఓ మిత్రమా! నీవు తొలుత "ఇమే మే" అని యఱచుచు మేకవై శోభించుట లేదు. కాని మేకవలె నఱచుచు మేకగనే శోభించుచున్నావు. నీవు మేకవలె నఱచు చున్నను మేకకుండెడి కణ్ఠమందలి స్తనములు లేనందువలన గూడ నీవు మేక వలె శోభింప లేకయున్నావు. మఱియు మేక కున్నట్లు నీకు కణ్ఠమున త్రాడు లేదు. అందువలనను నీవు శోభింపవు. దానికై నీవు హారమును ధరించినచో నదియే వ్రేలాడుచు మెడత్రాటివలెను మెడలోని స్తనమువలెను నుండఁగలదు. తర్వాత మఱియొక్కతె, మెడత్రాటివలె తన హారమును వాని కణ్ఠమునందు వైచి వానిని మేకను లాగికొని పోయినట్లే చాల దూరము లాగికొని పోయెను. మేక "మిమేమే" శబ్దమునుఁ జేయుచుండగా లాగికొని పోఁబడుచుండును. ఆవిధముగ నితడు లాగికొని పోఁబడె ననుట యొక పరిహాసము. మఱియు కంఠమున లేదా నోట గడ్డి మున్నగు నాహారము లేనందువలన నీవు మేకవలె శోభింప లేదని తలంచి నిజగుచ్ఛమును - తన చేతనున్న చిగురాకు గుత్తిని అతని నోట బల వంతముగ పెట్టగా ఇంకొక స్త్రీ యాతనిని మేకను లాగికొని పోయినట్లు లాగికొని పోయెననియు పరిహాసము. ఇట్లే మా యిఱువురినిఁ గొనియాడుచు హారము లేనందువలన తుచ్ఛమగు కణ్ఠము గల్గిన నీవు శోభింపవని చెప్పుచు సంతోషవశ

మున నాతని కణ్ఠమున తనహారము నుంచియుండవచ్చు ననిగాని యర్థము, లేదా మాయెడ ప్రేమతో, మీరు నాకు మిక్కిలి ప్రియురాండ్రని చెప్పుచు, నీవు శూన్య కణ్ఠము గలవాడవై శోభించుటలేదు. నేనుగూడ నిన్ను వరింపవలసి యున్నదని పుష్పమాలకు బదులుగా హారమునే యొకతె వైచినది. అప్పుడు మఱియొకతె వానినిఁ బట్టుకొని పరిహాసమును నెపముతో, సంభోగము కొఱకే లాగికొని పోయెను. ''మిమేమే'' యను పరిహాస పక్షమున 'యువామ్' అను నెడ చివరి బిందువును జార్చి ''ఏవం వదన్ యువా తరుణ శ్ఛగలః'' అని ఇట్లు మాట్లాడు యువకుఁడు యౌవనముగల మేక యను నర్థమున కనుగుణముగా నన్వయింప వలయును. ఇట్లు వివిధములగు నన్వయములతో నర్థ మీ శ్లోక మందు గ్రాహ్యము ॥51॥

శ్లో. నలాయ వాలవ్యజనం విధున్వతీ
దమస్య దాస్యా నిభృతం పదేర్పితాం
అహాసి లోకైః సరటాత్ పటోజ్ఝినీ
భవేన జఙ్ఘాయతి లఙ్ఘిరంహసః. 52

ప. వి:- నలాయ-వాలవ్యజనం-విధున్వతీ-దమస్య-దాస్యా - నిభృతం - పదే- అర్పితాం - అహాసి-లోకైః - సరటాత్- పటోజ్ఝినీ - భవేన - జఙ్ఘాయతి లఙ్ఘిరంహసః.

అర్థము. నలాయ=నలునికై, వాలవ్యజనం = చామరమును, విధున్వతీ=విసరుచున్న అనగా వీచుచున్న యొకస్త్రీ, దమస్య=దమయన్తి సోదరుడైన దముని యొక్క, దాస్యా=పరిచారికచే, నిభృతం=రహస్యముగా, పదే=పాదమునందు, అర్పితాత్=ఉంచబడిన, జంఘాయతిలఙ్ఘిరంహసః జంఘా=మోకాలియొక్క; ఆయతి=పొడవును, లంఘి=అతిక్రమించునట్టి, రంహసః వేగముగల్గిన, అనగా మోకాలి పైకెక్కెడి వేగముగల్గిన, సరటాత్=తొండనుండి, భయేన=భయముచే, పటోజ్ఝినీ పట=వస్త్రమును, ఉజ్ఝినీ=విడచుచున్నదై యనగా వస్త్రము లేనిదై, లోకైః= జనులచే, అహాసి=పరిహసింపబడినది.

సమాసములు :

పటోజ్ఝినీ—పట ముజ్ఝతీతి=పటోజ్ఝినీ.

జఙ్ఘాయతిలఙ్ఘిరంహసః—జఙ్ఘాయాః ఆయతిః=జఙ్ఘాయతి:, జఙ్ఘాయతేః లంఘి=జంఘాయతిలంఘి, జంఘాయతిలఙ్ఘి రంహః యస్య సః=జఙ్ఘాయతిలఙ్ఘిరంహః, తస్మాత్=జంఘాయతిలఙ్ఘిరంహసః.

భావము :

ఒక స్త్రీ నలుని వింజామరతో వీచుచుండినది. అప్పుడు దముని దాసి గట్టిగా నావింజామరముచే వీచు స్త్రీయొక్క పాదముపై తొండను వదలిపెట్టినది. అది యా స్త్రీయొక్క మోకాలిపైకిఁ బ్రాకుటవలని భయముచే నామె వస్త్రము జారిపోయినది. దానివలన నామె నగ్నత నొందగా జనులందఱు నవ్విరి. ఇది యొక పరిహాసచేష్ట॥52॥

శ్లో. పురఃస్థలాఙ్గూల మదాత్ ఖలా బృషీ
ముపావిశత్ తత్ర ఋజు ర్వరద్విజః,
పున స్తముత్థాప్య నిజామతే ర్వదాఽ
హసచ్చ పశ్చాత్కృతపుచ్ఛ తత్ప్రదా. 53

ప వి. పురఃస్థలాఙ్గూలమ్-అదాత్-ఖలా-బృషీమ్-ఉపావిశత్ - తత్ర - ఋజుః-వరద్విజః - పునః - తమ్ - ఉత్థాప్య-నిజాఽమతేః-వదా-అహసత్-చ-పశ్చాత్ కృత పుచ్ఛతత్ప్రదా.

అర్థము : ఖలా=పోకిరియైన ఒక స్త్రీ, బృషీం=వ్రత మాచరించునట్టివారు కూర్చుండెడి దర్భాసనమును, పురఃస్థలాఙ్గూలం;పురఃస్థ=ముందున్నట్టి; లాఙ్గూలం=తోకకదిలగా (వరద్విజాయ=వరుని పక్షమునకుఁ జెందిన బ్రాహ్మణునకు) అదాత్=ఇచ్చినది, తత్ర=ఆ యాసనమునందు, ఋజుః=సరళుఁడైనట్టి అనగా నాస్త్రీయొక్క చాతుర్యమునుఁ దెలియనట్టి, వరద్విజః=వరుని పక్షమునకుఁ జెందిన బ్రాహ్మణుఁడు, ఉపావిశత్=

కూర్చుండెను. పునః = తర్వాత, నిజామతేః-నిజ = తనకు సంబంధించిన, అమతేః = అజ్ఞానమును గూర్చి, అనగా నేను తెలియక, తలక్రిందుగా నాసనమును వైచితి నని తన యజ్ఞానమునుఁగూర్చి, వదా = చెప్పుచున్న (సా) ఆ పోకిరియైన స్త్రీ; తం = ఆ బ్రాహ్మణుని; ఉత్థాప్య = ఆసనము నుండి లేపి, పశ్చాత్కృతపుచ్ఛతత్ప్రదా; పశ్చాత్కృత = వెనుకకు మరలింపఁబడిన, పుచ్ఛ = తోక గల్గిన, తత్ ఆయాసనమును, ప్రదా ఇచ్చినదై, అహసచ్చ = నవ్వినది.

సమాసములు :

పురఃస్థలాఙ్గూలమ్ - పురః తిష్ఠతీతి = పురఃస్థం, పురఃస్థం లాఙ్గూలం యస్మిన్ కర్మణి తద్యథా భవతి తథా = పురఃస్థలాఙ్గూలమ్.

వరద్విజః - వరస్య ద్విజః = వరద్విజః.

నిజామతేః - న మతిః = అమతిః, నిజా చ సా అమతిశ్చ = నిజామతిః, తస్యాః = నిజమతేః.

పశ్చాత్కృతపుచ్ఛతత్ప్రదా - పశ్చాత్, కృతః = పశ్చాత్కృతః, పశ్చాత్కృతః పుచ్ఛః యస్యాః స్సా = పశ్చాత్కృతపుచ్ఛా, పశ్చాత్కృత పుచ్ఛా చాసౌ సా చ = పశ్చాత్కృతపుచ్ఛతత్, తత్ = పశ్చాత్కృత పుచ్ఛాం తాం ప్రదదాతీతి = పశ్చాత్కృతపుచ్ఛతత్ప్రదా, తాం = పశ్చాత్కృతపుచ్ఛతత్ప్రదాం.

భావము :

ఒక పోకిరియైన స్త్రీ, యతులు కూర్చుండెడి ''బృసి'' యను నాసనమును, ముందు దానితోక యుండునట్లుగా, వరునిపక్షమునకుఁ జెందిన బ్రాహ్మణున కొసంగెను. అమాయకుడగు నాబ్రాహ్మణుఁడు ఆధూర్తురాలియొక్క కౌటిల్యమును, జాతుర్యమునుఁ దెలియనివాడై దానిపైఁ గూర్చుండెను. తర్వాత నాస్త్రీ, ముందు తోకనుంచి యా''బృసి'' యను నాసనమునుఁ బఱచినందులకు, దన యజ్ఞానమునుఁ జెప్పకొనుచున్నదై యా బ్రాహ్మణుని లేపి, యా యాసనము యొక్క తోకను వెనుకకుఁ ద్రిప్పి, దాని నతని కొసంగి నవ్వినది. ఏల యనగా

ఆ యాసనముయొక్క తోక ముందువైపున నున్నచో నాతని తొడలమధ్యకు నా యాసనపు తోక చొచ్చుకొనుటవలన నది యాతని రహస్యావయవముగాఁ గనఁ బడునని యా తుంటరిస్త్రీ చేసినది. ఆ విషయ మతనికి తెలియనందువలన నా యాసనపు తోకను వెనుకకు మరలించి యాతనిని పశుతుల్యునిగాఁ జేసినది. వెనుక తోకకల్గినది పశువే గదా! ఈబ్రహ్మణుడును నా యాసనముయొక్క తోకను వెనుకకు మరలించుకొనుటవలన వెనుక తోకను ధరించినవాఁడై పశుతుల్యుడుగాఁ జేయఁబడినవాడై యాతుంటరిస్త్రీయొక్క పరిహాసమునకుఁ బాత్రుఁ డాయెనని యాశయము ॥౫౩॥

శ్లో. స్వయంకథాభి ర్వరపక్షసుభ్రువః
స్థిరీకృతాయాః పదయుగ్మమన్తరా
పరేణ పశ్చా న్నిభృతం న్యధాపయ
ద్దదర్శ చాదర్శతలం హసన్ ఖలః. 54

ప. వి. స్వయం-కథాభిః-వరపక్షసుభ్రువః-స్థిరీకృతాయాః - పదయుగ్మమ్ - అన్తరా-పరేణ-పశ్చాత్-నిభృతం - న్యధాపయత్-దదర్శ - చ-ఆదర్శ తలం-హసన్-ఖలః.

అర్థము : ఖలః = ఒక తుంటరి, స్వయం = తాను, కథాభిః = ఇష్టులతోటి సల్లాపములతో, స్థిరీకృతాయాః = నిశ్చలముగా చేయఁబడిన, వరపక్ష సుభ్రువః; వరపక్ష = వరుని పక్షమునకుఁ జెందిన, సుభ్రువః = ఒకానొక స్త్రీయొక్క, పదయుగ్మ మంతరా = పాదముల జంటకు మధ్య భాగమున, పరేణ = మఱియొక పురుషునిచే, పశ్చాత్ = వెనుక, నిభృతం = గూఢముగా, ఆదర్శతలం = అద్దముపై భాగమును ననగా వెల్లకిల బెట్టిన యద్దమును, న్యధాపయత్ = ఉంచునట్లు చేసెను. హసన్ = నవ్వుచు; దదర్శ చ = చూచెను. ఆ యద్దమునందు వరాఙ్గప్రతిబింబము కనబడుట వలన హాసము కల్గినదని భావము.

సమాసములు :

వరపక్ష సుభ్రువః -వరస్య పక్షః = వరపక్షః, వరపక్షస్య సుభ్రూః = వరపక్షసుభ్రూః, తస్యాః = వరపక్షసుభ్రువః.

స్థిరీకృతాయాః-అస్థిరా స్థిరా సమ్పద్యమానా కృతా=స్థిరీకృతా, తస్యాః =స్థిరీకృతాయాః

పదయుగ్మం- పదయోః యుగ్మం=పదయుగ్మం-తత్=పదయుగ్మం

ఆదర్శతలం- ఆదర్శస్య తలం=ఆదర్శతలం, తత్=ఆదర్శతలం.

భావము:

తుంటరి యొకడు, తనంతట నిష్టులతో సల్లాపము చేయుట యందలి యాసక్తిచే నొదలు మఱచి యిటునటు కదలక నిలచియున్న వరపక్షమునకు చెందిన యొక యువిదయొక్క పాదముల జంటకు మధ్యభాగమున మఱియొక పురుషునిచే వెనుభాగమున రహస్యముగా నద్దమును వెల్లకిలగా నుంచెను. తర్వాత నవ్వసాగెను. ఏలయనగా పాదములకు రెంటికి నడుమ నద్దము నుంచగానే, యా యువిదయొక్క వరాఙ్గము అందు ప్రతిబింబించుటచే పరిహాసము గావించెనని యాశయము॥54॥

శ్లో. అథోపచారోద్ధురచారులోచనా
విలాసనిర్వ్యాసితధైర్యసమ్పదః
స్మరస్య శిల్పం వరవర్గవిక్రియా
విలోకకం లోక మహాసయన్ ముహుః. 55

ప. వి. అథ - ఉపచారోద్ధురచారులోచనా విలాస నిర్వ్యాసితధైర్య సమ్పదః—స్మరస్య-శిల్పం- వరవర్గ విక్రియా విలోకకం - లోకమ్-అహాసయత్-ముహుః.

అర్థము: అథ = పిదప, ఉపచారోద్ధురచారులోచనా విలాస నిర్వ్యాసిత ధైర్య సమ్పదః, ఉపచార=సేవలయందు, ఉద్ధుర=ఆసక్తి గల్గిన, చారు లోచనా = అందములైన నేత్రములుగల స్త్రీల యొక్క, విలాస = విలాసములచే, నిర్వ్యాసిత = తొలగింపఁబడిన, ధైర్యసమ్పదః = ధైర్యాతిశయముగల్గిన, స్మరస్య = మన్మథునియొక్క, శిల్పం = సృష్టి, అనగా మన్మథుఁడు గావించిన సృష్టియగు నతిసుందరీజనము,

వరవర్గ విక్రియావిలోకకం; వరవర్గ = నలుని పక్షమునకుఁజెందిన రాజసమూహమునకు, విక్రియా = వికారము కల్గించు నందగత్తెలను, విలోకకం = చూచుజనమును, ముహుః = పలుమాఱు, అహాసయత్ = నవ్వింపఁ జేసినది లేదా, ఉపచార = పరివేషణములయందు, ఉద్ధుర = ఆసక్తిగల్గినవారును, చారులోచనా = అందమైన నేత్రములు గల యువతులయొక్క, విలాస = విలాసములచే, నిర్వాసిత = తొలగింపబడిన, ధైర్యసంపదః = ధైర్యసంపదగల్గిన, స్మరస్య = మన్మథుని యొక్క, శిల్పం = విలసితము, వరవర్గవిక్రయావిలోకకం; వరవర్గ = వరునిపక్షమునకుఁ జెందిన రాజలోకముయొక్క, విక్రియా = వికారమును, విలోకకం = చూచునట్టిజనమును, ముహుః = పలుమాఱు, అహాసయత్ = నవ్వించెను.

సమాసములు :

ఉపచారోద్ధురచారులోచనా విలాస నిర్వాసితధైర్యసంపదః - ఉపచారేషు ఉద్ధురాః = ఉపచారోద్ధురాః, చారూణి లోచనాని యాసాం తాః = చారులోచనాః, ఉపచారోద్ధురాశ్చ తాః చారులోచనాశ్చ = ఉపచారోద్ధురచారులోచనాః, ఉపచారోద్ధురచారులోచనానాం విలాసాః = ఉపచారోద్ధురచారులోచనావిలాసాః, ఉపచారోద్ధురచారులోచనావిలాసైః నిర్వాసితా, ఉపచారోద్ధురచారులోచనావిలాసనిర్వాసితా, ధైర్యస్య సంపత్ = ధైర్యసంపత్, ఉపచారోద్ధురచారులోచనానిర్వాసితా, ధైర్యసంపత్ యేన సః, ఉపచారోద్ధురచారులోచనావిలాసనిర్వాసితధైర్యసమ్పత్, తస్య = ఉపచారోద్ధురచారులోచనావిలాసనిర్వాసిత ధైర్యసంపదః.

వరస్య వర్గః = వరవర్గః, వరవర్గస్య విక్రియాః = వరవర్గవిక్రియాః, వరవర్గవిక్రియాణాం విలోకకః = వరవర్గవిక్రియావిలోకకః, తం = వరవర్గవిక్రియా విలోకకం.

భావము :

ఇంతవరకును కామవిలాసరహితపరిహాసములు జరిగినవి. ప్రకృతము కామవిలాసముతో గూడిన పరిహాసములు వర్ణింపఁబడుచున్నవి.

నలపక్షమునకుఁ జెందిన రాజలోకమునకు నచ్చటి పరిచారకస్త్రీలు మిక్కిలి కామవికారమునుఁ గల్గించుచున్నవారై యచ్చటి ప్రేక్షకులగు నలపక్షపురాజులనుఁ జూచి నవ్వింపసాగిరి. ఆ స్త్రీలు కటాక్షములనుఁ బ్రసరింపఁజేయుచు, తమ యనురాగమును వెల్లడిపఱచునట్టివియు, ప్రీతితో చూచుటయం దాసక్తి కల్గినవియు, మిక్కిలియందములైన నేత్రములుగలవారై, కడకంటిచూపులఁ బర్వుటచే విలాసవంతులగు పురుషుల ధైర్యసంపదను తొలగింపఁజేసెడి మన్మథుని సృష్టికౌశలరూపముగల యతిసుందరీమణులుగా నున్నారు. అట్టి సుందరీ మణులు వరునిపక్షమునకుఁ జెందిన విలాసవంతులకుఁ గల్గునట్టి మన్మథ వికార ములనుఁ జూచుచుండు జనులను నవ్వింపజేయుచుండిరని భావము. అనగా నచ్చటి పరిచారికల సౌందర్యవిలాసదర్శనముచేత నలునిపక్షపు రాజలోకమునకు మన్మథవికారములు కల్గినవని యాశయము. ॥౫౫॥

శ్లో. తిరోవలద్వక్త్రసరోజనాలయా
స్మితే స్మితం యత్ఖలు యూని బాలయా
తయా తదీయే హృదయే నిఖాయ తత్
వ్యధీయతాఽసముఖ్మలక్ష్యవేధితా. 56

ప.వి. తిరోవలద్వక్త్ర సరోజనాలయా – స్మితే - స్మితం – యత్ - ఖలు - యూని - బాలయా - తదీయే - హృదయే-నిఖాయ - తత్ - వ్యధీయత- అసమ్ముఖలక్ష్యవేధితా.

అర్థము: తిరోవలద్వక్త్ర సరోజనాలయా; తిరోవలత్ = అడ్డముగా త్రిప్పబడి నట్టి, వక్త్రసరోజ = ముఖపద్మమునకు, నాలయా = కాడవంటి కంఠము గల్గిన, బాలయా = ఒకయువతిచే, యూని = ఒక యువకుఁడు, స్మితే సతి = మందహాసముచేయగా, యత్ = ఏ, స్మితం, ఖలు = చిఱునగవు నవ్వుట అనగా సిగ్గుచే ముఖముత్రిప్పుకొని, ఏహాస్యము చేయఁబడినదో, తయా = ఆయువతిచే, తదీయే = ఆచిఱునగవు నవ్విన యువకునికి సంబంధించిన, హృదయే = హృదయమందు, తత్ = ఆచిఱునగవు, నిఖాయ = గాఢముగాఁ బ్రవేశించి, అసమ్ముఖలక్ష్యవేధితా; అసమ్ముఖ

=పార్శ్వమందున్న, లక్ష్య = గుఱిని, వేధితా=కొట్టుట, (తనకు) వ్యధీయత=విధింపఁబడినది. ఆచిఱునగవు, ఆమె ప్రక్కనున్న గుఱిని గొట్టు బాణముగా నేర్పడినది.

సమాసములు :

తిరోవలద్వక్త్రసరోజనాలయా-తిరః, వలత్ = తిరోవలత్, వక్త్ర మేవసరోజం=వక్త్రసరోజం, వక్త్రసరోజస్య నాలం = వక్త్రసరోజ నాలం, తిరోవలత్ వక్త్రసరోజనాలం యస్యాస్సా = తిరోవలద్వక్త్ర సరోజనాలా, తయా=తిరోవలద్వక్త్రసరోజనాలయా.

అసమ్ముఖ లక్ష్యవేధితా - న సమ్ముఖం= అసమ్ముఖం అసమ్ముఖం చ తత్, లక్ష్యం చ = అసమ్ముఖలక్ష్యం, అసమ్ముఖలక్ష్యస్య వేధితా = అసమ్ముఖలక్ష్యవేధితా.

భావము :

ఒకానొక యువకుడు అనురాగముతో నొక యువతినిఁ జూచి చిఱు నవ్వును నవ్వగనే, ఆ యువతి తన ముఖకమలనాళమును నడ్డముగా ద్రిప్పి గావించిన చిఱునగవు వాని హృదయమునందు నాటుకొనినదై యా యువతికి ప్రక్కనున్నట్టి లక్ష్యమును ననగా నేరుగా నెదుటలేని లక్ష్యమును గొట్టునట్టి సామర్థ్యమును గల్పించినది. పరాఙ్ముఖమైన గుఱిని గొట్టుట విలుకాని నైపుణ్యమునుఁ జాటును. ఆ యువకుఁడు తాను తన యనురాగమును వెల్లడిఁ గావించుటకై యువతినిఁ జూచి చిఱునగవుఁ గావించెను. అప్పు డా యువతి చిఱునగవు గావించి సిగ్గుచెందగా నప్పు డామె తనయెడ ననురక్తురాలని నిశ్చయించుకొనిన యా యువకుని, ఆమెయొక్క చిఱునగవే కామబాణమై పీడించినదని భావము. ఆమె బాల్యయౌవనమధ్యస్థురాలు గాన నామె సమ్ముఖముగా చిఱునగవునుఁ గావించలేకపోయినది. ప్రౌఢయైనచో నెదుటనే నవ్వును. కాన నా యువతి ప్రక్కగా తిరిగి గావించిన చిఱునగవు, ఆ యువకుని హృదయమున బాణము వలె నాటినదని యాశయము. ॥56॥

శ్లో. కృతం యదన్యత్ కరణోచితత్యజా
దిదృక్షు చక్షుర్యదవారి బాలయా
హృద స్తదీయస్య తదేవ కాముకే
జగాద వార్తా మఖిలాం ఖలే ఖలు. 57

ప. వి: కృతం-యత్-అన్యత్-కరణోచితత్యజా-దిదృక్షు-చక్షుః-యత్-అవారి-బాలయా-హృదః-తదీయస్య-తత్ - ఏవ - కాముకే - జగాద - వార్తామ్-అఖిలాం-ఖలే-ఖలు.

అర్థము: కరణోచితత్యజా; కరణ=క్రియకు, ఉచిత=తగినదానిని, ననగా కర్తవ్యమును ననగా పరివేషణాదికమును, త్యజా = విడచుచున్న, బాలయా=ముందుఁ జెప్పఁబడిన యువతిచే, అన్యత్=చేయఁగూడనిది, యత్=ఏది, కృతం=చేయబడినదో, తథా=అట్లే, దిదృక్షు=చూడగోరికగల్గిన, చక్షుః=తనకన్ను, యత్=ఎందువలన, అవారి=చూడవలసిన విషయము నుండి వారింపఁబడినదై మఱియొక వంకకు మఱలింపఁబడినదో, తదేవ=కర్తవ్యమునుఁ జేయకపోవుట, దృష్టిని మఱలించుటయను రెండే, తదీయస్య=ఆ యువతికి సంబంధించిన, హృదః=హృదయమునకు, అఖిలాం=సమగ్రమైన, వార్తాం=సమాచారమును, ఖలే=ధూర్తుడైన, అనగా నింగితాదులచే నభిప్రాయమునుఁ దెలుసుకొనుటకు చాతుర్యముగల, కాముకే=కాముకుని విషయమునందు, జగాద ఖలు=చెప్పెనుగదా. కర్తవ్యమునుఁ జేయనందువలన నా యువతికి నితరునియం దాసక్తిని తనవైపునకు జూపనీయక దృష్టిని మఱియొక వైపునకు మఱలించుటవలన లజ్జను నూహించి యాపె తన యెడ నాసక్తురాలై సిగ్గుపడియున్నదని యా కాముకుఁడు ఊహించెనని యర్థము.

సమాసములు :

కరణోచితత్యజా - కరణస్య ఉచితం=కరణోచితం, కరణోచితం త్యజతీతి=కరణోచితత్యక్, తయా=కరణోచితత్యజా.
తదీయస్య-తస్యాః ఇదం=తదీయం, తస్య=తదీయస్య.

భావము :

ఆయువతి చేయవలసిన పరివేషణాదులను జేయకయుండుటవలనను, మఱొకనిని జూడ నిచ్ఛగల కంటిని మఱియొకవైపునకు మఱలించుటవలనను, ఆమెహృదయమందలి సమగ్రభావము నాధూర్తుడగు కాముకుడు తెలిసికొని యామెకు తనయందు నాసక్తి యున్నదనియు నందువలననే నామె సిగ్గుం జెంది తనదృష్టిని మఱియొకవైపునకు మరలించినదనియు నూహించుకొనెను. ॥85॥

శ్లో. జలం దదత్యాః కలితానతే ర్ముఖం
వ్యవస్యతా సాహసికేన చుమ్బితుం
పదే పతద్వారిణి మందపాణినా
ప్రతీక్షితోఽన్యేక్షణవఞ్చనక్షణః. 59

ప. వి:- జలం-దదత్యాః-కలితానతేః-ముఖం-వ్యవస్యతా-సాహసికేన-చుమ్బితుం పదే-పతద్వారిణి-మందపాణినా-ప్రతీక్షితః-అన్యేక్షణవఞ్చనక్షణః.

అర్థము:- జలం=ఉదకమును, దదత్యా=పోయుచున్న, (కావుననే) కలితానతేః, కలిత=చేయఁబడిన, ఆనతేః=శరీరమును వంచుట గల్గిన యొకానొక స్త్రీ యొక్క, ముఖం=మోమును, చుమ్బితుం=ముద్దుపెట్టుకొనుటకు, వ్యవస్యతా=ప్రయత్నించుచున్న, (కావుననే) మన్దపాణినా=నీటినిఁదీసికొనుట యందు నాలస్యము వహించిన హస్తము గల్గిన, సాహసికేన=వివేచన లేనట్టి ఒకానొక కాముకునిచే, పదే=తన పాదము, పతద్వారిణి సతి; పతత్=జారుచున్న, వారిణి సతి=ముద్దుపెట్టుకొనుటకున్న యాసక్తిచే నాలస్యము జరుగుటకు తనపాదముపై మెల్లమెల్లగా నీటిని వదలుచుండగా, అన్యేక్షణ వఞ్చనక్షణః, అన్య=ఇతర జనులయొక్క, ఈక్షణ=దృష్టిని, వఞ్చన=వంచించుటకు, క్షణః=సమయము, ప్రతీక్షితః=ఎదురుచూడఁ బడినది.

సమాసములు :

కలితానతేః-కలితా, ఆనతిః యయా సా=కలితానతిః, తస్యాః=కలితానతేః.

సాహసికేన-సహసా కృతం=సాహసం,సాహసే ప్రవృత్తః=సాహసికః, తేన=సాహసికేన.

పతద్వారిణి-పతత్ వారి యస్మిన్ తత్=పతద్వారి, తస్మిన్=పతద్వారిణి.

మన్దపాణినా - మన్దః పాణిః యస్య సః=మన్దపాణిః, తేన=మన్దపాణినా.

అన్యేక్షణవఞ్చనక్షణః- అన్యేషా మీక్షణాని=అన్యేక్షణాని, అన్యేక్షణానాం వఞ్చనం=అన్యేక్షణవఞ్చనం, అన్యేక్షణవఞ్చనే క్షణః = అన్యేక్షణ వఞ్చనక్షణః.

భావము :

ఒక యువతి వంగి నీరు నిచ్చుచున్నది. ఆ స్త్రీయొక్క ముఖము తన కంతుబాటుగా నుండుటవలన దానిని చుంబనము చేయుటకు నాత డామె పోయి నీటిని గ్రహించుటకు తనహస్తము నుపయోగించుటలో విలమ్బము జేయుచుండెను. లేదా తన హస్తములోని వ్రేళ్ళలో సందులు వచ్చునట్లు చేసి నీటిని త్రాగు నెపమున జారవిడుచుచుండెను. ఇట్లు చేయుటచే కొంత తడవు ఏర్పడును గాన నామెను సమయముఁ జూచి ముద్దిడుకొనవచ్చునని యతని యుద్దేశము. అట్టి సాహస కృత్యమునకు దిగిన యాకాముకుఁడు నీటిని త్రాగిన పిదప,ఇంకను తడవును సంపాదించుకొనుటకై యామె నీటిని పోయుచుండగా దానిని తనచేతి వ్రేళ్ల సందులనుండి పాదములపై బడునట్లు చేయుచు నామెను ముద్దిడుకొనుటకు నా పఙ్క్తియందలి జనుల దృష్టి మఱియొక వైపునకు మఱలుటకై యెదురు చూచుచుండెచు. అనగా నతని ప్రక్కనున్న జనులు మఱియొకవైపు చూచుచున్న తరుణమున నాతడా యువతిని ముద్దిడ గోరి యుండె నని భావము. ఆ యువతి పోయు నీ రొకపక్షమునఁ ద్రాగుటకనియు మఱియొక పక్షమున పాదములను, గడుగుకొనుటకనియు భావింపవలసి యున్నది॥58॥

శ్లో॥ యువాన మాలోక్య విదగ్ధశీలయా
స్వపాణి పాథోరుహ నాలనిర్మితః,
శ్లథోఽపి సఖ్యాం పరిధిః కలానిధౌ
దధా వహో తం ప్రతి గాఢబంధతామ్. 59

ప. వి. యువానమ్ - ఆలోక్య - విదగ్ధశీలయా - స్వపాణి పాథోరుహనాల నిర్మితః- శ్లథః- అపి - సఖ్యాం - పరిధిః- కలానిధౌ - దధౌ-అహో-తం - ప్రతి - గాఢబంధతాం.

అర్థము. విదగ్ధశీలయా-విదగ్ధ=గడుసుఁదనము గల్గిన, శీలయా=స్వభావము గల్గిన, కయాచిత్=ఒకానొక, తరుణ్యా=యువతిచే, యువానం= ఒకానొక యువకుని, ఆలోక్య=చూచి. కలానిధౌ=గీతము, వాద్యము మున్నగు నఱువది నాలుగు కళలయందు నిధియైన, సఖ్యా=చెలికత్తె యందు, పక్షాన్తరమున, సఖ్యాం=చెలికత్తెయొక్క రూపముననున్న, కలానిధౌ = చంద్రునియందు, స్వపాణి పాథోరుహనాల నిర్మితః, స్వ=తనయొక్క, పాణి=హస్తములనెడి లేదా భుజములనెడి, పాథోరుహనాల=పద్మపు కాడలచే, నిర్మితః=నిర్మింపఁబడిన, అనగా నా యువకుని నాలింగించుకొనుటకై చేయఁబడిన, పరిధిః=చెలికత్తెను తన భుజములతో చుట్టి పట్టుకొనుటకైన వలయము అనగా చెలికత్తెను, కౌగలించుటకైన వలయము, పక్షాన్తరమున, పరిధిః=చంద్రునిచుట్టు నేర్పడు పరివేషము, శ్లథోఽపి=శిథిమైనను, తం ప్రతి=ఆయువకుని గూర్చి, గాఢబంధతాం=బిగువైన కౌగలింపును, దధౌ=పోషించెను. ఆమె చెలికత్తెను తన భుజములతో చుట్టి పట్టుకొని చేసిన కౌగలింపు, ఆ యువకునకు గాఢాలిఙ్గన సుఖమునుఁ గల్గించినదని యర్థము. అనగా నా యువతి తన్ను, కౌగిలింపగోరి తనకోరికను సూచించుటకై చెలికత్తెను కౌగలించెనని యర్థము.

వి. చెలికత్తెనుఁ గౌగలించుటచే, నా యువకునకు గాఢాలిఙ్గనసుఖము కల్గుట యసఙ్గతము కాన కార్యకారణములకు భిన్నములైన యధికరణము లున్నచో నది యసఙ్గత్యలఙ్కారము.

సమాసములు :

కలితానతేః-కలితా, ఆనతిః యయా సా=కలితానతిః, తస్యాః=కలితా నతేః.
సాహసికేన-సహసా కృతం=సాహసం,సాహసే ప్రవృత్తః=సాహసికః, తేన=సాహసికేన.
పతద్వారిణి-పతత్ వారి యస్మిన్ తత్=పతద్వారి, తస్మిన్=పత ద్వారిణి.
మన్దపాణినా - మన్దః పాణిః యస్య సః=మన్దపాణిః, తేన=మన్ద పాణినా.
అన్యేక్షణవఞ్చనక్షణః- అన్యేషా మీక్షణాని=అన్యేక్షణాని, అన్యేక్ష ణానాం వఞ్చనం=అన్యేక్షణవఞ్చనం, అన్యేక్షణవఞ్చనే క్షణః = అన్యేక్షణ వఞ్చనక్షణః.

భావము :

ఒక యువతి వంగి నీరు నిచ్చుచున్నది. ఆ స్త్రీయొక్క ముఖము తన కంఠమునాటుగా నుండుటవలన దానిని చుంబనము చేయుటకు నాతడామె పోయి నీటిని గ్రహించుటకు తనహస్తము నుపయోగించుటలో విలమ్బము జేయు చుండెను. లేదా తన హస్తములోని వ్రేళ్ళలో సందులు వచ్చునట్లు చేసి నీటిని త్రాగు నెపమున జారవిడుచుచుండెను. ఇట్లు చేయుటచే కొంత తడవు ఏర్పడును గాన నామెను సమయముం జూచి ముద్దిడుకొనవచ్చునని యతని యుద్దేశము. అట్టి సాహస కృత్యమునకు దిగిన యాకాముకుఁడు నీటిని త్రాగిన పిదప,నింకను తడవును సంపాదించుకొనుటకై యామె నీటిని పోయుచుండగా దానిని తనచేతి వ్రేళ్ల సందులనుండి పాదములపై బడునట్లు చేయుచు నామెను ముద్దిడుకొనుటకు నా ప్రక్కయందలి జనుల దృష్టి మఱియొక వైపునకు మఱలుటకై యెదురు చూచుచుండెను. అనగా నతని ప్రక్కనున్న జనులు మఱియొకవైపు చూచుచున్న తరుణమున నాతడా యువతిని ముద్దిడ గోరి యుండెనని భావము. ఆ యువతి పోయు నీ రొకపక్షమునఁ ద్రాగుటకనియు మఱియొక పక్షమున పాదములను, గడుగుకొనుటకనియు భావింపవలసి యున్నది॥58॥

శ్లో॥ యువాన మాలోక్య విదగ్ధశీలయా
స్వపాణి పాథోరుహ నాలనిర్మితః,
శ్లథోఽపి సఖ్యాం పరిధిః కలానిధౌ
దధా వహో తం ప్రతి గాఢబంధతామ్. 59

ప. వి. యువానమ్ - ఆలోక్య - విదగ్ధశీలయా - స్వపాణి పాథోరుహనాల నిర్మితః- శ్లథః- అపి - సఖ్యాం - పరిధిః- కలానిధౌ - దధౌ-అహో- తం - ప్రతి - గాఢబంధతాం.

అర్థము. విదగ్ధశీలయా-విదగ్ధ=గడుసుఁదనము గల్గిన, శీలయా=స్వభావము గల్గిన, కయాచిత్=ఒకానొక, తరుణ్యా=యువతిచే, యువానం= ఒకానొక యువకుని, ఆలోక్య=చూచి. కలానిధౌ=గీతము, వాద్యము మున్నగు నఱువది నాలుగు కళలయందు నిధియైన, సఖ్యా=చెలికత్తె యందు, పక్షాన్తరమున, సఖ్యాం=చెలికత్తెయొక్క రూపముననున్న, కలానిధౌ = చంద్రునియందు, స్వపాణి పాథోరుహనాల నిర్మితః, స్వ=తనయొక్క, పాణి=హస్తములనెడి లేదా భుజములనెడి, పాథో రుహనాల=పద్మపు కాడలచే, నిర్మితః=నిర్మింపఁబడిన, అనగా నా యువకుని నాలింగించుకొనుటకై చేయఁబడిన, పరిధిః=చెలికత్తెను తన భుజములతో చుట్టి పట్టుకొనుటకైన వలయము అనగా చెలికత్తెను, కౌగలించుటకైన వలయము, పక్షాన్తరమున, పరిధిః=చంద్రునిచుట్టు నేర్పడు పరివేషము, శ్లథోఽపి=శిథిమైనను, తం ప్రతి=ఆయువకుని గూర్చి, గాఢబంధతాం=బిగువైన కౌగలింపును, దధౌ=పోషించెను. ఆమె చెలికత్తెను తన భుజములతో చుట్టి పట్టుకొని చేసిన కౌగలింపు, ఆ యువకునకు గాఢాలిఙ్గన సుఖమునుఁ గల్గించినదని యర్థము. అనగా నా యువతి తన్ను, కౌగిలింపగోరి తనకోరికను సూచించుటకై చెలి కత్తెను కౌగలించెనని యర్థము.

వి. చెలికత్తెనుఁ గౌగలించుటచే, నా యువకునకు గాఢాలిఙ్గనసుఖము కల్గుట యసఙ్గతము కాన కార్యకారణములకు భిన్నములైన యధికరణము లున్నచో నది యసఙ్గత్యలఙ్కారము.

శిథిలమగు గౌగలింపులచే గాఢబంధత్వ మేర్పడుట విషమముకాన విషమాలఙ్కారము ఈ రెండలఙ్కారములకును సఙ్కరము.

భావము :

గడుసుకత్తెయగు సుందరి ఒక యువకుని జూచి యాతనిని దృఢముగా గౌగలించుకొనుటకై తన యభిలాషను సూచించుటకొఱకు, చతుఃషష్టికళలకు నిధియగు తన చెలికత్తెపై షోడశకళలకు నిధియై చెలికత్తెవలె నాచరించు చంద్రునిపై తన బాహువులనెడి తామరకాడలచే పరివేష్టనమును (చుట్టి కట్టుకొనుటను) చంద్రుని చుట్టు పరివేషమువలె చేసినది. ఆ యువతి చంద్రుని చుట్టును పరివేషము వేసినట్టుగా తన చెలికత్తెను తన బాహువులతో పరివేష్టించి కౌగలింపగా నా యువకునకు గాఢాలింగనసౌఖ్య మేర్పడినది. ఈ విధముగా నామె తన చెలికత్తెను కౌగలించుటచే తన కా యువకుని కౌగలించుటవలని సుఖమును తాను కౌగిలించుకొనుట వలన నా యువకునికి సుఖమును గల్గినవి. ఆమె యా చెలికత్తెను చేసిన కౌగిలింపు వదలుగా నున్నను నా యువకుని విషయమున నది దృఢముగనే యుండినది. ఆ యువతి తన బాహు మృణాలములతో కలానిధియైన చెలికత్తెను గౌగలించుకొనుట, చంద్రుఁ డనెడి మిత్రునిఁ జుట్టు తన బాహు మృణాలములతో బరివేష్టించి, చేయఁబడిన పరివేష్టనముగా నైనది. ఆ యువతి యా యువకుని జూచి యట్లు తన చెలికత్తెకుఁ గావించిన పరివేష్టనమతనిని నా విధముగా చేసిన ట్లాత డన్వయించుకొనఁగల్గెను. కలానిధియైన చంద్రుని పరివేష్టనముతో రూపించుట వలన నా యువకుడు కలానిధియగు చంద్రునితో రూపింపఁబడుట యేర్పడుచున్నది ॥59॥

శ్లో. నతభ్రువః స్వచ్ఛనఖానుబిమ్బన
చ్ఛలేన కోఽపి స్ఫుటకమ్పకణ్టకః,
పయో దదత్యాశ్చరణే భృశం క్షతః
స్మరస్య బాణైః శరణే న్యవిక్షత. 60

ప.వి:- నతభ్రువః-స్వచ్ఛనఖానుబిమ్బనచ్ఛలేన-కః-అపి - స్ఫుటకమ్పకణ్టకః-పయః-దదత్యాః-చరణే-భృశం-క్షతః-స్మరస్య-బాణైః-శరణే-న్యవిక్షత.

అర్థము:- స్మరస్య = మన్మథునియొక్క, బాణైః = బాణములచే, భృశం= మిక్కిలి, క్షతః= గాయపరుపఁ బడినట్లున్న (కావుననే), స్ఫుటకమ్ప కణ్టకః, స్ఫుట=స్పష్టములైన, కమ్ప=వణకు, కణ్టక=పులకము లను సాత్త్విక భావములు గల్గిన, కోఽపి=ఒకానొక యువకుఁడు, పయః=పాలను, లేదా జలమును, దదత్యాః=ఇచ్చుచున్న, అనగా వడ్డించుచున్న, నతభ్రువః=ఒకానొక సుందరియొక్క, స్వచ్ఛనఖాను బిమ్బనచ్ఛలేన; స్వచ్ఛ=నిర్మలములైన, నఖ=గోళ్ళయందు, అను బిమ్బన=ప్రతిబింబించుటయను,ఛలేన=వ్యాజముచే,చరణే=పాదము లనే, శరణే=రక్షకములుగా, న్యవిశత=ప్రవేశించెను.

వి:- యువకుఁడు యువతిగోళ్ళయందు ప్రతిబింబించుట యను వ్యాజమున ఆమె పాతములను శరణుఁ జొచ్చెనో యని భావించుటవలన సపహ్నా వముతో గూడిన యుత్ప్రేక్ష. వ్యఞ్జకమును, ప్రయోగించనందువలన నది గమ్యము.

సమాసములు :

స్వచ్ఛనఖానుబిమ్బనచ్ఛలేన — స్వచ్ఛాశ్చ తే నఖాశ్చ=స్వచ్ఛనఖాః, స్వచ్ఛనఖేషు అనుబిమ్బనం స్వచ్ఛనఖానుబిమ్బనం. స్వచ్ఛనఖాను బిమ్బనస్య ఛలం=స్వచ్ఛనఖానుబిమ్బనచ్ఛలం, తేన స్వచ్ఛనఖాను బిమ్బనచ్ఛలేన.

స్ఫుటకమ్పకణ్టక :- కమ్పశ్చ కణ్టకశ్చ=కమ్పకణ్టకౌ, స్ఫుటౌ కమ్పకణ్టకౌ యస్య సః — స్ఫుటకమ్పకణ్టకః

భావము :

ఆ పఙ్క్తిలో నొక యువకుఁడు మన్మథబాణములచే మిక్కిలి కొట్టబడిన వాని వలె శరీరమున స్పష్టముగా గానవచ్చు వణకు పులకములు గలవాడై పాలనో లేక యుదకమునో వడ్డించుచున్న యొకానొక సుందరియొక్క స్వచ్ఛము లైన కాలి గోళ్ళయందు ప్రతిబింబించుట యను నెపమున నామెయొక్క పాదము లను శరణుఁజొచ్చెనో యను నట్లుండెను. ॥60॥

శ్లో. ముఖం యదస్మాయి విభజ్య సుభ్రువా
హ్రియం యదాలమ్బ్య నతాస్య మాసితమ్।
అవాది వా యన్మృదుగద్గదం యువా
తదేవ జగ్రాహ తదాప్తిలగ్నకమ్. 61

ప. వి. ముఖం-యత్-అస్మాయి-విభజ్య-సుభ్రువా-హ్రియం-యత్-ఆలమ్బ్య-నతాస్యమ్-ఆసితం-అవాది-వా-యత్-మృదు-గద్గదం-యువా-తత్-ఏవ-జగ్రాహ-తదాప్తిలగ్నకం.

అర్థము: సుభ్రువా=ఒకానొక సుందరిచే, ముఖం=మోము, విభజ్య=కుటిలముగావించి, లేదా చిట్లించి, యత్=ఎందువలన, అస్మాయి=నవ్వఁబడినదో, తథా=అట్లే, హ్రియం=సిగ్గును, ఆలమ్బ్య=పొంది, యత్=ఎందువలన, నతాస్యం, నత=వంచబడిన, ఆస్యం=మోము గల్గునట్లుగా, ఆసితం=ఉండుట యేది గలదో, తథా=అట్లే, మృదు=మెల్లగా, గద్గదం=అస్ఫుటాక్షరములు గల్గునట్లుగా, యత్=ఏది, అవాది వా=చెప్పఁబడినదో, యువా=ముందుఁ జెప్పబడిన యువకుఁడు, తదేవ=ఆమాటినే, యనగా ముఖమును వికృతముఁ గావించి నవ్వుట, సిగ్గుతో తలవంచుకొని యుండుట, మెల్లగా, కొతుకుతో మాట్లాడుట యను నీమాటనే, తదాప్తౌ=ఆమెను పొందుటయందు, లగ్నకం=జామీనుగా ననగా ప్రమాణముగా, జగ్రాహ=గ్రహించెను, అ విధమగు ననురాగమును వెల్లడి పఱచుట వలన నీమె నాయెడ గాఢమగు ననురాగము గల్గియున్నది కావున నాకు సుఖముగా లభింపఁగలదని నిశ్చయించుకొనెను.

సమాసములు :

నతాస్యమ్-నతం, ఆస్యం యస్మిన్ కర్మణి తద్యథా భవతి తథా=నతాస్యమ్.
తదాప్తిలగ్నకం-తస్యాః ఆప్తిః=తదాప్తిః, తదాప్తౌ లగ్నకః=తదాప్తిలగ్నకః, తం=తదాప్తిలగ్నకం.

భావము :

ఒకానొక యువతి తన మోమును కొంచెము చిట్లించుకొని నవ్వుటవలనను సిగ్గుచే తలను వంచుకొని యుండుటవలనను, మెల్లగా కొతుకుగా మాట్లాడుట వలనను, ముందుఁ జెప్పఁబడిన యువకుఁడు ఆ మూడు చేష్టలనే యామెను పొందుటకు సాధనములుగను జామీనుగనుఁ దలంచెను. అనగా నీమె నాయెడ ననురాగమునుఁ బై చేష్టలచే వెల్లడి చేసినది గాన నీమె నాయందనురక్తురాలు కావున నాకు సుఖముగా లభింపగలదని నిశ్చయించుకొనెను. ॥61॥

శ్లో॥ విలోక్య యూనా వ్యజనం విధున్వతీ
మవాప్త సత్త్వేన భృశం ప్రసిష్విదే
ఉదస్తకణ్ఠేన మృషోష్మనాటినా
విజిత్య లజ్జాం దదృశే తదాననమ్. 62

ప. వి. విలోక్య-యూనా-వ్యజనం-విధున్వతీం-అవాప్తసత్త్వేన - భృశం - ప్రసిష్వదే-ఉదస్తకణ్ఠేన- మృషోష్మనాటినా-విజిత్య-లజ్జాం - దదృశే-తదాననమ్.

అర్థము: వ్యజనం=విసనకఱ్ఱను, విధున్వతీం=వేచుచున్న (యొకానొక స్త్రీని) విలోక్య=చూచి, అవాప్త సత్త్వేన; అవాప్త = పైకి యుద్భవించిన, సత్త్వేన=సాత్త్వికభావముగల, యూనా = ఒకానొక యువకునిచే, భృశం=మిక్కిలి, ప్రసిష్విదే = చెమట పొందబడినది. మృషోష్మ నాటినా; మృషా=అసత్యపు; ఊష్మ=వేడిని, నాటినా=నటించునట్టి, అనగా, నా సాత్త్వికభావముచే నేర్పడిన చెమటను మఱుగుపఱచుటకై యసత్యపువేడిమిని వెల్లడి చేసెడి, ఉదస్తకంఠేన=మెడను పైకెత్తిన (ఆ యువకునిచే) లజ్జాం=సిగ్గును, విజిత్య=జయించి, అనగా సిగ్గును వదలి తదాననం;తత్=ఆ యువతియొక్క, ఆననం=మోము;దదృశే= (విసనకఱ్ఱవలని గాలికొఱకై) చూడఁబడినది.

వి. ఇచ్చట ఆగన్తుకనుగు వేడివలన చెమటచే సహజమగు సాత్త్వికభావజన్య తేన=మగు స్వేదము మఱుగుఁజేయఁబడినది గాన మీలనాలఙ్కారము

సమాసములు :

అవాప్తసత్త్వేన - అవాప్తం సత్త్వం యేన సః=అవాప్తసత్త్వః, అవాప్త సత్త్వేన.
ఉదస్తకణ్ఠేన-ఉదస్తః కణ్ఠః యేన సః=ఉదాస్తకణ్ఠః, తేన=ఉదస్త కణ్ఠేన.
మృషోష్మనాటినా - మృషాఽసౌ ఉష్మా చ=మృషోష్మా, మృషోష్మాణం నాటయతీతి = మృషోష్మనాటీ, తేన=మృషోష్మనాటినా.

భావము :

ఒకానొక యువతి విసనకఱ్ఱను, జేఁబట్టి విసరుచున్నది. ఆమెనొక యువకుఁడు గాంచి స్వేదాది సాత్త్విక భావములచే మిక్కిలి చెమటగొన్నవాడాయెను. అతడు దానిని గప్పిపుచ్చుటకై ఎండవేడిమివలన శరీరమునకు సంతాపము గల్గుచున్నదని జెప్పుచు దానివలనఁ జెమట యేర్పడినట్లు ప్రకటించుకొనుచు ఆ చెమటవలననో యనునట్లు తనమెడను పైకి నిక్కబెట్టుకొనినవాడై, యావిసన కఱ్ఱవలని గాలికొఱకో యనునట్లు అమె మోమును వీక్షించెను. 62

శ్లో॥ స తత్కుచస్పృష్టకచేష్ట దోర్లతా
చలద్దలాభవ్యజనానిలాకులః,
అవాప నానానలనాలశృఙ్ఖలా
నిబద్ధనీడోద్భవ విభ్రమం యువా. 63

ప. వి:-సః-తత్కుచస్పృష్టకచేష్ట దోర్లతాచలద్దలాభ వ్యజనానిలాకులః-అవాప-నానానలనాల శృఙ్ఖలానిబద్ధ నీడోద్భవ విభ్రమం-యువా.

అర్థము:- సః=ముందుఁ చెప్పఁబడిన యువకుఁడు, తత్కుచస్పృష్టకచేష్టదోర్లతా చలద్దలాభ వ్యజనానిలాకులః; తత్ =ఆ యువతియొక్క, కుచ=స్తనముల

యొక్క, స్పృష్టక = ఒరిపిడియను, చేష్ట=చేష్టగల్గిన, దోర్లతా=బాహు వనెడి లతయొక్క, చలద్దల=కదలుచున్నయాకువలె, అభ=ప్రకాశించు, వ్యజన=విసనకఱ్ఱయొక్క, అనిల=గాలితో, ఆకులః=పరవశు(డై అనగా నామె కుచములతో నొరయుచున్న భుజములను(జూచుటచే నేర్పడిన భావమువలన చాంచల్యము నొందినవాడై, నానానలనాల శృఙ్ఖలా నిబద్ధ నీడోద్భవ విభ్రమం; నానా=పెక్కు విధములైన, నల=గడ్డి జాతుల యొక్క, నాల=దంటులతో(బేన(బడిన, శృఙ్ఖలా=గొలుసు వంటి త్రాటిచే, నిబద్ధ=బంధింపబడిన, నీడోద్భవ=పక్షియొక్క, విభ్రమం= విలాసమును, అవాప=పొందెను. ఆమె కుచంబుల నొరయు భుజములను(జూపుచు కామాతురయైన యా యువతిని(గౌగలింప(గోరిక గల్గిన వా డయ్యెను, జనుల యెదుట నవ్విధముగా(జేయలేనివాడై గట్టి త్రాటితో(గట్ట(బడిన పక్షియొక్క సాదృశ్యమును వహించియుండెనని యర్థము.

సమాసములు :

తత్కుచ స్పృష్టక చేష్టదోర్లతా చలద్దలాభ వ్యజనానిలాకులః-
తస్యాః కుచౌ=తత్కుచౌ, తత్కుచయోః స్పృష్టకం = తత్కుచ స్పృష్టకం, తత్కుచ స్పృష్టక మేవ చేష్టా యస్యా స్సా=తత్కుచ స్పృష్టక చేష్టా, దోః లతా ఇవ=దోర్లతా, తత్కుచ స్పృష్టక చేష్టా చ సా దోర్లతా చ=తత్కుచ స్పృష్టక దోర్లతా, చలచ్చ తత్ దలం చ= చలద్దలం, తత్కుచ స్పృష్టక చేష్ట దోర్లతాయాః. చలద్దలం=తత్కుచ స్పృష్టక చేష్టదోర్లతాచలద్దలం, తత్కుచ స్పృష్టక చేష్టదోర్లతా చల ద్దలస్య ఆభేవ ఆభా యస్య తత్=తత్కుచ స్పృష్టక చేష్టదోర్లతాచల ద్దలాభం, తత్కుచ స్పృష్టకచేష్టదోర్లతా చలద్దలాభం చ వ్యజనం చ= తత్కుచ స్పృష్టక చేష్టదోర్లతా చలద్దలాభవ్యజనం, తత్కుచ స్పృష్టక చేష్టదోర్లతాచలద్దలాభవ్యజనస్య అనిలః=తత్కుచ స్పృష్టక చేష్టదోర్లతా చలద్దలాభవ్యజనానిలః, తత్కుచస్పృష్టకచేష్టదోర్లతాచలద్దలాభవ్యజనాని లేన ఆ కులః=తత్కుచస్పృష్టకచేష్ట దోర్లతా చలద్దలాభ వ్యజనానిలా కులః.

నానానలనాల శృఙ్ఖలానిబద్ధ నీడోద్భవ విభ్రమం -
నానావిధాశ్చ తే నలాశ్చ = నానానలానాం నాలః = నానానలనాలః, నానానలనాలేన శృఙ్ఖలా = నానానలనాలశృఙ్ఖలా, నానానలనాల శృఙ్ఖలయా నిబద్ధః = నానానలనాల శృఙ్ఖలానిబద్ధః, నీడే ఉద్భవః యస్య సః = నీడోద్భవః, నీడోద్భవస్య విభ్రమః = నీడోద్భవవిభ్రమః, నానానలనాలశృఙ్ఖలా నిబద్ధనీడోద్భవస్య విభ్రమ ఇవ విభ్రమః యస్య సః = నానానలనాల శృఙ్ఖలానిబద్ధనీడోద్భవవిభ్రమః. తం = నానానలనాల శృంఖలా నిబద్ధనీడోద్భవ విభ్రమం.

భావము :

అ యువకుఁడు విసనకఱ్ఱతో వీచుచున్న యా యువతియొక్క కుచముల నొరయుట యను క్రియ గల్గిన యామె భుజలతల కేర్పడిన చలించునట్టి యాకు వంటి శోభ గల్గిన విసనకఱ్ఱయొక్క గాలిచే పరవశుడై ఆమెకుచముల నొరయు బాహువులనుఁ జూపుచు కామార్తుయై యున్న యామెనుఁ గౌగలింప గోరిక గల్గిన వాడైనను ఆ జనుల సమక్షమునం దట్లు చేయ నశక్తుఁడై పలురకములగు గడ్డి జాతులచే గొలుసుగాఁ బేనఁబడిన త్రాటితో బంధింపబడిన పక్షితోటి పోలికను వహించి యామెను సమీపింపలేక యుండెను. ॥63॥

శ్లో. అవచ్ఛటా కాऽపి కటాక్షణస్య సా
తథైవ భఙ్గీ వచనస్య కాచన
యథా యువాభ్యా మనునాయనే మిథః
కృశోऽపి దూతస్య న శేషితః శ్రమః. 64

ప.వి:- అవచ్ఛటా - కా - అపి-కటాక్షణస్య-సా-తథా-ఏవ-భఙ్గీ-వచనస్య-కాచన-యథా - యువాభ్యామ్- అనునాయనే-మిథః-కృశః-అపి-దూతస్య-న-శేషితః-శ్రమః.

అర్థము:- సా = తత్కాలమునకు సంబంధించిన, కాऽపి = చెప్పసాధ్యముకాని, కటాక్షణస్య = కడకన్నులను చూపుల యొక్క, అవచ్ఛటా = పరమ్పర,

తథా = అట్లే, వచనస్య = పరస్పర సంభాషణము యొక్క, కాచన ఏవ = అనిర్వాచ్యమైన, భఙ్గీ = వక్రోక్తి మున్నగువాని రూపమైన భఙ్గి, (జాతా = ఏర్పడినది), యయా = ఏ, కటాక్షణ పరమ్పరచేతను, వక్రోక్తి మున్నగు వచనముల భంగిచేతను, యువభ్యాం = యువతిచేతను, యువకుని చేతను, మిథః = పరస్పరము, అనునాథనే = ప్రార్థింనుకొనుట యందు, దూతస్య = వృత్తాన్తమును, గొనిపోయెడి వానికిని, కృశః = కొంచెమైనను, శ్రమః = ప్రయాస, న శేషితః = మిగులఁబెట్టఁబడలేదు. స్వయముగనే పరస్పర సంభాషణాదులచే కలయిక యేర్పడుటవలన వారి మధ్య సంధానకుశలురగు దూతాదుల యవసరము లేకపోయినదని యర్థము.

సమాసములు ;

కటాక్షణస్య-కటాక్షస్య కరణం = కటాక్షణం, తస్య = కటాక్షణస్య.

భావము ;

యువతీ యువకుల మధ్య తార్పకాం డ్రెవ్వరు నవసరము లేకయే వారికి పరస్పర సంబంధము లేర్పడినవి. ఏల యనగా ఆకాలమందలి యువతీ యువకుల యనిర్వచనీయములైన కడకన్నుల చూపుల పరమ్పర, వక్రోక్తిగర్భమగు వారి సంభాషణపరమ్పర, ఆ యువతీ యువకులలో నొండొరుల ప్రణయ సంబంధములకు సాధనములైనందువలన, నా విషయమున దూతల యవసరము వారికి లేకపోయినదని యాశయము. అనగా వారి పరస్పర కటాక్షణములు, పరస్పరచతుర సల్లాపములు మిక్కిలి యపూర్వములై యుండినవని యాశయము. ॥64॥

శ్లో. పపౌ న కశ్చిత్ క్షణ మాస్య మీక్షితం
జలస్య గణ్డూష ముదీతసమ్పదః
చుచుమ్బ తత్ర ప్రతిబిమ్బితం ముఖం
పురః స్మర న్త్యాః స్మరకార్ముకభ్రువః, 65

ప. వి. పపౌ-న-కః-చిత్-క్షణమ్- ఆస్యమ్-ఈక్షితం-జలస్య-గణ్డూషమ్- ఉదీతసమ్మదః-చచుమ్బ - తత్ర-ప్రతిబిమ్బితం-ముఖం-పురః-స్ఫురన్త్యాః-స్మరకార్ముకభ్రువః.

అర్థము: ఉదీతసమ్మదః, ఉదీత=ఉదయించిన, సమ్మదః=సంతోషముగల్గిన, కశ్చిత్=ఒకానొక, యువా=యువకుఁడు, పురఃస్ఫురన్త్యాః, పురః= ఎదుట, స్ఫురన్త్యాః=ఉండుచున్న, స్మరకార్ముకభ్రువః, స్మరకార్ముక= మన్మథుని ధనస్సు వంటి, భ్రువః=కనుబొమ్మలు గల్గిన (కస్యాశ్చిత్= ఒకానొక జలదాసి యొక్క), ఆస్యలాలితం; ఆస్య=ముఖముతో, లాలితం=మిశ్రితమైన, అనగా ముఖ ప్రతిబింబముతోఁ గూడిన, జలస్య =నీటి యొక్క, గణ్డూషం=పుక్కిలింపును, అనగా పానము చేయుటకై తీసుకొనఁబడిన పుక్కిలింపు జలమును, క్షణం=క్షణకాలము, న పపౌ=త్రాగలేదు, అట్లు త్రాగినచో ఆ దాసియొక్క ముఖ ప్రతిబింబము నిలువదుగదా, కావున క్షణ మాగి యాజలముచే పుక్కిలింపు గావించి పానము గావించెనని యాశయము. అనగా నా జలమందుఁ ప్రతిబింబించిన యా ముఖమును ముద్దిడుకొనెనని యర్థము.

సమాసములు :

ఉదీతసమ్మదః-ఉదీతః సమ్మదః యస్య సః=ఉదీతసమ్మదః.

పురఃస్ఫురన్త్యాః-పురః స్ఫురన్తీ = పురఃస్ఫురన్తీ, తస్యాః = పురఃస్ఫురన్త్యాః.

స్మరకార్ముకభ్రువః-స్మరస్య కార్ముకం=స్మరకార్ముకం, స్మరకార్ముకమివ భ్రూః యస్యాః సా=స్మరకార్ముకభ్రూః, తస్యాః=స్మరకార్ముకభ్రువః.

భావము :

సంతోషము కల్గిన ఒక యువకుఁడు తన యెదుట నున్నదనియు, మన్మథుని విల్లువంటి వంపైన కనుబొమ్మలు కలదియు నగు నొక జలదాసి యనగా నీటినిఁ దెచ్చు స్త్రీయొక్క ముఖప్రతిబిమ్బముతో గూడిన జలమును పుక్కిలించి

పానము చేయుటకు, దీసికొనెను. కాని దానిని క్షణకాల మాగి పానాదులు గావించెను. వెంటనే త్రాగియున్నచో నందున్న యాదాసియొక్క ప్రతిబింబము చెఱగిపోవును. అందులకై క్షణ మాగి యాప్రతిబింబమును చెఱగనీయక పానము చేసెను.అనగా నాజలమందు ప్రతిబింబించిన యామె ముఖమును ముద్దిడుకొనెనని యాశయము ॥65॥

శ్లో. హరిన్మణే ర్భోజనభాజనేఽర్పితే
గతాః ప్రకోపం కిల వారయాత్రికాః
భృతం న శాకైః ప్రవితీర్ణ మస్తి వః
త్విషేద మేవం హరి తేతి బోధితాః. 66

ప. వి: హరిన్మణేః-భోజనభాజనే-అర్పితే-గతాః-ప్రకోపం-కిల-వారయాత్రికాః-భృతం-న-శాకైః-ప్రవితీర్ణమ్-అస్తి-వః-త్విషా-ఇదమ్-ఏవం-హరితా - ఇతి-బోధితాః.

అర్థము: హరిన్మణేః=మరకత మణియొక్క, భోజన భాజనే=భోజనపాత్రము, అర్పితే సతి=ఎదుట నుంచబడగా, ప్రకోపం=మిక్కిలి కోపమును, గతాః = పొందిన, అనగా పచ్చివిస్తరి యను భ్రాంతితో మిక్కిలి కోపమును౹ జెందిన, వారయాత్రికాః=వరునితోడ వచ్చిన రాజులు, వః=మీకు, ప్రవితీర్ణం= ఈయబడిన, ఇదం= ఈ భోజనపాత్రము, శాకైః=చెట్ల యాకులచే, భృతం=నిర్మింపబడినదిగా, నాస్తి=లేదు, కిన్తు=మఱేమనగా, హరితా=ఆకుపచ్చని వన్నెగల్గిన, త్విషా= కాంతిచే, ఏవం=ఇట్లు, నాతపత్రనిర్మితమని, వః=మీకు [(భ్రాన్తి)], ఇతి=ఇట్లు, బోధితాః=విజ్ఞప్తిచేయ౹బడిరి.

వి. ఇచ్చట కవికల్పిత సాదృశ్యము ననుసరించి, మరకతపాత్రమందు పత్రభాజన భ్రాంతిని౹ జేయుటవలన భ్రాన్తిమదలఙ్కారము.

సమాసములు :

హరిన్మణేః–హరిచ్చాసౌ మణిశ్చ = హరిన్మణిః, తస్య హరిన్మణేః.
భోజనభాజనే–భోజనస్య భాజనం = భోజనభాజనం, తస్మిన్ = భోజన భాజనే.
వారయాత్రికాః–వరయాత్రా ప్రయోజన మేషాం తే = వారయాత్రికాః.

భావము :

వివాహమునకు విచ్చేసిన వరపక్షపు రాజులకు మరకతమణిమయములగు భోజన పాత్రల నుంచిరి. కాని యారాజు లవి పచ్చగాఁ గనబడుటవలన, పచ్చని చెట్లయాకులతోఁ గుట్టబడిన విస్తరులుగా భ్రాంతిపడి మిక్కిలి కోపపడిరి. కాని తర్వాత వధూపక్షమువారు, ఇవి కుట్టుడాకులుగావు. ఇవి మరకతమణి పాత్రములు. ఆకుపచ్చని కాంతిచే, పచ్చని కుట్టుడాకులని మాకు భ్రాన్తినిఁ గల్గించుచున్నవని విజ్ఞప్తిఁ జేసుకొనిరని భావము॥౭౭॥

శ్లో॥ ధ్రువం వినీతః స్మితపూర్వ్వవాగ్ యువా
కిమ ప్యపృచ్ఛ న్నవిలోకయన్ ముఖమ్,
స్థితాం పురః స్ఫాటికకుట్టిమే వధూం
తదఙ్ఘ్రియుగ్మావనిమధ్యబద్ధదృక్. 67

ప. వి. ధ్రువం - వినీతః- స్మితపూర్వ్వవాక్ - యువా - కిమ్ - అపి-అపృచ్ఛత్- అవిలోకయన్ - ముఖం - స్థితాం - పురః - స్ఫాటికకుట్టిమే - వధూః- తదఙ్ఘ్రియుగ్మావనిమధ్యబద్ధదృక్.

అర్థము: యువా = ఒకానొక యువకుఁడు, పురః = ఎదుట; స్ఫాటికకుట్టిమే; స్ఫాటిక = స్ఫటికమణులతో, కుట్టిమే = కట్టఁబడిన భూమియందు, స్థితాం = నిలచియున్న, వధూం = మహిలను, తదఙ్ఘ్రియుగ్మ = తత్ = ఆ మహిళయొక్క, అంఘ్రియుగ్మ = పాదముల జంటయొక్క, మధ్య = మధ్యనున్న, అవని = భూమియొక్క, మధ్య = నడుమ; బద్ధ = కట్టఁబడిన, దృక్ = దృష్టిగలవాడై.

అనగా నామెయొక్క పాదములకును, వాని కాధారమైన భూమికిని మధ్య దృష్టిని నిల్పినవాడై యని యర్థము. అనగా నామణి భూమిపై ప్రతి బింబించిన యావధువుయొక్క వరాఙ్గముపై దృష్టిగలవాడై యని భావము. ముఖం = (క్రింది భాగమును చూచుటకొఱకై) యామె ముఖమును, అవిలోకయన్ = చూడక, ధ్రువం = నిశ్చయముగా, వినీత ఇవ = సాధువువలె, స్మితపూర్వవాక్ = చిఱునగవుతో కూడిన మాట గల్గి, కిమపి = దేనినో యొకదానినిఁ గూర్చి, అపృచ్ఛత్ = ప్రశ్నించెను.

వి. ఇచ్చట యువకుడు వధూముఖమును జూడక, పాదములను మాత్రము, జూచి యా స్త్రీతోడ సమ్భాషణ చేయుటచే నవినీతుఁడైనను వినీతుఁడుగా భావింపఁబడుటవలన, నుత్ప్రేక్ష. వ్యఞ్జకమగు ధ్రువశబ్దమును ప్రయోగించుటవలన నది వాచ్యము.

సమాసములు :

స్మితపూర్వవాక్ - స్మితం పూర్వం యస్యాః సా = స్మితపూర్వా, స్మిత పూర్వా వాక్ యస్య సః = స్మితపూర్వవాక్.

అవిలోకయన్ - న విలోకయన్ = అవిలోకయన్.

స్ఫాటికకుట్టిమే - స్ఫటికానాం వికారః = స్ఫాటికః, స్ఫాటిక శ్చాసౌ కుట్టిమశ్చ = స్ఫాటిక కుట్టిమః, తస్మిన్ = స్ఫాటిక కుట్టిమే.

తదఙ్ఘ్రియుగ్మావనిమధ్య బద్ధదృక్ - తస్యాః అఙ్ఘ్రీ = తదఙ్ఘ్రీ, తదఙ్ఘ్ర్యోః ఙ్ఘ్ర్యోః యుగం = తదఙ్ఘ్రియుగ్మం, తదఙ్ఘ్రియుగ్మం చ అవనిశ్చ = తదఙ్ఘ్రియుగ్మావనీ, తదఙ్ఘ్రియుగ్మావన్యాః మధ్యః = తదఙ్ఘ్రియుగ్మావనిమధ్యః, తదఙ్ఘ్రియుగ్మావని మధ్యే బద్ధా దృక్ యస్య సః = తదఙ్ఘ్రియుగ్మావని మధ్య బద్ధదృక్.

భావము ;

ఒక యువకుఁడు తన యెదుట స్ఫాటిక మణిబద్ధమైన భూమిపై నిలబడి యున్న స్త్రీని గూర్చి, పాదములకును, భూమికిని మధ్య తన దృష్టిని నిలిపి,

యామె మోముమ, చూడక, వినయరక్తుడో యనునట్లు చిఱునగవుతో మాట్లాడుచు దేనినో యొకదానిని గూర్చి ప్రశ్నించెను. ఆమె స్ఫటికమణిమయమగు భూమియందు నిలఁబడగానే, యామె వరాఙ్గము దానియందు ప్రతిబింబించినది. అందువలన నతడు దానిపై దృష్టి నిలుపుటవలన నామె మోమును జూచుట మానెను. అందువలన తన కిష్టసిద్ధియగుటవలన, ఆమె పాదములనే చూచు చుండెను. ఈ కారణముచే నామె ముఖము నతడు చూడకయుండుటవలనను, చిఱునగవుతో మాట్లాడుటవలనను నతడు మిక్కిలి సాధువుగా గనఁబడెను. ఆమె ముఖము నీతడు చూడనందు వలన నితడు పరస్త్రీపరాఙ్ముఖుడుగను స్మితపూర్వక సంభాషణముఁ జేయుటవలన శాంతమూర్తిగను ప్రేక్షకులకు భ్రాన్తినిఁ గల్గించెను. కాని చివరికి వాస్తవస్థితిలో నతని యవినీతి బయట పడుటవలన నది కేవల మభినయముగా నేర్పడినది. 62

శ్లో॥ అమీ లసద్బాష్పమఖణ్డితాఖిలం
వియుక్త మన్యోన్య మముక్తమార్దవమ్
రసోత్తరం గౌర మపీవరం రసా
దభుఙ్క్త తామోదన మోదనం జనాః. 63

ప. వి. అమీ-లసద్బాష్పమ్-అఖణ్డితాఖిలం-వియుక్తమ్ - అన్యోన్యమ్ - అముక్త మార్దవం-రసోత్తరం-గౌరమ్-అపీవరం-రసాత్-అభుఙ్క్త-ఆమోదనమ్-ఓదనం-జనాః.

అర్థము:- అమీ = ఈ, జనాః = జనులు అనగా వరపక్షమునకు జెందిన జనులు, లసద్బాష్పం; లసత్ = విలసిల్లుచున్న అనగా పైకివచ్చుచున్న, బాష్పం = వేడిమి గలదియు ననగా నావిరిగలదియు ననగా కొంచెము వేడిమిగలదియు అఖండి తాఖిలం, అఖండిత = నిండు, ముక్కలు గావింపబడని, అఖిలం = సమగ్రమైన స్వరూపముగలదియును అన్యోన్యం = ఒకటితో నొకటి, వియుక్తం = కలియనిదియు, ననగా విడివిడిగా నుండునదియును, (తథాఽపి = అయినను), అముక్త మార్దవం; అముక్త = విడువబడని, మార్దవం = మెత్తదనము గల్గినదియు ననగా మృదువైనదియు, రసోత్తరం = మిక్కిలి రుచియైనదియు, గౌరం = తెల్లనైనదియు, అపీవ

రం=లావుగా నుండక సన్నగా నుండునదియు, ఆమోదనం=సంతోష కర్రమైనదియు లేదా పరిమళ భరితమునగు, ఓదనం=అన్నమును, రసాత్=ప్రీతితో, అభుఞ్జత=భుజించిరి.

వి:- ఇందు ఓధనమున కీయఁబడిన లసద్బాష్పాదివిశేషణములు సార్థకములు గాన పరికరాలఙ్కారము.

సమాసములు :

లసద్బాష్పం-లసన్ బాష్పః యస్య సః—లసద్బాష్పః, తమ్=లసద్బాష్పం.
అఖణ్డితాఖిలం- న ఖణ్డితః = అఖణ్డితః, అఖణ్డితః, అఖిలః యస్య సః=అఖణ్డితాఖిలః, తమ్, అఖణ్డితాఖిలం.
అముక్తమార్దవమ్-మృదోర్భావః=మార్దవం, న ముక్తం=అముక్తం; అముక్తం మార్దవం యస్య సః=అముక్తమార్దవః, తమ్=అముక్త మార్దవం.
రసోత్తరః-రసః ఉత్తరః యస్య సః=రసోత్తరః, తం=రసోత్తరం.
అపీవరం-న పీవరః—అపీవరః, తమ్=అపీవరమ్,

భావము :

ఈ నలునికి సంబంధించిన జనులు, వేడియైనదియు నూకలు గానిదియు, నొకటి కొకటి యంటుకొననిదియును, మిక్కిలి మెత్తదనము గలదియు, రుచితో నిండినదియు, తెల్లనిదియు, లావుగానిదియు, పరిమళభరితమైనదియు నగు నన్నమునుఁ బ్రీతితో భుజించిరి. ॥68॥

శ్లో. వయోవశస్తోక వికస్వర స్తనీం
తిర స్తిర శ్చుమ్బతి సుందరే దృశా।
స్వయం కిల ప్రస్తు మురఃస్థ మమ్బరం
గుప స్తనీ హ్రీణతరాఽ పరాఽఽ దధే. 69

8)

ప.వి:- వయోవశస్తోక వికస్వర స్తనీం - తిర స్తిరః-చుమ్బతి-సుందరే- దృశా-స్వయం-కిల- స్రస్తమ్-ఉరఃస్థమ్- అమ్బరం- గురు స్తనీ- హ్రీణతరా-అపరా-ఆదధే.

అర్థము:- సుందరే = వర పక్షమునకు చెందిన యందగాఁడొకడు, వయోవశస్తోకవికస్వర స్తనీం; వయోవశ = వయస్సునకు ననగా బాల్యయౌవన వయస్సుల కథీనమగుటచే, స్తోక = కొంచెము, వికస్వర = వికసించిన, స్తనీం = స్తనము గల్గిన యొక బాలను, తిర స్తిరః = మిక్కిలి అడ్డముగా ప్రసరింపఁ జేయబడిన, దృశా = దృష్టిచే ననగా వంపుగా త్రిప్పిన కడ కన్నుచే, చుమ్బతి సతి = పట్టుదలతో జూడఁగా, గురు స్తనీ = పెద్దచను దోయి గల్గిన, అపరా = మఱియొక స్త్రీ, హ్రీణతరా = తన్నతడు చూడ లేదని మిక్కిలి సిగ్గునుఁ జెందినదై, స్వయం = తనంతట; స్రస్తం కిల = జారినదని యసత్యముఁ జెప్పుచు, ఉరఃస్థం = రొమ్ముపైనున్న, అమ్బరం = వస్త్రమును, ఆదధే = మఱల ధరించినది. అనగా నాపై వస్త్రమును తానే జార్చి మఱల యథా స్థానమునకుఁ జేర్చుకొనినదని యర్థము. నా చనుదోయి పెద్దవి కాన నీకు సమ్భోగమునకుఁ దగిన దాన ననెడి బుద్ధితో తన చనుదోయినిఁ జూపినదని యర్థము.

సమాసములు :

వయోవశస్తోకవికస్వర స్తనీం - వయసః వశః = వయోవశః, వయోవశేన స్తోకం వికస్వరౌ స్తనౌ యస్యాః సా = వయోవశస్తోకవికస్వర స్తనీ, తాం = వయోవశస్తోకవికస్వర స్తనీం.

ఉరఃస్థమ్ - ఉరసి తిష్ఠతీతి = ఉరఃస్థం, తత్ = ఉరఃస్థమ్.

గురు స్తనీ - గురూ స్తనౌ యస్యాః సా = గురుస్తనీ;

హ్రీణతరా - అతిశయేన హ్రీణా = హ్రీణతరా.

భావము :

వరుని పక్షమునకుఁ జెందిన యొక యందగాడు, బాల్య యౌవనముల సంధివశమున కొద్దిగా వికసించిన చనుదోయి గల బాలికను నడ్డపు దృష్టితో

మిక్కిలి పట్టుదల వహించి చూచెను. అప్పుడు పెద్ద చనుదోయి గల్గిన మఱి యొక స్త్రీ ఆ పురుషుడు తన్ను జూడలేదని మిక్కిలి సిగ్గుపడినదై యాతనికిఁ దనయెడ ననురాగ మేర్పడుటకై తాను తనంతట తన పైటనుఁ జారవిడచుకొని, అయ్యో! పైట జారిపడినదే యని యభినయించుచు మఱల త్రొమ్ము పైకి లాగి కొనినది. ఇట్లు తాను వలుద చన్నులు గలదాననుఁ గాన నీకు, సంభోగమునకుఁ దగిన దానినని యా పురుషునికి సూచించినది ॥69॥

శ్లో. యదాదిహేతుః సురభిః సముద్భవే
భవే త్తదాజ్యం సురభి ధ్రువం తతః
వధూభి రేభ్యః ప్రవితీర్య పాయసం
తదోఘ కుల్యాతటసైకతం కృతమ్. 70

ప. వి. యత్ - ఆదిహేతుః - సురభిః - సముద్భవే - భవేత్ - తత్-ఆజ్యం- సురభి - ధ్రువం - తతః- వధూభిః-ఏభ్యః- ప్రవితీర్య - పాయసం - తదోఘకుల్యాతటసైకతం - కృతమ్.

అర్థము : యత్ = ఏకారణమువలన, సముద్భవే = ఉత్పత్తియందు, సురభిః = కామధేనువు లేదా ఆవు, (సుగంధముగల పదార్థము), ఆదిహేతుః = మూలకారణము, తతః = ఆ కారణమువలన, తత్ = ఆ, ఆజ్యం = నేయి, సురభి భవేత్ = పరిమళవస్తమగును, ఏలయనగా కారణ గుణములు కార్యమందు సంక్రమించుచున్నవిగదా, ఇచ్చట సురభినుండి (పరిమళముగల పదార్థమునుండి) యేర్పడిన నేయిగూడ సురభియే అనగా సుగన్ధముతోఁ గూడినదే యగుచున్నదని యర్థము. ధ్రువం = ఇది నిశ్చయము, వధూభిః = వడ్డించుచున్న యువతులచే, ఏభ్యః = ఈవర పక్షమునకు జెందిన రాజులకు, పాయసం = పరమాన్నము, ప్రవితీర్య = ఇచ్చి, అనగా వడ్డించి, తదోఘకుల్యాతటసైకతం, తత్ = సురభి ఘృతముయొక్క, ఓఘ = ప్రవాహమనెడి, కుల్యా = కాలువయొక్క లేదా కృత్రిమమగు నేతియొక్క, తటే = గట్టునందు, సైకతం = ఇసుకదిబ్బ, కృతం = చేయఁబడినది. పాయసమును వడ్డించి దానిపై పోసిన నేయి ప్రవాహమైనది. దానిచే నాపాయసము రెండుగా విభక్త

మైనది. అది తెల్లగా నుండుటవలన నేతికిఁ బుట్టును నిసుక దిబ్బవలె ప్రకాశించినదని యర్థము.

సమాసములు :

ఆదిహేతుః- ఆదౌ హేతుః = ఆదిహేతుః

పాయసమ్-పయసి సంస్కృతం = పాయసమ్.

తదోఘకుల్యాతటసైకతమ్ - తస్య ఓఘః = తదోఘః, తదోఘ ఏవ కుల్యా = తదోఘకుల్యా, తదోఘకుల్యాయాః తటం = తదోఘకుల్యా తటం, తదోఘకుల్యాతటే సైకతం = తదోఘకుల్యాతట సైకతమ్.

భావము :

నేతికి ఉత్పత్తి కారణము సురభి అనగా కామధేనువు లేదా ఆవు... (పరిమళముగల పదార్థము) అగుచున్నది. అట్టి సురభినుండి (పరిమళముగల పదార్థమునుండి) యేర్పడుటనే నేయిగూడ సుగన్ధభరిత మైనది. సురభివలనఁ బుట్టుటచే నేయి సురభియైన దనుట నిశ్చయము. వడ్డించునట్టి యువతులు పాయసమును వడ్డించిరి. ఆ వడ్డింపబడిన పాయసము, నేతియొక్క ప్రవాహముచే నేర్పడిన చిన్నయేటికి నిఱుగట్టులయందు నేర్పడిన యిసుక దిబ్బవలె నేర్పడినది. అనగా తొలుత పాయసమును వడ్డించి దానిపై నేతిని పోయగా నానేయి యాపాయసమును రెండుగా విభజించి, దాని కిరువైపుల గట్టువలె నిలచినది. అది తెల్లగా నుండుటవలన నిసుకగా రూపింపఁబడినది. అనగా నాపాయసము నేతియేటి కిఱువైపున గట్టులపైని ఇసుక దిబ్బగా రూపింపబడినది॥70॥

శ్లో. యదప్యపీతా వసుధాలయైః సుధా
తదప్యదః స్వాదు తతోఽనుమీయతే ।
అపి క్రతూషర్బుధ వర్గ గన్ధినే
స్పృహో యదస్మై దధతే సుధాన్ధసః. 71

ప. వి. యత్-అపి-అపీతా-వసుధాలయైః-సుధా-తత్-అపి-అదః-స్వాదు-తతః-అనుమీయతే-అపి-క్రతూషర్బుధదగ్ధగన్ధినే-స్పృహాం -యత్ - అస్మై-దధతే-సుధాన్ధసః.

అర్థము: యదపి = ఒకవేళ, వసుధాలయైః = భూలోకవాసులచే, ననగా మనుష్యులు మున్నగువారిచే, సుధా = అమృతము, అపీతా = పానము చేయబడలేదు, తదపి = అయినను, అదః - ఈనేయి, తతః = ఆ యమృతము కంటెను, స్వాదు = రుచిగలదిగా, అనుమీయతే = ఊహింపఁబడుచున్నది, యత్ = ఏలయనగా, సుధాన్ధసః = అమృతమే యన్నముగా గల్గిన దేవతలు, క్రతూషర్బుధ దగ్ధగన్ధినే, క్రతు = యజ్ఞముల యందలి, ఉషర్బుధ = అగ్నిహోత్రునిచే, దగ్ధ = కాల్చఁబడిన, గన్ధినే = వాసన గల్గిన, అస్మై = ఈ నేతికై, స్పృహాం = ఆశను; దధతే = వహించుచున్నారు. మనవంటి మానవులకు, అమృతమును, నేతిని పానముచేయు ననుభవము లేక పోయినను, నమృతమునుఁ దినిన దేవతలకు సైతము యాగములయందు ఘృతపానమునకై యాసక్తి యుండుటవలన దానినిఁ బట్టి నేతికిని, అమృతమునకు గల రుచితారతమ్యము నూహింప నవకాశమున్నది. నిప్పులో కాలుటవలన, వికారపు వాసన గల్గిన నేయి, దేవతలకంత రుచికరముగనున్నప్పు డిఁక, నిప్పులో కాల్పనట్టి నేయి యెంత రుచియో యెంత పరిమళముగలదో! చెప్పనేల. ఇచ్చట నేయి రుచి నిట్లు అనుమానముఁ జేయవచ్చును. నేయి-అమృతమున కంటెను రుచి గలది- ఏలయనగా నమృతపానము గావించిన దేవతలచే నధికముగా నభిలషింపఁబడుచున్నది. అని యీ విధముగ ననుమానము చేయుటచే నేతికున్న రుచ్యతిశయము సిద్ధించుచున్నదని యర్థము.

వి. పై విధముగా నేతిరుచి నూహించుట వలన నిఁట ననుమానాలఙ్కారము.

సమాసములు :

అపీతా-న పీతా = అపీతా,

క్రతూషర్బుధదగ్ధగన్ధినే - క్రతుషు ఉషర్బుధః = క్రతూషర్బుధః, క్రతూషర్బుధేన దగ్ధః గన్ధః యస్య = క్రతూషర్బుధదగ్ధగన్ధీ, తస్మై = క్రతూషర్బుధ దగ్ధగన్ధినే.

సుధాన్ధసః - సుధైవ అన్ధః యేషాం తే = సుధాన్ధసః.

భావము :-

భూలోకవాసులగు మనుష్యాదు లమృతమును పానము చేయనందు వలన దాని రుచి వీరికి తెలియక పోవచ్చును. కాని నేయి యమృతము కంటెను నధికమైన రుచిగలదని యూహింపవచ్చును. ఏలయనగా నమృతమునే యాహారముగా గల్గిన దేవతలు యాగములయందు, నగ్నిచే దగ్ధము గావింపఁబడిన నేతి కాశపడుచున్నాడు గదా. అందువలన నా దేవతల యనుభవము ననుసరించి అమృతము కంటెను నేయి అధికమైన రుచి గల్గినదని యూహింప వచ్చును. మఱియు యజ్ఞముల యందు హోమమునఁ గాల్చఁ బడిన నేయి వికృత గంధముతో గూడి యున్నది. అట్టి వానినే దేవత లపేక్షించినచో, నిక హోమము చేయబడకయున్న నేతియొక్క పరిమళమును నాస్వాదమునుఁగూర్చి చెప్ప నేల ॥71॥

శ్లో. అబోధి నో హ్రీనిభృతం మదిఙ్గితం
ప్రతీత్య వా నాదృతవ త్యసావితి
లునాతి యూనః స్మ ధియం కియద్గతా
నివృత్య బాలాఽఽదరదర్శనేషుణా. 72

ప. వి:- అబోధి-నో-హ్రీనిభృతం-మదిఙ్గితం-ప్రతీత్య- వా- న - ఆదృతవతీ- అసౌ-ఇతి-లునాతి-యూనః-స్మ-ధియం-కియద్గతా - నివృత్య - బాలా - ఆదరదర్శనేషుణా.

అర్థము:- అసౌ = ఈః; బాలా = స్త్రీ, హ్రీనిభృతం; హ్రీ = లజ్జచే, నిభృతం = నిగూఢమైన, మదిఙ్గితం = నా యొక్క ఇఙ్గితమును, అనగా బొమముడిపాటునుఁ జూపుటచే నా హృదయ మందలి భావములను, నో అబోధి = తెలుసుకొన లేదా ? వా = లేదా, ప్రతీత్య = తెలిసియు, అసౌ = ఈమె,

న ఆదృతవతీ=ఇష్టముకానందువలన లెక్కించ లేదా ? ఇతి=ఈ విధముగా, యూనః=ఒకానొకయువకునికి, ధియం=బుద్ధిని నడగ్గా సంశయ బుద్ధిని, కియద్గతా-కియత్=కొంచెము, గతా=నడచియు, నివృత్య= మఱలి వచ్చి, ఆదరదర్శనేషుణా, ఆదరదర్శన=ఆదరముతో జూచుట యను; ఇషుణా=బాణముచే లేదా దరదర్శనేషుణా; దర=కొంచెము, దర్శన=చూచుట యను, ఇషుణా=బాణముచే ననగా లజ్జచే సంకోచ ముతో జూచుట యను బాణముచే, లునాతి స్మ=త్రుంచెను, దీనితోడనే యువకునకు ననురాగము లేదనెడి సందేహము తొలగింపఁ బడినదని యర్థము.

సమాసములు :

హ్రీనిభృతం-హ్రియా నిభృతం=హ్రీనిభృతం, తత్=హ్రీనిభృతం

మదిఙ్గితం-మమ ఇఙ్గితం=మదిఙ్గితం, తత్=మదిఙ్గితం.

భావము :

ఈబాల యనగా ఈస్త్రీ లజ్జచే నిగూఢమయిన బొమముడిపాటు మున్నగు నాయిఙ్గితము జూచుటచే నా హృదయమందలి భావమును తెలుసుకొనలేదా ? లేదా, తెలిసియు నిష్టము కానందువలన లెక్కింపలేదా? యని యీ విధముగా నొక యువకునకు గల్గిన సందేహమును, నాయువతి కొంచెముదూరము నడచి మఱల వెనుకకుఁ దిరిగినదై ఆదరముతో నతనిని చూచుట లేదా, లజ్జవలని సఙ్కోచముతో కొంచెము చూచుట యను బాణముతో నాతని సందేహమును ఖండించి యాతనియందు తన యనురాగమును సూచించెను. ॥72॥

శ్లో. న రాజికారాద్ధ మభోజి తత్రకైః
ముఖేన సీత్కారకృతా దధద్ధధి
ధుతోత్తమాఙ్గైః కటుభావపాటవా
దకాణ్డ కణ్డూయిత మూర్ధతాలుభిః. 73

ప. వి. న-రాజికారాద్ధమ్- అభోజి-తత్ర-కైః-ముఖేన-సీత్కారకృతా-దధద్ధధి-ధుతోత్తమాఙ్గైః-కటుభావపాటవాత్-అకాణ్డ కణ్డూయితమూర్ధతాలుభిః.

అర్థము: తత్ర = ఆ భోజనసమయమందు, కైః = ఎవ్వరిచే, దధద్ధధి; దధత్ = ధరించిన, దధి = పెరుగుగల్గిన అనగా పెరుగుతో సంస్కరింపఁబడిన, రాజికారాద్ధం;రాజికా = పెద్దఆవాలచే, రాద్ధం = సిద్ధము చేయఁబడిన అనగా నావపిండితోఁ నూఱిన పచ్చడి, కటుభావపాటవాత్; కటుభావ = కారముగా నుండుటవలని, పాటవాత్ = సామర్థ్యమువలన, ననగా కార మధికముగా నుండుటవలన, ధుతోత్తమాఙ్గైః; ధుత = కదలింపఁబడిన, ఉత్తమాఙ్గైః = శిరస్సులు గల్గిన, అకాణ్డ కణ్డూయిత మూర్ధతాలుభిః; అకాణ్డ = అకస్మికముగా ననగా నసమయమైన భోజనకాలమందు, కణ్డూయిత = (స్మృతిచే తలగీరుట నిషిద్ధమైనది,) గీరఁబడిన, మూర్ధతాలుభిః; మూర్ధ = తలలు, తాలుభిః = దౌడలు గల్గినట్లుగా, సీత్కారమును జేయునట్టి,ముఖేన = నోటిచే,నాభోజి = భుజింపబడలేదా?అందఱు పైవిధముగా కారమును తిని బాధపడుచున్నను భుజించిరని యర్థము.

వి: కటురసముతోడి యాహారమును భుజించువారు తలను, దౌడలను గీరెడి స్వభావమును, వారాచరించు స్వాభావికములగు సీత్కారాదులను వర్ణించుటవలన స్వభావోక్త్యలఙ్కారము.

సమాసములు :

రాధికారాద్ధం - రాధికాభిః రాద్ధం = రాధికారాద్ధం.
దధద్ధధి - దధత్ దధి యేన తత్ = దధద్ధధి.
సీత్కారకృతా - సీత్కారం కరోతీతి = సీత్కార కృత్, తేన = సీత్కార కృతా.
ధుతోత్తమాఙ్గైః - ధుతాని ఉత్తమాఙ్గాని యైస్తే = ధుతోత్తమాఙ్గాః, తైః = ధుతోత్తమాఙ్గైః.

కటుభావ పాటవాత్ - కటోః భావః = కటుభావః, కటుభావస్య పాటవం = కటుభావ పాటవం, తస్మాత్ = కటుభావ పాటవాత్.

అకాణ్డకణ్డూయిత మూర్ధతాలుభిః - అకాణ్డే కణ్డూయితం = అకాణ్డ కణ్డూయితం, మూర్ధాని చ తాలూని చ తేషాం సమాహారః = మూర్ధతాలు, అకాణ్డకణ్డూయితం మూర్ధతాలు యేషాం తే = అకాణ్డ కణ్డూయిత మూర్ధతాలవః, తైః = అకాణ్డ కణ్డూయిత మూర్ధతాలుభిః.

భావము :

ఆ పెండ్లి భోజన సమయమందు, ఎవ్వరు, పెరుగుతోడను, ఆవ పిండితోడను గూడిన పచ్చడిని తిని, యందలి మిక్కుటమగు కారముచే, తలల నాడించుచు, నాకస్మికముగా భోజన సమయమందు కారమువలన తలలను దౌడలను గీరుకొనుచు, సీత్కారములతోఁ గూడిన నోళ్లతో భుజింపలేదు. ఇంత కారమును సహించియు నందఱు భుజించిరని యర్థము. భోజన కాలమునందు తలను గీరరాదని ధర్మశాస్త్రము చెప్పుచున్నది. అట్లు నిషిద్ధమైనను, నధికమైన కారమునఁ దినుటచే తలను గూడ గీరుకొనిరి. ఈ విధముగా కటురసముతోఁ గూడిన వ్యఞ్జనము వారికి వడ్డింపబడినదని యాశయము ॥73॥

శ్లో. వియోగి దాహాయ కటూభవ త్త్విషః
తుషారభానోరపి ఖణ్డ మాహృతం ।
సితం మృదు ప్రాగథ దాహదాయి తత్
ఖలః సుహృత్పూర్వమివాఽహిత స్తతః. 74

ప. వి:- వియోగిదాహాయ - కటూభవ త్త్విషః - తుషారభానోః - అపి - ఖణ్డమ్- ఆహృతం - సితం - మృదు - ప్రాగ్ - అథ - దాహదాయి - తత్ - ఖలః - సుహృత్- పూర్వమ్ - అహితః - తతః.

అర్థము:- వియోగిదాహాయ; వియోగి = ప్రియులచేఁ విడువఁబడిన వారికి, దాహాయ = సంతాపమునకై, కటూ భవ త్త్విషః; కటూభవత్ = తీక్ష్ణ

మగుచున్న త్విషః = కాంతి కల్గిన, తుషారభానోః = చంద్రునియొక్క, ఖణ్డం = తునుక, ఆహృత మివ స్థితమ్ = తేఁబడినదో యను నట్లున్న, సితం = (అధికముగా పెరుగు కలియుట వలన) తెల్లనైన, తత్ = ఆ, ఆవపిండితోఁ గూడిన పచ్చడి, పూర్వం = తొలుత, సుహృత్ = ఆప్తుడు గను, తతః = తర్వాత, అహితః = అనాప్తుఁడగు, ఖలం ఇవ = దుష్టుడు వలెను, ప్రాక్ = తొలుత అనగా, స్పృశించు కాలమునందు, మృదు = కోమలముగను, అథ = పిదప, అనగా నోట నుంచుకొనిన పిదప, దాహ దాయి = కార మెక్కువగా నుండుట వలన నాలుకలో మంటనుఁ గల్గించు నదిగను (బభూవ = ఉండినది).

సమాసములు :

వియోగిదాహాయ - వియోగినాం దాహః = వియోగిదాహః, తస్మై = వియోగిదాహాయ.

కటూభవత్త్విషః - అకటు కటుః సమ్పద్యమానా భవన్తీ = కటూభవన్తీ కటూభవన్తీ త్విట్ యస్య సః = కటూభవత్త్విట్, తస్య = కటూభవత్త్విషః.

తుషారభానోః - తుషారమయాః భానవః యస్య సః = తుషారభానుః, తస్య = తుషారభానోః.

దాహదాయి - దాహం దదాతీతి = దాహదాయి.

అహితః - న హితః = అహితః

భావము:

ఆవపిండితోను పెరుగుతోను కలిపి చేసిన యావ్యఞ్జనము, వియోగులను బాధించునట్టి తీక్ష్ణమగు కాన్తిని వహించిన శీతకిరణుఁడగు చంద్రునియొక్క తునుకయా ? యనునట్లుండెను. అది తొలుత చూచుటకు శుభ్రముగను మృదువుగను నుండుటవలన తొలుత మిత్రుఁడుగను, తర్వాత భుజించిన పిదప కారముతో నాలుకను మంటబెట్టి అహితుఁడుగను నుండినదని భావము ॥74॥

శ్లో. నవౌ యువానౌ నిజభావ గోపినా
వ భూమిషు ప్రాక్ ప్రహితభ్రమిక్రమమ్
దృశో ర్విధత్తః స్మ యదృచ్ఛయా కిల
విభాగ మన్యోన్యముఖే పునః పునః. 75

ప. వి. నవౌ-యువానౌ-నిజభావగోపినౌ-అభూమిషు-ప్రాక్-ప్రహితభ్రమిక్రమం-దృశోః-విధత్తః-స్మ-యదృచ్ఛయా - కిల - విభాగమ్-అన్యోన్యముఖే-పునః-పునః.

అర్థము: నవౌ=బాల్య యౌవనములయొక్క సంధియం దున్నవారును, కావుననే, నిజభావగోపినౌ, నిజ=తమకు సంబంధించిన, భావ=భావములను, గోపినౌ = కప్పిపుచ్చుకొనువారును నగు. యువానౌ=యువతియు, యువకుఁడును, ప్రాక్=తొలుత, అభూమిషు=దర్శింపయోగ్యములు కాని విషయములయందు, ప్రహితభ్రమిక్రమమ్; ప్రహిత=చేయఁబడిన, భ్రమిక్రమం=సంచారక్రమము గల్గిన అనగా నిటువంటి విషయాంతరములయందు ప్రవర్తించిన, దృశోః=నేత్రముల యొక్క, త్రిభాగం=మూడవ భాగమును, అనగా కడకంటి దృష్టిని, పునః=పలుమాఱులు, అన్యోన్యముఖే=ఒండొరుల ముఖమునందు, యదృచ్ఛయా కిల=అభిలాషలేని విధముగా ననఁగా అభిలాషతోడనే. విధత్తః స్మ=ఉంచుకొనిరి. తొలుత సిగ్గుచే నొండొరుల ముఖమును మఱియొక విషయము చూచు నెపమున జూచుకొని, పిదప కటాక్షదృష్టితో మాటిమాటికిని చూచుకొనిరి. కాన నిట చక్షుఃప్రీతియను మొదటి మస్మథావస్థ.

సమాసములు :

యువానౌ - యువా చ యువతి శ్చ=యువానౌ.

నిజభావగోపినౌ – నిజాశ్చ తే భావాశ్చ = నిజభావాః, నిజభావాన్ గోపాయత ఇతి=నిజభావగోపినౌ।

అభూమిషు-న భూమయః=అభూమయః, తాసు=అభూమిషు

ప్రహిత భ్రమి క్రమం - ప్రహితాశ్చ తాః భ్రమయశ్చ = ప్రహిత భ్రమయః-ప్రహితభ్రమీణాం క్రమః యస్య సః=ప్రహితభ్రమిక్రమః, తం=ప్రహితభ్రమిక్రమం.

త్రిభాగం-తృతీయ శ్చాసౌ భాగశ్చ=త్రిభాగః, తం=త్రిభాగం.
అన్యోన్యముఖే-అన్యోన్యయోః ముఖం=అన్యోన్యముఖం, తస్మిన్= అన్యోన్యముఖే।

భావము :

బాల్యయౌవనముల సంధియం దుండుట వలన తమతమ భావముల కప్పిపుచ్చుకొనుచున్న యువతీయువకులు తొలుత, దర్శింపదగని విషయముల యందును దృష్టిని ప్రవర్తింపఁజేసి, చివర ఒండొరుల కడకంటి చూపులచే పలు మాఱులు ఒండొరుల ముఖమును నభిలాషలేని విధముగాను, వాస్తవమున నభి లాషతోఁ గూడినట్లుగ, చూచుకొనిరి. ॥75॥

శ్లో. వ్యధుస్తమాం తే మృగమాంససాధితం
రసా దసిత్వా మృదు తేమనం మనః।
నిశాధవోత్సఙ్గ కురఙ్గజై రదః
పలైః సపీయూషరసైః కి మప్యశపి. 76

ప. వి: వ్యధుస్తమాం-తే-మృగమాంససాధితం - రసాత్ - అసిత్వా - మృదు - తేమనం-మనః-నిశాధవోత్సఙ్గకురఙ్గజైః-అదః-పలైః-సపీయూషరసైః - కిమ్-అశపి.

అర్థము: తే = అవరపక్షపుజనులు, మృగమాంససాధితం; మృగమాంస= జింకయొక్క మాంసముతో, సాధితం=తయారు గావింపబడిన; మృదు=మెత్తనిదైన, తేమనం=మజ్జిగపులుసును రసాత్=అభిలాష వలన, అశిత్వా=భుజించి, అదః=ఈ మజ్జిగపులుసు, నిశాధవోత్సఙ్గ కురఙ్గజైః; నిశాధవ=చంద్రునియొక్క, ఉత్సఙ్గ=ఒడియందున్న, కురఙ్గజైః;=అమృతరసముతోఁగూడిన, పలైః=మాంసములచే, అశపి

కిం = వండఁబడినదా యేమి? ఇతి = అని, మనః = మనస్సును లేదా బుద్ధిని, వ్యధు స్తమాం = అధికముగాఁ జేసిరి,

సమాసములు :

వ్యధు స్తమాం- అతిశయేన వ్యధుః = వ్యధు స్తమాం.
మృగమాంససాధితం - మృగస్య మాంసః = మృగమాంసః, మృగ మాంసేన సాధితం = మృగమాంససాధితం, తత్ = మృగమాంససాధితం.
నిశాధవోత్సఙ్గకురఙ్గజై ః-నిశాయాః ధవః = నిశాధవః, నిశాధవస్య ఉత్సఙ్గః = నిశాధవోత్సఙ్గః, నిశాధవోత్సఙ్గే కురఙ్గః = నిశాధవోత్సఙ్గ కురఙ్గః, నిశాధవోత్సఙ్గకురఙ్గాత్ జాయన్త ఇతి = నిశాధవోత్సఙ్గ కురఙ్గ జాని, తైః = నిశాధవోత్సఙ్గకురఙ్గజైః.
సపీయూషరసైః—పీయూషస్య రసః = పీయూషరసః, పీయూషరసేన సహ వర్తన్త ఇతి = సపీయూషరసాని, తైః = సపీయూషరసైః.

భావము :

అవరపక్షపు జనులు, జింకయొక్క మాంసముతో వండిన మృదువైన మజ్జిగ పులుసును, అభిలాషతో భుజించి, ఈ మజ్జిగ పులుసు, చంద్రుని యొడి యం దున్న జింకకు సంబంధించినట్టిది కావుననే, యమృతరసముతోఁ గూడినట్టి మాంసములతో వండబడినదా యేమి? యని భావించిరి. అట్లుకానిచో నా మజ్జిగ పులుసు కంతటిరుచి యెట్లు వచ్చునని యాశయము. ॥76॥

శ్లో. పరస్పరాకూతజ దూతకృత్యయో
రనఙ్గమారాద్ధుమపి క్షణం ప్రతి।
నిమేషణేనైవ కియచ్చిరాయుషా
జనేషు యూనో రుదపాది నిర్ణయః. 77

ప.వి: పరస్పరాకూతజదూతకృత్యయోః - అనఙ్గమ్ - ఆరాద్ధుమ్-అపి-క్షణం-ప్రతి - నిమేషణేన - ఏవ-కియచ్చిరాయుషా-జనేషు-యూనోః-ఉదపాది-నిర్ణయః.

అర్థము: పరస్పరాకూతజదూతకృత్యయోః; పరిస్పర = ఒండొరులయొక్క, ఆకూత=అభిప్రాయమును దెలుపునట్టి నేత్రములు మున్నగు వానిచే, జ=కల్గిన, దూతకృత్యయోః=దూత్యము కల్గిన యనగా సంభోగములకు వలసిన యొప్పుదలయు, దానికి సంబంధించిన ప్రశ్నోత్తర పరిజ్ఞాన రూపమగు దూత్యకాదులు గల్గిన, అనగా సంజ్ఞలచేతనే సంగమ నిశ్చయము కల్గినట్టి, యూనోః=యువతీ యువకులకు, అనఙ్గం=మన్మథుని, ఆరాద్ధుం=సేవించుటకు అనగా రమించుటకు, క్షణం ప్రతి=కాలమును గూర్చి, నిర్ణయోఽపి=నిశ్చయముగూడ, జనేషు=ఆ జనులమధ్యనే, కియచ్చిరాయుషా=కొంచెము దీర్ఘ కాలముండెడి, నిమేషణేనైవ=కంటిని మూయుట యను గుఱ్ఱు చేతనే, అనగా సాధారణముగా నేర్పడెడి రెప్ప పాటు కాలమునకంటె కొంచెము దీర్ఘముగనుండు ఱెప్పపాటు కాలముగల, కంటిని మూయుటయను గుర్తుచేతనే, ఉదపాది=కల్గింపబడినది. వీరందఱు నిద్రించిన పిదపనే మనకు సమాగమము జరుగునని కాలనిర్ధారణ రణగూడ, కన్నుమూయుట యను నేత్రనిమీలన సంజ్ఞచేతనే చేయఁబడినదని యాశయము.

సమాసములు :

పరస్పరాకూతజదూతకృత్యయోః - పరస్పరస్య ఆకూతః=పరస్పరాకూతః, పరస్పరాకూతేన జాయత ఇతి=పరస్పరాకూతజం, దూతస్య కృత్యం దూతకృత్యం, పరాస్పరాకూతజం దూతకృత్యం యయోస్తే= పరస్పరాకూతజదూతకృత్యౌ, తయోః = పరస్పరాకూతజ దూత కృత్యయోః.

కియచ్చిరాయుషా - కియచ్చ తత్ చిరం చ=కియచ్చిరం కియచ్చిరం ఆయుః యస్య తత్=కియచ్చిరాయుః, తేన=కియచ్చిరాయుషా.

భావము :

అచ్చట నొక యువతీయువకుల జంట మధ్య వారి యొండొరుల కటాక్షాది చేష్టల చేతనే, దూతలు చేయుపని నెరవేర్పఁబడినందువల్ల వారికి తార్పుకాండ్ర యవసరము తీఱిపోయినది. వారిరువురు రమించుటకు తగిన సమయమును జన మధ్యమున కొంచెము దీర్ఘకాలము కన్నులను మూయుటచేతనే నిర్ణయించుకొనిరి.

అట్లు కన్నులను మూయుటచే, రాత్రి జనులందఱు నిద్రించినపిదప మనము కలసి కొనెదమని, సమయ నిర్ధారణ నేర్పఱచుకొనిరి. అనగా కనులు మూసికొనుట యను సంజ్ఞచేతనే కాల నిర్ణయమును గావించుకొనిరి. ॥77॥

శ్లో. అహర్నిశా వేతి రతాయ పృచ్ఛతి
క్రమోష్ణశీతాన్నకరార్పణాత్ విటే
ప్రియా విదగ్ధా కిల తన్నిషేధినీ
న్యధత్త సన్ధ్యామధురేఽధరేఽఙ్గులిమ్. 78

ప.వి: అహః-నిశా-వా-ఇతి-రతాయ-పృచ్ఛతి - క్రమోష్ణశీతాన్నకరార్పణాత్-విటే-హ్రియా-విదగ్ధా-కిల-తన్నిషేధినీ-న్యధత్త- సన్ధ్యామధురే-అధరే-అఙ్గులిం.

అర్థము : విటే=ఒకానొకకాముకుడు, క్రమోష్ణ శీతాన్నకర్పారణాత్; క్రమ= వరుసగా, ఉష్ణశీత = వేడిమిగలదియు, జల్లఁదనముగలదియునగు, అన్న=అన్నములపై, కరార్పణాత్=హస్తమునుంచుటవలన, అనగా నట్టి సజ్కేతమువలన, రతాయ=సమ్భోగమునకై, అహః = సూర్య సంబంధముచే, వేడితోఁగూడిన పగలు సమయమా? నిశా వా = లేక చంద్రునిసంబంధమువలనఁ జల్లఁదనముతోఁ గూడిన రాత్రిసమయమా? ఇతి=అని, పృచ్ఛతి సతి=ప్రశ్నింపగా, విదగ్ధా=నేర్పరియైన యనగా నాతని యభిప్రాయమును గ్రహించినదై, హ్రియా = సిగ్గుచే, తన్నిషేధినీ; తత్=ఆరెండుకాలములను, నిషేధినీ = నిషేధించుచున్నదై, సన్ధ్యామధురే; సన్ధ్యా = సంధ్యవలె, మధురే = ఎఱ్ఱనైనమధురమైన, అధరే=పెదవియందు, అఙ్గులిం=వ్రేలిని, న్యధత్త=ఉంచినది. పెదవిపై వ్రేలినుంచుట లజ్జాసూచకము. అట్లు లజ్జాసూచకముగా పెదవిపై వ్రేలి నుంచిన ట్లభినయించుచు, సఙ్గమమునకు కాలము సంధ్యవలె నెఱ్ఱనైన తన పెదవిని, దాకుటచే, సంధ్యాకాలము మనకు సంగమకాలమని సూచించి నది.

శ్లో. కియ త్త్యజ న్నోదన మానయన్ కియత్
కరస్య పప్రచ్ఛ గతాఽఽగతేన యామ్,
అహం కిమేష్యామి కిమేష్యసీతి సా
వ్యధ త్త నమ్రం కిల లజ్జయాఽఽ ననమ్. 79

ప. వి. కియత్- త్యజన్- ఓదనమ్- ఆనయన్- కియత్- కరస్య- పప్రచ్ఛ- గతాఽఽగతేన- యామ్-అహం-కిమ్-ఏష్యామి-కిమ్-ఏష్యసి-ఇతి-సా-వ్యధ త్త-నమ్రం-కిల-లజ్జయా-ఆననమ్.

అర్థము:- కియత్ = కొంచెము, ఓదనం = అన్నమును, త్యజన్ = వదలివేయుట అనగా భోజనపాత్రలో నొకప్రక్కకు నెట్టివేయుచు, కియత్ = కొంచెము, ఓదనం = అన్నమును, ఆనయన్ = ఆ పాత్రనుండియే లాగికొనుచు, గతాఽఽగతేన = అన్నమును నెట్టివేయుట, అన్నమును లాగికొనుట యను యాతాఽఽయాతములచే, కిమ్ = ఏమి, అహం = నేను, ఏష్యామి = (నిన్నుగూర్చి) వత్తునా, లేదా, కిం = ఏమి, ఏష్యసి వా? = నీవు నన్నుగూర్చి వత్తువా? ఇతి = ఇట్లు, యాం = ఏయువతిని, పప్రచ్ఛ = అడిగెనో, సా = ఆ యువతి, లజ్జయా కిల = సిగ్గుచేతనో యనునట్లు అనగా వాస్తవముగ లజ్జలేదు. కాని యాతని ప్రశ్నకు నుత్తర మిచ్చుటకై, ఆనన = ముఖమును, నమ్రం = వంగిన దానినిగా, వ్యధత్త = చేసినది. తలను వంచుటయను సంకేతముచే నీవే నాయొద్దకు రమ్మని సూచించిన దని యర్థము.

సమాసములు :

గతాఽఽగతేన - గతం చ, ఆగతం చ అనయో స్సమాహారః = గతాఽఽగతం, తేన = గతాఽఽగతేన.

భావము :

ముందుఁ జెప్పఁబడిన విటుఁడు భోజనపాత్రములోని యొకభాగమునకు కొంచె మన్నమును నెట్టుచు, మఱియు నందుండియే కొంచె మన్నమును లాగి

కొనుచు నిట్టి యాతాఽఽయాతములతో నేను నీవద్దకు వత్తునా? లేక నీవు నా యొద్దకు వత్తువా? యని ఏ యువతినిగూర్చి ప్రశ్నించెనో ఆ యువతి, యాతనికి సమాధాన మొసంగుటకై తనకు లజ్జ కలుగకపోయినను, లజ్జ కలిగినదో యను నట్లు తలను వంచినది. ఈ తలను వంచుటయను సంకేతముచే నీవే నా యొద్దకు రమ్మని యాతని ప్రశ్నకు నుత్తర మొసంగినదాయెను ॥79॥

శ్లో. యథామిషే జగ్మ రనామిషభ్రమం
నిరామిషే చాఽఽమిషమోహ మూహిరే,
తథా విదగ్ధైః పరికర్మనిర్మితం
విచిత్ర మేవం పరిహాస్య భోజితాః. 80

ప. వి. యథా - ఆమిషే - జగ్మః - అనామిషభ్రమం - నిరామిషే-చ-ఆమిష మోహమ్-ఊహిరే-తథా-విదగ్ధైః-పరికర్మనిర్మితం-విచిత్రమ్ - ఏవం - పరిహాస్య-భోజితాః.

అర్థము: ఏతే = ఈ వారయాత్రికులు, యథా = ఏ ప్రకారముగా, ఆమిషే = మాంసమందు, అనామిషభ్రమం = మాంసము కాదనెడి భ్రమమును, జగ్మః = పొందిరో, నిరామిషే చ = ఆమిషముకానివానియందు, ఆమిషమోహం = మాంసమనెడి భ్రాంతిని, ఊహిరే = పొందిరో, తథా = ఆ ప్రకారమే, విదగ్ధైః = పరిహాసమునందు నిపుణులైన వంటవారిచే, పరికర్మనిర్మితం, పరికర్మ = భోజ్యములగు వస్తువులకు తాలింపు మున్నగు సంస్కారములను గల్గించు ద్రవ్యముచే, నిర్మితం = చేయఁ బడిన (కావుననే), విచిత్రం = ఆశ్చర్యమైన భోజ్యవస్తువును, పరిహాస్య = పరిహసించి, అనగా మాంసము నొసంగునపుడు మాంసము కాని దానిని వడ్డించుట, మాంసముకాని దానిని వడ్డించునపుడు మాంసమును వడ్డించుటయను పరిహాసమును గావించి, భోజితాః = భోజనము చేయింపఁ బడిరి.

సమాసములు :

అనామిషభ్రమం—అవిద్యమానం ఆమిషం యస్మిన్ తత్ = అనామిషం, అనామిషమితి భ్రమః = అనామిషభ్రమః, తమ్ = అనామిషభ్రమం.

నిరామిషే-నిర్గతం ఆమిషం యస్మాత్తత్ = నిరామిషం, తస్మిన్ = నిరామిషే.

ఆమిషమోహం- ఆమిషమితి మోహః = ఆమిషమోహః, తం, ఆమిషమోహం, *పరికర్మనిర్మితం*—పరికర్మణా నిర్మితం = పరికర్మనిర్మితం, తత్ = పరికర్మనిర్మితం.

భావము :

వరపక్షమునకుఁ జెందిన జనులు, మాంసమునందు, అనగా మాంస మిశ్రమగు నాహారమందు మాంసమిశ్రము కాదను భ్రాంతి నెట్లు పొందిరో, ఎట్లు మాంసరహితమగు నాహారమునందు, మాంసమిశ్రమను భ్రాంతినిఁ బొందిరో, అట్లే పరిహాసనిపుణులగు వంటవారిచే తగిన సంస్కారములతో వండఁబడినదై యాశ్చర్యకరమగు భోజ్యపదార్థములతో, మాంస మొసంగునపుడు మాంసము లేనిదని పరిహాసమును, మాంసముతో మిశ్రము గాని దానిని వడ్డించునపుడు మాంసముతోఁ గూడిన యాహారమును వడ్డించుటయను పరిహాసము గావించుచు భోజనము చేయింపఁబడిరి. ॥80॥

శ్లో. నఖేన కృత్వాఽధరసన్నిభాం నిభాత్
యువా మృదువ్యఞ్జనమాంసఫాలికామ్
దదంశ దన్తైః ప్రశశంస తద్రసం
విహస్య పశ్యన్ పరిహాసికాఽధరమ్. 81

ప. వి. నఖేన—కృత్వా—అధరసన్నిభాం—నిభాత్—యువా – మృదువ్యఞ్జన మాంసఫాలికాం—దదంశ—దన్తైః-ప్రశశంస - తద్రసం - విహస్య— పశ్యన్—పరిహాసికాఽధరం.

అర్థము: యువా = ఒక యువకుఁడు, మృదువ్యఞ్జనఫాలికాం, మృదు = మెత్తని, వ్యఞ్జనమాంస = మజ్జిగతో చేయఁబడిన పచ్చడివంటి మాంసముయొక్క, ఫాలికాం = ముక్కను, నిఖాత్ = భక్షించుటయను నెపమువలన, నఖేన = గోటిచే, (ఛేదించి) అధరసన్నిభాం = (వడ్డించు పరిచారికయొక్క) పెదవితో సమానాకారముగలదిగా, కృత్వా = చేసి, పరివేషికాఽధరం, పరివేషికా = వడ్డించు పరిచారికయొక్క, అధరం = క్రింది పెదవిని, పశ్యన్ = చూచుచు, విహస్య = నవ్వి, దంతైః = దన్తములతో, దదంశ = కొఱికెను, తద్రసం = దానియొక్క రుచిని, ప్రశశంస = పొగడెను. అనగా నామెయొక్క పెదవి యను బుద్ధితో దానినిఁ బొగడెనని యర్థము.

సమాసములు :

అధరసన్నిభాం - అధరేణ సన్నిభా = అధరసన్నిభా, తాం = అధరసన్నిభాం.

మృదువ్యఞ్జనఫాలికాం - మృదు చ తత్ వ్యఞ్జనం చ = మృదువ్యఞ్జనం, మృదువ్యఞ్జనస్య ఫాలికా = మృదువ్యఞ్జన ఫాలికా, తాం = మృదువ్యఞ్జన ఫాలికాం.

తద్రసం - తస్య రసః = తద్రసః, తం = తద్రసమ్.

పరివేషికాఽధరం - పరివేషికాయాః అధరః = పరివేషికాఽధరః, తం = పరివేషికాధరం

భావము :

ఒకానొక యువకుఁడు మజ్జితో నిర్మింపఁబడిన మెత్తని మాంసఖండమును తినుట యను నెపముతో గోట్రతుంచి, వడ్డించు పరిచారికయొక్క క్రింది పెదవితో సమానాకృతి గలదిగాఁ జేసి యా పరిచారిక యొక్క క్రింది పెదవినిఁ జూచుచు, నామెయొక్క పెదవిగా దానిని భావించుచు కొఱికెను. తర్వాత దాని రుచిని నమృతసమానముగాఁ బొగడెను. ||81||

శ్లో. అనేకసంయోజనయా తదా కృతం
నికృత్య నిష్పిష్య చ తాదృ గర్జనాత్
అమీ కృతాఽకాలికవస్తువిస్మయం
జనా బహువ్యఞ్జన మభ్యవాహరన్. 82

ప. వి. అనేకసంయోజనయా - తదా - కృతం - నికృత్య - నిష్పిష్య - చ - తాదృక్ - అర్జనాత్ - అమీ - కృతాకాలికవస్తువిస్మయం - జనాః - బహు - వ్యఞ్జనమ్ - అభ్యవాహరన్.

అర్థము: తదా = ఆ భోజనకాలమునందు, అమీ = ఈ, జనాః = జనులు, అనగా భుజించునట్టి జనులు, అనేకసంయోజనయా; అనేక = పెక్కులైన సంస్కారము నొసంగు ద్రవ్యములను, సంయోజనయా = చేర్చుటచే, తథా = ఆ విధముగ, నికృత్య = కోసి, నిష్పిష్య చ = పిసికియు, అర్జ నాత్ = మఱియొకవస్తువు యొక్క రూపమును కల్పించుటవలన, తాదృక్ = అటువంటి విచిత్రముగా, కృతం = చేయఁబడినది. యథా = ఎట్లనగా; కృతాఽకాలికవస్తువిస్మయం; కృత = సంపాదింపఁబడిన, అకాలిక = అ కాలమందుఁ గల్గిన, వస్తు = వస్తువులయందు, విస్మయం = ఆశ్చర్యమును గల్గించు, బహు = పెక్కైన, వ్యఞ్జనం = శాకములతోడను, మాంసముల తోడను నిర్మితములైన పచ్చళ్ళను కూరలను, అభ్యవాహరన్ = భుజించిరి.

సమాసములు :

అనేకసంయోజనయా - అనేకేషాం సంయోజనా = అనేకసంయోజనా, తయా = అనేకసంయోజనయా.

కృతాఽకాలికవస్తువిస్మయం - అకాలే భవాని = ఆకాలికాని, ఆకాలి కాని చ తాని వస్తూని చ = ఆకాలికవస్తూని, ఆకాలికవస్తుషు విస్మ యః = ఆకాలికవస్తువిస్మయః, కృతః ఆకాలికవస్తువిస్మయః యేన తన్ = కృతాకాలికవస్తువిస్మయం, తత్ = కృతాకాలికవస్తువిస్మయం.

భావము :

భోజనకాలమందలి భోక్తలగు వరునిపక్షమునకుఁ జెందిన జనులు పెక్కు సంస్కారకములగు ద్రవ్యములనుఁ గలుపుటచేతను, త్రుంచి, పిసికి మఱియొక వస్తువుతో పోలికకల్గినదిగా చేయుటవలనను, నంత విచిత్రముగా తయారుచేయఁ బడినవై యా కాలమునకు దుర్లభములగు వస్తువులచే నిర్మింపఁబడుటవలన నాశ్చర్యము గొలుపుచున్న పెక్కు విధములగు శాకమాంసాదులతో నిర్మింపఁ బడిన పచ్చళ్ళను కూరలను, నారగించిరి. ॥82॥

శ్లో. పిపాసు రస్మీతి విబోధితా ముఖం
నిరీక్ష్య బాలా సుహితేన వారిణా।
పునః కరే కర్తుమనా గలన్తికాం
హసాత్ సఖీనాం సహసా న్యవర్తత. 83

ప.వి: పిపాసుః-అస్మి - ఇతి - విబోధితా - ముఖం-నిరీక్ష్య-బాలా-సుహితేన-వారిణా-పునః-కరే-కర్తుమనాః-గలన్తికాం-హసాత్-సఖీనాం - సహసా-న్యవర్తత.

అర్థము :- వారిణా = ఉదకముచే, సుహితేన = తృప్తి చెందిన యొకానొక యువకునిచే, ముఖం = యువతియొక్క మోమును, నిరీక్ష్య = చూచి, పిపాసుః = నీరు త్రాఁగ నభిలాషగలవాడుగా, అస్మి = అగుచున్నాను, ఇతి = అని, విబోధితా = హెచ్చరిక చేయఁబడిన, బాలా = బాలికయై నందువలన దానియందలి గూఢార్థమునుఁ దెలియఁ జాలని యువతి, పునః = మఱల; గలన్తికాం = గిండిని లేక చెంబును, కరే = హస్తము నందు, కర్తుమనాః సతీ = పట్టుకొనఁ గోరిక గలదగుచు, సఖీనాం = చెలికత్తెయొక్క, హసాత్ = నవ్వువలన, సహసా = వెంటనే, న్యవర్తత = మఱలినది. అనగా నీరు త్రాగి తృప్తిఁ జెందిన యావిటుఁడు పని యేమియు లేక ''పిపాసు రస్మి'' అనగా త్రాగఁ గోరుచున్నానని చెప్పుటవలన యాయువతి దానిలోని నిగూఢార్థమును అనగా 'నీ పెదవిని పానముఁ జేయగోరుచున్నా'నను నర్థమును గ్రహింపక దాహమువలన నీటిని పానముఁ జేయగోరుచున్నా'దని భ్రాంతిపడి చెంబుతో నీటినిఁ దేఁబ్రయత్నిం

పగా, జెలికత్తె లాయువతి, గూఢార్థమునుఁ దెలిసికొనక యమాయుకురాలుగ నీరుఁ దేఁబోయినదని సవ్వెరి. ఆ నవ్వుచే నామె యా గూఢార్థమునుఁ దెలిసికొనిఁ చెంబునుఁ జేపట్టుటను మానినదని యాశయము ॥83॥.

సమాసములు :

పిపాసుః – పాతు మిచ్ఛుః=పిపాసుః
కర్తుమనాః – కర్తుం మనః యస్యా స్సా=కర్తుమనాః

భావము :

నీరు త్రాగి తృప్తిఁ జెందిన యువకు డొకడు బాలయైన యువతియొక్క ముఖమునుఁ జూచి "త్రాగఁ గోరుచున్నాను" అని యడుగగా యామె యాతని మాటలోని గూఢార్థమును, అనగా నీ పెదవినిఁ ద్రాగగోరుచున్నానను నర్థమునుఁ దెలియక బాలిక యైనందువలన నమాయకతతో, చెంబుతో నీటినిఁ దేఁబోగా, నచ్చటి చెలికత్తె లామె యమాయకత్వమునకు నవ్వసాగిరి. అప్పు డామె యా యర్థమును గ్రహించినదై యాపనినుండి మఱలినది. అతడు నీరు త్రాగి తృప్తి నొంది యున్నప్పుడు, మఱల నీటిని త్రాగుట కవసర మేమున్నది? కాన నట్టి స్థితిలో "పిపాసు రస్మి" యను నాతని మాటకు నీరు త్రాగఁగోరుట యర్థము కాదు. మఱేమనగా నా యువతి యధరమును పానము చేయుటయే ॥83॥

శ్లో. యువా సమాదిత్సు రమత్రగం ఘృతం
విలోక్య తత్రైణదృశోఽనుబిమ్బనం,
చకార తన్నివినివేశితం కరం
బభూవ తచ్చ స్ఫుటకణ్టకోత్కరమ్. 84

ప. వి. యువా-సమాదిత్సుః-అమత్రగం-ఘృతం-విలోక్య - తత్ర-ఏణదృశః - అనుబిమ్బనం-చకార-తన్నివినివేశితం-కరం-బభూవ-తత్-చ-స్ఫుటకణ్టకోత్కరం.

అర్థము. యువా = ఒకానొక యువకుఁడు, అమత్రగం = పాత్రయందున్న, ఘృతం = నేతిని, సమాదిత్సుః = తీసికొనఁ గోరినవాఁడై, తత్ర = ఆనేతియందు, ఏణదృశః = జింకకన్నులవంటి కన్నులుగల యా పరిచారికయైన యువతియొక్క, అనుబిమ్బనం = ప్రతిబింబమును, విలోక్య = చూచి, కరం = తనచేతిని, తన్నీవినివేశితం; తత్ = ఆ ప్రతి బింబముయొక్క, నీవి = చీరముడియందు, నివేశితం = ఉంచబడినదిగా, చకార = చేసెను, తచ్చ = ఆ ప్రతిబింబముగూడ, స్ఫుటకణ్టకోత్కరం; స్ఫుట = వెల్లడియైన, కణ్టక = పులకములయొక్క, ఉత్కరం = సమూహముగలదిగా, బభూవ = ఆయెను. తన కోకముడిని విప్పుటకై యభిప్రాయమును దెలుపుటకొఱకు తన ప్రతిబింబములోని కోకముడికి సమీపమున నాతడు చేతినుంచుటనుఁ జూచి యాతనికి తన సమ్భోగ మునకై యభిలాష యుండుటనుఁ దెలిసికొని యాతనియందుఁ దాను ననురాగ ముంచుటవలన తాను పులకితురాలైనది. అందువలననే యామె ప్రతిబింబముగూడ పులకితమైనదని యర్థము.

సమాసములు :

సమాదిత్సుః - సమాదాతు మిచ్ఛుః = సమాదిత్సుః

అమత్రగం - అమత్రం గచ్ఛతీతి = అమత్రగం, తత్ = అమత్రగం.

ఏణదృశః - ఏణస్యేవ దృశౌ యస్యా స్సా = ఏణదృక్, తస్యాః = ఏణదృశః.

తన్నీవినివేశితం- తస్య నీవిః = తన్నీవిః, తన్నీవౌ నివేశితః = తన్నీవి నివేశితః, తం = తన్నీవినివేశితం.

స్ఫుటకణ్టకోత్కరం - కణ్టకానా ముత్కరః = కణ్టకోత్కరః, స్ఫుటః కణ్టకోత్కరః యస్య సః = స్ఫుటకణ్టకోత్కరః, తం = స్ఫుటకణ్ట కోత్కరం.

భావము :

ఒకానొక యువకుఁడు నేతిగిన్నెనుఁ దీసికొనగోరినవాడై, అందలి నేతి యందు నొక హరిణాక్షియొక్క ప్రతిబింబమునుఁ జూచి, తనచేతిని స్త్రీ ప్రతి

బింబముయొక్క కోకముడిపై నుంచెను. అప్పుడా ప్రతిబింబము పులకములతోఁ గూడినదాయెను. అనగా తన కోకముడిని విప్పుటకై తన ప్రతిబింబములోని కోకముడికి సమీపమున నాతడు చేతినిఁ బెట్టుటనుఁ గాంచి యాతనిపై నామె కనురాగము గల్గినది. అందువలన నామె శరీరము పులకితము కాగా, ఆమె ప్రతిబింబమునందును, నా పులకము లేర్పడి యదియు పులకితముగాఁ గాన వచ్చినదని యాశయము. ॥84॥

శ్లో. ప్రలేహజస్నేహకృతానుబిమ్బనాం
చుచుమ్బ కోఽపి శ్రితభోజనస్థలః,
ముహుః పరిస్పృశ్య కరాఙ్గులీముఖైః
తతోఽనురక్తైః స్వమవాపితైర్ముఖమ్. ॥85॥

ప. వి. ప్రలేహజస్నేహకృతానుబిమ్బనాం-చుచుమ్బ-కః-అపి-శ్రితభోజనస్థలః - ముహుః-పరిస్పృశ్య-కరాఙ్గులీముఖైః- తతః- అనురక్తైః- స్వమ్- అవాపితైః-ముఖమ్.

అర్థము: కోఽపి = ఒకానొక, యువా = యువకుఁడు, శ్రితభోజనస్థలః, శ్రిత = ఆశ్రయింపబడిన, భోజనస్థలః = భోజనముచేయు స్థలముగలవాఁడై, ప్రలేహజస్నేహకృతానుబిమ్బనాం, ప్రలేహజ = నాలుకతో నాస్వాదింపఁదగిన, యల్లము మున్నగువానితోఁ జేయఁబడిన, ద్రవద్రవ్యరూపమున నున్న సాధనమునుండి యేర్పడిన, స్నేహ = తైలము మున్నగువాని యందు, కృతానుబిమ్బనాం; కృత = చేయబడిన, అనుబిమ్బనాం = ప్రతిబింబముగల్గిన, పరివేషణముఁ జేయుఁ బరిచారికను, ముహుః = పలుమాఱులు, పరిస్పృశ్య = వ్రేళ్లకొనలతో తాకి, తతః = తాకినపిదప, స్వం = తనదైన, ముఖం = మోమును, అవాపితైః = పొందింపఁబడిన యనగా ముద్దిడఁబడిన (కావుననే), అనురక్తైః = వేడిగల పదార్థములనుఁ దాకుటవలనగాని, స్వాభావికముగాఁ గాని) ఎఱ్ఱఁబడిన, (అనురాగము వహించిన) కరాఙ్గులీముఖైః = చేతివ్రేళ్ళకొనలచే, చుచుమ్బ = ప్రతిబింబించిన యామెను) ముద్దిడుకొనెను. మాటిమాటికి లేహ్యములగు సాధ

నముల నాస్వాదించునెపమున నెదుటనున్న పరివేషించు పరిచారికయొక్క ప్రతిబింబముచే తాకఁబడిన తనవ్రేలికొనలను నాకుటవలననే యామెయొక్క ప్రతిబింబమును నాస్వాదించుటవలని సుఖము ననుభవించె ననియు నామెపై యనురాగము వహించెననియు నభిప్రాయము.

సమాసములు :

ప్రలేహజస్నేహకృతానుబిమ్బనాం - ప్రలేహేభ్యః జాయత ఇతి = ప్రలేహజః, ప్రలేహజ శ్చాసౌ స్నేహశ్చ = ప్రలేహజస్నేహః, ప్రలేహజ స్నేహే కృతం, అనుబిమ్బనం యస్యా స్సా = ప్రలేహజస్నేహకృతాను బిమ్బనా, తాం = ప్రలేహజస్నేహకృతానుబిమ్బనాం.

శ్రితభోజనస్థలః-భోజనస్య స్థలం = భోజనస్థలం, శ్రితం భోజనస్థలం యేన సః = శ్రితభోజనస్థలః.

కరాఙ్గులీముఖైః - కరస్య అఙ్గుల్యః = కరాఙ్గుల్యః, కరాఙ్గులీనాం ముఖాని = కరాఙ్గులీముఖాని, తైః = కరాఙ్గులీముఖైః.

భావము :

ఒకానొక యువకుఁడు భోజనస్థలమునుఁ బొందినవాడై లేహ్యములైన యల్లము మున్నగువానిచే నిర్మింపఁబడిన నూనెలతోగూడిన ద్రవపదార్థముల యందు వడ్డించుసమయమున ప్రతిబింబి చినట్టి పరివేషణముఁ జేయుఁ బరిచారికను మాటిమాటికి తనవ్రేళ్ళకొనలచే తాకి, తర్వాత తననోట నుంచుకొనఁబడి యాస్వాదింపఁబడిన యావ్రేళ్లు ఆసాధకముకోని వేడివలననో స్వాభావికముగనో యెఱ్ఱబడినవై (అనురాగము నొందినవై) యుండినవి. అట్టివ్రేళ్ళకొనలతో నాయువకుఁడు స్నేహపదార్థములయందు ప్రతిబింబించిన యాయువతిని ముద్దిడుకొనెను. మాటిమాటికి లేహ్యవ్యఞ్జనమును నాస్వాదించుట యను వ్యాజమున, నెదుటనున్న పరివేషణముచేయు, యువతియొక్క ప్రతిబింబమును తాకుచున్న తనవ్రేళ్ల యొక్క కొనలను చుమ్బనముచేయుటవలననే యామె ప్రతిబింబమును చుమ్బనముఁజేయుటవలని సుఖము ననుభవించెననియు, నామెయం దనురక్తుఁడాయె ననియు భావము ॥౭౬॥

శ్లో. అరాధి యన్మీనమృగాజపత్త్రిజైః
ఫలైః మృదుస్వాదుసుగన్ధితేమనమ్,
అశాకి లోకైః కుత ఏవ జేమితుం
న తత్తు సంఖ్యాతుమపి స్మ శక్యతే. 86

ప.వి:- ఆరాధి-యత్-మీనమృగాజపత్త్రిజైః-పలైః-మృదు - స్వాదు-సుగన్ధి - తేమనం-అశాకి - లోకైః-కుతః-ఏవ - జేమితుం-న-తత్-తు - సంఖ్యాతుమ్-అపి-స్మ-శక్యతే.

అర్థము:- మీనమృగాజపత్త్రిజైః, మీన=చేపలు, మృగ=కుందేలు మున్నగు జంతువులు, అజ=మేకలు, పత్త్రిజైః=పక్షులు అనువానినుండియుద్భవించిన, పలైః=మాంసములచే, మృదు=మెత్తందనము గలదియు, స్వాదు=రుచిగలదియు, సుగన్ధి=సువాసన గలదియునగు, యత్=ఏ, తేమనం=మజ్జిగతోటి వ్యఞ్జనము, అరాధి=పక్వము చేయఁబడినదో, తత్=ఆ వ్యంజనము, లోకైః=భుజించు జనములచే, సఙ్ఖ్యాతుం=లెక్కించుటకుఁగూడ, న శక్యతే స్మ=సాధ్యము కాకయుండినది. తు=కాని, జేమితుం=తినుటకు, కుత ఏవ=ఏవిధముగా అశాకి=శక్యమైనది.

సమాసములు :

మీన మృగాజ పత్త్రిజైః — మీనాశ్చ, మృగాశ్చ అజాశ్చ పత్త్రిణశ్చ = మీనమృగాజ పత్త్రిణః మీనమృగాజ పత్త్రిభ్యః జాయన్త ఇతి = మీన మృగాజ పత్త్రిజాని, తైః = మీనమృగాజపత్త్రిజైః.

భావము :

చేపలు, మృగములు, మేకలు, పక్షులు మున్నగువాని మాంసములచే, మెత్తగాను రుచికరముగను, సువాసనగలదిగను నిర్మింపపడిన మజ్జిగ, పచ్చడి

యను సాధకములు, భోక్తలగు జనములచే లెక్కింప సాధ్యము కాక యుండినవి. ఇఁక వానిని భుజింప వారికి శక్తి యెక్కడిది? ఏల యనగా నాసాధకము లపరిమితములుగా చేయఁబడినది. అందువలన భోక్తల కవి యపరిమితములై లెక్కింప సాధ్యములు కాక యుండినవి. అట్లు లెక్కింప సాధ్యముకాక యుండిన యసంఖ్యాకములగు నాసాధకములను నాభోక్త లెట్లు తినగల్గిరి? వాస్తవములో తినలేక కొన్నింటిని వదలిపెట్టియుందురు ॥86॥

శ్లో॥ కృతార్థన శ్చాటుభి రిఙ్గితైః పురా
పరాసి యః కిఞ్చన కుఞ్చితభ్రువా
క్షిపన్ ముఖే భోజనలీలయాఽఙ్గులీః
పునః ప్రసన్నాననయాఽన్వకమ్పి సః. 87

ప. వి. కృతార్థనః - చాటుభిః - ఇఙ్గితైః - పురా - పరాసి - యః - కిం-చన-కుఞ్చితభ్రువా - క్షిపన్ - ముఖే - భోజనలీలయా - అఙ్గులీః-పునః - ప్రసన్నాననయా - అన్వకమ్పి - సః.

అర్థము: చాటుభిః = అనునయమును సూచించునవియైన. ఇఙ్గితైః = కన్నులు మున్నగు నవయవములయొక్క చేష్టలచే, కృతార్థనః; కృత = చేయబడిన, అర్థనః = సంభోగ ప్రార్థన గల్గిన, యః = ఏ యువకుడు, కిఞ్చన = కొంచెము, కుఞ్చితభ్రువా; కుఞ్చిత = వంకరగాఁ జేయఁబడిన, భ్రువా = కనుబొమ్మలు కల్గిన స్త్రీచే, పూర్వం = తొలుత, పరాసి = నిరాకరింపఁబడెనో, సః = ఆ యువకుఁడు, భోజనలీలయా = భోజన వ్యాపారమను మిషచే, ముఖే = నోట, అఙ్గులీః = ఆమెయొక్క ప్రతిబింబముచే స్పృశింపబడిన వ్రేళ్ళను, క్షిపన్ = ఉంచుకొనుచు ననగా ప్రతిబింబముచేఁ దాకఁబడిన వ్రేళ్ళను ముద్దిడుట యను వ్యాజముచే యామెనే ముద్దిడుచు, ప్రసన్నాననయా - ప్రసన్న = అనురాగముతోఁ చూచుటచే ప్రసన్నమైన, ఆననయా = ముఖము గల్గిన యాతరుణిచే, అన్వకమ్పి = సంభోగమునకు దయచూపఁబడెను.

సమాసములు :

కృతార్థదః = కృతమ్, అర్థనం యేన సః = కృతార్థనః
కుఞ్చితభ్రువా - కుఞ్చితే భ్రువౌ యస్యాః సా = కుఞ్చితభ్రూః, తయా = కుఞ్చితభ్రువా.
భోజనలీలయా - భోజనస్య లీలా = భోజనలీలా, తయా = భోజన లీలయా.
ప్రసన్నాననయా - ప్రసన్నం ఆననం యస్యాః సా = ప్రసన్నాననా; తయా = ప్రసన్నాననయా.

భావము :

తొలుత ననునయాదులతోను గూడిన కన్నులు మున్నగు నవయవముల విలాసములచే సంభోగమునకై ప్రార్థించిన యువకుని చిట్లించిన కనుబొమ్మలతో తిరస్కరించినది. అతడే భోజనమును నెపమున నామె ప్రతిబింబమునుఁ దాకిన వ్రేళ్లను నోట నుంచుకొనుట యను వ్యాజమున నామెను ముద్దిడుకొనుటచే నామె ప్రసన్న వదనము గలదై సానురాగముగా వానినిఁ జూచుచు మఱల వాని నను గ్రహించినదని యర్థము. ॥87॥

శ్లో. అకారి నీహారనిభం ప్రభఞ్జనా
దధూపి యచ్చాగురుసారదారుభిః,
నిపీయ భృఙ్గారకసఙ్గి తచ్చ తై
రవర్ణి వారిప్రతివార మీదృశమ్. 88

ప. వి. అకారి- నీహారనిభం- ప్రభఞ్జనాత్- అధూపి- యత్- చ- అగురుసార దారుభిః-నిపీయ-భృఙ్గారకసఙ్గి- తత్-చ-తైః-అవర్ణి-వారి-ప్రతివారమ్- ఈదృశమ్.

అర్థము:- యత్-ఏ నీరు, ప్రభఞ్జనాత్ = గాలివీచుటవలన, నీహారనిభం = మంచుతో సమానముగా, శీతలముగా, అకారి = చేయఁబడినదో, తథా =

అట్లే, అగురుసారదారుభిః, అరుగు=కృష్ణాగురు వృక్షము యొక్క, సార=లోపలిమేలైన సుగన్ధముగల, దారుభిః=కొయ్యలచే, అధూపి= పొగవేయఁబడినదో, భృఙ్గారకసజ్గి = అట్టి చిన్న బంగారు పాత్ర యందున్న, తత్=ముందుఁజెప్పబడిన, వారి=నీటిని, నిపీయ=త్రాగి, ప్రతివారం = ఒక్కొక్కమాఱు, తైః=ఆ త్రాగునట్టివారిచే, ఈ దృశం=చెప్పఁబోవుప్రకారము, అవర్ణి=వర్ణింపఁబడినది.

సమాసములు :

నీహారనిభం- నీహారేణ సదృశం=నీహారనిభం, తత్=నీహారనిభం, *అగురుసారదారుభిః* - అగురోః సారః యేషాం తాని=అగురుసారాణి, అగురుసారాణి చ తాని దారూణి చ = అగురుసారదారూణి, తైః= అగురుసారదారుభిః.

భృఙ్గారకసజ్గి- భృఙ్గారకేణ సజ్గి=భృఙ్గారకసజ్గి, తత్=భృఙ్గారకసజ్గి.

ప్రతివారం- వారే వారే=ప్రతివారం

భావము :

నీటిని గాలితోఁ జల్లబఱచి, యగురువాసనలనుఁ దగులునట్లు చేసి బంగారు గిన్నెలయం దుంచఁబడగా యానీటిని పలుమాఱులు త్రాగి, యొక్కొక్క తడవఁ ద్రాగినప్పుడును నా పానముగావించినవారు పై శ్లోకమునందు చెప్పఁబోవు ప్రకారము చెప్పిరి. ॥88॥

శ్లో. తథా విధాత ర్యదకారి చామృతం
కృతఞ్చ యజ్జీవన మమ్బు సాధు తత్
వృథేద మారమ్భి తు సర్వతోముఖం
తథోచితః కర్తు మిదంపిబ స్తవ. 89

ప. వి. తథా-విధాతః-యత్-అకారి-చ-అమృతం-కృతం - చ-యత్-జీవనమ్-అమ్బు-సాధు-తత్-వృథా-ఇదమ్-ఆరమ్భి-తు-సర్వతోముఖం - తథా-ఉచితః-కర్తుమ్-ఇదంపిబః-తవ.

అర్థము:- హే విధాతః = ఓ బ్రహ్మా! త్వయా = నీచేత, అమ్బు = ఉదకము, అమృతం = అమృతమని పేరుగలదిగను, జీవనం = జీవనమను పేరు గలదిగను, యత్ = ఎందువలన, అకారి = చేయఁబడినదో, తత్ = ఆ రెండు కార్యములును, సాధు = చక్కఁగా, కృతం = చేయఁబడినది. ఉదకము, అమృతముతో సమానమైన రసము గల్గినందువలనను, జీవనమునకు సాధనమైనందువలనను నా రెండు పేరులును దానికి సార్థకములైనవని భావము. తు = కాని, ఇదం = ఈ యుదకము, సర్వతోముఖం; సర్వతః = అంతట ప్రవాహరూపములగు ముఖములు గలదిగా సర్వతోముఖమును పేరుగలదిగా, వృథైవ = వ్యర్థముగనే, ఆరంభి = చేయఁబడినది. పేయమనగా పానము చేయఁదగిన వస్తువునకు పేరు. దానికి ముఖము అవసరము లేదు గదా. అప్పుడు ముఖపదము దానిపేరుతో నుండుట వ్యర్థము. (అతః = ఇందువలన) ఇదంపిబః; అస్య అంబునః = ఈ యుదకమును. పిబతీతి = త్రాగునని ఇదంపిబః = జలమును త్రాగువనము మున్నగువారమనియు, తథా = అట్లే, సర్వతోముఖః, సర్వతః = అన్ని స్థానముల యందు ముఖము గల్గిన వారమనియు (సర్వతః ముఖాని యస్య సః), అని కర్తుం = చేయుటకు, తవ = నీకు, ఉచితః = తగినది. నీరు త్రాగువారికి బహుముఖము లున్నయెడల వారికి, తృప్తి కలుగు నంతవరకును నీరు త్రాగుట సంభవించును. కాని ఒక ముఖముతో నది సంభవింపదు కావున వారికే సర్వతోముఖత్వ ముండుట యుచితమని యాశయము. కాని ప్రకృతము పేయమైన జలమునకు జలమునకు సర్వతోముఖమని ముఖశబ్దఘటితమైన పేరుంచుట వ్యర్థమని యర్థము.

సమాసములు ;

సర్వతోముఖం-సర్వతః ముఖాని యస్య తత్ = సర్వతోముఖం.

భావము :

ఓ విధాతా ! నీవు ఉదకమునకు, అమృతము, జీవనము, అను పేర్లనుఁ బెట్టుట సముచితమే. ఏలయనగా నుదకము అమృతములో

సమానమగు రుచినిఁ గల్గియున్నది. ప్రాణములను నిలుపుటకు సాధనమునై యున్నది. కాన నమృత మనియు, జీవన మనియు, పేర్లను నట్టి యుదకమునకుఁ బెట్టుట సముచితమే గాని సర్వతోముఖమను పేరును దాని కుంచుట వ్యర్థము. ఏల యనగా నది యుదకమునకు సార్థకము గాదు. పేయ మైన వస్తువునకు ననగాఁ ద్రాగఁబడు వస్తువునకు ముఖ మెందు కవసరము? కాని త్రాగు వ్యక్తికి ముఖ మవసరము. కాని యవి త్రాగునవి కాకపోయినను **సర్వతో ముఖ** మను పేరుబెట్టుట వ్యర్థమే యైనది. కాన జలమునుఁ ద్రాగునట్టి ప్రాణులకే 'సర్వతోముఖ' మని 'సర్వతః ముఖాని యస్య సః' అను వ్యుత్పత్తి ననుస రించి శరీరమంతట ముఖములుగలదిగ పేరుంచుట తగినది. నీరు త్రాగునట్టివారికి పెక్కుముఖము లున్నచో, తృప్తి కలుగునంతవరకును నీటినిఁ ద్రాగుట సంభ వించును కాని యొక ముఖ మున్నచో తృప్తిగా నీటినిఁ ద్రాగుట కష్టము. కాన పానము చేయునట్టివారికే సర్వతోముఖమని పేరుంచుట తగినదని యర్థము. అట్లున్నచో మధురజలముల నొక ముఖముతో, శీతలజలములను మఱియొక ముఖముతో త్రాగుట కవకాశ ముండెడిది. ఆ విధముగా నీజలమునుఁ త్రాగు మనవంటి జనమునకు ఇదంపిబః అనగా ఇదం = ఈ నీటిని, పిబతీతి = పిబః అనగా జలపాయి యను పేరెట్లు సరిపడునో అట్లే సర్వతః ముఖాని యస్య సః యని మనకు పేరుంచియున్నచో నాపేరును తగియుండెడిదని భావము. ॥90॥

శ్లో. సరోజకోశాభినయేన పాణినా
స్థితేఽపి కూరే ముహురేవ యాచతే,
సఖి!త్వ మస్మై వితర త్వ మిత్యుభే
మిథో న వాదాత్ దదతుః కిలౌదనమ్. 91

ప.వి: సరోజకోశాభినయేన-పాణినా-స్థితే-అపి-కూరే-ముహుః-ఏవ-యాచతే - సఖి-త్వమ్-అస్మై-వితర-త్వమ్-ఇతి-ఉభే-మిథః-న-వాదాత్- దదతుః -కిల-ఓదనం.

అర్థము: కూరే = అన్నము, స్థితేఽపి = ఉన్నను, అనగా భోజన పాత్రమందు, అన్నమున్నను, సరోజకోశాభినయేన; సరోజ = పద్మముయొక్క, కోశ =

మొగ్గను, అభినయ=అనుకరించుట గల్గిన అనగా తామరపూవుమొగ్గ ననుకరించుచు నామెయొక్క స్తనములను, బట్టుటలోని యభిలాషను సూచించు, పాణినా=హస్తముచే, ముహుః=పలుమాఱులు, యాచతే= యాచించుచున్న యువకునికై, హేసఖి!=ఓ చెలికత్తియా, త్వం=నీవు, అస్మై=యాచించుచున్న యువకునకు, వితర=అన్నమును వడ్డించుము. అని చెప్పగా రెండవ స్త్రీయు, త్వం=నీవు, వితర వడ్డించుము. ఇతి= ఈ విధముగా, ఉభే=ఇద్దఱుస్త్రీలును, మిథః=ఒండొరులు, వివాదాత్= వివాదపడుటవలన, ఓదనం=అన్నమును, న దదతుః కిం=వడ్డించలేదు అతఁడు చేసిన పని జనులలో పరిహాసకరముగా నుండుటచే నొక్కతెయు దాని నంగీకరింపలేదని యర్థము.

సమాసములు :

సరోజకోశాభినయేన—*సరోజస్యకోశః=సరోజ కోశః, సరోజకోశస్య* **అభినయః**=*సరోజకోశాభినయః, తేన=సరోజకోశాభినయేన.*

భావము :

ఒక యువకుఁ డన్నము భోజనపాత్రయం దున్నను తామరమొగ్గ ననుకరించుచు, యామెయొక్క స్తనములనుఁ బట్టుటకై తన యభిలాషను సూచించుచున్న తనహస్తముచే, మాటిమాటికి నన్నమును వడ్డింపఁ గోరుచుండెను. అప్పుడిద్దఱు చెలికత్తెలలో నొక్కతె మఱియొక్కతెనుఁ బిలచి 'చెలీ! నీవతని కన్నము వడ్డింపు'మని చెప్పగా నప్పుడు ఆమె 'నీవే వడ్డింపు'మని చెప్పగా నొండొరులును వివాదపడి యొకరును వడ్డింపలేదు. ఏలయనగా నాయువకుఁడు చేయు పని జనులలో పరిహాసముగ నుండుటనుఁ జూచి యొక్కతెయు వడ్డించుటకు ముందుకు రాలేదని భావము ॥90॥

శ్లో. ఇయం కియచ్చారుకుచేతి పశ్యతే
ప్రయఃప్రదాయా హృదయం సమావృతం,
ధ్రువం మనోజ్ఞా వ్యతర ద్యదుత్తరం
మిషేణ భృఙ్గారధృతేః కరద్వయీ. 91

ప. వి. ఇయం-కియచ్చారుకుచా-ఇతి-పశ్యతే - పయఃప్రదాయాః - హృదయం-సమావృతం-ధ్రువం-మనోజ్ఞా-వ్యతరత్-యత్ - ఉత్తరం - మిషేణ - భృఙ్గారధృతేః-కరద్వయీ.

అర్థము: ఇయం = ఈ యువతి, కియచ్చారుకుచా; కియత్ = ఎంత పరిమితితోఁ గూడిన, చారు = అందముగల, కుచా = చనుదోయితో నొప్పుచున్నది! ఇది = ఈ విధముగా (విచారించి), పయఃప్రదాయాః = ఉదకము నొసంగుచున్న యువతియొక్క, సమావృతం = వస్త్రముతో గప్పబడిన, హృదయం = వక్షఃస్థలమును, పశ్యతే = చూచుచున్న అనగా చనుదోయిపరిమితినిఁ దెలిసికొనఁగోరిన విటునకు, కరద్వయీ = ఆమె యొక్క చేతులజంట, భృంగారధృతేః = స్వర్ణమయమగు జలపాత్రమును పట్టుట యొక్క, మిషేణ = వ్యాజముచే, యత్ = ఏ, ఉత్తరం = జవాబును, అనగా నా చనుదోయి యీ స్వర్ణమయమగు పాత్రయొక్క పరిమితిగలదియని జవాబును, వ్యతరత్ = ఇచ్చినది, తేన = దానిచే, ధ్రువం = నిశ్చయముగా, కరద్వయీ = ఈ చేతులజంట, మనోజ్ఞా = పరాభిప్రాయమునుఁ దెలియసమర్థమైనదని యర్థము.

వి పరుని యాశయము తెలిసికొనుట ప్రాణిధర్మము కాని యప్రాణిధర్మము కాదు. ప్రశ్నోత్తరముల నిచ్చుటయు ప్రాణిధర్మమే కాని యప్రాణిధర్మము కాదు. ఈరెంటిని అచేతనమైన హస్తములయందుఁ భావించుటవలన నుత్ప్రేక్షాలఙ్కారము. వ్యఞ్జకమగు ధ్రువశబ్దమునుఁ బ్రయోగించుటవలన నది వాచ్యము.

సమాసములు ;

కియచ్చారుకుచా-కియన్తౌ, చారూ కుచౌ యస్యాః సా = కియచ్చారుకుచా.
పయఃప్రదాయాః - ప్రయః ప్రదదాతీతి = పయఃప్రదా, తస్యాః = పయఃప్రదాయాః.
భృఙ్గారధృతేః - భృఙ్గారస్య ధృతిః = భృఙ్గారధృతిః, తస్యాః = భృఙ్గారధృతేః
కరద్వయీ - కరయోః ద్వయీ = కరద్వయీ.

భావము :

ఒక యువకుఁడు, జలమును పోయునట్టియొక యువతి యొక్క వస్త్రముతోఁ గప్పఁబడిన వక్షఃస్థలమును జూచి, యీమెయొక్క చనుదోయి ఎంతపెద్దదో? ఎంత మనోహరమో ? అని దెలియఁగోరి చూచుచుండగా నామె చేతులజంటతో స్వర్ణ పాత్రనుఁ బట్టుట యను నెపముచే, నామె స్తనము లాపాత్రయొక్క పరిమితినిఁ గల్గి దాని స్వర్ణచ్ఛాయతో మనోహరముగా నొప్పుచున్నవని యుత్తర మిచ్చినదని భావింపఁబడినది. అనగా నామె యాతని యాశయమును గ్రహించినదై, తన చేతులలో స్వర్ణపాత్రనుఁ బట్టినది. అందువలన నాచేతులు నామె చనుదోయి స్వర్ణ పాత్రయొక్క కొలతనుఁ గాంతిని గల్గినదని సూచించినవని భావము ॥91॥

శ్లో. అమీభి రాకణ్ఠ మభోజి తద్గృహే
తుషారధారామృదితేవ శర్కరా
వాహద్విషద్బష్కయణీపయఃస్రుతం
సుధాహ్రదాత్ పఙ్క మివోద్ధృతం దధి. 92

ప. వి. అమీభిః - ఆకణ్ఠమ్ - అభోజి - తద్గృహే - తుషారధారామృదితా - ఇవ - శర్కరా-వాహద్విషద్బష్కయణీపయఃస్రుతం-సుధాహ్రదాత్ - పఙ్కమ్ - ఇవ ఉద్ధృతం - దధి.

అర్థము: అమీభిః = వరునికి సంబంధించినబంధువులచే, తద్గృహే = ఆభీమరాజునింట, తుషారధారామృదితా; తుషారధారా = మంచుయొక్క ధారచే, మృదితా = మర్దింపబడిన, శర్కరా ఇవ = కలకండవలె రుచిగల్గినదియుఁ దెల్లనైనది యునై, సుధాహ్రదాత్ = అమృతంపుకొలనునుండి, ఉద్ధృతం = ఎత్తఁబడిన, పఙ్కమివ = అమృతంపు బురదయో యనునట్లున్న, వాహద్విషద్బష్క యణీపయఃస్రుతం; వాహ = గుఱ్ఱమును, ద్విషత్ = ద్వేషించునట్టి, బష్కయణీ = చాలకాలమునకు ముందు ఈనినట్టి బఱ్ఱెయొక్క, పయః = పాలనుండి, స్రుతం = ఉత్పన్నమైన, దధి = పెరుగు, ఆకణ్ఠం = కంఠకపటుకును, అభోజి = తినబడినది.

సమాసములు :

ఆకణ్ఠమ్—కణ్ఠ మభివ్యాప్య=ఆకణ్ఠం.

తుషారధారామృదితా-తుషారస్య ధారా=తుషారధారా, తుషారధారయా మృదితా-తుషారధారామృదితా.

వాహద్విషద్బష్కయణీపయః స్రుతం-వాహస్య ద్విషన్ స్త్రీ=వాహద్విషన్ స్త్రీ, వాహద్విషన్ స్త్రీ చ సా బష్కయణీ చ=వాహద్విషద్బష్కయణీ, వాహద్విషద్బష్కయణ్యాః పయః, వాహద్విషద్బష్కయణీపయః, వాహద్విషద్బష్కయణీపయసః స్రుతం = వాహద్విషద్బష్కయణీపయస్స్రుతం, తత్=వాహద్విషద్బష్కయణీపయః స్రుతం.

భావము :

ఈ వరునికి సంబంధించిన బంధువులా భీమసేనుని గృహమందు మంచులో తడిపి మర్దించిన కలకండవలె మధురమైనట్టిదియు, ధవళమునైనట్టిదియు, నమృతంపు కొలనునుండి యెత్తిన యమృతపు టడుసా? యని భావింపఁదగినదియునగు చాలకాలమునకు ముందే యీనిన బఱ్ఱెపాలతో నిర్మింపఁబడిన పెరుగును గొంతువఱకునుఁ దినిరి ॥92॥

శ్లో. తదన్తరన్తః సుచిరస్య బిందుభిః
కరమ్బితం కల్పయతా జగత్కృతా,
ఇతస్తతః స్పష్ట మచోరి మాయినా
నిరీక్ష్య తృష్ణాచలజిహ్వతాభృతా. 93

ప. వి. తత్-అంతః-అంతః-సుషిరస్య-బిందుభిః-కరమ్బితం- కల్పయితా జగత్కృతా-ఇతః-తతః-స్పష్టమ్-అచోరి-మాయినా - నిరీక్ష్య - తృష్ణాచలజిహ్వతాభృతా.

అర్థము: నిరీక్ష్య=సృష్టియొక్క ప్రారంభమునందు, తాను సృజించిన పెరుగును చూచి, తృష్ణాచలజిహ్వతాభృతా; తృష్ణా = ఆశచే, అనగా

పెరుగన్నమును దినవలయుననుఁ గోరికచే, చల=చఞ్చలమైన, జిహ్వతా =నాలుకను కల్గియుండుటను, భృతా=ధరించిన యనగా పెరుగుపై మిక్కిలి యాశగల్గిన, మాయినా = తన జిహ్వచాపల్యముచే వంచించుట యందు నేర్పుగల్గిన, అథవా = లేదా, చూచువారలయొక్క దృష్టిని వంచించుటయందు సామర్థ్యముగల్గిన, జగత్కృతా = సృష్టికర్తయగు బ్రహ్మచే, తత్ = ఆపెరుగును, అంతరంతః = మధ్యమధ్య, సుషిరస్య = రన్ధ్రముయొక్క, బిన్దుభిః = మండలములచే, ననగా గుండ్రములగు రంధ్రములచే, కరమ్బితం=మిలితమైనదిగా, కల్పయతా సతా=రచియించువానిచే, స్పష్టం=స్ఫుటముగా, అచోరి=ఆపెరుఁగు అపహరింపఁబడినది. నురుసుతో కూడినపాలు పెరుగుగా మారునపుడు, అందు రంధ్రము లేర్పడును. ఆ రంధ్రములు, జనుల కంటికిఁ గనఁబడకుండ అందలి పెరుగుయొక్క సారము తినుటకై యపహరింపబడినది. కానిచో, నిటు నటు పెరుగునం దక్కడక్కడ రంధ్రము లెట్లు కనబడును? కాన బ్రహ్మనే యాకర్షించినట్టి యాగేదె పెరుగు సామాన్యజనుల నాకర్షించుట యెంత సులభమని యభిప్రాయము.

సమాసములు :

జగత్కృతా- జగత్ కరోతీతి=జగత్కృత్, తేన = జగత్కృతా. తృష్ణాచలజిహ్వతాభృతా - తృష్ణయా చలా = తృష్ణాచలా, తృష్ణాచలా జిహ్వా యస్య సః = తృష్ణాచలజిహ్వః, తృష్ణాచలజిహ్వస్య భావః=తృష్ణాచలజిహ్వతా, తృష్ణాచలజిహ్వతాం బిభర్తీతి=తృష్ణాచలజిహ్వతాభృత్, తేన=తృష్ణాచలజిహ్వతాభృతా.

భావము :

ఆ వివాహభోజనపఙ్క్తిలో పెరుగు తేఁబడినది. ఆ పెరుగులో నందందు గుండ్రపు రంధ్రము లున్నవి. నురుగుతోఁ గూడిన పాలనుఁ దోడఁ బెట్టినచో దానివలన నేర్పడు పెరుగులో గుండ్రపు రంధ్రములు వచ్చుట సహజము. కాని

యిక్కడ నారంధ్రములు బ్రహ్మ తా సృజించిన పెరుగులోని సారమును రుచి జూచుటకై యట్టి ప్రేక్షకుల దృష్టులను మఱుగుపఱచి యపహరించుటచే నేర్పడిన రంధ్రములుగా నుత్ప్రేక్షింపఁబడినవి. అనగా నాపంక్తియందలి పెరుగన్నపు వాసనవలన బ్రహ్మజిహ్వకు, దానిని దినవలయునని యాశ యేర్పడగా నత డాపెరుగు సారభాగములను జనుల జన్నులనుఁ గప్పి అపహరించెననియు, నాసారభాగముల నపహరించుటవలన నాపెరుగునందు రంధ్రము లేర్పడినవనియు భావింపఁబడినదని భావము॥93॥

శ్లో॥ దదాసి మే తన్న రుచేర్య దాస్పదం
న యత్ర రాగః సితయాఽపి కిం తయా,
ఇతీరిణే బిమ్బఫలం రుచిచ్ఛలా
దదాయి బిమ్బాధరయాఽరుణం చ తత్. 94

ప. వి. దదాసి-మే-తత్-న-రుచేః-యత్-ఆస్పదం-న-యత్ర-రాగః-సితయా - అపి-కిం-తయా-ఇతి-ఈరిణే-బిమ్బఫలం - రుచిచ్ఛలాత్ - అదాయి - బిమ్బాధరయా-అరుణం-చ-తత్.

అర్థము :- యత్ = ఏద్రవ్యము. రుచేః = అభిలాషకు, ఆస్పదం = స్థానమో లేక విషయమో, తత్ = దానిని, మే = నాకు, న దదాసి = ఈయవు; యత్ర = ఏద్రవ్యమునందు, రాగః = అభిలాష, న = లేదో, తయా = ఆ, సితయా = చక్కెరచేతను, కిం = ఏమి ప్రయోజనము. అనగా రక్త వస్తువునందు రాగము గలవానికి తెల్లని వస్తువుతో నేమి ప్రయోజనమని సూచితము. ఇతి = ఇట్లు. ఈరిణే = చెప్పుచున్న యనగా అధరబింబమును ముద్దిడు గోరికచే నిట్లు సంభాషించుచున్న యసురక్తునకై, రుచిచ్ఛలాత్; రుచి = అభిలాషయొక్క, ఛలాత్ = వ్యాజము వలన, బింబాధరయా = దొండపండువంటి పెదవిగల స్త్రీచే, బింబఫలం = దొండపండు, అనగా తన పెదవి పోలికను వహించిన పండు, అదాయి = ఈయబడినది. ఒక వ్యాజముతో నధరబింబమును కోరగా, మఱియొక వ్యాజముతో దొండపం డీయఁబడినదని యర్థము. ఆదొండపండు, అతని కిష్టమైనది. ఏల యనగా నది ప్రియురాలి యధరమునకు ప్రతినిధియైనది.

సమాసములు :

బింబఫలం — బింబమితి ఫలం = బింబఫలం
రుచిచ్ఛలాత్ — రుచేః ఛలం = రుచిచ్ఛలం, తస్మాత్ = రుచిచ్ఛలాత్,
బిమ్బాధరయా :- బిమ్బమివ అధరః యస్యాః సా = బిమ్బాధరా.
తయా = బిమ్బాధరయా.

భావము :

ఏ వస్తువు నా కిష్టమో దాని నీయవు. దేనియందు ననురాగము (ఎఱ్ఱదనము) అభిలాష లేదో అటువంటి యెఱ్ఱదనములేని తెల్లని చక్కెరచే నేమి ప్రయోజనము ? ఎఱ్ఱటివస్తువునం దనురాగము గలవానికి తెల్లని వస్తువగు చక్కెరతో నేమి ప్రయోజనము ? ఇట్లు అధరబింబమును ముద్దిడగోరి మాట్లాడుచున్నరాగికి, యాతని యభిలాషయొక్క నెపముచే దొండపండువంటి పెదవి గల్గిన యొకస్త్రీ తనపెదవిని పోలిన దొండపండు నొసంగినది. అత డొకవ్యాజముతో తన యధరబింబమును యాచింపగా, మఱియొకమిషతో దొండపండు నొసంగినదని యర్థము. ఆ దొండపండు ప్రియురాలి యధరబింబమునకుఁ బ్రతినిధియగుట వలన తన కిష్టమైనదని భావము ॥94॥

శ్లో. సమం యయో రిఙ్గితవాన్ వయస్యయో
స్తయో ర్విహాయోపహృతప్రతీఙ్గితాం,
అకారి నాకూత మవారి సా యయా
విదగ్ధయాఽరజ్ఞి తథైవ భావవిత్. 95

ప. వి:- సమం- యయోః-ఇఙ్గితవాన్- వయస్యయోః- తయోః- విహాయ-ఉపహృతప్రతీఙ్గితాం-అకారి-న-ఆకూతమ్-అవారి-సా-యయా-విదగ్ధయా - అరజ్ఞి-తథా-ఏవ-భావవిత్.

అర్థము. యయోః వయస్యయోః = ఏచెలికత్తెలయొక్క విషయమున, మమ = నాకు, యుగపత్ = ఏకకాలమున, ఇఙ్గితవాన్ = కటాక్షములు మున్నగు

సంజ్ఞలు గల్గిన, భావవిత్ = గూఢాభిప్రాయములనుఁ దెలిసిన, కశ్చిత్ = ఒకవిటుడు, తయోః = వారిఉవురిమధ్య, ఉపహృతప్రతీజ్గితాం; ఉపహృత = ఈయఁబడిన, ప్రతీజ్గితాం = ఆమె కిష్టమైన ఎదురుసంజ్ఞగల్గిన మొదటి చెలికత్తెను, విహాయ = వదలిపెట్టి, (జనసమాజమందు చెలికత్తెలయెదుట నేత్రములతో సంజ్ఞలు మున్నగువానినిఁ జేయుటవలన నీమె చాతుర్యము లేనిదని గ్రహించి యామెయందు, అనురాగమును వహింపక యామెను వదలివేసి యని యర్థము) యయా = ఏచతురురాలిచే, ఆకూతం = ఆమె యిష్టము నంగీకరించుటను సూచించునట్టి యెదురు ఇంగితము, నాఽకారి = చేయఁబడలేదోఁ (పెక్కుజనులయెదుట దానినిఁ జేసినచో వెల్లడియగునను భయముచే నధికమగు సిగ్గునొందుటవల్ల నని యర్థము.) కిన్తు = కాని, సా = మొదటిచెలికత్తె, అవారి = వారింపఁ బడినదో, అనగా నిత డీమెయందు విరక్తుఁడు, నాయెడ ననురక్తుఁడు కాన నీమె యెట్లు నాప్రియునిగూర్చి యిజ్గితమును ననగాఁ బ్రణయసూచకమగు సంజ్ఞను చేయునని సవతితనమువలని యసూయచే, జనసమక్షమున నిజ్గితాదులనుఁ జేయుట యనుచిత మను నెపముచే రెండవచెలికత్తెచే యామె యిజ్గితాది చేష్టలవలన నివారింపఁబడినదని యర్థము. కాన, తయైవ = రెండవచెలికత్తెయగు, విదగ్ధయా = నేర్పరిచేతనే, అరఙ్జి = రంజిల్లి యాకర్షింపఁబడెనని యర్థము. రెండవచెలికత్తెయొక్క యట్టి గూఢభావాదులను చూచి సంతుష్టుడై యా విటు డామెయందే యనురక్తుడాయెనని భావము. దీనివలె మొదటి చెలికత్తెకంటెను, రెండవ చెలికత్తె గంభీరురా లనియు నతడును భావములను గ్రహింప శక్తుడనియు నందువల్ల నిది యుక్తమనియు సూచితము.

సమాసములు :

ఇజ్గితవాన్ - ఇజ్గిత మస్య అస్తీతి = ఇజ్గితవాన్.
ఉపహృతప్రతీజ్గితాం - ప్రతి ఇజ్గితం = ప్రతీజ్గితం, ఉపహృతం, ప్రతీజ్గితం యయా సా = ఉపహృతప్రతీజ్గితా, తాం = ఉపహృతప్రతీజ్గితాం.
భావవిత్ - భావం వేత్తీతి = భావవిత్,

భావము :

ఒక విటుఁడు ఇద్దఱి చెలికత్తెల విషయమున నొక్క కాలమునందే కన్నులతోటి సంజ్ఞలను చేయుచు వారి గూఢాభిప్రాయముల తెలియఁగల్గిన నేర్పరిగా నుండెను. ఆ యిద్దఱు చెలికత్తెలలో మొదటి చెలికత్తె జనసమాజమున జెలికత్తెలయెదుట కన్నులతోటి సంజ్ఞలనుఁ జేయరాదను నంశమునుఁ దెలియక విటునికి ప్రతిసంజ్ఞను, అనగా నతఁడు సంజ్ఞ చేయగా దానికి బదులుగా తన సంజ్ఞను నచ్చటి చెలికత్తెల సమక్షమునఁ జేసినది. అందు వలన నామె చాతుర్యము లేనిదని గ్రహించి యామెపై నతడు అనురాగమును వహింపక విరక్తుఁ డాయెను. రెండవ చెలికత్తె చాతుర్యముకలది యగుట వలన జనసమక్షమున నా యువకునకు ప్రతిసంజ్ఞనుఁ జేసినచో వెల్లడి యగునను భయమువలన సిగ్గుపడి యూరకయుండినది. కాని, ఆమె మొదటి చెలికత్తెను విటునిఁగూర్చి సంజ్ఞలనుఁ జేయనీయక యడ్డగించినది. ఏలయనగా యా విటు డామె చతురురాలు కాదని యామెపై విరక్తి వహించి రెండవ చెలికత్తె యగు తనపై ననురాగము వహించియున్నాడు. కావున నతని కీమె, కనులతోటి సంజ్ఞలను చేయుట యనుచితమని సవతితనమువలని యసూయను వహించినదై, జనసమక్షమున నిఙ్గితాదులనుఁ జేయుట యుచితముకాదను నెపముచే రెండవది యగు నీమె యామెను నిఙ్గితాదిచేష్టలనుండి వారించినది. అట్టి నేర్పరియగు రెండవ చెలికత్తెచే నావిటుడు రంజిల్లఁజేయబడి యాకర్షింపఁబడినాడు. రెండవ చెలికత్తె లోని యట్టి చాతుర్యమునుఁ గాంచి యావిటు డామెయందే యనురక్తుఁ డాయెననియు, నా రెండవ చెలికత్తె గంభీరురాలనియు, విదగ్ధ యనియు నావిటుఁడు చక్కటి భావజ్ఞుడనియు భావము. ॥95॥

శ్లో. సఖీం ప్రతి స్మాహ యువేఙ్గితేక్షిణీ
క్రమేణ తేఽయం క్షమతే న దిత్సతాం,
విలోమతద్వ్యఞ్జన మర్ప్యతే త్వయా
వరం కిమస్మై న నితాన్తమర్థినే. 96

ప.వి. సఖీం-ప్రతి-స్మ-ఆహ-యువేఙ్గితేక్షిణీ- క్రమేణ-తే-అయం-క్షమతే-న-దిత్సతాం- విలోమ- తత్- వ్యఞ్జనం-అర్ప్యతే- త్వయా- వరం- కిమ్-అస్మై-న-నితాన్తమ్-అర్థినే.

అర్థము: యువేఙ్గితేక్షిణీ; యువ=యువకులయొక్క, ఇఙ్గిత=అభిప్రాయమును ననగా యువాభిప్రాయమును సూచించునట్టి నేత్రసంజ్ఞలు మున్నగు చేష్టలను, ఈక్షిణీ=చూచునట్టి, ఒక యువతి, సఖీం ప్రతి=పరివేషణము చేయుచున్న చెలికత్తెను గూర్చి, ఆహ స్మ=పలికెను, ఏమనగా-అయం= ఈయువకుఁడు, తే=నీకు సంబంధించిన, క్రమేణ=పారంపర్యముగా, దిత్సతాం=పరివేషణము అనగా వడ్డించుటలోని కోరికను, న క్షమతే= సహింపడు. అనగా ఒక వస్తువును వడ్డించినపిదప నింకొకదానిని వడ్డించుట యను క్రమమువలని యాలస్యమును సహింపఁడని యర్థము. అతః= ఇందువలన, త్వయా=నీచే, నితాంతం=మిక్కిలి, అర్థినే=సాధకమును వడ్డింపగోరుచున్న, అస్మై=ఈ యువకునికొఱకు, వరం=శ్రేష్ఠమైన వ్యఞ్జనం=సాధకమును, విలోమ యథా=క్రమముతో నిమిత్తము లేకుండ, కిమ్=ఏల, న అర్ప్యతే=వడ్డింపఁబడదు? అయం=ఈ యువ కుఁడు, క్రమేణ=క్రమముగా, అనగా ఆలింగనము, స్తనమర్దనము, చుమ్బనము, మున్నగు వ్యాపారక్రమముచే, దిత్సతాం=మైథునముఁగూర్చి వరాఙ్గము నొసంగుటకైన కోరికను ననగా నందలి విలమ్బమును, న క్షమతే=ఓర్వఁడు, అతః=ఇందువలన, త్వయా=నీచే, విలోమ=రోమము లేని, వరం=శ్రేష్ఠమైన, వ్యఞ్జనం=స్త్రీ చిహ్నమగు నవయవము, నితాన్తం =అధికముగా; అర్థినే=యాచించు నీవిటునకు, కిం=ఏల, న అర్ప్యతే= ఈయఁబడదు? కావున శీఘ్రముగా నిమ్ము.

వి :- ఇచ్చట విలోమశబ్దము క్రమాభావమును, రోమరాహిత్యమును, వ్యఞ్జన శబ్దము భోజన సాధకమును, స్త్రీ చిహ్నమగు నవయవమును శ్లేషచే చెప్పుటవలన శ్లేషాలఙ్కారము. రెండర్థములును ప్రకృతము లగుటవలనఁ బ్రకృతశ్లేష.

సమాసములు :

యువేఙ్గితేక్షిణీ - యూనః ఇఙ్గితం = యువేఙ్గితం, యువేఙ్గిత మీక్షత ఇతి = యువేఙ్గితేక్షిణీ.

భావము :

ఒక యువతి అచ్చటి యువకుల యభిప్రాయములను సూచించునట్టి కడ కన్నులు మున్నగువాని సంజ్ఞల గ్రహించుచున్నదై యా భోజనపఙ్క్తియందు వడ్డించునట్టి చెలికత్తెను గూర్చి యిట్లు చెప్పఁ దొడగెను - "ఓ చెలీ! యీ యువకుఁడు నీవు ఒక వ్యఞ్జనము తర్వాత, మఱియొక వ్యఞ్జనము క్రమముగా చేయు వడ్డెన పద్ధతిని సహించుటలేదు. ఏలయనగా నా పద్ధతివలన మిక్కిలి ఆల స్యము కలుగుచున్నది. ఈ యాలస్యము నతడు సహింపలేకయున్నాడు. కావున నట్లు తొందరపడువానికి వరమైన అనగా శ్రేష్ఠమైన వ్యఞ్జనమును అనగా భోజన సాధకమును విలోమముగా అనగా క్రమమును తప్పించి యేల వడ్డింపరాదు ? కానఁ దొందరపడువానికి శీఘ్రముగా వడ్డింప వలయునని మిషతో చెప్పుచున్నది. అర్థాన్తరము :- ఇతఁడు వరుసగా నాలిఙ్గనము, కుచమర్దనము, చుమ్బనము మున్నగు వ్యాపారత్రయముతో మైథునమునకై నీ వరవ్యఞ్జనమును, ననగా వర=శ్రేష్ఠమైన వ్యఞ్జనమును=స్త్రీ జాతికి చిహ్నమైన యవయవమును ననగా వరాఙ్గమును నీవు ఇచ్చునట్టి కోరికను సహింపఁడు. కాన నీవు విలోమ=రోమ రహితముగా చేసి యా వరాఙ్గమును నధికముగాఁ గోరుచున్న యీ యువకున కేల యీయవు. శీఘ్రముగా దానిని వాని కొసంగుము. అని భోజన పదార్థములోని శ్రేష్ఠమైన వ్యఞ్జనము నొసంగు మను వ్యాజముతో స్త్రీయొక్క యవయవపరమగు నర్థము ద్యోతితమగునట్లు తన చెలికత్తె చెప్పినదని యాశయము ॥96॥

శ్లో. సమాప్తిలిప్స్యేవ భుజిక్రియావిధే
ర్దలోదరం వర్తులయాఽఽలయాకృతమ్ ।
అలఙ్కృతం క్షీరవటైస్తదాశ్రితాం
రరాజ పాకార్పితగైరికశ్రియా. 97

ప. వి:- సమాప్తిలిప్స్యా-ఇవ - భుజిక్రియావిధేః-దలోదరం-వర్తులయా-ఆలయా కృతం-అలఙ్కృతం-క్షీరవటైః-తదా-ఆశ్రితాం-రరాజ-పాకార్పిత గైరిక శ్రియా.

అర్థము :- తదా = ఆకాలమునందు భుజించుచున్న వర పక్షమునకుఁ జెందిన జనుల యొక్క, దలోదరం, దల=అరటియాకు మున్నగు విస్తరాకుల యొక్క, ఉదరం=మధ్యభాగము, పాకార్పిత గైరిక శ్రియా; పాక= పెక్కు విధములగు సంస్కారకములగు ద్రవ్యములను పాకము చేయుట వలన, అర్పిత=ఏర్పడిన, గైరిక=పర్వతములయందుఁ గల్గిన నెఱ్ఱటి ధాతువుయొక్క కాంతివంటి కాంతి గల్గిన, అనగా పాకము చేయబడిన పదార్థములను వడ్డించుటచే నెఱ్ఱఁదనమునుఁ బొందినవియును(తథా=అట్లే) వర్తులయా=గుండ్రముగులైన, క్షీరవటైః=పాలలో వండఁబడిన మినప వడియములచే, అఃజ్కృతం=శోభింపబడినదై, పక్షాన్తరమున :- పాకార్పితగైరిక శ్రియా; పాక=వంటయందు, ఎఱ్ఱటిరంగును గల్గించుటకై అర్పిత = ఉంచబడిన, గైరిక = ఎఱ్ఱనివన్నెగల రంగువస్తువుచే, శ్రియా=రక్తకాన్తి గల్గిన, తథా=అట్లు, వర్తులయా=గుండ్రమైనట్టి, భుజిక్రియావిధేః; భుజిక్రియా = భుజిధాత్వర్థమైన భోజనముయొక్క, విధేః = ఆచరణకు, సమాప్తిలిప్యా ఇవ; సమాప్తి = సమాప్తిని సూచించు, లిప్యా ఇవ= అక్షరవిశేషమును ఉంచుటచే, ఆలయీకృతం= స్థానముగాఁ జేసుకొనఁబడిన, అనగా నావిధముగా నెఱ్ఱటి యక్షరపు గుర్తుగాఁ జేయఁబడిన, దలోదరమివ; దల=అక్షరములను వ్రాయుట కుపయుక్తములైన తాలపత్రాదులయొక్క, ఉదరమివ=మధ్యభాగము వలె, రరాజ = శోభించినది, ఆ రక్తవర్ణపు వడియములను వడ్డించిన పిదపనే వరపక్షపుజనులకు నితరవ్యఞ్జనములను దినుటయందు ప్రవృత్తి యాగిపోయినది. ఏలయనగా నితరవ్యంజనము లంతరుచియుక్తములుగా లేవని యర్థము.

సమాసములు :

సమాప్తిలిప్యా - సమాప్తేః లిపిః=సమాప్తిలిపిః, తయా=సమాప్తి లిప్యా.
భుజిక్రియావిధేః- భుజి రితి క్రియా = భుజిక్రియా, భుజిక్రియాయాః విధిః=భుజిక్రియావిధిః, తస్య=భుజిక్రియావిధేః.
దలోదరం- దలస్య ఉదరం=దలోదరం.

అర్థము:- హే విధాతః = ఓ బ్రహ్మ! త్వయా = నీచేత, అమ్బు = ఉదకము, అమృతం = అమృతమని పేరుగలదిగను, జీవనం = జీవనమను పేరు గలదిగను, యత్ = ఎందువలన, అకారి = చేయఁబడినదో, తత్ = ఆ రెండు కార్యములును, సాధు = చక్కఁగా, కృతం = చేయఁబడినది, ఉదకము, అమృతముతో సమానమైన రసము గల్గినందువలనను, జీవన మునకు సాధనమైనందువలనను నా రెండు పేరులును దానికి సార్థకము లైనవని భావము. తు = కాని, ఇదం = ఈ యుదకము, సర్వతోముఖం; సర్వతః = అంతట ప్రవాహరూపములగు ముఖములు గలదిగా సర్వతో ముఖమను పేరుగలదిగా, వృథైవ = వ్యర్థముగనే, ఆరంభి = చేయఁ బడినది. పేయమనగా పానము చేయఁదగిన వస్తువునకు పేరు. దానికి ముఖము ఆవసరము లేదు గదా. అప్పుడు ముఖపదము దానిపేరుతో నుండుట వ్యర్థము. (అతః = ఇందువలన) ఇదంపిబః; అస్య అంబునః = ఈ యుదకమును. పిబతీతి = త్రాగునని ఇదంపిబః = జలమును త్రాగు మనము మున్నగువారమనియు, తథా = అట్లే, సర్వతోముఖః, సర్వతః = అన్ని స్థానముల యందు ముఖము గల్గిన వారమనియు (సర్వతః ముఖాని యస్య సః), అని కర్తుం = చేయుటకు, తవ = నీకు, ఉచితః = తగినది. నీరు త్రాగువారికి బహుముఖము లున్నయెడల వారికి, తృప్తి కలుగు నంతవరకును నీరు త్రాగుట సంభవించును. కాని ఒక ముఖ ముతో నది సంభవింపదు కావున వారికే సర్వతోముఖత్వ ముండుట యుచితమని యాశయము. కాని ప్రకృతము పేయమైన జలమునకు జలమునకు సర్వతోముఖమని ముఖశబ్దఘటితమైన పేరుంచుట వ్యర్థ మని యర్థము.

సమాసములు ;

సర్వతోముఖం-సర్వతః ముఖాని యస్య తత్ = సర్వతోముఖం.

భావము :

ఓ విధాతా ! నీవు ఉదకమునకు, అమృతము, జీవనము, అను పేర్లను బెట్టుట సముచితమే. ఏలయనగా నుదకము అమృతముతో

సమానమగు రుచినిఁ గల్గియున్నది. ప్రాణములను నిలుపుటకు సాధనమునై యున్నది. కాన నమృత మనియు, జీవన మనియు, పేర్లను నట్టి యుదకమునకుఁ బెట్టుట సముచితమే గాని సర్వతోముఖమను పేరును దాని కుంచుట వ్యర్థము. ఏల యనగా నది యుదకమునకు సార్థకము గాదు. పేయ మైన వస్తువునకు ననగాఁ ద్రాగఁబడు వస్తువునకు ముఖ మెందు కవసరము? కాని త్రాగు వ్యక్తికి ముఖ మవసరము. కాని యవి త్రాగునవి కాకపోయినను **సర్వతో ముఖ** మను పేరుబెట్టుట వ్యర్థమే యైనది. కాన జలముఁ ద్రాగునట్టి ప్రాణులకే 'సర్వతోముఖ' మని 'సర్వతః ముఖాని యస్య సః' అను వ్యుత్పత్తి ననుస రించి శరీరమంతట ముఖములుగలదిగ పేరుంచుట తగినది. నీరు త్రాగునట్టివారికి పెక్కుముఖము లున్నచో, తృప్తి కలుగునంతవరకును నీటినిఁ ద్రాగుట సంభ వించును కాని యొక ముఖ మున్నచో తృప్తిగా నీటినిఁ ద్రాగుట కష్టము. కాన పానము చేయునట్టివారికే సర్వతోముఖమని పేరుంచుట తగినదని యర్థము. అట్లున్నచో మధురజలముల నొక ముఖముతో, శీతలజలములను మఱియొక ముఖముతో త్రాగుట కవకాశ ముండెడిది. ఆ విధముగా నీజలమునుఁ త్రాగు మనవంటి జనమునకు ఇదంపిబః అనగా ఇదం = ఈ నీటిని, పిబతీతి = పిబః అనగా జలపాయి యను పేరెట్లు సరిపడునో అట్లే సర్వతః ముఖాని యస్య సః యని మనకు పేరుంచియున్నచో నాపేరును తగియుండెడిదని భావము. ॥90॥

శ్లో. సరోజకోశాభినయేన పాణినా
స్థితేఽపి కూరే ముహురేవ యాచతే,
సఖి!త్వ మస్మై వితర త్వ మిత్యుభే
మిథో న వాదాత్ దదతుః కిలౌదనమ్. 91

ప.వి: సరోజకోశాభినయేన-పాణినా-స్థితే-అపి-కూరే-ముహుః-ఏవ-యాచతే-సఖి-త్వమ్-అస్మై-వితర-త్వమ్-ఇతి-ఉభే-మిథః-న-వాదాత్-దదతుః-కిల-ఓదనం.

అర్థము: కూరే = అన్నము, స్థితేఽపి = ఉన్నను, అనగా భోజన పాత్రమందు, అన్నమున్నను, సరోజకోశాభినయేన; సరోజ = పద్మముయొక్క, కోశ =

మొగ్గను, అభినయ=అనుకరించుట గల్గిన అనగా తామరపూవుమొగ్గ ననుకరించుచు నామెయొక్క స్తనములను, బట్టుటలోని యభిలాషను సూచించు, పాణినా=హస్తముచే, ముహుః=పలుమాఱులు, యాచతే= యాచించుచున్న యువకునికై, హేసఖి!=ఓ చెలికత్తియా, త్వం=నీవు, అస్మై=యాచించుచున్న యువకునకు, వితర=అన్నమును వడ్డించుము. అని చెప్పగా రెండవ స్త్రీయు, త్వం=నీవు, వితర వడ్డించుము. ఇతి= ఈ విధముగా, ఉభే=ఇద్దఱుస్త్రీలును, మిథః=ఒండొరులు, వివాదాత్= వివాదపడుటవలన, ఓదనం=అన్నమును, న దదతుః కిం=వడ్డించలేదు అతఁడు చేసిన పని జనులలో పరిహాసకరముగా నుండుటచే నొక్కతెయు దాని నంగీకరింపలేదని యర్థము.

సమాసములు :

సరోజకోశాభినయేన—సరోజస్యకోశః=సరోజ కోశః, సరోజకోశస్య అభినయః=సరోజకోశాభినయః, తేన=సరోజకోశాభినయేన.

భావము :

ఒక యువకుఁ డన్నము భోజనపాత్రయం దున్నను తామరమొగ్గ ననుకరించుచు, యామెయొక్క స్తనములనుఁ బట్టుటకై తన యభిలాషను సూచించుచున్న తనహస్తముచే, మాటిమాటికి నన్నమును వడ్డింపఁ గోరుచుండెను. అప్పుడిద్దఱి చెలికత్తెలలో నొక్కతె మఱియొక్కతెనుఁ బిలచి 'చెలీ! నీవతని కన్నము వడ్డింపు'మని చెప్పగా నప్పుడు ఆమె 'నీవే వడ్డింపు'మని చెప్పగా నొండొరులును వివాదపడి యొకరును వడ్డింపలేదు. ఏలయనగా నాయువకుఁడు చేయు పని జనులలో పరిహాసముగ నుండుటనుఁ జూచి యొక్కతెయు వడ్డించుటకు ముందుకు రాలేదని భావము ॥90॥

శ్లో. ఇయం కియచ్చారుకుచేతి పశ్యతే
ప్రయఃప్రదాయా హృదయం సమావృతం,
ధ్రువం మనోజ్ఞా వ్యతర ద్వ్యదుత్తరం
మిషేణ భృఙ్గారధృతేః కరద్వయీ. 91

ప. వి. ఇయం-కియచ్చారుకుచా-ఇతి-పశ్యతే - పయఃప్రదాయాః - హృదయం-సమావృతం-ధ్రువం-మనోజ్ఞా-వ్యతరత్-యత్ - ఉత్తరం - మిషేణ - భృఙ్గారధృతేః-కరద్వయీ.

అర్థము: ఇయం = ఈ యువతి, కియచ్చారుకుచా; కియత్ = ఎంత పరిమితితోఁ గూడిన, చారు = అందముగల, కుచా = చనుదోయితో నొప్పుచున్నది! ఇతి = ఈ విధముగా (విచారించి), పయఃప్రదాయాః = ఉదకము నొసంగుచున్న యువతియొక్క, సమావృతం = వస్త్రముతో గప్ప బడిన, హృదయం = వక్షఃస్థలమును, పశ్యతే = చూచుచున్న అనగా చనుదోయిపరిమితినిఁ దెలిసికొనఁగోరిన విటునకు, కరద్వయీ = ఆమె యొక్క చేతులజంట, భృంగారధృతేః = స్వర్ణమయమగు జలపాత్రమును పట్టుట యొక్క, మిషేణ = వ్యాజముచే, యత్ = ఏ, ఉత్తరం = జవాబును, అనగా నా చనుదోయి యీ స్వర్ణమయమగు పాత్రయొక్క పరిమితిగలదియని జవాబును, వ్యతరత్ = ఇచ్చినది, తేన = దానిచే, ధ్రువం = నిశ్చయముగా, కరద్వయీ = ఈ చేతులజంట, మనోజ్ఞా = పరాభిప్రాయమునుఁ దెలియసమర్థమైనదని యర్థము.

వి పరుని యాశయము తెలిసికొనుట ప్రాణిధర్మము కాని యప్రాణిధర్మము కాదు. ప్రశ్నోత్తరముల నిచ్చుటయు ప్రాణిధర్మమే కాని యప్రాణిధర్మము కాదు. ఈరెంటిని అచేతనమైన హస్తములయందుఁ భావించుటవలన నుత్ప్రేక్షాలఙ్కారము. వ్యఞ్జకమగు ధ్రువశబ్దమునుఁ బ్రయోగించుటవలన నది వాచ్యము.

సమాసములు ;

కియచ్చారుకుచా-కియన్తౌ, చారూ కుచౌ యస్యాః సా = కియచ్చారుకుచా.

పయఃప్రదాయాః - ప్రయః ప్రదదాతీతి = పయఃప్రదా, తస్యాః = పయఃప్రదాయాః.

భృఙ్గారధృతేః - భృఙ్గారస్య ధృతిః = భృఙ్గారధృతిః, తస్యాః = భృఙ్గారధృతేః

కరద్వయీ - కరయోః ద్వయీ = కరద్వయీ.

భావము :

ఒక యువకుఁడు, జలమును పోయునట్టియొక యువతి యొక్క వస్త్రముతోఁ గప్పఁబడిన వక్షఃస్థలమును జూచి, యీామెయొక్క చనుదోయి ఎంత పెద్దదో? ఎంత మనోహరమో ? అని దెలియఁగోరి చూచుచుండగా నామె చేతులజంటతో స్వర్ణ పాత్రనుఁ బట్టుట యను నెపముచే, నామె స్తనము లాపాత్రయొక్క పరిమితినిఁ గల్గి దాని స్వర్ణచ్ఛాయతో మనోహరముగా నొప్పుచున్నవని యుత్తర మిచ్చినదని భావింపఁబడినది. అనగా నామె యాతని యాశయమును గ్రహించినదై, తన చేతులలో స్వర్ణపాత్రనుఁ బట్టినది. అందువలన నాచేతులు నామె చనుదోయి స్వర్ణ పాత్రయొక్క కొలతనుఁ గాంతిని గల్గినదని సూచించినవని భావము ॥91॥

శ్లో. అమీభి రాకణ్ఠ మభోజి తద్గృహే
తుషారధారామృదితేవ శర్కరా
వాహద్విషద్బష్కయణీపయఃస్రుతం
సుధాహ్రదాత్ పఙ్క మివోద్ధృతం దధి. 92

ప. వి. అమీభిః - ఆకణ్ఠమ్ - అభోజి - తద్గృహే - తుషారధారామృదితా - ఇవ - శర్కరా-వాహద్విషద్బష్కయణీపయఃస్రుతం-సుధాహ్రదాత్ - పఙ్కమ్ - ఇవ ఉద్ధృతం - దధి.

అర్థము: అమీభిః=వరునికి సంబంధించినబంధువులచే, తద్గృహే=ఆభీమరాజునింట, తుషారధారామృదితా; తుషారధారా=మంచుయొక్క ధారచే, మృదితా= మర్దింపబడిన, శర్కరా ఇవ=కలకండవలె రుచిగల్గినదియుఁ దెల్లనైనది యునై, సుధాహ్రదాత్=అమృతంపుకొలనునుండి, ఉద్ధృతం=ఎత్తఁబడిన, పఙ్కమివ=అమృతంపు బురదయో యనునట్లున్న, వాహద్విషద్బష్కయణీపయఃస్రుతం; వాహ = గుఱ్ఱమును, ద్విషత్=ద్వేషించునట్టి, బష్కయణీ=చాలకాలమునకు ముందు నీనినట్టి బఱ్ఱెయొక్క, పయః= పాలనుండి, స్రుతం=ఉత్పన్నమైన, దధి=పెరుగు, ఆకణ్ఠం = కుత్తుకవఱకును, అభోజి=తినబడినది.

సమాసములు :

ఆకణ్ఠమ్—కణ్ఠ మభివ్యాప్య=ఆకణ్ఠం.
తుషారధారామృదితా-తుషారస్య ధారా=తుషారధారా, తుషారధారయా మృదితా-తుషారధారామృదితా.
వాహద్విషద్భష్కయణీపయః|స్రుతం-వాహస్య ద్విష స్త్రీ=వాహద్విష స్త్రీ, వాహద్విష స్త్రీ చ సా బష్కయణీ చ=వాహద్విషత్బష్కయణీ, వాహద్విషద్బష్కయణ్యాః పయః, వాహద్విషద్బష్కయణీపయః, వాహ ద్విషద్బష్కయణీపయసః |స్రుతం = వాహద్విషద్బష్కయణీపయ |స్స్రుతం, తత్=వాహద్విషద్బష్కయణీపయః|స్రుతం.

భావము :

ఈ వరునికి సంబంధించిన బంధువు లా భీమసేనుని గృహమందు మంచులో తడిపి మర్దించిన కలకండవలె మధురమైనట్టిదియు, ధవళమునైనట్టి దియు, నమృతంపు కొలనునుండి యెత్తిన యమృతపు టడుసా? యని భావింపఁ దగినదియునగు చాలకాలమునకు ముందే యీనిన బఱ్ఱెపాలతో నిర్మింపఁబడిన పెరుగును గొంతువఱకును దినిరి ॥92॥

శ్లో. తద న్త ర న్తః సుచిరస్య బిందుభిః
కరమ్బితం కల్పయతా జగత్కృతా,
ఇత స్తతః స్పష్ట మచోరి మాయినా
నిరీక్ష్య తృష్ణాచలజిహ్వతాభృతా. 93

ప. వి. తత్-అంతః-అంతః-సుషిరస్య-బిందుభిః-కరమ్బితం- కల్పయితా జగత్కృతా-ఇతః-తతః-స్పష్టమ్-అచోరి-మాయినా - నిరీక్ష్య - తృష్ణాచల జిహ్వతాభృతా.

అర్థము: నిరీక్ష్య=సృష్టియొక్క |ప్రారంభమునందు, తాను సృజించిన పెరుగును చూచి, తృష్ణాచలజిహ్వతాభృతా; తృష్ణా = ఆశచే, అనగా

పెరుగన్నమును దినవలయునను గోరికచే, చల=చఞ్చలమైన, జిహ్వాతా =నాలుకను కల్గియుండుటను, భృతా=ధరించిన యనగా పెరుగుపై మిక్కిలి యాశగల్గిన, మాయినా = తన జిహ్వాచాపల్యముచే వంచించుట యందు నేర్పుగల్గిన, అథవా = లేదా, చూచువారలయొక్క దృష్టిని వంచించుటయందు సామర్థ్యముగల్గిన, జగత్కృతా = సృష్టికర్తయగు బ్రహ్మచే, తత్ = ఆపెరుగును, అంతరంతః = మధ్యమధ్య, సుషిరస్య = రన్ధ్రముయొక్క, బిన్దుభిః = మండలములచే, ననగా గుండ్రములగు రంధ్రములచే, కరమ్బితం=మిలితమైనదిగా, కల్పయతా సతా=రచియించువానిచే, స్పష్టం=స్ఫుటముగా, అచోరి=ఆపెరుఁగు అపహరింపఁబడినది. నురుసుతో కూడినపాలు పెరుగుగా మారునపుడు, అందు రంధ్రము లేర్పడును. ఆ రంధ్రములు, జనుల కంటికిఁ గనఁబడకుండ అందలి పెరుగుయొక్క సారము తినుటకై యపహరింపబడినది. కానిచో, నిటు నటు పెరుగునం దక్కడక్కడ రంధ్రము లెట్లు కనబడును? కాన బ్రహ్మనే యాకర్షించినట్టి యాగేదె పెరుగు సామాన్యజనుల నాకర్షించుట యెంత సులభమని యభిప్రాయము.

సమాసములు :

జగత్కృతా- జగత్ కరోతీతి=జగత్కృత్, తేన = జగత్కృతా.
తృష్ణాచలజిహ్వాతాభృతా - తృష్ణయా చలా = తృష్ణాచలా, తృష్ణాచలా జిహ్వా యస్య సః = తృష్ణాచలజిహ్వః, తృష్ణాచలజిహ్వస్య భావః=తృష్ణాచలజిహ్వతా, తృష్ణాచలజిహ్వతాం బిభర్తీతి=తృష్ణాచలజిహ్వతాభృత్, తేన=తృష్ణాచలజిహ్వతాభృతా.

భావము :

ఆ వివాహభోజనపఙ్క్తిలో పెరుగు తేఁబడినది. ఆ పెరుగులో నందందు గుండ్రపు రంధ్రము లున్నవి. నురుపుతోఁ గూడిన పాలను దోడఁ బెట్టినచో దానివలన నేర్పడు పెరుగులో గుండ్రపు రంధ్రములు వచ్చుట సహజము. కాని

యిక్కడ నారంధ్రములు బ్రహ్మ తా సృజించిన పెరుగులోని సారమును రుచి జూచుటకై యట్టి ప్రేక్షకుల దృష్టులను మఱుగుపఱచి యపహరించుటచే నేర్పడిన రంధ్రములుగా నుత్ప్రేక్షింపఁబడినవి. అనగా నాపంక్తియందలి పెరుగన్నపు వాసనవలన బ్రహ్మజిహ్వకు, దానిని దినవలయునని యాశ యేర్పడగా నత డాపెరుగు సారభాగములను జనుల జన్నులనుఁ గప్పి అపహరించెననియు, నాసారభాగముల నపహరించుటవలన నాపెరుగునందు రంధ్రము లేర్పడినవనియు భావింపఁబడినదని భావము॥93॥

శ్లో॥ దదాసి మే తన్న రుచేర్య దాస్పదం
న యత్ర రాగః సితయాఽపి కిం తయా,
ఇతీరిణే బిమ్బఫలం రుచిచ్ఛలా
దదాయి బిమ్బాధరయాఽరుణం చ తత్. 94

ప. వి. దదాసి-మే-తత్-న-రుచేః-యత్-ఆస్పదం-న-యత్ర-రాగః-సితయా - అపి-కిం-తయా-ఇతి-ఈరిణే-బిమ్బఫలం - రుచిచ్ఛలాత్ - అదాయి - బిమ్బాధరయా-అరుణం-చ-తత్.

అర్థము :- యత్ = ఏద్రవ్యము. రుచేః = అభిలాషకు, ఆస్పదం = స్థానమో లేక విషయమో, తత్ = దానిని, మే = నాకు, న దదాసి = ఈయవు; యత్ర = ఏద్రవ్యమునందు, రాగః = అభిలాష, న = లేదో, తయా = ఆ, సితయా = చక్కెరచేతను, కిం = ఏమి ప్రయోజనము. అనగా రక్త వస్తువునందు రాగము గలవానికి తెల్లని వస్తువుతో నేమి ప్రయోజనమని సూచితము. ఇతి = ఇట్లు. ఈరిణే = చెప్పుచున్న యనగా అధరబింబ మును ముద్దిడు గోరికచే నిట్లు సంభాషించుచున్న యనురక్తునకై, రుచిచ్ఛలాత్; రుచి = అభిలాషయొక్క, ఛలాత్ = వ్యాజము వలన, బింబాధరయా = దొండపండువంటి పెదవిగల స్త్రీచే, బింబఫలం = దొండ పండు, అనగా తన పెదవి పోలికను వహించిన పండు, అదాయి = ఈయబడినది. ఒక వ్యాజముతో నధరబింబమును కోరగా, మఱియొక వ్యాజముతో దొండపం డీయఁబడినదని యర్థము. ఆదొండపండు, అతని కిష్టమైనది. ఏల యనగా నది ప్రియురాలి యధరమునకు ప్రతినిధియైనది.

సమాసములు :

బింబఫలం — బింబమితి ఫలం = బింబఫలం
రుచిచ్ఛలాత్ — రుచేః ఛలం = రుచిచ్ఛలం, తస్మాత్ = రుచిచ్ఛలాత్,
బిమ్బాధరయా :- బిమ్బమివ అధరః యస్యాః సా = బిమ్బాధరా.
తయా = బిమ్బాధరయా.

భావము :

ఏ వస్తువు నాకిష్టమో దాని నీయవు. దేనియందు ననురాగము (ఎఱ్ఱదనము) అభిలాష లేదో అటువంటి యెఱ్ఱదనములేని తెల్లని చక్కెరచే నేమి ప్రయోజనము ? ఎఱ్ఱటివస్తువుసం దనురాగము గలవానికి తెల్లని వస్తువగు చక్కెరతో నేమి ప్రయోజనము ? ఇట్లు అధరబింబమును ముద్దిడగోరి మాట్లాడుచున్నరాగికి, యాతని యభిలాషయొక్క నెపముచే దొండపండువంటి పెదవి గల్గిన యొకస్త్రీ తనపెదవిని పోలిన దొండపండు నొసంగినది. అత డొకవ్యాజముతో తన యధరబింబమును యాచింపగా, మఱియొకమిషతో దొండపండు నొసంగినదని యర్థము. ఆ దొండపండు ప్రియురాలి యధరబింబమునకుఁ బ్రతినిధియగుట వలన తన కిష్టమైనదని భావము ॥94॥

శ్లో. సమం యయో రిఙ్గితవాన్ వయస్యయో
స్తయో ర్విహాయోపహృతప్రతీఙ్గితాం,
అకారి నాకూత మవారి సా యయా
విదగ్ధయాఽరజ్ఞి తథైవ భావవిత్. 95

ప. వి:- సమం- యయోః-ఇఙ్గితవాన్- వయస్యయోః- తయోః- విహాయ-ఉపహృతప్రతీఙ్గితాం-అకారి-న-ఆకూతమ్-అవారి-సా-యయా-విదగ్ధయా - అరజ్ఞి-తథా-ఏవ-భావవిత్.

అర్థము. యయోః వయస్యయోః = ఏచెలికత్తెలయొక్క విషయమున, మమ = నాకు, యుగపత్ = ఏకకాలమున, ఇఙ్గితవాన్ = కటాక్షములు మున్నగు

సంజ్ఞలు గల్గిన, భావవిత్ = గూఢాభిప్రాయములనుఁ దెలిసిన, కశ్చిత్ = ఒకవిటుడు, తయోః = వారిఉవురిమధ్య, ఉపహృతప్రతీజ్గితాం; ఉపహృత = ఈయఁబడిన, ప్రతీజ్గితాం = ఆమె కిష్టమైన ఎదురుసంజ్ఞగల్గిన మొదటి చెలికత్తెను, విహాయ = వదలిపెట్టి, (జనసమాజమందు చెలికత్తెలయెదుట నేత్రములతో సంజ్ఞలు మున్నగువానినిఁ జేయుటవలన నీమె చాతుర్యము లేనిదని గ్రహించి యామెయందు, అనురాగమును వహింపక యామెను వదలివేసి యని యర్థము) యయా = ఏచతురురాలిచే, ఆకూతం = ఆమె యిష్టము నంగీకరించుటను సూచించునట్టి యెదురు ఇంగితము, నాఽకారి = చేయఁబడలేదోఁ (పెక్కుజనులయెదుట దానినిఁ జేసినచో వెల్లడియగునను భయముచే నధికమగు సిగ్గునొందుటవల్ల నని యర్థము.) కిన్తు = కాని, సా = మొదటిచెలికత్తె, అవారి = వారింపఁబడినదో, అనగా నిత డీమెయందు విరక్తుఁడు, నాయెడ ననురక్తుఁడు కాన నీమె యెట్లు నాప్రియునిగూర్చి యిజ్గితమును ననగాఁ బ్రణయసూచకమగు సంజ్ఞను చేయునని సవతితనమువలని యసూయచే, జనసమక్షమున నిజ్గితాదులనుఁ జేయుట యనుచిత మను నెపముచే రెండవచెలికత్తెచే యామె యిజ్గితాది చేష్టలవలన నివారింపఁబడినదని యర్థము. కాన, తయైవ = రెండవచెలికత్తెయగు, విదగ్ధయా = నేర్పరిచేతనే, అరఞ్జి = రంజిల్లి యాకర్షింపఁబడెనని యర్థము. రెండవచెలికత్తెయొక్క యట్టి గూఢభావాదులను చూచి సంతుష్టుడై యా విటు డామెయందే యనురక్తుడాయెనని భావము. దీనివలె మొదటిచెలికత్తెకంటెను, రెండవ చెలికత్తె గంభీరురా లనియు నతడును భావములను గ్రహింప శక్తుడనియు నందువల్ల నిది యుక్తమనియు సూచితము.

సమాసములు :

ఇజ్గితవాన్ - ఇజ్గిత మస్య అస్తీతి = ఇజ్గితవాన్.
ఉపహృతప్రతీజ్గితాం - ప్రతి ఇజ్గితం = ప్రతీజ్గితం, ఉపహృతం, ప్రతీజ్గితం యయా సా = ఉపహృతప్రతీజ్గితా, తాం = ఉపహృతప్రతీజ్గితాం.
భావవిత్ - భావం వేత్తీతి = భావవిత్.

భావము :

ఒక విటుఁడు ఇద్దఱి చెలికత్తెల విషయమున నొక్క కాలమునందే కన్నులతోటి సంజ్ఞలను చేయుచు వారి గూఢాభిప్రాయముల తెలియఁగల్గిన నేర్పరిగా నుండెను. ఆ యిద్దఱు చెలికత్తెలలో మొదటి చెలికత్తె జనసమాజమున జెలికత్తెలయెదుట కన్నులతోటి సంజ్ఞలనుఁ జేయరాదను నంశమునుఁ దెలియక విటునికి ప్రతిసంజ్ఞను, అనగా నతఁడు సంజ్ఞ చేయగా దానికి బదులుగా తన సంజ్ఞను నచ్చటి చెలికత్తెల సమక్షమునఁ జేసినది. అందు వలన నామె చాతుర్యము లేనిదని గ్రహించి యామెపై నతడు అనురాగ మును వహింపక విరక్తుఁ డాయెను. రెండవ చెలికత్తె చాతుర్యముకలది యగుట వలన జనసమక్షమున నా యువకునకు ప్రతిసంజ్ఞనుఁ జేసినచో వెల్లడి యగునను భయమువలన సిగ్గుపడి యూరకయుండినది. కాని, ఆమె మొదటి చెలికత్తెను విటునిఁగూర్చి సంజ్ఞలనుఁ జేయనీయక యడ్డగించినది. ఏలయనగా యా విటు డామె చతురురాలు కాదని యామెపై విరక్తి వహించి రెండవ చెలికత్తె యగు తనపై ననురాగము వహించియున్నాడు. కావున నతని కీమె, కనులతోటి సంజ్ఞలను చేయుట యనుచితమని సవతితనమువలని యసూయను వహించినదై, జనసమక్షమున నిఙ్గితాదులనుఁ జేయుట యుచితముకాదను నెపముచే రెండవది యగు నీమె యామెను నిఙ్గితాదిచేష్టలనుండి వారించినది. అట్టి నేర్పరియగు రెండవ చెలికత్తెచే నావిటుడు రంజిల్లఁజేయబడి యాకర్షింపఁబడినాడు. రెండవ చెలికత్తె లోని యట్టి చాతుర్యమునుఁ గాంచి యావిటు డామెయందే యనురక్తుఁ డాయె ననియు, నా రెండవ చెలికత్తె గంభీరురాలనియు, విదగ్ధ యనియు నావిటుఁడు చక్కటి భావజ్ఞుడనియు భావము. ॥95॥

శ్లో. సఖీం ప్రతి స్మాహ యువేఙ్గితేక్షిణీ
క్రమేణ తేఽయం క్షమతే న దిత్సితాం,
విలోమతద్వ్యఞ్జన మర్ప్యతే త్వయా
వరం కిమస్మై న నితాన్తమర్థినే. 96

ప.వి. సఖీం-ప్రతి-స్మ-ఆహ-యువేఙ్గితేక్షిణీ- క్రమేణ-తే-అయం-క్షమతే-న-దిత్సితాం- విలోమ- తత్- వ్యఞ్జనం-అర్ప్యతే- త్వయా- వరం- కిమ్- అస్మై-న-నితాన్తమ్-అర్థినే.

అర్థము: యువేఙ్గివేక్షిణీ; యువ=యువకులయొక్క, ఇఙ్గిత=అభిప్రాయమును నసగా యువాభిప్రాయమును సూచించునట్టి నేత్రసంజ్ఞలు మున్నగు చేష్టలను, ఈక్షిణీ=చూచునట్టి, ఒక యువతి, సఖీం ప్రతి=పరివేషణము చేయుచున్న చెలికత్తెను(గూర్చి,ఆహ స్మ=పలికెను,ఏమనగా-అయం= ఈయువకు.డు, తే=నీకు సంబంధించిన, క్రమేణ=పారంపర్యముగా, దిత్సాతాం=పరివేషణము అనగా వడ్డించుటలోని కోరికను,న క్షమతే= సహింపడు. అనగా ఒక వస్తువును వడ్డించినపిదప నింకొకదానిని వడ్డించుట యను క్రమమువలని యాలస్యమును సహింప(డని యర్థము. అతః= ఇందువలన, త్వయా=నీచే, నితాంతం=మిక్కిలి, అర్థినే=సాధకమును వడ్డింపగోరుచున్న, అస్మై=ఈ యువకునికొఱకు, వరం=శ్రేష్ఠమైన వ్యఞ్జనం=సాధకమును, విలోమ యథా=క్రమముతో నిమిత్తము లేకుండ, కిమ్=ఏల,న అర్ప్యతే=వడ్డింప(బడదు? అయం=ఈ యువ కు(డు, క్రమేణ=క్రమముగా, అనగా ఆలింగనము, స్తనమర్దనము, చుమ్బనము,మున్నగు వ్యాపారక్రమముచే, దిత్సాతాం=మైథునము(గూర్చి వరాఙ్గము నొసంగుటకైన కోరికను ననగా నందలి విలమ్బమును, న క్షమతే=ఓర్వడు, అతః=ఇందువలన,త్వయా=నీచే, విలోమ=రోమము లేని, వరం=శ్రేష్ఠమైన,వ్యఞ్జనం=స్త్రీ చిహ్నమగు నవయవము, నితాన్తం =అధికముగా; అర్థినే=యాచించు నీవిటునకు, కిం=ఏల, న అర్ప్యతే= ఈయ(బడదు? కావున శీఘ్రముగా నిమ్ము.

వి :- ఇచ్చట విలోమశబ్దము క్రమాభావమును, రోమరాహిత్యమును, వ్యఞ్జన శబ్దము భోజన సాధకమును, స్త్రీ చిహ్నమగు నవయవమును శ్లేషచే చెప్పుటవలన శ్లేషాలఙ్కారము. రెండర్థములును ప్రకృతము లగుటవలన(ప్రకృతశ్లేష.

సమాసములు :

యువేఙ్గితేక్షిణీ - యూనః ఇఙ్గితం = యువేఙ్గితం, యువేఙ్గిత మీక్షత ఇతి= యువేఙ్గితేక్షిణీ.

భావము :

ఒక యువతి అచ్చటి యువకుల యభిప్రాయములను సూచించునట్టి కడ కన్నులు మున్నగువాని సంజ్ఞల గ్రహించుచున్నదై యా భోజనపఙ్క్తియందు వడ్డించునట్టి చెలికత్తెనుఁ గూర్చి యిట్లు చెప్పఁ దొడగెను - "ఓ చెలీ ! యీ యువకుఁడు నీవు ఒక వ్యఞ్జనము తర్వాత, మఱియొక వ్యఞ్జనము క్రమముగా చేయు వడ్డెన పద్ధతిని సహించుటలేదు. ఏలయనగా నా పద్ధతివలన మిక్కిలి ఆలస్యము కలుగుచున్నది. ఈ యాలస్యము నతడు సహింపలేకయున్నాడు. కావున నట్లు తొందరపడువానికి వరమైన అనగా శ్రేష్ఠమైన వ్యఞ్జనమును అనగా భోజన సాధకమును విలోమముగా అనగా క్రమమును తప్పించి యేల వడ్డింపరాదు ? కానఁ దొందరపడువానికి శీఘ్రముగా వడ్డింప వలయునని మిషతో చెప్పుచున్నది. అర్థాన్తరము :- ఇతఁడు వరుసగా నాలిఙ్గనము, కుచమర్దనము, చుమ్బనము మున్నగు వ్యాపారత్రయముతో మైథునమునకై నీ వరవ్యఞ్జనమును, ననగా వర=శ్రేష్ఠమైన వ్యఞ్జనమును=స్త్రీ జాతికి చిహ్నమైన యవయవమును ననగా వరాఙ్గమును నీవు ఇచ్చునట్టి కోరికను సహింపఁడు. కాన నీవు విలోమ=రోమ రహితముగా చేసి యా వరాఙ్గమును నధికముగాఁ గోరుచున్న యీ యువకున కేల యీయవు. శీఘ్రముగా దానిని వాని కొసంగుము. అని భోజన పదార్థములోని శ్రేష్ఠమైన వ్యఞ్జనము నొసంగు మను వ్యాజముతో స్త్రీయొక్క యవయవపరమగు నర్థము ద్యోతితమగునట్లు తన చెలికత్తెకు చెప్పినదని యాశయము ॥౯౬॥

శ్లో. సమాప్తిలిప్స్యేవ భుజిక్రియావిధే
ర్దలోదరం వర్తులయాఽఽలయాకృతమ్ ।
అలఙ్కృతం క్షీరవసైస్తదాశ్రితాం
రరాజ పాకార్పితగైరికశ్రియా. 97

ప. వి:- సమాప్తిలిప్స్యా-ఇవ - భుజిక్రియావిధేః-దలోదరం-వర్తులయా-ఆలయా కృతం-అలఙ్కృతం-క్షీరవసైః-తదా-ఆశ్రితాం-రరాజ-పాకార్పిత గైరిక శ్రియా.

అర్థము :- తదా = ఆకాలమునందు భుజించుచున్న వర పక్షమునకుఁ జెందిన జనుల యొక్క, దలోదరం, దల=అరటియాకు మున్నగు విస్తరాకుల యొక్క, ఉదరం=మధ్యభాగము, పాకార్పిత గైరిక శ్రియా; పాక= పెక్కు విధములగు సంస్కారకములగు ద్రవ్యములను పాకము చేయుట వలన, అర్పిత=ఏర్పడిన, గైరిక=పర్వతములయందుఁ గల్గిన నెఱ్ఱటి ధాతువుయొక్క కాంతివంటి కాంతి గల్గిన, అనగా పాకము చేయబడిన పదార్థములను వడ్డించుటచే నెఱ్ఱఁదనమునుఁ బొందినవియును(తథా=అట్లే) వర్తులయా=గుండ్రముగానైన, క్షీరవటైః=పాలలో వండఁబడిన మినప వడియములచే, అఃజ్కృతం=శోభింపబడినదై, పక్షాన్తరమున :- పాకా ర్పితగైరిక శ్రియా; పాక=వంటయందు, ఎఱ్ఱటిరంగును గల్గించుటకై అర్పిత = ఉంచబడిన, గైరిక = ఎఱ్ఱనివన్నెగల రంగువస్తువుచే, శ్రియా=రక్తకాన్తి గల్గిన, తథా=అట్లు, వర్తులయా=గుండ్రమైనట్టి, భుజిక్రియావిధేః; భుజిక్రియా = భుజిధాత్వర్థమైన భోజనముయొక్క, విధేః = ఆచరణకు, సమాప్తిలిప్యా ఇవ; సమాప్తి = సమాప్తిని సూచించు, లిప్యా ఇవ=అక్షరవిశేషమును ఉంచుటచే, ఆలయీకృతం= స్థానముగాఁ జేసుకొనఁబడిన, అనగా నావిధముగా నెఱ్ఱటి యక్షరపు గుర్తుగాఁ జేయఁబడిన, దలోదరమివ; దల=అక్షరములను వ్రాయుట కుపయుక్తములైన తాలపత్రాదులయొక్క, ఉదరమివ=మధ్యభాగము వలె, రరాజ = శోభించినది, ఆ రక్తవర్ణపు వడియములను వడ్డించిన పిదపనే వరపక్షపుజనులకు నితరవ్యఞ్జనములను దినుటయందు ప్రవృత్తి యాగిపోయినది. ఏలయనగా నితరవ్యంజనము లంతరుచియుక్తములుగా లేవని యర్థము.

సమాసములు :

సమాప్తిలిప్యా - సమాప్తేః లిపిః=సమాప్తిలిపిః, తయా=సమాప్తి లిప్యా.

భుజిక్రియావిధేః- భుజి రితి క్రియా = భుజిక్రియా, భుజిక్రియాయాః విధిః=భుజిక్రియావిధిః, తస్య=భుజిక్రియావిధేః.

దలోదరం- దలస్య ఉదరం=దలోదరం.

అలయీకృతమ్ - అనాలయః ఆలయః సమ్పద్యమానం కృతం=ఆలయీ కృతమ్.

పాకార్పితగైరికశ్రియా - పాకేన అర్పితా = పాకార్పితా, గైరికాణాం శ్రీః=గైరికశ్రీః, పాకార్పితా చ సా గైరికశ్రీశ్చ=పాకార్పితగైరిక శ్రీః, తయా=పాకార్పితగైరికశ్రియా.

క్షీరవటైః=క్షీరపక్వాః వటాః=క్షీరవటాః, తైః క్షీరవటైః

భావము :

ఆ భోజనసమయమునందు, భుజించువారికి నరటియాకులు మున్నుగునవి వేయబడినవి. అ యాకులమధ్య నానావిధములగు సంస్కారద్రవ్యములతో పాకము గావించుటవలన నెఱ్ఱనివన్నెగలవియు, గుండ్రములైనవియును, పాల యందు వండబడినవియునగు మినపవడియములు వడ్డింపఁబడినవి. వానిలో నెఱ్ఱ దనము వచ్చుటకై యెఱ్ఱటి గైరికధాతువు చేర్చబడియున్నది. తాలపత్రాది గ్రంథములయందు రచన ముగియునపుడు సమాప్తిని సూచించునట్టి గుండ్రపు టక్షరములు ॥౦।౦॥౦॥ అను నాకారములుగలవిగా వ్రాయబడు వాడుకగలదు. ఇక నీవిధములగు చిహ్నములు వ్రాయబడిన పిదప లిపి యాపివేయఁబడును. అట్లే యమితరుచిగల్గిన యెఱ్ఱనివడియములు ఆయరటియాకులయందు సమాప్తి సూచకములగు భక్ష్యములుగా నుండినవి. అది సమాప్తి సూచకములగు నక్షరము వలె గుండ్రముగా నుండుటవలన వీనిని తినుటచేతనే యితరభక్ష్యములపై గోరిక తొలగి భోజనసమాప్తిని సూచించునవిగా నుండెనని భావము. ॥97॥

శ్లో. చుచుమ్బ నోర్వీవలయోర్వశీం పరం
పురోఽధిపారి ప్రతిబిమ్బితం విటః,
పునః పునః పానక పానకైతవా
చ్చకార తచ్చుమ్బనచుఙ్కృతా న్యపి. 98

ప. వి:- చుచుమ్బ-న-ఉర్వీవలయోర్వశీం-పరం-పురః-అధిపారి-ప్రతిబిమ్బితం-విటః-పునః- పునః- పానకపానకైతవాత్- చకార-తచ్చుమ్బనచుఙ్కృతాని-అపి.

అర్థము :- విటః=ఒక కాముకుఁడు, పురః=ఎదుట, అధిపారి=జలపాత్రయందు, ప్రతిబిమ్బితాం=ప్రతిఫలించిన, ఉర్వీవలయోర్వశీం; ఉర్వీవలయ=భూవలయమునకు, ఊర్వశీం=అతి సౌందర్యముగల యొక స్త్రీని, పరం=కేవలము, చుచుమ్బ=ముద్దిడుకొనలేదు, కిన్తు=కాని, పునః పునః=పలుమాఱు, పానక పానకైతవాత్; పానక=మంచినీటిని, పాన=త్రాగుటయొక్క, కైతవాత్=నెపమువలన, తచ్చుమ్బనచుఙ్కృతాన్యపి-తత్=ఆ భూమండల మందలియూర్వశిని యనగా నాదివ్యసుందరిని, చుమ్బన=అధరపానము చేయుటవలన నేర్పడు, చుఙ్కృతాన్యపి=చుంకార ధ్వనులనుగూడ, చకార=చేసెను.

సమాసములు :

ఉర్వీవలయోర్వశీం - ఉర్వ్యాః వలయః=ఉర్వీవలయః, ఉర్వీవలయస్య ఊర్వశీ=ఉర్వీవలయోర్వశీ, తాం=ఉర్వీవలయోర్వశీం.

అధిపారి - పార్యామ్=అధిపారి.

పానకపానకైతవాత్ - పానకస్య పానం=పానకపానం, పానకపానస్య కైతవం=పానకపానకైతవం, తస్మాత్=పానకపాన కైతవాత్.

తచ్చుమ్బనచుఙ్కృతాని - తస్యాః చుమ్బనం=తచ్చుమ్బనం, తచ్చుమ్బనే చుఙ్కృతాని=తచ్చుమ్బన చుఙ్కృతాని, తాని=తచ్చుమ్బన చుఙ్కృతాని.

భావము :

కాముకుఁడొక్కఁడు, భోజనకాలమందు ముందున్న జల పాత్రయందు ప్రతిబింబించిన భూమండలమునకు ఊర్వశియా యనునట్లు దివ్యసౌందర్యముతో వెలయునట్టి యొక యువతిని కేవలము ముద్దు పెట్టుకొనలేదు. మఱేమనగా తడవ తడవకు మంచినీటినిఁ దెమ్మని చెప్పుచు, ఆ నీటఁ బ్రతిబింబించిన యా భూగోళపు టూర్వశి యొక్క యధరమునుఁ బానము చేయుట వలని చుఙ్కార ధ్వనులను, జేయుచుండెను ॥౭౭॥

ప. వి. కియత్-బహు-వ్యఞ్జనమ్-ఏతత్-అర్ప్యతే-మమ- ఇతి-తృప్తేః-వదతాం-పునః-పునః-అమూని- సఙ్ఖ్యాతుమ్- అసౌ-అఢౌకి-తైః- ఛలేన- తేషాం-కఠినీ-ఇవ-భూయసీ.

అర్థము: మమ=నాకు, ఏతత్=ఈ, వ్యఞ్జనం=వ్యఞ్జనము, కియత్=ఎంత, బహు=అధికముగా, అర్ప్యతే=వడ్డింపఁబడును, మేము తృప్తిఁ జెందితిమి కాన మాకు నిక వేఁతేమియు నవసరము లేదు. కాన వడ్డింపవల దని యర్థము. తృప్తేః = భోజనమువలనఁ గల్గిన సంతోషమువలన, ఇతి=ఈవిధముగా, పునః పునః=పలుమారు, వదతాం=చెప్పు చున్న, తేషాం=ఆభోక్తలయొక్క, ఛలేన=నెపముచే, అమూని=ఈవ్యఞ్జనములను, సఙ్ఖ్యాతుం=ఎన్నివ్యఞ్జనములను వడ్డించితి మను విష యమును లెక్కించుటకు, భూయసీ=మిక్కిలి యధికమై, కఠినీ ఇవ=బలపములవలె, తైః=ఆ వడ్డించువారిచే, అసౌ=ఈ, గోలకావలిః=గుండ్రపుభక్ష్యములయొక్క రాశి, అఢౌకి=సమర్పింపఁబడినది. మేము వంటకములను, లెక్కింటిని వడ్డించితిమని భోక్తలగు మీరు చెప్పుచున్నారు. కావున వానిని, బలపములతో లెక్కింపు డనెడి నెపముతో, నధికమైన బలపములరాశివంటి వ్యఞ్జనరాశి యర్పింపఁబడినదో యనునట్లుండినది.

వి. ఇచ్చట వడ్డింపఁబడిన వ్యఞ్జనములు, సంఖ్యను లెక్కించుటకై బలపములుగా గుండ్రపు భక్ష్య విశేషములు వడ్డింపఁబడక పోయినను, వడ్డింపఁబడినట్లు భావించుటవలన నుత్ప్రేక్షాలఙ్కారము. వ్యఞ్జకమగు నివశబ్దమునుఁ బ్రయోగించుటవలన నది వాచ్యము.

భావము :

మాకెంత నధికముగా కూరలు మున్నగుసాధనములను వడ్డింతురు? మాకు తృప్తి గలిగినది కాన నిఁక వడ్డింపవలదు. అని యీ విధముగా జెప్పుచున్న భోక్తలకు తమ కెన్ని వంటకములు వడ్డింపఁ బడినవో యను నంశముఁ దెలియుట కను నెపముతో, నాసాధకములను లెక్కించుటకై పెక్కు బలపములో యనునట్లు, గుండ్రములైన పెక్కు భక్ష్యములను వడ్డించిరని యాశయము॥100॥

శ్లో॥ విదగ్ధ బాలేఙ్గిత గుప్త చాతురీ
ప్రవహ్లి కోద్ఘాటన పాటవే హృదః,
నిజస్య టీకాం ప్రబబంధ కాముకః
స్పృశద్భి రాకూతశతై స్తదౌచితీమ్. 101

ప. వి. విదగ్ధబాలేఙ్గిత గుప్తిచాతురీ ప్రవహ్లి కోద్ఘాటన పాటవే- హృదః-నిజస్య- టీకాం - ప్రబబంధ - కాముకః- స్పృశద్భిః - ఆకూతశతైః - తదౌ చితీం.

అర్థము. విదగ్ధ బాలేఙ్గిత గుప్తి చాతురీ ప్రవహ్లి కోద్ఘాటన పాటవే; విదగ్ధ= నేర్పరియైన, బాలా=స్త్రీయొక్క, ఇఙ్గిత=కనుబొమ్మలనుఁ ద్రిప్పుట మున్నగు చేష్టలను, గుప్తి = దాచుట యందలి, చాతురీ=సామర్థ్య మనెడు, ప్రవహ్లికా = ప్రహేలికయను గూఢార్థములనుఁ జెప్పునట్టి వాక్య విశేషమును, ఉద్ఘాటన=బయలుపఱచుట యందలి, పాటవే= సామర్థ్య విషయమున, తదౌచితీం; తత్=అట్టి గూఢార్థమును బహిరంగ పఱచుట యందలి, ఔచితీం=అనుకూలతను, స్పృశద్భిః=పొందిన, అనగా ఇఙ్గితములను మఱుగుపఱచుటలోని నీసామర్థ్యము నాకు దెలియు నని దాని యర్థమును వెల్లడి పఱచునట్టి యామెకు సంబంధించిన యింగితముల కనురూపములైనట్టి, ఆకూతశతైః=అభిప్రాయములను వెల్లడిఁ జేయునట్టి పెక్కులైన యిఙ్గితములచే, కాముకః=ఒకానొక విటుడు, నిజస్య=తనదగు, హృదః=హృదయమునకు, టీకాం = వ్యాఖ్యను, అనగా నభిప్రాయమును వెల్లడి పఱచుటను, ప్రబబంధ= చక్కగాఁ జేసెను. అనగా తన హృదయమును నామెకుఁ బ్రకాశపఱచెనని యర్థము. తగిన యుత్తరము నొసంగుటచేత, ప్రశ్నార్థమును వెల్లడి పఱచుటవలన నదియే దానికి వివరణమైనదని యర్థము.

సమాసములు :

విదగ్ధ బాలేఙ్గిత గుప్తిచాతురీ ప్రవహ్లికోద్ఘాటనపాటవే - విదగ్ధా చ సా బాలా చ=విదగ్ధబాలా, ఇఙ్గితానాం గుప్తిః=ఇఙ్గితగుప్తిః, ఇఙ్గిత

గుప్తేః చాతురీ = ఇఙ్గితగుప్తిచాతురీ, విదగ్ధబాలాయాః ఇఙ్గిత గుప్తిచాతుర్యేవ ప్రవహ్లికా = విదగ్ధబాలేఙ్గిత గుప్తిచాతురీ ప్రవహ్లికా, విదగ్ధబాలేఙ్గిత గుప్తిచాతురీ ప్రవహ్లికాయాః ఉద్ఘాటనం = విదగ్ధబాలేఙ్గిత గుప్తిచాతురీ ప్రవహ్లికోద్ఘాటనం, విదగ్ధ బాలేఙ్గిత గుప్తిచాతురీ ప్రవహ్లి కోద్ఘాటనే పాటవం = విదగ్ధబాలేఙ్గిత గుప్తిచాతురీ ప్రవహ్లికోద్ఘాటన పాటవం, తస్మిన్ = విదగ్ధబాలేఙ్గిత గుప్తిచాతురీ ప్రవహ్లి కోద్ఘాటన పాటవే.

ఆకూతశతైః — ఆకూతానాం శతాని = ఆకూతశతాని, తైః = ఆకూత శతైః = ఆకూతశతైః

తదౌచితీమ్ — ఉచితస్య భావః = ఔచితీ, తస్మిన్ ఔచితీ = తదౌచితీ, తాం = తదౌచితీం.

భావము :

ఒకానొక యువతి, తన కనుబొమ్మలను ద్రిప్పుట మున్నగు నిఙ్గితములను దాచుటయందు మిక్కిలి నేర్పరియై యున్నది. అట్లు ఇఙ్గితములను దాచుట యనగా, గూఢార్థముల కల్గిన చేష్టాదులను బ్రయోగించుట యందలి చాతుర్యమనెడి ప్రహేలిక యను పేరుగల నిగూఢార్థములతోఁ గూడిన వాక్యవిశేషమును, బహిరంగ పఱచుటయందలి సామర్థ్యము విషయమున (ఇఙ్గితములను దాచుట యందలి) ఆమెయొక్క నేర్పును గ్రహించినట్లు వెల్లడి పఱచునట్టి తనయొక్క పెక్కులైన యిఙ్గితములచే, విటు డొక్కడు తన యభిప్రాయమును వెల్లడి గావించెను. అనగా నొకయువతి తన కనుబొమ్మలనుఁ ద్రిప్పుట మున్నగు విలాసములతో తనభావమును మఱుగు పఱచుటలో గొప్పనేర్పునుఁ బ్రకటించుచుండినది. ఆమెయొక్క యా నిగూహనచాతుర్యము నొకవిటుడు గ్రహించి, యతడును నట్టి పెక్కువిధముల నిఙ్గితములతోడనే యామెకు తన హృదయమును, బ్రకాశ పఱచి యుత్తర మొసంగెనని యాశయము ॥101॥

శ్లో. ఘృతప్లుతే భోజనభాజనే పురః
స్ఫురత్పురన్ధ్రి ప్రతిబిమ్బితాకృతేః,
యువా నిధాయోరసి లడ్డుకద్వయం
నఖై ర్లిలేఖాఽథ మమర్ద నిర్దయమ్. 102

ప వి. ఘృతప్లుతే-భోజనభాజనే - పురః- స్ఫురత్పురస్థ్రీ ప్రతిబిమ్బితాకృతేః- యువా - నిధాయ - ఉరసి-లడ్డుకద్వయం-నఖైః- లిలేఖ-అథ-మమర్ద-నిర్దయం.

అర్థము: యువా = ఒకానొక యువకుడు. పురః = ఎదుట, ఘృతప్లుతే, ఘృత = నేతిచే, ప్లుతే = తడుపబడిన, భోజనభాజనే = అన్నపాత్ర యందు. స్ఫురత్పురస్థ్రీ ప్రతి బిమ్బితాకృతేః—స్ఫురత్ = ప్రకాశించు, పురస్థ్రీ = స్త్రీయొక్క, ప్రతిబింబిత = ప్రతిబింబించిన, ఆకృతేః = శరీరముయొక్క, ఉరసి = వక్షఃస్థలమునందు, లడ్డుకద్వయం = రెండు లడ్డులను, నిధాయ = ఉంచి, నఖైః = గోళ్లచే, లిలేఖ = గిల్లెను, అథ = పిదప, నిర్దయం = గట్టిగా, మమర్ద = మర్దించెను, ఆమెయొక్క కుచ కుంభము లనెడి యభిప్రాయముచే నట్లు చేసెనని యర్థము.

సమాసములు :

ఘృతప్లుతే—ఘృతేన ప్లుతం = ఘృతప్లుతం, తస్మిన్ = ఘృతప్లుతే.
భోజనభాజనే—భోజనస్య భాజనమ్ = భోజనభాజనం, తస్మిన్ = భోజన భాజనే.
స్ఫురత్పురస్థ్రీ ప్రతిబింబితాకృతేః-ప్రతిబిమ్బితా చ సా ఆకృతిశ్చ = ప్రతిబిమ్బితాకృతిః, పురస్థ్రియాః ప్రతిబింబితాకృతిః = పురస్థ్రీ ప్రతిబిమ్బితా కృతిః, స్ఫురన్తీ చ సా ప్రతిబిమ్బితాకృతిశ్చ = స్ఫురత్పురస్థ్రీ ప్రతి బిమ్బితాకృతిః. తస్యాః = స్ఫురత్పురంధ్రీ ప్రతిబింబితాకృతేః
లడ్డుకద్వయం-లడ్డుకయోః ద్వయం = లడ్డుకద్వయం, తత్ = లడ్డుక ద్వయం,
నిర్దయమ్-నిర్గతా దయా యస్మిన్ కర్మణి తద్యథా భవతి, తథా = నిర్దయం.

భావము :

ఒక యువకుడు తన భోజనపాత్రయందు నేతిని వడ్డింపగా నందొక యువతియొక్క శరీరము ప్రతిబింబించినది. అప్పు డాశరీరముయొక్క వక్షః స్థలమునందు గుండ్రములైన లడ్డులను రెంటి నుంచి, యారెంటిని స్తనములుగా భావించినవాడై వానిని గిల్లి మర్దించెను. ॥102॥

శ్లో. విలోకితే రాగితరేణ సస్మితం
హ్రియాఽథ వైముఖ్య మితే సఖీజనే
తదాలి రానీయ కుతోఽపి శార్కరీం
కరే దదౌ తస్య విహస్య పుత్రికామ్. 103

ప. వి. విలోకితే-రాగితరేణ-సస్మితం-హ్రియా-అథ-వైముఖ్యమ్-ఇతే-సఖీజనే-తదాలిః-ఆనీయ-కుతః-అపి-శార్కరీం-కరే-దదౌ-తస్య-విహస్య-పుత్రికామ్.

అర్థము: సఖీజనే=తనచెలికత్తె యను జనము, రాగితరేణ=మిక్కిలి యనురాగమును వహించిన యొకానొక విటునిచే, సస్మితం=చిఱునగవుతోఁ గూడినట్లు, విలోకితే సతి = చూడఁబడగా, అథ = చూచిన పిదప, హ్రియా=సిగ్గుచే, వైముఖ్యం=ముఖమునుఁ ద్రిప్పుకొనుటను, ఇతే సతి=పొందగా, అనగా సిగ్గుచే ముఖమును ద్రిప్పుకొనగా, తదాలిః, తత్=ఆ చెలికత్తెయొక్క, ఆలిః=సఖి, కుతః అపి=ఏదియో యొక స్థానమునుండి, శార్కరీం=చక్కెరతో నిర్మితమైన, పుత్రికాం =బొమ్మను, ఆనీయ=తెచ్చి, ఆ యనురాగాతిశయము గల్గిన విటుని యొక్క, కరే = హస్తమందు, విహస్య=నవ్వి, దదౌ=ఇచ్చెను. అనగా ముఖమును మఱియొక వైపునకు త్రిప్పినందువలననే, యనురాగమున్నదో లేదో యని సందేహింపరాదు. కాని ఈ చక్కెర బొమ్మను నీ చేత నెట్లిచ్చితినో యట్లే యా నీ చెలికత్తెను గూడ నీ చేతికి దొరకునట్లు చేయగలనని సూచించినది.

సమాసములు :

రాగితరేణ-అత్యంతం రాగీ=రాగితరః, తేన=రాగితరేణ.
వైముఖ్యం-విముఖాయాః భావః=వైముఖ్యం. తత్=వైముఖ్యమ్.
సఖీజనే-సఖ్యేవ జనః=సఖీజనః, తస్మిన్=సఖీజనే.
తదాలిః-తస్యాః ఆలిః=తదాలిః
శార్కరీ-శర్కరాయాః వికారః=శార్కరీ, తాం=శార్కరీం.
పుత్రికాం-పుత్రీవ ప్రతికృతి రస్యా ఇతి=పుత్రికా, తాం=పుత్రికాం.

భావము :-

ఒకానొకతె యొక్క చెలికత్తెయందు మిక్కిలి యనురాగమును వహించిన కాముకుఁ డొకఁడు, ఆమెను చిఱునగవుతోఁ జూడగా నామె సిగ్గుచే ముఖమును మఱియొక వైపునకుఁ ద్రిప్పుకొనినది. అప్పు డా ప్రియురాలి చెలికత్తె యెక్కడ నుండియో చక్కెర బొమ్మనుఁ దెచ్చి దానిని వడ్డించు నెపముతో నాతని చేత చిఱునగవుతో నుంచినది. అందువలన - నీ ప్రియురాలు సిగ్గుచే ముఖమును మఱియొక వైపునకుఁ ద్రిప్పుటకు లజ్జయే కారణము. కాన నామెకు నీ యెడ ననురాగ మున్నదో లేదో యని శంకింపకుము. ఆమెను ఈ చక్కెర బొమ్మవలెనే నీ చేతికి వచ్చునట్లు చేయఁగలనని సూచించిన దాయెను. ॥103॥

శ్లో. నిరీక్ష్య రమ్యా పరివేషికా ధ్రువం
న భుక్త మేవైభి రవాప్తతృప్తిభిః,
అశక్నువద్భి ర్బహుభుక్తవత్తయా
యథోజ్ఝితా వ్యఞ్జనపుఞ్జరాజయః. 104

ప. వి. నిరీక్ష్య-రమ్యాః-పరివేషికాః-ధ్రువం-న-భుక్తమ్-ఏవ- ఏభిః - అవాప్త తృప్తిభిః-అశక్నువద్భిః-బహుభుక్తవత్తయా-యథా-ఉజ్ఝితాః - వ్యఞ్జన పుఞ్జరాజయః.

అర్థము :- బహుభుక్తవత్తయా = మిక్కుటముగా భుజించుటవలన, అశక్నువద్భిః = శేషములేకుండ భుజింప నశక్తులగు నితరజనులచే, యథా = ఏవిధముగా, వ్యఞ్జనపుఞ్జరాజయః, వ్యఞ్జనపుఞ్జ = శాకమాంసాదిసాధకముల సమూహముయొక్క, రాజయః = పఙ్క్తులు, ఉజ్ఝ్యన్తే = (ఎక్కువగా వండించుటవలన) వదలివేయఁ బడుచున్నవో, తథా = అట్లే, ఏభిః = ఈవరునికిసంబంధించిన భోక్తల చేతను, రమ్యాః = అందగత్తెలగు, పరివేషికాః = వడ్డించునట్టి స్త్రీలు, నిరీక్ష్య = చూడఁబడియే, అవాప్తతృప్తిభిః; అవాప్త = పొందబడిన, తృప్తిభిః = తృప్తి గలిగిన వారిచే, వ్యఞ్జనపుఞ్జరాజయః = శాక మాంసాదిసాధకముల యొక్క పఙ్క్తులు, ఉజ్ఝితాః = విడువఁబడినవి, న భుక్తం = తినబడలేదు. ధ్రువం = నిశ్చయము.

వి : వ్యఞ్జనపుఞ్జములను తినక వదలివేయుటకు వడ్డించునట్టి సుందరీమణుల దర్శనము కారణము కాకపోయినను కారణముగా జెప్పుటవలన నుత్ప్రేక్ష. వ్యఞ్జకమగు ధ్రువశబ్దమును బ్రయోగించుట వలన నది వాచ్యము.

సమానములు :

అవాప్తతృప్తిభిః-అవాప్తా తృప్తిః యై స్తే=అవాప్తతృప్తయః, తైః= అవాప్తతృప్తిభిః.
అశక్నువద్భిః :- న శక్నువన్తః=అశక్నువన్తః, తైః=అశక్నువద్భిః
బహుభుక్తవత్తయా :- బహు భుక్తవన్తః=బహుభుక్తవన్తః, బహుభుక్తవతాం భావః=బహుభుక్తవత్తా, తయా=బహుభుక్తవత్తయా.
వ్యఞ్జనపుఞ్జరాజయః - వ్యఞ్జనానాం పుఞ్జాః=వ్యఞ్జనపుఞ్జాః, వ్యఞ్జనపుఞ్జానాం రాజయః=వ్యఞ్జనపుఞ్జరాజయః.

భావము :

మిక్కుటముగా భుజించుటవలన. శేషములేకుండా భుజింప నశక్తులగు నితర జనులు శాకమాంసాది సాధకరాశుల నెట్లు విడచిపెట్టిరో, అట్లే వరునిపక్షమునకుఁ జెందిన జనులును వడ్డించునట్టి యందగత్తెలగు యువతులనుఁ జూచుట చేతనే, తృప్తినొందినవా రగుటవలన, శాకమాంసాదిసాధకరాశులపై రుచిని వీడి వానిని దినక విడచిపెట్టిరి. ఇది తథ్యము. ॥104॥

శ్లో. పృథక్ప్రకారేఙ్గిత శంసితాశయో
యువా యయోదాసి తయాఽపి తాపితః,
తతో నిరాశః పరిభావయ న్పరా
మయే! తయాఽతోషి సరోషయైవ సః. 105

ప వి: పృథక్ప్రకారేఙ్గితశంసితాశయః, యువా-యయా-ఉదాసి-తయా-అపి-తాపితః-తతః-నిరాశః-పరిభావయన్-పరాన్-అయే-తయా - అతోషి-సరోషయా-ఏవ-సః

అర్థము: యయా = ఏ యువతిచే. పృథక్ప్రకారేఙ్గితశంసితాశయః. పృథక్ప్రకార = నానావిధములగు, ఇఙ్గిత = చేష్టలచే, శంసిత = ప్రకటింపఁబడిన, ఆశయః = అభిప్రాయముగల్గిన యువా = యువకు డొక్కఁడు, ఉదాసి = ఉత్తరరూపములైన యిఙ్గితముల నొసంగనందువలన, ఉదాసి = ఉదాసీన భావమునుఁ బొందింపఁబడెనో, తయాపి = ఆమెచేతను, అనగా రోషమువలన ననాదరణము చేయవలసినదైనను, నామెచేతనే, తాపితః = దుఃఖము నొందింపఁబడెను. ఉత్తరరూపములైన యిఙ్గితముల నొసంగనందువలన తనయిష్టము నెరవేరలేదను నైరాశ్యముచే మిక్కిలి దుఃఖితుఁడాయెనని యర్థము. ఎవడు దేనియందు, ఔదాసీన్యమును వహించునో, వాని కది లభింపకపోవుటవలన దుఃఖము కలుగదు. ప్రకృతమో ఆమెయం దౌదాసీన్యము వహించిన వానికిని యామెవలన దుఃఖము కల్గింపబడినదని విరోధమును "తయాఽపి" అనునెడ నపిశబ్దము సూచించుచున్నది. తతః = ఆయౌదాసీన్యము వలన, నిరాశః = ఆమెనుఁ బడయు విషయమున నాశలేనట్టివాఁడై, పరాం = మఱియొకదానిని, పరిభావయన్ = ఇంగితాదులచే పలికించుచు ననగా ననురాగముతోఁ జూచుచు, సః = ఆయువకుఁడు, సరోషయా = రోషముతోఁ గూడిన, అనగా మఱియొక స్త్రీనిఁ జూచుటవలన రోషముతోఁగూడిన తయైవ = ఆ మొదటి స్త్రీ చేతనే, తోషి = సంతోషము నొందింపఁబడెను. రెండవ స్త్రీచేతఁ బొందింపఁబడలేదని యర్థము. అయే! = ఆశ్చర్యము.

ఔదాసీన్యమును గల్గించియు దుఃఖమును గల్గించినది. దోషముతో గూడి సంతోషమునుఁ గల్గించినదను విరుద్ధార్థములకు రెంటికిని సమావేశము ఆశ్చర్యకరమైనదని యర్థము. మొదటి యువతి యతనియం దనురాగము గల్గినదైనను జనుల యెదుట నిఙ్గితాదులనుఁ జేయుట యయుక్తమను బుద్ధిచే నా యువకుని కామె యుత్తరరూపముగా నిఙ్గితాదికము నొసంగ లేదు. అందువలన నా యువకుఁడు దుఃఖముఁ జెందెను. కాని యామె యొక్క గూఢాభిప్రాయము నిత డెఱుంగక, యీమె నాయెడ ననురక్తురాలు కాదను నిశ్చయముతో మఱియొక యువతి ననురాగముతోఁ జూచుచుండగా దానిని మొదటి యువతి చూచి రోషము చెందెను. "అనురాగముతోఁ గూడిన యువతియే రోషముతోఁడనుఁ గూడినదగు"

వి : వ్యఞ్జనపుఞ్జములను తినక వదలివేయుటకు వడ్డించునట్టి సుందరీమణుల దర్శనము కారణము కాకపోయినను కారణముగా జెప్పుటవలన నుత్ప్రేక్ష. వ్యఞ్జకమగు ధ్రువశబ్దమును బ్రయోగించుట వలన నది వాచ్యము.

సమాసములు :

అవాప్తతృప్తిభిః-అవాప్తా తృప్తిః యైః తే=అవాప్తతృప్తయః, తైః= అవాప్తతృప్తిభిః.
అశక్నువద్భిః :- న శక్నువన్తః=అశక్నువన్తః, తైః=అశక్నువద్భిః
బహుభుక్తవత్తయా :- బహు భుక్తవన్తః=బహుభుక్తవన్తః, బహుభుక్తవతాం భావః=బహుభుక్తవత్తా, తయా=బహుభుక్తవత్తయా.
వ్యఞ్జనపుఞ్జరాజయః - వ్యఞ్జనానాం పుఞ్జాః=వ్యఞ్జనపుఞ్జాః, వ్యఞ్జనపుఞ్జానాం రాజయః=వ్యఞ్జనపుఞ్జరాజయః.

భావము :

మిక్కుటముగా భుజించుటవలన. శేషములేకుండా భుజింప నశక్తులగు నితర జనులు శాకమాంసాది సాధకరాశుల నెట్లు విడచిపెట్టిరో, అట్లే వరునిపక్షమునకుఁ జెందిన జనులను వడ్డించునట్టి యందగత్తెలగు యువతులనుఁ జూచుట చేతనే, తృప్తినొందినవా రగుటవలన, శాకమాంసాదిసాధకరాశులపై రుచిని వీడి వానిని దినక విడచిపెట్టిరి. ఇది తథ్యము. ॥104॥

శ్లో. పృథక్ప్రకారేఙ్గిత శంసితాశయో
యువా యయోదాసి తయాఽపి తాపితః,
తతో నిరాశః పరిభావయ న్పరా
మయే! తయాఽతోషి సరోషయైవ సః. 105

ప.వి: పృథక్ప్రకారేఙ్గితశంసితాశయః, యువా-యయా-ఉదాసి-తయా-అపి-తాపితః-తతః-నిరాశః-పరిభావయన్-పరాన్-అయే-తయా - అతోషి-సరోషయా-ఏవ-సః.

అర్థము: యయా=ఏ యువతిచే. పృథక్ప్రకారేఙ్గితశంసితాశయః. పృథక్ప్రకార=నానావిధములగు, ఇఙ్గిత=చేష్టలచే, శంసిత=ప్రకటింపఁబడిన, ఆశయః=అభిప్రాయముగల్గిన యువా=యువకు డొక్కఁడు, ఉదాసి=ఉత్తరరూపములైన యిఙ్గితముల నొసంగనందువలన, ఉదాసి=ఉదాసీన భావమునుఁ బొందించఁబడెనో, తయాపి=ఆమెచేతను, అనగా రోషమువలన ననాదరణము చేయవలసినదైనను, నామెచేతనే, తాపితః=దుఃఖము నొందింపఁబడెను. ఉత్తరరూపములైన యిఙ్గితముల నొసంగనందువలన తనయిష్టము నెరవేరలేదను నైరాశ్యముచే మిక్కిలి దుఃఖితుఁడాయెనని యర్థము. ఎవడు దేనియందు, ఔదాసీన్యమును వహించునో, వాని కది లభింపకపోవుటవలన దుఃఖము కలుగదు. ప్రకృతమో ఆమెయం దౌదాసీన్యము వహించిన వానికిని యామెవలన దుఃఖము కల్గింపబడినదని విరోధమును "తయాఽపి" అనునెడ నపిశబ్దము సూచించుచున్నది. తతః=ఆయౌదాసీన్యము వలన, నిరాశః= ఆమెనుఁ బడయు విషయమున నాశలేనట్టివాఁడై, పరాం=మఱియొకదానిని, పరిభావయన్=ఇంగితాదులచే పలికించుచు ననగా ననురాగముతోఁ జూచుచు, సః=ఆయువకుఁడు, సరోషయా=రోషముతోఁ గూడిన, అనగా మఱియొక స్త్రీనిఁ జూచుటవలన రోషముతోఁగూడిన తయైవ = ఆ మొదటి స్త్రీ చేతనే, అతోషి = సంతోషము నొందింపఁబడెను. రెండవ స్త్రీచేతఁ బొందింపఁబడలేదని యర్థము. అయే! = ఆశ్చర్యము.

ఔదాసీన్యమును గల్గించియు దుఃఖమును గల్గించినది. రోషముతో గూడి సంతోషమునుఁ గల్గించినదను విరుద్ధార్థములకు రెంటికిని సమావేశము ఆశ్చర్యకరమైనదని యర్థము. మొదటి యువతి యతనియం దనురాగము గల్గినదైనను జనుల యెదుట నిఙ్గితాదులనుఁ జేయుట యయుక్తమను బుద్ధిచే నా యువకుని కామె యుత్తరరూపముగా నిఙ్గితాదికము నొసంగలేదు. అందువలన నా యువకుఁడు దుఃఖముఁ జెందెను. కాని యామె యొక్క గూఢాభిప్రాయము నితఁ డెఱుంగక, యీమె నాయెడ ననురక్తురాలు కాదను నిశ్చయముతో మఱియొక యువతి ననురాగముతోఁ జూచుచుండగా దానిని మొదటి యువతి చూచి రోషము చెందెను. "అనురాగముతోఁ గూడిన యువతియే రోషముతోఁడనుఁ గూడినదగు"

నను వ్యాప్తిఁబట్టి యామె యొక్క దోషమునుఁ జూచి యామెకు తన యందలి యనురాగము నూహించి సంతోషముఁ జెందె నని యర్థము.

సమాసములు :

పృథక్ప్రకారేఙ్గితశంసితాశయః - పృథక్ ప్రకారాః యేషాం తాని = పృథక్ప్రకారాణి, పృథక్ప్రకారాణి చ తాని ఇఙ్గితాని చ = పృథక్ప్రకారేఙ్గితాని. పృథక్ప్రకారేఙ్గితైః శంసితః ఆశయః యేన సః = పృథక్ప్రకారేఙ్గితశంసితాశయః.

నిరాశః- నిర్గతా ఆశా యస్మాత్సః నిరాశః.

సరోషయా - రోషేణ సహ వర్తత ఇతి-సరోషా, తయా = సరోషయా.

భావము:

యువకు డొక్కఁడు మొదట నొక స్త్రీనిఁ జూచి పెక్కు విధములగు నిఙ్గితములతో తన యాశయము సూచించెను. కాని యామె యాతని యిఙ్గితాదులకు బదులుగా తన యిఙ్గితములతో తన భావమునుఁ జూపక యాతని నుపేక్షించినది. అట్లు ఆ యువకునిపైన నాదరము వహించియు రోషముతో నామెయే యాతనిని సంతాపపఱచినది. అనగా నా యువకుఁడు చూపిన యిఙ్గితాదులకు ప్రతీఙ్గితాదులనుఁ జూపనందువలన నాతనికి తనయిష్టము నెరవేరదను భయముచే దుఃఖము గల్గినది. ఎవడు దేనియందు నుదాసీనుడో, వానికి అది లభింపకపోయినను దుఃఖము కలుగదు. ప్రకృతమో, యామెయం దౌదాసీన్యమును వహించినను నామెవలననే తనకు దుఃఖము గల్గినదనుట విరుద్ధము. ఈ విరోధమునే ''తయాపి'' అనునెడ నపిశబ్దము సూచించుచున్నది. ఇతడుఁ తొలుతటి యువతియందలి యౌదాసీన్యముచే హతాశుడై మఱియొక యువతిని ఇఙ్గితాదులచే ననురాగయుక్తుఁడై చూచుచుండగా నీతడు తనపైఁ గినుక వహించి రోషముతోఁగూడిన తొలుతటి స్త్రీచేత సంతోషము నొందింపబడెను. ఇది యాశ్చర్యకరమైన విషయము. తొలుత నౌదాసీన్యమునుఁ గల్గించి యీామె యీాతనికి దుఃఖమునుఁ గల్గించినది. ఆమెయే రోషముఁ జెంది యీాతనికి సంతోషమును గల్గించినది. ఆ విరుద్ధార్థములు రెండును నొకచోట

సమావేశ మగుటవలన నాశ్చర్యము అనగా పూర్వము ఆ స్త్రీ యీ యువకునిఁ గూర్చి జనసమక్షమున ప్రతీజ్గితాదులచే భావప్రకటనను జేయుట యనుచిత మని వానినిఁ జేసి వీనిని ఆదరించలేదు. అందువలన నీయువకుఁడు దుఃఖితు డాయెను. కాని యామెయొక్క గూఢాభిప్రాయమును, దెలిసికొనక, యీమె తన యెడ ననురక్తురాలు కాదని నిశ్చయించుకొని మఱియొకతెను నను రాగముతో చూచుచుండగా దానిని గమనించి మొదటి యువతి రోషముఁ జెందిన దాయెను. "అనురాగవతియగు యువతియే రోషము చెందునను నియమము ననుసరించి యామెయొక్క రోషమునుఁ జూచి యామె తనయెడ ననురక్తురాలని గమనించి సంతుష్టు డాయెనని భావము. అనగా, జనసమక్షమున నాయువకు డా యువతిని గూర్చి యిజ్గితాదులచే తన భావ ప్రకటననుఁ జేసినను, నామె జనసమక్షమున నట్లు చేయుట యనుచితమని భావించి యతనిని గూర్చి ప్రతీజ్గితాదులచే భావప్రకటననుఁ జేయక యాతని నుపేక్షించినది. తర్వాత నామె తన్ను నుపేక్షించినందువలన నాయువకుఁడు మఱియొకస్త్రీని అను రాగముతోఁ జూడఁ దొడగెను. దానినిఁ గాంచి యా తొలుతటి స్త్రీ రోషము చెందినది. ఆమె రోషమును యువకుఁడు గాంచి యామె తనయెడ ననురక్తు రాలని గ్రహించి సంతుష్టుఁ డాయెనని సారము॥150॥

శ్లో॥ పయఃస్మితా మణ్డపమణ్డలామ్బరా
వటాననేన్దుః పృథులడ్డుక స్తనీ
పదం రుచే ర్భోజ్యభుజాం భుజిక్రియా
ప్రియా బభూ వోజ్జ్వల కూరహారిణీ. 106

ప. వి.పయఃస్మితా-మణ్డపమణ్డలామ్బరా-వటాననేన్దుః-పృథులడ్డుక స్తనీ-పదం-రుచేః-భోజ్యభుజాం-భుజిక్రియాప్రియా-బభూవ -ఉజ్జ్వల కూరహారిణీ.

అర్థము: పయఃస్మితా; పయః=ఉదకము లేదా పాలు స్మితా=చిఱునగవుగాఁ గల్గినదియు, మణ్డపమణ్డలామ్బరా; మణ్డప=వరపక్షమునకుజెందిన జనులకు నాశ్రయములయొక్క, మణ్డల=సమూహము అనగా వెన్నెల సమూహము, అమ్బరా=వస్త్రముగాఁగలదియు, వటాననేన్దుః; వట= పూర్వముఁ జెప్పఁబడిన పాలలో మినుపపిండితో నిర్మింపబడిన వడియము

లనే, ఆననేన్దుః =ముఖచంద్రునిగాఁ గలదియు,పృథులడ్డుకస్తనీ;పృథు= పెద్దవైన, లడ్డుక=లడ్డులనే, స్తనీ=స్తనములుగాఁ గలదియు, రుచేః= అభిలాషకు, అందమునకు, పదం = స్థానమైనదియు, ఉజ్జ్వల కూరహారిణీ; ఉజ్జ్వల=శుభ్రములగు, కూర=శాకాదులచే, హారిణీ= మనోహరమైనదియు, హారముతోఁ గూడినదియునగు, భుజిక్రియా= భోజనక్రియ, భోజ్యభుజాం=భోక్తలకును, భోగులకును, ప్రియా= తృప్తినిఁగూర్చునదిగను, ప్రియురాలుగను, బభూవ=ఆయెను.

వి. ఇచ్చట పాలను చిఱునగవుతోడను, మణ్డపమణ్డలమును వస్త్రముతోడను, వడియములను ముఖచంద్రునితోడను, లడ్డులను స్తనముల, తోడను, ప్రకాశమానములగు శాకాదులను హారముఁతోడను రూపించుట వలన రూపకాలఙ్కారము.

సమాసములు :

పయఃస్మితా - పయః ఏవ స్మితం యస్యాః సా=పయఃస్మితా.

మణ్డపమణ్డలామ్బరా - మణ్డపస్య మణ్డలం = మణ్డపమణ్డలం, మణ్డపమణ్డలం అమ్బరం యస్యాఃసా=మణ్డపమణ్డలామ్బరా.

వటాననేన్దుః- ఆననమేవ ఇన్దుః=ఆననేన్దుః, వట ఏవ ఆననేన్దుః యస్యాఃసా=వటాననేన్దుః.

పృథులడ్డుకస్తనీ- పృథూ, లడ్డుకావేవ స్తనౌ యస్యాః సా పృథులడ్డుకస్తనీ.

భోజ్యభుజాం - భోజ్యం భుఞ్జత ఇతి =భోజ్యభుజః తేషాం = భోజ్యభుజాం.

భుజిక్రియా - భుజిరితి క్రియా=భుజిక్రియా.

ఉజ్జ్వలకూరహారిణీ - ఉజ్జ్వలాని చ తాని కూరాని=ఉజ్జ్వలకూరాణి. ఉజ్జ్వలకూరైః హా.ణీ, ఉజ్జ్వలకూరహారిణీ,

భావము :

ఇచ్చట రూపకముచే భోజనక్రియను స్త్రీగా వర్ణించుచున్నాడు. ఆ భోజన క్రియ యను యువతికి పాలు, చిఱునగవుగను, వరపక్షపు జనుల ఆశ్రయ సమూహమే వస్త్రముగను పాలతో నుడికించిన మినప పిండితోఁ జేసిన వడియ ములే ముఖచంద్రుఁడుగను, పెద్దలడ్డులు రెండు స్తనద్వయముగను, నున్నవై, రుచికిని, అందమునకును స్థానమైనదియు, శుభ్రములగు శాకాదులచే మనోహర మైనదై శోభించుచు భోక్తలను, భోగులను, సక్రమముగా తృప్తిపఱచుచు, సంతోషపఱచుచు నుండినది. ॥106॥

శ్లో. చిరం యువాఽఽకూతశతైః కృతార్థన
శ్చిరం సరోషేఙ్గితయా చ నిర్ధుతః,
సృజన్ కరక్షాలనలీలయాఽఞ్జలిం
న్యషేచి కిఞ్చిద్విధుతామ్బుధారయా. 107

ప. వి. చిరం- యువా- ఆకూతగతైః - కృతార్థనః- చిరం - సరోషేఙ్గితయా- చ-నిర్ధుతః-సృజన్- కరక్షాలనలీలయా- అఞ్జలిం- న్యషేచి- కిఞ్చిద్విధు తామ్బుధారయా.

అర్థము: చిరం=చాలకాలము వ్యాపించి, ఆకూతశతైః=పెక్కులగు నిఙ్గితము లచే, కృతార్థనః; కృత=చేయఁబడిన, అర్థనః=ప్రార్థన కల్గినవాడై, (తతః=తర్వాత) సరోషేఙ్గితయా; సరోష=రోషమును వ్యక్తపఱచు నట్టి, ఇఙ్గితయా=యిఙ్గితములుగల్గిన, యొక యువతిచే, నిర్ధుతశ్చ= నిరాకరింపఁబడిన వాడునైన, యువా=ఒక యువకుఁడు, కరక్షాలన లీలయా; కర=చేతులను, క్షాలన=కడుగుటయను, లీలయా=నెపముచే, చిరం=చాలకాలము, అఞ్జలిం=దోసిలిని, సృజన్=చేయుచు, ననగా జేతులు మోడ్చి చాలాకాలము ప్రార్థించుచు, కిఞ్చిద్విధుతామ్బుధారయా; కిఞ్చిత్=కొంచెము, విధుత=కదలింపఁబడిన, అమ్బుధారయా=ఉదక ధారచే. ననగా నుదకధారను వదలించుట యను నెపముచే, న్యషేచి= తడుపఁబడెను, ఇట్లు నీటితో, తడుపుటచే, నామెకు కోపశాన్తి గల్గినట్లు సూచితము.

సమాసములు :

ఆకూతశతైః–ఆకూతానాం శతాని=ఆకూతశతాని, తైః=ఆకూత శతైః.
కృతార్థనః–కృతం, అర్థనం యేన సః=కృతార్థనః.
సరోషేఙ్గితయా–రోషస్య ఇఙ్గితం=రోషేఙ్గితం, రోషేఙ్గితేన సహ వర్తత ఇతి=సరోషేఙ్గితా, తయా=సరోషేఙ్గితయా,
కరక్షాలనలీలయా–కరయోః క్షాలనం = కరక్షాలనం, కరక్షాలనమేవ లీలా=కరక్షాలనలీలా, తయా=కరక్షాలనలీలయా,
కిఞ్చిద్విధుతాम्बుధారయా–కిఞ్చిత్ విధుతా=కిఞ్చిద్విధుతా, అమ్బునః ధారా=అమ్బుధారా, కిఞ్చిద్విధుతా చ సా అమ్బుధారా చ=కిఞ్చిద్విధుతామ్బుధారా, తయా=కిఞ్చిద్విధుతామ్బుధారయా.

భావము :

ఒక యువకుఁడు, ఒక యువతిని గూర్చి చాలకాలము అనేకములగు నాకూతలములచేఁ బ్రార్థించెను. తర్వాత నా యువతి రోష సూచకములగు నిఙ్గితములతోఁ గూడినదై యతనినిఁ దిరస్కరించినది. అప్పు డా యువకుఁడు తన చేతులను కడుగుచున్నట్లు నటించుచున్నవాఁడై చాలకాలము తన రెండు చేతులను దోసిలిగాఁ గావించి ప్రార్థించుచుండగా నారోషముఁ జెందిన యువతి, తాను పోయుచున్నట్టి నీటియొక్క ధారనుఁ జెదరునట్లు చేసి యా చెదరిన జలముచే నాతని తడిపి తనకు కోప శాంతి యేర్పడినట్లు సూచించినది ॥107॥

శ్లో. న షడ్విధః షిఙ్గజనస్య భోజనే
తథా యథా యౌవత విభ్రమోద్భవః,
అపారశృఙ్గారమయః సమున్మిషన్
భృశం రసస్తోష మధత్త సప్తమః. 108

ప. వి:- న-షడ్విధః-షిఙ్గజనస్య-భోజనే-తథా-యథా-యౌవత విభ్రమోద్భవః-అపారశృఙ్గారమయః - సమున్మిషన్- భృశం-రసః - తోషమ్- అధత్త-సప్తమః.

అర్థము : షిఙ్గజనస్య=విటజనము యొక్క, భోజనే=భోజన సమయ మందు, షడ్విధః=ఆరు విధములుగల, అనగా, మధురామ్ల లవణ కటుకషాయ తిక్తభేధములు గల, రసః=రసము, తథా=ఆ విధముగా, తోషం= సంతోషమును, నాఽధత్త=పోషింపలేదు, యథా=ఏ విధముగా, యౌవతవిభ్రమోద్భవః, యౌవత=యువతుల సమూహముయొక్క, విభ్రమ=విలాసములచే, ఉద్భవః=ఉద్భవించినదియు, భృశం=మిక్కిలి, సమున్మిషన్=వర్ధిల్లిన; అపారశృంగారమయః; అపార=అపరిమిత మైన, శృంగారమయః=శృంగార రూపమైన, సప్తమః=ఏడవదైన, ఆలఙ్కారిక సమయ సిద్ధమైన శృంగార రసము, తోషం=సంతోషమును, అధత్త=కల్గించినదో.

సమాసములు :

షడ్విధః - షట్ విధాః యస్య సః=షడ్విధః.
షిఙ్గజనస్య - షిఙ్గ ఏవ జనః=షిఙ్గజనః, తస్య=షిఙ్గజనస్య.
యౌవత విభ్రమోద్భవః - యువతీనాం సమూహః = యౌవతం, యౌవతస్య విభ్రమాః = యౌవతవిభ్రమాః, యౌవతవిభ్రమేభ్యః ఉద్భవః యస్య సః=యౌవతవిభ్రమోద్భవః.
అపారశృంగారమయః - అవిద్యమానం పారం యస్య సః=అపారః, శృఙ్గారస్య వికారః=శృఙ్గారమయః, అపార శ్చాసౌ శృఙ్గారమయశ్చ= అపారశృఙ్గారమయః.

భావము :

విటులు భోజనముచేయు సమయమందు మధురామ్లలవణ కటుకషాయ తిక్త భేదములచే నారుతెఱంగులు గల్గిన పాకరససమూహ మంతటి ప్రీతిని గల్గించలేదు. ఎంతటిప్రీతిని, యువతుల విలాసములచే నుద్భవించినదై యపార మగు శృఙ్గారరూపమును ధరించి వర్ధమానమగు శృఙ్గార మను, నేడవరసము గల్గించునో, ఆలఙ్కారిక సమయసిద్ధమగు నీ శృంగారరసము ప్రకృతకవికల్ప నచే షడ్రసములలోనే యంతర్భవించును.

భావము :

విటజనుల భోజనపఙ్క్తియందు మధురాదిరూపములుగల యారు రసముల కంటెను, యువతుల విలాసములచే నుద్భవించినదై మిక్కిలి వర్ధిల్లుచున్న అపారమైన శృఙ్గారరూపమగు నేడవరసము మిక్కిలి సంతోషమును గల్గించినది ॥108॥

శ్లో. ముఖే నిధాయ క్రముకం నలానుగై
రథౌజ్ఝి పర్ణాలి రవేక్ష్య వృశ్చికం,
దమార్పితాన్తర్ముఖవాస నిర్మితం
భయానిలైః స్వభ్రమహాసితాఖిలైః. 109

ప. వి. ముఖే- నిధాయ- క్రముకం-నలానుగైః- అథ- ఔజ్ఝి -పర్ణాలిః-అవేక్ష్య- వృశ్చికం- దమార్పితాన్తర్ముఖవాసనిర్మితం- భయానిలైః- స్వభ్రమహాసితాఖిలైః.

అర్థము:- అథ = చేతులు కడిగికొనిన పిదప, నలానుగైః = నలునివెంబడి జనులచే, క్రముకం = వక్కపందు, ముఖే = నోట, నిధాయ = ఉంచుకొని, దమార్పితాన్తర్ముఖవాసనిర్మితం; దమ = దమునిచే, అర్పిత = ఈయఁబడిన, అన్తర్ముఖ = నోటిలోపల, వాస = పరిమళించుటకై, నిర్మితం = నిర్మింపబడిన, వృశ్చికం = తేలుయొక్క ఆకారమువంటి యాకారముతో చుట్టబడిన తాంబూలమును, అవేక్ష్య = చూచి, భయావిలైః; భయ = తమ్ములగుట్టును భయముచే, ఆవిలైః = కలతనొందినవారును, (కావుననే) స్వభ్రమహాసితాఖిలైః, స్వ = తమయొక్క, భ్రమ = భ్రాంతిచే, హాసిత = నవ్వింపబడిన, అఖిలైః = అందఱును గల్గినవారిచే, పర్ణాలిః = తమలపాకులవరుస, ఔజ్ఝి = విడువఁబడినది.

సమాసములు :

నలానుగైః - నల మనుగచ్ఛన్తీతి = నలానుగాః, తైః = నలానుగైః. దమార్పితాన్తర్ముఖవాసనిర్మితం - దమేన అర్పితం = దమార్పితం, అన్తః, ముఖస్య = అన్తర్ముఖం, అన్తర్ముఖం వాసయతీతి = అన్తర్ముఖవాసః, అన్తర్ముఖవాసేన నిర్మితం = అన్తర్ముఖవాసనిర్మితం, దమార్పితం

చ తత్ అన్తర్ముఖవాసనిర్మితం చ=దమార్పితాన్తర్ముఖవాసనిర్మితం, తత్=దమార్పితాన్తర్ముఖవాసనిర్మితం.
భయావిలైః - భయేన ఆవిలాః=భయావిలాః, తైః=భయావిలైః.
స్వభ్రమహాసితాఖిలైః - స్వేషాం భ్రమః = స్వభ్రమః, స్వభ్రమేణ హాసితాః అఖిలాః యేషాం తే=స్వభ్రమహాసితాఖిలాః, తైః=స్వభ్రమహాసితాఖిలైః.

భావము :

భోజనము గావించి చేతులు కడుగుకొనినపిదప నలునికి సంబంధించిన పెండ్లిజనులు వక్కలను నోట నుంచుకొని దమయంతి సోదరుఁడగు, దముడు నోటిలోపల సువాసననుఁ గల్పించునట్టి లవంగములు, ఏలక్కాయలు మున్నగు వానిచే నిర్మింపఁబడినదై, వృశ్చికాకారమునఁ గానవచ్చునట్టి తాంబూలపు ద్రవ్యముల పొట్లముఁ గాంచి యది కుట్టునని భయముఁ జెందినవారై, తమభ్రాంతిచే నందఱిని నవ్వించినవారై తాంబూలమును వదలిపెట్టిరి. ॥109॥

శ్లో. అమీషు తథ్యానృతరత్నజాతయో
ర్విదర్భరాట్ చారునితాంతచారుణోః,
స్వయం గృహాణైక మిహే త్యుదీర్య తత్
ద్వయం దదౌ శేషజిఘృక్షవే హసన్. 110

ప.వి:-అమీషు-తథ్యానృతరత్నజాతయోః-విదర్భరాట్- చారునితాన్తచారుణోః- స్వయం-గృహాణ-ఏకమ్-ఇహ- ఇతి-ఉదీర్య- తద్ద్వయం-దదౌ- శేషజిఘృక్షవే-హసన్.

అర్థము: విదర్భరాట్ = విదర్భదేశప్రభువైన భీమనృపాలుఁడు, చారునితాన్తచారుణోః; చారు=క్రమముగా రమ్యమైనదియు, నితాన్తచారుణోః= మిక్కిలిరమ్యమైనదియునను, ఇహ=ఇచ్చటనున్న, అనయోః = ఈ, తథ్యానృతరత్నజాతయోః; తథ్య=సత్యములైనవియు, అనృత=

అసత్యములైనవియునగు, రత్నజాతయోః=రత్నసమూహములకుమధ్య, ఏకం=ఒక్కదానిని, స్వయం=స్వయముగా, గృహాణ=గ్రహించుము, అమీషు=ఈవరునికి సంబంధించిన జనులమధ్య, ఇతి=ఇట్లు, ఉదీర్య=చెప్పి, శేషజిఘృక్షవే; శేష=అసత్యమైన రత్నరాశినే, జిఘృక్షవే=గ్రహింపఁగోరినవానికై, హసన్=నవ్వుచు ననగా నతనికి స్వకీయమగు జ్ఞానము లేనందువలన హాస్యముఁ జేయుచు, ద్వయం=రెంటిని, అనగా సత్యాఽసత్యరత్నముల సమూహమును, దదౌ=ఇచ్చెను.

సమాసములు :

తథ్యానృతరత్నజాతయోః-తథ్యాని చ అనృతాని=తథ్యానృతాని, తథ్యానృతాని చ తాని రత్నాని చ=తథ్యానృతరత్నాని, తథ్యానృతరత్నానాం జాతే=తథ్యానృతరత్నజాతే, తయోః=తథ్యానృతరత్నజాతయోః. చారునితాన్తచారుణోః-నితాన్తం చారు=నితాన్తచారు, చారు చ నితాన్త చారు, చ=చారునితాన్తచారుణీ, తయోః=చారునితాన్తచారుణోః.

తద్ద్వయం—తయోః ద్వయం=తద్ద్వయం, తత్=తద్ద్వయమ్.

శేషజిఘృక్షవే– గ్రహీతు మిచ్ఛుః=జిఘృక్షుః, శేషం జిఘృక్షుః=శేషజిఘృక్షుః. తస్మై=శేషజిఘృక్షవే.

భావము :

ఆ విదర్భరాజు అసలు రత్నములను, నకలు రత్నములను రెండు రాసులుగాఁ బోసి యారత్నరాసులలో ఎవరు కోరినదానిని వారే స్వయముగా తీసికొను దని వరునిపక్షపుజనుల మధ్య చెప్పెను. అప్పుడు నకలు రత్నములు, అసలు రత్నములకంటెను మిక్కిలి కాంతితో మెఱయుచుండగా వానినే తీసికొనఁ గోరినవానిని, రత్నజ్ఞానము లేనందువలన హాస్యము జేయుచు, నా రెండు రకములైన రత్నములను వాని కొసంగెను. అం దసత్యరత్నములను వినోదము కొఱకును, సత్యరత్నముల నౌచిత్యముకొఱకు నిచ్చెను ॥110॥

శ్లో. ఇతి ద్వికృత్వః శుచిమిష్టభోజినాం
దినాని తేషాం కతిచి న్ముదా యయుః,
ద్విరష్టసంవత్సరవారసున్దరీ
పరీష్టిభి స్తుష్టి ముపేయుషాం నిశి. 111

ప. వి. ఇతి - ద్వికృత్వః - శుచిమిష్టభోజినాం - దినాని - తేషాం-కతి - చిత్ - ముదా - యయుః - ద్విరష్ట సంవత్సరవారసున్దరీ పరీష్టిభిః - తుష్టిమ్-ఉపేయుషాం-నిశి.

అర్థము: ఇతి=ఇవ్విధముగా, ద్వికృత్వః=రెండుమాఱులు, అనగా,పగలు,రాత్రి, శుచిమిష్టభోజినాం, శుచి=పరిశుద్ధమును, మిష్ట = మధురమునగు లడ్డు మున్నగు వానిని, భోజినాం=భుజించునట్టి, (తథా=అట్లే) నిశి =రాత్రియందు, ద్విరష్టసంవత్సరవార సుందరీ పరీష్టిభిః; ద్విరష్ట = రెంటిచే గుణించిన ఎనిమిదియగు ననగా పదునాఱు సంవత్సరముల వయస్సుగల్గిన, వారసుందరీ=వేశ్యలయొక్క, పరీష్టిభిః=పరిచర్యలచే, తుష్టిం=ప్రీతిని, ఉపేయుషాం=పొందుచున్న, తేషాం=ఆ నలునికిం జెందిన జనులకు, కతిచిత్=కొన్ని, దినాని=దినములు, ముదా=సంతోషముతో, యయుః=కడచినవి.

సమాసములు :

శుచిమిష్టభోజినాం - శుచి చ తత్ మిష్టం చ=శుచిమిష్టం, శుచిమిష్టం భుఞ్జత ఇతి = శుచిమిష్టభోజినః, తేషాం=శుచిమిష్టభోజినాం.

ద్విరష్ట సంవత్సర వారసున్దరీ పరీష్టిభిః-ద్వి గ్గణితా అష్టౌ=ద్విరష్టౌ, ద్విరష్టౌ సంవత్సరాః యాసాం తాః=ద్విరష్టసంవత్సరాః, ద్విరష్టసంవత్సరాశ్చ తాః వారసున్దర్యశ్చ = ద్విరష్ట సంవత్సరవారసున్దర్యః, ద్విరష్ట సంవత్సర వారసుందరీణాం పరీష్టయః=ద్విరష్ట సంవత్సరవార సుందరీ పరీష్టయః, తాభిః=ద్విరష్ట సంవత్సరవారసుందరీ పరీష్టిభిః.

భావము :

ఇవ్విధముగా పగలును రాత్రియు రెండు మాఱులు, పరిశుద్ధమును, మధురము నగు నాహారమును భుజించుచు రాత్రులయందు పదునాఱు సంవత్సరముల వయస్సు కల్గిన వేశ్యల శుశ్రూషలతో సంతోషమునుఁ బొందుచున్న నలపక్షపు జనులు కొన్ని దినములను సంతోషముగాఁ గడపిరి. ॥111॥

శ్లో॥ ఉవాస వైదర్భ గృహేషు పఞ్చషా
నిశాః కృశాఙ్గీం పరిణీయ తాం నలః,
అథ ప్రతస్థే నిషధాన్ సహాఽనయా
రథేన వార్ష్ణేయగృహీతరశ్మినా. 112

ప. వి. ఉవాస-వైదర్భగృహేషు- పఞ్చషాః-నిశాః- కృశాఙ్గీం- పరిణీయ-తాం-నలః-అథ-ప్రతస్థే-నిషధాన్-సహ-అనయా - రథేన - వార్ష్ణేయగృహీత రశ్మినా.

అర్థము: నలః=నలమహారాజు, కృశాఙ్గీం=సన్నని మేను గల్గిన, తాం=ఆ దమయంతిని, పరిణీయ=పెండ్లాడి, వైదర్భగృహేషు=భీముని భవనములయందు, పఞ్చషాః=ఐదారు, నిశాః=రాత్రులు, ఉవాస=నివసించెను, అథ=తర్వాత నేడవ దినమున, అనయా సహ=ఈదమయంతితోడ, వార్ష్ణేయ గృహీతరశ్మినా; వార్ష్ణేయ=వార్ష్ణేయుఁ డను పేరు గల సారథిచే, గృహీత=పట్టుకొనఁబడిన, రశ్మినా=పగ్గములు గల్గిన, రథేన=రథముచే, నిషధాన్=నిషధదేశములను గుఱించి, ప్రతస్థే=బయలుదేరెను.

సమాసములు :

వైదర్భగృహేషు - విదర్భాణాం రాజా=వైదర్భః, వైదర్భస్య గృహాః =వైదర్భగృహాః, తేషు=వైదర్భగృహేషు.

పఞ్చషాః:- పఞ్చ వా షడ్ వా=పఞ్చషాః, తాః=పఞ్చషాః.
కృశాఙ్గీం - కృశ మఙ్గం యస్యా స్సా=కృశాఙ్గీ, తాం=కృశాఙ్గీం.
వార్ష్ణేయగృహీతరశ్మినా - వృష్ణేః అపత్యం పుమాన్=వార్ష్ణేయః,
వార్ష్ణేయేన గృహీతాః రశ్మయః యస్య సః=వార్ష్ణేయగృహీతరశ్మిః,
తేన=వార్ష్ణేయగృహీతరశ్మినా.

భావము :

నలమహారాజు దమయంతిని పెండ్లియాడి భీమరాజు భవనములయందు నైదారురాత్రు లుండెను. పిదప నేడవదినమునందు దమయంతినిఁ దోడ్కొని, వార్ష్ణేయుఁడు సారథిగాఁ గల్గిన రథముతో నిషధదేశమునుఁ గూర్చి బయలుదేరి వెళ్ళెను ॥112॥

శ్లో. పరస్య న స్ప్రష్టు మిమా మధిక్రియా
ప్రియా శిశుః ప్రాంశు రసా వితి బ్రువన్ ।
రథే స భైమీం స్వయ మధ్యరూరుహత్
న తత్ కిలా శ్లిక్ష దిమాం జనేక్షితః. 113

ప.వి:- పరస్య-న-స్ప్రష్టుమ్-ఇమామ్-అధిక్రియా - ప్రియా-శిశుః - ప్రాంశుః-అసౌ-ఇతి-బ్రువన్-రథే-సః-భైమీం - స్వయం - అధ్యరూరుహత్-న-తత్-కిల-అశ్లిక్షత్-ఇమాం-జనేక్షితః.

అర్థము: పరస్య=నాకంటె భిన్నమైన పురుషునకు, ఇమాం = పతివ్రతయగు నీదమయంతిని, స్ప్రష్టుం=తాకుటకు, అధిక్రియా=అధికారము, న= లేదు, ప్రియా=ప్రియురాలైన దమయంతి, శిశుః=బాలిక యగుటచే కుఱుచనిది. అసౌ=ఈరథము, ప్రాంశుః=ఎత్తైనది. (కావున) తానుగనే రథము నెక్కజాలదు, ఇతి=ఇట్లు, బ్రువన్ కిల=చెప్పుచున్నాడో యనునట్లు, సః=ఆ నలుఁడు స్వయం=తానుగనే, భైమీం= దమయంతిని, రథే=రథమునందు, అధ్యరూరుహత్= (ఆమెయొక్క శరీరస్పర్శనుఁ గోరి) ఎక్కించెను. కిన్తు=కాని, తత్=అప్పుడు,

జనేక్షితస్సన్ = జనులచే చూడఁబడినవాఁడై, ఇమాం = ఈదమయంతిని, నాశ్లిక్షత్ = ఆలింగనము గావింపలేదు.

సమాసములు :

జనేక్షితః- జనై రీక్షితః = జనేక్షితః.

భావము :

పతివ్రతయగు నీదమయంతని నాకంటె నితరు డెవ్వడును స్పృశింప నర్హుఁడు కాడు. ప్రియురాలైన యాదమయంతి చిన్నది.కుఱుచనిది.రథము ఎత్తైనది కాన దానినిఁ దానెక్కఁ జాలదు అని చెప్పుచున్నాడో యనునట్లు, నలుడు తానే యాదమయంతిని నామెయొక్క శరీరస్పర్శనుఁ గోరుచున్నాడో యనునట్లు రథము నెక్కించెను.కాని,ఆ సమయమందు జనులు చూచుచుండుటచే నామెనుఁ గౌగలించుకొనలేదు.॥113॥

శ్లో. ఇతి స్మరః శీఘ్రమతి శ్చకార తం
వధూఞ్చ రోమాఞ్చభరేణ కర్కశౌ,
స్ఖలిష్యతి స్నిగ్ధతనుః ప్రియా దియం
మదీయసీ పీడనభీరుదోర్యుగాత్. 114

ప. వి. ఇతి–స్మరః–శీఘ్రమతిః—చకార-తం-వధూం–చ–రోమాఞ్చభరేణ - కర్కశౌ-స్ఖలిష్యతి - స్నిగ్ధతనుః- ప్రియాత్ - ఇయం - మదీయసీ–పీడనభీరుదోర్యుగాత్.

అర్థము: స్నిగ్ధతనుః = నునుపైన యొడలు గల్గిన, మ్రదీయసీ = మిక్కిలిమెత్తనైన ఇయం = ఈదమయంతి,పీడనభీరుదోర్యుగాత్; పీడన = పట్టుకొనుటచే, దేహము నలుగుటవలన,భీరు = భయమునొందిన, దోర్యుగాత్ = బాహువుల జంట గల్గిన, ప్రియాత్ = ప్రియుడైన నలునుండి,స్ఖలిష్యతి = జారిపడగలదు,ఇతి = అను కారణమువలన,శీఘ్రమతిః = సమయస్ఫూర్తితోఁ

గూడిన బుద్ధి గల్గిన, స్మరః=మన్మథుఁడు, తం=ఆనలుని, వధూం
చ=దమయంతిని, రోమాఞ్చభరేణ; రోమాఞ్చ=పులకములయొక్క,
భరేణ=సమూహముచే, కర్కశౌ=కఠిన స్పర్శగలవారుగ, చకార=
=చేసెను.

వి. ఇచ్చట వీరిఱువురి రోమాఞ్చములు ఒండొరుల శరీరస్పర్శవలనఁ గల్గి
నవి. కాని యవి దమయంతి జారిపడకుండ నుండుటకై యేర్పడినవని
చెప్పుటవలన నుత్ప్రేక్ష.

సమాసములు :

శీఘ్రమతిః-శీఘ్రా మతిః యస్య సః=శీఘ్రమతిః
రోమాఞ్చభరేణ-రోమాఞ్చానాం భరః = రోమాఞ్చభరః, తేన=
రోమాఞ్చభరేణ.
స్నిగ్ధతనుః-స్నిగ్ధా తనుః యస్యాః సా=స్నిగ్ధతనుః.
మ్రదీయసీ-అత్యంతం మృద్వీ=మ్రదీయసీ.
పీడనభీరుదోర్యుగాత్- పీడనాత్ భీరు=పీడనభీరు, దోషోర్యుగం=
దోర్యుగం, పీడనభీరు దోర్యుగం యస్య సః = పీడనభీరుదోర్యుగః,
తస్మాత్=పీడనభీరుదోర్యుగాత్.

భావము :

నునుపును మృదువునునగు శరీరముగల యీ దమయంతిని నలుఁడు
తన రెండు భుజములతోడనుఁ బట్టుకొనెను. ఆమె శరీరము నునుపుగను మృదు
వుగను నుండుటవలన నామె యా బాహువులనుండి జారిపడవచ్చును. అందు
వలన నామెను బాహువులతో గట్టిగా పట్టుకొనవలయును. అట్లు గట్టిగా బట్టు
కొనినచో నాపట్టువలని బాధను నామెయొక్క స్నిగ్ధకోమల శరీరము భరింపఁ
జాలదను భయముతో, నలుఁడు, ఆమెను వదలుగనే పట్టుకొనెను. కాని అట్లు
పట్టుకొనుటవలన నామె జారిపడవచ్చునను భయముతో సమయస్ఫూర్తిగల మన్మ
థుఁడు వారిఱువురి శరీరములయందునుఁ బులకములనుఁ గల్గించి యా శరీరముల
లోని నునుపుతనముఁ దొలగించి గట్టిపఱచి జారనట్లు చేసెనని భావము. ||114||

శ్లో. తథా కి మాజన్మ నిజాఙ్కవర్ధితాం
ప్రహిత్య పుత్రీం పితరౌ విషేదతుః,
విసృజ్య తౌ తం దుహితుః పతిం యథా
వినీతతాలక్షగుణీభవద్గుణమ్. 115

ప. వి. తదా-కిమ్-ఆజన్మ-నిజాఙ్కవర్ధితాం - ప్రహిత్య - పుత్రీం - పితరౌ - విషేదతుః-విసృజ్య-తౌ-తం-దుహితుః-పతిం-యథా- వినీతతాలక్షగుణీభవద్గుణమ్.

అర్థము: పితరౌ=తల్లిదండ్రులు, ఆజన్మ=పుట్టినదిమొదలు, నిజాఙ్కవర్ధితాం, నిజ=తమదైన, అఙ్క=ఒడియందు, వర్ధితాం=పెంచఁబడిన, పుత్రీం=పుత్రికను, ప్రహిత్య=ప్రయాణముఁ జేయించి, తథా=ఆవిధముగా, విషేదతుః కిం=దుఃఖించిరా యేమి? అనగా దుఃఖింపలేదని యర్థము. యథా=ఏ విధముగా, తౌ=ఆ దమయంతియొక్క తల్లిదండ్రులు, వినీతతాలక్షగుణీభవద్గుణం; వినీతతా=వినయసంపదచే, లక్షగుణీభవత్ గుణం=లక్షగుణములుగా నేర్పడు శౌర్యాది గుణములు గల్గిన, దుహితుః=కుమార్తెకు, పతిం=భర్తయైన, తం=ఆ నలుని, విసృజ్య=వదలి, విషేదతుః=దుఃఖము నొందిరి. పుత్రికయొక్క వియోగమున కంటెను గుణశాలియగు నల్లుని తోటి వియోగము వారికి మిక్కిలి దుఃఖకరముగా నుండినదని యర్థము.

సమాసములు :

ఆజన్మ-జన్మనః ఆరభ్య=ఆజన్మ.

నిజాఙ్కవర్ధితాం-నిజౌ చ తౌ అఙ్కౌ చ=నిజాఙ్కౌ, నిజాఙ్కయోః వర్ధితా=నిజాఙ్కవర్ధితా, తామ్=నిజాఙ్కవర్ధితాం.

పితరౌ- మాతా చ పితా చ=పితరౌ.

వినీతతాలక్షగుణీభవద్గుణం- వినీతస్య భావః=వినీతతా, అలక్షాః లక్షా గుణాః భవన్తః=లక్షగుణీభవన్తః, వినీతతయా లక్షగుణీభవన్తః=

వినీతతాలక్షగుణీభవన్తః, వినీతతాలక్షగుణీభవన్తః గుణాః యస్య సః = వినీతతాలక్షగుణీభవద్గుణః, తమ్ = వినీతతాలక్షగుణీభవద్గుణమ్.

భావము :

దమయంతియొక్క తల్లిదండ్రులు, ఆమె పుట్టినది మొదలు తమ యొడులయందుంచుకొని పెంచిన పుత్రికయగు నామెను భర్తయొక్క యింటికిఁ బ్రయాణము చేయించి యట్లు దుఃఖపడలేదు. ఎట్లనగా-వినయసంపదచే లక్షలుగా నేర్పడిన శౌర్యాది గుణములు గల్గిన యానలుని విడచిపెట్టినపుడు ఎంత దుఃఖపడిరో? అనగా పుత్రికతోటి వియోగమున కంటెను గుణశాలియైన యల్లుని తోటి వియోగము వారికి మిక్కిలి విషాదమునుఁ గల్గించినదని భావము. ॥115॥

శ్లో. నిజా దనువ్రజ్య స మణ్డలావధేః
నలం నివృత్తౌ చటులాపతాం గతః,
తడాగకల్లోల ఇవానిలం తటాత్
ధృతాఽఽనతి ర్వ్యావవృతే విదర్భరాట్. 116

ప. వి. నిజాత్-అనువ్రజ్య-సః-మణ్డలావధేః-నలం-నివృత్తౌ - చటులాపతాం - గతః-తడాగకల్లోలః-ఇవ-అనిలం-తటాత్ - ధృతానతిః - వ్యావవృతే - విదర్భరాట్.

అర్థము: నలం = నలమహారాజును, అనువ్రజ్య = వెంటఁబోయి (సాగనంపి), నివృత్తౌ = మఱలివచ్చు సమయమందు, చటులాపతాం, చటు = ప్రియ వాక్యమును, లాపతాం = పలుకుటను, గతః = పొందిన, సః = ఆ, విదర్భరాట్ = విదర్భప్రభువైన భీమరాజు, ధృతానతిః, ధృత = స్వీకరింపబడిన, ఆనతిః = నలుని నమస్కారముగలవాఁడై; అనిలం = గాలిని, అనువ్రజ్య = వెంటనడచి, చటులాపతాం; చటుల = చంచలములైన, ఆపతాం = ఉదకమును కల్గియుండుటను, గతః = పొందిన, తడాగకల్లోలః, తడాగ = కొలనియొక్క, కల్లోలః = గొప్ప తరంగము, ధృతానతిః, ధృత = పొందఁబడిన, ఆనతిః = గట్టుతోటి

యొరిపిడివలన వంగుట గల్గినదై, తటాదివ = గట్టునుండి యెట్లో యట్లు, నిజాత్ = తనదైన, మణ్డలావధేః = రాష్ట్రపు టెల్లయొక్క యంచుల నుండి, వ్యావవృతే = మఱలెను.

సమాసములు :

మణ్డలావధేః-మణ్డలస్య అవధిః = మణ్డలావధిః, తస్మాత్ = మణ్డలావధేః।
చటులాపతాం- చటు, లపతీతి = చటులాపః, చటులాపస్య భావః = చటులాపతా, తాం = చటులాపతాం.
పక్షాన్తరమున-చటులాః ఆపః యస్య సః = చటులాపః, చటులాపస్య భావః = చటులాపతా, తాం = చటులాపతాం.
తడాగకల్లోలః- తడాగస్య కల్లోలః = తడాగకల్లోలః.
ధృతాఽఽనతిః-ధృతా ఆనతిః యేన సః = ధృతాఽఽనతిః.

భావము :

నలుని వెంబడించి కొంతదూరము అతనిని సాగనంపి తిరిగివచ్చు సమయమున, (చటులాపత్వమును) చటుల సంభాషణమును, ననగా చమత్కార యుక్త సంభాషణమునుఁ గావించిన యాభీమరాజు, నలునుండి నమస్కారము గైకొనినవాడై (ధృతానతియై, వాయువును వెంబడించి చటులాపత్వమును) చంచలమగు జలమును కల్గియుండుటను పొందినట్టి యనఁగా గాలిచేఁ గదలింపఁ బడినట్టి కొలనియొక్క గొప్పకెరటము (ధృతానతియై,) గట్టున కొరయుటచేఁ గల్గినట్టి వంగుట గల్గినదై తీరప్రదేశము నుండియో యనునట్లు తన రాష్ట్రపు టెల్లయొక్క యంచునుండి మఱలెను. ॥116॥

శ్లో॥ పితాఽఽత్మనః పుణ్య మనాపదః క్షమా
ధనం మనస్తుష్టి రథాఽఖిలం నలః,
అతః పరం పుత్రి ! న కోఽపి తేఽహమి
త్యుదశ్రు రేష వ్యసృజ న్నిజౌరసీమ్, 117

ప. వి. పితా-ఆత్మనః-పుణ్యమ్-అనాపదః-క్షమా-ఃధనం-మనఃస్తుష్టిః-అథ-అఖిలం-నలః-అతః-పరం-పుత్రి-న-కః-అపి-తే-అహమ్-ఇతి-ఉదశ్రుః-ఏషః-వ్యసృజత్-నిజౌరసీం.

అర్థము: పుత్రి != ఓ పుత్రికా ! ఆత్మనః = నీయొక్క, పుణ్యం = పుణ్యమే, పితా = తండ్రి, ఏల యనగా నతఁడు హితమునుఁ జేయును, అహితమును వారించును. క్షమాః = ఓర్పులు. అనాపదః = ఆపదలను వారించునవి, మనస్తుష్టిః = మనస్సునందలి సంతోషమే అనగా తృప్తియే, ధనం = ధనము, అథ = పిదప, అతః = వీనికంటె, పరం = మఱియొకటి, కిం = ఏమి? (బహు = అధికము, వచ్మి = చెప్పుదును) అఖిలం = ఇప్పుడు చెప్పఁబడినదియు, చెప్పఁబడనిదియు నగున దంతయు, నలః = నలుఁడే (నీకు సర్వస్వము) అతః = ఈ నలునికంటె, అన్యత్ = మఱియొకటి, న = లేదు. అహం తు = నేనో, తవ = నీకు, కోఽపి = ఎవ్వడనో ! అనగా సంబంధము లేనివాఁడను, ఇతి = ఇట్లు (ఉక్త్వా = చెప్పి) ఏషః = ఈ భీముఁడు, ఉదశ్రుః = పైకిఁ బొంగిన కన్నీరు గలవాఁడై, నిజాం = తనదగు, ఔరసీం = పుత్రికను, వ్యసృజత్ = విసర్జించెను. అనగా పుత్రికకు వీడ్కో లొసంగెనని యర్థము.

సమాసములు :

అనాపదః - న విద్యన్తే ఆపదః యాభ్య స్తాః = అనాపదః.

మనస్తుష్టిః - మనసః తుష్టిః = మనస్తుష్టిః.

ఉదశ్రుః-ఉద్గతాని అశ్రూణి యస్య సః = ఉదశ్రుః

నిజౌరసీం - ఉరసా నిర్మితా = ఔరసీ, నిజా చ సా ఔరసీ చ - నిజౌరసీ, తాం = నిజౌరసీం.

భావము :

ఓ బిడ్డా ! నీయొక్క పుణ్యఫలమే తండ్రి యనఁబడును. ఏ యనగా, దండ్రి హితముఁ జేయును. అహితమును వారించును. ఓర్పులు ఆపదలను

నివారించును. మనస్సు ప్రీతియే ధనము. ఇఁక చెప్పవలసిన దేమియున్నది? నలుడే నీకు సర్వస్వము. అతడే నీవు కోరిన దొసగును. నేను ఎవ్వఁడనో! నాతో నీకు సంబంధము లేదు. ఇట్లు చెప్పి, భీముఁడు పొంగివచ్చు కన్నీరు గలవాడై తన పుత్రికకు వీడ్కో లొసంగెను. 117

శ్లో. ప్రియః ప్రియైకాచరణా చ్చిరేణ తాం
పితుః స్మర న్తీ మచికిత్స దాధిషు,
శశామ సోఽమ్బావిరహౌర్వపావకః
న తు ప్రియప్రేమమహామ్బుధావపి. 118

ప. వి. ప్రియః-ప్రియైకా చరణాత్-చిరేణ-తాం-పితుః-స్మర న్తీమ్-అచికిత్సత్-ఆధిషు-శశామ-సః-అమ్బావిరహౌర్వపావకః-న-తు-ప్రియప్రేమ మహామ్బుధౌ-అపి.

అర్థము. ప్రియః = ప్రియుఁడైన నలుఁడు, ప్రియైకాచరణాత్ = కేవలము ప్రీతినిఁ గల్గించు వ్యవహారమువలన ననగా దుఃఖమునుఁ దొలగించుటకై, మనస్సునకు ప్రసాదమునుఁ గల్గించు వ్యవహారమునుఁ జేసి, పితుః = తండ్రిని, స్మర న్తీం = స్మరించుచున్న, తండ్రికై శోకించుచున్న, తాం = ఆదమయంతిని. చిరేణ = బహుకాలముగా, ఆధిషు = తండ్రితోటి యెడఁబాటువలని, దుఃఖముల విషయమున, అచికిత్సత్ = చికిత్స చేసెను. తు = కాని. సః = ఆ, అమ్బావిరహౌర్వపావకః; అమ్బా = తల్లితోటి, విరహ = విరహమువలనఁ గల్గిన, ఔర్వపావకః = బడబాగ్ని, ప్రియ ప్రేమ మహామ్బుధావపి = ప్రియుఁడగు నలుని యనురాగసాగరమందును న శశామ = చల్లారలేదు. కన్యలకు తండ్రియందలి అనురాగముకంటెను తల్లులయందలి యనురాగమే యధికము. కాన తల్లి ఎడబాపు మిక్కిలి సాధ్యముగాక యుండినదని యర్థము.

సమాసములు :

ప్రియైకాచరణాత్ - ప్రియమేవ = ప్రియైకం, ప్రియైకస్య ఆచరణాత్ = ప్రియైకాచరణాత్,

అమ్బావిరహౌర్వపావకః- అమ్బయా విరహః=అమ్బావిరహః, అమ్బా విరహ ఏవ ఔర్వపావకః=అమ్బావిరహౌర్వపావకః.

ప్రియప్రేమమహామ్బుధౌ - ప్రియస్య ప్రేమ=ప్రియప్రేమ, ప్రియ ప్రేమైవ మహామ్బుధిః=ప్రియప్రేమమహామ్బుధిః, తస్మిన్=ప్రియ ప్రేమ మహామ్బుధౌ.

భావము :

నలుఁడు ప్రీతిని కల్గించు పనులచే ననగా మనస్సునకుఁ బ్రసన్నతనుఁ గల్గించు పనులనుఁ గావించి, తండ్రికై దుఃఖించు దమయంతిని చాల కాలమునకు నూరటపఱచెను. కాని యా యతిదుస్సహమగు తల్లితోటి వియోగమువలని దుఃఖమను బడబాగ్ని నలానురాగసముద్రమందును చల్లారలేదు. కన్యలకు తండ్రియందలి యనురాగముకంటెను తల్లియందలి యనురాగ మధికము. కాన తల్లితోటి విరహదుఃఖము శమింపలేదని యాశయము ॥118॥

శ్లో. అసౌ మహీభృ ద్బహుధాతుమణ్డితః
తయా నిజోపత్యకయేవ కామపి
భువా కురఙ్గేక్షణద న్తిచారయోః
బభార శోభాం కృతపాదసేవయా. 119

ప. వి. అసౌ- మహీభృత్- బహుధాతుమణ్డితః- తయా- నిజోపత్యకయా- ఇవ- కామ్- అపి-భువా-కురఙ్గేక్షణద న్తిచారయోః- బభార - శోభాం-కృతపాద సేవయా.

అర్థము:- బహుధాతుమణ్డితః, బహుధాతు = బంగారము మున్నగు పెక్కు ధాతువులచే మణ్డితః=అలఙ్కరింపఁబడిన వాఁడును,పక్షాంతరమున-ఆయా ధాతువులయొక్క గనులతోఁ గూడినదియునగు,అసౌ=ఈ,మహీభృత్= నలమహారాజు (పర్వతము), కురఙ్గేక్షణద న్తిచారయోః, కురఙ్గేక్షణ= జింక కన్నులవంటి కన్నులు, పక్షాన్తరమున- జింకలయొక్క దృష్టి, ద న్తిచారయోః=గజగమనమువంటి నడక, పక్షాన్తరమున- ఏనుగుల

నడక అను నీ రెంటికిని, భువా=స్థానమైన అనగా జింకకన్నులవంటి కన్నులకును, గజగమనమువంటి గమనమునకును ఆశ్రయమైన మృగాక్షి తోడను, గజగామినితోడను, పక్షాన్తరమున మృగములు గజములు అక్కడ నుండుటవలన వాని దృష్టికిని నడకకును స్థానమైనదియు, కృత పాదసేవయా; కృత=చేయబడిన, పాదసేవయా=పాదసేవగల్గిన, అనగా పతిపాదసేవగల్గిన, పక్షాన్తరమున- కృతపాదసేవయా; కృత= చేయబడిన, పాద=ప్రత్యంత పర్వతములయొక్క, సేవయా=సాన్ని ధ్యము గల్గిన, అట్టి, నిజోపత్యకయేవ, నిజ=తనదగు, ఉపత్యకయా ఇవ=పర్వత సమీపభూమిచేతనో యనునట్లు, తయా=ఆ దమయన్తిచే కామపి=అనిర్వాచ్యమైన, శోభాం=శోభను, బభార=ధరించెను.

సమాసములు:

మహీభృత్-మహీం బిభర్తీతి-మహీభృత్.
బహుధాతుమణ్డితః- బహవశ్చ తే ధాతవశ్చ = బహుధాతవః, బహు ధాతుభిః మణ్డితః=బహుధాతుమణ్డితః.
నిజోపత్యకయా- నిజా చ సా ఉపత్యకా చ=నిజోపత్యకా, తయా= నిజోపత్యకయా.
కురఙ్గేక్షణదన్తిచారయోః- కురఙ్గస్య ఈక్షణ మివ ఈక్షణం=కురఙ్గే క్షణం, కురఙ్గస్య ఈక్షణం=కురఙ్గేక్షణం, దన్తిన ఇవ చారః=దన్తిచారః, దన్తినాం చారం దన్తిచారః, కురఙ్గేక్షణం చ, దన్తిచారశ్చ=కురఙ్గేక్షణ దన్తిచారౌ, తయోః=కురఙ్గేక్షణదన్తిచారయోః.
కృతపాదసేవయా - పాదయోః సేవా=పాదసేవా, పాదానాంసేవా= పాదసేవా, కృతా పాదసేవా యయా సా=కృతపాదసేవా, తయా= కృతపాదసేవయా.

భావము :

ఈ నలుడు, బంగారు మున్నగువానిచే నిర్మింపఁబడిన యాభరణములతో నలంకరింపఁబడినవాడు. పర్వతమో బంగారు మున్నగువాని గనులతో నలంకరింప బడినది. మఱియు నీనలమహారాజును, ఈపర్వతమును, జింకకన్నులవంటి కన్నుల

కును, జింకయొక్క కన్నులకును, గజగమనము వంటి గమనమునకును, గజముల సంచారమునకును నాశ్రయమైనదియు, పతిపాదసేవ చేసినదియు, ప్రత్యన్త పర్వతముల సాన్నిధ్యము గలదియునగు పర్వతాసన్న భూమివలెనున్న యాదమయంతిచే ననిర్వాచ్యమగు శోభను ధరించెను. దమయంతి జింక కన్నుల వంటి కన్నులుగలది, గజగమనమువంటి గమనము కల్గినది. కాన కురఙ్గేక్షణ దన్తిచారయైనది. పర్వతముయొక్క ఆసన్నభూమియైన యుపత్యకయు జింకల దృష్టులకును, గజసంచారమునకు స్థానమైనందువలన నదియు కురఙ్గేక్షణదన్తి చారములకు స్థానమైనది. మఱియు నాదమయంతి పతిపాదసేవ చేయుటచేత కృతపాదసేవ యైనది. ఉపత్యకయు ప్రత్యన్త పర్వతసాన్నిధ్యముచే కృతపాద సేవయైనది. ఇట్టి యుపత్యకవంటి దమయంతితో పర్వతము వంటి నలుడు అపూర్వ శోభనుఁ జెందెనని యాశయము. ॥119॥

శ్లో. తదేకతానస్య నృపస్య రక్షితుం
చిరోఢయా భావ మివాత్మని శ్రియా,
విహాయ సాపత్న్య మరఞ్జి భీమజా
సమగ్రతద్వాఞ్ఛితపూర్తివృత్తిభిః. 119

ప. వి. తదేకతానస్య - నృపస్య-రక్షితుం-చిరోఢయా-భావమ్ - ఇవ-ఆత్మని - శ్రియా-విహాయ-సాపత్న్యం-అరఞ్జి-భీమజా-సమగ్రతద్వాఞ్ఛిత పూర్తి వృత్తిభిః.

అర్థము: చిరోఢయా; చిర = చాలా కాలమునుండి, ఊఢయా = ధరింపబడిన దియు, వివాహము చేయబడినదియును, శ్రియా = రాజ్యలక్ష్మిచే, తదే కతానస్య, తదేక = ఆ దమయంతి యందే, తానస్య = ఆసక్తి గల్గిన, నృపస్య = నలునియొక్క, భావ = మనోవృత్తిని ననగా నను రాగమును, ఆత్మని = స్వవిషయమున, రక్షితుమివ = స్థిరపఱచు కొనుటకో యనునట్లు, సాపత్న్యం = సవతి పగను, విహాయ = వదలి, భీమజా = దమయంతి, సమగ్ర తద్వాంఛితపూర్తి వృత్తిభిః; సమగ్ర = అన్నిరకములైన, తద్వాంఛిత = ఆమె కోరికలను, పూర్తి = పూరించుట యందలి, వృత్తిభిః = వ్యాపారములచే, అరఞ్జి = రంజింపఁబడినది.

పతివ్రతలగు స్త్రీలు భర్తలయొక్క మనస్సు రంజిల్లఁజేయుటకు సవతు లనుఁగూడ సేవింతురు.

సమాసములు :

తదేకతానస్య - తస్యా మేకతానః = తదేకతానః, తస్య = తదేక తానస్య.
చిరోఢయా - చిరాత్ ఊఢా = చిరోఢా, తయా = చిరోఢయా.
సాపత్న్యమ్ - సమానః పతిః యస్యాస్సా = సపత్నీ, సపత్న్యాః భావః = సాపత్న్యం, తత్ = సాపత్న్యం.
భీమజా - భీమా జ్జాయత ఇతి = భీమజా.
సమగ్రతద్వాఞ్ఛిత పూర్తి వృత్తిభిః - తస్యాః వాఞ్ఛితాని = తద్వాఞ్ఛితాని, సమగ్రాణి చ తాని తద్వాఞ్ఛితాని చ = సమగ్రతద్వాఞ్ఛితాని, సమగ్రతద్వాఞ్ఛితానాం పూర్తిః = సమగ్రతద్వాఞ్ఛితపూర్తిః, సమగ్రతద్వాఞ్ఛితపూర్తి రేవ వృత్తిః యేషాం తే = సమగ్రతద్వాఞ్ఛిత పూర్తి వృత్తయః, తాభిః = సమగ్ర తద్వాఞ్ఛిత పూర్తి వృత్తిభిః.

భావము :

రాజ్యలక్ష్మి చిరకాలమునుండి నలునిచే వహింపబడినదియు, పెండ్లి యాడబడినదియునై యుండినది. ఆ రాజ్యలక్ష్మి, నలుడు దమయంతిని పరిణయ మాడుట వలన నామె, యారాజ్యలక్ష్మికి సవతియైనది. ఆ రాజ్యలక్ష్మి నలునకు తన యెడ ననురాగము స్థిరపడుటకై, సవతితనపు పగను మాని, దమయంతికి వలసిన సర్వ విధములగు కోరికలను, తీర్చుచు నలుని యెప్పు బడయుటకై యాదమయంతిని రంజింపజేయుచుండినది. పతిహృదయమును రంజిల్లి జేయుటకై పతివ్రతలు సవతులను, గూడ సేవింతురు. 120

శ్లో. మసారమాలావలితోరణాం పురేం
నిజా ద్వియోగాదివ లమ్బితాలకాం,
దదర్శ పశ్యామివ నైషధః పథా
మథాశ్రితోద్గ్రీవక మున్నతై గృహైః. 121

ప. వి: మసారమాలావలితోరణాం-పురీం-నిజాత్- వియోగాత్-ఇవ- లమ్బితాల కాం-దదర్శ- పశ్యామ్- ఇవ నైషధః- పథాం-అథ- ఆశ్రితోద్గ్రీవకం- ఉన్నతైః-గృహైః.

అర్థము: అథ=పిదప, మసారమాలావలితోరణాం - మసారమాలా=ఇంద్రనీల మాలలయొక్క, ఆవలి=పంక్తులే, తోరణాం=వెలపలి ద్వారముల యందు గలది యనగా నింద్రనీలమణులచే నలంకరింపఁ బడిన తోర ణముగలదియు, (కావుననే) నిజాత్=తనదైన, వియోగాత్=ఎడబాపు వలన నగా నలుని విరహమువలన, లమ్బితాలకాం, (దువ్వుట మున్నగు సంస్కారములు లేనందువలన) లమ్బిత=వ్రేలాడు, అలకాం= ముంగురులుగలదియో యనున ట్లున్నదియు, ఉన్నతైః = ఎత్తైన, గృహైః=మేడలచే, ఆశ్రితోద్గ్రీవకం, ఆశ్రిత=అవలంబింపఁ బడిన, ఉద్గ్రీవకం యథా తథా=మెడను నిక్కించినట్లుగా, పథాం=నలుఁడు వచ్చెడు మార్గములను, పశ్యామివ=చూచునదియో యనునట్లున్న, పురీం=పట్టణమును, దదర్శ=చూచెను.

సమాసములు :

మసారమాలావలితోరణాం— మసారాణాం మాలాః=మసారమాలాః, మసారమాలానా మావలిః=మసారమాలావలిః, మసారమాలావలిః తోరణేషు యస్యా స్సా=మసారమాలావలితోరణా, తాం=మసార మాలావలితోరణాం.

లమ్బితాలకాం—లమ్బితాః అలకాః యస్యా స్సా=లమ్బితాలకా, తాం= లమ్బితాలకాం.

పశ్యాం—పశ్యతీతి=పశ్యా, తాం=పశ్యాం.

ఆశ్రితోద్గ్రీవకం—ఉత్థితా చ సా గ్రీవా చ=ఉద్గ్రీవా, ఉద్గ్రీవైవ ఉద్గ్రీవికా, ఆశ్రితా ఉద్గ్రీవికా యస్మిన్ కర్మణి తద్యథా భవతి తథా= ఆశ్రితోద్గ్రీవకం.

భావము :

ఇవ్విధముగా దమయంతి నూరడించిన పిదప నలుఁడు, ఇంద్రనీలమణుల మాలతో శోభించు బహిర్ద్వారములు గలదియై, నలుని వియోగముచే జారిపోయిన కురులు గలదియో యనున ట్లున్నదియును, ఎత్తైన మేడలతో మెడను నిక్కించి నలుఁడు వచ్చెడి మార్గములను చూచుచున్నట్లున్న తనపట్టణమును చూచెను. అనగా ప్రోషితభర్తృక తన తలను దువ్వుకొనక భర్తవచ్చెడి మార్గముల నెట్లు చూచుచుండునో, అట్లే యా పట్టణమును చూచుచుండినదని యాశయము ॥121॥

శ్లో. పురీం నిరీక్ష్యాఽన్యమనా మనాగితి
ప్రియాయ భైమ్యా నిభృతం విసర్జితః,
యయౌ కటాక్షః సహసా నివర్తినా
తదీక్షణే నార్ధపథే సమాగమమ్. 122

ప. వి. పురీం-నిరీక్ష్య-అన్యమనాః-మనాక్-ఇతి-ప్రియాయ-భైమ్యా-నిభృతం-విసర్జితః-యయౌ-కటాక్షః-సహసా-నివర్తినా-తదీక్షణేన-అర్ధపథే-సమాగమామ్.

అర్థము:- పురీం = ఆ పట్టణమును, నిరీక్ష్య = చూచి, మనాక్ = కొంచెము అన్యమనాః; అన్య = ఇతర విషయములయందు లగ్నమైన, మనాః = మనస్సు గల్గినవాడు (తనకాంతుఁ డని ఆలోచించి) భైమ్యా = దమయంతిచే, ప్రియాయ = నలునికై, నిభృతం = గూఢముగా, విసర్జితః = పంపబడిన, కటాక్షః = కడకన్ను, సహసా = వెంటనే, నివర్తినా = మఱలించుచున్న అనగా దమయంతిఁ జూచుటకై విషయాన్తరమునుండి దృష్టిని మరలించుచున్న, తదీక్షణేన; తత్ = ఆ నలుని యొక్క, ఈక్షణేన = దృష్టితో, అర్ధపథే = సగము త్రోవయందు, సమాగమం = సంయోగమును, యయౌ = పొందెను. దమయంతి లజ్జాతిశయమువలన నలుని యెదుట యాతనిముఖమునుఁ చూడజాలలేదు. ఆ నలుఁడు పట్టణమునుఁ జూచుటచే నన్యమనస్సునుఁ గల్గినట్లుగా వివేచించి తన కడ కన్నును నతనివైపు ప్రసరింపఁజేసెను. అప్పుడే నలుఁడుకూడ తన

సంపదతో, సనాథః = కూడిన, మధుః = వసంతుఁడు, క్రమేణ = వరుసగా, మిలితైః = ఒకచోటఁ గలసిన, కుతూహలోత్కైః, కుతూహల = మధుపానమువలని యానందమున, ఉత్కైః = ఔత్సుక్యముగల్గిన, పక్షాన్తరమున, దమయన్తితో గూడిన నలుని జూచుటకై పట్టుదలతోఁడను, నాశ్చర్యముతోఁడను, ఉత్కైః = ఔత్సుక్యమునుఁ బొందిన, అలిభిరివ = తుమ్మెదలవలె, నగరధృతైః; నగర = పట్టణమందు, ధృతైః = సంరక్షణకై యున్న, అమాత్యరత్నైః = మన్త్రిశ్రేష్ఠులతోఁడ, పథి = నగరమార్గమందు, సమియాయ = కలసెను.

సమాసములు :

నగరధృతైః- నగరే ధృతాః = నగరధృతాః, తైః = నగరధృతైః.

కుసుమశ్రియా—కుసుమస్య శ్రీః = కుసుమశ్రీః, తయా = కుసుమశ్రియా.

క్రమమిలితైః-క్రమేణ మిలితాః = క్రమమిలితాః, తైః = క్రమమిలితైః.

కుతూహలోత్కైః— కుతూహలాయ ఉత్కాః = కుతూహలోత్కాః, తైః = కుతూహలోత్కైః.

భావము :

ఇట్లు నగరదర్శనమును, గావించిన పిదప నానలుఁడు భార్యతోఁడ మనోహరుడై పుష్పలక్ష్మితోఁ గూడిన వసంతుడువలె క్రమముగ నొకచోట కలసినవియును, మధుపానమందలి కుతూహలము కొఱకు నౌత్సుక్యముగలవియు నగు తేనెటీగలవలె నున్నవారును, నగరరక్షణమునకై పట్టణమందే యున్న వారును నగు మంత్రి పుంగవులతో రాజమార్గమునందు కలసెను. 123

శ్లో. కియదపి కథయన్ స్వవృత్తజాతం
శ్రవణ కుతూహల చఞ్చలేషు తేషు,
కియదపి నిజదేశవృత్త మేభ్యః
శ్రవణపథం స నయన్ పురీం వివేశ. 124

ప. వి. కియత్-అపి-కథయన్-స్వవృత్తజాతం - శ్రవణకుతూహలచఞ్చలేషు-తేషు-కియత్-అపి-నిజదేశవృత్తమ్-ఏభ్యః-శ్రవణపథం - సః-నయన్-పురీం-వివేశ.

అర్థము: సః=ఆనలుఁడు, శ్రవణకుతూహలచఞ్చలేషు; శ్రవణ=స్వయంవర వృత్తాంతమును వినుటకు కోరికతో, చంచలేషు=ఆసక్తులైన, తేషు=ఆ మంత్రుల విషయమున, స్వవృత్తజాతం; స్వ=తనదగు, వృత్త=సమాచారము యొక్క, జాతం=సమూహమును, ఇంద్రాదులకు తాను దూత్యమును వహించుటమున్నగు ముఖ్యవిషయములను, కియదపి=కొంచెము, కథయన్ = వర్ణించుచు, తథా=అట్లే, నిజదేశవృత్తం=తనదేశ సమాచారమును, ఏభ్యః=ఈ మంత్రుల నుండి, కియదపి=కొంచెము, శ్రవణపథం=కర్ణమార్గమును, నయన్=పొందించుచు అనగా వినుచు, పురీం=నగరమును, వివేశ=ప్రవేశించెను.

సమాసములు :

స్వవృత్తజాతం-స్వస్య వృత్తాని=స్వవృత్తాని, స్వవృత్తానాం జాతం=స్వవృత్తజాతం=తత్, స్వవృత్తజాతం.
శ్రవణకుతూహలచఞ్చలేషు-శ్రవణే కుతూహలం=శ్రవణకుతూహలం, శ్రవణకుతూహలే చఞ్చలాః=శ్రవణకుతూహలచఞ్చలాః, తేషు = శ్రవణకుతూహలచఞ్చలేషు.
నిజదేశవృత్తం-నిజ శ్చాసౌ దేశశ్చ=నిజదేశః, నిజదేశస్య వృత్తం=నిజదేశవృత్తం.
శ్రవణపథం- శ్రవణయోః పన్థాః=శ్రవణపథః, తం=శ్రవణపథం,

భావము :

ఆ నలమహారాజు స్వయంవరవృత్తాంతమును వినుటయందు, ఆసక్తి గల్గిన మంత్రులకు, ఇంద్రాదులకై తాను దూత్యము వహించుట మున్నగు ముఖ్య విషయములను కొంచెము చెప్పుచు, ఆ విధముగనే, తన దేశ వృత్తాంతము మంత్రులవలన కొద్దిగా వినుచు నగరమును ప్రవేశించెను. ॥124॥

శ్లో. అథ పథి పథి లాజై రాత్మనో బాహువల్లీ
ముకులకులసకుల్యైః పూజయన్త్యో జయేతి,
క్షితిపతి ముపనేము స్తం దధానా జనానా
మమృతజలమృణాలీసౌకుమార్యాః కుమార్యః. 125

ప. వి. అథ-పథి-పథి-లాజైః-ఆత్మనః-బాహువల్లీముకులకులసకుల్యైః - పూజయన్త్యః-జయ-ఇతి-క్షితిపతిమ్-ఉపనేముః-తం-దధానాః - జనానామ్ - అమృతజలమృణాలీ సౌకుమార్యాః-కుమార్యః.

అర్థము: అథ = నగరమునుఁ బ్రవేశించిన పిదప, పథి పథి = ప్రతిమార్గము నందును, అమృతజలమృణాలీసౌకుమార్యాః; అమృతజల = అమృతోదకమునందలి, మృణాలీ = తామరతీగె వంటి సౌకుమార్యాః = మృదుత్వము గల్గిన, కుమార్యః = యువతులు అనగా వివాహముఁ జేసికొనని స్త్రీలు, ఆత్మనః = తమయొక్క, బాహువల్లీముకులకులసకుల్యైః; బాహువల్లీ = భుజములనెడి తీగెలయొక్క, ముకులకుల = మొగ్గల సమూహములతో, సకుల్యైః = సమానములైన, లాజైః = బొరుగులచే, జయ = జయింపుము, ఇతి = అని, జయ శబ్ద పూర్వకముగా, పూజయన్త్యః సత్యః = పూజించుచున్నవారై, జనానాం = జనులమధ్య, తం = ఆ, క్షితిపతిం = నలమహారాజును, ఉపనేముః = కొనియాడిరి లేదా స్తుతించిరి.

సమాసములు :

బాహువల్లీముకులకులసకుల్యైః - బాహవ ఏవ వల్ల్యః = బాహువల్ల్యః, బాహువల్లీనాం ముకులాః = బాహువల్లీముకులాః, బాహువల్లీముకులానాం కులం = బాహువల్లీముకులకులం, బాహువల్లీముకులకులేన సకుల్యం యేషాం తే = బాహువల్లీముకులకులసకుల్యాః, తైః = బాహువల్లీముకులకులసకుల్యైః.
అమృతజలమృణాలీసౌకుమార్యాః - అమృతమేవ జలం = అమృతజలం, అమృతజలస్య మృణాల్యః = అమృతజలమృణాల్యః, అమృతజలమృణాలీనాం సౌకుమార్యమివ సౌకుమార్యం యాసాం తాః = అమృతజలమృణాలీ సౌకుమార్యాః.

భావము :

ఆ నలమహారాజు నగర ప్రవేశముఁ గావించిన వెనుక, శ్రోవలయందు నమృతంపు నీటఁ బెరిగిన తామరతీగెలవంటి మెత్తఁదనముగల యవివాహితలగు కన్యకలు, తమ తమ భుజము లనెడి తీగెలయందలి మొగ్గల సమూహమునకు సమానములైన బొరుగులచే ''విజయుఁడవు కమ్మని'' జయశబ్దపూర్వకముగా సపర్యఁ జేయుచు, జనులమధ్య నా నలమహారాజు నభినందించిరి. ॥125॥

శ్లో. అభినవ దమయన్తీ కాన్తి జాలావలోక
ప్రవణపురపురన్ధ్రీ వక్త్రచన్ద్రాన్వయేన,
నిఖిలనగరసౌధాట్టావలీచన్ద్రశాలాః
క్షణమివ నిజసంజ్ఞాం సాన్వయా మన్వభూవన్. 126

ప. వి. అభినవ దమయన్తీ కాన్తి జాలావలోక ప్రవణపురపురన్ధ్రీ వక్త్రచన్ద్రాన్వయేన-నిఖిలనగర సౌధాట్టావలీ చన్ద్రశాలాః-క్షణమ్-ఇవ-నిజసంజ్ఞాం సాన్వయామ్-అన్వభూవన్.

అర్థము. అభినవదమయంతీ కాంతి జాలావలోక ప్రవణపురపురన్ధ్రీ వక్త్రచంద్రాన్వయేన, అభినవ=అప్పుడే వచ్చిన, దమయన్తీ=దమయంతియొక్క, కాన్తిజాల=సౌందర్యరాశిని, అవలోక=చూచుటయందు, ప్రవణ= ఆసక్తిగల్గిన, పురపురన్ధ్రీ = నగరస్త్రీలయొక్క, వక్త్రచన్ద్ర= ముఖచంద్రులయొక్క, అన్వయేన=సంబంధముచే, నిఖిలనగరసౌధాట్టావలీ చంద్రశాలాః; నిఖిల=సమస్తములైన, నగర=పురమందలి, సౌధ= మేడలపైని,అట్టావలీ=పై మిద్దెల వరుసల యందున్న, చన్ద్రశాలాః=శిరో గృహములు, క్షణమివ = క్షణకాలము, అనగా నా ముఖచంద్రుల సంబంధ మున్నంతవరకును, నిజసంజ్ఞాం = చంద్రశాలయను తమ పేరును, సాన్వయాం=అర్థయుక్తముగా ననగా ''చంద్రాణాం శాలా'' అని చంద్రులకు సంబంధించిన శాల యను విధముగా, అన్వభూవన్ = అనుభవించినవి.

సమాసములు :

అభినవ దమయన్తీ కాన్తి జాలావలోక ప్రవణపుర పురన్ధ్రీ వక్త్ర చన్ద్రాన్వయేన - అభినవా చ సా దమయన్తీ చ = అభినవ దమయన్తీ. అభినవ దమయన్త్యాః కాన్తయః = అభినవ దమయన్తీ కాన్తయః, అభినవదమయన్తీకాన్తీనాం జాలం = అభినవ దమయన్తీ కాన్తి జాలం, అభినవ దమయన్తీ కాన్తిజాలస్య అవలోకః = అభినవ దమయన్తీ కాన్తి జాలావలోకః, అభినవ దమయన్తీ కాన్తిజాలావలోకే ప్రవణాః = అభినవ దమయన్తీ కాన్తి జాలావలోక ప్రవణాః, పురస్య పురన్ధ్ర్యః = పురపురన్ధ్ర్యః, అభినవ దమయన్తీ కాన్తి జాలావలోక ప్రవణాశ్చ తాః పుర పురన్ధ్ర్యశ్చ = అభినవదమయన్తీ కాన్తిజాలావలోక ప్రవణ పుర పురన్ధ్ర్యః, అభినవ దమయన్తీ కాన్తిజాలావలోక ప్రవణ పుర పురన్ధ్రీణాం వక్త్రాణ్యేవ చన్ద్రాః = అభినవ దమయన్తీ కాన్తి జాలావలోక ప్రవణ పుర పురంధ్రీ వక్త్రచంద్రాః, అభినవ దమయన్తీ కాన్తి జాలావలోక ప్రవణపుర పురన్ధ్రీ వక్త్రచంద్రాణా మన్వయః = అభినవ దమయన్తీ కాన్తి జాలావలోక ప్రవణ పుర పురన్ధ్రీ వక్త్ర చన్ద్రాన్వయః, తేన = అభినవ దమయన్తీ కాన్తి చన్ద్రావలోక ప్రవణ పుర పురన్ధ్రీ వక్త్ర చన్ద్రాన్వయేన.

నిఖిల నగర సౌధాట్టావలీ చన్ద్రశాలాః - నగరస్య సౌధాః = నగర సౌధాః, నగరసౌధేషు అట్టాః = నగర సౌధాట్టాః, నగర సౌధాట్టానామావల్యః = నగర సౌధాట్టావల్యః, నిఖిలాశ్చ తాః నగర సౌధాట్టావల్యశ్చ = నిఖిల నగర సౌధాట్టావల్యః నిఖిల నగర సౌధాట్టావలీషు చన్ద్రశాలాః = నిఖిల నగర సౌధాట్టావలీ చన్ద్రశాలాః.

నిజసంజ్ఞాం - నిజా చ సా సంజ్ఞా చ = నిజసంజ్ఞా, తాం = నిజసంజ్ఞాం.

సాన్వయాం - అన్వయేన సహితా = సాన్వయా. తాం సాన్వయాం.

భావము :

క్రొత్తగా వచ్చిన దమయన్తియొక్క సౌందర్యానిఁ జూచుటకై యాసక్తులగు నగరస్త్రీ లందఱును మేడలపై కట్టఁబడిన చంద్రశాలల నెక్కి

యుండిరి. ఆ చంద్రశాలలయం దుండి వారు ఆమెను జూచుచుండిరి. వారు, ఆ విధముగా నా చంద్రశాలలయం దుండుటవలన వారి ముఖచంద్ర సంబంధము వాని కేర్పడి యాచంద్రశాలలకు ఆ పేర్లు చంద్రులయొక్క శాలలని సార్థకము లైనవి. అనగా వారి ముఖములే యందు చంద్రులై, అవి యుండుటచే వానికి చంద్రశాలలను పేరును సార్థకము గావించినవని యాశయము||126||

శ్లో. నిషధనృపముఖేన్దుశ్రీసుధాం సౌధవాతా
యనవివరగరశ్మిశ్రేణినాలోపనీతాం,
పపు రతులపిపాసాపాంశులత్వోపరాగా
న్యఖిలపురపురన్ధ్రీనేత్రనీలోత్పలాని. 128

ప. వి. నిషధనృపముఖేన్దుశ్రీసుధాం - సౌధవాతాయనవివరగరశ్మి శ్రేణినాలోపనీతాం - పపుః - అతుల పిపాసా పాంశులత్వోపరాగాని - అఖిల పురపురన్ధ్రీ నేత్రనీలోత్పలాని.

అర్థము:- అతులపిపాసాపాంశులత్వోపరాగాని; అతుల=సాటిలేని, పిపాసా = దాహముచే ననగా చూడఁగోరికచే, పాంశులత్వ=కాలుష్యమువలన అనగా పరపురుషుని చూచుటయందలి పట్టుదలవలని పాపవాసన కల్గియుండుటచే (కావుననే) ఉపరాగ = దుర్నీతికల్గిన, అఖిలపురపురన్ధ్రీ నేత్రనీలోత్పలాని, అఖిల=సకలురైన, పురపురన్ధ్రీ=పురస్త్రీలయొక్క, నేత్ర నీలోత్పలాని=కన్నులనెడి కలువలు, సౌధవాతాయన వివరగ రశ్మిశ్రేణి నాలోపనీతాః, సౌధ=మేడలయొక్క, వాతాయన = గవాక్షముల యందలి, వివర=రంధ్రములను, గ=పొందునట్టి, రశ్మి=నేత్ర కాంతులయొక్క, శ్రేణి=వరుసయనెడి, నాల=రంధ్రములు గల నల్ల కాలువలకాడలచే, ఉపనీతాం = తేఁబడిన అనగా నేత్రసమీపమును పొందింపబడిన, నిషధనృపముఖేన్దు శ్రీసుధాం, నిషధనృప = నిషధ ప్రభువగు నలునియొక్క, ముఖేన్దు = ముఖచంద్రుని యొక్క, శ్రీ సుధాం=శోభయను నమృతమును, పపుః=పానము గావించినవి.

సమాసములు :

నిషధనృపముఖేందుశ్రీసుధాం – నిషధానాం నృపః = నిషధనృపః, ముఖమేవ ఇన్దుః = ముఖేన్దుః, నిషధనృపస్య ముఖేన్దుః = నిషధనృపముఖేన్దుః, నిషధనృప ముఖేన్దోః శ్రీః = నిషధనృపముఖేన్దుశ్రీః =, నిషధనృపముఖేన్దుశ్రీరేవ సుధా = నిషధనృపముఖేన్దు శ్రీసుధా, తాం = నిషధనృపముఖేన్దుశ్రీసుధాం.

సౌధవాతాయనవివరగరశ్మిశ్రేణినాలోపనీతాం – సౌధానాం వాతాయనాని = సౌధవాతాయనాని, సౌధవాతాయనానాం వివరాః = సౌధవాతాయనవివరాః, సౌధవాతాయనవివరాత్ గచ్ఛన్తీతి = సౌధవాతాయనవివరగాః, సౌధవాతాయనవివరగాశ్చ తే రశ్మయశ్చ = సౌధవాతాయనవివరగరశ్మయః, సౌధవాతాయనవివరగరశ్మీనాం శ్రేణిః = సౌధవాతాయనవివరగరశ్మిశ్రేణిః = సౌధవాతాయనవివరగరశ్మిశ్రేణిరేవ నాలః = సౌధవాతాయనవివరగరశ్మిశ్రేణినాలః. సౌధవాతాయనవివరగరశ్మిశ్రేణినాలేన ఉపనీతా = సౌధవాతాయన వివరగరశ్మిశ్రేణినాలోపనీతా, తాం = సౌధవాతాయనవివరగరశ్మి శ్రేణినాలోపనీతాం.

అతులపిపాసాపాంశులత్వోపరాగాణి – పాతు మిచ్ఛా = పిపాసా, అతులా చ సా పిపాసా చ = అతులపిపాసా, పాంశులస్య భావః = పాంశులత్వం, అతులపిపాసయా పాంశులత్వం, అతులపిపాసాపాంసులత్వం, అతులపిపాసాపాంశులత్వేన ఉపరాగః యేషాం తాని = అతులపిపాసాపాంశులత్వోపరాగాణి.

అఖిలపురపురన్ధ్రీనేత్రనీలోత్పలాని – పురస్య పురన్ధ్ర్యః = పురపురన్ధ్ర్యః, అఖిలాశ్చ తాః పురపురన్ధ్ర్యశ్చ = అఖి పురపురన్ధ్ర్యః, నేత్రాణ్యేవ నీలోత్పలాని = నేత్రనీలోత్పలాని, అఖిలపురపురన్ధ్రీనేత్రాణ్యేవ నీలోత్పలాని అఖిలపురపురన్ధ్రీనేత్రనీలోత్పలాని.

భావము :

అతిప్రబలమైన పానేచ్ఛచేత ననగా నితరునును జూడవలయునను గోరికచే, ననగా పరపురుషదర్శనేచ్ఛచే పాపవాసన నొంది, దుర్వ్యసనములపలన

నల్లబారిన ఆనగరమందలి స్త్రీలందఱియొక్క కన్నులనెడి కలువ పూలు మేడల గవాక్షముల రంధ్రములనుండి ప్రవేశించు వారి నేత్రకిరణములనెడి రంధ్రములతోఁ గూడిన కలువకాడల శ్రేణియను గొట్టములచేఁ దేఁబడిన యనగా నేత్రసమీప మునుఁ బొందింపఁబడిన, నలుని ముఖశోభయను నమృతమును పానము గావించి నవి. అనగా నాస్త్రీలనేత్రములు పరపురుషదర్శనముచే పాపమునొంది నల్లబారి కలువలవలె నున్నవి. మేడల గవాక్షముల రంధ్రములనుండి వారు చూచుటవలన, వారి నయనములనుండి ప్రసరించు కిరణములనెడి కలువకాడల గొట్టములు, ఆనలుని ముఖచంద్రశోభయను నమృతమును దేగా దానిని యా స్త్రీ నేత్రములు పానముఁజేసినవి. అనగా నా స్త్రీలు ఆనలుని ముఖశోభను మిక్కిలి యాశతో జూచిరని భావము ॥128॥

శ్లో. అవనిపతి రథోర్ధ్వస్త్రైణపాణిప్రవాల
స్ఖలితసురభిలాజవ్యాజభాజః ప్రతీచ్ఛన్।
ఉపరి కుసుమవృష్టీ రేష వైమానికానా
మభినవకృతభైమీ సౌధభూమిం వివేశ. 128

ప. వి: అవనిపతిః-అథ-ఊర్ధ్వస్త్రైణపాణి ప్రవాల స్ఖలిత సురభిలాజవ్యాజభాజః-ప్రతీచ్ఛన్-ఉపరి-కుసుమవృష్టీః-ఏషః-వైమానికానామ్ - అభినవకృత భైమీ సౌధభూమిం-వివేశ.

అర్థము: అథ = నగరము ప్రవేశించినపిదప, ఏషః = ఈ, అవనిపతిః = నల మహారాజు, ఊర్ధ్వస్త్రైణపాణి ప్రవాలస్ఖలిత సురభిలాజ వ్యాజ భాజః; ఊర్ధ్వ = ఉపరి గృహముల యందున్న, స్త్రైణ = స్త్రీ సమూహము యొక్క, పాణి ప్రవాల = చిగురువంటి హస్తములనుండి, స్ఖలిత = పడి నటువంటి, సురభి = సువాసనగల్గిన, లాజ = పేలాలు లేదా అక్షతలు అనువానియొక్క, వ్యాజ = నెపమును, భాజః = పొందిన, వైమాని కానాం = విమానములచే చరించు దేవతలయొక్క, ఉపరిష్టాత్ = పైనకు; సుమవృష్టీః = పుష్పవర్షములవలె నున్న లాజవర్షములను, ప్రతీచ్ఛన్ = స్వీకరించుచు, అభినవకృతభైమీ సౌధభూమిం; అభినవకృత = క్రొత్తగా నిర్మింపబడిన, భైమీసౌధభూమిః = దమయంతియొక్క భవన ప్రదేశ మునుఁగూర్చి. వివేశ = ప్రవేశించెను,

సమాసములు :

అవనిపతిః- అవనేః పతిః = అవనిపతిః.

ఊర్ధ్వస్త్రైణపాణి ప్రవాల స్ఖలిత సురభిలాజ వ్యాజభాజః- స్త్రీణాం సమూహః = స్త్రైణాః. ఊర్ధ్వేషు స్త్రైణాః = ఊర్ధ్వస్త్రైణాః, పాణిః ప్రవాలః ఇవ = పాణిప్రవాలః, స్త్రైణానాం పాణిప్రవాలః = స్త్రైణపాణిప్రవాలః, ఊర్ధ్వస్త్రైణ పాణిప్రవాలేభ్యః స్ఖలితాః = ఊర్ధ్వస్త్రైణపాణి ప్రవాల స్ఖలితాః, సురభయశ్చ తే లాజాశ్చ = సురభిలాజాః, ఊర్ధ్వస్త్రైణ పాణి ప్రవాలస్ఖలితాశ్చ తే సురభిలాజాశ్చ = ఊర్ధ్వస్త్రైణ పాణి ప్రవాల-స్ఖలిత సురభిలాజాః; ఊర్ధ్వస్త్రైణ పాణి ప్రవాల స్ఖలితసురభిలాజానాం వ్యాజః = ఊర్ధ్వస్త్రైణ పాణిప్రవాల స్ఖలిత సురభిలాజవ్యాజః, ఊర్ధ్వస్త్రైణపాణి ప్రవాల స్ఖలిత సురభిలాజవ్యాజం, భజన్తీతి = ఊర్ధ్వ స్త్రైణపాణి ప్రవాల స్ఖలిత సురభిలాజవ్యాజభాజః, తాః = ఊర్ధ్వస్త్రైణపాణి ప్రవాల స్ఖలిత సురభిలాజవ్యాజభాజః.

కుసుమవృష్టీః- కుసుమానాం వృష్టయః = కుసుమవృష్టయః, తాః = కుసుమవృష్టీః.

అభినవకృత భైమీసౌధభూమిం- అభినవం కృతః = అభినవకృతః, భైమ్యాః సౌధః = భైమీసౌధః, అభినవకృతశ్చాసౌ భైమీసౌధశ్చ = అభినవకృతభైమీసౌధః, అభినవకృతభైమీసౌధస్య భూమిః = అభినవకృత భైమీసౌధభూమిః, తాం = అభినవకృతభైమీసౌధభూమిం.

భావము :

నలుఁడు నగరమునుఁ బ్రవేశించిన పిదప పై మిద్దెల నుండి స్త్రీ సమూహము తమతమ చిగురుఁగేలుఁచే పరిమళవంతములగు పేలాలను లేహ అక్షతలనుఁ గురిపించిరి. కాని ఆలాజము లను నెపముచే విమానములపై సంచరించు దేవతలు కురిపించిన పుష్పవర్షముల నానలుఁడు స్వీకరించుచు, దమయంతి విడిసిన నూతనభవన ముండెడి ప్రదేశమును ప్రవేశించెను. ॥128॥

శ్లో. ఇతి పరిణయ మిత్థం యాన మేకత్ర యానే
ధరచకితకటాక్షప్రేక్షిత ఙ్ఞానయో స్తత్,

దివి దివిషదధీశాః కౌతుకే నావలోక్య
ప్రణిదధు రథ గన్తుం నాకమానన్దసాన్ద్రాః. 129

ప. వి. ఇతి-పరిణయమ్-ఇత్థం-యానమ్-ఏకత్ర - యానే - దరచకిత కటాక్ష ప్రేక్షితం-చ-అనయోః-తత్-దివి-దివిషదధీశాః-కౌతుకేన - అవలోక్య-ప్రణిదధుః-అథ-గన్తుం-నాకమ్-ఆనన్దసాన్ద్రాః.

అర్థము: దివిషదధీశాః-స్వర్గమందలివారి కధిపతులగు దేవతలు, దివి = ఆకసమందు, స్థిత్వా=ఉండి, అనయోః = ఈ దమయంతీ నలులయొక్క, ఇతి = ఈ విధమైన, పరిణయం = వివాహమును, ఇత్థం = ఇట్లు చెప్పిన విధముగా, ఏకత్ర = ఒక, యానే = రథమందు, యానం = ప్రయాణమును, తత్ = ముందుఁ జెప్పబడిన, దరచకితకటాక్షప్రేక్షణం చ; దర = కొంచెము, చకిత = భయపడిన, కటాక్ష = కడ కన్నులతోటి ప్రేక్షితం చ = చూపును, ఒండొరులదృష్టి కలయుటలోని సిగ్గువలన గల్గిన భయముచే నట్టి చూపును: కౌతుకేన = కుతూహలముతో, అవలోక్య = చూచి, అథ = దమయంతియు, నలుఁడును భవనమును, ప్రవేశించిన పిదప, ఆనందసాన్ద్రాః = ఆనందముతో నిండినవారై ; గంతుం = వెళ్ళుటకు, ప్రణిదధుః = ఆలోచించిరి.

సమాసములు :

దరచకిత కటాక్షప్రేక్షితం - దరం చకితః = దరచకితః, దరచకిత శ్చాసౌ కటాక్షః = దరచకిత కటాక్షః, దరచకితకకటాక్షేణ ప్రేక్షితం = దరచకిత కటాక్ష ప్రేక్షితం.

దివిషదధీశాః - దివిషదా మధీశాః = దివిష దధీశాః,

ఆనన్దసాన్ద్రాః - ఆనన్దేన సాన్ద్రాః = ఆనన్దసాన్ద్రాః.

భావము :

దేవతల కధిపతులు, మింటనుండి, దమయంతీనలులయొక్క యీ వివాహమును, ముందుఁజెప్పిన విధముగా నొకరథమునందు ప్రయాణమును, అట్లే ముందు జెప్పిన విధముగా, వారిఱువురి దృష్టులు కలయుటచే కలుగు సిగ్గువలన భయమొందిన కటాక్షదృష్టిని కుతూహలముతో జూచి, పిదప దమయంతి

యానలుఁడును భవనమునుఁ బ్రవేశింపగా నానందముతోఁ గూడినవారై స్వర్గలోక మునకు వెళ్ళుట కాలోచించిరి. 129

శ్లో॥ శ్రీ హర్షం కవిరాజరాజిమకుటాలఙ్కారహీరః సుతం
శ్రీహీరః సుషువే జితేన్ద్రియచయం మామల్లదేవీ చ యం
కాశ్మీరై ర్మహితే చతుర్దశతయీం విద్యాం విదద్భి ర్మహా
కావ్యే తద్భువి నైషధీయచరితే సర్గోఽగమత్ షోడశః. 130

ప. వి. శ్రీహర్షం - కవిరాజరాజిమకుటాలఙ్కారహీరః - సుతం-శ్రీహీరః - సుషువే - జితేన్ద్రియచయం - మామల్లదేవీ - చ-యం-కాశ్మీరైః- మహితే-చతుర్దశతయీం - విద్యాం-విదద్భిః - మహాకావ్యే - తద్భువి - నైషధీయచరితే-సర్గః-అగమత్-షోడశః.

అర్థము :- కవిరాజరాజిమకుటాలఙ్కారహీరః, కవిజరాజరాజి = కవిశ్రేష్ఠుల పఙ్క్తి లోని, మకుట = శ్రేష్ఠమైన వారికి, అలఙ్కార = భూషణమైన, హీరః = వజ్రమణియగు, శ్రీహీరః = శ్రీహీరుఁడు, జితేన్ద్రియచయిం, జిత = జయింపఁబడిన ఇన్ద్రియచయం = ఇంద్రియ సమూహము గల్గిన, శ్రీహర్షం = శ్రీహర్షుఁడను పేరుగల, యం = ఏ, సుతం = కుమారుని, సుషువే = ఉత్పత్తి గావించెనో, మామల్లదేవీ చ = మామల్లదేవి యను తల్లియు, యం సుతం = ఏ కుమారుని, సుషువే = కనెనో, చతుర్దశ తయీం = పదునాలుగు విధములు గల, విద్యాం = విద్యను, విదద్భిః = తెలిసికొనిన, కాశ్మీరైః = కాశ్మీర దేశమందలిఁ, విద్వద్భిః = విద్వాంసు లచేఁ, మహితే = పూజింపఁబడిన, తద్భువి = ఆ శ్రీహర్షుని వలన నుద్భ వించిన యనగా నా శ్రీహర్షునిచే విరచితమైన, నైషధీయచరితే = నైష దీయ చరితమను, మహాకావ్యే = మహాకావ్యమందు, షోడశః సర్గః = పదు నాఱవ సర్గ, అగమత్ = కడచినది.

సమాసములు :

కవిరాజరాజిమకుటాలఙ్కారహీరః - కవీనాం రాజానః = కవిరాజాః, కవిరాజానాం రాజిః = కవిరాజరాజిః, కవిరాజరాజేః మకుటం =

కవిరాజరాజిమకుటం, కవిరాజరాజిమకుటే అలఙ్కారః = కవిరాజరాజి మకుటాలఙ్కారః, కవిరాజరాజి మకుటాలఙ్కార శ్చాసౌ హీరశ్చ= కవిరాజరాజి మకుటాలఙ్కారహీరః.

జితేన్ద్రియచయం – ఇన్ద్రియాణాం చయః=ఇన్ద్రియచయః, జితః- ఇన్ద్రియచయః యేన సః=జితేన్ద్రియచయః, తం=జితేన్ద్రియచయం,

చతుర్దశతయీం - చతుర్దశ అవయవాః యస్యా స్సా=చతుర్దశతయీ తాం=చతుర్దశతయీ.

తద్భువి – తస్మాత్ భవతీతి=తద్భుః, తస్మిన్=తద్భువి.

నైషధీయచరితే – నిషధానాం రాజా=నైషధః, నైషధస్య ఇదం= నైషధీయం, నైషధీయం,చ తత్ చరితం చ = నైషధీయ చరితం, తస్మిన్=నైషధీయచరితే.

షోడశః - షోడశానాం పూరణః=షోడశః.

భావము :

కవిరాజుల పంక్తిలో కిరీట స్థానము నంకరించిన వారికి భూషణమై యలరారు శ్రీ హీరకవి, యింద్రియ విజయము గావించిన శ్రీ హర్షుఁడను సుతుని జనియింపఁ జేయగా తల్లియైన మామల్లదేవి యా సుతునిఁ గనెను. చతుర్దశ విద్యాస్థానములయం దారితేరిన కాశ్మీర విద్వాంసులచే గౌరవింపఁబడినదై యా శ్రీహర్షునిచే విరచితమైన నైషధీయ చరితమను మహా కావ్యమునందు పదునాఱవ సర్గ కడచినది ॥130॥

ఇట్లు

శ్రీ మదాత్రేయ గోత్ర శ్రీమదుడాలి నృసింహ శాస్త్రి తనూజ

విక్రమ సింహపురీ వేద సంస్కృత కలాశాలా

భూతపూర్వ ప్రధానోపాధ్యాయ శ్రీ సుబ్బరామశాస్త్రి

విరచితమగు నైషధాన్ధ్ర వ్యాఖ్యకు

షో డ శ స ర్గ

సమాప్తము.

శ్రీహర్ష నైషధము

సప్తదశ సర్గః

శ్లో. అథారభ్య వృథాప్రాయం ధరిత్రీధావనశ్రమం,
సురాః సరస్వదుల్లోలలీలా జగ్ము ర్యథాగతమ్. 1

ప. వి :- అథ- ఆరభ్య-వృథాప్రాయం-ధరిత్రీధావనశ్రమం - సురాః - సరస్వ దుల్లోలలీలాః-జగ్ముః-యథాగతం.

అర్థము :- అథ = స్వర్గలోకమునకు వెళ్ళుటకు కోరికకలిగిన పిదప, లేదా నల దమయంతులు భవనమును ప్రవేశించిన పిదప, సురాః = ఇంద్రాది దేవతలు, ధరిత్రీ ధావనశ్రమం = భూలోకమునకు వచ్చుట వలన శ్రమను, వృథాప్రాయం = వ్యర్థముగనే (దమయంతి లభింపకపోయినను నలదమయంతులకు వరము లొసంగుటవలన గల్గిన యాత్మగౌరవమును రక్షించుకొనుటవలన "ప్రాయ" శబ్దము ప్రయుక్తము. కాన అన్ని విధములలో వ్యర్థము కాలేదని గ్రహింపవలయును.) ఆరభ్య = చేసి, అనగా తలచి, సరస్వదుల్లోలలీలాః, సరస్వత్ = సాగరము యొక్క, ఉల్లోల = గొప్ప కెరటముల యొక్క, లీలాః = లీలావంటి లీలను గలవారై, యథాగతం = ఎక్కడి నుండి వచ్చిరో లేదా ఎట్లు వచ్చిరో అక్కడికే లేదా అట్లే, జగ్ముః = వెడలిరి.

సమాసములు :

వృథాప్రాయం - వృథేవ వృథాప్రాయం = తం వృథాప్రాయం.
ధరిత్రీధావనశ్రమం - ధరిత్ర్యాః ధావనం = ధరిత్రీధావనం, ధరిత్రీధావనేన శ్రమః = ధరిత్రీధావనశ్రమః, తం = ధరిత్రీధావనశ్రమం.

సరస్వదుల్లోలలీలాః - సరస్వతః ఉల్లోలాః=సరస్వదుల్లోలాః, సరస్వదుల్లోలానాం లీలేవ లీలా యేషాం తే=సరస్వదుల్లోలలీలాః.

యథాగతం-ఆగత మనతిక్రమ్య=యథాగతం.

భావము :

స్వర్గలోకమునకుఁ బోవలయునని కోరిక గల్గిన వెంటనే, ఇంద్రాది దేవతలు భూలోకమునకు వచ్చిన తమ పనియగు దమయంతీవరణము జరుగనందువలన, తమ భూలోకాగమనము వ్యర్థమైన శ్రమగా భావించిరి. కాని దమయంతిని నలునకు వరము లొసంగుటవలన నాత్మగౌరవము రక్షితమైనందువలన నీ లోకమునకు తమరాక పూర్తిగా వ్యర్థము కాలేదు. అయినను తమపని పూర్తిగా నెరవేరనందు వలన సముద్రములో పెద్ద కెరటములవలె నాందోళనతో గూడిన మనస్సుగలవారై వచ్చిన విధముగనే వెళ్ళిరి. అనగా పయనము గావించిరి ॥1॥

శ్లో. భైమీం పత్యే భువ స్తస్మై చిరం చిత్తే ధృతామపి,
విద్యామివ వినీతాయ న విషేదుః ప్రదాయ తే. 2

ప. వి. భైమీం-పత్యే-భువః-తస్మై- చిరం-చిత్తే-ధృతామ్-అపి-విద్యామ్-ఇవ-వినీతాయ-న-విషేదుః-ప్రదాయ-తే.

అర్థము: తే=ఆ దేవతలు, చిరం=చాలాకాలము, చిత్తే=మనస్సునందు, ధృతామపి=స్థాపింపబడినదైనను అనగా కోరబడినదైనను, భైమీం=దమయంతిని, భువః=భూమికి, పత్యే=పాలకుడగు, తస్మై=ఆ నలుని కొఱకు, వినీతాయ=వినయయుక్తుడైన శిష్యునికై, విద్యామివ = జ్ఞానమునువలె, ప్రదాయ = ఇచ్చి, న విషేదుః = దుఃఖింపలేదు. గొప్పవారు యిచ్చి పశ్చాత్తాపము నొందరు. వారికి ఈయఁదగనిది లేదు.

సమాసములు :

భైమీ-భీమస్య అపత్యం స్త్రీ=భైమీ.

భావము :

ఆదేవతలు చాలకాలము తమ హృదయమందు కాంక్షింపఁబడిన ఆ దమయంతిని నలమహారాజుకొఱకు, వినయవంతునకు విద్యనుఁబోలె నొసంగి పశ్చాత్తాపము నొందలేదు. మహాత్ములు దానముగావించినపిదప పశ్చాత్తాపము నొందరు. వారికి ఈయదగని దేదియు లేదు. ॥2॥

శ్లో. కాన్తిమన్తి విమానాని భేజిరే భాసురాః సురాః,
స్ఫటికాద్రే స్తటానీవ ప్రతిబిమ్బా వివస్వతః. 3

ప. వి: కాన్తిమన్తి-విమానాని-భేజిరే-భాసురాః-సురాః-స్ఫటికాద్రేః-తటాని-ఇవ-ప్రతిబింబాః-వివస్వతః.

అర్థము: వివస్వతః=సూర్యునియొక్క, ప్రతిబింబాః=ప్రతిబింబములు, స్ఫటికాద్రేః=కైలాసముయొక్క, తటానీవ=చఱియలనువలె, భాసురాః=తేజోమూర్తులు గలిగిన, సురాః=ఇంద్రాదులు, కాన్తిమన్తి=కాంతితోఁగూడిన, విమానాని=విమానములను, భేజిరే=పొందిరి. అనగా నెక్కిరని యర్థము. దీనిచే విమానములు వాని నెక్కిన యింద్రాదులు గొప్పతేజస్సంపత్తి గలవారని చెప్పబడినది.

సమాసములు :

కాన్తిమన్తి-కాన్తిః ఏషా మస్తీతి=కాన్తిమన్తి, తాని కాన్తిమన్తి.
స్ఫటికాద్రేః-స్ఫటికమయ శ్చాసౌ అద్రిశ్చ=స్ఫటికాద్రిః, తస్య=స్ఫటికాద్రేః.

భావము :

సూర్యుని ప్రతిబింబములు కైలాసపర్వతముయొక్క చఱియలనుఁ బ్రవేశించినట్లు తేజోమూర్తులగు నింద్రాదిదేవతలు కాన్తియుక్తములైన విమానముల నెక్కిరి. సూర్యుఁ డొక్కఁడైనను కైలాసపర్వతపు చఱియ లనెడి యుపాధులు పెక్కులు కావున నాతని ప్రతిబింబములును పెక్కులుగా జెప్పబడినవి ॥3॥

శ్లో. జవా జ్జాతేన వాతేన బలాకృష్టవలాహకైః,
శ్వసనా త్స్వస్య శీఘ్రత్వం రథై రేషా మివాఽకథి. 4

ప.వి: జవాత్-జాతేన-వాతేన-బలాకృష్టవలాహకైః-శ్వసనాత్ - స్వస్య - శీఘ్రత్వం-రథైః-ఏషామ్-ఇవ-అకథి.

అర్థము: జవాత్ = తమవేగమువలన, జాతేన = కలిగిన, వాతేన = గాలిచే, బలాకృష్టవలాహకైః, బం = బలమువలన, ఆకృష్ట = లాగబడిన, వలాహకైః = మేఘములుగలిగిన, ఏషాం = ఈ ఇంద్రాదులయొక్క, రథైః = విమానములచే, స్వస్య = తమకు, శ్వసనాత్ = గాలికంటెను, శీఘ్రత్వం = త్వరితముగావెళ్ళుట, అకథి ఇవ = చెప్పబడినదో యనునట్లుండినది.

సమాసములు :

బలాఽఽకృష్టవలాహకైః—, బలాత్ ఆకృష్టాః వలాహకాః యై స్తే = బలాకృష్టవలాహకాః, తైః = బలాకృష్టవలాహకైః.

భావము :

ఆవిమానముల వేగమువలనఁ గలిగిన గాలి యాకసమందలి మేఘములను లాగికొనిపోవుటవలన వానివేగము వాయువేగమును మించినట్లు కనబడినది. ॥4॥

శ్లో. క్రమా ద్దవీయసాం తేషాం తదానీం సమదృశ్యత,
స్పష్ట మష్టగుణై శ్వర్యాత్ పర్యవస్య న్నివాణిమా. 5

ప.వి: క్రమాత్-దవీయసాం-తేషాం-తదానీం-సమదృశ్యత-స్పష్టమ్ - అష్టగుణైశ్వర్యాత్-పర్యవస్యన్-ఇవ-అణిమా.

అర్థము: క్రమాత్ = క్రమముగా నన‌గా ముమ్ముందు పోవుటవలన, దవీయసాం = మిక్కిలి దూరమున నుండిపోయిన, తేషాం = ఆ యింద్రాదులకు, తదానీం

=దూరస్థితి యేర్పడిన కాలమందు, అణిమా=అణుత్వము, అనగా ఎనిమిది విధములగు ఐశ్వర్యములలో మొదటిదైన ఐశ్వర్యము, అష్ట గుణైశ్వర్యాత్—అష్టగుణ=ఎనిమిది గుణముల స్వరూపముగల, ఐశ్వర్యాత్=వైభవమునకంటెను, అనగా అష్టగుణాత్మకమగు ఐశ్వర్యము కంటెను, అనగా నా యెనిమిది యైశ్వర్యముల సముదాయమునుండి, పర్యవసన్నివ=వేరైనదై శేషించినట్లు, స్పష్టం=స్పష్టముగ, సమదృశ్యత=చూడబడినది. అనగా నింద్రాదులు అణిమాద్యష్టైశ్వర్య సంపన్నులుగాన, వారియందు దాగియున్న యా యెనిమిది గుణములలో నా సమయమున అణిమ యను నైశ్వర్యము ప్రకటితమైనదని యర్థము. వాస్తవముగా వారు దూరమగుట వలననే వారియందు అణిమ గోచరమైనది. ఏ వస్తువైనను దూరమైనకొలది తుది సూక్ష్మముగాఁ గనఁబడుట ప్రసిద్ధము.

వి. వాస్తవమున నింద్రాదులయందు దూరత్వము చేతనే యణుత్వము గోచరమైనది. దానిని వారి యష్టైశ్వర్యములలోఁ జేరిన యణిమగా భావించుట వలన నుత్ప్రేక్ష.

సమాసములు :

దవీయసాం-అతిశయేన దూరాః=దవీయాంసః, తేషాం=దవీయసాం. అష్టగుణైశ్వర్యాత్-అష్ట గుణాః యస్య తత్=అష్టగుణం, అష్టగుణం చ తత్ ఐశ్వర్యం చ =అష్టగుణైశ్వర్యం, తస్మాత్=అష్టగుణైశ్వర్యాత్. అణిమా-అణోః భావః=అణిమా.

భావము :-

ఆ యింద్రాదులు విమానములలో మున్ముందు పోవుటవలన చాల దూరమునకు పోయి, సూక్ష్మరూపమును జెందినవారుగాఁ గనఁబడఁ జొచ్చిరి. అందువలన వారియందున్న అష్టైశ్వర్యములని చెప్పబడు అణిమ, మహిమ, లఘిమ, ప్రాప్తి, ప్రాకామ్యము, ఈశత్వము, వశిత్వ, మను ఎనిమిదింటిలోను అణిమ వేఱుపడినదై వ్యక్తమైనదా యని భావింపఁబడినది. ॥౮॥

శ్లో. తతాన విద్యుతా తేషాం రథే పీతపతాకతామ్,
లబ్ధకేతుశిఖోల్లేఖా లేఖా జలముచః క్వచిత్. 6

ప. వి. తతాన-విద్యుతా-తేషాం-రథే-పీతపతాకతాం-లబ్ధకేతుశిఖోల్లేఖా-లేఖా-జలముచం-క్వచిత్.

అర్థము: క్వచిత్=ఒకయెడ ననగా మింట నొక ప్రదేశమున, జలముచః=మేఘముయొక్క, లేఖా=వరుస, లబ్ధకేతుశిఖోల్లేఖా, లబ్ధ=పొందబడిన, కేతు=ధ్వజములయొక్క, శిఖా=కొనలతోటి, ఉల్లేఖా=ఒరిపిడిని గల్గినదై, తేషాం=ఆ యింద్రాదులయొక్క, రథే=రథమునందు అనగా విమానములయందు, విద్యుతా=మెఱుపుతీగచే, పీతపతాకతాం, పీత=పసుపురంగుగల, పతాకతాం=ధ్వజమును గలిగియుండుటను, తతాన=విస్తరింపఁ జేసినది. ధ్వజములు కట్టిన కొయ్యల కొనలతోటి యొరిపిడిచే నుద్భవించిన మెఱుపులు వారి విమానములయందు పసుపుపచ్చని ధ్వజములవలె ప్రకాశించినవని యర్థము.

సమాసములు :

పీతపతాకతాం-పీతాః పతాకాః యేషాం తే=పీతపతాకాః, పీతపతాకానాం భావః=పీతపతాకతా, తాం=పీతపతాకతాం.

లబ్ధకేతుశిఖోల్లేఖాః-కేతునాం శిఖాః=కేతుశిఖాః, కేతుశిఖానాం ఉల్లేఖః=కేతుశిఖోల్లేఖః. లబ్ధః కేతుశిఖోల్లేఖః యయా సా=లబ్ధకేతుశిఖోల్లేఖా.

భావము:

వారు విమానములయందు వెళ్లునపుడు వారి విమానములకు గట్టబడిన ధ్వజదండముల కొనలు మింట నొక ప్రక్కనున్న మేఘపంక్తి నొరయుటవలన మెఱుపు లేర్పడినవి. ఆ మెఱుపులచే నా ధ్వజములు పసుపుపచ్చని వర్ణము నొందినవి॥6॥.

శ్లో. పునః పున ర్మిల న్తీషు పథి పాథోదప జ్క్తిషు,
నాకనాథరథాలమ్బి బభూవాభరణం ధనుః. 7

ప. వి:- పునః-పునః-మిల న్తీషు-పథి-పాథోదప జ్క్తిషు - నాకనాథరథాలంబి - బభూవ-ఆభరణం-ధనుః.

అర్థము:-నాకనాథరథాలంబి, నాకనాథ=ఇంద్రునియొక్క, రథ=విమానమున, ఆలంబి=వ్రేలాడునట్టి, ధనుః=విల్లు, పథి=ఆకాశమార్గమునందు, పునః పునః = పలుమాఱులు, మిల న్తీషు=కలియుచున్న, పయోద ప జ్తీషు = మేఘ పంక్తులయందు, ఆభరణం=భూషణముగా, బభూవ= ఉండినది. ఏ యే మేఘములు విమానముతోఁ గలియునో నాయా మేఘ బృందమున కిందు9ని ధనస్సు భూషణముగా నుండినదని యర్థము. పూర్వము సూర్య కిరణ సంబంధముచే నేర్పడిన కృత్రిమమగు నింద్ర ధనుస్సుచే మేఘములకు సంబంధ మేర్పడినది. ప్రకృతము వాస్తవమైన యిన్ద్రధనుస్సుతో వానికి సంబంధ మేర్పడినదని యర్థము.

సమాసములు :

పయోదపం క్తిషు -పయోదానాం ప జ్క్తయః=పయోద ప జ్క్తయః, తాసు=పయోద ప జ్క్తిషు.
నాకనాథరథాలంబి-నాకస్య నాథః=నాకనాథః, నాకనాథస్య రథః= నాకనాథరథః, నాకనాథరథం ఆలమ్బత ఇతి=నాకనాథరథాలంబి.

భావము :

ఇంద్రుని విమానమున వ్రేలాడునట్టి యాతని విల్లు గగన మార్గమునందు మాటిమాటికిఁ దగులుచున్న మేఘపంక్తులకు ఆభరణమై శోభించినది. పూర్వము ఆ మేఘములకు సూర్య కిరణ సంబంధముచే నేర్పడిన కృత్రిమ మగు నింద్ర ధనుస్సుతో యోగ మేర్పడగా, ప్రకృతము వాస్తవమగు నింద్ర ధనుస్సుతో యోగ మేర్పడినదని భావము ॥7॥

శ్లో. జలే జలదజాతానాం వజ్రివజ్రానుబిమ్బనైః,
జానే తత్కాలజై స్తేషాం జాతాఽశనిసనాథతా. 8

ప. వి:- జలే- జలదజాతానాం-వజ్రివజ్రానుబింబనైః - జానే - తత్కాలజైః - తేషాం-జాతా-అశనిసనాథతా.

అర్థము:- జలదజాతానాం=మేఘ సమూహములయొక్క, జలే=ఉదకమునందు, తత్కాలజైః, తత్కాల=ఇంద్రాదులు వెళ్ళు సమయమునందు, జైః= కల్గినటువంటి, వజ్రివజ్రానుబిమ్బనైః, వజ్రి=ఇంద్రునియొక్క, వజ్ర= వజ్రాయుధము నందలి, అనుబిమ్బనైః=ప్రతిబింబములచే, తేషాం= ఆ మేఘ సమూహములకు, అశనిసనాథతా = పిడుగుతో కలయిక, జాతా=ఏర్పడినది. (ఇతి=ఇట్లు) జానే=తలంతును.

వి. మేఘజలము లందు వజ్రాయుధ ప్రతిబింబనములచే నశనిసహితత్వము లేకపోయినను, నది గల్గినట్లు చెప్పుటవలన నిది యుత్ప్రేక్ష.

సమాసములు :

జలదజాతానాం - జలదానాం జాతాని=జలదజాతాని, తేషాం = జలదజాతానాం, వజ్రివజ్రానుబిమ్బనైః, వజ్రిణః వజ్రః = వజ్రివజ్రః, వజ్రివజ్రస్య అనుబింబనాని = వజ్రివజ్రానుబింబనాని, తైః = వజ్రివజ్రానుబింబనైః
తత్కాలజైః - స చాసౌ కాలశ్చ = తత్కాలః, తత్కాలే జాయన్తే ఇతి = తత్కాలజాః, తైః = తత్కాలజైః.
అశనిసనాథతా - సనాథస్య భావః = సనాథతా, అశనినా సనాథతా = అశనిసనాథతా

భావము :

మేఘములలోని నీట నింద్రుని వజ్రాయుధము ప్రతిబింబించుచుండినది. అందువలన నా మేఘములకు పిడుగుతో కలయిక ఏర్పడినదని భావము. అశని యనగా వజ్రమనియు పిడుగనియు నర్థము ॥8॥

శ్లో॥ స్ఫుటం సావర్ణివంశ్యానాం కులచ్ఛత్రం మహీభుజాం,
చక్రే దణ్డభృత శ్చుమ్బన్ దణ్డ శ్చణ్డరుచిం క్వచిత్. 9

ప. వి. స్ఫుటం-సావర్ణివంశ్యానాం-కులచ్ఛత్రం-మహీభుజాం-చక్రే-దణ్డభృతః-చుమ్బన్-దణ్డః-చణ్డరుచిం-క్వచిత్.

అర్థము: క్వచిత్ = ఒకానొక ప్రదేశమునందు, దణ్డభృతః = యమునియొక్క, దణ్డః = దండమను నాయుధము, చణ్డరుచిం = తీక్ష్ణకిరణములుగల సూర్యుని, చుమ్బన్ = స్పృశించుచు, సావర్ణివంశ్యానాం, సావర్ణి = సూర్యుని పుత్రుడైన సావర్ణియను నెనిమిదవ మనువుయొక్క, వంశ్యానాం=వంశమున జన్మించిన, మహీభుజాం=రాజులకు, కులచ్ఛత్రం= వంశముయొక్క గొడుగుగా, చక్రే = చేసెను. స్ఫుటం = స్పష్టము. దిగువ దండాయుధ ముండుటవలన, సూర్యమండల మాదండము నాధారముగా చేసుకొనినదై, సూర్యవంశమందలి రాజులకు గొడుగుగాఁ బ్రకాశించినది. ఇంద్రాదులు మేఘమండలమును దాటి సూర్యమండలమునుఁ బొందిరని యర్థము.

వి. యముని దండాయుధముపై నూనిన సూర్యమండలము అతని వంశమందలి రాజులకు ఛత్రముగాక పోయినను ఛత్రముగా భావింపబడినది, గాన నుత్ప్రేక్ష. వ్యంజకమగు స్ఫుటశబ్దము బ్రయోగించుటవలన నది వాచ్యము.

సమాసములు :

సావర్ణివంశ్యానాం - సావర్ణేః వంశే భవాః=సావర్ణివంశ్యాః, తేషాం సావర్ణివంశ్యానాం.

కులచ్ఛత్రం - కులస్య ఛత్రం=కులచ్ఛత్రం, తత్=కులచ్ఛత్రం.

దండభృతః- దండం బిభర్తి ఇతి=దండభృత్. తస్య=దండభృతః.

చండరుచిం - చండా రుచిః యస్య సః = చండరుచిః, తం=చండరుచిం,

భావము :

ఇంద్రాదులు ఆకసమునఁ బోవుచుండగా వారిలో యముని దండాయుధము సూర్యమండలమును దాకుచున్నది. అందువలన నా సూర్యమండలము నా దండముపై నూనినదై యాతని కుమారుడగు సావర్ణి మున్నగువారి వంశస్థులకు ఛత్రముగా నుండెను ॥9॥

శ్లో॥ నలభీమభువోః ప్రేమ్ణి విస్మితాయా దధౌ దివః,
పాశిపాశః శిరఃకమ్పస్రస్త భూషశ్రవఃశ్రియమ్. 10

ప. వి. నలభీమభువోః-ప్రేమ్ణి - విస్మితాయాః - దధౌ-దివః-పాశిపాశః- శిరః కమ్పస్రస్త భూషశ్రవఃశ్రియమ్.

అర్థము: పాశిపాశః-పాశి=వరుణునియొక్క, పాశః=వలయరూపమున నుండెడు పాశాయుధము, నలభీమభువోః = నలదమయంతులయొక్క, ప్రేమ్ణి= పరస్పరానురాగవిషయమునందు, విస్మితాయాః = ఆశ్చర్యమునొందిన, దివః = మిన్ననెడి స్త్రీయొక్క, శిరఃకంపస్రస్త భూషశ్రవఃశ్రియం- శిరఃకంప = తలనుఁ గదలించుటవలన, స్రస్త = జారిన, భూష = భూషణములు గలిగిన, శ్రవః = చెవియొక్క, శ్రియం = శోభవంటి శోభను, దధౌ = ధరించినది.

సమాసములు :

నలభీమభువోః - భీమాత్ భవతీతి = భీమభూః, నలశ్చ భీమభూశ్చ = నలభీమభువౌ, తయోః = నలభీమభువోః.

శిరఃకంపస్రస్త భూషశ్రవఃశ్రియం శిరసః కంపః = శిరః కంపః, శిరఃకంపాత్ స్రస్తాః భూషాః యస్మిన్ తత్ = శిరఃకంపస్రస్తభూషం. శిరఃకంపస్రస్తభూషం చ తత్ శ్రవశ్చ = శిరఃకంపస్రస్తభూష శ్రవః, శిరః కంపస్రస్త భూషశ్రవసః శ్రీరివ శ్రీః = శిరఃకంపస్రస్త భూషశ్రవః. శ్రీః తాం = శిరఃకంపస్రస్తభూషశ్రవఃశ్రియం.

భావము :

వలయాకారముగ నుండెడి వరుణుని పాశాయుధము, నలదమయంతుల పరస్పరాగ విషయమునం దాశ్చర్యపడి తలనూచుచున్న దివి యను స్త్రీకి కమ్మలు జారిపోయిన చెవియొక్క శోభను వహించెను.

శ్లో. పవనస్కన్ధ మారుహ్య నృత్యత్తరకర శ్శిఖీ
అనేన ప్రాపి భైమీతి భ్రమఞ్చక్రే నభస్సదామ్. 11

ప. వి. పవనస్కన్ధమ్-ఆరుహ్య-నృత్యత్తరకరః-శిఖీ-అనేన-ప్రాపి-భైమీ-ఇతి-భ్రమం-చక్రే-నభస్సదామ్.

అర్థము: పవనస్కన్ధం = వాయుమార్గ మను పేరుగల్గిన యాకసమందలి యొక ప్రదేశముయొక్క పైభాగమును, ఆరుహ్య = ఎక్కి, నృత్యత్తరకరః, నృత్యత్తర = మిక్కిలినృత్యముగావించు, కరః = కిరణము అను హస్తములుగల, శిఖీ = అగ్ని, అనగా వాయువేగముచే మిక్కిలి కదులుచున్న జ్వాలలు కలిగిన యగ్ని, నభస్సదాం = ఆకసమున సంచరించుచున్నవారికి, అనేన = ఈ అగ్నిచే, భైమీ = దమయంతి, ప్రాపి = పొంద బడినది కానిచో ఇంత హస్తముల విజృంభణ ఎట్లు వచ్చినది, ఇతి = అని, భ్రమం = భ్రాంతిని, చక్రే = కలిగించెను.

సమాసములు :

పవనస్కన్ధం- పవనస్య స్కన్ధః = పవనస్కన్ధః, తం = పవనస్కన్ధం.
నృత్యత్తరకరః- అతిశయేన నృత్యన్తః = నృత్యత్తరాః, నృత్యత్తరాః కరాః యస్య సః = నృత్యత్తరకరః.
నభస్సదాం- నభసి సీదన్తీతి = నభస్సదః, తేషాం = నభస్సదాం.

భావము :

ఇంద్రాదులలో నొకడైన అగ్ని వాయుపథము నెక్కినవాడై, ఆ వాయువు తన హస్తము లనెడి జ్వాలలను మిక్కిలి యటునిటు కదలించుచుండగా, నతడు

దమయంతిని బడసి సంతోషముతో తనచేతులను కదలించుచున్నాడని భ్రాంతిని ఆకాశమున సంచరించువారికి కల్గించెను.

శ్లో. తతర్ణౌ భారతీ దూనౌ విరహాత్ భీమజాగిరాం,
అధ్వని ధ్వనిభిర్వైణై రనుకల్పై ర్వ్యనోదయత్. 12

ప. వి. తత్కర్ణౌ-భారతీ-దూనౌ-విరహాత్-భీమజాగిరాం - అధ్వని - ధ్వనిభిః - వైణైః-అనుకల్పైః-వ్యనోదయత్.

అర్థము: భారతీ=సరస్వతీదేవి, భీమజాగిరాం, భీమజా = దమయంతియొక్క, గిరాం = మాటలయొక్క, విరహాత్ = అభావమువలన అనగా దమయంతిమాటలు వినబడకపోవుటవలన, దూనౌ=సంతాపముచెందిన, తత్కర్ణౌ—తత్ = ఆ ఇంద్రాదులయొక్క, కర్ణౌ = చెవులను, అధ్వని = ఆకాశమార్గమునందు, అనుకల్పైః = దమయన్తిమాటలకు సమానము లైనను వానికంటె గుణవిహీనములగు, వైణైః = వీణనుండి వెల్వడు, ధ్వనిభిః = ధ్వనులచే, వ్యనోదయత్ = వినోదపరిచినది.

సమాసములు :

తత్కర్ణౌ = తేషాం కర్ణౌ = **తత్కర్ణౌ**, తౌ = **తత్కర్ణౌ**.
భీమజాగిరాం = భీమజాయాః గిరః = భీమజాగిరః, తాసాం = భీమజాగిరాం.
వైణైః = వీణాయాః భవాః = వైణాః, తైః = వైణైః.

భావము :

ఆ యింద్రాదిదేవతలు స్వయంవరసభయం దున్నపుడు దమయంతియొక్క మధురవచనములచే తమచెవులకు పండుగ చేసుకొనుచుండిరి. వారు మింట స్వర్గమునుగూర్చి పయనించుచుండుటవలన వారి చెవుల కట్టి మధురనాదములు దుర్లభము లైనవి. అందువలన ఖిన్నులగుచుండిరి అపుడు సరస్వతీదేవి తన వీణాధ్వనులచే వారిచెవులకు వినోదము కల్గించినది. కాని యాధ్వనులు దమయంతి వచనములవలె మధురములు కాక కొంత మాధుర్యమున తగ్గి యుండినవి.

శ్లో. అథాఽఽయాన్త మవైక్షన్త తే జనౌఘ మసిత్విషం.
తేషాం ప్రత్యుద్గమప్రీత్యా మిలద్వ్యోమేవ మూర్తిమత్. 13

ప. వి. అథ-ఆయాన్తమ్-అవైక్షన్త-తే-జనౌఘం—అసిత్విషం- తేషాం- ప్రత్యుద్గమప్రీత్యా-మిలత్-వ్యోమ-ఇవ-మూర్తిమత్.

అర్థము: అథ=ఆ సరస్వతీదేవి వీణాధ్వనిని వినిన పిదప, తే=ఆ ఇంద్రాదులు, ఆయాన్తం=వచ్చుచున్న, అసిత్విషం=కత్తి యొక్క కాంతివంటికాంతి కలిగిన, జనౌఘం=జనసంఘమును, అనగా నల్లని మైచాయ గలిగిన జనసమూహమును, తేషాం = ఆ ఇంద్రాదులకు, పత్యుద్గమప్రీత్యా, ప్రత్యుద్గమ = ప్రత్యుత్థానమందలి అనగా ఎదుర్కొనుట యందలి, ప్రీత్యా=అభిలాషచే, మిలత్=వచ్చిన, మూర్తిమత్=దేహమును ధరించిన, వ్యోమేవ=ఆకాశమో యనునట్లు, అవైక్షన్త=చూచిరి.

వి. ఇచ్చట నల్లనిదేహచ్ఛాయగలిగిన జనసమూహమును,ఇంద్రాదులకు ప్రత్యుత్థానముఁ జేయుటకు వచ్చిన దేహధారి యగు నాకసముగా భావించుట వలన నుత్ప్రేక్ష. ఇవశబ్ద ప్రయోగము వలన నది వాచ్యము

సమాసములు :

జనౌఘం-జనానాం ఓఘః=జనౌఘః,తం జనౌఘం.
అసిత్విషం-అసేః త్విడివ త్విట్ యస్య సః=అసిత్విట్,తం=అసిత్విషం.
ప్రత్యుద్గమప్రీత్యా-ప్రత్యుద్గమే ప్రీతిః=ప్రత్యుద్గమప్రీతిః, తయా= ప్రత్యుద్గమప్రీత్యా. మూర్తిమత్ = మూర్తిరస్య అస్తీతి = మూర్తిమత్.

భావము :

ఇంద్రాదిదేవతలు వీణాధ్వనిని వినినవెంటనే యాకాశమున నొకవైపు, కత్తివలె నల్లని మైచాయగలిగిన యొకజనసంఘమునుఁ జూచిరి. అది నల్లగా నుండుటవలన నింద్రాదులకు ప్రత్యుత్థానమను మర్యాదను చేయుటకై శరీరమును ధరించి విచ్చేసిన యాకాశముగా భావించబడినది.

శ్లో. అద్రాక్షు రాజిహానం తే స్మర మగ్రేసరం సురాః,
అక్షావినయశిక్షార్థం కలినేవ పురస్కృతమ్. 14.

ప. వి. అద్రాక్షుః-ఆజిహానం-తే-స్మరం-అగ్రేసరం-సురాః-అక్షావినయశిక్షార్థం-కలినా-ఇవ-పురస్కృతం.

అర్థము: తే = ఆ, సురాః = ఇంద్రాదులగు వేల్పులు, ఆజిహానం = వచ్చుచున్న, అగ్రేసరం = ఆజన సమూహమునకు ముందు నడుచుచున్న, కావుననే, అక్షావినయశిక్షార్థం; అక్ష = ఇంద్రియములయొక్క, అవినయ = గర్వమును పక్షాంతరమున, అక్ష = పాచికలకు, ఆ = మిక్కిలి, వినయ = వశీకరణమును, శిక్షార్థం—అభ్యాసమునకై, కలినా = కలిపురుషునిచే, పురస్కృతమివ = పూజింపబడెనో లేదా ముందుంచుకొనబడెనో యను నట్లున్న, స్మరం = మన్మథుని, అద్రాక్షుః = చూచిరి.

సమాసములు :

అక్షావినయశిక్షార్థం = అక్షాణాం అవినయః = అక్షావినయః, అక్షావినయే శిక్షా = అక్షావినయశిక్షా, అక్షావినయశిక్షాయై = అక్షావినయశిక్షార్థం. పక్షాంతరమున, అక్షాణాం అవినయః అక్షావినయః, అక్షావినయే శిక్షా = అక్షావినయశిక్షా. అక్షావినయశిక్షాయై = అక్షావినయశిక్షార్థమ్.

భావము :

ఆ ఇంద్రాదిదేవతలు తమవైపునకు నడుచు జనసమూహమునకు నాయకుడై వచ్చుచున్నట్టి మన్మథుని గాంచిరి. ఆమన్మథుడు ఇంద్రియముల యహంకారమును శిక్షించుటకును, పక్షాంతరమున, పాచికలను వశీకరించుటలో శిక్ష నొసంగుటకును కలిపురుషునిచే ముందుంచుకొనబడెనో యనునట్లుండెను.

శ్లో. అగమార్థం తృణప్రాణాః పృష్ఠస్థీకృతభీహ్రియః,
శష్కులీభుక్తసర్వస్వా జనా యత్పారిపార్శ్వకాః. 15

ప. వి:-అగమ్యార్థం - తృణప్రాణాః - పృష్ఠస్థీకృతభీహ్రియః - శమ్బలీభుక్త సర్వస్వాః-జనాః-యత్పారిపార్శ్వకాః.

అర్థము:-అగమ్యార్థం=అగమ్యయైన స్త్రీని అనగా పొందఁదగనిపరస్త్రీప్రభృతులను పొందుటకై, తృణప్రాణాః=గడ్డిపోచతో సమానముగా నిర్లక్ష్యము గావించబడిన ప్రాణములుగలవారై, పృష్ఠస్థీకృతభీహ్రియః, పృష్ఠస్థీకృత=వెనుకనుంచబడిన యనగా లెక్కింపబడని, భీ=భయము, హ్రియః=సిగ్గుగలవారును, శమ్బలీభుక్తసర్వస్వాః, శంభలీ=వేశ్యలచే, భుక్త=అనుభవింపబడిన, సర్వస్వాః = సర్వధనములుగలవారునగు, జనాః=జనులు, యత్పారిపార్శ్వకాః యత్=ఏమన్మథునకు, పారిపార్శ్వకాః=పరిజనులు అనగా మిత్రులు.

సమాసములు :

అగమ్యార్థం-గంతుం యోగ్యా = గమ్యా, న గమ్యా =అగమ్యా, అగమ్యాయై=అగమ్యార్థమ్.

తృణప్రాణాః-తృణమివ ప్రాణాః యేషాం తే=తృణప్రాణాః.

పృష్ఠస్థీకృతభీహ్రియః-పృష్ఠే తిష్ఠత ఇతి పృష్ఠస్థే, అపృష్ఠస్థే పృష్ఠస్థే కృతే ఇతి పృష్ఠస్థీకృతే, భీశ్చ హ్రీశ్చ=భీహ్రియౌ, పృష్ఠస్థీకృతే భీహ్రియౌ యేషాం తే=పృష్ఠస్థీకృతభీహ్రియః.

శమ్బలీభుక్తసర్వస్వాః-శమ్బలీభిః భుక్తం=శమ్బలీభుక్తం. సర్వం చ తత్ స్వం చ =సర్వస్వం, శమ్బలీభుక్తం సర్వస్వం యేషాం తే= శమ్బలీ భుక్తసర్వస్వాః.

యత్పారిపార్శ్వకాః-పరిపార్శ్వే వర్తన్త ఇతి=పారిపార్శ్వకాః, యస్య పారిపార్శ్వకాః=యత్పారిపార్శ్వకాః.

భావము:

పొందకూడని స్త్రీని పొందుటకై తమప్రాణములను గడ్డిపోచలతో సమానములు గావించుకొనినవారును, భయమును సిగ్గును విడిచిపెట్టినవారును,

వేశ్యలచే ననుభవింపబడిన తమ సర్వస్వములు గలవారునగు జనుల్లు ఆమన్మథునికి బరిజనులై యుండిరని యాశయము ॥15॥

శ్లో. బిభర్తి లోకజిద్భావం బుద్ధస్య స్పర్ధయేవ యః,
యస్యేశతులయేవాత్ర కర్తృత్వ మశరీరిణః. 16

ప.వి.బిభర్తి-లోకజిద్భావం-బుద్ధస్య-స్పర్ధయా-ఇవ-యః-యస్య-ఈశతులయా-ఇవ-అత్ర-కర్తృత్వం-అశరీరిణః.

అర్థము:- యః=ఏ మన్మథుడు, బుద్ధస్య=తన్ను అనగా మన్మథుని జయించుటచే మారజిత్తైన బుద్ధునికి సంబంధించిన, స్పర్ధయా ఇవ–జయింపగోరిక చేతనో యనునట్లు, లోకజిద్భావం=సర్వలోకములను జయింపగలిగి యుండుటను, బిభర్తి=ధరించుచున్నాడు. యస్య=ఏ మన్మథునకు, ఈశతులయా ఇవ = ఈశ్వరునితోటి సామ్యము నపేక్షించుటచేతనో యనునట్లు, అనగా తన దేహమును దహించిన ఈశ్వరునిపై వైరము చేతనో యనునట్లు, అశరీరిణః = దేహము దగ్ధమైనందువలన శరీరము లేక యున్నవానికి, అత్ర = ఈ లోకమందు, కర్తృత్వం = జయశీలత్వము పక్షాంతరమున సృష్టికర్తృత్వము సిద్ధమైనది. పరాభవముపొందినవారు, తమ్ము పరాభవించినవారిపై ఈర్ష్యవహించినవారై వారిసామ్యమును బడయుటకై వారివలె వ్యవహరింతురు. ఈశ్వరునకు ప్రపంచసృష్టికై శరీర మవసరములేదు. ఉపాదానములైన పరమాణువుల ప్రత్యక్షాదులున్న చాలునని తార్కికసిద్ధాంతము.

సమాసములు :

లోకజిద్భావం- లోకం జయతీతి = లోకజిత్, లోకజితః భావః = లోకజిద్భావః, తం = లోకజిద్భావం, ఈశతులయా, ఈశేన తులా = ఈశతులా, తయా = ఈశతులయా.

అశరీరిణః - శరీరం అస్యాస్తి ఇతి = శరీరీ, న శరీరీ = అశరీరీ, తస్య = అశరీరిణః.

భావము :

బుద్ధదేవుడు మారుని అనగా కాముని అనగా కామమును జయించుట వలన, మారజిత్తను పేరును బొందెను. అనగా మన్మథుని జయించినవాడను పేరును బొందెను. అందువలన అతనిపై మన్మథుడు అసూయ వహించి యాతనివలె లోకజిత్తుడుగా నుండుటను వహించెను. అట్లే ఈశ్వరునితో సామ్యమును వహించుటకో యనునట్లు, శరీరములేని తాను ఈ లోకమున కర్తృత్వమును అనగా మన్మథుని పక్షమున లోకమును జయించుటను, ఈశ్వర పక్షమున సృష్టికర్తృత్వమును వహించెను. ప్రపంచసృష్టికి ఈశ్వరునికి పరమాణువుల ప్రత్యక్షజ్ఞానాదులున్న చాలును, కాని శరీర మవసరము లేదు. అట్లే శరీరములేని యామన్మథునకు ప్రపంచజేతృత్వమనెడి కర్తృత్వము సరిపడినదని యాశయము ॥16॥

శ్లో. ఈశ్వరస్య జగత్ కృత్స్నం సృష్టి మాకులయ న్నిమాం,
అస్తి యోఽస్త్రీకృతస్త్రీక స్తస్య వైర మనుస్మరన్. 17

ప. వి. ఈశ్వరస్య-జగత్-కృత్స్నం-సృష్టిం-ఆకులయన్- ఇమాం-అస్తి-యః-అస్త్రీకృతస్త్రీకః - తస్య-వైరం-అనుస్మరన్.

అర్థము: యః=ఏ మన్మథుడు, వైరం=ద్వేషమును అనగా అంగీకరింపక యుండుటను, అనుస్మరన్=మనస్సునందు ఉంచుకొనినవాడై, అస్త్రీకృతస్త్రీకః, అస్త్రీకృత=స్త్రీ భిన్నులుగాజేయబడిన, స్త్రీకః = స్త్రీలు కలవాడై, పక్షాంతరమున, అస్త్రీకృత = అస్త్రములుగా చేయబడిన, స్త్రీకః=స్త్రీలు కలవాడై, ఈశ్వరస్య=ఈశ్వరునియొక్క, ఇమాం= ఈస్త్రీపురుషాత్మకమైన, సృష్టిం=సృష్టియగు, కృత్స్నం=సకలమైన, జగత్=ప్రపంచమును, ఆకులయన్=అస్థిరపరచుచు, అస్తి=ఉన్నాడు.

సమాసములు :

అస్త్రీకృతస్త్రీకః- న స్త్రియః=అస్త్రియః, అస్త్రియః కృతాః=అస్త్రీకృతాః, అస్త్రీకృతాః స్త్రియః యేన సః=అస్త్రీకృతస్త్రీకః, పక్షాంతరమున, న అస్త్రాణి=అనస్త్రాణి, అనస్త్రాణి అస్త్రాణి సంపద్యమానాః కృతాః=అస్త్రీకృతాః, అస్త్రీకృతాః స్త్రియః యేన సః=అస్త్రీకృతస్త్రీకః,

భావము :

మన్మథుడు ఈశ్వరునిపైని వైరమును స్మరించుచు, ననగా నతని సృష్టి నొప్పుకొనరాదను భావమును హృదయమునం దుంచుకొనినవాఁడై, యీశ్వరుడు సృజించిన స్త్రీలను నస్త్రీలుగా ననగా స్త్రీభిన్నులుగాఁ జేయుచున్నాడు. పక్షాంతరమున వారిని తన కార్యములందు నస్త్రములుగా ననగా నాయుధములుగాఁ జేయుచున్నాడు. స్త్రీలు లేనిచో మన్మథుని కార్యములు నెగ్గవుకదా ! ఈ విధముగా ఈశ్వరుని సృష్టియైన యీ ప్రపంచము నంతటిని, తారుమారు చేయుచున్నాడు. అనగా నీశ్వరుడు స్త్రీలను వేరుగా పురుషులను వేరుగా సృజింపగా నీ మన్మథు డది యట్లుండరాదను భావముతో స్త్రీభిన్నులను గూడ స్త్రీలుగాఁ జేయుచు ఈశ్వరసృష్టినిఁ గలతబెట్టుచున్నాడని యాశయము. త్రిపురాసురులను వధించు నపుడు ఈశ్వరుడు విష్ణువుయొక్క మోహినీమూర్తిని అస్త్రముగాఁ జేసుకొనుట వలన ఉభయులకును సామ్యము. ॥17॥

శ్లో॥ చక్రే శక్రాదినేత్రాణాం స్మరః పీత నలశ్రియాం,
అపి దైవత వైద్యాభ్యా మచికిత్స్య మరోచకమ్. 18

ప. వి. చక్రే - శక్రాదినేత్రాణాం - స్మరః- పీతనలశ్రియాం - అపి - దైవత వైద్యాభ్యామ్-అచికిత్స్యమ్-అరోచకమ్.

అర్థము. స్మరః=మన్మథుడు, పీతనలశ్రియాఁ, పీత=పానము గావింపబడిన, నలశ్రియాం=నలసౌందర్యము కలిగిన, అనగా, ప్రత్యక్షము గావింపఁబడిన నలసౌందర్యము గల్గిన, శక్రాదినేత్రాణాం = ఇంద్రుడు మున్నగు దిక్పాలుర నేత్రములకు, దైవత వైద్యాభ్యామపి=దేవతలకు వైద్యులైన అశ్వినీ కుమారులచేతను, అచికిత్స్యం = చికిత్స చేయ సాధ్యముగాని, ఆరోచకం= రోగవిశేషమును, చక్రే=కల్గించెను.

సమాసములు ;

శక్రాదినేత్రాణాం- శక్రః ఆదిః యేషాం తే-శక్రాదయః, శక్రాదీనాం నేత్రాణి=శక్రాదినేత్రాణి, తేషాం=శక్రాదినేత్రాణాం.

పీతనలశ్రియాం- నలస్య శ్రీః=నలశ్రీః, పీతా నలశ్రీః యై స్తాని= పీతనలశ్రీణి, తేషాం=పీతనలశ్రియాం.

దైవత వైద్యాభ్యాం- దైవతానాం వైద్యౌ=దైవతవైద్యౌ, తాభ్యాం= దైవత వైద్యాభ్యాం.

అచికిత్స్యం - చికిత్సితుం శక్యం=చికిత్స్యం, న చికిత్స్యం=అచికిత్స్యం, తత్=అచికిత్స్యమ్.

భావము :

ఇంద్రాది దేవతల నేత్రములు నలుని సౌందర్యమును గాఢముగాఁ జూచుటవలన వారి నేత్రములయందు మన్మథుడు అశ్వినీకుమారులచేతనుఁ గుదుర్చుటకు సాధ్యముకాని యరోచకమను వ్యాధిని గల్గించెను. అరోచకమనగా రుచినిఁ దొలగించునట్టి వ్యాధి. వారు నలుని సౌందర్యమును జూచుటతో, మన్మథుని రూపమునుఁ జూచుటకు కోరిక వారికి కలుగలేదని యర్థము. అనగా నలుని సౌందర్యము మన్మథుని సౌందర్యము నతిశయించినదని భావము ॥18॥

శ్లో. యత్తత్ క్షిపన్త ముత్కమ్ప ముత్థాయుక మథారుణం,
బుబుధు ర్విబుధాః క్రోధ మాక్రోశాక్రోశ ఘోషణమ్. 19

ప. వి. యత్ - తత్ - క్షిపన్తమ్ - ఉత్కమ్పమ్- ఉత్థాయుకమ్-అథ-అరుణం- బుబుధుః-విబుధాః-క్రోధమ్-ఆక్రోశాక్రోశ ఘోషణమ్.

అర్థము. అథ = మన్మథుని జూచిన పిదప, విబుధాః = దేవతలు, యత్తత్ = ఏదియో యొక మట్టిపెళ్లవంటి వస్తువును, క్షిపంతం = దూరముగా విసరుచున్న అనగా నితరులను గొట్టుటకై విసరుచున్న, ఉత్కంపం = కోపాదులచే నధికమైన వణకు గలిగిన, ఉత్థాయుకం = యుద్ధమునకై పురికొల్పుచున్న, ఆక్రోశాక్రోశ ఘోషణం, ఆక్రోశ = కోసుదూరము వరకును, ఆక్రోశఘోషణం - పరనిందతో గూడిన తిరస్కారమునకు సంబంధించిన గట్టి యుచ్చారణగల్గిన, అరుణం = ఎఱ్ఱనైన, క్రోధం = దేహమును ధరించిన కోపమనెడు శత్రువును, బుబుధుః = తెలిసికొనిరి. చెప్పబడిన గుర్తులచే క్రోధమును శత్రువుగా గ్రహించిరని యర్థము.

సమాసములు :

ఉత్కమ్ప - ఉద్గతః కమ్పః యస్య సః = ఉత్కమ్పః, తం = ఉత్కమ్పం.
ఉత్థాయుకం-ఉత్థాపయతీతి = ఉత్థాయుకః, తం = ఉత్థాయుకం.
ఆక్రోశాక్రోశ ఘోషణం- క్రోశ మభివ్యాప్య = ఆక్రోశం, ఆక్రోశస్య ఘోషణం = ఆక్రోశ ఘోషణం, ఆక్రోశం ఆక్రోశ ఘోషణం యస్య సః = ఆక్రోశ ఘోషణః, తం = ఆక్రోశాక్రోశ ఘోషణం.

భావము :

ఇట్లు మన్మథునిఁ జూచిన పిదప దేవతలు కొట్టుటకై దూరమునుండి మట్టి పెల్లలు మున్నగువానిని విసరుచున్న, కోపముచే వణుకుచు, యుద్ధమునకు పురికొల్పుచున్నట్టిదై కోసుదూరము వరకు వినపడునట్టి తిరస్కారభాషణములు గల్గిన, యెఱ్ఱనివన్నె గల్గినట్టి దేహధారియగు క్రోధ మను శత్రువును గాంచిరి. పై చిహ్నములచే క్రోధమే శరీరమెత్తుకొని వచ్చిన దానినిగా దేవతలు భావించి రని యాశయము. ॥19॥

శ్లో. య ముపాసత దన్తోష్ఠక్షతాసృక్ శిష్యచక్షుషః
భ్రుకుటీఫణినీనాద నిభనిఃశ్వాసఫూత్కృతాః. 20

ప. వి. యమ్- ఉపాసత - దన్తోష్ఠక్షతాసృక్శిష్యచక్షుషః - భ్రుకుటీఫణినీనాద నిభనిఃశ్వాసఫూత్కృతాః.

అర్థము: యం = ఏక్రోధుని, దన్తోష్ఠక్షతాసృక్ శిష్య చక్షుషః, దన్త=దంతముల చేత, ఓష్ఠ = పెదవులను, క్షత = కొఱకుటచేత నేర్పడిన, అసృక్ = నెత్తురునకు, శిష్య = సమానములైన, చక్షుషః = కన్నులుగల, భ్రుకుటీ ఫణినీనాదనిభనిఃశ్వాస ఫూత్కృతాః, భ్రుకుటీ = బొమముడి పాట్లనెడి, ఫణినీ = ఆడసర్పములయొక్క, నాద = ధ్వనితో, నిభ = సమానమైన, నిఃశ్వాస = నిట్టూర్పులయొక్క, ఫూత్కృతాః = ఫూత్‌యను ధ్వనులు గల్గిన పరిజనులు, ఉపాసత = సేవించిరి.

సమాసములు :

దన్తౌష్ఠక్షతాసృక్ శిష్య చక్షుషః - దన్తైః ఓష్ఠానాం క్షతాని=దన్తౌష్ఠ క్షతాని, దన్తౌష్ఠక్షతైః అసృక్=దన్తౌష్ఠక్షతాసృక్, దన్తౌష్ఠక్షతాసృజా శిష్యాణి=దన్తౌష్ఠక్షతాసృక్ శిష్యాణి, దన్తౌష్ఠక్షతాసృక్శిష్యాణి చక్షూంషి యేషాం తే=దన్తౌష్ఠక్షతాసృక్ శిష్య చక్షుషః.

భ్రుకుటీఫణినీనాదనిభనిఃశ్వాస ఫూత్కృతాః— భ్రుకుట్య ఏవ ఫణిన్యః=భ్రుకుటీఫణిన్యః. భ్రుకుటీఫణినీనాం నాదః=భ్రుకుటీఫణినీ నాదః, భ్రుకుటీఫణినీనాదేన సదృశాః = భ్రుకుటీఫణినీనాదనిభాః, భ్రుకుటీఫణినీనాదనిభాశ్చ తే నిఃశ్వాసాశ్చ = భ్రుకుటీఫణినీనాదనిభనిః శ్వాసాః, భ్రుకుటీఫణినీనాదనిభనిఃశ్వాసానాం ఫూత్కృతాని యేషాం తే = భ్రుకుటీఫణినీనాదనిభనిఃశ్వాసఫూత్కృతాః.

భావము :

ఆక్రోధుని పరిజనులు తమ దంతములచే పెదవులను కొఱకుటవలన ఏర్పడిన గాయములనుండి యుద్భవించిన రక్తముతో సమానమగు నెఱ్ఱనికనులు గలవారై, బొమముడిపాటనెడు యాడుసర్పముల బుసలతో సమానములగు నిట్టూర్పుల ఫూత్కారధ్వనులు గలవారై యాతనిని సేవించిరి. అనగా నాక్రోధు డెట్టివాడో అతని పరిజనులును నట్టిక్రూరులుగనే యుండిరని యాశయము ॥20॥

శ్లో. దుర్గం కామాశుగేనాఽపి దుర్లంఘ్య మవలంబ్య యః,
దుర్వాసోహృదయం లోకాన్ సేన్ద్రానపి దిధక్షతి. 20

ప.వి. దుర్గం-కామాశుగేన-అపి- దుర్లంఘ్యమ్- అవలంబ్య- యః- దుర్వాసోహృదయం- లోకాన్- సేన్ద్రాన్-అపి-దిధక్షతి.

అర్థము: యః = ఏక్రోధుడు, కామాశుగేనాఽపి = మన్మథునిబాణముచేతను, దుర్లంఘ్యం=లంఘింపశక్యముకాని, దుర్వాసోహృదయం-దుర్వాసః= దుర్వాసమహర్షియొక్క, హృదయం=హృదయమనెడి, దుర్గం=దుర్గ

మును, అవలంబ్య = ఆశ్రయించి, సేన్ద్రాన్నపి = ఇంద్రునితోకూడిన, లోకాన్ = లోకములను అనగా మూడులోకములను, దిధక్షతి = దహింప గోరుచున్నది. నిత్య కోపియగు దుర్వాసమహర్షి ఎవ్వరికిని ధర్షింప శక్యుడుగాడని ప్రసిద్ధి.

సమాసములు :

దుర్గం - దుఃఖేన గంతుం శక్యం = దుర్గం, తం = దుర్గం.
కామాశుగేన - కామస్య ఆశుగః = కామాశుగః, తేన = కామాశుగేన.
దుర్లంఘ్యం - దుఃఖేన లంఘయితుం శక్యః = దుర్లంఘ్యః, తం = దుర్లంఘ్యం.
దుర్వాసోహృదయం - దుర్వాససః హృదయం = దుర్వాసోహృదయం, తత్ = దుర్వాసోహృదయం.
సేన్ద్రాన్ - ఇన్ద్రేణ సహ వర్తన్త ఇతి = సేన్ద్రాః, తాన్ = సేన్ద్రాన్.

భావము :

ఆక్రోధుడు మన్మథుని బాణమునకును లంఘింప శక్యముకాని దుర్వాసుని హృదయమువంటి హృదయమను దుర్గమును బొంది ఇంద్రునితో కూడిన లోకములను దహింప గోరుచుండెను ॥21॥

శ్లో. వైరాగ్యం యః కరోత్యుచ్చైః రఞ్జనం జనయన్నపి,
సూతే సర్వేన్ద్రియాచ్ఛాది ప్రజ్వలన్నపి యస్తమః.22

ప. వి:- వైరాగ్యం-యః-కరోతి-ఉచ్చైః-రఞ్జనం - జనయన్-అపి - సూతే-సర్వేన్ద్రియాచ్ఛాది-ప్రజ్వలన్-అపి-యః-తమః.

అర్థము:- యః = ఏక్రోధుడు, ఉచ్చైః = అధికముగా, రఞ్జనం = రక్తవర్ణమును జనయన్నపి = కల్గించుచున్నను, వైరాగ్యం = రక్త వర్ణత్వము లేకయుండుటను, విరక్తిని, కరోతి = చేయుచున్నాడు. అనగా కోపము వచ్చిన వానికి దేనియందును గోరిక యుండదు. తథా = అట్లే, యః = ఏక్రోధుడు

ప్రజ్వలన్నపి=మండుచున్నను, అనగా ప్రకాశించుచున్నను, అనగా లోన సంతాపమును కల్గించుచున్నను, సర్వేన్ద్రియాచ్ఛాది, సర్వేన్ద్రియ= కన్ను ముక్కు మొదలగు జ్ఞానేన్ద్రియములను, ఆచ్ఛాది = ఆవరించునట్టి, తమః = మోహమును, అంధకారమును, సూతే = కలిగించుచున్నాడు. క్రోధముచే నంధుడైన వాని కేదియును కానరాదు.

వి. 1) రక్త వర్ణత్వమునుఁ గల్గించుచును, వైరాగ్యమును ననగా రక్తవర్ణ రాహిత్యమును, కల్గించునని చెప్పుటవలన విరోధాభాసాలంకారము. వైరాగ్యమనగా విరక్తియని చెప్పుటవలన విరోధమునకు పరిహారమగును.

2) ప్రకాశమానుఁడైనను అంధకారము కల్గించునని చెప్పుట వలన విరోధాభాసము, అంధకార మనగా మోహమని చెప్పుటవలన విరోధమునకు పరిహారము.

సమాసములు :

వైరాగ్యం - విరాగిణో భావః = వైరాగ్యం.
సర్వేన్ద్రియాచ్ఛాది- సర్వాణి చ తాని ఇంద్రియాణి = సర్వేన్ద్రియాణి. సర్వేన్ద్రియాణి ఆచ్ఛాదయతీతి = సర్వేన్ద్రియాచ్ఛాది, తత్ = సర్వేన్ద్రియాచ్ఛాది.

భావము :

ఆక్రోధుడు ఎక్కువ రాగమును అనగా రక్త వర్ణత్వమును కలిగించుచున్నను, వైరాగ్యమును (రక్తవర్ణ రాహిత్యమును) విరక్తిని కలిగించుచున్నాడు. అట్లే లోన సంతాపము కలిగించుటచే ప్రజ్వలించుచున్నను (ప్రకాశించుచున్నను) అంధకారమును (మోహమును) గలిగించుచున్నాడు ॥22॥

శ్లో. పంచేషువిజయాసక్తౌ భవస్య క్రుధ్యతో జయాత్,
యేనాన్యవిగృహీతారి జయకాలనయ శ్రితః. 23

ప. వి:- పంచేషువిజయాసక్తౌ-భవస్య-క్రుధ్యతః-జయాత్ - యేన-అన్య-విగృహీతారిజయకాలనయః శ్రితః.

అర్థము:- పంచేషువిజయాసక్తౌ, పంచేషు = మన్మథునియొక్క, విజయ = విజయమందలి విషయమున, అసక్తౌ సత్యాం = పట్టుదల లేనందునవలన అశక్తి యేర్పడగా, క్రుధ్యతః = కోపించునట్టి, భవస్య = శివుని, జయాత్ = జయించుటవలన, అనగా తన్ను వశీకరించుటయను కారణము వలన, యేన = ఏక్రోధునిచే, అన్యవిగృహీతారిజయకాలనయః, అన్య = ఇతరులచే, విగృహీత = నిగ్రహింపబడిన, అరి = శత్రువును, జయ = జయించుటకు, కాల = తగిన కాలమనెడు, నయః = ఉపాయము శ్రితః = ఆశ్రయింపబడినది.

సమాసములు :

పంచేషువిజయం, పంచ ఇషవః యస్య సః = పంచేషుః, పంచేషోః విజయః = పంచేషువిజయః, పంచేషువిజయే ఆసక్తిః = పంచేషువిజయాసక్తిః, తస్యాం = పంచేషువిజయాసక్తౌ.

అన్యవిగృహీతారిజయకాలనయః-అన్యేన విగృహీతః= అన్యవిగృహీతః. అన్యవిగృహీతశ్చాసౌ అరిశ్చ = అన్యవిగృహీతారిః, అన్యవిగృహీతారేః జయః = అన్యవిగృహీతారిజయః, అన్య విగృహీతారిజయస్య కాలః = అన్యవిగృహీతారి జయకాలః. అన్యవిగృహీతారిజయకాలస్య నయః = అన్యవిగృహీతారి జయకాలనయః.

భావము :

పూర్వము మన్మథు నోడించుటలో పట్టుదల లేనందువలన నశక్తిచే కోపించుచున్న శివుని తనకు తాను వశీకరించుకొనెను. అందువలన నొంటరిగా తాను శత్రువును జయింప లేకపోయినపుడు, మరియొకనితో నాతడు యుద్ధమాడు సమయమున, అతని నోడించుటకు అవకాశము చేసికొనుట యను ఉపాయమును ఆ క్రోధుడు పన్నెను. మరియొక్క సమయమున నోడింపశక్యముకాని శివుని మన్మథునితోటి యుద్ధకాలమున క్రోధుడు జయింపగలిగెనని యర్థము ॥23॥

శ్లో. హస్తౌ విస్తారయ న్నిభ్యే బిభ్య దర్ధపథస్థవాక్,
సూచయన్ కాకు మాకూతై ర్లోభ స్తత్ర వ్యలోకి తైః. 24

ప. వి. హస్తౌ-విస్తారయన్-ఇభ్యే-బిభ్యత్-అర్ధపథస్థవాన్- సూచయన్-కాకుమ్-ఆకూతైః-లోభః-తత్ర-వ్యలోకి-తైః.

అర్థము: ఇభ్యే=ధనవస్తు విషయమునందు, హస్తౌ=రెండుచేతులను, విస్తారయన్=లోభముతో చాచుచు, బిభ్యత్=ఇచ్చునో ఇయ్య డోయను కారణము వలన, భయపడుచు, కావుననే అర్ధపథస్థవాక్=హృదయమునుండి వెల్వడి కంఠమునకు వచ్చి బయటికి వెల్వడక మార్గమధ్యమున నిలిచిన వాక్కు-గలిగినవాడై (తథా=అట్లే) ఆకూతైః=తన దీనత్వమును ప్రకటించు చేష్టలచే, కాకుం=శోకభయాదులచేఁ గలిగిన వికృతధ్వనిని; సూచయన్=సూచించుచు, (తథా=అట్టే) వ్రేళ్ళను నోట నుంచుకొనుట మున్నగు చేష్టలచే "దేహి, దేహి'' అని భయదైన్యములతో వికృతమైన మాట నుచ్చరించుచు, లోభః=శరీరమును ధరించిన లోభము, తత్ర = ఆజన మధ్యమున, తైః = ఆ దేవతలచే, వ్యలోకి = చూడబడెను.

సమాసములు :

అర్ధపథస్థవాక్–పథః అర్ధం = అర్ధపథం, అర్ధపథే తిష్ఠతీతి = అర్ధ పథస్థా, అర్ధపథస్థా వాక్ యిస్య సః = అర్ధపథస్థవాక్.

భావము :

ఆ వచ్చుచున్న జనసమూహమునందు ఇంద్రాదిదేవతలు దేహమును ధరించిన లోభమును అనగా లోభుని గాంచిరి. ఆ లోభుడు ధనవంతుని చూచి, చేయి చాచుచు, అత డిచ్చునో ఈయఁడోయని భయపడుచు, అందు వల్లనే మనస్సు నుండి వచ్చిన మాటను లోపలనే అణచుకొనుచు తన దైన్యాదులను సూచించు చేష్టలచే శోకాదులవలన గల్గునట్టి వికృతధ్వను లను వ్యక్తపఱచుచు ననగా నోటవేళ్ళ నుంచుకొనుట మున్నగు చేష్టలచే

''దేహి దేహి'' (ఇమ్ము-ఇమ్ము) అని భయముచేతను, దుఃఖముచేతను వికృతమైన ధ్వనిని చేయుచుండెను. ॥24॥

శ్లో. దైన్యస్తైన్యమయా నిత్య మత్యాహారామయావినః,
భుంజాన జనసాకూతపశ్యా యస్యానుజీవనః. 25

ప. వి. దైన్యస్తైన్యమయాః - నిత్యం - అత్యాహారామయావినః - భుంజాన జన సాకూతపశ్యాః-యస్య-అనుజీవినః.

అర్థము: నిత్యం=ఎల్లపుడు, దైన్యస్తైన్యమయాః=దైన్యముతోడను చౌర్యము తోడను నిండిన, అత్యాహారామయావినః; అత్యాహార – అధికముగా నాహారమును భుజించుటచేత, ఆమయావినః=అజీర్ణరోగము గలవారును, భుంజానజనసాకూతపశ్యాః - భుంజానజన = భోజనము చేయుచున్న జనులను, సాకూత=తమకు పెట్టక తినుచున్నారనెడి దురభిప్రాయము లతో, పశ్యాః=చూచునట్టివారు, యస్య=ఏ లోభునికి, అనుజీవినః= సేవకులు. అట్టిలోభుడు, వ్యలోకి=చూడబడెను అని వెనుకటి శ్లోకముతో అన్వయము.

సమాసములు :

దైన్యస్తైన్యమయాః- దీనస్య భావః=దైన్యం, స్తేనస్య భావః స్తైన్యం. దైన్యం చ స్తైన్యం చ=దైన్యస్తైన్యే, దైన్యస్తైన్యే ప్రచురే యేషు తాః= దైన్యస్తైన్యమయాః.

అత్యాహారామయావినః– అత్యంత మాహారః=అత్యాహారః, అత్యాహా రేణ ఆమయః ఏషా మస్తీతి అత్యాహారామయావినః.

భుంజానజనసాకూతపశ్యాః– భుంజానాశ్చ తే జనాశ్చ = భుంజాన జనాః, ఆకూతేన సహితం యథా తథా పశ్యన్తీతి = సాకూతపశ్యాః, భుంజానజనానాం సాకుతపశ్యాః=భుంజానజనసాకూతపశ్యాః.

భావము :

ఎల్లపుడు దీనత్వమును చౌర్యమును వహించినవారును, అమితముగా తినుటచే అజీర్ణవ్యాధుల నొందినవారును, భోజనము చేయు జనులను చూచి వీరే యంతటిని తినుచున్నారే మనకేమియు బెట్టుటలేదే ఇవి మున్నగు దుష్టాశయములతో, తిను జనమును సాభిప్రాయముగాఁ జూచునట్టి లోభుని సేవకులను నింద్రాది దేవతలు గాంచిరి. ॥౨౬॥

శ్లో. ధనిదానామ్బువృష్టే ర్యః పాత్రపాణా వవగ్రహః
స్వా న్దాసా నివ హా నిస్స్వా ద్విక్రీణీతేఽర్థవత్సు యః. 26

ప. వి. ధనిదానామ్బువృష్టేః-యః-పాత్రపాణౌ-అవగ్రహః-స్వాన్ - దాసాన్-ఇవ-హా-నిఃస్వాత్-విక్రీణీతే-అర్థవత్సు-యః.

అర్థము: పాత్రపాణౌ = దానార్హులగు బ్రాహ్మణాదుల హస్త విషయమున, ధనిదానామ్బువృష్టేః, ధని = ధనికులయొక్క, దానామ్బు = దానముచేసెడి సమయమున వదలిపెట్టు జలముయొక్క, వృష్టేః = వర్షమునకు, యః = ఏలోభుఁడు, అవగ్రహః = ప్రతిబంధకుడో, తథా = అట్లే, నిఃస్వాత్ = నిర్ధనునినుండి, స్వాన్ = తనకు సంబంధించిన పుత్రదారాదులను, దాసానివ = సేవకులనువలె, యః = ఏ లోభుఁడు, అర్థవత్సు = ధనికుల విషయమున, విక్రీణీతే = విక్రయించుచున్నాడో (అట్టి లోభుడు చూడబడెను), హా = కష్టము.

సమాసములు :

ధనిదానామ్బువృష్టేః— దానస్య అమ్బూని = దానామ్బూని, ధనినాం దానామ్బూని = ధనిదానామ్బూని. ధనిదానామ్బూనాం వృష్టిః = ధనిదానామ్బువృష్టిః, తస్యాః ధనిదానామ్బువృష్టేః.

పాత్రపాణౌ-పాత్రస్య పాణిః = పాత్రపాణిః, తస్మిన్ = పాత్రపాణౌ.

నిఃస్వాత్-నిర్గతం స్వం యస్మాత్ సః = నిఃస్వః, తస్మాత్ = నిఃస్వాత్.

భావము :

ఆలోభుఁడు పాత్రులగు బ్రాహ్మణాదుల హస్తమున దానము చేసెడి కాలమున వదలునట్టి జలవృష్టికి ప్రతిబంధకుడు. లోభగుణముగలవాడు ఎంత ధనవంతుడైనను దానము చేయడుకదా ! ధనములేని వాడు తన బిడ్డలయందును భార్యయందును నభిమానము లేనివాడై వారిని తన సేవకులకు విక్రయించినట్లు విక్రయించును. దీనికిని ధనమునందలి లోభమే కారణము. అట్టి లోభుని ఇంద్రాదులు గాంచిరి. ॥26॥

శ్లో. ఏకద్వికరణే హేతూ మహాపాతకపఞ్చకే
న తృణే మన్యతే కోపకామౌ యః పఞ్చ కారయన్.27

ప. వి. ఏకద్వికరణే-హేతూ-మహాపాతపంచకే-న-తృణే-మన్యతే- కోపకామౌ-యః-పఞ్చ-కారయన్.

అర్థము: మహాపాతక పఞ్చకే=బ్రహ్మహత్య, మద్యపానము, చౌర్యము, గురుస్త్రీగమనము, కృతఘ్నత, అను అయిదు మహాపాపములందు, ఏకద్వికరణే-ఏక-ఒక పాతకమును, లేదా, ద్వి=రెంటిని, కరణే=చేయుటయందు, హేతూ=కారణములైన, కోపకామౌ=కోపము, కామము అను రెంటిని, యః=ఏ లోభుఁడు, పంచ=అయిదు మహాపాతకములను, కారయన్=చేయించుచు, తృణే=ఆ కోపకామములను, గడ్డిపోచలుగా, న మన్యతే=తలచడో, అట్టి లోభుడు చూడబడెనని యర్థము. అనగా పంచమహాపాతకములలో కోపము బ్రహ్మహత్యను మాత్రము చేయించవచ్చును. కామము గురుస్త్రీగమనమును, దానికై ఆ గురువు వధను చేయింపవచ్చును. కాన కోపము ఒక పాతకమును కామము రెండు పాతకములను చేయింపగలవు. కాని లోభము పంచ మహాపాతకములను చేయింపగలదని యర్థము.

సమాసములు :

ఏకద్వికరణే—ఏకం చ ద్వే చ=ఏకద్వే, ఏకద్వయోః కరణం=ఏకద్వికరణం, తస్మిన్ ఏకద్వికరణే.

మహాపాతకపంచకే-మహాన్తి చ తాని పాతకాని చ=మహాపాతకాని, మహాపాతకానాం పంచకం=మహాపాతకపంచకం, తస్మిన్ = మహాపాతకపంచకే.

కోపకామౌ-కోపశ్చ, కామశ్చ=కోపకామౌ, తౌ=కోపకామౌ.

భావము :

బ్రహ్మహత్యాది పంచమహాపాతకములలో కోపము బ్రహ్మహత్య అను ఒక్క పాతకమును చేయింపవచ్చును. కామము గురుస్త్రీగమనము, దానికై గురువధ యను రెండు పాతకములను చేయింపవచ్చును. కాని లోభము ధనము ధనమునందలి యాశతో బ్రహ్మహత్యను, సువర్ణచౌర్యమును, రుచి యందలి యాశతో మద్యపానమును, స్త్రీయందలి యాశచే గురుస్త్రీగమనమును, ఇష్ట సంపాదనేచ్ఛచే పై నాలుగు పాతకములతో సంబంధముగల ఐదవ పాతకమును చేయించును. కాన లోభము కోపకామములను గడ్డిపోచగా కూడా లెక్కించుట లేదు. ఇట్లు పంచ మహాపాతకములకు కారణభూతుడగు లోభుని ఇంద్రాదులు చూచిరి.

శ్లో. యస్సర్వేంద్రియసద్మాపి జిహ్వాం బహ్వవలంబతే,
తస్యా మాచార్యకం యాచ్ఞావటవే పాటవేఽర్జితుమ్. 27

ప. వి. యః-సర్వేన్ద్రియసద్మా-అపి-జిహ్వాం- బహు-అవలంబతే- తస్యాం-ఆచార్యకం-యాచ్ఞావటవే-పాటవే-అర్జితుమ్.

అర్థము: యః-ఏ లోభుడు, సర్వేన్ద్రియసద్మాపి, సర్వేన్ద్రియ=సకలేన్ద్రియములను, సద్మాపి=స్థానముగా కలిగియున్నను, బహు=అధికముగా, జిహ్వాం-నాలుకను, తస్యాం=ఆ నాలుకయందు, యాచ్ఞావటవే=యాచన యను బ్రహ్మచారికై యనగా శిష్యునికై, పాటవే=పటుత్వవిషయమునందు అనగా యాచనయందు మాటల నేర్పును గల్గించు విషయమునందు, ఆచార్యకం=గురుత్వమును, అర్జితుం=సంపాదించుటకు, అవలంబతే=ఆశ్రయించుచున్నది.

సమాసములు :

సర్వేన్ద్రియసద్మా - సర్వాణి చ తాని ఇన్ద్రియాణి చ = సర్వేన్ద్రియాణి, సర్వేన్ద్రియాణి సద్మ యస్య సః = సర్వేన్ద్రియసద్మా.

యాచ్ఞాపటవే- యాచ్ఞేవ వటుః = యాచ్ఞావటుః, తస్మై = యాచ్ఞావటవే. పాటవే-పటోః భావః = పాటవం, తస్మిన్ = పాటవే.

భావము :

ఆలోభుడు సర్వేన్ద్రియములందు నివాసము గలిగియున్నను, అనగా గంధమందు లోభముచే ఘ్రాణేన్ద్రియమునందును, రసాదులయందు లోభముచే రసనాదీన్ద్రియములందును నివాసము గలిగియున్నదును, ముఖ్యముగా జిహ్వేన్ద్రియమునందు నివాసమును గలిగియున్నది. ఏలయనగా యాచన జిహ్వనుండి యేర్పడును. ఆయాచన యను శిష్యునికి చక్కగా మాట్లాడుటయందు నేర్పును గలిగించుటకై యాలోభుడు, దానికి గురు స్థానమునువహించి జిహ్వాయందు నెలకొని యున్నాడని యాశయము ॥28॥

శ్లో, పథ్యం తథ్యా మగృహ్ణన్త మన్ధం బన్ధు ప్రబోధనమ్,
శూన్య మాశ్లిష్య నోజ్ఝన్తం మోహ మైక్షన్త హన్త తే. 29

ప. వి. పథ్యాం - తథ్యామ్- అగృహ్ణన్తం - అన్ధం - బన్ధుప్రబోధనం- శూన్యమ్- ఆశ్లిష్య-న-ఉజ్ఝన్తం-మోహం-ఐక్షన్త-హన్త-తే.

అర్థము: పథ్యాం = హితమైన, తథ్యాం-సత్యమైన, బన్ధుప్రబోధనం, బంధు = తల్లిదండ్రులు మున్నగువారిచే చేయబడిన, ప్రబోధనం = ప్రబోధమును, అగృహ్ణన్తం = గ్రహించనట్టి, అన్ధం = గుడ్డియైన అనగా అజ్ఞానముతో నిండిన, శూన్యం = అసత్యప్రాయమైన దానిని, ఆశ్లిష్య = సత్యముగా భావించి, న ఉజ్ఝన్తం = విడువనట్టి, మోహం = మోహమును, తే = ఆ ఇంద్రాదులు, ఐక్షన్త = చూచిరి. హన్త = కష్టము.

సమాసములు :

పథ్యాం- పథి భవా = పథ్యా, తాం = పథ్యాం.

అగృహ్ణన్తం- న గృహ్ణన్ = అగృహ్ణన్, తం = అగృహ్ణన్తం. బన్ధుప్రబోధనం = బన్ధూనాం ప్రబోధనా యేన సః = బంధుప్రబోధనః, తం = బంధు ప్రబోధనం.

భావము :

ఆ ఇంద్రాదులు మోహమును జూచిరి. ఆమోహము తలిదండ్రులు మున్నగు బంధువులు చెప్పునట్టి సత్యములైన యుపదేశములను విననిదియు, అసత్యములైన విషయములను నంటిపెట్టుకొని వానిని విడువనిదియునై యుండినది. అట్టి మోహమును వారు చూచుట కష్టమైన విషయము ॥29॥

శ్లో. శ్వః శ్వః ప్రాణప్రయాణేఽపి న స్మరన్తి స్మరద్విషః
మగ్నాః కుటుంబజమ్బాలే బాలిశా యదుపాసినః. 30

ప. వి. శ్వః-శ్వః-ప్రాణప్రయాణే- అపి - న - స్మరన్తి - స్మరద్విషః-మగ్నాః-కుటుంబజమ్బాలే-బాలిశాః-యదుపాసినః.

అర్థము: యదుపాసినః - యత్ = ఏమోహమును, ఉపాసినః - సేవించునట్టి, బాలిశాః = మూర్ఖులు, అనగా స్వయం ప్రజ్ఞులమను నహంకారముచే పరోపదేశమును పెడచెవిన పెట్టునట్టి జనులు, కుటుంబజమ్బాలే, కుటుంబ - పుత్రులు, భార్య మున్నగు కుటుంబమనెడి, జమ్బాలే = బురదయందు, మగ్నాః = మునిగినవారై, శ్వః శ్వః = మరుసటి దినములందు, ప్రాణప్రయాణేఽపి = ప్రాణములు వెడలిపోవుట అనగా మరణించుట నిశ్చయమైనను, స్మరద్విషః = మన్మథ శత్రువైన శివుని, న స్మరన్తి = స్మరింపరు, బురదలో మునిగినవారు దేనిని స్మరింపలేరు గదా!

సమాసములు :

ప్రాణప్రయాణే-ప్రాణానాం ప్రయాణం=ప్రాణప్రయాణం, తస్మిన్ = ప్రాణప్రయాణే.
స్మరద్విషః-స్మరస్య ద్విట్ = స్మరద్విట్, తస్య = స్మరద్విషః
కుటుమ్బజమ్బాలే - కుటుమ్బ ఏవ జమ్బాలః = కుటుంబజమ్బాలః, తస్మిన్ = కుటుమ్బజమ్బాలే.
యదుపాసినః-యం ఉపాసత ఇతి = యదుపాసినః.

భావము :

ఆమోహునికి సేవకులు స్వయంప్రజ్ఞాభిమానులై పెద్దల యుపదేశములను వినని మూర్ఖులు. వీరు పుత్రకలత్రాదిరూపమైన కుటుంబ మనెడి బురదయందు బడినవారై ఎల్లపుడును సన్నిహితమైన మరణమును(దెలిసియు సంసారసాగర మును దరింపజేసెడు పరమశివుని స్మరింపరు. 30

శ్లో. పుంసా మలబ్ధనిర్వాణ జ్ఞానదీపమయాత్మనాం,
అన్త ర్గ్లాపయతి వ్యక్తం యః కజ్జలవదుజ్జ్వలమ్.31

ప. వి. పుంసాం - అలబ్ధనిర్వాణజ్ఞానదీపమయాత్మనాం - అంతః - గ్లాపయతి-వ్యక్తం-యః-కజ్జలవత్-ఉజ్జ్వలం.

అర్థము: యః = ఏమోహుడు(డు, అలబ్ధనిర్వాణజ్ఞానదీపమయాత్మనాం, అలబ్ధ = పొందబడని, నిర్వాణ = వినాశముగల్గిన, జ్ఞాన = జ్ఞానరూపమైన, దీప మయ = దీపముతో నిండిన, ఆత్మనాం = మనస్సుగల్గిన వసిష్ఠుడు మున్నగు, పుంసాం = జ్ఞానులైన పురుషులకు, ఉజ్జ్వలం = నిర్మలమైన, అంతః = అంతఃకరణమును, కజ్జలవత్ = కాటుకవలె, వ్యక్తం = స్పష్ట ముగా, గ్లాపయతి = మలినపరచుచున్నాడు.

సమాసములు :

అలబ్ధనిర్వాణజ్ఞానదీపమయాత్మనాం-న లబ్ధః = అలబ్ధః, అలబ్ధః నిర్వాణః యేన సః = అలబ్ధనిర్వాణః, జ్ఞానమేవ దీపః = జ్ఞానదీపః, అలబ్ధ

నిర్వాణశ్చాసౌ జ్ఞానదీపశ్చ = అలబ్ధనిర్వాణజ్ఞానదీపః, అలబ్ధనిర్వాణ జ్ఞానదీపేన ప్రచురః = అలబ్ధనిర్వాణజ్ఞానదీపమయః, అరబ్ధనిర్వాణజ్ఞాన దీపమయః ఆత్మా యేషాం తే = అలబ్ధనిర్వాణజ్ఞానదీపమయాత్మానః, తేషాం = అలబ్ధనిర్వాణ జ్ఞానదీపమయాత్మనాం.
కజ్జలవత్-కజ్జలమివ = కజ్జలవత్.

భావము :

ఆమోహుడు ఆరని జ్ఞానదీపముతో వెలుగొందు మనస్సుగల వసిష్ఠాదులగు జ్ఞానుల నిర్మలమైన యంతఃకరణమును కాటుకవలె మలిన పరుచుచున్నాడు. విశ్వామిత్రాదులగు జ్ఞానులు సైతము మేనకాదుల మోహమునకు గురియైనవారై నిర్మలమైన తమమనసును మలినపఱచుకొనిరిగదా. కావున విశ్వామిత్రాదుల హృదయమున వెలుగొందు జ్ఞానదీపముకూడా మోహమను మసిచే మలినమగుచున్నదని యాశయము. 31

శ్లో. బ్రహ్మచారివనస్థాయియతయో గృహిణం యథా,
త్రయో య ముపజీవన్తి క్రోధలోభమనోభవాః. 32

ప. వి. బ్రహ్మచారివనస్థాయియతయః-గృహిణం-యథా-త్రయః- యం - ఉప జీవన్తి-క్రోధలోభమనోభవాః.

అర్థము: బ్రహ్మచారివనస్థాయియతయః, బ్రహ్మచారి = బ్రహ్మచారియు, వనస్థాయి = అరణ్యవాసముజేయునట్టి వానప్రస్థుడును, యతయః = సన్యాసి యనువీరలు, త్రయః = ముగ్గురు, గృహిణం = గృహస్థుని, యథా = ఎట్లు ఉపజీవన్తి = అన్నపానాదులపై యాశ్రయించుచున్నారో, తథా = అట్లే, క్రోధలోభమనోభవాః = కోపము లోభము కామము అను నీమూడు, యం = ఏమోహమును, ఉపజీవన్తి = ఆశ్రయించుచున్నవి. అనగా మోహము జెందినవాడే క్రోధమును లోభమును కామమును పొందునని యర్థము.

సమాసములు :

బ్రహ్మచారివనస్థాయియతయః — బ్రహ్మచారీ చ వనస్థాయీ చ యతిశ్చ = బ్రహ్మచారి వనస్థాయియతయః
క్రోధలోభమనోభవాః- మనసి భవతీతి = మనోభవః, క్రోధశ్చ లోభశ్చ మనోభవశ్చ = క్రోధలోభమనోభవాః.

భావము :

బ్రహ్మచారియు, వానప్రస్థుడును, సన్న్యాసియు నెట్లు తమ తమపోషణకై గృహస్థు నాశ్రయింతురో అట్లే క్రోధలోభకామములను నీ మూడు గుణములును తమ తమ యభివృద్ధికి మోహము నాశ్రయించును. అనగా మోహముగలవాడే క్రోధమును, లోభమును, కామమును పొందును. కాన మోహము క్రోధలోభకామ ములకు నుత్తేజకము ॥32॥

శ్లో. జాగ్రతామపి నిద్రా యః పశ్యతామపి యోఽన్ధతా,
శ్రుతే సత్యపి జాడ్యం యః ప్రకాశేఽపి చ యస్తమః 33

ప. వి. జాగ్రతామ్-అపి-నిద్రా-యః-పశ్యతామ్-అపి-యః-అన్ధతా-శ్రుతే-సతి-అపి-జాడ్యం-యః-ప్రకాశే-అపి-చ-యః-తమః.

అర్థము: యః = ఏమోహము, జాగ్రతామపి = మేల్కొలుపుగలవారికిని, నిద్రా = అవివేకరూపమైన జడత్వమువంటిది. తథా = అట్లే, యః = ఏమోహము, పశ్యతామపి = నేత్రములతో చూచువారికిని, అంధతా = గ్రుడ్డితనము వంటిది అనగా సంసార మనిత్య మనియు, దుఃఖరూప మనియు తెలిసినను దానిని వదలనీయకుండఁ జేయుటవలన నామోహము అజ్ఞాన రూపము. తథా = అట్లే, యః = ఏమోహము, శ్రుతే సత్యపి = శాస్త్ర జ్ఞానమున్నను, జాడ్యం = కర్తవ్యాకర్తవ్య నిర్ణయమును జేసుకొననీయని యసామర్థ్యము వంటిది. తథా = అట్లే, యశ్చ = ఏమోహము, ప్రకాశే సత్యపి = సూర్యాదుల వెలుగు ఉన్నను, తమః = చీకటివంటిది. చూడదగిన

ఘటపటాదుల నాచ్ఛాదించుటవలన చీకటి వంటిది. అనగా స్పష్టముగా గానవచ్చుచున్నను గానసీయకుండ జేయునది యని యర్థము.

సమాసములు :

అన్ధతా; అన్ధస్య భావః = అన్ధతా.

భావము :

ఆమోహము మేల్కొనినవారికి నిద్ర వంటిది. నేత్రములతో చూచుచున్న వారికి గ్రుడ్డితనమువంటిది. శాస్త్రజ్ఞానము గలవారికి జడత్వము వంటిది. సూర్యాదుల వెలుగున్నచోట చీకటి వంటిది. ॥33॥

శ్లో. కురుసైన్యం హరేణేవ ప్రాగలజ్జత నార్జునః,
హతం యేన జయన్ కామ స్తమోగుణజుషా జగత్.

ప. వి. కురుసైన్యం-హరేణ-ఇవ-ప్రాక్-అలజ్జత-న-అర్జునః- హతం-యేన-జయన్-కామః- తమోగుణజుషా-జగత్.

అర్థము: తమోగుణజుషా = అజ్ఞానరూపమైన తమోగుణమును బొందిన, యేన = ఏమోహముచే, హతం = కొట్టబడిన, జయన్ = జయించుచున్న, కామః — మన్మథుడు, తమోగుణజుషా = తమోగుణమును వహించిన, హరేణ = సంహారమును చేయునట్టి రుద్రునిచే, ప్రాక్ = పూర్వము, హతం = హతము గావింపబడిన, కురుసైన్యం - కురువంశస్థుల సైన్యమును, జయన్ = జయించునట్టి, అర్జున ఇవ = అర్జునుడు వలె, నాఽలజ్జత = సిగ్గుపడలేదు.

సమాసములు :

కురుసైన్యం = కురూణాం సైన్యం = కురుసైన్యం, తత్ కురుసైన్యం.
తమోగుణజుషా = తమ ఇతి గుణః = తమోగుణః, తమోగుణం జుషతీతి = తమోగుణజుట్, తేన = తమోగుణజుషా.

భావము :

అజ్ఞానరూపమగు తమోగుణమును సేవించునట్టి మోహము ప్రపంచమును నాశము గావించినది. అట్లు నాశము చేయఁబడిన ఈప్రపంచమును కామము జయించుచు సిగ్గుపడలేదు. ఒకరు హతము చేసిన దానిని మఱియొకడు హతము చేయుటలో అతని సామర్థ్య మేమియు నుండదు గాన నత డాపనికి సిగ్గుపడవల యును కదా! కాని సిగ్గుపడలేదు. ఏల యనగా తమోగుణముగల రుద్రుడు తొలుత తనశూలముతో కురుసైన్యము నణఁచినను తరువాత నర్జునుడు ఆ సైన్యమును హతమార్చెను. కాని ఆపని కర్జునుడును సిగ్గుపడలేదు. అట్లే యిచ్చ టను కామము, మోహము హతము గావించిన ప్రపంచమును హతమార్చియు సిగ్గుపడలేదు. ద్రోణపర్వ కథ ననుసరించి తొలుత రుద్రుడు తన శూలముతో కురు సైన్యమును సంహరింపగా తర్వాత నర్జునుడు దానిని నిశ్శేషము గావించెనని తెలియుచున్నది. అనగా మోహముఁ జెందినవాడే కామపరవశు డగునని యర్థము. ॥34॥

శ్లో. చిహ్నితాః కతిచి ద్దైవైః ప్రాచః పరిచయా దమీ,
అన్యే న కేచనాచూఢ మేనఃకంచుకమేచనాః. 35

ప. వి. చిహ్నితాః-కతిచిత్-దేవైః-ప్రాచః-పరిచయాత్-అమీ-అన్యే-న-కే-చన-ఆచూడం-ఏనఃకంచుకమేచకాః.

అర్థము: అమీ = ఈకామాదులు, కతిచిత్ = కొందఱైన, దేవైః = ఇంద్రాదివేల్పులతో, ప్రాచః = పూర్వమేర్పడిన, పరిచయాత్ = దృఢమైనపరిచయము వలన, చిహ్నితాః = గుర్తులతో నిశ్చయింపఁబడిరి. దేవతలకును కామాదిపర వశత్వ ముండుటవలననే వారికి పూర్వపరిచయము. అన్యే = వారి నాశ్ర యించిన బౌద్ధాదులు, కేచన = కొందఱు, న(జ్ఞాతాః) = తెలియబడలేదు. యతః = ఏలయనగా, ఆచూడం = శిఖవఱకును, ఏనఃకంచుకమేచకాః; ఏనః = పాపమనెడి, కంచుక = కవచముతో, మేచకాః = నీలవర్ణము గలవారై యుండిరి. ఎవ్వరు నల్లనివస్త్రముతోఁ గప్పబడియుందురో వారు స్పష్టముగా గుర్తింప నశక్యులు. అట్లే వీరును నల్లగానుండుటవలన గుర్తింపబడరైరి.

సమాసములు :

ఆచూడం- చూడా మభివ్యాప్య = ఆచూడం.
ఏనఃకంచుకమేచకాః- ఏన ఏవ కంచుకః = ఏనఃకంచుకః, ఏనః కంచుకేన మేచకాః = ఏనఃకంచుకమేచకాః.

భావము :

ఈకామక్రోధలోభములకు దేవతలతో పూర్వపరిచయ మున్నందువలన వారిని వారు గుర్తింపగలిగిరి. వారిలో మిగిలినవారు పాపమనెడి కవచముచే నల్లనివన్నెనుఁ బొందినందువలన వారిని దేవతలు గుర్తింపజాలకుండిరి. పాపము నల్లగ నుండునుగాన వారు పాపముచే నలుపువన్నెను బొందిరని యర్థము. నల్లని వస్త్రముతోఁ గప్పబడినవారు స్పష్టముగా తెలియరుగదా. ॥34

శ్లో. తత్రోద్ఘూర్ణ ఇవార్ణోఘే సైన్యేఽభ్యర్ణ ముపేయుషి,
కస్యా ప్యాకర్ణయామాసు స్తే వర్ణాన్ కర్ణకర్కశాన్. 35

ప. వి. తత్ర-ఉద్ఘూర్ణే-ఇవ-అర్ణోఘే - సైన్యే-అభ్యర్ణమ్ - ఉపేయుషి - కస్య-అపి-ఆకర్ణయామాసుః-తే-వర్ణాన్-కర్ణకర్కశాన్.

అర్థము: ఉద్ఘూర్ణే=మర్యాదను వదలిన (ఎల్లను దాటిన), అర్ణోఘే ఇవ=సముద్రమువలె చాలా లోతైనట్టి, సైన్యే=ఆకలిసైన్యము, అభ్యర్ణం=సమీపమును, ఉపేయుషి సతి=పొందగా, తత్ర=అచ్చట, తే=ఆ దేవతలు, కస్యాపి=కనబడనియాకృతిగల ఒకానొకనియొక్క. అనగా చార్వాకుని యొక్క, కర్ణకర్కశాన్ = కర్ణ కఠోరములైన, వర్ణాన్ = అక్షరములను, ఆకర్ణయామాసుః=వినిరి.

సమాసములు :

అర్ణోఘే-అర్ణసామ్ ఓఘః=అర్ణోఘః, తస్మిన్=అర్ణోఘే.
కర్ణకర్కశాన్-కర్ణయోః కర్కశాః = కర్ణకర్కశాః, తాన్ = కర్ణకర్కశాన్.

భావము :

మర్యాదను (ఎల్లను) దాటిన సముద్రమువలె మిక్కిలి గంభీరమైన ఆ కలి సైన్యము సమీపమునకు రాగానే, యాదేవతలు ఆ సైన్యమందు శరీరమును గనఁబఱచక కర్ణకఠోరముగా మాట్లాడుచున్న నాస్తికుడగు చార్వాకుని మాటలను వినిరి. ॥36॥

శ్లో. గ్రావోన్మజ్జనవ ద్యజ్ఞఫలేఽపి శ్రుతిసత్యతా,
కా శ్రద్ధా తత్ర ధీవృద్ధాః కామాధ్వా యత్ఖిలీకృతః. 37

ప.వి. గ్రావోన్మజ్జనవత్-యజ్ఞఫలే - అపి-శ్రుతిసత్యతా - కా - శ్రద్ధా - తత్ర- ధీవృద్ధాః - కామాధ్వా - యత్ - ఖిలీకృతః.

అర్థము: గ్రావోన్మజ్జనవత్ = ''గ్రావాణః ప్లవన్తే'' యని చెప్పబడిన విధముగా ఱాళ్ళు తేలియాడు నను వాక్యమునకు వలె, యజ్ఞఫలేఽపి = జ్యోతిష్టోమాది యజ్ఞములకుఫలమైన స్వర్గము మున్నగువాని యందును, శ్రుతిసత్యతా = ''జ్యోతిష్టోమేన స్వర్గకామో యజేత'' మున్నగు వేదములకు సత్యత్వము ఏర్పడును. అనగా ''గ్రావాణః ప్లవన్తే'' యను వాక్య మెట్లు సత్యము కాదో, అట్లే స్వర్గఫలమునకు జ్యోతిష్టోమాది యాగములను విధించు శ్రుతివాక్యములు కూడ సత్యముకాదని యర్థము. ఱాళ్ళు తేలుచున్నవని చెప్పినను ఱాళ్ళు ఎట్లు తేలుటలేదో అట్లే జ్యోతిష్టోమాది యజ్ఞములను గావించినను, ఫలము వెంటనే కానవచ్చుటలేదు గాన యాగప్రతిపాదక శ్రుతులు కూడ నప్రమాణములని యర్థము. హే ధీవృద్ధాః = బుద్ధిమంతులైన యోవేల్పులారా, తత్ర = ఆ యాగఫలమునందు, దానిని ప్రతిపాదించు వేదమునందును (యుష్మాకం = మీకు) కా శ్రద్ధా = ఏమి శ్రద్ధ? అనగా దానియందు శ్రద్ధ యనావశ్యకము. యత్ = ఏకారణము చేత ననగా వేదోక్త విధుల నతిక్రమించుటవలని భయముచే, కామాధ్వా = స్వేచ్ఛా సంచారమార్గము, ఖిలీకృతః = బంధింపబడినది. అనగా పాడుఁ జేయబడినది.

సమాసములు :

గ్రావోన్మజ్జనవత్ - గ్రావ్ణా మున్మజ్జనం=గ్రావోన్మజ్జనం, గ్రావోన్మజ్జన మివ = గ్రావోన్మజ్జనవత్.

యజ్ఞఫలే - యజ్ఞస్య ఫలం=యజ్ఞఫలం, తస్మిన్=యజ్ఞఫలే.

శ్రుతిసత్యతా - సత్యాయాః భావః=సత్యతా, శ్రుతేః సత్యతా=శ్రుతి సత్యతా.

కామాధ్వా - కామస్య అధ్వా=కామాధ్వా.

ఖిలీకృతః - అఖిలః ఖిలః సమ్పద్యమానః కృతః=ఖిలీకృతః.

భావము :

ఱాళ్ళు తేలియాడుచున్న వను నర్థముగల "గ్రావాణః ప్లవన్తే" యను వాక్యము ఱాళ్ళు తేలియాడనందువలన నసత్యార్థమును జెప్పి యెట్లు ప్రమాణము కాదో, అట్లే "జ్యోతిష్టోమేన స్వర్గకామో యజేత" ఇత్యాదిగా, స్వర్గఫలమునకై జ్యోతిష్టోమాది యజ్ఞములను చేయవలయునని చెప్పు శ్రుతివాక్యములును ప్రమాణములు కావు. ఏల యనగా యజ్ఞముచేసిన పిదప, స్వర్గరూపమగు ఫలము కానరాదు. ఎట్లనగా "యాగశ్రుతిః అప్రమాణం - ప్రత్యక్ష విరుద్ధత్వాత్ - గ్రావోన్మజ్జన శ్రుతివత్" అని యనుమానముచే జ్యోతిష్టోమాదియాగ ప్రతిపాదకములగు శ్రుతులు అప్రమాణము లగుచున్నవి. కాన బుద్ధిమంతులగు నోవేల్పులారా! అ స్వర్గఫలమునందును, దానిని ప్రతిపాదించు శ్రుతియందును మీకేల నమ్మకము? ఇట్లు వేదోక్త విధుల నతిక్రమించుటవలని భయముచేతనే జనులకు స్వేచ్ఛాసంచారమార్గము నశించినది. ॥37॥

శ్లో. కేనాఽపి బోధిసత్త్వేన జాతం తత్త్వేన హేతునా,
యద్వేదమర్మభేదాయ జగదే జగదస్థిరమ్. 38

ప.వి. కేన-అపి-బోధిసత్త్వేన-జాతం-తత్త్వేన - హేతునా - యత్ - వేదమర్మభేదాయ-జగదే-జగత్-అస్థిరమ్.

అర్థము: కేనాఽపి=ఒకానొక పేరు తెలియనట్టి, బోధిసత్త్వేన=అతిప్రాజ్ఞుడగు జినభట్టారకునిచే, వేదమర్మభేదాయ; వేద=వేదముయొక్క, మర్మ= రహస్యములను, భేదాయ=భేదించుటకై, జాతం=ఉద్భవింపఁబడినది. అనగా వేదముల రహస్యభేదనము చేయుట కారంభింపబడిన దని యర్థము. యత్ = ఏల యనగా, సత్త్వేన=సత్త్వము అనగా భావత్వ మనెడి, హేతునా=కారణముచే, జగత్=ప్రపంచము, అస్థిరం=అస్థిరముగా, జగదే=చెప్పబడినది. "యత్సత్ తత్ క్షణికః" అను బౌద్ధసిద్ధాంతము ననుసరించి లోకమున నేది సత్త్వమును అనగా భావత్వమును అనగా ఉనికినిగలిగియున్నదో అది క్షణికము అనగా క్షణకాల ముండి మఱుక్షణ మున నశించునదిగానుండును. కనుక నీసిద్ధాంతము ననుసరించి యుభయ లోకములయందును స్థిరముగా నున్నట్టి యొక ఈశ్వరుడను కర్త నాధార ముగా జేసికొని వేదములు విధించిన విధినిషేధములు, నిరాధారము లగుట వలన, వేదము లప్రమాణము లగుటచే వేదమర్మభేదము సంభవించును. బౌద్ధసిద్ధాంతము, ఇతరగ్రంథములవలన తెలియదగినది. ఇచ్చట చార్వాకు డను నాస్తికుడు తన మతమందలి వేదాప్రామాణ్యమును బౌద్ధసిద్ధాంత ముతో సరిపడఁజేసి దాని నిట గట్టిపఱచుచున్నాడు. ఈవిధముగా భావ ప్రపంచమున కంతటికిని క్షణభంగురత్వము సిద్ధింపగా ఎవడు పాపము చేయునో అతడును క్షణికుడగుటవలన నశించెను గాన పాపమువలన భయ మేమున్నదని యర్థము.

సమాసములు :

వేదమర్మభేదాయ - వేదస్య మర్మాణి=వేదమర్మాణి, వేదమర్మణాం భేదః=వేదమర్మభేదః, తస్మై=వేదమర్మభేదాయ.

అస్థిరం - నస్థిరం=అస్థిరం.

భావము :

గొప్పప్రజ్ఞగల బోధిసత్త్వుడు వేదమర్మములను భేదించుటకై యవతరిం రించెను. అతడు లోకమున నేది యేది యునికిని (సత్త్వమును) గల్గియున్నదో

యదిక్షణికమని అనగా క్షణముండి, మరుక్షణమున నశించునదిగాసిద్ధాంతపఱచెను. అందువలన నుభయలోకములయందును స్థిరుడుగా భావింపబడి వేదములకు కర్తగానున్న యీశ్వరుడును క్షణికుఁడగుటవలన అతని నాధారము గావించుకొని వేదములు విధించిన విధినిషేధములకు ఆశ్రయము లేనందువలన వేదములకు ప్రామాణ్యము తొలగిపోయినదిగాన వేదముల రహస్యము భేదింపబడిన దాయెను.

శ్లో. అగ్నిహోత్రం త్రయీతన్త్రం త్రిదండం భస్మపుణ్డ్రకం
ప్రజ్ఞాపౌరుషనిఃస్వానాం జీవో జల్పతి జీవికా. 39

ప.వి. అగ్నిహోత్రం-త్రయీతన్త్రం-త్రిదణ్డం-భస్మపుణ్డ్రకం - ప్రజ్ఞాపౌరుషనిఃస్వానాం-జీవః-జల్పతి-జీవికా.

అర్థము : అగ్నిహోత్రం=సాయంప్రాతఃకాలములయందు నిత్యముగను కామ్యముగను ననుష్ఠింపఁబడెడి అగ్నిహోత్ర మను కర్మయు, త్రయీతన్త్రం = మూడువేదములకు సంబంధించిన కర్మప్రయోగములను బోధించు కల్పతంత్రము, త్రిదండం=త్రిదండ మనెడు పాశుపతవ్రతము, భస్మపుండ్రకం = నొసట విభూతిరేఖలు దిద్దుకొనుట అనునది యంతయు, ప్రజ్ఞాపౌరుషనిఃస్వానాం; ప్రజ్ఞా=మేధాశక్తి, పౌరుష =సామర్థ్యము అను వీనిచే, నిఃస్వానాం = శూన్యులైనవారికి, అనగా వంచనచేతను దొంగతనముచేతను బలముచేతను సంపాదించుట కశక్తులగు పురుషులకు, జీవికా=జీవనోపాయము అని, జీవః=బృహస్పతి యను నాస్తికదర్శన కర్త, జల్పతి=చెప్పుచున్నాడు. అనగా అగ్నిహోత్రాదులను చేయుట, విభూతులను బట్టించుకొనుట మున్నగునవి బ్రతుకుతెరువులే కాని పరలోక సాధనములగు తాత్త్వికములగు ధర్మములు కావు. కావుననే- 'అగ్నిహోత్రం త్రయో వేదా స్త్రిదండం భస్మపుంద్రకం, బుద్ధి పౌరుష హీనానాం జీవికేతి బృహస్పతిః' అను బృహస్పతి వచనము పై విషయమును దృఢపఱచుచున్నది. కావున అగ్నిహోత్రాదు లప్రమాణములనియే భావము.

సమాసములు :

త్రయీతన్త్రం-త్రయాణాం సమూహః=త్రయీ, త్రయ్యాః తన్త్రం =త్రయీతన్త్రం.

త్రిదండం-త్రయః దండాః యస్మిన్ తత్=త్రిదణ్డం.

భస్మపుండ్రకం-భస్మనాం పుణ్డ్రికం=భస్మపుణ్డ్రికం.

ప్రజ్ఞాపౌరుషనిఃస్వానాం - పురుషస్య కర్మ=పౌరుషం, ప్రజ్ఞా చ పౌరుషం చ=ప్రజ్ఞాపౌరుషే. ప్రజ్ఞాపౌరుషాభ్యాం నిఃస్వాః = ప్రజ్ఞా పౌరుషనిఃస్వాః, తేషాం=ప్రజ్ఞా పౌరుషనిఃస్వానాం.

భావము :

బ్రతికి యున్నంత కాలము ఉదయసాయంకాలములయందు ఫలాపేక్ష లేక కాని, ఫలాపేక్ష గలిగి కాని, యాచరింపబడు కర్మ అగ్నిహోత్ర మన బడును. మూడు వేదములలోను విహితములగు కర్మలను గూర్చి ప్రయోగము లను బోధించునట్టి కల్ప సూత్ర గ్రంథముల సిద్ధాంతములు, పాశుపతులకు సంబంధించిన త్రిదండవ్రతము, భస్మధారణ యను నిది యంతయు, వంచన, దొంగతనము, బలవంతము మొదలగు నుపాయములతో ద్రవ్యార్జన చేయలేనివారికి జీవనోపాయము లని బృహస్పతి వచించెను. ॥39॥

శ్లో. శుద్ధిర్వంశద్వయీశుద్ధౌ పిత్రోః పిత్రోర్యదేకశః,
తదానన్తకులాదోషా దదోషా జాతిరస్తి కా. 40

ప. వి. శుద్ధిః-వంశద్వయీశుద్ధౌ-పిత్రోః-పిత్రోః - యత్-ఏకశః-తత్ - ఆనన్త కులా-దోషాత్-అదోషా-జాతిః-అస్తి-కా.

అర్థము :- శుద్ధిః-పరిశుద్ధులగు తల్లిదండ్రులవలన జన్మించుటయే బ్రాహ్మణత్వ క్షత్రియత్వ వైశ్యత్వాదుల లక్షణము. అటువంటి శుద్ధి, యత్=ఎందు వలన, పిత్రోః=తల్లిదండ్రులకు, పిత్రోః=తల్లితండ్రులైన అనగా మాతామహపితామహులు, మాతామహి, పితామహియు అనువీరికి, ఏకశః

=ప్రత్యేకముగా, వంశద్వయీ శుద్ధౌ సత్యాం-రెండు వంశముల శుద్ధి యుండగా, ఈ విధముగానే వారికిని అనగా మాతామహునకును, మాతామహికిని పితామహునకును, పితామహికిని యిట్లే బ్రహ్మవరకును నున్న వెనుకటి వారికిని శుద్ధియుండగా నేర్పడును. అది పరీక్షింపఁదగినది. తదా=అప్పుడు, అనన్తకులా = అపరిమిత వంశ భేదము కలిగిన, దోషాత్ = అశుద్ధి నిశ్చయము వలన, అనగా తెలియ సాధ్యము గాని శుద్ధితో కూడిన స్త్రీ పురుషసంతాన పరంపర గలిగి యుండుటచే సంతాన శుద్ధి సందేహింపబడుటవలనను, ఇంద్రచంద్రాదులకును పురాణముల నను సరించి వ్యభిచారము తెలియుటవలనను, అశుద్ధినిశ్చయ మేర్పడుట వలన, జాతిసంకరరూపమగు దోషముండుటవలన, కా = ఏ, జాతి =జాతి, అదోషా=దోషరహితమై, అస్తి=ఉన్నది, మరియు — 'అప్యేకపంక్త్యాం నాశ్నీయాత్ సంయుతైః స్వజనైరపి, కోహి జానాతి కిం కస్య ప్రచ్ఛన్నం పాతకం భవేత్' అని ఏక పంక్తిలో స్వజనులతో గూడ భుజింపరాదనియు-'అనాదావిహ సంసారే దుర్వారే మకరధ్వజే, కులే చ కామినీమూలే కా జాతిపరికల్పనా?'' అని సంసార మనాది యగుటవలన, కామము దుర్నిరోధ మగుటవలన, కులములకు కామినులు మూల మగుటవలన శుద్ధమగు జాతిని కల్పింప సాధ్యము కాదనియు జెప్పుట వలన, అందఱును సంకరులగుట వలన, జాతులన్నియు సాంకర్యముతో గూడిన వగుట వలన, జాతిధర్మములను వదలి స్వేచ్ఛగా వ్యవహరించుటయే సముచితమని నాస్తికాశయము.

సమాసములు :

వంశద్వయీశుద్ధౌ-వంశయోః ద్వయీ=వంశద్వయీ, వంశద్వయ్యాః శుద్ధిః=వంశద్వయీశుద్ధిః తస్యాం = వంశద్వయీశుద్ధౌ,
పిత్రోః-మాతా చ పితా చ =పితరౌ, తయోః, పిత్రోః,
అనన్తకులా - అవిద్యమానః అన్తః యస్య తత్ = అనన్తం, అనన్తం కులం యస్యాః సా=అనన్తకులా.
అదోషా-అవిద్యమానః దోషః యస్యాః సా=అదోషా.

భావము :

జాతిశుద్ధి తల్లి వంశముయొక్కయు, తండ్రి వంశముయొక్కయు, వెనుకటి పరంపరయొక్కయు, శుద్ధిపై నాధారపడినది. కావున జాతి, తలిదండ్రులనుండి వెనుకకు బ్రహ్మవఱకును లెక్కవేసికొనినచో నన్తము లేనిది. ఇటువంటి సుదీర్ఘమగు వంశపరంపరలో వ్యభిచారాది దోషములు ఉండవని చెప్పసాధ్యము కాదు. ఏల యనగా ? పురాణములలో ఇంద్ర చంద్రాదులకును వ్యభిచారదోష మేర్పడియున్నట్లు తెలియుచున్నది. కాన నీ యనంతజాతి, ప్రపంచజాతి శుద్ధినిగూర్చి ప్రసంగించుట వ్యర్థము. కాన జాతులన్నియు పెక్కు దోషములతో సంకీర్ణములు గాన జాతిధర్మమును వదలి స్వేచ్ఛగా వ్యవహరించుట మంచిదని యాశయము. ॥40॥

శ్లో. కామినీవర్గసంసర్గై ర్న కః సఙ్క్రాన్తపాతకః,
నాశ్నాతి స్నాతి హా మోహాత్ కామక్షామవ్రతం జగత్. 41

ప.వి. కామినీవర్గసంసర్గైః-న-కః-సంక్రాన్తపాతకః-న-అశ్నాతి-స్నాతి - హా - మోహాత్-కామక్షామవ్రతం-జగత్.

అర్థము: కామినీవర్గసంసర్గైః—కామినీవర్గ=నానా జాతులకు చెందిన స్త్రీలయొక్క, సంసర్గైః=సంబంధములచే, కః=ఏ పురుషుడు, సంక్రాన్తపాతకః= సంక్రమించిన పాపము గలవాడుగా, న = కాడు, ''సంవత్సరాత్తు పతతి పతితేన సహాచరన్'' అని చెప్పినట్లు పాతకముగల స్త్రీతోటి సంసర్గమువలన సంవత్సరములోపల పతనము చెందును. (అందువలన) కామక్షామవ్రతం, కామ=ఫలములతో, క్షామ=శూన్యమైన, వ్రతం= వ్రతములుగలిగిన, (ఇట్టి పాతకము లాచరించెడివారి వ్రతాదులు సైతము నిష్ఫలములని యర్థము) జగత్ = ప్రపంచము, మోహాత్ = మోహమువలన, నాశ్నాతి=ఏకాదశ్యాదులందు భుజింపదు. స్నాతి= తీర్థాదులందు స్నానమాడుచున్నది. హా=కష్టము.

సమాసములు :

కామినీవర్గసంసర్గైః – కామినీనాం వర్గః=కామినీవర్గః, కామినీవర్గస్య సంసర్గాః=కామినీవర్గ సంసర్గాః, తైః=కామినీవర్గసంసర్గైః.

సంక్రాన్తపాతకః – సంక్రాన్తాని పాతకాని యస్మిన్ సః = సంక్రాన్త పాతకః.

కామక్షామవ్రతం – కామేన క్షామం=కామక్షామం. కామక్షామం వ్రతం యస్య తత్=కామక్షామవ్రతం.

భావము :

పురుషునికంటె కామినులకు నెనిమిదంతలు కామమని శాస్త్రములు చెప్పు చున్నవి. అట్టి నానాజాతులకు చెందిన స్త్రీల సంసర్గముచే, పురుషునకు పాతకము సంక్రమించును. పాతకము గల స్త్రీసంసర్గముచే అందరును పాతకులే యగుదురు. కాన నట్టివా రాచరించెడి ఏకాదశ్యుపవాసాది వ్రతములన్నియు నిష్ఫలములే. పురుషుడు స్వయముగా దోషరహితుడైనను వ్యభిచారముచే దోషి యగును. స్త్రీలు తాము శుద్ధులైనను దుష్టపురుషసంసర్గముచే దోషయుక్త మగుదురు. కాన ఈ విధముగా అందరును పాతకులగుటవలన వారు చేయు నుపవాసాదివ్రతము లన్నియు వ్యర్థములే యగుచున్నవి. ఇది తెలియక మోహముతో వారు ఏకాదశ్యాదులందు భుజింపరు. తీర్థములయందు స్నానము చేతురు. కాని ఇవి వ్యర్థములు స్వేచ్ఛగా జీవించుటయే యుచితమని యాశయము. ॥41॥

శ్లో. ఈర్ష్యయా రక్షతో నారీ ర్ధిక్కులస్థితిదాంభికాన్,
స్మరాన్ధత్వాఽవిశేషేఽపి తథా నర మరక్షతః. 42

ప. వి. ఈర్ష్యయా–రక్షతః–నారీః–ధిక్–కులస్థితిదాంభికాన్ –స్మరాన్ధత్వావిశేషే –అపి –తథా- నరమ్- అరక్షతః.

అర్థము: ఈర్ష్యయా= అసహనముచే, నారీః – స్త్రీలను, రక్షతః=రక్షించునట్టి అనగా పరపురుషదర్శనాదులను జేయనీయక కాపాడునట్టి, కులస్థితి

దామ్భికాన్, కులస్థితి=బ్రాహ్మణాదిజాతులను సాంకర్యములేక కాపాడుట యను, దాంభికాన్=దంభముకలిగిన, స్మరాన్ధత్వాఽవిశేషేఽపి, స్మరా న్ధత్వే=కామాన్ధత్వ మను విషయమున స్త్రీపురుషుల కిరువురికిని, అవి శేషేఽపి = భేదములేకపోయినను, నరం=పురుషుని, తథా=స్త్రీని వలె, అరక్షతః=రక్షింపనట్టివారినిగూర్చి, ధిక్=ఛీ! అనగా వారు నింద్యు లని యర్థము.

సమాసములు :

కులస్థితిదాంభికాన్, కులస్య స్థితిః=కులస్థితిః, కులస్థితౌ దాంభికాః= కులస్థితిదాంభికాః, తాన్=కులస్థితిదాంభికాన్.
స్మరాన్ధత్వావిశేషే- స్మరేణ అన్ధః = స్మరాన్ధః, స్మరాన్ధస్య భావః= స్మరాన్ధత్వం, న విశేషః=అవిశేషః, స్మరాన్ధత్వేన అవిశేషః యస్య సః =స్మరాన్ధత్వావిశేషః, తస్మిన్=స్మరాన్ధత్వావిశేషే.
అరక్షతః- న రక్షన్తః=అరక్షన్తః, తాన్=అరక్షతః.

భావము :

బ్రాహ్మణాదిజాతులకు సాంకర్యము కలుగునను దంభముతో పరపురుష దర్శనాదులనుండి స్త్రీనిమాత్రము రక్షించుచున్నారు. కామాన్ధత్వ మనునది స్త్రీ జాతికి మాత్రమే కాదు. పురుషులకును నిది సమానము. అట్టిసందర్భమున స్త్రీని మాత్రమే రక్షించుట పురుషులను స్వేచ్ఛగా వ్యవహరింప వదిలిపెట్టుట సముచి తము కాదు. జాతిసంకరము స్త్రీలు వ్యభిచరించుటవలననే కాదు. పురుషులు వ్యభి చరించినను సంభవించును. కావ ఉభయులను రక్షింపవలయును. అట్లు ఉభ యులను రక్షించినపుడే జాతిసాంకర్యము వారింపసాధ్యము కాని, అందొకరిని రక్షించుట కేవలము ఓర్వలేనితనమువలన నేర్పడినది. మరియు పురుషుని రక్షింపక స్త్రీనిమాత్రమే రక్షించుట వర్ణసాంకర్యనివృత్తి కని భావించుట కేవ లము దంభమే కాని మరియొకటి కాదు. అట్టి దాంభికులు నింద్యులు. ॥42॥

శ్లో. పరదారనివృత్తిర్యా సోఽయం స్వయ మనాదృతః,
అహల్యాకేలిలోలేన దమ్భో దమ్భోలిపాణినా, 43

ప. వి. పరదారనివృత్తిః-యా-సః-అయం-స్వయమ్ - అనాదృతః - అహల్యా కేలిలోలేన-దమ్భః-దమ్భోలిపాణినా.

అర్థము: యా=ఏ, పరదారనివృత్తిః,పరదార=పరస్త్రీలనుండి, నివృత్తిః=ముఖ దర్శనాదులను జేయక మఱలియుండుట, అనగా "తా స్సాదరం న ద్రష్టవ్యాః కిం పునస్స్పృష్టవ్యాః"ఇత్యాదిశాస్త్రము ననుసరించి వర్తించుట, సోఽయం=ఆయీవిషయము, వంచనరూపమైన, దమ్భః=దమ్భము, అహల్యాకేలిలోలేన- అహల్యా = అహల్యతో, కేలి=కామకేలియందు, లోలేన=ఆసక్తికలిగిన, దమ్భోలిపాణినా=వజ్రాయుధముచేత ధరించిన యింద్రునిచే, స్వయం=స్వయముగా, అనాదృతః=అలక్ష్యము చేయ బడినది, పరస్త్రీగమన ప్రాయశ్చిత్తవిభాగముకూడ నితనిచే దూషింప బడినది. మఱియు నితరులకు పరదారగమనము చేయరాదని యుపదే శింతురుకాని తాముమాత్రము పరదారగమనము చేయుచునే యుందురని పరిహాసముకూడ నతనిచే సూచితము. కాన ఇంద్రు డిట్టి దంభమును వదలియే పరదారగమనము జేసి ఇతరులు చెప్పునట్టి యుపదేశము లన్నియు దంభములని సూచించెనని యర్థము.

సమాసములు :

పరదారనివృత్తిః-పరేషాం దారాః=పరదారాః,పరదారేభ్యః నివృత్తిః= పరదారనివృత్తిః.

అనాదృతః-న ఆదృతః=అనాదృతః.

అహల్యాకేలిలోలేన- అహల్యయా కేలిః=అహల్యాకేలిః, అహల్యాకేలౌ లోలః= అహల్యాకేలిలోలః, తేన=అహల్యాకేలిలోలేన.

దంభోలిపాణినా-దమ్భోలిః పాణౌ యస్య సః =దంభోలిపాణిః,తేన= దంభోలిపాణినా.

భావము :

పరస్త్రీల సంపర్కము చేయరాదని చెప్పెడు శాస్త్రములన్నియు పరవం చనారూపమైన దంభమే. ఈ దంభమును అహల్యతో సంపర్కమును గావించిన

ఇంద్రుడు ఉపేక్షించెను. పరదారసంపర్కము చేయరాదని యొరులకు చెప్పుచు తాము మాత్రము చేయుచునే యుందురు. కాన నిది దంభమనియు, పరిహసింప దగినదనియు ఇంద్రుడు అహల్యాసంపర్కము చేసి సూచించెను. ॥43॥

శ్లో. గురుతల్పగతౌ పాపకల్పనాం త్యజత ద్విజాః,
యేషాం వః పత్యు రత్యుచ్చైః ర్గురుదారగ్రహే గ్రహః 44

ప. వి. గురుతల్పగతౌ-పాపకల్పనాం - త్యజత-ద్విజాః - యేషాం-వః-పత్యుః-అత్యుచ్చైః-గురుదారగ్రహే-గ్రహః.

అర్థము: భో ద్విజాః = ఓ ద్విజులారా! గురుతల్పగతౌ = గురుస్త్రీసంపర్కము నందు, పాపకల్పనాం = పాపమును కల్పించుటను, త్యజత = విడువుడు. యేషాం = ఏ, వః = మీయొక్క, పత్యుః = రాజైన అనగా ద్విజరాజైన చంద్రునికి, గురుదారగ్రహే, గురుదార = గురువైన బృహస్పతి భార్య యగు తారను, గ్రహే = సంభోగమునకై గ్రహించుటయందు, ఉచ్చైః = అధికమైన, గ్రహః = పట్టుదల వినబడుచున్నది.

సమాసములు :

గురుతల్పగతౌ – గురోః తల్పం = గురుతల్పం, గురుతల్పస్య గతిః = గురుతల్పగతిః, తస్యాం = గురుతల్పగతౌ.
పాపకల్పనాం–పాపస్య కల్పనా = పాపకల్పనా, తాం = పాపకల్పనాం.
గురుదారగ్రహే-గురోః దారాః = గురుదారాః, గురుదారాణాం గ్రహః = గురుదారగ్రహః, తస్మిన్ = గురుదారగ్రహే.

భావము :

"బ్రహ్మహా మద్యపః స్తేనః తథైవ గురుతల్పగః, ఏతే మహాపాతకినః" అను ధర్మశాస్త్రవచనము ననుసరించి గురుస్త్రీగమనము చేయుటవలన మహాపాతక మేర్పడుచున్నది. కాని ఈ విషయమును మీరు వదిలిపెట్టుడు. ఏల యనగా ద్విజులైన మీ అందరికిని "ద్విజరాజః శశధరః నక్షత్రేశః క్షపాకరః" అని

ప్రభువైన ద్విజరాజగు చంద్రుడు, గురువైన బృహస్పతియొక్క భార్యయగు తారతో రమించుటయందు ఎక్కువ పట్టుదల గలవాడు. కాన "రాజ్ఞి ధర్మిణి ధర్మిష్ఠాః పాపే పాపాః సమే సమాః, రాజాన మనువర్తన్తే యథా రాజా తథా ప్రజాః" అను ధర్మశాస్త్ర వచనము ననుసరించి రాజు ఏ విధముగా నుండునో ప్రజలు నట్లే యుందురు గాన, మీరాజైన చంద్రు డెట్టి పాపభీతి లేక గురుస్త్రీ గమనము జేసినప్పుడు మీరును నట్లే చేయవచ్చును. పూర్వము చంద్రునికి గురువైన బృహస్పతియొక్క భార్యతో సంపర్క మేర్పడగా బ్రహ్మ యాతని నామెనుండి విడిపించెను. కాని యా చంద్రునికి జన్మించిన పుత్రుని మాత్రము గ్రహించె నను కథ యిట ననుసంధేయము. ॥44॥

శ్లో. పాపా త్తాపాః ముదః పుణ్యాత్ పరాసో స్స్యురితి శ్రుతిః,
వైపరీత్యం ధ్రువం సాక్షాత్ తదాఖ్యాత బలాబలే. 45

ప. వి. పాపాత్-తాపాః-ముదః - పుణ్యాత్ - పరాసోః - స్యుః - ఇతి - శ్రుతిః-వైపరీత్యం-ధ్రువం-సాక్షాత్-తత్-ఆఖ్యాత-బలాబలే.

అర్థము: పరాసోః=ప్రాణములు తొలగిన అనగా మరణించినవానికి, పాపాత్= ఐహికపాపములనాచరించుటవలన, తాపాః =నరకదుఃఖములు, పుణ్యాత్= ఐహికములగు పుణ్యముల నాచరించుటవలన, ముదః=సంతోషములు, అనగా స్వర్గసుఖములు, స్యుః ఇతి=కలుగునని, శ్రుతిః=వేదము, ఆహ=చెప్పుచున్నది. కిన్తు=కాని, వైపరీత్యం=పైశ్రుతికి విపరీతము, అనగా మద్యపానముచేతను, పొందరాని స్త్రీని పొందుటచేతను, తదితర నిషిద్ధకార్యములచేతను, సుఖము, అట్లే యజ్ఞాదిపుణ్యకార్యములచేత దుఃఖము, ధ్రువం=సత్యముగా, సాక్షాత్=ప్రత్యక్షముగా, దృశ్యతే= చూడబడుచున్నది. తత్=అప్రత్యక్ష ఆగమములకు, బలాబలే; బల =బలము, అబలే=దౌర్బల్యము, ఆఖ్యాత=చెప్పుడు. గ్రావప్లవనవాక్యము వలె, ప్రత్యక్షవిరోధ ముండుటవలన, శ్రుతిప్రత్యక్షములకు విరోధ మేర్పడినపుడు, ప్రత్యక్షమే ప్రబలమగును గాన, శ్రుతి యిచ్చట దుర్బలమైనది. కాన పాపజన్యమగు సుఖము ప్రత్యక్షము గాన, అందరును పాపమునే చేయవలయునని యర్థము.

సమాసములు :

వైపరీత్యం - విపరీతస్య భావః = వైపరీత్యం.

బలాబలే - బలం చ అబలం చ = బలాబలే, తే = బలాబలే.

భావము :

చనిపోయినవానికి ఇహలోకమున పాపములు చేయుటవలన పరలోకమున నరకప్రాప్తియు, ఇహలోకమున పుణ్యములు చేయుటవలన స్వర్గసుఖములు పరలోకమున నేర్పడుచున్నవని శ్రుతి చెప్పుచున్నది. కాని దానికి విరుద్ధముగా పాపకార్యములవలన సుఖము, యాగాది పుణ్యకార్యములవలన దుఃఖము నిజముగా ప్రత్యక్షముచే గాంచుచున్నాము. గాన నో ద్విజులారా! రాళ్ళు తేలియాడుచున్నవను వాక్యమువలె ప్రత్యక్ష విరోధమువలన శ్రుతికంటె ప్రత్యక్షమే ప్రబలము కాన, పాపమువలన సుఖము ప్రత్యక్షము కాన అందరును పాపమునే చేయవలయును. ॥45॥

శ్లో. సందేహా దన్యదేహాప్తే ర్వివర్జ్యం వృజినం యది,
త్యజత శ్రోత్రియా స్సత్రం హింసాదూషణసంశయాత్. 46

ప. వి. సందేహాత్ - అన్యదేహాప్తేః - వివర్జ్యం - వృజినం - యది - త్యజత - శ్రోత్రియాః - సత్రం - హింసాదూషణసంశయాత్.

అర్థము: అన్యదేహాప్తేః, అన్యదేహ = మరణించినవ్యక్తి మఱియొక దేహమును, ఆప్తేః = పొందుటవలన, సందేహేఽపి = సందేహమున్నను, అనగా పాపము చేసినవాడైనచో మరణించి దేహాంతరమును పొంది, నరకమును అనుభవించునని, వాదించు వానికిని, ఎవ్వడు పాపము చేయునో వాడు దహింపబడెను గాన, వానికి మరియొక దేహమును పొందు నవకాశము లేదు గాన నరకానుభవముకూడ లేదని వాదించువానికిని యీవిరుద్ధ వాక్యద్వయముచే అనగా మరణించినవాడు దేహాంతరమునుబొంది నరకము

ననుభవించు నను వాక్యము చేతను, మరణించినవాడు దహింపబడెను కాన దేహాంతరము లేదు. అందువలన నరకానుభవము కూడ లేదను నీవాక్యము చేతను సంశయ మేర్పడినను, వృజినం = పరదారగ మనాదులవలన పాపము, యది వివర్జ్యం = విడువదగినదే యైనచో ననగా పాక్షిక దోషము పరిహరింపదగినదే యైనను అప్పుడు, హే శ్రోత్రియాః = ఓ వేదాధ్యయన పరులారా! హింసాదూషణ సంశయాత్ — హింసా = జీవహింస యను, దూషణ = దోషమువలన పాపముగల్గునను, సంశయాత్ = సంశయమువలన, (వేదవిహిత హింసలవలనను పాపము గల్గునని సాంఖ్యులు చెప్పుచుండుటచే) సత్రం = యజ్ఞమును, త్యజత = వదలుడు. అనగా సర్వయాగములను వదిలిపెట్టుడు. ఏలయనగా పాక్షికదోష మున్నందువలన వదిలిపెట్టుడు. కాని పరదారగమనాదులు అహింసాత్మకములు పైగా సుఖకరములు. కాన వీనియందు పాపము లేదని యర్థము.

సమాసములు :

అన్యదేహాప్తేః - అన్యశ్చాసౌ దేహశ్చ = అన్యదేహః, అన్యదేహస్య ఆప్తిః = అన్యదేహాప్తిః, తస్యాః = అన్యదేహాప్తేః.

హింసాదూషణ సంశయాత్ - హింసైవ దూషణం = హింసాదూషణం, హింసాదూషణేన సంశయః = హింసాదూషణ సంశయః. తస్మాత్ = హింసాదూషణసంశయాత్.

భావము :

దేహమే యాత్మయనియు దేహభిన్నమే యాత్మ యనియు వాదమున రెండు పక్షములున్నవి. దేహమే యాత్మయని చెప్పువారి పక్షమే నాస్తిక పక్షము. ఈ పక్షమున పాపముచేసినవాడు మరణించినపిదప దహింపబడెను కాన వానికి నరకప్రాప్తి లేదని యాశయము. దేహేతరము ఆత్మయని చెప్పు వాని పక్షమున, పాపము చేసినవాడు మరణించిన పిదప దేహాన్తరమును పొందును. కాన వాడు చేసిన పాపమువలన నరకము ననుభవించును. అని

ఇట్లు విరుద్ధముగా వాదించుటవలన సందేహము వచ్చుచున్నది. ఇట్లు దేహాన్తర ప్రాప్తి సందిగ్ధమైనను పరదారగమనాదులవలని పాపము వర్జింపదగినదైనప్పుడు జీవహింసచే పాపము గలుగునని సంశయ ముండుటవలన యజ్ఞములను గూడ వర్జించుట న్యాయ్యము. వేదవిహిత హింసయందును పాపమున్నదని సాంఖ్యులు చెప్పుచున్నారు. పరదారగమనాదికము హింసారూపముకాదు. పైగా సుఖ సాధనము. కాన దానివలన నెట్టి పాపములేదు. ॥46॥

శ్లో. యస్త్రివేదీవిదాం వన్ద్యః స వ్యాసోఽపి జజల్ప వః,
రామాయా జాతకామాయాః ప్రశస్తా హస్తధారణా. 47

ప. వి. యః– త్రివేదీవిదాం – వన్ద్యః–వ్యాసః–అపి–జజల్ప-వః- రామాయాః– జాతకామాయాః–ప్రశస్తా–హస్తధారణా.

అర్థము: (కించ = మఱియు) త్రివేదీవిదాం, త్రివేదీ = మూడువేదములను, విదాం=తెలిసినవారికి, యః=ఎవడు, వన్ద్యః=పూజ్యుడో, సః=ఆ, వ్యాసోఽపి = వ్యాసమహర్షియు, జాతకామాయాః = రమించుటకు కామము కలిగిన, రామాయాః=కాముకురాలియొక్క హస్తధారణా= హస్తములయందు పట్టుకొనుట ప్రశస్తా = శ్రేష్ఠమైనది. (ఇతి=అని) వః=మీకు, జజల్ప=చెప్పెను కావుననే

స్మరార్తాం విహ్వలాం దీనాం యో న కామయతే స్త్రియం,
బ్రహ్మహా స తు విజ్ఞేయో వ్యాసో వచన మబ్రవీత్.

అను మహాభారత వచనము ననుసరించి కాముకురాలగు స్త్రీయొక్క కోర్కెను దీర్పని పురుషుడు బ్రహ్మహత్యాదోషమును పొందును. మరియు వ్యాసమహర్షి విచిత్రవీర్యుని భార్యను బొంది పుత్రోత్పత్తిని గూడ జేసియుండును.

సమాసములు:

త్రివేదీవిదాం–త్రయాణాం వేదానాం సమాహారః=త్రివేదీ, త్రివేదీం విదన్తీతి=త్రివేదీవిదః, తేషాం=త్రివేదీవిదాం.

జాతకామాయాః-జాతః కామః యస్యాః సా=జాతకామా, తస్యాః=జాతకామాయాః.
హస్తధారణా-హస్తయోః. ధారణా=హస్తధారణా.

భావము:

మఱియు ఋగ్యజుస్సామము లనఁబడు మూఁడు వేదములు నేర్చిన వారికి, ఋజ్యుడైన వ్యాసమహర్షి కామముతో రమింపగోరిన స్త్రీయొక్క యభిలాషను దీర్చుట యుక్తమని చెప్పెను. అట్లు చేయని పురుషుడు బ్రహ్మహత్య నొడిగట్టుకొనుననియు వ్యాసుడు విచిత్రవీర్యుని భార్యతో రమించి యావిధముగనే పుత్రోత్పత్తిని గావించెననియు భారతమువలన తెలియుచున్నది. ॥47॥

శ్లో. సుకృతే వః కథం శ్రద్ధా సురతే చ కథం న సా,
తత్కర్మ పురుషః కుర్యాత్ యేనాన్తే సుఖ మేధతే. 48

ప. వి. సుకృతే-వః-కథం-శ్రద్ధా-సురతే-చ-కథం-న-సా-తత్-కర్మ-పురుషః-కుర్యాత్-యేన-అన్తే-సుఖం-ఏధతే.

అర్థము: సుకృతే=తపము, యజ్ఞము మొదలగు పుణ్యకర్మలయందు, వః=మీకు, కథం=ఏ ప్రకారము, శ్రద్ధా=విశ్వాసము, సురతే = సంభోగమునందు, సా=ఆ శ్రద్ధ, కథం=ఎట్లు, న = లేదు. అనగా నిందే శ్రద్ధ కలిగియుండవలయునని యర్థము. ఏలయనగా ? పురుషః=పురుషుడు, తత్=ఆ, కర్మ=కార్యమును, కుర్యాత్ = చేయవలయును, యేన=ఏ కార్యముచే, అంతే=చివరకు, సుఖం=సుఖము, ఏధతే=వర్ధిల్లుచున్నదో. కావున సుఖము కొఱకే కార్యమును జేయవలయును. అట్టి సురతమే యనుభవసిద్ధమైనది. కాని సుకృత మట్టిది గాదు. ఏలయనగా నది దుఃఖకరమైనదని యర్థము.

భావము:

తపోయజ్ఞాది పుణ్యకర్మలయం దెందుల కంతటి శ్రద్ధ? స్త్రీ సంభోగాదులయందు ఎందుల కాశ్రద్ధ లేదు? అందే శ్రద్ధ ముఖ్యముగా నుండవల

యును పురుషుడు చివర నేది సుఖమిచ్చునో అట్టి కార్యమునే చేయవలయును. అట్టిది సురతమేకాని తపోయజ్ఞాదిరూపమైన సుకృతము కాదు. ॥48॥

శ్లో. బలాత్ కురుత పాపాని సన్తు తాన్యకృతాని వః,
సర్వా న్బలకృతా నర్థా నకృతా న్మను ర(బ్రవీత్. 49

ప. వి. బలాత్- కురుత - పాపాని - సన్తు- తాని- అకృతాని - వః- సర్వాన్- బలకృతాన్-అర్థాన్-అకృతాన్-మనుః-అబ్రవీత్.

అర్థము: (కించ=మఱియు) బలాత్=బలవంతముగా, అనగా శాస్త్రవచనము నుపేక్షించి, పాపాని=పాపములను, కురుత=చేయుడు. తాని=ఆ బలవంతముగా చేయబడిన పాపములు, అకృతాని = చేయబడనివిగా, వః=మీకు, సన్తు=ఉండవలయును. సర్వాన్=సమస్తములైన, బలకృతాన్ = బలవంతముగా చేయబడిన, అర్థాన్ = వ్యాపారములను, అకృతాన్=చేయబడనివిగా, మనుః=మనువు, అబ్రవీత్ = పలికెను. కాన బలవంతముగా చేయబడినది దోషముకాదు. కావుననే-

"బలా ద్దత్తం బలాద్భుక్తం బలా ద్యచ్చాపి లేఖితం,
సర్వా న్బలకృతా నర్థా నకృతా న్మను రబ్రవీత్" యని బలవంతముగా నీయబడినవి, భుజింపబడినవి, వ్రాయబడినవి మున్నగువాని నన్నింటిని, అట్లుచేయబడనివిగనే భావింపవలసినట్లు మనువు వచించెను.

సమాసములు :

అకృతాని - న కృతాని=అకృతాని.
బలకృతాన్ - బలేన కృతాః=బలకృతాః, తాన్=బలకృతాన్.
అకృతాన్ - న కృతాః=అకృతాః, తాన్=అకృతాన్.

భావము :

శాస్త్రవచనమును లెక్కింపక బలవంతముగానైనను పాపములను చేయుడు. బలవంతముగా చేయబడిన వన్నియు చేయబడనట్లే భావింపతగినవని మనువు

చెప్పెను కాని యిట మనువు తాత్పర్యము వేరు. ఏమనగా బలవంతము చేయ బడిన వ్యవహారపత్రములోని వ్రాతలు చెల్లనేరవని వారి యాశయము. కాని ఇది చార్వాకుని ప్రలపనము గాన దాని నీవిధముగా పరివర్తించి యతడు చెప్పె నని గ్రహింపవలయును. ॥58॥

శ్లో. స్వాగమార్థేఽపి మా స్థాస్మిం స్తీర్థికా విచికిత్సవః,
తం త మాచరతానన్దం స్వచ్ఛన్దం యం యమిచ్ఛథ. 59

ప.వి. స్వాగమార్థే-అపి-మా-స్థ-అస్మిన్ - తీర్థికాః - విచికిత్సవః-తం - తం-ఆచరత-ఆనన్దం-స్వచ్ఛన్దం-యం-యం-ఇచ్ఛథ.

అర్థము : హే తీర్థికాః = ఓశాస్త్రజ్ఞులారా ! అస్మిన్ = ఈమనువుచెప్పినట్టి, స్వాగమార్థేఽపి = బలాత్కారరూపమగు తన శాస్త్రార్థమందును, విచికిత్సవః = సందేహము కలిగినవారుగా, మా స్థ = కాకయుండుడు. అతః = ఇందువలన, యం యం = ఏ యే, ఆనన్దం = పరస్త్రీగమనరూపమగు సుఖమును, ఇచ్ఛథ = కోరుదురో, తం తం = ఆ యా యానన్దమును, స్వచ్ఛన్దం = యథేచ్ఛగా, ఆచరత = అనుభవింపుడు.

సమాసములు :

స్వాగమార్థే - స్వస్య ఆగమః = స్వాగమః, స్వాగమస్య అర్థః = స్వాగమార్థః, తస్మిన్ = స్వాగమార్థే.
తీర్థికాః - తీర్థేన చరన్తీతి = తీర్థికాః.

భావము :

ఓ శాస్త్రజ్ఞులారా ! మనువు చెప్పిన బలాత్కారరూప శాస్త్రార్థవిషయమున సంశయింపకుడు. మీరు పరస్త్రీగమనాదిరూపమగు నే యే సుఖమును కోరుదురో, వాని నన్నింటిని నిర్భయముగా ననుభవింపుడు. ॥50॥

శ్లో. శ్రుతిస్మృత్యర్థబోధేషు క్వైకమత్యం మహాధియాం,
వ్యాఖ్యా బుద్ధిబలాపేక్షా సా నోపేక్ష్యా సుఖోన్ముఖీ. 51

ప.వి. శ్రుతిస్మృత్యర్థబోధేషు-క్వ-ఐకమత్యం-మహాధియాం-వ్యాఖ్యా- బుద్ధిబలాపేక్షా-సా-న-ఉపేక్ష్యా-సుఖోన్ముఖీ.

అర్థము : మహాధియాం=సునిశితబుద్ధిగలవారికి, శ్రుతిస్మృత్యర్థబోధేషు, శ్రుతి=వేదములయొక్క, స్మృతి=ధర్మశాస్త్రములయొక్క, అర్థ=విషయముల యందలి, బోధేషు=జ్ఞానములయందు, ఐకమత్యం=ఏకాభిప్రాయము, క్వ=ఎక్కడిది? ఎక్కడను లేదు. అంతట నభిప్రాయభేదమే యుండును. కిన్తు=కాని, వ్యాఖ్యా=పదవాక్యార్థవివరణము, బుద్ధిబలాపేక్షా=బుద్ధి బలము ననుసరించినది. జ్ఞానముయొక్క యతిశయము ననుసరించి వివిధవ్యాఖ్యలు గావించి, పరమతములను నిరాకరించి తనమతమును స్థాపించుకొనవచ్చును. కాన, సుఖోన్ముఖీ=సుఖమువంకకు సరిపడునట్టి, సా = ఆ వ్యాఖ్య, నోపేక్ష్యా = ఉపేక్షింపదగినదికాదు. కాన నదియే గ్రహింపదగినదని యర్థము.

సమాసములు :

శ్రుతిస్మృత్యర్థబోధేషు-శ్రుతయశ్చ స్మృతయశ్చ=శ్రుతిస్మృతయః, శ్రుతిస్మృతీనాం అర్థాః=శ్రుతిస్మృత్యర్థాః, శ్రుతిస్మృత్యర్థానాం బోధాః =శ్రుతిస్మృత్యర్థబోధాః, తేషు=శ్రుతిస్మృత్యర్థబోధేషు.

ఐకమత్యం - ఏకం మతం యేషాం తే = ఏకమతాః, ఏకమతానాం భావః=ఐకమత్యం.

మహాధియాం - మహతీ ధీః యేషాం తే=మహాధియః, తేషాం=మహాధియాం.

బుద్ధిబలాపేక్షా - బుద్ధేః బలం = బుద్ధిబలం, బుద్ధిబలే అపేక్షా యస్యాః సా=బుద్ధిబలాపేక్షా.

ఉపేక్ష్యా-ఉపేక్షితుం యోగ్యా=ఉపేక్ష్యా.

సుఖోన్ముఖీ-ఉద్ధృతం ముఖం యయా సా=ఉన్ముఖీ, సుఖస్య ఉన్ముఖీ =సుఖోన్ముఖీ.

భావము :

బలవంతముగా వ్యవహారములకు చెందిన పత్రాదులను విషయీకరించిన మనువచనమునకు పై జెప్పబడిన బలాత్కారణాదులు విషయములు కావని శంకింపగా సమాధాన మిందొసగుచున్నాడు. సునిశిత బుద్ధిగలవారికి వేదార్థముల యందును, ధర్మశాస్త్రార్థములయందును ఏకాభిప్రాయ మెప్పుడును కుదురదు. వేదధర్మశాస్త్రములకు గావించెడి వివరణములు కూడా బుద్ధిబలము ననుసరించి యుండును. కాన మన సుఖమునకు పర్యవసానము బొందెడి వాఖ్యనే మన మను సరింప వలయును. కాన మనువు చెప్పిన బలాత్కారణాదు లన్నియు మన కను కూలముగనే వ్యాఖ్యానింపదగినవి కాని వ్యవహారపరముగా వ్యాఖ్యానింప నవస రములేదు.

శ్లో. యస్మి న్నస్మీతి ధీ ర్దేహే తద్దాహే వః కి మేనసా ?
క్వాపి కిం తత్ ఫలం న స్యా దాత్మేతి పరసాక్షికే. 52

ప. వి. యస్మిన్-అస్మి-ఇతి-ధీః-దేహే-తద్దాహే-వః-కిమ్ - ఏనసా - క్వ-అపి-
కిం-తత్-ఫలం-న-స్యాత్-ఆత్మా-ఇతి-పరసాక్షికే.

అర్థము: యస్మిన్ = ఏ దేహమందు, అస్మీతి = నేను అను, ధీః = బుద్ధి యున్నదో, తద్దాహే - తత్ = ఆ శరీరమునకు, దాహే = దహన మేర్పడగా, వః = మీకు, ఏనసా = పాపముతో, కిం = ఏమి? "గౌరోఽహం, కృశోఽహం" అని నేను తెల్లగా నున్నాను. కృశుడనై యున్నాను అను వ్యవహారముల ననుసరించి దేహమున కంటె భిన్నమైన యాత్మ లేదను నభిమానము. ఏ దేహముతో పాపము చేయబడెనో ఆ దేహము దగ్ధము కాగా దేహాత్మవాదులగు మీకు పాపనరకములు లేవు. పరసాక్షికే-పర = వేదములు మున్నగు వానిని, సాక్షికే = ప్రమాణముగా గలిగిన, అనగా దేహమున కంటె భిన్నముగా వేదములచే ప్రతిపాదింపబడిన, క్వాఽపి = ఏ యితరాత్మయందును, ఆత్మేతి = ఆత్మత్వమను ధర్మముచే భేదములేనందు వలన, తత్ = ఆ నరకాది రూపమైన, ఫలం = ఫలము అనగా పాప పరిణామము, కిం = ఎట్లు, న స్యాత్ = కలుగదు ? తప్పక కలుగ వల

యును. ఏల యనగా ఒక యాత్మ పాపము గావించినపుడు ఆత్మత్వ మనెటి యాత్మయందలి ధర్మము ఆ యాత్మయందును నుండుటవలన దీనితో నది యభిన్నమై యా యాత్మ గావించిన పాపఫలమును నదియు నేల యనుభవింపదు ? దేహాతిరిక్తమగు నాత్మ ఫలము ననుభవింపదు గాన నీ దేహము నశించినచో పాపఫలము ననుభవించు ప్రసక్తి లేనందు వలన స్వేచ్ఛగా చరింపవచ్చునని యర్థము.

సమాసములు :

పరసాక్షికే-పరః సాక్షీ యస్య సః=పరసాక్షికః, తస్మిన్=పరిసాక్షికే.

భావము :

ఏ దేహమునందు నేను అను వ్యవహార మున్నదో ఆ దేహము భస్మమై నపుడు పాపముతో పని యేమున్నది? దేహము భస్మమైనపుడు పాపము కూడా భస్మమైపోయినది కదా. ''నేను తెల్లగా నున్నాను. నేను కృశుడనై యున్నాను'' అను వ్యవహారముల ననుసరించి దేహమే యాత్మయని సిద్ధించుచున్నది కదా. ఏ దేహమందు గావించిన పాపము ఆ దేహముతోడనే పోవుచున్నది. ఒకవేళ వేదాది ప్రమాణముల ననుసరించి దేహాతిరిక్తమగు నాత్మయున్నచో, నాత్మ యను నామము అన్ని యాత్మలకును సమానముగాన ఒక యాత్మ గావించిన పాపము మరియొక యాత్మకును అన్వయింపవలసి వచ్చుటచే ఒక యాత్మ గావించిన పాపమును మరియొక యాత్మ యనుభవింపవలసి వచ్చును. ఏలయనగా నీ యాత్మ లకన్నింటికిని యాత్మత్వమను ధర్మము సమానమైనది. కాన దేహాతి రిక్తమగు నాత్మయే లేదు గాన దేహనాశముచే పాపఫలానుభవము లేనందు వలన స్వేచ్ఛగా పాపకార్యములను జేయవచ్చును అని నాస్తికుని యాశయము.

శ్లో. మృతః స్మరతి కర్మాణి మృతే కర్మఫలోర్మయః,
అన్యభుక్తై ర్మృతే తృప్తి రిత్యలం ధూర్తవార్తయా. 53

ప. వి. మృతః- స్మరతి- కర్మాణి-మృతే- కర్మఫలోర్మయః-అన్యభుక్తైః-మృతే-తృప్తిః-ఇతి-అలం-ధూర్తవార్తయా.

అర్థము:- మృతః = చనిపోయినవాడు. కర్మాణి = తాను చేసిన కర్మలను, స్మరతి = స్మరించును. మృతే = మరణించిన వానియందు, కర్మఫలోర్మయః, కర్మ = పాపపుణ్యాది కర్మలయొక్క, ఫల = ఫలముయొక్క, ఊర్మయః = సంతానములు కలుగుచున్నవి. అన్యభుక్తైః, అన్య = శ్రాద్ధాదులయందు బ్రాహ్మణులచే, భుక్తైః = భోజనములతో, మృతే = మరణించినవారి విషయమున, తృప్తిః = సంతోషము, భవతి = ఏర్పడును ఇతి = అను, ధూర్తవార్తయా = దుష్టులు గావించెడి వంచనచే ననగా తమకు వృత్తినిఁ కల్పించుకొనువారి మాటలచే, అలం = ప్రయోజనము లేదు. కాన శాస్త్రముకూడనొకని వ్యర్థవచనమే. అందువలన దానిని నమ్మవలదు. దేహమే యాత్మయని చెప్పునట్టివాని మతమున దేహము నశించినచో, స్మృతియు, అనుభవము సంతోషము నశించుటవలన నట్టిశాస్త్రవచనములు ప్రమాణములు కావు.

సమాసములు :

కర్మఫలోర్మయః- కర్మణాం ఫలాని = కర్మఫలాని, కర్మఫలానాం ఊర్మయః = కర్మఫలోర్మయః, అన్యభుక్తైః- అన్యైః భుక్తాని = అన్య భుక్తాని, తైః = అన్యభుక్తైః.
ధూర్తవార్తయా—ధూర్తానాం వార్తా = ధూర్తవార్తా, తయా = ధూర్త వార్తయా.

భావము :

ప్రాణి చనిపోయినపిదప తాను చేసిన కర్మల స్మరించుననియు, అతనికి తన పుణ్యపాపకర్మల ఫలము లనుభవమునకు వచ్చుననియు, అతనినిగూర్చి గావించిన శ్రాద్ధాదులయందు బ్రాహ్మణులు భుజించుటవలన అతనికి తృప్తి కలుగుననియు చెప్పెడి యాగమవచనములు పరులను వంచించి జీవనముచేయు దుష్టులు వచించునట్టి వంచనావచనములు అవి యెన్నటికి ప్రమాణములు గావు.

శ్లో. ఏకం సన్దిగ్ధయో స్తావత్ భావి తత్రేష్టజన్మని,
హేతూ నాహు స్స్వమన్త్రాదీ నసంగా నన్యథా విటాః. 54

ప. వి ఏకం- సన్దిగ్ధయోః- తావత్-భావి- తత్ర-ఇష్టజన్మని- హేతూన్-ఆహుః- స్వమన్త్రాదీన్-అసంగాన్- అన్యథా-విటాః.

అర్థము:- సందిగ్ధయోః=సంభవించును సంభవింపదు అను సంశయవిషయము లైన యంశములయందు, ఏకం = ఇష్టమైన ఫలమునుకాని, అనిష్టమగు ఫలమునుకాని, తావత్=తప్పక, భావి=జరుగను. తత్ర=ఆరెంటిలో, ఇష్టజన్మని సతి=ఇష్టము సిద్ధింపగా, విటాః=దుష్టులు, స్వమన్త్రాదీన్, స్వ = తమకు సంబంధించిన, మన్త్రాదీన్ = మన్త్రప్రయోగములు మున్నగువానిని, హేతూన్=కారణములుగా, ఆహుః=చెప్పుదురు. నేను మన్త్రజపములు గావించితిని. అందువలననే నీకు పుత్రాదిరూపము లగు నిష్టములు చేకూరినవని తమ్ము బొగడుకొందురు. అన్యథా=అట్లు ఇష్టసిద్ధి ఏర్పడనిచో, అసంగాన్ = అసంబద్ధములగు హేతువులను, ఆహుః=చెప్పుదురు. కార్యసాధనములగు నాయా వస్తువులు లేనందు వలననే ఫలము సంభవింపలేదని గృహస్థునిపై దోషమును ప్రకటింతురు.

సమాసములు :

ఇష్టజన్మని–ఇష్టస్య జన్మ=ఇష్టజన్మ, తస్మిన్=ఇష్టజన్మని.
స్వమన్త్రాదీన్– స్వస్య మన్త్రః = స్వమన్త్రః, స్వమన్త్రః ఆదిః యేషాం తే=స్వమన్త్రాదయః, తాన్=స్వమన్త్రాదీన్.
అసఙ్గాన్–అవిద్యమానః సంగః యేషాం తే అసఙ్గాః, తాన్=అసఙ్గాన్.

భావము :

గృహస్థునకు ఇష్టానిష్టఫలములు రెంటిలోను నేదియో యొకటి సంభవించును. అందు ఇష్టము సంభవించినచో వంచకులు తమ మంత్రప్రభావమని తమ్ము పొగడుకొనెదరు. ఒకవేళ ఆవిధముగా నిష్టము సంభవింపనిచో జపాదులకు సాధనములైన వస్తువులు సమగ్రముగా లభింపలేదని వంకలుపెట్టుచు గృహస్థుమీదనే దోషము నారోపింతురు. ॥54॥

శ్లో. జనేన జానతాస్మీతి కాయం నాయం త్వమిత్యసౌ,
త్యాజ్యతే గ్రాహ్యతే చాన్య దహో శ్రుత్యాతిధూర్తయా. 54

ప. వి. జనేన-జానతా-అస్మి-ఇతి-కాయం-న-అయం-త్వమ్ - ఇతి - అసౌ - త్యాజ్యతే-గ్రాహ్యతే-చ-అన్యత్-అహో-శ్రుత్యా- అతిధూర్తయా.

అర్థము: అతిధూర్తయా=మిక్కిలి వంచించెడి, శ్రుత్యా=వేదముచే, కాయం =దేహమును, అస్మి=నేను, ఇతి=అని, జానతా=తెలుసుకొనుచున్న అనగా నేను తెల్లగా నున్నాను "నేను కృశించినవాడనై యున్నాను" ఇత్యాది వ్యవహారములయందు గోచరించునది దేహమే కాని దానికంటె భిన్నమైన ఆత్మకాదని తెలుసుకొనిన, జనేన=పురుషునిచే, అయం= ఈదేహము, త్వం=నీవు, న=కాదు, ఇతి=ఇట్లు, అసౌ=ఈ దేహము, త్యాజ్యతే = విడిపింపబడుచున్నది. అనగా "నేను" అనెడి అహం ప్రతీతినుండి విడిపింపబడుచున్నది. అన్యత్ = దేహముకంటె వేరైన ఆత్మరూపమైన వస్తువు, గ్రాహ్యతే=గ్రహింపజేయబడుచున్నది. అనగా తత్త్వమసీ" త్యాదివాక్యముచే స్వీకరింపచేయబడుచున్నదని యర్థము. అహో!=ఆశ్చర్యము. అనగా సత్యము నసత్యముగను, అసత్యమును సత్యముగను చేయుటవలన నాశ్చర్యమని యర్థము.

సమాసములు :

అతిధూర్తయా-అత్యన్తం ధూర్తా=అతిధూర్తా, తయా=అతిధూర్తయా.

భావము :

ఈవిధముగా కర్మకాండను పరిహసించి ప్రకృతము జ్ఞానకాండను పరిహసించుచున్నాడు. వంచనశీలముగ గలది వేదము. పురుషుడు, "నేను తెల్లగా నున్నాను" "నేను కృశించినవాడనై యున్నాను" ఇత్యాది వ్యవహారములలో దేహమే నేనని యు, దానికంటె భిన్నమైన దేదియు నేను కాదనియు తెలుసుకొనుచున్నను, ఈ దేహము నీవు కాదు అని దేహము, పై వ్యవహారము నుండి

తప్పింపబడినదై, దేహమునకంటె భిన్నమైన యాత్మ గ్రహించునట్లు చేయబడు చున్నది. అనగా "తత్త్వమసి" మున్నగు మహావాక్యములచే గ్రహించునట్లు చేయబడుచున్నది. ఇట్లు సత్యమైన దేహాత్మబుద్ధిని అసత్యముగను, అసత్యమైన దేహేతరాత్మబుద్ధిని సత్యముగను చేయుటవలన నాశ్చర్య మని యర్థము. ॥55॥

శ్లో. ఏకస్య విశ్వపాపేన తాపేఽనన్తే నిమజ్జతః,
కః శ్రౌత స్యాత్మనో భీరో భరస్స్యా ద్దురి తేనః. 56

ప.వి. ఏకస్య- విశ్వపాపేన-తాపే-అనన్తే-నిమజ్జతః-కః-శ్రౌతస్య-ఆత్మనః - భీరో-భరః-స్యాత్-దురితేన-తే.

అర్థము: విశ్వపాపేన = ఎంతమంది సంసారు లున్నారో వారి కందరికిని సంబంధించిన పరస్త్రీగమనాదిరూపమగు వివిధపాతకజాలముచే, అనంతే = ఎల్లలేని లేదా క్షీణముగాని, తాపే = నరకాదిదుఃఖమునందు, నిమజ్జతః = మునిగినటువంటి, అనగా జనులందరు గావించిన యనంతపాపము ననుభవించుచున్న, శ్రౌతస్య = వేదసిద్ధమైన. అనగా ఏకమే వాద్వితీయం బ్రహ్మ" "నేహ నానాస్తి కించన" ఇత్యాది వేదములచే సిద్ధమైన ఏకస్య = పరమార్థదృష్టియందు రెండవది లేనటువంటి అనగా సమస్త దేహములయందును నాత్మ యొక్కటియే యగుటవలన నన్ని దేహము లందును చేసిన పాపములవలని ఫలమునకు భోక్త యతడే యగుచున్నా డని యర్థము. తే = నీకు అనగా నీవు చెప్పిన, ఆత్మనః = పరమాత్మ యను పేరుగల, దాసియొక్క, దురితేన = పాపముచే, అనగా పరస్త్రీగమన రూపమగు నొక్క పాపముచే, భీరో = పాపమునకు భయపడు స్వభావము గలవాడా! కః = ఏమి, భరః = భారము, స్యాత్ = అగును. దేహాతిరిక్తమగు నొక్క యాత్మ నంగీకరించువాని మతమునందు నానాదేహములవలన నేర్పడు నానాపాపసంబంధములవలె నాత్మ కొక్క పాపముచే భార మేమి యున్నది? కాన యథేచ్ఛముగా పాపమును చేయుడని యర్థము.

సమాసములు :

విశ్వపాపేన-విశ్వస్య పాపం=విశ్వపాపం, తేన=విశ్వపాపేన.
అనన్తే-అవిద్యమానః అన్తః యస్య తత్=అనన్తం, తస్మిన్=అనన్తే

భావము:

సంసారు లందరు గావించిన పరస్త్రీసంపర్కాది రూపములగు వివిధ పాపములచే క్షీణముకాని నరక దుఃఖమున మునిగిన "ఏకమే వాద్వితీయం బ్రహ్మ" "నేహ నానాస్తి కించన" ఇత్యాది శ్రుతులచే అద్వితీయముగా చెప్పబడిన పరమాత్మకు ఒక పరస్త్రీగమనమువలన గలిగిన పాపము భారమగుచున్నదా ? నీమతమున ఆత్మ యొక్కటియే కదా ! అదియే పరమాత్మయనియు చెప్పబడు చున్నది. ఆయాత్మ ప్రపంచములోని సంసారులు గావించెడి వివిధపాపములను మోయుచున్నదిగదా ! అట్టి సకలుర పాపభారమును మోసెడి యాయాత్మకు పరదారగమనమను నొక్కపాపము భారమగుచున్నదా ? అది భారము కాదు. కాన యథేచ్ఛగా పాపము నాచరించవచ్చునని యాశయము.

లేదా, ఆత్మ యొక్కటియే యైనపుడు ఇతరులు చేసెడు పుణ్యమువలని సుఖమును కూడా నీయాత్మ యొక్కటియే గదా అనుభవించును. అట్టితరి ఎవ్వడో యొకడు గావించిన పరస్త్రీ గమనాది రూపమగు కొలదిపాపమును మోయుటలో బాధ యేమున్నది ? లేదా ఆత్మ యొక్కటియే యగుచో ప్రపంచ మున రెండవ వస్తు వేదియు లేదు. ఇట్టి దశలో నెవ్వతెయు పరస్త్రీ కానేరదు. కాన స్వేచ్ఛతో సమస్తస్త్రీలతో సంభోగము చేసినను పాపము కాదు. కాన నాపాపము వలన నీవు భయపడవలసిన అవసరము లేదని సారాంశము. ॥56॥

శ్లో. కిం తే వృన్తహృతాత్ పుష్పాత్ తన్మాత్రే కిం ఫలత్యదః,
న్యస్య తన్మూర్ధ్న్యనన్యస్య న్యాస్యమేవాశ్మనో యది. 57

ప వి. కిం-తే-వృన్తహృతాత్-పుష్పాత్-తన్మాత్రే-కిం-ఫలతి - అదః-న్యస్య-తత్-మూర్ధ్ని-అనన్యస్య-న్యాస్యమ్-ఏవ-అశ్మనః-యది.

అర్థము: (హే అర్చక !=ఓ పూజారీ!) వృన్తహృతాత్=తొడిమనుండి కోయబడిన, పుష్పాత్=చంపకాది పుష్పములవలన (అనగా పూవును తొడిమ లేనిదిగా గావించి యని యర్థము.) తే = నీచే, కిం = కుత్సితమైన కార్యము, కృతం=చేయబడినది. హి=ఏలయనగా ? అదః=ఈ పుష్పము, తన్మాత్రే=ఆ తొడిమయందే, ఫలతి = పండుగా పరిణమించును. (పూవును తొడిమనుండి తొలగించి నీవు దానిలో నేర్పడవలసిన ఫలమునకు భంగము గావించి దోషము చేసితి వని యర్థము.) అథ=ఒకవేళ, అశ్మనః=దేవత కాశ్రయమైన సాలగ్రామాది రూపమగు శిలయొక్క, మూర్ధ్ని=తలపై, న్యాస్యమేవ యది=సమర్పింప తగియుండుటయే కారణమైనచో, తత్=అపుడు, అనన్యస్య=ఆశిలకంటె నభిన్నమైన, మూర్ధ్ని = తనతలయందే, న్యస్య = ఉంచుకొనుము. సర్వం విష్ణుమయం జగత్'' ఇత్యాదిగ—చెప్పిన నీమతమునందు భేదము కల్పితమేకాని వాస్తవికము కాదు. కావున అంతట విష్ణువుండుట వలన నావిష్ణుశిలకంటె నీశిరస్సు భిన్నము కానందువలన నింకొకచోట నుంచుట కంటె నీశిరస్సునందే యుంచుకొని పూజించుకొనుటే యుత్తమమని యర్థము.

సమాసములు:

వృన్తహృతాత్ - వృన్తం హృతం యస్మాత్తత్ = వృన్తహృతం, తస్మాత్=వృన్తహృతాత్. తన్మాత్రే-తదేవ=తన్మాత్రం, తస్మిన్= తన్మాత్రే.

అనన్యాస్య—అన్యః న భవతీతి= అనన్యః, తస్య=అనన్యస్య.

భావము:

ఓయీ అర్చకా! పూవును తొడిమనుండి త్రుంచి యేమి కుత్సితమైన కార్యము చేసితివి. ఏల యనగా ? నీపూవు ఆ తొడిమయందే ఫలరూపమగు పరిణామ మందును కాని మరి దేనియందును, నది ఫలరూప పరిణామము నొందదు. అట్టి తొడిమనుండి పూవును తొలగించి ఫలమునకు భంగము-

కలిగించుటచే నీవు దోషమును గావించితివి. ఒకవేళ దేవతలతో కూడిన శాల గ్రామాదిశిలపై నుంచుట కట్లు చేయవలసి వచ్చినచో, అపుడు ఆ శిలకంటే నభిన్నమైన నీతలపైననే యాపుష్పము నుంచుకొనుము. ఏల యనగా ''సర్వం విష్ణుమయం జగత్'' అని చెప్పు నీమతమునందు భేదము కల్పితము గాన, అంతట విష్ణు వుండుటవలన విష్ణుశిలకంటె నీ శిరస్సునకు భేదము లేనందున నింకొకదాని నుపాసించుటకంటె, నీ శిరము నుపాసించుకొనుట యుత్తమము గదా ?

శ్లో. తృణానీవ ఘృణావాదాన్ విధూనయ వధూ రను,
తవాఽపి తాదృశస్యైవ కా చిరం జనవంచనా. 58

ప.వి. తృణాని-ఇవ - ఘృణావాదాన్ - విధూనయ-వధూః - అను-తవ-అపి-తాదృశస్య-ఏవ-కా-చిరం-జనవంచనా.

అర్థము: వధూః=స్త్రీలను, అను = గుఱియందుంచుకొని అనగా స్త్రీ విషయమందు, ఘృణావాదాన్ = ఏవగింపు కలిగించు మాటలను అనగా.

హాసోఽస్థి సందర్శన మక్షియుగ మత్యుజ్జ్వలం తత్ కలుషం వసాయాః,
స్తనౌ చ పీనౌ పిశితౌ చ పిండౌ స్థానా న్తరే కిం నరకోఽపి యోషిత్.

అని స్త్రీల హాసాదులను నస్థిసందర్శనాదులతో బోల్చి ఏవగింపు కలిగించెడి మాటలను, తృణానీవ=నిస్సారమగుటవలన గడ్డిపోచలుగా, విధూనయ= విదలింపుము. అనగా త్యజింపుము. తవాఽపి=నీకును, తాదృశస్యైవ= అటువంటి స్త్రీ వలె, నిస్సారముగాను ఏవగింపు బొందదగిన యవయవ సన్నివేశములు గలవానికి, చిరాత్=చాలాకాలమునుండి, జనవంచనా= స్త్రీ విషయమున విరక్తి కలిగించెడి మాటలతో లోకమును మోస గించుట, కా=ఏమి? అనగా ఎందుకొఱకు ? స్త్రీలను గూర్చి చెప్ప దగిన నిందావచనములన్నియు నీకును నన్వయించును. కాన స్త్రీ నిందతో లోకవంచన చేయుట తగదని యర్థము.

సమాసములు :

ఘృణావాదాన్ - ఘృణాయాః వాదాః=ఘృణావాదాః, తాన్ = ఘృణా వాదాన్.

జనవంచనా-జనస్య వంచనా=జనవంచనా.

భావము :

స్త్రీలను గూర్చి ''వారి చిఱునగవు, బొమికలను జూపుట, వారి కన్నులు శరీరమందలి వసయొక్క కాలుష్యము, వారి వలుదచన్నులు మాంసపిండములు, కాన స్త్రీ యనునది మఱియొక స్థానమందేర్పడిన నరకము'' ఇత్యాదిగా జెప్పెడు ఏవగింపు మాటలను దృణీకరింపుడు. ఏల యనగా స్త్రీకివలెనే పురుషునికి నిట్టి మాటలు కల్పింపదగును కాన నీ స్త్రీదూషణ కేవలము లోకవంచనయే. కాని న్యాయ్యమైనది కాదు. అట్టి లోకవంచన తగదు. 58

శ్లో. కురుధ్వం కామదేవాజ్ఞాం బ్రహ్మాద్యైర ప్యలంఘితాం,
వేదోఽపి దేవకీయాజ్ఞా తత్రాజ్ఞాః కాధికార్హణా ? 59

ప. వి. కురుధ్వం-కామదేవాజ్ఞాం-బ్రహ్మాద్యైః-అపి - అలంఘితాం - వేదః-అపి-దేవకీయాజ్ఞా-తత్ర-అజ్ఞాః-కా-అధికా-అర్హణా.

అర్థము: హే అజ్ఞాః=ఓ మూఢులారా! బ్రహ్మాద్యైరపి = బ్రహ్మ మున్నగువారి చేతను, అలంఘితాం=అతిక్రమింపబడని, కామదేవాజ్ఞాం, కామ= మన్మథు డనెడు, దేవ = దేవతయొక్క, ఆజ్ఞాం = ఆదేశమును, కురుధ్వం=చేయుడు. వేదోఽపి=వేదము గూడను, దేవకీయాజ్ఞా; దేవకీయ=దేవతలకు సంబంధించిన, ఆజ్ఞా=ఆజ్ఞయే, ఏల యనగా, ''శ్రుతిః స్మృతి ర్మమైవాజ్ఞా'' అని భగవద్వచన మున్నది. తత్ర= ఆదేవాజ్ఞారూపమైన వేదమునందు, అధికా=కామదేవుని యాజ్ఞకంటెను అధికమైన, అర్హణా=పూజ అనగా నాదరము, కా=ఏమి? ఎందుకొఱ

కని యర్థము. ఇట్లు కామదేవాజ్ఞయు దేవకీయాజ్ఞయు సమానములైనను కామదేవాజ్ఞయే యాచరింపదగినది. ఏల యనగా - బ్రహ్మాదులు దీని నంగీకరించుటవలన, శిష్టులచే పరిగ్రహింపబడుట యను ప్రామాణ్యము దీని కేర్పడినది. మఱియు నిది ప్రత్యక్ష సుఖమునకు కారణమైనది.

సమాసములు :

కామదేవాజ్ఞాం - కామ ఇతి దేవః = కామదేవః, కామదేవస్య ఆజ్ఞా = కామదేవాజ్ఞా, తాం = కామదేవాజ్ఞాం.
అలంఘితాం - న లంఘితా = అలంఘితా, తాం = అలంఘితాం.
దేవకీయాజ్ఞా - దేవానాం ఇయం = దేవకీయా, దేవకీయా చ సా ఆజ్ఞా చ = దేవకీయాజ్ఞా.
అజ్ఞాః - జానన్తీతి = జ్ఞాః, న జ్ఞాః = అజ్ఞాః, తేషాం సమ్బుద్ధిః = హే అజ్ఞాః.

భావము :

బ్రహ్మ మున్నగువా రందరును కామదేవుని శాసనము నతిక్రమింప లేరు. అతని శాసనము ననుసరించి స్త్రీవశమునం దుండుటను జేయుడు. ఇది యవైదికాచార మనకుడు. ఏల యనగా వేదముకూడా దేవతాశాసనమే. "శ్రుతిః స్మృతి ర్మమైవాజ్ఞా" అని భగవంతుడు చెప్పియున్నాడు. రెండును దేవాజ్ఞ లైనపుడు వేదమునం దంత శ్రద్ధ యెందుకు? కాన రెంటిలోను కామదేవుని శాసనమే పాటింపదగినది. ఏల యనగా, బ్రహ్మాదులు దీని నంగీకరించుటవలన శిష్టపరిగ్రహణరూపమగు ప్రామాణ్యము దీని కేర్పడినది. అట్లే యా కామదేవుని శాసనము ప్రత్యక్షసుఖమునకును సాధనము. కాన నిదియే యాదరణీయము. 59

శ్లో. ప్రలాపమపి వేదస్య భాగం మన్యధ్వమేవ చేత్,
కేనాభాగ్యేన దుఃఖా న్న విధీనపి తథేచ్ఛథ. 60

ప. వి. ప్రలాపం - అపి - వేదస్య - భాగం - మన్యధ్వం - ఏవ - చేత్ - కేన - అభాగ్యేన - దుఃఖాన్ - న - విధీన్ - అపి - తథా - ఇచ్ఛథ.

అర్థము: హే మూఢాః=ఓమూఢులారా! వేదస్య=వేదముయొక్క, భాగం=అంశమైనట్టి యర్థవాదమును, ప్రలాపం=వ్యర్థవచనము, అపి మన్యధ్వమేవ చేత్=తలంచునట్టివారేయైనచో, (తదా=అప్పుడు) కేన=ఏ, అభాగ్యేన=దురదృష్టముచే, దుఃఖాన్=శ్రమను గలిగించెడి యర్థము గల, విధీనపి=విధివాక్యములను సైతము, తథా=అర్థవాదములవలె, ప్రలాపాన్=వ్యర్థవచనములుగా, నేచ్ఛథ=తలంపరు? అన్నరాశిలో కొంతభాగము దోషయుక్తమైనపు డన్నరాశియంతయు పరిత్యజింపుదుము కదా? అట్లే వేదములో నొకభాగమైన యర్థవాదము ప్రలాపమై యుపేక్షింపదగినదైనపుడు దానితో గూడిన వేదరాశియంతయు నుపేక్షణీయమేకదా.

సమాసములు :

అభాగ్యేన-న భాగ్యమ్=అభాగ్యమ్, తేన=అభాగ్యేన.

దుఃఖాన్ - దుఃఖయన్తీతి=దుఃఖాః, తాన్=దుఃఖాన్.

భావము :

వేదరాశిలో నొక యంశమైన యర్థవాదములు ద్రవ్యదేవతాది ప్రశంసాపరమై పురుషులను యాగాది కర్మలయందు ప్రవర్తిల్ల జేయుచున్నవి. కాని అవి యెలాంటి కర్మలను విధించుటలేదు. అందువలన, నవి నాస్తికునిచే నిరర్థకములుగా భావింపబడుచున్నవి. వేదములో నొకభాగము నిరర్థకముగా నంగీకరింపబడినపుడు శ్రమసాధ్యములైన యాగాదులను విధించెడి "సోమేన యజేత" ఇత్యాది విధివాక్యములనుకూడా నట్లే నిరర్థక వచనములుగా నేల భావింపరాదు? ఏదురదృష్టముచే విధివాక్యముల నట్లు భావించుటలేదు? అన్నరాశిలో నొక భాగమున దోష మేర్పడినపుడు రాశియంతయు పరిత్యజింపబడుచున్నది కదా? అట్లే వేదరాశిలో నర్థవాదములు నిరర్థకములై హేయములుగా నేర్పడినపుడు తక్కిన వేదరాశియు హేయ మేలగాదు? కాన పైన్యాయమును ననుసరించి వేదరాశి పరిత్యాజ్యమే కాని ప్రమాణము కాదు.

శ్లో. శ్రుతిం శ్రద్ధధ్వం విక్షిప్తాః ప్రక్షిప్తాం బ్రూత చ స్వయం,
మీమాంసామాంసలప్రజ్ఞా స్తాం యూపద్విపదాపినీమ్. 61

ప. వి. శ్రుతిం-శ్రద్ధధ్వం-విక్షిప్తాః-ప్రక్షిప్తాం-బ్రూత-చ-స్వయం - మీమాంసా మాంసలప్రజ్ఞాః-తాం-యూపద్విపదాపినీం.

అర్థము : హే మీమాంసామాంసలప్రజ్ఞాః, మీమాంసా = జైమిని రచించిన తత్త్వనిర్ణాయక గ్రంథముల నధ్యయనము చేయుటచే, మాంసల = పరిపుష్టి జెందిన, ప్రజ్ఞాః = ప్రజ్ఞగలిగిన వారలారా అనగా స్థూలబుద్ధు లారా! (అని పరిహాస వచనము), విక్షిప్తాః = వాదిచే నిరాకరించబడిన వారై. భ్రాన్తిని జెందినవారగుచు, శ్రుతిం=వేదమును, శ్రద్ధధ్వం= నమ్మెడు, (అథ చ = ఇంకను) యూపద్విపదాపినీం-యూప=యూప స్తంభములకు సంబంధించిన, ద్విప = ఏనుగులను, దాపినీం=దానము చేయుటనుఁ బ్రతిపాదించెడి అనగా "యూపే యూపే హస్తినో బద్ధ్వా ఋత్విగ్భ్యో దద్యాత్" ఇత్యాది దానమును జెప్పెడి, తాం=ఆ, శ్రుతిం= శ్రుతిని, స్వయం=తానుగనే, ప్రక్షిప్తాం=ఒకానొక లుబ్ధునిచే వేదమందు ప్రవేశపెట్టబడినదానినిగా, బ్రూతచ=చెప్పుడు. అందువలన వేదమునకుఁ బ్రామాణ్య మెక్కడిదని యర్థము.

సమాసములు :

మీమాంసామాంసలప్రజ్ఞాః - మీమాంసయా మాంసలా ప్రజ్ఞా యేషాం తే=మీమాంసామాంసలప్రజ్ఞాః.

యూపద్విపదాపినీం - యూపే ద్విపాః=యూపద్విపాః, యూపద్విపాన్ దాపయతీతి=యూపద్విపదాపినీ, తాం=యూపద్విపదాపినీం.

భావము :

జైమిని రచించిన గ్రంథముల నధ్యయనము చేయుటచే బలిసినట్టి (మొద్దుబారిన) బుద్ధిగలవారా! వాదిచే నోడింపబడి భ్రాంతిజెందినవారై వేదమును

నమ్మడు. మఱియు యాగమునం దొకొ్కక్క యూప స్తంభమున కొకొ్కక్క యేనుగు చొప్పున కట్టి దానము చేయవలయునని చెప్పెడి శ్రుతిని వేదమధ్య మునం దొకలోభిచే ప్రవేశపెట్టబడిన ప్రక్షిప్తముగనుఁ జెప్పుడు. కాన నీవిధముగా ప్రక్షిప్తములతోఁ గూడిన వేదమునకు ప్రామాణ్య మెక్కడిదని భావము.

శ్లో. కో హి వేత్తా స్త్యముష్మిన్ వా లోక ఇత్యాహ యా శ్రుతిః,
తత్ప్రామాణ్యా దముం లోకం లోకః ప్రత్యేతి వా కథమ్. 62

ప. వి. కః-హి-వేత్తా - అస్తి - అముష్మిన్-వా-లోకే - ఇతి-ఆహ-యా-శ్రుతిః-తత్ప్రామాణ్యాత్-అముం-లోకం-లోకః-ప్రత్యేతి-వా-కథం.

అర్థము : కించ=మఱియు, కో హి వా=ఏ పురుషుడు, అముష్మిన్ లోకే= పరలోకవిషయమున, వేత్తా=తెలిసికొనినట్టివాడు, అస్తి=ఉన్నాడా ? ఒకరును పరలోకమునుగూర్చి తెలిసినవాడు లేడని యర్థము. ఇతి = ఇట్లు, యా=ఏ, శ్రుతిః=వేదము, ఆహ=చెప్పుచున్నదో, తత్ప్రామాణ్యాత్, తత్=అట్లు సందేహించెడు శ్రుతికి, ప్రామాణ్యాత్=ప్రమాణత్వమువలన, అముం లోకం=పరలోకమును, లోకః=జనము, కథం వా=ఏవిధముగా, ప్రత్యేతి=నమ్ముచున్నది. పరలోకము నమ్మదగినది కాదు. కావున నావిధముగా సందేహించు శ్రుతిని నమ్మరాదు.

సమాసములు :

తత్ప్రామాణ్యాత్ - ప్రమాణస్య భావః = ప్రామాణ్యం, తస్య ప్రామాణ్యం=తత్ప్రామాణ్యం, తస్మాత్=తత్ప్రామాణ్యాత్.

భావము :

ఎవ్వడు పరలోకమును గూర్చి తెలిసికొనినవా డున్నాడు ? ఎవ్వడును లేడు. ఈవిధముగా సందేహించెడి శ్రుతిని, ప్రమాణము గావించుకొని పరలోకము నెవ్వడు నమ్మగలడు ? కాన పరలోక మున్నదని నమ్మరాదు. అది యున్నదని చెప్పు వేదముకూడ నమ్మదగినది కాదు.

శ్లో. ధర్మాధర్మౌ మనుర్జల్ప న్నశక్యార్జనవర్జనౌ,
వ్యాజా న్మండలదణ్డార్థీ శ్రద్ధధాతు ముధా బుధైః. 63

ప.వి. ధర్మాధర్మౌ-మనుః-జల్పన్-అశక్యార్జనవర్జనౌ-వ్యాజాత్-మండలదండార్థీ-శ్రద్ధధాయ-ముధా-బుధైః.

అర్థము : వ్యాజాత్ = కపటమున అనగా ధర్మాధర్మముల బోధను మిషగాఁ బెట్టుకొని, మండలదణ్డార్థీ, మణ్డల=రాష్ట్రమందలి ప్రజలను, దణ్డ= శాసించుటను, అర్థీ=కోరుచున్నవాడై, ప్రజలు విధినిషేధముల నతిక్రమించుటవలని యపరాధములను నిమిత్తము గావించుకొని ప్రాయశ్చిత్తాదులచే ధనమునుఁ గోరుచున్నవాడగుచు నని యర్థము. అశక్యార్జనవర్జనౌ అశక్య=అసాధ్యములైన, అర్జన=ఆచరణము, వర్జనౌ=అనాచరణములు గల్గినవిగా, ధర్మాధర్మౌ=పుణ్యపాపములను అనగా యాగము మున్నగువానిని అధికధనసాధ్యముకాన నాచరింప నసాధ్యము. పరస్త్రీగమనాదికము ఇంద్రియనిగ్రహముచేయుట కశక్యమగుటవలనను సుఖముగా జేయసాధ్యమగుటవలనను విడచుట కశక్యమైనదని యర్థము) జల్పన్= చెప్పుచు, అనగా క్రమముగా యాగాదులను అర్జ్యములుగను అనగా నాచరణీయములుగను, పరస్త్రీగమనాదిరూపపాపమును వర్జ్యముగను అనగా విడువదగినదిగను నుపదేశించుచు, మనుః = మొదటి స్మృతిని రచించిన మనువు, ముధైవ=వ్యర్థముగనే, శ్రద్ధధాయి=ఆదరింపబడెనని యర్థము. పరస్త్రీగమనరూపమగు ధర్మము, ప్రత్యక్షముగా సుఖసాధనముగాన దాని నందఱును ఆచరింతురని తెలుసుకొని దానివలన గలుగు కృత్రిమపాపమును తొలగించుకొనుటను వ్యాజముగా జేసి ధనసంపాదనకై ప్రాయశ్చిత్తరూపమైన దండమును మనువు విధించెను. కాని వాస్తవస్థితిలో నాపరదారగమన మధర్మము కాదు. కాన మనువువచనము మూలముగా గల స్మృతి ప్రమాణము గాదని యర్థము.

సమాసములు :

ధర్మాధర్మౌ - ధర్మశ్చ అధర్మశ్చ=ధర్మాధర్మౌ, తౌ=ధర్మాధర్మౌ.
అశక్యార్జనవర్జనౌ - అర్జనం చ వర్జనం చ=అర్జనవర్జనౌ, న శక్యే

=అశక్యే, అశక్యే ఆర్జనవర్జనే యయో స్తౌ = అశక్యార్జనవర్జనౌ, తౌ = అశక్యార్జనవర్జనౌ.

మణ్డలదండార్థీ - మణ్డలస్య దండః = మణ్డలదణ్డః. మణ్డలదణ్డం అర్థయతీతి మణ్డలదణ్డార్థీ.

భావము :

ఇంతవఱకును వేదము ప్రమాణము కాదని చెప్పి, ఇపుడు తన్మూలకమగు స్మృతియును ప్రమాణము కాదని నాస్తికుడు చెప్పుచున్నాడు. ధర్మాధర్మముల నుపదేశించుటను మిషగా బెట్టుకొని రాష్ట్రమందలి జనులను శాసించుటకై ప్రజలు ప్రజలు విహితములను నిషిద్ధములను నతిక్రమించినచో వారి యపరాధమును నిమిత్తము గావించుకొని, ప్రాయశ్చిత్తాదులచే ధనము నభిలషించుచు చేయ సాధ్యములుకాని ధర్మములను, వర్జింపసాధ్యముగాని పరస్త్రీగమనాదిరూపములగు నధర్మములను జెప్పుచున్న మనువును పండితులు వ్యర్థముగనే నమ్మిరి. పరస్త్రీ గమనాది రూపమగు నధర్మము ప్రత్యక్షముగా సుఖమునే కలిగించుటవలన, నందరు నాచరింతురని తెలిసికొని దానివలన కలుగునని భావింపబడిన యభూతమగు పాపమును హరించుటకని నెపముపెట్టి ధనసంపాదనకై ప్రాయశ్చిత్తమును విధించెను. కాని వాస్తవస్థితిలో యది యధర్మముకాదు. కాన మనువచనము నాధారము గావించుకొనిన స్మృతియు ప్రమాణము కాదని యాశయము.

శ్లో. వ్యాసస్యైవ గిరా తస్మిన్ శ్రద్ధేత్యద్ధా స్థ తాన్త్రికాః,
మత్స్యస్యాప్యుపదేశ్యాన్ వః కో మత్స్యానపి భాషతామ్. 63

ప. వి. వ్యాసస్య - ఏవ- గిరా- తస్మిన్- శ్రద్ధా- ఇతి- అద్ధా- స్థ- తాన్త్రికాః- మత్స్యస్య-అపి-ఉపదేశ్యాన్-వః-కః-మత్స్యాన్-అపి-భాషతాం.

అర్థము: వ్యాసస్యైవ=బెస్తల జాతికి జెందిన కన్యతో పరాశరమహర్షి వ్యభిచరించుటవలన నుత్పన్నుడైనట్టి వాడును, సోదరుని భార్యయందు సంతానము గల్గించినట్టి, వ్యభిచారాసక్తి కలిగినట్టివాడైన వ్యాసునియొక్క గిరా=పురాణవచనముచే, అనగా మనువు చెప్పిన దానిని ఆచరింపవలయునను వచనముచే, తస్మిన్=ఆ పరలోకమందు లేదా ధర్మము

నందు, శ్రద్ధా=ఆదరము, ఇతి=అని, తాన్త్రికాః=శాస్త్రవేత్తలారా, స్థ=ఉన్నారు, ఇతి=అనుట, అర్ధా=సత్యము, మత్స్యస్యాపి=మత్స్య రూపము ధరించిన విష్ణువు యొక్క వచనమైన మత్స్యపురాణమునకును, ఉపదేశ్యాన్=ఉపదేశింపదగినవారైన, కావుననే, మత్స్యాన్=మత్స్య శిష్యులైన, వః=మిమ్ములను, కః=ఏ పండితుడు, అపి భాషతాం= మాట్లాడును? మత్స్యము లెవ్వరికిని ఆదరార్హములు గావు. మత్స్యము ఉపదేశించునట్టిదని స్వకపోల కల్పితమును జెప్పుచున్న వ్యాసుని వచనము నమ్మదగినది కాదు అని యర్థము.

సమాసములు :

తాన్త్రికాః-తన్త్రం విదన్తీతి=తాన్త్రికాః.
ఉపదేశ్యాన్-ఉపదేష్టుం యోగ్యాః=ఉపదేశ్యాః, తాన్=ఉపదేశ్యాన్.

భావము :

ఓ శాస్త్రవేత్తలారా ! వ్యాసుఁడు మనువు చెప్పిన దానిని గ్రహింపవలయునని చెప్పుటచే, అనగా పురాణముల ద్వారా చెప్పుటచే, ఆ పరలోకమునందును ధర్మమునందును మీరు విశ్వాస ముంచుచున్నారు. ఆ వ్యాసుడు బెస్తజాతికిఁ జెందిన సత్యవతితో పరాశరుఁడు వ్యభిచరించుటవలన జన్మించినవాడు. మరియు నాతడు తన సోదరుని భార్యయందు సంతానముఁ గల్గించినవాడు, అట్టి వ్యభిచార శీలుని వచనమును మీరు నమ్ముచున్నారు. ఇది యెంతవరకుఁ దగియున్నది. ఇది పురాణ సామాన్యమును గూర్చిన విషయము. అందులో విశేషమైన మత్స్య పురాణ విషయము ఆశ్చర్యకరమైనది. మత్స్య రూపమున ధరించిన విష్ణువు యొక్క వచనమే మత్స్య పురాణము ఆ మత్స్యము గురువగుట దాని యుపదేశమును వినుటకు, మీరు దానికి శిష్యులగుట యను విషయము నే పండితుఁడు గౌరవించును ? ఎవ్వడును గౌరవింపఁడు. మత్స్యముల నెవ్వరు గౌరవింతురు? మత్స్య ముపదేశించినది యని స్వకపోలకల్పితమును జెప్పుచున్న వ్యాసుని వచనము నమ్మదగినదికాదని యాశయము.

శ్లో. పణ్డితః పాణ్డవానాం స వ్యాస శ్చాటుపటుః కవిః,
నినిన్ద తేషు నిన్దత్సు స్తువత్సు స్తుతనా న్న కిం ? 64

ప. వి. పణ్డితః-పాణ్డవానాం- సః- వ్యాసః- చాటుపటుః - కవిః - నినిన్ద-తేషు-నిన్దత్సు-స్తువత్సు-స్తుతవాన్-న-కిం.

అర్థము: పాండవానాం - ధర్మరాజు మున్నగు వారికి, చాటుపటుః; చాటు = అసత్యపు స్తుతులను చేయుటయందు, పటుః = సమర్థుడైన, కవిః = ఊహింపబడిన యర్థములను వర్ణించునట్టి, పండితః = పండితుఁడనను నభిమానము గల్గినట్టి, వ్యాసోఽపి = వ్యాసమహర్షియు, తేషు = ఆ పాండవులు, నిందత్సు సత్సు = దుర్యోధనాదులను నిందించుచుండగా, న నినిన్ద కిం = నిందింపలేదా యేమి? స్తువత్సు సత్సు = శ్రీకృష్ణాదులనుఁ బొగడుచుండగా, న స్తుతవాన్ కిం? = స్తుతి చేయలేదా యేమి? పాండవులు ఎవరిని నిందించిరో వారిని నిందించుచు, వారెవరిని స్తుతిజేసిరో వారిని స్తుతించుచున్న వ్యాసమహర్షి పాండవపక్షపాతియైనవాడే కాని సత్యవాది కాడని యాశయము.

సమాసములు :

చాటుపటుః-చాటుషు పటుః = చాటుపటుః.

భావము :

వ్యాసమహర్షి ధర్మరాజు మున్నగు పాండవులను ముఖస్తుతులు జేసిన కవి. పండితుడ నను నభిమానము గలవాడు. అతడు మీ కందఱికిని ఆప్తుడు. అతడు మహాభారతమును రచించినను పాండవ పక్షపాతమునే వహించి, పాండవులెవ్వరిని నిందింతురో వారిని అనగా దుర్యోధనాదులను నిందించును. వారెవరిని పొగడుదురో అట్టి శ్రీకృష్ణాదులను బొగడును కాని సత్యవాది కానేరడు. ॥64॥

శ్లో. న భ్రాతుః కిల దేవ్యాం స వ్యాసః కామాత్ సమాసజత్,
దాసీరత స్త దాసీద్య న్మాత్రా తత్రాప్యదేశి కిమ్ ? 65

ప. వి. న-భ్రాతుః-కిల-దేవ్యాం-సః-వ్యాసః-కామాత్-సమాసజత్-దాసీరతః-తదా-ఆసీత్-యత్-మాత్రా-తత్ర-అపి-అదేశి-కిమ్.

అర్థము:- సః = పరస్త్రీగమనమందు ప్రసిద్ధి వహించిన యా వ్యాసమహర్షి, భ్రాతుః=సోదరుడగు విచిత్రవీర్యునియొక్క, దేవ్యాం = పట్టపురాణి యందు, కామాత్ = కామమువలన, న సమాసజత్ కిం?=ఆసక్తుడు కాలేదా ఏమి? తదా = ఆకాలమునందు, అనగా విచిత్రవీర్యునిభార్య యందు సంతానమును గల్గించుసమయమున, దాసీరతః = దాసియగు విదురునితల్లియందు నాసక్తిగలవాడై, ఆసీత్ యత్ = ఉండె ననునది యేది గలదో, తత్రాపి=ఆవిషయమునందును, మాత్రా=సత్యవతిచే, అదేశి కిం?=ఆదేశింపబడినాడా? కాని యాదేశింపబడలేదు. కాన రెండు చోటులయందును కామముచేతనే ప్రవర్తించుటయను దుష్ప్రవర్తనగలిగిన వ్యాసుడు ఆప్తుడుకాడు. కావున అతనివచనములును ప్రమాణములు కావు.

సమాసములు :

దాసీరతః-దాస్యాం రతః=దాసీరతః.

భావము :

ఆవ్యాసుడు మిక్కిలి కామాన్ధుడు. అతడు తనసోదరుడగు విచిత్రవీర్యుని భార్యయందు కామావేశముతో గూడియుండలేదా? తల్లియగు సత్యవతి యాదేశించుటవలన దోషములే దనినచో దాసియైన విదురునితల్లితో సంపర్కముచేసిన విషయమునకూడా తల్లియొక్క యాదేశ మున్నదా? వస్తుస్థితియందది లేదు. కాని ఇట్లు కామపరవశుడై పరస్త్రీగమనాదిదోషములకు స్థానమైన వ్యాసమహర్షి యాప్తు డెట్లగును? అతని మాట లెట్లు ప్రమాణము లగును? కాన నాతనిమాటలు ప్రమాణములు కావు. ఇచ్చట మహాభారతములోని కథ యనుసంధేయము. ॥66॥

శ్లో. దేవైర్ద్విజైః కృతా గ్రన్థాః పన్థా యేషాం తదాదృతౌ,
గాం నతైః కిం నతైర్వ్యక్తం తతోఽప్యాత్మాఽధరీకృతః. 66

ప. వి. దేవైః-ద్విజైః-కృతాః-గ్రన్థాః-పన్థాః-యేషాం-తదాదృతౌ-గాం-నతైః-కిం-న-తైః-వ్యక్తం-తతః-అపి-ఆత్మా-అధరీకృతః.

అర్థము:- (హేమూఢాః=ఓ మూఢులారా!) యేషాం = ఏ మీకు, దేవైః= బ్రహ్మాదిదేవతలచేతను, ద్విజైః = వ్యాసాదిద్విజులచేతను, కృతాః= రచింపఁబడిన, గ్రన్థాః = గ్రంథములు అనగా "గాం ప్రణమేత్" ఇత్యాదిస్మృతులు, పన్థాః = ప్రమాణము, అనగా ధర్మాధర్మముల నుపదేశించునవి. తదాదృతౌ, తత్=ఆగ్రన్థములను, ఆదృతౌ=ఆదరించుట నిమిత్తముఁ గావించుకొని, గాం=గోవు నుద్దేశించి, నతైః= నమస్కరించునట్టి, తైః=అటువంటి మీచేత, తతోఽపి = ఆగోవు కంటెను, ఆత్మా=స్వాత్మ అనగా మీయాత్మ, వ్యక్తం=స్ఫుటముగా, అధరీకృతః = వినాశము గావింపబడినది, న కిం=కాలేదా? తప్పక యైనదని యర్థము. పశువును నమస్కరించునచో దానికంటెను హీనత్వ మేర్పడునే కాని దానివలన నేమియు ఫల మేర్పడదని యర్థము.

సమాసములు :

తదాదృతౌ—తేషాం ఆదృతిః=తదాదృతిః, తస్యాం=తదాదృతౌ.

అధరీకృతః—అనధరః అధర స్సమ్పద్యమానః కృతః = అధరీకృతః.

భావము :

ఓ మూఢులారా! మీకు బ్రహ్మాదిదేవతలును, వ్యాసాదిద్విజులును వ్రాసిన గ్రంథములు ధర్మాధర్మ నిర్ణయమున ప్రమాణములు. ఆ గ్రంథములయందు గోవును జూచిన నమస్కరింపవలయునని వ్రాయబడియున్నది. కాన నాగ్రంథము నాదరించుటకై మీరు గోవు నుద్దేశించి వందన మాచరింపవలయును. అందు వలన మీరు ఆగోవుకంటె హీనము గావింపబడుచున్నారు. పశువును నమస్కరించుటవలన పశువుకంటెను హీనత్వమే యేర్పడును కాని మఱియొకవిధమైన ఫలము చేకూరదు.

శ్లో. సాధు కాముకతా ముక్తా శాన్తస్వాన్తై ర్మఖోన్ముఖైః,
సారంగలోచనాసారాం దివం ప్రేత్యాఽపి లిప్సుభిః. 68

ప. వి. సాధు- కాముకతా- ముక్తా- శాన్తస్వాన్తైః- మఖోన్ముఖైః-సారంగలోచనా సారాం-దివం-ప్రేత్య-అపి-లిప్సుభిః.

అర్థము:- శాన్తస్వాన్తైః, శాన్త = రూపరసాది విషయములనుండి మఱలిన, స్వాన్తైః = మనస్సులు గల్గిన, మఖోన్ముఖైః, మఖ = యాగములయందు, ఉన్ముఖైః = ఆసక్తి గలిగినవారిచే, ప్రేత్యాపి = మరణించియు, సారంగ లోచనాసారాం, సారంగలోచనా = జింకకన్నులు కలిగిన స్త్రీలే, సారాం = సారముగా గలిగిన, దివం = స్వర్గమును, లిప్సుభిః = సంపా దింపగోరినవారిచే, కాముకతా = కాముకత్వము అనగా స్త్రీలయందలి రతి, సాధు = చక్కగా, ముక్తా = విడువబడినదా యేమి ? అనగా విడువబడిన దని యర్థము. భూలోకమున సిద్ధమైన పరస్త్రీగమనాదిసౌఖ్యమును వదలి, పరలోకమున సిద్ధముగానట్టి యా స్త్రీసౌఖ్యముకై ప్రయత్నిం చుట హాస్యాస్పదముగదా ! కావున యాగకాలమునందు బ్రహ్మచర్యము మున్నగువానిని వహించుట యాత్మవంచనయేకాని మరియొండు గాదని యర్థము.

సమాసములు :

కాముకతా-కాముకస్య భావః = కాముకతా.

శాన్తస్వాన్తైః- శాంతం స్వాన్తం యేషాం తే = శాన్తస్వాన్తాః, తైః = శాన్తస్వాన్తైః.

మఖోన్ముఖైః-మఖే ఉన్ముఖాః = మఖోన్ముఖాః, తైః = మఖోన్ముఖైః.

సారంగలోచనాసారాం-సారంగస్యేవ లోచనే యాసాం తాః = సారం గలోచనాః, సారంగలోచనాః సారః యస్యాః సా = సారంగలోచనా సారా, తాం = సారంగలోచనాసారాం.

లిప్సుభిః-లబ్ధుమిచ్ఛవః = లిప్సవః, తైః = లిప్సుభిః.

భావము :

రూపాదివిషయములనుండి మఱలిన చిత్తవృత్తిగలిగిన యాజ్ఞికులు చని పోయినపిదపకూడా స్త్రీకాముకులై యుందురు. ఇతరు లీజన్మమందే పరస్త్రీకాముకులై యుందురు. జింకకన్నులుకలిగిన దివ్యసుందరస్త్రీలే సారముగాగలిగిన స్వర్గమును వారు కోరి యాగము లాచరింతురు. అట్టివారిచే కామాసక్తి విడువబడినదా? అనగా విడువబడనే లేదు. కాన సిద్ధమైన భూలోకములోని పరస్త్రీ సంగమును వదలిపెట్టి, అసిద్ధమైన స్వర్గస్త్రీసంగమము నపేక్షించి, యాగాదులకై బ్రహ్మచర్యాదులను వహించుట కేవలము ఆత్మవంచనయే కాని మరియొండు కాదని యాశయము.

శ్లో. ఉభయీ ప్రకృతిః కామే సజ్జేదితి మునేర్మతం,
అపవర్గే తృతీయేతి భణతః పాణినేరపి. 69

ప. వి. ఉభయీ-ప్రకృతిః-కామే-సజ్జేత్-ఇతి-మునేః-మతం-అపవర్గే-తృతీయా-ఇతి-భణతః-పాణినేః-అపి.

అర్థము: ''అపవర్గే తృతీయా'' ఇతి భణతః = ''అపవర్గే తృతీయా'' అని చెప్పుచున్న, పాణినేరపి మునేః = పాణినియను ప్రసిద్ధనామముగల వ్యాకరణదర్శనప్రవర్తకుడగు ఋషికిని, ఉభయీ = స్త్రీపుంసరూపమైన, ప్రకృతిః = ప్రకృతి, నామే = కామమను పురుషార్థమందు, అనగా ధర్మార్థకామములను పురుషార్థములలో మూడవపురుషార్థమైన కామమునందు అనగా మైథునమునందు, సజ్జేత్ ఇతి = ఆసక్తిగలదియైయుండునని మతం = అభిప్రాయము(స్పష్టము) తథా = అట్లే, తృతీయా = మూడవదైన ప్రకృతి అనగా నపుంసకప్రకృతి. అపవర్గే = మోక్షమందు, అనగా నపుంసకముగా నుండుటవలన, మైథునమందు శక్తిలేక యుండుట వలన బ్రహ్మచర్యముచే మోక్షమునందు, సజ్జేదితి = సిద్ధమగునని పాణిని సూత్రార్థముచే, ఉభయీ = స్త్రీపుంసాత్మకమగు ప్రథమద్వితీయ ప్రకృతి, కామే = కామమందు, సజ్జేదితి = సక్తమగునని పారిశేష్యమునను సరించి తెలియుచున్నది. అనగా ''అపవర్గే తృతీయా'' అను సూత్రము నను సరించి మోక్షమునందు మూడవదగు నపుంసకప్రకృతి ప్రవర్తిల్లినచో,

పరిశేషన్యాయము ననుసరించి మొదటిదియు రెండవదియునగు స్త్రీపురుష ప్రకృతికామమునందు ప్రవర్తించునని తెలియుచున్నది. సూత్రమునందున్న ఆపవర్గ'' శబ్దచ్ఛలముచే షండప్రకృతిరూపమగు వికృతరూపమైన యర్థమును నాస్తికుడు సమర్థించెను కాని వస్తుస్థితియందు ''అపవర్గే=ఫల ప్రాప్తియందు, తృతీయా=తృతీయావిభక్తి యనియే పాణిని సమ్మతమగు నర్థము. కాన ఇచట నాస్తికునిమతములో, వ్యర్థముగా కామపురుషార్థమును వదలిపెట్టి అపవర్గమైన మోక్షమందు ప్రవర్తించుచున్న మీరు నపుంసకులనియే యర్థము.

భావము :

''అపవర్గే తృతీయా'' యను సూత్రమును రచించిన ప్రసిద్ధవైయాకరణుడగు పాణినికి, స్త్రీపుంసాత్మకమైన ప్రథమద్వితీయప్రకృతి, కామమను పురుషార్థమునందు నాసక్తమగు నను నభిప్రాయము స్పష్టమగుచున్నది. అట్లే మూడవప్రకృతియైన షండుడు అపవర్గ మనబడు మోక్షమునందు నాసక్తమగుననియు నభిప్రాయము. ఏలయనగా షండప్రకృతికి మైథునాదులయందు శక్తి లేనందువలన నది మోక్షమందే యాసక్తమగును. కాన మూడవప్రకృతియగు నపుంసకము మోక్షమం దాసక్తమైనచో పరిశేషన్యాయముచే ప్రథమద్వితీయ ప్రకృతిరూపమైన స్త్రీపుంసప్రకృతి కామమందు నాసక్తమగునని సిద్ధించును. ఇట్లు ''అపవర్గే తృతీయా'' అను సూత్రమందలి యపవర్గాది శబ్దచ్ఛలముచే నట్టి వికృతమగు నర్థమును గల్పించి, చార్వాకుడు తన మతమును సమర్థించుకొనెను. కాని వాస్తవమున ''అపవర్గే తృతీయా'' యను సూత్రమున నపవర్గ మనగా ఫలప్రాప్తి. ఫలప్రాప్తి యందు తృతీయ వచ్చునని సూత్రార్థము. కాని ఇచట కామమును వ్యర్థము గావించుకొని అపవర్గ మనెడి మోక్షమందు ప్రవర్తిల్లుచున్న మీరు నపుంసకులై పొడగుచున్నారని యాశయము.69

శ్లో. భిక్షు త్వ్యపరియానాయ జనాః జనితమజ్జనాః,
విగ్రహోయాగ్రతః పశ్చాద్గత్వరోరభ్రవిభ్రమమ్. 70

ప.వి. బిభ్రతి-ఉపరి యానాయ-జనాః-జనితమజ్జనాః-విగ్రహాయ - అగ్రతః - పశ్చాద్గత్వరోరభ్రవిభ్రమమ్.

అర్థము: ఉపరి=పైలోకములకు, యానాయ = వెళ్ళుటకై; జనితమజ్జనాః=, జనిత=అనుష్ఠింపబడిన, మజ్జనాః=తీర్థస్నానములు గలిగిన, అనగా క్రిందికి పోవుచున్నట్టి, జనాః=జనులు, అనగా స్వర్గమును గాంక్షించునట్టి జనులు, అగ్రతః=ఎదుట, విగ్రహాయ = సమ్ముఖ యుద్ధము కొఱకై, పశ్చాద్గత్వరోరభ్రవిభ్రమం, పశ్చాత్=వెనుకకు, గత్వర= పోవునట్టి, ఉరభ్ర = మేకలయొక్క, విభ్రమం = చేష్టవంటి చేష్టను, బిభ్రతి=ధరించుచున్నవి.

వి. ఊర్ధ్వలోకమును బొందుటకై తీర్థస్నానములు గావించునట్టి జనులు సమ్ముఖయుద్ధముచేయు మేషముల ధర్మమును వహించుచున్నారని చెప్పుటవలన నిదర్శనాలంకారము. ఊర్ధ్వలోకమును బొందుటకై క్రిందనున్న తీర్థస్నానములచే దిగువకు బోవుచున్నారను స్థూలబుద్ధి ప్రయాస రూపమైన విచిత్రాలంకారముచే, నాయలంకార ముత్థాపితము. కాన దానితో దీనికి సంకరము. ఆ సంకరాలఙ్కారముచే అవిమృష్ట కారిత్వమను వస్తువు ధ్వనించునుగాన నలంకారముచే వస్తుధ్వని.

సమాసములు :

జనితమజ్జనాః- జనితం మజ్జనం యైస్తే జనితమజ్జనాః.
పశ్చాద్గత్వరోరభ్రవిభ్రమం – పశ్చాద్గత్వరాశ్చ తే ఉరభ్రాశ్చ = పశ్చాద్గ త్వరోరభ్రాః పశ్చాద్గత్వరోరభ్రాణాం విభ్రమ ఇవ విభ్రమః= పశ్చాద్గత్వరోరభ్రవిభ్రమః, తం=పశ్చాద్గత్వరోరభ్రవిభ్రమం.

భావము :

ఊర్ధ్వలోకములను బొందుటకై, తీర్థస్నానాదులాచరించుటకై యధోభాగములకు బోవుచున్నట్టి స్వర్గకాములగు జనులు, ఎదుట నొకదాని నొకటి ఢీకొని యుద్ధము గావించుటకై వెనుకకు జరుగుచున్న మేకలపోరుయొక్క

విభ్రమమును ధరించుచున్నారు. మేకలు ముందుకు వచ్చి యొక దాని నొకటి నెట్టుకొనుచు యుద్ధము చేయుటకై, యెట్లు వెనుకకు జరుగుచున్నవో **అట్లే** పై లోకములకు బోగోరిన జనులు దిగువనున్న తీర్థములయందు గ్రుంకులిడుట కానవచ్చుచున్నది. అనగా పైకి బోగోరినవారు దిగువకు బోవుచున్నారని యాశయము.

శ్లో. కశ్శమః క్రియతాం ప్రాజ్ఞాః ప్రియాప్రాప్తౌ పరిశ్రమః,
భస్మీభూతస్య దేహస్య పునరాగమనః కుతః ? 71

ప. వి కః-శమః-క్రియతాం-ప్రాజ్ఞాః-ప్రియాప్రాప్తౌ-పరిశ్రమః-భస్మీభూతస్య-దేహస్య-పునః-ఆగమనం-కుతః.

అర్థము: హే ప్రాజ్ఞాః = ఓ ప్రాజ్ఞులారా! (**పరిహాసవచనము**) అనగా ప్రజ్ఞలేని వారలారా! శమః = శాన్తి అనగా వైరాగ్యము. కః = ఏది? అనగా దాని వలన నేమియు ఫలము లేదు. ప్రియాప్రాప్తౌ, ప్రియా = ఇష్టమైన స్త్రీ యొక్క, ప్రాప్తౌ = ప్రాప్తియందు, పరిశ్రమః = పరిశ్రమము, క్రియతాం = చేయబడునుగాత. ఆ పాపముచే నరకప్రాప్తి యేర్పడునని భయపడవలదు. భస్మీభూతస్య = దగ్ధమైన, దేహస్య = ఆత్మయను దేహమునకు, పునః = మఱల, ఆగమనం = పరలోకమునకు వచ్చుట, కుతః = ఎట్లు సంభవించును? దేహమే యాత్మయని చెప్పువాని మతము నందు పరలోకమున్నను నేదేహమునందు బాపము చేయబడినదో యా దేహము భస్మమగుట వలన పాపఫలము ననుభవించుట యెట్లు సాధ్యము? దేహమున కంటె భిన్నమగు ఆత్మను జెప్పెడివారి మతము నందు పర లోకమే లేనందువలన పాపము ననుభవించుటకై క్రిమి కీటకాదుల దేహ మెట్లు వచ్చును ? కాన పునర్జన్మయే భ్రమయని యర్థము.

సమాసములు :

ప్రియాప్రాప్తౌ – ప్రియాయాః ప్రాప్తిః = ప్రియాప్రాప్తిః, తస్యాం = ప్రియాప్రాప్తౌ.

భస్మీభూతస్య—అభస్మ భస్మ సమ్పద్యమానం భూతం = భస్మీభూతం, తస్య = భస్మీభూతస్య.

భావము :

ఓ ప్రాజ్ఞులారా! అనగా ప్రజ్ఞలేనివారలారా! శాంతి లేదా వైరాగ్య మన నేమి? అది యేమియు కాదు. దాని వలన ప్రయోజనము కూడా లేదు. ఇష్టమైన స్త్రీని సంపాదించుటకు పరిశ్రమను చేయుడు, దానివలన నెట్టి పాపమును లేదు. ఆత్మయైన శరీరము భస్మమైన పిదప పరలోకమున కెట్లు వెళ్ళును? దేహమే యాత్మయని చెప్పువాని మతమునందు పరలోకమున్నను నేదేహమునందు పాపము చేయబడినదో యది భస్మమైపోయినందువలన పరలోకములకు రాదు. దేహేతరమే యాత్మయని చెప్పువారి మతమునందు పరలోకమే లేదు కాన పాపఫల మనుభవించుటకు క్రిమికీటకాదిదేహప్రాప్తి యెట్లు సంభవించును? కాన పునర్జన్మమే భ్రమయని యాశయము. ॥71॥

శ్లో॥ ఏనసాఽనేన తిర్యక్స్యా దిత్యాద్యాః కా విభీషికా।
రాజిలోఽపి హి రాజేవ స్వైః సుఖీ సుఖహేతుభిః ॥72॥

ప.వి. ఏనసా-అనేన-తిర్యక్-స్యాత్-ఇత్యాదిః-కా-విభీషికా-రాజిలః-అపి-హి-రాజా-ఇవ-స్వైః-సుఖీ-సుఖహేతుభిః.

అర్థము: అనేన = ఈ, ఏనసా = పాపముచేత, తిర్యక్ = క్రిమికీటకాది నరక శరీరము, స్యాత్ = అగును, ఇత్యాదిః = ఇవి మున్నగునది, కా = ఏమి, విభీషికా = బెదరింపు? అట్టివి జరుగవు. కాన నిది యర్థములేనిది. హి = ఏల యనగా? రాజిలః = రాజిలమని చెప్పఁబడు విషములేని పాము, స్వైః = తన జాతికి సంబంధించిన, సుఖహేతుభిః = నీట విహరించుట, కప్పలనుఁ దినుట. సజాతీయములగు స్త్రీలతో సంభోగించుట మున్నగు సుఖసాధనములతో, రాజా ఇవ = రాజువలె, సుఖీ = సుఖముగలదిగా నున్నది. కాన, తిర్యగ్జంతువులకును, శరీరేంద్రియాభిమానములు

కలవు. వానికి సుఖానుభవ మున్నది. అందు తిర్యక్‌జాతిలో పుట్టినను దానికిఁ దగిన సుఖము దానికున్నది గాన నాపాపమువలన భయపడవలసిన అవసరము లేదని యర్థము.

సమాసములు:

సుఖహేతవః- సుఖస్య హేతవః=సుఖహేతవః, తైః=సుఖహేతుభిః.

భావము :

నరకము ననుభవించుటకై సర్పాదిరూపమైన యాతనాశరీరము కలుగునని భయపడ నవసరము లేదు. ఈపాపముచే సర్పాదిరూపము వచ్చుననుట ఏమి బెదిరింపు ? దీనివలన నేవిధమైన యనిష్టము కలుగదు. గాన దీనికి భయపడ నావశ్యకత లేదు. ఏల యనగా ? విషములేని రాజిలమను సర్పము అనగా నీటిపాము, సుఖసాధనములైన జలవిహారము, కప్పలను భక్షించుట, సజాతీయములగు కాంతలతో సంభోగములు మున్నగువానితో రాజువలె సుఖము ననుభవించుచున్నది. కాన తిర్యగ్జంతువులైనను వానికి శరీరేంద్రియాభిమానము లుండుటవలన సుఖానుభవ మున్నది. అందువలన పాపముచే తిర్యగ్జాతిలో జన్మించినను దానివలన పాపమునకు భయపడ నవసరములేదని యాశయము.

శ్లో. హతాశ్చే ద్దివి దీవ్యన్తి దైత్యా దైత్యారిణా రణే,
తత్రాఽపి తేన యుధ్యన్తాం హతా అపి తథైవ తే. 73

ప. వి. హతాః-చేత్-దివి-దీవ్యన్తి-దైత్యాః-దైత్యారిణా- రణే-తత్ర-అపి-తేన-యుధ్యన్తాం-హతాః-అపి-తథా-ఏవ-తే.

అర్థము: రణే=యుద్ధమునందు, హతాః=చంపబడిన శూరులు, దివి=స్వర్గమునందు, దీవ్యన్తి చేత్ = దివ్యదేహమును ధరించి యాడుకొనినచో, నప్పుడు, దైత్యారిణా=విష్ణువుచే, హతాః=చంపబడిన, దైత్యాః= రాక్షసులు అనగా పాపము గావించినవారలు, తత్రాపి=ఆస్వర్గమునందును, తేన=ఆవిష్ణువుతో, యుధ్యన్తాం=యుద్ధమాడెదరు. యుద్ధమునఁ

జంపబడుటవలన దివ్యదేహమును ధరించి యుద్ధమాడెదరని యర్థము. ఆ యసురులు యుద్ధమున జంపబడినను, సమ్ముఖరణమునందు జంపబడుటవలన స్వర్గమునందు జీవనముతోఁ గూడినవారుగనే యుందురు. మరణసమయమునందు విష్ణువుతోటి వైరము వారి హృదయమునందు ఉండుటవలన, స్వర్గమునకుపోయినను, వారికి రాక్షసత్వ ముండుటవలన అచ్చటగూడ నాతనితో వారు యుద్ధము నాడవలసియే యుండును. కాని అదిలేదు గాన వానిని గూర్చి చెప్పు శాస్త్రము అసత్యము.

సమాసములు :

దైత్యారిణా - దైత్యానాం అరిః = దైత్యారిః, తేన = దైత్యారిణా.

భావము :

యుద్ధమునందు జనిపోయిన వీరులు స్వర్గమునందు క్రీడింతురు అను శాస్త్రము ననుసరించి విష్ణువుచే జంపబడిన రాక్షసులు, యుద్ధమునందు జంపబడుటవలన, దివ్యదేహములను ధరించి, మరణకాలమందు, రాక్షస భావముతో గూడియుండుటవలన, మరల వారు స్వర్గమందును, విష్ణువుతో యుద్ధము జేయవలసియున్నది. కాని యిట్లు ఏ పురాణమందును గానరానందువలన, యుద్ధమునందు జనిపోవుటవలన వీరులు స్వర్గమునుఁ జేరి యచ్చట క్రీడింతురను మాట సత్యమైనది కాదు. ఇది కేవలము భ్రమయే యని యర్థము. కాన నిట్టి విషయములను జెప్పెడి శాస్త్రము విశ్వసనీయము కాదు. ॥73॥

శ్లో. స్వం చ బ్రహ్మ చ సంసారే ముక్తౌతు బ్రహ్మ కేవలం,
ఇతి స్వోచ్ఛిత్తిముక్త్యుక్తి ర్వై దగ్ధీ వేదవాదినామ్. 74

ప. వి. స్వం - చ - బ్రహ్మ - చ - సంసారే - ముక్తౌ-తు-బ్రహ్మ-కేవలం-ఇతి-స్వోచ్ఛిత్తి ముక్త్యుక్తిర్వై దగ్ధీ-వేదవాదినాం.

అర్థము : సంసారే = సంసారదశయందు, అనగా ముక్తిపొందుటకు మునుపు, స్వం చ = జీవాత్మప్రపంచము, బ్రహ్మ చ = అనాదియగు నవిద్యావిలా

సనమందున్న భేదముతోకూడిన బ్రహ్మము ననునవి రెండు, ముక్తౌ తు = మోక్షము నందినపుడు, కేవలం = జీవాత్మప్రపంచములేనట్టి, ఏకం=ఒకబ్రహ్మయు నున్నది. ఆకాశమునకు నుపాధులైన ఘటాకాశాదులు తొలగి కేవలమైన యాకాశరూపమున స్థితియుండునో, అట్లే బ్రహ్మాత్మకు సంసారమగు నుపాధి తొలగినపుడు, జీవాత్మ తొలగి కేవలము "ఏకమే వాద్వితీయం బ్రహ్మ" యని చెప్పినవిధమున బ్రహ్మాత్మ స్వరూపముతోడనే స్థితి యుండును. ఇతి= ఈ విధముగా, వేదవాదినాం=వేదాంతశాస్త్రజ్ఞులయొక్క, స్వోచ్ఛిత్తి ముక్త్యుక్తి వైదగ్ధీ =, స్వ=జీవముయొక్క, ఉచ్ఛిత్తి=వినాశమే, ముక్తి=మోక్షమని, ఉక్తి=చెప్పుటయందు, వైదగ్ధీ=చాతుర్యము (దృశ్యతే=చూడబడుచున్నది) ఏ జీవాత్మకై యీసర్వ మేర్పడినదో, అట్టి జీవాత్మకే వినాశము చెప్పబడినరి. ఆహా! ఏమి ఈ మాటల నేర్పు? అని పరిహాసము.

సమాసములు :

స్వోచ్ఛిత్తిముక్త్యుక్తి వైదగ్ధీ – స్వస్య ఉచ్ఛిత్తిః = స్వోచ్ఛిత్తిః, స్వోచ్ఛిత్తిరేవ ముక్తిః=స్వోచ్ఛిత్తిముక్తిః. స్వోచ్ఛిత్తిముక్తేః ఉక్తిః= స్వోచ్ఛిత్తిముక్త్యుక్తిః, స్వోచ్ఛిత్తిముక్త్యుక్తౌ వైదగ్ధీ=స్వోచ్ఛిత్తిముక్త్యుక్తి వైదగ్ధీ.

వేదవాదినాం- వేదం వదన్తీతి=వేదవాదినః, తేషాం=వేదవాదినాం.

భావము :

మాయావాదులయొక్క వేదాన్తసిద్ధాన్త విశేషములను బరిహసించుచున్నాడు. సంసారదశయందు జీవాత్మప్రపంచము అనాద్యవిద్యా విలాసవాసనయందలి భేదముతోగూడిన పరబ్రహ్మయు ననునివి రెండును నుండును. అట్లే మోక్షదశయందు, జీవాత్మప్రపంచముతో శూన్యమైన యొక్కబ్రహ్మమే యున్నది. అదెట్లనగా, ఘటాకాశమఠాకాశములను వ్యవహారములు ఉపాధులైన ఘటాదులు తొలగిపోయినచో, తొలగిపోయి కేవలమగు నాకాశరూపమున స్థితి

యెట్లేర్పడునో, అట్లే బ్రహ్మాత్మకు సంసారరూపమగు నుపాధి తొలగిపోగా జీవాత్మ తొలగిపోయి ''ఏకమే వాద్వితీయం బ్రహ్మ'' అను నుపనిషద్వచనము ననుసరించి కేవలబ్రహ్మాత్మ స్వరూపమున స్థితి యేర్పడుచున్నది. ఇట్లు వేదాన్తులు జీవమున కుచ్ఛేదమే మోక్షమని చెప్పుటలోని చాతుర్యము కనఁబడుచున్నది. కాని ఏ జీవమునకై సర్వము నేర్పడినదో అట్టి జీవమున కుచ్ఛేదమే మోక్షమని చెప్పుట యేమి నేర్పు? ఇదియెంత హాస్యాస్పదమని యాశయము. 74

శ్లో. ముక్తయే యః శిలాత్వాయ శాస్త్రమూచే సచేతసాం.
గోతమం తమవేత్యైవ యథా విత్థ తథైవ సః. 75

ప వి. ముక్తయే-యః-శిలాత్వాయ-శాస్త్రం-ఊచే-సచేతసాం-గోతమం - తం-అవేత-ఏవ-యథా-విత్థ-తథా-ఏవ-సః.

అర్థము: యః=శాస్త్రమురచించిన ఎవ్వడు, సచేతసాం=ప్రాణులకు, శిలాత్వాయ=సుఖదుఃఖస్వరూప జ్ఞానము లేక పాషాణదశారూపమైన మోక్షమునకు, శాస్త్రం=న్యాయశాస్త్రమును, ఊచే=చెప్పెనో, అనగా తత్త్వజ్ఞానముచే మిథ్యాజ్ఞానదోషాదులు క్రమముగా నశించుటవలన 'తదత్యన్త విమోక్షోఽపవర్గః' అను సూత్రము ననుసరించి ఆత్యన్తిక దుఃఖనివృత్తి రూపమైన మోక్షము గౌతమునిచే స్థాపితము. దానిచే నవవిధములగు నాత్మగుణములుచ్ఛిన్నతను బొందుటయను మోక్షము ప్రతిపాదింపబడినది. కాన ముక్తుడు పాషాణకల్పు డనుట సిద్ధమైనది. తం=ఆవిధముగా రచించిన మునిని, గోతమమేవ=''అతిశయేన గోః గోతమః''అను వ్యుత్పత్తి ననుసరించి, శ్రేష్ఠమైన గోవుగనే, అవేత=తెలుసుకొనుడు. ఏవం చ సతి=ఇట్లు కాగా, తం=వానిని, యథా=ఏ ప్రకారముగా, విత్థ=తెలుసుకొనుచున్నారో, సః=అతడు, తథైవ=ఆవిధముగనే, సః=అర్థము ననుసరించి గోపశుశ్రేష్ఠుడుగనే యగుచున్నాడు. పాషాణదశలో నుండిపోవుట యను మోక్షము నుపదేశించుటవలన గోతముడు, పశుతముఁడై మిక్కిలి మూఢుడే యగుచున్నాడు. కాన గోతమశబ్దము యౌగికమేకాని ఇట యోగరూఢము కాదని యర్థము వైశేషికులుగూడా న్యాయమతానుసారులు గాన వారును నట్టివారే యగుచున్నారు.

సమాసములు :

శిలాత్వాయ- శిలాయాః భావః=శిలాత్వం, తస్మై=శిలాత్వాయ.

గోతమం—అత్యంతం గౌః=గోతమః, తం=గోతమం.

భావము :

ప్రాణులు సుఖదుఃఖ సంవేదనము లేక కేవలము శిలావస్థయం దుండుటయే మోక్షమని తన న్యాయ శాస్త్రమున గోతమ మహర్షి చెప్పెను. తత్త్వజ్ఞానముచే మిథ్యాజ్ఞానదోషాదులు క్రమంగా నశించుటవలన "తదత్యన్త విమోక్షోఽపవర్గః" అను సూత్రము ననుసరించి యాత్యన్తిక దుఃఖ నివృత్తిరూపమైన మోక్షము నతడు స్థాపించెను. అట్లే యతడు తొమ్మిది విధములగు నాత్మ విశేష గుణముల నాశమును సైతము ముక్తియని నిర్వచించెను. దీని ననుసరించి పాషాణకల్పస్థితియే మోక్షమని సిద్ధించుచున్నది. ఆ విధముగా మోక్షస్వరూపమునుఁ జెప్పిన గోతముడు పేరుతోనే గాక యర్థము తోడను గోతముడే. అనగా "అత్యంతం గౌః గోతమః" అను వ్యుత్పత్తి ననుసరించి శ్రేష్ఠమైన గోవు అని యర్థ మేర్పడుచున్నది. కాన శిలాత్వరూపమైన మోక్షమును జెప్పుటవలన అతడు శ్రేష్ఠమైన పశువే యగుచున్నాడు. వైశేషికులు కూడా న్యాయమతము ననుసరించుటవలన వారును నట్టివారే యని యర్థము. ॥75॥

శ్లో. దారా హరిహరాదీనాం తన్మగ్నమనసో భృశం.
కిం న ముక్తాః పున స్సంతి కారాగారే మనోభువః. 76

ప. వి. దారాః-హరిహరాదీనాం-తన్మగ్నమనసః-భృశం-కిం-న-ముక్తాః-పునః-సన్తి-కారాగారే-మనోభువః

అర్థము: హరిహరాదీనాం=విష్ణుశివాదుల యొక్క, దారాః=భార్యలు, భృశం=మిక్కిలి, తన్మగ్నమనసః—తత్=ఆహరిహరాదులయందు, మగ్న=మునిగిన, మనసః=మనస్సు గలవారైనను, కిం=ఏల, న ముక్తాః=ముక్తిని బడయలేదు. ముక్తి నట్లుంచుము పైగా వారు, మనోభువః=

మన్మథునియొక్క, కారాగారే=బంధనాలయమునందు, అనగా చెరసాల యందు, పునః=మరల, సన్తి=ఉన్నారు. అనగా వారెల్లపుడును కామపరవశులుగనే యున్నారు. కాన హరిహరహిరణ్యగర్భుల నుపాసించుటవలన ముక్తి గలుగునని చెప్పు శాస్త్రముగూడ ప్రమాణము కాదు.

సమాసములు :

హరిహరాదీనాం—హరిశ్చ హరశ్చ = హరిహరౌ, హరిహరౌ ఆదీ యేషాం తే=హరిహరాదయః, తేషాం=హరిహరాదీనాం.

తన్మగ్నమనసః – తేషు మగ్నాని=తన్మగ్నాని, తన్మగ్నాని మనాంసి యాసాం తాః=తన్మగ్నమనసః.

భావము :

హరిహరబ్రహ్మల నుపాసించుటవలన ముక్తికలుగు ననుటయు సరికాదు. ఏల యనగా హరిహరాదుల భార్యలగు లక్ష్మి మున్నగువార లెల్లప్పుడు వారి భర్తలయందే లగ్నములైన మనసులను గల్గినవారలైనను నేల మోక్షమును బొందలేదు? మోక్షపుమాటను దూరమున నుంచుము. పైగా మన్మథుని చెరసాల యందు బంధింపబడియున్నారు. అనగా నెల్లప్పుడు కామపరవశులై యున్నారు. కాన హరిహరాదుల నుపాసించుట వలనను భక్తి కలుగునను శాస్త్రము గూడ ప్రమాణము కాదు.

శ్లో. దేహశ్చే దస్తి సర్వజ్ఞః కరుణాభా గవన్ధ్యవాక్,
తత్కిం వాగ్వ్యయమాత్రా న్నః కృతార్థయతి నార్థినః. 77

ప వి. దేహః-చేత్-అస్తి-సర్వజ్ఞః - కరుణాభాక్ - అవన్ధ్యవాక్ - తత్ - కిం-వాగ్వ్యయమాత్రాత్-నః-కృతార్థయతి-న-అర్థినః.

అర్థము: సర్వజ్ఞః = భూతభవిష్యద్వర్తమానము వస్తువులను తెలిసిన, కరుణాభాక్=దయకు స్థానమైన, అవన్ధ్యవాక్=సత్యవచనము కలిగిన అనగా

వేదము ‹నెడి సత్యవచనములు గలిగిన లేదా చెప్పిన విషయమును నెర వేర్చెడి వాక్కులు గలిగిన, దేవః=ఈశ్వరుడు, అస్తి చేత్=ఉన్నచో, తత్=అపుడు, అర్థినః=మోక్షమునుగోరిన, నః=మనను, వాగ్వ్యయ మాత్రాత్-వాగ్వ్యయ=మీరు ముక్తులుకండు అను వాక్కును, వ్యయ మాత్రాత్=ఉచ్చరించినంతమాత్రమున, కిం=ఎట్లు, నకృతార్థయతి= కృతార్థులను జేయడు. అనగా ముక్తులను గావింపడు. సర్వజ్ఞత్వ కరుణా లయత్వ సఫలవాక్యములను మూడు విశేషణములతో గూడియు విమో చనము చేయుటయందు సమర్థుడుగానిచో నపు డతడు లేనట్లే యర్థము.

సమాసములు :

సర్వజ్ఞః-సర్వం జానాతీతి=సర్వజ్ఞః.
కరుణాభాక్-కరుణాం భజతీతి=కరుణాభాక్.
వాగ్వ్యయమాత్రాత్-వాచః వ్యయః=వాగ్వ్యయః, వాగ్వ్యయ ఏవ= వాగ్వ్యయమాత్రం, తస్మాత్=వాగ్వ్యయమాత్రాత్.

భావము :

న్యాయమతసిద్ధమైన ఈశ్వరుడును లేడు. అత డున్నచో అతని యను గ్రహమువలన ముక్తి నొందెడివారము సర్వజ్ఞుడును అనగా భూతభవిష్యద్వర్త మానములను తెలిసినవాడును, కరుణకు నెలవైనవాడును, సత్యవచనము కలవాడును అగు నీశ్వరుడున్నచో మోక్షమును గోరునట్టి మనలను నొక మాటచు చెప్పినంతమాత్రమున ఏల ముక్తిని బొందింపలేదు? సర్వజ్ఞత్వాది విశేషణములతో గూడియు మనలను ముక్తిని బొందింపలేకపోయినచో నపు డతడు లేనట్లేనని యభిప్రాయము. ॥77॥

శ్లో. భవినాం భావయన్ దుఃఖం స్వకర్మజ మపీశ్వరః,
స్యాదకారణవైరీ నః కారణా దపరే పరే. 78

ప.వి. భవినాం - భావయన్- దుఃఖం - స్వకర్మజం -అపి- ఈశ్వరః- స్యాత్- అకారణవైరీ-న-కారణాత్-అపరే-పరే.

అర్థము: భవినాం = సంసారులయొక్క, స్వకర్మజం = తమకర్మవలన గలిగిన దైనను, దుఃఖం = కష్టమును, భావయన్ = ఉపేక్ష వహింపక యనుభ వింపచేయుచు, ఈశ్వరః = భగవంతుడు, నః = మనకు, అకారణవైరీ = అకారణశత్రువుగా, స్యాత్ = అగును. అపరే = ఇతరులు, కార ణాత్ = అపకారాదికారణములవలన, పరే = శత్రువులుగా, భవన్తి = అగుచున్నారు. అందువలన నా భగవంతుడును నమ్మదగిన వాడు కాడు.

సమాసములు:

భవినాం - భవః ఏషాం అస్తీతి = భవినః, తేషాం = భవినాం.
స్వకర్మజం-స్వస్యకర్మ = స్వకర్మ, స్వకర్మణః జాయత ఇతి = స్వకర్మజం, తత్ = స్వకర్మజం.
అకారణవైరీ-న కారణం = అకారణం. అకారణాత్ వైరీ = అకారణవైరీ.

భావము :

సంసారులను వారి వారి కర్మలవలన కలుగు దుఃఖముల విషయమున నుపేక్ష వహింపక పైగా నిమిత్తమగుచున్న ఈశ్వరుడు మనకు నకారణశత్రు వగుచున్నాడు. ఇతరులు లోకమునందు అపకారము మున్నగువానిని జేయుట వలన శత్రువు లగుదురు. కాన నా ఈశ్వరుడును విశ్వసింపదగినవాడు కాడు.

శ్లో. తర్కాప్రతిష్ఠయా సామ్యా దన్యోన్యస్య వ్యతిఘ్నతా,
నాప్రామాణ్యం మతానాం స్యాత్ కేషాం సత్ప్రతిపక్షవత్. 79

ప.వి. తర్కాప్రతిష్ఠయా-సామ్యాత్ - అన్యోన్యస్య - వ్యతిఘ్నతాం-న - అప్రా మాణ్యం-మతానాం-స్యాత్-కేషాం-సత్ప్రతిపక్షవత్.

అర్థము: తర్కాప్రతిష్ఠయా = తర్కమునకు, అప్రతిష్ఠయా = ప్రామాణ్యము చెప్పెడి హేతువునకు అంతము లేకపోవుటచే, యత్ = ఏ, సామ్యాత్ =

పోలిక అనగా వ్యాప్తి పక్షతలు మున్నగువాని రూపమున నుండెడి సమ బలత్వ మనెడి కారణమువలన, అన్యోన్యస్య=ఒండొంటిని, వ్యతిఘ్నతాం=దూషించుకొనుచున్న, కేషాం=ఏ, మతానాం=మతములకు అనగా దర్శనములకు, సత్ప్రతిపక్షమువలె, విరుద్ధసాధ్యములను సాధించు హేతువులకు వలె, అప్రామాణ్యం = వ్యభిచారదోషము, న స్యాత్=ఉండదు. తప్పకయుండుననియే యర్థము.

సమాసములు :

తర్కాప్రతిష్ఠయా-తర్కస్య అప్రతిష్ఠా = తర్కాప్రతిష్ఠా, తయా= తర్కాఽప్రతిష్ఠయా. సత్ప్రతిపక్షవత్-సన్ ప్రతిపక్షః యస్య సః= సత్ప్రతిపక్షః, సత్ప్రతిపక్షస్యేవ=సత్ప్రతిపక్షవత్.

భావము :

మఱియు, సమస్తములైన ఆస్తికమతములు పరస్పరవిరోధమువలన నప్రమాణములు. ఏల యనగా తర్కమునకు అంతము లేనందున వ్యాప్తి పక్షతాదిబలము లంతట సమానముగా నుండుటవలన నొండొంటిని దూషించుకొనెడి యేమతములకు పరస్పరవిరుద్ధ సాధ్యములను సాధించు సత్ప్రతిపక్షములనెడి హేతువులకువలె నప్రామాణ్య ముండదు ? తప్పక యుండగలదనియే యర్థము. ఏల యనగా "శబ్దః అనిత్యః- కార్యత్వాత్ - ఘటవత్" యని వైశేషికాదులు శబ్దమునకు అనిత్యత్వమును సాధించుచున్నారు. మీమాంసకులు "శబ్దః నిత్యః-నిరవయవత్వాత్-ఆకాశాదివత్" యని శబ్దమునకు నిత్యత్వమును సాధించుచున్నారు. ఇట్లు రెండు మతములకు సమబలత్వ ముండుటవలన వానిలో నేది ప్రమాణమని నిశ్చయింప సాధ్యము కానందువలన మధ్యస్థునకు శబ్దము నిత్యమా కాదా ? యను సంశయ మేర్పడును. కాని నిశ్చయరూపమగు ఫలము కలుగనందువలన నారెండు మతములందు నప్రామాణ్యజ్ఞాన మేర్పడునని భావము. ॥79॥

శ్లో. అక్రోధం శిక్షయన్త్యన్యాన్ క్రోధనా యే తపోధనాః,
నిర్ధనా స్తే ధనాయేవ ధాతువాదోపదేశినః. 80

ప.వి. అక్రోధం-శిక్షయన్తి-అన్యాన్ - క్రోధనాః-యే- తపోధనాః-నిర్ధనాః-తే-
ధనాయ-ఇవ-ధాతువాదోపదేశినః.

అర్థము: క్రోధనాః=కోపస్వభావము గలిగిన, తపోధనాః=తపస్సే ధనముగా గలిగిన దుర్వాసుడు మున్నగువారలు, మూల అన్యాన్=ఇతరులను గూర్చి, అక్రోధం = సమస్తములగు ననిష్టములకు రూపమగుటవలన కోపము కూడదని, శిక్షయన్తి=ఉపదేశించుచున్నారు. తే=ఆమునులు, నిర్ధనాః=తాము ధనములేనివారై, ధనాయ=ధనమునకై, ధాతువాదోపదేశినః ఇవ=లోహమును బంగారముగా మార్చునట్టి ధాతువాదమును నేర్పుచున్నవారో యనునట్లు (ఉపహాస్యాః = పరిహసింపదగినవారుగా, భవన్తి=అగుచున్నారు)

సమాసములు :

అక్రోధం - న క్రోధః=అక్రోధః, తం=అక్రోధం.
తపోధనాః - తప ఏవ ధనం యేషాం తే=తపోధనాః.
ధాతువాదోపదేశినః - ధాతోః వాదః=ధాతువాదః, ధాతువాదం ఉపదిశన్తీతి=ధాతువాదోపదేశినః.

భావము :

కోపస్వభావము గలిగిన దుర్వాసుడు మున్నగు తాపసులు ఇతరులను గూర్చి క్రోధము సకలానర్థములకు మూలమైనది. అది కూడదని యుపదేశింతురు. కాని తాముమాత్రము కోపమును వదిలిపెట్టరు. ఆ విధముగనే యామునులు తాము ధనములేనివారైనను నితరులను ధనవంతులగునట్లు చేయుటకై లోహమును బంగారుగా మార్చునట్టి ధాతువిద్య నుపదేశించుచున్నారు. ఆ ధాతువిద్య ఫలప్రదమైనచో తాముగూడా నావిద్య నుపయోగించి, ధనవంతులు కావచ్చును గదా? కావుననే వారు పరిహాసపాత్రు లగుచున్నారు.

శ్లో. కిం విత్తం దత్త తుష్టేయ మదాతరి హరిప్రియా,
దత్త్వా సర్వం ధనం ముగ్ధో బంధనం లబ్ధవాన్ బలిః. 80

ప. వి. కిం-విత్తం-దత్త-తుష్టా-ఇయం-అదాతరి-హరిప్రియా - దత్వా- సర్వం-ధనం - ముగ్ధః-బంధనం-లబ్ధవాన్-బలిః.

అర్థము: (ఓ త్యాగులారా!) విత్తం=ధనమును, కిం=ఏల, దత్త=ఇత్తురు, ఈయవలదని యర్థము. యతః=ఏలయనగా, ఇయం-ఈ ధనరూపురాలైన, హరిప్రియా=లక్ష్మి, అదాతరి=దానముచేయనట్టి లోభియందే, తుష్టా = సంతుష్టిఁ బొందియున్నది. అది యుక్తమే. ముగ్ధః = మూఢుడైన, అనగా దానము చేయుటయను పిచ్చిగల్గిన, బలిః=బలిచక్రవర్తి, సర్వం ధనం=సమస్తమైన ధనమును, దత్వా=వామనరూపుడైన విష్ణువున కిచ్చి, బంధనం=త్రివిక్రముడగు నావిష్ణువుచే బంధనమును, లబ్ధవాన్=పొందెను, కాన దానము చేయరాదు.

సమాసములు :

అదాతరి - న దాతా=అదాతా, తస్మిన్=అదాతరి.

హరిప్రియా - హరేః ప్రియా=హరిప్రియా.

భావము :

ఓ దాతలారా! మీరు ధనము నేల దానము చేతురు? అట్లు చేయవలదు. దానము చేయనిచో లక్ష్మీదేవి బాధపడునని శంకింపకుడు. ఏల యనగా? లక్ష్మీదేవి, దానముచేయనట్టి లుబ్ధునియందే ప్రీతిని బొంది యచ్చటనే నివసించును. ఇది యుక్తమైన విషయము. కావుననే బలిచక్రవర్తి దానమును వ్యసనముగా బెట్టుకొని వామనావతార మెత్తిన విష్ణువుచే మూడడుగుల భూమికై యాచించబడి బంధనమును బొందెను. రాక్షసరాజగు బలి యజ్ఞము చేయుచుండెను. అతనివలన భయపడిన యింద్రుడు ప్రార్థింపగా విష్ణువు వామనరూపమును ధరించి యాయజ్ఞశాలకువెళ్ళి బలిచక్రవర్తిని మూడున్నర యడుగుల నేలను యాచించెను. అపుడు శుక్రాచార్యుడు వలదని నిషేధించుచున్నను యజ్ఞమునకు విచ్చేసిన బ్రాహ్మణుకు ఆశాభంగము జెంది మఱలుట యనుచితమని భావించి, బలిచక్రవర్తి యంతటి భూమిని దానము చేయగా అపుడు వామనుడు

విరాడ్రూపమును ధరించి, మూడు పాదములచే మూడు లోకములను గొలిచెను. తర్వాత మిగిలిన యర్ధపాదమునకు స్థానము లేనందువలన దానిస్థానమున బలి చక్రవర్తియొక్క పీఠము నాక్రమించి యతనిని పాతాళమునకు పంపివైచెను. ఆపురాణగాథ యిట ననుసంధేయము.॥80॥

శ్లో. దోగ్ధా ద్రోగ్ధా చ సర్వోఽయం ధనిన శ్చేతసా జనః,
విసృజ్య లోభసంక్షోభ మేకద్వా యద్యుదాసతే. 81

ప. వి. దోగ్ధా-ద్రోగ్ధా-చ-సర్వః-అయం-ధనినః-చేతసా-జనః-విసృజ్య-లోభ సంక్షోభం-ఏకద్వా-యది-ఉపాసతే.

అర్థము: అయం=ఈకనబడునట్టి, సర్వః=సమస్తమైన, జనః = లోకము, ధనినః=ధనికులను, దోగ్ధా=పిదుకునట్టిది. పరోపకారము చేయవలయు నని మిషపెట్టి, ధనమును ధనవంతులనుండి సంగ్రహించును. తథా= అట్లే, చేతసా=మనస్సుచే, ద్రోగ్ధా = ద్రోహము చేయునది. అనగా ననిష్టము చేయునది. ఒకప్పు డిది తప్పుట గూడ నున్నది. ఎట్లనగా, లోభసంక్షోభం, లోభ=ధనకాంక్షచే నేర్పడిన, సంక్షోభం=కలతను, విసృజ్య=విడిచి, ఏకద్వాః=ఒకరో ఇద్దరో, యది ఉదాసతే, ఉదాసీనత వహించి యాధనమునందు కాంక్షలేక యుందురేమో! కాని వారిసంఖ్య చాలా తక్కువ. గాన వంచకులను పోషించెడి దానమనెడి ధర్మము సరియైన పాత్ర లేనందువలన విడువదగినదే.

సమాసములు :

లోభసంక్షోభం- లోభస్య సంక్షోభః = లోభసంక్షోభః, తం = లోభ సంక్షోభం.

ఏకద్వాః - ఏకః ద్వౌ వా యేషాం తే=ఏకద్వాః.

భావము :

ఈ జనులందరును ధనికులనుండి ధనమును పిదుకుటయే వృత్తిగలవారై పరోపకారము చేయుదుమని నెపము పెట్టి, వారినుండి ధనమును సంపాదింతురు.

కాని వారా విధముగా చేయక, నిట్లు మోసముతో ధనము సంపాదించుకొనుట కెత్తుగడలు వేయుచు, దాతలకు ద్రోహము చేతురు. ఈ జనులలో అట్టి లోభ బుద్ధిని వదిలి, మెలగువా రొక్కరో లేక యిద్దరో యుందురు. కాని మూడవవారు లేరు. కాన నట్టి వంచకులను బోషించుటకై దానము చేయరాదు. సత్పాత్రులు లేరు గాన దానము వర్జింపదగినదే. 83

శ్లో. దైన్యస్యాయుష్య మస్తైన్య మభక్ష్యం కుక్షివంచనా,
స్వాచ్ఛన్ద్య మృచ్ఛతాఽనన్దకన్దలీకన్ద మేకకమ్. 83

ప వి. దైన్యస్య-ఆయుష్యం-అస్తైన్యం-అభక్ష్యం - కుక్షివంచనా-స్వాచ్ఛన్ద్యం-ఋచ్ఛత-ఆనన్దకన్దలీకన్దం-ఏకకమ్.

అర్థము: అస్తైన్యం – దొంగతనము చేయకుండుట, దైన్యస్య=దీనత్వమునకు, అనగా దారిద్ర్యమునకు, ఆయుష్యం=వృద్ధి నొసగునది. అనగా దొంగతనము చేయనియెడల దారిద్ర్యము తొలగదు. అభక్ష్యం=భుజింపరాని యెఱ్ఱగడ్డలు మున్నగువానిని భుజింపకుండుట, కుక్షివంచనా–కుక్షి=కడుపునకు, వంచనా=మోసమే. రుచికరమగు వస్తువును తిననందువలన కడుపునకు వంచనయేకాని దానివలన నెట్టి ధర్మమును చేకూరదు. కాన ఆనన్దకన్దలీకన్దం, ఆనన్దకన్దలీ=ఆనందమను మొలకకు, కన్దం=మూలమైన, ఏకకం=ఒకటియేయైన, స్వాచ్ఛన్ద్యం=స్వేచ్ఛను, ఋచ్ఛత=పొందుడు.

సమాసములు :

దైన్యస్య–దీనస్య భావః=దైన్యం, తస్య=దైన్యస్య.

ఆయుష్యం-ఆయుషే హితం=ఆయుష్యం.

అభక్ష్యం-న భక్ష్యం=అభక్ష్యం.

కుక్షివంచనా-కుక్షేః వంచనా=కుక్షివంచనా.

స్వాచ్ఛన్ద్యం-స్వచ్ఛన్దస్య భావః=స్వాచ్ఛన్ద్యం. తత్=స్వాచ్ఛన్ద్యం.

ఆనన్దకన్దలీకన్దం - ఆనన్దస్య కన్దలీ＝ఆనన్దకన్దలీ, ఆనందకన్దల్యాః కందం＝ఆనన్దకన్దలీకన్దం.

ఏకకం-ఏకమేవ＝ఏకకం. తత్＝ఏకకమ్.

భావము :

దొంగతనము చేయనిచో దార్రిద్యము వర్ధిల్లును. భుజింపకూడదని చెప్ప బడిన యుల్లిగడ్డలు మున్నగువానిని వర్జించుటవలన కడుపునకు వంచనయే కాని దానివలన ధర్మము చేకూరదు. కావున ఆనందమునకు ఒక్కటే మూలమైన స్వేచ్ఛాచారమును జేపట్టుడు. అందువలన సుఖము నొందుడు. వేదములయందును, స్మృతులయందును, పురాణాదులయందును జెప్పబడిన నిషేధములను లెక్కింపక సమస్త సుఖములకు సాధనమైన స్వేచ్ఛాచారమును జేయుడు. 83

శ్లో. ఇత్థ మాకర్ణ్య దుర్వర్ణాన్ శక్రః సక్రోధతాం దధే,
అవోచ దుచ్చైః కఃకో౽యం ధర్మమర్మాణి కృన్తతి. 84

ప. వి. ఇత్థం-ఆకర్ణ్య-దుర్వర్ణాన్-శక్రః-సక్రోధతాం - దధే-అవోచత్-ఉచ్చైః-కః-కః-అయం-ధర్మమర్మాణి-కృన్తతి.

అర్థము: శక్రః＝ఇంద్రుడు, ఇత్థం＝ఈ విధములైన, దుర్వర్ణాన్ ＝ వేదాదులను దూషించెడి చార్వాకుని దుష్టవాక్యములను, ఆకర్ణ్య ＝ విని, సక్రోధతాం ＝ క్రోధముతో కూడియుండుటను, దధే ＝ ధరించెను. ఈ విధముగా వేదాదులను దూషించునట్టి నరుడు, కః ＝ ఎవ్వడు? కః＝ఎవ్వడు? ధర్మమర్మాణి＝ధర్మసారములను లేదా ధర్మరహస్యములను, కృన్తతి＝ఖండించుచున్నాడు. ఇతి＝అని, ఉచ్చైః＝బిగ్గరగా, అవోచత్＝పలికెను.

సమాసములు :

దుర్వర్ణాన్-దుష్టాశ్చ తే వర్ణాశ్చ＝దుర్వర్ణాః, తాన్＝దుర్వర్ణాన్.

సక్రోధతాం-క్రోధేన సహ వర్తత ఇతి=సక్రోధః, సక్రోధస్య భావః= సక్రోధతా తాం=సక్రోధతాం.

ధర్మమర్మాణి-ధర్మస్య మర్మాణి ధర్మమర్మాణి. తాని=ధర్మమర్మాణి.

భావము :

ఇంద్రుడు ఈ విధముగా వేదాదులను దూషించునట్టి నాస్తికుడైన చార్వాకుని దుష్టవాక్యములను విని, కోపము చెందినవాడై, ఈ విధముగా వేదాదులను దూషించెడి నరు డెవ్వడు? ఎవ్వడీ విధముగా ధర్మరహస్యములను ఖండించుచున్నాడు అని బిగ్గరగా అఱచెను. ॥84॥

శ్లో. లోకత్రయీం త్రయీనేత్రాం వజ్రవీర్యస్ఫురత్కరే,
క ఇత్థం భాషతే పాకశాసనే మయి శాసతి. 85

ప. వి. లోకత్రయీం-త్రయీనేత్రాం-వజ్రవీర్యస్ఫురత్కరే-కః-ఇత్థం-భాషతే-పాకశాసనే-మయి-శాసతి.

అర్థము: త్రయీనేత్రాం=త్రయీ=ఋగ్యజుస్సామము లనెడి మూడు వేదములను, నేత్రాం=నేత్రముగా గలిగిన అనగా బహిరిన్ద్రియములవలన ప్రత్యక్షమునకు విషయములుకాని వస్తువులను తెలిపెడి మూడు వేదములను కన్నులుగా గలిగిన, లోకత్రయీం=మూడు లోకములను, వజ్రవీర్యస్ఫురత్కరే=వజ్రవీర్య=వజ్రాయుధముయొక్క, ప్రభావముచే, స్ఫురత్ = ప్రకాశించు, కరే = హస్తము కలిగిన, పాకశాసనే = పాకాసురుని శిక్షించిన, మయి = దేవేన్ద్రుడనగు నేను, శాసతి సతి=పాలించుచుండగా, అనగా ధర్మమును స్థాపించి పాలించుచుండగా, కః=ఎవ్వడు, ఇత్థం=ఇట్లు, భాషతే=మాట్లాడుచున్నాడు? అనగా ధర్మనిందను చేయుచున్నాడు?

సమాసములు :

లోకత్రయీం-త్రయాణాం సమూహః=త్రయీ, లోకానాం త్రయీ= లోకత్రయీ, తాం లోకత్రయీం.

త్రయీనేత్రాం - త్రయాణాం సమూహః = త్రయీ, త్రయీ నేత్రే యస్యా స్సా=త్రయీనేత్రా తాం=త్రయీనేత్రాం.
పాకశాసనే - పాకం శాస్తీతి=పాకశాసనః, తస్మిన్=పాకశాసనే.

భావము :

మూడు వేదములను కన్నులుగా గలిగిన మూడు లోకములను, వజ్రాయుధముయొక్క ప్రభావముతో ప్రకాశించు హస్తము గలిగినట్టివాడను, పాకాసురుని చంపిన వాడను నైన నేను ధర్మస్థాపనపూర్వకముగా పరిపాలించుచున్నాను. అట్టితరి యెవ్వ డీ విధముగా ధర్మదూషణమును జేయునని యింద్రుడు పలికెను. ॥85॥

శ్లో. వర్ణాసంకీర్ణతాయాం వా జాత్యలోపేఽన్యథాపి వా
బ్రహ్మహాదేః పరీక్షాసు భఙ్గ మఙ్గ ప్రమాణయ. 86

ప.వి. వర్ణాఽసంకీర్ణతాయాం-వా-జాత్యలోపే-అన్యథా-అపి-వా-బ్రహ్మహాదేః-పరీక్షాసు-భంగమ్-అంగ-ప్రమాణయ.

అర్థము: వర్ణాసంకీర్ణతాయాం వా, వర్ణ=బ్రాహ్మణాది వర్ణములకు, అసంకీర్ణతాయాం=సాంకర్యము లేకయుండుట యందుకాని, అన్యథాపిఽవా=మఱియొక విధముగా గాని అనగా నిషేధింపఁబడిన వ్యాపారము మున్నగు వృత్తుల నవలంబించుటవలనఁగాని, జాత్యలోపే=జాతిభ్రంశము కాలేదను విషయమున అనగా జాతిశుద్ధిని గూర్చిన విషయమున, బ్రహ్మహాదేః=బ్రహ్మహత్య గావించిన వారియొక్క, పరీక్షాసు = తులాది దివ్యకరణములయందలి, భంగం=పరాజయమును, హే అంగ=ఓయీ! ప్రమాణయ=ప్రమాణముగాఁ జేసికొనుము. అనగా బ్రాహ్మణత్వాది జాతిశుద్ధి లేనిచో, జలాగ్నితులాది రూపములగు దివ్యకరణ పరీక్షల యందు పరాజయ మేర్పడును. కాన అట్టి పరీక్షలతో బ్రాహ్మణాదుల యందు అసాంకర్యమును నిర్ణయింపవచ్చును. కాని స్వేచ్ఛగా జాతుల కన్నింటికిని సాఙ్కర్యము చెప్పదగదు.

సమాసములు :

వర్ణాఽసఙ్కీర్ణతాయాం-సఙ్కీర్ణానాం భావః=సఙ్కీర్ణతా, న సఙ్కీర్ణతా = అసఙ్కీర్ణతా, వర్ణానాం అసఙ్కీర్ణతా=వర్ణాఽసఙ్కీర్ణతా, తస్యాం=వర్ణాసఙ్కీర్ణతాయాం.

జాత్యలోపే - న లోపః=అలోపః. జాతేః అలోపః=జాత్యలోపః, తస్మిన్=జాత్యలోపే.

బ్రహ్మహాదేః - బ్రహ్మ హన్తీతి=బ్రహ్మహా. బ్రహ్మహా ఆదిః యస్య సః=బ్రహ్మహాదిః, తస్య=బ్రహ్మహాదేః.

భావము :

వెనుక 40-41 శ్లోకములలో సమస్తజాతులకును సాఙ్కర్యమును నాస్తికుడగు చార్వాకుడు చెప్పెను. కాని జన్మసాఙ్కర్యములవలన కాని, నిషిద్ధములగు వాణిజ్యాదివృత్తులను జేపట్టుటవలన కాని జాతిభ్రంశ సంశయ మేర్పడినచో, బ్రహ్మహత్యాదులను గావించి లేదని వాదించు పాపి స్మృతులయందును, శాస్త్రములయందును విధింపఁబడిన జలాగ్నితులాది దివ్యశోధన ప్రమాణములయందు పరాజయము నెట్లు పొందుచున్నాడు ? కావున హత్యచేయబడినవానియందు బ్రాహ్మణత్వము సిద్ధమగుచున్నది. బ్రాహ్మణత్వమే లేనిచో నది బ్రహ్మహత్య గాదు గావున జలాదిదివ్యశోధనల యందు భంగముకూడ వాటిల్లకపోయెడిది. కాన దానివలన జాతిశుద్ధి నిర్ణయ మేర్పడును గాని సకలజాతులు సంకరము నొందిన వను చార్వాకునివచనము నిరాధారము. ॥86॥

శ్లో. బ్రాహ్మణ్యాది ప్రసిద్ధాయా గన్తా యన్నేక్షతే జయమ్,
తద్ధి శుద్ధి మశేషస్య వర్ణవంశస్య శంసతి. 87

ప.వి. బ్రాహ్మణ్యాదిప్రసిద్ధాయాః-గన్తా - యత్ - న - ఈక్షతే-జయం-తత్-హి-శుద్ధిమ్-అశేషస్య-వర్ణవంశస్య-శంసతి.

అర్థము: (కించ=మఱియు) బ్రాహ్మణ్యాది ప్రసిద్ధాయాః=బ్రాహ్మణస్త్రీ, క్షత్రియస్త్రీ యను ప్రసిద్ధిఁగాంచిన స్త్రీని, గన్తా=సంభోగించిన పురుషుడు,

జయం=(జలాది దివ్యకరణములయందు)జయమును, నేక్షతే ఇతి యత్= చూడ దనుట యేది కలదో యదియే, తత్=ఆ పరాజయమే, అనగా జయమును దర్శింపకుండుట యనునది, అశేషస్య = సకలమైన, వర్ణ వంశస్య = బ్రాహ్మణాదికులమునకు అనగా తల్లిదండ్రుల పరంపరకు, విశుద్ధిం=పరిశుద్ధిని అనగా అసఙ్కరమును, శంసతి=చెప్పుచున్నది. అట్లుకానిచో నట్టిస్త్రీని పొందినవానికి పాపమును సూచించునట్టి పరాజయ మెట్లేర్పడు చున్నది? కాన తలిదండ్రుల పరంపరలో నొక్కరు సాఙ్కర్యము పొందినను వారి దోషము తరువాతివారికి సంక్రమించుట వలన, పైన చెప్పబడిన దివ్యపరీక్షలలో పాపికి పరాజయ మేర్పడదు. కాని పరాజయ మేర్పడుచున్నది. కాన మాతాపితృపరంపరలో నెవ్వరి లోను సంకరదోష మేర్పడలేదని సిద్ధమగుచున్నది.

సమాసములు :

బ్రాహ్మణ్యాదిప్రసిద్ధాయాః-బ్రాహ్మణస్య స్త్రీ=బ్రాహ్మణీ, బ్రాహ్మణీ ఆదిః యస్యా స్సా=బ్రాహ్మణ్యాదిః. బ్రాహ్మణ్యాదిశ్చ అసౌ ప్రసిద్ధా చ=బ్రాహ్మణ్యాదిప్రసిద్ధా, తస్యాః = బ్రాహ్మణ్యాదిప్రసిద్ధాయాః. వర్ణవంశస్య-వర్ణానాం వంశః=వర్ణవంశః, తస్య=వర్ణవంశస్య.

భావము :

బ్రాహ్మణస్త్రీ మున్నగువారితో సంభోగించిన పురుషుడు దివ్యపరీక్ష యందు విజయమునుఁ బొందుట లేదనుట స్పష్టము. అట్లు విజయమునుఁ జూడక యుండుటయే బ్రాహ్మణాది వర్ణవంశములకు శుద్ధిని చెప్పుచున్నది. ఆ పరంపరలో నేయొక్కరియందు సాఙ్కర్యమున్నను నది తర్వాతివారికి సంక్రమించును. గాన నట్టితరి పైవిధముగా బ్రాహ్మణస్త్రీ మున్నగువారితో సంపర్కము చేసినవారు దివ్యపరీక్షయందు తప్పక నెగ్గవలయును. అట్లు నెగ్గక పోవుటయే బ్రాహ్మణాదివర్ణములకు శుద్ధినిఁ జెప్పుచున్నది. ॥87॥

శ్లో. జలానలపరీక్షాదౌ సంవాదో వేదవేదితే,
గలహస్తితనాస్తిక్యాం ధిక్ ధియం కురుతే న తే. 88

సమాసములు :

వర్ణాఽసఙ్కీర్ణతాయాం—సఙ్కీర్ణానాం భావః=సఙ్కీర్ణతా, న సఙ్కీర్ణతా = అసఙ్కీర్ణతా, వర్ణానాం అసఙ్కీర్ణతా=వర్ణాఽసఙ్కీర్ణతా, తస్యాం=వర్ణాసఙ్కీర్ణతాయాం.

జాత్యలోపే - న లోపః=అలోపః. జాతేః అలోపః=జాత్యలోపః, తస్మిన్=జాత్యలోపే.

బ్రహ్మహాదేః - బ్రహ్మ హన్తీతి=బ్రహ్మహా. బ్రహ్మహా ఆదిః యస్య సః=బ్రహ్మహాదిః, తస్య=బ్రహ్మహాదేః.

భావము :

వెనుక 40-41 శ్లోకములలో సమస్తజాతులకును సాఙ్కర్యమును నాస్తికుడగు చార్వాకుడు చెప్పెను. కాని జన్మసాఙ్కర్యములవలన కాని, నిషిద్ధములగు వాణిజ్యాదివృత్తులను జేపట్టుటవలన కాని జాతిభ్రంశ సంశయ మేర్పడినచో, బ్రహ్మహత్యాదులను గావించి లేదని వాదించు పాపి స్మృతులయందును, శాస్త్రములయందును విధింపఁబడిన జలాగ్నితులాది దివ్యశోధన ప్రమాణములయందు పరాజయము నెట్లు పొందుచున్నాడు? కావున హత్యచేయబడినవానియందు బ్రాహ్మణత్వము సిద్ధమగుచున్నది. బ్రాహ్మణత్వమే లేనిచో నది బ్రహ్మహత్య గాదు గావున జలాదిదివ్యశోధనల యందు భంగముకూడ వాటిల్లకపోయెడిది. కాన దానివలన జాతిశుద్ధి నిర్ణయ మేర్పడును గాని సకలజాతులు సంకరము నొందిన వను చార్వాకునివచనము నిరాధారము. ॥౭౬॥

శ్లో. బ్రాహ్మణ్యాది ప్రసిద్ధాయా గన్తా యన్నేక్షతే జయమ్,
తద్ధి శుద్ధి మశేషస్య వర్ణవంశస్య శంసతి. 87

ప.వి. బ్రాహ్మణ్యాదిప్రసిద్ధాయాః-గన్తా - యత్ - న — ఈక్షతే-జయం-తత్-హి-శుద్ధిమ్-అశేషస్య-వర్ణవంశస్య-శంసతి.

అర్థము: (కించ=మఱియు) బ్రాహ్మణ్యాది ప్రసిద్ధాయాః=బ్రాహ్మణస్త్రీ, క్షత్రియస్త్రీ యను ప్రసిద్ధిఁగాంచిన స్త్రీని, గన్తా=సంభోగించిన పురుషుడు,

జలదివ్యపరీక్షా యనగా : పాపియగు పురుషుఁడు జలమునందు మునిగిన వాఁడై జలమునందు మునిగిన మఱియొక పురుషునిచే వింటినుండి విడువబడిన బాణమునుఁ బట్టుకొని పైకి లేచినచో నతడు శుద్ధుఁడు. అట్లు కానిచో నతడు శుద్ధుఁడు కాడని నిర్ణయించుటకు సాధనమైన పరీక్ష.

అగ్ని దివ్యపరీక్ష యనగా : బాగుగా కాల్చబడిన లోహాదులను బట్టుకొనిన పురుషునికి చేయికాలుట మున్నగునవి లేనిచో నప్పుడతడు పాపరహితుడు, శుద్ధుడు నని నిర్ణయించుటకు సాధనమైన పరీక్ష. "జలానలపరీక్షాదౌ" అనునెడ నాది శబ్దముచే వృష్టిసాధనములగు కారీర్యాదియాగములు "కారీర్యా యజేత వృష్టి కామః" అని వేదము వర్షమునకై కారీరీయాగమును విధించినది. ఆ వేద వచనమును నమ్మి కారీరీయాగమునుఁ జేసినచో వృష్టి తప్పక వచ్చుచున్నది. కాన పై విధముగా బరిశీలన గావించినచో చార్వాకుని నాస్తిక్యమునకు తావు లేదని యాశయము. ॥88॥

శ్లో. సత్యేవ పతియోగాదౌ గర్భాదే రధ్రువోదయాత్,
ఆక్షిప్తం నాస్తికాః కర్మ న కిం మర్మ భినత్తి వః. 89

ప.వి. సతి-ఏవ-పతియోగాదౌ-గర్భాదేః-అధ్రువోదయాత్-ఆక్షిప్తం-నాస్తికాః-కర్మ-న-కిం-మర్మ-భినత్తి-వః.

అర్థము:- హే నాస్తికాః = ఓ పరలోకజ్ఞానము లేనివారలారా!, పతియోగాదౌ సత్యేవ = భర్తతో సంబంధమున్నను అట్లే మేఘోదయము మున్నగు ప్రత్యక్షవిషయములైన వర్షకారణములున్నను, గర్భాదేః = గర్భము వర్షము మున్నగువానికి, అధ్రువోదయాత్ = ఉత్పత్తి యనిశ్చితముగా నుండుటవలన, అనగా నెప్పుడో యొకప్పుడు ఏర్పడిన గర్భాదిరూప కార్యమువలనను, వర్షాదిరూపకార్యమువలనను, ఆక్షిప్తం = ఆక్షేపింపఁ బడిన యనగా నర్థాపత్తిచే సిద్ధమైన, కర్మ = ధర్మాధర్మరూపమైన జన్మాన్తర మునకు సంబంధించిన యదృష్టము, వః = నాస్తికులైన మీయొక్క, మర్మ = హృదయమందలి సందేహమును, కిం న భినత్తి = భేదించుట లేదా ఏమి? అనగా స్త్రీ పురుష సంయోగరూపమగు ప్రత్యక్షకారణ

ప వి. జలానలపరీక్షాదౌ- సంవాదః- వేదవేదితే- గలహస్తితనాస్తిక్యాం- ధిక్- ధియం-కురుతే-న-తే.

అర్థము : (కించ=మఱియు) వేదవేదితే=వేదములచేఁ దెలుపఁబడిన, జలానల పరీక్షాదౌ=జలాగ్ని పరీక్షలు మున్నగు వానియందు, సంవాదః = శుద్ధి, అశుద్ధి మున్నగునది సరిపడియుండుట, తే=నీయొక్క, ధియం = బుద్ధిని, గలహస్తితనాస్తిక్యాం; గలహస్తిత=మెడపైఁ జేతినుంచి నెట్టివేయఁబడిన, నాస్తిక్యాం = 'పరలోకము లే'దను బుద్ధిని గలదాని నిగా అనగా ఆస్తిక్యబుద్ధి గలదానినిగా, న కురుతే=చేయదా యేమి ? తప్పక చేయునని యర్థము. త్వాం=నిన్నుగూర్చి, ధిక్=ఛీ (నింద.)

సమాసములు :

జలానలపరీక్షాదౌ - జలం చ అనలశ్చ = జలానలౌ, జలానలయోః పరీక్షా=జలానలపరీక్షా, జలానలపరీక్షా ఆదిః యస్య సః = జలానల పరీక్షాదిః, తస్మిన్=జలానలపరీక్షాదౌ.

వేదవేదితే-వేదేన వేదితః=వేదవేదితః, తస్మిన్=వేదవేదితే.

గలహస్తితనాస్తిక్యాం - అస్తి పరలోక మితి జ్ఞానం యస్య సః = ఆస్తికః, ఆస్తికస్య భావః=ఆస్తిక్యం, న ఆస్తిక్యం=నాస్తిక్యం, గలే హస్తః=గలహస్తః, గలహస్తేన తుల్యం గలహస్తితం, గలహస్తితం నాస్తిక్యం యస్యాః సా = గలహస్తితనాస్తిక్యా, తాం=గలహస్తిత నాస్తిక్యాం.

భావము :

వేదము బోధించిన జలదివ్యపరీక్షయందును నగ్నిదివ్యపరీక్షయందును తదితరవిషయములయందును సంవాద మనగా సరిపడుట యేర్పడినచో నీ నాస్తిక్యబుద్ధి మెడపట్టి గెంటివేయబడినట్లు గెంటివేయబడును. కాన నిట్టి నాస్తి కతావాదమును చేయు నీవు నింద్యుఁడవు.

జలదివ్యపరీక్షా యనగా : పాపియగు పురుషుఁడు జలమునందు మునిగిన వాఁడై జలమునందు మునిగిన మఱియొక పురుషునిచే వింటినుండి విడువబడిన బాణమునుఁ బట్టుకొని పైకి లేచినచో నతడు శుద్ధుఁడు. అట్లు కానిచో నతడు శుద్ధుఁడు కాడని నిర్ణయించుటకు సాధనమైన పరీక్ష.

అగ్ని దివ్యపరీక్ష యనగా : బాగుగా కాల్చబడిన లోహాదులను బట్టుకొనిన పురుషునికి చేయికాలుట మున్నగునవి లేనిచో నప్పుడతడు పాపరహితుడు, శుద్ధుడు నని నిర్ణయించుటకు సాధనమైన పరీక్ష. "జలానలపరీక్షాదౌ" అనునెడ నాది శబ్దముచే వృష్టిసాధనములగు కారీర్యాదియాగములు "కారీర్యా యజేత వృష్టి కామః" అని వేదము వర్షమునకై కారీరీయాగమును విధించినది. ఆ వేద వచనమును నమ్మి కారీరీయాగమునుఁ జేసినచో వృష్టి తప్పక వచ్చుచున్నది. కాన పై విధముగా బరిశీలన గావించినచో చార్వాకుని నాస్తిక్యమునకు తావు లేదని యాశయము. ॥88॥

శ్లో. సత్యేవ పతియోగాదౌ గర్భాదే ర[ధ్రు]వోదయాత్,
ఆక్షిప్తం నాస్తికాః కర్మ న కిం మర్మ భినత్తి వః. 89

ప.వి. సతి-ఏవ-పతియోగాదౌ-గర్భాదేః-అ[ధ్రు]వోదయాత్-ఆక్షిప్తం-నాస్తికాః-కర్మ-న-కిం-మర్మ-భినత్తి-వః.

అర్థము:- హే నాస్తికాః = ఓ పరలోకజ్ఞానము లేనివారలారా!, పతియోగాదౌ సత్యేవ=భర్తతో సంబంధమున్నను అట్లే మేఘోదయము మున్నగు ప్రత్యక్షవిషయములైన వర్షకారణములున్నను, గర్భాదేః = గర్భము వర్షము మున్నగువానికి, అ[ధ్రు]వోదయాత్=ఉత్పత్తి యనిశ్చితముగా నుండుటవలన, అనగా నెప్పుడో యొకప్పుడు ఏర్పడిన గర్భాదిరూప కార్యమువలనను, వర్షాదిరూపకార్యమువలనను, ఆక్షిప్తం=ఆక్షేపింపఁ బడిన యనగా నర్థాపత్తిచే సిద్ధమైన, కర్మ=ధర్మాధర్మరూపమైన జన్మాన్తరమునకు సంబంధించిన యదృష్టము, వః = నాస్తికులైన మీయొక్క, మర్మ=హృదయమందలి సందేహమును, కిం న భినత్తి=భేదించుట లేదా ఏమి? అనగా స్త్రీ పురుష సంయోగరూపమగు ప్రత్యక్షకారణ

మున్నను గర్భము నియతముగా నేర్పడుటలేదు గాన, గర్భోత్పత్తికి నీ ప్రత్యక్షకారణములకంటె భిన్నమైన జన్మాన్తరమందలి పుణ్యరూపమగు ధర్మము పాపరూపమగు నధర్మము కారణముగా నర్థాపత్తిప్రమాణముచే సిద్ధించుచున్నదిగాన నీవట్టి ధర్మాధర్మరూపములగు నదృష్టకారణములను సైత మంగీకరింపవలయునని యర్థము.

సమాసములు :

పతియోగాదౌ - పత్యుః యోగః = పతియోగః, పతియోగః ఆదిః యస్య సః=పతియోగాదిః, తస్మిన్=పతియోగాదౌ.

గర్భాదేః - గర్భః ఆదిః యస్య సః=గర్భాదిః, తస్య=గర్భాదేః.

అధ్రువోదయాత్- న ధ్రువః=అధ్రువః, అధ్రువ శ్చాసౌ ఉదయశ్చ= అధ్రువోదయః, తస్మాత్=అధ్రువోదయాత్.

భావము :

ప్రత్యక్షములైన స్త్రీపురుషసంయోగాదికారణము లున్నను, గర్భ మేర్పడుటలేదు. అది యెప్పుడో ఒకప్పు డేర్పడును. అట్లే యాకసమున మేఘాడంబరములను ప్రత్యక్షకారణము లున్నను వర్షము సంభవించుటలేదు. కాన నివి యన్నియు కాదాచిత్కములుగా నున్నవి. కాన నీగర్భాదులకు ప్రత్యక్షకారణములేగాక పరోక్షములగు జన్మాన్తరమునందలి ధర్మాధర్మరూపకారణములు కూడ నావశ్యకములు. అట్టి ధర్మాధర్మములను నీవు సైత మంగీకరింపవలయునని యాశయము. ॥౮౯॥

శ్లో. యాచతః స్వం గయాశ్రాద్ధం భూత స్యావిశ్య కంచన,
నానాదేశజనోపజ్ఞాః ప్రత్యేషి న కథాః కథమ్. 90

ప. వి. యాచతః-స్వం-గయాశ్రాద్ధం-భూతస్య-ఆవిశ్య-కం-చన-నానాదేశజనోపజ్ఞాః-ప్రత్యేషి-న-కథాః-కథం?

అర్థము:- కంచన=ఒకనిని, ఆవిశ్య=ఆవేశించి, అనగా పూని, స్వం=తన దగు, గయాశ్రాద్ధం=గయాక్షేత్రమునం దాచరించిన శ్రాద్ధమునందలి పిండప్రదానమును, యాచతః=ప్రార్థించుచున్న, అనగా నేను పాపము వలన ప్రేతజన్మము నెత్తితిని. కాన నాకు మంచిగతి కలుగుటకు నీవు గయాక్షేత్రమునందు శ్రాద్ధమును చేయవలయునని ప్రార్థించుచున్న, భూతస్య = భూతముగా జన్మించిన ప్రేతకు సంబంధించిన, నానాదేశ జనోపజ్ఞాః; నానాదేశ=పెక్కు దేశములయందలి, జన=జనులకు, ఉపజ్ఞాః=తొలుత తెలియబడిన, కథాః=కథలను, కథం=ఎట్లు, న ప్రత్యేషి?=నమ్మవు. ఆకథలను తప్పక నమ్మవలయును అని యర్థము.

సమాసములు :

గయాశ్రాద్ధం - గయాయాం శ్రాద్ధం=గయాశ్రాద్ధం.

నానాదేశజనోపజ్ఞాః - నానావిధాశ్చ తే దేశాశ్చ=నానాదేశాః. నానా దేశేషు జనాః=నానాదేశజనాః. నానాదేశజనానాం ఉపజ్ఞాః=నానాదేశ జనోపజ్ఞాః.

భావము :

"అన్యభుక్తై ర్మృతే తృప్తి రిత్యలం ధూర్తవార్తయా" (17-52) అను శ్లోకముచే శ్రాద్ధాదులయం దొకరు భుజించినచో మఱియొకరికి తృప్తికలుగునని చెప్పు దుష్టు వచనములు పనికిరావని యాక్షేపించెను. దానికిట సమాధాన మొసంగఁబడుచున్నది. మృతిఁజెందిన వ్యక్తి జీవించిన యొకానొకనిపైఁ బూని, తనకు పాపమువలన వచ్చిన ప్రేతజన్మము దొలగి సద్గతి గలుగుటకై గయా శ్రాద్ధమును జేయఁ బ్రార్థించుచున్న ప్రేతలకు సంబంధించిన వివిధదేశపు జను లలో నేర్పడిన కథలు సత్యములనియే నమ్మవలయును. ఏలయనగా నివి ప్రామా ణికములగు నితరాంశములతో సరిపడుచున్నవి. ॥90॥

శ్లో. సీతానాం యమదూతేన నామత్రాతా న్తే రుపాగతౌ,
శ్రద్ధసే సంవదన్తీం న పరలోకకథాం కథమ్. 91

ప. వి. సీతానాం-యమదూతానాం-నామభ్రాన్తేః-ఉపాగతౌ-శ్రద్ధసే-సంవదన్తీం-న-పరలోకకథాం-కథం?

అర్థము:- యమదూతేన=యమకింకరునిచే, నామభ్రాంతేః = పేరులోని పొరబాటువలన మరణించెడివారి పేరు లొక్కవిధముగా నుండుటవలని భ్రాన్తివలన, సీతానాం=స్థూలశరీరమునుండి లింగశరీరమును బట్టుకొని యముని సన్నిధికి గొనిపోబడినవారియొక్క, ఉపాగతౌ=మఱల మానవ లోకమును పొందెడి విషయమున, సంవదన్తీం=సరిపడుచున్న, పరలోకకథాం=పరలోకకథను, కథం=ఎట్లు, న శ్రద్ధసే=నమ్మవు.

సమాసములు :

యమదూతేన - యమస్య దూతః=యమదూతః, తేన=యమదూతేన, నామభ్రాన్తేః-నామని భ్రాన్తిః=నామభ్రాన్తిః. తస్యాః=నామభ్రాన్తేః, పరలోకకథాం- పర శ్చాసౌ లోకశ్చ=పరలోకః, పరలోకస్య కథా పరలోకకథా, తాం=పరలోక కథాం.

భావము :

"కో హి వేత్తాస్త్యముష్మిన్" (17-62) అని పరలోక విషయమును తెలిసినవాడు లేడను వాదమును ఖండించుచున్నాడు. మరణ మనగా, స్థూల శరీరమునుండి లింగమయ శరీరము తొలగిపోవుట. యమధర్మరాజు మరణించువాని పేరు చెప్పి యాతని శరీరమునుండి లింగమయ శరీరమును తెమ్మని తన దూతనాదేశించినపు డాదూత, ఒక పేరే ఒకరిద్దరి కుండుటవలన, నొక లింగమయ శరీరమును తెచ్చుటకు బదులుగా పొరపాటుచే మఱియొకని లింగమయ శరీరమును గొనిపోవుట తరువాత, భ్రాంతిని తెలుసుకొని యా లింగమయ శరీరమును మఱల మరణమాసన్నముగాని వాని శరీరమునందు ప్రవేశపెట్టి, మరణించువాని శరీరమునుండి లింగమయశరీరమును గొనిపోవుట మున్నగు పరలోక విషయములను గూర్చిచెప్పెడి కథల నేల నమ్మరాదు? తప్పక నమ్మవలయును అని యర్థము. భ్రాంతిచే స్వర్గమునకుఁ గొనిపోఁబడి మఱలివచ్చిన జీవులు చెప్పెడి

కథలు స్వర్గ నరకము లున్నవని నిరూపించుచున్నవి. శ్రుతి స్మృతి పురాణాదులయందు చెప్పబడిన విషయములతోడను సంవదించుచున్నవి. కాన వానిని దప్పక విశ్వసింపుమని యాశయము. ॥91॥

శ్లో. జజ్వాల జ్వలనః క్రోధా దాచఖ్యౌ చాక్షిప న్నముం,
కిమాత్థరే కిమాత్థేద మస్మ దగ్రే నిరర్గలమ్. 92

ప. వి. జజ్వాల- జ్వలనః- క్రోధాత్- ఆచఖ్యౌ-చ- ఆక్షిపన్- అముం-కిం-ఆత్థ-రే-కిమ్- ఆత్థ- ఇదమ్- అస్మదగ్రే- నిరర్గలమ్.

అర్థము : అథ=పిదప, జ్వలనః=అగ్ని, క్రోధాత్=కోపమువలన, జజ్వాల=మండిపడెను, తథా=అట్లే, అముం=ఈచార్వాకుని, ఆక్షిపన్=కఠినవచనములతో నిందించుచు, ఆచఖ్యౌ చ=చెప్పెను, రే చార్వాక=ఓరీ చార్వాకా! కిం ?=దేనిని, ఆత్థ ! = చెప్పుచున్నావు ? అస్మదగ్రే=మా యెదుట, నిరర్గలం=అడ్డులేక, కిం=దేనిని, ఆత్థ=చెప్పుచున్నావు ?

సమాసములు :

అస్మదగ్రే-అస్మాకం అగ్రం=అస్మదగ్రం, తస్మిన్=అస్మదగ్రే,
నిరర్గలం-నిర్గతః అర్గలః యస్మిన్ కర్మణి తద్యథా భవతి తథా=నిరర్గలం

భావము :

తర్వాత అగ్నిదేవుడు చార్వాకుని మాటలను వినుచు మండిపడసాగెను. ఓరీ చార్వాకా ! యేమి మా యెదుట చెప్పుచున్నావు ? అడ్డులేక మా యెదుట ఏమి మాట్లాడుచున్నావు ? అని కోపముతో ప్రశ్నించెను. ॥92॥

మహాపరాకిణః శ్రౌతధర్మైకబలజీవనః,
క్షణాభక్షణమూర్చాల స్మరన్ విస్మయసేఽపి న. 93

ప.వి. మహాపరాకిణః- శ్రౌత ధర్మైక బల జీవినః-క్షణాభక్షణమూర్చాల-స్మరన్-విస్మయసే-అపి-న.

అర్థము : హే క్షణా భక్షణ మూర్ఛాల! క్షణ = కొంచెము సమయము, అభక్షణ = భుజింపక పోయినచో, మూర్ఛాల = మూర్ఛను బొందువాడా! శ్రౌత ధర్మైక బలజీవినః; శ్రౌత = శ్రుతులయందు ప్రతిపాదింపబడిన, ధర్మ = ఆచారమనెడి, ఏక = ముఖ్యమైన, బల = శక్తిచే, జీవినః = జీవించునట్టి, మహాపరాకిణః = పంద్రెండు దినములు మొదలు పెక్కు దినములు ఉపవాసములు చేయుటచే సాధ్యములగు "మహాపరాకము" అనెడి వ్రతమును ఆచరించునట్టి మహాత్ములను, స్మరన్ = స్మరించుచు అపి, న విస్మయసే = ఆశ్చర్యమును బొందవా? ధర్మబలము చేతనే జీవించునట్టి వైదికులు చిరకాలము భోజనము లేకపోయినను ధర్మముల ననుష్ఠించుటచే నేర్పడిన మనోబలమువలననే జీవించుచున్నారు. కాన ధర్మము కలదను విషయమున సందేహ మనవసరము.

సమాసములు :

మహాపరాకిణః- మహాంశ్చాసౌ పరాకశ్చ = మహాపరాకః, మహాపరాకః ఏషా మస్తీతి = మహాపరాకిణః, తాన్ = మహాపరాకిణః.

శ్రౌత ధర్మైక బలజీవినః- శ్రుతిషు అయం = శ్రౌతః, శ్రౌతశ్చాసౌ ధర్మశ్చ = శ్రౌతధర్మః, శ్రౌతధర్మ ఏవ = శ్రౌత ధర్మైకం, శ్రౌత ధర్మైకమేవ బలం = శ్రౌత ధర్మైక బలం, శ్రౌతధర్మైకబలేన జీవ న్తీతి = శ్రౌతధర్మైకబలజీవినః, తాన్ = శ్రౌత ధర్మైక బలజీవినః.

క్షణాభక్షణ మూర్ఛాలః- న భక్షణం = అభక్షణం, క్షణం అభక్షణం = క్షణాభక్షణం, క్షణాభక్షణేన మూర్ఛాం లాతీతి = క్షణాభక్షణ మూర్ఛాలః, తస్య సంబుద్ధిః = హే క్షణాభక్షణ మూర్ఛాల!

భావము :

వెనుక "అగ్నిహోత్రం త్రయీ" ఇత్యాదులచే అగ్నిహోత్రాది యాగములను చార్వాకుఁడు ఖండించెను. దానిని నిరాకరించుచున్నాడు. ఓయీ చార్వాకా! నీవు ప్రతిక్షణము భోజనము చేయుచునే యుండవలయును. అట్లు కానిచో నీవు ఆకలితో సొమ్మసిల్లి పోఁగలవు. అటువంటి నీవు పంద్రెండుదినములు

మొదలు నెలలు తరబడి ఉపవాసము చేయుచు మహాపరాకము మున్నగు వ్రతముల నాచరించుచు, భోజనము లేకపోయినను నావ్రతానుష్ఠానమువలని మనోబలము చేతనే జీవించుచున్న యావైదికధర్మపరులను స్మరించుచు నాశ్చర్యపడవా ఏమి? క్షణకాల మాహారము లేనిచో మూర్ఛనొందెడి నీవు నెలలకొలది యాహారములేక ధర్మాచరణపరులైన వైదికులను స్మరించినచో తప్పక యాశ్చర్యపడగలవని యర్థము. కాన ధర్మమున్నదను విషయమున సంశయముతో పని లేదు. ॥93॥

శ్లో. పుత్రేష్టిశ్యేనకారీరీముఖా దృష్టఫలా మఖాః,
న వః కిం ధర్మసన్దేహమన్దేహజయభానవః. 94

ప. వి. పుత్రేష్టిశ్యేనకారీరీముఖాః- దృష్టఫలాః- మఖాః-న-వః-కిం- ధర్మసన్దేహమన్దేహజయభానవః.

అర్థము:-(హే నాస్తికాః! ఓనాస్తికులారా!) పుత్రేష్టిశ్యేనకారీరీముఖాః, పుత్రేష్టి= పుత్రసాధనమైన యాగము, శ్యేన=శత్రుసంహారసాధనమైన యాగము, కారీరీ = వర్షసాధనమైన క్రతువు, ముఖాః = మొదలుగా గల్గినవి, దృష్టఫలాః=ప్రత్యక్షఫలములుగలిగిన, మఖాః=యాగములు, వః= మీయొక్క, ధర్మసందేహమన్దేహజయభానవః, ధర్మసందేహ = ధర్మ మున్నదా లేదా యను సందేహములనెడి, మన్దేహ = సూర్యుని రెండు సంధ్యలయందును మ్రింగుటకై వచ్చెడి మందేహులను రాక్షసులకు, జయభానవః=జయించుటయందు సూర్యులుగా, వః=మీకు, న కిం= కావా యేమి! తప్పక కాగలవని యర్థము.

సమాసములు :

పుత్రేష్టిశ్యేనకారీరీముఖాః - పుత్రేభ్యః ఇష్టిః=పుత్రేష్టిః, పుత్రేష్టిశ్చ శ్యేనశ్చ కారీరీ చ=పుత్రేష్టి శ్యేనకారీర్యః. పుత్రేష్టిశ్యేనకారీర్యః ముఖం యేషాం తే=పుత్రేష్టిశ్యేనకారీరీముఖాః.

దృష్టఫలాః - దృష్టం ఫలం యేషాం తే=దృష్టఫలాః.

ధర్మసందేహమన్దేహజయభానవః - ధర్మే సందేహాః=ధర్మసందేహాః, ధర్మసందేహా ఏవ మన్దేహాః = ధర్మసందేహమందేహాః, ధర్మసందేహ మందేహానాం జయః = ధర్మసందేహమందేహజయః, ధర్మసందేహ మందేహజయే భానవః=ధర్మసందేహమందేహజయభానవః.

భావము :

ఓ నాస్తికులారా! పుత్రకామేష్టి, శ్యేనయాగము, కారీరి మున్నగునవి, ప్రత్యక్షముగా ఫలములను ఒసంగుచున్నవి. పుత్రకామేష్టికి ఫలము పుత్రుడు. పుత్రుడులేనివాడు పుత్రునిబడయుట కీ యాగము జేసినచో, తప్పక పుత్రుని బడయగలడు. కాన దీనికి ఫలమయిన పుత్రుడు ప్రత్యక్షము. అట్లే శత్రు బాధగలవాడు శత్రుసంహారము గావించుటకు "శ్యేనే నాభిచరన్ యజేత" యను శ్రుతివిహితమగు శ్యేనయాగమును జేయవలయును. శ్యేనమనగా డేగ. "యథా వై శ్యేనో నిపత్య ఆదత్తే ఏవమయం ద్విషన్తం భ్రాతృవ్యం నిపత్య ఆదత్తే" యను శ్రుతివచనము ననుసరించి డేగ యేవిధముగా భూమికి దిగి కోడిపిల్లలు మున్నగువానినిఁ దన్నుకొని వెళ్ళిపోవునో అట్లే యీయాగముకూడా శత్రువును తన్నుకొని పోవునని యీయాగమునకు శ్యేనమని పేరు ఏర్పడినది. దీని ననుష్ఠింపగనే శత్రువు వశ్యుడై సంహరింపబడునుగాన దీనికి ఫలమును దృష్టమే. ఇట్లే వర్షములేనపుడు "కారీర్యా యజేత వృష్టికామః" యను శ్రుతి విహితమైన కారీరీష్టి ననుష్ఠించినచో వెంటనే వర్షమువచ్చుట ప్రత్యక్షమే. ఇట్లు పైయాగముల కన్నింటికిని ఫలములు ప్రత్యక్షములే. ఈవిధముగా ఫలములు ప్రత్యక్షములుగా నుండగా నట్టియాగములు మీసందేహములనెడి మందేహులను రాక్షసులకు సంహారకములగు సూర్యులు కావా? అనగా మీసందేహమును నివర్తింప లేవా? యని యర్థము. మందేహులను రాక్షసులు ఉభయసంధ్యలయందు సూర్యునితో యుద్ధమాడుటకు ప్రజాపతినిగూర్చి "రక్షాగ్ంసి హవా తపోఽతప్యన్త తాన్ ప్రజాపతి ర్వరేణోపామన్త్రయత, తాని వర మవృణీత్వాఽఽదిత్యో నో యోద్ధా ఇతి తాన్ప్రజాపతి రబ్రవీ ద్యోధయధ్వ మితి" ఇత్యాది శ్రుతివచనము ననుసరించి, తపస్సు గావించి వరమును బొందినట్లును, "తస్మా దుత్తిష్ఠగ్ంహవా తాని రక్షాగ్ం స్యాదిత్యం యోధయన్తి యావదస్త మన్వగాత్తాని హవా

ఏతాని రక్షాగ్ంసి గాయత్రియాఽభిమన్త్రితే నామ్భసా శామ్యన్తి తదుహ వా ఏతే బ్రహ్మవాదినః పూర్వాభిముఖాః సన్ధ్యాయాం గాయత్రియాఽభిమన్త్రితా అప ఉర్ధ్వం విక్షిపన్తి తా ఏతా ఆపో వజ్రీ భూత్వా తాని రక్షాగ్ంసి మన్దేహారుణే ద్వీపే ప్రక్షిపన్తి'॥ ఇత్యాదిగా వారు ఉదయించు సూర్యునితోఁడను,అస్తమించు సూర్యునితోఁడను యుద్ధమాడుదు రనియు, అట్టి రాక్షసులు గాయత్రీమంత్రముతో నభిమన్త్రింపబడిన యుదకముతో నణగిపోవుదురనియు, నందువల్లనే బ్రహ్మవాదులు తూర్పునకు మరలి సంధ్యాకాలమందు గాయత్రితో నభిమంత్రితములగు నుదకములను పైకి నర్ఘ్యముగా వెదజల్లుదురనియు నాయుదకములు వజ్రములై యారాక్షసులను మాందేహారుణద్వీపమునందు బడవేయుచున్నవనియు ననగా నిట్టి వజ్రముల సహకారముతో సూర్యు డారాక్షసులను నాద్వీపమునకు నెట్టివేయు చున్నాడనియు శ్రుతి చెప్పుచున్నది. కావుననే గాయత్రీమంత్రముతోఁ గూడిన యర్ఘ్యములు సంధ్యావందనకాలమందు పదలుచున్నారు. అట్లే "తిస్రః కోట్యోఽర్ధకోటీ చ మందేహా నామ రాక్షసాః, ఉదయన్తం సహస్రాంశు మభియుధ్యన్తి తే సదా॥ గాయత్ర్యా చాభిమన్త్ర్యార్ఘ్యజలం త్రిః సంధ్యయోః క్షిపేత్ తేన శామ్యన్తి తే దైత్యా వజ్రీభూతేన వారిణా'' అని యా మందేహులను రాక్షసులు మూడున్నర కోటి యున్నారనియు మూడుసంధ్యలయందును గాయత్రితో నభిమంత్రించి యర్ఘ్యమును జల్లినచో వారు శమింతురనియు పురాణవచనము. కాన గాయత్రీ మన్త్రముచే నభిమన్త్రించి యర్ఘ్యములను వదిలిన పిదపనే సూర్యు డుదయించుట వలన సూర్యుడే వారిని నాశము చేయుచున్నాడని చెప్పబడుచున్నది. ఆవిధముగనే పైన చెప్పబడిన యాగములు మీసందేహములను నివర్తింపచేయును గాత. దృష్టఫలములైన యాగములకు ఫల మెట్లు ప్రత్యక్షమో యట్లే యదృష్టఫలములగు యాగములకును ఫలము లవశ్యములుగా నుండునని యూహింపవచ్చును. కాన ధర్మవిషయమున ఫలసందేహ మనవసరమని యాశయము. ॥94॥

శ్లో. దండతాండవనైః కుర్వన్ స్ఫులింగాలింగితం నభః
నిర్మమేఽథ గిరా మూర్మి ర్భిన్నమర్మేవ ధర్మరాట్. 95

ప.వి. దణ్డతాణ్డవనైః- కుర్వన్ - స్ఫులింగాలింగితం- నభః- నిర్మమే- అథ- గిరాం- ఊర్మిః- భిన్నమర్మా- ఇవ- ధర్మరాట్.

అర్థము : అథ = పిదప అనగా అగ్నిదేవుడు మాట్లాడిన పిదప, ధర్మరాట్= ధర్మప్రభువైన యముఁడు, భిన్నమర్మా; భిన్న=చార్వాకుని వచనములచే భేదింపబడిన, మర్మా ఇవ=ప్రాణస్థానములు గల్గినవాడో యనునట్లున్న వాడై, దణ్డతాణ్డవనైః; దణ్డ=తనయాయుధమను దణ్డమును, తాణ్డవనైః = త్రిప్పుటములతో, నభః = ఆకాశమును, స్ఫులింగాలిఙ్గితం, స్ఫులిఙ్గ = నిప్పురవ్వలతో, ఆలింగితం=వ్యాప్తమైనదిగా, కుర్వన్= చేయుచు, గిరాం = వాక్కులయొక్క, ఊర్మీః = పరమ్పరలను, నిర్మమే = నిర్మించెను.

సమాసములు :

దణ్డతాణ్డవనైః - దణ్డస్య తాణ్డవనాని = దణ్డతాణ్డవనాని, తైః= దణ్డతాణ్డవనైః.

స్ఫులింగాలింగితం- స్ఫులిఙ్గైః ఆలిఙ్గితం=స్ఫులిఙ్గాలిఙ్గితం.

భిన్నమర్మా- భిన్నాని మర్మాణి యస్య సః=భిన్నమర్మా.

భావము :

అగ్నిదేవుడు మాట్లాడినపిదప యమధర్మరాజు నాస్తికవచనములతో భేదింపబడిన ప్రాణస్థానములు గలిగినవాడో యనునట్లు కనబడుచు, తన దండాయుధమును త్రిప్పుచు, దానినుండి వెల్వడు నిప్పురవ్వలతో నాకసము నంటించుచు వాక్పరమ్పరలను సృజించెను. అనగా సంభాషించెనని యర్థము. ॥95॥

శ్లో. తిష్ఠ! భో స్తిష్ఠ!కణ్ఠోష్ఠం కుణ్ఠయామి హఠాదహమ్,
అపష్ఠు పఠతః పాఠ్య మధిగోష్ఠి శఠస్య తే. 96

ప.వి. తిష్ఠ- భోః- తిష్ఠ- కణ్ఠోష్ఠం- కుణ్ఠయామి- హఠాత్- అహమ్ - అపష్ఠు- పఠతః- పాఠ్యమ్- అధిగోష్ఠి-శఠస్య- తే.

అర్థము : భోః! =ఓ పాపీ! తిష్ఠ తిష్ఠ=ఉండుము. ఉండుము అనగా క్షణకాలము ఓపిక పట్టుము. అధిగోష్ఠి = ఇంద్రాదుల సభయందు, అపష్ఠు=ప్రతి

కూలముగా, పాఠ్యం=పఠింపదగిన విషయమును, పఠతః=పఠించు చున్న, శఠస్య=దుష్టుడవైన, తే= నీ యొక్క, కంఠోష్ఠం; కణ్ఠ= కణ్ఠమును, ఓష్ఠ= పెదవులను, అహం=నేను హఠాత్=బలవన్తముగా కుణ్ఠయామి=కుంటుపరచుచున్నాను అనగా స్తంభింపచేయుచున్నాను.

సమాసములు :

కణ్ఠోష్ఠం- కణ్ఠశ్చ ఓష్ఠౌ చ=కణ్ఠోష్ఠమ్. తత్=కణ్ఠోష్ఠం.
అధిగోష్ఠి- గోష్ఠ్యాం=అధిగోష్ఠి
అపష్ఠ- అప్రతిష్ఠతీతి=అపష్ఠ

భావము :

ఓయి నాస్తికా! కొంచెము కాలము ఓపిక పట్టుము. ఇంద్రాదిదేవసభ యందు ప్రతికూలవాదమును గావించుచున్న దుష్టుడవైన నీయొక్క కంఠమును పెదవులను బలవంతముగా మాట్లాడనీయక కుంటుపరచగలను. ॥96॥

శ్లో. వేదై స్తద్ద్వేషిభి స్తద్వత్ స్థిరం మతశతైః కృతం,
పరం క స్తే పరం వాచా లోకం లోకాయత త్యజేత్. 97

ప.వి. వేదైః- తద్ద్వేషిభిః- తద్వత్- స్థిరం- మతశతైః- కృతం- పరం- కః- తే- పరం- వాచా- లోకం- లోకాయత- త్యజేత్.

అర్థము : లోకాయత-లోక = లోకములయందు, ఆయత=సుఖసాధ్యముగా నుండుటచే విస్తరించిన మతముగల యోనాస్తికా! లేదా,లోక =లోకముల యందు, ఆయత=నిర్బంధము లేనట్టి యనగా స్వేచ్ఛాచారముగల యోనాస్తికా! వేదైః=వేదములచే అనగా వేదములచే చెప్పబడిన, తద్ద్వేషిభిః=ఆ వేదములను ద్వేషించు బౌద్ధులు మున్నగు వారిచేతను, తద్వత్=ఆ విధముగనే వేదతుల్యములైన ఇతర సిద్ధాన్తములతో గూడిన వియునైన, మతశతైః=పెక్కు మతములచే, స్థిరం=స్థిరమైనదిగా, కృతం=చేయబడిన, పరం లోకం=స్వర్గాదిరూపమైన పరలోకమును,

పరం=కేవలము, తే=నీయొక్క, వాచా=మాటచే అనగా ననర్థక వచనముచే, కః=ఎవ్వడు, త్యజేత్=విడుచును. ఎవ్వడును విడువడు. నాస్తికులైన మీ సంఖ్య చాలా తక్కువ. కాబట్టి మీ వచనములు ప్రమాణములు కావు. చాలామంది ఆచరించిన మతమే ప్రమాణమైనదని యర్థము.

సమాసములు :

మతశతైః — మతానాం శతాని = మతశతాని, తైః=మతశతైః. లోకాయత-లోకేషు ఆయతం(మతం)యస్య సః=లోకాయతః తస్య= సంబుద్ధిః=హేలోకాయత లేదా.న యతః=అయతః, లోకేషు అయతః లోకాయతః,తస్య సంబుద్ధిః=హే లోకాయత !

భావము :

ఓయి లోకాయతా ! వేదములయందు జెప్పబడినవియు, వేదములను ద్వేషించు బౌద్ధాదులకు సంబంధించినవియు, తదితరులకు సంబంధించినవియు నగు పెక్కు మతములచే స్థాపించబడిన పరలోకమును నీప్రలాపములను విని యెవడు వదిలిపెట్టగలడు? అనగా నెవ్వడును వదిలిపెట్టడు. పెక్కుజను లాదరించిన మతమే ప్రామాణికముకాని కొద్దిమంది సమ్మతిగలిగిన నీమతము నెవ్వడు నమ్మగలడు? ॥97॥

శ్లో. అసజ్జ్ఞానాల్ప భూయిష్ఠపాన్థవై మత్య మేత్య యం,
లోకం ప్రయాసి పన్థానం పరలోకే న తం కుతః? 98

ప. వి. అసజ్జ్ఞానాల్ప !- భూయిష్ఠపాన్థవై మత్యమ్-ఏత్య-యం-లోకం-ప్రయాసి-పన్థానం-పరలోకే-న-తం-కుతః ?

అర్థము : అసజ్జ్ఞానాల్ప ! అసజ్జ్ఞాన=అసద్విషయకమగు జ్ఞానముచే ననగా సత్యదూరమగు విషయమును గ్రహించెడి బుద్ధిచే, అల్ప!=నీచుడా ! లోకే=

ఈ లోకమునందు,భూయిష్ఠపాన్థవైమత్యం;భూయిష్ఠ=అధికులైన,పాన్థ=పరలోకయాత్రికులయొక్క,వైమత్యం=త్రోవను గూర్చిన విషయమున విరోధమును, ఏత్య=పొంది, యనగా నందఱికిని సమ్మతమైన త్రోవను వదలిపెట్టి,యం=ఏ, పన్థానం=దుష్టమైన మార్గమును, ప్రయాసి=వెళ్ళుదువో,తం=ఆదుష్టమైనమార్గమును,పరలోకే=పరలోకమునందును, కుతః=ఎందువలన,న ప్రయాసి?=అనుసరించి వెళ్ళవు.ఇహలోకమందు పెక్కండ్రు పోయెడు మార్గమును వదలిపెట్టి యల్పసంఖ్యాకుల కభిమతమైన మార్గమునుఁ బట్టినపుడు, పరలోకమందును నట్లే చేయుము. ఆ విధముగా చేసి దానిఫలము ననుభవింపగలవని యర్థము.

సమాసములు :

అసజ్ఞానాల్ప-న సత్=అసత్, అసతః జ్ఞానం=అసజ్ఞానం, అసజ్ఞానేన అల్పః=అసజ్ఞానాల్పః,తస్య సమ్బుద్ధిః=హే అసజ్ఞానాల్ప.
భూయిష్ఠపాన్థవైమత్యం - పథి గచ్ఛన్తీతి=పాన్థాః, విమతస్య భావః వైమత్యం, భూయిష్ఠాశ్చ తే పాన్థాశ్చ=భూయిష్ఠపాన్థాః, భూయిష్ఠ పాన్థానాం వైమత్యం=భూయిష్ఠపాన్థవైమత్యం, తత్=భూయిష్ఠపాన్థ వైమత్యం.
పరలోకే-పరశ్చాసౌ లోకశ్చ=పరలోకః, తస్మిన్=పరలోకే.

భావము :

అసత్య విషయములనే గోచరించుకొనెడి జ్ఞానముచే క్షుద్రభావములు గల యోనాస్తికా ! ఈలోకమునందు పెక్కండ్రు జను లాదరించెడి మార్గమును వదలి యే దుష్టమార్గమును నీవు అనుసరింతువో పరలోకమునందును నట్టి మార్గమునే నీవేల యనుసరింపవు? అట్టి దుష్టమార్గమునుఁ బరలోకమునందనుసరించి దానికి దగిన శిక్ష ననుభవింపఁగలవని యాశయము. లేదా,ఆసజ్ఞానాల్ప భూయిష్ఠ యను పాఠము యొక్క స్థానమునందు ''సమజ్ఞానాల్పభూయిష్ఠ'' పాఠమును జెప్పుకొనినచో, లేదా ఒక్కయూరినిగూర్చి, ఒక్క విషయమును గూర్చి సమానమగు

జ్ఞానము గలవారిలో నల్పసంఖ్యాకులగు బాటసారులును నధికసంఖ్యాకులగు బాట సారులును జెప్పెడి విషయములు విరుద్ధములై, సరిపడకపోయినచో నధిక సంఖ్యా కులు జెప్పెడి విషయమునే వినెదవుగదా? కాశికిఁ ద్రోవ నడిగినపుడు అయిదారుగురు ఎడమ వైపును, నేబదిమంది కుడివైపునుఁ జూపినపుడు, పెక్కండ్రు జూపిన కుడివైపునకే నడువవలయునుగదా! నట్లే పరలోకవిషయమునందు నల్పసంఖ్యా కుల యభిప్రాయమును వీడి యధికసంఖ్యాకుల యభిప్రాయమునే పాటించుట న్యాయ్యముగదా! కాన బహువాదిసమ్మతమైన పరలోక మను ధర్మమును నీవు వ్యతిరేకించుట పాడిగాదు. కావున ''బహూనాం వచనం గ్రాహ్యం'' అను న్యాయము ననుసరించి నీవు పరలోకాదుల నవశ్య మంగీకరింపక తప్పదని యాశయము. ''తర్కా ప్రతిష్ఠయా'' ఇత్యాదిశ్లోకములచే నాస్తికుడు గావించిన వాదమున కిది సమాధానము. ॥98॥

శ్లో. స్వకన్యా మన్యసా త్కర్తుం విశ్వానుమతిదృశ్వనః,
లోకే పరత్ర లోకస్య కస్య న స్యాత్ దృఢం మనః. 99

ప. వి. స్వకన్యామ్-అన్యసాత్కర్తుం - విశ్వానుమతిదృశ్వనః- లోకే - పరత్ర- లోకస్య-కస్య-న-స్యాత్-దృఢం-మనః.

అర్థము : స్వకన్యాం=తన పుత్రికను, అన్యసాత్కర్తుం=మఱియొకని కిచ్చుటకు, విశ్వానుమతిదృశ్వనః=విశ్వ = అందఱియొక్క, అనుమతి= అనుజ్ఞను, దృశ్వనః=చూచుచున్న యనగా కోరుచున్నట్టి, కస్య = ఏ,లోకస్య=మనుజునకు,మనః=మనస్సు, పరత్ర లోకే=పరలోకవిషయమునందు, దృఢం=గట్టినమ్మకముకలదిగా, న స్యాత్=కాదు, తప్పక యగునని యర్థము.

సమాసములు :

స్వకన్యామ్ - స్వస్య కన్యా=స్వకన్యా, తాం=స్వకన్యాం.

అన్యసాత్కర్తుం - అన్యస్య అధీనా=అన్యసాత్, అన్యసాత్ కర్తుం= అన్యసాత్కర్తుం.

విశ్వానుమతిదృశ్వనః - విశ్వస్య అనుమతిః=విశ్వానుమతిః, విశ్వాను మతిం పశ్యతీతి=విశ్వానుమతిదృశ్వా, తస్య=విశ్వానుమతిదృశ్వనః.

భావము :

పురుషుడు తన పుత్రికను మరియొకని కిచ్చుటలో సర్వలోకసమ్మతి నపేక్షించుచున్నాడు. "బ్రాహ్మే వివాహే ఆహూయ దీయతే శక్త్యలఙ్కృతా, తజ్జః పునా త్యుభయతః పురుషా నేకవింశతిమ్. త్రీణ్యాహు రతిదానాని కన్యా పృథ్వీ సరస్వతీ" యని కన్యాదాత, సకలశాస్త్రముల సమ్మతినిఁ గోరును. యథా శక్తిగా నలఙ్కరింపబడిన కన్యను దానముచేయుట బ్రాహ్మవివాహము. ఈబ్రాహ్మ వివాహమునొందిన వధూవరులకుఁ గల్గిన పుత్రుడు తల్లిదండ్రులపార్శ్వములలో నిరువదితరములవారిని బవిత్రపఱచును. లోకమున భూదానము, కన్యాదానము, విద్యాదాన మను నీమూడును నన్నిదానములను మించినదానములుగా చెప్పబడు చున్నవి. ఈ విధముగా పరిశీలించి, కన్యాదానము చేయుపద్ధతి చిరకాలముగా ననువర్తించుచున్నది గదా! కాన నిట్లు కన్యాదానము చేయువానికి పరలోకమందు గట్టివిశ్వాసముండునుకదా! అట్లు కానిచో నతడు తన పుత్రికను మఱియొకని కీయక తాను పరిణయమాడవచ్చును కదా! కాని తన పుత్రికనుఁ దాను పరిణయ మాడుట సృష్టిలోనే లేదుగదా! కాన నిందువలన నాతని పరలోకవిశ్వాసము అచ్చటి నరకభీతి మున్నగునవి సిద్ధించుచున్నవి గదా! కాన నందఱు నాదరించుట వలన పరలోకాదు లంగీకరింపక తప్పదని యాశయము. ॥99॥

శ్లో. కస్మిన్నపి మతే సత్యే హతాః సర్వమతత్యజః,
తద్దృష్ట్యా వ్యర్థతామాత్ర మనర్థ స్తు న ధర్మజః. 100

ప.వి. కస్మిన్-అపి - మతే-సత్యే-హతాః - సర్వమతత్యజః-తద్దృష్ట్యా-వ్యర్థతా మాత్రమ్-అనర్థః-తు-న-ధర్మజః.

అర్థము:- కస్మిన్నపి=ఆస్తికమతములలో నేదైనను, మతే-కన్యాదానాదిరూప మగు పరలోకసాధనమైన ధర్మము, సత్యే సతి=సత్యమైనచో, ననగా ప్రమాణముగా నంగీకరింపబడినచో, సర్వమతత్యజః=అన్నిమతములలో

కొన్నింటికి విరోధ ముండుటవలన, నా యన్నిమతములను వదలుకొనిన (నాస్తికాః=నాస్తికులు), హతాః = నష్టులై అనగా పరలోకమునుండి భ్రష్టులై, స్యుః=ఉందురు. ఒకవేళ పరలోకమే యున్నచో నాస్తికులైన మీ రేమతమును నొప్పుకొననందువలన నట్టి పరలోకసుఖానుభవమునుం బొందలేక వంచితు లయ్యెద రని యర్థము. తద్దృష్ట్యా సకలములగు ఆస్తికమతములు అప్రమాణములనెడి దృష్టితో, వ్యర్థతామాత్రం = యాగాదులయొక్క యాచరణకు ఫలరాహిత్యము మాత్రమే యేర్పడును. ధర్మజః = అట్లనుష్ఠింపబడిన యాగములు మున్నగు ధర్మములచే నేర్పడిన, అనర్థస్తు=అనర్థమో యనగా అనిష్టమో, న=లేదు.

సమాసములు :

సర్వమతత్యజః - సర్వాణి చ తాని మతాని చ =సర్వమతాని, సర్వ మతాని త్యజ న్తీతి=సర్వమతత్యజః.
తద్దృష్ట్యా - తస్య దృష్టిః=తద్దృష్టిః, తయా =తద్దృష్ట్యా.
వ్యర్థతామాత్రం - విగతః అర్థః యస్మాత్ సః=వ్యర్థః, వ్యర్థస్య భావః=వ్యర్థతా, వ్యర్థతైవ=వ్యర్థతామాత్రం.
అనర్థః - న అర్థః=అనర్థః.
ధర్మజః - ధర్మాత్ జాయత ఇతి=ధర్మజః.

భావము :

పరలోకమే లేనందువలన పరలోకము నుద్దేశించి యాగాదిధర్మముల ననుష్ఠించుట లేనందువలన నాస్తికులకు సుఖము దక్కినది. ఆస్తికులకో, యాసుఖముగూడ దక్కదు. పరలోకవిషయముతో సందేహము గూడినది. కాన సందిగ్ధమైన ఫలము నుద్దేశించి యాగాద్యనుష్ఠానమునకు కేవలము పరిశ్రమయే ఫలమగుచున్నదని నాస్తికుడు శంకింపగా, సమాధాన మొసంగు చున్నారు. ఆస్తికమతములమధ్య ఏదియో యొకటి ప్రమాణముగా నంగీకరింప బడినచో పరస్పరవిరోధము లుండుటవలన ఆస్తికమతము లేవియు ప్రమాణములు కావని యామతము లన్నింటిని పరిత్యజించిన నాస్తికులు నష్టపడుచున్నారు.

ఒకవేళ పరలోకమే యున్నచో నది నాస్తికులకు లభ్యము కాదు. ఏలయనగా వారు పరలోకమే లేదని నిశ్చయముతో ఆస్తికమతములను విడనాడిరి. అందు వలన వారికి పరలోకసుఖప్రాప్తి లేనందువలన వారు వంచితులు కావలసి యున్నది. ఒకవేళ పరలోకమే లేనిచో ఆస్తికులకుమాత్రము యాగానుష్ఠానాదులు వ్యర్థము లగునేకాని మరియొక యనిష్ట మేమియు నేర్పడదుగదా? ఏలయనగా పరలోక మున్నదను విశ్వాసముతోడను ప్రామాణ్యబుద్ధితోడను కర్మానుష్ఠానమును ఆస్తికులు గావించిరి. ఒకవేళ లేనిచో కర్మానుష్ఠానముచే ననిష్ట మేర్పడదు. కాని ఫలరాహిత్యమే యేర్పడును. ఒకవేళ పరలోక మున్నచో దానిని బొందగల యవకాశము ఆస్తికున కుండుటవలన, నతని కేవిధమగు ననిష్టము సంభవింపదు. కాని నాస్తికునకు పరలోకప్రాప్తి లేకపోవుటవలన పరలోకభ్రంశరూపమగు ననిష్ట మేర్పడును. ఏలయనగా నతడు పరలోకసాధనములగు కర్మల ననుష్ఠింపడుగదా! ఇదియు నొకపక్షము నవలంబించి చెప్పుటయే కాని వస్తుస్థితిలో పరలోకసుఖములు ప్రామాణికములుగాన ఆస్తికులమతమే యనుసరణీయమని యాశయము. ॥100॥

శ్లో. క్వాపి సర్వై రవైమత్యాత్ పాతిత్యా దన్యథా క్వచిత్,
స్థాతవ్యం శ్రౌత ఏవ స్యా ద్ధర్మే శేషేఽపి తత్కృతే. 101

ప.వి. క్వ- అపి - సర్వైః - అవైమత్యాత్ - పాతిత్యాత్ - అన్యథా-క్వచిత్-స్థాతవ్యం-శ్రౌతే-ఏవ-స్యాత్-ధర్మే-శేషే-అపి-తత్కృతే.

అర్థము: క్వాపి=ఎచ్చటనైనను అనగా అహింసయందును కన్యాదానాది విషయమందును తదితరములగు కర్మలయందును అనగా నిట్టి వైదిక కర్మానుష్ఠాన విషయమునందును, అవైమత్యాత్=ఐకమత్య ముండుటవలన, తథా=ఆ విధముగనే, క్వచిత్=కొన్ని విషయములందు, అన్యథా=మరియొక విధముగా, నైకమత్యము లేకపోయినను, పాతిత్యాత్=వేద విహితములగు కర్మల నాచరింపకపోవుటవలనను, వేదనిషిద్ధములగు కర్మల నాచరించుటవలనను పాపభీతిచే, శేషేఽపి=నిత్య నైమిత్తికముల కంటె భిన్నమైన జ్యోతిష్టోమాదికమందును లేదా వేదవిహితములకంటె భిన్నమైన స్మృతి విహితమగు ధర్మమునందును, తత్కృతే=వేద

విహితమగు, శ్రౌతే ఏవ ధర్మే=శ్రౌత ధర్మమునందు అనగా వైదిక మతమునందు, సర్వైః=నాస్తికులందరిచేతను, స్థాతవ్యం=ఉండవలసి యున్నది. అనగా నదియే గ్రహింపదగి యున్నది. అనగా వేదవిహిత ములగు అహింసాదులను తదితరములను మీరును అనుష్ఠించుట వలనను, వేదనిషిద్ధములగు మాతృగమనాదులను తదితరములను మీరును వర్జిం చుటవలనను, నవ్విధముగనే శ్రుతి స్మృతులచే విధింపబడిన, తక్కిన విహిత నిషిద్ధములును శ్రౌతస్మార్తములుగా నుండుటవలననే వానిని గూడ మీరు ఆచరింపవలసి యుండును. అట్లే వేదవిహితములగు తక్కిన ధర్మములనుఁ గూడ మీరు తప్పక యాచరింపవలసి యున్నదని యర్థము.

సమాసములు :

వైమత్యాత్-విరుద్ధం మతం యస్య సః=విమతః, విమతస్య భావః= వైమత్యం, తస్మాత్=వైమత్యాత్.

పాతిత్యాత్-పతితస్య భావః=పాతిత్యం, తస్మాత్=పాతిత్యాత్.

తత్కృతే-తేన కృతః=తత్కృతః, తస్మిన్=తత్కృతే.

భావము :

నాస్తికుల కందరికిని యాస్తికులతోబాటు వేదవిహితములగు అహింస యందు, కన్యాదానాదులయందును, నైకమత్య ముండును. అట్లే వేదనిషిద్ధము లగు మాతృగమనాదుల విషయమందును నైకమత్యము గలదు. కావున తక్కిన శ్రుతి స్మృతి విహితములును, నా శ్రుతిస్మృతి నిషిద్ధములు నగు వానియందును ఆస్తికులతోబాటు నాస్తికులకును నైకమత్య ముండవలసియున్నది. వేదవిహిత ములును, వేదనిషిద్ధములును నగు కొన్నిటియందు నుభయులకు నైకమత్య మున్నపుడు తక్కిన వేదవిహిత నిషిద్ధకర్మలయం దైకమత్యము లేకపోవుట సముచితము గాదు. వేదవిహితములును వేదనిషిద్ధములు నగు వానియం దెట్లో అట్లే స్మృతిమూలకములగు విహితనిషిద్ధములయందును నట్లే వ్యవహరింప వలయును. తన్నిషిద్ధములైన కొన్ని కర్మల నాచరించినచో పాపభీతి యెట్లుండునో

మాతృగమనాదులు చేయుటవలనను పాపభీతి యెట్లు గలదో, అట్లే తక్కిన నిషిద్ధాచరణమునందును నాస్తికునకును పాపభీతి యుండవలయునుగదా! అట్లు కానిచో నాస్తికుడేం మాతృగమనాదులను చేయడు? కావుననే యాతనికిని నిషిద్ధకర్మాచరణముచే పాపము కలుగునని భీతి యున్నదని గ్రహింపవచ్చును. కావున వేదవిహితములును, వేదనిషిద్ధములును అగు కొన్ని కర్మలయం దైకమత్య మున్నపుడు ఆ దృష్టాన్తముతోడనే తక్కిన వేదవిహిత నిషిద్ధ కర్మలయందు నైకమత్య ముండక తప్పదని యాశయము. ॥101॥

శ్లో. బభాణ వరుణః క్రోధా దరుణః కరుణోజ్ఝితం,
కిం న ప్రచణ్డాత్ పాషణ్డపాశ! పాశాత్ బిభేషి నః. 102

ప.వి. బభాణ - వరుణః - క్రోధాత్ - అరుణః - కరుణోజ్ఝితం – కిం - న- ప్రచణ్డాత్- పాషణ్డపాశ- పాశాత్-బిభేషి-నః.

అర్థము : అథ = పిదప, వరుణః = వరుణుడు, క్రోధాత్ = కోపమువలన, అరుణః=ఎఱ్ఱనివాడై, కరుణోజ్ఝితం యథా=కరుణను వదలినట్లుగా, హే పాషణ్డపాశ=ఓయి నీచుడైన దేవదూషకా! ప్రచండాత్=తీవ్రమైన, నః=మాయొక్క, పాశాత్=పాశాయుధము నుండి, న బిభేషి కిం= భయపడవా యేమి?

సమాసములు :

కరుణోజ్ఝితం- కరుణా ఉజ్ఝితా యస్మిన్ కర్మణి తద్యథా భవతి తథా= కరుణోజ్ఝితం.
పాషణ్డపాశ - దుష్టః పాషణ్డః = పాషణ్డపాశః, తస్య సంబుద్ధిః = హే పాషణ్డపాశ!

భావము :

తరువాత వరుణదేవుడు కోపముతో నెఱ్ఱబారిన ముఖము గలవాడై కఠిన ముగా నాస్తికుని 'ఓయీ! నీచుడైన వేదదూషకా! మిక్కిలి తీవ్రమైన నా పాశా

యుధమువలన భయపడవా యేమి? నీచుడవైన నీయొక్క వాదములను మానుకొను'' మని యాశయము. ॥102॥

శ్లో. మానవాశక్యనిర్మాణా కూర్మాద్యఙ్కబిలా శిలా,
న శ్రద్ధాపయతే ముగ్ధా స్తీర్థికాధ్వని వః కథమ్. 103

ప.వి. మానవాశక్యనిర్మాణా- కూర్మాద్యఙ్కబిలా - శిలా- న- శ్రద్ధాపయతే- ముగ్ధాః- తీర్థికాధ్వని- వః- కథం?

అర్థము : హే ముగ్ధాః = ఓమూఢులైన నాస్తికులారా! మానవాశక్యనిర్మాణా, మానవ = మనుష్యులకు, అశక్య = నిర్మింపసాధ్యముకాని, నిర్మాణా = నిర్మాణము గలిగిన, కూర్మాద్యఙ్కబిలా = కూర్మ కూర్మావతారమందును, వరాహాద్యవతారములందు నున్న శ్రీ మహావిష్ణువుయొక్క అఙ్క = చిహ్నముల వంటి, బిలా = రంధ్రములు గలిగిన, శిలా = శాలిగ్రామపుశిల అనగా గండకీనదియం దుద్భవించిన శాలిగ్రామపు శిల, వః = మిమ్ములను, తీర్థికాధ్వని = వైదికమార్గమునందు, కథం = ఎట్లు, శ్రద్ధాపయతే = విశ్వాసమును గల్గింపదు? శాస్త్రోక్తములైన దేవతా చిహ్నములతోఁ గూడిన శాలిగ్రామశిలలు తప్పక మీకు నమ్మకమునుఁ గలిగింపగలవని యర్థము.

సమాసములు :

మానవాశక్యనిర్మాణా-న శక్యం = అశక్యం, మానవానాం అశక్యం = మానవాశక్యం, మానవాశక్యం నిర్మాణం యస్యాస్సా = మానవాశక్య నిర్మాణా.

కూర్మాద్యఙ్కబిలా - కూర్మః ఆదిః యేషాం తే = కూర్మాదయః, కూర్మాదీనాం అఙ్కాః = కూర్మాద్యఙ్కాః, కూర్మాద్యఙ్కాః బిలం యస్యాః సా = కూర్మాద్యఙ్కబిలా.

తీర్థికాధ్వని- తీర్థికానాం అధ్వా = తీర్థికాధ్వా, తస్మిన్ = తీర్థికాధ్వని.

భావము :

ఓ మూఢులారా! వైదికులు తమ తమ యిండ్లలో దేవతార్చనా పీఠముల యందు పంచాయతన పూజలు చేయుదురు. ఆ పంచాయతన పూజ శివునిమధ్య నుంచినచో శివపంచాయతన మనియు, విష్ణువును మధ్య నుంచినచో విష్ణుపంచా-యతన మనియు చెప్పబడుచుండును. ఈ పంచాయతనమం దుంచబడు దేవతలు శాలిగ్రామశిలారూపమున నుందురు. ఈ శాలిగ్రామశిలలు నేపాలదేశమున ప్రవహించు గండకీ నదియందు లభించును. ఈ శిలలోని చక్రాకారపు రంధ్రములు కూర్మవరాహాద్యాకారములతో గూడియుండును. దానిని బట్టి యా యాదేవతల పేర్లతో నవి ప్రసిద్ధి నొందియుండును. ఈ శాలిగ్రామశిలలను శిష్టుల సంప్రదాయము ననుసరించి తెలియనగును. ప్రకృతము ముఖ్యవిషయ మేమనగా గండకీనది యందు బుట్టి ప్రవాహవేగముతో దొరలి వచ్చెడి ఈ శిలలయందు కూర్మవరాహాద్యాకారములతో గూడిన చక్రాకారపు బిలచిహ్నము లెట్లేర్పడినవి? దీనిని మానవులు నిర్మింపలేరు గదా! కాన నివి దైవమహిమచేతనే యేర్పడియుండవలయును. కావున నిట్టిశిలలే మీకు వైదికమార్గమందు విశ్వాసమును దప్పక గల్గింపగలవని యాశయము. ॥103॥

శ్లో. శతక్రతూరుజాద్యాఖ్యా విఖ్యాతి ర్నాస్తికాః కథం?
ప్రశుతివృత్తాన్తసంవాదై ర్న వశ్చమదచీకరత్. 104

ప. వి. శతక్రతూరుజాద్యాఖ్యావిఖ్యాతిః- నాస్తికాః-కథం-ప్రశుతివృత్తాన్తసంవాదైః -న-వః-చమదచీకరత్.

అర్థము:- హే నాస్తికాః=ఓయి పరలోకములేదని వాదించెడి మూఢులారా! శతక్రతూరుజాద్యాఖ్యావిఖ్యాతిః, శతక్రతు = నూరుయాగములు జేసిన యింద్రుడు, ఊరుజ=శ్రీమహావిష్ణువుయొక్కతొడయందు బుట్టిన వైశ్యుడు, ఆది=మొదలుగా గల్గిన బ్రాహ్మణాదివర్ణములయొక్క, ఆఖ్యా= పేర్లయొక్క,విఖ్యాతిః=ప్రసిద్ధి, ప్రశుతివృత్తాన్తసంవాదైః, ప్రశుతి=వేదముల యందలి, వృత్తాన్త=సమాచారములతోటి, సంవాదైః=కలయికలచే, ననగా వేదములయందలి "శతాశ్వమేధకారీ ఇంద్రో భవతి!" "బ్రాహ్మ

ణోఽస్యముఖ మాసీత్'' అను వచనముతో సంవాదమునొంది యుండుట వలన, వః=మీకు, న చమదచీకరత్=ఆశ్చర్యము గల్గింపదా? వేదముల యందు జెప్పబడిన శతక్రతుత్వము బ్రాహ్మణాదివర్ణముల వ్యవహారములు, లోకవ్యవహారములతో సరిపడుటవలన వేదము నేల మీరు ప్రమాణము లని చెప్పరు?

సమాసములు :

శతక్రతూరుజాద్యాఖ్యావిఖ్యాతిః - శతం క్రతవః యస్య సః=శతక్రతుః, ఊరుభ్యాం జాయత ఇతి=ఊరుజః, శతక్రతుశ్చ ఊరుజశ్చ=శతక్రతూరుజౌ, శతక్రతూరుజౌ ఆదీ యేషాం తే = శతక్రతూరుజాదయః, శతక్రతూరుజాదీనాం ఆఖ్యాః = శతక్రతూరుజాద్యాఖ్యాః, శతక్రతూరు జాద్యాఖ్యానాం విఖ్యాతిః=శతక్రతూరుజాద్యాఖ్యావిఖ్యాతిః. *శ్రుతివృత్తాన్తసంవాదైః* - శ్రుతిషు వృత్తాన్తాః=శ్రుతివృత్తాన్తాః, శ్రుతి వృత్తాన్తైః సంవాదాః=శ్రుతివృత్తాన్తసంవాదాః, తైః=శ్రుతివృత్తాన్త సంవాదైః.

భావము :

ఓ నాస్తికులారా! ఇంద్రుడు నూరు యాగములను జేసినవాడు. వైశ్యుడు శ్రీ మహావిష్ణువుయొక్క తొడలనుండి జన్మించినవాడు. బ్రాహ్మణుడు ఆ విష్ణువు యొక్క ముఖమునుండి జన్మించినవాడు, ఇవి మున్నగునవి వేదములయందు జెప్పబడినవి. ఇవి లోకవ్యవహారమునకును సరిపోయి యున్నవి. కాన లోక విషయములన్నియు వైదికవిషయములతో నేకీభవించినవి. కాన మీరు వేదములు ప్రమాణములు కావని చెప్పుట సముచితము గాదు. ॥104॥

శ్లో. తత్తజ్జనకృతావేశాన్ గయాశ్రాద్ధాదియాచినః,
భూతా ననుభవన్తోఽపి కథం శ్రద్ధత్త న శ్రుతీః. 105

ప. వి. తత్తజ్జనకృతావేశాన్- గయాశ్రాద్ధాదియాచినః-భూతాన్- అనుభవన్తః- అపి-కథం-శ్రద్ధత్త-న-శ్రుతీః,

అర్థము:- తత్తజ్జనకృతావేశాన్—తత్తజ్జన=ఆయా జనులయందు, కృత= చేయబడిన, ఆవేశాన్=పూనికగలిగిన అనగా దేనినైనను యాచించుటకు నొకరియందుఁ బూనినటువంటి, గయాశ్రాద్ధాదియాచినః=తమ కేర్పడిన ప్రేతత్వము దొలగుటకై చేయవలసిన కర్మలను యాచించునట్టి, భూతాన్ = ప్రేతములను, అనుభవన్తోఽపి=ప్రత్యక్షముగా చూచు చున్నను, శ్రుతీః=వేదములను, కథం=ఎట్లు, న శ్రద్ధత్త=నమ్మరు.

సమాసములు :

తత్తజ్జనకృతావేశాన్ - తే చ తే చ జనాశ్చ=తత్తజ్జనాః, తత్తజ్జనేషు కృతః ఆవేశః యైః తే=తత్తజ్జనకృతావేశాః, తాన్=తత్తజ్జనకృతావే శాన్.

గయాశ్రాద్ధాదియాచినః - గయాయాం శ్రాద్ధాని = గయాశ్రాద్ధాని, గయాశ్రాద్ధాని ఆదిః యేషాం తాని=గయాశ్రాద్ధాదీని, గయాశ్రాద్ధాదీని యాచన్తీతి=గయాశ్రాద్ధాదియాచినః.

భావము :

వేదములు ముమ్మాటికి ప్రమాణములే. ఏలయనగా చనిపోయినవారికి కర్మాదిలోపములచే ప్రేతత్వము తొలగదు. అట్టు ప్రేతత్వము తొలగనివారికి లోకములు లేవు. కాన వారు జీవించియున్న జనులపై నావేశించి తమకుఁ బ్రేతత్వము తొలగి సద్గతి వచ్చుటకై గయాశ్రాద్ధాదులను జేయుడని యాచింతురు. ఇటువంటి విషయములు నాస్తికులైన మీకును ప్రత్యక్షములే. కాన దీని ననుసరించి వేదములయొక్క ప్రామాణ్యము నేల మీరు నమ్మరు ? తప్పక నమ్మవలసిన విషయము. ॥105॥

శ్లో. నామభ్రమాద్యమం నీతా నథ స్వతను మాగతాన్,
సంవాదవాదినో జీవాన్ వీక్ష్య మా త్యజత శ్రుతీః. 106

ప. వి. నామభ్రమాత్- యమం- నీతాన్- అథ- స్వతనుం-ఆగతాన్- సంవాద వాదినః-జీవాన్-వీక్ష్య-మా-త్యజత-శ్రుతీః.

అర్థము:- (కించ=మరియు) నామభ్రమాత్=పేరునందలి పోలికవలని భ్రమ వలన, యమం=యమధర్మరాజును, నీతాన్=పొందింపబడిన, అథ=భ్రాంతితొలగిన పిదప, స్వతనుం = తమ శరీరమును, ఆగతాన్=పొందిన, సంవాదవాదినః=వేదోక్తవిషయములతో సరిపడునట్లు యమలోకవిషయములనుఁ జెప్పునట్టి, జీవాన్ =ప్రాణులను, వీక్ష్య=చూచి, శ్రుతీః=వేదములను, మా త్యజత=వదలకుడు. కావున నిట్టి యుదాహరణములచే పరలోకవిశ్వాసమును, వేదములయందు విశ్వాసము నుంచుట సముచితము.

సమాసములు :

నామభ్రమాత్-నామను భ్రమః = నామభ్రమః, తస్మాత్ = నామభ్రమాత్.
స్వతనుం-స్వస్య తనుః=స్వతనుః, తాం=స్వతనుం.
సంవాదవాదినః- సంవాదం వదన్తీతి = సంవాదవాదినః, తాన్ = సంవాదవాదినః.

భావము :

మఱియు యమదూతలు యముని యాదేశము ననుసరించి భూలోకములోని జీవులను గొనిపోవుచుందురు. ఒకప్పుడు ఒకనినిఁ దెమ్మని పంపినపుడు పేరొక్కటిగా నున్నచో మరియొకనిని భ్రాంతితో గొనిపోవుట సంభవింపవచ్చును. అపుడు యము డాపొరబాటును గ్రహించి యావిధముగా దెచ్చిన జీవుని మఱల భూలోకమునకుఁ ద్రిప్పి పంపించి నిజమైన జీవుని తెప్పించుకొనును. అట్లు యమలోకము నుండి తిరిగి వచ్చి బ్రతికిన జీవులు చెప్పెడి విషయములు వేదోక్తములగు యమలోకాది విషయములకు సరిపోవుచున్నవి. కాన నిట్టి జీవులనుఁ గాంచి వేదములయందును పరలోకమందును విశ్వాసముంచుట యుక్తము. ॥106॥

శ్లో. సంరమ్భో ర్జమ్భజైత్రాదే స్తస్థ్యమానా ద్భలా ద్వలన్,
మూర్ధ్ని బద్ధాంజలి ర్దేవా నథైవం కశ్చి దూచివాన్. 107

ప. వి. సంరమ్భైః-జమ్భజైత్రాదేః- స్తభ్యమానాత్-బలాత్- వలన్-మూర్ధ్ని-బద్ధాంజలిః-దేవాన్-అథ-ఏవం-కశ్చిత్-ఊచివాన్.

అర్థము:- అథ = వరుణుడు మాట్లాడిన పిదప, జమ్భజైత్రాదేః = జమ్భాసురుని జయించిన యింద్రుడు మున్నగు దేవతలయొక్క, సంరమ్భైః = క్రోధములచే, స్తభ్యమానాత్ = ముందు నడచుటకు ప్రతిబంధింపఁబడిన, బలాత్ = కలిపురుషుని సైన్యమునుండి, వలన్ = వెలుపలికి వచ్చిన, కశ్చిత్ = ఒక దుష్టుఁడు, మూర్ధ్ని = తలయందు, బద్ధాంజలిస్సన్ = బద్ధ = కట్టబడిన, అంజలిస్సన్ = చేతుల జోడింపు గలవాడై, దేవాన్ = ఇంద్రాదులను గూర్చి, ఏవం = చెప్పబోవు ప్రకారముగా, ఊచివాన్ = పలికెను.

సమాసములు :

జమ్భజైత్రాదేః-జంభం జయతీతి = జంభజైత్రః, జంభజైత్రః ఆదిః యస్య సః = జమ్భజైత్రాదిః, తస్య = జంభజైత్రాదేః.
బద్ధాంజలిః-బద్ధః అంజలిః యేన సః = బద్ధాంజలిః.

భావము :

వరుణదేవుడు మాట్లాడిన పిదప ఇంద్రాదుల కోపముచే ముందు నడుచుటకు కాలాడని కలిసైన్యమునుండి వెలుపలికి వచ్చిన దుష్టు డొకడు తలపై చేతులను మోడ్చి దిగువ చెప్పబోవు ప్రకారముగా చెప్పఁదొడగెను. ॥107॥

శ్లో. నాపరాధీ పరాధీనో జనోఽయం నాకనాయకాః,
కాలస్యాహం కలే ర్వన్దీ తచ్చాటుచటులాననః. 108

ప. వి. న-అపరాధీ-పరాధీనః-జనః-అయం-నాకనాయకాః - కాలస్య - అహం-కలేః-వన్దీ-తచ్చాటుచటులాననః.

అర్థము:- హే నాకనాయకాః! = స్వర్గమునకు నాయకులైన ఓ దేవతలారా! అయం జనః = ఈ జనమైన నేను, పరాధీనః-పరతంత్రుడను, అతః =

ఇందుఁవలన, నాఽపరాధీ=దోషిని గాను, కలేః కాలస్య= కలియుగాధిష్ఠానదేవతకు, తచ్చాటు చటులాననః. తత్=ఆ కలిపురుషునికి, చాటు = ప్రియవచనములచే, చటుల = చంచలమైన యనగా చపలమైన, ఆననః = నోరుగల వాడనైన, వన్దీ = స్తుతిపాఠకుడను, ప్రభువు చిత్తమును రంజిల్ల జేయుటకై నేను వేదాదులను దూషించితిని కాని స్వయముగా నుద్దేశపూర్వకముగా దూషించలేదు. కాన నేను మీకు దండ్యుఁడను కానని యర్థము.

సమాసములు :

అపరాధీ-అపరాధః అస్యాస్తీతి=అపరాధీ.
పరాధీనః-పరస్య అధీనః=పరాధీనః.
నాకనాయకాః-నాకస్య నాయకాః=నాకనాయకాః.తేషాం సంబుద్ధిః= హే నాకనాయకాః.
తచ్చాటు చటులాననః - తస్య చాటూని = తచ్చాటూని, తచ్చాటుషు చపలం ఆననం యస్య సః=తచ్చాటు చటునాననః.

భావము :

ఓ స్వర్గ పాలకులారా ! ఆ కలిపురుషునకు నేను స్తుతిపాఠకుడ నగుట వలన పరాధీనుడను. కలియుగాధిదేవతయైన యాతనిని రంజింపజేయుటకై యాతనికి ప్రియవచనమును చెప్పుటయందు నా నోటికిఁ జాపల్యము. భృత్యుడు స్వామి చిత్తము ననుసరింపవలయును గదా ! కాన నేను దోషిని గాను. అతనిని రంజింపఁజేయుటకై వేదాదులను దూషించితిని గాని యుద్దేశపూర్వకముగా నేను వానిని జేయలేదు. కాన నన్ను మీరు క్షమింపుడు. నన్ను శిక్షింపకుడు. ॥108॥

శ్లో. ఇతి తస్మిన్ వదత్యేవ దేవాః స్యన్దన మన్దిరం,
కలి మాకలయాఞ్చక్రు ర్ద్వాపరం చాపరం పురః. 109

ప. వి. ఇతి-తస్మిన్-వదతి-ఏవ-దేవాః-స్యన్దన మందిరం - కలిం - ఆకలయాం చక్రుః-ద్వాపరం-చ-అపరం-పురః.

అర్థము : తస్మిన్=ఆ వంది, ఇతి=ఇట్లు, వదతి సత్యేవ=చెప్పగనే, దేవాః= ఇంద్రాదులు, స్యందనమందిరం, స్యన్దన = రథమునే, మందిరం = గృహముగా గలిగిన, అనగా రథమధ్యము నందున్న, కలిం = కలి యుగాధి దేవతను, అపరం=మఱియొకడైన, ద్వాపరం చ = ద్వాపర యుగాధిదేవతను, పురః=ఎదుట, ఆకలయాంచక్రుః=దర్శించిరి.

సమాసములు :

స్యన్దనమన్దిరం-స్యన్దనః మన్దిరం యస్య సః=స్యన్దనమన్దిరః, తం= స్యన్దనమన్దిరం.

భావము :

ఇవ్విధముగా కలియుగాధి దేవతయొక్క వంది మాట్లాడగనే ఇంద్రాది దేవతలు రథమధ్యమందున్న కలియుగాధిదేవతను, ద్వాపరయుగాధిదేవతను ఎదుట గాంచిరి. ॥109॥

శ్లో. సన్దద ర్శోన్నమద్గ్రీవః శ్రీబహుత్వకృతాద్భుతాన్,
తత్తత్పాపపరీత స్తాన్ నాకీయాన్ నారకీవ సః 110

ప. వి. సన్దదర్శ-ఉన్నమద్గ్రీవః-శ్రీబహుత్వకృతాద్భుతాన్ - తత్తత్పాపపరీతః- తాన్-నాకీయాన్-నారకీ-ఇవ-సః.

అర్థము: నారకీవ=నరకమందున్న జనమువలె, తత్తత్పాపపరీతః, తత్తత్పాప= బ్రహ్మహత్య మున్నగు వివిధ పాపములతో, పరీతః = చుట్టబడిన, సః= ఆ కలి, శ్రీబహుత్వకృతాద్భుతాన్, శ్రీబహుత్వ=సౌందర్యాతి శయముచే, కృత=కల్గింపబడిన, అద్భుతాన్=ఆశ్చర్యముగల్గిన, నాకీయాన్=స్వర్గవాసులగు. తాన్=ఆ ఇంద్రాదులను, ఉన్నమద్గ్రీవః= నిక్కబెట్టిన మెడగలవాడై, సందదర్శ=చూచెను.

సమాసములు :

ఉన్నమద్గ్రీవః - ఉన్నమన్తీ గ్రీవా యస్య సః = ఉన్నమద్గ్రీవః.
శ్రీబహుత్వాకృతాద్భుతాన్ - శ్రీణాం బహుత్వం = శ్రీబహుత్వం, శ్రీబహుత్వేన కృతం అద్భుతం యైస్తే = శ్రీబహుత్వకృతాద్భుతాః, తాన్ = శ్రీబహుత్వకృతాద్భుతాన్.
నాకీయాన్ - నాకస్య ఇమే = నాకీయాః, తాన్ = నాకీయాన్.
నారకీ - నరకః అస్య అస్తీతి = నారకీ.

భావము :

నరకమందలి జనమువలె బ్రహ్మహత్యాది వివిధ పాపములతో జుట్టబడిన యా కలి పురుషుడు సౌందర్యాతిశయముచే జనుల కాశ్చర్యము కలిగించుచున్న స్వర్గవాసులైన యా యింద్రాదులను జూచెను. ॥110॥

శ్లో. గురుప్రీడావలీఢః ప్రాగభూ న్నమితమస్తకః,
స త్రిశఙ్కురివాక్రాన్త స్తేజసైవ బిడౌజసః. 111

ప. వి. గురుప్రీడావలీఢః-ప్రాక్-అభూత్-నమితమస్తకః-సః-త్రిశఙ్కుః-ఇవ-ఆక్రాన్తః-తేజసా-ఏవ-బిడౌజసః.

అర్థము: సః = ఆకలి పురుషుడు, ప్రాక్ = తొలుత, అనగా చూచిన వెంటనే, గురుప్రీడావలీఢః, గురు = గొప్పదైన, ప్రీడా = సిగ్గుచే, అవలీఢః = గ్రహింపబడినవాడై (పశ్చాత్ = వెనుక) బిడౌజసః = దేవేంద్రునియొక్క, తేజసైవ = ప్రభావముచేతనే, ఆక్రాన్తస్సన్ = ఆక్రమింపబడినవాడగుచు, నమితమస్తకః = వంచబడిన తలగలిగిన, త్రిశంకురివ = స్వర్గమునుండి త్రోయబడిన త్రిశంకుడను సూర్యవంశపు రాజువలె, నమితమస్తకః = వంచబడిన తల కలవాడుగా, అభూత్ = ఆయెను.

సమాసములు :

గురుప్రీడావలీఢః - గుర్వీ చ సా ప్రీడా చ = గురుప్రీడా, గురుప్రీడయా అవలీఢః = గురుప్రీడావలీఢః.

నమితమస్తకః - నమితః మస్తకః యస్య సః=నమితమస్తకః.
బిడౌజసః - వేవేష్టీతి = బిట్, బిట్ ఓజః యస్య సః = బిడౌజాః, తస్య=బిడౌజసః.

భావము :

ఆ కలిపురుషుడు ఇంద్రాదులను జూడగనే తొలుత సిగ్గుతో గప్పబడిన వాడై పిదప నింద్రుని ప్రభావముచే నాతని ప్రభావము తిరస్కరింపఁబడగా, ఇంద్రుని ప్రభావముచే స్వర్గమునుండి భువికిఁ ద్రోయఁబడిన త్రిశఙ్కుడను సూర్య వంశపు రాజువలె వంచిన తలగలవాడుగా నాయెను. త్రిశంకుడను ఇక్ష్వాకు వంశపు రాజు మొదట తన గురువగు వసిష్ఠునిచే శపింపబడినవాడై చండాలు డాయెను. పిదప శరీరముతోనే స్వర్గమును బొందగోరి యజ్ఞమునుఁ జేసెను. దీనికి విశ్వామిత్రుని ఆచార్యునిఁ గావించుకొనెను. ఆ విశ్వామిత్రుని మంత్ర బలముచే తన శరీరముతోనే స్వర్గమునకు వెళ్ళెను. కాని చండాలుఁ డగుటవలన స్వర్గమున నుండుట కర్హత లేకపోవుటచే నింద్రుఁ డతనిని తలక్రిందులుగా భూమిపై త్రోయించె ననెడి మహాభారత కథ యిట ననుసంధేయము. ॥111॥

శ్లో. విముఖాన్ ద్రష్టు మప్యేనం జనఙ్గమ మివ ద్విజాన్,
ఏష మత్తః సహేలం తా నుపేత్య సమభాషత 112

ప. వి. విముఖాన్-ద్రష్టుమ్-అపి-ఏనం-జనఙ్గమమ్-ఇవ-ద్విజాన్-ఏషః-మత్తః-సహేలం-తాన్-ఉపేత్య-సమభాషత.

అర్థము: జనఙ్గమం=చండాలుని, ద్రష్టుమపి=చూచుటకును, విముఖాన్=ఇచ్ఛ లేక ముఖమును త్రిప్పుకొనిన, ద్విజానివ = బ్రాహ్మణులవలె, ఏనం=ఈ కలిని, ద్రష్టుమపి=చూచుటకును, విముఖాన్=విముఖులైన, తాన్=ఆ యింద్రాదులను, మత్తః=మదించినవాడైన, ఏషః=ఈ కలిపురుషుడు, సహేలం=నిర్లక్ష్యభావముతో, ఉపేత్య=పొంది, సమభాషత=సంభాషించెను.

సమాసములు:

జనఙ్గమం-జనం గచ్ఛతీతి=జనఙ్గమః, తం=జనంగమం.

భావము :

చండాలుని చూచుటకు కోరికలేక ద్విజు లేవిధముగా ముఖములను ద్రిప్పు కొందురో అట్లే యీ కలిపురుషుని జూచుటకును కోరికలేని యింద్రాదులు అతనిఁ జూడక తమ ముఖములను ద్రిప్పుకొనియుండగా మదాంధుఁడగు నీకలి పురుషుడు నిర్లక్ష్యభావముతో వారియొద్దకు జేరి మాట్లాడసాగెను.

శ్లో. స్వ స్తి వాస్తోష్పతే తుభ్యం శిఖిన్న స్తి న ఖిన్నతా !
సఖే ! కాల సుఖేనాసి? పాశహ స్త ముద స్తవ. 113

ప. వి. స్వ స్తి-వాస్తోష్పతే-తుభ్యం-శిఖిన్!-అ స్తి-న-ఖిన్నతా-సఖే-కాల-సుఖేన-అసి-పాశహ స్త-ముదః-తవ.

అర్థము: హే వాస్తోష్పతే!=ఓ యింద్రా ! తుభ్యం=నీకై , స్వ స్తి=శుభమేనా? హే శిఖిన్ =ఓ యగ్ని! ఖిన్నతా=కష్టము, నా స్తి=లేదుకదా? సఖే!=చెలికాడవైన, కాల=యమా ! సుఖేన=సుఖముతో, అసి=ఉన్నావా ? హే పాశహ స్త!=పాశాయుధము హ స్తమందు గల ఓ వరుణా ! తవ=నీకు, ముదః=సంతోషములేనా ?

సమాసములు:

వాస్తోష్పతే-వాస్తోః పతిః=వాస్తోష్పతిః,తస్య సంబుద్ధిః= హే వాస్తోష్పతే!
శిఖిన్-శిఖా అస్య అ స్తి ఇతి శిఖీ. తస్య సంబుద్ధిః, హే శిఖిన్ !
పాశహ స్త-పాశః హ స్తే యస్య సః=పాశహ స్తః, తస్య సంబుద్ధిః=హే పాశహ స్త !

భావము:

ఓ యింద్రా ! నీకు శుభమేనా ? ఓ యగ్నీ ! నీకు కష్టము లేదు గదా ? మిత్రుడవైన ఓ యముడా! నీవు సుఖముగా నున్నావా? పాశధారివైన ఓ వరుణా! నీకు సంతోషములే యున్నవిగదా ? యని కలిపురుషుడు సంభాషించెను.

శ్లో. స్వయంవరమహే భైమీ వరణాయ త్వరామహే,
తదస్మా ననుమన్యధ్వ మధ్వనే తత్ర ధావినే. 114

ప.వి. స్వయంవరమహే-భైమీవరణాయ - త్వరామహే-తత్-అస్మాన్ - అను మన్యధ్వం-అధ్వనే-తత్ర-ధావినే.

అర్థము: హే దేవాః = ఓదేవతలారా! స్వయంవరమహే = తానుగా భర్తను వరించెడి యుత్సవమునందు, భైమీవరణాయ=దమయన్తిని వరించుటకు, త్వరామహే=తొందరపడుచున్నాము. తత్=అందువలన, తత్ర=ఆ స్వయంవరము జరుగు ప్రదేశమునకు, ధావినే=వెళ్ళుచున్న, అధ్వనే= త్రోవకొఱకు, అస్మాన్=మమ్ములను, అనుమన్యధ్వం=అనుమతించుడు.

సమాసములు :

స్వయంవరమహే - స్వయం వ్రియతే అస్మి న్నితి = స్వయంవరః, స్వయంవర ఏవ మహః=స్వయంవరమహః,తస్మిన్=స్వయంవరమహే. భైమీవరణాయ—భీమస్య అపత్యం స్త్రీ=భైమీ. భైమ్యాః వరణం= భైమీవరణం. తస్మై=భైమీవరణాయ.

భావము:

ఓ దేవతలారా ! స్వయంవరమహోత్సవమున దమయన్తిని వరించుటకై వెళ్ళుచున్నాము. అందువలన ఆ ప్రదేశమునకు వెళ్ళెడు మార్గమునకు మీ రనుమతించుడు.

శ్లో. తేఽవజ్ఞాయ త మస్యోచ్చై రహఙ్కార మకారణమ్,
ఊచిరేఽతిచిరే ణైనం స్మిత్వా దృష్టముఖా మిథః. 115

ప.వి. తే-అవజ్ఞాయ—తం—అస్య-ఉచ్చైః- అహంకారమ్-ఊచిరే - అతిచిరేణ - ఏనం-స్మిత్వా-దృష్టముఖాః-మిథః.

అర్థము: తే=ఆ యింద్రాదులు, అస్య=ఈ కలియొక్క, తం=ముందు జెప్పిన, ఉచ్చైః=మిక్కుటమైన, అకారణం=కారణములేని, అహఙ్కారం=గర్వమును, అవజ్ఞాయ=లెక్కింపక, (కావుననే), అతిచిరేణ=మిక్కిలి యాలస్యముగా, మిథః=ఒండొరులు, దృష్టముఖాః=మోమునుఁ జూచుకొనినవారై, స్మిత్వా=నవ్వి, ఏనం=ఈ కలిని గూర్చి, ఊచిరే=పలికిరి.

సమాసములు :

అకారణం–అవిద్యమానం కారణం యస్య సః=అకారణః, తం=అకారణం.
దృష్ట ముఖాః-దృష్టం ముఖం యై స్తే=దృష్టముఖాః.

భావము:

ఆ యింద్రాదులు ఈ కలియొక్క అపూర్వపు మిక్కుటమగు నకారణమైన గర్వమును లెక్కింపలేదు. కావుననే యతనికి వెంటనే సమాధాన మీయక కొంత తడ వొనర్చి యనగా నీ మహాపాపి కెట్లు ఉత్తరమిత్తుమని యాలస్యము గావించి యొండొరుల మోమునుఁ జూచి నవ్వుకొనిరి. అనగా నీమూఢులు స్వయంవరవార్త నెత్తుచున్నారే, అది యెపుడో గడిచిపోయినది కదా! యను తలంపుతో నవ్వుకొనిరి. తర్వాత నిట్లు చెప్పఁదొడగిరి.

శ్లో. పున ర్వక్ష్యసి మా మైవం కథ ముద్వక్ష్యసే ను సః,
స్పృష్టవాన్ పరమేష్ఠీ యం నైష్ఠికబ్రహ్మచారిణమ్. 116

ప.వి. పునః-వక్ష్యసి-మా-మా-ఏవం-కథమ్-ఉద్వక్ష్యసే-ను-సః-స్పృష్టవాన్ - పరమేష్ఠీ-యం-నైష్ఠికబ్రహ్మచారిణమ్.

అర్థము: (హే కలే!=ఓ కలీ!) పునః=మఱల, ఏవం=ఈ విధముగా స్వయంవరమునకై వెళ్ళుచున్నానని, మా మా వక్ష్యసి=చెప్పకుము, చెప్పకుము. పరమేష్ఠీ=బ్రహ్మదేవుడు, యం=ఎవనిని, నైష్ఠికబ్రహ్మచారిణం=

యావజ్జీవము గురుశుశ్రూష చేయుచు వేదాధ్యయనపరుడై వివాహ మాడక యుండవలసిన బ్రహ్మచారిగా, సృష్టవాన్=సృజించెనో, సః= అట్టి నీవు, కథం=ఎట్లు, ఉద్వక్ష్యసే=వివాహమాడెదవు? ఈ విధ ముగనే కృతయుగాదులుకూడా నైష్ఠికబ్రహ్మచారులుగనే బ్రహ్మచే సృజి యింపబడినవి. కావున నీవు స్వయంవరమునుగూర్చి మాట్లాడరాదు. అందువలన నీనైష్ఠికబ్రహ్మచర్యమునకు భంగము వాటిల్లును కదా!

సమాసములు :

పరమేష్ఠీ- పరమే తిష్ఠతీతి=పరమేష్ఠీ.
నైష్ఠికబ్రహ్మచారిణే- నిష్ఠాపర్యంతం తిష్ఠతీతి=నైష్ఠికః, నైష్ఠికశ్చాసౌ బ్రహ్మచారీ చ నైష్ఠికబ్రహ్మచారీ, తం=నైష్ఠికబ్రహ్మచారిణం.

భావము :

ఓ కలీ! నీవు మరియొకసారి ఈ విధముగా చెప్పకుము. నిన్ను బ్రహ్మ నైష్ఠికబ్రహ్మచారిగా సృజించెను. కాన నీవెట్లు వివాహమాడెదవు? ఈ విధముగానే కృతయుగాదులనుకూడా బ్రహ్మ నైష్ఠికబ్రహ్మచారులుగనే సృజించెను. కావున నీవు స్వయంవరవార్త జెప్పకుము. దానిని జెప్పినచో నీనైష్ఠికబ్రహ్మచర్యమునకే భంగము వాటిల్లగలదు. ధర్మశాస్త్రములలో ఉపకుర్వాణుడనియు, నైష్ఠికుడనియు బ్రహ్మచారి యిఱుతెఱంగులు గల్గియున్నారు. ఉపకుర్వాణుడు బ్రహ్మచర్యము నందుండి వేదాధ్యయనాదులను గావించి స్నాతకుడై పరిణయమాడవచ్చును. నైష్ఠికుడు నిత్యము గురుసమీపమున వసించుచు, గురువుగారి కార్యములను చేయుచు వారి యవకాశములయందు వేదాధ్యయనాదులను జేయుచు, తన జీవిత మును గడపవలయునేకాని యాతనికి వివాహయోగ్యత లేదు.

శ్లో. ద్రోహిణం ద్రుహిణో వేత్తు త్వా మాకర్ణ్యావకీర్ణినమ్,
త్యజన్నై రపి వా ధాతుః సేతు ర్లంఘ్య స్త్వయా న కిమ్? 116

ప.వి. ద్రోహిణం-ద్రుహిణః-వేత్తు-త్వామ్-ఆకర్ణ్య-అవకీర్ణినం-త్యజన్నైః-అపి-వా-ధాతుః-సేతుః-లంఘ్యః-త్వయా-న-కిమ్.

అర్థము : వా = లేదా, త్వజ్జనైరపి = నీ భృత్యులైన కామక్రోధాదులచేతను, ధాతుః = బ్రహ్మయొక్క, సేతుః = మర్యాద యనగా నాజ్ఞ, లంఘ్యః = అతిక్రమింపసాధ్యము, సుతరాం = ఇంకను అధికముగా, త్వయా = వారికి నాయకుడవైన నీచేత, సః = ఆ మర్యాద, కిం న లంఘ్యః = అతిక్రమింప సాధ్యముకాదా? తప్పక సాధ్యము. ఎవని భృత్యులు సృష్టి కర్తయొక్క యాజ్ఞల నుల్లంఘించినపుడు, ఆ భృత్యులపై అధికారము వహించిన నాయకు డుల్లంఘించుట యింకను సులభమే కదా! కింతు = కాని, ద్రుహిణః = బ్రహ్మ, త్వాం = నిన్ను, అవకీర్ణినం = వ్రతభంగము నొందిన వానినిగా, ఆకర్ణ్య = విని, ద్రోహిణం = ఆజ్ఞను లంఘించిన వానినిగా, వేత్తు = తెలియనిమ్ము, అట్లు తెలుసుకొని యేమి చేయవలయునో దానిని చేయనిమ్ము.

సమాసములు :

ద్రోహిణం - ద్రుహ్యతీతి ద్రోహీ, తం = ద్రోహిణం.
అవకీర్ణినం - అవకీర్ణ మస్య అస్తీతి = అవకీర్ణీ, తం = అవకీర్ణినం.
త్వజ్జనైః - తవ జనాః = త్వజ్జనాః, తైః = త్వజ్జనైః.
లంఘ్యః - లంఘయితుం శక్యః = లఙ్ఘ్యః.

భావము :

లేదా నీకు భృత్యులైన కామక్రోధాదులచేతను బ్రహ్మయొక్క యాజ్ఞ యుల్లంఘింప సాధ్యముకాగా వారిపై నధికారము వహించు నీ కాపని ఇంకను సులభము. కాని బ్రహ్మ నిన్ను వ్రతభంగము నొందినవానినిగా విని తనయాజ్ఞ నుల్లంఘించినవానినిగా తెలిసికొని దానికై చేయవలసినది నీకు చేయునుగాత.

శ్లో. అతివృత్త స్స వృత్తాన్త స్త్రైలోక్యయువగర్వనుత్,
ఆగచ్ఛతా మపాదానం న స్వయంవర ఏవ నః. 118

ప.వి. అతివృత్తః-సః-వృత్తాన్తః-త్రైలోక్యయువగర్వనుత్-ఆగచ్ఛతామ్-అపాదానం-న-స్వయంవరః-ఏవ-నః.

అర్థము: (భవతు తావత్=అగునుగాత) త్రైలోక్యయువగర్వనుత్, త్రైలోక్య= మూడులోకములయందలి, యువ=యువకులయొక్క, గర్వ=అహంకారమును, నుత్=పోగొట్టునట్టి, అనగా దమయన్తి యువకుల నందరిని తిరస్కరించుటవలన అని యర్థము. సః=ఆ స్వయంవరము,అతివృత్తః= గడచిపోయినది, ఆగచ్ఛతాం=వచ్చుచున్న, నః=మాకు, సః= ఆ ప్రసిద్ధమైన, స్వయంవర ఏవ = స్వయంవరము జరిగిన స్థానమే, అపాదానం=మా రాకకు ప్రారంభ స్థలము. అనగా అక్కడనుండియే మేము బయలుదేరి వచ్చుచున్నామని యర్థము.

సమాసములు ;

త్రైలోక్య యువగర్వనుత్ - త్రిలోకా ఏవ త్రైలోక్యం, త్రైలోక్యే యువానః = త్రైలోక్యయువానః, త్రైలోక్యయూనాం గర్వః = త్రైలోక్యయువగర్వః, త్రైలోక్యయువగర్వం నుదతీతి = త్రైలోక్య యువగర్వనుత్.

భావము :

ఈ విషయము ఉండనిమ్ము. మూడులోకములయందలి యువకుల గర్వమును పోగొట్టునట్టి యా స్వయంవర ప్రసంగము గడిచిపోయినది. ఆ స్వయంవరమందు దమయన్తి మూడు లోకములయందలి యువకుల సౌందర్య గర్వము నణగగొట్టినది. ఆ స్వయంవరప్రదేశమే మేమందరము బయలుదేరినట్టి స్థలము.

శ్లో. నాగేషు సానురాగేషు పశ్యత్సు దివిషత్సు చ,
భూమిపాలం నలం భైమీ వరం సావవరత్ వరమ్. 119

ప. వి. నాగేషు - సానురాగేషు - పశ్యత్సు - దివిషత్సు - చ-భూమిపాలం-నలం-భైమీ-వరం-సా-అవవరత్-వరమ్.

అర్థము :-సానురాగేషు = అనురాగముతోగూడిన, నాగేషు=నాగకుమారులు, దివిషత్సు=దేవతలు, పశ్యత్సు సత్సు=చూచుచుండగా, సా=ఆ, భైమీ=దమయన్తి, వరం = నాగకుమారులు మున్నగువారికంటె శ్రేష్ఠుడైన, భూమిపాలం=చక్రవర్తియగు, నలం=నిషధరాజును, వరం=వరునిగా, అవవరత్=వరించినది.

సమాసములు :

సానురాగేషు - అనురాగేణ సహ వర్తన్త ఇతి=సానురాగాః, తేషు=సానురాగేషు.

భూమిపాలం-భూమిం పాలయతీతి=భూమిపాలః. తం=భూమిపాలం.

భావము :

ఆ దమయన్తి అనురాగముతో నాగకుమారులు, దేవతలు చూచుచుండగా వారి నందరిని గణింపక చక్రవర్తియైన నిషధ దేశపు రాజగు నలుని వరునిగా వరించినది ॥119॥

శ్లో. భుజగేశా నసద్వేశాన్ వానరా నితరాన్ నరాన్,
అమరాన్ పామరాన్ భైమీ నలం వేద గుణోజ్జ్వలమ్. 120

ప. వి. భుజగేశాన్ - అసద్వేశాన్ - వానరాన్ - ఇతరాన్ - నరాన్- అమరాన్-పామరాన్-భైమీ-నలం-వేద-గుణోజ్జ్వలమ్.

అర్థము :-భైమీ=దమయన్తి, భుజగేశాన్=వాసుకి మున్నగు మహానాగులను, అసద్వేశాన్=హీనవేషము గల వారినిగా అనగా విరూపులగుట వలన మనోహరముకాని రూపముగలవారుగను, ఇతరాన్ = నలునికంటె భిన్నులైన, నరాన్=నరులను, వానరాన్=చాపల్యము గుణహీనత్వము అను లోపముల వలన కోతులుగను, అమరాన్ = ఇంద్రాదులగు వేల్పులను, పామరాన్=నీచులుగను, వేద=తెలుసుకొనుచుండెనది, నలం చ=నలుని, గుణోజ్జ్వలం=గుణములచే ప్రకాశించువానినిగా, వేద=తెలుసుకొనినది,

సమాసములు :

భుజగేశాన్-భుజగానాం ఈశాః=భుజగేశాః, తాన్=భుజగేశాన్.
అసద్వేశాన్-న సన్=అసన్, అసన్ వేశః యేషాం తే=అసద్వేశాః, తాన్=అసద్వేశాన్.
గుణోజ్జ్వలం--గుణైః ఉజ్జ్వలః=గుణోజ్జ్వలః, తం=గుణోజ్జ్వలం.

భావము :

ఆ దమయన్తి స్వయంవర కాలమందు వాసుకి మున్నగు మహానాగులు మంచి యుడుపులు లేనందువలన కురూపులుగను, తక్కిన నరులను వానరులు గను దేవతలను పామరులుగను తెలుసుకొనినది. వారిలో నలుని మాత్రము గుణవంతునిగా తెలుసుకొనినది.

శ్లో. ఇతి శ్రుత్వా స రోషాన్ధః పరమ శ్చరమం యుగం,
జగన్నాశనిశారుద్రముద్ర స్తా నుక్తవా నదః. 121

ప. వి. ఇతి - శ్రుత్వా - సః-రోషాన్ధః-పరమః-చరమం-యుగం-జగన్నాశనిశా రుద్రముద్రః-తాన్-ఉక్తవాన్-అదః.

అర్థము :-ఇతి=ఈ విధముగా, శ్రుత్వా=విని, పరమః=ఉద్ధతి నొందిన, రోషాన్ధః=రోషముచే దృష్టిశక్తి లేనటువంటి అనగా మంచి చెడులను వివేచింప శక్తిలేనటువంటి, చరమం యుగం=కడపటి యుగమైన, సః=ఆ కలి పురుషుడు, జగన్నాశనిశారుద్రముద్రః, జగన్నాశ= మూడు లోకములను ధ్వంసముగావించు, నిశా=ప్రలయరాత్రి యందు, రుద్ర=సంహారకారకుడైన శివునియొక్క, ముద్ర=ఆకారము గలిగిన వా డగుచు, తాన్=ఆ ఇంద్రాదులను, అదః=చెప్పబోవు మాటను, ఉక్తవాన్=చెప్పెను.

సమాసములు :

రోషాన్ధః-రోషేణ అన్ధః=రోషాన్ధః.

జగన్నాశనిశారుద్రముద్రః-జగతాం నాశః=జగన్నాశః, జగన్నాశస్య నిశా, జగన్నాశనిశా, జగన్నాశనిశాయాం రుద్రః=జగన్నాశనిశా రుద్రః, జగన్నాశనిశారుద్రస్య ముద్రేవ ముద్రా యస్య సః=జగన్నాశనిశారుద్రముద్రః.

భావము :

ఈవిధముగా నింద్రుడు చెప్పిన మాటలను విని రెచ్చినవాడై రోషముచే వివేచనాశక్తి లేనటువంటి కలిపురుషుడు, మూడులోకములను సంహరింప నుద్యుక్తుడైన ప్రళయకాలరాత్రియందలి రుద్రుని భీకరాకారము గలవాడై యీ యింద్రాదులనుగూర్చి క్రింది విధముగా చెప్పఁ దొడగెను.

శ్లో. కయాఽపి క్రీడతు బ్రహ్మ దివ్యాః స్త్రీ ర్దీవ్యతు స్వయమ్,
కలిస్తు చరతు బ్రహ్మ ప్రైతు చాతిప్రియాయ వః. 122

ప. వి. కయా-అపి-క్రీడతు-బ్రహ్మ-దివ్యాః-స్త్రీః-దీవ్యతు-స్వయం-కలిః-తు-చరతు-బ్రహ్మ-ప్రైతు-చ-అతిప్రియాయ-వః.

అర్థము:- హే దేవాః=ఓదేవతలారా! బ్రహ్మ=బ్రహ్మ, కయాఽపి=సంగతింపదగని స్త్రీతో అనగా "ప్రజాపతి ర్వై స్వాం దుహితరం అన్వగాత్" అను శ్రుతి ననుసరించి సంగమింపఁదగని స్త్రీతో, క్రీడతు=రమింపవలయును, స్వయం=తాము, దివ్యాః=స్వర్గమందలి వేశ్యలను గలిసి, దీవ్యతు=క్రీడింపవలయును, కలిస్తు = కలిపురుషుడైన నేనో, వః=మీకు, అతిప్రియాయ=మిక్కిలిప్రియముఁ గొలుపుటకై, బ్రహ్మ చరతు = బ్రహ్మచర్యము నవలంబింపవలయును, ప్రైతు = మరణింపవలయును.

సమాసములు :

అతిప్రియాయ - అత్యన్తం ప్రియం = అతిప్రియం, తస్మై = అతిప్రియాయ.

భావము :

"పున ర్వ్యక్ష్యసి" ఇత్యాదిగా చెప్పబడిన రెండు శ్లోకములలోని విషయములకు దెప్పి పొడుచుచు నుత్తర మిచ్చుచున్నాడు. ఓ దేవతలారా ! సృష్టికర్త యగు బ్రహ్మ పొందగూడని తన కుమార్తెతో రమింపవచ్చును. మీరు రంభాదిదేవవేశ్యలతో సంగమింపవచ్చును. కాని మీకందరికిని ప్రీతి గల్పించుచు నేను మాత్రము నైష్ఠికబ్రహ్మచర్యము నాచరింపవలయును. తర్వాత చావవలయును అని కలిపురుషు డుత్తరమిచ్చెను.

శ్లో. చర్యేవ కతమేయం వః పరస్మై ధర్మదేశినామ్,
స్వయం తత్ కుర్వతాం సర్వం శ్రోతుం యత్ బిభితః శ్రుతీ.

ప.వి. చర్యా-ఇవ - కతమా - ఇయం-వః - పరస్మై - ధర్మదేశినాం - తత్ - కుర్వతాం-సర్వం-శ్రోతుం-యత్-బిభితః-శ్రుతీ.

అర్థము:-పరస్మై=ఇతరునికై, ధర్మదేశినాం=తన పుత్రికతో సంగమింపరాదు ఇత్యాదిగా ధర్మముల నుపదేశించుచు, స్వయం తు=తామో, యత్= ఏకార్యమును అనగా బ్రహ్మహత్యను, గురుస్త్రీగమనము మున్నగు వానిని, శ్రోతుం=వినుటకు, శ్రుతీ=రెండుచెవులుకూడా, బిభితః= భయపడుచున్నవో, తత్ సర్వం=ఆ బ్రహ్మహత్యా, పరస్త్రీగమనాదికము నంతటిని, కుర్వతాం=చేయుచున్న, వః=మీకు, ఇయం=ఈ, చర్యా నడవడిక లేదా రీతి, కతమేవ=ఎట్టిది? తాము మాత్ర మాచరింపక యితరులకు మాత్ర ముపదేశము చేయుచున్న మీ మాటలు వినదగినవి కావని యర్థము.

సమాసములు :

ధర్మదేశినాం - ధర్మం దిశ న్తీతి=ధర్మదేశినః, తేషాం=ధర్మదేశినాం.

భావము :

ఇతరులకు మాత్రము "తన పుత్రికతో సంగమము చేయరాదనియు బ్రహ్మహత్యను చేయరాదనియు" నుపదేశము గావించుచు తాము మాత్రము

చెవులతో వినుటకును భయపడుచున్న యా బ్రహ్మహత్యాదులను చేయుచున్న మీపద్ధతి యెట్టిది? అనగా నవాచ్యమైనదని యర్థము. మీరు ఆచరింపకపోయినను పరోపదేశమును మాత్రము గావింతురు. అవి వినదగినవికావు.

శ్లో. తత్ర స్వయంవరేఽలమ్భి భువః శ్రీర్నైషధేన సా,
జగతో హ్రీశ్చ యుష్మాభి ర్లాభ స్తుల్యాభ ఏవ వః. 124

ప.వి. తత్ర-స్వయంవరే- అలమ్భి-భువః-శ్రీః- నైషధేన-సా-జగతః-హ్రీః-చ-యుష్మాభిః-లాభః-తుల్యాభః-ఏవ-వః.

అర్థము:- హే దేవాః=ఓ దేవతలారా! తత్ర=ఆ, స్వయంవరే=దమయన్తీ స్వయంవరమునందు, భువః = భూలోకమునకు, శ్రీః=లక్ష్మియైన, సా=ఆదమయన్తి, నైషధేన = నలునిచే, అలమ్భి =పొందబడినది, యుష్మాభిశ్చ=మీచేతనో, జగతః=మూడులోకములకు, హ్రీః= సిగ్గు, అలమ్భి = పొందింపబడినది. అనగా మీరు చేసినపని, యన్ని లోకములకు లజ్జను కల్గించెడి అవమానము, వః = మీయొక్కయు, నలునియొక్కయు, లాభః=ఫలలాభము, తుల్యాభ ఏవ=సమానమైన రూపముగలిగినదే. అనగా శ్రీ హ్రీశబ్దములలో, శకా రహకారములను దొలగించినచో మిగిలిన ''రీ''కారము సమానమని యర్థము.

సమాసములు :

నైషధేన - నిషధానాం రాజా=నైషధః, తేన=నైషధేన.

భావము :

''అతివృత్త స్సవృత్తాన్తః''(17:118-120)ఇత్యాదిగా మూడు శ్లోకముల యందు జెప్పబడిన యంశములకు నుత్తర మీయబడుచున్నది. ఓ దేవతలారా! ఆ స్వయంవరమునందు భూలోకలక్ష్మియైన దమయన్తి నలునికి లభించినది. మూడు లోకములలోని సిగ్గు అంతయు మీకు లభించినది. కాన మీకు నలునకును లాభము సమానరూపమే. కాని శ్రీ హ్రీశబ్దములలోని శకారహకారములను తొలగించినచో ''రీ'' కారము సమానమే యగుచున్నది.

శ్లో. దూరా న్నః ప్రేక్ష్య యౌష్మాకీ యు క్తేయం వక్త్రవక్రణా,
లజ్జయై వాసమర్థానాం ముఖ మాస్మాక మీక్షితుమ్. 125

ప. వి. దూరాత్-నః-ప్రేక్ష్య-యౌష్మాకీ-యుక్తా-ఇయం-వక్త్రవక్రణా-లజ్జయా-ఇవ-అసమర్థానాం-ముఖమ్-ఆస్మాకమ్-ఈక్షితుమ్.

అర్థము : హే దేవాః=ఓ దేవతలారా, దూరాత్=దూర ప్రదేశమునుండి, నః=మమ్ములను, ప్రేక్ష్య=చూచి, యుష్మాకం=మీకు సంబంధించిన, ఇయం=ఈ, వక్త్రవక్రణా=ముఖమును వంకరగా బెట్టుట, లజ్జయైవ=దమయంతిచే వరించబడనందువలని సిగ్గుచేతనే యేర్పడినదై, అస్మాకం=మాకు సంబంధించిన, ముఖం = ముఖమును, ఈక్షితుం=చూచుటకు, అసమర్థానాం=అశక్తులైన, యుష్మాకం=మీకు, యుక్తా=తగినదే.

సమాసములు :

యౌష్మాకీ-యుష్మాక మిదం=యౌష్మాకీ.
వక్త్రవక్రణా-వక్త్రాణాం వక్రణా=వక్త్రవక్రణా.
అసమర్థానాం-న సమర్థాః=అసమర్థాః, తేషాం=అసమర్థానాం.
ఆస్మాకం-అస్మాక మిదం=ఆస్మాకం, తత్=ఆస్మాకం.

భావము :

ఓ దేవతలారా! దూరమునుండి మిమ్ములను చూచి యీ మీ ముఖముల యందలి వంకరతనము మిమ్ములను దమయన్తి వరింపనందువలన నేర్పడినదిగా తెలుసుకొంటిమి. అందువలననే మీరు మా ముఖములను జూడ జాలకపోవుట తగినదే.

శ్లో. స్థితం భవద్భిః పశ్యద్భిః కథం భో స్తదసాంప్రతం
నిర్దగ్ధా దుర్విదగ్ధా కిం సా దృశా న జ్వలత్రుధా. 126

ప.వి. స్థితం-భవద్భిః-పశ్యద్భిః-కథం-భోః-తత్ - అసాం౹ప్రతం-నిర్దగ్ధా-దుర్వి దగ్ధా-కిం-సా-దృశా-న-జ్వలత్క్రుధా.

అర్థము : భో దేవాః=ఓదేవతలారా!, పశ్యద్భిః=నలుని దమయన్తి వరించుటను చూచుచున్న, భవద్భిః=మీచే, కథం=ఎట్లు, స్థితం = ఉదాసీనముగా నుండుట (ఏర్పడినది), తత్ = ఆ యుదాసీనత, అసాంప్రతం = తగదు, దుర్విదగ్ధా=వినయము లేనటువంటి, సా=ఆ దమయన్తి, జ్వల త్క్రుధా=కోపముచే జ్వలించు, దృశా=దృష్టిచే, కిం=ఏల, న దగ్ధా =దహింపబడలేదు, తప్పక దహింపదగినది.

సమాసములు :

అసాంప్రతం—న సాంప్రతం=అసాంప్రతం.
జ్వలత్క్రుధా-జ్వలన్తీ క్రుత్ యస్యాః సా=జ్వలత్క్రుత్, తయా= జ్వలత్క్రుధా.

భావము :

ఓ దేవతలారా! దమయన్తి నలుని వరించుటను చూచుచున్న మీరెట్లు ఊరకయుంటిరి ? అట్లు మీరు ఊరకయుండుట తగినది కాదు. వినయములేని యా దమయన్తిని కోపముచే మండెడి దృష్టితో మీరేల దహింపలేదు ? అట్లు దహించుట యుచితము.

శ్లో. మహావంశా ననాదృత్య మహాన్త మభిలాషుకా,
స్వీచకార కథఙ్కార మహో సా తరలం నలమ్. 127

ప.వి. మహావంశాన్-అనాదృత్య-మహాన్తం-అభిలాషుకా-స్వీచకార-కథఙ్కారం-అహో !-సా-తరలం-నలం.

అర్థము : మహాన్తం=శ్రేష్ఠుడైన వరుని, అభిలాషుకా=కోరుచున్న, సా= ఆ దమయన్తి, మహావంశాన్=గొప్ప వంశమును, సర్వలోకముల చేతను

వరింపదగిన కశ్యప ప్రజాపతి పుత్రులగు మిమ్ములను, అనాదృత్య= గణింపక, తరలం=చపలుడైన, నలం=నలుడను రాజును (నలమను గడ్డిపోచను), కథఙ్కారం=ఎట్లు, స్వీచకార=స్వీకరించినది, అహో! =ఆశ్చర్యము. గొప్ప నదీ ప్రవాహమున వంశమనగా వెదురనెడి పట్టుగట్టను వదిలి నలమనెడి గడ్డిపోచను పట్టుకొనుట ఎంత నవ్వుబాటో అట్లే నలుని వరించుటయు నవ్వుబాటైనదని యర్థము.

సమాసములు :

మహావంశాన్-మహాన్ వంశః యేషాం తే = మహావంశాః, తాన్= మహావంశాన్, లేదా మహాన్తశ్చ తే వంశాశ్చ=మహావంశాః, తాన్= మహావంశాన్.

భావము :

గొప్పవరుని యభిలషించుచున్న యా దమయన్తి సర్వలోకములయందును శ్రేష్ఠులైన కశ్యపప్రజాపతి పుత్రులైన మిమ్ములను (గొప్ప వెదుళ్ళను) నిరాకరించి చపలుడైన నలుని (నలమను గడ్డిపోచను) ఎట్లు వరించెను? ఆశ్చర్యము. ప్రబలమైన నదీ ప్రవాహ వేగముచే కొనిపోబడుచున్నవానికి వెదురనెడి పట్టుగట్టను వీడి గడ్డిపోచను పట్టుగా చేసుకొనుట ఎంత నవ్వుబాటో అట్లే దమయన్తికి మహావంశమున బుట్టినవారిని వదిలి నలునివంటి వానిని వరించుటయు నంత నవ్వుబాటైన దనియు యాశయము.

శ్లో. భవాదృశై ర్దిశామీశై ర్మృగ్యమాణాం మృగేక్షణాం,
స్వీకుర్వాణః కథం సోఢః కృతరీఢ స్తృణం నలః. 128

ప.వి. భవాదృశైః-దిశామ్-ఈశైః-మృగ్యమాణాం-మృగేక్షణాం-స్వీకుర్వాణః -కథం-సోఢః-కృతరీఢః-తృణం-నలః.

అర్థము: భవాదృశైః=మీవంటి, దిశాం ఈశైః=దిక్పాలురచే, మృగ్యమాణాం= అన్వేషింపబడుచున్న, మృగేక్షణాం=జింక కన్నులవంటి కన్నులు కలి

గిన దమయన్తిని, స్వీకుర్వాణః=స్వీకరించుచున్న (కావుననే), కృత రీఢః=మీవంటి వారికి చేయబడిన అవమానము గలిగిన, తృణం= గడ్డిపోచకు సమానుడైన, నలః=నలుడు, కథం = ఎట్లు, సోఢః= ఓర్వబడినాడు? గొప్పవాడు అవమానము సహింపరాదు.

సమాసములు:

మృగేక్షణాం-మృగస్య ఈక్షణే ఇవ ఈక్షణే యస్యాః సా=మృగేక్షణా, తాం=మృగేక్షణాం.

కృతరీఢః-కృతా రీఢా యేన సః=కృతరీఢః.

భావము:

మీ వంటి దిక్పాలురు కోరుచున్నట్టి యాలేడిగంటియగు దమయన్తిని స్వీకరించుచు మీ కవమానము గావించిన గడ్డిపోచతో సమానుడైన యానలుడు ఏ విధముగా మీచే సహింపబడెను? గొప్పవారు అవమానమును సహింపరాదు.

శ్లో. దారుణః కూట మాశ్రిత్య శిఖీ సాక్షీ భవన్నపి,
నావహత్ కిం తదుద్వాహే కూటసాక్షిక్రియా మయమ్. 129

ప.వి. దారుణః-కూటం-ఆశ్రిత్య-శిఖీ-సాక్షీభవన్ - అపి - న - అవహత్-కిం - తదుద్వాహే-కూటసాక్షిక్రియాం-అయమ్.

అర్థము: అయం=ఈ యెదుటనున్న, శిఖీ=అగ్ని, దారుణః=కట్టెయొక్క, కూటం = సమూహమును, ఆశ్రిత్య = ఆశ్రయించి (పక్షాంతరమున) దారుణః = పాపకార్యమును చేయుటవలన క్రూరకృత్యములు గల్గిన పురుషుడు, కూటం=కపటమును, (ఆశ్రిత్య=పొంది,) సాక్షీభవన్నపి= ప్రత్యక్షముగా చూచినవాడైనను, అనగా నగ్నిసాక్షికమగు వివాహము నందును వ్యవహారమునందును సాక్షియగుచున్నను, తదుద్వాహే, తత్= ఆ దమయన్తీనలుల యొక్క, ఉద్వాహే=వివాహమునందు, కూటసాక్షి

క్రియాం=అసత్యపుసాక్షియొక్క, క్రియాం=కార్యమును, అనగా నలుడు దమయంతిని పెండ్లియాడలేదు. మఱియొకడు పెండ్లియాడెను అని యసత్య కథనమును, కిం= ఏల, నావహత్=వహించలేదు. అగ్ని యావిధముగా నసత్య సాక్షిత్వమును వహించినచో, మీకు దమయన్తి లభింపగలదు. అసత్యసాక్షి ఒకరివస్తువును మరియొకరి కిప్పించగల దని యర్థము.

సమాసములు:

సాక్షీభవన్- అసాక్షీ సాక్షీ సమ్పద్యమానః భవన్ = సాక్షీభవన్. తదుద్వాహే-తయోః ఉద్వాహః=తదుద్వాహః తస్మిన్=తదుద్వాహే. కూటసాక్షిక్రియాం-కూటశ్చాసౌ సాక్షీ చ=కూటసాక్షీ, కూటసాక్షిణః క్రియా=కూటసాక్షిక్రియా, తాం=కూటసాక్షిక్రియాం.

భావము:

ఈయెదుటనున్న యగ్ని కట్టెలరాశి నాశ్రయించి వివాహమున జ్వలించుచు సాక్షి యగును. అట్లే క్రూరకృత్యములు గలవాడై కపటము నాశ్రయించి సాక్షియగును. ఇట్లు అగ్నిసాక్షికమైన వివాహమందును, వ్యవహారమందును సాక్షియైనను, ఆ దమయన్తీనలుల వివాహమందు అసత్యపుసాక్షియొక్క క్రియను అనగా నలుడు దమయంతిని పరిణయ మాడలేదు. మరియొకడే యామెను పరిణయమాడెను అని ఎందుకు చెప్పలేదు? అగ్ని ఈ విధముగా నసత్య సాక్ష్యమును చెప్పినచో మీకు దమయన్తి లభ్యము కాగలదు. ఏలయనగా కూటసాక్షి ఒరుల సొమ్మును మరియొకరి సొమ్మునుగా జేయగలడు కాన దమయన్తిని మీకు లభింపజేయగలడు.

శ్లో. అహో మహస్సహాయానాం సమ్భూతా భవతామపి,
క్షమైవాస్మై కలఙ్కాయ దేవస్యేవాఽమృతద్యుతేః 130

ప.వి. అహో - మహస్సహాయానాం-సమ్భూతా - భవతామ్-అపి-క్షమా-ఏవ-అస్మై-కలఙ్కాయ-దేవస్య-ఇవ-అమృతద్యుతేః.

అర్థము: హే దేవాః = ఓ దేవతలారా! మహస్సహాయానామపి = తేజస్సుతో గూడినవారైనను, భవతాం = మీకు, అమృతద్యుతేః = అమృతకిరణుడైన, దేవస్య ఇవ = చంద్రునకువలె, క్షమైవ = ఓర్పే, పక్షాన్తరమున, క్షమైవ = భూమియే, అస్మై = ఈ, కలఙ్కాయ = అపయశస్సునకై అనగా నింద్రాదిదేవత లున్నను దమయన్తి నలునే వరించిన దను నపయశమునకై, పక్షాంతరమున, కలఙ్కాయ = నల్లని వన్నెగల గుర్తునకై, సమ్భూతా = ఏర్పడినది, అహో = కష్టము, చంద్రుని యందలి నలుపు వన్నె భూమియొక్క నీడయని కొందరు చెప్పుదురు.

సమాసములు:

మహస్సహాయానాం - మహః సహాయః యేషాం తే = మహస్సహాయాః, తేషాం = మహస్సహాయానాం.

భావము:

ఓ దేవతలారా! మీరెంత తేజోవంతులైనను నమృతకిరణుడైన చంద్రునకు క్షమ (భూమి) ఎట్లు కళంకమైనదో అట్లే మీయందలి క్షమ (ఓర్పు) మీ యపయశమునకు కారణమైనది. అనగా చంద్రునియందలి నలుపు వన్నె భూమియొక్క నీడయని యందురు. కావున చంద్రునియందు క్షమ (భూమి) యతనికి కళంకమైనది. అట్లే మీయందలి క్షమ యనగా ఓర్పు మీయొక్క యపయశస్సునకు కారణమైనది. తేజోవంతులైన మీరు ఓర్పు వహించుటవలననే దమయంతి మిమ్ములను లెక్కింపక నలుని వరించినది. ఓర్పు గుణమేయైనను నొక సమయమందు నోర్పును చూపించినచో స్త్రీలు సైతము లెక్కింపరని యాశయము.

శ్లో. సా వవ్రే యం సముత్సృజ్య మహ్యా మీర్ష్యాజుషః స్థ కిమ్,
బ్రూతాఽఽగసన్ధ్మన స్తస్మా చ్ఛద్మనాఽద్యాఽఽచ్ఛినద్మి తామ్.

ప. వి. సా-వవ్రే-యం-సముత్సృజ్య-మహ్యం-ఈర్ష్యాజుషః-స్థ-కిం - బ్రూత-ఆగసద్మనః-తస్మాత్-ఛద్మనా-అద్య-ఆచ్ఛినద్మి-తామ్.

అర్థము: హే దేవాః!= ఓ దేవతలారా! సా=ఆ దమయన్తి, యం-ఏ నలుని, వ్రవే=భర్తగా వరించెనో, తం=ఆ యపరాధియగు నలుని, ఉత్సృజ్య= వదిలి, కిం=ఏల, మహ్యం=నన్నుగూర్చి, ఈర్ష్యాజుషః స్థ=అసూయను వహించినవారుగా ఉన్నారు? బ్రూత=చెప్పుడు. (అస్తు తావత్= ఇది యట్లుఁడుగాత) ఆగస్సద్మనః, ఆగః=నేరమునకు, సద్మనః= స్థానమైన, తస్మాత్=ఆ నలునినుండి, అద్య=ఈ దినమే, తాం= ఆ దమయంతిని, ఛద్మనా=కపటముతో, ఆచ్ఛినద్మి=అపహరింతును.

సమాసములు :

ఈర్ష్యాజుషః - ఈర్ష్యాం జుషన్తీతి=ఈర్ష్యాజుషః.
ఆగస్సద్మనః- ఆగసః సద్మ=ఆగస్సద్మ, తస్మాత్=ఆగస్సద్మనః.

భావము :

ఓ దేవతలారా! ఆ దమయన్తిచే వరింపబడిన నలుని వదలి నాయెడ మీరేల యసూయ వహించెదరు? చెప్పుడు? ఇది యుండుగాత. అపరాధము గావించిన యా నలునినుండి యా దమయన్తిని ఈ దినమే నేను కొనితెత్తును.

శ్లో. యతధ్వం సహకర్తుం మాం పాంచాలీ పాణ్డవై రివ,
సాఽపి పంచభి రస్మాభిః సంవిభజ్యైవ భుజ్యతామ్. 132

ప. వి. యతధ్వం-సహకర్తుం - మాం-పాంచాలీ - పాండవైః - ఇవ-సా - అపి- పంచభిః-అస్మాభిః-సంవిభజ్య-ఏవ-భుజ్యతామ్.

అర్థము: (తతశ్చ=కపటముతో దమయన్తిని గొనితెచ్చిన తరువాత) పాంచాలీ= ద్రౌపది, పాండవై రివ=ధర్మరాజాదులగు నైదుగురిచేత నెట్లో యట్లు, సాఽపి=ఆ దమయన్తియు, పంచభిః=అయిదుగురైన, అస్మాభిః= మనచే, సంవిభజ్య=పంచుకొనఁబడి, అనగా వేఱువేఱు సముదాయము లేర్పఱచుకొని, భుజ్యతామ్=అనుభవింపఁబడుగాత (అతః=ఇందు వలన) మాం=నన్ను, సహకర్తుం = దమయన్తిని గొనితెచ్చుటలో సహకార మొనర్చుటకు, యతధ్వం=ప్రయత్నింపుడు. దమయన్తిని గొనితెచ్చుటకు నాకు ననుమతి యొసంగు డని యర్థము.

భావము :

నేను ఆ విధముగా దమయన్తిని గపటముతో గొనితెచ్చిన పిదప, పాండవులైదుగురును ద్రౌపదిని బంచుకొని యనుభవించిన విధముగా మన మా దమయన్తిని బంచుకొని వేర్వేరు సమయముల నేర్పఱచుకొని యనుభవింతము. కాన మీరా దమయన్తిని గొనితెచ్చు విషయమున సహకార మొసంగుచు నా కనుమతి యొసంగుడని యాశయము.

శ్లో. అథాపరివృఢా సోఢుం మూర్ఖతాం ముఖరస్య తాం,
చక్రే గిరా శరాఘాతం భారతీ సారతీవ్రయా. 133

ప. వి. అథ-అపరివృఢా-సోఢుం-మూర్ఖతాం- ముఖరస్య- తాం- చక్రే- గిరా-శరాఘాతం-భారతీ-సారతీవ్రయా.

అర్థము: అథ=ఆ కలిపురుషుడు వదరినపిదప, భారతీ=సరస్వతి, ముఖరస్య=అప్రియమును వాగుచున్న, కలేః = కలిపురుషునియొక్క, తాం= అటువంటి, మూర్ఖతాం = మౌఢ్యమును, సోఢుం = సహించుటకు, అపరివృఢా=అసమర్థమైనదగుచు, సారతీవ్రయా, సార=న్యాయము చేతను, సత్యముచేతను, తీవ్రయా=తీవ్రమైన లేదా, సార=గొప్ప యర్థమును ప్రతిపాదించుటచే శ్రేష్ఠమైనదియు, తీవ్రయా=కఠినముగా నుండుటవలన సహింప సాధ్యముకానిదియునగు, గిరా=మాటచేతనే, శరాఘాతం=బాణముయొక్క దెబ్బను, చక్రే=చేసినది. అనగా వాగ్బాణముచే నా కలిపురుషుని గొట్టినదని యర్థము.

సమాసములు :

అపరివృఢా-న పరివృఢా=అపరివృఢా.

మూర్ఖతాం-మూర్ఖస్య భావః=మూర్ఖతా, తాం=మూర్ఖతాం.

శరాఘాతం-శరస్య ఆఘాతం=శరాఘాతః, తం=శరాఘాతం.

సారతీవ్రయా-సారేణ తీవ్రా=సారతీవ్రా, తయా=సారతీవ్రయా.

భావము :

కలి ప్రసంగించిన పిదప సరస్వతీదేవి యప్రియముగా వదరుచున్న కలియొక్క యా మౌఢ్యమును సహింపనేరనిదై న్యాయసత్యములచే తీవ్రమైన వాగ్బాణముచే నా కలిపురుషుని గొట్టినది. అనగా నతనికి న్యాయ సత్యములతో తీక్ష్ణమైన వెలుగునట్టి మాటలతో నుత్తరమిచ్చినదని భావము.

శ్లో. కీర్తిం భైమీం వరాం శ్చాస్మై దాతు మేవాగమ న్నమీ,
న లీఢే ధీరవైదగ్ధీం ధీరగమ్భీరగాహినీ. 134

ప. వి. కీర్తిం-భైమీం-వరాన్-చ-అస్మై-దాతుం-ఏవ-అగమన్-అమీ-న-లీఢే-ధీరవైదగ్ధీం-ధీః-అగమ్భీరగాహినీ.

అర్థము: హేశఠ=ఓయీ దుష్టా! అమీ=ఈ వేల్పులు, అస్మై=ఈ నలునికై, కీర్తిం=పవిత్రమైన కీర్తిరూపమున వెలసిన, భైమీం=దమయన్తిని, తథా=అట్లే, వరాంశ్చ=వరములను, దాతుమేవ = ఇచ్చుటకొఱకే, అగమన్ = స్వయంవరసభనుగూర్చి వెళ్ళిరి. కాని తాము పరిణయ మాడుటకు వెళ్ళలేదు. తథా హి=అది యుక్తమే, ఎట్లనగా, అగమ్భీరగాహినీ=లోతును తాకక పైపైవిషయములనే యంటెడి, యనగా గూఢార్థములను గ్రహింపజాలని, ధీః=బుద్ధి, అనగా నీవంటివారియొక్క బుద్ధి, ధీరవైదగ్ధీం, ధీర = బుద్ధిమంతులయొక్క, వైదగ్ధీం=నేర్పును, న లీఢే=అంటదుగదా!

సమాసములు :

ధీరవైదగ్ధీం - విదగ్ధస్య భావః=వైదగ్ధీ, ధీరాణాం వైదగ్ధీ = ధీర వైదగ్ధీ, తాం=ధీరవైదగ్ధీం.

అగమ్భీరగాహినీ-గమ్భీరం గాహత ఇతి=గమ్భీరగాహినీ, న గమ్భీర గాహినీ=అగమ్భీరగాహినీ.

భావము :

ఓయి దుష్టాత్మా ! ఇంద్రాదిదేవతలు సచ్చరిత్రముగలిగి కీర్తిస్వరూపిణియై వెలుగొందిన దమయన్తిని కోరినవరములను నలున కొసంగుటకొఱకే స్వయంవరభూమికి వెళ్ళిరి కాని దమయన్తిని వరించుకొఱకు కాదు. లోతైన విషయమువంకకు జొరలేని మీవంటివారియొక్క బుద్ధి బుద్ధిమంతుల చాతుర్యము నెట్లు స్పృశింపగలదు? కాన నీవిషయమును గ్రహింపజాలని మందబుద్ధివి నీవు.

శ్లో. వాగ్మినీం జడజిహ్వస్తాం ప్రతివక్తు మశక్తిమాన్,
లీలావహేలతాం కృత్వా దేవానేవావదత్ కలిః. 135

ప. వి. వాగ్మినీం-జడజిహ్వః- తాం-ప్రతివక్తుం-అశక్తిమాన్-లీలావహేలతాం-కృత్వా-దేవాన్-ఏవ-అవదత్-కలిః.

అర్థము:- జడజిహ్వః, జడ = ప్రాగల్భ్యములేని, జిహ్వః=వాక్కుగలిగిన, కలిః=కలిపురుషుడు, వాగ్మినీం=ప్రగల్భవచనములు గలిగిన, తాం= ఆ భారతి నుద్దేశించి, ప్రతివక్తుం=సమాధాన మొసంగుటకు, అశక్తిమాన్=శక్తిలేనివాడై, లీలావహేలతాం, లీలా = అనాయాసముగా, అవహేలితాం=అవహేలన నొందింపబడిన దానినిగా, కృత్వా=చేసి, దేవానేవ=దేవతల నుద్దేశించియే, అవదత్=పలికెను.

సమాసములు :

వాగ్మినీం - వాక్ అస్యాః అస్తీతి=వాగ్మినీ, తాం=వాగ్మినీం.
జడజిహ్వః - జడా జిహ్వా యస్య సః=జడజిహ్వః.
లీలావహేలితాం - లీలయా అవహేలితా = లీలావహేలితా, తాం= లీలావహేలితాం.

భావము :

మాటలలో నేర్పు లేనందువలన నాసరస్వతీదేవికి ప్రతివచన మీయజాలని యాకలిపురుషుడు, ఆమెను విలాసముతో నుపేక్షించినవాడై దేవతలతోడనే మాట్లాడెను.

శ్లో. ప్రోఞ్ఛి వాఞ్ఛిత మస్మాభిరపి తాం ప్రతి సమ్ప్రతి,
తస్మిన్ నలే న లేశోఽపి కారుణ్య స్యా స్తి నః పునః. 136

ప. వి. ప్రోఞ్ఛి-వాఞ్ఛితం-అస్మాభిః-అపి-తాం-ప్రతి-సమ్ప్రతి-తస్మిన్-నలే-న-లేశః-అపి-కారుణ్యస్య-అస్తి-నః-పునః.

అర్థము:- సంప్రతి=ఇపుడు, అస్మాభిరపి=మాచేతను, తాం ప్రతి=ఆ దమయన్తినిగూర్చి, వాఞ్ఛితం=కోరిక, ప్రోఞ్ఛి=తుడిచి వేయబడినది. పునః=కాని, తస్మిన్=అటువంటి దుష్కార్యము చేసినటువంటి, నలే=నలునియందు, నః=మాకు, కారుణ్యస్య=కనికరముయొక్క, లేశోఽపి=కొంచెముకూడా, నాస్తి=లేదు.

భావము :

ప్రకృతము మేముకూడా దమయన్తిపైని కోరికను మానుకొంటిమి. కాని దమయన్తివంటి దివ్యసుందరిని సామాన్యుడైన తాను పరిణయమాడుట యను దుష్కార్యమును జేసిన యానలునిపైన మాకు లేశమైన కనికరములేదు.

శ్లో. వృత్తే కర్మణి కుర్మః కిం తదా నాఽభూమ తత్ర యత్,
కాలోచిత మిదానీం నః శృణు తాలోచితం సురాః. 137

ప. వి. వృత్తే-కర్మణి-కుర్మః-కిం-తదా-న-అభూమ-తత్ర-యత్-కాలోచితం-ఇదానీం-నః-శృణుత-ఆలోచితం-సురాః.

అర్థము:- హే సురాః!=ఓ దేవతలారా! వృత్తే=గడిచిపోయిన, కర్మణి=దమయన్తీవరణమను కార్యమందు, కిం కుర్మః = ఏమి చేయుదుము. అనగా నేమియును చేయజాలము. యత్=ఏలయనగా, తదా=ఆ కాలమునందు, తత్ర = ఆ స్వయంవరమందు, నాభూమ=ఉండకపోతిమి, భవతు=అది యట్లుండుగాత, ఇదానీం=ఇపుడు, నః=మనకు, కాలోచితం = దమయన్తి నలుని వరించినను, ఈ సమయమునకు తగినట్టి విచారమును, శృణుత=వినుడు.

సమాసములు :

కాలోచితం - కాలస్య ఉచితం=కాలోచితం, తత్=కాలోచితం.

భావము :

ఓ దేవతలారా! జరిగిపోయిన దమయన్తియొక్క స్వయంవరణక్రియ విషయమున నేమి చేయుదుము? అనగా నేమియు చేయలేము. ఏలయనగా, నా స్వయంవరకాలమందు మేము లేము. కాని ఇపుడు మనకు ఈ సమయమునకు దగిన కర్తవ్యమేమిటో దానినిగురించి విచారింతము. వినుడు.

శ్లో. ప్రతిజ్ఞేయం నలే విజ్ఞాః కలే ర్విజ్ఞాయతాం మమ,
తేన భైమీం చ భూమిం చ త్యాజయామి జయామి తమ్. 138

ప. వి. ప్రతిజ్ఞా-ఇయం-నలే- విజ్ఞాః-కలేః-విజ్ఞాయతాం-మమ-తేన-భైమీం-చ-భూమిం-చ-త్యాజయామి-జయామి-తమ్.

అర్థము : హే విజ్ఞాః!=ఓ విజ్ఞానవంతులగు సురలారా! నలే=నలుని విషయమునందు, కలేః=కలియుగాధిదేవతయగు, మమ=నాయొక్క, ఇయం=ఈ, ప్రతిజ్ఞా=ప్రతిజ్ఞ, విజ్ఞాయతాం=తెలియబడునుగాత, (అదేమనగా) తేన=ఆ నలునిచేత, భైమీం చ=దమయన్తిని, భూమిం చ=భూలోక రాజ్యమును, త్యాజయామి = వదిలింపగలను. తం = ఆ నలుని, జయామి=జయింతును. అనగా నాయధీనము గావించుకొనెదను.

భావము :

ఓ దేవతలారా! నలుని విషయమున కలియుగాధి దేవతయగునా ప్రతిజ్ఞను వినుడు. ఆదేమనగా, నేను ఆ నలునిచే దమయన్తిని విడిపింపచేతును. అట్లే ఆతని రాజ్యమును వదలింపచేయగలను. తర్వాత నాతని జయించి నా యధీనమునందు వాని నుంచుకొనగలను.

శ్లో. నైషధేన విరోధం మే చండతామండితౌజసః,
జగన్తి హన్త గాయన్తు రవేః కైరవవైరవత్. 139

ప.వి. నైషధేన - విరోధం - మే - చండతామండితౌజసః - జగన్తి - హన్త-
గాయన్తు-రవేః- కైరవవైరవత్.

అర్థము : చండతామణ్డితౌజసః, చండతా=క్రూరత్వముచే, మణ్డిత=భూషిత
మగు, ఓజసః=పరాక్రమము కలిగిన, మే=కలియైన నాకు, నైషధేన=
నలునితో, విరోధం=వైరమును, రవేః=సూర్యునకు, కైరవవైరవత్,
కైరవ=కలువలతోటి, వైరవత్=వైరమునువలె, జగన్తి=లోకములు
గాయన్తు=గానము చేయునుగాత. హన్త=సంతోషము.

సమాసములు :

నైషధేన—నిషధానాం రాజా=నైషధః, తేన=నైషధేన,
చణ్డతామణ్డితౌజసః—చండతయా మణ్డితం=చణ్డతామణ్డితం, చండతా
మండితం ఓజః యస్య సః=చణ్డతామణ్డితౌజాః. తస్య=చణ్డతామణ్డి
తౌజసః.
కైరవవైరవత్- కైరవైః వైరం=కైరవవైరం, కైరవవైరమివ=
కైరవవైరవత్.

భావము :

క్రూరభావముతో పురస్కరింపబడిన పరాక్రమముగల నాకు నలునితోటి
వైరమును సూర్యునకు కలువలతో వైరమునువలె లోకములు గానము చేయుగాత.
అదే నాకు సంతోషము.

శ్లో. ద్వాపరః సాధుకారేణ తద్వికార మదీదిపత్,
ప్రణీయ శ్రవణే పాణి మవోచ న్నముచే రిపుః. 140

ప.వి. ద్వాపరః - సాధుకారేణ – తద్వికారం- అదీదిపత్- ప్రణీయ - శ్రవణే-
పాణిం- అవోచత్- నముచేః- రిపుః.

అర్థము : ద్వాపరః=కలికి సహచరుడైన, మూడవ యుగమున కధిదైవమైన ద్వాపరుడు, సాధుకారేణ = "సాధు" అను శబ్దము నుచ్చరించుటచే, అనగా "చక్కగ నున్నది" "శభాష్" అని చెప్పుటచే, తద్వికారం= ఆ కలి యొక్క వాగుడును, అదీదిపత్=వర్ధిల్లజేసెను, అథ=పిదప, నముచేః=నముచియను రక్కసునకు, రిపుః=శత్రువైన ఇంద్రుడు, శ్రవణే=చెవియందు, పాణిం=హస్తమును, ప్రణీయ=పొందించి, యనగా చెవులను మూసికొని, అవోచత్=పలికెను,

సమాసములు :

సాధుకారేణ- సాధోః కారః=సాధుకారః, తేన=సాధుకారేణ.

భావము :

కలిపురుషుని ప్రలాపములను విని ద్వాపరయుగపురుషుడు "లెస్స" "లెస్స" యని మెచ్చుచుండగా నాకలి పురుషునకు నింకను నుత్సాహము పెరిగి ఇంకను వాగుడు పెరుగజొచ్చెను. ఆ సమయమున నింద్రుడు ఆ కఠిన సంభాషణమును వినలేక చెవులను మూసుకొనెను.

శ్లో. విస్మేయమతి రస్మాసు సాధు వైలక్ష్య మీక్షసే
యద్దత్తేఽల్ప మనల్పాయ తద్దత్తే హ్రియ మాత్మనః. 141

ప.వి. విస్మేయమతిః-అస్మాసు-సాధు-వైలక్ష్యం-ఈక్షసే-యత్-దత్తే-అల్పం-అనల్పాయ- తత్- దత్తే- హ్రియం- ఆత్మనః.

అర్థము : (హే కలే!=ఓయీ కలీ!) విస్మేయమతిః, విస్మేయ=ఆశ్చర్యమును బొందదగిన,మతిః=బుద్ధిగల్గిన నీవు,అస్మాసు=మా యెడ,వైలక్ష్యం= సిగ్గును, ఈక్షసే=చూతువు. సాధు!=అది సరియైనదే. ఏలయనగా, అనల్పాయ=గొప్పవానికై, అల్పం=కొంచెమైన, యత్=దేనిని, దత్తే=ఇచ్చునో, తత్=అది, ఆత్మనః= ఆ దాన మొసంగిన తనకే, హ్రియం=సిగ్గును, దత్తే=కలిగించుచున్నది.

సమాసములు :

విస్మేయమతిః- విస్మేయా మతిః యస్య సః=విస్మేయమతిః

వైలక్ష్యం- విలక్షస్య భావః=వైలక్ష్యం.

భావము :

ఓ కలిపురుషా! నీ బుద్ధి యాశ్చర్యకరమైనది. నీవు "జగతో హ్రీస్తు యుష్మాభిః" అని మాచే ప్రపంచమునకు సిగ్గు కలుగుచున్నదనిన సంగతి సరియైనదే! ఏలయనగా, గొప్పవానికి అల్పమును దానము చేసినచో అది యాదాతకే సిగ్గు కలిగించును. మేము గొప్పవాడగు నలునికి కీర్తిమున్నగు నల్పవస్తువులనే యిచ్చితిమి. కాన నది మాకు లజ్జాకరమే. కాన నితరుల మనోగతమును నీవు తెలిసికొనుట యాశ్చర్యకరమైనది. అనగా మాహృదయమందలి లజ్జను నీవు గ్రహించితివి కాన నీబుద్ధి యాశ్చర్యకరమైనదని యాశయము. లేదా తుచ్ఛులలో నతితుచ్ఛుడ వైనందువలన గొప్పవాడవగు నీకు కస్కోఽయం ధర్మమర్మాణి కృన్తతి''ఇత్యాదిగా నొనరించిన నింద చాలా స్వల్పమైనది. దానికంటె నధికమైన నిందకు పాత్రుడవైన నీకు కొలదిపాటి నింద నొసంగినందులకు మేము సిగ్గు జెందుచున్నాము.

లేదా ! అతిహీనునకు దేనినైనను కొంచె మొసంగినచో నది దాతకు సిగ్గును కల్గించును. ప్రకృతము సంభాషణకును దగని నీకు మేము నింద నొసంగి నాము.కాని యట్లు చేయుట యయుక్తము. కాని యట్లు చేసి సిగ్గుపడుచున్నాము. దీనిని గ్రహించిన నీ తెలివిని చూచి యాశ్చర్య పడుచున్నాము' అని కాని యాశయము.

శ్లో. ఫలసీమాం చతుర్వర్గం యచ్ఛతాంశోఽపి యచ్ఛతి,
నలస్యాస్మదుపఘ్నా సా భక్తిర్భూతావకేశినీ. 142

ప. వి. ఫలసీమాం—చతుర్వర్గం—యచ్ఛతాశః— అపి—యచ్ఛతి—నలస్య—అస్మదుపఘ్నా—సా—భక్తిః-భూతా-అవకేశినీ.

అర్థము: యచ్ఛతాంశః అపి,యత్=ఏ భక్తియొక్క, శతాంశః అపి=నూఱవ భాగముకూడా, ఫలసీమాం=ఫల=చివరిఫలముయొక్క, సీమాం=

ఎల్లయైన, చతుర్వర్గం=ధర్మార్థకామమోక్షములను నాల్గింటిని,యచ్ఛతి= నలుని-కీయఁదగినదో, అస్మత్=మమ్ములను, ఉపఘ్నా=ఆశ్రయము గావించుకొనిన అనగా మాయందు నెలకొనిన అనగా మమ్ములను విషయము గావించుకొనిన,నలస్య=నలునియొక్క,సా=ఆయతిశయిం చిన, భక్తిః=భక్తి, అవకేశినీ=నిష్ఫలమైనదిగా, భూతా=ఏర్పడినది.

సమాసములు :

ఫలసీమాం-ఫలస్య సీమా=ఫలసీమా,తాం=ఫలసీమాం.

యచ్ఛతాంశః- శతం అంశః = శతాంశః, యస్య శతాంశః = యచ్ఛతాంశః.

అస్మదుపఘ్నా- వయం ఉపఘ్నః యస్యాస్సా=అస్మదుపఘ్నా.

అవకేశినీ- అవక మీష్టే ఇతి=అవకేశినీ.

భావము :

నలునికి మాయెడ నున్న యత్యధికమగు భక్తిలోని నూరవభాగమునకే యతడు సకలఫలములకు చివరియెల్లయైన యనగా పరమఫలమైన ధర్మార్థకామ మోక్షము లనెడి చతుర్వర్గము నిచ్చుటకే అర్హుడు. కాని యాచతుర్వర్గమునకంటె నధికఫలము ప్రపంచమున లేనందువలన నతని నిస్సీమభక్తికి తగినదానిని మేమీయలేకపోయినందువలన నాతనికి నింద్రాదులగు మాయెడనున్న భక్తి వ్యర్థమై పోయినది. అతని ఘనమైన భక్తికి ధర్మార్థకామ మోక్షములను నాల్గింటి నిచ్చినను చాలదు. ఇక నాతనికి దమయన్తి నొసంగుట యెంత మాత్రము. కాన నాతని భక్తికి ఋణపడిన మాకు సిగ్గు తగినదని యాశయము.

శ్లో. భవ్యో న వ్యవసాయస్తే నలే సాధుమతౌ కలే !
లోకపాలవిశాలోఽసౌ నిషధానాం సుధాకరః. 143

ప. వి. భవ్యః-న-వ్యవసాయః-తే-నలే-సాధుమతౌ-కలే ! -లోకపాలవిశాలః— అసౌ-నిషధానాం-సుధాకరః,

అర్థము: హేకలే ! =ఓకలీ, సాధుమతౌ; సాధు=రాగద్వేషములు లేనందున పవిత్రమైన, మతౌ=హృదయము గల్గిన, నలే=నలుని విషయమున, తే=నీయొక్క, వ్యవసాయః=ప్రయత్నము, భవ్యః=యుక్తమైన దిగా, న=లేదు, నిషధానాం=నిషధదేశములకు, సుధాకరః=చన్ద్రుడైన అనగా నిషధదేశ ప్రజలకు చన్ద్రునివలె నాహ్లాదకరుడైన, అసౌ=ఈ నలుడు, లోకపాలవిశాలః; లోకపాల=దిక్పాలకులవలె, విశాలః=విశేషముగా ప్రకాశించునట్టివాడు, ఏలయనగా ! నతడు వారియంశముతో జన్మించినవాడు.

సమాసములు :

సాధుమతౌ-సాధ్వీ మతిః యస్య సః=సాధుమతిః,తస్మిన్=సాధుమతౌ
లోకపాలవిశాలః—లోకాన్ పాలయన్తీతి=లోకపాలాః, లోకపాలా ఇవ విశేషే శాలత ఇతి=లోకపాలవిశాలః

భావము :

ఓ కలీ ! రాగద్వేషములులేక పరిశుద్ధహృదయుడగు నలుని విషయమున నీ ప్రయత్నము యుక్తము కాదు. ఆ నలుడు నిషధదేశ ప్రజలను చన్ద్రుడువలె నానన్దపరచువాడు. దిక్పాలురయంశమున నుద్భవించినందు వలన వారివలె విశేషముగా ప్రకాశించువాడు. అట్టివాని కపకరించుట తుదకు నీకు శ్రేయస్కరమైనది గాదు.

శ్లో. న పశ్యామః కలే స్తస్మి న్నవకాశం క్షమాభృతి,
నిచితాఖిలధర్మే చ ద్వాపరస్యోదయం వయమ్. 144

ప. వి. న-పశ్యామః-కలేః-తస్మిన్-అవకాశం- క్షమాభృతి-నిచితాఖిలధర్మే-చ-ద్వాపరస్య-ఉదయం-వయమ్.

అర్థము: (కించ=మఱియు)క్షమాభృతి=భూపాలుడును (ఓర్పునకు నెలవునైన) తస్మిన్=ఆనలునియందు, కలేః=కలియుగపురుషునకును (కలహము

నకును) అవకాశం=ఎడమును, వయం=మేము, నపశ్యామః=చూడము, ధర్మముతో భూమిని పాలించెడి క్షమాశీలుడగు రాజునకు కలిదోషముకాని కలహము కాని ఎక్కడిది? కించ=మరియు, నిచితాఖిలధర్మేచ,నిచిత= సంపాదింపబడిన, అఖిలధర్మే=సకలధర్మములుకలిగినయానలునియందు, ద్వాపరస్య=నిమిత్తుడైన మూడవయుగమునకును (సందేహమునకును) ఆక్రమించు నవకాశమును,ప్రకాశమును; వయం=మేము, న పశ్యామః= కోరము.

సమాసములు :

క్షమాభృతి - క్షమాం బిభర్తీతి=క్షమాభృత్, తస్మిన్=క్షమాభృతి.

నిచితాఖిలధర్మే-అఖిలాశ్చ తే ధర్మాశ్చ=అఖిలధర్మాః, నిచితాః అఖిల ధర్మాః యేన సః=నిచితాఖిలధర్మః, తస్మిన్=నిచితాఖిలధర్మే.

భావము :

భూమిని భరించుచు క్షమాశీలుడై మెలగు నలునివిషయమున కలియుగాధి పతికిని (కలహమునకును) తావును మేము వాంఛింపము. మరియు సమస్తపుణ్య కార్యములను గావించినవాడును సుపనిషదర్థములను వేదములోని గూఢార్థము లను చక్కగా నెఱింగినవాడును నగు నలునివిషయమున నిమిత్తుడైన ద్వాపర యుగాధిపతికిని సంశయమునకును నాక్రమణావకాశమును ప్రకాశమును మేము వాంఛింపము. అనగా క్షమాశీలుడైన నలునియందు కలహమున కవకాశములేదు. సకలధర్మరహస్యముల నెఱింగిన నలునియందు ధర్మసందేహము లుదయింపను నవకాశము లేదని యాశయము.

శ్లో. సా వినీతతమా భైమీ వ్యర్థాఽనర్థగ్రహై రహో!
కథం భవద్విధై ర్బాధ్యా ప్రమితి ర్విభ్రమై రివ. 145

ప. వి. సా-వినీతతమా- భైమీ- వ్యర్థానర్థగ్రహైః- అహో! కథం-భవద్విధైః- బాధ్యా-ప్రమితిః-విభ్రమైః-ఇవ.

అర్థము:- కించ=మఱియు, వినీతతమా=మిక్కిలి వినయవతియును, పక్షాంతర మున, వినీత=తొలగింపబడిన, తమా=అజ్ఞానముకలదియు, అనగా భ్రమను నిరాకరించునదియునగు, సా=ఆ, భైమీ=దమయన్తి, వ్యర్థా నర్థగ్రహైః; వ్యర్థ=ఫలములేనట్టి, అనర్థగ్రహైః=వైరము నాచరిం చుటయను పనియందు బట్టుదల గలవియును, పక్షాన్తరమున, వ్యర్థ= ఫలములేనట్టి, అనర్థ=ముత్తెపుచిప్పయందు వెండిని విషయీకరించిన ప్రయోజనరహితమగు, గ్రహైః=జ్ఞానముగలిగిన, భవద్విధైః=మీ వంటివారిచే, ప్రమితిః = యథార్థజ్ఞానము, విభ్రమైరివ=అయథార్థ జ్ఞానములచేత నెట్లో యట్లు, కథం=ఎట్లు, బాధ్యా=పీడింపదగినది. పీడింప సాధ్యముకాదని యర్థము. అహో!=ఆశ్చర్యము. పాతివ్రత్యము వలని ప్రభావము తిరస్కరింప నశక్యమని యర్థము.

సమాసములు :

వినీతతమా - అతిశయేన వినీతా = వినీతతమా. (పక్షాంతరమున) వినీతం తమః యయా సా=వినీతతమా.

వ్యర్థానర్థగ్రహైః - వ్యర్థః అనర్థగ్రహః యేషాం తే = వ్యర్థానర్థ గ్రహాః, తైః=వ్యర్థానర్థగ్రహైః. (పక్షాంతరమున) అనర్థస్య గ్రహః= అనర్థగ్రహః, వ్యర్థః అనర్థగ్రహః యేషాం తే=వ్యర్థానర్థగ్రహాః తైః= వ్యర్థానర్థగ్రహైః.

భావము :

మఱియు ఆదమయంతి మిక్కిలివినయము గలిగినది. కాన ప్రయోజనము లేని వైరాచరణమున బట్టుదల గలిగిన మీవంటివారిచే, అజ్ఞానమును నిరాకరించు నదియును ముత్తెపుచిప్పయందు వెండి మున్నగు ప్రయోజన మెట్లు బాధింప బడదో అట్లే ఆమెయు బాధింపబడదు. ఆమె ప్రమితి యనగా యథార్థజ్ఞానముతో సమానము. మీరు అయథార్థజ్ఞానములతో సమానము. అనగా నామెయొక్క పాతివ్రత్యప్రభావము తిరస్కరింప సాధ్యముకాదు. కాన నిది యాశ్చర్యకరము.

శ్లో. తం నాసత్యయుగం తాం వా త్రేతా స్పర్ధితు మర్హతి,
ఏకప్రకాశధర్మాణం న కలిద్వాపరౌ యువామ్. 146

ప. వి. తం-నాసత్యయుగం- తాం- వా-త్రేతా- స్పర్ధితుం-అర్హతి- ఏకప్రకాశ ధర్మాణం-న-కలిద్వాపరౌ-యువామ్.

అర్థము:- హే కలిద్వాపరౌ=ఓకలియుగద్వాపరయుగాధిపతులారా, ఏకప్రకాశ ధర్మాణం, ఏక=కేవలము, ప్రకాశ=ప్రకాశించునట్టి, లేదా ప్రసిద్ధమైనట్టి, ధర్మాణం=ధర్మముగలిగిన, లేదా న్యాయవిచారముగలిగిన లేదా పుణ్యము గలిగిన, లేదా స్వభావము గలిగిన, తం = ఆనలుని, తాం వా=ఆ దమయన్తినికాని, నాసత్యయుగం, నాసత్య = అసత్యము కానట్టి యనగా సత్యమేయైనట్టి, యుగం = సత్యయుగము అనగా కృతయుగము, తథా=అట్లే, త్రేతా=త్రేతాయుగమును, స్పర్ధితుం= పోల్చుటకు, అర్హతి = తగినది, కాని జయించుటకు తగినదికాదు, యువాం=కలిద్వాపరములను మీరిద్దరు, తం=అనలుని, తాం వా= ఆదమయన్తిని కాని, స్పర్ధితుం=పోల్చుటకు, నార్హతః=తగినవారలు గారు. లేదా, అసత్యయుగం=కృతయుగముకంటెను అధర్మయుగమైన, త్రేతా=త్రేతాయుగము (అగ్నిత్రయము) స్పర్ధితుం = పోల్చుటకు, నార్హతి=తగదు.(నాసత్య=అశ్వనీకుమారులయొక్క, యుగం=జంట, తం=ఆనలుని,స్పర్ధితుం=సౌందర్యమును బోలుటకు,అర్హతి= తగునని యర్థము సూచితము)(సుతరాం = అన్నివిధముల, కలిద్వాపరౌ = కలిద్వాపరములైన, యువాం=మీరు, స్పర్ధితుం=పోలుటకును, నార్హథః= తగరని యర్థము లేదా!అశ్వినీకుమారులజంటయు,గార్హపత్య ఆహవనీయ దక్షిణాగ్నులనెడి త్రేతాగ్నులు, ఏకప్రకాశధర్మాణం=ప్రసిద్ధమగు ప్రకాశశీలమగు శరీరసౌందర్యము లేదా తేజస్సు అనెడి గుణములుగల యానలునికాని,యాదమయన్తిని కాని,మిశితములై పోలునుకాని ప్రత్యేకముగా బోలలేవు.అనగా అశ్వినీకుమారు లిరువురును త్రేతాగ్ని లనబడు మూడగ్నులును కలిసినచో శరీరసౌందర్యము తేజస్సు అను ధర్మములతో అనగా గుణములతో గూడిన నలుని,దమయన్తిని బోలగలవని యర్థము. కాని యవి యేవియు వారిని జయింపలేవనియు నర్థము.కలిద్వాపరములైన

మీరిఱువురును అధిక పాపముతో గూడినవారుగాన, వారిని బోలుటకును అర్హులుకారని యర్థము.

లేదా, పురుషులైన కలిద్వాపరములు నలునితోడను, స్త్రీయైన త్రేత, దమయంతితోడను పోలజాలవు. లేదా విరుద్ధములును ననిశ్చితములును నగు ధర్మములున్నచోటనే కలహములు సందేహములు కలుగుచుండును. అట్టితావులయందే కలిద్వాపరములగు మీకు ప్రసక్తి. కాని నలదమయంతులు శాస్త్రానుగుణములగు నిశ్చితములగు ధర్మములచే గూడినవారుగాన నచ్చట కలిద్వాపరములగు మీయిఱువురి యావశ్యకత లేదుగాన వారితో మీరేవిధముగను బోలజాలరని గాని యర్థము.

సమాసములు :

నాసత్యయుగం-న సత్యం=అసత్యం, న అసత్యం=నాసత్యం, నాసత్యమితి యుగం=నాసత్యయుగం.

ఏకప్రకాశధర్మాణం-ఏకః ప్రకాశః యస్య సః=ఏకప్రకాశః, ఏకప్రకాశః ధర్మః యస్య సః, యస్యాః సా వా=ఏకప్రకాశధర్మా.తం వా తాం వా=ఏకప్రకాశధర్మాణం.

కలిద్వాపరౌ-కలిశ్చ ద్వాపరశ్చ=కలిద్వాపరౌ.

భావము :

ఆనలుని కాని, యా దమయంతిని కాని సత్యయుక్తమైన కృతయుగము, కొంత సత్యము తఱిగిన త్రేతాయుగము కొంత పోలందగినవి. ఏలయనగా, వారిరువురు కేవలము దేదీప్యమానమగు ధర్మము న్యాయవిచారము పుణ్యశీలము గలవారలు. కాని పాపపూర్ణములగు కలిద్వాపరములు వారిని పోలుటకును నర్హులు కారు. కృత త్రేతాయుగము లొకవేళ వారిని బోలినను వారిని జయింపలేవు. ఇక కలిద్వాపరముల విషయములు ప్రత్యేకముగా జెప్పనేల? ॥146॥

శ్లో. కరిష్యేఽవశ్య మిత్యుక్త్వా కరిష్యన్నపి దుష్యసి,
దృష్టాఽదృష్టా హి నాయత్తాః కార్యేయా హేతవ స్తవ. 147

ప వి. కరిష్యే-అవశ్యమ్-ఇతి-ఉక్త్వా-కరిష్యన్(అకరిష్యన్)-అపి - దుష్యసి-దృష్టాదృష్టాః-హి-వా-న-ఆయత్తాః-కార్యీయాః-హేతవః-తవ.

అర్థము: హే కలే! = ఓకలీ!అవశ్యం = నిశ్చితముగా,కరిష్యే =చేయబోవు చున్నాను, ఇత్యుక్త్వా = ఇట్లుచెప్పి, కరిష్యన్నపి=చేయగోరినను,లేదా అకరిష్యన్నపి = చేయకపోయినను,దుష్యసి = దుష్టుడవయ్యెదవు.ఇక చేసినచో నెంత దుష్టత్వ మేర్పడునో! హి=ఏలయనగా, కార్యీయాః= కార్యోత్పత్తికితగిన, హేతవః=కారణములైన, దృష్టాఽదృష్టాః, దృష్ట= కంటితో చూడబడిన దండాదులు,అదృష్టాః=కంటితో చూడబడనికాలము కర్మ ఈశ్వరేచ్ఛ మున్నగునవి,తవ=నీకు,న ఆయత్తాః=స్వాధీనములు కావు.అనగా నాయాకార్యములను బుట్టింపజేసెడి కారణసామగ్రి కాలము వలనకాని, యదృష్టమువలనకాని, స్వయముగాకాని, యేర్పడును. వానిని నీవు ఏర్పఱుచలేవు. కాన నిశ్చితముగా చేయగలనని ప్రతిజ్ఞచేసి పాప కార్యమును జేయకపోయినను, మనసున దానిని జింతించుటచేతను నోట దానిని పలుకుటచేతను మీవంటివారికి పాపమేర్పడును.

సమాసములు :

దృష్టాఽదృష్టాః-దృష్టాశ్చ అదృష్టాశ్చ=దృష్టాఽదృష్టాః.
కార్యీయాః-కార్యస్య ఇమే=కార్యీయాః

భావము :

ఓకలీ! నిశ్చితముగా పాపకార్యమును చేయుదునని ప్రతిజ్ఞ గావించి చేయ గోరినను దోష మేర్పడుచున్నది. ఇక చేసినచో నెంతదోష మేర్పడుచున్నది. ఇక చేసినచో నెంతదోష మేర్పడునో చెప్పనేల? లేదా అట్లు ప్రతిజ్ఞచేసి చేయక పోయినను దోష మేర్పడుచున్నది. ఇక చేసినచో నెంత దోష మేర్పడునో చెప్పనవసరమే లేదు. లోకమున నొక కార్య మేర్పడుటకు సాధన సామగ్రులలో కొన్ని దృష్టములై యుండును.అనగా కంటితో చూడబడియుండును. అనగా ఘటా దులకు సంబంధించిన కారణసామగ్రిలో దండము మృత్తు మున్నగునవి దృష్టములు. ఇక కాలము కర్మ ఈశ్వరేచ్ఛ మున్నగుకారణములు, అదృష్టములై

యుండును. అవి యేవియు నీవశమునం దుండవు. అ, దృష్టకారణములు కాని యదృష్టకారణములు కాని కాలవశముచే కాని యదృష్టవశముచే కాని లేదా స్వయముగా కాని యేర్పడును. వానిని నీ వేర్పరుపజాలవు. కాని చేయగలనని ప్రతిజ్ఞ కావించి పాపమును జేయకపోయినను నాపాపచింతనముచేత మనస్సు, వాక్కు దూషితములై, నిన్ను పాతకునిగా జేసినవని యాశయము. ॥147॥

శ్లో. ద్రోహం మోహేన య స్తస్మి న్నాచరే దచిరేణ సః,
తత్పాపసంభవం తాప మాప్నుయా దనయా త్తతః. 148

ప.వి. ద్రోహం-మోహేన-యః - తస్మిన్ - ఆచరేత్-అచిరేణ - సః-తత్పాపసంభవం-తాపమ్-ఆప్నుయాత్-అనయాత్-తతః.

అర్థము : కించ=మఱియు, యః = ఎవ్వడు, మోహేన = అజ్ఞానముచే, తస్మిన్=ఆనలునివిషయమున, ద్రోహం= అపకారమును, ఆచరేత్= ఆచరించునో, సః=అతడు, అచిరేణ=శీఘ్రముగనే, తతః=ఆ, అనయాత్=అవినీతివలన, తత్పాపసంభవం, తత్పాప=ఆ నలద్రోహమనెడి పాపముచే, సంభవం=పుట్టిన, తాపం=తీవ్రబాధను, ఆప్నుయాత్=పొందును.

సమాసములు :

తత్పాపసంభవం - తస్య పాపం = తత్పాపం, తత్పాపేన సంభవః యస్య సః=తత్పాపసంభవః, తం=తత్పాపసంభవం.

అనయాత్ - న నయః=అనయః, తస్మాత్=అనయాత్.

భావము :

మఱియు నజ్ఞానముచే నలుని విషయమున నపకారము నెవ్వడు చేయునో అతడు శీఘ్రముగనే యా యవినీతివలన ఆనలద్రోహ మనెడి పాపముచే సంభవించు తీవ్రబాధనుఁ బొందగలడు. ॥148॥

శ్లో. యుగశేష! తవ ద్వేష స్తస్మిన్నేష న సాంప్రతం,
భవితా న హితాయైత ద్వైరం తే వైరసేనినా. 149

ప. వి. యుగశేష-తవ-ద్వేషః - తస్మిన్ - ఏషః - న-సాంప్రతం-భవితా-న - హితాయ-ఏతత్-వైరం-తే-వైరసేనినా.

అర్థము : హే యుగశేష=కృతాదియుగములలో శేషించిన కడపటి యుగమున కధిపతివైన ఓకలీ! తస్మిన్=ఆనలునియందు, తవ=నీకు, ఏషః= ఈ, ద్వేషః=వైరము, న సాంప్రతం=యుక్తము కాదు. వైరసేనినా =వీరసేనుని కుమారుడగు నలునితో, ఏతత్ = ఈ, వైరం= విరోధము, తే=నీకు, హితాయ=మేలునకై, న భవితా=కాబోదు.

సమాసములు :

యుగశేష - యుగేషు శేషః = యుగశేషః, తస్య సంబుద్ధిః = హేయుగశేష.

వైరసేనినా - వీరసేనస్య అపత్యం పుమాన్ = వైరసేనిః, తేన= వైరసేనినా.

భావము :

కృతాదినాలుగుయుగములలో శేషించిన యో కలీ! ఆనలునియందు నీకీ ద్వేషము తగదు. వీరసేనమహారాజు పుత్రుడైన నలునితోటి వైరము నీకు మేలును కలిగించదు. ॥149॥

శ్లో. తత్ర యామీ త్యసజ్జ్ఞానం రాజసంపరిహార్యతాం,
ఇతి తత్ర గతో మాగా రాజసంసది హాస్యతామ్. 150

ప. వి. తత్ర-యామి-ఇతి-అసజ్జ్ఞానం-రాజసం-పరిహార్యతాం-ఇతి-తత్ర-గతః-మాగాః-రాజసంసది-హాస్యతామ్.

అర్థము : హేకలే!=ఓకలీ!, తత్ర=ఆస్వయంవరమందు, యామి=పోవు చున్నాను, ఇతి = ఇటువంటి, రాజసం=రజోగుణముచే నేర్పడిన, అసజ్జ్ఞానం=చెడ్డబుద్ధి, పరిహార్యతాం=వర్జింపబడునుగాత, ఇతి= ఈ దుష్టబుద్ధివలన, తత్ర=అచ్చట, రాజసంసది=రాజసభయందు, గతః=పోయినవాడవై, హాస్యతాం = పరిహసింపదగియుండుటను, మాగాః=పొందకుము.

సమాసములు :

అసజ్జ్ఞానం - న సత్=అసత్, అసచ్చ తత్ జ్ఞానం చ =అసజ్జ్ఞానమ్.
రాజసంసది - రాజ్ఞః సంసత్=రాజసంసత్, తస్యాం=రాజసంసది.
హాస్యతాం - హసితుం యోగ్యః = హాస్యః, హాస్యస్య భావః= హాస్యతా, తాం=హాస్యతాం.

భావము :

ఓ కలీ! ఆ స్వయంవరమునకు బోగలనని రజోగుణముచే నేర్పడిన దుర్బుద్ధిని మానుకొనుము. ఇట్టి దుర్బుద్ధితో నచ్చటి రాజసభ కేగి పరిహాస పాత్రుడవు కాకుము. ॥150॥

శ్లో. గత్వాన్తరా నలం భైమీం నాఽకస్మాత్త్వం ప్రవేక్ష్యసి,
షణ్ణాం చక్ర మసంయుక్తం పఠ్యమానం డకారవత్.

ప.వి. గత్వా-అన్తరా-నలం-భైమీం-న-అకస్మాత్-త్వం-ప్రవేక్ష్యసి- షణ్ణాం- చక్రం-అసంయుక్తం-పఠ్యమానం-డకారవత్.

అర్థము : హేకలే!=ఓకలీ!, గత్వా=నిషధదేశములకు బోయి, నలం భైమీం అన్తరా=నలదమయంతులకుమధ్య, అకస్మాత్=వెంటనే, లేదా పాప మనెడి కారణములేకయే, త్వం=నీవు, న ప్రవేక్ష్యసి=ప్రవేశింపవు. నలుడు పుణ్యచరిత్రు డగుటవలన దమయంతి పాతివ్రత్యధర్మముతో

గూడినదగుటవలనను వారిద్దరిని నీవు పరాభవింపజాలవు. ఎట్లనగా, అసంయుక్తం=పూర్వము సంధిలేక వేరు గావింపబడిన ప్రకృతి ప్రత్యయముల విభాగము కలదియు పిదప కలుపబడి ప్రయోగార్హముగా పఠింపబడు, షణ్ణాం=షట్శబ్ద షష్ఠీ బహువచనముయొక్క, చక్రం అన్తరా=వర్ణ సమూహమునకు మధ్య, డకారవత్ = డకారమువలె, శాస్త్ర విధిలేక డకారమెట్లు "షణ్ణా" మను శబ్దఘటన వర్ణముల మధ్య ప్రవేశింపదో, అట్లే నీవును వారిద్దరి మధ్య ప్రవేశమును బొందజాలవు అని సాధర్మ్యోపమ. "షష్" శబ్దమునకంచు "షట్ చతుర్భ్యశ్చ" యను సూత్రముచే "ఆమ్" పరమైనపుడు నుడాగమము రాగా "నామ్" పరము కాగా "స్వాది ష్వసర్వనామస్థానే" యను సూత్రముచే పూర్వమునకు పదత్వ మేర్పడగా, "ఝలాం జశోఽన్తే" యను సూత్రము వలన షకారమునకు డకారము రాగా "న పదాన్తాత్" యను నిషేధనమునకు "అనామ్నవతి" యను నిషేధ ముండుటవలన "ష్టునా ష్టుః" అను సూత్రమువలన "ష్టుత్వము"చే "నామ్" లోని నకారమునకు ణత్వము రాగా, "యరోఽనునాసికే" త్యాది సూత్రముచే అననునాసికమగు డకారమునకును వ్యవస్థితవికల్పము ననుసరించి, నిత్యముగా ణకారము రాగా, ఏ విధముగను "షణ్ణాం" అను పదమధ్యమున డకారము స్వస్వరూపముతో ప్రవేశమును బొందజాలదు. ఆ విధముగనే వారిరువురి మధ్య నీవును డకారమువలె వికృతిని బొందక ప్రవేశమును బొందలేవు. కావున "షణ్ణాం చ క్రమసంయుక్తం పఠ్యమానం డకారవత్" అని "క్రమసంయుక్త"ముగా పదవిభాగము గావించుకొని, క్రమసంయుక్తం= క్రమముగా సంయుక్తమైన, యనగా కలసిపోయిన "షణ్ణామ్" అను శబ్దస్వరూపమునకు మధ్య డకారమెట్లు ప్రవేశింపదో అట్లే నీవును ప్రవేశింపజాలవని యర్థము. "షణ్ణామ్"అను పదఘటక వర్ణములు, కలియక ముందు "డకారము" స్వస్వరూపముతో నుండదని యర్థము. లేదా "షణ్ణామ్" అనునెడ ప్రకృతిప్రత్యయదశయందు నాకస్మికముగా "ఆగన్తుకాదేశ రూపముగా, డకారమెట్లు ప్రవేశించునో అట్లు నీవు ప్రవేశింపజాలవని వైధర్మ్యోపమ యైనను చెప్పవచ్చును."టకారవత్" అనియు పాఠము గలదు.

ఈ శ్లోకము ప్రక్షేపము. ప్రకాశవ్యాఖ్యాకారునిచే నిది పరిగ్రహింపబడినది. కావున మల్లినాథసూరి దీనిని వ్యాఖ్యానింపలేదు. ప్రకాశ వ్యాఖ్యతో నిది యిట స్వీకరింపబడినది.

సమాసములు :

అసంయుక్తం - న సంయుక్తం=అసంయుక్తం, తత్=అసంయుక్తం. *క్రమసంయుక్తం* - క్రమేణ సంయుక్తం=క్రమసంయుక్తం, తత్=క్రమసంయుక్తం. "చక్రమ సంయుక్తం" అను నెడ, "చ" కారము "భైమీం" అనునెడ నన్వయింపదగినది.

భావము :

ఓ కలీ! నీవు నిషధదేశములకు బోయి నలదమయంతుల మధ్య వెంటనే ప్రవేశింపజాలవు. లేదా పాపమనెడి కారణములేక ప్రవేశింపజాలవు. నలుడు పుణ్య చరిత్రుడు. దమయన్తి పాతివ్రత్యముతో గూడినది. కాన నీవు వారిరువురిని పరాభవింపజాలవు. దీనికి దృష్టాంతము:- "షణ్ణాం" అను శబ్దము తొలుత ప్రకృతి విభాగముతో గూడి వెనుక సంహితతో ననగా వర్ణముల నన్నింటిని కలిపి పఠించునపుడు ఆ వర్ణముల మధ్య "షడ్" అను డకారము, విధి ననుసరించి వికృత రూపము నొందక యెట్లు ప్రవేశింపదో, అట్లే నీవును వికృతరూపము నొందక ప్రవేశింపజాలవని యాశయము. తక్కిన విషయములు పైన వివరింపబడినవి.

శ్లో. అపరేఽపి దిశా మీశా వాచ మేనాం శచీపతేః,
అన్వమన్యన్త కిన్త్వేనాం నాదత్త యుగయో ర్యుగమ్. 151

ప. వి. అపరే-అపి-దిశాం-ఈశాః- వాచం- ఏనాం- శచీపతేః- అన్వమన్యన్త- కిం-తు-ఏనాం-న-ఆదత్త-యుగయోః-యుగం.

అర్థము: దిశాం=దిక్కులకు, అపరే=ఇతరులైన, ఈశాః = అధిపతులు, అనగా అగ్నిదేవుడు మున్నగువారలు, శచీపతేః=ఇంద్రునియొక్క, ఏనాం=ఈ, వాచం=ఉపదేశ వచనమును, అన్వమన్యన్త

దించిరి. అనగా నింద్రుని వాక్యము యుక్తము అని యభినందించిరి. కింతు = కాని, ఏనాం = ఈ మాటను, యుగయోః = కలిద్వాపరముల యొక్క, యుగం = జంట, కర్తుం = ఆచరించుటకు, న ఆదత్త = గ్రహింపలేదు, అనగా ఈ మాటను వినలేదు.

సమాసములు :

శచీపతేః-శచ్యాః పతిః = శచీపతిః, తస్య = శచీపతేః.

భావము :

అగ్ని మున్నగు ఇతర దిక్పాలురు గూడా నింద్రుని యుపదేశవచనములను ఆమోదించిరి. ఇంద్రుని మాట యుక్తమైనదని యభినందించిరి. కాని కలి ద్వాపరములజంట యీ యింద్రుని మాట నాచరించుటకు నంగీకరింపలేదు. ॥151॥

శ్లో. కలిం ప్రతి కలిం దేవాః దేవాన్ ప్రత్యేకశః కలిః,
సోపహాసం సమైర్వర్ణై రిత్థం వ్యరచయ న్మిథః. 152

ప. వి. కలిం-ప్రతి-కలిం-దేవాః-దేవాన్-ప్రతి-ఏకశః-కలిః-సోపహాసం-సమైః-వర్ణైః--ఇత్థం-వ్యరచయన్-మిథః.

అర్థము:- దేవాః = ఇంద్రాదిదేవతలు, కలిం ప్రతి = కలియుగమును గూర్చి, కలిశ్చ = కలియుగమును, దేవాన్ ప్రతి = దేవతలను గూర్చి, ఏకశః = ప్రత్యేకముగా, సమైః = సమానములైన, వర్ణైః = ఉభయార్థకములగు శబ్దములచే, ఇత్థం = చెప్పబోవు ప్రకారము, మిథః = ఒండొరులను గూర్చి, సోపహాసం = పరిహాసముతోడ, కలిం = కలహమును, వ్యరచయన్ = కావించిరి.

సమాసములు :

సోపహాసం - ఉపహాసేన సహితం యథా తథా = సోపహాసం.

భావము :

ఇంద్రాదిదేవతలు కలినిగూర్చియు, కలి ఇంద్రాదులనుగూర్చియు, సుభ యార్థకములగు శబ్దములచే చెప్పబోవుప్రకారము పరస్పరము పరిహాసపూర్వక ముగా తగవులాడుకొనిరి. ॥152॥

శ్లో. తత్రాఽగమన మేవార్హం వైరసేనే తయా వృతే,
ఉద్వేగేన విమానేన కిమనేనాఽపి ధావతా. 153

ప. వి. తత్ర-ఆగమనం-ఏవ- అర్హం-వైరసేనే-తయా-వృతే- ఉద్వేగేన-విమా నేన-కిం-అనేన-అపి-ధావతా.

అర్థము:- హే కలే=ఓ కలీ! తయా=ఆ దమయంతిచేత, వైరసేనే=వీర సేనునికుమారుడగు నలుడు, వృతే సతి=వరింపబడగా, తత్ర=ఆ స్వయంవరమందు, అగమనమేవ=పోకయుండుటయే, వరం=శ్రేష్ఠము, అతఏవ=ఇందువలననే, ఉద్వేగేన=మిక్కిలివేగముతో, ధావతా= శీఘ్రముగా వెళ్ళుచున్న, అనేన=ఈ, విమానేన=విమానముచే, కిం= ఏమి ప్రయోజనము? ఇపు డచటికి వెళ్ళుట నిష్ఫలము. పక్షాంతరమున:- హే ఇంద్ర!=ఓ ఇంద్రా! తత్ర=ఆ స్వయంవరమందు, తయా=ఆ దమయంతిచే, వైరసేనే = నలుడు, వృతే సతి = వరింపబడగా, అగమనమేవ=స్వర్గమునకు వెళ్ళక యుండుటయే, అర్హం=తగినది, దమయంతికై భూమికి వచ్చిన మీరు, దమయంతిచే వరింపబడనందు వలన గలిగిన యవమానముతో శచీదేవి మున్నగువారియెదుట ముఖమును జూపనసమర్థులు గాన స్వర్గమున కేమాత్రము పోరాదు. తథా=అట్లే, అపి ధావతా=ఆచ్ఛాదనముకలిగిన, విమానేన=మానములేనటువంటి, అనేన=ఈ ముఖదర్శనముచే నూహింపబడిన, ఉద్వేగేన=అవమానము వలన కలిగిన మనః సంక్షోభముచే, కిం?=ఏమి ప్రయోజనము? కాన నది చాలును. అనగా దానిని మఱుగుపరచుట వ్యర్థము. ధైర్యమును వహించి యొకవేళ దమయంతి లభించనందువలని దుఃఖమును మీరు కప్పిపుచ్చుకొన్నను నేను మీ భావములను జూచి చక్కగా నూహించితిని. కావున మీరు మీదుఃఖమును కప్పిపుచ్చుకొనుట వ్యర్థము.

సమాసములు :

వైరసేనే - వీరసేనస్య అపత్యం పుమాన్=వైరసేనిః, తస్మిన్=వైరసేనే.

అవిధావతా - అపిధా అస్యాస్తీతి=అపిధావాన్, తేన=అపిధావతా.

భావము :

ఇంద్రాదులతో కలిపురుషునకు జరిగిన కలహప్రకారమును వర్ణించుచున్నాడు.

ఓ కలీ! దమయంతి నలుని వరించిన పిదప నచ్చటికి వెళ్ళకయుండుట యుక్తము. కావున మిక్కిలి వేగముతో బరుగిడు నీవిమానముతో ప్రయోజన మేమి? ఇపు డచటికి వెళ్ళుట వ్యర్థము. పక్షాంతరమున:— ఓ యింద్రా! అ స్వయంవరమునందు దమయంతి నలుని వరించినపిదప అచ్చటినుండి మరలి వచ్చుటయే మీకు తగినపని. లేదా స్వర్గమునకు వెళ్ళకయుండుటయైనను తగినదే. ఏలయనగా, దమయంతిచే వరింపబడగలమని మీరు భూమికి వచ్చితిరి. కాని యామెచే మీరువరింపబడనందువలన స్వర్గమునకు మగిడిపోతిరేని శచీదేవి మున్నగువారి యెదుట మోము జూపుటకూడా మీకు శక్యముకాదు. ఏలయనగా, మీరు అవమానమునకు బాల్పడితిరి. కాన స్వర్గమునకు వెళ్ళకయుండుటయే మీకును తగినది. కాన నవమానభరముచే ముసుగువేసుకొని చిత్తచాంచల్యముతో బాధపడనేల? అనగా నీయవమానముచే నేర్పడిన వికారములను గప్పిపుచ్చుట వ్యర్థము. ధైర్యమును వహించి దమయంతి లభింపనిదానివలని యవమానమును మీరుకప్పిపుచ్చినను నేను మీభావములను చూచి యూహించుకొనుచున్నాను. కాన మీరిట్లు కప్పిపుచ్చుకొనుట వ్యర్థము. ॥153॥

ఇచ్చట రెండర్థములును ప్రకృతములే గాన ప్రకృతశ్లేషాలఙ్కారము.

శ్లో. పురా యాసి వరీతుం యా మగ్ర ఏవ తయా వృతే,
అన్యస్మిన్ భవతో హాఽఽఽస్యం వృత్తమేత త్త్రిపాకరమ్.154

ప. వి. పురా-యాసి- పరీతుం-యామ్-అగ్రే-ఏవ - తయా-వృతే-అన్యస్మిన్ - భవతః-హా-ఆస్యం-వృత్తమ్-ఏతత్-త్రపాకరం.

అర్థము: హే కలే!=ఓ కలీ, యాం=ఏ దమయంతిని, వరీతుం = భార్యగా వరించుటకు, పురా =శీఘ్రముగా, యాసి=పోగలవు. అనగా, పురా యాస్యసి=పోబోవుచున్నావు అని యర్థము. తయా=ఆ దమయంతిచే, అగ్రే=ముందే, అనగా నీవు వచ్చుటకు ముందే, అన్యస్మిన్=మరియొక పురుషుడు, వృతే సతి=వరింపబడగా, త్రపాకరం, త్రపా=సిగ్గునకు, ఆకరం = గనివంటిదిగా, వృత్తం=ఏర్పడిన, ఏతత్=ఈయెదుట నున్న, భవతః=నీయొక్క, ఆస్యం=మోమునుగూర్చి, హా=శోచనీయ మైనది.

పక్షాంతరమున: హే వహ్నే!=ఓ అగ్నీ, పురా = పూర్వము, యాం=ఏ దమయంతిని, వరీతుం=వరించుటకు, యాసి=పోతివో, తయా = ఆ దమయంతిచే, అగ్రే ఏవ=నీసమక్షమునందే, అన్యస్మిన్=మరియొక డైన నలుడు, వృతే సతి = వరింపబడగా, భవతః = నీయొక్క, ఏతత్=ప్రత్యక్షముగా గనబడు, వృత్తః=గుండ్రమైన, ఆస్యం= ముఖము, త్రపాకరం=లజ్జాకరముగా, జాతం=ఏర్పడినది. హా= దుఃఖము.

సమాసములు :

త్రపాకరము - త్రపాయాః ఆకరః=త్రపాకరః, తం=త్రపాకరం, పక్షాంతరమున, త్రపాం కరోతీతి=త్రపాకరం.

భావము :

ఓ కలీ! దమయంతిని భార్యగా వరించుటకు పోబోవుచున్నావు. కాని నీవు పోకముందే దమయంతి మరియొకడైన నలుని వరించుటవలన సిగ్గుకు గనిగా నేర్పడిన నీ మోమునుగూర్చి దుఃఖము గలుగుచున్నదని అగ్నిదేవుడు కలికి జెప్పెను.

పక్షాంతరమున-ఓ అగ్నీ! పూర్వము దమయంతిని వరించుటకు వెళ్ళితివి. కాని ఆ దమయంతి నీ సమక్షమునందే మరియొకడైన నలుని వరింపగా నీ గుంభ్ర మైన ముఖము లజ్జను గల్గించునదిగా నేర్పడినది. ఇది యెంత కష్టమైన విషయము? అని కలి, అగ్నిదేవునిగూర్చి పలికెను. ॥154॥

శ్లో. పత్యౌ తయా వృతేఽన్యస్మిన్ యదర్థం గతవానసి,
భవతః కోపరోధ స్స్యా దక్షమస్య వృధారుషః. 155

ప. వి. పత్యౌ - తయా-వృతే - అన్యస్మిన్ - యదర్థం - గతవానసి-భవతః - కోపరోధః -స్యాత్-అక్షమస్య-వృధారుషః.

అర్థము: హేకలే!=ఓకలీ!, యదర్థం=ఏభార్యకొఱకు, గతవాన్=పోయిన వాడవుగా, అసి=అగుచున్నావో, తయా=ఆ దమయంతిచే, అన్యస్మిన్ =మఱియొకడు, వృతే సతి=వరింపబడగా, ననగా భర్తగా వరింప బడగా, అక్షమస్య= దానికిబదులు చేయుట కసమర్థుడవైన (కావుననే) వృధారుషః=వ్యర్థమైన రోషముగలిగిన, భవతః=నీకు, కోపరోధః= క్రోధము, శమించుట స్యాత్ = అవునుగాత అని యముడు కలికి జెప్పెను.

పక్షాంతరమున: హే యమ!=ఓ యమా!, యదర్థం=దేనికొఱకు, గతవానసి= ముందు వెడలితివో, అక్షమస్య=ఓర్పులేని, భవతః=నీకంటె, అధ స్స్యాత్=హీనుడు, అపరః=మరియొకడు, నీకంటె హీనుడు ఎవ్వడును లేడని యర్థము. అని కలిపురుషుడు యమునకు చెప్పెను.

సమాసములు :

యదర్థం- యస్మై=యదర్థం,
కోపరోధః- కోపస్యరోధః=కోపరోధః,
అక్షమస్య- న క్షమా యస్య సః=అక్షమః, తస్య=అక్షమస్య.

భావము :

ఓ కలీ! ఏ దమయంతిని భార్యగా వరించుటకు వెళ్ళితివో, ఆ దమయంతి మరియొకనిని భర్తగా వరింపగా, దానికి ప్రతీకారము జేయుట కసమర్థుడవై,

వ్యర్థముగా రోషపడుచున్న నీయొక్క రోషము శమించునుగాత యని యముడు కలికి జెప్పెను.

ఓ యమా! దేనికొఱకు పోతివో, ఆ దమయంతి మరియొకడైన నలుని వరింపగనే యోర్వ్వలేని నీకంటె నధముడు మరియొక డుండునా ? ఎవ్వడు లేడు. ॥155॥

శ్లో. యాసి స్మ రంజయన్ కాంత్యా యోజనౌఘం మహోర్వ్వతా,
స మూఢ స్త్వం వృతేఽన్యస్మిన్ కిం న హ్రీ స్తేఽత్ర పామర.

ప. వి. యాసి-స్మరం-జయన్-కాంత్యా-యోజనౌఘం-మహోర్వ్వతా-సః-మూఢః-త్వం-వృతే-అన్యస్మిన్-కిం-న-హ్రీః-తే-అత్ర-పామర.

అర్థము: హే పామర!=ఓనీచుడైన కలీ! త్వం=నీవు, కాన్త్యా=సౌందర్యముచే స్మరం=మన్మథుని, జయన్=జయించుచు, ననగా నలఙ్కార విశేషములచే మన్మథునికంటె నధికసౌందర్యవంతుడ వగుచు, మహోర్వ్వతా=గొప్ప అశ్వమువంటిదైన విమానముచే, సమూఢస్సన్=బాగుగా మోయబడినవాడ వగుచు, యోజనౌఘం, యోజన=నాలుగుకోసుల, ఓఘం=సమూహమును, అనగా బెక్కుకోసుల దూరమును, యాసి=వెళ్ళుచున్నావు, కిన్తు=కాని, అత్ర = ఈ స్వయంవరమునందు, అన్యస్మిన్=మరియొకడగు నలుడు, వృతే సతి=వరింపబడగా, తే=నీకు, హ్రీః=సిగ్గు, న కిం?=లేదా యేమి? అనగా తప్పక కలుగగలదు అని వరుణుడు కలినిగూర్చి చెప్పెను.

పక్షాంతరమున :- హే అత్రప!=ఓ సిగ్గులేని, అమర!=సురుడవైన వరుణా ! యః=ఏ, త్వం=నీవు, కాన్త్యా=నీ దేహ సౌందర్యముచే, జనౌఘం=జనసమూహమును, రంజయన్=రంజిల్లజేయుచు, మహోర్వ్వతా=గొప్పగుఱ్ఱముచే, యాసి స్మ=పోవుచుంటివో, సః=అటువంటి త్వం=నీవు, మూఢః=మూర్ఖుడుగా, అసి=అగుచున్నావు. అత్ర=ఈ స్వయంవరమునందు, అన్యస్మిన్=మరియొకడగు నలుడు, వృతే సతి=వరించబడగా, తవ = నీకు, హ్రీః=సిగ్గు, న, కిం?=లేదా యేమి? తప్పక యుండగలదు.

వి. ఇచ్చట నర్మములను రెండును ప్రకృతములే గాన కేవల ప్రకృతశ్లేష. ఇట్లే అగ్నియముల గూర్చిన శ్లోకములయందును గ్రహింపవలయును.

సమాసములు :

అత్రప-అవిద్యమానా త్రపా యస్య సః=అత్రపః, తస్య సంబుద్ధిః= హే అత్రప!
యోజనౌఘం- యోజనానాం ఓఘః=యోజనౌఘః, తం=యోజనౌఘం.
మహార్వతా- మహాంశ్చాసౌ అర్వా చ=మహార్వా, తేన=మహార్వతా.

భావము :

వరుణుడు కలినిగూర్చి చెప్పుచున్నాడు. ఓ నీచుడవైన కలీ! నీవు అలంకారములు చేసుకొనుట వలన నేర్పడిన కాంతిచే, మన్మథునికంటెను అధిక సౌందర్యవంతుడుగా వెలుగుచు, గొప్ప గుఱ్ఱమువలె వేగము గలిగిన విమానముతో పెక్కుయోజనముల దూరము కొనిపోబడుచు, వెళ్ళుచున్నావు. కాని ఈ స్వయంవరమందు నీ కంటె భిన్నుడైన నలుడు దమయంతిచే వరింపబడగా, మరల దమయంతిని వరింపగోరుటలో సిగ్గులేదా యేమి? తప్పక సిగ్గు కలుగ గలదు అని ఆశయము.

పక్షాంతరమున:- కలి వరుణునిగూర్చి చెప్పుచున్నాడు. ఓయీ సిగ్గులేని సురుడవైన వరుణా! నీవు నీ దేహకాంతిచే జన సమూహమును రంజింపచేయుచు గొప్ప గుఱ్ఱముపై స్వయంవరమును గూర్చి వెళ్ళుచుంటివి. అటువంటి నీవు మూఢుడవు. ఈ స్వయంవరమున దమయన్తి నలుని వరించగా నీకు సిగ్గు గలుగదా యేమి? తప్పక కలుగవలయును. ॥156॥

శ్లో. నలం ప్రత్యనపేతార్తి తార్తీయీక తురీయయోః,
యుగయో ర్యుగలం బుద్ధ్వా దివి దేవా ధియం దధుః. 157

ప.వి. నలం-ప్రతి-అనపేతార్తి-తార్తీయీకతురీయయోః-యుగయోః-యుగలం బుద్ధ్వా-దివి-దేవాః-ధియం-దధుః.

అర్థము : అథ = పిదప, దేవాః=ఇంద్రాదులగు వేల్పులు, తార్తీయీకతురీయయోః, తార్తీయీక=మూడవదైన ద్వాపరము, తురీయయోః=నాలుగవదైన కలి, యుగయోః=యుగములయొక్క, యుగలం=రెంటిని, నలంప్రతి=నలునిగూర్చి, అనపేతార్తి, అనపేత=తొలగనటువంటి, ఆర్తి=బాధింపగోరికగలదిగా, బుద్ధ్వా=తెలిసికొని, దివి=స్వర్గమునందు, ధియం=బుద్ధిని, దధుః=చేసిరి. అనగా స్వర్గమునకు వెళ్ళ నిశ్చయించిరి.

సమాసములు :

అనపేతార్తి-న అపేతా=అనపేతా, అనపేతా ఆర్తిః యస్య తత్=అనపేతార్తి.
తార్తీయీకతురీయయోః - తార్తీయీకశ్చ తురీయశ్చ, తార్తీయీకతురీయౌ, తయోః=తార్తీయీకతురీయయోః.

భావము :

తరువాత నింద్రాదిదేవతలు మూడవయుగమైన ద్వాపరము నాలుగవ యుగమైన కలి యను రెండు యుగములకును తామెంత చెప్పినను నాయుగములకు నలుని పీడింపపలయునను గోరిక తొలగనందువలన వారు ఆ రెండు యుగములను వదలి స్వర్గమునకు బోవ నిశ్చయించుకొనిరి. ॥157॥

శ్లో. ద్వాపరైకపరీవారః కలిర్మత్సరమూర్ఛితః,
నలనిగ్రాహిణీం యాత్రాం జగ్రాహ గ్రహిలః కిల. 158

ప. వి. ద్వాపరైకపరీవారః-కలిః-మత్సరమూర్ఛితః-నలనిగ్రాహిణీం-యాత్రాం-జగ్రాహ-గ్రహిలః-కిల.

అర్థము : మత్సరమూర్ఛితః=నలునిపై వర్ధిల్లిన యసూయగలిగిన (కావుననే) గ్రహిలః=పట్టుదల గలిగిన, కలిః = నాల్గవయుగము, ద్వాపరైకపరీవారః, ద్వాపర=మూడవ యుగమే, ఏక=ముఖ్యమైన, పరీవారః=

పరిజనము గలవాడై, అనగా ద్వాపరయుగమే సహాయముగా గలవాడై, నలని[గ్రాహిణీం = నలుని పీడించుటయే [ప్రయోజనముగా గలిగిన, యా[త్రాం=[ప్రయాణమును, జ[గ్రాహ=పట్టుకొనెను. అనగా నలుని పీడించుటకై పయనించెనని యర్థము.

సమాసములు :

ద్వాపరైకపరీవారః-ద్వాపరః ఏకః పరీవారః యస్య సః = ద్వాపరైక పరీవారః.
మత్సరమూర్ఛితః-మత్సరః మూర్ఛితః యస్య సః=మత్సరమూర్ఛితః.
[గహిలః-[గహః అస్యాస్తీతి=[గహిలః.

భావము :

తరువాత నాకలిపురుషుడు నలునియందు బగ పెరుగుటచే పట్టుదల గలిగి ద్వాపరయుగమును మా[త్రమే సహాయము చేసికొని నలుని పీడించుటకై పయన మాయెను. ॥158॥

శ్లో. నలేష్టాపూర్త సమ్పూర్తే ర్దూరదుర్గా నముం [ప్రతి,
నిషేధన్ నిషధాన్ గన్తుం విఘ్న స్సంజఘటే ఘనః. 159

ప. వి. నలేష్టాపూర్తసంపూర్తేః-దూరదుర్గాన్-అముం - [ప్రతి-[ప్రతినిషేధన్ - నిషధాన్-గన్తుం-విఘ్నః-సంజఘటే-ఘనః.

అర్థము: నలేష్టాపూర్త సంపూర్తేః, నల=నలుని యొక్క, ఇష్టా=యాగముల ననుష్ఠించుట, పూర్త=తటాకాదుల నిర్మించుట యను ధర్మములచే, సమ్పూర్తేః=నిండియుండుటవలన, అనగా పెక్కు ధర్మములను నను ష్ఠించుటచే నేర్పడిన చిహ్నములతో నిండియుండుటవలన, అముం [ప్రతి =ఈ కలిని గూర్చి, దూరదుర్గాన్, దూర=మిక్కిలి, దుర్గాన్= [ప్రవేశింప శక్యములుగాని, నిషధాన్=నిషధదేశములను, గన్తుం = వెళ్ళుటకు, నిషేధన్=వారించునట్టి, ఘనః=ఘనమైనటువంటి, విఘ్నః=

= విఘ్నము, సంజఘటే= ఘటిల్లినది. ధర్మముచే రక్షితములైన నిషధదేశములు కలిపురుషునకు ప్రవేశింప నశక్యములైనవని యర్థము.

సమాసములు :

నలేష్టాపూర్తసమ్పూర్తేః - ఇష్టం చ పూర్తం చ=ఇష్టాపూర్తే, నలస్య ఇష్టాపూర్తే=నలేష్టాపూర్తే, నలేష్టాపూర్తయోః సమ్పూర్తిః = నలేష్టాపూర్తసమ్పూర్తిః, తస్యాః=నలేష్టాపూర్తసమ్పూర్తేః.

దూరదుర్గాన్-దూరం దుర్గాః=దూరదుర్గాః, తాన్=దూర దుర్గాన్.

భావము :

నలుడు గావించిన యాగములవలనను నలుడు నిర్మించిన తటాకాదుల వలనను గల్గిన పుణ్యములచే నిషధదేశములు వ్యాప్తములై యా పుణ్యములనెడి ధర్మములచే రక్షితములుగా నుండుటచే, పాపరూపమైన కలికి నిషధదేశములు మిక్కిలి ప్రవేశింప సాధ్యములుగానివై వాని నచ్చట వారించునట్టి ఘనమైన విఘ్నము సంభవించినది. ॥158॥

శ్లో. మణ్డలం నిషధేన్ద్రస్య చన్ద్రస్యే వామలం కలిః,
ప్రాప మ్లాపయితుం పాపః స్వర్భానురివ సంగ్రహాత్. 159

ప. వి. మణ్డలం-నిషధేన్ద్రస్య-చన్ద్రస్య-ఇవ-అమలం-కలిః-ప్రాప-మ్లాపయితుం పాపః-స్వర్భానుః-ఇవ-సంగ్రహాత్.

అర్థము: పాపః=పాపియైన, కలిః=కలిపురుషుడు, పాపః=పాపగ్రహముల మధ్య పఠింపబడుటవలన పాపియగు, స్వర్భానురివ=రాహువువలె, అమలం=నిర్మలమైన, అనగా పాపరహితమైన, నిషధేన్ద్రస్య = నిషధ రాజగు నలునియొక్క, మణ్డలం=రాష్ట్రమును, అమలం = నిర్మల మైనదై పరిపూర్ణ ప్రకాశము గల్గిన, చన్ద్రస్య=చంద్రునియొక్క, మండల

మివ = బింబమునువలె, సంగ్రహాత్ = పట్టుదలవలనను, గ్రహణ యోగమువలనను, మ్లాపయితుం = నాశము గావించుటకు, ప్రాప = పొందెను.

సమాసములు :

నిషధేన్ద్రస్య-నిషధానాం ఇన్ద్రః=నిషధేన్ద్రః, తస్య=నిషధేన్ద్రస్య.

భావము :

పాపియగు కలిపురుషుడు పాపియగు రాహువువలె, పాపములేని నలుని రాజ్యమును, నిర్మలమైన చంద్రమండలమును వలె, మొండితనముతోడను, గ్రహణ యోగమువలనను నాశము చేయుటకు నాదేశమును ప్రవేశించెను. అనగా పాపియగు రాహువు పున్నమనాడు నిర్మలమై పూర్ణమై వెలుగొందు చంద్రమండలమును గ్రహణయోగమువలన బట్టుకొని ఎట్లు నాశము జేయునో, అట్లే కలి పురుషుడును పాపములేని పవిత్రమైన నలుని నిషధరాజ్యమును హఠముతో నాశము గావించుటకు ప్రవేశించెను.

ఈ శ్లోకము ప్రక్షేపము. ప్రకాశకారుడగు నారాయణభట్టుతు వ్యాఖ్యానించుటవలన ఇట జేర్పబడినది. ॥159॥

శ్లో. కియతాథ చ కాలేన కాలః కలి రుపేయివాన్,
భైమీభర్తు రహంమానీ రాజధానీం మహీభుజః. 160

ప. వి. కియతా-అథ-చ-కాలేన-కాలః-కలిః-ఉపేయివాన్-భైమీభర్తుః - అహంమానీ-రాజధానీం-మహీభుజః.

అర్థము: అథ=ఇంద్రాది దేవతల సమక్షమునుండి బయలుదేరిన పిదప, కియతా చ కాలేన=కొద్ది కాలముచేతనే, అహంమానీ-అహంకారము గలిగిన, కలిః కాలః=యుగరూపమైన, కాలముయొక్క స్వరూపము గలిగిన, లేదా పాపాత్ముడగుటవలన నల్లని వన్నె గలిగిన కలియుగ పురుషుడు,

భైమీభర్తుః = దమయంతికి భర్తయైన, మహీభుజః = నలమహారాజు యొక్క, రాజధానీం=ప్రధాన నగరమును, ఉపేయివాన్ = చేరెను.

సమాసములు :

భైమీభర్తుః - భైమ్యాః భర్తా=భైమీభర్తా, తస్య=భైమీభర్తుః.
అహంమానీ - అహమితి మానీ=అహంమానీ.

రాజధానీం - రాజానః ధీయన్తే అస్మిన్నితి = రాజధానీ, తాం = రాజధానీం.

భావము :

ఆ దేవతల సన్నిధినుండి పయనించిన పిదప కొలదికాలము గడువగనే, యా యహంకారియైనట్టి యుగస్వరూపుడైన కలిపురుషుడు, లేదా పాపియగుట వలన నల్లనివన్నెగలిగిన కలిపురుషుడు, దమయంతిభర్తయగు నలమహారాజు యొక్క రాజధానిని ప్రవేశించెను. ॥160॥

శ్లో. వేదా నుచ్చరతాం తత్ర ముఖా దాకర్ణయన్ పదమ్,
న ప్రసారయితుం కాలః కలిః పద మపారయత్. 161

ప. వి. వేదాన్ - ఉచ్చరతాం - తత్ర - ముఖాత్ - ఆకర్ణయన్ - పదమ్-న-ప్రసారయితుం-కాలః-కలిః-పదం-అపారయత్.

అర్థము : తత్ర=ఆ రాజధానియందు, వేదాన్=వేదములను, ఉచ్చరతాం= పఠించుచున్న వైదికులయొక్క, ముఖాత్=వదనమునుండి, పదం= మంత్రముయొక్క నాల్గవభాగమనెడి పదసమూహమును, ఆకర్ణయన్= వినుచున్నట్టి, కాలః=కలిసమయస్వరూపుడైన, కలిః=పాపాత్ముడైన కలిపురుషుడు, పదం = అడుగును, ప్రసారయితుం = విస్తరింప జేయుటకు, న అపారయత్=సమర్థుడు కాలేదు.

అర్థము: సః=ఆ కలిపురుషుడు, తత్ర=ఆ నగరమందు, ఉపన్రమాయాః= ఉపాసకుని యొద్దకు తనంతట వచ్చిన, విశ్వాయాః=సజాతీయురాలును విజాతీయురాలును బోదగినదియు బోదగనిదియు నగు స్త్రీని, క్రమం= కామించునట్టి యొక పురుషుని, వీక్ష్య=చూచి, తుష్టవాన్ = సంతోషించెను. అతడు మహాపాపి యగుటవలన తన కాశ్రయ మీయగలడను కోరికతో సంతోషించెనని యర్థము. అథ=పిదప, ననగా నా పురుషుని జూచిన పిదప, తం=ఆ కామించు పురుషుని, వామదేవాభ్యుపాసకం, వామదేవ = వామదేవుడను శివాంశమగు దైవమును, ఉపాసకం = పూజించువానినిగా, విభావ్య=గ్రహించి, మమ్లౌ=దుఃఖించెను. వామదేవోపాసకులు "న కాఙ్చన స్వయ మాగతాం పరిహరేత్" యను శాస్త్రమును అనుసరించి తన యంతట వచ్చిన స్త్రీని వలదని పరిహరింపగూడదు కాన నా స్త్రీతోటి సంగమము దోషము కానందువలన నా కలిపురుషుడు దుఃఖించెను.

సమాసములు :

వామదేవాభ్యుపాసకం - వామదేవస్య అభ్యుపాసకః = వామదేవాభ్యుపాసకః, తం=వామదేవాభ్యుపాసకం.

భావము :

ఆ కలిపురుష డానగరమందు తన యంతట తానుగా వచ్చి కామేచ్ఛను ప్రకటించిన స్త్రీ పొందదగినదా ? పొందదగనిదా ? యను వివేచన లేకయే సంగమించు చున్న యొకనిని జూచి, యతడు మహాపాతకియని భావించి యతడు తన కాశ్రయము గాగలడని సంతోషించెను. కాని యతని వివరములు తెలియగా నతడు వామదేవోపాసకు డనియు నా వామదేవోపాసకులకు "న కాంచన స్వయ మాగతాం పరిహరేత్" యను శాస్త్రము ననుసరించి తన యంతట తానుగా వచ్చిన స్త్రీని జాతి వివేచన లేక సంగమింప వచ్చును గాన నది యాతనికి పాపముగానందువలన నితడు మిక్కిలి వగచెను. ఇచట "వామదేవ్యభ్యుపాసకమ్" అను పాఠాంతరము ననుసరించి వామదేవియను స్త్రీ దేవత నితడుపాసించునని తెలియవలెను.

శ్లో. వైరిణీ శుచితా తస్మై న ప్రవేశం దదౌ భువి,
న వేదధ్వని రాలమ్బ మమ్బరే వితతార చ. 193

ప. వి. వైరిణీ-శుచితా-తస్మై-న-ప్రవేశం-దదౌ-భువి-న-వేదధ్వనిః-ఆలమ్బం-అంబరే-వితతార-చ.

అర్థము:- వైరిణీ = ఆ కలిపురుషునకు గిట్టనటువంటి, శుచితా = ప్రజలు తమ లోపలను తమ వెలుపలను శుద్ధి కలిగియుండుటయు, గోమయాదులచే నలికి యింటిని, వాకిలిని శుభ్రముగా నుంచుకొనుట యనునది, తస్మై = ఆ కలిపురుషునకు, భువి = నిషధభూమియందు, ప్రవేశం = ప్రవేశమును, న దదౌ = ఈయలేదు. తథా = అట్లే, అమ్బరే చ = ఆ నగరమునకు జెందిన యాకసమునందును, వేదధ్వనిః = వేదనాదము, ఆలమ్బనం = ఆశ్రయమును, న వితతార = ఈయలేదు.

సమాసములు :

వైరిణీ - వైర మస్యాః అస్తీతి వైరిణీ.
వేదధ్వనిః - వేదానాం ధ్వనిః = వేదధ్వనిః.

భావము ;

కలికి గిట్టనటువంటి శుద్ధి యనగా ప్రజలలోని యంతశ్శుద్ధియు, బాహ్యశుద్ధియు, గోమయాదులచే నిండ్ల నలుకుటచే నేర్పడిన లోపలి వెలుపలి శుద్ధియు నాకలిపురుషునకు నిషధభూమియందు బ్రవేశ మీయలేదు. అట్లే యానగరమునకు సంబంధించిన యాకాశమందు వ్యాపించిన బ్రహ్మఘోష మచ్చట నెలకొనుటకును నవకాశ మొసంగలేదు. ॥193॥

శ్లో. దర్శస్య దర్శనాత్ కష్ట మగ్నిష్టోమస్యచాఽఽనశే
జుహూర్ణే పౌర్ణమాసేక్షీ సోమం సోఽమన్య తాంతకమ్. 194

27)

ప. వి. దర్శస్య- దర్శనాత్-కష్టం-అగ్నిష్టోమస్య-చ-ఆనశే- జుఘూర్ణే-పౌర్ణమాసేక్షీ-సోమం-సః-అమన్యత-అంతకమ్.

అర్థము:- సః = ఆ కలిపురుషుడు, దర్శస్య = దర్శమనెడు యమావాస్యయం దనుష్ఠింపబడు యాగమును, అగ్నిష్టోమస్య=అగ్నిష్టోమమను యాగమును, దర్శనాత్=చూచుటవలన, కష్టం=గొప్పకష్టమును, ఆనశే=పొందెను. తథా=అట్లే, పౌర్ణమాసేక్షీ=పూర్ణిమయిం దనుష్ఠింపబడు యాగమును చూచినవాడై, జుఘూర్ణే=భ్రమించెను. అనగా మూర్ఛను బొందెనని యర్థము. తథా = అట్లే, సోమం = సోమయాగమును, అంతకం=యమునిగా, అమన్యత=తలచెను.

సమాసములు :

పౌర్ణమాసేఽక్షీ - పూర్ణమాసే భవః=పౌర్ణమాసః, పౌర్ణమాసం ఈక్షత ఇతి=పౌర్ణమాసేఽక్షీ.

భావము :

ఆ కలిపురుషుడు అమావాస్యయం దాచరించెడి దర్శయాగమును, అగ్నిష్టోమయాగమును గాంచి దుఃఖము నొందెను. పూర్ణిమయం దాచరించెడి పౌర్ణమాసయాగమును గాంచి యాతడు మూర్ఛనొందెను. సోమయాగమును యమునితో సమానముగా జూచెను. ॥194॥

శ్లో. తేనాదృశ్యన్త వీరఘ్నాః న తు వీరహణో జనాః,
నాఽపశ్యత్ సోఽభినిర్ముక్తాన్ జీవన్ముక్తా నవైక్షత. 195

ప. వి. తేన-అదృశ్యన్త- వీరఘ్నాః-న-తు-వీరహణః-జనాః-న-అపశ్యత్-సః-అభినిర్ముక్తాన్-జీవన్ముక్తాన్-అవైక్షత.

అర్థము:- తేన=ఆ కలిపురుషునిచేత, వీరఘ్నాః=క్షత్రియధర్మము ననుసరించి యుద్ధమునందు వీరులను జంపెడి (జనాః=జనులు) అదృశ్యన్త=చూడ

బడిరి. తు=కాని, వీరహణః=క్షత్రియులను జంపెడి, జినాః=భట్ట భాస్కరుడుమున్నగు నగ్నిత్యాగులు, న అదృశ్యన్త = చూడబడలేదు, సః=ఆ కలిపురుషుడు, అభినిర్మ్రుక్తాన్ = సూర్యు డస్తమించునపుడు నిదురించెడి యాచారవిహీనులను, నాపశ్యత్=చూడలేదు. కింతు=కాని, జీవన్ముక్తాన్ = జీవన్ముక్తులనబడు నాత్మానందమునొందు జ్ఞానులను, అవైక్షత=చూచెను.

సమాసములు :

వీరఘ్నాః - వీరాన్ ఘ్నన్తీతి=వీరఘ్నాః.
వీరహణః - వీరాన్ హన్తీతి=వీరహణః.
అభినిర్ముక్తాన్ - అభినిర్మ్రుక్తాః = అభినిర్మ్రుక్తాః, తాన్ = అభి నిర్మ్రుక్తాన్.
జీవన్ముక్తాన్ - జీవన్తశ్చ తే ముక్తాశ్చ = జీవన్ముక్తాః, తాన్= జీవన్ముక్తాన్.

భావము :

ఆ కలిపురుషుడు యుద్ధరంగమున వీరులను జంపెడి జనులను ఆ నగర మందు గాంచెను. కాని క్షత్రియులను జంపెడి జనులైన భట్టభాస్కరులను చూడ లేదు. లేదా అగ్నిహోత్రమును బరిత్యజించుటచే వీరఘ్ను లనబడువారిని జూడ లేదు. మరియు నా కలిపురుషుడు సూర్యాస్తమయకాలమందు నిదురించునట్టి యాచారహీనుల నచ్చట జూడలేదు. మఱేమనగా జీవించియు మోక్షమునొందిన జీవన్ముక్తు లనబడు నాత్మానందానుభూతిగలవారిని అనగా జీవిత దశయందే రూపాది విషయములను బరిత్యజించి యాత్మయందే యానంద మనుభవించెడి బ్రహ్మజ్ఞానులను జూచెను. ॥195॥

శ్లో. స తుతో షాశ్నతో విప్రాన్ దృష్ట్వా స్పృష్టపరస్పరాన్,
హోమశేషీభవత్సోమభుజ స్తాన్వీక్ష్య దూనవాన్. 196

ప.వి. సః-తుతోష-అశ్నతః-విప్రాన్-దృష్ట్వా-స్పృష్టపరస్పరాన్ - హోమశేషీ భవత్సోమభుజః-తాన్-వీక్ష్య-దూనవాన్.

అర్థము : సః=ఆ కలిపురుషుడు, స్పృష్టపరస్పరాన్=, స్పృష్ట = తాకబడిన, పరస్పరాన్ = ఒండొరులు గల్గినవారై, అశ్నతః = భుజించుచున్న, విప్రాన్=బ్రాహ్మణులను, దృష్ట్వా=చూచి, తుతోష=సంతోషించెను, భోజనకాలమం దొండొరులను దాకికొనరాదను నిషేధమునకు వ్యతిరిక్తమును వారాచరించుటవలన పాపులై తనకాశ్రయ మిత్తురని భావించి సంతోషించెనని యర్థము. అథ=పిదప, తాన్=అవ్విధముగా భుజించు విప్రులను, హోమశేషీభవత్సోమభుజః, హోమశేషీభవత్=హోమశేషమైన, సోమ=సోమలతయొక్క చూర్ణమును, భుజః=భుజించువారినిగా, వీక్ష్య=చూచి, దూనవాన్=పరితపించెను.

సమాసములు :

స్పృష్టపరస్పరాన్ - పరే చ పరే చ ఏషాం వ్యతిహారః = పరస్పరే, స్పృష్టాః పరస్పరే యేషాం తే=స్పృష్టపరస్పరే, తాన్=స్పృష్టపరస్పరాన్.

హోమశేషీభవత్సోమభుజః- అశేషః శేషః సమ్పద్యమానః భవన్=శేషీభవన్, హోమస్య శేషీభవన్=హోమశేషీభవన్, హోమశేషీభవంశ్చాసౌ సోమశ్చ=హోమశేషీభవత్సోమః,హోమశేషీభవత్సోమం భుఞ్జత ఇతి=హోమశేషీభవత్సోమభుజః, తాన్=హోమశేషీభవత్సోమభుజః.

భావము :

ఆ కలిపురుషుడు, ఒండొరుల నంటుకొనుచు భుజించుచున్న విప్రులను గాంచి సంతోషించెను. ఏల యనగా, భుజించుకాలమున నొండొరుల నంటుకొనరాదనెడి నిషేధము నుల్లంఘించినందువలన వారు పాపులై తన కాశ్రయ మీయగలరని యతని తలంపు. కాని వారు హోమము జేయగా మిగిలిన సోమలతా చూర్ణమును భుజించుటను చూచి దుఃఖించెను. "న సోమే నోచ్ఛిష్టో భవతి"

యను శ్రుతి ననుసరించియు, "ఇక్షుదణ్డే,తిలే, సోమే నోచ్ఛిష్టో మను రబ్రవీత్" యనుస్మృతి ననుసరించియు సోమమును భక్షించునపుడు ఒండొరులను స్పృశించు కొనినచో దోషములేదు, కాన వారికి పాపము కలుగనందువలన కలి దుఃఖించె నని యాశయము. ॥196॥

శ్లో. దృష్ట్వా జనం రజోజుష్టం తుష్టిం ప్రాప్నో ఝటి త్యసౌ,
తం పశ్యన్ పావనస్నానావస్థం దుఃస్థ స్తతోఽభవత్. 197

ప.వి. దృష్ట్వా-జనం-రజోజుష్టం-తుష్టిం-ప్రాప్నోత్ - ఝుటితి - అసౌ-తం - పశ్యన్-పావనస్నానావస్థం-దుఃస్థః-తతః-అభవత్.

అర్థము : అసౌ = ఈ కలిపురుషుడు, రజోజుష్టం = ధూళిచే వ్యాప్తుడైన, జనం=జనమును, దృష్ట్వా=చూచి, ఝుటితి=వెంటనే, తుష్టిం=సంతోష మును, ప్రాప్నోత్=పొందెను, అట్టి జనమును జూచి యితడు నిషేధింప బడిన మేకలు గాడిదలు మున్నగువాని గిట్టలనుండి పైకిలేచిన ధూళితో గూడియున్నాడని నిశ్చయించుకొని, యితడు తన కాశ్రయ మీయగలడని భావించి సంతోషించెనని యర్థము. తతః=అతనిని, జక్కగా జూచిన పిదప, తం=ఆ ధూళితో గూడిన జనుని, పావనస్నానావస్థం, పావన= పవిత్రపఱచెడి, స్నాన=గోధూళితోటి స్నానము యొక్క, అవస్థం = దశగల వానినిగా, పశ్యన్=చూచుచు, దుఃస్థః=దుఃఖము నొందిన వాడుగా, అభవత్=ఆయెను. గోధూళితో స్నానము వాయవ్యస్నానము. అట్టి గోధూళి నొంటనలదుకొనుచున్నవానిని, తొలుత మైలసోకిన వానినిగా భావించి పిదప గోధూళిస్నానము గావించుచున్నాడని యెఱింగి యతడు పవిత్రత నొందినందువలన దుఃఖింపదొడగెనని యర్థము.

సమాసములు :

రజోజుష్టం - రజోభిః జుష్టః=రజోజుష్టః, తం=రజోజుష్టం.

పావనస్నానావస్థం - పావనం చ తత్ స్నానం చ = పావనస్నానం, పావనస్నానమేవ అవస్థా యస్య సః = పావనస్నానావస్థః, తం= పావనస్నానావస్థం.

దుఃస్థః - దుఃఖే తిష్ఠతీతి=దుఃస్థః.

భావము :

ఈ కలిపురుషుడు ఒంటి దుమ్ముకమ్మిన మనుష్యునిజూచి సంతోషించెను. ఏలయనగా, నతడు నిషిద్ధములైన మేకలు గాడిదలు మున్నగువాని ధూళిచే నొంట నింపుకొనియున్నాడు. కాన పాపి. అతని యాశ్రయము తనకు లభింపగలదని సంతోషించెను. కాని యాతనిని జక్కగా జూడగా నతడు మనువు చెప్పిన పంచవిధస్నానములలో నొక్కటియైన వాయవ్యస్నానమునకై, గోవుల గిట్టల నుండి రేగిన దుమ్ముతో నొడలి నలదుకొనుచు జేయుచున్నాడని గ్రహించి యిత డాస్నానముచే పవిత్రత నొందుటవలన తనకాశ్రయము నొసంగడని యా కలి దుఃఖించెను. మనువు "వారుణం తు జలస్నానం ఆపోహిష్ఠేతి మాన్త్రికం, వాయవ్యం గోరజోస్నాన మాగ్నేయం భస్మనోదితం, యత్తు సాతపవర్షేణ దివ్యం తదితి పంచధా" యని 1. వారుణస్నానము 2. "ఆపోహిష్ఠామయో భువః" యను వానితోటి మన్త్రిస్నానము, 3. వాయవ్యస్నానము, 4. ఆగ్నేయ స్నానము, 5. దివ్యస్నానము అనెడి యైదువిధములగు స్నానములను జెప్పి యున్నారు. అందు జలముతోటి స్నానము వారుణము. "ఆపోహిష్ఠామే"త్యాది మంత్రములతో జలమును జల్లుకొనుట మన్త్రిస్నానమనియు, గోవులయొక్క గిట్టలనుండి రేగెడి దుమ్ము నొంట బట్టించుకొనుట వాయవ్యస్నానమనియు, శరీర మందు భస్మము నలదుకొనుట యాగ్నేయస్నానమనియు, వర్షముతోడను నెండతోను శరీరమును దాకించుకొనుట దివ్యస్నాన మనియు నెఱుంగవలయును.

శ్లో. అధావత్ క్వాఽపి గాం వీక్ష్య హన్యమానా మయం ముదా,
అతిథిభ్య స్తు తాం బుద్ధ్వా మందం మందో న్యవర్తత. 198

ప. వి. అధావత్-క్వ- అపి-గాం - వీక్ష్య - హన్యమానాం - అయం - ముదా- అతిథిభ్యః-తు-తాం-బుద్ధ్వా-మందం-మందః-న్యవర్తత.

అర్థము : మందః = మూఢుడైన, అయం = ఈ కలిపురుషుడు, క్వాపి = ఒక్క-యెడ, గాం = ఆవును, హన్యమానాం = చంపబడుచున్నదానినిగా, వీక్ష్య = చూచి, ముదా = సంతోషముతో, అధావత్ = పరుగిడెను, తు = కాని, తాం = ఆ గోవును, అతిథిభ్యః = అతిథులకొఱకై, హన్యమానాం = చంపబడుదానినిగా, బుద్ధ్వా = తెలిసికొని, మందం = మెల్లగా, న్యవర్తత = మరలెను. ॥198॥

భావము :

మూఢుడైన యీ కలి ఒక ప్రదేశమునందు గోవు చంపబడుచున్నట్లు చూచి, తనకది పాపభూమియగుటవలన సంతసించి యచ్చటికి వేగముగా వెడలెను. కాని యాగోవు యతిథులకై చంపబడుచున్నదని తెలిసికొని కష్టముతో మఱలివచ్చెను. అతిథులకై వడ్డించుటకు గోవధ దోషముకాదు కావున నతడు నిరాశ డాయెను. కావుననే "మహోక్షం వా మహాజం వా శ్రోత్రియా యోప కల్పయేత్" యని శ్రుతి వైదికు నుద్దేశించి యతనికి వడ్డించుటకై గోవును వధించవచ్చునని చెప్పుచున్నది. ॥198॥

శ్లో. హృష్టవాన్ స ద్విజం దృష్ట్వా నిత్యనైమిత్తికత్యజం,
యజమానం నిరూప్యైనం దూరం దీనముఖోఽద్రవత్. 199

ప. వి. హృష్టవాన్-సః-ద్విజం-దృష్ట్వా - నిత్యనైమిత్తికత్యజం - యజమానం-నిరూప్య-ఏనం-దూరం-దీనముఖః-అద్రవత్.

అర్థము : సః = ఆ కలిపురుషుడు, నిత్యనైమిత్తికత్యజం, నిత్య = నిత్యములైన దానాదులను, నైమిత్తిక = నైమిత్తికములైన అగ్నిహోత్రహోమాదులను, త్యజం = వదలుచున్న, ద్విజం = బ్రాహ్మణుని, దృష్ట్వా = చూచి, హృష్టవాన్ = సంతోషించెను. అథ = పిదప, ఏనం = వీనిని, యజమానం = యజ్ఞమందు దీక్షవహించినవానిగా, నిరూప్య = తెలిసికొని, దీనముఖః = దుఃఖితవదనుడై, దూరం = దూరప్రదేశమునకు, అద్రవత్ = పరుగెత్తెను.

భావము :

ఆ రాజధానియందు వేదపఠనముగావించుచున్న వైదికుల ముఖములనుండి వెల్వడు పదసమూహమును వినుచున్న కాలస్వరూపుడగు కలిపురుషుడు అడుగును కూడా పెట్టలేకపోయెను. ఇతడు పాపాత్ముడు కాన వేదశ్రవణముచే నీతనిశక్తి కుంఠితమైపోయినందువలన ముందుకు నడుగుపెట్టలేక పోయెనని యాశయము.

శ్లో. శ్రుతిపాఠకవక్త్రేభ్య స్తత్రాకర్ణయతః క్రమమ్,
క్రమ స్సంకుచిత స్తస్య పురే దూర మవర్తత. 162

ప. వి. శ్రుతిపాఠకవక్త్రేభ్యః-తత్ర-ఆకర్ణయతః-క్రమమ్-క్రమః - సంకుచితః-తస్య-పురే-దూరమ్-అవర్తత.

అర్థము:- తత్ర పురే=ఆ నిషధేశ్వరుని పట్టణమునందు, శ్రుతిపాఠకవక్త్రేభ్యః, శ్రుతిపాఠక=వేదపాఠముచేయువారియొక్క, వక్త్రేభ్యః=ముఖముల నుండి, క్రమం=క్రమపాఠమును, ఆకర్ణయతః=వినుచున్న, తస్య= ఆ కలికి, క్రమః=పాదవిన్యాసము, సంకుచితః=ప్రతిబంధింపబడినదై, దూరం=దూరముగా, అవర్తత=ఉండినది.

సమాసములు :

శ్రుతిపాఠకవక్త్రేభ్యః - శ్రుతేః పాఠకాః = శ్రుతిపాఠకాః, శ్రుతి పాఠకానాం వక్త్రాణి = శ్రుతిపాఠకవక్త్రాణి, తేభ్యః = శ్రుతి పాఠకవక్త్రేభ్యః.

భావము :

ఆ నలునిపట్టణమునందు వేదాధ్యయనము చేయువారి ముఖములనుండి, వెల్వడు క్రమపాఠమును వినుచున్న యాకలిపురుషునికి, పాదములు ప్రతిబంధింప బడినవై, ప్రవేశింప శక్తిలేక, దూరమున నుండిపోయినవి. వేదములయొక్క క్రమపాఠప్రభావముచే నీవిధముగా నేర్పడినదని యాశయము. ॥162॥

శ్లో. తావ ద్గతి ర్ధృతాటోపా పాదయో స్తేన సంహితా,
న వేదపాఠికంఠేభ్యో యావదశ్రావి సంహితా. 163

ప. వి. తావత్-గతిః - ధృతాటోపా - పాదయోః - తేన-సంహితా-న-వేదపాఠి కంఠేభ్యః-యావత్-అశ్రావి-సంహితా.

అర్థము : తావత్ = అంతవఱకును, తేన = ఆ కలిపురుషునిచే, పాదయోః = పాదములయందు, ధృతాటోపా = ఆడంబరముతోగూడిన, గతిః = నడక, సంహితా = ధరింపబడినది. అనగా నవలంబింప సాధ్యమైనదని యర్థము, యావత్ = ఎంతవరకు, వేదపాఠికంఠేభ్యః; వేదపాఠి = వేదములను పఠించువారియొక్క, కంఠేభ్యః = కంఠములనుండి, సంహితా = పదక్రమములనెడి వేదపాఠములకంటె విలక్షణమైన ఋగాది రూపములుగా కలిసి యుచ్చరింపబడు వాక్యసముదాయము, నాశ్రావి = వినబడలేదో.

సమాసములు :

ధృతాటోపా - ధృతః ఆటోపః యయా సా = ధృతాటోపా.
వేదపాఠికంఠేభ్యః - వేదం పఠన్తీతి = వేదపాఠినః, వేదపాఠినాం కంఠాః = వేదపాఠికంఠాః, తేభ్యః = వేదపాఠికంఠేభ్యః.

భావము :

ఆకలిపురుషుడు, వేదములో సంహితాపాఠమును విననంతవఱకును నాటోపముతో నడువకలిగెను. కాని యెప్పుడు వేదపాఠమును చేయువారి కంఠమునుండి సంహితను వినెనో అపుడుతనపాదములను కదల్పలేకపోయెనని యాశయము. సంహిత యనగా విరామములు లేకుండ వేదములోని పదవాక్యము లను కలిపి పఠించుట. ॥163॥

శ్లో. తస్య హోమాజ్యగంధేన నాసా నాశ మివాగమత్,
తత్రాతతదృశౌ నాసౌ క్రతుధూమకదర్థితే. 164

ప. వి. తస్య-హోమాజ్యగంధేన-నాసా-నాశం-ఇవ-అగమత్-తత్ర - అతత - దృశౌ-న-అసౌ-క్రతుధూమకదర్థితే.

అర్థము: తత్ర=ఆ పట్టణమందు, హోమాజ్యగంధేన, హోమ=హోమమునకు సంబంధించిన, ఆజ్య=నేయియొక్క, గంధేన=పరిమళముచే, తస్య=ఆ కలియొక్క, నాసా = ముక్కు, నాశం=వినాశమును, అగమదివ =పొందినదో యనునట్లుండెను. తథా=అట్లే, అసౌ=ఈ కలి, క్రతుధూమకదర్థితే; క్రతుధూమ=యాగధూమముచేత, కదర్థితే=పీడింపబడిన, దృశౌ=కన్నులు, నాతత=తెలుచుటకు శక్తుడు కాలేదు.

సమాసములు :

హోమాజ్యగంధేన - హోమస్య ఆజ్యం=హోమాజ్యం, హోమాజ్యస్య గంధః=హోమాజ్యగంధః, తేన=హోమాజ్యగంధేన.
క్రతుధూమకదర్థితే - క్రతోః ధూమః=క్రతుధూమః, క్రతుధూమేన కదర్థితే=క్రతుధూమకదర్థితే, తే=క్రతుధూమకదర్థితే.

భావము :

ఆ పట్టణమందు హోమముచేయబడిన ఘృతములయొక్క పరిమళములచే నీకలిపురుషునియొక్క ఘ్రాణేంద్రియము నాశము నొందినది. యజ్ఞమందలి పొగచే, గ్రుడ్డితనమును పొందిన కన్నులనుగూడ, నా కలిపురుషుడు తెలుచుటకు శక్తుడు కాలేదు.

శ్లో. అతిథీనాం పదామ్భోభి రిమం ప్రత్యతిపిచ్ఛిలే,
అఙ్గణే గృహిణా మత్ర ఖలేనానేన చస్ఖలే. 165

ప. వి. అతిథీనాం-పదామ్భోభిః-ఇమం-ప్రతి-అతిపిచ్ఛిలే-అఙ్గణే - గృహిణాం - అత్ర-ఖలేన-అనేన-చస్ఖలే.

అర్థము: అత్ర=ఈ పట్టణమందు, అతిథీనాం=గృహములకు వచ్చినట్టి బాటసారులయొక్క, పదామ్భోభిః=పాదములను కడిగిన యుదకములచే,

ఇమం = ఈ కలిపురుషు నుద్దేశించి, (యనగా ధార్మికుల నుద్దేశింపక) అతిపిచ్ఛిలే = నీట తడియుటచే నునుపైనట్టి, గృహిణాం = గృహస్థుల యొక్క, అఙ్గణే = ముంగిట, ఖలేన = దుష్టుడైన, అనేన = ఈ కలి పురుషునిచే, చస్ఖలే = జారిపడుట యేర్పడినది.

సమాసములు :

పదామ్భోభిః-పదేషు అంభాంసి = పదాంభాసి, తైః = పదామ్భోభిః.
అతిపిచ్ఛిలే - అత్యంతం పిచ్ఛిలం = అతిపిచ్ఛిలం, తస్మిన్ = అతిపిచ్ఛిలే.

భావము :

ఆ పట్టణమందు గృహమునకు వచ్చునట్టి బాటసారులయొక్క పాదములను కడుగుటచే పారెడు నుదకములచే, నిత్యము తడిసి నునుపైనట్టి గృహస్థుల ఇండ్లముంగిలియందు నితడు జారిపడుచుండెను. ధార్మికుల విషయమున నాముంగిళ్ళు నునుపెక్కక యుండుటవలన వారీవిధముగా జారిపడుట లేదు. అధార్మికుడగు కలిపురుషునికి మాత్రమే యిట్టి పతనము లేర్పడుచుండినవి.

శ్లో. పుటపాక మివ ప్రాప క్రతుశుష్మమహోష్మభిః,
తత్రత్యజ్గ మివాకర్తి పూర్తోర్మివ్యజినానిలైః. 166

ప. వి. పుటపాకమ్-ఇవ-ప్రాప-క్రతుశుష్మమహోష్మభిః, - తత్రత్యజ్గం-ఇవ - అకర్తి-పూర్తోర్మివ్యజినానిలైః.

అర్థము: క్రతుశుష్మమహోష్మభిః; క్రతు = యాగములయందలి, శుష్మ = అగ్ని యొక్క, మహోష్మభిః = అధిక సంతాపములచే, (కలిః = కలిపురుషుడు) పుటపాకం = పైన క్రింద మూతపెట్టి కల్గించెడి మంటను, ప్రాపేవ = పొందెనో యనునట్లుండెను, తథా = అట్లే, పూర్తోర్మివ్యజనానిలైః, పూర్త = నడబావులు తటాకములు మున్నగువానియందలి, ఊర్మి = కెరటము లనెడి, వ్యజన = విసనకఱ్ఱలయొక్క, అనిలైః = తెమ్మెరలచే,

తత్ప్రత్యఙ్గం—, తత్ = ఆ కలియొక్క, ప్రత్యఙ్గం = అవయవ సమూహము, అకర్తి ఇవ = కోయబడుచున్నదో యనునట్లుండినది.

సమాసములు :

పుటపాకం -పుటయోః పాకః = పుటపాకః, తం = పుటపాకం.
క్రతుశుష్మమహోష్మభిః-క్రతుషు శుష్మాః = క్రతుశుష్మాః, క్రతుశుష్మాణాం మహోష్మాణః = క్రతుశుష్మమహోష్మాణః, తైః-క్రతుశుష్మమహోష్మభిః,
తత్ప్రత్యఙ్గం-అఙ్గమఙ్గం = ప్రత్యఙ్గం, తస్య ప్రత్యఙ్గం = తత్ప్రత్యఙ్గం.
పూర్తోర్మివ్యజనానిలైః - పూర్తానాం ఊర్మయః = పూర్తోర్మయః, పూర్తోర్మయ ఏవ వ్యజనాః = పూర్తోర్మివ్యజనాః, పూర్తోర్మివ్యజనానాం అనిలాః = పూర్తోర్మివ్యజనానిలాః, తైః = పూర్తోర్మివ్యజనానిలైః.

భావము :

ఆ నగరమందలి యాగములలోని యగ్నులవలని గొప్పవేడిచే, నా కలి పురుషుడు పుటపాకమువలని తాపమును బొందినట్లు తీవ్రతాపమునను గుఱియాయెను. పుటపాక మనగా అడుగుభాగమున పైభాగమున సంపుటము లుంచి వాని సందులలో మన్నును పూసి, చేసెడి మందుల వంట పుటపాక మనబడును. ఇది మిక్కిలి వేడిని పుట్టించి మందును బక్వము గావించును. ఆ విధమగు పుటపాకము కలిపురుషున కేర్పడినట్లుండినది. అట్లే యానగరమందలి నడబావులు చెరువులు మున్నగువానియందలి, కెరటము లనెడి విసనకఱ్ఱలనుండి వచ్చెడి గాలికి యా కలిపురుషుని శరీరమందలి యవయవములన్నియు కోయబడుచున్న ట్లుండినవని యాశయము. ॥166॥

శ్లో. పితౄణాం తర్పణే వర్ణైః కీర్ణాత్ వేశ్మని వేశ్మని,
కాలాదివ తిలాత్ కాలా ద్దూర మత్రస దత్ర సః. 167

ప. వి. పితౄణాం-తర్పణే- వర్ణైః- కీర్ణాత్- వేశ్మని- వేశ్మని- కాలాత్- ఇవ- తిలాత్-కాలాత్-దూరం-అత్రసత్-అత్ర-సః.

అర్థము: సః=ఆ కలిపురుషుడు, అత్ర=ఈ పట్టణమందు, వేశ్మని వేశ్మని= ఇంటింటను, వర్ణైః=బ్రాహ్మణులు మున్నగు నాలుగు వర్ణముల వారిచే, పితౄణాం=పితృ పితామహ ప్రపితామహులకును, అగ్నిష్వాత్తాది పితృ లోకములకును, తర్పణే = వారి నుద్దేశించి వారి తృప్తికై చేయు జలప్రదానకర్మయందు, కీర్ణాత్=రాలినట్టి, కాలాత్=నల్లని, తిలాత్= నువ్వునుండి, కాలాదివ=యమునినుండి యెట్లో యట్లు, అత్రసత్= భయపడెను.

సమాసములు :

పితౄణాం-పితా చ పితామహశ్చ ప్రపితామహశ్చ=పితరః, తేషాం= పితౄణాం.

భావము :

ఆ కలి పురుషు డీ పట్టణమందు బ్రాహ్మణులు మున్నగు నాలుగు వర్ణములవారును తండ్రులకును, తాతలకును, ముత్తాతలకును, నగ్నిష్వాత్తాదుల కును తృప్తి గల్గించుటకై వదిలిపెట్టు తర్పణములనుండి రాలినట్టి నల్లని నువ్వుల నుండి మృత్యువునుండి యెట్లో యట్లు భయపడెను. అనగా నామంత్రపూతము లగు నువ్వులు పవిత్రములై ప్రభావముతో గూడి యా యపవిత్రుడగు కలిని భయపఱచినవని యర్థము. ॥167॥

శ్లో. స్నాతౄణాం తిలకైః ర్మేనే స్వమన్తర్దీర్ణమేవ సః,
కృపాణీభూయ హృదయం ప్రవిష్టైరివ తస్య తైః 168

ప. వి. స్నాతౄణాం-తిలకైః-మేనే-స్వమ్-అన్తః- దీర్ణం- ఏవ- సః- కృపాణీ భూయ-హృదయం-ప్రవిష్టైః-ఇవ-తస్య-తైః.

అర్థము: కృపాణీభూయ=ఖడ్గముగా నేర్పడి, తస్య=ఆ కలిపురుషునియొక్క, హృదయం=వక్షఃస్థలమును, ప్రవిష్టైః=ప్రవేశించినవో యనునట్లున్న,

స్నాతౄణాం=స్నానము చేయువారియొక్క, తిలకైః=నామములు మున్నగువానిచే, సః=ఆ కలిపురుషుడు, స్వం=తన్ను, అంతః= వక్షఃస్థలమునందు, దీర్ణమేవ=చీల్చబడినవానినిగనే, మేనే=తలంచెను.

సమాసములు :

స్నాతౄణాం - స్నాన్తీతి=స్నాతారః, తేషాం=స్నాతౄణాం.
కృపాణీభూయ - అకృపాణః కృపాణః సమ్పద్యమానః భూత్వా = కృపాణీభూయ.

భావము :

ఊర్ధ్వపుండ్రములు అనగా నిలువుగా నుండెడి కత్తులవలె నుండెడు, ముఖము నందలి నామముల వంటి తిలకములు స్నానకాలములో తొలగిపోయి యా కలిపురుషునియందు ప్రవేశించి యాతని వక్షఃస్థలమును చీల్చెనో యనునట్లు ఆతడు తలంచెనని యాశయము. ॥168॥

శ్లో. పుమాంసం ముముదే తత్ర విందన్ మిథ్యావదావదమ్,
స్త్రియం ప్రతి తథా వీక్ష్య తమథ మ్లానవా నయమ్. 169

ప. వి. పుమాంసం-ముముదే-తత్ర-విందన్-మిథ్యావదావదమ్- స్త్రియం-ప్రతి-తథా-వీక్ష్య-తం-అథ-మ్లానవాన్-అయం.

అర్థము:- అయం- ఈ కలిపురుషుడు, తత్ర=ఆ పట్టణమునందు, మిథ్యావదావదం, మిథ్యా=అసత్యమును, వదావదం=చెప్పుచున్న, పుమాంసం= పురుషుని, విందన్=పొందుచు అనగా నసత్యమును చెప్పెడి జనమును జూచుచు, ముముదే=సంతోషించెను, అనగా నట్టి యసత్యవాదుల ద్వారమున ప్రవేశింపగోరెను అని యర్థము. అథ = సంతోషించిన పిదపనే, తం=ఆ పురుషుని, స్త్రియం ప్రతి=స్త్రీని గురించి, తథా=ఆవిధముగ నసత్యము జెప్పువానినిగా,వీక్ష్య=చూచి,యనగా యాస్త్రీనిగూర్చి పరిహాస వచనముగా తెలిసికొని, మ్లానవాన్= దుఃఖించెను. స్త్రీతోడ నర్మసల్లాప

మం దసత్యము దోషము కాదు కాన కలి, తనప్రవేశమున కవకాశములు లేనందువలన దుఃఖించెనని యర్థము.

సమాసములు :

మిథ్యావదావదం - మిథ్యా వదతీతి=మిథ్యావదావదః, తం=మిథ్యా వదావదం.

భావము :

ఈ కలిపురుషుడు, ఆ నగరమందు అసత్యము జెప్పు పురుషుని బొంది, తన ప్రవేశమునకు ద్వారము దొరికినది గదా యని సంతసించెను. కాని తర్వాత యాపురుషుడు స్త్రీతో నర్మాలాపములు చేయునప్పుడే యసత్యము చెప్పుటవలన తన ప్రవేశమున కవకాశములేదని గ్రహించి దుంఖించెను. పురుషుడు స్త్రీతో నర్మాలాపసమయమునందు అసత్యము జెప్పినను దోషము లేదు. కావున అచ్చట కలికి ప్రవేశించుట కవకాశము లేకపోవుటవలన నతడు విషాదము నొందెనని యాశయము. ॥169॥

శ్లో. యజ్ఞయూపఘనాం జజ్ఞౌ స పురం శఙ్ఖసంకులాం,
జనై ర్ధర్మఘనైః కీర్ణాం వ్యాలక్రోడీకృతాంచితామ్. 170

ప. వి. యజ్ఞయూపఘనాం-జజ్ఞౌ-సః-పురం-శఙ్ఖసంకులాం-జనైః-ధర్మఘనైః-కీర్ణాం-వ్యాలక్రోడీకృతాం-చ-తామ్.

అర్థము:- సః=ఆ కలిపురుషుడు,యజ్ఞయూపఘనాం=యజ్ఞయాగములకు సంబంధించిన, యూప=యజ్ఞపశువును గట్టుటకు సాధనమైన స్తంభములచే, ఘనాం=సందులేనిదైన, పురం=ఆ నలునిపట్టణమును, శంఖసంకులాం=శంఖములను నాయుధములతో(గూడినదో యనువిధముగను, తథా=అట్లే, ధర్మఘనైః=ధర్మాచరణముతో నిండినట్టి, జనైః=జనములతో, కీర్ణాం=వ్యాపింపబడిన, తాం=ఆ పురమును, వ్యాలక్రోడీకృతామివ, వ్యాల=పాములచే, క్రోడీకృతా మివ చ=అంకముగా చేయబడినదానినిగను, జజ్ఞౌ=తెలిసికొనెను.

సమాసములు :

యజ్ఞయూపఘనాం- యజ్ఞస్య యూపాః=యజ్ఞయూపాః, యజ్ఞయూపైః ఘనాః=యజ్ఞయూపఘనాః, తాం=యజ్ఞయూపఘనాం.

శఙ్ఖసంకులాం - శఙ్ఖైః సంకులా=శఙ్ఖసంకులా, తాం=శఙ్ఖసంకులాం.

ధర్మఘనైః - ధర్మేణ ఘనాః=ధర్మఘనాః, తైః=ధర్మఘనైః.

వ్యాలక్రోడీకృతాం- వ్యాలైః క్రోడీకృతా=వ్యాలక్రోడీకృతా, తాం= వ్యాలక్రోడీకృతాం.

భావము :

ఆ నలుని నగరము యజ్ఞపశువును బంధించెడి యూప స్తంభములతో నిండియున్నవి. దానిని చూచి కలిపురుషుడు శంఖాయుధములతో గూడిన దానినిగా భావించెను. అట్లే ధర్మాచరణపరులగు జనులతో నిండిన యానగరమును జూచి క్రూరసర్పములతో గూడినదానినిగా భావించెను. ఆ కలిపురుషుని దృష్టియందు మంచివిషయము లన్నియు చెడ్డవిగా గానబడుచుండినవని యాశయము. ॥170॥

శ్లో. స పార్శ్వ మశకత్ గన్తుం న వరాకః పరాకిణాం,
మాసోపవాసినాం ఛాయాలంఘనే ఘన మస్ఖలత్. 171

ప. వి. సః-పార్శ్వం-అశకత్-గన్తుం-న-వరాకః-పరాకిణాం-మాసోపవాసినాం-ఛాయాలంఘనే-ఘనమ్-అస్ఖలత్.

అర్థము:- వరాకః=నీచుడైన, సః=ఆ కలిపురుషుడు, పరాకిణాం=పండ్రెండు దినము లుపవాసముతో గావించెడి పరాకమను వ్రతము నాచరించువారి యొక్క, పార్శ్వం=ప్రక్కను గురించి, గన్తుం=వెడలుటకు, న అశకత్=శక్తుడు కాలేదు. తథా=అట్లే, మాసోపవాసినాం=నెలదినము లుపవసించి వ్రతమునాచరించువారియొక్క, ఛాయాలంఘనే, ఛాయా= నీడను, లంఘనే=దాటుటయందును, ఘనం=మిక్కిలి, అస్ఖలత్= పడెను, తాపసులనీడ నతిక్రమించుటయు నసాధ్యము.

సమాసములు :

పరాకిణాం-పరాకః ఏషా మస్తీతి=పరాకిణః, తేషాం=పరాకిణాం.

మాసోపవాసినాం-మాసం ఉపవసన్తీతి=మాసోపవాసినః, తేషాం = మాసోపవాసినాం.

ఛాయాలంఘనే-ఛాయాయాః లంఘనం=ఛాయాలంఘనం, తస్మిన్= ఛాయాలంఘనే.

భావము :

నీచుడైన యా కలిపురుషుడు, పంద్రెండు దినము లొక్కపొద్దులు గావించి పరాకవ్రతమును గావించువారి చెంతలకును పోలేకపోయెను. అట్లే నెలదినము లొక్కప్రొద్దులుండి వ్రతము నాచరించు వారియొక్క నీడను కూడా దాటుటకు సమర్థుడు కాకపోయెను. ॥171॥

శ్లో. ఆవాహితాం ద్విజై స్తత్ర గాయత్రీ మర్కమండలాత్,
న సన్నిదధతీం పశ్యన్ దృష్టనష్టోఽభవ ద్భియా. 172

ప. వి. ఆవాహితాం-ద్విజైః-తత్ర-గాయత్రీం- అర్కమణ్డలాత్ - న - సన్నిదధతీం-పశ్యన్-దృష్టనష్టః-అభవత్-భియా.

అర్థము: సః=ఆ కలిపురుషుడు, తత్ర=ఆ నగరమందు, ద్విజైః=విప్రులచే, ఆవాహితాం=ఆవాహనము గావించబడిన యనగా పిలువబడిన, (కావుననే) అర్కమండలాత్=సూర్యబింబమునుండి, సన్నిదధతీం= సమీపించుచున్న, గాయత్రీం=గాయత్రీదేవిని, పశ్యన్ = చూచుచు, భియా=ఆ దేవత యొక్క ప్రభావమువలని భయముచే, దృష్టనష్టః, దృష్ట=తొలుత చూడబడినవాడై, నష్టః=పిదప నంతర్ధానము జెందిన వాడుగా, అభవత్ =ఆయెను.

సమాసములు :

అర్కమణ్డలాత్ - అర్కస్య మణ్డలం = అర్కమణ్డలం, తస్మాత్ = అర్కమణ్డలాత్.
దృష్టనష్టః-దృష్ట శ్చాసౌ నష్టశ్చ=దృష్టనష్టః.

భావము :

ఆ కలిపురుషుడు, ఆ నగరమందు విప్రులు ఆవాహనము గావించిన గాయత్రీదేవి సూర్యమణ్డలమునుండి వారియొద్దకు సమీపించుచుండినది. ఆమెను ఆ కలిపురుషుడు గాంచుచు నామెయొక్క ప్రభావముచే భయము జెంది తొలుత కనపడియు, పిదప గనపడక మఱుగు చెందెను. ॥172॥

శ్లో. స గృహే గృహిణాం పూర్ణే ఘనే వైఖానసై ర్వృతే,
యత్యాధారేఽమరాగారే క్వాపి న స్థాన మానశే. 173

ప. వి. సః-గృహే-గృహిణాం-పూర్ణే-ఘనే-వైఖానసైః-వృతే - యత్యాధారే - అమరాగారే-క్వ-అపి.న-స్థానం-ఆనశే.

అర్థము: సః=ఆ కలిపురుషుడు, గృహిణాం=గృహస్థులచే, పూర్ణే=నిండిన, గృహే=ఇంటను, వైఖానసైః=వైఖానసులను వనవాసులైన తాపసులచే, వృతే=పరివేష్టితమైన, ఘనే=ఘనమైన ప్రదేశమందును, లేదా, ''వనే'' యను పాఠాంతరము ననుసరించినచో, వనే = వనమునందు, తథా=అట్లే, యత్యాధారే, యతి=సన్న్యాసులకు, ఆధారే = నివాసస్థలమునందును, అమరాగారే = దేవాలయమందును, క్వాఽపి = ఎచ్చటను, స్థానం=స్థితిని, న ఆనశే=పొందలేదు.

సమాసములు :

గృహిణాం-గృహ మేషా మస్తీతి గృహిణః, తేషాం=గృహిణాం.
యత్యాధారే-యతీనాం ఆధారః=యత్యాధారః, తస్మిన్-యత్యాధారే.

అమరాగారే-అమరాణాం ఆగారం = అమరాగారం, తస్మిన్=అమరాగారే.

భావము :

ఆ కలిపురుషుడు, గృహస్థుల ఇండ్లయందును, తాపసులచే గూడిన వనమునందును, సన్న్యాసుల నిలయములయందును, దేవాలయము లందును, నెచ్చటను స్థితిని బొందలేదు. ॥173॥

శ్లో. హింసాగవీం మఖే వీక్ష్య రిరంసు ర్ధావతి స్మ సః
సా తు సౌమ్య వృషాసక్తా ఖరం దూరం నిరాస తమ్. 174

ప.వి. హింసాగవీం- మఖే- వీక్ష్య- రిరంసుః - ధావతి- స్మ- సః- సా- తు- సౌమ్యవృషాసక్తా-ఖరం-దూరం-నిరాస-తమ్.

అర్థము : సః=ఆ కలిపురుషుడు, మఖే=గోమేధమను యజ్ఞమందు, హింసాగవీం=హింసింపబడుటకై యున్న గోవును, వీక్ష్య=చూచి, రిరంసుః=తన మనస్సునకు వినోదము గోరినవాడై, అనగా నిషేధింపబడిన గోహింస నాకు ఇష్టమని, ధావతి స్మ=పరుగిడుచుండెను. సా తు=ఆ చంపబడు గోవో, సౌమ్యవృషాసక్తా, సౌమ్య = సోమదేవతాకమైన, వృష=ధర్మమందు, ఆసక్తా=సంబంధము కల్గినదై, లేదా, సౌమ్య=అభిచారము మున్నగు దుష్టకర్మలు లేనందువలన రమణీయమైన, పారలౌకికమగు, వృష=ధర్మమునకు. ఆసక్తా=సాధనముగా సంబంధించినదై, ఖరం=పాపరూప మైనందువలన సహింపసాధ్యముకాని, లేదా—''రలయోరభేదః'' అను న్యాయము చొప్పున, ఖలం = దుష్టుని, దూరం=దూరముగా, నిరాస=నిరాకరించెను. తొలుత నధర్మసాధకమగు గోహింసను గాంచి ప్రవర్తించి, పిదప ధర్మసాధకమగు వైదిక పశుహింసాదికముగా చూచి యిది నాకు ప్రియమైన హింసగాదని దూరముగా పోయెనని యర్థము. ''మఖే'' యను స్థానమున, ''ముఖే'' యను పాఠము ననుసరించిచో, హింసాగవీం=హింసను ప్రతిపాదించెడి

వాక్కును, ముఖే = యజ్ఞమును చేయువారి ముఖమునందు, వీక్ష్య = చూచి, అనగా వారి ముఖమునుండి విని, రిరంసుః = ఆనందింపగోరు వాడై, ధావతి, స్మ = పరుగిడుచుండె నని యర్థము. సా తు = ఆ వాక్కు, సౌమ్యవృషాసక్తాసతీ = సౌమ్యమైన ధర్మమందు ఆసక్తిగల్గినదై, తం = వానిని, అఖరం = తేజోరహితునిగా, నిరాస = నిరాకరించినది. లేదా, రిరంసుః = క్రీడయందు గోరిక కల్గిన, ఖరః = గాడిద, (హింసా) గవీం = (హింసింపదగిన) గోవును, వీక్ష్య = చూచి, యద్యపి = ఒకవేళ, ధావతి = పరుగిడును, సా = ఆ గోవు, సౌమ్యవృషాసక్తా, సౌమ్య = అందమైన, వృష = ఎద్దుపైన, ఆసక్తా = ఆసక్తిగలదై, తం = అ గాడిదను, దూరం = దూరముగా, నిరాస = నిరాకరించెను.

భావము :

ఆ కలిపురుషుడు గోమేధమను యజ్ఞమునందు హింసించుటకై తేబడియున్న యావును జూచి, దానితో మనసునకు వినోదము బొందగోరినవాడై (దానితో విహరింపగోరినవాడై) దాని యొద్దకు పరుగిడుచుండెను. ఏలయనగా, గోవధ తన కిష్టమైనదని ప్రథమ పక్షమున, తన పశుస్వభావముచే గోవుతో రమింపగోరుట తన కిష్టమైనదని ద్వితీయపక్షమున యభిప్రాయము. ఆ గోవో, సోమదేవతాకమగు ధర్మమునందు, యాగమునందు సంబంధము గల్గినదై, యనగా ధర్మాభిలాషగలిగినదై (సుందరవృషభముచే సాంగత్యము నొందినదై) ఖరుడైన యనగా "రలయో రభేదః" యను న్యాయము ననుసరించి రాకును లాకును భేదములేదు కావున, ఖలుడైన, యనగా దుష్టుడు లేదా క్రూరుడునైన, (ఖరమైన యనగా గార్దభమైన) యా కలిపురుషుని దూరముగా బడునట్లు తన్నినది. ఎద్దుతో సంగమించెడి యావు, తనకంటె వేఱొక జాతికి జెందిన గాడిదను నిరాకరించుట యుక్తమే గదా? అనగా నా కలిపురుషుడు గోవధ నభినందింపగోరుటవలన జాతిహీనుడనియు, నా గోవుతో సంగమింపబూనుటచే, పశుప్రవృత్తి గలవా డనియు ద్యోతితము.

శ్లో. క్వాఽపి నాఽపశ్య దన్విష్యన్ హింసా మాత్మప్రియా మసౌ,
స్వమిత్రం తత్ర న ప్రాప దపి మూర్ఖముఖే కలిమ్. 175

ప.వి. క్వ-అపి-న-అపశ్యత్-అన్విష్యన్ - హింసామ్- ఆత్మప్రియాం-అసౌ - స్వమిత్రం-తత్ర-న-ప్రాపత్-అపి-మూర్ఖముఖే-కలిమ్.

అర్థము : అసౌ=ఈ కలిపురుషుఁడు, క్వాఽపి=ఏ స్థానమందును, ఆత్మనః= తనకు, ప్రియాం=ప్రియమైన, హింసాం = హింసను, అన్విష్యన్= వెదకుచున్నను, నాఽపశ్యత్=చూడలేదు, తథా=అట్లే, మూర్ఖముఖే= మూఢునినోటను, స్వమిత్రం=. స్వ=కలియైన తనకు, మిత్రం= సఖుడైన, కలిం చ= కలహమును, న ప్రాపత్=పొందలేదు. ప్రజలు చక్కగా పరిపాలింపబడుటవలన కలహమునకు ప్రసక్తిలేదని యర్థము.

సమాసములు :

ఆత్మప్రియాం-ఆత్మనః ప్రియా=ఆత్మప్రియా, తాం=ఆత్మప్రియాం.
స్వమిత్రం-స్వస్య మిత్రం=స్వమిత్రం, తత్ =స్వమిత్రమ్.
మూర్ఖముఖే-మూర్ఖస్య ముఖం=మూర్ఖముఖం, తస్మిన్ =మూర్ఖముఖే.

భావము:

ఈ కలిపురుషుడు, ఆ నగరమం దెచట వెదికినను తనకు ప్రియమైన హింసను చూడలేదు. అట్లే మూర్ఖునినోట కూడా తనకు చెలికాడైన కలహమును బొందలేదు. అనగా నా యూరియందు మంచి పరిపాలనచే ప్రశాంతి నెలకొని యుండుటవలన ప్రజలలో కలహము లేదని యాశయము. కలిపురుషునకు కలహము ప్రియసఖుడు. అనగా నెచ్చట కలియుండునో యచ్చట కలహముండు నని యభిప్రాయము ॥175॥

శ్లో. మౌనేన వ్రతనిష్ఠానాం స్వాక్రోశం మన్యతే స్మ సః,
వన్ద్యవన్దారుభి ర్జజ్ఞౌ స్వశిరశ్చ పదాహతమ్. 176

ప. వి. మౌనేన-వ్రతనిష్ఠానాం-స్వాక్రోశం-మన్యతే-స్మ- సః- వన్ద్యవన్దారుభిః-జజ్ఞౌ-స్వశిరః-చ-పదా-హతమ్.

అర్థము :-సః = ఆ కలిపురుషుడు, వ్రతనిష్ఠానాం, వ్రత=నియమములయందు, నిష్ఠానాం=ఆసక్తి కలిగిన, వారియొక్క మౌనేన=వాక్కును నియమించు కొనుటచే, స్వాక్రోశం, స్వ=తనకు, ఆక్రోశం=శాపముగా, మన్యతే స్మ=తలచుచుండెను, తథా=అట్లే, వన్ద్యవన్దారుభిః, వన్ద్య=నమస్కరింపదగినవారిని, వన్దారుభిః=నమస్కరించునట్టి వారిచే, స్వశిరశ్చ= తన తలను, పదాహతం=పాదములచే కొట్టబడిన దానినిగా, జజ్ఞౌ= తెలుసుకొనెను. ఇవి యన్నియు శాస్త్రోక్త విషయములను పరిపాలించుట యగుచున్నవి. కాని యట్లు శాస్త్రవిధిపాలన యతని కావిధముగా దుఃఖమును కల్గించుచుండినదని యర్థము.

సమాసములు :

వ్రతనిష్ఠానాం - వ్రతే నిష్ఠా యేషాం తే=వ్రతనిష్ఠాః, తేషాం= వ్రతనిష్ఠానాం.
స్వాక్రోశం-స్వస్య-ఆక్రోశః=స్వాక్రోశః, తం=స్వాక్రోశం.
వన్ద్యవన్దారుభిః - వన్ద్యానాం వన్దారవః=వన్ద్యవన్దారవః, తైః = వన్దవన్దారుభిః.
స్వశిరం - స్వస్య శిరః=స్వశిరః, తత్=స్వశిరః.
పదాహతమ్-పదేన ఆహతం=పదాహతం, తత్=పదాహతం.

భావము :

వ్రతాచరణకై మౌనము వహించిన యుపాసకులను గాంచి, యీ కలి పురుషుడు, వారు తన్ను శపించుచున్న వారినిగా భావించెను. పెద్దలకు వందనము చేయువారిచే తన శిరము వారి పాదముచే కొట్టబడినదిగా భావించెను. అనగా శాస్త్రోక్తవిధు లన్నియు నితనికి దుఃఖప్రదములుగా నుండినవని యాశయము. ॥176॥

శ్లో. మునీనాం స బృసీః పాణౌ పశ్య న్నాచామతా మపః,
మేనే ఘనై రమీ హన్తుం శప్తుం మా మద్భి రుద్యతాః. 177

ప. వి. మునీనాం-సః-బృసీః-పాణౌ-పశ్యన్-ఆచామతాం - అపః-మేనే-ఘనైః-అమీ-హన్తుం-శప్తుం-మాం-అద్భిః-ఉద్యతాః.

అర్థము:-సః-ఆ కలిపురుషుడు, మునీనాం=మునులయొక్క, పాణౌ=హస్తమునందు, బృసీః=కూర్చుండుటకై తీసికొనబడిన ఆసనములను, తథా=అట్లే, ఆచామతాం=ఆచమనము చేయుచున్న, ఏషాం=వీరియొక్క, పాణౌ=హస్తమందలి, అపః=ఉదకములను, పశ్యన్=చూచుచు, అమీ=ఈ మునులు, మాం=నన్ను, ఘనైః=ముద్గరములనెడి యాయుధములతో, హన్తుం=కొట్టుటకు, తథా=అట్లే, అద్భిః=ఉదకములతో, శప్తుం చ=శపించుటకును, ఉద్యతా ఇతి=ప్రయత్నించిరా యని, మేనే=తలంచెను.

భావము :

ఆ కలిపురుషుడు ఋషులు కూర్చుండుటకై యాసనములను చేతబట్టుటను జూచి, వారు తన్ను ముద్గరాయుధములతో కొట్టుటకు ప్రయత్నించిరా యనియు, నట్లే యాచమనమును గావించుటకు వారిచేత నున్న యుదకములను గావించి, తన్ను వారు శపించుటకుఁ బూనిరా యనియు భావించెను. ॥177॥

శ్లో. మౌఞ్జీభృతో ధృతాషాఢా నాశశఙ్కే స వర్ణినః,
రజ్జ్వాఽమీ బద్ధు మాయాన్తి హన్తుం దండేన మాం తతః.

ప. వి. మౌఞ్జీభృతః-ధృతాషాఢాన్ - ఆశశఙ్కే - సః-వర్ణినః-రజ్జ్వా-అమీ-బద్ధుమ్-ఆయాన్తి-హన్తుం-దండేన-మాం-తతః.

అర్థము :-సః= ఆ కలిపురుషుడు, మౌఞ్జీభృతః; మౌఞ్జీ = ముంజత్రాటితో పేనిన మొలత్రాటిని, భృతః = ధరించినట్టివారును, ధృతాషాఢాన్, ధృత=ధరించబడిన, ఆషాఢాన్ = మోదుగ కఱ్ఱలు కల్గినవారునగు, వర్ణినః = బ్రహ్మచారులును, (దృష్ట్వా=చూచి) అమీ=ఈ బ్రహ్మచారులు, మాం=నన్ను, రజ్జ్వా=త్రాటితో, బద్ధుం=బంధించుటకు తతః=బంధించినపిదప, దండేన=మోదుగు కఱ్ఱతో, హన్తుం=కొట్టుట

కును, ఆయాన్తి=వచ్చుచున్నారు, ఇతి=అని, ఆశశఙ్కే=సందేహించెను.

సమాసములు :

మౌఞ్జీభృతః - ముంజస్య వికారః = మౌఞ్జీ, మౌఞ్జీం బిభ్రతీతి = మౌఞ్జీభృతః.
ధృతాషాఢాన్ - ధృతః ఆషాఢః యై స్తే = ధృతాషాఢాః, తాన్= ధృతాషాఢాన్.

భావము :

ఆ కలిపురుషుడు, ముంజత్రాటితో పేనబడిన మొలనూలు ధరించినట్టి వారును, పలాశదండమును ధరించువారును నగు బ్రహ్మచారులను జూచి వీరు తన్నుత్రాటితో గట్టివేయుటకును, పలాశదండముతో కొట్టుటకును వచ్చుచున్నారని సందేహించి బాధపడెను.॥178॥

శ్లో. దృష్ట్వా పురః పురోడాశ మాసీ దుత్త్రాసదుర్మనాః,
మన్వానః ఫణినీ స్త్రస్తః స ముమోచా శ్రు చ స్రుచః. 179

ప. వి. దృష్ట్వా-పురః-పురోడాశం-ఆసీత్-ఉత్త్రాసదుర్మనాః-మన్వానః-ఫణినీః-త్రస్తః-సః-ముమోచ-అశ్రు-చ-స్రుచః.

అర్థము:- సః=ఆ కలిపురుషుడు, పురః=ఎదుట, పురోడాశం=యజ్ఞమునకు సంబంధించిన పిండిముద్దను, దృష్ట్వా = చూచి, ఉత్త్రాసదుర్మనాః, ఉత్త్రాస=భయముచే, దుర్మనాః=కలతచెందిన మనస్సుగలవాడుగా, ఆసీత్ = ఆయెను. తన్ను గొట్టుటకై సిద్ధముచేయబడిన జాయి యని భ్రమించి భయపడెనని యర్థము. తథా=అట్లే, స్రుచశ్చ=హోమ పాత్రములను, ఫణినీః=ఆడపాములనుగా, మన్వానః=తలంచుచున్న వాడై, త్రస్తః=భయము చెందినవాడగుచు, అశ్రు = కన్నీటిని, ముమోచ=వదలిపెట్టెను.

వి. పురోడాశమును కొట్టుటకు సాధనమైన శిలయనియు, హోమపాత్రములగు స్రుక్కులను నాడపాములుగాను భ్రాంతిపడుటవలన భ్రాంతిమదలఙ్కారము.

సమాసములు :

ఉత్త్రాసదుర్మనాః - ఉత్త్రాసేన దుష్టం మనః యస్య సః = ఉత్త్రాస దుర్మనాః.
ఫణినీః - ఫణాః ఆసాం సన్తీతి = ఫణిన్యః, తాః = ఫణినీః.

భావము :

ఆ కలిపురుషుడు ఎదుట యాగమునందు వ్రేల్చెడి పురోడాశ మనెడి పిండి ముద్దను జూచి తన్ను గొట్టుటకై సిద్ధపరచబడిన ఱాయిగా భావించి బెగడొంది వ్యథ చెందెను. మఱియు హోమపాత్రలైన స్రుక్కులను గాంచి యాడపాములని భయముజెంది కన్నీటిని విడిచిపెట్టెను. ॥179॥

శ్లో. ఆనంద న్మదిరాదానం విన్ద న్నేష ద్విజన్మనః
దృష్ట్వా సౌత్రామణీ మిష్టిం తం కుర్వ న్త మదూయత. 180

ప. వి. ఆనందత్-మదిరాదానం-విన్దన్-ఏష-ద్విజన్మనః-దృష్ట్వా-సౌత్రామణీం-ఇష్టిం-తం-కుర్వన్తీం-అదూయత.

అర్థము:- ఏషః = ఈ కలిపురుషుడు, ద్విజన్మనః = బ్రాహ్మణునియొక్క, మదిరాదానం; మదిర = మద్యమును, ఆదానం = పుచ్చుకొనుటను జూచి, ఆనందత్ = ఆనందించెను. అథ = పిదప, తం = ఆ మద్యమును బుచ్చుకొనిన బ్రాహ్మణుని, సౌత్రామణీం = సౌత్రామణి యను పేరుగల్గిన, ఇష్టిం = యాగమును, కుర్వంతం = చేయువానినిగా, దృష్ట్వా = చూచి, అదూయత = వెత చెందెను. "సౌత్రామణ్యాం సురాం పిబేత్" యను విధియుండుటవలన, సౌత్రామణీష్టియందు మద్యపానము దోషము లేదు. అందువలన నా బ్రాహ్మణుడు పాపరహితమను కృత్యమును జేసినందువలన కలిపురుషునకు ఆశాభంగ మేర్పడినదని యర్థము.

సమాసములు :

మదిరాదానం - మదిరాయాః ఆదానం మదిరాదానం, తత్=మదిరాఽదానం.

ద్విజన్మనః - ద్వే జన్మనీ యస్య సః=ద్విజన్మా, తస్య=ద్విజన్మనః.

భావము :

యాగశాలయందు మద్యమును బుచ్చుకొనుచున్న బ్రాహ్మణుని గాంచి యీ కలిపురుషుడు, ఆ బ్రాహ్మణుడు "న సురాం పిబేత్" యను విధి నుల్లంఘించి పాపము చేయుచున్నాడని భావించి, సంతోషించెను. కాని తర్వాత యా బ్రాహ్మణుడే సౌత్రామణి యని చెప్పబడు యాగమును చేయుచుండుటను గాంచి వెత చెందెను. "న సురాం పిబేత్" యని మద్యపానము నిషేధింపబడినను "సౌత్రామణ్యాం సురాం పిబేత్" యని విధి ననుసరించి సౌత్రామణి యందు మద్యపానము చేయవలయునని విధియుండుటవలన నాబ్రాహ్మణుడు చేసిన సురాపానము పాపము కానందువలన కలిపురుషున కాశాభంగ మేర్పడుట వలన నతడు దుఃఖించెనని యాశయము. ॥180॥

శ్లో. అపశ్యత్ యావతో బ్రహ్మవిదాం బ్రహ్మాఞ్జలీ నసౌ,
ఉదడీయన్త తావన్త స్తస్యాస్రాఞ్జలయో హృదః. 181

ప. వి. అపశ్యత్- యావతః-బ్రహ్మవిదాం- బ్రహ్మాఞ్జలీన్- అసౌ-ఉదడీయన్త-తావన్తః-తస్య- అస్రాఞ్జలయః -హృదః.

అర్థము: అసౌ=ఈ కలి, బ్రహ్మవిదాం=వేదవేత్తలయొక్క, యావతః=ఎంత సంఖ్యగల్గిన, బ్రహ్మాఞ్జలీన్=బ్రహ్మాఞ్జలులను అనగా వేదాధ్యయనకాలమందు రెండుహస్తముల సంపుటములను, అపశ్యత్=చూచెనో, తస్య=ఆ కలియొక్క, హృదః = హృదయమునుండి, తావన్తః=అంత సంఖ్యగల్గిన, అస్రాఞ్జలయః = రక్తపుదోసిళ్ళు, ఉదడీయన్త=వెడలివచ్చినవి.

సమాసములు :

బ్రహ్మవిదాం-బ్రహ్మ విద న్తీతి=బ్రహ్మవిదః, తేషాం=బ్రహ్మవిదాం.
బ్రహ్మాఞ్జలీన్-బ్రహ్మణః అఞ్జలయః = బ్రహ్మాఞ్జలయః, తాన్ =
బ్రహ్మాఞ్జలీన్.

అస్రాఞ్జలయః-అస్రాణాం అఞ్జలయః=అస్రాఞ్జలయః.

భావము :

వేదపాఠకులు వేదాధ్యయనము జేయునపుడు రెండు హస్తములను జోడించి యధ్యయనము జేయవలయును. అట్లు రెండుహస్తములను జోడించి యుంచుట బ్రహ్మాఞ్జలి యని ''సంహత్య హస్తా వధ్యేయం స హి బ్రహ్మాఞ్జలిః స్మృతః'' యని స్మృతి చెప్పబడినది. ఆ కలి పురుషు డెన్ని బ్రహ్మాఞ్జలులను గాంచెనో అన్ని రక్తపుదోసిళ్ళను వెదలగ్రక్కెను. ॥181॥

శ్లో. స్నాతకం ఘాతుకం జజ్ఞే జజ్ఞౌ దాన్తం కృతాన్తవత్,
వాచం యమస్య దృష్ట్యైవ యమస్యేవ బిభాయ సః. 182

ప. వి. స్నాతకం-ఘాతుకం-జజ్ఞే-జజ్ఞౌ - దాన్తం - కృతాన్తవత్ - వాచం - యమస్య-దృష్ట్యా-ఏవ-యమస్య-ఇవ-బిభాయ-సః.

అర్థము: సః=ఆ కలి పురుషుడు, స్నాతకం=వేదములను సమాప్తి గావించిన వానిని, ఘాతుకం=తనకు హన్తకునిగా, జజ్ఞే=తలంచెను, దాన్తం= తపములవలని కష్టముల నోర్చెడి తాపసుని, కృతాన్తవత్=యమునితో సమానమైనవానినిగా, జజ్ఞౌ=తెలుసుకొనెను, తథా=అట్లే, వాచం యమస్య=మౌనవ్రతము గలవానియొక్క, దృష్ట్యైవ = దర్శనము చేతనే, యమస్యేవ=యమునియొక్క దర్శనముచేత నెట్లో యట్లు, బిభాయ=భయపడెను. అంతట వీరి తపఃప్రభావ మెదిరింప సాధ్యము కానందువలన భయపడెనని యర్థము.

భావము :

ఆ కలి పురుషుడు వేదాధ్యయనము సమాప్తి గావించుకొనిన స్నాతకుని తనకు ఘాతకునిగా దలంచెను. తపస్సువలని కష్టములను సహించు దాంతుని యమునిగా దలంచెను. మౌనవ్రతము గలవాని దర్శనమును యమదర్శనము వలె తలంచి భయపడెను. ॥182॥

శ్లో. స పాషణ్డజనాన్వేషీ ప్రాప్నువన్ వేదపండితం,
జలార్థీ వానలం ప్రాప్య పాప స్తాపా దపాసరత్. 184

ప.వి. సః–పాషణ్డజనాన్వేషీ-ప్రాప్నువన్-వేదపండితం-జలార్థీ - ఇవ-అనలం-ప్రాప్య-పాపః-తాపాత్-అపాసరత్.

అర్థము: పాపః = క్రూరుడైన, సః = ఆ కలిపురుషుడు, పాషణ్డజనాన్వేషీ, పాషణ్డజన = శాస్త్రములను దూషించెడి జనములను, అన్వేషీ సన్= వెదకుచున్నవాడై, వేదపండితం=వేద విద్వాంసుని, ప్రాప్నువన్= పొందుచున్నవాడై, జలార్థీ = ఉదకమును గోరుచున్నవాడు, అనల మివ=అగ్నినివలె, ప్రాప్య=పొంది, తాపాత్ = దానివలన గలిగిన వేడిమివలన, అపాసరత్=తొలగిపోయెను. బ్రహ్మతేజము పాషణ్డులను దహింపజేయునని యర్థము.

సమాసములు :

పాషణ్డజనాన్వేషీ - పాషణ్డ ఇతి జనః = పాషణ్డజనః, పాషణ్డజనం, అన్విష్యతీతి=పాషణ్డజనాన్వేషీ.
వేదపండితం - వేదే పణ్డితః=వేదపణ్డితః, తం=వేద పణ్డితం.
జలార్థీ - జలం అర్థయతీతి=జలార్థీ.

భావము :

క్రూరుడైన యాకలిపురుషుడు శాస్త్రమును దూషించెడి జనమును వెదకుచు వారిని బొందలేక వేదపండితుని గలసి, నీటిని గోరువా డగ్నిని బొంది

దాని తాపముతో దొలగిపోయినట్లు ఆ వేదపండితుని బ్రహ్మతేజస్సుతో దాపము బొంది తొలగిపోయెను. ॥183॥

శ్లో. తత్ర బ్రహ్మహణం పశ్య న్నతిసంతోష మానశే
నిర్వర్ణ్య సర్వమేధస్య యజ్వానం జ్వలతి స్మ సః 184

ప.వి. తత్ర-బ్రహ్మహణం-పశ్యన్-అతిసంతోషమ్- ఆనశే-నిర్వర్ణ్య- సర్వమేధస్య-యజ్వానం-జ్వలతి-స్మ-సః.

అర్థము: సః=ఆ కలిపురుషుడు, తత్ర=ఆ నగరమందు, బ్రహ్మహణం= బ్రహ్మహత్యను జేయుచున్న జనమును, పశ్యన్ = చూచుచు, అతి సంతోషం=మిక్కిలి సంతోషమును, ఆనశే=పొందెను, అథ=పిదప, తం= ఆ బ్రహ్మఘ్నుని, సర్వమేధస్య=సర్వమేధమను యజ్ఞమునకు, యజ్వానం=శాస్త్రప్రకారను హోమము గావించువానినిగా, నిర్వర్ణ్య= చూచి, జ్వలతి స్మ=తాపము బొందుచుండెను.

సమాసములు :

బ్రహ్మహణం- బ్రహ్మ హన్తీతి=బ్రహ్మహా, తం=బ్రహ్మహణం.
అతిసంతోషం-అత్యన్తం సంతోషః=అతిసంతోషః, తం=అతిసంతోషం.

భావము :

ఆ కలిపురుష డానగరమందు బ్రాహ్మణుని జంపుచున్న మనుష్యుని జూచి మిక్కిలి సంతోషించెను. కాని తర్వాత నా బ్రహ్మహత్యను గావించిన పురుషుడు "సర్వమేధ"మను యజ్ఞమునందు హోమము చేయుచుండుటను జూచి మిక్కిలి పరితపించెను. "బ్రహ్మణే బ్రాహ్మణ మాలభేత" యను శ్రుతి ననుసరించి సర్వమేధమను యాగమందు బ్రహ్మకు ఆహుతిగా బ్రాహ్మణుని హోమము చేయవలయును. ॥184॥

శ్లో. యతిహ స్తస్థితై స్తస్య రామ్భై రారమ్భ తర్జనా,
దుర్జన స్యాజని క్లిష్టి గృహిణాం వేదయష్టిభిః. 185

ప. వి. యతిహస్తస్థితైః-తస్య-రామ్భైః- ఆరమ్భి- తర్జనా- దుర్జనస్య- అజని-
క్లిష్టిః-గృహిణాం-వేదయష్టిభిః

అర్థము: దుర్జనస్య = దుష్టుడైన, తస్య = ఆ కలిపురుషునికి, యతిహస్తస్థితైః, యతి = సన్న్యాసులయొక్క, హస్త = చేతులయందు, స్థితైః = ఉన్నటువంటి, రామ్భైః = వెదురు కట్టెలచే, తర్జనా = భయము, ఆరంభి కల్గింపబడినది, గృహిణాం = గృహస్థాశ్రమమునం దున్నవారియొక్క, వేదయష్టిభిః = దర్భలచే గట్టబడిన క్రమజటారూపములగు వేద దండములచే, క్లిష్టిః = కష్టము, అజని = కల్గినది.

సమాసములు :

యతిహస్తస్థితైః - యతీనాం హస్తాః = యతిహస్తాః, యతిహస్తేషు స్థితాః = యతిహస్తస్థితాః, తైః = యతిహస్తస్థితైః.
వేదయష్టిభిః - వేదమయ్యః యష్టయః = వేదయష్టయః, తాభిః = వేదయష్టిభిః.

భావము :

దుర్జనుడైన యా కలిపురుషునికి, సన్న్యాసుల హస్తముల యందున్న వెదురుకట్టెలచే భయ మేర్పడినది. అట్లే గృహస్థుల దర్భమయములైన వేద యష్టులగు క్రమజటాది పాఠములచేత కష్ట మేర్పడినది. ॥185॥

శ్లో. అపశ్య జ్జిన మన్విష్య న్నజినం బ్రహ్మచారిణాం,
క్షపణార్థీ సదీక్షస్య స చాక్షపణ మైక్షత. 186

ప. వి. అపశ్యత్- జినం- అన్విష్యన్ - అజినం - బ్రహ్మచారిణం - క్షపణార్థీ-
సదీక్షస్య-సః-చ-అక్షపణమ్-ఐక్షత.

అర్థము: సః = ఆ కలిపురుషుడు, జినం = జినుడను పేరుగల బౌద్ధ దేవతను, అనగా తన మిత్రుని, అన్విష్యన్ = వెదకుచు, బ్రహ్మచారిణాం =

బ్రహ్మచర్యమందు ఆసక్తిగలవారికి, అజినం = ఆసనమునకై జింక చర్మమును (జినుడు లేకయుండుటను) అపశ్యత్ = చూచెను. కించ = మరియు, క్షపణార్థీ; క్షపణ = తన మిత్రుడైన బౌద్ధసన్న్యాసిని, అర్థీ = కోరుచున్నవాడై, సదీక్షస్య = దీక్షతో గూడిన, రాజ్ఞః = రాజునకు, అక్షపణం = పాచికలతో నాడుటను (క్షపణకుడు లేకయుండుటను), ఐక్షత = చూచెను, రాజసూయమందు నభిషేచనీయేష్టియందు నెనమండు గురు పాచికలతో నాడవలయునని విధి యున్నది. కాన నది దోషము కాదు. అందువలన నిదియు, జినరాహిత్యము కలికి దుస్సహముగా నుండినవి.

సమాసములు :

అజినం - న జినః = అజినః, తం = అజినం.

క్షపణార్థీ - క్షపణం అర్థయతీతి = క్షపణార్థీ.

సదీక్షస్య - దీక్షయా సహ వర్తత ఇతి = సదీక్షః, తస్య = సదీక్షస్య.

అక్షపణం - నక్షపణః = అక్షపణః, తం = అక్షపణం, అక్షాణాం పణః = అక్షపణః, తం = అక్షపణం.

భావము :

ఆ కలిపురుషుడు తన మిత్రుడైన జిను డనెడి బౌద్ధదేవతను వెదకుచు నాతనిఁ గాంచక బ్రహ్మచారులు ధరించెడి అజినమును అనగా జింక చర్మమును (జినాభావమును) జూచెను. మఱియు క్షపణుఁ డనబడు తన మిత్రుని వెదకుచు అక్షపణుని అనగా రాజు పాచికలతో నాడుటను (క్షపణకా భావమును) గాంచెను. రాజసూయయాగమందు నభిషేచనీయమున రాజు ఎనమండు గురితో పాచికలచే నాడవలయునని విధి యున్నందువలన వారి యాటను కలి గాంచెను. కాని క్షపణకుని గాంచలేదు. జినుడును క్షపణకుడును బౌద్ధమతమునకు జెందిన నాస్తికులు. కలిపురుషున కట్టి బౌద్ధమతావలంబకులతో మైత్రి యుండునేకాని తద్భిన్నులతో మైత్రియుండదు. జినుని గాంచలేక బ్రహ్మచారుల వస్త్రమైన యజినమును అనగా జింక చర్మమును గాంచుట

వలనను క్షపణకుని గాంచలేక వైదికకర్మయందలి అక్షపణమును అనగా పాచికల తోడి యాటను గాంచుటవలనను కలిపురుషున కాశాభంగమై దుఃఖమైనది. ॥186॥

శ్లో. జపతా మక్షమాలాసు బీజాకర్షణదర్శనాత్,
స జీవాకృష్టికష్టాని విపరీతదృ గన్వభూత్. 187

ప. వి. జపతామ్-అక్షమాలాసు - బీజాకర్షణదర్శనాత్- సః - జీవాకృష్టికష్టాని- విపరీత దృక్-అన్వభూత్.

అర్థము : విపరీతదృక్=వేదవిరుద్ధవిషయములను జూచునట్టి, సః=ఆ కలిపురుషుడు, జపతాం=తమకు తమకు నిష్టములైన మంత్రములను పలుమారు ఉచ్చరించుచున్నట్టి (జనులయొక్క), అక్షమాలాసు=జపమాలికలయందున్నట్టి, బీజాకర్షణదర్శనాత్, బీజ=పద్మముల విత్తనములు మున్నగు పూసలను, ఆకర్షణ=పలుమారు త్రిప్పుచుండుటను, దర్శనాత్=చూచుటవలన, జీవాకృష్టికష్టాని, జీవ=తన ప్రాణములను, ఆకృష్టి=లాగుటవలన నేర్పడు, కష్టాని=కష్టములను, అన్వభూత్=అనుభవించెను.

సమాసములు :

అక్షమాలాసు-అక్షాణాం మాలాః=అక్షమాలాః, తాసు=అక్షమాలాసు.
బీజాకర్షణదర్శనాత్ - బీజానాం ఆకర్షణం=బీజాకర్షణం, బీజాకర్షణస్య దర్శనం=బీజాకర్షణ దర్శనమ్. తస్మాత్=బీజాకర్షణ దర్శనాత్.
జీవాకృష్టికష్టాని - జీవానాం ఆకృష్టిః = జీవాకృష్టిః, జీవాకృష్టేః కష్టాని=జీవాకృష్టికష్టాని, తాని=జీవాకృష్టికష్టాని.
విపరీతదృక్-విపరీతా దృక్ యస్య సః=విపరీతదృక్.

భావము :

వేదవిరుద్ధ విషయములను జూచునట్టి యాకలిపురుషుడు, తమకు తమకు గావలసిన మంత్రములను జపించుచున్న జనులు తమ యక్షమాలలయందలి పూసలను లాగుచు త్రిప్పుచునుండగా తన ప్రాణములనే లాగిన విధముగా భావించి

బాధపడజొచ్చెను. అనగా వైదిక కృత్యములగు జపమాలాకర్షణములను వీడు సహింపలేక బాధపడ జొచ్చెను అని యాశయము. ॥188॥

శ్లో. త్రిసన్ధ్యం తత్ర విప్రాణాం స పశ్య న్నఘమర్షణం,
పరమైచ్ఛ ద్దృశోరేవ నిజయో రపకర్షణమ్. 189

ప. వి త్రిసన్ధ్యం-తత్ర-విప్రాణాం-సః-పశ్యన్-అఘమర్షణం-పరమ్- ఐచ్ఛత్-దృశోః-ఏవ-నిజయోః-అపకర్షణం.

అర్థము : సః=ఆ కలిపురుషుడు, తత్ర=ఆ పట్టణమందు, త్రిసంధ్యం=మూడు సంధ్యలయందును, విప్రాణాం=బ్రాహ్మణులయొక్క, అఘమర్షణం=పాపము హరించుటకై యా యామంత్రములను జపించుచు నరచేత నీరుంచుకొని ముక్కును దాకించుటయను క్రియను, పశ్యన్=చూచుచు, పరం=కేవలము, నిజయోః=తనకు సంబంధించిన, దృశోరేవ=నేత్రములకే, అపకర్షణం=లాగివేయుటను, ఐచ్ఛత్=కోరెను. ఆయఘర్షణ క్రియను జూచి తన కన్నులనే పెరికివేయవలసినంతటి దుఃఖము ననుభవించెనని యర్థము.

సమాసములు :

త్రిసన్ధ్యం- తిసృణాం సంధ్యానాం సమాహారః=త్రిసంధ్యం. తత్=త్రిసన్ధ్యం.

భావము :

ఆ కలిపురుషు డానగరమందలి బ్రాహ్మణులు ప్రాతర్మధ్యాహ్నసాయం సంధ్యలయందు తమ యఱచేత నీరుంచుకొని తగిన మంత్రములతో నభిమంత్రించి ముక్కునకు దాకించి వదలివేయుట యను పాపహరమగు నఘమర్షణక్రియను జేయుచుండగా చూచి తన కన్నులనే పెఱికి పారవేయవలసినంతటి దుఃఖము ననుభవించెను. ॥189॥

శ్లో. అద్రాక్షీ త్తత్ర కంచి న్న కలిః పరిచితం క్వచిత్,
భైమీనల వ్యలీకాణు ప్రశ్నకామః పరిభ్రమన్. 190

ప. వి. అద్రాక్షీత్-తత్ర-కంచిత్- న-కలిః-పరిచితం-క్వచిత్- భైమీనలవ్యలీకాణుప్రశ్నకామః-పరిభ్రమన్.

అర్థము:- కలిః = కలిపురుషుడు, భైమీనలవ్యలీకాణుప్రశ్నకామః, భైమీ = దమయంతికిని, నల = నలునకు సంబంధించిన, వ్యలీక = అప్రియముతోని, అణు = సూక్ష్మాంశములను సైతము, ప్రశ్న = అడుగుటయందు, కామః = కోరిక గలవాడై, తత్ర = ఆ నగరమందు, పరిభ్రమన్ = తిరుగుచు, క్వచిత్ = ఎక్కడను, కంచిదపి = ఒకనిని, పరిచితం = పరిచయము గల వానిని, న అద్రాక్షీత్ = చూడలేదు.

సమాసములు :

భైమీనలవ్యలీకాణుప్రశ్నకామః- భైమీ చ నలశ్చ = భైమీనలౌ భైమీనలయోః వ్యలీకం = భైమీనలవ్యలీకం, భైమీనలవ్యలీకస్య అణుః = భైమీనలవ్యలీకాణుః, భైమీనలవ్యలీకాణోః ప్రశ్నః = భైమీనలవ్యలీకాణుప్రశ్నః, భైమీనలవ్యలీకాణుప్రశ్నస్య కామః యస్య సః = భైమీనలవ్యలీకాణుప్రశ్నకామః.

భావము :

కలిపురుషుడు దమయంతీనలులకు ననిష్టలేశము దొరికినను వారిని వేధింపగోరినవాడై, దానిని ప్రశ్నింప గోరిక కలిగినవాడై యా నగరమంతట గలయఁదిరుగుచు నెచ్చటను పరిచయము గలవాని నెవ్వనిని గానలేదు. ॥190॥

శ్లో. తపః స్వాధ్యాయ యజ్ఞానా మకాణ్డద్విష్టతాపసః
స్వవిద్విషాం శ్రియం తస్మి న్పశ్య న్నుపతతాప సః. 191

ప. వి. తపస్స్వాధ్యాయ యజ్ఞానాం-అకాణ్డద్విష్టతాపసః-స్వవిద్విషాం-శ్రియం-తస్మిన్-పశ్యన్-ఉపతతాప-సః.

అర్థము: అకాణ్డద్విష్టతాపసః, అకాణ్డ=ఆకస్మికముగా, ద్విష్ట = ద్వేషింపబడిన, తాపసః=తాపసులు గలిగిన, సః= ఆ కలిపురుషుడు, తస్మిన్=ఆపట్టణమందు, స్వవిద్విషాం=తనకు శత్రువులైన వైదికులయొక్క, తపస్స్వాధ్యాయ యజ్ఞానాం, తపః=తపము, స్వాధ్యాయ=సశాఖాధ్యయనము, యజ్ఞానాం = సోమాది యాగముల యొక్క, శ్రియం = సమృద్ధిని, పశ్యన్=చూచుచు, ఉపతతాప=సంతాపము నొందెను.

సమాసములు :

తపస్స్వాధ్యాయ యజ్ఞానాం-తపశ్చ స్వాధ్యాయశ్చ యజ్ఞశ్చ = తపస్స్వాధ్యాయయజ్ఞాః, తేషాం=తపస్స్వాధ్యాయయజ్ఞానాం.

అకాణ్డ ద్విష్టతాపసః-అకాణ్డే ద్విష్టాః = అకాణ్డద్విష్టాః అకాణ్డద్విష్టాః తాపసాః యేన సః=అకాణ్డద్విష్టతాపసః.

స్వవిద్విషాం-స్వస్య విద్వేషః=స్వవిద్విషః, తేషాం=స్వవిద్విషాం.

భావము :

ఆకారణముగా తాపసులను ద్వేషించునట్టి యా కలిపురుషుడు, ఆ నగరమందు తన విరోధులైన వైదికులయొక్క చాంద్రాయణాది తపశ్చర్యలయొక్క స్వశాఖాధ్యయనముయొక్క సోమాది యాగములయొక్క నభివృద్ధి గాంచి సంతాపము నొందుచుండెను. ॥19॥

శ్లో. క్రమం తత్రోపసన్నమాయాః విశ్వాయా వీక్ష్య తుష్టవాన్,
స మమ్లౌ తం విభావ్యాఽథ వామదేవాభ్యుపాసకమ్. 192

ప. వి. క్రమం-తత్ర-ఉపసన్నమాయాః-విశ్వాయాః - వీక్ష్య - తుష్టవాన్-సః-మమ్లౌ-తం-విభావ్య-అథ-వామదేవాభ్యుపాసకం.

సమాసములు :

నిత్యనైమిత్తికత్యజం- నిత్యాని చ నైమిత్తికాని చ = నిత్యనైమిత్తికాని, నిత్యనైమిత్తికాని త్యజతీతి = నిత్యనైమిత్తికత్యక్, తం = నిత్యనైమిత్తికత్యజం.

దీనముఖః - దీనం ముఖం యస్య సః = దీనముఖః.

భావము :

ఆ కలిపురుషుడు, నిత్యములని నైమిత్తికములని పిలువబడు దానహోమాది కర్మలను బరిత్యజించిన బ్రాహ్మణుని గాంచి యట్టి బ్రాహ్మణుడు కర్మభ్రష్టుడై పాపి యగుటవలన నాతని యాశ్రయము బొందవచ్చునని భావించి సంతోషించెను. కాని తర్వాత నతడు యజ్ఞమందు దీక్ష వహించినవాడని తెలిసికొని "దీక్షితో న దదాతి న జుహోతి" యను శ్రుతి ననుసరించి యాగమందు దీక్ష వహించిన యజమానుడు దానహోమాదులను జేయరాదు గాన దానిననుసరించి యతడు దానాదులు చేయకపోవుట పాపము కాదు కావున కలి పురుషునికి ఆశాభంగ మేర్పడినది. ॥199॥

శ్లో. ఆననంద నిరీక్ష్యాయం పురే తత్రాత్మఘాతినం,
సర్వస్వారస్య యజ్వాన మేనం దృష్ట్వాఽథ వివ్యథే. 200

ప. వి. ఆననంద-నిరీక్ష్య-అయం-పురే-తత్ర - ఆత్మఘాతినం - సర్వస్వారస్య-యజ్వానమ్-ఏనం-దృష్ట్వా-అథ-వివ్యథే.

అర్థము :- అయం- ఈ కలిపురుషుడు, తత్ర = ఆ నగరమందు, ఆత్మఘాతినం = ఆత్మహత్య జేసుకొనుచున్న వానిని, నిరీక్ష్య = చూచి, ఆననంద = తన కాశ్రయము దొరికినదని సంతోషించెను, అథ = పిదప, ఏనం = ఈ యాత్మహత్య గావించుకొనువానిని, సర్వస్వారస్య = సర్వస్వార మనెడి యజ్ఞమునకు ననగా నాత్మాహుతి గలిగిన యాయజ్ఞమునకు, యజ్వానం = యాగకర్తగా, దృష్ట్వా = చూచి, వివ్యథే = వ్యథ చెందెను.

''సః అ స్త్వేష్టా సర్వస్వారాఖ్యే యజ్ఞే ఆత్మానమేవ పశుమన్త్రైః సంస్కృతం ఘాతయిత్వా యజ్ఞభాగ మర్పయతి'' యను శ్రుతి ననుసరించి యజ్ఞమున నాత్మహత్య విధివిహితముగాన దోషము లేనందువలన కలిపురుషుడు తన కాశ్రయము కాదని దుఃఖించెనని యర్థము.

సమాసములు :

ఆత్మఘాతినం - ఆత్మానం ఘాతయతీతి = ఆత్మఘాతీ, తం = ఆత్మఘాతినం.

భావము :

ఆ కలిపురుషుడు ఆ సగరమందు నాత్మహత్య గావించుకొనుచున్న యొకనిని గాంచి, తన కాశ్రయము దొరకునని యాశతో సంతోషించెను. ఆత్మహత్యచే పాతకము ఘటిల్లునుగాన నతడు పాపమునందుటచేత తన కాశ్రయము కాగలడని కలియొక్క యభిప్రాయము. కాని యా యాత్మహత్య గావించుకొన నుద్యమించుచున్న యాతనిని యాత్మాహుతియే ముఖ్యముగా గలిగిన ''సర్వస్వార'' యాగమునందు యాగకర్తనుగా తెలిసికొని విధివిహిత మగు నాత్మహత్య దోషము కానందువలన నాతడు పాపి కాకపోవుటచే నైరాశ్యము చెందెను.॥200॥

శ్లో. క్రతౌ మహావ్రతే పశ్యన్ బ్రహ్మచారీత్వరీరతం,
జజ్ఞౌ యజ్ఞక్రియా మజ్ఞః స భాణ్డాకాణ్డ తాణ్డవమ్. 201

ప. వి. క్రతౌ-మహావ్రతే-పశ్యన్-బ్రహ్మచారీత్వరీరతం-జజ్ఞౌ- యజ్ఞక్రియాం-అజ్ఞః-సః-భాణ్డాకాణ్డతాణ్డవమ్.

అర్థము :- అజ్ఞః = మూర్ఖుడైన, సః = ఆ కలిపురుషుడు, మహావ్రతే = మహావ్రతమను పేరుగల, క్రతౌ = యాగమందు, బ్రహ్మచారీత్వరీరతం, బ్రహ్మచారి = బ్రహ్మచారికిని, ఇత్వరీ = జారిణికిని గల, రతం = మైథునమును, లేదా బూతు మాటలను, పశ్యన్ = చూచుచు, యజ్ఞ

క్రియాం=యాగవ్యాపారమును, భాణ్డాకాణ్డతాణ్డవం, భాణ్డ=బూతులు మాట్లాడువారియొక్క, అకాణ్డతాణ్డవం = అకాలమందలి యుద్ధత నృత్యముగా, జజ్ఞౌ=తెలిసికొనెను. అనగా యాగక్రియను బూతులు మాట్లాడువారి చేష్టగా భావించెను అని యర్థము.

సమాసములు :

బ్రహ్మచారిత్వరీరతం - బ్రహ్మ చరతీతి=బ్రహ్మచారీ, ఏతీతి= ఇత్వరీ, బ్రహ్మచారీ చ ఇత్వరీ చ=బ్రహ్మచారీత్వర్యౌ, బ్రహ్మచారీ త్వర్యయోః రతం = బ్రహ్మచారీత్వరీరతం, తత్=బ్రహ్మచారీత్వరీ రతమ్.

యజ్ఞక్రియాం-యజ్ఞ ఏవ క్రియా=యజ్ఞక్రియా, తాం=యజ్ఞక్రియాం. *అజ్ఞః*- న జానాతీతి=అజ్ఞః.

భాణ్డాకాణ్డతాణ్డవమ్-భణ్డానా మిదం=భాణ్డం, అకాణ్డే తాణ్డవం=అకాణ్డ తాణ్డవం, భాణ్డం చ తత్ అకాణ్డ తాణ్డవం చ=భాణ్డాకాణ్డతాణ్డవం.

భావము :

ఆ కలిపురుషుడు మహావ్రతమనెడి యాగమందు బ్రహ్మచారి కులటల యొక్క సురతము చూచుచు యజ్ఞక్రియ అశ్లీలపరుల యకాలపు టుద్ధత తాణ్డవమని తెలిసికొనెను. కాని "మహావ్రతే బ్రహ్మచారిపుంశ్చల్యోః సమ్ప్రవాదః" యను శ్రుతి ననుసరించి బ్రహ్మచారికిని వ్యభిచారిణితో రతముగాని గ్రామ్య సంభాషణముగాని యాగాఙ్గము గాన దోషము లేదని గ్రహించెను.॥201॥

శ్లో. యజ్వభార్యాశ్వమేధాశ్వలిఙ్గాలిఙ్గి వరాఙ్గతాం,
దృష్ట్వాఽఽచష్ట స కర్తారం శ్రుతేర్భణ్డ మపణ్డితః. 202

ప. వి. యజ్వభార్యాశ్వమేధాశ్వలిఙ్గాలిఙ్గివరాఙ్గతాం - దృష్ట్వా - ఆచష్ట - సః - కర్తారం-శ్రుతేః-భణ్డమ్-అపణ్డితః.

అర్థము: అపణ్డితః = మూర్ఖుడైన, సః = ఆకలిపురుషుడు, యజ్వభార్యాశ్వమేధాశ్వలిఙ్గాలిఙ్గవరాఙ్గతాం, యజ్వ = యాగకర్తయొక్క, భార్యా = భార్యకు, అశ్వమేధాశ్వ = అశ్వమేధయాగమందలి యశ్వముయొక్క, లిఙ్గ = లింగముచే, ఆలిఙ్గి = చేర్పబడిన, వరాఙ్గతాం = యోని గల్గియుండుటను, దృష్ట్వా = చూచి, శ్రుతేః = వేదముయొక్క, కర్తారం = కర్తను, చణ్డం = దుర్జనునిగా అనగా నశ్లీలములగు విషయముల నుపదేశించెడి వానిగా, ఆచష్ట = చెప్పెను.

సమాసములు :

యజ్వభార్యాశ్వమేధాశ్వలిఙ్గాలిఙ్గివరాఙ్గతాం - యజ్వనః భార్యా = యజ్వభార్యా, అశ్వమేధస్య అశ్వః = అశ్వమేధాశ్వః, అశ్వమేధాశ్వస్య లిఙ్గం = అశ్వమేధాశ్వలిఙ్గం, అశ్వమేధాశ్వలిఙ్గేన ఆలిఙ్గి = అశ్వమేధాశ్వలిఙ్గాలిఙ్గి, అశ్వమేధాశ్వలిఙ్గాలిఙ్గివరాఙ్గం యస్యాః సా = అశ్వమేధాశ్వలిఙ్గాలిఙ్గివరాఙ్గా, అశ్వమేధాశ్వ లిఙ్గాలిఙ్గివరాఙ్గాయాః భావః = అశ్వమేధాశ్వలిఙ్గాలి ఙ్గివరాఙ్గతా, యజ్వభార్యాయాః అశ్వమేధాశ్వ లిఙ్గాలిఙ్గివరాఙ్గతా = యజ్వభార్యాశ్వమేధాశ్వలిఙ్గాలిఙ్గివరాఙ్గతా. తాం = యజ్వభార్యాశ్వమేధాశ్వలిఙ్గాలిఙ్గి వరాఙ్గతాం.

అపణ్డితః-న పణ్డితః = అపణ్డితః.

భావము :

మూఢుడైన యాకలిపురుషుడు అశ్వమేధయాగమందు అశ్వముయొక్క లిఙ్గముచే యాగకర్తయొక్క భార్యకు సంబంధించిన యోనిని చేర్చబడినదానినిగా జూచి వేదకర్తను నసజ్జనునిగా లేదా యశ్లీలవ్యవహారముగల వానినిగా జెప్పెను. కాని ''నిరాయస్యాశ్వస్య శిశ్నం మహిష్యుపస్థే నిధత్తే'' యను శ్రుతి ననుసరించి యశ్వమేధయాగాఙ్గముగా నిది యాచరింపదగినది గాన ధర్మము. ॥202॥

శ్లో॥ అథ భీమజయా జుష్టం వ్యలోకత కలి ర్నృపమ్,
దుష్టదృగ్భి ర్దురాలోకం ప్రభయేవ ప్రభావిభుమ్. 203

ప.వి. అథ-భీమజయా-జుష్టః - వ్యలోకత - కలిః - నృపమ్ - దుష్టదృగ్భిః-దురాలోకం-ప్రభయా-ఇవ-ప్రభావిభుమ్.

అర్థము: అథ = ముందు జెప్పిన యాకారములను జూచిన పిదప, కలిః = కలి పురుషుడు, భీమజయా = దమయంతిచే, జుష్టం = సేవింపబడిన, దుష్ట దృగ్భిః = పాపదృష్టులచేతను, పక్షాంతరమున దోషముచే దెబ్బతినిన దృష్టులు గలవారిచేతను, దురాలోకం = చూడశక్యముకాని, నలం = నలమహారాజును, ప్రభయా = కాంతిచేతను, సూర్యపత్ని యగు సంజ్ఞాదేవి చేతను, జుష్టం = సేవింపబడిన, ప్రభావిభుం ఇవ = ప్రభాకరుడైన సూర్యునివలె, వ్యలోకత = చూచెను.

సమాసములు :

దుష్టదృగ్భిః-దుష్టా దృక్ యేషాం తే = దుష్టదృశః, తైః = దుష్టదృగ్భిః, దురాలోకం-దుఃఖేన ఆలోకయితుం శక్యః = దురాలోకః, తం = దురాలోకం.

ప్రభావిభుం - ప్రభాయాః విభుః = ప్రభావిభుః, తం = ప్రభావిభుం.

భావము :

ముందు బేర్కొనబడిన దృశ్యములను జూచినపిదప యాకలిపురుషుడు, దమయంతితో సేవింపబడినవాడై దుష్టదృక్కులతో చూడశక్యముకాని నలమహారాజును, కాంతితోడను పత్నియగు సంజ్ఞాదేవితోడను సేవింపబడుచున్న సూర్యునివలె గాంచెను. అనగా నానలమహారాజుయొక్క తేజస్సు సూర్యుని తేజస్సు కీడగుచున్నదని యాశయము. ॥203॥

శ్లో॥ తయో స్సౌహార్దసాన్ద్రత్వం పశ్యన్ శల్య మివానశే,
మర్మచ్ఛేద మివానర్ఛ స తన్నర్మోక్తిభి ర్మిథః. 204

ప.వి. తయోః-సౌహార్ద సాన్ద్రత్వం-పశ్యన్-శల్యం-ఇవ-ఆనశే-మర్మచ్ఛేదం-ఇవ-ఆనర్ఛ-సః-తత్-నర్మోక్తిభిః-మిథః

అర్థము: సః = ఆ కలిపురుషుడు, తయోః = ఆ నలదమయంతులయొక్క, సౌహార్దసాన్ద్రిత్వం, సౌహార్ద = ప్రేమయొక్క, సాన్ద్రిత్వం = నిబిడత్వ మును, పశ్యన్ = చూచుచు, శల్యం = అస్త్రవిశేషముచే దెబ్బను, ఆనశే ఇవ = పొందెనో యనునట్లుండెను, తథా = అట్లే, మిథః = ఒండొరులలో, తన్నర్మోక్తిభిః, తత్ = ఆ నలదమయంతులయొక్క, నర్మోక్తిభిః = పరిహాస వచనములచే, మర్మచ్ఛేదం = మర్మస్థానములయందు అనగా హృదయాదిస్థానములయందు గాయమును, ఆనర్ఛ ఇవ = పొందెనో యనునట్లుండెను.

సమాసములు :

సౌహార్దసాన్ద్రిత్వం - సుహృదః భావః = సౌహార్దం, సౌహార్దస్య సాన్ద్రిత్వం = సౌహార్దసాన్ద్రిత్వం తత్ = సౌహార్దసాన్ద్రిత్వం.
మర్మచ్ఛేదం - మర్మణః ఛేదః మర్మచ్ఛేదః, తం = మర్మచ్ఛేదం.
తన్నర్మోక్తిభిః నర్మగర్భాః ఉక్తయః = నర్మోక్తయః, తయోః నర్మోక్తయః, = తన్నర్మోక్తయః, తాభిః = తన్నర్మోక్తిభిః.

భావము:

ఆ కలిపురుషుడాదమయంతీనలుల గాఢప్రేమను చూచి శల్యాస్త్రపు దెబ్బవంటి దెబ్బ ననుభవించెను. అట్లే వారిరువురి పరిహాసవచనములను విని, హృదయాదిమర్మస్థానములందు గాయము నొందెనో యనున ట్లుండెను. ॥204॥

శ్లో. అమర్షా దాత్మనో దోషాత్ తయోః తేజస్వితాగుణాత్
ప్రస్పష్టం దృశా ప్యనీశస్తౌ తస్మాద ప్యచలత్ కలిః. 205

ప. వి. అమర్షాత్ - ఆత్మనః - దోషాత్ - తయోః - తేజస్వితాగుణాత్ - ప్రస్పష్టం - దృశా - అపి - అనీశః - తౌ - తస్మాత్ - అపి - అచలత్ - కలిః.

అర్థము:- కలిః = కలియుగాధిపతి, అమర్షాత్ = కోపమువలన, ఆత్మనః = తన యొక్క, దోషాత్ = పాపిష్ఠియైయుండుట యను నపరాధమువలన,

తయోః=ఆ దమయంతీనలులయొక్క, తేజస్వితాగుణాత్, తేజస్వితా= ప్రభావముతోగూడుట యను, గుణాత్ = గుణమువలనను, తౌ=ఆ దమయంతీనలులను, దృశాఽపి=నేత్రముతోడను, స్ప్రష్టుం=తాకుటకు అనగా చూచుటకు కూడనని యర్థము, అనీశః=అశక్తుడగుచు, తస్మాదపి=ఆ స్థానమునుండియు, అచలత్=కదలెను.

సమాసములు :

తేజస్వితాగుణాత్ - తేజః అనయోః అస్తీతి= తేజస్వినౌ, తేజస్వినోర్భావః=తేజస్వితా, తేజస్వితైవ గుణః=తేజస్వితాగుణః, తస్మాత్= తేజస్వితాగుణాత్.

అనీశః - న ఈశః=అనీశః.

భావము :

ఆ కలియుగము కోపమువలనను తన యపరాధమువలనను, దమయంతీ నలులయొక్క ప్రభావసంపదవలనను వారిద్దరిని, కంటదాకుటకు ననగా చూచుటకును శక్తుడు కానివాడై యాస్థలమునుండి కదిలిపోయెను. ॥205॥

శ్లో. అగచ్ఛ దాశ్రయాన్వేషీ నలద్వేషీ స నిఃశ్వసన్,
అభిరామం గృహారామం తస్య రామసమశ్రియః. 206

ప. వి. అగచ్ఛత్-ఆశ్రయాన్వేషీ-నలద్వేషీ-సః- నిఃశ్వసన్-అభిరామం-గృహారామం-తస్య-రామసమశ్రియః.

అర్థము:- నలద్వేషీ=నలుని ద్వేషించునట్టి, అత ఏవ=ఇందువల్లనే, ఆశ్రయాన్వేషీ=ఉండుటకు స్థానము నన్వేషించునట్టి, సః=ఆ కలి, నిఃశ్వసన్= ఎచ్చటను నెలవు లభింపనందువలన, నిట్టూర్పులు విడుచుచు, రామసమశ్రియః=శ్రీరామచన్ద్రునితో సమానమైన కాంతిగలిగిన, తస్య= ఆ నలునియొక్క, గృహారామం=భవనమునకు సమీపమందలి యుద్యానమును, అగచ్ఛత్=పొందెను.

సమాసములు :

ఆశ్రయాన్వేషీ - ఆశ్రయ మన్విష్యతీతి=ఆశ్రయాన్వేషీ.

నలద్వేషీ - నలం ద్వేష్టీతి=నలద్వేషీ.

గృహారామం - గృహస్య ఆరామః=గృహారామః, తం=గృహారామం.

రామసమశ్రియః - రామేణ సమా=రామసమా, రామసమా శ్రీః యస్య సః=రామసమశ్రీః, తస్య=రామసమశ్రియః.

భావము ;

నిషధదేశప్రభువగు నలునకు శత్రువైన యా కలిపురుషుడు నలునిపై పగదీర్చుకొనుటకు, నివాస స్థలమును గోరుచు, నెచ్చటను నెలవు లభింపనందు వలన నిట్టూర్పులు నిగుడ్చుచు శ్రీరామచంద్రునితో సమానశోభగలిగిన యా నలుని భవనమునకు సమీపమందలి యుద్యానమును ప్రవేశించెను. ॥206॥

శ్లో. రక్షిలక్షవృతత్వేన బాధనం న తపోధనైః
మేనే మానీ మనాక్ తత్ర స్వానుకూలం కలిః కిల. 207

ప. వి. రక్షిలక్షవృతత్వేన-బాధనం-న-తపోధనైః-మేనే-మానీ-మనాక్-తత్ర-స్వానుకూలం-కలిః-కిల.

అర్థము:- రక్షిలక్షవృతత్వేన, రక్షి=గృహరక్షకుల యొక్క, లక్ష=లక్ష సంఖ్యతో, వృతత్వేన=పరివేష్టింపబడుటచే, తపోధనైః=తాపసులచే, (స్వస్య=తనకు) బాధనం=పీడన, న=లేదు (కావుననే) మానీ=అభిమానవంతుడును నహంకారియు నగు, కలిః = కలిపురుషుడు, మనాక్=కొంచెము, స్వానుకూలం=తనకు ప్రియమైన స్థానముగానే, మేనే=తలంచెను.

సమాసములు :

రక్షిలక్షవృతత్వేన- రక్షిణాం లక్షః=రక్షిలక్షః, రక్షిలక్షేణ వృత
రక్షిలక్షవృతం, రక్షిలక్షవృతస్య భావః=రక్షిలక్షవృతత్వం, తేన
రక్షిలక్షవృతత్వేన.

తపోధనైః-తప ఏవ ధనం యేషాం తే=తపోధనాః, తైః=తపోధ
స్వానుకూలం-స్వస్య అనుకూలం=స్వానుకూలం, తత్=స్వానుకు

భావము :

ఆ యుద్యానము లక్షలకొలది రక్షకులచే పరివేష్టితమై యుండుటవ
నచ్చట శాంతి కాములగు తాపసు లుండరు. కాన వారివలన తనకు
యుండదు. ఆ ప్రదేశములు బహుజనాక్రాంతములు గాన నిత్యము
నిరతులై నిర్జన ప్రదేశమును గోరునట్టి తాపసు లచ్చట నుండజాలరు.
ధర్మద్వేషియైన తనకు వారిబాధ యుండదని భావించిన యహంకారియగు
యా యుద్యానమునే తనకు ప్రియమును, తన కార్యసాధనస్థానమ
నేర్పరచుకొనెను. వేదోక్తుల విధుల నాచరించెడి వారున్నచో వారి ధర్మకా
లను సహింపజాలని కలికి యుండసాధ్యము కాదు. రక్షకులు లక్ష
నున్నను వారి కంటబడక యదృశ్యుడుగా దానుండగలడు. కాన నీవిషయ
ధర్మాలోచనాప్రసక్తి లేదు. అందువలన నెట్టి బాధలేకుండ నలుని యు
మందే నివసించుటకు కలి నిశ్చయించుకొనెనని యాశయము. ఆ నలోద్యా
తప్ప తక్కిన యే ప్రదేశము ధర్మాచరణతో కూడియుండుటవలన
వాసయోగ్యము కాలేదని సారాంశము. ॥207॥

శ్లో. దలపుష్పఫలై ర్దేవద్విజపూజాభిసంధినా,
స నలేనార్జితాన్ప్రాప తత్ర నాక్రమితుం ద్రుమాన్.

ప. వి. దలపుష్పఫలైః-దేవద్విజపూజాభిసంధినా - సః-నలేన- అర్జితాన్-ప్ర
తత్ర-న-ఆక్రమితుం-ద్రుమాన్.

అర్థము :-సః=ఆ కలి, తత్ర = ఆ భవనోద్యానమందు, దలపుష్ప
దల=ఆకులతోకూడను, పుష్ప=పూలతోడను, ఫలైః=ఫలములతో

దేవద్విజపూజాభిసంధినా, దే=దేవతలయొక్కయు, ద్విజ=బ్రాహ్మణుల యొక్కయు, పూజా = పూజకు, అభిసంధినా = అభిప్రాయముతో, నలేన=నలునిచే, అర్జితాన్=నాటబడిన, ద్రుమాన్=విభీతకభిన్నము లైన వృక్షములను, ఆక్రమితుం=ఆక్రమించుటకు, న ప్రాప=పొంద లేకపోయెను. ఏలయనగా, నవి ధర్మకార్యోపయుక్తము లగుటవలన తాను పాపరూపు డగుటవలనను, వానిని పొందలేకపోయెనని యర్థము.

సమాసములు :

దలపుష్పఫలైః - దలం చ పుష్పం చ ఫలం చ = దలపుష్పఫలాని, తైః=దలపుష్పఫలైః.

దేవద్విజపూజాభిసంధినా, దేవాశ్చ ద్విజాశ్చ=దేవద్విజాః, దేవద్విజేభ్యః పూజా=దేవద్విజపూజా, దేవద్విజపూజాయామ్ అభిసంధిః=దేవద్విజ పూజాభిసంధిః, తేన=దేవద్విజపూజాభిసంధినా.

భావము :

ఆ కలిపురుషుడు, ఆ భవనోద్యానమందు ఆకులతోడను పుష్పముల తోడను ఫలములతోడను దేవతలను ద్విజులను పూజింపనిచ్ఛతో నాటిన వృక్షము లలో విభీతకము తప్ప, అనగా తాండ్రచెట్టుతప్ప తక్కినవానిని కలిపురుష డాక్రమింప సమర్థుడు కాలేదు. ఏలయనగా, నావృక్షములలోని పత్రపుష్పఫలా దులు దేవద్విజపూజారూపధర్మసాధనము లగుటవలన పాపియగు కలికి వాని నాక్ర మింప సాధ్యము కాలేదు. ॥203॥

శ్లో. అథ సర్వోద్భిదాసత్తిపూరణాయ స రోపితం,
విభీతకం దదర్శైకం కుటం ధర్మేఽప్యకర్మఠమ్. 210

ప. వి. అథ-సర్వోద్భిదాసత్తిపూరణాయ-సః-రోపితం-విభీతకం-దదర్శ-ఏకం-కుటం-ధర్మే-అపి-అకర్మఠమ్.

అర్థము:- అథ = ఉద్యానమును ప్రవేశించినపిదప, సః = ఆ కలి, ధర్మేఽపి = ధర్మకార్యమునందును, అకర్మఠం = కర్మసాధనము కానట్టిదైనను, సర్వోద్భిదాసత్తిపూరణాయ, సర్వ = సమస్తములైన, ఉద్భిత్ = చెట్లు, పొదలు, తీగెలు మున్నగు వానియొక్క, ఆసత్తి = ఉనికిని, పూరణాయ = పూర్తిగావించుటకై, రోపితం = నాటబడిన, విభీతకం = తాండ్రయనెడి, ఏకం = ఒక, కుటం = వృక్షమును, దదర్శ = చూచెను.

సమాసములు :

సర్వోద్భిదాసత్తిపూరణాయ - సర్వాశ్చ తాః ఉద్భిదశ్చ = సర్వోద్భిదః, సర్వోద్భిదాం ఆసత్తిః = సర్వోద్భిదాసత్తిః, సర్వోద్భిదాసత్తేః, పూరణం = సర్వోద్భిదాసత్తిపూరణం, తస్మై సర్వోద్భిదాసత్తిపూరణాయ. అకర్మఠం - కర్మణి ఘటత ఇతి = కర్మఠః, న కర్మఠః = అకర్మఠః, తం = అకర్మఠం.

భావము:

నలోద్యానమును ప్రవేశించినపిదప నా కలిపురుషుడు ధర్మకార్యములందు దేనికిని ఉపయుక్తముకానిదైనను, నన్నివృక్షములు నాయుద్యానమందున్న వనిపించుటకై నాటఁబడిన తాండ్రచెట్టు నొకదానిని చూచెను. వైద్యశాస్త్రమునందు కరక తాండ్ర యుసిరిక లనెడి త్రిఫలములలో తాండ్ర చేరియున్నను దేవద్విజ పూజాదులలో దేనికిని తాండ్రకు సంబంధించిన పత్రపుష్పాదులు పనికిరావు.

శ్లో. స తం నైషధసౌధస్య నికటం నిష్కుటధ్వజమ్,
బహుమేనే నిజం తస్మిన్ కలి రాలమ్బనం వనే. 211

ప.వి. సః - తం - నైషధసౌధస్య-నికటం-నిష్కుటధ్వజం-బహు-మేనే-నిజం-తస్మిన్-కలిః-ఆలమ్బనం-వనే.

అర్థము : సః = ఆ కలిపురుషుడు, తస్మిన్ = ఆ, వనే = వనమునందు, నైషధసౌధస్య = నలుని మేడకు, నికటం = సమీపమందున్న, నిష్కుటధ్వజం,

నిష్కుటే=ఆ యుద్యానమునకు, ధ్వజం=చిహ్నరూపమైన, తం= ఆ తాండ్రచెట్టనెడి, నిజం=తనకు సంబంధించినదైన, ఆలమ్బనం= ఆశ్రయమును, బహు=అధికముగా, మేనే=తలంచెను.

సమాసములు:

నైషధసౌధస్య- నిషధానాం రాజా=నైషధః, నైషధస్య సౌధః = నైషధసౌధః, తస్య-నైషధసౌధస్య.
నిష్కుటధ్వజం- నిష్కుటస్య ధ్వజః=నిష్కుటధ్వజః, తం=నిష్కుట ధ్వజం.

భావము :

ఆ కలిపురుషు డాయుద్యానమునుఁ బ్రవేశించిన పిదప దేవద్విజ పూజాది రూపములగు ధర్మకార్యములకు వేనికిని యుపయోగపడనిదైనను ప్రపంచములోని యన్ని జాతులకుఁ జెందిన వృక్షములన్నియు నీయుద్యానమునం దుండుటకై నాటఁ బడినదై నలుని భవనమునకు సమీపమునం దున్నదై యా యుద్యానమునకు ధ్వజముగా నున్న యా తాండ్రచెట్టును తన కాశ్రయము గావించుకొని దానిని గొప్పగా భావించెను. ధర్మకార్యములకు వేనికిని యా చెట్టు పనికిరానందు వలన నందు సుఖముగా నుండుటకును నది యా యుద్యానమునకు ధ్వజమువలె నెత్తుగా నుండుటవలన దానియందు నివసించుచు నలుని దోషములనుఁ గనిపెట్ట వచ్చుననియు భావించి యా చెట్టును తనకాశ్రయము గావించుకొనెను. ॥210॥

శ్లో. నిష్పదస్య కలే స్తత్ర స్థానదానాత్ విభీతకః,
కలిద్రుమః ఫలం నాసీ దాసీత్ కల్పద్రుమోఽపి సః. 211

ప.వి. నిష్పదస్య-కలేః-తత్ర-స్థానదానాత్-విభీతకః-కలిద్రుమః - ఫలం-న - ఆసీత్- కల్పద్రుమః-అపి-సః.

అర్థము : సః-కలిపురుషునకు వాసస్థానముగాఁ బ్రసిద్ధినొందిన యా తాండ్రచెట్టు, నిష్పదస్య = ఎక్కడను స్థానము లభించని, కలేః=కలిపురుషునకు,

మహిమచే నిట్లు వర్ణితము. గడ్డిగాదము మున్నగువానితో నిల్లు గట్టుకొనిన యొకానొక పురుషుడు, కడుపునందు నిప్పగలిగిన, యగ్నిని తిను పావురాయి యనెడి పక్షిని యింటిపై జూచి, నిప్పును తగిలించునేమో యని యెట్లు భయ పడునో ఆ విధముగా కలిపురుషుడు నలునివలన భయపడుచుండెను.

ఇచ్చట ''సాగ్నేః'' ''దీక్షితాత్'' అను రెండువిశేషణములను రాజునకు నుపయోగించుటవలన నలుడు తనతపోమహిమచే కలిని శపింపగలడనెడి యీతని సామర్థ్యము, ''రాజ్ఞః'' ''ద్విజాత్'' అను రెండు విశేషణము లుపయోగించుట వలన నతనికి క్షత్రియరాజునకుఁ దగినట్టి దండమొసంగెడి సామర్థ్యమున్నట్లును సూచితము. ॥213॥

శ్లో, విభీతక మధిష్ఠాయ తథాభూతేన తిష్ఠతా,
తేన భీమభువోఽభీక స్స రాజర్షి రధర్షి న. 214

ప. వి. విభీతకమ్-అధిష్ఠాయ-తథాభూతేన-తిష్ఠతా-తేన-భీమభువః-అభీకః-సః-రాజర్షిః-అధర్షి-న.

అర్థము : తథాభూతేన=నలుని లోపములను వెదకునట్టి, (కావుననే), విభీతకం =తాండ్రచెట్టును, అధిష్ఠాయ=ఎక్కి, తిష్ఠతా=ఉన్నటువంటి, తేన= ఆ కలిపురుషునిచే, భీమభువః = భీమపుత్రికయగు దమయంతియొక్క, అభీకః=కాముకుడగు, సః=ఆ, రాజర్షిః=ఋషితుల్యుడగు నలమహా రాజు, న అధర్షి=పీడింపఁబడలేదు.

సమాసములు :

భీమభువః - భీమాత్ భవతీతి=భీమభూః, తస్యాః=భీమభువః.
అభీకః-అభికామయతే ఇతి=అభీకః,

భావము:

నలుని లోపములను వెదకుచు, తాండ్రచెట్టుపై నివాసము గలిగిన యాకలి పురుషుడు దమయంతిని కామించిన రాజర్షియైన యానలుని పీడింపఁజాలకపోయెను.

లేదా భూతావాసమనియు పేరుగల్గి భూతములకు నివాసమైన యాతాంద్రచెట్టు నెక్కిన మహాభూతమైన యాకలిపురుషుడు. భీమభువః=భయంకరస్థానమునుండి భయము చెందక బుషితుల్యుడును కావుననే ధార్మికుడేగాక భూతముల నుచ్చాటనముచేయగల మంత్రముల నెఱింగిన యానలమహారాజును పీడింపలేక పోయె ననియు నర్థము చెప్పవచ్చును. తథా భూతేన యనగా నట్టి భూతముగా నున్న యని కలిపురుషునకు విశేషణము. ॥214॥

తమాలమ్బన మాసాద్య వైదర్భీనిషధేశయోః,
కలుషం కలి రన్విష్య న్నవాత్సీ ద్వత్సరాన్ బహూన్. 215

. వి. తం-ఆలమ్బనమ్-ఆసాద్య-వైదర్భీనిషధేశయోః - కలుషం - కలిః - అన్వీష్యన్-అవాత్సీత్-వత్సరాన్-బహూన్.

తి. తం=ఆ తాంద్రచెట్టును, ఆలమ్బనం= =పొంది, వైదర్భీనిషధేశయోః, వైదర్భీ= ధేశయోః=నిషధప్రభువైన నలునియొక్కయు, అనగా పాపాచరణమును, అన్విష్యన్=వెదకుచు, పెక్కు, వత్సరాన్=వత్సరములకాలము. అవాత్సీత్=

సమాసములు ;

వైదర్భీనిషధేశయోః-విదర్భేషు భవా=వైదర్భీ, నిషధానాం ఈశః= నిషధేశః, వైదర్భీ చ నిషధేశశ్చ=వైదర్భీనిషధేశౌ, తయోః= వైదర్భీనిషధేశయోః.

భావము :

ఆ కలిపురుషు డా తాంద్రచెట్టు నాశ్రయము గావించుకొని దమయంతి పైనను నలుడైనను పాపమేమైన చేతురా యని కనిపెట్టుచు పెక్కుసంవత్సరము లుండెను. ॥215॥

శ్లో. యథాసీత్ కాననే తత్ర వినిద్రకలికాలతా
తథా నలచ్ఛలాసక్తివినిద్రకలికాలతా. 216

ప. వి. యథా-ఆసీత్-కాననే-తత్ర-వినిద్రకలికా-లతా-తథా - నలచ్ఛలాసక్తి వినిద్రకలికాలతా.

అర్థము:- తత్ర=ఆ, కాననే=నలోద్యానమందు, యథా=ఎట్లు, వినిద్రకలికా, వినిద్ర=వికసించిన, కలికా=మొగ్గలుగలిగిన, లతా=తీగె, ఆసీత్= ఉండెనో, తథా=అట్లే, నలచ్ఛలాసక్తివినిద్రకలికాలతా, నల=నలుని యొక్క, ఛల=వంచనయందు, ఆసక్తి=పట్టుదలచే, వినిద్ర=నిద్ర లేని యనగా మెలకువగలిగిన, కలి=కలియనెడి, కాలతా=సమయము గలిగియుండుట, ఆసీత్=ఏర్పడినది.

సమాసములు :

వినిద్రకలికా - విగతా నిద్రా యాసాం తాః = వినిద్రాః, వినిద్రాః కలికాః యస్యాః స్సా=వినిద్రకలికా.
నలచ్ఛలాసక్తివినిద్రకలికాలతా - నలస్య ఛలం = నలచ్ఛలం, నల ఛలే ఆసక్తిః=నలచ్ఛలాసక్తిః నలచ్ఛలాసక్త్యా వినిద్రః=నలచ్ఛలాసక్తి వినిద్రః, నలచ్ఛలాసక్తివినిద్రః కలిః కాలః యస్మిన్ తత్ = నలచ్ఛలాసక్తివినిద్రకలికాలం, నలచ్ఛలాసక్తివినిద్రకలికాలస్య భావః = నలచ్ఛలాసక్తివినిద్రకలికాలతా.

భావము :

ఆ యుద్యానవనమందు పూవులనెడి కన్నులు తెఱచుకొనిన తీగె యెట్లుండునో ఆవిధముగనే నలుని వంచించుటయందాసక్తి గలిగినవాడై నిద్రమాని కన్నులు తెఱచుకొని కలియనెడి కాలముకూడ నుండినదని యాశయము. ॥216॥

శ్లో. దోషం నలస్య జిజ్ఞాసు ర్బభ్రాజ ద్వాపరః క్షితౌ,
న దోషః కోఽపి లోకస్య ముఖేఽస్తీతి దురాశయా. 217

ప. వి. దోషం-నలస్య- జిజ్ఞాసుః-బభ్రాజ-ద్వాపరః- క్షితౌ-న-దోషః-కః-అపి-లోకస్య-ముఖే-అస్తి-ఇతి-దురాశయా.

అర్థము:- అథ = పిదప, ద్వాపరః = ద్వాపరయుగముగూడా, నలస్య = నలుని యొక్క, దోషం = అనాచారమును, జిజ్ఞాసుః = తెలియగోరినవాడై, లోకస్య = జనముయొక్క, ముఖే = నోట, అదోషః = దోషాభావము, కోఽపి = ఏదియు, నాస్తీతి = ఉండదని, అనగా దోషము తప్పక యుండ గలదని, దురాశయా = దుష్టమైనకోరికతో, క్షితౌ = భూమియందు, బభ్రాజ = ప్రకాశించెను. అనగా తిరిగెనని యర్థము.

సమాసములు :

జిజ్ఞాసుః - జ్ఞాతుమిచ్ఛుః = జిజ్ఞాసుః.
దురాశయా - దుష్టా ఆశా = దురాశా, తయా = దురాశయా.

భావము :

పిదప ద్వాపరయుగపురుషుడు గూడ, కలికి సాహాయ్య మొసంగగోరిన వాడై నలుని దోషము తెలియగోరినవాడై లోకులనోట నలునిగూర్చి యేదైన దోషలేశము ఉండవచ్చు నను పట్టుదలతో భూమియందు దిరుగజొచ్చెను.॥217॥

శ్లో. అముష్మి న్నారామే సతతనిపతద్దోహదతయా,
ప్రసూనై రున్నిద్రై రనిశ మమృతాంశుప్రతిభటే,
అసౌ బద్ధాలమ్బః కలి రజని కాదమ్బవిహగ
చ్ఛదచ్ఛాయాభ్యఙ్గోచితరుచితయా లాంఛనమృగః. 218

ప. వి. అముష్మిన్- ఆరామే-సతతనిపతద్దోహదతయా-ప్రసూనైః-ఉన్నిద్రైః-అనిశం- అమృతాంశుప్రతిభటే- అసౌ-బద్ధాలమ్బః-కలిః-అజని-కాదమ్బ విహగచ్ఛదచ్ఛాయాభ్యఙ్గోచితరుచితయా-లాంఛనమృగః.

అర్థము:- సతతనిపతద్దోహదతయా, సతత=ఎల్లపుడు, నిపతత్=సంభవించెడి, దోహదతయా=అకాలమున పుష్పఫలముల నొసంగుటకై కల్పితములైన ధూపాదిదోహదసంస్కారములు గల్గియుండుటచే, ఉన్నిద్రైః=వికసితములైన, ప్రసూనైః=పుష్పములచే, అనిశం=ఎల్లపుడు, అమృతాంశుప్రతిభటే, అమృతాంశు=చంద్రునితో, ప్రతిభటే=స్పర్ధ చేసెడి, యనగా సమానమైన, అముష్మిన్=ఈ, ఆరామే=ఉద్యానమందు, బద్ధాలమ్బః=ఆశ్రయమును గల్పించుకొనిన, అసౌ=ఈ కలి, కాదమ్బవిహగచ్ఛదచ్ఛాయాభ్యఙ్గోచితరుచితయా, కాదమ్బవిహగ=నలుపు వన్నెగల హంసయొక్క, ఛద=ఱెక్కలయొక్క, ఛాయా=కాంతిచే, అభ్యఙ్గ=పూయుటయందు, ఉచిత=అలవడిన, రుచితయా=కోరిక కలిగియుండుటచే, ననగా కాదంబహంసవలె నల్లగా నుండుటచే, లాఞ్ఛనమృగః=కళంకమైన జింకగా, అజని=ఏర్పడెను.

సమాసములు :

సతతనిపతద్దోహదతయా - సతతం నిపతన్=సతతనిపతన్, సతతనిపతన్ దోహదః యస్య సః=సతత నిపతద్దోహదః, సతతనిపతద్దోహదస్య భావః=సతతనిపతద్దోహదతా, తయా=సతతనిపతద్దోహదతయా.

అమృతాంశుప్రతిభటే - అమృతాంశునా ప్రతిభటః=అమృతాంశుప్రతిభటః తస్మిన్=అమృతాంశుప్రతిభటే.

బద్ధాలమ్బః - బద్ధః ఆలమ్బః యేన సః=బద్ధాలమ్బః.

కాదమ్బ విహగచ్ఛదచ్ఛాయాభ్యఙ్గోచిత రుచితయా - కాదమ్బ ఇతి విహగః=కాదమ్బవిహగః, కాదమ్బవిహగస్య ఛదః = కాదమ్బవిహగచ్ఛదః కాదమ్బవిహగచ్ఛదస్య ఛాయా=కాదమ్బవిహగచ్ఛదచ్ఛాయా, కాదమ్బ విహగచ్ఛదచ్ఛాయయా అభ్యఙ్గః = కాదమ్బవిహగచ్ఛదచ్ఛాయాభ్యఙ్గః, కాదమ్బ విహగచ్ఛదఛాయాభ్యఙ్గస్య ఉచితా=కాదమ్బవిహగచ్ఛదచ్ఛాయాభ్యఙ్గోచితా, కాదమ్బవిహగచ్ఛదచ్ఛాయాభ్యఙ్గోచితా రుచిః యస్య సః = కాదమ్బ విహగచ్ఛదచ్ఛాయాభ్యఙ్గోచిత రుచిః, కాదమ్బవిహగచ్ఛదచ్ఛాయాభ్యఙ్గోచితరుచేః భావః = కాదమ్బవిహగచ్ఛదచ్ఛాయాభ్యఙ్గోచిత రుచితా, తయా=కాదమ్బవిహగచ్ఛదచ్ఛాయాభ్యఙ్గోచితరుచితయా.

లాఞ్ఛనమృగః - లాఞ్ఛనం చాసౌ మృగశ్చ=లాఞ్ఛనమృగః.

భావము :

ఆ యుద్యానవనమునందు నిరంతరము అకాలమునందు పుష్పఫలము లేర్పడుటకై యచ్చటి చెట్లకు సంస్కారధూపములు వేయఁబడుచున్నవి. అందు వలన నావనమందు పుష్పము లంతటను వికసించి యుండుటవలన నావనము తెల్లని వన్నెనుఁ బొంది చంద్రునితో సమానముగా నున్నది. ఆ వనమందు నివ సించెడి, యా కలిపురుషుడు నల్లని హంసయొక్క ఱెక్కలవంటి ధూమ్రవర్ణము గలవాడై యుండుటవలన నా యుద్యానమనెడి చంద్రునిలో నల్లని కలఙ్కమైన జింకగా నుండెనని యాశయము. ॥218॥

శ్లో. స్ఫారే తాదృశి వైరసేనినగరే పుణ్యైః ప్రజానాం ఘనం
విఘ్నం లబ్ధవత శ్చిరా దుపనతి స్తస్మిన్ కిలాసీత్ కలేః,
ఏతస్మి న్పున ర న్తరేఽ న్తరమితానందః స భై మీనలా
నారాద్ధుం వ్యథితస్మరః శ్రుతిశిఖావన్దారుచూడం ధనుః. 219

ప.వి. స్ఫారే-తాదృశి-వైరసేనినగరే-పుణ్యైః-ప్రజానాం- ఘనం-విఘ్నం - లబ్ధ వతః-చిరాత్-ఉపనతిః-తస్మిన్-కిల-ఆసీత్-కలేః -ఏతస్మిన్ - పునః- అన్తరే-అంతరమితానన్దః-సః-భైమీనలౌ-ఆరాద్ధుం-వ్యథితస్మరః - శ్రుతి శిఖావన్దారుచూడం-ధనుః.

అర్థము : తాదృశి=అటువంటి, స్ఫారే=విశాలమైన-వైరసేనినగరే = నలుని నగరమందు, ప్రజానాం=జనులయొక్క, పుణ్యైరేవ=పుణ్యముల చేతనే, ఘనం=నిరన్తరము, విఘ్నం=విఘ్నమును, లబ్ధవతః= పొందినట్టి, కలేః=కలిపురుషునకు, ఏతస్మిన్=ఈ, అంతరే=ఆవ కాశమునందు, అంతరమితానన్దః, అంతః=లోపల, అమితానన్దః=అమి తమగు సంతోషము కలిగిన, స్మరః=మన్మథుడు, భైమీనలౌ=దమ యంతీ నలులను, ఆరాద్ధుం=వశీకరించుటకు, శ్రుతిశిఖావన్దారు చూడం, శ్రుతి=కర్ణములయొక్క, శిఖా=కొనలకు, వందారు=వాలిన, చూడం= కొనలు గలిగిన దానినిగా, ధనుః=వింటిని, వ్యథిత=చేసెను. అనగా బాణముతో సంధించెనని యర్థము. కలి యాక్రమించుటకు మునుపు యథేచ్ఛగా కామ సుఖము ననుభవించిరని యర్థము.

సమాసములు :

వైరసేనినగరే - వీరసేనస్య అపత్యం పుమాన్ = వైరసేనిః, వైరసేనేః నగరం = వైరసేనినగరం, తస్మిన్ = వైరసేనినగరే.

అంతరమితానన్దః - అమితశ్చాసౌ ఆనందశ్చ-అమితానన్దః, అంత అమితానన్దః యస్య సః=అంతరమితానన్దః.

భైమీనలౌ-భైమీ చ నలశ్చ=భైమీనలౌ, తౌ=భైమీనలౌ.

శ్రుతిశిఖా వన్దారు చూడం-శ్రుత్యోః శిఖే = శ్రుతిశిఖే, శ్రుతిశిఖయోః వందారుః శ్రుతి శిఖావన్దారుః, శ్రుతిఖావన్దారుః చూడా యస్య తత్ = శ్రుతిశిఖావన్దారుచూడం, తత్ = శ్రుతిశిఖావన్దారుచూడం.

భావము :

అట్టి ధర్మపరిపూర్ణమైన నలుని నగరమందు, ప్రజల పుణ్యములచే, నెల్లపుడు విఘ్నములు బొందుచున్న కలియుగ పురుషునకు నాయుద్యాన వనము నందు చాలాకాలము నుండుట యేర్పడినది. ఇంతలో లోన మిక్కిలి సంతోషించిన మన్మథుడు దమయంతీ నలులను వశీకరించుటకు కర్ణాగ్రములకు తాకిన తన వింటిని బాణముతో సంధించెను. కలి పట్టుకొనునంతవరకును వారిరువురు యథేచ్ఛగా కామసుఖము ననుభవించిరని యాశయము. ॥29॥

శ్లో. శ్రీహర్షం కవిరాజరాజిముకుటాలంకారహీరస్సుతం
శ్రీహీరః సుషువే జితేన్ద్రియచయం మామల్లదేవీ చ యం
యాత స్సప్తదశ స్స్వసు స్సుసదృశి చ్ఛన్దఃప్రశస్తేర్మహా
కావ్యే తద్భువి నైషధీయచరితే సర్గో నిసర్గోజ్జ్వలః.

ప.వి. శ్రీహర్షం-కవిరాజరాజముకుటాలంకారహీరః-సుతం-శ్రీహీరః-సుషువే-జితేన్ద్రియచయం-మామల్లదేవీ-చ -యం -యాతః - సప్తదశః-స్వసుః-సుసదృశి - ఛన్దఃప్రశస్తేః - మహాకావ్యే-తద్భువి - నైషధీయచరితే సర్గః-నిసర్గోజ్జ్వలః.

అర్థము:కవిరాజరాజిముకుటాలఙ్కారహీరః,కవిరాజ=కవిశ్రేష్ఠులయొక్క,రాజి= పంక్తికి, ముకుట=శ్రేష్ఠులైనవారికి, అలఙ్కార=భూషణమైన, హీరః= వజ్రమణియైన, శ్రీహీరః=శ్రీహీరుడు, జితేన్ద్రియచయం=జయింప బడిన ఇంద్రియవర్గములు గలిగిన, శ్రీహర్షం = శ్రీహర్షుడను పేరుగల, యం సుతం=ఏకుమారుని, మామల్లదేవీ చ=మల్లదేవియను తల్లియు, సుషువే=కనెనో, తద్భువి=అట్టిశ్రీహర్షునివలన నుద్భవించినదియు, స్వసుః=సోదరియగు, ఛందఃప్రశస్తేః=ఛందఃప్రశస్తి యను గ్రంథ మునకు, సుసదృశి = మిక్కిలి సాదృశ్యము గలిగినదియునగు, మహాకావ్యే = మహాకావ్యమైన, నైషధీయచరితే=నైషధీయచరితము నందు, నిసర్గోజ్జ్వలః = స్వభావముచే రమ్యమగు, సప్తదశః = పదునేడవ, సర్గః=సర్గ, యాతః=గడచినది.

భావాదులు పూర్వశ్లోకములకువలె గ్రహించునది.

ఇతి

శ్రీమదాత్రేయసగోత్ర శ్రీమదుదాలినృసింహశాస్త్రితనూజ విక్రమసింహపురీ
వేదసంస్కృతకళాశాలా భూతపూర్వప్రధానోపాధ్యాయ
శ్రీసుబ్బరామశాస్త్రి విరచితమగు
నైషధాంధ్రవ్యాఖ్యకు
సప్తదశసర్గ సమాప్తము.

శ్రీ హర్ష నైషధము

అష్టాదశ సర్గ

శ్లో. సోఽయ మిత్థ మథ భీమనందినీం
దారసార మధిగమ్య నైషధః,
తం తృతీయపురుషార్థవారిధేః
పారలమ్భనతరీ మరీరమత్. 1

ప. వి. సః-అయమ్-ఇత్థమ్-అథ-భీమనన్దినీం-దారసారమ్- అధిగమ్య-నైషధః-తం-తృతీయపురుషార్థవారిధేః-పారలమ్భనతరీమ్-అరీరమత్.

అర్థము : అథ = పిదప, సః = ప్రసిద్ధుడైన, అయం = ఈ, నైషధః = నలమహారాజు, ఇత్థమ్ = ఈవిధముగా అనగా పూర్వము వర్ణించిన ప్రకారముగా, దారసారం; దార = భార్యలయందు, సారం = శ్రేష్ఠమైన యనగా స్త్రీరత్నమైన, భీమనన్దినీం = భీమరాజుపుత్రికయగు దమయంతిని, అధిగమ్య = పొంది, తృతీయపురుషార్థవారిధేః = మూడవ పురుషార్థమగు కామసముద్రముయొక్క, పారలమ్భనతరీం; పారలమ్భన = ఆవలిగట్టును బొందించుటయందు, తరీం = నావయైన యాదమయంతిని, అరీరమత్ = రమింపఁజేసెను.

వి : ఈసర్గయందు "రో నరా విహ రథోద్ధతా లగౌ" అని రనరలగములు కల్గిన రథోద్ధతావృత్తము.

సమాసములు :

భీమనన్దినీం - భీమస్య నందినీ = భీమనందినీ, తాం = భీమనందినీం.

దారసారం - దారేషు సారః=దారసారః, తం=దారసారమ్.

నైషధః - నిషధానాం రాజా=నైషధః.

తృతీయపురుషార్థవారిధేః - తృతీయ శ్చాసౌ పురుషార్థశ్చ=తృతీయ పురుషార్థః, తృతీయపురుషార్థస్య వారిధిః=తృతీయపురుషార్థవారిధిః, తస్య=తృతీయపురుషార్థవారిధేః.

పారలమ్భనతరీమ్ - పారస్య లమ్భనం=పారలమ్భనం, పారలమ్భనే తరీ=పారలమ్భనతరీ, తాం=పారలమ్భనతరీమ్.

భావము :

ప్రసిద్ధుఁడగు నలమహారాజు పూర్వము వర్ణించినవిధముగా భార్యలలో మిన్నయైన స్త్రీరత్నమగు నాదమయన్తిని పొంది ధర్మార్థకామమోక్షములలో మూడవదైన కామమనెడి పురుషార్థమను సముద్రముయొక్క యావలిగట్టునుఁ బొందించుటలో నౌకయైన యాదమయన్తిని రమింపఁజేసెను. అనగా నాదమయన్తితో కామసౌఖ్యము ననుభవించెనని యాశయము. ॥1॥

శ్లో. ఆత్మవి త్సహ తయా దివానిశం
భోగభాగపి న పాప మాప సః,
ఆహృతా హి విషయైకతానితా
జ్ఞానధౌతమనసం న లిమ్పతి. 2

ప. వి. ఆత్మవిత్-సహ-తయా-దివానిశం-భోగభాక్ - అపి-న-పాపమ్-ఆప-సః-ఆహృతా-హి-విషయైకతానతా-జ్ఞానధౌతమనసం-న-లిమ్పతి.

అర్థము: ఆత్మవిత్=ఆత్మజ్ఞానము కల్గిన (అనగా జీవ బ్రహ్మలకు భేదము లేదనెడి బుద్ధి కల్గిన, సః=ఆ నలుడు, తయా సహ=ఆ దమయంతి తోడ, దివానిశం=పగలు రాత్రియు, భోగభాక్ అపి=విషయ సుఖముల ననుభవించుచున్నను, పాపం=ఇంద్రియములను నిగ్రహింపనందు వలని పాపమును, న ఆప=పొందలేదు, హి=ఏల యనగా, ఆహృతా = కల్పితమైన యనగా స్వభావ సిద్ధముగాని, విషయైకతానతా,

శ్లో. న్యస్య మన్త్రిషు స రాజ్య మాదరా
దారరాధ మదనం ప్రియాసఖః,
నైకవర్ణమణి కోటికుట్టిమే
హేమభూమిభృతి సౌధభూధరే. 3

ప. వి. న్యస్య-మన్త్రిషు-సః-రాజ్యమ్-ఆదరాత్-ఆరరాధ-మదనం - ప్రియా సఖః-నైకవర్ణమణికోటికుట్టిమే-హేమభూమిభృతి-సౌధభూధరే.

అర్థము: సః=ఆ నలమహారాజు, మన్త్రిషు = మంత్రులయందు, రాజ్యం= రాజ్యము యొక్క పరిపాలనా భారమును, న్యస్య=ఉంచి, నైకవర్ణమణి కోటికుట్టిమే, నైకవర్ణ=అనేక వర్ణములతో కూడిన, మణికోటి=పెక్కు మణులు గల్గిన, కుట్టిమే=కట్టబడిన భూమి కలదియు, హేమ భూమి భృతి=బంగరు నేలను ధరించిన, సౌధభూధరే=పర్వతముతో సమాన మైన మిక్కిలి యెత్తైన మేడయందును, ప్రియాసఖః = ప్రియురాలగు దమయంతిని చెలికత్తెగా కల్గినవాడై, మదనం=మన్మథుని, ఆరరాధ= సేవించెను. (శచీదేవితో నింద్రుడు మేరుపర్వతమునందు సుఖము ననుభవించినట్లు తన మేడయందు దమయంతితో రతిసుఖము ననుభ వించెనని అర్థము.)

సమాసములు :

ప్రియాసఖః-ప్రియా సఖీ యస్య సః=ప్రియాసఖః.
నైకవర్ణమణికోటికుట్టిమే - నైకః వర్ణః యేషాం తే = నైకవర్ణాః, నైకవర్ణాశ్చ తే మణయశ్చ = నైకవర్ణమణయః, నైకవర్ణమణీనాం కోటయః = నైకవర్ణమణికోటయః, నైకవర్ణమణి కోటీనాం కుట్టిమః =నైకవర్ణమణి కోటి కుట్టిమః, తస్మిన్=నైకవర్ణమణి కోటి కుట్టిమే.
హేమభూమిభృతి - హేమమయీ భూమిః = హేమభూమిః, హేమ భూమిం బిభర్తీతి=హేమభూమిభృత్, తస్మిన్ = హేమభూమిభృతి.
సౌధభూధరే - సౌధ ఏవ భూధరః = సౌధభూధరః, తస్మిన్= సౌధభూధరే.

వీరసేనసుతస్య కణ్ఠభూషణీభూతా = వీరసేనసుతకణ్ఠభూషణీభూతా, దివ్యాశ్చ తే మణయశ్చ = దివ్యమణయః, దివ్యమణీనాం పఙ్క్తిః = దివ్యమణిపఙ్క్తిః, వీరసేనసుతకంఠభూషణీభూతా చ సా దివ్యమణి పంక్తిశ్చ = వీరసేనసుతకణ్ఠభూషణీభూతదివ్యమణిపఙ్క్తిః, వీరసేన సుత కంఠభూషణీభూతదివ్యమణిపఙ్క్తేః శక్తయః = వీరసేనసుతకణ్ఠ భూషణీభూతదివ్యమణిపఙ్క్తిశక్తయః, తాభిః=వీరసేనసుతకణ్ఠభూషణీ భూతదివ్యమణిపఙ్క్తిశక్తిభిః.

కామనోపనమదర్థతాగుణాత్ - కామనయా ఉపనమన్తః=కామనోపన మన్తః, కామనోపనమన్తః అర్థాః యస్య సః = కామనోపనమదర్థః, కామనోపనమదర్థస్య భావః = కామనోపనమదర్థతా, కామనోపనమదర్థ తైవ గుణః=కామనోపనమదర్థతాగుణః, తస్మాత్=కామనోపనమదర్థ తాగుణాత్.

తృణీకృతసుపర్వపర్వతః - అతృణం తృణం సమ్పద్యమానః కృతః = తృణీకృతః, సుపర్వణాం పర్వతః = సుపర్వపర్వతః, తృణీకృతః సుపర్వపర్వతః యేన సః=తృణీకృతసుపర్వపర్వతః.

భావము :

ఆ మేడ నలమహారాజునకు కణ్ఠభూషణమైె దివ్యమణిమాలయొక్క ప్రభావములచే కోరినవస్తువులను సమకూర్చుచు సుమేరుపర్వతమునుకూడ నావిషయమునందు తృణీకరించినదై యున్నది.

శ్లో. ధూపితం యదుదరామ్బరం చిరం
మేచకైరగురుసారదారుభిః।
జాలజాలధృతచన్ద్రచన్దన
క్షోదమేదుర సమీరశీతలమ్. 5

ప. వి. ధూపితం-యదుదరామ్బరం-చిరం-మేచకైః- అగురుసారదారుభిః- జాల జాలధృతచన్ద్రచన్దనక్షోదమేదురసమీరశీతలమ్.

గావింపఁబడినది. మఱియు ప్రతిగవాక్షమునందును పచ్చకర్పూరము, చందనము మున్నగువాని చూర్ణములను పట్టించుటవలన నందుండి లోపలకువచ్చు గాలి యా చూర్ణములతో దట్టమలై యుండెడివి. అట్టిగాలితో నాభవనము చల్లనై యున్నదని యాశయము. ॥5॥

శ్లో. క్వాఽపి కామశర వృత్తవర్తయో
యం మహాసురభితైలదీపికాః.
తేనిరే వితిమిరం స్మరస్ఫుర
ద్దోఃప్రతాప నికరాఙ్కురశ్రియః. 6

ప.వి. క్వ-అపి-కామశరవృత్తవర్తయః-యం- మహాసురభితైలదీపికాః-తేనిరే-వితిమిరం-స్మరస్ఫురద్దోఃప్రతాపనికరాఙ్కురశ్రియః.

అర్థము:- కామశరవృత్తవర్తయః, కామశర = మామిడిమొగ్గనుండిగాని లేదా కర్పూరమునుండిగాని, వృత్త=ఏర్పడిన, వర్తయః=వత్తులుకలిగిన, మహాసురభితైలదీపికాః, మహాసురభి=మిక్కిలి పరిమళముకల్గిన, తైల దీపికాః=నువ్వులనూనెతో కూడిన దీపములు, స్మరస్ఫురద్దోఃప్రతాపనిక రాఙ్కురశ్రియః, స్మర=మన్మథునియొక్క, స్ఫురత్=దమయంతీ నలుల బాధించుటకై కదలుచున్న, దోః=భుజములయొక్క, ప్రతాప నికర=తేజోరాశియొక్క, అఙ్కురశ్రియః=అఙ్కురములవంటి శోభ గలవై, యం=ఏమేడను, క్వాపి=ఒకచోట (ననగా దమయంతీనలులు, అలంకరించిన ప్రదేశమున) వితిమిరం=చీకటి లేకయుండుటను, వితే నిరే=చేసినవి.

సమాసములు :

కామశర వృత్తవర్తయః - కామస్య శరః = కామశరః, కామశరాత్ వృత్తాః=కామశరవృత్తాః; కామశరవృత్తాః వర్తయః యాసాం తాః= కామశరవృత్త వర్తయః.

ప. వి. కుఙ్కుమైణపద పఙ్కలేపితాః, క్షాలితాః, చ, హిమవాలుకామ్బుభిః, రేజుః, అధ్వతత శైలజస్రజః, యస్య, ముగ్ధమణికుట్టిమాః, భువః.

అర్థము : కుఙ్కుమైణపద పఙ్కలేపితాః, కుఙ్కుమ = కుఙ్కుమ పూవు, ఏణ మద = కస్తూరియను వీనియొక్క, పఙ్క = అడుసుచే, లేపితాః = పూయబడినవియును, హిమవాలు కామ్బుభిః, హిమవాలుకా = కర్పూరముతో మిలితములైన, అమ్బుభిః = ఉదకములచే, క్షాలితాః = కడగబడినది యును, తథా = అట్లే, అధ్వతత శైలజస్రజః, అధ్వ = ప్రవేశమార్గ ములయందు, తత = పఱుచఁబడిన, శైలజ = జాతి పూవుల, స్రజః = మాలలు కల్గినవియును, తథా = అట్లే, ముగ్ధమణికుట్టిమాః, ముగ్ధ = సుందరములైన, మణికుట్టిమాః = రత్నములతో బొదుగబడిన నేలలు గలవియునై, యస్య = ఏభవనముయొక్క, భువః = ముంగిళ్ళు, రేజుః = శోభించినవో.

విశే - సమృద్ధిగల వస్తువులను వర్ణించుటవలన ఉదాత్తాలఙ్కారము.

సమాసములు :

కుఙ్కుమైణపద పఙ్కలేపితాః - కుఙ్కుమం చ ఏణమదశ్చ = కుఙ్కుమైణమదే, కుఙ్కుమైణమదయోః పఙ్కః = కుఙ్కుమైణమదపఙ్కః, కుఙ్కుమైణమదపఙ్కేన లేపితాః = కుఙ్కుమైణమదపఙ్కలేపితాః.

హిమవాలుకామ్బుభిః - హిమవాలుకామయాని చ తాని అమ్బూని చ హిమవాలుకామ్బూని, తైః = హిమవాలుకామ్బుభిః.

అధ్వతత శైలజస్రజః - శైలజానాం స్రజః = శైలజస్రజః, అధ్వని తతాః = అధ్వతతాః, అధ్వతతాః శైలజస్రజః యాసు తాః = అధ్వతత శైలజస్రజః.

భావము :

ఆ భవనముయొక్క ముంగిళ్ళు, కుఙ్కుమపూవుయొక్కయు, కస్తూరి యొక్కయు, లేపములచే నలుకబడినవి. మఱియు నా ముంగిళ్ళు కర్పూరపు

నైషధాఙ్గపరిమర్దేన మేదురామోదః=నైషధాఙ్గ పరిమర్ద మేదురామోదః, నైషధాంగ పరిమర్ద మేదురామోదశ్చ మార్దవం చ మనోజ్ఞవర్ణశ్చ యస్యా స్సా=నైషధాఙ్గపరిమర్ద మేదురామోద మార్దవ మనోజ్ఞవర్ణా, తయా=నైషధాఙ్గపరిమర్దమేదురామోద మార్దవ మనోజ్ఞవర్ణయా.

యద్భువః-యస్య భువః=యద్భువః.

సూనశయ్యయా-సూనానాం శయ్యా=సూనశయ్యా, తయా=సూన శయ్యయా.

ఫాలతిలక ప్రగల్భతా-ఫాలే తిలకః=ఫాలతిలకః, ఫాలతిలకస్య ప్రగల్భతా=ఫాలతిలక ప్రగల్భతా.

భావము :

నలుని శరీరమర్దనముచే దట్టమైన పరిమళము, మెత్తదనము, మనోహర మగు వర్ణములు కల్గినపూల పడకచే యా మేడలో నలుని పడకయున్న ప్రదేశ మచ్చటి నొసట దిద్దుకొనిన బొట్టుయొక్క శోభను వహించినదని యాశయము. ॥8॥

శ్లో. క్వాపి యన్నికట నిష్కుట స్ఫుట
తోర్కరక ప్రకర సౌర భోర్మిభిః,
సాంద్ర మద్రియత భీమనందినీ
నాసికాపుటకుటీకుటుమ్బితామ్. 9

ప. వి. క్వ - అపి - యన్నికటనిష్కుటస్ఫుటతోర్కరక ప్రకర సౌరభోర్మిభిః-సాన్ద్రం-అద్రియత-భీమనందినీనాసికాపుట కుటీ కుటుమ్బితామ్.

అర్థము : క్వాపి=ఒక ప్రదేశమున, యన్నికటనిష్కుటస్ఫుటతోర్కరకప్రకరసౌర భోర్మిభిః, యత్ = ఏ భవనముయొక్క, నికట = సమీపమందలి, నిష్కుట=ఉద్యానవనమున, స్ఫుటత్ = వికసించుచున్న, కోరక= మొగ్గల యొక్క, ప్రకర=సమూహముయొక్క, సౌరభ=పరిమళముల యొక్క, ఊర్మిభిః = తరంగములచేత, సాన్ద్రం = దట్టముగా,

ప. వి. రుద్ధసర్వఋతువృక్షవాటికాకీరకృత్తసహకారశీకరైః - యజ్జుషః - స్మ-కులముఖ్యమ్-ఆశుగః-ఘ్రాణవాతమ్-ఉపదాభిః-అఞ్చతి.

అర్థము : ఆశుగః=వాయువు అనగా వెలుపల సంచరించెడి గాలి, కులముఖ్యం =వంశమధ్యమునందు శ్రేష్ఠమైనదియు, యజ్జుషః, యత్=ఏ మేడను, జుషః = పొందిన, (జనస్య = జనముయొక్క), ఘ్రాణవాతం= ముక్కునందలిగాలిని, (అనగా నిట్టూర్పును), రుద్ధ సర్వఋతువృక్ష వాటికాకీరవృత్త సహకార శీకరైః, రుద్ధ = అడ్డగింపబడిన, (అనగా నొకచోటనే చేరియున్న, (ఋద్ధ యను పాఠాంతరమునుబట్టి, ఋద్ధ= సమృద్ధములైన యని యర్థము), సర్వఋతు = సమస్తఋతువులు కల్గిన, వృక్షవాటికా = ఇంటికి సంబంధించిన యుద్యానవనమందలి, కీర=చిలుకలచే, కృత్త=ఖండింపబడిన, సహకార = మామిడిచెట్లు యొక్క, శీకరైః=నీటిబిందువులచే ననగా నుదకబిందువులతోఁగూడిన మెత్తనిపరిమళములు అనెడి, ఉపదాభిః = కానుకలచే, అఞ్చతి స్మ= పూజించుచుండెను.

సమాసములు :

రుద్ధ సర్వఋతువృక్ష వాటికా కీరవృత్త సహకార శీకరైః - సర్వే చ తే ఋతవశ్చ=సర్వఋతవః, రుద్ధాః సర్వఋతవః యస్యాం సా= రుద్ధసర్వఋతుః, వృక్షాణాం వాటికా=వృక్షవాటికా, రుద్ధసర్వఋతు శ్చాసౌ వృక్షవాటికా చ=రుద్ధసర్వఋతువృక్షవాటికా, వృక్షవాటి కాయాం కీరాః=వృక్షవాటికాకీరాః, సహకారాణాం శీకరాః=సహకార శీకరాః, వృక్షవాటికాకీరైః వృత్తాశ్చ తే సహకారశీకరాశ్చ=రుద్ధసర్వ ఋతువృక్షవాటికాకీరవృత్తసహకారశీకరాః, తైః=రుద్ధసర్వఋతువృక్ష వాటికాకీరవృత్తసహకారశీకరైః.

యజ్జుషః, యం జుషతీతి=యజ్జుః, తస్య=యజ్జుషః.

సమాసములు :

కనకనిర్మితాఖిలః, కనకేన నిర్మితం=కనకనిర్మితం, కనకనిర్మితం అఖిలం యస్య సః=కనకనిర్మితాఖిలః.

విమలరత్నజః, విమలాని చ తాని రత్నాని చ=విమలరత్నాని, విమల-రత్నేభ్యః జాయత ఇతి=విమలరత్నజః,

రచితచిత్రశాలికః, రచితాః చిత్రశాలాః అస్మిన్ స న్తీతి=రచితచిత్ర-చిత్రశాలికః.

భావము :

ఆ మేడలో కొన్ని భాగములు బంగారుతో నిర్మింపబడినవి. మరికొన్ని భాగములు ప్రకాశమానములగు రత్నములతో పొదుగబడినవి. కొన్ని ప్రదేశములు చిత్రశాలలతో గూడియున్నవి. తక్కిన ప్రదేశములు క్షణ క్షణము మారుచు వింతలు గొల్పునట్టి యింద్రజాలప్రదర్శనములతో గూడి యున్నవి. ॥ 11 ॥

శ్లో. చిత్రతత్తదనుకార్యవిభ్రమా-
ధాయినైకవిధరూపరూపకమ్,
వీక్ష్య యం బహు ధువన్ శిరో జరా
వాతకీ విధి రకల్పి శిల్పిరాట్. 12

ప.వి. చిత్రతత్తదనుకార్య విభ్రమాధాయినైక విధరూప రూపకమ్, వీక్ష్య, యం, బహు, ధువన్, శిరః, జరావాతకీ, విధిః, అకల్పి, శిల్పిరాట్.

అర్థము:- చిత్రతత్తదనుకార్య విభ్రమాధాయినైకవిధరూపరూపకమ్, చిత్ర = చిత్రరువులయందు, తత్తత్=ఆయాపక్షాంతరమున, ప్రసిద్ధములైన, అనుకార్య=అనుకరించుటకు తగినట్టి రాజర్షులయొక్కయు, మనుష్యులు మున్నగువానియొక్కయు, విభ్రమ=విలాసములను, ఆధాయ=కల్గించు నట్టి, నైకవిధ = పెక్కువిధములైన, రూప = రూపములనెడి,

శ్లో. భిత్తిగర్భగృహగోపితై ర్జనై
ర్యః కృతాద్భుత కథాదికౌతుకః,
సూత్రయ న్త్రజ విశిష్ట చేష్టయా
ఽఽశ్చర్యసజ్ఞి బహుశాలభఞ్జికః. 13

ప.వి. భిత్తిగర్భగృహగోపితైః-జనైః-యః-కృతాద్భుతకథాదికౌతుకః- సూత్రయన్త్రజవిశిష్టచేష్టయా-ఆశ్చర్యసఞ్జిబహుశాలభఞ్జికః.

అర్థము : సః = ఆ భవనము, భిత్తిగర్భ గృహగోపితైః, భిత్తి = గోడలయొక్క, గర్భ = మధ్య భాగములయందలి, గృహ = గృహములయందు, గోపితైః = గుప్తముగా నుంచబడిన, జనైః = జనులచేత, కృతాద్భుత కథాదికౌతుకః, కృత = చేయబడిన, అద్భుత = ఆశ్చర్యమును కలిగించెడి, కథాది = సంభాషణాదులయందలి, కౌతుకః = కుతూహలము కల్గియున్నది. అనగా మేడయే స్వయముగా మాట్లాడుచున్నదని భ్రాంతిని కల్గించుచున్నది అని యర్థము. (కిఞ్చ = మఱియు) సూత్రయంత్రజ విశిష్టచేష్టయా, సూత్ర = దారములచే నిర్మించబడిన, యంత్ర = యంత్రములచే, జ = ఏర్పడిన, విశిష్ట చేష్టయా = నవ్వుట, కన్నులు మూయుట, తెఱచుట మున్నగు నపూర్వములగు కార్యములచే, ఆశ్చర్యసఞ్జి బహుశాలభఞ్జికః, ఆశ్చర్య = ఆశ్చర్యమును, సఞ్జి = కల్గించు, బహు = పెక్కు అయిన, శాలభఞ్జికః = కొయ్యబొమ్మలు కల్గినదిగ నున్నది.

సమాసములు :

భిత్తిగర్భగృహగోపితైః- భిత్తేః గర్భాః = భిత్తిగర్భాః, భిత్తిగర్భేషు గృహాః = భిత్తిగర్భగృహాః, భిత్తిగర్భగృహేషు గోపితాః = భిత్తిగర్భ గృహ గోపితాః, తైః = భిత్తిగర్భగృహ గోపితైః.

కృతాద్భుత కథాదికౌతుకః- అద్భుతోత్పాదికాః కథాః = అద్భుతకథాః, అద్భుతకథాః ఆదయః యాసాం తాః = అద్భుత కథాదయః, కృతాశ్చ తే అద్భుతకథాదయశ్చ = కృతాద్భుతకథాదయః- కృతాద్భుత కథాదిషు కౌతుకం యస్య సః = కృతాద్భుత కథాదికౌతుకః.

తపేఽపి = గ్రీష్మర్తువునందును, జలయన్త్రపాతుకాసారదూరధుత తాపచన్ద్రికః, జలయన్త్ర=నీటిని విడిచిపెట్టెడి, యంత్ర=యంత్రముల నుండి, పాతుక=పడునట్టి, ఆసార=ధారలచే, దూర=దూరముగా, ధుత=తొలగింపబడిన, తాప=తాపము, తన్ద్రికః=కునుకుపాటుకల్గినదై యున్నది.

సమాసములు :

తామసీషు - తమః ఆసు అ స్తీతి=తామస్యః, తాసు=తామసీషు, భిత్తిగైః - భిత్తిం గచ్ఛన్తీతి=భిత్తిగాః, తైః=భిత్తిగైః, రత్నరశ్మిభిః - రత్నానాం రశ్మయః = రత్నరశ్మయః, తైః = రత్నరశ్మిభిః.
అమన్దచన్ద్రికః-అమన్దా చన్ద్రికా యస్య సః=అమన్దచన్ద్రికః.
జలయంత్రపాతుకాసార దూరధుతతాపతన్ద్రికః - జలస్య యన్త్రాః= జలయంత్రాః, జలయంత్రేభ్యః పాతుకాః=జలయంత్రపాతుకాః, జల యంత్రపాతుకాశ్చ తే ఆసారాశ్చ జలయన్త్రపాతుకాసారాః, జలయన్త్ర పాతుకాసారైః దూరం ధుతే తాపతంద్రికే యస్మిన్ సః=జలయంత్ర పాతుకాసార దూరధుతతాపతంద్రికః.

భావము :

ఆమేడ చీకటి రాత్రులయందును గోడలయందు బొదుగబడిన రత్నముల కాంతులచే నధికమైన వెన్నెలను పొందుచున్నది. మఱియు నా మేడ గ్రీష్మర్తువు నందును, జలయంత్రములనుండి వెల్వడు నీటి ధారలచే తాపమును కునుకు పాటును తొలగింపకల్గినదై యున్నది. ॥14॥

శ్లో. యత్ర పుష్పశర శాస్త్రకారికా
శారికాధ్యుషిత నాగదన్తికా,
భీమజానిషధసార్వభౌమయోః
ప్రత్యవైక్షత రతే కృతాకృతే. 15

కామశాస్త్ర కర్తగా భావింపబడినదై దమయంతీనలులయొక్క సురతకేళియందు కామశాస్త్రమందు విధింపబడిన విషయములలో వారు, వేనిని పాటించిరో, వేనిని పాటించలేదో, చక్కగా తెలుసుకొనుచుండినది. ॥15॥

శ్లో. యత్ర మత్త కలవిఙ్క శారికా
శ్లేష్యకేలి పునరుక్తి వత్తయోః,
క్వాఽపి దృష్టిభి రవాపి వాపికో
త్తంస హంస మిథునస్మరోత్సవః. 16

ప. వి. యత్ర - మత్తకలవిఙ్కశారికాశ్లేష్యకేలిపునరుక్తివత్ - తయోః - క్వ-అపి-దృష్టిభిః-అవాపి-వాపికోత్తంసహంసమిథునస్మరోత్సవః.

అర్థము :-యత్ర = ఏ భవనమునందు, క్వాఽపి = ఒక ప్రదేశమునందలి, తయోః = ఆ దమయంతీనలులయొక్క, దృష్టిభిః = చూపులచే, వాపికోత్తంస హంసమిథున స్మరోత్సవః, వాపికా = నదబావులకు, ఉత్తంస = భూషణములైన, హంసమిథున = అంచల జంటలయొక్క, స్మరోత్సవః = మన్మథక్రీడ, మత్తకలవిఙ్కశారికాశ్లేష్యకేలి పునరుక్తివత్, మత్త = మదించిన, కలవిఙ్క = పిచ్చుక యొక్కయు, శారికా = గోరువంక యొక్కయు, ఆశ్లేష్యకేలిభిః = ఆశ్లిలపుటాటలచే, పునరుక్తివత్ = పునరుక్తివలె, అవాపి = పొందబడిన అనగాఁ జూడబడినదని యర్థము.

సమాసములు :

మత్తకలవిఙ్క శారికా శ్లేష్యకేలిపునరుక్తివత్ - కలవిఙ్కశ్చ శారికా చ = కలవిఙ్కశారికే, మత్తే చ తే కలవిఙ్కశారికే చ = మత్తకలవిఙ్క శారికే, మత్తకలవిఙ్కశారికయోః ఆశ్లేష్యకేలయః = మత్తకలవిఙ్క శారికాశ్లేష్యకేలయః, మత్తకలవిఙ్కశారికాశ్లేష్యకేళిభిః పునరుక్తిః = మత్త కలవిఙ్క శారికాశ్లేష్య కేలిపునరుక్తిః, మత్తకలవిఙ్క శారికాశ్లేష్యకేలి పునరుక్తి రివ = మత్తకలవిఙ్క శారికాశ్లేష్య కేలిపునరుక్తివత్.

వారియందు నసగా దమయంతీనలులయందు రహస్య భాషణమునకు భంగము రాలేదని యర్థము.

సమాసములు :

వైణరవవైణవస్వరైః-వీణాసు భవాః వైణాః, వేణుభ్యః భవాః = వైణవాః, వైణవశ్చ తే రవాశ్చ = వైణరవాః, వైణరవాశ్చ తే స్వరాశ్చ = వైణవస్వరాః, వైణరవాశ్చ వైణవస్వరాశ్చ = వైణరవ వైణ వస్వరాః, తైః = వైణరవవైణవస్వరైః.

ఉపవనీపికాలినాం- పికాశ్చ అలయశ్చ = పికాలయః, ఉపవన్యాం పికాలయః = ఉపవనీపికాలయః, తేషాం = ఉపవనీపికాలినామ్.

కఙ్కణాలికలహైః - కఙ్కణానాం అలయః = కఙ్కణాలయః, కఙ్కణాలీనాం.
కలహాః = కఙ్కణాలి కలహాః, తైః = కఙ్కణాలికలహైః.
సురతకూజితం-సురతే కూజితం = సురతకూజితమ్.

భావము:

ఆ సౌధమందు నొకవైపు వీణాధ్వనులు, మఱియొక వైపు మురళీనాదములు చెలరేగియున్నవి. అట్లే యుద్యానవనమందలి కోయిలలయొక్కయు, తుమ్మెదల యొక్కయు, హుంకారములు నతిశయించి యున్నవి. ఇంక నొక వైపు నాట్యకత్తెలయొక్క హస్తమందలి కఙ్కణముల కలకలధ్వనులు వ్యాపించి యున్నవి. ఈ ధ్వనుల మధ్య నలదమయంతుల సురతములోని మణితధ్వనులు వినబడక యణగిపోయినవై, వారి రహస్య భాషణములను బయటకు వినబడనీయక చేసినవి. ॥17॥

శ్లో. సీత్కృతాన్యశృణుతాం విశఙ్కయో
ర్యత్ర్పతిష్ఠితరతిస్మరార్చయోః,
జాలకైరపవరాన్తరేఽపి తౌ
త్యాజితైః కపటకుడ్యతాం నిశి. (అధిక పాఠము)

యత్ప్రతిష్ఠితరతిస్మరార్చయోః - యస్మిన్ ప్రతిష్ఠితౌ = యత్ప్రతిష్ఠితౌ, రతిశ్చ స్మరశ్చ = రతిస్మరౌ, యత్ప్రతిష్ఠితౌ చ రతిస్మరౌ చ = యత్ప్రతిష్ఠిత రతిస్మరౌ, యత్ప్రతిష్ఠిత రతిస్మరయోః అర్చే = యత్ప్రతిష్ఠిత రతిస్మరార్చే, తయోః = యత్ప్రతిష్ఠితరతిస్మరార్చయోః,

అపవరాన్తరే - అపవరస్య అన్తరం = అపవరాన్తరం, తస్మిన్ = అపవరాన్తరే.

కపటకుడ్యతాం - కపటకృతం కుడ్యం = కపటకుడ్యం, కపటకుడ్యస్య భావః = కపటకుడ్యతా, తాం = కపటకుడ్యతాం.

భావము :

ఆ మేడయొక్క గర్భగృహమందు ఒక గదిలో రతిమన్మథుల ప్రతిమలు ఉంచబడియున్నవి. మఱియొక గదిలో భైమీనలులు నివసించుచున్నారు. ఆ గోడయందు గవాక్షములున్నను, గోడలు వెండి, రత్నములు మున్నగువానిచే నిర్మింపబడియుండుటవలన పగలు సూర్యప్రకాశములు వానిపైబడినందువలన వాని కాంతి విరజిమ్మటచే నాగవాక్షములనుండి వచ్చెడి వెలుగులు, ఆ గోడల కాంతులలో కలిసిపోవుటవలన, గవాక్షములు ప్రత్యేకముగా కానబడుటలేదు. అందువలన గదిలో నున్నవారికి చుట్టును గోడలే యుండినట్లు కానబడుచుండినవి. ఒక గదిలో రతిమన్మథుల విగ్రహములకు పురోహితుడు మంత్రములచే, ప్రాణ ప్రతిష్ఠను చేయుటవలన అవి చైతన్యవంతములై యాగదికి నలుప్రక్కల గవాక్షములు కానరానందువలన వారు సురతక్రీడ చేయ దొడగిరి. ఆ క్రీడా కాలమున నఖక్షత, దంతక్షతములవలనిబాధను సూచించునట్టి సీత్కారధ్వనులు గవాక్షములనుండి వెల్వడుచుండగా వానిని దమయంతీనలులు వినిరి. ఇది పగలు జరిగినది. కాని రాత్రియందు వెండి మణులు ప్రకాశింపవు కాన గవాక్షములు గోడలలో కలిసిపోక భిన్నముగా ప్రకాశించుచుండును. రతిమన్మథులవిగ్రహముల యందు మంత్రములచే ప్రాణప్రతిష్ఠ గావింపగా నవి చేతనములైనవని చెప్పుట వలన మంత్రప్రభావము కూడ నిట సూచితము. కృత్రిమపు గోడ లనగా 'బియ్యపుపిండి నుడికించి దానిగంజితో పూయబడిన బొమ్మలగుడ్డలతో నేర్పరుప బడిన తెఱలు. పగలు ఎండవేడిమిని చొఱనీయక గవాక్షములయందు బొమ్మలు వేయబడిన గుడ్డలు కట్టబడుచుండును. రాత్రియందు గాలివచ్చుటకై అవి తొలగింపబడుచుండును.

ఉజ్జ్వలరసైకసారణిః - ఉజ్జ్వల ఇతి రసః=ఉజ్జ్వలరసః, రసస్య ఏకసారణిః=ఉజ్జ్వలరసైకసారణిః.
యత్పురః- యైవ పూః=యత్పూః, తస్యాః=యత్పురః.
కిన్నరీవికటగీతిఝుఙ్కృతిః - వికటా చ సా గీతిశ్చ=వికటగీతిః, కిన్నరీణాం వికటగీతిః = కిన్నరీవికటగీతిః, కిన్నరీవికటగీతి రేవ ఝుఙ్కృతిః=కిన్నరీవికటగీతిఝుఙ్కృతిః.

భావము :

ఆ మేడకు ఎదుట కృష్ణసారమను జింకయొక్క కొమ్ములవలె వంపులు తిరిగినదై, శృఙ్గారరసమును ప్రవహింపచేయునట్టి చిన్నదివలె నుండునదియును మధురమైనట్టి, యక్షాంగనల గానములకు సంబంధించిన ఝుఙ్కారస్వరము నిరంతరము వినబడుచుండినది. ॥18॥

శ్లో. భిత్తిచిత్రలిఖితాఖిలక్రమా
యత్ర తస్థు రితిహాస సఙ్కథాః
పద్మనందన సుతారిరంసుతా
ఽమందసాహస హసన్మనోభువః. 19

ప.వి. భిత్తిచిత్రలిఖితాఖిలక్రమాః-యత్ర-తస్థుః-ఇతిహాససఙ్కథాః-పద్మనందన సుతారిరంసుతాఽమన్దసాహసహసన్మనోభువః.

అర్థము: యత్ర=ఏ మేడయందు, భిత్తిచిత్రలిఖితాఖిలక్రమాః, భిత్తి=గోడల యందలి, చిత్ర=చిత్తరువుల రూపమున, లిఖిత=వ్రాయబడిన, అఖిల= సమస్తములై, క్రమాః=పూర్వకాలమునందును, తర్వాతి కాలమునందు జరిగిన సంఘటనలు గలవియు, పద్మనందనసుతారిరంసుతాఽమంద సాహసహసన్మనోభువః, పద్మనందన=పద్మమునందు జన్మించినట్టి బ్రహ్మకు, సుతా=పుత్రికయగు సరస్వతీదేవితో, రిరంసుతా=రమింప గోరుటయను, అమన్ద=అధికమైన, సాహస=సాహస కార్యమునకు, హసత్=నవ్వుచున్న, మనోభువః=మన్మథుడుగలదియునగు, ఇతిహాస సఙ్కథాః=పురాణములలోని సమాచారములు, తస్థుః=ఉండినవి.

ఘోషించెడి, డిండిమ=డిండిమవాద్యమువలె, ఆయితం=ఆచరించినట్టి, గౌతమకలత్రగామినః, గౌతమ=గౌతమునియొక్క, కలత్ర=భార్య యగు నహల్యను, గామినః=పొందినట్టి, దేవభర్తుః=ఇంద్రునియొక్క, పారదారికవిలాససాహసం, పారదారిక=పరస్త్రీలను పొందువానియొక్క, విలాస=విజృమ్భణమనెడి, సాహసం=సాహసకార్యము, ఉదటఙ్కి=గుర్తింపబడినది. బ్రహ్మ మొదలు పురుగు వరకును ప్రపంచము కామోన్మాదముతో గూడినదను విషయమును జ్ఞప్తిపఱచుటకును దంపతు లకు సంతోషము కలుగుటకును ఈ వృత్తాంతము గోడలపై చిత్రింపబడిన దని అర్థము.

సమాసములు:

పుష్పకాణ్డజయడిండిమాయితం - పుష్పాణి కాణ్డాః యస్య సః = పుష్పకాణ్డః, పుష్పకాణ్డస్య జయః=పుష్పకాణ్డజయః, పుష్పకాణ్డజయస్య డిండిమః = పుష్పకాణ్డజయడిండిమః, పుష్పకాణ్డజయడిండిమ ఇవ ఆచరితం=పుష్పకాణ్డజయడిండిమాయితం.

గౌతమకలత్రగామినః-గౌతమస్య కలత్రం=గౌతమకలత్రం, గౌతమ కలత్రం గచ్ఛతీతి=గౌతమకలత్రగామీ, తస్య=గౌతమకలత్రగామినః,

పారదారికవిలాససాహసం- పరదారాన్ గచ్ఛతీతి = పారదారికః, పారదారికస్య విలాసః = పారదారికవిలాసః, పారదారికవిలాస ఏవ సాహసం=పారదారికవిలాససాహసం..

దేవభర్తుః- దేవానాం భర్తా=దేవభర్తా, తస్య=దేవభర్తుః.

భావము :

ఆ మేడయందలి గోడలపై మన్మథుని విజయమునకు డిండిమవాద్యమైనట్టి అహల్యాదేవేంద్రుల సంగమసాహసము చిత్రింపబడినది. బ్రహ్మాది స్తంబపర్యంతము సకల ప్రపంచము కామోన్మాదము కల్గినదని సూచించుటకును, దంపతులకు సంతోషము కల్గించుటకును అట్టివృత్తాంతము గోడలపై చిత్రింపబడినదని ఆశయము.

భావము :

కార్తిక శుద్ధపూర్ణిమనాటి రాత్రి శరదృతువగుటవలన వెన్నెల చక్కగా గాయును. అట్టి పున్నమకు సమానమైనదియు, ఇంద్రుని భవనమగు వైజయంతమును మించుటచే నేర్పడిన యా ప్రసిద్ధమైన కీర్తి, పైకెగురుచున్న పావురముల నెపమువలన లోకమును శుభ్రపఱచుచుండెను. మేడపై నెగురుచున్న పావురములు వాస్తవముగా పారావతములు గావు. మఱేమనగా ఈ భవనమునకు సంబంధించిన, శరదృతువు నందలి వెన్నెలవంటి కీర్తి యని ఆశయము.

శ్లో. గౌరభాను గురుగేహినీ స్మరో
ద్భూతభావ మితివృత్త మాశ్రితా,
రేజిరే యదజిరేఽభినీతిభి
ర్నాటికా భరతభారతీసుధాః. 22

ప వి. గౌరభానుగురుగేహినీస్మరోద్భూతభావమ్-ఇతివృత్తమ్-ఆశ్రితాః- రేజిరే-యదజిరే-అభినీతిభిః-నాటికా-భరతభారతీసుధాః.

అర్థము : యదజిరే; యత్ = ఏ మేడయొక్క, అజిరే = ముంగిలి, గౌరభాను గురు గేహినీ స్మరోద్భూత భావమ్, గౌరభాను = తెల్లని కిరణములుగల చంద్రునియొక్క, గురుగేహినీ = గురువగు బృహస్పతి భార్యయందు, స్మర = కామునుచే, ఉద్భూత = ఏర్పడిన, భావం = ప్రాపారమనెడి, ఇతివృత్తం = వర్ణింపదగిన విషయమును, ఆశ్రితాః = ఆశ్రయించినట్టి, భరత భారతీ సుధాః, భరత భారతీ = నాట్య శాస్త్రముయొక్క, సుధాః = సారాంశమ లైన, (అమృతము వంటి నాలుగంకములు కల్గిన నాటికలు,) అభినీతిభిః = అభినయములచే, రేజిరే = ప్రకాశించినవి.

సమాసములు :

గౌరభానుగురుగేహినీ స్మరోద్భూత భావం:-గౌరాః భానవః యస్య సః = గౌరభానుః, గౌరభానోః గురుః = గౌరభానుగురుః, గౌరభానుగురోః

గేహినీ=గౌరభానుగురుగేహినీ, స్మరేణ ఉద్భూతః=స్మరోద్భూతః, స్మరోద్భూత శ్చాసౌ భావశ్చ = స్మరోద్భూతభావః, గౌరభాను గురుగేహిన్యాః స్మరోద్భూతభావః=గౌరభానుగురుగేహినీ స్మరోద్భూత భావః, తం = గౌరభానుగురుగేహినీస్మరోద్భూతభావమ్.

యదజిరే - యస్య అజిరం=యదజిరం, తస్మిన్=యదజిరే,

భరతభారతీసుధా - భరతస్య భారతీ = భరతభారతీ, భరతభారత్యాః సుధా=భరతభారతీసుధా.

భావము :

ఆ మేడముంగిట చంద్రునికి గురుభార్యయగు తారయందు సంభవించిన కామముచే నేర్పడిన వ్యాపారమునే ప్రతిపాద్యముగా కల్గిన యనగా నట్టివిషయ మును వర్ణించెడి భరతనాట్యశాస్త్రమునకు సారభూతములైన అమృతతుల్యము లగు చతురఙ్కనాటిక లభినయములచే శోభించినవి. అనగా చంద్రునకు గురు భార్యయందు కల్గిన కామావేశమును వర్ణించెడి నాటికలు ఆ భవనముయొక్క ముంగిట కానబడుచుండినవని ఆశయము.

శ్లో. శమ్భుదారువనసమ్భుజిక్రియా
మాధవవ్రజవధూవిలాసయోః
గుమ్ఫితై రుశనసా సుభాషితై
ర్యస్య హాటకవిటఙ్కమఙ్కితమ్. 23

ప. వి. శమ్భుదారువనసమ్భుజిక్రియామాధవవ్రజవధూవిలాసయోః, గుమ్ఫితైః - ఉశనసా-సుభాషితైః-యస్య-హాటకవిటఙ్కమ్-అఙ్కితమ్.

అర్థము: యస్య=ఏమేడయొక్క, హాటకవిటఙ్కం, హాటక=సువర్ణమయమైన, విటఙ్కం=పావురాయిగూడు, శమ్భుదారువనసమ్భుజక్రియా మాధవ వ్రజవధూవిలాసయోః, శమ్భు=శివునియొక్క, దారువన=దేవదారు వనమండలి, సమ్భుజక్రియా=పార్వతితో వేయిదివ్యవర్షములు గావించిన సంభోగకేళి, మాధవ=శ్రీకృష్ణునియొక్క, వ్రజవధూ=గోపికలతో,

విలాసయోః = విహారముల విషయమున, ఉశనసా = శుక్రునిచే, గుమ్భితైః = రచియింపబడిన, సుభాషితైః = సూక్తులతో, అఙ్కితం = చిత్రింపబడినది.

సమాసములు :

శమ్భుదారువనసమ్భుజిక్రియా మాధవవ్రజవధూవిలాసయోః-దారోః వనం = దారువనం దారువనేసమ్భుజిః = దారువనసమ్భుజిః దారువనసమ్భుజిరేవ క్రియా = దారువనసమ్భుజిక్రియా, శమ్భోః దారువనసమ్భుజిక్రియా = శమ్భుదారువనసమ్భుజిక్రియా, వ్రజస్యవధ్వః = వ్రజవధ్వః, వ్రజవధూనాం విలాసః = వ్రజవధూవిలాసః, మాధవస్యవ్రజవధూవిలాసః = మాధవ్రజవధూ విలాసః, శమ్భుదారువన సమ్భుజిక్రియా చ మాధవ వ్రజవధూ విలాసశ్చ = శమ్భుదారు వనసమ్భుజిక్రియా మాధవవ్రజవధూవిలాసౌ, తయోః = శమ్భుదారు వనసమ్భుజిక్రియా మాధవవ్రజవధూ విలాసయోః. *హాటకవిటఙ్కం* - హాటకమయం చ విటఙ్కం చ = హాటకవిటఙ్కం.

భావము :

ఆ మేడలో పావురాళ్ళు నివసించుటకు నిర్మింపబడిన బంగారు గూడుల వరుసలపై, దేవదారువనమునందు వేయిదివ్యవర్షములు శివపార్వతులు సంభోగ కేళిని గూర్చిన విలాసమును, శ్రీకృష్ణుని గోపికావిహారములనుగూర్చినవియునగు విషయములయందు శుక్రాచార్యులచే రచియింపబడిన శివకృష్ణుల మహిమల వర్ణనలు చిత్రింపబడినవి. ॥ 23 ॥

శ్లో॥ అహ్ని భానుభువి దాశదారికాం
యచ్చరః పరిచర న్త ముజ్జిగౌ,
కాలదేశవిషయాసహస్మరా
దుత్సుకం శుకపితామహం శుకః. 24

ప. వి. అహ్ని - భానుభువి - దాసదారికాం - యచ్చరః-పరిచరన్తమ్-ఉజ్జిగౌ, కాలదేశవిషయాసహస్మరాత్ - ఉత్సుకం - శుకపితామహం - శుకః.

అర్థము:- యచ్చరః=ఏ మేడయందు సంచరించెడి, శుకః = చిలుక, కాలదేశ విషయాసహస్మరాత్, కాల=రాత్రిమున్నగు కాలము, దేశ=నిర్జనమైన దేశము, విషయ=భోగింపఁదగినస్త్రీయొక్క అవస్థ మున్నగునవి యను వానిని, అసహ = సహింపలేని యనగా యోగ్యాఽయోగ్యవిచారము చేయుటలోని, అలస్యమును సహింపజాలని, స్మరాత్=మన్మథునివలన, ఉత్సుకం = కోరికఁ దీర్చుకొనుటకై యుద్యమించిన, (కావుననే), అహ్ని=పగటివేళ, భానుభువి=సూర్యుని పుత్రికయగు యమునయందు అనగా దానియందలి దీవియందు, దాశదారికాం = బెస్తకులమునకు చెందిన కన్యను అనగా సత్యవతిని, పరిచరన్తం=సేవించుచున్న అనగా రమింపచేయుచున్న, శుకపితామహం=శుకునితాతయు వ్యాసునితండ్రియు నైన, పరాశరమహర్షినిగూర్చి, ఉజ్జగౌ=గానముచేయుచుండినది, పరాశరమహర్షికి బెస్తజాతికిచెందిన సత్యవతితోటి సమాగమమునుఁగూర్చి పురాణాదులయందు చెప్పబడినవిషయమును పలుమాఱులు బిగ్గఱగా పాడుచుండెనని యర్థము.

సమాసములు :

భానుభువి - భానోః భవతీతి=భానుభూః, తస్యాం భానుభువి.

దాశదారికాం - దాశస్య దారికా=దాశదారికా, తాం=దాశదారికాం.

యచ్చరః - యస్మిన్ చరతీతి=యచ్చరః.

కాలదేశవిషయాసహస్మరాత్ - కాలశ్చ దేశశ్చ విషయశ్చ=కాలదేశవిషయాః, కాలదేశవిషయాణాం అసహః=కాలదేశవిషయాసహః, కాలదేశవిషయాసహ శ్చాసౌ స్మరశ్చ = కాలదేశవిషయాసహస్మరః, తస్మాత్=కాలదేశవిషయాసహస్మరాత్.

శుకపితామహం - పితుః పితా = పితామహః, శుకస్య పితామహః= శుకపితామహః, తం శుకపితామహం.

భావము :

ఆ మేడయందు సంచరించెడి చిలుక యొక్కటి, రాత్రి మున్నగుకాలమును గూర్చికాని, నిర్జనప్రదేశమునుగూర్చికాని, స్త్రీయొక్క అర్హతనుగూర్చి కాని విచారించుటకును తదవ్వాసంగుటకు నోపికలేని మన్మథునివలని యుద్రేకముచే బెస్తలరాజుకూతురగు సత్యవతితో రమించుచున్న శుకమహర్షితాతయగు పరాశర మహర్షినిగూర్చి గానము చేయుచుండెను. ఈ విషయము లన్నియు పురాణప్రసిద్ధములు. ॥24॥

శ్లో. నీతమేవ కరలభ్యపారతా
మప్రతీర్య మునయ స్తపోర్ణవమ్,
అప్సరః కుచఘటావలమ్బనాత్
స్థాయినః క్వచన యత్ర చిత్రగాః. 25

ప. వి. నీతం-ఏవ-కరలభ్యపారతామ్-అప్రతీర్య-మునయః-తపోర్ణవమ్-అప్సరః కుచఘటావలమ్బనాత్-స్థాయినః-క్వ-చన-యత్ర-చిత్రగాః.

అర్థము:- యత్ర=ఏ మేడయందు, క్వచన=ఒక ప్రదేశమునందు, కరలభ్య పారతాం, కర=చేతులతో, లభ్య=పొందదగిన, పారతాం=కడపటి యవధి, (శీఘ్రమునసే) పొందబోవు ఫలము, నీతమేవ=పొందింపబడిన దే యైనది, తపోర్ణవం=తపస్సు అనెడి సాగరమును, అప్రతీర్య=దాటక అనగా తపస్సునుండి విరమించి, అప్సరఃకుచఘటావలమ్బనాత్, అప్సరః = అప్సరలయొక్క, కుచఘట=స్తనము లనెడి కుండలను, అవలమ్బనాత్=ఆశ్రయించుటవలన, స్థాయినః=నిలచినవారైన విశ్వామిత్రుడు మున్నగు మహర్షులు, చిత్రగాః=చిత్రములను పొందియుండిరి.

సమాసములు :

కరలభ్యపారతాం - కరేణ లభ్యం = కరలభ్యం, కరలభ్యం పారం యస్మిన్ తత్=కరలభ్యపారం, కరలభ్యపారస్య భావః=కరలభ్యపారతా, తాం కరలభ్యపారతాం.

అప్రతీర్య- ప్రకర్షేణ తీర్య=ప్రతీర్య, న ప్రతీర్య=అప్రతీర్య.

తపోర్ణవం- తప ఏవ అర్ణవః=తపోర్ణవః, తం=తపోర్ణవం.

అప్సరః కుచఘటావలమ్బనాత్ - అప్సరాణాం కుచే=అప్సరః కుచే, అప్సరఃకుచయోః అవలమ్బనం=అప్సరఃకుచావలమ్బనం, తస్మాత్=అప్సరఃకుచావలమ్బనాత్.

స్థాయినః- తిష్ఠన్తీతి=స్థాయినః

చిత్రగాః- చిత్రం గచ్ఛన్తీతి=చిత్రగాః.

భావము :

ఆ మేడయందు ఒక ప్రదేశమున చేతులకే యందెడి ఫలము శీఘ్రముగనే పొందింపబడినది. విశ్వామిత్రాదులు కొన్నివేల సంవత్సరములును, తపస్సు అనెడి సాగరమును దాటియే యనగా తీవ్రతపము నాచరించియే పొందవలయునుగాని, వారట్లు తపస్సాగరమును దాటకమునుపే మేనకాద్యప్సరసల స్తనములనెడి కుండలను బట్టుకొని యా సముద్రమున మునుగక కొంతకాలము నిలచి తపస్సు నుండి విశ్రాంతిని గైకొనిరి. అట్టి విశ్వామిత్రాదులందఱు ఆ చిత్రములయందు గానబడుచుండిరి. అనగా తీవ్రతపముచే ఇంద్రపదవిని అందగోరిన విశ్వామిత్రాదుల తపమునకు ఇంద్రుడు మేనక మున్నగు నచ్చరలచే భంగము కల్పింపగా, వానిచేతనే తపఃఫలములగు అప్సరః సంభోగసుఖముల బొంది తపః సముద్రమున వారి కుంభములచే విశ్రాంతి నొందిరని భావము.

శ్లో. స్వామినా చ వహతా చ తం మయా
స సృరః సురతవర్ణనా జ్జితః,
యోఽయ మీదృగితి నృత్యతే స్మ యత్
కేకినా మురజనిస్వనై ర్ఘనైః. (అధికపాఠము)

ప.వి. స్వామినా-చ-వహతా-చ-తం-మయా-సః-స్మరః-సురతవర్ణనాత్-జితః-యః-అయమ్-ఈదృక్-ఇతి-నృత్యతే-స్మ-యత్-కేకినా-మురజనిస్వనైః ఘనైః.

అర్థము : యత్ = ఏ మేడకు సంబంధించిన, కేకినా = ఆట కుపయోగించెడి నెమలి యను కారణముచే, ఘనైః=ఘనములైన, స్వనైః=మృదఙ్గము లచే, (మఱియు) మృదఙ్గధ్వనులనెడి మేఘనాదములచే, నృత్యతే స్మ ఇతి కిం?=నాట్యమాడబడుచుండెనా ఏమి?, యోఽయం=బ్రహ్మాదులను సైతము వశీకరించుకొను గొప్ప ప్రభావము కల్గిన, ఈదృక్=ఇటు వంటి, స్మరః=మన్మథుడు, స్వామినా=కుమారస్వామిచేతను, ప్రభువు చేతను, తం=ఆ కుమారస్వామిని, వహతా = వీపుపై మోయునట్టి, మయా=నెమలియైన నాచేతను, సురతవర్ణనాత్=సురతమును వర్ణించుట వలన, జితః=జయింపబడెను, కుమారస్వామి నైష్ఠికబ్రహ్మచారి యగుట వలనను నెమళ్ళు వర్షఋతువునందు కామము నొందుటవలన వాని కన్నులయంచులయందలి రంధ్రములనుండి వెల్వడునట్టి కన్నీటి బొట్టు లను నాడనెమళ్ళు తమనోట బెట్టుకొనుటచే గర్భము కల్గుటవలన, స్త్రీ పురుష లిఙ్గఘర్షణరూపమగు సురతము లేదు గాన మన్మథుడు జయింప బడెనని చెప్పబడెను. నెమళ్ళు మృదఙ్గధ్వనులను మేఘగర్జనమని భ్రాంతి చెంది నృత్యము చేయుట ప్రసిద్ధము.

సమాసములు :

సురతవర్ణనాత్-సురతస్య వర్ణనం = సురతవర్ణనం, తస్మాత్ = సురతవర్ణనాత్.

మురజనిఃస్వనైః -మురజస్య నిఃస్వనాః = మురజనిఃస్వనాః, తైః = మురజనిఃస్వనైః.

భావము ;

ఆ మేడయందు నెమలి యున్నది. అది క్రీడార్థ ముపయోగపడుట వలన, క్రీడామయూరమై యా భవనమున కుపయుక్త మగుచున్నది. ఆ భవన మందు మృదంగములను వాయించునప్పుడు, ఆ మృదఙ్గధ్వనిని మేఘ గర్జన మని భ్రాంతి చెంది యా నెమలి నృత్యము చేయుచున్నదా యని భావింపదగినది. బ్రహ్మాదులను సైతము వశీకరించుకొనెడి మహాప్రభావము కల్గిన మన్మథుడు

కుమారస్వామి చేతను, (నెమలియైన నాయొక్క ప్రభువుచేతను) ఆ కుమార స్వామిని వీపుచే మోయునట్టి నెమలియగు నాచేతను జయింపబడినాడు. ఏల యనగా కుమారస్వామి నైష్ఠికబ్రహ్మచారి యగుటవలన నాతడు సురత మెఱుంగడు. నెమళ్ళకు వర్షర్తువునందు కామము కల్గును. అప్పుడు ఆ మొగ నెమళ్ళ కన్నుల కొనలోని రంధ్రముల నుండి కన్నీళ్ళ రూపమున నుండెడి శుక్రమును నాడనెమళ్ళు త్రాగుటవలన వానికి గర్భము కలుగుచున్నది. కాని స్త్రీపురుషలిఙ్గసంపర్కరూపమగు సురతము లేదు. అందువలననే మన్మథుడు నైష్ఠికబ్రహ్మచారి యగుటవలన సురతము లేని కుమారస్వామిచేతను మగ నెమలియొక్క యశ్రుబిందువు లనెడి శుక్రముచేతనే యాడనెమలి గర్భమును ధరించుటచే వీనికిని సురతసంబంధము లేనందువలనను, సురతసంబంధ మున్నప్పుడే పరాక్రమము చూపెడి మన్మథుడు నెమళ్ళచేతను జయింపబడెనని యాశయము.

శ్లో. యత్ర వీక్ష్య నలభీమసమ్భవే
ముహ్యతో రతిరతీశయో రపి,
స్పర్ధయేవ జయతో ర్జయాయ తే
కామకామరమణీబభూవతుః. 28

ప. వి. యత్ర-వీక్ష్య-నలభీమసమ్భవే - ముహ్యతోః- రతిరతీశయోః - అపి - స్పర్ధయా-ఇవ-జయతోః-జయాయ-తే-కామకామరమణీబభూవతుః.

అర్థము: యత్ర=ఏ మేడయందు, నలభీమసమ్భవే, నల=నలమహారాజును, భీమసమ్భవే = భీమరాజపుత్రికయగు దమయంతిని, వీక్ష్య=చూచి, ముహ్యతోః=మోహము చెందుచున్న, అనగా వారి సౌందర్యమును చూచి యాశ్చర్యపడుచున్న (కావుననే), స్పర్ధయేవ=సాదృశ్యము చేతనో యనునట్లు, జయతోః=తమ్ము తిరస్కరించుచున్న, రతిరతీశయోః అపి, రతి = రతీదేవియు, రతీశయోః అపి = రతికి పతియగు మన్మథుడు మున్నగు వారిని, జయాయ=జయించుటకై, తే=ఆ నలదమయంతులు కామకామరమణీ బభూవతుః, కామ=మన్మథుడును, కామరమణీ= మన్మథుని ప్రియురాలగు రతీదేవియు, బభూవతుః=అయిరి.

సమాసములు :

నలభీమసమ్భవే - భీమాత్ సమ్భవః యస్యాః సా = భీమసమ్భవా, నలశ్చ భీమసమ్భవా చ = నలభీమసమ్భవే, తే = నలభీమసమ్భవే.
రతిరతీశయోః - రతేః ఈశః = రతీశః, రతిశ్చ రతీశశ్చ = రతిరతీశౌ, తయోః = రతిరతీశయోః.
కామకామరమణీబభూవతుః - కామస్య రమణీ = కామరమణీ, కామశ్చ కామరమణీ చ = కామకామరమణ్యౌ, కామకామరమణ్యౌ బభూవతుః = కామకామరమణీబభూవతుః.

భావము :

ఆ భవనమండలి నలదమయంతులను చూచి రతిమన్మథులు సైతము మోహము చెందుచున్నారు. అనగా వారి సౌందర్యమున కాశ్చర్యము చెందుచున్నారు. ఆ రతిమన్మథులు తమ రూపముతో నలదమయంతులకు సామ్యయుండుటవలన వారి నిరువురిని జయింపగోరియుండిరి. అందువలన నారతీమన్మథులను జయించుటకై వారిరువురును క్రమముగా మన్మథమన్మథులుగను, రతీరతులుగను నైరి. అనగా సౌందర్యమున, వారిని మించి యుండిరని అర్థము. ॥26॥

శ్లో. తత్ర సౌధసురభూధరే తయో
రావిరాసు రథ కామకేలయః,
యే మహాకవిభి రప్యవీక్షితాః
పాంశులాభి రపి యే న శిక్షితాః. 27

ప. వి. తత్ర-సౌధసురభూధరే-తయోః - ఆవిరాసు - అథ-కామకేలయః-యోః-మహాకవిభిః-అపి-అవీక్షితాః-పాంశులాభిః-అపి-యే-న-శిక్షితాః.

అర్థము : తత్ర = ఆ, సౌధసురభూధరే, సౌధ = మేడ యనెడి, సురభూధరే = మేరుపర్వతమునందు, తయోః = ఆ నలదమయంతులయొక్క, కామకేలయః

=మన్మథక్రీడలు, అథ = ఆరంభముగగాని, సమగ్రముగగాని, ఆవిరాసుః = ఆవిర్భవించినవి, అనగా విహారమునకు ప్రారంభమో, లేదా సమగ్రప్రవృత్తియో యేర్పడినదని యర్థము. యే = ఏ మన్మథ కేలులు, మహాకవిభిః = వాత్స్యాయనుడు మున్నగు శాస్త్రజ్ఞులచే, అవీక్షితాః = చూడబడనివిగను, యనగా వర్ణింపసాధ్యముకానివిగను, తథా=అట్లే, పాంశులాభిః = వ్యభిచారిణులచేతను, న శిక్షితాః= అభ్యసింపబడనివిగ నుండినవి. అనగా వారిఋవుటి కామక్రీడ లపూర్వములని తెలియుచున్నవి.

సమాసములు :

సౌధసురభూధరే - సురాణాం భూధరః = సురభూధరః, సౌధ ఏవ సురభూధరః, తస్మిన్=సౌధసురభూధరే.
కామకేలయః - కామస్య కేలయః=కామకేలయః.
మహాకవిభిః - మహాన్తశ్చ తే కవయః=మహాకవయః.
అవీక్షితాః - న వీక్షితాః=అవీక్షితాః.

భావము :

అభవన మనెడి మేరుపర్వతమునందు దమయన్తీనలులయొక్క మన్మథ క్రీడలు కొలదిగనో, సమగ్రముగనో, అవిర్భవించినవి. ఆక్రీడలను మహాకవులుకూడ నెన్నటికిని చూచియుండరు. పలురకములగు విలాసములతో పురుషలను। దృప్తిపఱచునట్టి వ్యభిచారిణులగు స్త్రీలచేతను అభ్యసింపబడలేదు. అనగా నాక్రీడలు అపూర్వములైనవని యాశయము. ॥27॥

శ్లో. పౌరుషం దధతి యోషితా నలే
స్వామిని శ్రితతదీయభావయా,
యూని శైశవ మతీర్ణయా కియ
త్ప్రాపి భైమిసుతయా న సాధ్వసమ్. 28

ప. వి. పౌరుషం-దధతి-యోషితా-నలే-స్వామిని-శ్రితతదీయభావయా-యూని-శైశవమ్-అతీర్ణయా-కియత్-ప్రాపి-భైమిసుతయా-న-సాధ్వసమ్.

డును నగు యజమానునుండి భయమును, బాల్యదశను, సేవకత్వమును పొందిన వ్యక్తి యెట్లు మిక్కుటయగు భయమును బొందునో, అట్లే దమయంతి నలునితో ప్రథమసంభోగమందు స్త్రీత్వాదిగుణములు కల్గియున్నందువలన భయపడినది. ॥28॥

శ్లో. దూత్యసఙ్గతిగతం యదాత్మనా
ప్రాగశిశ్రియ దియం ప్రియా గిరః,
తం విచిన్త్య వినయవ్యయం హ్రియా
న స్మ వేద కరవాణి కీదృశమ్. 29

ప. వి. దూత్యసఙ్గతిగతం- యత్-ఆత్మనా-ప్రాక్-అశిశ్రియత్-ఇయం-ప్రియా-గిరః-తం-విచిన్త్య-వినయవ్యయం-హ్రియా-న-స్మ-వేద-కరవాణి-కీదృశమ్.

అర్థము:- ఇయం=ఈ దమయంతి, ప్రాక్=స్వయంవరమునకంటే ముందు, దూత్యసఙ్గతిగతం; దూత్య = ఇంద్రునకు దూత్యము గావించునపుడు, సఙ్గతి = సమాగమమును, గతం = పొందిన, ప్రియం = నలుని, ఆత్మనా=స్వయముగా, గిరః=తొమ్మిదిసర్గలలో చెప్పబడిన మాటలను ననగా హృదయమం దుంచుకొనబడిన ప్రేమతోఁగూడిన మాటలను, అశిశ్రియత్=వినిపించుచుచుండెను. ఇతి యత్=అనున దేది కలదో, తం=ఆ, వినయవ్యయం=వినయరాహిత్యమును, అనగా గడుసుదనమును, విచిన్త్య=ఆలోచించి, హ్రియా=సిగ్గుతో, సా=ఆ దమయంతి, కీదృశం=దేనిని, కరవాణి=చేయవలయునో, న వేద స్మ=తెలియకయుండెను. సంకోచమును వదలి యా విధముగా తాను వర్తించిన విషయమును దమయంతి స్మరించి సిగ్గు చెందినదై, యేమి చేయవలయునో తెలియకయుండినది.

సమాసములు :

దూత్యసఙ్గతిగతం- దూతస్య కర్మ=దూత్యం, దూత్యే సఙ్గతిః= దూత్యసఙ్గతిః, దూత్యసఙ్గతిం గతః = దూత్యసఙ్గతిగతః, తం = దూత్యసఙ్గతిగతం.

వినయవ్యయం - వినయస్య వ్యయః=వినయవ్యయః, తం=వినయ వ్యయం.

భావము :

ఆ దమయంతి స్వయంవరమునకు పూర్వము, ఇంద్రునకు దూత్యమును నిర్వహించు సమయమున సమాగమము పొందిన ప్రియుడగు నలుని తొమ్మిది సర్గలలో చెప్పబడిన ప్రేమమధురములగు మాటలను వినిపించెను. పిదప నావిధముగా గడుసుతనమును వహించి వర్తించిన తన విషయమును స్మరించుకొనినదై సిగ్గుపడి ఏమి చేయునది తెలియక ఆ దమయంతి యుండినది. ॥29॥

శ్లో. యత్తయా సదసి నైషధః స్వయం
ప్రాగ్వృతః సపది వీతలజ్జయా,
తం నిజం మనసి కృత్య చాపలం
సా శశాక న విలోకితుం నలమ్. 30

ప.వి. యత్-తయా-సదసి-నైషధః-స్వయం-ప్రాగ్వృతః-సపది-వీతలజ్జయా-తం-నిజం-మనసికృత్య-చాపలం-సా-శశాక-న-విలోకితుం-నలం.

అర్థము :- కిఞ్చ=మఱియు, ప్రాక్=పూర్వము, అనగా స్వయంవర కాలమందు, సదసి=స్వయంవర సభయందు, సపది=వెంటనే, వీతలజ్జయా, వీత=తొలగిపోయిన, లజ్జయా=సిగ్గు కల్గిన తనచే, నైషధః=నలుడు, స్వయం=స్వయముగా, ననగా నలుడు కోరకపోయినను, వృతః=భర్తగా వరింపబడెను, ఇతి యత్=అనున దేది కలదో, తత్=అట్లు స్వయముగా వరించుట యను, నిజం=తనదైన, చాపలం=చంచల స్వభావమును, మనసి కృత్య=మనస్సునం దుంచుకొని, సా=ఆ దమయంతి, నలం=నలుని, విలోకితుం=చూచుటకును, న శశాక=శక్తురాలు కాలేదు.

సమాసములు :

వీతలజ్జయా-వీతా లజ్జా యస్యాః సా = వీతలజ్జా, తయా = వీతలజ్జయా.
మనసికృత్య-మనసి కృత్వా=మనసి కృత్య.
చాపలం-చపలస్య కర్మ=చాపలం.

భావము :

మఱియు నా దమయంతి పూర్వము స్వయంవరసభయందు ముందు వెనుక లాలోచింపక సిగ్గు వీడినదై నలుడు తన్ను కోరకపోయినను అతనిని తనకు భర్తగా వరించినది. అట్లే గడుసుతనమును మనస్సునం దుంచుకొనినదై సిగ్గుపడి నలుని చూచుటకు శక్తురాలు కాలేదు. ॥30॥

శ్లో. ఆసనే మణిమరీచిమాంసలే
యాం దిశం స పరిరభ్య తస్థివాన్.
తా మసూయితవతీవ మానినీ
న వ్యలోకయ దియం మనాగపి. 31

ప. వి. ఆసనే-మణిమరీచిమాంసలే-యాం-దిశం - సః - పరిరభ్య - తస్థివాన్-తామ్-అసూయితవతీ-ఇవ-మానినీ-న-వ్యలోకయత్ - ఇయం-మనాక్-అపి.

అర్థము : సః = ఆనలుడు, మణిమరీచిమాంసలే, మణిమరీచి = రత్నకిరణములతో, మాంసలే=దట్టమై ప్రకాశించునట్టి, ఆసనే=రత్నపీఠమందు, యాం=ఏ, దిశం=దిక్కును, పరిరభ్య=ఆశ్రయించి, తస్థివాన్=కూర్చుండెనో, అనగా నేదిక్కున కెదురుగా కూర్చుండెనో యని అర్థము, మానినీ=మానవతి యగు, ఇయం=ఈదమయంతి, తాం=ప్రియునిచే గౌగిలింపబడిన అనగా ఆశ్రయించబడిన యాదిక్కును, అసూయితవతీవ=ఓర్వలేమితనమును పొందినదో యనునట్లు, మనాగపి

= కొంచెమైనను, న వ్యలోకయత్ = చూడలేదు, ఇక నలునివంక చూడలేదని చెప్పనేల?

సమాసములు :

మణిమరీచిమాంసలే - మణీనాం మరీచయః = మణిమరీచయః, మణిమరీచిభిః మాంసలం = మణిమరీచిమాంసలం, తస్మిన్=మణిమరీచిమాంసలే.

భావము :

ఆ నలమహారాజు రత్నకిరణములతో నిండిన రత్నపీఠమున ఏ దిశను గౌగిలించుకొని యనగా నాశ్రయించి కూర్చుండెనో, యా దిశపై యసూయ వహించెనో యనునట్లు మానవతియగు ఆ దమయంతివైపు కొంచెముకూడ చూడలేదు. ఇక నలుని చూచుటకు ప్రసక్తి ఎక్కడిది ? అనగా దిశ స్త్రీకాన దానిని నలుడు కౌగిలించుకొనుటవలన సవతిని కౌగిలించుకొనినట్లుగా భావనచేయుట వలన దమయంతియందు యసూయ యేర్పడినట్లుగను, దానివలననే నామె యా దిశను చూడనట్లును ఇచ్చట భావింపబడినది. ॥31॥

శ్లో. హ్రీసరిన్నిజనిమజ్జనోచితం
మౌలిదూరనమనం దధానయా,
ద్వారి చిత్రయువతిశ్రియా తయా
భర్తృహూతిశత మశ్రుతీకృతమ్. 32

ప. వి. హ్రీసరిన్నిజనిమజ్జనోచితం-మౌలిదూరనమనం-దధానయా-ద్వారి - చిత్రయువతిశ్రియా-తయా-భర్తృహూతిశతం-అశ్రుతీకృతమ్.

అర్థము : హ్రీసరిన్నిజనిమజ్జనోచితం, హ్రీసరిత్ = సిగ్గు అనెడి నదియందు, నిజ=తన్ను, నిమజ్జన=ముంచుటకు, ఉచితం=తగిన, మౌలిదూరనమనం, మౌలి=తలను, దూర=మిక్కిలి, నమనం=వంచుటను'

దధానయా = ధరించునట్టి, (కావుననే), ద్వారి = కడపయందు, చిత్రయువతిశ్రియా, చిత్ర = చిత్తరువునందలి, యువతి = తరుణి యొక్క, శ్రియా=శోభకల్గిన, తయా=ఆ దమయంతిచే, భర్తృహూతి శతమ్, భర్తృ=భర్తయైన నలునియొక్క, హూతి=పిలుపులయొక్క, శతం=వంద, అనగా పలుమాఱు పిలుపులు, అశ్రుతీకృతమ్=వినబడనిదిగా చేయబడినది. వినినను సిగ్గుచే ప్రత్యుత్తరము నొసంగనందువలనను, దగ్గఱకు వెళ్ళనందువలనను, వినబడనిదిగ చేసెను. సిగ్గుచే ప్రియున కెట్టి యుత్తరము నీయలేదని యర్థము.

సమాసములు :

హ్రీసరిన్నిజనిమజ్జనోచితం - హ్రీరేవ సరిత్ = హ్రీసరిత్, నిజం నిమజ్జనం=నిజనిమజ్జనం, హ్రీసరితి నిజనిమజ్జనం = హ్రీసరిన్నిజనిమజ్జనం, హ్రీసరిన్నిజనిమజ్జనస్య ఉచితం = హ్రీసరిన్నిజనిమజ్జనోచితం, తత్=హ్రీసరిన్నిజనిమజ్జనోచితం.

మౌలిదూరనయనం- దూరం నయనం=దూరనయనం, మౌలేః దూరనయనం=మౌలిదూరనయనం, తత్=మౌలిదూరనయనం.

చిత్రయువతిశ్రియా - చిత్రే యువతిః=చిత్రయువతిః, చిత్రయువతేః శ్రీః=చిత్రయువతిశ్రీః, తయా=చిత్రయువతిశ్రియా.

భర్తృహూతిశతమ్ - హూతీనాం శతమ్=హూతిశతమ్, భర్తుః హూతిశతమ్=భర్తృహూతిశతమ్.

అశ్రుతీకృతమ్ - అశ్రుతం శ్రుతం సమ్పద్యమానం కృతం=శ్రుతీకృతమ్, న శ్రుతీకృతమ్=అశ్రుతీకృతమ్.

భావము :

ఆ దమయంతి, సిగ్గనెడి ఏటి తన్ను ముంచదగినట్లు, తన తలను మిక్కిలి వంచినదై పడకటింటి కడపయొక్క చిత్తరువులోని యువతివలె నిశ్చయముగా నిలిచినదై ప్రియుడు తన యొద్దకు రమ్మని గావించిన, పెక్కు పిలుపులను వినియు సిగ్గుచే విననట్లు గావించి యతనియొద్దకు వెడలక యుండినది॥32॥

శ్లో. వేశ్మ పత్యు రవిశ న్న సాధ్వసాత్
వేశితాఽపి శయనం బభాజ న,
భాజితాఽపి సవిధం న సాఽస్వపత్
స్వాపితాఽపి న చ సమ్ముఖోఽభవత్ ॥ 33

వ.వి. వేశ్మ-పత్యుః-అవిశత్-న-సాధ్వసాత్-వేశితా-అపి-శయనం-బభాజ-న-భాజితా-అపి-సవిధం-న-సా-అస్వపత్-స్వాపితా-అపి-న-చ-సమ్ముఖః-అభవత్.

అర్థము : సా=ఆ దమయంతి, సాధ్వసాత్=భయమువలన, పత్యుః=భర్త యొక్క, వేశ్మ=గృహమును, న అవిశత్=ప్రవేశింపలేదు, వేశితాఽపి=చెలికత్తెలచే ఒకవేళ బలవంతముగా ప్రవేశపెట్టబడినను, శయనం=పడకను, న బభాజ=పొందలేదు, భాజితాఽపి=చెలికత్తెలచే నూరడింపబడినదై పడకను పొందింపబడినను, సవిధం=సమీపమున, న అస్వపత్=నిదురించలేదు, స్వాపితాఽపి=చెలికత్తెలచే సమీపము నందు పండబెట్టబడినను, సమ్ముఖా=ఎదుట నున్నది, నాఽభవత్=కాలేదు. కొత్తగా పెండ్లిఅయిన యువతి యగుటవలన ముగ్ధత్వముచే లజ్జావిజిత మన్మథత్వము ఆమెయందు కనబడెనని అర్థము సూచితము.

భావము :

అ దమయంతి భయముచే ప్రియుడున్నగదికి ప్రవేశింపలేదు. చెలికత్తెలు బలవంతపరిచి యా గదిలోనికి కొనిపోయినను పడకయొద్దకు పోలేదు. చెలికత్తెలూరడించి పడకయొద్దకు గొనిపోయినను సమీపమున పరుండలేదు. చెలికత్తెలు బలవంతముగా పరుండబెట్టినను ఎదుట ముఖమును పెట్టుకొని యుండలేదు. ఇది యంతయు కొత్తగా పెండ్లి అయిన వధువున కేర్పడిన లజ్జాతిశయము. ''ఉదయద్యౌవనా ముగ్ధా లజ్జావిజితమన్మథా'' అని చెప్పబడిన లక్షణమునకు దమయంతి లక్ష్యమైనదని ఆశయము. ॥౩౩॥

శ్లో. కేవలం న ఖలు భీమనందినీ
దూర మత్రపత నైషధం ప్రతి,
భీమజాహృది జితః స్త్రియా హ్రియా
మన్మథోఽపి నియతం స లజ్జితః. (అధికపాఠము)

ప.వి. కేవలం-న-ఖలు-భీమనన్దినీ-దూరమ్-అత్రపత-నైషధం-ప్రతి - భీమజా హృది-జితః-స్త్రియా-హ్రియా-మన్మథః - అపి-నియతం-సః-లజ్జితః.

అర్థము: భీమనందినీ=భీముని పుత్రికయగు దమయంతి, కేవలం=కేవలము, నైషధం ప్రతి=నలు నుద్దేశించి, దూరం=మిక్కిలి, న అత్రపత ఖలు =సిగ్గుపడలేదు, కిన్తు=మరేమనగా!, భీమజాహృది = దమయంతి యొక్క మనస్సునందున్న, హ్రియా=సిగ్గనెడి, స్త్రియా=స్త్రీచేత, జితః ఖలు=జయింపబడినవాడే యైన, సః=ప్రసిద్ధుడైన, మన్మథోఽపి =హృదయమందున్న మన్మథుడుకూడ, నియతం=నిశ్చయముగా చాలా కాలము, లజ్జితః=సిగ్గుపడెను.

సమాసములు :

భీమనందినీ - భీమస్య నందినీ=భీమనన్దినీ,

భీమజాహృది - భీమా జ్జాయత ఇతి=భీమజా, భీమజాయాః హృత్= భీమజాహృత్, తస్మిన్=భీమజాహృది

భావము :

కేవలము దమయంతి నలు నుద్దేశించి మిక్కిలి సిగ్గుపడలేదు. మరేమనగా దమయంతి హృదయమునం దుండెడి లజ్జయను స్త్రీచే నోడింపబడినట్టి, యామె హృదయమునం దున్న యా జగత్ప్రసిద్ధపరాక్రమశాలియగు మన్మథుడుకూడ చాలకాలము సిగ్గుపడియుండెను.

(ఇది ప్రక్షిప్తము నారాయణీయ వ్యాఖ్య ననుసరించి వ్యాఖ్యానింపబడినది)

శ్లో. ఆత్మనాఽపి హరదారసుందరీ
యత్కిమ ప్యభిలలాష చేష్టితుం,
స్వామినా యది తదర్థ మర్థితా
ముద్రిత స్తదనయా తదుద్యమః. 34

ప.వి. ఆత్మనా-అపి-హరదారసుందరీ-యత్-కిమ్- అపి - అభిలలాష-చేష్టితుం-స్వామినా-యది-తదర్థమ్-అర్థితా- ముద్రితః-తత్-అనయా-తదుద్యమః.

అర్థము: హరదారసుందరీ, హరదార = శివుని భార్యయగు పార్వతి వలె, సుందరీ=అందగత్తెయగు, (సా=ఆ దమయంతి), ఆత్మనాఽపి= తనయంతట తానుగా, యత్కిమపి = ఏదైన ఒక కటాక్షవీక్షణాదిక మును, చేష్టితుం=చేయుటకు, అభిలలాష=అభిలషించెను, కిన్తు=కాని, స్వామినా=భర్తచే, తదర్థం=దానిని నిమిత్తీకరించుకొని, అర్థితా= ప్రార్థింపబడినదో, తత్=అప్పుడే, అనయా=ఈ దమయంతిచే, తదుద్యమః; తత్=ఆ నలునియొక్క, ఉద్యమః=చేష్ట, లేదా, తన కటాక్ష వీక్షణాది చేష్ట, ముద్రితః=నిరోధింపబడినదగుచున్నది.

సమాసములు :

హరదారసున్దరీ-హరస్య దారాః=హరదారాః, హరదారా ఇవ సున్దరీ= హరదారసున్దరీ.

తదర్థం-తస్మై=తదర్థం.

తదుద్యమః-తస్మై ఉద్యమః=తదుద్యమః.

భావము :

పార్వతివలె యందకత్తెయగు నా దమయంతి తనంతట తాను కటాక్ష వీక్షణాదిరూపమగు శృఙ్గారచేష్టను చేయగోరినది. కాని భర్తయగు నలుడు అట్టి చేష్టలకై కోరినచో అప్పుడే యతనియొక్క ప్రయత్నము నిరోధింపబడుచుండి నది. లేదా అట్టి కటాక్షవీక్షణాదిరూపమగు చేష్ట యాగిపోవుచుండెడిది. ఆమె

అటువంటి శృఙ్గారచేష్టను చేయగోరినను లజ్జవలన చేయజాలకపోవుచుండిన దని యాశయము. ॥34॥

శ్లో. హ్రీభరాత్ విముఖయా తయా భియం
సఞ్చితా మననురాగశఙ్కిని,
న స్వచేతసి లులోప సంస్మరన్
దూత్యకాలకలితం తదాశయమ్. 35

ప.వి. హ్రీభరాత్-విముఖయా-తయా-భియం-సఞ్చితాం-అననురాగశఙ్కిని-న-స్వచేతసి-లులోప-సంస్మరన్-దూత్యకాలకలితం-తదాశయమ్.

అర్థము: సః=ఆ నలుడు, హ్రీభరాత్=లజ్జాధిక్యమువలన, విముఖయా = ప్రతికూలురాలైన, తయా = ఆ దమయంతిచే, అననురాగశఙ్కిని, అననురాగ = అనురాగము లేదను విషయమును, శఙ్కిని=సందేహించుచున్న, స్వచేతసి=తన మనస్సునందు, సంచితాం = రాశిగా చేయబడిన, భియం=అనురాగములేదను నూహతో నేర్పడిన భయమును, దూత్యకాలకలితం; దూత్యకాల=దూత్యమును నడపు సమయమునందు, కలితం=తెలియఁబడిన, తదాశయం; తత్=ఆ దమయంతియొక్క, ఆశయం=అభిప్రాయమును, సంస్మరన్=స్మరించుచు, లులోప= తొలగించుకొనెను.

సమాసములు :

హ్రీభరాత్-హ్రియః భరః=హ్రీభరః, తస్మాత్=హ్రీభరాత్,
అననురాగశఙ్కిని-న అనురాగః=అననురాగః, అననురాగం శఙ్కత ఇతి=అననురాగశఙ్కి, తస్మిన్=అననురాగశఙ్కిని.
దూత్యకాలకలితం - దూతస్య కర్మ = దూత్యం, దూత్యస్య కాలః= దూత్యకాలః, దూత్యకాలే కలితః=దూత్యకాలకలితః, తం=దూత్యకాల కలితం.
తదాశయం-తస్యాః ఆశయః=తదాశయః, తం=తదాశయం.

భావము :

ఆ దమయంతి మిక్కిలి సిగ్గుచే ప్రతికూలభావమును ప్రదర్శించుటవలన నలుడు, తనపై నామె కనురాగము లేదా ! అని సందేహింపజొచ్చెను. కాని దూత్యమును నిర్వహించునప్పు డాత దాదమయంతి యాశయము నెఱింగి యున్నందువలన, దాని నిప్పుడు జ్ఞప్తికి తెచ్చుకున్నవాడై యా సందేహము నివర్తిల్లచేసుకొనెను. ॥౩౫॥

శ్లో. పార్శ్వ మాగమి నిజం సహాలిభి
స్తేన పూర్వ మథ సా తయైకయా,
క్వాఽపి తామపి నియుజ్య మాయినా
స్వాత్మమాత్రసచివాఽవశేషితా. 36

ప. వి. పార్శ్వమ్-ఆగమి-నిజం-సహ-ఆలిభిః-తేన-పూర్వం-అథ-సా-తయా-ఏకయా-క్వ-అపి-తామ్-అపి-నియుజ్య-మాయినా-స్వాత్మమాత్రసచివా-అవశేషితా.

అర్థము: మాయినా = కపటమందు నేర్పరియగు, తేన = ఆ నలునిచే, సా = ఆ దమయంతి, పూర్వం = తొలుత, ఆలిభిః సహ = చెలికత్తెలతోడ, నిజం = తనదగు, పార్శ్వం = పార్శ్వమును, ఆగమి = పొందింపబడినది, అథ = పిదప, అనగా తక్కిన చెలికత్తెలకు పనులనుఁ బెట్టెడి నెపముచే, వారిని పంపిన పిదప, ఏకయా = ఒక్కతెయే యైన, తయా సహ = ఆ చెలికత్తెతోడ, అవశేషితా = మిగిలింపబడినది, అథ = తర్వాత, తామపి = ఒక్కతెయే యైన యామెను కూడ, క్వాఽపి = తాంబూలమును తెచ్చుట మున్నగు నొకానొక కార్యమునందు, నియుజ్య = నియమించి, స్వాత్మమాత్ర సచివా = కేవలము తానే సహాయము గలదిగా, చక్రే = చేయబడినది. అనగా నామె యొంటరిగాఁ జేయఁబడినదని యర్థము.

సమాసములు :

స్వాత్మమాత్రసచివా - స్వాత్మైవ స్వాత్మమాత్రం, స్వాత్మమాత్రం సచివః యస్యాః సా = స్వాత్మమాత్రసచివా.

భావము:

యుక్తియందు నేర్పరియగు నా నలుడు తొలుత చెలికత్తెలచే నా దమయంతిని తనయొద్దకు చేర్పించుకొని పిదప నాచెలికత్తెల నేదియో పనినిఁబెట్టి పంపివేయగా పిదప నాదమయంతియొద్ద నొక చెలికత్తె మిగిలినది. తర్వాత నామెను తాంబూలము మున్నగువానినిఁ దెచ్చు నెపమున పంపివేయగా దమయంతి యొక్కతయే మిగిలినది. ఇట్లు ఆనలు డాదమయంతిని తన పడకగది యందు నొంటరిగా చేసి యుంచెను. ॥36॥

శ్లో. సన్నిధావపి నిజే నివేశితా
మాలిభిః కుసుమశస్త్రశాస్త్రవిత్
ఆనయ ద్వ్యవధిమా నివ ప్రియా
మఙ్కపాలివలయేన సన్నిధిమ్. 37

ప.వి. సన్నిధౌ- అపి- నిజే-నివేశితామ్-ఆలిభిః- కుసుమశస్త్రశాస్త్రవిత్- ఆనయత్- వ్యవధిమాన్- ఇవ-ప్రియామ్-అఙ్కపాలివలయేన - సన్నిధిమ్.

అర్థము: కుసుమశస్త్రశాస్త్రవిత్; కుసుమశస్త్ర=కామునికి సంబంధించిన, శాస్త్ర= శాస్త్రమును, విత్=తెలిసిన నలమహారాజు, నిజే=తనదైన, సన్నిధౌ= సమీపమునందు, నివేశితామపి=స్థాపింపబడినదైనను, ప్రియాం=దమయంతిని, వ్యవధిమా నివ=దూరమందున్నవానివలె, అఙ్కపాలివలయేన; అఙ్కపాలి=పృష్ఠదేశమును స్పృశించుటచే నారంభింపబడిన నాలింగనమనెడి వలయాకారపు చుట్టడముతో, సన్నిధిం = తన సమీపమును, ఆనయత్=తెప్పించుకొనెను.

"ఆదౌ రతం బాహ్యమేవ ప్రయోజ్యం
తత్రాపి చాలిఙ్గన మేవ పూర్వమ్"

అనియు

"తథా సామీప్యగాం భీరుం నవోఢాం సన్నిధాపయేత్
విశ్వాసచ్ఛద్మనా గాఢాలిఙ్గనాత్ త్యాజయే ద్భయమ్"

అనియు కామశాస్త్రమున చెప్పినప్రకారము తొలుత బాహ్యరతిని చేయవలయును. అందులోను నాలింగనమును తొలుత గావింపవలయును. అప్పుడు భయపడుచున్న నవోఢయగు వధువును దగ్గఱకు చేర్చుకొని యామెకు నమ్మకము కల్గుటకై గాఢాలింగనము గావించుకొని భయమును తొలగింపవలయునని అర్థము.

సమాసములు :

కుసుమశస్త్రశాస్త్రవిత్ – కుసుమం శస్త్రం యస్య సః = కుసుమశస్త్రః, కుసుమశస్త్రస్య శాస్త్రం = కుసుమశస్త్రశాస్త్రం; కుసుమశస్త్రశాస్త్రం వేత్తీతి = కుసుమశస్త్ర శాస్త్రవిత్.

వ్యవధిమాన్; వ్యవధిః అస్య అస్తీతి = వ్యవధిమాన్.

అఙ్కపాలివలయేన; అఙ్కపాలి రితి వలయః = అఙ్కపాలివలయః, తేన = అఙ్కపాలివలయేన.

భావము :

కామశాస్త్రవేత్తయగు నలుడు, చెలికత్తెలు తనయొద్దకు చేర్చిన ప్రియురాలగు దమయంతిని, తాను దూరముగా నున్నట్లుగా భావించి ఆమెయొక్క కటిప్రదేశమును తాకుచు గావించెడి యాలింగనమునకై యంకపాలిచే, వలయాకారముగాఁ జుట్టి తనయొద్దకు తెప్పించుకొనెను. ॥37॥

శ్లో. ప్రాగచుమ్బ దలికే హ్రియా నతాం
తాం క్రమా ద్దరనతాం కపోలయోః,
తేన విశ్వసితమానసాం ఝటి
త్యాననే స పరిచుమ్బ్య సిష్మియే. 38

ప.వి. ప్రాక్-అచుమ్బత్ - అలికే-హ్రియా-నతాం-తాం-క్రమాత్-దరనతాం-కపోలయోః-తేన-విశ్వసితమానసాం-ఝటితి - ఆననే-సః-పరిచుమ్బ్య - సిష్మియే.

అర్థము: సః = ఆ నలుడు, హ్రియా = సిగ్గుచే, నతాం = ముఖమును వంచుకొనిన, తాం = ఆదమయంతిని, ప్రాక్ = మొదట, అలికే = నొసట, అచుమ్బత్ = ముద్దు పెట్టుకొనెను, అథ = పిదప, క్రమాత్ = క్రమముగా, దరనతాం; దర = కొద్దిగా, నతాం = వంగిన, అనగా పూర్వమువకంటె కొద్దిగా వంగిన యనగా కొంచెము తలను పైకెత్తిన, తాం = ఆమెను, కపోలయోః = కణతలయందు, అచుమ్బత్ = ముద్దుపెట్టుకొనెను. తేన = అటువంటి మృదువ్యవహారముచే, విశ్వసితమానసాం; విశ్వసిత = భయము తొలగిన, మానసాం = మనస్సు కల్గిన, తాం = ఆమెను, ఝటితి = శీఘ్రముగా, ఆననే = ముఖమునందు, పరిచుమ్బ్య = ముద్దిడుకొని, సిష్మియే = మందహాసము గావించెను. అధరచుంబనము వలని సంతోషముతో చిరునగవు గావించెనని అర్థము.

సమాసములు :

దరనతాం-దరం నతా = దరనతా, తాం = దరనతాం.
విశ్వసితమానసాం- విశ్వసితం మానసం యస్యాః సా = విశ్వసితమానసా, తాం = విశ్వసితమానసాం.

భావము :

ఆ నలుడు సిగ్గుచే తలను వంచుకొనిన ఆ దమయంతిని తొలుత నొసట ముద్దిడుకొనెను. అందువలన నామెకు కొద్దిగా భయము తగ్గినది. పిదప నామె తలను ముందువలె నధికముగా వంచక కొంచెము తగ్గించి వంచినది. అప్పుడు నలు డామెను కణతలయందు ముద్దు పెట్టుకొనెను. తర్వాత భయము పూర్తిగా తగ్గి ఆమెకు విశ్వాస మేర్పడగనే అతడామెను వెంటనే ముఖమున ముద్దిడుకొని అధరచుంబనము గావించి చిరునగవు గావించెను. అనగా ఈ విధముగా నలున కామెయెడ చనువు కల్గినదని యాశయము. ॥౩౭॥

శ్లో. లజ్జయా ప్రథమ మేత్య హృజ్కృతః
 సాధ్వసేన బలినాథ తర్జితః,
 కిఞ్చి దుచ్ఛ్వసిత ఏవ తద్ధృది
 న్యగ్బభూవ పునరర్భకః స్మరః.

ప. వి. లజ్జయా-ప్రథమమ్-ఏత్య-హూఙ్కృతః-సాధ్వసేన-బలినా-అథ-తర్జితః-కిం- చిత్-ఉచ్ఛ్వసితే-ఏవ- తద్ధృది- న్యగ్భభూవ- పునః- అర్భకః-స్మరః.

అర్థము :- అర్భకః=శైశవమందున్న అనగా ప్రారంభదశయందున్న. అనగా గడుసుతనమును వహించని, స్మరః=మన్మథుడు, తద్ధృది, తత్= ఆ దమయన్తియొక్క, హృది = హృదయమునందు, కిఞ్చిత్ = కొంచెము, ఉచ్ఛ్వసిత ఏవ=ముందు చెప్పిన చుమ్బనాదులచే విలసిల్ల గనే, ప్రథమం = మొదట, లజ్జయా= సిగ్గుతో, ఏత్య=వచ్చి, హుఙ్కృతః="హుం" అను ధ్వనితో నడ్డగింపబడినవాడై, అథ= పిదప, బలినా=దానికంటెను దృఢమైన, సాధ్వసేన = భయముచే, తర్జితః సన్=భయపెట్టఁబడినవాడై, పునః=మరల, న్యగ్భభూవ= అణగెను.

సమాసములు ;

తద్ధృది-తస్యాః హృత్=తద్ధృత్, తస్మిన్=తద్ధృది.

భావము :

బాల్యావస్థయందు, అనగా ప్రారంభదశయందు కాముడు ఆ దమయంతి యొక్క హృదయమున పూర్వోక్త చుమ్బనాదులచే కొంచెము విలసిల్లినవాడై, పిదప నామెకు లజ్జ కలుగుటచే నామె గావించిన నిషేధసూచకమగు హుంకార ధ్వనిచే వారింపబడినవాడై పిదప నధికమగు భయముచే బెదరింపఁబడిన వాడగుచు నణగిపోయెను. అనగా నలుడు గావించినట్టి యాలిఙ్గనాదులచే దమయంతి హృదయమునఁదు కొలదిగా కామ ముత్పన్నమైనది. కాని తొలుత సిగ్గుచే నది కొంచె మణగినది. పిదప నధికమగు భయముచే నది యధికముగా నణగి పోయినది. చిన్న బాలుడు తల్లి యొద్దకు వచ్చి, తొలుత యామె హుంకారము తోడను, తర్వాత నామె గట్టిగా బెదరించుటవలనను, గలిగిన భయముచే సంకోచము నొందును. అట్లే మన్మథుడును తొలుత దమయంతి హృదయమం

దేర్పడి శిశుదశయం దుండెను. తర్వాత నలుని యాలిఙ్గనాదులచే నామె హృదయ మందేర్పడిన యాశిశుప్రాయమందలి కాముడు సిగ్గుచేతను, మిక్కుటమగు భయము చేతను నణగిపోయెనని యాశయము. ॥౩౯॥

శ్లో. వల్లభస్య భుజయోః స్మరోత్సవే
దిత్సతోః ప్రసభ మఙ్కపాలికామ్,
ఏకక శ్చిర మరోధి బాలయా
తల్పయన్త్రణనిరన్తరాలయా. 40

ప. వి. వల్లభస్య-భుజయోః-స్మరోత్సవే-దిత్సతోః-ప్రసభం- అఙ్కపాలికామ్-ఏకకః-చిరమ్-అరోధి-బాలయా-తల్పయన్త్రణనిరన్తరాలయా.

అర్థము: స్మరోత్సవే = ఆ సురతోత్సవమునందు, అనగా సంభోగోత్సవము నందు, ప్రసభం=బలాత్కారముగా, అఙ్కపాలికాం=పూర్వము చెప్పబడినట్టి కౌగిలింపును, దిత్సతోః=ఈయగోరుచున్న, అనగా నాలింగనమునకు పూనిన, వల్లభస్య=ప్రియునియొక్క, భుజయోః = బాహువులయందు, ఏకకః=ఒకటియేయైన భుజము, తల్పయన్త్రణనిరన్తరాలయా, తల్ప=పడకను, యన్త్రణ=నిరోధించుటయందు, అనగా కట్టుకొనుటయందు, నిరన్తరాలయా = సందులేనిదిగా, అనగా గట్టిగా పడకను గట్టుకొని, బాలయా=బాలయైన దమయంతిచే, చిరం = చాల కాలము, అరోధి = అడ్డగింపబడినది. ఆ దమయంతి పడకనంటుకొని ప్రియుని యొక చేతిని రానీయక యుండినదని అర్థము. దమయంతి పాన్పుపై పరుండి యున్నప్పుడు, ఆమె వీపు గట్టిగా పడకనంటుకొని యుండుటవలన, ఆమె వీపునకు, పడకకు మధ్య సందు లేనందువలన నలుడు తన యొక్క చేతిని ఆ రెంటికి మధ్య జొనిపి యామెను కౌగిలించుకొనలేక పోయెనని యర్థము.

సమాసములు :

స్మరోత్సవే-స్మరస్య ఉత్సవః=స్మరోత్సవః, తస్మిన్ =స్మరోత్సవే.

తల్పయన్త్రణనిరన్తరాలయా-తల్పస్య యంత్రణం=తల్పయంత్రణం, తల్పయన్త్రణే నిరంతరః ఆలయః యస్యాః సా = తల్పయన్త్రణ నిరన్తరాలయా.

భావము :

సంభోగప్రారంభమునందు బలవంతముగా నంకపాలిక యనబడు నాలింగనమును, అనగా వీపును వలయాకారపు భుజములోనికి తెప్పించుకొని దగ్గఱకు లాగుకొని చేసెడి కౌగలింపును చేయబూనిన నలుని భుజములలో ఒక భుజమును దమయంతి గట్టిగా తన వీపుచే పడక కదిమి పెట్టుకొని పరుండుట వలన తన వీపునకు పడకకు మధ్య సందు లేనందువలన వాని మధ్య జొనుపుటకు నవకాశము లేకుండునట్లు చేసినదని యాశయము. ॥40॥

శ్లో. హారసాధిమవిలోకనే మృషా
కౌతుకం కిమపి నాటయ న్నయమ్,
కణ్ఠమూల మదసీయ మస్పృశత్
పాణినోపకుచధావినా ధవః. 41

ప. వి. హారసాధిమవిలోకనే-మృషాకౌతుకం-కిమ్-అపి - నాటయన్ - అయం-కణ్ఠమూలమ్-అదసీయమ్-అస్పృశత్-పాణినా-ఉపకుచధావినా-ధవః.

అర్థము: ధవః=భర్తయైన, అయం=ఈ నలుడు, హారసాధిమవిలోకనే, హార = ముత్తెపుహారముయొక్క, సాధిమ=అధికమైన శ్రేష్ఠత్వమును, విలోకనే=చూచుటయందు, అనగా పరీక్షయందు, కిమపి = ఏదియో యొక, మృషా=అసత్యపు, కౌతుకం=కుతూహలమును, నాటయన్= నటించుచు. ఉపకుచధావినా, ఉపకుచ=స్తనసమీపమునకు, ధావినా= శీఘ్రముగాబోవునట్టి, పాణినా = హస్తముచే, అదసీయం = ఈ దమయంతికి సంబంధించిన, కణ్ఠమూలం=కణ్ఠము యొక్క దిగువ భాగమును అనగా త్రొమ్మును, అస్పృశత్=తాకెను,

సమాసములు:

హారసాధిమవిలోకనే- అతిశయేన సాధుతా = సాధిమా. హారస్య సాధిమా=హారసాధిమా, హారసాధిమ్నః విలోకనం=హారసాధిమ విలోకనం, తస్మిన్=హారసాధిమవిలోకనే,

కణ్ఠమూలం- కణ్ఠస్య మూలం=కణ్ఠమూలం, తత్=కణ్ఠమూలం.

అదసీయం- అముష్యాః ఇదం=అదసీయం, తత్=అదసీయం.

ఉపకుచధావినా- కుచయోః సమీపం=ఉపకుచం, ఉపకుచం ధావతీతి=ఉపకుచధావీ, తేన=ఉపకుచధావినా.

భావము :

ప్రియుడైన నలుడు దమయంతి కణ్ఠమందలి ముత్తెపుహారముయొక్క శ్రేష్ఠత్వమును పరీక్షించుటకై యసత్యపు కుతూహలము నభినయించుచు, నామె యొక్క చనుదోయివైపునకు చేతిని పోనిచ్చుచు నామెయొక్క రొమ్మును దాకెను. అనగా నామె చనుదోయిని మర్దించుట ముఖ్యమైన కోరిక. కాని ఆ కోరికను నేరుగా ప్రదర్శింప సంకోచము వహించినవాడై యానలుడు ఆమెయొక్క కంఠహారమును పరీక్షించునెపమున నామెయొక్క రొమ్ములను దాకుచు చనుదోయిని తనచేత బట్టెను.॥41॥

శ్లో. యత్ త్వయాఽస్మి సదసి స్రజాఽర్చిత
స్తన్మయాఽపి భవదర్హణాఽర్హతి,
ఇత్యుదీర్య నిజహార మర్పయ
న్నస్పృశత్ స తదురోజకోరకౌ. 42

ప. వి. యత్- త్వయా- అస్మి- సదసి- స్రజా- అర్చితః-తత్-మయా-అపి- భవదర్హణా- అర్హతి- ఇతి- ఉదీర్య- నిజహారం- అర్పయన్ - అస్పృశత్- సః- తదురోజకోరకౌ.

అర్థము: హే ప్రియే !=ఓ ప్రియురాలా! యత్=ఎందువలన, త్వయా = నీచే, సదసి = స్వయంవరసభయందు, స్రజా=వరించుట కేర్పడిన పూలమాలచే, అఞ్చితః = పూజింపబడినవాడనుగా, అస్మి=అగుచు న్నానో, తత్=అందువలన, మయాఽపి = నాచేతను, భవదర్హణా; భవత్=నీయొక్క, అర్హణా=పూజ, అర్హతి=తగియున్నది; ఇతి= ఇట్లు, ఉదీర్య=చెప్పి, నిజహారం; నిజ=తనదైన, హారం=కంఠ భూషణమును, అర్పయన్=కంఠమునం దుంచుచు, సః=ఆనలుడు, తదురోజకోరకౌ; తత్=ఆదమయన్తియొక్క, ఉరోజ=స్తనములనెడి, కోరకౌ=మొగ్గలను, అస్పృశత్=తాకెను.

సమాసములు :

భవదర్హణా-భవత్యాః అర్హణా=భవదర్హణా,
నిజహారం-నిజశ్చాసౌ హారశ్చ=నిజహారః, తం=నిజహారం,
తదురోజకోరకౌ - తస్యాః ఉరోజౌ = తదురోజౌ, తదురోజా వేవ కోరకౌ=తదురోజకోరకౌ.

భావము:

ఓ! ప్రేయసీ! నీవు స్వయంవరసభయందు పుష్పమాలచే నన్ను వరించి గౌరవించితివి. కాన నేను నిన్ను బూజించుట ఉచితమని చెప్పి తన కణ్ఠమందలి హార మామె కొసంగుచు నామె చనుదోయిని నలుడు స్పృశించెను. 42

శ్లో. నీవిసీమ్ని నిహితం సనిద్రయా
సుభ్రువో నిశి నిషిద్ధసంవిదః,
కల్పితం శయ మపాసయ న్నిజం
దోలనై ర్జనితబోధయాఽనయా. 43

ప.వి:- నీవిసీమ్ని-నిహితం-సః-నిద్రయా-సుభ్రువః - నిశి - నిషిద్ధసంవిదః - కల్పితం-శయం-అపాసయన్-నిజం-దోలనైః-జనితబోధయా-అనయా.

ప వి:-సః-ప్రియోరుయుగకఞ్చుకాంశుకే-న్యస్య-దృష్టిమ్-అథ-సిస్మియే-నృపః -ఆవవార-తత్-అథ-అమ్బరాఞ్చలైః-సా-నిరావృతిః-ఇవ-త్రపావృతా.

అర్థము: సః=ఆనలమహారాజు, ప్రియోరుయుగకఞ్చుకాంశుకే; ప్రియ=ప్రియురాలియొక్క, ఊరుయుగ=తొడలకు రెంటికిని, కఞ్చుక=కప్పునట్టి, అంశుకే=వలువయందు, దృష్టిం = నేత్రమును, న్యస్య = ఉంచి, సిస్మియే=నవ్వెను, పలుచని వలువనుండి లోపల తొడల రెంటియొక్క సౌందర్యమును చూచి యానందించెనని యర్థము. అథ=అట్లు చూచిన పిదప, సా=ఆదమయంతి, నిరావృతి రివ=ఆతొడలను రెంటిని కప్పెడి వలువలేనిదానినిగా భావించుకొని, త్రపావృతా = సిగ్గుతో కూడినదై, తత్=ఆతొడలను రెంటిని, అమ్బరాఞ్చలైః, అమ్బర=చీరయొక్క, అఞ్చలైః=కొనలచే, ఆవవార=కప్పినది, ఆతొడలు కప్పబడియున్నను, కప్పబడనివిగా భావించి కప్పినదని యర్థము.

సమాసములు :

ప్రియోరుయుగకఞ్చుకాంశుకే- ఊర్వోః యుగం = ఊరుయుగం, ప్రియాయాః ఊరుయుగం = ప్రియోరుయుగం, ప్రియోరుయుగస్య కంచుకః = ప్రియోరుయుగకంచుకః, ప్రియోరుయుగకంచుక ఏవ అంశుకం = ప్రియోరుయుగకంచుకాంశుకమ్, తస్మిన్ = ప్రియోరుయుగకఞ్చుకాంశుకే.

అమ్బరాఞ్చలైః- అమ్బరస్య అఞ్చలాః=అమ్బరాఞ్చలాః, తైః = అమ్బరాఞ్చలైః.

నిరావృతిః- నిర్గతా వృతిః యస్యాః స్సా నిరావృతిః.

త్రపావృతా-త్రపయా ఆవృతా=త్రపావృతా.

భావము :

ఆ నలుడు ప్రియురాలి తొడలకు రెంటికిని తొలగిన పలుచని వలువనుండి వాని సౌందర్యమును గాంచి యానందించెను. తర్వాత దమయంతి సిగ్గు చెందినదై,

తన తొడలకు రెంటికిని తొడుగున్నను లేనట్లు భావించి, తన కోకయొక్క యంచులచే వానిని గప్పుకొనినది. ॥44॥

శ్లో. బుద్ధిమాన్ వ్యధిత తాం క్రమా దయం
కిఞ్చి దిత్థ మపనీతసాధ్వసామ్,
కిఞ్చ తన్మనసి చిత్తజన్మనా
హ్రీ రనామి ధనుషా సమం మనాక్. 45

ప. వి. బుద్ధిమాన్-వ్యధిత - తాం-క్రమాత్- అయం-కిఞ్చిత్- ఇత్థం - అపనీత సాధ్వసాం- కిం - చ- తన్మనసి—చిత్తజన్మనా-హ్రీః -అనామి-ధనుషా-సమం—మనాక్.

అర్థము: బుద్ధిమాన్ = ఉపాయములను తెలిసిన, అయం = ఈ నలమహారాజు, తాం = ఆ ప్రియురాలిని, క్రమాత్ = క్రమముగా, ఇత్థం=చెప్పిన ప్రకారము, కించిత్=కొంచెము, అపనీతసాధ్వసాం, అపనీత = తొలగింపబడిన, సాధ్వసాం = భయముగలదానినిగా, వ్యధిత=చేసెను, కించ=మఱియు, చిత్తజన్మనా=మన్మథునిచేతను, తన్మనసి = ఆ దమయంతియొక్క మనస్సునందు, హ్రీః=సిగ్గు, ధనుషా సమం = వింటితోడ, మనాక్=కొంచెము, అనామి=తగ్గింపబడినది, పక్షాంతరమున వంచబడినది.

వి. సిగ్గుచే వంగుటకును, ధనుస్సు వంగుటకును కార్యకారణభావముండుట వలన ఆ రెంటిని ఏకకాలమందే సంభవించినవిగా వర్ణించుటవలన సహోక్త్యలంకారము.

సమాసములు :

బుద్ధిమాన్-బుద్ధిః అస్య అస్తీతి=బుద్ధిమాన్.
అపనీతసాధ్వసాం - అపనీతం సాధ్వసం యస్యాస్సా = అపనీత సాధ్వసా, తాం=అపనీతసాధ్వసాం,

తన్మనసి-తస్యాః మనః=తన్మనః, తస్మిన్=తన్మనసి.
చిత్తజన్మనా - చిత్తే జన్మ యస్య సః=చిత్తజన్మా, తేన=చిత్తజన్మనా.

భావము :

బుద్ధిమంతుడనగా ఉపాయశాలియగు నలుడు పైన చెప్పినట్లు, క్రమముగా దమయంతికి సిగ్గును కొలదిగా తొలగించెను. మఱియు, మన్మథుడు గూడ నా దమయంతి మనస్సునందలి సిగ్గును తన ధనుస్సుతోడ వంచెను. అనగా నా మన్మథుడు కూడ నామెయందు సిగ్గును తగ్గించెను. తన ధనుస్సును వంచుటచే ఆమెయందు కామమును వర్ధిల్లచేసెను. కాన నా దమయంతి పూర్వపు ముగ్ధత్వము నుండి మధ్యమనాయికాదశ నందుకొనినదని యాశయము. ॥45॥

శ్లో. సిష్మియే హసతి తేన న స్మ సా
ప్రీణితాఽపి పరిహాసభాషణైః,
స్వే హి దర్శయతి తే పరేణ కా
ఽనర్ఘ్యదన్త కురువిన్దమాలికే. 46

ప. వి. సిష్మియే- హసతి- తేన-న- స్మ సా-ప్రీణితా-అపి- పరిహాసభూషణైః స్వే- హి- దర్శయతి- తే - పరేణ-కా-అనర్ఘ్యదన్తకురువిన్దమాలికే.

అర్థము: సా=ఆ దమయంతి, తేన=ఆ నలునితో, పరిహాసభాషణైః=పరిహాస పూర్వకమగు సల్లాపములచే, ప్రీణితాఽపి=సంతోషము పొందింపబడిన దైనను, సిష్మియే=చిరునవ్వునే చేసినదిగాని, న హసతి స్మ=గట్టిగా నవ్వలేదు. ఇట్లు ఆమె గాంభీర్యమునే వహించియుండినది. చిరునగవులో దంతములు కానరావు. హసితమనెడి గట్టినవ్వు నందవి కనబడును. కాన నారెంటికిని భేదము. హి=ఏలయనగా, కా=ఎవ్వతె, అనగా నేసుందరి, స్వే = తనవైన, అనర్ఘ్యదన్తకురువిన్దమాలికే, అనర్ఘ్య = మిక్కిలి యందముగా యుండుటవలన అమూల్యములైన, దన్త=దన్తము లనెడి, కురువిన్ద=పద్మరాగముల యొక్క, మాలికే=పంక్తులను, ఇంకొకనితో, దర్శయతి=చూపును ? అనగా చూపదని అర్థము.

సమాసములు :

పరిహాసభూషణైః - పరిహాసగర్భాణి భూషణాని = పరిహాసభూషణాని, తైః = పరిహాసభూషణైః.
అనర్ఘ్యదన్తకురువిన్దమాలికే - న అర్ఘ్యాః = అనర్ఘ్యాః, అనర్ఘ్యాశ్చ తే దన్తాశ్చ = అనర్ఘ్యదన్తాః, అనర్ఘ్యదన్తా ఏవ కురువిన్దాః = అనర్ఘ్యదన్తకురువిన్దాః, అనర్ఘ్యదన్తకురువిన్దానాం మాలికే = అనర్ఘ్యదన్తకురువిన్దమాలికే, తే = అనర్ఘ్యదన్తకురువిన్దమాలికే.

భావము :

ఆ నలుడు దమయంతిని తన పరిహాసవచనములతో మిక్కిలి సంతోష పెట్టుచుండెను. అట్టి సమయములయందు ఆదమయంతి యామాటలను విని చిరు నగవు నవ్వినదేకాని గట్టిగా నవ్వలేదు. ఇట్లు ఆమె గాంభీర్యమును వహించి యుండినది. లోకమునందు ఏస్త్రీయు, అమూల్యములగు తన దంతములనెడి పద్మరాగములమాలలను రెంటిని, పైపళ్ళవరుసను క్రింది పల్లువరుసను పరు నకు చూపదుగదా! తాంబూలమును వాడుటచే దంతములు కొద్దిగా ఎఱ్ఱబారినవై పద్మరాగముతో పోలికను వహించియుండును. అట్టి దంతపంక్తిని గాననీయక ఆమె నలుని నర్మోక్తులను, చిరునగవును మాత్రమే చేయుచు గాంభీర్యమును వహించియుండినదని యాశయము. ॥46॥

శ్లో. వీక్ష్య భీమతనయా స్తనద్వయం
మగ్నహారమణిముద్రయాఽఙ్కితమ్,
సోఢకాన్తపరిరమ్భగాఢతా
సా త్వమాని సుముఖీ సఖీజనైః. 47

ప. వి. వీక్ష్య-భీమతనయా-స్తనద్వయం-మగ్నహారమణిముద్రయా-అఙ్కితం-సోఢకాన్తపరిరమ్భగాఢతా-సా-తు-అమాని-సుముఖీ-సఖీజనైః.

అర్థము:- సఖీజనైః = చెలికత్తెలచే, భీమతనయాస్తనద్వయం; భీమతనయా = దమయంతియొక్క, స్తనద్వయం = చనుదోయి, మగ్నహారమణి

ముద్రయా; మగ్న = నలుడు వక్షఃస్థలముచే గట్టిగా గౌగలించుటచే, లోనికి నొత్తుకొనిన, హారమణి = కంఠభూషణములయందలి రత్నముల యొక్క, ముద్రయా = చిహ్నముచే, అఙ్కితం = గుర్తింపబడినదానినిగా, వీక్ష్య = చూచి, సుముఖీ = అందమైనమొగముకల్గిన, సా = ఆదమయంతి, సోఢకాంతపరిరమ్భగాఢతా; సోఢ = సహింపశక్తికల్గిన, లేదా సహింప బడిన, కాంత = ప్రియునియొక్క, పరిరంభ = కౌగలింపుయొక్క, గాఢతా = దృఢత్వముకల్గినదిగా, సా = ఆమె, అమాని = తలంపబడినది.

సమాసములు :

భీమతనయాస్తనద్వయం - భీమస్య తనయా = భీమతనయా స్తనయోః ద్వయం = స్తనద్వయం, భీమతనయాయాః స్తనద్వయం = భీమతన యాస్తనద్వయం.

మగ్నహారమణిముద్రయా - హారాణాం మణయః = హారమణయః, మగ్నాశ్చ తే హారమణయశ్చ = మగ్నహారమణయః, మగ్నహారమణీనాం ముద్రా = మగ్నహారమణిముద్రా, తయా = మగ్నహారమణిముద్రయా.
సోఢకాంత పరిరమ్భగాఢతా - కాంతస్య పరిరమ్భః = కాంతపరిరమ్భః, కాంతపరిరమ్భస్య గాఢతా = కాంతపరిరమ్భగాఢతా, సోఢా కాంతపరిర మ్భగాఢతా యయా సా = సోఢకాంతపరిరంభగాఢతా.

భావము :

చెలికత్తెలు దమయంతిచనుదోయిని, నలుడు దృఢముగా కౌగలించుట వలన లోనికి నొత్తుకొనిపోయి హారమణుల చిహ్నములతో కూడినదానినిగా చూచి ఆదమయంతి ప్రియుని గాఢమగు కౌగలింపును సహించినదానినిగా భావించిరి. కాంతుని ధృఢాలింగనము లేనిచో చనుదోయిపై నట్టిచిహ్నము సంభవింప నవకాశము లేదని యాశయము. ॥47॥

శ్లో. యాచతే స్మ పరిధాపితాః సఖీః
సా స్వనీవినిబిడక్రియాం యథా,
అన్వమిన్వత తథా విహస్యతా
వృత్త మత్ర పతిపాణిచాపలమ్. 48

ప. వి. యాచతే-స్మ-పరిధాపితాః-సఖీః-సా - స్వనీవినిబిడక్రియాం - యథా - అన్వమిన్వత-తథా-విహస్య-తాః-వృత్తమ్-అత్ర-పతిపాణిచాపలమ్.

అర్థము: సా=ఆ దమయంతి, పరిధాపితాః=వస్త్రమును కట్టెడి, సఖీః= చెలికత్తెలను, యథా=ఎట్లు, స్వనీవినిబిడక్రియాం; స్వ = తనదైన, నీవి = కోకముడియొక్క, నిబిడక్రియాం = గట్టిపరచడమునుగూర్చి, యాచతే స్మ=కోరుచుండెనో!, తథా=ఆప్రకారమే, తాః=చెలికత్తెలు, విహస్య=నవ్వి, అత్ర=ఈ ముడియున్న ప్రదేశమునందు, పతిపాణిచాపలం; పతి=భర్తయొక్క, పాణిచాపలం=హస్తచాంచల్యము, అనగా కోకముడినీడ్చుట, వృత్తం=ఏర్పడినది, (ఇతి=అని) అన్వమిన్వత = ఊహించిరి. కానిచో నీవిధముగా ముడిని గట్టిగా వేయుడని ఆమె చెలికత్తెలను కోరుచే సంభవింపదు.

సమాసములు :

స్వనీవినిబిడక్రియాం-స్వస్యాః నీవిః=స్వనీవిః, స్వనీవేః నిబిడక్రియా= స్వనీవినిబిడక్రియా, తాం స్వనీవినిబిడక్రియాం.
పతిపాణిచాపలం- పత్యుః పాణిః = పతిపాణిః, చపలస్య కర్మ = చాపలం, పతిపాణౌ చాపలం=పతిపాణిచాపలం.

భావము :

ఆ దమయంతి తనకు వస్త్రధారిణులైన చెలికత్తెలను చూచి, వారిని తన చీరముడిని గట్టిగా వేయుమని ప్రార్థించినది. అప్పుడు వా రా మాటను విని

నవ్వినవారై, ఈ ముడియున్నచోటనే భర్త లాగుట మున్నగు హస్తచాపల్యము జరిగియుండును. అట్లు కానిచో నామె యాముడిని గట్టిగా వేయుదని కోరదని యూహించిరి. ॥48॥

శ్లో. కుర్వతీ నిచులితం హ్రియా కియత్
సౌహృదాత్ వివృతసౌరభం కియత్,
కుడ్మలోన్మిషితసూనసేవినీం
పద్మినీం జయతి సా స్మ పద్మినీ. 49

ప. వి. కుర్వతీ-నిచులితం-హ్రియా-కియత్ - సౌహృదాత్ - వివృతసౌరభం - కియత్-కుడ్మలోన్మిషితసూనసేవినీం-పద్మినీం-జయతి-సా-స్మ-పద్మినీ.

అర్థము: పద్మినీ=పద్మినియను జాతియం దుద్భవించిన, సా=ఆ దమయంతి, కియత్=కొంచెము, రాత్రియందు జరిగిన సంగతిని, హ్రియా = సిగ్గుచే, నిచులితం = చెలికత్తెలయెరుటకూడ కప్పిపుచ్చబడినదిగను, కియత్=కొంచెము, సౌహృదాత్ = చెలిమివలన, వివృతసౌరభం; వివృత=వెల్లడింపబడిన, సౌరభం=మనోజ్ఞత్వము, (పుష్పపక్షమున) పరిమళము కల్గినదిగను, కుర్వతీ = చేయుచున్నదై, కుడ్మలోన్మిషిత సూనసేవినీం; కుడ్మల = మొగ్గలను, ఉన్మిషితసూన = వికసించిన పూలను, సేవినీం=సేవించు, పద్మినీం=తామరపూదీగెను, జయతి స్మ=జయించుచుండినది.

సమాసములు :

సౌహృదాత్-సుహృదః భావః=సౌహృదం, తస్మాత్=సౌహృదాత్. వివృతసౌరభం-సురభిణః భావః=సౌరభం, వివృతం సౌరభం యస్య తత్=వివృతసౌరభం.
కుడ్మలోన్మిషితసూనసేవినీం-ఉన్మిషితాని చ సూనాని చ=ఉన్మిషిత సూనాని, కుడ్మలాని చ ఉన్మిషితసూనాని చ=కుడ్మలోన్మిషితసూనాని, కుడ్మలోన్మిషితసూనాని సేవతే ఇతి = కుడ్మలోన్మిషితసూనసేవినీ, తాం = కుడ్మలోన్మిషిత సూనసేవినీం.

భావము :

పద్మిని యను నుత్తమస్త్రీజాతికి చెందిన యా దమయంతి రాత్రియందు జరిగిన విషయములలో కొంత చెలికత్తెకు సైతము చెప్పక దాచుకొనుచును, కొంత దాని మనోజ్ఞత్వమును (పరిమళమును) వెల్లడిపఱచుచు, మొగ్గలతోడను, వికసిత పుష్పములతోడను కూడిన కమలిని ననగా తామరతీగెను జయించు చుండినది. ఆమె దాచిన విషయములు పద్మముకుళములతోడను, ఆమె వివరించిన విషయములు వికసించిన పద్మములతోడను సమానములై యామెయొక్క పద్మినీత్వమును సార్థకము గావించినవి. పద్మిని యైనందువలననే ఆమె పద్మముల యందలి పరిమళమునుకూడ వెదజల్లినదని యాశయము.॥49॥

శ్లో. నాఽవిలోక్య నల మాసితుం స్మరో
హ్రీ ర్న వీక్షితు మదా న్మృగీదృశః,
తద్దృశః పతిదిశాఽ చలన్నథ
వ్రీడితాః సమకుచన్ ముహుః పథః. 50

ప.వి. న- అవిలోక్య - నలం - ఆసితుం-స్మరః-హ్రీః-న-వీక్షితుం - అదాత్-మృగీదృశః-తద్దృశః-పతిదిశా-అచలన్ -అథ - వ్రీడితాః-సమకుచన్-ముహుః-పథః.

అర్థము: స్మరః=మన్మథుడు, మృగీదృశః = లేడిగంటియగు దమయంతి యొక్క సంబంధమున, నలం=నలుని, అవిలోక్య = చూడక, ఆసితుం=ఉండుటకు, న అదాత్ = అవకాశ మొసంగలేదు. హ్రీః= సిగ్గు, వీక్షితుం = చూచుటకు, న అదాత్ = అవకాశ మొసంగలేదు. (కావుననే), తద్దృశః=ఆ దమయంతియొక్క చూపులు, పతిదిశా= భర్తవంకకే, ముహుః=పలుమారులు, అచలన్=వెడలినవి. అథ= పిదపనే, వ్రీడితాః=సిగ్గును పొందినవై, పథః=ఆ మార్గమునుండి, సమకుచన్=సంకోచము నొందినవి.

సమాసములు :

మృగీదృశః - మృగ్యాః దృశౌ ఇవ దృశౌ యస్యాః సా = మృగీదృక్, తస్యాః = మృగీదృశః.

భావము :

మన్మథుడు నలుని చూడక యొకక్షణము కూడ దమయంతి యుండుట కవకాశ మొసంగలేదు. కాని యామెయం దేర్పడిన లజ్జ యామె అతనిని చూడనీయలేదు. కావుననే దమయంతియొక్క చూపులు పతియున్న వంకకే పలుమారులు పరుగులిడినవి. కాని లజ్జవలన, త్రోవనడుమనే మఱలి పోయినవి. అనగా కామము, లజ్జయు, సమానబలము కల్గియుండుటవలన, దమయంతియందు లజ్జా కామము లనబడు భావముల సంధి వర్ణితము. ॥50॥

శ్లో. నాఽనయా పతి రనాయి నేత్రయో
ర్లక్ష్యతామపి పరోక్షతామపి,
వీక్ష్యతే స ఖలు యద్విలోకనే
తత్ర తత్ర నయనే దదానయా. 51

ప. వి. న-అనయా-పతిః-అనాయి-నేత్రయోః-లక్ష్యతామ్-అపి - పరోక్షతామ్-అపి-వీక్ష్యతే-సః-ఖలు-యద్విలోకనే-తత్ర-తత్ర-నయనే-దదానయా.

అర్థము: అనయా = ఈ దమయంతిచే, పతిః = భర్తయగు నలమహారాజు, నేత్రయోః = కన్నులకు, లక్ష్యతామపి = విషయముగా నుండుటను, న అనాయి = (సిగ్గువలన) పొందింపబడలేదు, తథా = అట్లే, పరోక్షతామపి = కన్నులకు కానరాక యుండుటను, న అనాయి = అనురాగమువలన పొందింపబడలేదు, యత్ = ఏలయనగా, విలోకనే = దర్శనము నిమిత్తమైనప్పుడు, తత్ర తత్ర = ఆయా విషయములయందు, ననగా నద్దము మున్నగు వానియందు, నయనే = నేత్రములను, దదానయా = ఇచ్చుచున్న, తయా = ఆ దమయంతిచే, సః = ఆ నలుడు, వీక్ష్యతే స్మ

ఖలు=ప్రతిబింబ రూపముగా చూడబడుచుండెను. అనగా నలుడు నేరుగా చూడబడక పోయినను, ప్రతిబింబరూపముగా తప్పనిసరిగా చూడబడు చునే యుండెను అని అర్థము.

సమాసములు :

పరోక్షతాం- అక్ష్ణః పరస్తాత్=పరోక్షం; పరోక్షస్య భావః=పరోక్షతా, తాం=పరోక్షతాం.

యద్విలోకనే-యస్య విలోకనం=యద్విలోకనం, తస్మిన్ = యద్వి లోకనే.

భావము :

ఆ దమయంతి భర్తయగు నలుని సిగ్గువలన కన్నులెత్తి చూడలేక పోయినది. అట్లే యాతనిని చూడకయు నుండుట లేదు. ఏలయనగా, నితనిని చూచుటకు అద్దము మున్నగు వానిపై నామె దృష్టినిఁ బఱచుచు ప్రతిబింబాదిరూపములో నాతనిని చూచుచుండినది. ॥51॥

శ్లో. వాసరే విరహనిస్సహా నిశాం
కాన్తయోగసమయం సమైహత,
సా హ్రియా నిశి పున ర్దినోదయం
వాఞ్ఛతి స్మ పతికేలిలజ్జితా. 52

ప. వి. వాసరే-విరహనిస్సహా-నిశాం-కాన్తయోగసమయం - సమైహత - సా - హ్రియా-నిశి-పునః-దినోదయం-వాఞ్ఛతి-స్మ-పతికేలిలజ్జితా.

అర్థము: సా=ఆ దమయంతి, వాసరే=పగటిపూట, విరహనిస్సహా, విరహ=వియోగమునందు, నిస్సహా=ఓర్వలేనిదై, నిశాం = ప్రియునితో కలియుట కనుకూలమైన రాత్రి కాలమును, సమైహత = కోరినది, నిశి పునః=రాత్రియందు, పతికేలిలజ్జితా, పతి=భర్తయొక్క, కేలి=

మన్మథ క్రీడయందు, లజ్జితా=సిగ్గు నొందినదై, హ్రియా=స్వాభావికమగు సిగ్గుచే, దినోదయం=పగటియొక్క ఆవిర్భావమును, వాఞ్ఛతిస్మ=కోరుచుండినది. నూతన వివాహము నొందిన వధువుల మనోవృత్తి విచిత్రమని యర్థము.

సమాసములు :

విరహనిస్సహా- విరహస్య నిస్సహా = విరహనిస్సహా, కాన్తయోగసమయం, కాన్తస్య యోగః=కాన్తయోగః, కాన్తయోగస్య సమయః=కాన్తయోగసమయః, తం=కాన్తయోగసమయం.

దినోదయం - దినస్య ఉదయః=దినోదయః, తం=దినోదయం.

పతికేలిలజ్జితా - పత్యుః కేలిః=పతికేలిః, పతికేల్యా లజ్జితా=పతికేలిలజ్జితా.

భావము :

ఆ దమయంతి పగటపూట విరహము నోర్వజాలకపోయినదై రాత్రిసమయము రావలయునని కోరినది. రాత్రియందు భర్తయొక్క మన్మథక్రీడయందు సిగ్గుపడినదై సహజమగు సిగ్గుచే ప్రొద్దుపొడుచుటకై కోరుచుండినది. నూతన వివాహము నొందిన వధువుల మనోవృత్తి విచిత్రమైనది. ॥52॥

శ్లో. తత్కరోమి పర మభ్యుపైషి య
న్మా హ్రియం వ్రజ భయం పరిత్యజ,
అలివర్గ ఇవ తేఽహ మిత్యమూం
శశ్వ దాశ్వసన మూచివాన్ నలః. 53

ప. వి. తత్-కరోమి-పరమ్-అభ్యుపైషి-యత్-మా-హ్రియం-వ్రజ-భయం-పరిత్యజ-అలివర్గః-ఇహ-తే-అహమ్-ఇతి-అమూం - శశ్వత్-ఆశ్వసనమ్ - ఊచివాన్-నలః,

అర్థము:- హే! ప్రియే!=ఓ ప్రియురాలా!, యత్=ఎందువలన, (చుమ్బనాదిషు = ముద్దు పెట్టుకొనుట మున్నగువానియందు) యత్కిఞ్చిత్ = ఏదియో కొంచెము, అభ్యుపైషి=అంగీకరించుచున్నావు, పరం=కేవలము, తత్=దానినే, కరోమి=చేయుదును, కాని నీకభిమతము కానిదానిని, చేయను, (కావుననే) హ్రియం=లజ్జను, మా వ్రజ=పొందకుము, భయం=భయమును, పరిత్యజ = వదలిపెట్టుము, అహం=నేను, తే=నీకు, ఆలివర్గః ఇవ=చెలికత్తెలవర్గమువలె, నమ్మదగినవాడను ఇతి=అని ఇట్లు, నలః=నలుడు, శశ్వత్=పలుమాఱులు, ఆశ్వసనం=ఓదార్పును, ఊచివాన్=చెప్పెను.

సమాసములు :

ఆలివర్గః-ఆలినాం వర్గః=ఆలివర్గః.

భావము :

ఓ ప్రియురాలా! చుంబనము మన్నగు విషయములయందు నీవు ఎంత వఱకు అంగీకరింతువో, అంతవఱకే నేను చేయగలను. కాని నీకిష్టము కానిదాని నెంతమాత్రము చేయజాలను. కావుననే, లజ్జ పడకుము. భయమును వదలి పెట్టుము. నేను నీ చెలికత్తెలవలె విశ్వాస పాత్రుడను. ఇట్లు నలుడు దమయంతిని ఓదార్చెను. ॥౫౩॥

శ్లో. యేన తన్మదనవహ్నినా స్థితం
హ్రీమహౌషధి నిరుద్ధశక్తినా,
సిద్ధిమద్భి రుదతేజి తైః పునః
స ప్రియః ప్రియవచోభిమన్త్రితైః. 54

ప. వి. యేన- తత్- మదనవహ్నినా- స్థితం- హ్రీమహౌషధినిరుద్ధశక్తినా- సిద్ధిమద్భిః-ఉదతేజి-తైః-పునః-సః-ప్రియః-ప్రియవచోఽభిమన్త్రితైః.

అర్థము :-యేన = ఏ, తన్మదనవహ్నినా-తత్ = ఆ దమయన్తియొక్క, మదన వహ్నినా, మదన=కామము వలని, వహ్నినా = అగ్నిచే, హ్రీమహౌషధినిరుద్ధశక్తినా, హ్రీ = సిగ్గనెడి, మహౌషధి = గొప్ప మూలికచే, నిరుద్ధ=అడ్డగింపబడిన, శక్తినా=శక్తి కలిగినదిగా, స్థితం= ఉండబడుట (జరిగినది), సః=ఆ మదనాగ్ని, సిద్ధిమద్భిః=సఫలత్వ మును కల్గించెడి శక్తితో కూడిన, తైః=పూర్వోక్తములైన, ప్రియప్రియ వచోభిమన్త్రైః, ప్రియ=ప్రియునియొక్క, ప్రియ వచః=ప్రియము లగు మాటలనెడి, మంత్రైః=మంత్ర ప్రయోగములచే, ఉదతేజి=ఉత్తే జము పొందింపబడినది.

సమాసములు :

తన్మదనవహ్నినా-మదనస్య వహ్నిః=మదనవహ్నిః, తస్యాః మదన వహ్నిః=తన్మదనవహ్నిః, తేన=తన్మదనవహ్నినా.

హ్రీమహౌషధినిరుద్ధశక్తినా-మహతీ చ సా ఓషధిశ్చ=మహౌషధిః, హ్రీః ఏవ మహౌషధిః=హ్రీమహౌషధిః, హ్రీమహౌషధ్యా నిరుద్ధా శక్తిః యస్య సః=హ్రీమహౌషధి నిరుద్ధశక్తిః, తేన=హ్రీమహౌషధి నిరుద్ధ శక్తినా.

ప్రియప్రియవచోభి మన్త్రైః-ప్రియాణి చ తాని వచాంసి చ= ప్రియవచాంసి, ప్రియస్య ప్రియవచాంసి = ప్రియప్రియవచాంసి, ప్రియప్రియ వచాంస్యేవ అభిమన్త్రాణి=ప్రియవచోఽభిమన్త్రాణి, తైః=ప్రియప్రియవచోభిమన్త్రైః.

భావము :

ఆ దమయంతియందలి మన్మథాగ్ని, సిగ్గనెడి గొప్ప మూలికచే శక్తి నిరోధము కల్గియున్నది. కాని ఆ మదనాగ్ని ప్రియుడైన నలునియొక్క ప్రేమతో కూడిన మాటలనెడి సఫలములగు మంత్రప్రయోగములచే మఱల నుద్దీపింపబడినది. అనగా లజ్జచే బయటపడని దమయంతియొక్క కామము నలుని ప్రియవచనములచే ప్రబలమగుచుండినదని యాశయము. ॥54॥

భావము :

ఆ దమయంతి ప్రియుడగు నలుడు తన జొమ్ముపై నుంచిన హస్తమును నెట్టివైచి, తన రెండు భుజములచేతను తన స్తనములను గట్టిగా కప్పివైచెను. అట్లు గప్పుటవలన తెలియున దేమనగా, నా దమయంతి సిగ్గుచే వెలుపలనున్న నలుని వదలి, హృదయమందున్న వానిని, కౌగలించుకొనెనో యన్నట్లుండెను. హృదయమందున్న వానిని కౌగలించుకొనినచో ఇతరులు చూడజాలరు కాన లజ్జ కలుగదని యెంచి వానిని గట్టిగా కౌగలించుకొనెనో యన్నట్లుండెను. ॥55॥

శ్లో. అన్యదస్మి భవతీం న యాచితా
వారమేక మధరం ధయామి తే,
ఇత్యసిస్వద దుపాంశు కాకువాక్
సోపమర్దహఠవృత్తిరేవ తమ్. 56

ప. వి. అన్యత్-అస్మి-భవతీం-న-యాచితా-వామ్-ఏకం-మధురం-ధయామి - తే-ఇతి-అసిస్వదత్-ఉపాంశు-కాకువాక్-సోపమర్దహఠవృత్తిః-ఏవ-తమ్.

అర్థము: హే ప్రియే!=ఓ ప్రియురాలా!, భవతీం=నిన్ను, అన్యత్= వేఱొక దానిని, యాచితా=యాచించువాడనుగా, నాఽస్మి=కాఁజాలను, (కిన్తు= కాని) వారమేకం=ఒక తడవమాత్రము, తే=నీయొక్క, అధరం=పెద విని, ధయామి=పానము చేయుదును, ఇతి=ఇట్లు, ఉపాంశు=రహస్యము నందు, కాకువాక్, కాకు=అనునయముతో కూడిన, వాక్ = మాటలు గలవాడై, సోపమర్దహఠవృత్తిః= స్తనమర్దనమునందు నామె కోరక పోయినను బలాత్కారముతో నేర్పడిన ప్రవృత్తికలవాడై, అసిస్వదత్= పానము గావించెను.

సమాసములు :

కాకువాక్-కాకుః వాక్ యస్య సః=కాకువాక్.

సోపమర్దహతవృత్తిః- హతేన వృత్తిః=హతవృత్తిః, ఉపమర్దే హత వృత్తిః = ఉపమర్దహతవృత్తిః, ఉపమర్దహతవృత్త్యా సహ వర్తత ఇతి=సోపమర్దహతవృత్తిః.

భావము :

ఓ ప్రియురాలా! నేను నిన్ను తప్ప, మఱియొక వస్తువును దేనినికూడ యాచింపను. ఒక్కమాఱు నీపెదవిని మాత్రము పానము చేయుదును. అని రహస్యముగా ననునయవచనములు చెప్పుచు నామె కోరకపోయినను బలాత్కారముగా నామెయొక్క స్తనములను మర్దించి యధరపానము చేసెను. ॥56॥

శ్లో. పీతతావక ముఖాసవోఽధునా
భృత్య ఏష నిజకృత్య మర్హతి,
తత్కరోమి భవదూరు మిత్యసౌ
తత్ర సన్న్యధిత పాణిపల్లవమ్ ॥ప్రక్షిప్తము॥

ప. వి.- పీతతావకముఖాసవః-అధునా - భృత్యః-ఏషః- నిజకృత్యమ్- అర్హతి-తత్-కరోమి-భవదూరుమ్-ఇతి-అసౌ-తత్ర-సన్న్యధిత-పాణిపల్లవమ్.

అర్థము: హే భైమి=ఓ దమయంతీ! ఏషః = ఈ నేననెడి, భృత్యః= దాసుడు, పీతతావకముఖాసవః; పీత=పానము చేయఁబడిన, తావక= నీదైన, ముఖ=నోటియందలి, ఆసవః=మద్యముకలవాడై, అధునా = ఇప్పుడు, నిజకృత్యం=తనకర్తవ్యమైన, పాదములు పట్టుట మున్నగు కార్యమునకు, అర్హతి=తగినవాడై యున్నాడు. తత్ = అందువలన, భవదూరుం=గృహమునందును, ఉద్యానమునందును పూవులుకోయుట వలన అలసినట్టి నీ తొడలను, కరోమి=పట్టెదను, ఇతి=అని, తత్ర= ఆమెయొక్క తొడలయందు, పాణిపల్లవం = చిగురుతో సమానమగు హస్తమును, సన్న్యధిత=చక్కగానుంచెను.

సమాసములు :

పీతతావకముఖాసవః- తవ ఇదం=తావకం, తావకం చ తత్ ముఖం చ=తావకముఖం, తావకముఖే ఆసవః = తావకముఖాసవః, పీతః తావకముఖాసవః యేన సః=పీతతావకముఖాసవః.

నిజకృత్యం- నిజం చ తత్ కృత్యం చ=నిజకృత్యం.

భవదూరుం- భవత్యాః ఊరుః=భవదూరుః, తం=భవదూరుం.

పాణిపల్లవమ్- పాణిః పల్లవ ఇవ=పాణిపల్లవః, తం=పాణిపల్లవమ్.

భావము :

ఓ దమయంతీ! నేను అనెడి దాసుడు నీనోటియందలి మద్యమును పానముచేసినవాడనై యిప్పుడు తన కర్తవ్యమైన నీపాదసంవాహనరూపమగు భృత్యకార్యమును చేయుటకు తగినవాడను. కావున గృహమందు పనులచేతను, ఉద్యానమందు పూలుకోయుట మున్నగువానిచేతను నలసిన నీతొడలను బట్టెదను. ఇంకొక భృత్యుడుకూడ నట్లే ముఖోచ్ఛిష్టమును సేవించి పాద సంవాహనము చేయుట సహజమే కదా!

(ఇది ప్రక్షేపము. ప్రకాశవ్యాఖ్యననుసరించి వ్యాఖ్యాతము)

శ్లో. చుమ్బనాదిషు బభూవ నామ కిం
తద్వృథా భయ మిహాఽపి మా కృథాః,
ఆలపన్నితి తదీయ మాదిమం
స వ్యధత్త రసనావలివ్యయమ్. 57

ప. వి. చుమ్బనాదిషు-బభూవ-నామ-కిం-తత్-వృథా-భయమ్-ఇహ-అపి-మా-కృథాః-ఆలపన్-ఇతి-తదీయమ్-ఆదిమం - సః - వ్యధత్త - రసనావలివ్యయమ్.

అర్థము :- హే ప్రియే! = ఓ ప్రియురాలా, చుమ్బనాదిషు = అధరపానము మున్నగునవి, (కృతేషు=చేయబడినను) తే=నీకు, కిం నామ= ఏల

యనిష్టము, బభూవ=కల్గినది, (ఏమియు కలుగలేదు) తత్=అందు వలన, ఇహ అపి=చేయబోవు సురతమందును, వృథా=వ్యర్థముగా, భయం=భయమును, మా కృథాః = చేయకుము, ఇతి= ఇట్లు, ఆలపన్=చెప్పుచునే, సః= ఆ నలుడు, తదీయం = దమయంతికి సంబంధించిన, ఆదిమం=మొదటిదైన, రసనావలివ్యయం, రసనా= మొలనూలియొక్క, ఆవలి=సరముల వరుసను, వ్యయం=విప్పుటను, వ్యధత్త=చేసెను.

సమాసములు :

చుంబనాదిషు- చుమ్బనం ఆదిః యేషాం తే చుమ్బనాదయః. తేషు= చుమ్బనాదిషు

తదీయం - తస్యాః అయం=తదీయః, తం తదీయం.

రసనావలివ్యయం-రసనాయా ఆవలిః=రసనావలిః, రసనావలేః వ్యయః =రసనావలివ్యయః, తం=రసనావలివ్యయం.

భావము :

ఓ! ప్రియులారా! అధరపానము మున్నగుపనులయందు నీకేమి యనిష్టము వాటిల్లినది. అనగా నేమియు వాటిల్లలేదు. అనగా చేయబోవు సంభోగమునందును నీకెట్టి యనిష్టము వాటిల్లదు. కాన వ్యర్థముగా భయపడవలదు. అని చెప్పుచునే యా నలుడు రమించుటకై యాదమయంతియొక్క మొలనూలుపేటలను విప్పెను. ॥57॥

శ్లో. అస్తివామ్యభర మస్తికౌతుకం
సాఽస్తిఘర్మజల మస్తివేపథు,
అస్తిభీతిరత మస్తివాంఛితం
ప్రాప దస్తిసుఖ మస్తిపీడనమ్. 58

ప. వి. అస్తివామ్యభరమ్-అస్తికౌతుకం-సా- అస్తిఘర్మజలమ్ - అస్తివేపథు- అస్తిభీతి-రతమ్-అస్తివాఞ్ఛితం- ప్రాపత్- అస్తిసుఖమ్- అస్తిపీడనమ్.

వలన నానందముతో కూడినదై నఖక్షతదంతక్షతాదులతో నేర్పడిన బాధ ననుభ వించినది. ఇట్టి కామ్యభారకౌతుకాదులతో కూడిన సురత సంభోగము నామె యనుభవించినది. ॥౫౮॥

శ్లో. హ్రీ స్తవేయ ముచితైవ యన్నవ
స్తావకే మనసి మత్సమాగమః,
తత్తు నిస్త్రప మజస్రసఙ్గమాత్
వ్రీడ మావహతి మామకం మనః. 59

ప. వి. హ్రీః-తవ-ఇయమ్-ఉచితా-ఏవ-యత్-నవః-తావకే - మనసి-మత్సమా గమః-తత్-తు-నిస్త్రపం-అజస్రసఙ్గమాత్-వ్రీడమ్-ఆవహతి-మామకం-మనః.

అర్థము: హే ప్రియే = ఓ ప్రియురాలా, యత్ = ఎందువలన, తావకే = నీదైన, మనసి = మనస్సునందు, మత్సమాగమః = నా కలయిక, నవః=నూతనమో, తత్=అందువలన, తవ=నీకు, ఇయం = ఈ, హ్రీః=సిగ్గు, ఉచితైవ=తగినదే, తు = కాని, అజస్రసఙ్గమాత్ = ఇంతకాలము నిరంతరము మనస్సుతో కలయిక యుండుటవలన, నిస్త్రపం=సిగ్గులేని, మామకం=నాదైన, మనః=మనస్సుకూడ, వ్రీడం = లజ్జను, ఆవహతి = పొందుచున్నది. నీతోడ బాహ్యమైన కలయిక ఏర్పడుటవలన సిగ్గు నొందుచున్నదని యర్థము.

సమాసములు :

తావకే-తవ ఇదం=తావకం, తస్మిన్ =తావకే.

మత్సమాగమః-మమ సమాగమః=మత్సమాగమః.

నిస్త్రపం-నిర్గతా త్రపా యస్మాత్ తత్=నిస్త్రపం.

అజస్రసఙ్గమాత్ - అజస్రం సఙ్గమః=అజస్రసఙ్గమః, తస్మాత్ = అజస్రసఙ్గమాత్.

భావము :

ఓ ప్రియురాలా! నీమనస్సునందు నాకలయిక క్రొత్తది కాన నీకు సిగ్గును కలిగించుచున్నది. ఇది తగినదే. కాని నిరంతరము ఇంతకాలము మనస్సుతో నీకలయిక యుండుటవలన క్రొత్తదనము లేకపోవుటచే నామనస్సుకు సిగ్గు గలుగక యుండినది. కాని అది ఆంతరంగికమైన కలయిక. ప్రకృతము మనకేర్పడిన కలయిక బాహ్యమును, నూతనమునై యున్నది. కాన ఇది లజ్జను కల్గించు చున్నది. ॥59॥

శ్లో, ఇత్యుపాలభత సమ్భుజిక్రియా-
రమ్భవిఘ్నఘనలజ్జితైర్జితామ్,
తాం తథా స చతురో న సా యథా
త్రప్తుమేవ త మను త్రపా మయాత్. 60

ప వి. ఇతి- ఉపాలభత- సమ్భుజిక్రియారంభవిఘ్నఘనలజ్జితైః- జితాం- తాం- తథా-సః- చతురః-న- సా-యథా- త్రప్తుం-ఏవ-తం-అను- త్రపాం- అయాత్.

అర్థము:- సమ్భుజిక్రియారంభవిఘ్నఘనలజ్జితైః; సంభుజిక్రియా = సంభోగ క్రియాయొక్క, ఆరంభ = ప్రారంభమునకు, విఘ్న = ప్రతిబంధకములైన, ఘనః జ్జితైః = గాఢములైనలజ్జలచే, జితాం = జయింపబడిన, తాం = ఆ ప్రియురాలిని, చతురః = పరిహాసమందు నిపుణుడగు, సః = ఆ నలుడు, తథా = ఆవిధముగా, ఉపాలభత = నిందించెను. యథా = ఏవిధముగా, సా = ఆ ప్రియురాలు, తమను = నలు నుద్దేశించి, త్రప్తుమేవ = సిగ్గు చెందుటకే, త్రపాం = లజ్జను, అయాత్ = పొందినది, అనగా సిగ్గు చెందుటకే సిగ్గు పడినది. అనగా నలుడు పైవిధముగా విమర్శించుటవలన మరల నతని విమర్శకు లోనుకావలసివచ్చు ననెడి సిగ్గును మాని సంభోగమునకు దిగినదని యర్థము.

సమాసములు :

సమ్భుజి క్రియారంభవిఘ్నఘనలజ్జితైః- సమ్భుజిరేవ క్రియా=సమ్భుజి క్రియా, సమ్భుజిక్రియాయాః ఆరంభః = సంభుజిక్రియారంభః, సమ్భుజిక్రియారంభస్య, విఘ్నాః = సమ్భుజిక్రియారంభవిఘ్నాః, సంభుజిక్రియారంభవిఘ్నాః ఏవ ఘనలజ్జితాని=సమ్భుజిక్రియారంభ ఘనలజ్జితాని, తైః=సమ్భుజిక్రియారంభవిఘ్నఘనలజ్జితైః.

భావము :

ఆ దమయంతి సంభోగక్రియకు ప్రతిబంధకములైన మిక్కుటములగు సిగ్గులచే పరవశమై పోయినది. కాని పరిహాసనిపుణుడైన యా నలుడు ఆమెను పెక్కువిధములుగా సిగ్గువిషయమందు విమర్శించుటచే నామె సిగ్గుచెందుటకే సిగ్గుపడినది. అనగా సిగ్గును మాని సంభోగమున కవకాశ మొసంగినదని యాశయము. ॥60॥

శ్లో. బాహువక్త్రజఘనస్తనాఙ్ఘ్రిత
ద్బంధగంధరతసజ్గతానతీః,
ఇచ్ఛు రుత్సుకజనే దినే స్మితే
వీక్షితేతి సమకేతి తేన సా.

ప. వి. బాహువక్త్రజఘనస్తనాఙ్ఘ్రితద్బంధగంధరతసజ్గతానతీః-ఇచ్ఛుః- ఉత్సుకజనే-దినే-స్మితే-వీక్షితా-ఇతి-సమకేతి-తేన-సా.

అర్థము:- హే భైమి! = ఓదమయంతీ!, ఉత్సుకజనే=తమతమ కార్యములను చేయుటయందు కుతూహలముకల్గిన జనులుగాని, రాత్రివృత్తాంతము వినుటకు కుతూహలముకల్గిన చెలికత్తెలు మున్నగుజనము, దినే = పగటియందును, తే=నీకు సంబంధించినట్టి, బాహువక్త్రజఘనస్తనాఙ్ఘ్రిత ద్బంధగంధరతసజ్గతానతీః, బాహు=భుజములకును, వక్త్ర=ముఖము

నకును, జఘన=జఘనమునకును, స్తన=స్తనములకును, అఙ్ఘ్రి=పాదములకును సంబంధించిన కామశాస్త్రములందు ప్రసిద్ధములైన, బంధ=నాగపాశము మున్నగు బంధములయొక్క, గంధ = లేశము కల్గిన, రత=సురతకేలితో, సంగత = సంబంధించిన, ఆనతీః = అవయవముల యొక్క మిక్కుటములగు నమ్రత్వములను ననగా మిక్కిలి నేర్పుతో నాయా యవయవములను వంగునట్లు చేయు పద్ధతులను లేదా, సంగతా=సంబంధించిన, నతీః-నతులను, అనగా నాయా యవయవములను వంచి చేసెడి బంధములను, ఇచ్ఛుః=కోరినవాడనుగా, అస్మి = అగుచున్నాను, స్మితే = ఓ చిఱునవ్వుగల దమయంతీ! అని సంబోధనకూడ కావచ్చును. రాత్రి జరిగిన బంధములతో కూడిన సురతముయొక్క స్మృతి యేవిధముగా కల్గునో ఆ విధముగా దృష్టితోడనే సూచించి యనురాగాతిశయముచే, పగటియందును తన యా సురతాభిలాషను స్మరింపజేసెనని భావము.

లేదా, క్రమముగా బాహువులయొక్క బంధము, పద్మినీజాతియగుటచే ముఖముయొక్క పరిమళము, జఘనముయొక్క సురతము, స్తనముల యొక్క కౌగిలింపు, పాదములయందు పడుట మున్నగువానిని, ఉత్సుకజనే=తమతమ కార్యములయందు ఆసక్తిగల జనముకల్గిన, దినేఽపి=పగటియందును, ఇచ్ఛు రస్మి ఇతి = కోరికగలవాడనై యున్నానని, తేన=ఆ నలునిచే, వీక్షితా=చూడబడిన, సా=ఆ దమయంతి, సమకేలి=సంజ్ఞ చేయబడినది.

లేదా, ఉత్సుకజనే=కుతూహలముగల జనముతో కూడిన, దినే=పగటిపూట, వీక్షితా=చూడబడిన, సా=దమయంతి, ఇచ్ఛుః=సంభోగేచ్ఛ కలవాడనుగా, అస్మి=ఉన్నానని, సమకేతి=సంకేతము గావింపబడినది. ''ఉత్సుకసఖీజనేఽస్మి తే వ్రీడితా'' యను పాఠము ననుసరించి రాత్రిజరిగిన విషయములను గూర్చిన ప్రశ్నలయందలి కోరికను మఱుగుపరచుటకై, దానివలన లజ్జ కలుగక యుండుటకై, అస్మితే=చిరునగవులేనిదియు, విషయమును తెలిసికొనుటకై కుతూహలముకల్గిన చెలికత్తెలయెదుట ముందుచెప్పినప్రకారము ఆదమయన్తి నలునిచే సంకేతము గావింపబడినది. అనగా రాత్రియందు చేయబడిన బాహుబంధములు మున్నగువానినిప్పుడుకూడ గోరుచున్నానని రాత్రిజరిగిన విషయములను జ్ఞప్తిపఱచుటకై చెలికత్తెలయెదుట నిట్లు చెప్పెనని యర్థము. అందువలననే యామె

సిగ్గుపడినది. లేదా, కుతూహలముకల్గిన చెలికత్తెలు నవ్వ నారంభింపగనే యామె సిగ్గుపడినదని కాని యర్థము.

లేదా, ఓ దమయంతీ! నీ బాహుబంధాదులను పగటిపూట చూడగలను. ఏలయనగా, రాత్రియందు వానిని చేసినను నేను చూడలేదు. కాన పగటి యందు వానిని చూడగోరుచున్నానని యానలునిచే ఆమె చెప్పబడినది. నేనొక్కడనే చూడడము కాదు, నీ చెలికత్తెలు కూడ చూడగలరని 'ఉత్సుక' శబ్దముచే సూచితము. (ఇంకను నీశ్లోకముపై వ్యాఖ్య లున్నవి. కాని గ్రంథగౌరవభయముచే చెప్పబడలేదు).

భావము :

ఓ దమయంతీ! తమ తమ కార్యమును చేసికొనుటకు కాని రాత్రి జరిగిన విషయములను వినుటకు గాని కుతూహలముగల చెలికత్తెలు కూడిన పగటియందును నీకు సంబంధించిన బాహువులు, ముఖము, జఘనము, స్తనములు, పాదములనెడి అవయవముల యొక్క నాగపాశాది బంధముల లేశము కల్గిన సురతముతో కలసినట్టి నేర్పుతో, అవయవములను వంచునట్టి విధములను చూడగోరుచున్నాను. అనగా రాత్రి జరిగిన నాగపాశాది బంధము లతో కూడిన సురతమును స్మరించునట్లు తన చూపులతోడనే తెలియునట్లు గావించి, యనురాగాధిక్యముచే పగటియందును, నట్టి సురతమందలి తన యభిలాషను ఆ దమయంతికి సూచించెనని యాశయము.

ఈ శ్లోకము ప్రక్షిప్తము. నారాయణభట్టు వ్యాఖ్యానించుటవలన నిందు చేర్చబడినది.

శ్లో. ప్రాత రాత్మశయనా ద్వినిర్యతీం
సన్నిరుధ్య యదసాధ్య మన్యదా,
తన్మఖార్పణముఖం సుఖం భువో
జమ్భజిత్ క్షితిశచీ మచీకరత్.

ప. వి. ప్రాతః- ఆత్మశయనాత్ - వినిర్యతీం - సన్నిరుధ్య- యత్- అసాధ్యం- అన్యథా-తత్-ముఖార్పణముఖం-సుఖం-భువః- జమ్భజిత్- క్షితిశచీమ్ - అచీకరత్.

అర్థము :- భువః = భూమికి, జమ్భజిత్=ఇంద్రుడైన నలుడు, ప్రాతః= ఉదయమున, ఆత్మశయనాత్=తన పడకనుండి, వినిర్యతీం=వెడలు చున్న, క్షితిశచీం=భూలోకపు శచీదేవిని, అనగా తన ప్రియురాలిని, సన్నిరుధ్య=అడ్డగించి, అనగా చేతులతో లాగి, అన్యదా=మఱియొక సమయమునందు, అనగా నింటినుండి వెడలిన పిదప, యత్=ఎటువంటి సుఖము, అసాధ్యం = అశక్యమో, తత్=అటువంటి, ముఖార్పణ ముఖం=ముఖమును ముద్దిడుట మున్నగు రూపమునందున్న, సుఖం= సుఖమును, అచీకరత్=చేయించెను. దమయంతిని లాగి పట్టుకొని యామెచే, తన ముఖమును ముద్దిడుకొనునట్లు చేయించెనని యర్థము.

సమాసములు :

ఆత్మశయనాత్-ఆత్మనః శయనం = ఆత్మశయనం, తస్మాత్ = ఆత్మశయనాత్.
అసాధ్యం-న సాధ్యం=అసాధ్యం, తత్=అసాధ్యం.
ముఖార్పణముఖం-ముఖస్య అర్పణం యస్మిన్ తత్=ముఖార్పణం, ముఖార్పణం చ తత్ ముఖం చ=ముఖార్పణముఖం.
జమ్భజిత్- జమ్భం జయతీతి=జమ్భజిత్.
క్షితిశచీం- క్షితేః శచీ=క్షితిశచీ, తామ్=క్షితిశచీమ్.

భావము :

భూలోకమునకు ఇంద్రుడైన నలుడు, ఉదయమునందు పడకనుండి వెడలుచున్న భూలోకపు శచీదేవి యగు దమయంతిని చేతులతో లాగికొని, మఱి యొక సమయమున ననగా నింటిని విడచినప్పుడు చేయుట కసాధ్యమైనట్టి, దమయంతి చేతి ముద్దును చేయించుకొనెను. అనగా ఆమెను లాగిపట్టుకొని యామె తనను ముద్దిడునట్లు చేసుకొనెను. ॥61॥

శ్లో. నాయకస్య శయనా దహర్ముఖే
నిర్గతా ముద ముదీక్ష్య సుభ్రువాం.
ఆత్మనా నిజనవస్మరోత్సవ
స్మారిణీయ మహ్రీణీయత స్వయమ్. 62

ప. వి. నాయకస్య-శయనాత్-అహర్ముఖే-నిర్గతా-ముదమ్-ఉదీక్ష్య-సుభ్రువామ్-ఆత్మనా-నిజనవస్మరోత్సవస్మారిణీ-ఇయమ్—అహ్రీణీయత -స్వయమ్.

అర్థము: అహర్ముఖే=ఉషఃకాలమునందు, నాయకస్య=భర్తయొక్క, శయనాత్=పడకనుండి, నిర్గతా=వెడలిన, ఇయం=ఈ దమయంతి, సుభ్రువాం = చెలికత్తెలకు, ముదం = తన సంభోగచిహ్నములను చూచుటచే కల్గిన సంతోషమును, ఉదీక్ష్య=చూచి, ఆత్మనా=మనస్సుచే, నిజనవస్మరోత్సవ స్మారిణీ, నిజ = తనదైన, నవ = నూతనమగు స్మరోత్సవ=సంభోగమువలని యానందమును, స్మారిణీ = స్మరించుచున్నదై, స్వయమేవ=తానుగనే, అహ్రీణీయత=సిగ్గుపడెను.

సమాసములు :

అహర్ముఖే—అహ్నః ముఖం=అహర్ముఖం, తస్మిన్=అహర్ముఖే.
నిజనవస్మరోత్సవస్మారిణీ - స్మరస్య ఉత్సవః = స్మరోత్సవః, నిజశ్చాసౌ స్మరోత్సవశ్చ = నిజస్మరోత్సవః, నిజస్మరోత్సవస్య స్మారిణీ=నిజస్మరోత్సవ స్మారిణీ.

భావము :

ఉషఃకాలమునందు భర్తయొక్క పడకనుండి లేచి వెల్వెడుచున్న ఆ దమయంతి తన సంభోగ చిహ్నములను చూచుటచే చెలికత్తెలకు కల్గిన యానందమును గాంచి, తన మనస్సుచేతనే, తన సంభోగోత్సవమును స్మరించుచున్నదై తానుగనే సిగ్గు చెందినది. ॥62॥

శ్లో. తాం మిథోఽభిదధతీం సఖీః ప్రియ
స్యాత్మనశ్చ స నిశావిచేష్టితం,
పార్శ్వగః సురవరాత్ పిధాం దధత్
దృశ్యతాం శ్రుతకథో హసన్ గతః. 63

ప.వి. తాం-మిథః-అభిదధతీం-సఖీః-ప్రియస్య-ఆత్మనః-చ-సః-నిశావిచేష్టితం-పార్శ్వగః-సురవరాత్-పిధాం-దధత్-దృశ్యతాం-శ్రుతకథః - హసన్-గతః.

అర్థము:- పార్శ్వగః=సమీపమందున్నను, సురవరాత్ = ఇంద్రాదిదేవతల యొక్క వరమువలన, పిధాం=అంతర్ధానమును, దధత్ = ధరించుచున్న, సః=ఆ నలుడు, ప్రియస్య=ప్రియుడైన నలునియొక్కయు, ఆత్మనశ్చ=తనయొక్కయు, నిశావిచేష్టితం; నిశా=రాత్రియందలి, విచేష్టితం=పనిని, మిథః=రహస్యమునందు, సఖీః=చెలికత్తెలను గూర్చి, అభిదధతీం=చెప్పుచున్న, తాం=ఆ ప్రియురాలిని, శ్రుతకథః= అంతర్ధానమందు వినబడిన ప్రియురాలివచనములు గలవాడై, (కావుననే) హసన్=నవ్వుచు, దృశ్యతాం=వారికన్నులకు కనబడుటను, గతః= పొందెను.

సమాసములు :

నిశావిచేష్టితం - నిశాయాం విచేష్టితం=నిశావిచేష్టితం, తత్ = నిశావిచేష్టితం.
పార్శ్వగః - పార్శ్వం గచ్ఛతీతి=పార్శ్వగః.
సురవరాత్ - సురాణాం వరః=సురవరః, తస్మాత్=సురవరాత్.
శ్రుతకథః - శ్రుతా కథా యేన సః=శ్రుతకథః.

భావము :

నలుడు చెంతనున్నను నింద్రాదుల వరప్రసాదమువలన నంతర్ధానము చెందినవాడై, ప్రియునకును, తనకును సంబంధించిన రాత్రియందలి వ్యాపార

ము నుచెలికత్తెలకు వినిపించుచున్న ప్రియురాలిమాటలను విని బిగ్గఱగా నవ్వుచు వారి కచ్చట నగపడెను. ॥38॥

శ్లో. చక్రదార విరహేక్షణక్షణే
భిభ్యతీ ధవహసాయ సాఽభవత్,
క్వాపి వస్తుని వద త్యనాగతం
చిత్త ముద్యదనిమిత్తకౌతుకమ్. 64

ప. వి. చక్రదారవిరహేక్షణక్షణే- బిభ్యతీ-ధవహసాయ-సా-అభవత్-క్వ-అపి-వస్తుని-వదతి-అనాగతం-చిత్తం-ఉద్యదనిమిత్తకౌతుకమ్.

అర్థము:- చక్రదారవిరహేక్షణక్షణే; చక్రదార=రాత్రియందు చక్రవాకియొక్క, విరహ = వియోగమును, ఈక్షణక్షణే = చూచునట్టికాలమునందు, బిభ్యతీ=తనకును ఒకప్పుడు నలునితో వియోగము కలుగుననెడి భావముతో భయపడుచున్న, సా=ఆ దమయంతి, ధవహసాయ=ప్రియుని హాస్యమునకై, అభవత్=నిమిత్తముగా నేర్పడినది, లేదా, ఈ భయము యుక్తమే!, క్వాపి=ఒకానొక, వస్తుని=వస్తువువిషయమున, ఉద్యదనిమిత్తవైకృతం; ఉద్యత్=ఉద్భవించిన, అనిమిత్త=ఆకస్మికమగు, వైకృతం=వికారము కల్గిన, చిత్తం=మనస్సు. అనాగతం=రాబోవు శుభాశుభములు మున్నగువానిని, వదతి=జ్ఞప్తిపఱచుచున్నది.

సమాసములు :

చక్రదారవిరహేక్షణక్షణే - చక్రస్య దారాః = చక్రదారాః, చక్రదారాణాం విరహః=చక్రదారవిరహః, విరహస్య ఈక్షణం=విరహేక్షణం, చక్రదారవిరహేక్షణస్య క్షణః=చక్రదారవిరహేక్షణక్షణః, తస్మిన్=చక్రదారవిరహేక్షణక్షణే.

ధవహసాయ - ధవస్య హసః=ధవహసః, తస్మై=ధవహసాయ.

ఉద్యదనిమిత్తవైకృతం - అవిద్యమానం నిమిత్తం యస్య తత్=అనిమిత్తం, అనిమిత్తం చ తత్ వైకృతం చ = అనిమిత్తవైకృతం, ఉద్యత్ అనిమిత్తవైకృతం యస్య తత్=ఉద్యదనిమిత్తవైకృతమ్

భావము :

ఆ దమయంతి రాత్రియందు చక్రవాకాంగనయొక్క వియోగమును చూచి, తనకును ఒకప్పుడు నలునితో వియోగము కల్గునేమో యని భయపడుచు ప్రియుని హాస్యమునకు పాత్రయైనది. అనగా నీమెకు ఆకస్మికముగా భయమేర్పడుటవలన అతడు నవ్వెనని యర్థము. లేదా, యిది యుక్తమే ! ఏల యనగా, ఏదియో ఒక వస్తువు విషయమునందు ఆకస్మికముగా వికారము చెందిన మనస్సు రాబోవు శుభాశుభములను సూచించును. కానిచో చక్రవాకియొక్క విరహమును చూచి నంతటనే దమయంతి చిత్తము ఏల వికృతి చెందును? అని యాశయము. ॥६४॥

శ్లో. చుమ్బితం న ముఖ మాచకర్ష యత్
పత్యు ర న్త రమృతం వవర్ష తత్,
సా నునోద న భుజం య దర్పితం
తేన తస్య కిమభూ న్న తర్పితమ్. 65

ప.వి. చుమ్బితం- న-ముఖం-ఆచకర్ష-యత్-పత్యుః-అంతః-అమృతం-వవర్ష - తత్- సా- నునోద- న- భుజం - యత్-అర్పితం-తేన-తస్య- కిమ్- అభూత్- న- తర్పితమ్.

అర్థము:- సా=ఆ దమయంతి, చుమ్బితం=నలుడు ముద్దిడుటకు ప్రారంభింప బడిన, ముఖం=తన ముఖమును, న ఆచకర్ష=లాగుకొనలేదు. ఇతి యత్=అనునది ఏది కలదో, తత్=అది, అనగా ముద్దిడబడు ముఖమును లాగుకొనక యుండుటయే, పత్యుః=భర్తయగు నలునకు, అంతః= మనస్సునందు, అమృతం = అమృతమును, వవర్ష=వర్షించినదో యనునట్లుండినది. దానితో సమానమగు నానందమును కల్గించినదని యర్థము. తథా=అట్లే, అర్పితం=చనుదోయిపై నుంచబడిన, భుజం=

నలుని భుజమును, యత్ = ఎందువలన, న నునోద = నెట్టలేదో, తేన = దానిచే, తస్య = ఆ నలునికి సంబంధించిన, కిం = ఏ వస్తువు, అనగా అవయవము గాని, మనస్సుకాని, న తర్పిత మభూత్ = తృప్తి నొందినది గాలేదు? అనగా నాతని సర్వావయములును నానందము నొందినవని యర్థము.

భావము :

ఆ దమయంతి తన మోమును నలుడు ముద్దుపెట్టుకొనుటకు ప్రారంభింప గనే తన మోమును లాగకపోవడ మనునది యతని కమృతవర్షముగా నుండి గొప్ప యానందమును చేకూర్చినది. అట్లే యా నలుడు తన చనుదోయిపై చేతి నుంచినను ఆ దమయంతి దానిని దొలగింపకుండుటచేత నా నలునికి సంబంధించిన యే యవయవము గాని మనస్సుగాని యాప్యాయితత్వము నొందక పోలేదు. అనగా నాతని సర్వావయవములును దమయంతి స్పర్శచే నాప్యాయితము లైనవని యాశయము. ॥65॥

శ్లో. నీతయోః స్తనపిధానతాం తయా
దాతు మాప భుజయోః కరం పరమ్,
వీతబాహుని తతో హృదంశుకే
కేవలేఽప్యథ స తత్కుచద్వయే. 66

ప.వి. నీతయోః - స్తనపిధానతాం - తయా - దాతుమ్ - ఆప - భుజయోః - కరం - పరం - వీతబాహుని - తతః - హృదంశుకే - కేవలే - అపి - అథ - సః - తత్కుచద్వయే.

అర్థము : సః = ఆ నలుడు, తయా = ఆ దమయంతిచే, స్తనపిధానతాం; స్తన = కుచములకు, పిధానతాం = కప్పుగా నుండుటను, నీతయోః = పొందింపబడిన, భుజయోః పరం = (తొలుత కేవలము భుజములపైన) భుజముల యందే, (తతః = ఆ తర్వాత) వీతబాహుని, వీత = తొలగింపబడిన, బాహుని = భుజములు కల్గిన, అనగా నలుడు మెల్లమెల్లగా తొలగించిన

భుజముగల యని యర్థము. హృదంశుకే = స్తనములను కప్పెడి వలువ పైనను, అథ = పిదప, కేవలే౽పి = కప్పుగానున్న వలువను దొలగించిన పిదప నెట్టి యావరణము లేనటువంటి, తత్కుచద్వయే; తత్ = ఆ దమయంతి యొక్క, కుచద్వయే = చనుదోయిపైనను, కరం = హస్తమును, దాతుం = ఉంచుటకు, ఆప = పొందెను. అనగా శక్తుడాయెను. దమయంతికిని క్రమముగా కామ ముదయించుటవలన సిగ్గువలని సంకోచము తొలగిపోయినదని యర్థము.

వి. నలునియొక్క యొకహస్తము క్రమముగా దమయంతియొక్క భుజములు, స్తనావరణము, కుచము లనెడి, యనేకములగు విషయములపై నున్నట్లు చెప్పుటవలన "క్రమేణైక మనేకస్మిన్" అను లక్షణముగల పర్యాయాలఙ్కారము.

సమాసములు :

స్తనవిధానతాం- పిధానస్య భావః = పిధానతా, స్తనయోః పిధానతా = స్తనపిధానతా, తాం = స్తనపిధానతాం.

వీతబాహుని - వీతౌ బాహూ యస్మాత్తత్ = వీతబాహు, తస్మిన్ = వీతబాహుని.

హృదంశుకే- హృదః అంశుకం = హృదంశుకం, తస్మిన్ = హృదంశుకే.

భావము :

ఆ నలుఁడు, దమయంతి తన చనుదోయికిఁ గప్పుగా నుంచిన భుజములపై తొలుత తన హస్తమును బెట్టి యా భుజములను తొలగించెను. తర్వాత నా చనుదోయిని గప్పిన వలువపైకి తన హస్తములను బోనిచ్చి యా వలువను తొలగించెను. తర్వాత నెట్టి కప్పులేని యా చనుదోయిపైకి తన హస్తము నుంచ కల్గెను. దమయంతికి గ్రమముగా కామము గలుగుటచే సిగ్గు సన్నగిల్లినదని యాశయము. ॥౮౯॥

భావము :

ఆ నలుడు "తన్ను గోట గీరు"మని ప్రార్థించినను నా దమయంతి యతనియందలి స్నేహముచే నట్లు చేయ నొల్లలేదు. అప్పు డా నలుడు ఆ విషయమును గ్రహించి మాట్లాడునట్టి ప్రసంగమున యన్యమనస్కురాలై యున్న ఆ దమయంతియొక్క హస్తమును పట్టుకొని తన బొమ్మపై నుంచుకొని అందలి గోరులతోఁ దన్ను గీరుకొనెను. అందువలన ఆ నలుడు ఆనందమును కూడ పొందెను. ॥67॥

శ్లో. స ప్రసహ్య హృదయాపవారకం
హర్తు మక్షమత సుభ్రువో బహిః,
హ్రీమయం న తు తదీయ మాంతరం
తద్వినేతు మభవత్ ప్రభుః ప్రభుః. 68

ప. వి. సః-ప్రసహ్య-హృదయాపవారకం-హర్తుం-అక్షమత-సుభ్రువః-బహిః - హ్రీమయం-న-తు-తదీయమ్- ఆన్తరం- తత్- వినేతుమ్ - అభవత్ - ప్రభుః-ప్రభుః.

అర్థము: ప్రభుః=పాలకుడైన, సః=ఆ నలుడు, సుభ్రువః = చక్కని కనుబొమ్మలు గల ప్రియురాలి యొక్క, బహిః = వెలుపల, హృదయాపవారకం, హృదయ=వక్షః స్థలమును, అపవారకం=కప్పునట్టి వలువను, ప్రసహ్య=బలాత్కారముగా, హర్తుం=తొలగించుటకు, అక్షమత=శక్తుడాయెను, తు=కాని, తదీయం=ఆ దమయంతికి సంబంధించిన, ఆంతరం=లోపలనున్న, హ్రీమయం=లజ్జయొక్క రూపముననున్న, తత్=ఆ కప్పువలువను, వినేతుం=తొలగించుటకు, ప్రభుః= సమర్థుడు, నాభవత్=కాలేదు.

సమాసములు :

హృదయాపవారకం-హృదయస్య అపవారకం = హృదయాపవారకం, తత్ = హృదయాపవారకమ్.

తదీయం-తస్యాః ఇదం=తదీయం, తత్=తదీయం.

ఆన్తరం-అన్తః భవం=ఆన్తరం, తత్=ఆన్తరం.

భావము :

ప్రభువైన నలుడు బలాత్కారముగా సుందరి యగు ప్రియురాలి చను దోయి కప్పును దొలగింప కల్గెనే కాని, ఆమె లోపలనున్న సిగ్గనెడి కప్పును తొలగింపలేకపోయెను. ఏల యనగా, అది స్వాభావికమైనందువలన తొలగింప సాధ్యము కాకపోయినదని యర్థము. ॥౬౮॥

శ్లో. సా స్మరేణ బలినాఽ ప్యహాపితా
హ్రీక్షమే భృశ మశోభతాఽబలా,
భాతి చాఽపి వసనం వినా న తు
వ్రీడధైర్య పరివర్జనే జనః. 69

ప. వి. సా-స్మరేణ-బలినా-అపి-అహాపితా-హ్రీక్షమే-భృశమ్-అశోభత-అబలా భాతి-చ-అపి-వసనం-వినా-న-తం-వ్రీడధైర్యపరివర్జనే-జనః.

అర్థము :- బలినాఽపి=బలవంతుడైనను, స్మరేణ=మన్మథునిచేత, హ్రీక్షమే, హ్రీ=లజ్జ, క్షమే=ధైర్యము అను ఈరెంటిని, అహాపితా=విడిపింపబడని, అబలా=దుర్బలురాలగు, సా=ఆ దమయంతి, భృశం=మిక్కలి, అశోభత=శోభించినది, తథాహి=అది యుక్తమే, జనః=లోకము, వసనం వినా=వస్త్రము లేకయు, భాతి=శోభించుచున్నది, తు=కాని, వ్రీడధైర్య పరివర్జనే; వ్రీడ=సిగ్గును, ధైర్యం=ధైర్యమును, పరివర్జనే సతి=పరిత్యాగము చేసినప్పుడు, న చ భాతి=శోభింపదు.

సమాసములు :

అహాపితా-న హాపితా=అహాపితా.

వ్రీడధైర్యపరివర్జనే - వ్రీడశ్చ ధైర్యం చ = వ్రీడధైర్యే, వ్రీడధైర్యయోః పరివర్జనం = వ్రీడధైర్య పరివర్జనం, తస్మిన్ = వ్రీడధైర్య పరివర్జనే.

భావము :

బలవంతుడగు మన్మథుడు కూడ ఆ దమయంతియొక్క లజ్జను, ధైర్యమును వదలింపలేక పోయెను. అట్టి లజ్జతోడను, ధైర్యముతోడను కూడిన ఆ దమయంతి మిక్కిలి శోభించినది. అది యుక్తమే. జనము వస్త్రములేక పోయినను శోభించును. కాని లజ్జయు, ధైర్యము లేనిచో శోభింపజాలదు. ॥69॥

శ్లో. ఆత్థ నేతి రతయాచితం న య
న్మామతోఽనుమతవత్యసి స్ఫుటమ్,
ఇత్యముం తదభిలాపనోత్సుకం
ధూనితేన శిరసా నిరాస సా. 70

ప. వి. ఆత్థ-న-ఇతి-రతయాచితం-న-యత్-మామ్-అతః-అనుమతవతీ-అసి-స్ఫుటమ్-ఇతి-అముం-తదభిలాపనోత్సుకం-ధూనితేన-శిరసా-నిరాస-సా.

అర్థము :- హే ప్రియే! = ఓ ప్రియురాలా, మాం = నన్ను, రతయాచితం; రత = సురతమనెడి, యాచితం = భిక్షను, న ఇతి = ఈయనని, న ఆత్థ = చెప్పవు. అనగా నేను సంభోగమును యాచించినచో ఈయనని చెప్పవు. అతః = ఇందువలన, స్ఫుటం = స్పష్టముగా, అనుమతవతీ అసి = స్వీకరించిన దానవుగా నగుచున్నావు. ఏల యనగా, "అప్రతిషిద్ధం పరమత మనుమతం భవతి" అను న్యాయము ననుసరించి ప్రతిషిద్ధము కానిది అంగీకృతమే యగునని యర్థము. ఇతి = ఇట్లు, తదభిలాపనోత్సుకం, తత్ = ఆ దమయంతిని, అభిలాపన = మాట్లాడించుటయందు, ఉత్సుకం = కుతూహలము కల్గిన, అముం = ఈ ప్రియుని, సా = ఆ దమయంతి, ధూనితేన = కంపముతో కూడిన, శిరసా = తలచే, అనగా నిషేధమును సూచించు శిరఃకంపముచే, నిరాస = తిరస్కరించినది.

సమాసములు :

రతయాచితం-రతమేవ యాచితం=రతయాచితం, తత్=రతయాచితం.

తదభిలాపనోత్సుకం - తస్యాః అభిలాపనం= తదభిలాపనం, తదభిలాపనే ఉత్సుకః=తదభిలాపనోత్సుకః, తం=తదభిలాపనోత్సుకం.

భావము :

ఓ ప్రియురాలా! నీవు నాకు సంభోగభిక్షను కాదని చెప్పవు. కాన దానిని నీవు అంగీకరించినట్లే భావింతును. "ప్రతిషేధింపబడనిది అంగీకరించినట్లే భావింపవలసి యున్నది". ఇట్లు ఆ దమయింతిని మాట్లాడింప సమకట్టిన ప్రియుడగు నలుని, ఆ దమయంతి ప్రతిషేధసూచకమగు తలయూపుచే నిరాకరించినది. ఆశ్చర్యము! మిక్కిలి ప్రియమైన విషయమందును స్త్రీలకు నిరాకరణ స్వభావము అనగా నింకను నామెయందు లజ్జాశీలము తగ్గలేదని యాశయము.॥70॥

శ్లో. యా శిరోవిధుతి రాహ నేతి తే
సా మయా న కిమియం సమాకలి,
తన్నిషేధసమసఙ్ఖ్యతా విధిః
వ్యక్తమేవ తవ వక్తి వాంఛితమ్. 71

ప. వి. యా-శిరోవిధుతిః-ఆహ-న-ఇతి-తే-సా-మయా-కిమ్-ఇయం- సమాకలి-తన్నిషేధసమసఙ్ఖ్యతావిధిః-వ్యక్తమ్-ఏవ- తవ-వక్తి-వాఞ్ఛితమ్.

అర్థము: హే ప్రియే!=ఓ ప్రియురాలా!, యా=ఏ, శిరోవిధుతిః=నిషేధసూచకపు తలయూపు, న ఇతి=ఈయనని, ఆహ = నిషేధమును చెప్పుచున్నది, సా=అట్టి, ఇయం=ఈ శిరఃకంపము అనగా తలయూపు, మయా=నాచేత, న సమాకలి కిం? = చక్కగా నాలకింపబడలేదా! ఏమి? చక్కగానే యాలకింపబడినది, ఏల నీచేత గ్రహించబడినదని ప్రశ్నించినచో చెప్పబడుచున్నది, తన్నిషేధసమసఙ్ఖ్యతావిధిః; తత్= ఆ తలయూపుల రెంటియొక్క రూపమైన, నిషేధ=ప్రతిషేధమును,

సమసఙ్ఖ్యతావిధేః=సమసంఖ్యతో ప్రతిషేధమును చెప్పునట్టి నఞ్ఞనకును రెండుమాఱులుగా ప్రతిపాదించుట యను విధియే, తవ=నీయొక్క, వాఞ్ఛితం=కోరికను, అనగా "ద్వౌ నఞౌ ప్రకృతమర్థం గమయతః" అను న్యాయము ననుసరించి సంభోగాంగీకారమగు నీయొక్క కోరికను, వక్తి=చెప్పుచున్నది. నీవు నిషేధించుటకై రెండుమాఱులు తలనూపుట వలన అది నీ సమ్మతినే సూచించునదైనది. నఞ్ఞలు రెండు ప్రకృతార్థము నెట్లు సూచించునో అట్లే రెండుమాఱులు గావించిన తలయూపులు కూడ నిషేధనిషేధములై సమ్మతినే సూచించునని యర్థము.

సమాసములు :

శిరోవిధుతిం – శిరసః విధుతిః=శిరోవిధుతిః, తాం=శిరోవిధుతిం.
తన్నిషేధసమసంఖ్యాతావిధేః – తస్య నిషేధః=తన్నిషేధః, తన్నిషేధస్య సమా సంఖ్యా యస్యాః సా=తన్నిషేధసమసంఖ్యా, సంఖ్యాయాః భావః=సంఖ్యతా, సంఖ్యతాయాః విధిః=తన్నిషేధసమసంఖ్యతావిధిః, తస్మాత్=తన్నిషేధసమసంఖ్యతావిధేః.

భావము :

నీవు నిషేధసూచకముగా రెండుమాఱులు తలయూపితివి. అనగా కాదు కాదు అను నర్థమున రెండుమాఱులు తల యూపితివి. కాని అట్లు రెండు మాఱులు తల యూపుటలోని యర్థము నాకు తెలియలేదా యేమి? తప్పక తెలిసినది. రెండుమాఱులు కాదు కాదు అను నర్థమున గావించిన తలయూపులు అంగీకారమునే ధ్రువపరచును. "ద్వౌ నఞౌ ప్రకృత మర్థం గమయతః" అను న్యాయము ననుసరించి నీవు సురతమునకై దృఢముగ నంగీకరించినట్లుగ భావింతును. ॥71॥

శ్లో. నార్థ నార్థ శృణవాని తేన కిం
తేన వాచమితి తాం నిగద్య సః,
సా స్మ దూత్యగత మాహ తం యథా
తజ్జగాద మృదుభి స్తదుక్తిభిః. 72

ప. వి. న-ఆత్థ-న-ఆత్థ-శృణవాని-తేన-కిం-తే-న-వాచమ్-ఇతి-తాం-నిగద్య-సః-సా-స్మ-దూత్యగతమ్-ఆహ-తం-యథా-తత్ - జగాద-మృదుభిః-తదుక్తిభిః.

అర్థము : హే ప్రియే!=ఓ ప్రియురాలా!, న ఆత్థ=నాతోడ నీవు సంభాషింపవు, న ఆత్థ = చెప్పవు, తేన = అట్లు సంభాషింపక పోవుటచే, తే = నీయొక్క, వాచం = మాటను, న శృణవాని కిం?=విననా ఏమి?, కాని వినెదను, సః=ఆ నలుడు, తాం=ఆ ప్రియురాలిని, ఇతి= ఇట్లు, నిగద్య=చెప్పి, సా=ఆ దమయంతి, దూత్యగతం, దూత్య= దూత్యముతో, గతం=దమయంతివద్దకు పోయిన, తం=ఆ నలుని, యథా=ఎట్లు. (నవమసర్గయందు) ఆహ స్మ=చెప్పినదో, తత్= దానినంతను, మృదుభిః=సుకుమారము లగు మఱియు వినయపూర్వకములగు, తదుక్తిభిః=ఆ దమయంతియొక్క మాటలతో, జగాద= చెప్పెను. దూత్యకాలమున నాతోడ మాటలాడి, యిప్పుడు మాటలాడక పోవుటయందు ఫలము లేదు. కాన నాతో తప్పక సంభాషింపగలవు.

సమాసములు :

దూత్యగతం - దూతస్య కర్మ=దూత్యం, దూత్యేన గతః=దూత్యగతః, తం=దూత్యగతం.

తదుక్తిభిః - తస్యాః ఉక్తయః=తదుక్తయః, తైః=తదుక్తిభిః.

భావము :

ఓ ప్రియురాలా! నీవు నాతో సంభాషింపవు. నాకు విషయములను చెప్పవు. నీవట్లు మాటలాడకయుండినను నీ మాటలను నేను వినక యుండను. తప్పక వినగలను. ఇట్లు నలుడు తన ప్రియురాలినిగూర్చి చెప్పి నవమ సర్గయందు దూతగా నలుడు పోయినప్పుడు, ఆదమయంతి వినయయుక్తములుగను, మార్దవయుక్తములుగను చెప్పినమాటలను చెప్పెను. ॥72॥

శ్లో. నీవిసీమ్ని నిబిడం పురాఽరుణత్
పాణినాఽథ శిథిలేన తత్కరమ్,
సా క్రమేణ న న నేతి వాదినీ
విఘ్న మాచర దముష్య కేవలమ్. 73

ప. వి. నీవిసీమ్ని-నిబిడం-పురా-అరుణాత్-పాణినా-అథ-శిథిలేన - తత్కరం-సా-క్రమేణ-న-న-న-ఇతి-వాదినీ-విఘ్నమ్-ఆచరత్-అముష్య-కేవలమ్.

అర్థము : సా=ఆ దమయంతి, నీవిసీమ్ని, నీవి=కోకముడియొక్క, సీమ్ని=సమీపప్రదేశమునందు, తత్కరం=ఆ ప్రియునియొక్క హస్తమును, పురా = మొదట, పాణినా = తన హస్తముతో, నిబిడం = గట్టిగా, అరుణత్ = వారించెను. అథ = కొన్నిదినములపిదప, శిథిలేన=వదులైన, పాణినా=హస్తముతో, అరుణత్=అడ్డగించెను, క్రమేణ=క్రమముగా, అనగా భయము తగ్గినపిదప, న న న ఇతి = వలదు, వలదు, వలదని, చెప్పుచు, కేవలం=కేవలము మాటలచే నిషేధించుచు, అముష్య = ఈ ప్రియుని హస్తముయొక్క కార్యమునకు, విఘ్నం=చీరముడిని విప్పుటకు ప్రతిబంధమును, ఆచరత్=చేసినది.

వి. ఇచ్చట నొక కోకముడియొద్ద క్రమముగా ననేక వ్యాపారముల సంబంధమును చెప్పుటచే పర్యాయాలఙ్కారము.

సమాసములు :

నీవిసీమ్ని - నీవేః సీమా=నీవిసీమా, తస్మిన్=నీవిసీమ్ని.
తత్కరం - తస్య కరః=తత్కరః, తం=తత్కరం.

భావము :

ఆ దమయంతి కోకముడియొద్ద దానిని విప్పుటకై దూర్చిన ప్రియుని హస్తమును గట్టిగా వారించినది. కొన్ని దినములు గడచిన పిదప నా హస్తమును

వదులైన హస్తముతో వారించినది. క్రమముగా నామెకు సిగ్గు, భయము తొలగగా, కేవలము వలదు, వలదు, వలదను మాటలతో నిషేధించుచు క్రమముగా లజ్జ తొలగిపోవగనే మాటలతోనే యతని హస్తము చేసెడి కార్యమునకు విఘ్నము కల్గించుచుండినది. ॥73॥

శ్లో. రూపవేషవసనాఙ్గవాసనా
భూషణాదిషు పృథగ్విదగ్ధతాం,
సాఽన్యదివ్యయువతిభ్రమక్షమా
నిత్య మేత్య తమగా న్నవా నవా. 74

ప. వి. రూపవేషవసనాఙ్గవాసనాభూషణాదిషు-పృథక్-విదగ్ధతాం-సా-అన్యదివ్యయువతిభ్రమక్షమా-నిత్యమ్-ఏత్య-తమ్-అగాత్-నవా-నవా.

అర్థము:- రూపవేషవసనాఙ్గవాసనాభూషణాదిషు; రూపవేష=వేషము, అనగా పలురకములగు భూషణాదులచే నలంకరించుకొనుట, వసన = వలువ, అఙ్గవాసనా=ధూపాదులచే శరీరమునకు పరిమళము కల్పించుట, భూషణాదిషు = చేతికడియములు మున్నగువానితో కూడిన పలురకములగు నలంకరణవిషయములయందు, నిత్యం=ప్రతిదినము, పృథగ్విదగ్ధతాం; పృథక్=ప్రత్యేకమైన, విదగ్ధతాం=నేర్పును, ఏత్య=పొంది, యనగా ప్రతిదినము క్రొత్త క్రొత్త వేషరచనలను గావించుకొనుచు నని యర్థము. (కావుననే), నవా నవా=క్రొంగ్రొత్తదై విరాజిల్లు, సా=ఆ దమయంతి; అన్యదివ్యయువతిభ్రమక్షమా; అన్య = మఱియొకతెయగు, దివ్య = స్వర్గమునకు సంబంధించిన, యువతి=తరుణియైన, ఊర్వశిమున్నగు దానియొక్క, భ్రమ=భ్రాంతిని కల్గించుటయందు, క్షమా=శక్తికలదై, తం=ఆ నలుని, అగాత్=పొందినది.

సమాసములు :

రూపవేషవసనాఙ్గవాసనాభూషణాదిషు - రూపం చ, వేశశ్చ, వసనం చ, అఙ్గవాసనా చ, భూషణం చ=రూపవేషవసనాఙ్గవాసనాభూషణాని, రూపవేషవసనాఙ్గవాసనాభూషణాని ఆదిః యేషు తే=రూపవేషవసనాఙ్గభూషణాదయః, తేషు=రూపవేషవసనాఙ్గవాసనాభూషణాదిషు.

పృథగ్విదగ్ధతాం - విదగ్ధాయాః భావః=విదగ్ధతా, పృథక్ విదగ్ధతా= పృథగ్విదగ్ధతా, తాం=పృథగ్విదగ్ధతాం.

అన్యదివ్యయువతిభ్రమక్షమా - దివ్యా చ సా యువతిశ్చ = దివ్యయువతిః, అన్యా చ సా దివ్యయువతిశ్చ=అన్యదివ్యయువతిః, యువతేః భ్రమః = యువతిభ్రమః, అన్యదివ్యయువతిభ్రమే క్షమా=అన్యదివ్యయువతిభ్రమక్షమా.

భావము :

సౌందర్యమునందును, వివిధములగు వేషములను కల్పించుకొనుట యందును, వలువల విషయమునందును, శరీరమునకు పరిమళద్రవ్యముల నలదుకొను విషయమునందును, కంకణాది భూషణ ధారణముల యందును ప్రత్యేకమైన నేర్పును పొంది ప్రతిదినము కొంగ్రొత్తదై విలసిల్లు నాదమయంతి ఊర్వశి వంటి మరియొక దేవతాస్త్రీయో యను భ్రాంతిని కల్పించుచునానలుని బొందుచుండినది. ॥74॥

శ్లో. ఇఙ్గితేన నిజరాగసాగరం
సంవిభావ్య చటుభి ర్గుణజ్ఞతామ్
భక్తతాం చ పరిచర్యయాఽనిశం
సాధికాధికవశం వ్యధత్త తమ్ 75

ప. వి. ఇఙ్గితేన-నిజరాగసాగరం-సంవిభావ్య-చటుభిః-గుణజ్ఞతాం-భక్తతాం-చ-పరిచర్యయా-అనిశం-సా-అధికాధికవశం-వ్యధత్త-తమ్.

అర్థము: సా = ఆ దమయంతి, అనిశం = ఎల్లప్పుడు, ఇఙ్గితేన = కడకంటి చూపులు మున్నగు చేష్టలచే, నిజరాగసాగరం, నిజ = తనదైన, రాగసాగరం = అనురాగ మనెడి కడలిని, అనగా కడలివలె ఎల్లలేని యను రాగాతిశయమును, చటుభిః = ప్రియములైన వచనములచే, గుణజ్ఞతాం = నలునియొక్క గుణగ్రహణ స్వభావమును, తథా = అట్లే, పరిచర్యయా = సేవచే, భక్తతాం చ = భక్తి కల్గియుండుటను, సంవిభావ్య = చక్కగా నలునకు తెలియునట్లు చేసి, తం = ఆ ప్రియుని, అధికాధికవశం = ఉత్తరోత్తరము మిక్కిలి యధీనునిగా, వ్యధత్త = చేసినది.

సమాసములు :

నిజరాగసాగరం - నిజ శ్చాసౌ రాగశ్చ = నిజరాగః, నిజరాగ ఏవ సాగరః=నిజరాగసాగరః, తం=నిజరాగసాగరం.

గుణజ్ఞతాం- గుణం జానాతీతి=గుణజ్ఞః, గుణజ్ఞస్య భావః=గుణజ్ఞతా, తాం=గుణజ్ఞతాం.

అధికాధికవశం-అధికాత్ అధికః = అధికాధికః, అధికాధికం వశః = అధికాధికవశః, తం=అధికాధికవశం.

భావము :

ఆ దమయంతి నిరంతరము తన కడగంటిచూపులు మున్నగువానిచే తనకు నలునిపైనున్న యనురాగాతిశయమును, ప్రియవచనములచే నాతని గుణజ్ఞతను, సేవచే తన కాతనియందలి భక్తిభావమును నాతనిచే గ్రహింపచేసి యాతనిని పోను పోను క్రమముగా మిక్కిలి వశుని చేసుకొనినది. ॥75॥

శ్లో. స్వాఽఙ్గ మర్పయితు మేత్య వామతాం
రోషితం ప్రియ మథానునీయ సా,
ఆతదీయ హఠ సమ్బుభుక్షితం
నాఽన్వమన్యత పున స్తమర్థినమ్. 76

ప. వి. స్వాఙ్గమ్-అర్పయితు-మ్ఏత్య-వామతాం-రోషితం-ప్రియమ్- అథ-అనునీయ-సా-ఆతదీయహఠసంబుభుక్షితం-న-అన్వమన్యత-పునః - తమ్-అర్థినమ్.

అర్థము: సా=ఆ దమయంతి, స్వాఽఙ్గం=తనదైన వరాఙ్గము మున్నగువానిని, అర్పయితుం=నలుడు గావించెడి స్పర్శ మున్నగువానికై ఇచ్చుటకు, వామతాం = ప్రాతికూల్యమును, ఏత్య = పొంది, అథ = పిదప, రోషితం=కోరికను తీర్చనందువలన కోపించిన, ప్రియం=ప్రియుడైన నలుని, అనునీయ=పాదములు పట్టుకొనుట మున్నగువానితో నూరడించి,

పునః = మఱల, అర్థినం = వరాఙ్గాదుల నీయమని కోరుచున్న, తం = ఆ నలుని, ఆతదీయహఠసంబుభుక్షుతం; తదీయ = ప్రియునకు సంబంధించిన, హఠ = బలాత్కారముతో, (ఆ) సంబుభుక్షుతం = సంభోగించునంతవరకును, నాఽన్వమన్యత = అంగీకరింపలేదు.

సమాసములు :

ఆతదీయహఠసమ్బుభుక్షతం – తస్య ఇయం = తదీయా, సంభోక్తుః ఇచ్ఛా = సంబుభుక్షుతా, హఠాత్ సంబుభుక్షుతా = హఠసంబుభుక్షుతా, తదీయా చ సా హఠసంబుభుక్షుతా చ = తదీయహఠసంబుభుక్షుతా, తదీయహఠసంబుభుక్షుతాం అభివ్యాప్య = ఆ తదీయహఠసంబుభుక్షుతం.

భావము :

ఆ దమయంతి తన వరాంగము మున్నగు నవయవములను నలున కొసంగుటకు ప్రాతికూల్యమును వహించి, పిదప నందువలని రోషము చెందిన నలుని, పాదములను బట్టుకొనుట మున్నగువానిచే ప్రసన్నుని గావించెను. పిదప నతడు ఆ వరాంగము మున్నగు వాని నిమ్మని కోరగా నతడు బలాత్కారముగా లాగి సంభోగించునంతవఱకును, వరాంగాదుల నొసంగుటకు నంగీకరించలేదు. ॥76॥

శ్లో. ఆద్యసంగమ సమాదరా ణ్యధాత్
వల్లభాయ దధతీ కథఞ్చన,
అఙ్గకాని ఘనమానవామతా
వ్రీడలమ్బితదురాపతాని సా. 77

ప.వి. ఆద్యసంగమసమాదరాణి- అధాత్ - వల్లభాయ-దధతీ- కథం - చన- అఙ్గకాని-ఘనమానవామతావ్రీడలమ్బితదురాపతాని- సా.

అర్థము: సా = ఆ నలుని ప్రియురాలగు దమయంతి, ఘనమాన వామతావ్రీడలమ్బిత దురాపతాని, ఘన = ప్రగాఢములగు, మాన = ప్రణయకోపము వలని, వామతా = ప్రాతికూల్యమును, వ్రీడ = సిగ్గుఅనువానిచే, లంభిత =

పొందింపబడిన,దురాపతాని=దుర్లభత్వము కల్గిన, అఙ్గకాని=సుకుమారం లును, కావుననే దయతో ననుభవింపదగినట్టి యవయవములను, వల్లభాయ=ప్రియుడైన నలునికై, కథంచన=లజ్జ వలన మిక్కిలి ప్రయాసతో, దధతీ=ధరించుచు, (దదతీ=ఇచ్చుచు), ఆద్యసంగమ సమాదరాణి; ఆద్యసంగమ=మొదటి సంయోగకాలముతో, సమ = సమానమైన, ఆదరాణి=ఆదరము కల్గినవిగా, అధాత్=ధరించెను.

సమాసములు :

ఆద్యసంగమ సమాదరాణి- ఆద్యశ్చాసౌ సంగమశ్చ=ఆద్యసఙ్గమః, ఆద్యసంగమేన సమః=ఆద్య సంగమసమః, ఆద్యసంగమసమః ఆదరః యేషాం తాని = ఆద్యసంగమసమాదరాణి, తాని = ఆద్యసంగమ సమాదరాణి.

అఙ్గకాని-మృదూని అఙ్గాని=అంగకాని, తాని=అఙ్గకాని.

ఘనమానవామతా వ్రీడ లంభిత దురాపతాని- ఘనశ్చాసౌ మానశ్చ = ఘనమానః, వామాయాః భావః=వామతా, ఘనమానశ్చ, వామతా చ, వ్రీడశ్చ = ఘనమానవామతావ్రీడాః, ఘనమానవామతావ్రీడైః లమ్భితా=ఘనమానవామతావ్రీడలమ్భితా, దుఃఖేన ఆప్తుం శక్యాని= దురాపాణి, దురాపాణాం భావః=దురాపతా, ఘనమానవామతా వ్రీడ లమ్భిత దురాపతా యేషాం తాని = ఘనమానవామతావ్రీడ లమ్భిత దురాపతాని, తాని=ఘనమాన వామతావ్రీడ లమ్భిత దురాపతాని.

భావము :

ఆ దమయంతి ప్రగాఢమైన ప్రణయకోపముచేతను, ప్రాతికూల్యముచేతను, లజ్జచేతను, దుర్లభత్వము పొందింపబడిన తన సుకుమారములగు అవయవములను ప్రియుడైన నలుని కొఱకు, లజ్జవలని మిక్కిలి ప్రయాసచే ధరించుచు, మొదటి సంభోగము జరిగిన కాలముతో సమానమైన యాదరమునకు పాత్రములైన యాయవయవములను ప్రియున కర్పించినది. అనగా నాయవయవములు ప్రథమ సంభోగమునా డెట్లు నవనవత్వాదిగుణములతో కూడియుండినవో యట్లే యిప్పుడు నుండినవని యాశయము.

శ్లో. పత్యు రాగిరిశ మాతరు క్రమాత్
స్వస్య చాగిరిజ మాలతం వపుః,
తస్య చాఽర్హ మఖిలం పతివ్రతా
క్రీడతి స్మ తపసా విధాయ సా. 78

ప.వి. పత్యుః-ఆగిరిశమ్-ఆతరు-క్రమాత్-స్వస్య-చ-ఆగిరిజమ్-ఆలతం-వపుః-తస్య-చ - అర్హమ్-అఖిలం-పతివ్రతా-క్రీడతి-స్మ-తపసా-విధాయ-సా.

అర్థము :-పతివ్రతా=పతివ్రతయగు, సా=ఆ దమయంతి, తపసా=పతి సేవ యనెడి తపఃప్రభావముచే, క్రమాత్=క్రమముగా, ఔచిత్యము ననుసరించి, పత్యుః=భర్తయగు నలునకు, ఆగిరిశం= శివు నారంభించి, ఆతరు=వృక్షము వఱకు, స్వస్య చ= తనకును, అగిరిజం=పార్వతి నారంభించి, ఆలతం = తీగవరకును, వపుః = దేవగంధర్వోరగ మృగ విహగాది శరీరమును, తథా=అట్లే, తస్య=ఆ శరీరమునకు, అర్హం=తగిన, అఖిలం చ=సమస్తమైన క్రీడాసాధనమును, విధాయ= చేసి, క్రీడతి స్మ=ఆడుచుండెను. భర్త శంకరుని రూపమైనచో, తాను పార్వతిరూపమును, భర్త వృక్షరూపమైనచో, తాను తీగ రూపమును కల్పించుకొని యాడెను.

సమాసములు :

ఆగిరిశం - గిరిశ మారభ్య=ఆగిరిశం.
ఆతరు - తరు మభివ్యాప్య=ఆతరు.
అగిరిజం - గిరిజ మభివ్యాప్య=ఆగిరిజం.
ఆలతం - లతా మభివ్యాప్య=ఆలతం.
పతివ్రతా - పత్యౌ వ్రతం యస్యాః సా=పతివ్రతా.

భావము :

పతివ్రతయగు నా దమయంతి పతిసేవ యనెడి తపః ప్రభావము చేతను, దేవతలు తనకు కోరిన రూపమును ధరించుటకై యిచ్చిన వరముయొక్క ప్రభావము

భావము :

ఆ దమయంతి నలునితో క్రీడించని ప్రదేశమే లేదు. ఆమె నలునితో క్రీడించని నది లేదు. సముద్రము లేదు. చెఱువు లేదు. అట్లే యామె క్రీడించని యడవియు లేదు. ఆమె క్రీడించని పర్వతభూమియు లేదు. ఆమె క్రీడించని దేశము లేదు, ఆమె క్రీడించని ప్రపంచము లేదు. ఎట్టి విధమైన కామశాస్త్ర ప్రసిద్ధమైన ధేనుకాది బంధములతో నామె నలునితో క్రీడింపలేదో అట్టి విధమే లేదు. అనగా నామె యంతటను నలునితో క్రీడించెనని ఆశయము. ॥79॥

శ్లో. నమ్రయాంశుకవికర్షిణి ప్రియే!
వక్త్రవాతహతదీప్రదీపయా,
భర్తృమౌలిమణిదీపితా స్తయా
విస్మయేన కకుభో నిభాలితాః. 80

ప. వి. నమ్రయా-అంశుకవికర్షిణి-ప్రియే-వక్త్రవాతహతదీప్రదీపయా - భర్తృమౌలిమణిదీపితాః-తయా-విస్మయేన-కకుభః-నిభాలితాః.

అర్థము : ప్రియే = నలుడు, అంశుకవికర్షిణి సతి = కట్టబడిన చీరను లాగగనే; నమ్రయా = లజ్జచే వరాంగమును కనబడకుండ చేయుటకై వంగినట్టి, వక్త్రవాతహతదీప్రదీపయా, వక్త్ర = ముఖముయొక్క, వాత = గాలిచే, హత = చల్లార్చబడిన, దీప్ర = ప్రకాశించెడి, దీపయా = దీపముకల్గిన, తయా = ఆ దమయంతిచే, భర్తృమౌలిమణిదీపితాః, భర్తృ = భర్తయైన నలునియొక్క. మౌలి = కిరీటమందలి, మణి = మణికాంతులతో, దీపితాః = ప్రకాశితములైన, కకుభః = దిక్కులు, విస్మయేన = ఆశ్చర్యముతో, నిభాలితాః = చూడబడినవి.

సమాసములు :

అంశుకవికర్షిణి - అంశుకం వికర్షతీతి = అంశుకవికర్షీ, తస్మిన్ = అంశుకవికర్షిణి.

వక్త్రవాతహతదీప్రదీపయా - వక్త్రస్య వాతః = వక్త్రవాతః, వక్త్ర వాతేన హతః = వక్త్రవాతహతః, వక్త్రవాతహతః దీపః యయా సా = వక్త్రవాతహతదీపా, తయా = వక్త్రవాతహతదీపయా.
భర్తృమౌలిమణిదీపితాః - భర్తుః మౌలిః = భర్తృమౌలిః, భర్తృ మౌలౌ మణయః = భర్తృమౌలిమణయః, భర్తృమౌలిమణిభిః దీపితాః = భర్తృమౌలిమణిదీపితాః.

భావము :

ప్రియుడైన నలుడు దమయంతి ధరించిన వలువను లాగగనే యామె లజ్జతో తన వరాంగమును దాచుటకై తన పూర్వశరీరమును వంచి నోటితో దీపము నార్పినది. అప్పుడు నలుని కిరీటమందలి రత్నకాంతులు పఱువగనే వెలుతురు యథాప్రకారముగా వ్యాపింపగనే యామె యాశ్చర్యముతో దిక్కులు చూచినది.

శ్లో. కాన్తమూర్ధ్ని దధతీ పిధిత్సయా
తన్మణేః శ్రవణపూర ముత్పలమ్,
రన్తు మర్చన మివాఽఽచరత్ పురః
సాస్య వల్లభతనో ర్మనోభువః. 81

ప. వి. కాన్తమూర్ధ్ని-దధతీ-పిధిత్సయా- తన్మణేః- శ్రవణపూరమ్- ఉత్పలం- రన్తుమ్-అర్చనమ్ - ఇవ- ఆచరత్- పురః- సా- అస్య- వల్లభతనోః- మనోభువః.

అర్థము : సా = ఆ దమయంతి, తన్మణేః, తత్ = ఆ భర్తయొక్క, మణేః = తలయందున్న రత్నమును, పిధిత్సయా = కప్పిపుచ్చవలెనను కోరికచే, కాంతమూర్ధ్ని, కాంత = ప్రియుడైన నలునియొక్క, మూర్ధ్ని = తల యందు, శ్రవణపూరం, శ్రవణ = తన చెవికి, పూరం = భూషణమైన, ఉత్పలం = నల్లకలువను, దధతీ = ఉంచుచున్నదై, రంతుం = సురత కేళిని జరుపుటకు, పురః = తొలుత ననగా ప్రారంభమున, స్వవల్లభతనోః,

స్వవల్లభ = తన ప్రియుడైన నలునియొక్క, తనోః = శరీరముకల్గిన, మనోభువః = మన్మథునకు, అర్చనం = పూజను, ఆచరదివ = ఆచరించెనో యనునట్లుండెను.

సమాసములు :

కాన్తమూర్ధ్ని - కాన్తస్య మూర్ధా = కాన్తమూర్ధా, తస్మిన్ = కాన్తమూర్ధ్ని.

తన్మణేః - స చాసౌ మణిశ్చ = తన్మణిః, తస్య = తన్మణేః.

పిధిత్సయా - పిధాతుం ఇచ్ఛా = పిధిత్సా, తయా = పిధిత్సయా.

స్వవల్లభతనోః - స్వస్యాః వల్లభః = స్వవల్లభః, స్వవల్లభ ఏవ తనుః యస్య సః = స్వవల్లభతనుః, తస్య = స్వవల్లభతనోః.

భావము :

ఆ దమయంతి తన భర్తయొక్క తలపై నున్న రత్నమును కప్పిపుచ్చుటకు కోరుచు, తన కర్ణమునకు భూషణమైన నల్లకలువను ప్రియుని శిరమునందుంచుచున్నదై సురతప్రారంభమున, తన ప్రియునే శరీరముగా కల్గిన మన్మథునకు పూజ చేసినదో యనున ట్లుండినది. ॥81॥

శ్లో. తం పిధాయ ముదితాఽథ పార్శ్వయోః
వీక్ష్య దీప ముభయత్ర సా స్వయోః,
చిత్త మాప కుతుకాద్భుతత్రపా
తజ్కసఙ్కట నివేశితస్మరమ్. 82

ప.వి. తం-పిధాయ-ముదితా-అథ-పార్శ్వయోః - వీక్ష్య-దీపం-ఉభయత్ర-సా-స్వయోః-చిత్తమ్-ఆప-కుతుకాద్భుతత్రపాతఙ్కసఙ్కటనివేశితస్మరమ్.

అర్థము : సా = ఆ దమయంతి, తం = వెలుగు నొసంగెడి తలలోని రత్నమును, పిధాయ = తన చెవియందలి కలువపూవుచే కప్పి, ముదితా = చీకటి

ఏర్పడుటవలన సంతోషించిన దాయెను. అథ=పిదప, స్వయోః=తనవి యగు, ఉభయత్ర=రెండైన, పార్శ్వయోః=ప్రక్కలయందు, దీపం= వెలిగింపబడిన రెండు దీపములను, వీక్ష్య=చూచి, కుతుకాద్భుతత్ర పాతజ్కసంకట నివేశితస్మరం, కుతుక = ఆకస్మికముగా దీపమును చూచుటవలన కౌతుకము, అద్భుత =ఆశ్చర్యము, అనగా వార్పి వేయబడి నను మఱల వెలిగినందువలన ఆశ్చర్యమును, త్రపా=సిగ్గు, అనగా భర్త తన వస్త్రము తొలగించుటవలన సిగ్గు, ఆతఙ్క = ఏమి ఇది? ఎప్పుడు చూడని పనిగా నున్నదే! యను సందేహము అను వీనియొక్క సఙ్కట=సంఘర్షణమునందు, నివేశిత=ఉంచబడిన, స్మరం=మన థుని కల్గిన, చిత్తం=మనస్సును, ప్రాప=పొందినది.

సమాసములు :

కుతుకాద్భుతత్రపాతఙ్కసఙ్కటనివేశితస్మరం- కుతుకం చ అద్భుతం చ త్రపా చ, ఆతఙ్కశ్చ = కుతుకాద్భుతత్రపాతఙ్కాః, కుతుకాద్భు తత్రపాతఙ్కానాం సఙ్కటం = కుతుకాద్భుతత్రపాతఙ్కసఙ్కటం, కుతుకాద్భుతత్రపాతఙ్క సఙ్కటే నివేశితః స్మరః యస్మిన్ తత్ = కుతుకాద్భుతత్రపాతఙ్కసఙ్కట నివేశితస్మరం.

భావము :

ఆ దమయంతి తన శరీరమును ప్రకాశపరచెడి యా నలుని శిరోరత్న మును తన కర్ణభూషణమగు కలువతో కప్పి, పిదప తన కిరుప్రక్కల వెలుగు చున్న దీపమును చూచి ఆకస్మికముగా దీపములు వెలుగుచున్నందులకు కౌతు కముతో ఆర్పినదైనను, వెలుగుచున్నందులకు ఆశ్చర్యముతోడను, ప్రియుడు వస్త్రమును విప్పినందులకు సిగ్గుతోడను, ఎప్పుడు ఎరుగని ఈ పని ఏమిటి? అను సందేహముతోడను కూడినదై, యాకౌతుకాది భావములయొక్క సంఘర్షణ యందు ఉంచబడిన కామముతో కూడిన మనస్సును వహించినది. అనగా అంత మిక్కుటముగా ఆమెకు కామము వర్ధిల్లినను, అది ఆ సమయమునందు కొలదిగా తగ్గినదని యాశయము. ॥82॥

శ్లో. ఏకకస్య శమనే పరం పున
ర్జాగ్రతం శమిత మప్యవేక్ష్య తమ్,
జాతవహ్నివరసంస్మృతిః శిరః
సా విధూయ నిమిమీల కేవలమ్. 83

ప.వి. ఏకకస్య-శమనే-పరం-పునః-జాగ్రతం-శమితమ్-అపి -అవేక్ష్య-తం - జాతవహ్నివరసంస్మృతిః-శిరః-సా-విధూయ-నిమిమీల-కేవలమ్.

అర్థము: ఏకకస్య=ఆ దీపములలో ఒక్క దీపమును, శమనే=ఆర్పగా, పరం =మఱియొక, తం=దీపమును, పునః=మఱల, జాగ్రతం=వెలుగుచున్న దానినిగా, అవేక్ష్య= చూచి, జాతవహ్నివర సంస్మృతిః, జాత =పుట్టిన (కల్గిన) వహ్నివర సంస్మృతిః=అగ్నిదేవు డొసంగినట్లు వర దానమును స్మరించినదై. అనగా స్వయంవరకాలమందు అగ్నిదేవుడు (4-74) శ్లోకమునందు "యా దాహతా పౌపయికీ తను ర్మే" అను వచనముచే దాహతాపములకు సాధనమగు తన దేహము నలునకు స్వాధీనమై యుండునని ఇచ్చిన వరమును స్మరించినదై, శిరః = తన శిరస్సును, విధూయ = స్మరించుట నభినయించు విధమున కంపింపచేసి, కేవలం= కేవలము, నిమిమీల =కన్నులను మూసినది అని అర్థము.

సమాసములు :

జాతవహ్నివరసంస్మృతిః-వహ్నేః వరః=వహ్నివరః, వహ్నివరస్య సంస్మృతిః=వహ్నివరసంస్మృతిః, జాతా వహ్నివరసంస్మృతిః యస్యాః సా=జాతవహ్నివరసంస్మృతిః

భావము :

ఆ దమయంతి ఒక దీపము నార్పగనే మఱియొక దీపము వెలుగ జొచ్చినది. ఇట్లు దీపము లార్పుచున్నను మఱల నలుని మాయతో అది వెలుగుచునే యుండెను. అప్పుడు దమయంతి స్వయంవరకాలమందు అగ్నిదేవుడు దాహ

తాపములకు సాధనమగు తన శరీరమును నలుని వశమం దుండునట్లు వర మొసంగిన విషయమును తల నాడించి జ్ఞప్తికి తెచ్చుకొనినదై యా యగ్నిదేవుని వర ప్రభావముచే నలఁడు దీపముల నార్పనీయక వెలిగించుచున్నాడని గ్రహించి ఏమియు చేయునది లేక సిగ్గుతో కన్నులను మూసుకొనినది.

శ్లో. పశ్య ! భీరు ! న మయాఽపి దృశ్యసే
యన్నిమేషితవతీ దృశావపి,
ఇత్యనేన పరిదృశ్య సా తమః
సంవిధాయ సమభోజి లజ్జయా. 84

ప. వి. పశ్య-భీరు-న-మయా-అపి-దృశ్యసే-యత్-నిమేషితవతీ- దృశౌ-అపి-ఇతి-అనేన-పరిదృశ్య-సా-తమః-సంవిధాయ-సమభోజి-లజ్జయా.

అర్థము: హే భీరు !=ఓ భయస్వభావముగల ఉత్తమ స్త్రీజాతికి చెందిన దమయంతీ !, యత్=ఎందువలన, దృశౌ=నేత్రములను రెంటిని, నిమేషితవతీ=సిగ్గుచే మూసికొనినదానవుగా, అసి=అగుచున్నావో, తత్=అందువలన, మయా=నాచే, అపి న దృశ్యసే = చూడబడవా ఏమి ? నీవు కన్నులను మూసికొనినచో నేను నిన్ను చూడలేకపోయెదనా ! తప్పక చూడగలనని యర్థము. పశ్య=చూడుము, ఇతి=ఇట్లు, అనేన ఈ నలునిచే, పరిహాస్య=పరిహసించి, తమః=చీకటి, సంవిధాయ=కల్పింపబడి, లజ్జితా=సిగ్గుపడిన, సా=ఆ దమయంతి, సమభోజి=సంభోగింపబడినది.

సమాసములు :

లజ్జితా-లజ్జా అస్య సంజాతా ఇతి=లజ్జితా

భావము :

లజ్జయే భూషణముగాగల ఉత్తమ స్త్రీ జాతికి చెందిన ఓ దమయంతీ ! నేను చూచెదనని సిగ్గుతో కన్నులను రెంటిని మూసుకొంటివి. కాని నాకు నీవు

కనబడక పోయెదవా! తప్పక కనబడగలవు. లేదా, నీవు నీ శరీరమును కన బడకుండునట్లు చేయుటకు శరీరమును వస్త్రములతో కప్పుకొనుట యుచితమే. కాని నీవు కన్నులను మూసుకొనుటచే ప్రయోజనము లేదు. కాన కన్నులను తెఱచి చూడుము అని నలుడు పరిహాసము గావించి తన ఇచ్ఛచేతనే దీపము లార్పి చీకటిని కల్పించి సిగ్గుపడుచున్న దమయంతిని సంభోగించెను. ॥84॥

శ్లో. చుమ్బ్యసేఽయ మయ మఙ్క్ష్యసే నఖైః
శ్లిష్యసేఽయ మయ మర్ప్యసే హృది,
నో పునర్న కరవాణి తే గిరం
హుం త్యజ త్యజ తవాఽస్మి కింకరా. 85

ప. వి. చుమ్బ్యసే-అయమ్-అయమ్ - అఙ్క్ష్యసే - నఖైః-శ్లిష్యసే-అయమ్ - అయమ్-అర్ప్యసే-హృది-న-పునః-న-కరవాణి-తే-గిరం-హుం- త్యజ- త్యజ-తవ-అస్మి-కిఙ్కరా.

అర్థము: హే ప్రియతమ!=మిక్కిలి ప్రియుడవైన ఓ మహారాజా, అయం= ఈనీవు, చుమ్బ్యసే=ముద్దిడబడుచున్నావు. అయం= ఈనీవు, నఖైః= గోరులచే, అఙ్క్ష్యసే=గిల్లుటవలన గుర్తింపబడుచున్నావు. అయం= ఈనీవు, శ్లిష్యసే=కౌగలింపబడుచున్నావు అయం=ఈనీవు, హృది= ఱొమ్మునందు, అర్ప్యసే=చేర్చుకొనబడుచున్నావు. తే=నీయొక్క, గిరం=మాటను అనగా ముద్దు పెట్టుకొనుట మున్నగు మాటను, పునః= మఱల, న కరవాణి=చేయనా ఏమి?, ఇతి=అనునది, నో న=లేదనుట లేదు. అనగా తప్పక చేయగలనని యర్థము. హుం=అట్లే, త్యజ త్యజ=వదలుము, వదలుము. తే=నీకు, కిఙ్కరా=దాసినిగా, అస్మి=అగుచున్నాను. కాన నీ కోరికను అంతయు నేను తీర్చవలయు నని యర్థము.

భావము :

ఓ ప్రియతమా! నిన్ను ముద్దిడుకొనుచున్నాను. నిన్ను గోరులతో గిల్లు చున్నాను. నిన్ను కౌగిలించుకొనుచున్నాను. నిన్ను ఱొమ్ముపైకి చేర్చుకొను

చున్నాను. ముద్దులు మున్నగువానిని నీవు కోరినచో మరల నేను తప్పక చేయ గలను. నేను నీ దాసిని. కాన నీ యభిలషితములను తీర్చగలను. ॥85॥

శ్లో. ఇత్యలీకరతకాతరా ప్రియం
విప్రలభ్య సురతే హ్రియం చ సా,
చుమ్బనాది వితతార మాయినీ
కిం విదగ్ధమనసా మగోచరః. 86

ప. వి. ఇతి-అలీకరతకాతరా-ప్రియం-విప్రలభ్య-సురతే-హ్రియం - చ - సా-చుమ్బనాది-వితతార-మాయినీ-కిం-విదగ్ధమానసామ్-అగోచరః.

అర్థము: ఇతి=ఇట్లు, అలీకరతకాతరా; అలీక=అసత్యముగా, రత=సురత కేళియందు, కాతరా=భయముచెందినదై, అనగా సురతమందు నసత్యపు భీతి నభినయించుచు వాస్తవమగు భీతి లేనిదై, మాయినీ=మాటలలో నేర్పు మున్నగు కపటములయందు సమర్థురాలైన, సా=ఆ దమయంతి, సురతే=సంభోగక్రీడయందు, ప్రియం=ప్రియుడైన నలుని, హ్రియం చ=సిగ్గును, విప్రలభ్య=వంచించి, చుమ్బనాది=ముద్దిడుట మున్నగు దానినే, వితతార=నలునికై యిచ్చినది. తథాహి=అది యుక్తమే. విదగ్ధమనసాం=సమయమునకు దగిన వ్యవహారముల యందు నేర్పు గల మనస్సుతో కూడినవారికి, కిం=ఎయ్యది, అగోచరః=విషయము కాదు. అన్ని విధములైన నేర్పులు వారికి గోచరించునని యర్థము.

సమాసములు :

అలీకరతకాతరా – అలీకం చ తత్ రతం చ=అలీకరతం, అలీకరతే కాతరా=అలీకరతకాతరా.

చుమ్బనాది– చుమ్బనం ఆదిః యస్య తత్=చుమ్బనాది.

విదగ్ధమనసాం-విదగ్ధం మనః యాసాం తాః=విదగ్ధమనసః, తాసాం= విదగ్ధమానసాం.

అగోచరః– న గోచరః=అగోచరః.

భావము :

ఇవ్విధముగా సంభోగమునందు కృత్రిమపు భయము నభినయించుచున్నట్టి, వాక్చాతుర్యము గల యా దమయంతి ప్రియుడగు నలుని లజ్జను వంచించి కేవలము అధరపానము మున్నగువానినే నలున కిచ్చెను. ఆమె మధ్యమ నాయికగా నుండినను ముగ్ధాస్వభావమును వెల్లడించుటవలన సురతమును చేయనందువలన ప్రియునకు వంచన జరిగినది. మఱియు చుంబనము మున్నగు వానియందు నధికముగా సిగ్గు సంభవించినను నట్టి సిగ్గును పొందనందువలన లజ్జకును వంచన జరిగినది. లోకమున నేర్పుకత్తెల మనస్సులకు విషయము కానిదేది కలదు? ॥86॥

శ్లో. స్వేప్సితోద్గమిత మాత్రలుప్తయా
దీపికాచపలయా తమోఘనే,
నిర్విశఙ్కరతజన్మతన్ముఖా
కూతదర్శనసుఖా న్యభుఙ్క్త సః. 87

ప.వి. స్వేప్సితోద్గమితమాత్రలుప్తయా-దీపికాచపలయా-తమోఘనే-నిర్విశఙ్కరతజన్మతన్ముఖాకూతదర్శనసుఖాని-అభుఙ్క్త-సః.

అర్థము:- సః = ఆ నలుడు, తమోఘనే; తమః = చీకటియనెడి, ఘనే = మేఘమందు, స్వేప్సితోద్గమితమాత్రలుప్తయా; స్వేప్సిత = తనయిచ్ఛచేతనే, ఉద్గమితమాత్ర = జ్వలించినక్షణమందే, లుప్తయా = ఆరినట్టి, దీపికాచపలయా; దీపికా = దీపమనెడి, చపలయా = మెఱపుతీగచే, నిర్విశఙ్కరతజన్మతన్ముఖాకూతదర్శనసుఖాని; నిర్విశఙ్క = చీకటివలన భయము లేనట్టి, రత = సంభోగముచే, జన్మ = ఏర్పడిన, తన్ముఖ = ఆ దమయంతి ముఖమందలి, ఆకూత = చేష్టలను, దర్శన = చూచుటవలని, సుఖాని = సుఖములను, అభుఙ్క్త = అనుభవించెను.

శ్లో. యద్భ్రువౌ కుటిలితే తయా రతే
మన్మథేన తదనామి కార్ముకమ్,
యత్తు హుం హుమితి సా తథా వ్యధా
త్తత్ స్మరస్య శరముక్తిహుఙ్కృతమ్. 88

ప. వి. యత్-భ్రువౌ-కుటిలితే-తయా-రతే-మన్మథేన-తత్-అనామి-కార్ముకం-యత్- తు-హుం- హుం-ఇతి- సా- తథా-వ్యధాత్-తత్-స్మరస్య-శరముక్తిహుఙ్కృతమ్.

అర్థము: తయా=ఆ దమయంతిచే, రతే = సంభోగకాలమునందు, యత్= ఎట్లు, భ్రువౌ=కనుబొమ్మలు, కుటిలితే = వంకరగా త్రిప్పబడినవో, తత్ = ఆ విధముగా వంచుటయే, మన్మథేన = మన్మథునిచే, కార్ముకం=ధనుస్సు, అనామి=వంచబడుట యని యర్థము. అనగా నా కనుబొమ్మలు రెండును మన్మథుని విల్లువలె మనోహరములని భావము. కించ=మరియు, సా=ఆ దమయంతి, తథా=అట్లు రమించుకాలము నందు, హుంహుమితి=సుఖాధిక్యముచే "హుంహుం" అను శబ్దమును, యత్ = ఎందువలన, వ్యధాత్ =చేసెనో! తత్ = ఆ హుంకారమే, స్మరస్య=మన్మథునియొక్క, శరముక్తిహుఙ్కృతం, శర = బాణములను, ముక్తి=విడచిపెట్టునప్పుడు ఏర్పడు, హుఙ్కృతం=హుంకారముగా, అభూత్ =ఆయెను.

సమాసములు :

శరముక్తిహుఙ్కృతమ్-శరాణాం ముక్తిః = శరముక్తిః, శరముక్తేః హుఙ్కృతమ్=శరముక్తిహుఙ్కృతమ్.

భావము :

సంభోగకాలమందు దమయంతి తన కనుబొమ్మలను వంకరగా చేయుటయే మన్మథుడు విల్లువంచుట యగుచున్నది. అట్లే యామె సంభోగకాలము

నందు కల్గునట్టి సుఖాధిక్యము వలన చేసెడి "హుంహుం" ధ్వనులు మన్మథుడు బాణములు వదలునప్పుడు కల్గెడి హుంకార ధ్వనులుగా నేర్పడినవని యాశయము.

శ్లో. ఈక్షితోపదిశతీవ నర్తితుం
తత్క్షణోదితముదం మనోభవమ్
కాన్తదన్త పరిపీడితాఽధరా
పాణిధూనన మియం వితన్వతీ. 89

ప. వి. ఈక్షితా - ఉపదిశతి - ఇవ-నర్తితుం-తత్క్షణోదితముదం-మనోభవం - కాన్తదన్తపరిపీడితాధరా-పాణిధూననమ్-ఇయం-వితన్వతీ.

అర్థము: కాన్తదన్తపరిపీడితాఽధరా, కాన్త = ప్రియునియొక్క, దన్త = దంతములచే, పరిపీడిత = నొప్పింపబడిన, అధరా = పెదవి కల్గినదై, (కావుననే) పాణిధూననం, పాణి = చేతితో, ధూననం = నెట్టుటను, వితన్వతీ = చేయుచున్న, ఇయం = ఈ దమయంతి, తత్క్షణోదిత ముదం, తత్క్షణ = ఆ క్షణమునందే, ఉదిత = ఉద్భవించిన, ముదం = సంతోషముకల్గిన, అనగా సంభోగకాలమందు తన మహిమను చూపుట వలన హర్షించిన, మనోభవం = మన్మథుని, నర్తితుం = నాట్యము చేయుటకు, ఉపదిశతీవ = బోధించుచున్నదో యను నట్లుండినదిగా, ఈక్షితా = చూడబడినది. మన్మథా ! నీవు ఈ విధముగా నాట్యము చేయ వలయునని యతనికి నాట్యము నేర్పుచున్నాదా యనునట్లు ఆ దమయంతి చూడబడినదని యర్థము.

సమాసములు :

తత్క్షణోదితముదం-స చాసౌ క్షణశ్చ = తత్క్షణః, తత్క్షణం ఉదితా = తత్క్షణోదితా, తత్క్షణోదితా ముత్ యస్య సః = తత్క్షణోదితముత్, తం = తత్క్షణోదితముదమ్.
కాన్తదన్తపరిపీడితాధరా-కాన్తస్య దన్తాః = కాన్తదన్తాః, కాన్తదన్తైః పరిపీడితః అధరః యస్యాః సా = కాన్తదన్తపరిపీడితాధరా,
పాణిధూననం - పాణ్యోః ధూననం = పాణిధూననం, తత్ = పాణిధూననం.

భావము :

సంభోగకాలమునందు ప్రియుడగు నలుడు దంతములతో ప్రియురాలగు దమయంతియొక్క పెదవిని కొఱకుట వలన నామె బాధపడినదై తన చేతులను విదలించుచు నతనిని నెట్టివేయుచుండినది. అది సంభోగ కాలమందు తన ప్రభావమునుఁ జూచి హర్షించుచున్న మన్మథునికి నృత్యమును నేర్పున ట్లుండినది. నాట్యమును హస్తనృత్యముతోడనే గురువులు శిష్యులకు బోధించుట ప్రసిద్ధము.

శ్లో. సా శశాక పరిరంభదాయినీ
గాహితుం బృహదురః ప్రియస్య న,
చక్షమే స చ న భఙ్గురభ్రువ
స్తుఙ్గపీనకుచదూరతాం గతమ్. 90

ప. వి. సా-శశాక-పరిరమ్భదాయినీ - గాహితుం-బృహత్-ఉరః-ప్రియస్య-న-చక్షమే-సః-చ-న-భఙ్గురభ్రువః-తుఙ్గపీనకుచదూరతాం-గతమ్.

అర్థము : పరిరమ్భదాయినీ, పరిరమ్భ=ఆలింగనమును, దాయినీ=ఇచ్చునట్టి, సా=ఆ దమయంతి, ప్రియస్య=ప్రియుడగు నలునియొక్క, బృహత్=విశాలమైన, ఉరః=ఱొమ్మును, గాహితుం=ప్రవేశించుటకు, న శశాక=శక్తురాలు కాలేదు. ఏలయనగా నలుని వక్షఃస్థలముకంటె తనది స్వల్పమైనది. స చ = ఆ నలుడును, భఙ్గురభ్రువః, భఙ్గుర=వంపులు తిరిగిన, భ్రువః=కనుబొమ్మలుకల్గిన, తుఙ్గపీనకుచదూరతాం, తుఙ్గ=ఎత్తైన, పీన=బలసిన, కుచ స్తనములచే, దూరతాం=వ్యవధానమును, గతం=పొందిన, ఉరః=వక్షఃస్థలమును, గాహితుం=ప్రవేశించుటకును, న చక్షమే=శక్తుడు కాలేదు. ఏలయనగా చనుదోయి ఎత్తుగను స్థూలముగను నుండి వ్యవధానమును గల్గించినది.

సమాసములు :

పరిరమ్భదాయినీ - పరిరంభం దదాతీతి=పరిరంభదాయినీ.
భఙ్గురభ్రువః - భఙ్గురే భ్రువౌ యస్యాః సా = భఙ్గురభ్రూః, తస్యాః=భఙ్గురభ్రువః.

తుఙ్గపీనకుచదారతాం - తుఙ్గౌ చ తౌ పీనౌ చ=తుఙ్గపీనౌ, తుఙ్గపీనౌ చ తౌ కుచౌ చ = తుఙ్గపీనకుచౌ, దూరస్య భావః = దూరతా, తుఙ్గపీనకుచాభ్యాం దూరతా=తుఙ్గపీనకుచదూరతా, తాం=తుఙ్గపీనకుచ దూరతాం.

భావము :

ఆ దమయంతి నలుని కౌగిలించుటకు పూనుకొనినదైనను నాతని విశాల వక్షఃస్థలమును ఆమె ప్రవేశింపలేకపోయినది. అట్లే ఆనలుడును నామె వక్షః స్థలమున ఎత్తైనవియు, లావైనవియునగు నామె స్తనములతో వ్యవహితమైనందు వలన దానిని ప్రవేశింపలేకపోయెను.

వి. (1) ఆధేయమైన దమయంతి యొడలకంటెను నాధార మగు నలుని వక్షః స్థలము నధికముగా చెప్పుటవలన నధికాలఙ్కారము.

(2) చనుదోయియొక్క ఔన్నత్యస్థూలత్వములు వక్షఃస్థలముతో సంబంధము కల్పించుకొనుచున్నను, నది లేదనుటవలన అసంబంధాతిశయోక్తి. ॥190॥

శ్లో. బాహువల్లి పరిరంభమణ్డలీ
యా పరస్పర మపీడయ త్తయోః,
ఆస్త హేమనలినీ మృణాలజః
పాశ ఏవ హృదయేశయస్య సః. 91

ప. వి. బాహువల్లిపరిరంభమణ్డలీ-యా-పరస్పరమ్-అపీడయత్-తయోః-ఆస్త-హేమనలినీమృణాలజః-పాశః-ఏవ-హృదయేశయస్య-సః.

అర్థము : తయోః=ఆ దమయంతీనలులయొక్క, యా=ఏ, బాహువల్లిపరిరంభ మణ్డలీ, బాహువల్లి=భుజములనెడి తీగలచే, పరిరంభ=ఒండొరులను కౌగలించుకొనుటనే నేర్పడిన, మండలీ=పరివేష్టనము అనగా చుట్టుకొని యుండుట, యనగా నాలుగు భుజములచే ఒండొరులను చుట్టిపట్టుకొనుట వలన నేర్పడిన గుండ్రపుటాకారము, పరస్పరం=ఒండొరులను, అపీడ

యత్ = పీడించినది, సః = ఆ యాలింగనవ్యాపారము, హృదయేశయస్య = హృదయమందు శయనించు మన్మథునకు, హేమనలినీ మృణాలజః, హేమనలినీ = పసిడితామరతీగల, మృణాల = కాడనుండి, జః = ఏర్పడినదిగా కనబడెడి, పాశ ఏవ = బంధనసాధనమగు త్రాడుగా ఆస్త = ఉండినది.

వి. బాహువులతో నొండొరులఁ గౌగలించుకొనుటవలన నేర్పడిన మండలాకారము పాశము గాకపోయినను, పాశముగా భావింపబడుట వలన ఉత్ప్రేక్ష. వ్యఞ్జకముగా "ఏవ" కారమును ప్రయోగించుట వలన అది వాచ్యము.

సమాసములు :

బాహువల్లిపరిరంభమణ్డలీ - బాహూ వల్లీ ఇవ = బాహువల్లీ, బాహువల్లిభ్యాం పరిరంభః = బాహువల్లి పరిరంభః, బహువల్లి పరిరంభేణ మణ్డలీ = బాహువల్లి పరిరంభమండలీ.

హేమనలినీ మృణాలజః - హేమమయీ నలినీ = హేమనలినీ, హేమనలిన్యాః మృణాలం = హేమనలినీమృణాలం, హేమనలినీ మృణాలాత్ జాయత ఇతి = హేమనలినీమృణాలజః.

హృదయేశయస్య - హృదయే శేత ఇతి = హృదయేశయః, తస్య = హృదయేశయస్య.

భావము :

ఆ దమయంతీ నలులు తీగలవంటి తమ తమ భుజముల జంటతో, ననగా నాలుగు భుజములతో ఒండొరులను కౌగలించుకొనుటవలన నేర్పడిన వర్తులాకారము, పసిడి తామర కాడలతో నేర్పడిన మన్మథునియొక్క పాశాయుధము, అనగా బంధించెడి త్రాడుగ నుండినది. ॥91॥

శ్లో, వల్లభేన పరిరంభపీడితౌ
ప్రేయసీ హృది కుచా వవాపతుః,
కేలతీమదనయో రుపాశ్రయే
తత్ర వృత్తమిలతోపధానతామ్. 92

ప. వి. వల్లభేన-పరిరంభపీడితౌ- ప్రేయసీహృది - కుచౌ - అవాపతుః - కేలతీ మదనయోః-ఉపాశ్రయే-తత్ర-వృత్తమిలతోపధానతామ్.

అర్థము :- వల్లభేన = ప్రియుడగు నలునిచే, పరిరంభపీడితౌ; పరిరంభ= ఆలింగనముచే, పీడితౌ=నలుపబడిన, ప్రేయసీహృది; ప్రేయసీ= మిక్కిలి ప్రియురాలగు దమయంతి యొక్క, హృది=రొమ్ముపైని, కుచౌ = స్తనములే, కేలతీమదనయోః = రతీ, మన్మథులకును, ఉపాశ్రయే=ఆధారమైన, తత్ర=ఆ దమయంతి రొమ్మునందు, వృత్తమిలితోపధానతాం; వృత్త=గుండ్రములై, మిలిత = ఒంటొంటితో గలసిన, ఉపధానతాం=దిండుగా నుండుటను, అపతురివ=పొందినవో యనునట్లుండినవి.

వి. దమయంతి వక్షఃస్థలము నందలి స్తనములు ఉపధానములు కాక పోయినను ఉపధానత్వము పొందినవో యని భావించుట వలన ఉత్ప్రేక్ష.

సమాసములు :

పరిరంభపీడితౌ - పరిరంభేణ పీడితౌ=పరిరంభపీడితౌ.
ప్రేయసీహృది - ప్రేయస్యాః హృత్= ప్రేయసీహృత్, తస్మిన్= ప్రేయసీహృది.
కేలతీమదనయోః - కేలతీ చ మదనశ్చ = కేలతీమదనౌ, తయోః= కేలతీమదనయోః.

వృత్తమిలితోపధానతాం - వృత్తే చ తే మిలితే చ = వృత్తమిలితే, వృత్తమిలితే చ తే ఉపధానే చ = వృత్తమిలితోపధానే, వృత్తమిలితోపధానస్య భావః = వృత్తమిలితోఉపధానతా, తాం = వృత్తమిలితోపధానతామ్.

భావము :

ప్రియుడగు నలుని దృఢాలింగనములతో నలుపబడిన ప్రియురాలి కుచములు రెండును, రతీకాముకులకు తలల కాధారమైన యామె వక్షఃస్థలము నందు నొండొంటిని దగ్గఱకు చేర్చబడిన దిండులుగా నేర్పడినవో యను నట్లుండినవి. ॥92॥

శ్లో. తత్ ప్రియోరుయుగలం నలార్పితైః
పాణిజస్య మృదులైః పదై ర్బభౌ,
ఉత్ప్రశస్తి రతికామయో ర్జయ
స్తమ్భయుగ్మమివ శాతకుంభజమ్. 92

ప. వి. తత్- ప్రియోరుయుగలం- నలార్పితైః-పాణిజస్య- మృదులైః- పదైః- బభౌ- ఉత్ప్రశస్తి-రతికామయోః- జయస్తంభయుగ్మమ్-ఇవ-శాతకుంభజమ్.

అర్థము:- తత్ = ఆ మిక్కిలి మనోహరమగు, ప్రియోరుయుగం; ప్రియ = ప్రియురాలియొక్క, ఊరుయుగం = తొడలజంట, నలార్పితైః; నల = నలునిచే, అర్పితైః = ఉంచబడిన, మృదుభిః = మెత్తనైన, అనగా చిన్నచిన్నవియగు, పాణిజస్య = గోటియొక్క, పదైః = గురుతులచే, అనగా నఖక్షతములచే, ఉత్ప్రశస్తి; ఉత్ = చెక్కబడిన, ప్రశస్తి = ప్రశంసాపద్యముగల, శాతకుంభజం = పసిడినుండి యుద్భవించిన, రతికామయోః = రతీమన్మధులయొక్క, జయస్తంభయుగ్మమివ; జయస్తంభ = జయసూచక స్తంభముల, యుగ్మమివ = జంటయో యనునట్లు, బభౌ = ప్రకాశించినది.

వి. దమయంతియొక్క తొడలు రతీకాముకుల జయస్తంభములు కాకపోయి నను, జయస్తంభములుగా భావింపబడుటవలన ఉత్ప్రేక్ష.

సమాసములు :

ప్రియోరుయుగం — ఊర్వోః యుగళం=ఊరుయుగళం, ప్రియాయాః ఊరుయుగళం=ప్రియోరుయుగళం.

నలార్పితైః — నలేన అర్పితాని=నలార్పితాని, తైః=నలార్పితైః.

ఉత్ప్రశస్తి - ఉత్కీర్ణా ప్రశస్తిః యస్మిన్ తత్=ఉత్ప్రశస్తి.

రతికామయోః- రతిశ్చ కామశ్చ=రతికామౌ, తయోః=రతికామయోః.

జయస్తంభయుగ్మం - జయసూచకౌ స్తంభౌ = జయస్తంభౌ, జయస్తంభయోః యుగ్మం=జయస్తంభయుగ్మం.

శాతకుంభజం— శాతకుంభాత్ జాయత ఇతి=శాతకుమ్భజమ్.

భావము :

మనోహరములగు నా దమయంతియొక్క తొడలు రెండును, నలుడు గావించిన కోమలములగు నఖక్షతములతో కూడినవై, ప్రశంసాపద్యముతో కూడిన రతీకాముకుల ప్రపంచవిజయమును జాటెడి జయస్తంభములో యన్నట్లుండినవి.

శ్లో. బహ్వమాని విధినాఽపి తావకం
నాభి మూరుయుగ మన్తరాఙ్గకమ్,
స వ్యధా దధికవర్ణకై రిదం
కాఞ్చనై ర్యదితి తాం పురాఽఽహ సః. 94

ప. వి. బహు-అమాని-విధినా-అపి-తావకం- నాభిమ్- ఊరుయుగమ్-అన్తరా-అఙ్గకం-సః-వ్యధాత్-అధికవర్ణకైః-ఇదం-కాంచనైః- యత్-ఇతి-తాం-పురా—ఆహ-సః.

అర్థము: హే ప్రియే! = ఓ ప్రియురాలా! తావకం = నీదైన, నాభిం= పొక్కిలికి, ఊరుయుగం=తొడలజంటకు, అంతరా=మధ్యనున్న, అఙ్గకం=అధికముగా అభిలషింపబడిన యవయవము, అనగా వరాఙ్గము, విధినాఽపి=బ్రహ్మచేతను, బహు=అధికముగా, అమాని=భావింప బడినది. (ఏల యనగా) యత్=ఎందువలన, సః=ఆ బ్రహ్మ, ఇదం=ఈ వరాంగమును, అధికవర్ణకైః=మిక్కిలి ప్రకాశమానము లగు వర్ణములుగల, కాంచనైః=సువర్ణములచే, వ్యధాత్=సృష్టించెను. ఇతి=ఈ విధముగా, సః=ఆ నలుడు, తాం = ఆ ప్రియురాలిని, పురా=సంభోగప్రారంభమునకు మొదట, ఆహ=చెప్పెను.

సమాసములు :

అధికవర్ణకైః- అధికః వర్ణః యేషాం తే = అధికవర్ణకాః, తైః= అధికవర్ణకైః.

భావము :

ఓ ప్రియురాలా! నీ పొక్కిలికిని, తొడలకును, మధ్య నున్నదై, మిక్కిలి యభిలషింపదగిన వరాంగము, అనగా కామమందిరము బ్రహ్మచేతను గొప్పగా భావింపబడి యాదరింపబడినది. ఏలయనగా నాబ్రహ్మ యీ కామమందిరమును మిక్కిలి ప్రకాశవంతములగు సువర్ణములతో సృజించెనా యని భావింపదగి యున్నది. ఇట్లు నలుడు దమయంతిని సురతకేళికి పూర్వము వక్కాణించెను॥94॥

శ్లో. పీడనాయ మృదునీ విగాహ్య తౌ
కాన్తపాణినలినే స్పృహావతీ,
తత్కుచౌ కలశపీననిష్ఠురౌ
హారహాసవిహతే వితేనతుః. 95

ప. వి. పీడనాయ-మృదునీ - విగాహ్య - తౌ - కాన్తపాణినలినే - స్పృహావతీ- తత్కుచౌ-కలశపీననిష్ఠురౌ-హారహాసవిహతే-వితేనతుః,

అర్థము: కలశపీననిష్ఠురౌ; కలశ=కుండలవలె, పీన=పెద్దవియు, నిష్ఠురౌ= కఠినములునునగు, తత్కుచౌ = ఆ దమయంతియొక్క స్తనములు, మృదునీ = మెత్తనివైనను, తౌ = ఆ కఠినములగు స్తనములను, విగాహ్య=ప్రవేశించి, యనగా పొంది, పీడనాయ=పీడించుటకు అనగా నలుపుటకు, స్పృహావతీ=అభిలాషకల్గిన, కాంతపాణినలినే; కాంత= ప్రియుడైన నలునియొక్క, పాణినలినే=హస్తపద్మములను, హారహాస విహతే; హార = స్తనములపై వ్రేలాడు ముత్తెపుసర మనెడి, హాస= నవ్వుతో, విహతే=తిరస్కరింపబడినవానినిగా, వితేనతుః=చేసినవి.

సమాసములు :

కాన్తపాణినలినే-కాన్తస్య పాణీ=కాన్తపాణీ, కాన్తపాణీ ఏవ నలినే= కాన్త పాణినలినే.

స్పృహావతీ-స్పృహా అస్యాః అస్తీతి=స్పృహావతీ.

తత్కుచౌ-తస్యాః కుచౌ=తత్కుచౌ.

కలశపీననిష్ఠురౌ-పీనౌ చ తౌ నిష్ఠురౌ చ=పీన నిష్ఠురౌ, కలశవత్ పీన నిష్ఠురౌ=కలశపీననిష్ఠురౌ.

హారహాసవిహతే-హార ఏవ హాసః=హారహాసః, హారహాసేన విహతే= హారహాసవిహతే.

భావము :

కుండలవలె పెద్దవియును, గట్టివియునగు ఆ దమయంతియొక్క స్తనములు, మెత్తనివైనను చూచుటకు మిక్కిలి కఠినములగు నాకుచములను పొంది వానిని నలుపుటకు అభిలాషకల్గిన ప్రియుడగు నలునియొక్క పాణిపద్మములను ముత్యాలహార మనెడి నవ్వుతో హాస్యము గావించి కొట్టినవో యన్నట్లుండినవి. నలుని పాణిపద్మములు కోమలములు కావున నవి దుర్బలములు. అట్టి దుర్బలములగు నాతని పాణిపద్మములు పెద్దవియును, కఠినములు నగు దమయంతి స్తనములను నలుపుటకు పోగా నవి ముత్యాలహారపు కాంతి యను నవ్వుతోడను, నా హారము పాణిపద్మములకు దగులుట యను దెబ్బతోడను తిరస్కరించినవి.

బలహీనుడు బలవంతుని పైకి బోయినపుడు హాస్యము, దెబ్బలు తప్పవు కదా! అసాధ్యములగు విషయములకు ప్రయత్నించువారు పరిహాస పాత్రులగుట నిశ్చయము. ॥95॥

శ్లో. యౌ కురఙ్గ మదకుఙ్కుమాఞ్చితౌ
నీలలోహితరుచౌ వధూకుచౌ,
స ప్రియోరసి తయో స్స్వయమ్భువో
రాచచార నఖకింశుకార్చనమ్. 96

ప. వి. యౌ-కురంగమదకుఙ్కుమాఞ్చితౌ- నీలలోహితరుచౌ-వధూకుచౌ-సః - ప్రియోరసి-తయోః-స్వయంభువః-ఆచచార-నఖకింశుకార్చనమ్.

అర్థము: యౌ=ఏ, వధూకుచౌ=దమయంతీ స్తనములు, కురఙ్గమదకుఙ్కుమాంచితౌ, కురంగమద=కస్తూరి చేతను,కుఙ్కుమ=కుఙ్కుమ పూవు చేతను, అఞ్చితౌ=పూజింపబడినవై, అనగా వానిని మూయుటచే మిక్కిలి శోభించినవై, కావుననే, నీలలోహితరుచౌ, నీల=నల్లని, లోహిత=ఎఱ్ఱని, రుచౌ=కాంతులుగలవై, పక్షాంతరమున, నీల=కణ్ఠమునందు నల్లనివాడును, లోహిత=కేశములయందు ఎఱ్ఱని వాడును నగు శివునియొక్క, రుచౌ=కాంతులు గలవై, (బభూవతుః=ఉండినవి) ప్రియోరసి=ప్రియురాలి ఱొమ్ముపై, స్వయంభువోః=యౌవనమేర్పడినప్పుడు స్వయముగ నేర్పడిన, పక్షాంతరమున-స్వయమ్భువోః=స్వయంభూదేహముకల్గిన అనగా సృజింపబడనివై, తమంతట తాముగా నుద్భవించిన మూర్తులు కల్గిన, తయోః=ఆ దమయంతియొక్క కుచములకు, సః=ఆ నలుడు, నఖకింశుకార్చనం, నఖ=గోరులనెడి, అనగా నఖక్షతములనెడి, కింశుక=మోదుగుపూలచే, అర్చనం=పూజను, ఆచచార=ఆచరించెను.

సమాసములు :

కురఙ్గమదకుఙ్కుమాంచితౌ- కురఙ్గస్య మదః=కురఙ్గమదః, కురఙ్గమదశ్చ కుఙ్కుమంచ=కురఙ్గమదకుఙ్కుమే, కురఙ్గమదకుఙ్కుమాభ్యాం అఞ్చితౌ=కురఙ్గమదకుఙ్కుమాఞ్చితౌ.

నీలలోహితరుచౌ- నీలా చ సా లోహితా చ=నీలలోహితా, నీలలోహితా రుక్ యయో స్తౌ=నీలలోహితరుచౌ.

వధూకుచౌ- వధ్వాః కుచౌ=వధూకుచౌ.

ప్రియోరసి- ప్రియాయాః ఉరః=ప్రియోరః, తస్మిన్=ప్రియోరసి.

స్వాయమ్భువోః-స్వయం భవత ఇతి=స్వయంభువౌ, తయోః=స్వయంభువోః.

నఖకింశుకార్చనమ్- నఖా ఏవ కింశుకాని=నఖకింశుకాని, నఖకింశుకైః అర్చనం=నఖకింశుకార్చనమ్.

భావము :

కస్తూరిచేతను, కుంకుమపుష్పముల చేతను పూయబడినవియు, (పూజింపబడినవియు) కస్తూరిచే నలుపు వన్నెను, కుంకుమ పుష్పముచే నెఱుపు వన్నెను పొందినవియు (కంఠమున నీలవర్ణము, వెంట్రుకలపై ఎరుపు వర్ణము కల్గిన మహాదేవునిపై యభిలాష కల్గినవియు,) నై యుండినవి. ప్రియురాలి యొక్క వక్షఃస్థలమునందు స్వయంభువులైనవి యనగా యౌవన మేర్పడినప్పుడు ఉద్భవించినవియు (స్వయముగా నుద్భవించిన మూర్తులు కలవియు) నగు దమయంతి యొక్క స్తనములపై నలుడు నఖక్షతము లనెడి మోదుగుపూలతో పూజను గావించెను. అనగా ఆ దమయంతియొక్క స్తనములు కస్తూరిని, కుంకుమ పూవును పూయుటవలన ఎఱుపుగను, నలుపుగను ఉండినవి. కస్తూరి నలుపుగా నుండుటవలన దానిని పూయుటచే నలుపుగను, కుంకుమపుష్ప మెఱ్ఱగా నుండుట వలన దానిని పూయుటచే ఎఱుపుగను నుండినవని యర్థము. అందువలన నవి నీలలోహితకాంతు లైనవి. శివుడును కంఠమునందు విషము వలన నలుపు వన్నెను కల్గియున్నాడు. అట్టి శివునిపైన అభిరుచిని కల్గిన యా స్తనములు నీలలోహితరుక్కు లైనవి. ఆ స్తనములు ప్రియురాలి వక్షఃస్థలమున యౌవనము రాగానే ఉద్భవించినందువలన స్వయంభువులైనవి. మరియు నవి బ్రహ్మసృష్టి లేక స్వయముగా నుద్భవించిన మూర్తులు కల్గినవి. అట్టి స్తనములకు నలుడు తన నఖక్షతములు, అనగా గోటి గాట్లనెడి మోదుగుపూలచే పూజను గావించెను. నఖక్షతములు ఎఱ్ఱవిగను, వంపులు తిరిగినవిగను నుండును. అట్లే మోదుగుపూవులును నుండును. నఖక్షతములు స్తనములపైన నేర్పడును; కాన నవి పూజార్థము

లైన మోదుగుపూలను పోలియుండును. ఆ స్తనములు పైన చెప్పిన విధముగా స్వయంభూ మూర్తులుగా వెలసినందువలన నవి దేవతా రూపము లగుటచే వానికి పూజ సల్పుట సముచితమని యాశయము.

శ్లో. అమ్బుధేః కియదనుత్థితం విధుం
స్వానుబింబమిలితం వ్యడమ్బయత్,
చుమ్బదమ్బుజముఖీముఖం తదా
నైషధస్య వదనేన్దుమణ్డలమ్. 97

ప.వి. అమ్బుధేః-కియత్-అనుత్థితం-విధుం-స్వానుబింబమిలితం-వ్యడంబయత్-చుమ్బదమ్బుజముఖీముఖం-తదా-నైషధస్య-వదనేందుమణ్డలమ్

అర్థము: తదా = వారిరువురి సంగమకాలమునందు, అంబుజముఖీముఖం; అంబుజముఖీ = పద్మముఖియగు దమయంతియొక్క, ముఖం = మోమును, చుమ్బత్ = ముద్దిడుకొనుచున్న, నైషధస్య = నలునియొక్క, వదనేన్దుమణ్డలం = ముఖమనెడి చంద్రమండలము, అమ్బుధేః = సముద్రమునుండి, కియత్ = కొంచెము, అనుత్థితం = ఉదయించని, అనగా సముద్రమున కొలదిభాగముగా మింట నధికభాగముగా నుదయించిన, స్వానుబిమ్బమిలితం; స్వ = తనయొక్క, అనుబింబ = ప్రతిబింబముతో, మిలితం = కూడిన, అనగా సముద్రమందలి ప్రతిబింబముతో కూడిన, విధుం = చంద్రుని, వ్యడమ్బయత్ = అనుకరించెను.

సమాసములు :

స్వానుబింబమిలితం- స్వస్య అనుబింబః = స్వానుబింబః, స్వానుబింబేన మిలితః = స్వానుబింబమిలితః, తం = స్వానుబింబమిలితం.

అమ్బుజముఖీముఖం-అమ్బుజ మివ ముఖం యస్యాస్సా = అమ్బుజముఖీ, అమ్బుజముఖ్యాః ముఖం = అమ్బుజముఖీముఖం, తత్ = అమ్బుజముఖీముఖం.

వదనేన్దుమణ్డలమ్- ఇందోః మణ్డలం = ఇన్దుమణ్డలం, వదన మేవ ఇన్దుమణ్డలమ్ = వదనేన్దుమణ్డలమ్.

భావము :

ఆ దమయంతీనలుల సంగమకాలమందు, ప్రియురాలి ముఖమును ముద్దిడు కొనుచున్నట్టి అనగా ప్రియురాలి పెదవిని చుమ్బనము చేయుచున్నట్టి నలుని ముఖమనెడి చంద్రబింబము సముద్రమునుండి కొద్దిభాగముమాత్ర ముదయింపక, ఎక్కువభాగ ముదయించినదై, తన ప్రతిబింబముతో, ననగా నీటనున్న తన ప్రతిబింబముతో కలసిన చంద్రుని బోలియుండినది. ఆ యిద్దఱి ముఖములు నొండొంటితో కలియుటవలన పూర్తిగా రానందువలన నీవిధముగా బోల్చ బడినది. నలుని యధరము దమయంతియొక్క యధరమును పానము చేయుట వలన నలుని ముఖములో పెదవినుండి దిగువభాగము కానరాదు కాన సముద్రము నుండి యుదయించక నిలిచిపోయిన చంద్రమండలముయొక్క కొలది భాగముగా నున్నది. నలుని ముఖమునకు దిగువనున్న దమయంతి ముఖము, దానికి ప్రతిబింబముగానుండి సముద్రమునందలి చంద్రమండలపు ప్రతిబింబమైనది. కాన చంద్రమండల మెట్లు కించిదనుదితమై స్వానుబింబముతో కూడియున్నదో, యట్లే నలుని ముఖచంద్రమండలముఁగూడ, నధరబింబచుమ్బనముతో కించిద నుదిత భాగమును, దమయంతి ముఖమనెడి స్వానుబింబమును కల్గియుండినదని యాశయము. ॥97॥

శ్లో. పూగభోగబహుతాకషాయితై
ర్వాసితై రుదయభాస్కరేణ తే,
చక్రతు ర్నిధువనేఽధరామృతై
స్తత్ర సాధు మధుపానవిభ్రమమ్. 98

ప. వి. పూగభోగబహుతాకషాయితైః - వాసితైః - ఉదయభాస్కరేణ - తౌ - చక్రతుః-నిధువనే-అధరామృతైః-తత్ర-సాధు-మధుపానవిభ్రమమ్.

అర్థము : తౌ = ఆ దమయంతీనలులు, నిధువనే = సంభోగమందు, పూగభోగ-బహుతాకషాయితైః; పూగభోగ = వక్కలను తినుటలో, అనగా తాంబూ

లము సేవించుటలోని,బహుతా=అధిక్యముచే,కషాయితైః=ఎఱ్ఱబారిన, తథా=అట్లే,ఉదయభాస్కరేణ=ఒకవిధమైన కర్పూరముచే,వాసితైః= పరిమళము పొందింపబడిన, అధరామృతైః=ఒండొరుల యధరముల లోని యమృతములయొక్క పానములచే, సాధు=చక్కగా, మధుపానవి భ్రమం, మధుపాన=మద్యపానముయొక్క, విభ్రమం=విలాసమును, చక్రతుః=ఆచరించిరి.

వి :- "పూగభాగ" అను పాఠమున భాగమనగా మాదక ద్రవ్యవిశేషమని గ్రహింపవలయును.

"అధరామృతములచే మధుపాన విభ్రమములను చేసి రని చెప్పుటవలన పదార్థవృత్తిరూపనిదర్శనాలఙ్కారము.

భావము :

ఆ దమయంతీనలులు, సంభోగకాలమందు, మాదకద్రవ్యములు మున్నగు వానితో కూడిన తాంబూలమును మితిమీరి సేవించుటవలన నెఱ్ఱదనమును, నొక విధమగు కర్పూరమును తాంబూలమున వాడుటవలన సువాసనను వహించినట్టి ఒండొరుల సుధారసములను పానముగావించి మద్యపానవిలాసము నాచరించిరి. మాదకద్రవ్యములతో కూడిన మద్యమును పానము చేసినచో ఎట్లు మత్తు ఏర్ప డునో, యట్లే అధరములయందలి మద్యమును గ్రోలి వారు మత్తుచెందినవారై యొడ లెఱుంగక సురతమును గావించిరని యాశయము. ॥98॥

శ్లో. ఆహ నాథవదనస్య చుమ్బతః
సా స్మ శీతకరతా మనక్షరమ్,
సీత్కృతాని సుదతీ వితన్వతీ
సత్త్వద త్తపృథువేపథు స్తదా. 99

ప. వి. ఆహ-నాథవదనస్య-చుమ్బతః-సా-స్మ-శీతకరతామ్-అనక్షరం-సీత్కృ తాని-సుదతీ-వితన్వతీ-సత్త్వత త్త్వపృథువేపథుః-తదా.

అర్థము:- సుదతీ = అందమైనదంతములుగల, సా=ఆ దమయంతి, తథా = అధరపానము చేయుసమయమున, సీత్కృతాని=దంతములచే కొరుకుట వలన బాధచే 'సీ' యను సీత్కారధ్వనులను, వితన్వతీ = చేయుచు, తథా=అట్లే, సత్త్వదత్తపృథువేపథుః; సత్త్వ=సత్త్వగుణము అతిశయించుటచే, దత్త=ఈయబడిన, పృథు=అధికమైన, వేపథుః=వణకు గలదై, చుమ్బతః=అధరపానము గావించు, నాథవదనస్య; నాథ= నాథుడైన నలునియొక్క, వదనస్య = ముఖమునకు, శీతకరతాం= చల్లనికిరణములుగల చంద్రుడుగానుండుటను, అనక్షరం = వచనము లేకయే, ఆహ స్మ=చెప్పినది. అతని ముఖము శీతకరుడగు చంద్రుడు కానిచో, చలివలన కల్గెడు సీత్కారములు, వణకు, దమయంతి కెట్లు సంభవించును?

సమాసములు :

నాథవదనస్య-నాథస్య వదనం=నాథవదనం, తస్య=నాథవదనస్య, *శీతకరతాం*-శీతాః కరాః యస్య సః=శీతకరః, శీతకరస్య భావః= శీతకరతా, తాం=శీతకరతాం.

అనక్షరమ్- అవిద్యమానాని, అక్షరాణి యస్మిన్ కర్మణి తద్యథా భవతి తథా=అనక్షరమ్.

సత్త్వదత్తపృథువేపథు-సత్త్వేన దత్తః=సత్త్వదత్తః, పృథుశ్చాసౌ వేపథుశ్చ=పృథువేపథుః, సత్త్వదత్తః పృథువేపథుః యస్యాః సా= సత్త్వదత్త పృథువేపథు.

భావము :

మంచి దంతములుగల ఆ దమయంతి యధరపానకాలమందు సీత్కారము లను చేయుచు సత్వగుణముయొక్క ఉద్రేకముచే వణకుచు నుండినది. అందు వలన నామె తన ప్రియుని ముఖమును చల్లని కిరణములు గల చంద్రుడని మాటలు లేకయే చెప్పినది. ఆ సీత్కారములు వణకు చలివలననే కలుగును. ప్రకృతము నలునికి ముఖము చంద్రుడగుటవలన నతడు చల్లని కిరణములు

కల్గినవాడగుటచే నీమెకు చలి ఏర్పడి యందువలన సీత్కారములతో వణకు చుండినదని యాశయము. ॥99॥

శ్లో. చుమ్బనాయ కలితప్రియాకుచం
వీరసేనసుత వక్త్రమణ్డలమ్
ప్రాప భర్తు మమృతైః సుధాంశునా
సక్తహాటకఘటేన మిత్రతామ్. 100

ప. వి. చుమ్బనాయ- కలితప్రియాకుచం- వీరసేనసుతవక్త్రమణ్డలమ్- ప్రాప- భర్తుం-అమృతైః-సుధాంశునా-సక్తహాటకఘటేన-మిత్రతామ్.

అర్థము : చుమ్బనాయ=స్తనములపై ముద్దిడుకొనుటకై, కలితప్రియాకుచం, కలిత=ముఖముచే బట్టుకొనబడిన, ప్రియాకుచం=ప్రియురాలి స్తనములు కల్గిన, వీరసేనసుతవక్త్రమణ్డలం, వీరసేనసుత=వీరసేనమహారాజు పుత్రుడగు నలునియొక్క, వక్త్రమణ్డలం=ముఖమండలము, అమృతైః =అమృతములచే, భర్తుం=నింపుటకు, సక్తహాటకఘటేన, సక్త= పట్టుకొనబడిన, హాటకఘటేన=పసిడికుండలు కల్గిన, సుధాంశునా= చంద్రునితో, మిత్రతాం = మైత్రిని, అనగా పోలికను, ప్రాప = పొందినది. నలునిముఖము చంద్రునితో సమానముగా నుండుటవలన పైవిధముగా వర్ణితము.

వి. పసిడికుండయందు అమృతము నింపుటకు వచ్చిన చంద్రుడో యనునట్లు, స్తనమును ముఖమున బట్టుకొనిన నలుని ముఖము భావింపబడుటవలన నుత్ప్రేక్ష.

సమాసములు :

కలితప్రియాకుచం - ప్రియాయాః కుచః = ప్రియాకుచః, కలితః ప్రియాకుచః యేన తత్ =కలితప్రియాకుచమ్.

వీరసేనసుతవక్త్రమణ్డలమ్ - వీరసేనస్య సుతః = వీరసేనసుతః, వీరసేనసుతస్య వక్త్రం = వీరసేనసుతవక్త్రం, వీరసేనసుతవక్త్రస్య మణ్డలం=వీరసేనసుతవక్త్రమణ్డలమ్.

భావము :

స్తనములపై ముద్దిడుకొనుటకు నలుడు దమయంతి స్తనమును ముఖముతో బట్టుకొనెను. అట్టి నలుని ముఖమండలము, అమృతములతో నింపుటకు పసిడికుండలను పట్టుకొనిన చంద్రునితో సమానముగా నుండెను. నలుని ముఖము చంద్రునితో సమానముగను, దమయంతి స్తనము పసిడికుందతో సమానమని యర్థము. దమయంతి స్తనములను బట్టుకొనిన నలుడు అమృతముతో నింపుటకై పసిడికుండను బట్టుకొనిన చంద్రుడా యన్నట్లు భావింపబడెను. అట్టి చంద్రునితో నలుడు సమానముగా శోభించెనని యర్థము. ॥100॥

శ్లో. వీక్ష్య వీక్ష్య పునరైక్షి సాఽమునా
పర్యరమ్భి పరిరభ్య చాఽసకృత్,
చుమ్బితా పున రచుమ్బి చాఽదరా
త్తృప్తిరాపి న కథఞ్చనాఽపి చ. 101

ప. వి. వీక్ష్య - వీక్ష్య - పునః - ఐక్షి- సా-అమునా-పర్యరమ్భి-పరిరభ్య-చ-అసకృత్-చుమ్బితా-పునః-అచుమ్బితా- అసకృత్- తృప్తిః- అపి- న- కథఞ్చన-అపి-చ.

అర్థము: అమునా = ఈ నలునిచే, సా = ఆ దమయంతి, ఆదరాత్ = మిక్కిలి ఆదరమువలన, వీక్ష్య వీక్ష్య = చూడబడియు, చూడబడియు, అనగా పలుమారులు చూడబడియు, ఐక్షి = చూడబడినది. అసకృత్ = పలుమాఱులు, ఆదరాత్ = మిక్కిలి ఆదరమువలన, పరిరభ్య = ఆలింగనము చేయబడియు, పర్యరమ్భి = కౌగలించబడినది, తథా = అట్లే, ఆదరాత్ = మిక్కిలి ఆసక్తివలన, చుమ్బితా = ముద్దిడబడియు, పునః = మఱల, అచుమ్బి = ముద్దిడుకొనబడినది, కథఞ్చన అపి = ఏ విధముగ కూడ, తృప్తిః = ఆశ తీరుట, న ఆపి = పొందబడలేదు,

భావము :

ఈ నలుడు ఆ దమయంతిని ఆసక్తితో పలుమారులు చూచినను మఱల చూచుచునే యుండెను. అట్లే యా నలుడు పట్టుదలతో ఆమెను పలుమాఱులు కౌగలించుకొనినను, మఱల కౌగిలించుచునే యుండెను. అవ్విధముగనే యాత డామెను పలుమాఱులు ముద్దిడుకొనినను, మఱల ముద్దిడుకొనుచునే యుండెను. ఆమెను ఆ విధముగా నలుడు ఎన్నిమాఱులు అనుభవించినను తనివితీరక యుండెను.

శ్లో. ఛిన్న మప్యతనుహారమణ్డలం
ముగ్ధయా సురత లాస్యకేలిభిః,
న వ్యతర్కి సుదృశా చిరాదపి
స్వేదబిన్దుకితవక్షసా హృది. 102

ప. వి. ఛిన్నమ్- అపి- తనుహారమణ్డలం- ముగ్ధయా- సురతలాస్యకేలిభిః- న- వ్యతర్కి-సుదృశా-చిరాత్-అపి-స్వేదబిన్దుకితవక్షసా-హృది.

అర్థము: ముగ్ధయా=సంభోగముచే మోహము చెందిన, సుదృశా = మంచి కన్నులుగల దమయంతిచే, సురతలాస్యకేలిభిః, సురత=సంభోగము లనెడి, లాస్యకేలిభిః=సంభోగక్రీడలచే, హృది=ఱొమ్ముపైనున్న, అతను= పెద్దదైన, హారమణ్డలం = ముత్తెపుసరముల సమూహము, ఛిన్నమపి=తెగినను, స్వేదబిందుకితవక్షసా; స్వేదబిందుకిత=చెమట బొట్టులతో కూడిన, వక్షసా=ఱొమ్ముగల్గిన యామెచే, న వ్యతర్కి= తెగినదిగా గ్రహింపబడలేదు, చెమటబొట్టులు ముత్తెపు దండలుగా భావింప బడినవి.

సమాసములు:

అతను- న తను=అతను.

హారమణ్డలం- హారాణాం మణ్డలం=హారమణ్డలమ్.

సురతలాస్యకేళిభిః- లాస్యస్య కేలయః=లాస్యకేలయః, సురతాన్యేవ లాస్యకేలయః=సురతలాస్యకేలయః, తాభిః=సురతలాస్యకేలిభిః.
స్వేదబిన్దుకితవక్షసా- స్వేదస్య బిందవః=స్వేదబిందవః, స్వేదబిందవః అస్య సంజాతా ఇతి=స్వేదబిందుకితం, స్వేదబిందుకితం వక్షః యస్యాః సా=స్వేదబిందుకితవక్షాః, తయా=స్వేదబిందుకితవక్షసా.

భావము ;

సంభోగముచే మోహము చెందిన మనస్సుగల యా దమయంతి సంభోగము లనెడి నాట్యక్రీడలయందు తన ఱొమ్ముపై నుండిన ముత్తెపు సరముల సమూహము తెగినను, తన ఱొమ్ముపై సురతమునందు ఏర్పడిన స్వేదబిందువులను ముత్తెపుసరములని భ్రాంతిచెంది తెగిన విషయమును తెలుసుకొనలేక పోయినది.

శ్లో. యత్ తదీయహృది హారమౌక్తికై
రాసి తత్ర గుణ ఏవ కారణమ్,
అన్యథా కథ మముత్ర వర్తితుం
తైరశాకి న తదా గుణచ్యుతైః 103

ప. వి. యత్-తదీయహృది-హారమౌక్తికైః-ఆసి-తత్ర-గుణః- ఏవ-కారణమ్-అన్యథా-కథమ్-అముత్ర-వర్తితుం-తైః-అశాకి-న-తదా-గుణచ్యుతైః.

అర్థము: తదీయహృది; తదీయ=ఆ దమయంతికి సంబంధించిన, హృది=ఱొమ్మునందును, మనస్సునందును, హారమౌక్తికైః; హార=ముత్తెపు దండల యందలి, మౌక్తికైః=ముత్తెములచే, యత్=ఎందువలన, ఆసి=ఉండబడుట ఏర్పడెనో, తత్ర=ఆ యునికియందు, గుణ ఏవ చ=ఆ ముత్తెముల రంధ్రములలో ప్రవేశించిన దారమే, పక్షాంతరమున-ఆ ముత్తెములయొక్క ప్రకాశరూపమగు గుణమే, కారణం=హేతువు. అన్యథా=అట్లు కానిచో, తదా=ఆ సురతకాలమునందు, గుణచ్యుతైః; గుణ=దారమునుండి, చ్యుతైః=జారినట్టి, హారమౌక్తికైః=హారముల

లోని ముత్తెములచే, అముత్ర=ఆ వక్షఃస్థలము నందును, వర్తితుం= ఉండుటకు, కథం=ఎట్లు, న అశాకి=సాధ్యము కాదు?

సమాసములు :

తదీయహృది - తస్యాః ఇదం=తదీయం, తదీయం చ తత్ హృచ్చ= తదీయహృత్, తస్మిన్=తదీయహృది.
హారమౌక్తికైః - హారస్య మౌక్తికాని=హారమౌక్తికాని, తైః=హార మౌక్తికైః.
గుణచ్యుతైః - గుణాత్ చ్యుతాని=గుణచ్యుతాని, తైః=గుణచ్యుతైః.

భావము :

దమయంతియొక్క ఱొమ్మునందును, నంతరంగమునందును హారముల యందలి ముత్తెములుండుటకు గుణమే, అనగా ముత్తెముల రంధ్రములయందలి దారమే కారణము. పక్షాంతరమున-కాంతిమున్నగు గుణమే కారణము. ముత్తెముల రంధ్రములో దారము వానిని పడనీయక పట్టుకొనినదని మొదటిపక్షమున అర్థము. ముత్తెములలోని ప్రకాశగుణమే వానిని పడనీయక యాచినదని మరి యొకపక్షమునందు అర్థము. గుణయుక్తములగు వానిని ఎవ్వరు తొలగింపరు గదా! అట్లు గుణములేకపోయినచో ననగా నొకపక్షమున దారము లేకపోయినచో మఱియొకపక్షమున – ప్రకాశరూపమగు గుణము లేకపోయినచో నా ముత్తెములు దమయంతియొక్క యక్కునందును, (మనస్సునందును) నెట్లుండగలవు? కాని దారముతెగని కొన్నిముత్తెములు మాత్రమే యామెఱొమ్మునందు ఉండినవి. కాని దారముతెగిన కొన్ని ముత్తెములు అందుండలేదు. దానికి గుణమే, (దారమే) ప్రకాశమే కారణము. అవిగుణరహితములై యున్నచో తప్పక పడిపోవలసిన స్థితియు, పరిగ్రహింపరానిస్థితియు నేర్పడి యుండెడిది. లోకమున గుణముతో, ననగా త్రాటితో గుచ్చని పూసలు జారిపోవును కదా ! అట్లే గుణముతో కూడని అనగా ప్రకాశము మున్నగు గుణముతో కూడని వాని నెవ్వరు పరిగ్రహింపరు కదా! ॥108॥

శ్లో. ఏకవృత్తిరపి మౌక్తికావలి
శ్ఛిన్నహారవితతౌ తదా తయోః,
ఛాయయాఽన్యహృదయేఽపి భూషణం
శ్రాన్తివారిభరభావితేఽభవత్. 104

ప. వి. ఏకవృత్తిః-అపి - మౌక్తికావళిః- ఛిన్నహారవితతౌ - తదా - తయోః-ఛాయయా-అన్యహృదయే - అపి - భూషణం - శ్రాన్తివారిభరభావితే-అభవత్.

అర్థము : తదా=దమయంతీ నలుల సంభోగకాలమునందు, తయోః=వారిరువురికిని మధ్య, ఏకవృత్తిః, ఏక=ఒక్కనలునియందే, వృత్తిః అపి=ఉనికికలిగియున్నగు, అనగా నలుని వక్షఃస్థలమునందున్నను, మౌక్తికావలిః=ముత్తెపుదండ, ఛిన్నహారవితతౌ, ఛిన్న=తెగిన, హారవితతౌ=హారములసమూహము కల్గిన, శ్రాంతివారిభరభావితే, శ్రాంతివారిభర=సంభోగకాలమున చెమటనీటివెల్లువచే, భావితే = తడుపబడిన, అన్యహృదయేఽపి, అన్య = మఱియొకతెయగు దమయంతియొక్క, హృదయేఽపి=వక్షఃస్థలమునందును, ఛాయయా =ప్రతిబింబముచే, భూషణం=అలఙ్కారముగా, అభవత్=ఆయెను.

వి. ఒక్క హారము ఇఱువురికి సంబంధము లేకపోయినను సంబంధమున్నట్లు చెప్పుటవలన సంబంధాఽతిశయోక్తి.

సమాసములు :

ఏకవృత్తిః - ఏకస్మిన్నేవ వృత్తిః యస్యాః సా=ఏకవృత్తిః.
మౌక్తికావలిః - మౌక్తికానాం ఆవలిః=మౌక్తికావలిః.
ఛిన్నహారవితతౌ- హారాణాం వితతిః=హారవితతిః, ఛిన్నా హారవితతిః యస్మిన్ తత్=ఛిన్నహారవితతిః, తస్మిన్=ఛిన్నహారవితతౌ.
అన్యహృదయే - అన్యస్యాః హృదయం=అన్యహృదయం, తస్మిన్=అన్యహృదయే,

శ్రాంతివారిభరభావితే - వారిణాం భారః = వారిభారః, శ్రాంతేః వారిభారః=శ్రాంతివారిభారః, శ్రాంతివారిభరేణ భావితః=శ్రాంతివారిభరభావితః, తస్మిన్=శ్రాంతివారిభరభావితే.

భావము :

ఆ సంభోగకాలమందు దమయంతినలులమధ్య నొక్కడైన నలుని వక్షఃస్థలమునందే ముత్యాలదండలున్నను అట్టి దండలు తెగిపోవుటవలన శూన్యమైనదియు, చెమటనీటివెల్లువచే దడిసినదియు నగు దమయంతివక్షఃస్థలమున నానలుని యక్కుపైని ముత్యాలదండలు ప్రతిబింబించినవై భూషణములుగా నైనవి. అనగా నలునివక్షఃస్థలములోని ముత్యాలదండలు దమయంతి వక్షఃస్థలములోని స్వేదజలమునందు బ్రతిబింబించి యావక్షఃస్థలమునకు భూషణములుగా నేర్పడినవని యాశయము. ॥104॥

శ్లో. వామపాదతలలుప్తమన్మథ
శ్రీమదేన ముఖవీక్షిణాఽనిశమ్,
భుజ్యమాననవయౌవనాఽమునా
పారసీమని చచార సా ముదామ్. 105

ప. వి. వామపాదతలలుప్తమన్మథశ్రీమదేన-ముఖవీక్షిణా-అనిశమ్-భుజ్యమాననవయౌవనా-అమునా-పారసీమని-చచార-సా-ముదామ్.

అర్థము: వామపాదతలలుప్తమన్మథశ్రీమదేన; వామపాద = ఎడమకాలియొక్క, తల=అడుగుచే, అనగా చాలా విశాలమైన అంగముచే, లుప్త=అపహరింపబడిన, మన్మథశ్రీ=మన్మథుని సౌందర్యముయొక్క, మదేన = గర్వముగలిగిన, అనిశం = ఎల్లప్పుడు, ముఖవీక్షిణా = దమయంతి మోమును జూచుచున్న, అమునా=ఈ నలునిచే, భుజ్యమాననవయౌవనా, భుజ్యమాన=అనుభవింపబడుచున్న, నవయౌవనా=నూతనపు యౌవనము గలిగిన, సా=ఆ దమయంతి, ముదాం=సంతోషములకు, పారసీమని=కడపటిదశయందు, చచార=తిరిగినది, నల సంభోగమువలన పరమానందము ననుభవించినదని యర్థము.

సమాసములు :

వామపాదతలలుప్తమన్మథశ్రీమదేన- వామశ్చాసౌ పాదశ్చ = వామపాదః, వామపాదస్య తలం=వామపాదతలం, వామపాదతలేన లుప్తః= వామపాదతలలుప్తః, మన్మథస్య శ్రీః = మన్మథశ్రీః, మన్మథశ్రియః మదః = మన్మథశ్రీమదః, వామపాదతలలుప్తః మన్మథశ్రీమదః యేన సః=వామపాదతలలుప్తమన్మథశ్రీమదః, తేన = వామపాదతలలుప్తమన్మథశ్రీమదేన.

ముఖవీక్షిణా- ముఖం వీక్షత ఇతి=ముఖవీక్షి, తేన=ముఖవీక్షిణా.

భుజ్యమాననవయౌవనా- నవం చ తత్ యౌవనం చ=నవయౌవనం, భుజ్యమానం నవయౌవనం యస్యాః సా=భుజ్యమాననవయౌవనా.

పారసీమని- పారస్య సీమా=పారసీమా, తస్మిన్=పారసీమని.

భావము :

మన్మథుని సౌందర్యగర్వమును తన యెడమకాలి యడుగుభాగముచేతనే యపహరించినట్టి మిక్కిలి యందగాడును, నెల్లప్పుడును దమయంతిమోమును జూచునట్టి నలుడు తన నూతనపుయౌవనమును అనుభవించుచుండగా నా దమయంతి యానందపరమావధియందు సంచరించినదని యాశయము. ॥105॥

శ్లో. ఆన్తరానపి తదఙ్గసంగమై
స్తర్పితా నవయవా నమన్యత,
నేత్రయో రమృతసారపారణం
తద్విలోకన మచింతయ న్నలః. 106

ప. వి. ఆన్తరాన్-అపి-తదఙ్గసంగమైః-తర్పితాన్ - అవయవాన్ - అమన్యత - నేత్రయోః-అమృతసారపారణం-తద్విలోకనమ్-అచింతయత్-నలః.

అర్థము: నలః=నలుడు, తదఙ్గసఙ్గమైః, తత్=ఆ దమయంతియొక్క, అఙ్గ= దేహముయొక్క, లేదా అవయవములయొక్క, సంగమైః=సంపర్కముచే, ఆంతరానపి=ఱొమ్ము మున్నగు వెలుపలి యవయవములనేకాక అంతః

కరణము మున్నగు లోపలియవయవములను సైతము, తర్పితాన్ = ఆనందపూర్ణములుగా, అమన్యత = తలంచెను, తథా = అట్లే, తద్విలోకనం = ఆమెను దర్శించుటను, నేత్రయోః = నేత్రములకు, అమృతసారపారణం, అమృతసార = అమృతములోని శ్రేష్ఠమగుభావముచే, పారణం = ఉపవాసముతరువాత చేసెడి భోజనవిధిగా, అచిన్తయత్ = ఆలోచించెను.

సమాసములు :

ఆన్తరాన్ - అన్తరే భవాః = ఆన్తరాః, తాన్ = ఆన్తరాన్.

తదఙ్గసఙ్గమైః - తస్యాః అఙ్గాని = తదఙ్గాని, తదఙ్గానాం సఙ్గమాః = తదఙ్గసఙ్గమాః, తైః = తదఙ్గసఙ్గమైః.

అమృతసారపారణాం - అమృతస్య సారః = అమృతసారః, అమృతసారేణ పారణా = అమృతసారపారణా, తాం = అమృతసారపారణాం.

తద్విలోకనం - తస్యాః విలోకనం = తద్విలోకనం, తత్ = తద్విలోకనం.

భావము :

నలుడు దమయంతియొక్క వెలుపలి యవయవములగు వక్షఃస్థలము మున్నగువానినే యానంద పఱచలేదు. మఱేమనగా లోపల యవయవములగు అన్తఃకరణము మున్నగువానిని కూడా నానందపఱచెను. అట్లే దమయంతీ దర్శనమును నేత్రములకు అమృతసారముచే ఉపవాసానంతర భోజన విధిగా భావించెను.

శ్లో. బహ్వమన్యత విదర్భజన్మనో
భూషణాని సదృశా న చేతసా,
తైరభావి కియదఙ్గదర్శనే
యత్పిధానమయ విఘ్నకారిభిః. 107

ప. వి. బహు-అమన్యత-విదర్భజన్మనః-భూషణాని-సః-దృశా-న-చేతసా-తైః-అభావి-కియదఙ్గదర్శనే-యత్-పిధానమయ విఘ్నకారిభిః.

అర్థము :- సః=ఆ నలుడు, విదర్భజన్మనః=విదర్భ దేశమునందు జన్మించిన దమయంతియొక్క, భూషణాని=ఆభరణములను, దృశా=దృష్టి చేతనే, బహు=అధికముగా, అమన్యత=తలచెను. అనగా నాదరించె నని యర్థము. ఏలయనగా, నాయాభరణములు దమయంతియొక్క దేహావయవస్పర్శను బొందినవి గదా. చేతసా=మనస్సుచే, న బహు అమన్యత=అధికముగా నాదరించలేదు, యత్=ఎందువలన, తైః=ఆయాభరణములచే, కియదంగదర్శనే, కియదఙ్గ=కొన్ని యవయవము లను, దర్శనే=చూచుటయందు, పిధానమయ విఘ్నకారిభిః, పిధానమయ=మఱుగుపరుచుట యను, విఘ్న=విఘ్నమును, కారిభిః=చేయునదిగా, అభావి=ఉండబడుట (ఏర్పడినది), ఇందువలన భూషణములకు నాదరము తక్కువగా నుండినదని యర్థము.

సమాసములు :

విదర్భజన్మనః - విదర్భేభ్యః జన్మ యస్యాస్సా = విదర్భ జన్మా, తస్యాః=విదర్భజన్మనః.
కియదఙ్గ దర్శనే - కియన్తి చ తాని అఙ్గాని = కియదఙ్గాని, కియదంగానాం దర్శనం=కియదఙ్గదర్శనం, తస్మిన్ = కియదఙ్గదర్శనే.
పిధానమయవిఘ్నకారిభిః - పిధానస్య వికారః = పిధానమయః, పిధానమయ శ్చాసౌ విఘ్నశ్చ = పిధానమయ విఘ్నః, పిధానమయ విఘ్నం కుర్వన్తీతి= పిధానమయ విఘ్నకారీణి, తైః=పిధానమయ విఘ్నకారిభిః.

భావము :

ఆ నలుడు దమయంతియొక్క భూషణములు ఆమెయొక్క సుంధరములగు నవయవములను దాకుటవలన వానిని తన దృష్టిచేతనే యాదరించెను. అనగా వానిని ఆదరముగా జూచెను. కాని మనస్సు చేత వాని నాదరింపలేదు.

ఏలయనగా నాయాభరణములు ఆ దమయంతియొక్క కొన్ని సుందరావయవములను గప్పుటవలన వానిని జూచుటకు విఘ్నములను గల్గించినవి. కాన వానిని మనసుచే నాదరింపలేదని యాశయము. ॥107॥

శ్లో. యోజనాని పరిరమ్భణేఽన్తరం
రోమహర్షజమపి స్మ బోధతః,
తౌ నిమేషమపి వీక్షణే మిథో
వత్సరవ్యవధి మధ్యగచ్ఛతామ్. 108

ప. వి. యోజనాని-పరిరమ్భణే-అన్తరం-రోమహర్షజమ్-అపి-స్మ-బోధతః-తౌ-నిమేషమ్-అపి-వీక్షణే-మిథః-వత్సరవ్యవధిమ్-అధ్యగచ్ఛతాం.

అర్థము : తౌ=ఆ దమయంతీ నలులు, పరిరమ్భణే = ఆలింగనకాలమందు, రోమహర్షజం=గగుర్పాటు వలన గలిగిన, అంతరమపి=వ్యవధినిగూడా, యోజనాని=యోజనముల దూరముగా, బోధతః స్మ=తెలుసుకొనుచుండిరి, తథా=అట్లే, మిథః=ఒండొరులను, వీక్షణే=చూచుకొనుటయందు, నిమేషమపి=ఱెప్పపాటుకాలమునుగూడా అనగా కనులు మూసికొని తెరచునంతటి కాలమును గూడా, వత్సరవ్యవధిం=సంవత్సరకాల వ్యవధానముగా, అధ్యగచ్ఛతాం=తెలిసికొనిరి.

సమాసములు :

రోమహర్షజం- రోమ్ణాం హర్షః=రోమహర్షః, రోమహర్షాత్ జాయత ఇతి=రోమహర్షజః, తం=రోమహర్షజం.
వత్సరవ్యవధిమ్- వత్సర ఏవ వ్యవధిః యస్య సః=వత్సరవ్యవధిః, తం=వత్సరవ్యవధిమ్.

భావము :

ఆ దమయంతీ నలులు ఒండొరులను గౌగిలించుకొనుటవలన నేర్పడిన గగుర్పాటులచే గలిగిన దూరమును సైతము యోజనముల దూరముగా భావించిరి.

అట్లే యొండొరులను జూచుకొనుటలో తెప్పపాట్లు వలన గలిగిన విఘ్నపుకాల మును సైతము సంవత్సరమంతటి వ్యవధానముగా భావించిరి. అనగా వారికి పరస్పరానురాగ మధిక మగుటవలన కొలది దూరమునుకూడా యోజనముల దూరముగను, కొలది యాలస్యమును కూడా సంవత్సరపు టాలస్యముగను భావించిరని యాశయము.

శ్లో. వీక్ష్య భావ మధిగన్తు ముత్సుకాం
పూర్వమచ్ఛమణికుట్టిమే మృదుమ్,
కో౽య మిత్యుదితసమ్భ్రమీకృతాం
స్వానుబిమ్బ మదదర్శ తైష తామ్. 109

ప. వి. వీక్ష్య-భావం- అధిగన్తుమ్- ఉత్సుకాం- పూర్వమ్- అచ్ఛమణికుట్టిమే- మృదుం- కః- అయం- ఇతి- ఉదితసంభ్రమీకృతాం - స్వానుబింబమ్- అదదర్శత-ఏషః-తామ్.

అర్థము : ఏషః=ఈ నలుడు, తాం=ఆ ప్రియురాలిని, మృదుం=కోమలమైన దానినిగా, అనగా శ్రమ నోర్వలేనందువలన సడలిన యవయవములు గల దానినిగా (కావుననే) పూర్వం=తనకంటె మునుపు, భావం=చ్యుతిసుఖా వస్థను, అధిగన్తుం=పొందుటకు, ఉత్సుకాం=కోరిక గలిగిన దానినిగా వీక్ష్య=చూచి, అనగా గాఢాలింగనము మున్నగువానిచే తెలిసికొని, ''కో౽యం(సమాగతః)''ఈ వచ్చినవా డెవ్వడు? ఇతి=అని, ఉక్త్వా= పలికి, ఉదితసమ్భ్రమీకృతాం,ఉదిత=ఉద్భవించిన, సమ్భ్రమీకృతాం= భయముచే నదిరిన భావముగల ప్రియురాలిని గూర్చి, అచ్ఛమణికుట్టిమే, అచ్ఛ=స్వచ్ఛమైన, మణికుట్టిమే=రత్ననిబద్ధభూమియందు, స్వాను బింబం, స్వ=తనయొక్క, అనుబింబం=ప్రతిబింబమును, అదదర్శత= చూపించెను.

సమాసములు :

అచ్ఛమణికుట్టిమే- మణిమయ శ్చాసౌ కుట్టిమశ్చ=మణికుట్టిమః, అచ్ఛ శ్చాసౌ మణికుట్టిమశ్చ=అచ్ఛమణికుట్టిమః, తస్మిన్=అచ్ఛమణికుట్టిమే.

ఉదితసంభ్రమీకృతాం - ఉదితః సంభ్రమః యస్యాః స్సా=ఉదిత సమ్భ్రమా,అనుదితసమ్భ్రమా ఉదితసమ్భ్రమా సమ్పద్యమానా కృతా= ఉదితసమ్భ్రమీకృతా, తాం=ఉదిత సమ్భ్రమీకృతాం.

స్వానుబింబం- స్వస్య అనుబిమ్బః = స్వానుబిమ్బః, తం=స్వాను బింబం.

భావము :

వీరిరువురికిని సంభోగకాలమున చ్యుతిసుఖ మను దశ యనగా సుఖముపై నొక విధమైన విసుగు గలిగినదని యీ శ్లోకములతో కవి వర్ణించుచున్నాడు. ఈ నలుడు కోమలములగు నవయవములు గలిగిన ప్రియురాలి శరీరము సంభోగ శ్రమచే బడలికను గొని సడలినందువలన నామెను తనకంటె బూర్వమే చ్యుతి సుఖమనెడి దశను బొందగోరిన దానినిగా గ్రహించి, యామెకు భయాశ్చర్యము లను గలిగించుటచే పతనమగుచున్న భావమును బంధించుటకై "ఈత డెవ్వ డిట వచ్చె"నని చెప్పెను. ఆ మాట వినగనే అతిగోప్యమైన సంభోగకాలమందు మఱి యొక పురుషుడు వచ్చుట విని, యామె భయమును నాశ్చర్యమును బొందగా, నా ప్రియురాలికి, రత్ననిబద్ధభూమియందు తన ప్రతిబింబమును జూపి ప్రతి బింబమున తనకు మరియొకడని భ్రాంతి కలిగినదని చెప్పి యామెయొక్క భయాశ్చర్యములను తొలగించెను. ఈ విధముగా నామెకు భావబంధనమును నలుడు గావించెను.

శ్లో. తత్క్షణావహిత భావభావిత ద్వాదశాత్మసిత దీధితిస్థితిః
ఆత్మనోనభిమతక్షణోదయాం భావలాఘలఘుతాం ననోద సః. 110

ప.వి. తత్క్షణావహితభావభావితద్వాదశాత్మసితదీధితిస్థితిః - ఆత్మనః-అనభిమత క్షణోదయాం-భావలాఘలఘుతాం-ననోద-సః.

అర్థము: సః = ఆ నలుడు, తత్క్షణావహితభావ భావిత ద్వాదశాత్మసితదీధితి స్థితిః, తత్క్షణ=సమీపించిన బీజచ్యుతి సమయమునందు, అవహితభావ=

లేదా సూర్య చంద్ర సంజ్ఞలుగల యిడాపింగళలనెడి నాడులలో వాయువును నిరోధించెను. తొలుత దమయంతికి బీజస్ఖలనమును వారించిన పిదప తనకు నామెకంటె మునుపే బీజస్ఖలనము ప్రారంభమగుచో నపుడు నలుడు ఆకస మందలి సూర్యచంద్రులను ధ్యానించుటచే తన మనస్సును మరియొక విషయము వైపు మరలించినవా డాయెను. ''అన్యచిత్తతయా సమ్భ్రమజననేన భావబంధం కుర్యాత్'' అని కామశాస్త్రవచనము ననుసరించి తన బీజస్ఖలనము నతడు నిరోధించుకొనెను. లేదా సూర్యసంజ్ఞగల ఇడానాడియందును చంద్రసంజ్ఞగల పింగళనాడియందును వాయువును నిరోధించుటవలన బీజనిరోధ మగును. అందులో ''దక్షిణా నాసా ముద్రణే పురుషస్య, వామనాసా ముద్రణే యోషితః బిందుస్తమ్భో భవతి'' యను కామశాస్త్రవచనము ననుసరించి పురుషుడు కుడి ముక్కునందును స్త్రీ యెడమ ముక్కునందును వాయువును బిగించినచో బీజస్ఖలన నిరోధ మేర్పడును. కాన నీవిధముగా నతడు తనకును దమయంతికి సురత మందు బీజనిరోధమును గావించెనని భావము. ॥110॥

శ్లో. స్వేన భావభజనే స తు ప్రియాం
బాహుమూలకుచనాభి చుమ్బనైః,
నిర్మమే రతిరహస్సమాపనా
శర్మసార సమసంవిభాగినీమ్. 111

ప.వి. స్వేన - భావభజనే-సః-తు - ప్రియాం-బాహుమూలకుచనాభిచుమ్బనైః-నిర్మమే-రతిరహస్సమాపనాశర్మసారసమసంవిభాగినీమ్.

అర్థము: తు=మరల, సః=ఆ నలుడు, భావభజనే=చ్యుతి సుఖమును బొందు విషయమున, బాహుమూల కుచ నాభి చుమ్బనైః, బాహుమూల=కక్షముల యందును, కుచ=స్తనములపైనను, నాభి=బొక్కిలియందును, చుమ్బనైః = వరల కామోద్దీపనము గలుగుటకై ముద్దులిడుటయను నుపాయములచే, స్వేన = తనతోడ, ప్రియాం = ప్రియురాలైన దమయంతిని, రతిరహస్సమాపనాశర్మసార సమసంవిభాగినీం, రతిరహః=సంభోగ రహస్యమును, సమాపనా=ముగించునప్పటి, శర్మసార = చ్యుతిసుఖముయొక్క యాధిక్యమునందు, సమసంవిభాగినీం=సమానసుఖమును బొందుదానినిగా, నిర్మమే=చేసెను.

సమాసములు :

భావభజనే-భావస్య భజనం=భావభాజనం, తస్మిన్ భావభాజనే.
బాహుమూల కుచ నాభి చుమ్బనైః-బాహుమూలం చ కుచౌ చ నాభిశ్చ= బాహుమూలకుచనాభి, బాహుమూల కుచ నాభేః చుమ్బనాని = బాహు మూలకుచనాభిచుమ్బనాని, తైః=బాహుమూలకుచనాభి చుమ్బనైః.
రతిరహస్సమాపనా శర్మసార సమసంవిభాగినీం- రతేః రహః=రతి రహః, రతిరహసః సమాపనా=రతిరహస్సమాపనా, శర్మణః సారః= శర్మసారః, రతిరహస్సమాపనాయాం శర్మసారః=రతిరహస్సమాపనా శర్మసారః, రతిరహస్సమాపనాశర్మసారే సమః సంవిభాగః అస్యాః అస్తీతి=రతిరహస్సమాపనా శర్మసార సమసంవిభాగినీ. తాం=రతి రహస్సమాపనా శర్మసార సమసంవిభాగినీం.

భావము :

మఱల నా నలుడు ద్యుతిసుఖమును బొందు విషయమున బాహుమూల ములయందును, స్తనముల యందును, పొక్కిలియందును ముద్దులిడుట యను కామోద్దీపనపు టుపాయములచే తనతోడ ప్రియురాలగు దమయంతిని ద్యుతి సుఖాతిశయమునందు సమాన సుఖము కలదానినిగా జేసెను. ఒక్క సమయము నందే యుభయులకు బీజనిస్సరణము గలుగుట వలన సమాన సుఖ మేర్పడును. విప్రలంభమందు వారికి సమానశక్తి యెట్లు అవసరమో సంభోగమునందును నది యవసరమని గ్రహింపవలయును.

శ్లో. విశ్లథై రవయవై ర్నిమీలయా
లోమభిర్ద్రుతమితై ర్వినిద్రతామ్,
సూచితం శ్వసిత సీత్కృతైశ్చ తౌ
భావమక్రమజ మధ్యగచ్ఛతామ్. 112

ప. వి. విశ్లథైః-అవయవైః-నిమీలయా- లోమభిః- ద్రుతమ్-ఇతైః-వినిద్రతాం- సూచితం-శ్వసితసీత్కృతైః-చ-తౌ-భావం-అక్రమజం- అధ్యగచ్ఛతాం.

అర్థము : తౌ = ఆ దమయంతీ నలులు, విశ్లథైః = సడలినటువంటి, అవయవైః = చేతులు మున్నగు నవయవములచే, నిమీలయా = అధిక సుఖము ననుభవించుటవలన గలిగిన కన్నుల మోడ్పు చేతను, ద్రుతం = వెంటనే, వినిద్రతాం = వికాసమును, ఇతైః = పొందినటువంటి, లోమభిః = రోమములచేతను, తథా = అట్లే, శ్వసిత సీత్కృతైశ్చ; శ్వసిత = నిట్టూర్పులచేతను, సీత్కృతైశ్చ = సీత్కారములచేతను, సూచితం = సూచింపబడిన, అక్రమజం = క్రమములేక యేర్పడునట్టి, భావం = చ్యుతి సుఖమును, అధ్యగచ్ఛతాం = పొందిరి, లేదా తెలుసుకొనిరి.

సమాసములు :

వినిద్రతాం - విగతా నిద్రా యేషాం తాని = వినిద్రాణి, వినిద్రాణాం భావః = వినిద్రతా, తాం = వినిద్రతాం.

శ్వసిత సీత్కృతైః - శ్వసితాని చ సీత్కృతాని చ = శ్వసిత సీత్కృతాని, తైః = శ్వసిత సీత్కృతైః.

అక్రమజం - అవిద్యమానః క్రమః యస్మిన్ కర్మణి తద్యథా భవతి తథా = అక్రమం, అక్రమం జాయత ఇతి = అక్రమజః, తం = అక్రమజం.

భావము ;

ఆ దమయంతీనలులు సంభోగముచే సడలిన హస్తాద్యవయవముల చేతను రతిసుఖము ననుభవించుట వలన నేర్పడినట్టి కనుమోడ్పు చేతను శీఘ్రముగా నిక్కకొనిన రోమములచేతను, నట్లే శ్రమవలన నేర్పడిన నిట్టూర్పుల చేతను, దంతక్షతాదుల వలని సీత్కారముల చేతను సూచింపబడినదై, యొక్క కాలమందే యేర్పడిన చ్యుతిసుఖము నిరువురును తెలిసికొనిరి. ఇందువలన నుభయుల యందును సమానురాగము యేర్పడుచున్నది. అట్లు కానిచో నొక్కరికి పూర్వమే చ్యుతి యేర్పడినచో తరువాత చ్యుతి యేర్పడిన వ్యక్తి యందు విరక్తి గలుగును గాన సమానురాగమునకు భంగ మేర్పడును.

శ్లో. ఆ స్త భావ మధిగచ్ఛతో స్తయో
స్సమ్మదేషు కరజప్రసర్పణా,
ఫాణితేషు మరిచావచూర్ణనా
సాస్ఫుటం కటురపి స్పృహావహా. 113

ప. వి. ఆస్త-భావం-అధిగచ్ఛతోః - తయోః - సమ్మదేషు - కరజప్రసర్పణా-ఫాణితేషు-మరిచావచూర్ణనా-సా-స్ఫుటం-కటుః-అపి-స్పృహావహా.

అర్థము : భావం=చ్యుతి సుఖమును, అధిగచ్ఛతోః=పొందుచున్న, తయోః=ఆ దమయన్తీ నలులయొక్క, కరజప్రసర్పణా=మరల నొండొరుల యొక్క నఖక్షత వ్యాపారము, సమ్మదేషు=ఆనంద లాభములయందు, ఆస్త=ఉండినది, సా = ఆ నఖక్షత మనెడి క్రియ, కటురపి= తీక్ష మైనను (కారమైనను), ఫాణితేషు=పానకము, పాలు మున్నగు మధుర ద్రవ్యములయందు, మరిచావచూర్ణనా, మరిచ=మిరియముల యొక్క, అవచూర్ణనా (ఇవ)=పొడులను చేర్చునట్లు, స్ఫుటం = స్పష్టముగా, స్పృహావహా=రుచిని గొల్పునది గదా! అనందమును చేకూర్చునట్టి వానిలో చేరిన నఖక్షతము మధుర సాధకములయందు మిరియాల పొడిని చేర్చుట వంటిదై రుచికరమైదని యర్థము.

వి. ''యా ఇయం సమ్మదేషు నఖార్పణా'' అను వాక్యార్థమునకును ''సా ఫాణితేషు మరిచావచూర్ణవత్ ఇష్టా ఇవాభూత్'' అను వాక్యార్థ మునకును సాదృశ్యముండుట వలన అసమ్బవ ద్వస్తుసమ్బన్ధ రూపమగు వాక్యార్థ వృత్తి నిదర్శనాలంకారము.

సమాసములు :

కరజప్రసర్పణా-కరజానాం ప్రసర్పణా=కరజప్రసర్పణా.
మరిచావచూర్ణనా - మరిచానామ్, అవచూర్ణనా = మరిచావచూర్ణనా,
స్పృహావహా-స్పృహాం ఆవహతీతి=స్పృహావహా.

భావము :

చ్యుతిసుఖము ననుభవించునట్టి యా దంపతులు మఱల నఖక్షతములు గావించుకొనుట యానందప్రదములగు వ్యాపారములలోనే చేరినది. ఏల యనగా, పాలు పానకములు మున్నగు మధుర పదార్థములయందు కారమైనను మిరియాల పొడిని చేర్చుట రుచికరము కదా ? అట్లే మధురములగు వారి సుఖములయందు పీడాకరమగు నఖక్షతముకూడా జేరి సుఖకరముగనే యుండినదని యాశయము. ॥113॥

శ్లో. అర్ధమీలిత విలోలతారకే
సాదృశౌ నిధువనక్లమాలసా
యన్ముహూర్త మవహ న్న తత్పున
స్తృప్తిరా స్త దయితస్య పశ్యతః. 114

ప. వి. అర్ధమీలిత విలోలతారకే-సా-దృశౌ-నిధువనక్లమాలసా-యత్ - ముహూర్తమ్-అవహత్-న-తత్-పునః-తృప్తిః-ఆస్త-దయితస్య-పశ్యతః.

అర్థము: నిధువనక్లమాలసా = నిధువన - సురతము వలన, క్లమ - శ్రమచే, అలసా=సడలిన, సా=ఆ దమయంతి, ముహూర్తం=కొంతకాలము, యత్=ఏ, అర్ధమీలితవిలోలతారకే, అర్థ=సగము, మీలిత=మూయబడిన, విలోల=చంచలములగు, తారకే=పాపలు గలిగిన, దృశౌ= నేత్రములను, అవహత్=వహించినదో, తత్=దానిని, పశ్యతః = చూచుచున్న, దయితస్య = ప్రియుడైన నలునకు, పునః = మరల, తృప్తి=కోరిక తీరుట, నాస్త=ఉండలేదు,మిక్కిలి యందముగా నుండుట వలన మాటిమాటికి నా స్థితిని నలుడు చూచెను.

భావము :

ఆ దమయంతి సురతశ్రమచే కొంతకాలము తన కన్నులను సగము పాలు మూసుకొని చంచలములగు కనుపాపలు గలదిగా నుండినది. ఆ దశ ఎంతనో రమ్యముగా నుండుటవలన దానిని పలుమారు చూచుచున్నను నలునకు తనివి తీరలేదు.

శ్లో. తత్క్లమ స్తమదిదీక్షత క్షణం
 తాలవృన్తచలనాయ నాయకమ్
 తద్విధాధిభవధూననక్రియా
 వేధసోఽపి విదధాతి చాపలమ్. 115

ప. వి. తత్క్లమః-తమ్-అదిదీక్షత-క్షణం - తాలవృన్తచలనాయ - నాయకం-తద్విధాధిభవధూననక్రియా-వేధసః-అపి-విదధాతి-చాపలమ్.

అర్థము: తత్క్లమః, తత్=ఆ దమయంతియొక్క, క్లమః=శ్రమ, తం=ఆ, నాయకం=నాయకుడగు నలుని, తాలవృన్తచలనాయ; తాలవృన్త=విసనకఱ్ఱను, చలనాయ=కదలించుటకై, అనగా విసనకఱ్ఱతో వీచుటకై, అదిదీక్షత = ప్రవర్తింపఁ జేసినది, తథాహి=అది యుచితమే, ఏల యనగా- తద్విధాధిభవధూననక్రియా, తద్విధ = అటువంటి, అధి=శ్రమ భయముచే, భవ=ఏర్పడిన సంతాపమందు, ధూననక్రియా=విసరునట్టి పని, వేధసోఽపి=బ్రహ్మకును, చాపలం=చాంచల్యమును, విదధాతి=కలిగించుచున్నది. అనగా జితేంద్రియుడగు బ్రహ్మకే యది చాంచల్యమును గల్గించునపుడు తక్కినవారికి గల్గింపదని చెప్పనేల ?

వి. బ్రహ్మకే చాపల్యమును గల్గించినది. ఇతని కేల గల్గింపదని చెప్పుటచే నర్థాపత్త్యలంకారము.

సమాసములు :

తత్క్లమః-తస్యాః క్లమః, తాలవృన్తచలనాయ-తాలవృన్తస్య చలనం=తాలవృన్తచలనం, తస్మై=తాలవృన్తచలనాయ.

తద్విధాధిభవధూననక్రియా-సా విధా యస్య సః=తద్విధః, తద్విధశ్చాసౌ ఆధిశ్చ=తద్విధాధిః, తద్విధాధేః భవః=తద్విధాధిభవః, తద్విధాధిభవే ధూననం = తద్విధాధిభవధూననం, తద్విధాధిభవధూననమేవ క్రియా=తద్విధాధిభవధూననక్రియా.

భావము :

ఆ దమయంతి కేర్పడిన యా బడలిక యామెయొక్క నాధుడగు నలుని కొంతకాలము విసనకఱ్ఱతో విసురునట్లు పురికొలిపినది. ఇది యుక్తమే. ఏల యనగా - నట్టి సురతజన్య శ్రమను బోగొట్టుటకై విసనకఱ్ఱచే వీచునట్టి పని బ్రహ్మకుగూడఁ జిత్తచాపల్యమునుఁ గల్గించునట్టిది. ఇఁక మానవుడగు నలునకు చిత్త చాంచల్యము గలుగునని చెప్పనేల ? ॥115॥

శ్లో. స్వేదబిందుకితనాసికాశిఖం
తన్ముఖం సుఖయతి స్మ నైషధమ్,
ప్రోషితాధరశయాలుయావకం
సంవిలుప్తతిలకం కపోలయోః. 116

ప.వి. స్వేదబిన్దుకితనాసికాశిఖం–తన్ముఖం-సుఖయతి–స్మ-నైషధం- ప్రోషితాధరశయాలుయావకం–సంవిలుప్తతిలకం–కపోలయోః.

అర్థము: స్వేదబిన్దుకితనాసికాశిఖం, స్వేదబిన్దుకిత = చెమట బొట్టులతో గూడిన, నాసికాశిఖం = ముక్కుకొన గల్గిన, ప్రోషితాధరశయాలు యావకం, ప్రోషిత = ఆధరపానాదులచే దొలగిన, అధర = పెదవియందలి, యావకం = లత్తుకగల్గిన, కపోలయోః = కణతలయందు, సంవిలుప్త తిలకం, సంవిలుప్త = లోపించిన, తిలకం = బొట్టు గలిగిన, తన్ముఖం = ఆ దమయంతియొక్క మోము, నైషధం = నలుని, సుఖయతి స్మ = సుఖ పఱచుచుండినది.

సమాసములు :

స్వేదబిన్దుకితనాసికాశిఖం– స్వేదస్య బిందవః = స్వేదబిందవః, స్వేదబిన్దవః, అస్యాః స్సంజాతా ఇతి = స్వేదబిన్దుకితా, నాసికయాః శిఖా = నాసికాశిఖా, స్వేదబిన్దుకితా నాసికా శిఖా యస్య తత్ = స్వేదబిన్దుకితా నాసికాశిఖం.

తన్ముఖం– తస్యాః ముఖం = తన్ముఖం.

నైషధం- నిషధానాం రాజా=నైషధః, తం=నైషధం.

ప్రోషితాధరశయాలు యావకం- అధరే శేతే ఇతి=అధరశయాలుః, అధరశయాలు శ్చాసౌ యావకశ్చ=అధరశయాలు యావకః, ప్రోషితః అధరశయాలు యావకః యస్య తత్=ప్రోషితాధరశయాలుయావకం. సంవిలుప్తతిలకం - సంవిలుప్తః తిలకః యస్య తత్=సంవిలుప్త తిలకం.

భావము :

చెమట బొట్టులతో గూడిన ముక్కుకొన గలిగినదియు, నధరపానాదులచే దొలగిపోయిన పెదవులపైని లత్తుకగలదియు, ముద్దిడుటచే కణతలయందు దొలగిపోయిన తిలకము గలదియునగు నా దమయంతి మోము, నలుని సంతోష పఱచినది.

శ్లో. హ్రీణమేవ పృథు సస్మయం కియత్
క్లాన్తమేవ బహునిర్వృతం మనాక్,
కాన్తచేతసి తదీయ మాననం
తత్తదాఽలభత లక్ష మాదరాత్. 117

ప వి. హ్రీణమ్-ఏవ-పృథు-సస్మయం-కియత్-క్లాన్తమ్-ఏవ-బహు-నిర్వృతం-మనాక్-కాన్తచేతసి-తదీయమ్-ఆననం-తత్-తదా- అలభత - లక్షమ్-ఆదరాత్.

అర్థము: పృథుఏవ=అధికముగానే, హ్రీణం=(సురతకాలమందు దాజేసిన పనులను స్మరించుటచే) సిగ్గునొందినదియు, కియత్=కొంచెము, సస్మయం =(సురత కాలమందు ప్రియుని సంతోష పఱచుటకు తన సామర్థ్యమును స్మరించుటచే) గర్వముతో గూడినదియు,(తథా=అట్లే) బహు= అధికముగా, క్లాన్తం = చాలకాలము సురతపరిశ్రమవలన బడలిక గొన్నదియును, మనాక్ = కొంచెము, నిర్వృతం = (కామ వేగము కొంచెము మందగించుట వలన) సుఖించినదియు నగు, తదీయం = ఆ

దమయంతికి సంబంధించినదైన, తత్ = లజ్జయు, గర్వము మున్నగు భావములు చేరుటవలన మనోహరమైన యా, ఆననం=ముఖము, తదా= ఆ కాలమునందు ననగా సురతము ముగిసిన పిదప, కాన్తచేతసి = ప్రియుడగు నలుని మనస్సునందు, ఆదరాత్ = మఱల ప్రియుని చిత్తమున నాదరమును గలిగించుటవలన, లక్షం=నెపమును అనగా నుద్దీపకముగా నుండుటచే మఱల సురతకేళికి కారణమగుటను, అలభత = పొందినది. అన్ని దశలయందును నామె మోము మనోహరమై యుండిన దని యర్థము.

సమాసములు :

సస్మయం-స్మయేన సహ వర్తత ఇతి=సస్మయం.
కాన్తచేతసి-కాన్తస్య చేతః=కాంతచేతః, తస్మిన్=కాన్తచేతసి.

భావము :

ఆ దమయంతి మోము సురతకాలమునందు తా జేసిన పనులను స్మరించుటచే అధికముగా సిగ్గును బొందినదియు నట్లే సురత కాలమందు ప్రియుని సంతోషపరచుటకు తాచేసిన పనులను స్మరించుటచే గర్వము నొందినదియు, నట్లే సురతమందలి పరిశ్రమచే మిక్కిలి బడలిక గొన్నదియు, కామ వేగము మందగించుట వలన కొంచెము సుఖము నందినదియునై మఱల ప్రియునికి నాదరము గల్గించుటవలన నతనికి నుద్దీపకముగా నుండినది.

శ్లో. స్వేదవారిపరిపూరితం ప్రియా
రోమకూపనివహం యథా యథా
నైషధస్య దృగపాత్ తథా తథా
చిత్రమాప దపతృష్ణతాం న సా. 118

ప. వి. స్వేదవారిపరిపూరితం - ప్రియారోమకూపనివహం - యథా - యథా - నైషధస్య - దృక్ - అపాత్ - తథా - తథా - చిత్రం - ఆపత్ - అపతృష్ణతాం - న - సా.

అర్థము: నైషధస్య=నలునియొక్క, దృక్=దృష్టి, స్వేదవారిపరిపూరితం; స్వేదవారి= చెమటనీటితో, పరిపూరితం=నిండిన, ప్రియారోమకూపనివహం, ప్రియా=ప్రియురాలియొక్క, రోమకూప=రోమరంధ్రముల యొక్క, నివహం=సమూహమును, యథా యథా=ఏయే విధముగా అనగా నెంతెంత పరిమాణముతో, అపాత్=పానము గావించెనో, సా= ఆ దృష్టి, తథా తథా=అంతంత పరిమాణముతోడనే, అపతృష్ణతాం= దాహమును శమించుకొనియుండుటను, ఆపత్=పొందలేదు. ఇతి= అనునది, చిత్రం=ఆశ్చర్యము. పెక్కురోమకూపములయందలి యనగా పెక్కు బావులయందలి నీరును ద్రాగినను దాహము శమింపలేదని యర్థము.

వి. పెక్కుబావుల నీటిని త్రాగినను దాహము తీరలేదనుట విరుద్ధము. కాన విరోధాభాసాలంకారము. లోకోత్తర వస్తు దర్శనముచే తృష్ణ యనగా నాశ వర్ధిల్లును గాన విరోధమునకు పరిహారము.

సమాసములు :

స్వేదవారిపరిపూరితం-స్వేద ఏవ వారి=స్వేదవారి, స్వేదవారిణా పరిపూరితః=స్వేదవారిపరిపూరితః, తం=స్వేదవారిపరిపూరితం.
ప్రియారోమకూపనివహం-రోమ్ణాం కూపాః = రోమకూపాః, రోమకూపానాం నివహః = రోమకూపనివహః, ప్రియాయాః రోమకూపనివహః = ప్రియారోమకూపనివహః, తం = ప్రియా రోమకూపనివహం.
అపతృష్ణతాం-అపగతా తృష్ణా యస్యాస్సా=అపతృష్ణా, అపతృష్ణాయాః భావః=అపతృష్ణతా, తాం=అపతృష్ణతాం.

భావము :

నలుని దృష్టి చెమటనీటితో నిండిన దమయంతియొక్క రోమకూపముల నెంతెంత పరిమితితో బానము గావించినదో యనగా నాదరముతో జూచినదో యంతంత దాహమునే యది పొందినది. ఇది యాశ్చర్యకరమైన విషయము.

ఏలయనగా - రోమకూపము లనెడి పెక్కు బావులలో నీరు త్రాగినను నలుని దృష్టికి దాహము తీరలేదు. ఆ నలుడు చెమటతో నిండిన యా దమయంతియొక్క రోమకూపములను నెంతకాలము చూచినను తనివి తీరలేదని యాశయము.

శ్లో. వాన్తమాల్యకచహస్తసంయమ
న్యస్త హస్త యుగయా స్ఫుటీకృతం,
బాహుమూల మనయా సముజ్జ్వలం
వీక్ష్య సౌఖ్యజలధౌ మమజ్జ సః. 119

ప వి. వాన్తమాల్యకచహస్తసంయమన్యస్తహస్తయుగయా-స్ఫుటీకృతం- బాహుమూలమ్-అనయా-సముజ్జ్వలం-వీక్ష్య-సౌఖ్యజలధౌ-మమజ్జ-సః.

అర్థము : సః = ఆ నలుడు, వాన్తమాల్యకచహస్తసంయమన్యస్తహస్తయుగయా, వాన్త = విడువబడిన, మాల్య = పుష్పమాలలు గలిగిన, కచహస్త = కేశపాశమును, సంయమ = ముడివేయుటకై, న్యస్త = ఉంచబడిన, హస్తయుగయా = చేదోయి గలిగిన, అనయా = ఈ దమయంతిచే, స్ఫుటీకృతం = కనుబరచబడిన, ఉజ్జ్వలం = రమణీయమైన, బాహుమూలం = కక్షదేశమును, వీక్ష్య = చూచి, సౌఖ్యజలధౌ = ఆనందసాగరమునందు, మమజ్జ = మునిగెను. బాహుమూలదర్శనము కామోద్దీపకమని యర్థము.

సమాసములు :

వాన్తమాల్యకచహస్త సంయమన్యస్త హస్తయుగయా - వాన్తం మాల్యం యేన సః = వాన్తమాల్యః, వాన్తమాల్య శ్చాసౌ కచహస్తశ్చ = వాన్తమాల్యకచహస్తః, వాన్తమాల్య కచహస్తస్య సంయమః = వాన్త మాల్య కచహస్త సంయమః, వాన్తమాల్య కచహస్తసంయమే న్యస్తంహస్తయుగం యయా సా = వాన్తమాల్య కచహస్త సంయమ న్యస్త హస్తయుగా, తయా = వాన్త మాల్య కచహస్త సంయమన్యస్త హస్తయుగయా,

స్ఫుటీకృతం - అస్ఫుటః స్ఫుట స్సమ్పద్యమానః కృతః = స్ఫుటీ కృతః, తం=స్ఫుటీకృతం.
సౌఖ్యజలధౌ-సౌఖ్యమేవ జలధిః = సౌఖ్యజలధిః, తస్మిన్ = సౌఖ్య జలధౌ.

భావము :

సంభోగవేగముచే దమయంతి కొప్పునందలి పూలు జారి ముడి వీడి పోయినది. దానిని ముడివై చుకొనుటకై తన చేదోయిని పైకెత్తుచుండగా రమణీయ మగు నామెయొక్క బాహుమూలమును జూచి నలుడు ఆనందసాగరమందు మునిగెను. బాహు మూలదర్శనము కామోద్దీపకమని ప్రసిద్ధి. ॥119॥

శ్లో. వీక్ష్య పత్యు రధరం కృశోదరీ
బంధుజీవ మివ భృఙ్గసఙ్గతం,
మఞ్జులం నయనకజ్జలై ర్నిజై
స్సంవరీతు మశకత్ స్మితం న సా. 120

ప. వి. వీక్ష్య-పత్యుః-అధరం-కృశోదరీ-బంధుజీవమ్ - ఇవ - భృఙ్గసఙ్గతం - మఞ్జులం-నయనకజ్జలైః-నిజైః-సంవరీతుం-అశకత్-స్మితం-న-సా.

అర్థము: కృశోదరీ = పలుచని యుదరము కలిగిన, సా = ఆ దమయంతి, మఞ్జులం=రమ్యమైన, పత్యుః=భర్తయగు నలునియొక్క, అధరం= పెదవిని, నిజైః=తనవియైన, నయనకజ్జలైః, నయన = నేత్రముల యందలి, కజ్జలైః=కాటుకలచే, భృఙ్గసఙ్గతం-భృఙ్గ = తుమ్మెదలతో, సఙ్గతం=కూడిన, బంధుజీవమివ=దాసానిపూవువలె, స్థితం=ఉన్న దిగా, వీక్ష్య=చూచి, స్మితం=చిరునగవును, సంవరీతుం=కప్పిపుచ్చు టకును, న అశకత్=శక్తురాలు కాలేదు.

సమాసములు :

కృశోదరీ-కృశం ఉదరం యస్యా స్సా=కృశోదరీ.

భృఙ్గసఙ్గతం-భృఙ్గైః సంగతః=భృఙ్గసఙ్గతః, తం=భృఙ్గసంఙ్గతం. నయనకజ్జలైః- నయనస్య కజ్జలాని=నయనకజ్జలాని, తైః=నయన కజ్జలైః.

భావము :

పలుచని యుదరము కలిగిన దమయంతి తన కాటుకకన్నులను నలుడు ముద్దిడుకొనునపుడు కాటుక తగిలి నల్లనిమరకలు గలిగిన యాతని యెఱ్ఱని పెదవిని, నల్లని తుమ్మెదలతో గూడిన యెఱ్ఱని దాసానిపూవువలె నున్నదానినిగా జూచి, తనకు గలిగిన చిరునగవును గప్పిపుచ్చుటకు శక్తురాలు కాలేదు. కాటుక యంటిన యాతని పెదవిని చూడగనే యామెకు నవ్వు వచ్చినది. కాని దానిని గప్పిపుచ్చ ప్రయత్నించినను శక్యము కాలేదు. ॥120॥

శ్లో. తాం విలోక్య విముఖశ్రితస్మితాం
పృచ్ఛతో హసితహేతు మీశితుః,
హ్రీమతీ వ్యతర దుత్తరం వధూః
పాణిపఙ్కరుహి దర్పణార్పణామ్. 121

ప. వి. తాం-విలోక్య-విముఖశ్రితస్మితాం-పృచ్ఛతః-హసితహేతుమ్-ఈశితుః-హ్రీమతీ-వ్యతరత్-ఉత్తరం-వధూః-పాణిపఙ్కరుహి-దర్పణార్పణామ్.

అర్థము: తాం=ఆ దమయంతిని, విముఖశ్రితస్మితాం, విముఖ=పెడముఖముగా, శ్రితస్మితాం=చిఱునగవు గలదానినిగా, విలోక్య=చూచి, హసిత హేతుం; హసిత=నవ్వునకు, హేతుం=కారణమును, పృచ్ఛతః= అడుగుచున్న, ఈశితుః=భర్తయగు నలునియొక్క, పాణిపఙ్కరుహి= హస్తపద్మమునందు, హ్రీమతీ=లజ్జగలిగిన, వధూః=దమయంతి, దర్పణార్పణాం; దర్పణ=అద్దమును, అర్పణాం=ఉంచుటను, ఉత్తరం =బదులుగా, వ్యతరత్=ఇచ్చెను, అతని పెదవిపైని కాటుక మరకను జూచుకొనుటకై యద్దము నుంచినదని యాశయము.

సమాసములు :

విముఖశ్రితస్మితాం-విముఖం శ్రితం స్మితం యస్యా స్సా=విముఖశ్రిత స్మితా, తాం=విముఖశ్రితస్మితాం.
హసితహేతుం-హసితస్య హేతుః = హసితహేతుః; తం=హసిత హేతుం.
హ్రీమతీ-హ్రీః అస్యాః అస్తీతి=హ్రీమతీ.
పాణిపఙ్కరుహి-పాణిః పఙ్కరుడివ=పాణిపఙ్కరుట్, తస్మిన్= పాణిపఙ్కరుహి.
దర్పణార్పణాం - దర్పణస్య అర్పణా = దర్పణార్పణా, తాం= దర్పణార్పణాం.

భావము :

ఆ దమయంతి ముఖమును వెనుకకు మరలించి నవ్వుటను జూచి, యట్లు నవ్వుటకు కారణమును నలు డడుగగా యామె బదులు చెప్పక, యాతని హస్తమునందు నద్దమునుంచి దానినే బదులుగా జేసినది. అనగా నీ ముఖము నద్దమునందు జూచుకొనుము. అపుడు నీకే దాని కారణ మవగత మగును అని ఆమె భావము. అద్దమునందు ముఖమును జూచినచో నతని పెదవికంటిన కాటుక గీత లతనికే కనబడును. అవి యామెయొక్క కన్నులను ముద్దిడుకొనుటచే తన పెదవి కంటినవని యతడు గ్రహింపగలుగుననియు, నా కాటుక గీతలే నవ్వునకు కారణమనియు నాశయము.॥121॥

శ్లో. లాక్షయాఽఽత్మచరణస్య చుమ్బనా
చ్చారుభాల మవలోక్య తన్ముఖమ్,
సా హ్రియా నతనతాననాఽస్మర
చ్ఛేషరాగముదితం పతిం నిశః. 122

ప. వి. లాక్షయా-ఆత్మచరణస్య-చుమ్బనాత్-చారుభాలం-అవలోక్య-తన్ముఖం-సా-హ్రియా-నతనతాననా-అస్మరత్-శేషరాగమ్-ఉదితం-పతిం-నిశః.

అర్థము: సా = ఆ దమయంతి, ఆత్మచరణస్య = తనపాదముయొక్క, చుమ్బనాత్ = రతిప్రార్థనలో ముద్దిడుకొనుట వలన నంటిన, లాక్షయా = లత్తుకచే, చారుభాలం; చారు = రమ్యమైన, భాలం = నొసలుగల్గిన, తన్ముఖం; తత్ = ఆ నలునియొక్క, ముఖం = మోమును, అవలోక్య = చూచి, హ్రియా = భర్త తన పాదములపై బడిన విషయము స్మరణకు వచ్చినందువలన సిగ్గుచే, నతనతాననా; నతనత = మిక్కిలివాలిన, ఆననా = ముఖముగల్గినదై, ఉదితం = ఉదయించిన, శేషరాగం = ఇంకను మిగిలిన యుదయకాలపు టెఱ్ఱతనము గల్గిన, నిశః = రాత్రియొక్క, పతిం = భర్తయగు చంద్రుని, అస్మరత్ = స్మరించెను.

వి. నలుని లలాట మర్ధచన్ద్రాకారముగా నుండుటవలన, నందు దమయంతి పాదములలోని పారాణి తగులుటచే నలుని ముఖము అట్టి చంద్రునితో సమానముగా నుండినది. అట్టి నలుని ముఖమును చూచి చంద్రుని స్మరించుటవలన స్మరణాలఙ్కారము.

సమాసములు :

ఆత్మచరణస్య - ఆత్మనః చరణః = ఆత్మచరణః, తస్య = ఆత్మచరణస్య.
చారుభాలం - చారు భాలః యస్య తత్ = చారుభాలం, తత్ = చారుభాలం.
తన్ముఖం - తస్యముఖం = తన్ముఖం, తత్ = తన్ముఖం.

నతనతాననా - అత్యన్తం నతం = నతనతం, నతనతం ఆననం యస్యాః సా = నతనతాననా.

శేషరాగం - శేషః రాగః యస్య సః = శేషరాగః, తం = శేషరాగం.

భావము :

ఆ నలుడు పారాణితో నలంకరింపబడిన దమయంతి పాదములను రతిప్రార్థనకై ముద్దిడుకొనెను. అపుడాతని నొసటికి నా పారాణి యంటుకొనినది. అపుడా ముఖమును జూచుటచే తన పాదములపై భర్త పడిన విషయమును స్మరించి యా దమయంతి సిగ్గుపడినదై తన తలను మిక్కిలి వాల్చినదై

యుదయించి కొలదిపాటి యుదయరాగముతోఁ గూడిన చంద్రుని స్మరించినది. ఆ నలుని నొసలు అర్ధచంద్రాకృతిగ నుండుటవలన దానికంటిన పారాణి యుదయ రాగమువలె నుండుటవలన నామె యా పోలిక ననుసరించి యుదయచంద్రుని స్మరించినదని యాశయము. ॥122॥

శ్లో. స్వేదభాజి హృదయేఽనుబిమ్బితం
వీక్ష్య మూర్తమివ హృద్గతం ప్రియం,
నిర్మమే ధుతరతశ్రమం నిజైః
హ్రీనతాఽతిమృదునాసికానలైః. 123

ప. వి. స్వేదభాజి-హృదయే-అనుబిమ్బితం - వీక్ష్య-మూర్తమ్-ఇవ- హృద్గతం-ప్రియం-నిర్మమే - ధుతరతశ్రమం - నిజైః- హ్రీనతా- అతిమృదునాసికానలైః.

అర్థము : స్వేదభాజి = చెమర్చిన, హృదయే = వక్షఃస్థలమునందు, అనుబిమ్బితం = ప్రతిబింబించిన (కావుననే), హృద్గతం = ఎల్లప్పుడు చింతించుటచే మనస్సు నందున్న, ప్రియం = ప్రియుడగు నలుని, మూర్తమివ = శరీరమును ధరించిన వానినివలె, వీక్ష్య = చూచి, హ్రీనతా, హ్రీ = సిగ్గుచేత, నతా = వాలిపోయిన దమయంతి, నిజైః = తనవియగు, అతిమృదునాసికానలైః, అతిమృదు = మిక్కిలి కోమలములైన, యనగా వేగము తగ్గిన, నాసికానలైః = నిట్టూర్పుగాలులచే, ధుతరతశ్రమం, ధుత = పోగొట్టబడిన, రతశ్రమం = సురతము వలని శ్రమగలవానినిగా, నిర్మమే ఇవ = చేసెనో యనునటు లుండెను.

వి. దమయంతి తన నిట్టూర్పులచే నలుని సురతశ్రమను బోగొట్టక పోయినను బోగొట్టెనో యనునట్లు వర్ణించుటచే నుత్ప్రేక్ష.

సమాసములు :

స్వేదభాజి - స్వేదం భజతీతి-స్వేదభాక్, తస్మిన్ = స్వేదభాజి.

ధుతరతశ్రమం-రతస్య శ్రమః = రతశ్రమః, ధుతః రతశ్రమః యస్య సః = ధుతరతశ్రమః, తం = ధుతరతశ్రమం.

హ్రీనతా-హ్రియా నతా = హ్రీనతా.

అతిమృదునాసికానిలైః-నాసికాయాః అనిలాః = నాసికానిలాః, అతి మృదవశ్చ తే నాసికానిలాశ్చ = అతిమృదునాసికానిలాః, తైః = అతి మృదునాసికానిలైః.

భావము :

సంభోగశ్రమచే నా దమయంతి శరీరము చెమర్చినదై, యామె వక్షఃస్థల మందలి చెమట నీటిపై నలుని బింబము ప్రతిఫలించినది. అందువలన నలుని నిరంతరము చింతించుటచే, నతడు హృదయమునం దున్నవాడుగను, ప్రతిబింబ రూపమున నుండుటచే శరీరము లేనందువలన భావింపదగిన శరీరముగల వాడుగా నుండెను. అట్టి చింతనీయ శరీరము గల ప్రియుడగు నలుని శరీరముగల వానినిగాఁ జూచి లజ్జచే వాలిపోయిన దమయంతి మెల్లగ వెలువడు తన నిట్టూర్పులచే నతని సురతశ్రమనుఁ బోఁగొట్టినది.

శ్లో. సూనసాయక నిదేశ విభ్రమై
రప్రతీతతర వేదనోదయమ్,
దన్తదంశ మధరేఽధిగాముకా
సాఽస్పృశ న్మృదు చమచ్చకార చ. 124

ప. వి. సూనసాయకనిదేశవిభ్రమైః - అప్రతీతతరవేదనోదయం - దన్తదంశం-అధరే-అధిగాముకా-సా-అస్పృశత్-మృదు-చమచ్చకార-చ.

అర్థము : సా- ఆ దమయన్తి, సూనసాయకనిదేశవిభ్రమైః, సూనసాయక = పుష్పబాణునియొక్క, నిదేశవిభ్రమైః = ఆజ్ఞలనెడి విలాసములచే, అప్రతీతతరవేదనోదయం, అప్రతీతతర = పూర్వ మేమియు తెలియబడని, వేదనా = బాధయొక్క, ఉదయం = ఉత్పత్తి కలిగిన, అనగా మన్మథ పారవశ్యమువలనఁ దొలుత బాధ తెలియని, అధరే = తన పెదవియందలి,

దన్తదంశం=నలుని దంతముచే నేర్పడిన కాటును, అధిగాముకా= తెలిసికొనుచున్నదై, అనగా బాధతో ననుభవించుచున్నదగుచు, మృదు= మెల్లగా, అస్పృశత్=తాకెను, చమచ్చకార చ = ఇదియేమి? ఎప్పు డేర్పడినది? అని ఆశ్చర్యముతో గూడిన దాయెను.

సమాసములు :

సూనసాయక నిదేశవిభ్రమైః - సూనం సాయకః యస్య సః=సూన సాయకః, సూనసాయకస్య నిదేశాః = సూనసాయకనిదేశాః, సూన సాయకనిదేశా ఏవ విభ్రమాః=సూనసాయకనిదేశవిభ్రమాః, తైః= సూనసాయకనిదేశవిభ్రమైః.
అప్రతీతతరవేదనోదయం - అత్యన్తం ప్రతీతా = ప్రతీతతరా, న ప్రతీతతరా = అప్రతీతతరా, అప్రతీతతరా చ సా వేదనా చ = అప్రతీతతరవేదనా, అప్రతీతతరవేదనాయాః ఉదయః యస్య సః= అప్రతీతతరవేదనోదయః, తం=అప్రతీతతరవేదనోదయం.
దన్తదంశం-దన్తస్య దంశః=దన్తదంశః, తం=దన్తదంశం.
అధిగాముకా-అధిగచ్ఛతీతి అధిగాముకా.

భావము :

ఆ దమయంతి మన్మథుని యాదేశరూపములగు విలాసములను బట్టి నలుని సుఖపరచుచు, కామాతిశయమువలన నొడలెఱుంగక యుండుటవలన నాతడు తన పెదవిపై వేసిన పంటిగాటును తెలిసికొనజాలక యుండినదై మెల్లగా తన పెదవిని తాకినది. అట్లు తాకిన వెంటనే యా పెదవిపైని గాయము తెలియుటచే ఇది యేమిటి? ఇది యెట్లు కలిగినది? యని యచ్చెరువందినది.॥124॥

శ్లో. వీక్ష్య వీక్ష్య కరజస్య విభ్రమం
ప్రేయసార్జిత మురోజయో రియమ్,
కాన్త మైక్షత హసస్స్పృశం క్రియ
త్కోపసఙ్కుచితలోచనాఞ్చలా. 125

ప. వి. వీక్ష్య-వీక్ష్య-కరజస్య-విభ్రమం - ప్రేయసా-అర్జితమ్- ఉరోజయోః - ఇయం-కాన్తం - ఐక్షత-హాసస్పృశం - కియత్కోపసఙ్కుచితలోచనాఞ్చలా.

అర్థము: ఇయం=ఈ దమయంతి, ప్రేయసా=మిక్కిలి ప్రియుడైన నలునిచే, అర్జితం=చేయబడిన, ఉరోజయోః=తన స్తనముల యందలి, కరజస్య=నఖము యొక్క, విభ్రమం=విలాసమును, అనగా నఖక్షతమును, వీక్ష్య వీక్ష్య=చూచి చూచి,కియత్కోపసఙ్కుచితలోచనాఞ్చలా,కియత్=కొంది పాటి, కోప=క్రోధముచే, సఙ్కుచిత=వంపు తిరిగిన, లోచన=నేత్రముల యొక్క, అఞ్చలా=కొనలుగలదై, హాసస్పృశం=హాస్యమును స్పృశించుచున్న అనగా నవ్వుచున్న, కాన్తం = నలుని, ఐక్షత = చూచినది.

సమాసములు :

కరజస్య-కరయోః జాయత ఇతి=కరజః, తస్య=కరజస్య.
హాసస్పృశం-హాసం స్పృశతీతి=హాసస్పృక్, తం=హాసస్పృశం, కియత్కోపసఙ్కుచితలోచనాఞ్చలా - కియాంశ్చాసౌ కోపశ్చ=కియత్కోపః, కియత్కోపేన సఙ్కుచితౌ=కియత్కోపసఙ్కుచితౌ, లోచనయోః అఞ్చలౌ = లోచనాఞ్చలౌ, కియత్కోపసఙ్కుచితౌ లోచనాఞ్చలౌ యస్యాః సా=కియత్కోపసఙ్కుచితలోచనాఞ్చలా.

భావము :

ఆ దమయంతి తనకు మిక్కిలి ప్రియుడైన నలుడు తన చనుదోయిపై కల్పించిన మన్మథవిలాసమైన గోటిగాటును జూచి కొందిపాటి కోపముచే వంపు తిరిగిన కటాక్షములు కలదై నవ్వుచున్న యా నలుని జూచినది. ॥125॥

శ్లో. రోష భూషిత ముఖీమివ ప్రియాం
వీక్ష్య భీతిదర కమ్పితాక్షరమ్,
తాం జగాద స న వేద్మి తన్వి తం
బ్రూహి శాస్మి తవ కోపరోపకమ్. 126

ప.వి. రోష భూషిత ముఖీమ్-ఇవ-ప్రియాం-వీక్ష్య-భీతిదరకమ్పితాక్షరమ్-తాం-జగాద-సః-న-వేద్మి-తన్వి-తం-బ్రూహి-శాస్మి-తవ-కోపరోపకమ్.

అర్థము: సః = ఆ నలుడు, తాం = ముందు చెప్పబడిన విధముగా కోపముతో వంపు తిరిగిన కనులయంచులు గల, ప్రియాం = ప్రియురాలైన దమయంతిని, రోషభూషితముఖీమివ, రోష = రోషముచే, భూషిత = అలంకరింపబడిన, ముఖీమివ (స్థితాం) = ముఖముగలదానివలె, అనగా రోషముచే నెఱ్ఱబారుటవలన నలంకరింపబడిన ముఖము గల దానివలె నున్నదానినిగా, వీక్ష్య = చూచి, భీతిదరకంపితాక్షరం, భీతి = భయముచే, దర = కొంచెము, కమ్పిత = చలించిన, అక్షరం = అక్షరములు గలదిగా, జగాద = చెప్పెను. (ఏమనగా) హే తన్వి! = ఓ కృశించిన శరీరము గలదానా! తవ = నీకు, కోపరోపకం, కోప = కోపమును, రోపకం = కలిగించిన జనమును, న వేద్మి = తెలియకయున్నాను. తం = ఆ జనమును, బ్రూహి = చెప్పుము, శాస్మి = శిక్షింతును.

సమాసములు :

రోష భూషితముఖీం - రోషేణ భూషితం = రోషభూషితం, రోష భూషితం ముఖం యస్యాః సా = రోషభూషితముఖీ, తాం = రోష భూషితముఖీం.

భీతిదరకంపితాక్షరం-దరం కమ్పితాని = దరకమ్పితాని, భీత్యా దరకమ్పితాని = భీతిదరకమ్పితాని, భీతిదరకమ్పితాని అక్షరాణి యస్మిన్ కర్మణి తద్యథా భవతి తథా = భీతిదరకమ్పితాక్షరం.

కోపరోపకం-కోపస్య రోపకః = కోపరోపకః, తం = కోపరోపకం.

భావము :

ఆ నలుడు ఆ విధముగా కోపముచే వంకర తిరిగిన కనుల కొనలు గలిగిన ప్రియురాలగు దమయంతిని రోషముచే నెఱ్ఱబారినందువలన నలఙ్కరింపబడిన ముఖము గల దానినిగాఁ జూచి భయముతో కొంచెము తొట్రుపాటుపడిన మాటలతో,

ఓ కృశాఙ్గీ, నీకు కోపమును గలిగించిన జన మెవ్వరో నాకు తెలియక యున్నది. ఆ యపరాధిజనమును చెప్పుము. నేను దండింతును అని చెప్పెను. ॥126॥

శ్లో. రోషకుఙ్కుమవిలేపనాన్మనాక్
నన్వవాచి కృశతన్వవాచి తే
భూ దయుక్త సమయైవ రఞ్జనా
మాఽఽననే విధువిధేయమాననే. 127

ప. వి. రోషకుఙ్కుమవిలేపనాత్-మనాక్-నను-అవాచి-కృశతను-అవాచి-తే-భూత్-అయుక్తసమయా-ఏవ-రఞ్జనా-మా-ఆననే-విధువిధేయమాననే.

అర్థము: నను=ఓ, కృశతను!=కృశాఙ్గీ!, అవాచి = వంగిన, అవాచి = మాటలులేని, తథా = అట్లే, విధువిధేయమాననే, విధు = చంద్రునిచే, విధేయ=చేయదగిన, మాననే=పూజగల, తే = నీయొక్క, ఆననే = ముఖము నందు, అయుక్తసమయా, అయుక్త=తగనటువంటి, సమయా =కాలము గలిగిన, (అనగా సురతకేళిపై గోరిక తీరనందువలన నిప్పుడు ప్రసన్నతయే యవసరమని యర్థము) రోషకుఙ్కుమవిలేపనాత్, రోష=కోపమనెడి, కుఙ్కుమవిలేపనాత్=కాశ్మీర కుసుమము నలదుట వలన, మనాక్=కొంచమైనను, రఞ్జనా=ఎఱ్ఱదనము, మా భూత్ = ఉండరాదు, కలఙ్కరహితమగు నీ ముఖమునందు నిపుడు రోషము వలని కలఙ్కమునకు కాలము గాదు.

సమాసములు :

రోషకుఙ్కుమవిలేపనాత్ - రోష ఏవ కుంకుమం=రోషకుంకుమమ్. రోషకుంకుమస్య విలేపనం=రోషకుంకుమ విలేపనం. తస్మాత్ = రోష కుఙ్కుమ విలేపనాత్.

అవాచి-అవాఞ్చతీతి=అవాక్, తస్మిన్=అవాచి.

అవాచి-అవిద్యమానా వాక్ యస్య తత్=అవాక్, తస్మిన్=అవాచి.

కృశతను-కృశా తనుః యస్యాః సా=కృశతనుః, తస్యాః సమ్బుద్ధిః= కృశతను.

అయు క్తసమయా - న యుక్తః = అయుక్తః, అయుక్తః సమయః యస్యాః సా = అయుక్తసమయా.

విధువిధేయమాననే-విధునా విధేయా = విధు విధేయా, విధువిధేయా మాననా యస్య తత్ = విధువిధేయమాననం, తస్మిన్ = విధువిధేయమాననే.

భావము :

ఓ కృశాంగీ ! వినయముచే వాలినదియు, మౌనము వహించినదియు, చంద్రునిచే బూజను గొనదగినదియు, అనగా చంద్రుని కంటెను శ్రేష్ఠమైనదియు నగు నీ ముఖమునందు రోషమనెడి కుంకుమపూవుచే బూతవైచుట కొంచెము కూడ తగదు. ఏలయనగా, గేలియందలి కోరిక యింకను దీరలేదు. కాన నిపుడు నీకు ముఖమున ప్రసన్నత యవసరము. కాన కలంకరహితమైన నీ ముఖము నందు రోషముచే కలంకము తగదు.

శ్లో. క్షిప్ర మస్యతు రుజా న ఖాదిజా
స్తావకీ రమృతశీకరం కిరత్,
ఏత దర్థ మిద మర్జితం మయా
కణ్ఠచుమ్బి మణిదామ కామదమ్. 128

ప. వి. క్షిప్రమ్-అస్యతు-రుజాః-నఖాదిజాః-తావకీః-అమృతశీకరం-కిరత్- ఏతదర్థమ్-ఇదమ్-అర్జితం-మయా-కణ్ఠచుమ్బి-మణిదామ-కామదమ్.

అర్థము: హే ప్రియే! = ఓ ప్రియులారా! కణ్ఠచుమ్బి = మెడయందు వ్రేలాడెడి, కామదం = కోరికలను దీర్చెడి, ఇదం = ఈ కనబడుచున్న, మణిదామ = రత్నహారము, అమృతశీకరం = అమృతబిందువును, కిరత్ = వర్షించునదై, నఖాదిజాః = నఖములు, దంతములు మున్నగువానిచే నేర్పడిన, తావకీః = నీకు సంబంధించిన, రుజాః = బాధలను, క్షిప్రం = శీఘ్రముగా, అస్యతు = దూరములైన వానినిగా జేయునుగాత, మయా = నాచేత, ఏతదర్థం = నఖక్షతాదుల వలని బాధ తొలగుటకై, ఇదం = ఈ రత్నహారము, అర్జితం = సంపాదించబడినది.

సమాసములు :

నఖాదిజాః - నఖః ఆదిః యేషాం తాని = నఖాదీని, నఖాదిభ్యః జాయన్తే ఇతి=నఖాదిజాః, తాః-నఖాదిజాః.
తావకీః - తవ ఇమాః=తావక్యః, తాః=తావకీః.
అమృతశీకరం - అమృతస్య శీకరః= అమృతశీకరః, తం=అమృతశీకరం.
ఏతదర్థం - ఏతస్మై=ఏతదర్థం.
కణ్ఠచుమ్బి - కణ్ఠం చుమ్బతీతి=కణ్ఠచుమ్బి.
మణిదామ - మణీనాం దామ=మణిదామ.
కామదం - కామాన్ దదాతి ఇతి కామదమ్.

భావము :

ఓ ప్రియురాలా! నీ కంఠమునం దున్నట్టి యీ రత్నహారము కోరికలను దీర్చునది. అది అమృత బిందువులను వర్షించుచున్నదై, నఖదన్తక్షతాదులచే కలిగిన నీ బాధలను దొలగించును గాత. ఆ కార్యమునకై నేను దీనిని సంపాదించితిని. ॥128॥

శ్లో. స్వాపరాధ మలుపత్ పయోధరే
మత్కర స్సురధనుః కర స్తవ,
సేవయా వ్యజన చాలనాభువా
భూయ ఏవ చరణౌ కరోతు వా. 129

ప. వి. స్వాపరాధమ్-అలుపత్- పయోధరే - మత్కరః- సురధనుః-కరః-తవ-సేవయా-వ్యజనచాలనాభువా-భూయః-ఏవ-చరణౌ-కరోతు-వా.

అర్థము : హే ప్రియే! = ఓ ప్రియురాలా! తవ=నీయొక్క, పయోధరే= స్తనమునందు (మేఘమునందు), సురధనుః కరః=ఇంద్ర ధనుస్సువంటి యాకృతిగల గోటి గుర్తును (ఇంద్రధనుస్సును జేయునట్టి), మత్కరః=

నా హస్తము (సూర్యకిరణము), వ్యజనచాలనాభువా, వ్యజన = విసన కఱ్ఱయొక్క, చాలనా = కదలింపుచే, భువా = పుట్టిన వాయువును ప్రవహింపజేయుటచే నేర్పడిన, సేవయా = పరిచర్యచే, స్వాపరాధం = స్వ = తనదగు, అపరాధం = నేరమును అనగా నఖక్షతము వలన గలిగిన నేరమును, అలుపత్ = ముందే తొలగించినది, భూయ ఏవ = మరలగూడ, చరణౌ వా = నీపాదములను కాని, కరోతు వా = సేవించును గాత.

సమాసములు :

స్వాపరాధం - స్వస్య అపరాధః = స్వాపరాధః, తం = స్వాపరాధం.
మత్కరః - మమ కరః = మత్కరః.
సురధనుఃకరః - సురస్య ధనుః = సురధనుః, సురధనుః కరోతీతి = సురధనుఃకరః, పక్షాన్తరమున, సురధను రివ కరః = సురధనుఃకరః.
వ్యజనచాలనాభువా - వ్యజనస్య చాలనా = వ్యజనచాలనా, వ్యజన చాలనయా భవతీతి = వ్యజనచాలనాభూః, తయా = వ్యజనచాలనా భువా.

భావము :

ఓ ప్రియురాలా! నీ పయోధరముపై ననగా స్తనముపై (మేఘముపై) ఇంద్ర ధనురాకారముగల నఖక్షతచిహ్నమును (ఇంద్రధనుస్సును) చేయునట్టి నాహస్తము (సూర్య కిరణము) విసనకఱ్ఱచే వీచుటచే (గాలిని ప్రవహింప చేయుటచే) నేర్పడిన పరిచర్యతో తాను గావించిన నఖక్షతాపరాధమును ముందే తొలగించుకొనినది. మఱల నీ పదముల నది సేవించును గాత. అనగా మేఘము నందు సూర్యకిరణముచే నింద్రధనుస్సు ఏర్పడుచున్నది. అట్లే స్తనమునందు నింద్రధనుస్సువలె వంపుతిరిగిన నఖక్షతము నలుని హస్తముచే నేర్పడుచున్నది. ఆ నఖక్షతమువలని బాధ నతని హస్తము విసనకఱ్ఱచే వీచుటవలన తొలగినది. అనగా నలుడు సురతమునందు దమయంతికి విసనకఱ్ఱలతో విసిరి శిశిరోపచార ములను గావించునని యర్థము. అట్లే గాలిగొట్టుటవలన మేఘములపై ఇంద్ర

ధనుస్సు మాసిపోవును. ఇట్లు నలుడు తన హస్తములతో దమయంతికి శిశిరో పచారములను గావించిన పిదప నామె పాదములను తన హస్తములతో నొత్తి సేవ చేయగోరుచున్నాడని యాశయము.

శ్లో. ఆననస్య మమ చే దనౌచితీ
నిర్దయం దశనదంశదాయినః,
శోష్యతే సుదతి వైర మస్య తత్
కిం త్వయా వద విదశ్య వాఽధరమ్, 130

ప. వి. ఆననస్య-మమ-చేత్-అనౌచితీ- నిర్దయం-దశనదంశదాయినః- శోష్యతే- సుదతి-వైరమ్-అస్య-తత్-కిం-త్వయా-వద-విదశ్య-వా-అధరమ్.

అర్థము : హే ప్రియే! = ఓప్రియురాలా! నిర్దయం=దయలేక, దశనదంశం, దశన=పంటితో, దంశం=కాటును, దాయినః=చేయునట్టి, అనగా నీ పెదవిని గట్టిగా కొఱుకునటువంటి, మమ=నా యొక్క, ఆననస్య= నోటికి, అనౌచితీ చేత్ = అన్యాయమున్నచో (తర్హి = అపుడు) హే సుదతి = ఓ అందములైన దంతములు గలదానా, త్వయా= నీచేత, అధరం=పెదవిని, విదశ్య=కొఱికి, అస్య= ఈ నా నోటి యొక్క, తత్=ఆ, వైరం=శత్రుత్వము, కిం=ఏల, న శోష్యతే= తొలగించుకొనబడదు, వద=చెప్పుము, నేను చేసిన దంతక్షతమునకు నీవు మరల నాకు దన్తక్షతమును జేయుటయే ప్రతీకారము.

సమాసములు :

అనౌచితీ-ఉచితస్య భావః=ఔచితీ, న ఔచితీ=అనౌచితీ.
దశనదంశదాయినః-దశనైః దంశః = దశనదంశః, దశనదంశం దదాతీతి=దశనదంశదాయీ, తస్య=దశనదంశదాయినః.

భావము :

ఓ ప్రియురాలా ! కఠినమగు నా పంటితో నీ పెదవిని కొఱికి నీకు బాధను కలిగించిన నా నోరు అన్యాయమే గావించినచో, ఓ చక్కని దంతములు

గలదానా! నీవు నా పెదవిని ఆ విధముగనే కొఱికి, నా నోటిపై పగను తీర్చు కొనరాదా? చెప్పుము. నేను నా పంటితో నీ పెదవిని కొఱికినపుడు నీవు నీ పంట నా పెదవిని గొఱకుటయే తగిన ప్రతిక్రియ యని యాశయము.

శ్లో. దీపలోప మఫలం వ్యధత్త య
స్తే పటాహృతిషు మచ్ఛిఖామణిః,
నో తదాగసి పరం సమర్థనా
సోఽయమస్తు పదపాతుక స్తవ. 131

ప. వి. దీపలోపమ్-అఫలం-వ్యధత్త-యః- తే-పటాహృతిషు- మచ్ఛిఖామణిః - నో-తదాగసి-పరం-సమర్థనా-సః-అయం-అస్తు-పదపాతుకః-తవ.

అర్థము: హే ప్రియే=ఓ ప్రియురాలా!, తే = నీ యొక్క, పటాహృతిషు, పట=వస్త్రమును, ఆహృతిషు=లాగునట్టి సమయములందు, యః = ఏ, మచ్ఛిఖామణిః, మత్=నా యొక్క, శిఖా=శిఖయందలి, మణిః= రత్నము, దీపలోపం=నీవు దీపము నార్పుటను, అఫలం = వ్యర్థము, వ్యధత్త=చేసినదో, అనగా నా తల యందలి మణి వెలుగును గలిగించి, నీ ప్రయత్నమును వ్యర్థము గావించినదని యర్థము. తదాగసి = ఆ యపరాధమునందు, పరం = సరియైన, యనగా శ్రేష్ఠమైన, సమర్థనా=సమర్థన, నో=లేదు, (కావుననే) సః=ఆ, అయం=ఈ శిఖా మణి, తవ=నీయొక్క, పదపాతుకః=పాదములయందు పడునదిగా అస్తు=అగును గాత. అనగా తన నేరమును పాదములపై బడి శోధించు కొనుగాత.

సమాసములు :

దీపలోపం-దీపస్య లోపః=దీపలోపః, తం=దీపలోపం.
పటాహృతిషు- పటస్య ఆహృతయః=పటాహృతయః, తాసు= పటాహృతిషు.

మచ్ఛిఖామణిః-శిఖాయాః మణిః = శిఖామణిః, మమ శిఖామణిః = మచ్ఛిఖామణిః.

తదాగసి-తదేవ ఆగః = తదాగః, తస్మిన్ = తదాగసి.

పదపాతుకః-పతతీతి = పాతుకః, పదయోః పాతుకః = పదపాతుకః.

భావము :

ఓ ప్రియురాలా! రతి కాలమున నీ వస్త్రమును లాగునపుడు, నీవు దీపమును ఆర్పివేయగా నా కిరీటమందలి రత్నము వెలుగు నిచ్చుటచే నీవు గావించిన పనిని వ్యర్థపరచినది. వస్త్రమును లాగుటచే నీ శరీరభాగములు కానరాక యుండుట కొఱకు నీవు దీపము నార్పితివి. కాని నా కిరీటమందలి రత్నము వెలుగు నిచ్చుటచే యథాప్రకారముగా నీ శరీరభాగములు కనపడినవి. అందువలన నీ ప్రయత్నము వ్యర్థమైనదని యర్థము. అట్టి నేరమును సరిగ సమర్థింప సాధ్యము కాదు. కావుననే ఆ శిరోరత్న మిపుడు నీ పాదములపై బడిన యపరాధమునకు క్షమను గోరుచున్నది. అనగా నలుడు ఆమె పాదములపై బడినచో నాతని శిరో రత్నము కూడ నామె పాదముల నంటి తన నేరమును శోధించుకొనుగాత యని యాశయము.

శ్లో. ఇత్థ ముక్తి ముపహృత్య కోమలాం
తల్పచుమ్బిచికుర శ్చకార సః,
ఆత్మమౌలి మణికాన్తిభఙ్గినీం
తత్పదారుణ సరోజసఙ్గినీమ్. 132

ప. వి. ఇత్థమ్-ఉక్తిమ్-ఉపహృత్య-కోమలాం - తల్పచుమ్బిచికురః-చకార-సః-ఆత్మమౌలిమణికాన్తిభఙ్గినీం-తత్పదారుణ సరోజసఙ్గినీమ్.

అర్థము: సః = ఆ నలుడు, ఇత్థం = చెప్పిన విధముగా, కోమలాం = మృదు పదములతో గూడిన, ఉక్తిం = మాటను, ఉపహృత్య = కానుకగావించి, అనగా ఆమెకు సంతోషమును గల్గించుటకై కానుక గావించి, తల్పచుమ్బి చికురః, తల్ప = పరుపును, చుమ్బి = తాకునట్టి, చికురః = తల వెండ్రుక

కలు గలవాడై, (అనగా పడకపై పరుండిన యామెయొక్క పాదములపై బడుటవలన పడకనంటిన వెంట్రుకలు గలవాడై), ఆత్మమౌలి మణికాన్తి భఙ్గినీం; ఆత్మ=తనయొక్క, మౌలి=శిరమునందలి, మణి=రత్నములయొక్క, కాంతి=వెలుగనెడి, భంగినీం = నదిని, తత్పదారుణ సరోజ సంగినీం-తత్=ఆమెయొక్క, పద=పాదములనెడి, అరుణ సరోజ=కెందామరలను, సంగినీం=కూడిన దానినిగా, చకార=చేసెను.

సమాసములు :

తల్పచుమ్బి చికురః, తల్పం చుమ్బతీతి = తల్పచుమ్బి, తల్పచుమ్బి చికురః యస్య సః=తల్పచుమ్బిచికురః.

ఆత్మమౌళిమణికాన్తి భఙ్గినీం–ఆత్మనః మౌలిః=ఆత్మమౌలిః, ఆత్మమౌలేః మణిః=ఆత్మమౌలిమణిః, ఆత్మమౌలిమణేః కాన్తిః=ఆత్మమౌలి మణికాన్తిః, ఆత్మమౌలిమణి కాన్తిరేవ భఙ్గినీ = ఆత్మమౌలిమణికాన్తి భఙ్గినీ, తాం=ఆత్మమౌలిమణికాన్తిభఙ్గినీం.

తత్పదారుణసరోజసఙ్గినీం - తస్యాః పదే = తత్పదే, అరుణే చ తే సరోజే చ =అరుణసరోజే, తత్పదే ఏవఅరుణసరోజే=తత్పదారుణసరోజే, తత్పదారుణసరోజాభ్యాం సజ్గచ్ఛత ఇతి = తత్పదారుణసరోజసఙ్గినీ, తాం=తత్పదారుణసరోజసఙ్గినీమ్.

భావము :

ఆ నలు డివ్విధముగా సుకుమారపదములతో విరాజిల్లు తన మాట నామెకు సంతోషము గల్గించుటకై కానుక కావించి, సెజ్జపై పరుండియున్న యామెయొక్క పాదములపై దన శిరమును వాల్చి తన శిరోజముల నా పడక కంటించినవాడై తన శిరమునందలి రత్నపుకాంతు లనెడి నదిని ఆ దమయంతి యొక్క పాదము లనెడి కెందామరలతో గూడినదానిగా జేసెను. అనగా నామె పాదములకు నమస్కరించెనని యాశయము. నదులలో కెందామరలును, నల్ల దామరలు నుండునని కవి సమయము.

శ్లో. తత్పదాఖిల నఖానుబిమ్బనైః
సైవ స్వమేత్య సమతా మియాయ సః,
రుద్రభీతివిజిగీషయా రతి
స్వామినోపదశమూర్తితాభృతా.

ప. వి. తత్పదాఖిలనఖానుబిమ్బనైః-స్వైః-సమేత్య-సమతామ్-ఇయాయ - సః-రుద్రభీతివిజిగీషయా-రతిస్వామినా-ఉపదశమూర్తితాభృతా.

అర్థము: సః=ఆ నలుడు, స్వైః=తనవైన, తత్పదాఖిలనఖాను బిమ్బనైః, తత్=ఆ దమయంతియొక్క, పద=పాదముల యందలి, అఖిల=సమస్తములైన, నఖ=గోరులయందలి, అనుబిమ్బనైః=ప్రతిబింబములతో, సమేత్య=కలసి, అనగా పదివేళ్ళ గోరులపై ప్రతిఫలించిన పది ప్రతిబింబములతో గలియుటచే పదునొకండు సంఖ్య గలవాడుగ నేర్పడి, రుద్రభీతివిజిగీషయా, రుద్ర=ఏకాదశరుద్రుల నుండి, భీతి=భయమును, విజిగీషయా=జయింప గోరికచే, అనగా శివునుండి రక్షింపగోరికచే, ఉపదశమూర్తితా, ఉపదశ = పదికి సమీపముననున్న, పదకొండు, మూర్తితా = మూర్తులను గలిగియుండుటను, భృతా = ధరించిన, రతి స్వామినా=మన్మథునితో, సమతాం=సాదృశ్యమును, ఇయాయ=పొందెను.

సమాసములు :

తత్పదాఖిలనఖానుబిమ్బనైః-తస్యాః పదే = తత్పదే, అఖిలాశ్చ తే నఖాశ్చ=అఖిలనఖాః; తత్పదయోః అఖిలనఖాః=తత్పదాఖిలనఖాః; తత్పదాఖిలనఖేషు అనుబిమ్బనాని = తత్పదాఖిలనఖానుబిమ్బనాని, తైః = తత్పదాఖిలనఖానుబిమ్బనైః.

రుద్రభీతివిజిగీషయా-రుద్రేభ్యః భీతిః=రుద్రభీతిః, విజేతు మిచ్ఛా=విజిగీషా, రుద్రభీతేః విజిగీషా = రుద్రభీతివిజిగీషా, తయా = రుద్రభీతి విజిగీషయా.

రతిస్వామినా-రతేః స్వామీ=రతిస్వామీ, తేన=రతిస్వామినా.

ఉపదశమూర్తితాభృతా-దశానాం సమీపే యే సన్తి తే=ఉపదశాః, ఉపదశాః మూర్తయః యస్య సః=ఉపదశమూర్తిః, ఉపదశమూర్తేః భావః=ఉపదశమూర్తితా, ఉపదశమూర్తితాం బిభర్తీతి = ఉపదశమూర్తితాభృత్, తేన=ఉపదశమూర్తితాభృతా.

భావము :

ఆ నలుడు దమయంతి పాదములపై బడినపుడు ఆమెయొక్క పది కాలి గోరులలో ప్రతిబింబించుట చేత పది రూపముల నొందెను. తన బింబముతో నా పదిని గూడుటవలన నతడు పదునొకండు రూపములు గలవా డాయెను. అట్లు పదునొకండు దేహములను ధరించినవాడై పదునొకండు రుద్రులనుండి భయమును తొలగించుకొనగోరి పదునొకండు దేహములను ధరించిన మన్మథునితో సామ్యమును వహించెను.

శ్లో. ఆఖ్యతైష కురు కోపలోపనం
పశ్య నశ్యతి కృశామధో ర్నిశా,
ఏవమేవ తు నిశాన్తరే వరం
రోషశేష మనురోత్స్యసి క్షణమ్. 134

ప. వి. ఆఖ్యత-ఏషః- కురు- కోపలోపనం- పశ్య-నశ్యతి- కృశా-మధోః-నిశా-ఏవమ్-ఏవ-తు-నిశాన్తరే-వరం-రోషశేషమ్-అనురోత్స్యసి-క్షణమ్.

అర్థము : హే ప్రియే = ఓ ప్రియురాలా! కోపలోపనం, కోప = కోపమును, లోపనం = తొలగించుటను, కురు = చేయుము, (యతః = ఏలయనగా) కృశా = కృశించిన, మధోః = వసంతముయొక్క, నిశా = రాత్రి, నశ్యతి = తొలగుచున్నది, పశ్య = చూడుము, నిశాన్తరే తు = మరియొక రాత్రియందో, ఏవమేవ = ఇట్లే, క్షణం = క్షణకాలమే, రోషశేషం = మిగిలిన కోపమును, అనురోత్స్యసి = అనుసరింపగలవు, వరం = అది శ్రేష్ఠము, (అని) ఏషః = ఈ నలుడు, ఆఖ్యత = చెప్పెను.

సమాసములు :

కోపలోపనం - కోపస్య లోపనం = కోపలోపనం, తత్ = కోపలోపనం.
నిశాన్తరే - అన్యా నిశా = నిశాన్తరం, తస్మిన్ = నిశాన్తరే.
రోషశేషం - శేషశ్చాసౌ రోషశ్చ = రోషశేషః, తం = రోషశేషం.

భావము :

ఓ ప్రియురాలా! కోపమును వదలుము. ఏలయనగా, వసంతకాలపు రాత్రియొక్క పరిమితి చాల తక్కువ. కాన నది గడచిపోవుచున్నది చూడుము. వసంతకాలపురాత్రికంటె భిన్నమైన రాత్రియందు ఈ కోపము కొంతకాలము వహింపుము. అదియే శ్రేష్ఠము. ఎండకాలమున రాత్రిపరిమితి తక్కువ. శీతకాలము నందు రాత్రిపరిమితి ఎక్కువ. వసంతకాలము ఎండకాలమునకు సంబంధించినది. కాన రాత్రిపరిమితి తక్కువయగుటవలన నాకొలదిపాటికాలమును సైతము కోపముతోనే గడపినచో నిక సుఖించుటకు కాల మెక్కడ నున్నది? కాన నిపుడు కోపము తగదు. శీతకాలపురాత్రులు దీర్ఘములుగాన నపుడు కొంతకాలము నీవు కోపము వహించినను నష్టములేదు. అనగా రాత్రి దీర్ఘమైనదిగాన కోపము కొలది కాలములో తీరినచో తర్వాత కొంతకాలము సుఖించుట కవకాశముండును. మఱియు కోపమంతటిని నొక్కరాత్రియందే చూపినచో తక్కిన రాత్రులలో కోప మెట్లు చేయగలవు? అందువలన నీవు కోపము చేయరాదని యాశయము.

శ్లో. సాఽథ నాథ మనయ త్కృతార్థతాం
పాణిగోపిత నిజాఙ్ఘ్రిపఙ్కజా,
తత్ప్రణామధుతమాన మాననం
స్మేర మేవ సుదతీ వితన్వతీ. 135

ప. వి. సా-అథ-నాథమ్-అనయత్-కృతార్థతాం- పాణిగోపితనిజాఙ్ఘ్రిపఙ్కజా-
తత్ప్రణామధుతమానమ్-ఆననం-స్మేరమ్-ఏవ-సుదతీ-వితన్వతీ.

అర్థము. అథ=ప్రియుడు నమస్కరించినపిదప, పాణిగోపితనిజాఙ్ఘ్రిపఙ్కజా, పాణి=హస్తములతో, గోపిత=మూయబడిన, నిజ=తనవగు, అఙ్ఘ్రిపఙ్కజా=పాదపద్మములుగల్గిన, సుదతీ=చక్కనిపలువరుసతో శోభిల్లు, సా=ఆ దమయంతి, తత్ప్రణామధుతమానం, తత్=ఆ నలునియొక్క, ప్రణామ=నమస్కారముతో, ధుత=తొలగింపబడిన, మానం=కోప చిహ్నము గలిగిన, ఆననం=ముఖమును, స్మేరం=చిరునవ్వుతో గూడినదానినిగా, వితన్వత్యేవ=చేయుచున్నదేయగుచు, నాథం=నాథు

డైన నలుని, కృతార్థతాం = కోరికతీరినవానినిగా, అనయత్ = పొందించినది.

సమాసములు :

కృతార్థతాం- కృతః అర్థః యస్య సః=కృతార్థః, కృతార్థస్య భావః= కృతార్థతా, తాం=కృతార్థతామ్.

పాణిగోపితనిజాఙ్ఘ్రిపఙ్కజా- అఙ్ఘ్రీ పఙ్కజే ఇవ=అఙ్ఘ్రిపఙ్కజే, నిజే చ తే అఙ్ఘ్రిపఙ్కజే చ=నిజాఙ్ఘ్రిపఙ్కజే, పాణినా గోపితే=పాణిగోపితే, పాణిగోపితే నిజాఙ్ఘ్రిపఙ్కజే యస్యాః సా=పాణిగోపితనిజాఙ్ఘ్రిపఙ్కజా.

తత్ప్రణామధుతమానం-తస్య ప్రణామః=తత్ప్రణామః, తత్ప్రణామేన ధుతః మానః యస్య తత్=తత్ప్రణామధుతమానం.

సుదతీ-శోభనాః దన్తాః యస్యాః సా=సుదతీ.

భావము :

ప్రియుడు తనకు నమస్కారము గావించిన పిదప నా దమయంతి మరల నా నలుడు తన పాదములను స్పృశించునేమో యనెడి భయముచే తన పాదములను తన చేతులతో గప్పిపుచ్చుచు, తొలుత నా నలుడు తన పాదములపై బడుటవలన తొలగిపోయిన క్రోధ చిహ్నములు గల తన మోమునందు చిరునగవు నేర్పరచుచున్నదై, తన ప్రియుని సంభోగసుఖముతో సఫలుని గావించెను. ॥135॥

శ్లో. తౌ మిథోరతిరసాయనాత్పునః
సమ్ప్రభుక్షమనసౌ బభూవతుః,
చక్షమే న తు తయో ర్మనోరథం
దుర్జనీ రజని రల్పజీవితా. 136

ప. వి. తౌ-మిథోరతిరసాయనాత్-పునః - సమ్బుభుక్షుమనసౌ - బభూవతుః - చక్షమే-న-తు-తయోః-మనోరథం-దుర్జనీ-రజనిః-అల్పజీవితా.

అర్థము: తౌ=ఆ దమయంతీనలులు, మిథః = ఒండొరులయందలి, రతి = అనురాగ మనెడి, రసాయనాత్=ముదుసలితనము వలన గల్గెడి ముడుతలు మున్నగు వానిని బోగొట్టునట్టి యౌషధవిశేషము వలన, అనగా మొదటి సంభోగమువలని బడలికను దొలగించునట్టి యౌషధ విశేషమును సేవించుటవలన నని యర్థము. పునః = మరల, సమ్బుభుక్షుమనసౌ; సమ్బుభుక్షు=సంభోగమును కోరెడి, మనసౌ=మనస్సుగంవారుగా, బభూవతుః=అయిరి, తు=కాని, దుర్జనీ=పరసుఖమును ద్వేషించుటచే, దుష్టజన్మము గల్గిన, అల్పజీవితా=వసంతకాలమునకు సంబంధించుట వలన కొలదిపాటి జీవితము అనగా పరిమితిగల్గిన, రజనిః=రాత్రియు (ఒకానొక స్త్రీ), తయోః=ఆ దమ్పతులయొక్క, మనోరథం=కోరికను, న చక్షమే=ఓర్వలేదు.

సమాసములు :

మిథోరతిరసాయనాత్ - మిథః రతిః = మిథోరతిః, మిథోరతి రేవ రసాయనం=మిథోరతిరసాయనం, తస్మాత్=మిథోరతిరసాయనాత్.
సమ్బుభుక్షమనసౌ-సమ్భోక్తు మిచ్ఛత ఇతి=సమ్బుభుక్షుణీ, సమ్బుభుక్షిణీ మనసీ యయో స్తౌ=సమ్బుభుక్షుమనసౌ.
దుర్జనీ - దుష్టా జనిః యస్యాః సా=దుర్జనీ.
అల్పజీవితా - అల్పం జీవితం యస్యాః సా=అల్పజీవితా.

భావము :

వారొండొరుల యనురాగ మనెడి ముదిమినిఁ దొలగించు నౌషధముచే మరల సంభోగింపగోరిరి. కాని యొరుల సుఖమును సహింపజాలని దుష్టజన్మము, అల్ప జీవితము గలిగిన రాత్రి దానిని సహింపలేదు. అది వసంతము గాన వసంత కాలపు రాత్రికి జీవితము అనగా పరిమితి తక్కువ కాన వీరి సంభోగప్రవృత్తికి

మునుపే రాత్రి గడచిపోయినదని యర్థము. లోకమున దుర్జనుడు పరుల శ్రేయమును సహింపనివాడుగను, అల్పాయుష్కుడుగను నుండును. అట్లే వసంతకాలపు రాత్రియు నాచరించినదని యాశయము. ॥136॥

శ్లో. స్వప్తు మాత్తశయనీయయో స్తయో
నైస్వైర మాఖ్యత వచః ప్రియాం ప్రియః,
ఉత్సవై రధరదానపానజై
స్సాన్తరాయపద మన్తరాఽన్తరా. 137

ప.వి. స్వప్తుం-ఆత్తశయనీయయోః-తయోః-స్వైరం-ఆఖ్యత-వచః-ప్రియాం-ప్రియః-ఉత్సవైః-అధరదానపానజైః-సాన్తరాయపదం-అన్తరా-అన్తరా.

అర్థము : స్వప్తుం=నిద్రించుటకు, ఆత్తశయనీయయోః; ఆత్త=పొందబడిన, శయనీయయోః = పడకలు గలిగిన, తయోః=ఆ ప్రియుల మధ్య, ప్రియః=ప్రియుడగు నలుడు, ప్రియాం=ప్రియురాలగు దమయంతిని, అధరదానపానజైః; అధరదాన=ఒండొరుల పెదవుల నొండొరులు ముద్దిడుకొనుటకై యిచ్చుటవలనను, పానజైః=అట్లు ముద్దిడుకొనుట వలన కలిగినట్టి, ఉత్సవైః=సంతోషములతో, అన్తరాన్తరా=మధ్యే మధ్య అనగా అధరదానపానములకుమధ్య, సాన్తరాయపదం; సాన్తరాయ =దానపానము లనెడి విఘ్నములతో కూడి మధ్య మధ్య తెగిపోయినవిగా ప్రయోగింపబడిన, పదం=సుబన్తతిజన్తరూపములగు పదములుగలిగిన, వచః=తన ప్రేమను తెలియజేయునట్టి వాక్యమును, స్వైరం=స్వేచ్ఛగా, ఆఖ్యత=చెప్పెను.

సమాసములు :

అత్తశయనీయయోః- శయితుం యోగ్యం శయనీయం, ఆత్తం శయనీయం యాభ్యాం తౌ=ఆత్తశయనీయౌ, తయోః=ఆత్తశయనీయయోః.

అధరదానపానజైః-దానం చ పానం చ = దానపానే, అధరస్య దానపానే=అధరదానపానే, అధరదానపానాభ్యాం జాయన్తే ఇతి= అధరదానపానజాః, తైః = అధరదానపానజైః.

సాన్తరాయపదం -అన్తరాయేణ సహ వర్తన్తే ఇతి = సాన్తరాయాణి, సాన్తరాయాణి పదాని యస్మిన్ తత్ =సాన్తరాయపదం.

భావము :

ఆ ప్రియు లిరువురు పడకలపై బరుండిరి. కాని యా సమయమున వారొండొరుల పెదవుల నొండొరులు చుంబనార్థులకై యిచ్చుటచేతను చుంబనములను జేయుటచేతను మధ్య మధ్య విఘ్నము లేర్పడుటవలన పరస్పర సంభాషణములు మధ్య మధ్యఁ దెగిపోవుట వలన తమ తమ ప్రేమల నావిష్కరించు సల్లాపములను నసంబద్ధముగా స్వేచ్ఛతోఁ జేయుచుండిరి. అనగా పై విఘ్నముల వలన వారి సంభాషణములు క్రమబద్ధముగా నుండలేదని యాశయము. ॥137॥

శ్లో॥ దేవదూత్య ముపగత్య నిర్దయం
ధర్మభీతికృత తాదృశాగసః,
అస్తు సేయ మపరాధమార్జనా
జీవితావధి నలస్య వశ్యతా. 138

ప. వి. దేవదూత్యం-ఉపగత్య-నిర్దయం-ధర్మభీతికృతతాదృశాగసః — అస్తు-సా-ఇయమ్-అపరాధమార్జనా-జీవితావధి-నలస్య-వశ్యతా.

అర్థము: హే ప్రియే!=ఓ ప్రియులారా!, దేవదూత్యం = దేవతలకు దూతకృత్యమును, ఉపగత్య=పొంది, అనగా దేవతలకు దూతగా నుండుట కంగీకరించి, నిర్దయం=దయలేక,ధర్మభీతికృతతాదృశాగసః,ధర్మభీతి= ప్రతిజ్ఞ చేయబడిన విషయమును భంగపరచుటచేనైన ధర్మలోపము వలని భయముచే, కృత=చేయబడిన, తాదృశ=అట్టి, అనగా ఇంద్రాదులను వరించుటకొఱకై ప్రతికూలమగు నాచరణ మనెడి, ఆగసః= అపరాధము గల్గిన, నలస్య=నలుడైన నాకు సంబంధించిన, జీవితావధి=

బ్రతికినంతకాలము, సా=ఆ, ఇయం=ఈ, వశ్యతా=నీకు వశమై నీ యాజ్ఞ ననుసరించుట, అపరాధమార్జనా=నా యీ యపరాధమునకు పరిహారముగా, అస్తు=ఉండునుగాత.

సమాసములు :

దేవదూత్యం-దూతస్య కర్మ=దూత్యం, దేవానాం దూత్యం=దేవదూత్యం, తత్=దేవదూత్యం, నిర్దయం-నిర్గతా దయా యస్మిన్ కర్మణి తద్యథా భవతి తథా=నిర్దయం.
ధర్మభీతికృతతాదృశాగసః - ధర్మాత్ భీతిః=ధర్మభీతిః, ధర్మభీత్యా, కృతం=ధర్మభీతికృతం, తాదృశం చ తత్ ఆగశ్చ=తాదృశాగః, ధర్మభీతికృతం తాదృశాగః యేన సః = ధర్మభీతి కృతతాదృశాగాః, తస్య=ధర్మభీతికృతతాదృశాగసః.
అపరాధమార్జనా-అపరాధస్య మార్జనా=అపరాధమార్జనా.
జీవితావధి-జీవితం అవధిః యస్మిన్ కర్మణి యద్యథా భవతి తథా = జీవితావధి.
వశ్యతా=వశే వర్తత ఇతి=వశ్యః, వశ్యస్య భావః=వశ్యతా.

భావము :

పూర్వ శ్లోకమున నలుడు దమయంతిని గూర్చి చెప్పిన మాటలను కవి వివరించుచున్నాడు. 'ఓ ప్రియురాలా! దేవతలకు దూతకృత్యము నంగీకరించి, కఠినముగా ధర్మమునకు వెఱచి, యింద్రాదులకు దమయంతీవరణ విషయమున దా గావించిన ప్రతిజ్ఞను పాలించుకొనుటకై దమయంతి విషయమున దా వహించిన ప్రతికూలవైఖరి యనెడి యపరాధమునకు పరిహారము బ్రతికినంతకాలము ఆమెకు వశమునందుండి యామె యాజ్ఞను పరిపాలించుటయే యగుగాక యని నలుడు నిర్ణయించుకొనెను. ॥139॥

శ్లో. స క్షణ స్సుముఖి! య త్త్వదీక్షణం
తచ్చ రాజ్య మురు యేన రజ్యసి,
తన్నలస్య సుధయాఽభిషేచనం
య స్త్వదఙ్గపరిరమ్భవిభ్రమః. 139

ప.వి. సః-క్షణః-సుముఖి-యత్-త్వదీక్షణం-తత్-చ-రాజ్యమ్-ఉరు-యేన-రజ్యసి-తత్-నలస్య-సుధయా-అభిషేచనం-యః-త్వదఙ్గపరిరమ్భవిభ్రమః

అర్థము: హే సుముఖి! = ఓ సువదనా! యత్ = ఏ, త్వదీక్షణం = నీయొక్క దర్శనము, అనగా నిన్ను దర్శించుట, నలస్య = నలుడైన నాకు, సః = అది, క్షణః = ఆనందము యేన = ఏపనిచేతకాని, ఏ వస్తువు చేతకాని, రజ్యసి = అనురక్తురాల వయ్యెదవో, తచ్చ = అది యును, ఉరు = గొప్పదైన, రాజ్యం = రాజ్యము అనగా రాజత్వము. నీ ప్రసన్న వదనము జూచుటవలని సుఖము రాజ్యసుఖము కంటెను నధికమైనది, యః = ఏ, త్వదఙ్గపరిరమ్భవిభ్రమః, త్వత్ = నీయొక్క, అఙ్గ = శరీరము యొక్క, పరిరమ్భ = కౌగిలింపనెడి, విభ్రమః = లీల, తత్ = అదియే, సుధయా = అమృతముతో, అభిషేచనం = అభిషేకము.

సమాసములు :

సుముఖి—శోభనం ముఖం యస్యాః సా = సుముఖీ, తస్యాః సమ్బుద్ధిః = సుముఖి.
త్వదీక్షణం- తవ ఈక్షణం = త్వదీక్షణం.
త్వదఙ్గపరిరమ్భవిభ్రమః- తవ అఙ్గం = త్వదఙ్గం, త్వదఙ్గస్య పరిరమ్భః = త్వదఙ్గపరిరమ్భః, త్వదఙ్గపరిరమ్భ ఏవ విభ్రమః = త్వదఙ్గపరిరమ్భ విభ్రమః.

భావము :

ఓ సుముఖీ! నిన్ను దర్శించుట నలుడనయిన నాకు నానందము. నీకు సంతోషమును గూర్చెడి పని నాకు గొప్ప రాజ్యము. నీ వక్షఃస్థలము మున్నగు వానిని కౌగిలించుకొనుట నాకు అమృతముతోడి యభిషేకము. అనగా నమృతము తోడి యభిషేక మెట్లు శరీరమున కాప్యాయన మొసంగునో అట్లు నీ కౌగిలింపు ఆప్యాయనమును గల్గించునని యర్థము. మఱియు సడలిపోయిన శరీరమునకు అమృతాభిషేచన ముత్తేజ మొసంగును. నీసంబంధములేని దేదియు నాకు రుచింప దని యాశయము.

శ్లో. శర్మ కిం హృది హరేః ప్రియార్పణం
కిం శివార్ధఘటనం శివస్య వా,
కామయే తవ మయేహ తన్వి తం
నన్వహం సరి దుదన్వదన్వయమ్. 140

ప.వి. శర్మ-కిం-హృది-హరేః-ప్రియార్పణం-కిం-శివార్ధఘటనం-శివస్య-వా - కామయే-తవ-మయా-ఇహ-తన్వి-తం-నను-అహం - సరిత్ - ఉదన్వదన్వయమ్.

అర్థము : హరేః=విష్ణువుయొక్క, హృది=వక్షఃస్థలమునందు, ప్రియార్పణం; ప్రియా=ప్రియురాలగు లక్ష్మిని, అర్పణం=నెలకొల్పుట, కిం శర్మ= సుఖమా యేమి? సుఖకరము గాదు. ఏల యనగా నన్ని విధములలో నేకీభావము కుదురదుగదా, వా=లేదా, శివస్య=శివునకు, శివార్ధఘటనం, శివా=పార్వతియొక్క, అర్ధ=సగపాలుతో, ఘటనం=కూర్చుట, అనగా నర్ధనారీశ్వరత్వము నేర్పరచుట, కిం శర్మ=సుఖమా యేమి? అదియు సుఖకరము గాదు. మరి నీవు కోరెడి సుఖ మేది యనినచో చెప్పుచున్నాడు. నను తన్వి=ఓ కృశాఙ్గీ, ఇహ=ఈ లోకమునందు, అహం=నలుడైన నేను, మయా సహ=నాతోడ, తవ=నీకు, తం = ఆ ప్రసిద్ధమైన యనగా అన్ని విధములుగా గోరదగిన, సరిదుదన్వయం, సరిత్=నది యొక్క, ఉదన్వత్=సముద్రము యొక్క, అన్వయం=మేళనము, అనగా ఏకరూపమైన కలయికను, కామయే=కోరుదును. లక్ష్మీనారాయణుల యొక్కయు, పార్వతీ పరమేశ్వరుల యొక్కయు కలయికలలో భేదము కానవచ్చును. కాని నదీ సముద్రముల కలయికయం దది కానరాదని యర్థము.

సమాసములు :

శివార్ధఘటనం- అర్ధస్య ఘటనం=అర్ధఘటనం, శివయా అర్ధఘటనం =శివార్ధఘటనం,

సరిదుదన్వదన్వయం - సరిచ్చ ఉదన్వాంశ్చ=సరిదుదన్వన్తౌ, సరి దుదన్వతోః అన్వయః=సరిదుదన్వదన్వయః, తం=సరిదుదన్వదన్వయం.

భావము :

విష్ణువు వక్షః స్థలమున లక్ష్మిని నెలకొల్పుటకాని, శివుని యర్ధదేహమున పార్వతిని సంధిల్లజేయుటగాని సుఖకరములుకావు. ఏల యనగా? ఇచ్చట స్త్రీ పురుషుల కలయికలలో భేదము స్పష్టముగా గానవచ్చుచుండును. అందువలన మన ఇరువురి కలయిక యీ విధముగా నుండుట సమ్మతమైనది కాదు. మరే మనగా, మన యిరువురి కలయిక నదీ సముద్రముల కలయికవలె నేకీభావమును బొందియుండవలయును. నది సముద్రమున కలసినచో రెండును జలములే యగుటవలన వానిని భేదింప సాధ్యము కాదు. ఆ విధముగనే మన యిరువురి సంబంధ ముండవలయును. ॥140॥

శ్లో. దీయతాం మయి దృఢం మమేతిధీ
ర్వక్తుమేవ మవకాశ ఏవ కః,
యద్విధూయ తృణవ ద్దివస్పతిం
క్రీతవత్యసి దయాపణేన మామ్. 141

ప. వి. దీయతాం-మయి - దృఢం-మమ- ఇతి-ధీః-వక్తుమ్ - ఏవం-అవకాశః- ఏవ- కః - యత్ - విధూయ - తృణవత్ - దివస్పతిం- క్రీతవతీ-అసి దయాపణేన-మామ్.

అర్థము:- హే ప్రియే-ఓ ప్రియురాలా ! మయి=నా విషయమునందు, అనగా నన్నుగూర్చి, మమేతి ధీః=మమత్వబుద్ధి, దృఢం=గట్టిగా, దీయతాం= అర్పింపబడవలయును, ఏవం=ఇట్లు, వక్తుం = చెప్పుటకు, అవకాశ ఏవ= అవసరమే, కః=ఎక్కడిది? లేదని యర్థము. ఏల యనగా- లభ్యము కాని విషయమునే జనము కోరును. కాన లభ్యమైన విషయ మునుఁ గోరుటలో నౌచిత్యము లేదని యర్థము. యత్=ఏల యనగా, దివస్పతిం=ఇంద్రుని గూడ, తృణవత్= గడ్డిపోచవలె, విధూయ=

నిరసించి, దయాపణేన=దయా=దయయనెడి, పణేన=శుల్కముచే అనగా వెలచే, మాం=నన్ను, క్రీతవతీ=కొనినదానవుగా, అసి=అగు చున్నావు. కాన కొనబడిన సేవకుడనగు నాయెడ ప్రభువైన నీకు మమత్వ బుద్ధి గలుగు విషయమున ప్రార్థింప నవకాశము లేదని యర్థము.

సమాసములు :

తృణవత్–తృణమివ=తృణవత్.
దివస్పతిం - దివః పతిః=దివస్పతిః, తం=దివస్పతిమ్.
దయాపణేన– దయైవ పణః=దయాపణః, తేన=దయాపణేన.

భావము :

ఓ ప్రియురాలా ! నా విషయమున నీకు మమకారము గట్టిగా నేర్పడ వలయునని చెప్పనవసరము లేదు. ఏలయనగా నది యేర్పడియే యున్నది. లోకమున సిద్ధమైన విషయమును గూర్చి ప్రార్థన యవసరములేదు. ఏల యనగా- నీవు ఇంద్రుని గూడ తృణీకరించి దయయనెడి వెలతో నన్ను గొంటివి. కాన నేను నీకు క్రీతదాసుడను. అట్టి నా విషయమునందు ప్రభువైన నీకు మమకార మేర్పడుటకు నా ప్రార్థనయొక్క యవసర మేమి యున్నది? ఏ విధముగను లేదని యర్థము.

శ్లో. శృణ్వతా నిభృతమాలిభి ర్భవ
ద్వాగ్విలాస మసకృ న్మయా కిల
మోఘరాఘవవిసర్జ్యజానకీ
శ్రావిణీ భయచలాఽసి వీక్షితా. 142

ప. వి. శృణ్వతా-నిభృతం- ఆలిభిః- భవద్వాగ్విలాసం- అసకృత్-మయా-కిం- మోఘరాఘవవిసర్జ్యజానకీశ్రావిణీ-భయచలా-అసి-వీక్షితా.

అర్థము : హే ప్రియే != ఓ ప్రియురాలా, ఆలిభిః సహ= చెలికత్తెలచే, భవ ద్వాగ్విలాసం, భవత్=నీ యొక్క, వాగ్విలాసం=మాటలలోని లీలను,

అసకృత్=పలుమాఱులు, నిభృతం=గూఢముగా, అనగా అంతర్భావ విద్యతో నాకసము నందుండి శరీరమును మఱుగు పరుచుకొని, శృణ్వతా= వినుచున్న, మయా= నలుడనైన నాచే, మోఘరాఘవ విసర్జ్యజానకీ శ్రావిణీ, మోఘ=వ్యర్థముగా, రాఘవ=శ్రీరామచంద్రునిచే విసర్జ్య=విడువవలసిన, జానకీ=సీతను, శ్రావిణీ కిల=చెవులవలన వినుచున్న (కావుననే) భయచలా = భయముచే ననగా తనకు గూడ సీతయొక్క గతి పట్టునేమో యను భయముచే, చలా=కంపించుచున్న నీవు, వీక్షితాసి=చూడబడితిని కావున నీకు నా విషయమున మమ కారము లేదని చెప్పుట కవకాశము లేదని యర్థము.

సమాసములు :

భవద్వాగ్విలాసం—వాచాం విలాసః= వాగ్విలాసః, భవత్యాః వాగ్వి లాసః=భవద్వాగ్విలాసః, తం=భవద్వాగ్విలాసం.

మోఘరాఘవ విసర్జ్య జానకీ శ్రావిణీ - రఘూణాం గోత్రాపత్యం పుమాన్=రాఘవః, విస్రష్టుం శక్యా=విసర్జ్యా, మోఘం రాఘవేణ విసర్జ్యా=మోఘరాఘవవిసర్జ్యా, జనకస్య అపత్యం స్త్రీ=జానకీ, మోఘ రాఘవవిసర్జ్యా చ సా జానకీ చ=మోఘ రాఘవ విసర్జ్య జానకీ, మోఘ రాఘవ విసర్జ్యజానకీం శృణోతీతి = మోఘరాఘవవిసర్జ్యజానకీశ్రావిణీ. భయచలా-భయేన చలా=భయచలా.

భావము :

ఓ ప్రియురాలా! నీవు చెలికత్తెలతోఁ గలసి కథలను చెప్పుకొనుచుండు టను నేను ఇంద్రాదు లిచ్చిన పరప్రభావముచే కనబడక యంతరాళము నందుండి వినుచుంటిని. అట్టి కథా శ్రవణ కాలమునందు రాబోవు త్రేతా యుగమునందు నగ్ని పరీక్షచే బరిశుద్ధురాలుగా నిర్ణయింపబడిన సీతాదేవిని శ్రీరామచంద్రుడు వ్యర్థముగా నసత్యములగు లోకాపవాదములతో వదలి పెట్టబోవుచున్నాడని త్రికాలజ్ఞులగు మునులు చెప్పిన కథలను జెలికత్తెలు జెప్పుచుండగా నీవు విని నీకును నట్టి పరిస్థితి యేర్పడునేమో యని భయకంపితురాలవుగా నాకు కనపడి

తివి. కాన నీకు నా యెడ మమకారము లేదని చెప్పుట కవకాశము లేదని యాశయము. ॥142॥

॥యుగ్మమ్॥

శ్లో. ఛుప్తపత్ర వినిమీలితక్షుపాత్
కచ్ఛపస్య ధృతచాపలాత్ పలాత్,
తత్సఖీషు సరటా చ్ఛిరోధుతః
స్వం భియోఽభిదధతీషు వైభవమ్. 143

శ్లో. త్వం మదీయవిరహా న్మయా నిజాం
భీతి భీ రితవతీ రహః శ్రుతా,
నోజ్ఝితాఽస్మి భవతీం తదిత్యయం
వ్యాహర ద్వర మసత్యకాతరః. 144

ప. వి. ఛుప్త పత్ర వినిమీలితక్షుపాత్ - కచ్ఛపస్య-ధృతచాపలాత్ - పలాత్ - త్వత్సఖీషు-సరటాత్-శిరోధుతః-స్వం-భియః-అభిదధతీషు-వైభవమ్.

త్వం-మదీయవిరహాత్- మయా-నిజాం-భీతిభీః- ఇతవతీ-రహః-శ్రుతా-న-ఉజ్ఝితా-అస్మి-భవతీం-తత్-ఇతి-అయం-వ్యాహరత్-వరమ్- అసత్య కాతరః.

అర్థము: ఛుప్త పత్ర వినిమీలితక్షుపాత్, ఛుప్త=తాకబడినట్టి, పత్ర=ఆకుల యందు, లేదా ఛుప్తపత్ర= తాకబడిన యాకులుగనే, వినిమీలిత = ముడుచుకొనబడిన, క్షుపాత్ = పొట్టి కొమ్మలు గలిగిన యొకనొక క్షుద్ర వృక్ష విశేషమువలనను ననగా "లజ్జాలు" వనగా సిగ్గుపడునది యని చెప్పబడు వృక్షము వలనను, తథా = అట్లే, ధృత చాపలాత్, ధృత=వహింపబడిన, చాపలాత్=చపలకర్మ గలిగిన, యనగా లోప లికి పోవుట, వెలుపలికి వచ్చుట యను కార్యము గలిగిన, కచ్ఛపస్య= తాబేటియొక్క, పలాత్ = మాంసఖండమువలన, ననగా తొండము వంటి యవయవము వలనను, తథా=అట్లే, శిరోధుతః=తలను విద ళించుచున్నట్టి, సరటాత్=కోడివలనను, స్వం=తమదైన, భియః=

భీతి యొక్క, వైభవం = ఆధిక్యమును, రహః = రహస్యమున, అభిదధతీషు సతీషు = చెప్పుచుండగా.

మదీయవిరహాత్ = నాదగు వియోగమువలన, నిజాం = తనదైన, భీతిం = భయమును, ఈరితవతీ = చెప్పిన, త్వం = నీవు, మయా = నాచేత, శ్రుతా = వినబడితివి, తత్ = అట్లు నీ భయస్మరణము వలన, భవతీం = నిన్ను, న ఉజ్ఝితాస్మి = విడువబోను, అసత్యకాతరః = అసత్యముచే భయము చెందిన, అయం = ఈ నలుడు, ఇతి = ఇట్లు, వరం = వదిలిపెట్టబోనను వరమును, వ్యాహరత్ = చెప్పెను, అనగా దమయంతికి వర మొసంగెను.

సమాసములు :

ఛుప్తపత్ర వినిమీలిత క్షుపాత్ - ఛుప్తాని పత్రాణి యస్య సః = ఛుప్తపత్రః, ఛుప్తపత్ర ఏవ వినిమీలితః = ఛుప్తపత్రవినిమీలితః, ఛుప్తపత్ర వినిమీలిత శ్చాసౌ క్షుపశ్చ = ఛుప్తపత్ర వినిమీలిత క్షుపః, తస్మాత్ = ఛుప్తపత్ర వినిమీలిత క్షుపాత్.

ధృతచాపలాత్ - చపలస్య కర్మ = చాపలం, ధృతం చాపలం యేన సః = ధృతచాపలః, తస్మాత్ = ధృతచాపలాత్.

త్వత్సఖీషు - తవ సఖ్యః = త్వత్సఖ్యః, తాసు = త్వత్సఖీషు.

శిరోధుతః - శిరః ధునోతీతి = శిరోధుత్, తస్మాత్ = శిరోధుతః.

మదీయవిరహాత్ - మమ అయం = మదీయః, మదీయ శ్చాసౌ విరహశ్చ = మదీయ విరహః, తస్మాత్ = మదీయవిరహాత్.

అసత్యకాతరః - అసత్యాత్ కాతరః = అసత్యకాతరః.

భావము :

ఒకానొక సమయమందు చెలికత్తెలతో కలిసి దమయంతి సల్లాపము చేయుచుండగా నెవరు దేనివలన భయపడెదరని ప్రశ్న యుదయింపగా, నొక చెలికత్తె తాను మానవస్పర్శచేతనే ముడుచుకొనిపోవునట్టి చిన్నచెట్టువలన

భయపడెదనని చెప్పినది. మరియొకతె లోపలికి వెలుపలికి పోవుచు వచ్చుచు నుండెడి తాబేటి తొండమును చూచి భయపడెదనని చెప్పినది. ఇంకొకతె మాటి మాటికి దలను విదిలించుచు వికృత రూపమును ప్రదర్శించెడి కోడివలన భయ పడెదనని చెప్పెను.

అపుడు దమయంతి తాను నలుని విరహము వలన భయపడెద నని చెప్పెను. ఆ మాటను నలుడు వినినవాడై 'నిన్ను నేను వదలి' పెట్టనని అసత్యభీతుడై దమయంతికి వర మొసంగెను. అసత్య భీతుడనగా అసతీ = అపతివ్రతలవలన, అభీతుడు=భయము జెందని వాడు అని యర్థము. అనగా నలుడు అపతివ్రతలవలన భయపడడు. పతివ్రతలవలననే భయపడు నని యర్థము. అనగా నసత్యమువలన భయపడువాడనియు, నసతులవలన భయము జెందినవాడనియు నర్థము. (14-11) వ శ్లోకమున నింద్రాదులొసంగిన వర ప్రభావమువలన, నంతర్ధానవిద్యచే నదృశ్యుడైయుండి "నేను నిన్ను వదలన"ని నలుడు వరమొసంగెనని యర్థము. ఇట్లు వర మొసంగియు తర్వాత నామెను వదిలిపెట్టి ప్రతిజ్ఞను నలుడు పాలింపలేక పోయెను కాని యది దైవాధీన మైనందువలన దప్పక జరుగవలసినదై యుండి జరిగినదేకాని దానివలన నలు నకు నసత్యదోషము వాటిల్లదని భావింపవలయును. ॥144॥

శ్లో. సజ్గమయ్య విరహేఽస్మి జీవికా
యైవ వామథ రతాయ తత్క్షణమ్,
హ స్తదత్థ ఇతి రుష్టయాఽఽవయో
ర్నిద్రయాఽద్య కిము నోపసద్యతే. 145

ప.వి. సజ్గమయ్య-విరహే-అస్మి-జీవికా-యా-ఏవ-వామ్-అథ-రతాయ-తత్క్షణం-హ స్త-దత్థ-ఇతి-రుష్టయా-ఆవయోః-నిద్రయా-అద్య-కిమ్-ఉ-న-ఉపసద్యతే.

అర్థము: యైవ=ఏ, అహం=నేనైన నిద్ర, విరహే=వివాహమునకు పూర్వ మేర్పడిన వియోగదశయందు, వాం=మిమ్ముల నిద్దరిని, సజ్గమయ్య= కలిపి, యనగా సజ్గమసుఖము ననుభవింపజేసి, జీవికా=మీకిరువురికిని జీవనమును అనగా బ్రతుకు నొసంగిన దాన నగుచున్నాను. అథ=

పిదప, ననగా వివాహమైన పిదప, తత్క్షణం, తత్=ఆ నిద్రయగు నాకు, క్షణం=రాత్రిరూపమైన కాలమును, రతాయ=సురతమునకై, దత్థ= మీరిరువురు నొసంగితిరి. ఆ సమయమున మీరు నన్ను వదలి సురతమును గావించితిరి. హన్త = కష్టము, ఇతి = ఈ కారణమువలన, కిము=ఏమో యనునట్లు, రుష్టయా=రోషముఁజెందిన, నిద్రయా= నిద్రచే, అద్య=ఈ రాత్రియందు, ఆవయోః=మన యిరువురికిని, నోపసద్యతే=సమీపమున రాకపోవుట (ఏర్పడుచున్నది). నిద్రపోవుటకు ప్రయత్నించినను నిద్ర రానందువలన నలుడు పై విధముగా జెప్పెను.

సమాసములు :

తత్క్షణం - తస్యాః క్షణః=తత్క్షణః, తం=తత్క్షణం.

భావము :

దమయంతీనలులు తెంపులేక రేయింబవలు సురతకేళి జరుపుచు నిద్రపోకయుండిరి. వారు ప్రయత్నించినను వారికి నిదుర రాలేదు. అది యిచ్చట కవిచే చమత్కారముతో వర్ణింపబడినది. దమయంతీ నలులైన మీరిరువురికిని వివాహము జరుగుటకు పూర్వము వియోగదశయందు నిద్రయగు నేను మిమ్ములనిద్దరిని గలిపి సంగమసుఖమును కల్పించి మీ జీవనమునకు గారణముగా నుంటిని. వివాహమైన పిదప నాయొక్క సమయమగు రాత్రికాలము నంతటిని సురతకేళి కొసంగి నన్ను వదిలిపెట్టితిరి. ఇది కష్టమైన విషయము. ఇట్లు తన్ను పరిత్యజించుటవలన రోషము జెందినదో యనునట్లు నిద్ర మన ఇరువురి యొద్దకును రాకయున్నది యని నలుడు చెప్పెను. ఎంత ప్రయత్నించినను వారిరువురికిని నిద్ర రాలేదని యర్థము. నలుడును దమయంతియును రాత్రి నంతటిని సురతముతో గడిపిరని యాశయము. ॥145॥

శ్లో. ఈదృశం నిగదతి ప్రియే దృశౌ
సమ్మదాత్ కియదియం న్యమీలయత్,
ప్రాత రాలపతి కోకిలే కలం
జాగరాదివ నిశః కుముద్వతీ. 146

ప.వి. ఈదృశం-నిగదతి-ప్రియే-దృశౌ-సమ్మదాత్-కియత్ - ఇయం - న్యమీల
యత్-ప్రాతః-ఆలపతి-కోకిలే-కలం-జాగరాత్-ఇవ-నిశః - కుముద్వతీ.

అర్థము: ప్రియే = ప్రియుడగు నలుడు, సమ్మదాత్ = సంతోషము వలన, ఈదృశం=ఈ విధముగా, నిగదతి సతి=చెప్పుచుండగనే, ప్రాతః= తెల్లవారగనే, కోకిలే=కోయిల, కలం=మధురముగను నస్ఫుటముగను, ఆలపతి సతి=ఆలపింపగా, ననగా కూయగా, నిశః=రాత్రియొక్క, జాగరాత్=మెలకువ వలన, కలువపూవు పక్షమున రాత్రియందు వికసించుటవలన, పక్షాన్తరమున సురతవ్యాపారమున నిదురపోనందు వలన, కుముద్వతీవ=కలువతీగవలె, ఇయం=ఈ దమయంతి, కియత్ =కొంచెము, దృశౌ=నేత్రములను, న్యమీలయత్=మూసెను.

భావము :

ప్రియుడగు నలు డీవిధముగా దమయంతి ననుభవించుటచే నేర్పడిన యానందముతో నిట్లు నిదుర రాలేదని చెప్పగనే, వేకువనే కోకిల మధురముగా కూయగనే రాత్రి జాగరణమువలన ననగా రాత్రి వికసించుటవలన, పక్షాంతర మున సురత వ్యాపారముచే రాత్రి నిదుర లేకపోవుటవలన, కలువ తీగవలె నీ దమయంతి కొంచెము కన్నులను మూసినది. ఇందువలన నలుని కంఠస్వరము కోకిలధ్వనివలె మధురముగను దమయంతి కన్నులు కలువపూవులవలె నున్నట్లును సూచితము. రాత్రియంతయు కలువపూవు వికసించి ప్రాంతఃకాలమున ముడుచు కొనును. అట్లే దమయంతి సంభోగకేళివలన రాత్రియంతయు మేల్కొని ప్రాతః కాలమున కన్నులను మూసి నిదురించినది కాన నామె కలువతీగెతో బోల్ప బడినది. ॥148॥

శ్లో. మిశ్రితోరు మిలితాధరం మిథః
స్వప్నవీక్షిత పరస్పరక్రియం,
తౌ తతోఽను పరిరమ్భసమ్పుటే
పీడనాం విదధతౌ నిదద్రతుః. 147

ముద్రితోర్వీన్ద్ర వక్షశ్చిహ్నా ఖ్యాతైక భావోభయ హృదయం; బాలా = పదునారేండ్ల ప్రాయముగల ప్రియురాలగు దమయంతి యొక్క, వక్షోజ = చనుదోయిపై, పత్రాఙ్కుర = కుంకుమ పుష్పము మున్నగువానిచే వ్రాయబడిన చిన్న చిన్న తిలక రచనలయందలి కరిమకరీ=కస్తూరి మున్నగువానిచే వ్రాయబడిన యేనుగుల యొక్క మొసళ్ళ యొక్కయు శరీరములచే, ముద్రిత=గుర్తింపబడిన, ఉర్వీన్ద్ర =భూపతియగు నలునియొక్క, వక్షః=రొమ్మునందలి, చిహ్నా = గుర్తులచే, ననగా దమయంతిని గట్టిగా కౌగిలించుకొనుటచే నంటిన యేను గులు మున్నగువాని యాకృతిచే, కథిత=చెప్పబడిన, ఏకభావ=ఐక్యము కల్గిన, ఉభయ=ఒండొరుల యొక్క, హృదయం=వక్షఃస్థలములుగల, తత్=ఆ నలదమయంతీ రూపముఁగల, ద్వంద్వం=జంట, ఆనన్దనిద్రాం =సుఖనిద్రను, అగాత్=పొందినది.

సమాసములు :

యాతాయాత రంహశ్ఛల కలితరతిశ్రాన్తినిఃశ్వాసధారాజస్రవ్యామిశ్రభావస్ఫుటకథిత మిథః ప్రాణభేదవ్యుదాసం - యాతం చ ఆయాతం చ=యాతాయాతే, యాతాయాతయోః రంహః=యాతాయాతరంహః, యాతాయాతరంహసః ఛలం=యాతాయాతరం హశ్ఛలం,యాతాయాత రంహశ్ఛలేన కలితా=యాతాఽఽయాత రంహశ్ఛలకలితా,రతేః శ్రాన్తిః రతిశ్రాన్తిః, యాతాయాత రంహశ్ఛలకలితా రతిశ్రాన్తిః యాసాం తాః =యాతాయాత రంహశ్ఛలకలిత రతిశ్రాన్తయః. నిఃశ్వాసానాం ధారాః =నిఃశ్వాసధారాః, యాతాయాతరంహశ్ఛలకలిత రతిశ్రాన్తయశ్చ తాః నిఃశ్వాసధారాశ్చ = యాతాయాతరంహశ్ఛలకలిత రతిశ్రాన్తినిఃశ్వాస ధారాః, వ్యామిశ్రస్య భావః=వ్యామిశ్రభావః, అజస్రం వ్యామిశ్రభావః =అజస్రవ్యామిశ్రభావః, యాతాయాతరంహశ్ఛలకలిత రతిశ్రాన్తినిః శ్వాసధారాణాం అజస్రం వ్యామిశ్రభావః=యాతాయాతరంహశ్ఛలకలిత రతిశ్రాన్తినిఃశ్వాసధారాజస్రవ్యామిశ్రభావః, యాతాయాత రంహశ్ఛల కలిత రతిశ్రాన్తినిఃశ్వాసధారాజస్రవ్యామిశ్రభావేన స్ఫుటం కథితః= యాతాయాతరంహశ్ఛలకలితరతిశ్రాన్తినిఃశ్వాసధారాజస్రవ్యామిశ్రభావ

స్ఫుటకథితః, మిథః ప్రాణయోః భేదః = మిథఃప్రాణభేదః, మిథఃప్రాణభేదస్య వ్యుదాసః = మిథఃప్రాణభేదవ్యుదాసః, యాతాయాతరంహశ్చలకలిత రతిశ్రాన్తి నిఃశ్వాసధారాజస్రవ్యామిశ్రభావస్ఫుట కథితః మిథః ప్రాణభేదవ్యుదాసః యస్య తత్ = యాతాయాతరంహశ్చలకలిత రతిశ్రాన్తినిఃశ్వాసధారాజస్రవ్యామిశ్రభావస్ఫుటకథిత మిథః ప్రాణభేద వ్యుదాసం.

బాలావక్షోజపత్రాఙ్కురకరిమకరీ ముద్రితోర్వీన్ద్రవక్షశ్చిహ్నఖ్యాత్యైకభావోభయహృదయం-బాలాయాః వక్షోజౌ = బాలావక్షోజౌ, బాలావక్షోజయోః పత్రాఙ్కురాః = బాలావక్షోజపత్రాఙ్కురాః, కరిణశ్చ మకర్యశ్చ = కరిమకర్యః, బాలావక్షోజపత్రాఙ్కురేషు కరిమకర్యః = బాలావక్షోజపత్రాఙ్కుర కరిమకర్యః, బాలావక్షోజపత్రాఙ్కురకరిమకరీభిః ముద్రితాని = బాలావక్షోజపత్రాఙ్కురకరిమకరీముద్రితాని, ఉర్వ్యాః ఇన్ద్రః = ఉర్వీన్ద్రః, ఉర్వీన్ద్రస్య వక్షః = ఉర్వీన్ద్రవక్షః, ఉర్వీన్ద్రవక్షసి చిహ్నాని = ఉర్వీన్ద్రవక్షశ్చిహ్నాని, బాలావక్షోజపత్రాఙ్కురకరిమకరీముద్రితాని చ తాని ఉర్వీన్ద్రవక్షశ్చిహ్నాని = బాలావక్షోజపత్రాఙ్కురకరిమకరీముద్రితోర్వీన్ద్రవక్షశ్చిహ్నాని, బాలావక్షోజపత్రాఙ్కురకరిమకరీముద్రితోర్వీన్ద్రవక్షశ్చిహ్నైః ఆఖ్యాతః = బాలావక్షోజపత్రాఙ్కురకరిమకరీ ముద్రితోర్వీన్ద్రవక్షశ్చిహ్నఖ్యాతః, బాలావక్షోజపత్రాఙ్కురకరిమకరీముద్రితోర్వీన్ద్రవక్షశ్చిహ్నఖ్యాతః ఏకభావః యయోః తే = బాలావక్షోజపత్రాఙ్కురకరిమకరీముద్రితోర్వీన్ద్ర వక్షశ్చిహ్నఖ్యాత్యైకభావే, ఉభయస్య హృదయే = ఉభయహృదయే, బాలావక్షోజపత్రాఙ్కురకరిమకరీముద్రితోర్వీన్ద్రవక్షశ్చిహ్నఖ్యాత్యైకభావే ఉభయహృదయే యస్య తత్ = బాలావక్షోజపత్రాఙ్కురకరిమకరీముద్రితోర్వీన్ద్రవక్షశ్చిహ్నఖ్యాత్యైకభావోభయ హృదయం. అనన్దనిద్రాం- ఆనన్దయుక్తా నిద్రా = ఆనన్దనిద్రా, తాం = ఆనన్దనిద్రాం.

భావము :

ఆ దమయంతీనలు లిరువురు నిద్రపోవుచుండగా వారిరువురికిని నిట్టూర్పులు వచ్చుచు పోవుచు నుండినవి. అవి సురత ఖేదమును తెలుపుచుండినవి. ఆ యిద్దరిని నిట్టూర్పులు రెండును నొండొరులతో గలిసిపోవుటవలన వారిరువురి

ప్రాణములకును భేదము తొలగిపోయినది. వారిద్దరి ప్రాణములు నొక్కటిగ నైనవి. మరియు దమయంతియొక్క చనుదోయిపై కుంకుమ పుష్పములతో వ్రాయబడిన పత్రాఙ్కురములయందు కస్తూరి మున్నగువానిచే వ్రాయబడిన కరిమకరికాదిమూర్తు లుల్లసిల్లుచున్నవి. నలుడు తన వక్షఃస్థలముచే నామె వక్షఃస్థలమును గట్టిగా కౌగలించుకొనుటవలన నా మకరికాదిరచనలు అతని వక్షఃస్థలమున కంటుకొనినవి. అందుచే వారిరువురి వక్షఃస్థలములు వేరుగాక యొకటే యని చాటబడినది. అట్టి వక్షఃస్థలములు గలిగిన వారి జంట యానంద నిద్రను బొందినది. అనగా వారిరువురు నొండొరులను గట్టిగా గౌగలించుకొని పరుండి యున్నందువలన వారిరువురి నిట్టూర్పు లొండొంటితో గలయుటచే, వారిరువురిలో ప్రాణ భేదము తొలగినది. అట్లే మకరికాది పత్ర రచనలతో విల సిల్లు నా దమయంతి చనుదోయిని నలుడు తన వక్షఃస్థలముతో బిగువుగా నదిమి కౌగిలించుకొనుటవలన నా చనుదోయిపైని మకరికాది రచన లతని రొమ్మున కంటుకొనుట వలన వారిరువురి వక్షఃస్థలములు నొక్కటే యైనవనియు నా విధ మగు దృఢతర పరిరంభములతో వారిరువురును సుఖనిద్ర జెందిరనియు నాశయము. ॥148॥

శ్లో. శ్రీహర్షం కవిరాజరాజి మకుటాలఙ్కార హీర స్సుతం
శ్రీహీర స్సుషువే జితేన్ద్రియచయం మామల్లదేవీ చ యం,
యాతోఽస్మిన్ శివశక్తి సిద్ధిభగినీ సౌభ్రాత్రభవ్యే మహా
కావ్యే తస్య కృతౌ నలీయచరితే సర్గోఽయ మష్టాదశః.

ప. వి. శ్రీహర్షం-కవిరాజరాజిమకుటాలఙ్కారహీరః-సుతం - శ్రీహీరః-సుషువే-జితేన్ద్రియచయం-మామల్లదేవీ-చ-యం-యాతే- అస్మిన్ - శివశక్తి సిద్ధి భగినీ సౌభ్రాత్ర భవ్యే- కావ్యే-తస్య-కృతౌ - నలీయచరితే - సర్గః - అయమ్-అష్టాదశః.

అర్థము: కవిరాజరాజి మకుటాలఙ్కారహీరః, కవిరాజరాజి=కవిశ్రేష్ఠుల వరు సలకు, మకుట=శ్రేష్ఠమైన, అలఙ్కార=భూషణమైన, హీరః = వజ్ర మణియైన, శ్రీహీరః=శ్రీహీరుడు, జితేన్ద్రియచయం = జయింపబడిన

ఇంద్రియ సమూహము గల్గిన, శ్రీహర్షం=శ్రీహర్షుడను పేరుగల, యం =ఏ, సుతం=కుమారుని, సుషువే=ఉత్పత్తి గావించెనో, మామల్ల దేవీ చ=మామల్ల దేవియను తల్లియు, యం=ఏ పుత్రుని, సుషువే = కనెనో, తస్య=ఆ శ్రీహర్షునియొక్క, కృతౌ = కృతియు, శివశక్తి సిద్ధి భగినీ సౌభ్రాత్ర భవ్యే, శివశక్తి సిద్ధి=శివశక్తి సిద్ధియను కృతికి, భగినీ=సోదరి యగుటవలన, సౌభ్రాత్ర=సౌభ్రాత్రముచే, భవ్యే = రమ్యమైన, నలీయచరితే = నైషధీయచరిత మను, మహాకావ్యే = మహాకావ్యమందు, అష్టాదశః = పదునెనిమిదవ, అయం సర్గః=ఈ సర్గ, యాతః=కడచినది.

సమాసములు :

శివశక్తి సిద్ధిభగినీ సౌభ్రాత్రభవ్యే-శివశక్తిసిద్ధేః భగినీ = శివశక్తి సిద్ధి భగినీ, శివశక్తిసిద్ధిభగిన్యాః సౌభ్రాత్రం = శివశక్తిసిద్ధి భగినీ సౌభ్రాత్రమ్; శివశక్తి సిద్ధిభగినీ సౌభ్రాత్రేణ భవ్యం=శివశక్తి సిద్ధి భగినీ సౌభ్రాత్రభవ్యం. తస్మిన్=శివశక్తిసిద్ధి భగినీసౌభ్రాత్రభవ్యే.

తక్కిన భావాదులన్నియు పూర్వ శ్లోకములకు వలె చూచుకొనునది.

శ్రీ మదాత్రేయస గోత్ర శ్రీమదుడాలి నృసింహ శాస్త్రి తనూజ,
విక్రమపురీ వేద సంస్కృత కళాశాలా భూత పూర్వ
ప్రధానోపాధ్యాయ శ్రీ సుబ్బరామశాస్త్రి
విరచితమగు నైషధాంధ్ర వాఖ్యకు
అష్టాదశ సర్గ సమాప్తము.

—శమ్—

శ్రీ హర్ష నైషధము

ఊనవింశ సర్గ

శ్లో. నిశి దశమితా మాలిఙ్గన్త్యాం విబోధవిధిత్సుభిః
నిషధవసుధామీనాఙ్కస్య ప్రియాఙ్క ముపేయుషః,
శ్రుతిమధుపదస్రగ్వైదగ్ధీవిభావితభావిక
స్ఫుటరసభృశాభ్యక్తా వైతాలికై ర్జగిరే గిరః. 1

ప వి. నిశి-దశమితామ్-ఆలిఙ్గన్త్యాం-విబోధవిధిత్సుభిః-నిషధవసుధామీనాఙ్కస్య-ప్రియాఙ్కమ్ - ఉపేయుషః - శ్రుతిమధుపదస్రగ్వైదగ్ధీవిభావితభావిక స్ఫుటరసభృశాభ్యక్తాః-వైతాలికైః-జగిరే-గిరః.

అర్థము: నిశి = రాత్రి, దశమితాం = కడపటిదశ అనగా ప్రభాతదశను, ఆలిఙ్గన్త్యాం సత్యాం = స్పృశించుచుండగా ననగా తెల్లవారుచుండగా, ప్రియాఙ్కం, ప్రియా = ప్రియురాలి యొక్క, అఙ్కం = ఒడిని, ఉపేయుషః = పొందిన అనగా ప్రియురాలిని౽ గౌగలించి నిదురించిన, నిషధవసుధామీనాఙ్కస్య; నిషధవసుధా=నిషధదేశమునకు, మీనాఙ్కస్య =మన్మథుడగు నలునకు, విబోధవిధిత్సుభిః; విబోధ=మేలుకొలుపును, విధిత్సుభిః=చేయగోరిన, వైతాలికైః=వైతాలికులచే, శ్రుతిమధుపద స్రగ్వైదగ్ధీ విభావితభావిక స్ఫుటరసభృశాభ్యక్తాః; శ్రుతి=చెవులయందు, మధు=తియ్యనైన, పద=సుబన్తతిఙన్త పదములయొక్క, స్రక్ = మాలికలయొక్క యనగా వరుసలయొక్క, వైదగ్ధీ=నిర్మాణమందలి నేర్పు అనగా కైశికి మున్నగువానియొక్క అతిశయముచే, విభావిత= వ్యక్తపఱుపబడిన, భావిక=స్థాయి మున్నగు భావములు గల్గిన అనగా రసవ్యఞ్జకములగు విభా వానుభావ సాత్త్వికవ్యభిచారి భావములు కల్గిన (కావుననే), స్ఫుట=వ్యక్తమైన యనగా సంవేద్యమైన, రస=శృంగా

రాదిరసముచే, భృశ=మిక్కిలి, అభ్యక్తాః=తడుపబడిన యనగా రసభరితములైన, గిరః=మాటలు అనగా చెప్పబోవు గీతివచనములు, జగిరే=పాడఁబడినవి.

వి. ఈ సర్గయందు హరిణీవృత్తము.

సమాసములు :

దశమితామ్ - దశమః అస్యాః అస్తీతి=దశమినీ, దశమిన్యాః భావః =దశమితా, తాం=దశమితామ్.

విబోధవిధిత్సుభిః-విధాతు మిచ్ఛవః=విధిత్సవః, విబోధస్య విధిత్సవః =విబోధవిధిత్సవః, తైః=విబోధవిధిత్సుభిః.

నిషధవసుధామీనాఙ్కస్య - నిషధానాం వసుధా = నిషధవసుధా, మీనః అఙ్కః యస్య సః=మీనాఙ్కః, నిషధవసుధాయాః మీనాఙ్కః= నిషధవసుధామీనాఙ్కః, తస్య=నిషధవసుధామీనాఙ్కస్య.

శ్రుతిమధుపదస్రగ్వైదగ్ధీ విభావిత భావికస్ఫుటరస భృశాభ్యక్తాః - మధూని చ తాని పదాని చ=మధుపదాని, శ్రుతౌ మధుపదాని=శ్రుతి మధుపదాని, శ్రుతిమధుపదానాం స్రక్=శ్రుతిమధుపదస్రక్, విదగ్ధస్య భావః=వైదగ్ధీ, శ్రుతిమధుపదస్రజః వైదగ్ధీ=శ్రుతిమధుపదస్రగ్వైదగ్ధీ, శ్రుతిమధుపదస్రగ్వైదగ్ధ్యా విభావితాః= శ్రుతిమధుపదస్రగ్వైదగ్ధీ విభావితాః, శ్రుతిమధుపదస్రగ్వైదగ్ధీవిభావితాః భావాః అస్య సన్తీతి = శ్రుతిమధుపదస్రగ్వైదగ్ధీ విభావితభావికః, శ్రుతిమధుపదస్రగ్వైదగ్ధీ విభావిత భావిక శ్చాసౌ స్ఫుటరసశ్చ=శ్రుతిమధుపదస్రగ్వైదగ్ధీ విభావిత భావిక స్ఫుటరసః, శ్రుతిమధుపదస్రగ్వైదగ్ధీ విభావిత భావిక స్ఫుటరసేన భృశ మభ్యక్తాః = శ్రుతిమధుపదస్రగ్వైదగ్ధీ విభావిత భావిక స్ఫుటరస భృశాభ్యక్తాః.

భావము :

ఇచ్చట కవి ప్రభాతమును వర్ణించుట కుపక్రమించుచున్నాడు. రాత్రి ముదిమినిఁ బొందినది, ఆ ముదిమియే దశమిత్వ మనబడును. ఇట్లు

రాత్రి ముదిమినిఁ బొందగనే తెల్లవారఁ జొచ్చినది. అప్పుడు ప్రియురాలగు దమయంతి యొక్క యొడియందు నిదురించిన నలుని మేల్కొలుపఁ గోరిన వైతాలికులు చెవుల కింపు గొల్పెడి మధురములగు పదముల పంక్తులనుఁ గూర్పుటలోని నేర్పుతో వ్యక్తము గావింపబడినట్టి విభావానుభావ సాత్త్విక వ్యభిచారి భావములతోఁ గూడినందువలనఁ బ్రకటింపఁబడిన, శృంగారాది రసమనెడి స్నేహరసముచేఁ దడుపఁబడి స్నిగ్ధములు గావింపఁబడిన యనగా రసభరితములు గావింపఁబడిన గేయములనుఁ బాడఁ దొడగిరి. అనగా నా నలమహారాజును మేల్కొల్పుటకై తేనెలొలుకు పదముల పంక్తులతో రచితములగు రసస్నిగ్ధము లగు గేయములనుఁ బాడఁదొడంగి రని యాశయము

శ్లో. జయ! జయ! మహారాజ! ప్రాభాతికీం సుషమా మిమాం
సఫలయతమాం దానా దక్ష్ణో ర్దరాలసపక్ష్మణోః,
ప్రథమశకునం శయ్యోత్థాయం తవాఽస్తు విదర్భజా
ప్రియజనముఖామ్భోజాత్ తుఙ్గం యదఙ్గన మఙ్గలమ్. 2

ప. వి. జయ - జయ - మహారాజ - ప్రాభాతికీం - సుషమామ్ - ఇమాం - సఫలయతమాం - దానాత్ - అక్ష్ణోః - దరాలసపక్ష్మణోః - ప్రథమశకునం - శయ్యోత్థాయం - తవ - అస్తు - విదర్భజా - ప్రియజనముఖామ్భోజాత్ - తుఙ్గం-యత్-అఙ్గ-న-మఙ్గలమ్.

అర్థము : హే మహారాజ = ఓ నలమహారాజా!, జయ జయ = పలుమాఱు అందరిని మించి వర్ధిల్లుము; దరాలసపక్ష్మణోః; దర=కొంచెము, అలస= నిద్రవలన నిశ్చలములైన, పక్ష్మణోః= ఱెప్పలు గల్గిన, అక్ష్ణోః= కన్నులను, దానాత్ = ఇచ్చుటవలన ననగా దృష్టి నుంచుటవలన, ఇమాం = ఈ, ప్రాభాతికీం = ప్రభాతకాలమునకు సంబంధించిన, సుషమాం=శోభను, సఫలయతమాం=మిక్కిలి సఫలము గావించుము. ప్రభువు చూచినచో ప్రభాతశోభ సఫలముఁ నొందునని యర్థము, విదర్భజా = దమయంతి, శయ్యోత్థాయం, శయ్యా= పడకనుండి, ఉత్థాయం=లేచి, తవ=నీకు, ప్రథమశకునం; ప్రథమ= మొదటిదైన,

శకునం=మంగళ హేతువగు దృశ్యము, అస్తు=అగునుగాత, యత్= ఏల యనగా, ప్రియ=ఇష్టమైన, జన=జనముయొక్క, ముఖామ్భో జాత్ = ముఖపద్మమునకంటె ననగా ముఖపద్మదర్శనమునకంటె, తుఙ్గం=అధికమైన, మఙ్గళం=శుభము, న=లేదు.

వి. ప్రియజన ముఖ దర్శనమునకంటె నధికమ్మగు మఙ్గలము లేదనెడి సామాన్యార్థముతో దమయంతీ ముఖదర్శనము మంగళకర మను విశే షార్థము సమర్థితము గాన నర్థాన్తరన్యాసాలఙ్కారము.

సమాసములు :

ప్రాభాతికీం - ప్రభాతే భవా=ప్రాభాతికీ, తాం=ప్రాభాతికీమ్.
సఫలయతమాం - అతిశయేన సఫలయ=సఫలయతమామ్.
దరాలస పక్ష్మణోః - దర మలసే = దరాలసే, దరాలసే పక్ష్మణీ యయోస్తే=దరాలసపక్ష్మణీ, తయోః=దరాలసపక్ష్మణోః.
ప్రథమశకునం - ప్రథమం చ తత్ శకునం చ=ప్రథమశకునం.
శయ్యోత్థాయం - శయ్యాయాః ఉత్థాయ=శయ్యోత్థాయం.
విదర్భజా - విదర్భేభ్యః జాయత ఇతి=విదర్భజా.
ప్రియజన ముఖామ్భోజాత్ - ప్రియశ్చాసౌ జనశ్చ = ప్రియజనః, ముఖ మమ్భోజ మివ=ముఖామ్భోజమ్, ప్రియజనస్య ముఖామ్భోజమ్= ప్రియజన ముఖామ్భోజం, తస్మాత్=ప్రియజన ముఖామ్భోజాత్.

భావము :

ఓ నలమహారాజా! నీవు పెక్కుమారు లందరిని మించినవాడవై వర్ధి ల్లుము. నిద్రవలనఁ గొలదిగా మాంద్యము వహించిన ఱెప్పలు గల్గిన నీ కన్ను లను తెఱచి యీ ప్రభాతకాల ప్రశోభను సఫల పఱుపుము. రాజ దర్శనము చేతనే శోభకు సార్థక్య మేర్పడును. ఈ దమయంతి పడకనుండి లేచి అనగా "చరమ మపి శయిత్వా పూర్వమేవ ప్రబుద్ధా" యని చెప్పిన విధముగా చివర పరుండి ముందు మేల్కొనునట్టి యుత్తమ స్త్రీ లక్షణము ననుసరించి నీ కంటె

వెనుకఁ బరుండి నీవు మేల్కొనుట కంటె మునుపే మేల్కొనినదై నీకు మొదటి మంగల దృశ్యమగును గాత! ఏలయనగా, ఇష్టజనముయొక్క ముఖ పద్మ దర్శనమున కంటె గొప్పదగు మంగళము మఱియొండు లేదు.

శ్లో. వరుణగృహిణీ మాశా మాసాదయన్త మముం రుచీ
నిచయ సిచయాంశాంశ భ్రంశ క్రమేణ నిరంశుకమ్,
తుహినమహసం పశ్యన్తీవ ప్రసాదమిషా దసౌ
నిజముఖమివ స్మేరం ధత్తే హరే ర్మహిషీ హరిత్. 3

ప.వి. వరుణగృహిణీమ్-ఆశామ్-ఆసాదయన్తమ్-అముం-రుచీనిచయసిచయాంశాంశభ్రంశక్రమేణ-నిరంశుకం-తుహినమహసం-పశ్యన్తీ-ఇవ-ప్రసాదమిషాత్-అసౌ-నిజముఖమ్-ఇవ-స్మేరం-ధత్తే-హరేః- మహిషీ- హరిత్.

అర్థము: అసౌ = ఈ కనఁబడునట్టి, హరేః=ఇంద్రునియొక్క, మహిషీ=పట్టపురాణియగు, హరిత్=దిక్కైన తూర్పు, (ఒకానొకరాజు భార్య) వరుణగృహిణీం=వరుణుని భార్యయైన, ఆశాం=దిక్కైన పడమటిని (ఒకానొక పురుషుని భార్యను), ఆసాదయన్తం=అస్తమించనున్నందువలన పొందుచున్న (సఙ్గమించుచున్న అనగా సమ్భోగమునకై పరిగ్రహించుచున్న), రుచీనిచయ సిచయాంశాంశభ్రంశక్రమేణ; రుచీనిచయ=కాంతి సమూహ మనెడి, సిచయ=వస్త్రముయొక్క, అంశాంశ=కొలది కొలది భాగములు, భ్రంశ=జారుటయొక్క, క్రమేణ = క్రమముచే నొక పక్షమున రాత్రి యస్తమై తెల్లవార నున్నందున, మఱియొక పక్షమున దెసమొల యగుటకై, నిరంశుకం=కిరణములు లేని (వస్త్రములేని), అముం =ఎదుటనున్న, తుహినమహసం = చల్లని కిరణములుగల చంద్రుని (మరియొక పురుషుని), పశ్యన్తీవ = చూచుచున్నదో యనునట్లున్న, ప్రసాదమిషాత్=తెల్లవారెడి సమయమునం దేర్పడు వెలుగు నెపము వలన (కుతూహలము వలనఁ గల్గిన ప్రసన్నత్వము యొక్క నెపమువలన), నిజముఖం=తనముంగిటి ప్రదేశమును (తన మోమును), స్మేరం= నవ్వుతోఁగూడిన దానినిగా, ధత్తే ఇవ = చేయుచున్నదో యన నట్లున్నది.

వి. ఇచ్చట మిష శబ్దముచే ప్రసాదమును మఱుగుపఱచి పరస్త్రీతోఁగూడిన పరపురుషుని దర్శించుటవలన గల్గిన చిఱునగవు నుత్ప్రేక్షించుటవలన నపహ్నవముతోకూడిన యుత్ప్రేక్షాలఙ్కారము.

సమాసములు :

వరుణగృహిణీం - వరుణస్య గృహిణీ = వరుణగృహిణీ, తాం = వరుణగృహిణీం.

రుచీనిచయనిచయాంశాంశ భ్రంశ క్రమేణ - రుచీనాం నిచయః= రుచీ నిచయః, రుచీనిచయ ఏవ సిచయః=రుచీనిచయ సిచయః, అంశాశ్చ అంశాశ్చ = అంశాంశాః, రుచీనిచయానా మంశాంశాః = రుచీ నిచ యాంశాంశాః, రుచీనిచయ సిచయాంశాంశానాం భ్రంశః=రుచీనిచయ సిచయాంశాంశభ్రంశః, రుచీనిచయసిచయాంశాంశభ్రంశస్య క్రమః= రుచీనిచయ సిచయాంశాంశ భ్రంశ క్రమః, తేన = రుచీనిచయసిచ యాంశాంశభ్రంశక్రమేణ.

నిరంశుకం - నిర్గతాః అంశవః యస్య సః = నిరంశుకః, తం = నిరంశుకం, పక్షాన్తరమున-నిర్గతః అంశుకః యస్య సః=నిరంశుకః, తం=నిరంశుకమ్.

తుహినమహసమ్ - తుహినం మహః యస్య సః = తుహినమహాః, తం=తుహినమహసమ్.

ప్రసాదమిషాత్ - ప్రసాదస్య మిషః=ప్రసాదమిషః, తస్మాత్ = ప్రసాదమిషాత్.

నిజముఖం - నిజం చ తత్ ముఖం చ=నిజముఖమ్.

భావము :

ఇచ్చట చంద్రాస్తమయ ముత్ప్రేక్షింపఁబడుచున్నది. ఇంద్రుని పట్టపు రాణియైన యీ తూర్పుదెస యనెడి యొక రాజపత్ని, వరుణుని గృహిణియైన పడమటి దెసను (ఒక పరస్త్రీని) పొందుచున్నవాడును ననగా నస్తమింపనున్నందు వలనఁ జేరుచున్నవాడును (సంభోగమునకై పట్టుకొనుచున్నవాడును) కాంతి

సమూహ మనెడి వస్త్రము కొలఁది కొలదిగా జారుటవలన గాంతిరహితుఁడును (వస్త్ర రహితుఁడును) నగు ననగా నొక పక్షమునఁ దెల్లవారుచుండుటవలనఁ గాంతి తఱిగినవాఁడును మఱియొక పక్షమున నగ్నత్వము నొందుటకై వస్త్రరహితుఁడు నగు జంద్రుని (ఒకానొక పురుషుని) చూచుచున్నదో యనునట్లు, ఉదయకాలపు వెలుగు నెపము వలన (కుతూహలము వలనఁ గల్గిన ప్రసన్నతయొక్క నెపమువలన) తన యెదుటనున్న ప్రదేశమును (తన మోమును) చిఱునగవుతోఁ గూడినదిగాఁ జేయుచున్నదో యనునట్లున్నది. అనగా చంద్రుడు పడమటిదెస కేగి యస్తమింపనుండుట, పరస్త్రీతో సంభోగింపనుండునట్లు, అతని కిరణములు తఱిగిపోవుట వస్త్రము జారిపోవునట్లు భావింపఁబడినదై యప్పటి యుదయకాలపుఁ దెల్లఁదనము దీని నంతటినిఁ జూచుచున్న తూర్పుదెస యనెడి రాజమహిషియొక్క నవ్వువలెను భావింపఁబడినది.

శ్లో. అమహతితరా స్తాదృక్ తారా న లోచనగోచరా
స్తరణికిరణా ద్యాం మఞ్చన్తి క్రమా దపరస్పరాః,
కథయతి పరిశ్రాన్తిం రాత్రీతమః సహయుధ్వనామ్
మయమపి దరిద్రాణప్రాణ స్తమీదయిత స్త్విషామ్. 4

ప వి. అమహతితరాః-తాదృక్- తారాః- న- లోచనగోచరాః- తరణికిరణాః - ద్యామ్-అఞ్చన్తి-క్రమాత్-అపరస్పరాః- కథయతి-పరిశ్రాన్తిమ్-రాత్రీతమః- సహయుధ్వనామ్-అయమ్-అపి- దరిద్రాణప్రాణః-తమీదయితః-త్విషామ్.

అర్థము: **అమహతితరాః**=సూక్ష్మములైన, **తారాః**=నక్షత్రములు, అనగా అరుంధతి మున్నగు నక్షత్రములు, **తాదృక్**=పూర్వమువలె ననగా రాత్రియందువలె, **లోచనగోచరాః**; **లోచన**=నేత్రములకు, **గోచరాః**=విషయములుగా, **న (భవంతి)**=అగుటలేదు, పోను పోను సూర్యునికాంతి వర్ధిల్లుటవలనఁ గనఁబడుటలేదని యర్థము. **అపరస్పరాః**=దూరములు గాక ఎల్లప్పుడును విచ్ఛేదము లేక ప్రసవించుచున్న, **తరణికిరణాః**=సూర్యునియొక్క కిరణములు, **క్రమాత్**=క్రమముగా, **ద్యాం**=ఆకాశమును, **అఞ్చన్తి**=వ్యాపించుచున్నవి. **దరిద్రాణప్రాణః**; **దరిద్రాణ**=

క్షీణమైన, ప్రాణః=ప్రాణము కల్గిన, అయం=ఈ కనఁబడుచున్న, తమీదయితో ఒపి=రాత్రికిఁ బ్రియుఁడగు చంద్రుఁడును, రాత్రీతమ స్సహయుధ్వనాం; రాత్రీ=రాత్రియందలి, తమః=చీకట్లతో, సహ= కూడి, యుధ్వనాం=యుద్ధము చేయుచున్న, త్విషామ్=కాంతులకు, పరిశ్రాన్తిం=పరిశ్రమను, కథయతి=చెప్పుచున్నది. తెల్లవారినది పడక నుండి లెమ్మని యర్థము.

సమాసములు :

అమహతితరాః-అతిశయేన మహత్యః=మహతితరాః, న మహతితరాః= అమహతితరాః.

లోచనగోచరాః- లోచనయోః గోచరాః=లోచనగోచరాః.

తరణికిరణాః- తరణేః కిరణాః=తరణికిరణాః.

అపరస్పరాః- పరే పరే న భవన్తీతి=అపరస్పరాః.

రాత్రీతమస్సహయుధ్వనామ్ - రాత్ర్యాం తమాంసి=రాత్రీతమాంసి, రాత్రీతమోభి స్సహ యుధ్యన్తీతి=రాత్రీతమస్సహయుధ్వానః, తాసాం =రాత్రీతమస్సహయుధ్వనామ్

దరిద్రాణప్రాణః- దరిద్రాణాః ప్రాణాః యస్య సః=దరిద్రాణప్రాణః.

తమీదయితః - తమ్యాః దయితః=తమీదయితః.

భావము :

తెల్లవారుచున్నది. సూక్ష్మములైన యరుంధత్యాది నక్షత్రములు కన్నులకుఁ గనఁబడుటలేదు. తెంపులేక యేకకాలమునఁ బ్రసరించునట్టి సూర్యకిరణములు క్రమముగా నాకాశమును వ్యాపించుచున్నవి. క్షీణించిన శక్తిగల రాత్రికిఁ బ్రియుడగు చంద్రుఁడును, రాత్రియందలి చీకట్లతో యుద్ధము చేయుచున్న తన కాంతులకుఁ దన పరిశ్రమముఁ జెప్పుచున్నాడు. అనగా తెల్లవారినది. పడకనుండి లెమ్మని యాశయము.

శ్లో. స్ఫురతి తిమిరస్తోమః పఙ్కప్రపఞ్చ ఇవోచ్చకైః
పురుసితగరుచ్చఞ్చచ్చఞ్చూపుట స్ఫుటచుమ్బితః,
అపి మధుకరీ కాలిమ్మన్యా విరాజతి ధూమల
చ్ఛవి రివ రవే ర్లాక్షాలక్ష్మీం కరై రభిపాతుకైః. 5

ప.వి. స్ఫురతి-తిమిరస్తోమః - పఙ్కప్రపఞ్చః-ఇవ-ఉచ్చకైః-పురుసితగరుచ్చఞ్చచ్చఞ్చూపుటస్ఫుటచుమ్బితః - అపి - మధుకరీ - కాలిమ్మన్యా - విరాజతి-ధూమలచ్ఛవిః-ఇవ-రవేః-లాక్షాలక్ష్మీం-కరైః-అభిపాతుకైః.

అర్థము: తిమిరస్తోమః; తిమిర=చీకటియొక్క, స్తోమః=రాశి, లాక్షాలక్ష్మీం= లాక్షా=లత్తుకయొక్క, లక్ష్మీం=శోభను, అభిపాతుకైః=జయింపఁ గోరిన అనగా లత్తుకరంగుకంటెను మిక్కిలి యరుణవర్ణములు కల్గిన, రవేః=సూర్యునియొక్క, కరైః=కిరణములచే, పురుసితగరుచ్చఞ్చచ్చఞ్చూపుటస్ఫుటచుమ్బితః; పురు=మిక్కిలి, సిత=తెల్లని, గరుత్= ఱెక్కలుగల్గిన హంసలయొక్క, చఞ్చత్=చంచలములగు, చఞ్చూపుట= ముక్కులసంపుటములచే, స్ఫుట=స్పష్టముగా, చుమ్బితః=లోఁదబడిన, పఙ్కప్రపఞ్చః=పఙ్క=బురదయొక్క, ప్రపఞ్చ ఇవ=సమూహము వలె, ఉచ్చకైః=అధికముగా, స్ఫురతి=శోభించుచున్నది, (తథా=అట్లే) కాలిమ్మన్యా=తన్ను మిక్కిలి నలుపుగా భావించెడి, మధుకర్యపి = ఆడ తుమ్మెదయు, లాక్షాలక్ష్మీః = లత్తుక కాంతిని, అభిపాతుకైః = జయింపఁగోరిన, రవేః=సూర్యుని యొక్క, కరైః = కిరణములచే, ధూమలచ్ఛవిరివ = నలుపును నెఱుపును నగుఁ గాంతి గలదాని వలె, విరాజతి=ప్రకాశించుచున్నది.

వి. ఇచ్చట నల్లని తుమ్మెద సూర్యకిరణముల యందలి యెఱ్ఱదనము మున్నగు నుత్కృష్ట గుణములను గ్రహించినచో తద్గుణాలఙ్కారము. ఆ యలఙ్కారముచే ధూమలత్వోత్ప్రేక్ష యుత్థాపితముగాన దానితో దీనికి సఙ్కరము.

సమాసములు :

తిమిరస్తోమః-తిమిరాణాం స్తోమః=తిమిరస్తోమః.
పఙ్కప్రపఞ్చః-పఙ్కస్య ప్రపఞ్చః=పఙ్కప్రపఞ్చః.
పురుసిత గరుచ్ఛఞ్చ చ్ఛఞ్చా పుటస్ఫుట చుమ్బితః - పురుసితాః గరుతః యేషాం తే = పురుసిత గరుతః, చఞ్చవశ్చ తే చఞ్చా పుటాశ్చ = చఞ్చచ్ఛఞ్చాపుటాః, పురుసితగరుతాం చఞ్చచ్ఛఞ్చా పుటాః = పురుసితగరుచ్ఛఞ్చచ్ఛఞ్చాపుటాః, పురుసితగరుచ్ఛఞ్చ చ్ఛఞ్చాపుటైః స్ఫుటం చుమ్బితః = పురుసిత గరుచ్ఛ ఞ్చ చ్ఛ ఞ్చా పుటస్ఫుట చుమ్బితః.
కాలిమ్మన్యా-కాలీ మాత్మానం మన్యత ఇతి=కాలిమ్మన్యా.
ధూమలచ్ఛవిః-ధూమలా ఛవిః యస్య సః= ధూమలచ్ఛవిః.
లాక్షాలక్ష్మీం-లాక్షాయాః లక్ష్మీః=లాక్షాలక్ష్మీః, తాం=లాక్షాలక్ష్మీం.
అభిపాతుకైః-అభిపత నీతి=అభిపాతుకాః, తైః=అభిపాతుకైః.

భావము :

రాత్రియందు చీకట్ల సముదాయము లత్తుకకాంతిని జయింపగోరి, దాని కంటెను మిక్కిలి యరుణవర్ణము గల్గిన సూర్యకిరణములచేఁ గలియఁబెట్టఁ బడినదై తెల్లని ఱెక్కలుగల హంసలయొక్క ముక్కులతోఁ బాగుగాఁ గలియఁ బెట్టఁబడిన బురదయొక్క సమూహమువలె శోభించుచున్నది. ఉదయించు సూర్యునికిరణములు మిగుల నరుణవర్ణములై యుండును. చీకట్లు నల్లనై యుండుటవలన బురదవలె నున్నది. సూర్యుడు హంసవలెను నాతని కిరణము లరుణవర్ణములై యుండుటవలన హంసల ముక్కులవలె నున్నవి. సూర్య కిరణములు చీకట్లను గలియఁ బెట్టుట, హంసల ముక్కులు బురదనుఁ గలియఁ బెట్టిన ట్లున్నవని యర్థము. తన్నుఁ జాల నల్లని వర్ణము గల దానినిగా భావిం చెడి యాడు తుమ్మెద సైతము, లత్తుక కాంతినిఁ జయింపఁ గోరిన సూర్యకిరణ ములచే కృష్ణలోహితకాంతినిఁ బొందినదో యనునట్లున్నది. అనగా నరుణము లగు సూర్యకిరణముల నుండి నల్లని తుమ్మెద యరుణకాంతినిఁ బొందియున్న దని యర్థము. ఇట్లు సూర్యోదయముచే చీకట్లనెడి బురద తొలగిపోవుచున్న

దనియు, నల్లని తుమ్మెద సూర్యకిరణ కాంతి సంపర్కముచే కృష్ణలోహిత వర్ణము నందుకొనినదనియు, ప్రభాత సౌభాగ్య మిట వర్ణింపఁ బడినది.

శ్లో. రజనివమథుం ప్రాలేయామ్భఃకణక్రమ సమ్భృతైః
కుశకిసలయ స్యాచ్ఛై రగ్రేశయై రుదబిందుభిః,
సుషిర కుశలే నాయః సూచీ శిఖాఙ్కుర సఙ్కరం
కిమపి గమితా న్యన్తర్ముక్తాఫలా న్యనుమేనిరే. 6

ప.వి. రజనివమథుప్రాలేయామ్బుఃకణక్రమసమ్భృతైః - కుశకిసలయస్య - అచ్ఛైః - అగ్రేశయైః - ఉదబిందుభిః - సుషిరకుశలేన-అయఃసూచీశిఖాఙ్కుర సఙ్కరం-కిమ్-అపి - గమితాని-అన్తర్ముక్తాఫలాని-అనుమేనిరే.

అర్థము: రజనివమథుప్రాలేయామ్బుః కణక్రమసమ్భృతైః; రజని = రాత్రి యనెడి యాడు ఏనుగయొక్క, వమథు = తొండపు తుంపుర లనెడి, ప్రాలేయామ్బుః = మంచు నీటియొక్క, కణ = బిందువులచే, క్రమ = క్రమముగా అనగా కొంచెము కొంచెముగా, సమ్భృతైః = చేర్చి పెట్ట బడిన యనగా యట్లు చేర్చి పెట్టుటచే స్థూలములైన, కుశకిసలయస్య = లేతదర్భ యొక్క, యనగా సూదికొనవలె వాడికొనలు గల్గిన, లేత దర్భలయొక్క, అగ్రేశయైః = కొనలయందు నిలచిన, ఉదబిందుభి = నీటి తుంపురలచే, సుషిరకుశలేన; సుషిర = ముత్తెములు మున్నగు వానియందు రంధ్రములను వేయుటయందు, కుశలేన = నిపుణుడగు శిల్పిచే, కిమపి = కొంచెము, అంతః = మధ్య, అయఃసూచీ శిఖాఙ్కుర సఙ్కరం; అయఃసూచీ = ఇనుప సూదులయొక్క, శిఖాఙ్కుర = కొనలనెడి మొలకలతో, సఙ్కరం = సంబంధమును, గమితాని = పొందింపబడిన, ముక్తాఫలాని = సగము తొలచబడిన ముత్తెములుగా ననగా హీనములుగా, అనుమేనిరే = ఊహింపబడినవి. సూర్యకిరణ సంబంధము వలన లోన నౌజ్జ్వల్య మనెడి సమాన ధర్మముచే ముత్తెములు తిరస్కరింపబడినవి.

వి. ఇచ్చట దర్భల కొనలపై నిలచిన జలబిందువులకు రంధ్రము వేయునట్టి సూదికొనయందున్న ముత్తియములతో సామ్యము చెప్పబడిన నుపమాలఙ్కారము.

మంచుయొక్క బిందువులను తుంపురులుగా పంచుటవలన, రాత్రికి హస్తినీత్వము సిద్ధించును గాన నేకదేశవివర్తి రూపకము. ఈ రెంటికిని అంగాంగిభావము వలన సఙ్కరము.

సమాసములు :

రజని వమథు ప్రాలేయాంభః కణక్రమ సమ్భృతైః—రజనేః వమథవః=రజనివమథవః, ప్రాలేయమేవ అంభః=ప్రాలేయాంభః, ప్రాలేయామ్బసః కణాః = ప్రాలేయామ్బుః కణాః. క్రమేణసంభృతాః = క్రమసమ్భృతాః, రజనివమధుః ఏవ ప్రాలేయాంభఃకణాః = రజనివమధు ప్రాలేయాంభఃకణాః, రజనివమధు ప్రాలేయామ్బుఃకణైఃక్రమసమ్భృతాః =రజనివమధు ప్రాలేయామ్బుఃకణక్రమసమ్భృతాః, తైః=రజనివమధు ప్రాలేయామ్బుః కణక్రమ సమ్భృతైః.

కుశకిసలయస్య—కుశానాం కిసలయః=కుశకిసలయః, తస్య=కుశకిసలయస్య.

అగ్రేశయైః—అగ్రే శేరత ఇతి=అగ్రేశయాః, తైః=అగ్రేశయైః.

ఉదబిందుభిః—ఉదకానాం బిందవః=ఉదబిందవః, తైః=ఉదబిందుభిః.

సుషిరకుశలేన—సుషిరే కుశలః=సుషిరకుశలః, తేన=సుషిరకుశలేన.

అయఃసూచీశిఖాఙ్కురసఙ్కరం — అయోమయీ సచీ = అయఃసూచీ, అయఃసూచ్యాం శిఖా = అయఃసూచీశిఖా, అయఃసూచీశిఖైవ అఙ్కురః = అయఃసూచీశిఖాఙ్కురః, అయః సచీ శిఖాఙ్కురేణ సఙ్కరః = అయఃసూచీశిఖాఙ్కురసఙ్కరః, తం= అయఃసూచీశిఖాఙ్కురసఙ్కరమ్.

భావము:

రాత్రియనెడి యాడుఏనుగ తన తొండపు రంధ్రములనుండి విరజిమ్మెడి మంచునీటియొక్క బిందువులతో క్రమముగా వర్ధిల్లి పెద్దలైనట్టివియు, లేతదర్భల

కొనలపై నిలిచినట్టి స్వచ్ఛములగు జల బిందువులచే, రంధ్ర నిర్మాణ చతురుడగు శిల్పివలన నినుప సూది కొనలతో సంబంధపఱుపఁబడిన ముత్తెములు, హీనములుగా దెలిసికొనబడినవి. అనగా శిల్పి ఇనుప సూదితో బెజ్జములు వేయుటకై సగము తొలచిన ముత్తెములు, దర్భలకొనలపై రాత్రియందు నిలిచిన మంచు బిందువులకంటెను హీనములుగా భావింపబడినవి అని యర్థము. ॥6॥

శ్లో. రవిరుచిఋచా మోఙ్కారేషు స్ఫుటాఽమల బిన్దుతాం
గమయితు మమూ రుచ్చీయన్తే విహాయసి తారకాః,
స్వరవిరచనాయాసా ముచ్చైః రుదాత్తతయాఽఽహృతాః
శిశిరమహసో బిమ్బా దస్మా దసంశయ మంశవః. 7

ప.వి. రవిరుచిఋచాం - ఓఙ్కారేషు- స్ఫుటాఽమల బిన్దుతాం- గమయితుం - అమూః-ఉచ్చీయన్తే-విహాయసి-తారకాః - స్వరవిరచనాయ- ఆసామ్ - ఉచ్చైః-ఉదాత్తతయా-ఆహృతాః-శిశిరమహసః-బిమ్బాత్ - అస్మాత్ - అసంశయం-అంశవః.

అర్థము: రవిరుచిఋచాం; రవి=సూర్యునియొక్క, రుచి = ఉదయకాలపు కిరణములనెడి, ఋచాం = (దినపూర్వభాగ మగుటవలన) "ఋగ్భిః పూర్వాహ్ణే దివి దేవ ఈయతే," ఇత్యాదిశ్రుతి ననుసరించి ఋగ్వేద మంత్రములకు సంబంధించిన, ఓఙ్కారేషు = మొదట నుచ్చరింపబడు ప్రణవములయందు, స్ఫుటామలబిందుతాం; స్ఫుట = స్పష్టములైన, అమల=శుద్ధములైన, బిందుతాం = అక్షరమునకు పైనుంచెడి బిందు రూపములైన వర్ణముల యునికిని అనగా వర్ణముల రూపమును, గమయితుం = పొందించుటకు ననగా నోఙ్కారములకు పైభాగమున బిందువుల నుంచుటకు, విహాయసి=ఆకసమునందు, అమూః = ఈ కనబడుచున్న, తారకాః=నక్షత్రములు, ఉచ్చీయన్తే = సంగ్రహింపబడుచున్నవి. ప్రభాతకాలపు వెలుగుచే స్వల్పములై కానబడుటవలనను గుండ్రముగా నుండుటవలనను నట్లు బిందువులరూపమున కానబడుచున్నవని యర్థము.కిఞ్చ=మరియు, ఆసాం=ఈ ఋక్కులకు, ఉదాత్తయా=

హృదయంగమత్వ ముండుటచేతను, "ఉచ్చై రుదాత్తః" అని చెప్పిన విధముగా నుదాత్తస్వర ముండుటచేతను, ఉచ్చైః = అధికముగ, స్వరవిరచనాయ=ఉదాత్త స్వరకల్పనకై, అస్మాత్=ఈకానబడుచున్న శిశిరమహసః=చల్లని కిరణములుగల చంద్రునియొక్క, బిమ్బాత్= మండలమునుండి, అంశవః=కిరణములు, అసంశయం=నిశ్చయముగా, ఆహృతాః=ఒకానొకనిచే సంగ్రహింపబడినది. అట్లు కానిచో చంద్ర కిరణములును, నక్షత్రములును నెచ్చటికి పోయినవి? అని అర్థము.

వి. నక్షత్రములును, చంద్రకిరణములును, స్వరకల్పనకై గ్రహింపబడక పోయినను, గ్రహింపబడినట్లు భావింపబడుటవలన నుత్ప్రేక్ష. అసంశయ మని వ్యఞ్జకమును ప్రయోగించుటవలన నది వాచ్యము.

సమాసములు :

రవిరుచిభుచాం - రవేః రుచయః = రవిరుచయః, రవిరుచయ ఏవ భుచః=రవిరుచిభుచః, తాసాం=రవిరుచిభుచామ్.

స్ఫుటామలబిన్దుతామ్ - స్ఫుటాశ్చ తే అమలాశ్చ=స్ఫుటాఽమలాః, స్ఫుటాఽమలాశ్చ తే బిందవశ్చ=స్ఫుటాఽమలబిన్దవః, స్ఫుటాఽమల బిన్దూనాం భావః=స్ఫుటాఽమలబిన్దుతా, తాం=స్ఫుటాఽమలబిన్దుతామ్.

స్వరవిరచనాయ- స్వరాణాం విరచనం = స్వరవిరచనం, తస్మై = స్వరవిరచనాయ.

ఉదాత్తతయా- ఉదాత్తస్య భావః=ఉదాత్తతా, తయా=ఉదాత్తతయా.

శిశిరమహసః- శిశిరం మహః యస్య సః=శిశిరమహాః, తస్య=శిశిర మహసః.

అసంశయం- అవిద్యమానః సంశయః యస్మిన్ కర్మణి తద్యథా భవతి తథా = అసంశయమ్.

భావము :

ఉదయకాలపు సూర్యకిరణము లనెడి బుజ్మ స్త్రి విశేషములకు ప్రారంభ మున దప్పక చెప్పదగిన "ఓం"కార రూపములగు ప్రణవములయందు స్పష్టము

లును, స్వచ్ఛములును నగు ననుస్వార రూపములైన బిందువులను గల్పించుటకు మింట కనబడు నక్షత్రము లొక్కొక్కటిగా నేరి చేర్చి పెట్టబడుచున్నవో యను నట్లు అవి ప్రభాతకాలమునందు గానబడకపోవుచున్నవి. ''ఋగ్భిః పూర్వాహ్ణే దివ దేవ ఈయతే'' యను శ్రుతి ననుసరించి దినపూర్వభాగమగు నుదయకాల మందు 'ఋక్కు'లచే భగవంతుడగు సూర్యు డుపాసింపబడును. వేదపఠన ప్రారంభమునందు నోఙ్కారములు పఠింపబడును. నక్షత్రములు గుండ్రముగా బిందువుయొక్క యాకృతి గల్గియున్నవి. తెల్లవారు సమయమునందునక్షత్ర ములు మఱుగుపడుట సహజము. కాని కవి బింద్వాకృతిగల యా నక్షత్రముల నొక్కడు, ఋక్కులకు ముందు బఠింపవలసిన యోఙ్కారములయందు జేర్చుటకై ఏరి సంగ్రహించెనో యనునట్లు భావింపబడుచున్నవి. అట్లే యా మంత్రములకు పైన నుదాత్తాది స్వర చిహ్నములను గల్పించుటకై చంద్రకిరణ ములు కూడా పై విధముగానే సంగ్రహింపబడుచున్నవి. ఉదాత్తాది స్వరములు నిలువు గీతలతోడను, నడ్డగీతలతోడను, సూచింపబడుటవలన, చంద్రకిరణములు రేఖాకృతి గల్గియుండుటవలన నవి యాస్వరచిహ్నకల్పనకు సంగ్రహింపబడినవో యనునట్లు భావింపబడుచున్నవి. అట్లు కానిచో నా నక్షత్రములును, చంద్ర కిరణములును, నెక్కడికి బోయినవని యాశయము.

శ్లో. వ్రజతి కుముదే దృష్ట్వా మోహం దృశో రపిధాయ కే
భవతి చ నలే దూరం తారాపతౌ చ హతౌజసి,
లఘు రఘుపతే ర్జాయాం మాయామయీ మివ రావణిః
తిమిరచికురగ్రాహం రాత్రిం హినస్తి గభస్తిరాట్. 8

ప. వి. వ్రజతి-కుముదే-దృష్ట్వా-మోహం-దృశోః-అపిధాయ కే-భవతి-చ-నలే - దూరం-తారాపతౌ-చ-హతౌజసి-లఘు-రఘుపతేః - జాయాం-మాయా మయీం - ఇవ-రావణిః-తిమిరచికురగ్రాహం-రాత్రిం-హినస్తి - గభ స్తిరాట్.

అర్థము: దృష్ట్వా=రాత్రియొక్క అవసాన ప్రారంభమును చూచి పక్షాంతరమున- మేఘనాదునిచే సీతావధయొక్క ప్రారంభమును చూచి, కుముదే=కలు వయు, పక్షాంతరమున-కుముదుడను వానరుడును, మోహం=సంకోచ

మును. ఒక పక్షమున- పగలు ముకులించుటవలన, మరియొక పక్షమున- దుఃఖమువలన, వ్రజతి సతి=పొందుచుండగా, భవతి=నీవును, నలే చ = నలుడును, దృశౌ=దర్శనసాధకములైన నేత్రమండలములను, అపిధాయకే సతి = నిద్ర యింకను దొలగనందువలన మూసికొనగా, పక్షాంతరమున-నలే=నలుడనెడి వానరుడు, దృశౌ=నేత్రములను, అపిధాయకే=చేతులతో దుఃఖముచే కన్నులను మూసికొనగా ననగా మేఘనాదుని సీతావధోద్యమమును విని దుఃఖముచే కన్నులను మూసి కొనగా, తథా=అట్లే, తారాపతౌ=చంద్రుడును పక్షాంతరమున-సుగ్రీవుడును, దూరం=మిక్కిలి, హతౌజసి సతి=అస్తమింపనున్నందువలన చంద్రుడును, సీతావధోద్యమము వలని శోకముచే సుగ్రీవుడును కాంతి రహితులు కాగా, రావణిః=రావణుని కుమారుడైన ఇంద్రజిత్తు, మాయామయీం=మాయచే కల్పింపబడిన,రఘుపతేః=శ్రీరామచంద్రునియొక్క, జాయామివ=భార్యయగు సీతను వలె, (కల్పాంతరమందలి సీతావధోద్యమ వృత్తాంతము నాధారముగా గొని ఇట్లు పోల్చబడినది), గభస్తిరాట్ =సూర్యుడు, రాత్రిం=రాత్రిని, లఘు=శీఘ్రముగా, తిమిరచికురగ్రాహం, తిమిర=చీకట్లనెడి, చికుర=వెంట్రుకలయందు, గ్రాహం= పట్టుకొని, పక్షాంతరమున, తిమిర=చీకట్లవలె నల్లని, చికుర=వెంట్రుకలయందు, గ్రాహం=పట్టుకొని, హినస్తి=హింసించుచున్నాడు.

సమాసములు :

తారాపతౌ- తారాణాం పతిః=తారాపతిః, పక్షాంతరమున-తారాయాః పతిః=తారాపతిః, తస్మిన్=తారాపతౌ.

హతౌజసి- హత మోజః యస్య సః=హతౌజాః, తస్మిన్=హతౌజసి.

మాయామయీమ్- మాయాయాః వికారః=మాయామయీ, తాం= మయామయీం.

రావణిః- రావణస్య అపత్యం పుమాన్=రావణిః.

తిమిరచికురగ్రాహం- తిమిరాణ్యేవ చికురాః=తిమిరచికురాః, తిమిరచికురేషు గృహీత్వా=తిమిరచికురగ్రాహం. పక్షాంతరమున-తిమిరాణీవ

చికురాః = తిమిరచికురాః, తిమిరచికురేషు గృహీత్వా = తిమిరచికుర గ్రాహమ్.

గభస్తిరాట్ - గభస్తీనాం రాట్ = గభస్తిరాట్.

భావము :

ఆ సమయమునందు రాత్రి గడిచి పోవుచున్నది. దానిని జూచి కుముదము కలువ ముడుచుకొనినది. ఆ విధముగనే సీతయొక్క వధను విని కుముదుడను వానరుడును దుఃఖించెను. అట్లే నీవును నలుడును నిద్ర యింకను దొలగనందువలన గనులను మూసుకొనియుండిరి. పక్షాంతరమున-నలుడను వానరుడును నింద్రజిత్తు గావింపనున్న సీతావధోద్యమమును విని, దానిని జూచుటకు సహించుటకు నశక్తుడై దుఃఖముతో తన చేతులచే గన్నులను మూసుకొనెను. అప్పుడా ఇంద్రజిత్తు, మాయచే గల్పింపబడిన సీత నెట్లు చీకట్లవలె నల్లనైన కురులయందు బట్టుకొని హింసించుచుండెనో యట్లే సూర్యుడు రాత్రిని చీకట్లనెడి కురులయందు బట్టుకొని హింసించుచుండెను. అనగా ప్రభాతకాలమగుటవలన సూర్యోదయముచే చీకట్లు దొలగిపోయెనని యభిప్రాయము. ఇంద్రజిత్తు మాయా సీతను గల్పించి చేయనెంచిన హింస కల్పాంతరమునకు సంబంధించినదిగా భావింపవలయును. ॥8॥

శ్లో. త్రిదశమిథున క్రీడాతల్పే విహాయసి గాహతే
నిధువనధుతస్రగ్భాగశ్రీభరం గ్రహసంగ్రహః,
మృదుతరకరాఽఽకారై స్తూలోత్కరై రుదరమ్భరిః
పరిహరతి నాఖండో గణ్డోపధానవిధాం విధుః. 9

ప.వి. త్రిదశమిథునక్రీడాతల్పే - విహాయసి - గాహతే - నిధువనధుతస్రగ్భాగశ్రీభరం- గ్రహసంగ్రహః- మృదుతరకరాఽఽకారైః- తూలోత్కరైః- ఉదరమ్భరిః-పరిహరతి-న-అఖండః-గణ్డోపధానవిధాం-విధుః.

అర్థము: గ్రహసంగ్రహః, గ్రహ = తారలును శుక్రాదిగ్రహములు మున్నగువాని యొక్క, సంగ్రహః = సమూహము, త్రిదశమిథునక్రీడాతల్పే,

త్రిదశ=దేవతలయొక్క, మిథున=దంపతులకు, క్రీడాతల్పే=కేలికి పడకవంటిదైన, విహాయసి = ఆకసమందు, నిధువనధుతస్రగ్భాగ శ్రీభరం, నిధువన=సురతకాలమందలి కదలికలచే, ధుత=ఇటునటు విసరబడిన, స్రక్=పుష్పమాలలయొక్క, భాగ=అంశములయొక్క, శ్రీభరం=కాంతిభారమువంటి కాంతిభారమును, గాహతే=పొందుచున్నది, కిఞ్చ=మఱియు, అఖణ్డః=పూర్ణమణ్డలము గలిగిన, విధుః=చంద్రుడు, మృదుతరకరాకారైః; మృదుతర=చాలామెత్తని, కర=కిరణము లనెడి, ఆకారైః=ఆకారముగల్గిన, తూలోత్కరైః, తూల=దూదియొక్క ఉత్కరైః=సమూహములచే, ఉదరమ్భరిః=పొట్టను నింపుకొనినవాడై, గణ్డోపధాన విధాం; గణ్డ=కణతలకు, ఉపధాన = గుండ్రపు దిండు యొక్క, విధాం=సామ్యమును, న పరిహరతి=వదలుటలేదు, అనగా దిండు పోలికను వహించియున్నా డని యర్థము.

వి. శుక్రాదిగ్రహములు మాల్యఖండశోభను, చంద్రుడు దిండుశోభను వహించి నట్లు చెప్పుటవలన నిదర్శనాలఙ్కారము.

సమాసములు :

త్రిదశమిథున క్రీడాతల్పే- త్రిదశానాం మిథునాని=త్రిదశమిథునాని, క్రీడాయాః తల్పం=క్రీడాతల్పం, త్రిదశమిథునానాం క్రీడాతల్పం= త్రిదశమిథునక్రీడాతల్పం, తస్మిన్=త్రిదశమిథునక్రీడాతల్పే.

నిధువనధుతస్రగ్భాగశ్రీభరం- నిధువనే ధుతాః = నిధువనధుతాః, నిధువనధుతాశ్చ తాః స్రజశ్చ=నిధువనధుతస్రజః, నిధువనధుతస్రజాం భాగాః=నిధువనధుతస్రగ్భాగాః, శ్రీణాం భరః=శ్రీభరః, నిధువనధుత స్రగ్భాగానాం శ్రీభర ఇవ శ్రీభరః = నిధువనధుతస్రగ్భాగ శ్రీభరః, తం=నిధువనధుతస్రగ్భాగశ్రీభరమ్.

గ్రహసంగ్రహః- గ్రహాణాం సంగ్రహః=గ్రహసంగ్రహః.

మృదుతరకరాకారైః- అత్యంతం మృదవః = మృదుతరాః, మృదుతరాశ్చ తే కరాశ్చ=మృదుతరకరాః, మృదుతరకరా ఏవ ఆకార మేషాం తే=మృదుతరకరాకారాః, తైః=మృదుతరకరాకారైః.

తూలోత్కరైః- తూలానా ముత్కరాః = తూలోత్కరాః, తైః= తూలోత్కరైః.
ఉదరమ్భరిః- ఉదరం బిభ ర్తీతి=ఉదరమ్భరిః.
అఖణ్డః- న ఖణ్డః = అఖణ్డః.
గణ్డోపధానవిధాం- గణ్డస్య ఉపధానం=గణ్డోపధానం, గణ్డోపధానస్య విధా=గణ్డోపధానవిధా, తాం=గణ్డోపధానవిధాం.

భావము :

శుక్రాదిగ్రహముల యొక్కయు, తదితర గ్రహముల యొక్కయు సమూహము దేవతామిథునములు తమ సురత కేళి సెజ్జయైన యాకసమునందు సంభోగ సమయమునందలి ప్రబలములగు కదలికలచే నిటునటు విసరిన పుష్ప మాలల తునుకల యొక్క శోభను వహించుచున్నవి. మెత్తని కిరణము లనెడి దూదితోఁ బొట్టను నింపుకొనిన గుండ్రమగు పూర్ణ చంద్రుడు, ఆ దేవతామిథున ములు తమ కణతల కానించుకొనిన దిండుయొక్క పోలికను వహించు చున్నాడు. ॥9॥

శ్లో. దశశత చతుర్వేదీశాఖా వివర్తన మూర్తయః
సవిధ మధునాఽలఙ్కుర్వన్తి ధ్రువం రవిరశ్మయః,
వదనకుహరే ష్వధ్యేతౄణా మయ న్తదుదఞ్చతి
శ్రుతిపదమయ స్తేషామేవ ప్రతిధ్వని రధ్వని. 10

ప.వి. దశశత చతుర్వేదీశాఖావివర్తనమూర్తయః-సవిధం- అధునా - అలఙ్కుర్వన్తి-ధ్రువం-రవిరశ్మయః-వదనకుహరేషు- అధ్యేతౄణామ్-అయం - తత్-ఉదఞ్చతి-శ్రుతిపదమయః-తేషామ్-ఏవ- ప్రతిధ్వనిః-అధ్వని.

అర్థము : దశశత చతుర్వేదీ శాఖావివర్తన మూర్తయః; దశశత = వేయైన, చతుర్వేదీ = నాలుగు వేదములయొక్క, శాఖా = శాఖలయొక్క, వివర్తన=పరిణతియొక్క, మూర్తయః=శరీరములు కల్గిన, రవి రశ్మయః-రవి=సూర్యునియొక్క, రశ్మయః=కిరణములు, అధునా= ఇప్పుడు అనగా ఉదయ కాలమునందు, ధ్రువం=ఎల్లప్పుడు, సవిధం=

మన సమీప ప్రదేశమును, అలఙ్కుర్వన్తి = భూషించుచున్నవి. అనగా సమీపమునకు వచ్చుచున్నవని యర్థము, తత్ = అందువలన అనగా సూర్యకిరణములు దగ్గఱగా వచ్చుటవలన, తేషామేవ = ఆ కిరణములకే, అయం = ఈ వినబడుచున్న, శ్రుతిపదమయః = వేదాక్షర స్వరూపము గల్గిన, ప్రతిధ్వని = ప్రతిధ్వని అనగా సూర్యకిరణముల నాశ్రయించి ఈ లోకమున వచ్చిన సూర్యలోకపు వేదధ్వనియొక్క ప్రతిశబ్దము, అధ్యేతౄణాం = ఇచ్చట వేదపాఠముఁ జేయునట్టి జనుల యొక్క, వదనకుహరేషు = ముఖరంధ్రములయందును, తథా = అట్లే, అధ్వని = శబ్దగుణ స్వరూపమైన ఆకాశమార్గమునందును, ఉదఞ్చతి = పైకి వచ్చుచున్నది. "ఋగ్భిః పూర్వాహ్ణే దివి దేవ ఈయతే" ఇత్యాది వేదముచే సూర్యకిరణములు శ్రుతిపదస్వరూపములే. సూర్యలోక వాసులుకూడ నిప్పుడు వేదముల నధ్యయనము గావించుచున్నారు. "ద్వితీయే చ తథా భాగే వేదాభ్యాసో విధీయతే" యను వచనము దానికి ప్రమాణము. ఇప్పుడు వేదాధ్యయనము గావించు మానవులయొక్క ముఖరంధ్రములయందుఁ బైకివచ్చెడి ధ్వని సూర్యలోకవాసులయొక్క వేదాధ్యయన ప్రతిధ్వనియే. అది సూర్యకిరణముల నాధారము గావించుకొని వచ్చినదని యాశయము.

సమాసములు :

దశశతచతుర్వేదీ శాఖావివర్తన మూర్తయః - దశ శతాని యాసు తాః = దశశతాః, చతుర్ణాం వేదానాం సమాహారః = చతుర్వేదీ, చతుర్వేద్యాః శాఖాః = చతుర్వేదీశాఖాః, దశశతాశ్చ తాః చతుర్వేదీ శాఖాశ్చ = దశశత చతుర్వేదీ శాఖాః, దశశతచతుర్వేదీశాఖానాం వివర్తనాని = దశశతచతుర్వేదీ శాఖా వివర్తనాని, దశశత చతుర్వేదీ శాఖావివర్తనాని మూర్తయః యేషాం తే = దశశత చతుర్వేదీ శాఖా వివర్తన మూర్తయః.

రవిరశ్మయః - రవేః రశ్మయః = రవిరశ్మయః.

వదనకుహరేషు - వదనస్య కుహరాణి = వదనకుహరాణి, తేషు = వదనకుహరేషు.

శ్రుతిపదమయాః - శ్రుతేః పదాని = శ్రుతిపదాని, శ్రుతిపదానాం వికారాః = శ్రుతిపదమయాః.

భావము :

నాలుగు వేదములకుఁ జెందిన వేరు శాఖల పరిణతుతే స్వరూపముగాఁ గల్గిన వేయి సూర్య కిరణములు ప్రాతఃకాలమున మన సమీపభూమి నలఙ్కరించు చున్నవి. అట్లు సూర్య కిరణములు సమీపమునకు వచ్చుటవలన ఆ సూర్య కిరణములకు సంబంధించినదే ఈ వేదమయమగు ప్రతిధ్వని; ఇచ్చటి వేదపాఠకుల యొక్క ముఖరంధ్రముల యందును అట్లే శబ్దగుణ స్వరూపమైన యాకాశ మార్గమునందును పైకి వచ్చుచున్నది. "ఋగ్భిః పూర్వాహ్ణే దివి దేవ ఈయతే" యను శ్రుతి ననుసరించి సూర్యకిరణములు శ్రుతి వాక్యములలోని పద స్వరూపములు గలవి. సూర్య లోకవాసులుగూడ నిప్పుడు వేదాధ్యయన మునుఁ గావింతురు. ఇప్పుడు వేదాధ్యయనముఁ గావించెడి మానవులయొక్క కంఠ రంధ్రములనుండి వెలువడునట్టి ధ్వని సూర్య లోకవాసులయొక్క వేదా ధ్యయన ప్రతిధ్వనియే. ఆ ప్రతిధ్వని సూర్యకిరణములనుండి యిటఁ దేఱడిన దని యాశయము. ॥10॥

శ్లో. నయతి భగవా నమ్భోజ స్యానిబంధనబాన్ధవః
కిమపి మఘవత్ప్రాసాదస్య ప్రఘాణ ముపఘ్నతామ్,
అపసరదరి ధ్వాన్త ప్రత్యగ్వియత్పథ మణ్డలీ
లగన ఫలదశ్రాన్త స్వర్ణాచలభ్రమ విభ్రమః. 11

ప. వి. నయతి-భగవాన్- అమ్భోజస్య- అనిబంధన బాంధవః- కిమ్-అపి- మఘ వత్ప్రాసాదస్య- ప్రఘాణం- ఉపఘ్నతామ్- అపసరదరి ధ్వాన్త ప్రత్యగ్వియత్పథ-మణ్డలీలగన-ఫల దశ్రాన్త స్వర్ణాచలభ్రమ విభ్రమః.

అర్థము: అమ్భోజస్య=పద్మమునకు, అనిబంధనబాన్ధవః - అనిబన్ధన=ఎలాంటి నెపములేని, బాంధవః=చుట్టమైన, భగవాన్=భగవంతుడగు సూర్యుడు అపసరదరిధ్వాన్త ప్రత్యగ్వియత్పథమణ్డలీలగన ఫలదశ్రాన్తస్వర్ణాచల

భ్రమ విభ్రమః- అపసరత్=తొలగిపోవుచున్న, అరి=ప్రతిబంధకము లైన, ధ్వాన్త=చీకట్లు గలిగిన, ప్రత్యక్=పడమటిదైన, వియత్పథ మణ్డలీ = ఆకాశమార్గమునందు, లగన=సంపర్కము కల్గించుటచే, ఫలత్=సఫలమగుచున్న, అక్రాన్త=నిరన్తరము, స్వర్ణాచల=మేరు పర్వతముయొక్క, భ్రమ=ప్రదక్షిణముగావించుట యను, విభ్రమః= విలాసము కలవాడగుచు, కిమపి=ఎందువలననో, మఘవత్ప్రాసాదస్య= ఇంద్రభవనమగు వైజయన్తము యొక్క, ప్రఘాణం = ముంగిలినిఁ గూర్చి, ఉపఘ్నతాం=సమీపభూమి నాశ్రయించి యుండుటను, నయతి =పొందుచున్నాడు.

సమాసములు :

అనిబంధన బాన్ధవః- అవిద్యమానం నిబన్ధనం యస్య సః=అనిబన్ధనః అనిబన్ధన శ్చాసౌ బాంధవశ్చ=అనిబంధనబాంధవః.
మఘవత్ప్రాసాదస్య - మఘవతః ప్రాసాదః = మఘవత్ప్రాసాదః, తస్య=మఘవత్ప్రాసాదస్య.
అపసర దరిధ్వాన్త ప్రత్యగ్వియత్పథ మణ్డలీలగన ఫలదక్రాన్త స్వర్ణాచలభ్రమ విభ్రమః- అపసరన్తి చ తాని అరీణి చ = అపసర దరీణి, అపసరదరీణి ధ్వాన్తాని యస్యాం సా=అపసరదరిధ్వాన్తా చ సా ప్రతీచీ చ=అపసరదరిధ్వాన్త ప్రత్యక్, వియతః పన్థాః=వియత్పథః, వియత్పథస్య మణ్డలీ, = వియత్పథమండలీ, అపసర దరిధ్వాన్తప్రతీచీ చ సా వియత్పథ మణ్డలీ చ=అపసరదరిధ్వాన్తప్రత్యగ్వియత్పథ మణ్డలీ, అపసరదరిధ్వాన్త ప్రత్యగ్వియత్పథమణ్డల్యాం లగనం = అపసరదరి ధ్వాన్త ప్రత్యగ్వియత్పథమణ్డలీ లగనం, అపసరదరిధ్వాన్త ప్రత్యగ్వి యత్పథ మణ్డలీ లగనేన ఫలన్=అపసరదరి ధ్వాన్త ప్రత్య గ్వియత్పథ మణ్డలీ లగనఫలన్, స్వర్ణాచలస్య భ్రమః = స్వర్ణాచలభ్రమః, అక్రాన్తం స్వర్ణాచలభ్రమః = అక్రాన్త స్వర్ణాచలభ్రమః, అక్రాన్త స్వర్ణాచలభ్రమ ఏవ విభ్రమః=అక్రాన్తస్వర్ణాచలభ్రమ విభ్రమః. అప సరదరిధ్వాన్త ప్రత్యగ్వియత్పథ మణ్డలీ లగనఫలన్ అక్రాన్త స్వర్ణాచల

భ్రమ విభ్రమః యస్య సః=అపసర దరిద్రావ స్త్రప్రత్యగ్వియత్పథమణ్డలీ ఫలదభ్రాన్త స్వర్ణాచల భ్రమవిభ్రమః.

భావము :

పద్మముల కవ్యాజబంధువైన సూర్యభగవానుఁడు పశ్చిమాకాశపు వీధి యందుఁ దన కిరణములనుఁ బ్రసరింపఁ జేయుటచేఁ జీకట్లనుఁ దొలగించుట వలన సఫలుఁడై ఎల్లప్పుడు మేరు పర్వతమునుఁ బ్రదక్షిణముగాఁ జుట్టుచున్న వాడై యేదియో యొక కారణముచే నింద్రభవనమైన వైజయన్తముయొక్క ముంగిలినిఁ జేరి దాని సమీపము నాశ్రయించి యున్నాడు. బంగారుతో నిండిన ఖజానానుఁ గాపాడుటకు నియమింపఁబడిన రక్షకుఁ డా ఖజానాచుట్టునుఁ దిరుగుచు నందే గూఢముగా నున్న శత్రువును వెంట నంటుచు నా బొక్కసము నందుండి వానిని దూరముగాఁ దరిమి, బొక్కసము చుట్టును తన పరిభ్రమణ మును సఫలపఱచుకొనుచున్నవాడై యెట్లు విశ్రాంతి కొరకు నా బొక్కసపు ముంగిలినిఁ బ్రవేశించునో యట్లే యీ సూర్యుఁడు బంగారు కొండనుఁ గాపాడుటకై దాని చుట్టును బ్రదక్షిణముఁ గావించుచు దొంగల కవకాశ మొసంగుటచే శత్రువైన అంధకారమును దూరముగాఁ దఱిమి యింద్ర భవనము యొక్క ముంగిట విశ్రాంతిఁ బుచ్చుకొనెనని యాశయము. అనగా సూర్యుడు శత్రువు వంటి చీకటినిఁ దఱిమి క్షణకాలమున నుదయ పర్వతమునుఁ జేరెనని యభిప్రాయము.

శ్లో. నభసి మహసాం ధ్వాన్త ధ్వాఙ్క్ష ప్రమాపణ పత్రిణా
మిహ విహరణైః శ్యైనమ్పాతాం రవే రవధారయన్,
శశవిశసన త్రాసాదాశా మగా చ్చరమాం శశీ
తదధిగమనా త్తారాపారావతై రుదపీయత. 12

ప. వి. నభసి - మహసాం-ధ్వాన్త ధ్వాఙ్క్ష ప్రమాపణ పత్రిణామ్ - ఇహ-శ్యైనమ్పాతాం-రవేః-అవధారయన్ - శశవిశసనత్రాసాత్-ఆశామ్-అగాత్ - చరమాం-శశీ-తదధిగమనాత్-తారాపారావతైః-ఉదపీయత.

పతనక్రియగను, నక్షత్రములను బావురములుగను రూపించుట వలన రూపకాలఙ్కారము.

భావము:

చంద్రుడు చీకట్లనెడి కాకులను సంహరించెడి బాణములైన సూర్యకిరణము లాకాశమునందు విహరించుటను, సూర్యునివేట యని నిశ్చయించుకొనెనో యను నట్లు, తన యొడియందలి కుందేటి నా సూర్యుడు వేటాడి చంపునేమో యను భయమువలనఁ బడమటి దిక్కునకుఁ బరుగిడెను. ఆ వేటనుఁ గూర్చి తెలిసికొని నందువలన నక్షత్రము లనెడి పావురములును మింటి కెగిరిపోయినవి. ఆ పావురములు సైతము సూర్యుడు తమ్ముల వేటాడునేమో యను భయముచే వెడలి పోయినవని యర్థము. అనగా సూర్యకిరణము లాకసమునందుఁ బ్రసరించు చున్నవి. చంద్రుడు పడమట నస్తమించుచున్నాడు. నక్షత్రములును నస్తమించి నవని యర్థము.

శ్లో. భృశ మబిభరు స్తారా హారాచ్చ్యుతా ఇవ మౌక్తికాః
సురరతక్రీడాలూనాత్ ద్యుసద్వియదఙ్గణం
బహుకరకృతాత్ ప్రాతః సమ్మార్జనా దధునా పున
ర్నిరుపధినిజావస్థాలక్ష్మీ విలక్షణ మీక్షతే. 13

ప.వి. భృశమ్ – అబిభరుః – తారాః – హారాత్ – చ్యుతాః – ఇవ – మౌక్తికాః – సుర సురతక్రీడాలూనాత్ – ద్యుసద్వియ దఙ్గణం – బహుకరకృతాత్ – ప్రాతః - సమ్మార్జనాత్ – అధునా – పునః – నిరుపధినిజాఽవస్థా లక్ష్మీవిలక్షణం – ఈక్షతే.

అర్థము: తారాః = నక్షత్రములు, సురసురత క్రీడాలూనాత్ - సుర = దేవతల యొక్క, సురతక్రీడా = సంభోగకేళియందు, లూనాత్ = తెగిన, హారాత్ = హారములైన ముత్తెముల సరములనుండి, చ్యుతాః = జారి పోయిన, మౌక్తికా ఇవ = ముత్తెములో యనునట్లు, ద్యుసద్వియదఙ్గణం- ద్యుసత్ = దేవతలయొక్క, వియత్ = నివాసమైన యాకాశమనెడి,

అజ్గణం=ముంగిలిని, భృశం=మిక్కిలి, అబిభరుః=నింపినవి. అనగా రాత్రియందు నింపినవని యర్థము. అధునా = ఇప్పుడు, ప్రాతః = ఉదయముననో, బహుకరకృతాత్, బహుకర = పెక్కుకిరణములు గల్గుటచే సహస్రకిరణుడైన సూర్యుడనెడి యూడ్పుగానిచే, కృతాత్= చేయఁబడిన, సమ్మార్జనాత్ = ఊడ్పువలన, నిరుపధినిజావస్థాలక్ష్మీ విలక్షణం, నిరుపధి=అవ్యాజమైన యనగా సహజమైన, నిజ=తనదగు, అవస్థా=స్వరూపమైన, లక్ష్మీ=నీలవర్ణ ప్రశోభకంటె, విలక్షణం= వేరుగా, ఈక్ష్యతే=చూడబడుచున్నది. ఊడ్పుగాడు ఊడ్చినపిదప స్థల మెట్లు శుద్ధముగా గానబడునో, యట్లే బహుకరుడగు సూర్యుడనెడి బహుకరుడు (ఊడ్పుకాడు) ఆకసము నూడ్వగనే యాయాకసము పూర్వముకంటె విలక్షణముగాఁగానఁ బడినదని యర్థము.

సమాసములు :

సురసురత క్రీడాలూనాత్ - సురతమేవ క్రీడా=సురతక్రీడా, సురాణాం సురతక్రీడా=సురసురతక్రీడా, సురసురతక్రీడయా లూనం= సురసురత క్రీడాలూనం, తస్మాత్=సురసురతక్రీడాలూనాత్.

ద్యుసద్వియదజ్గణం - దివి సీద న్తీతి=ద్యుసదః, వియదేవ అజ్గణం = వియదజ్గణం, ద్యుసదాం వియదజ్గణం=ద్యుసద్వియదజ్గణం.

బహుకరకృతాత్ -బహవః కరాః యస్య సః=బహుకరః, బహుకర ఏవ బహుకరః, బహుకరేణ కృతం=బహుకరకృతం, తస్మాత్=బహుకర కృతాత్.

నిరుపధినిజావస్థాలక్ష్మీవిలక్షణమ్ -నిర్గతః ఉపధిః యస్యాః సా=నిరుపధిః, నిజా చ సా అవస్థా చ=నిజావస్థా, నిరుపధి శ్చాసౌ నిజావస్థా చ = నిరుపధినిజావస్థా, నిరుపధినిజావస్థాయాః లక్ష్మీః = నిరుపధి నిజావస్థాలక్ష్మీ, నిరుపధినిజావస్థాలక్ష్మ్యాం విలక్షణం=నిరుపధినిజావస్థా లక్ష్మీవిలక్షణమ్.

భావము :

రాత్రియందు మింట నక్షత్రములు, దేవతా మిథునముల సంభోగకాలము నందుఁ దెగిపోయిన ముత్తెపు హారములనుండి విడిపోయిన ముత్తెములో యను

నట్లు, ఆకసమును మిక్కుటముగా నిండినవి. ఇప్పు డుదయము కాగనే పెక్కు కిరణములు గల్గినందువలన బహుకరుఁడగు సూర్యునిచే (ఊడ్చెడి వానిచే) చిమ్మఁబడుటవలన ననగా సూర్యుని కాంతులతో నక్షత్రములు తొలగింపఁబడుటవలనను (నూడ్చువానిచే ధూళి మున్నగునవి తొలగింపఁబడుటవలనను) సహజమగు తన శోభకంటెను ననగా రాత్రియందలి నీల నిర్మల శోభకంటెను భిన్నమైన శోభనుఁ గలదిగా నాకాశము జూడఁబడుచున్నది. అనగా నూడ్చెడి వానిచే చిమ్మఁబడి శుద్ధము చేయఁబడిన ప్రదేశము దాని ముందటి స్థితికంటెను నెక్కువ శోభగలదిగా నెట్లు శోభించునో, యట్లే బహుకరుడగు సూర్యునిచే శుభ్రపఱుచబడిన యంతరిక్షము సైతము పూర్వస్థితి కంటెను. నెక్కువ శోభగలదిగా గనఁబడు చున్నదని యర్థము.

శ్లో. ప్రథమ ముపహృత్యార్ఘ్యం తారై రఖణ్డితతండులైః
తిమిరపరిషద్దూర్వా పర్వావలీ శబలీకృతైః,
అథ రవిరుచాం గ్రాసాతిథ్యం నభః స్వవిహారిభిః
సృజతి శిశిరక్షోదశ్రేణిమయై రుదసక్తుభిః. 14

ప.వి. ప్రథమమ్-ఉపహృత్య-అర్ఘ్యం-తారైః- అఖణ్డితతణ్డులైః- తిమిర పరిష ద్దూర్వాపర్వావలీశబలీకృతైః-అథ-రవిరుచాం-గ్రాసాతిథ్యం-నభః- స్వవి హారిభిః-సృజతి-శిశిరక్షోదశ్రేణీమయైః- ఉదసక్తుభిః.

అర్థము: నభః=ఆకసము, తిమిర పరిషద్దూర్వాపర్వావలీ శబలీకృతైః- తిమిర పరిషత్=చీకట్లగుం పనెడి, దూర్వాపర్వ = గరిక కణుపులయొక్క, అనగా గరిక తునకలయొక్క, ఆవలీ=వరుసచే ననగా శ్యామలవర్ణము లగు చీకట్లచే, శబలీకృతైః=చిత్రవర్ణములు గలవిగా ననగా మిశ్రితము లుగాఁ జేయఁబడిన, తారైః=నక్షత్రము లనెడి, అఖణ్డితతణ్డులైః=పొట్టు లేనట్టివియు విఱుగనట్టివియునగు బియ్యపు గింజలచే ననగా నక్షత్రము లచే, ప్రథమం=మొదట, రవిరుచాం=సూర్యకిరణములకు,అర్ఘ్యం= పూజాసాధనమును, ఉపహృత్య=ఇచ్చి, అథ=పిదప, స్వవిహారిభిః- స్వ=తనయందు, అనగా నాకాశమునందు, విహారిభిః=సంచరించెడి, శిశిరక్షోదశ్రేణీమయైః; శిశిర=మంచుయొక్క, క్షోద=తుంపురుల

యొక్క, శ్రేణీమయైః=వరుసల రూపముననున్న, ఉదసక్తుభిః=నీటితోఁ గలుపఁబడిన పేలపిండితో, గ్రాసాతిథ్యం, గ్రాస=గ్రాసరూపమైన, ఆతిథ్యం=అతిథిసత్కారమును, సృజతీవ=కల్పించుచున్నదో యను నట్లున్నది.

వి. ఇచ్చట నక్షత్రములను నక్షతలుగను, చీకట్లగుంపును గరికతునుకలు గను, మంచు తుంపురులను నీటితోఁ గలిసిన పేలపిండిగను రూపించుట వలన రూపకాలఙ్కారము.

సమాసములు :

అఖణ్డితతణ్డులైః-న ఖణ్డితాః = అఖణ్డితాః, అఖణ్డితాశ్చ తే తణ్డులాశ్చ =అఖణ్డితతణ్డులాః, తైః=అఖణ్డితతణ్డులైః.

తిమిరపరిషద్దూర్వాపర్వావలీశబలీకృతైః- తిమిరాణాం పరిషత్ = తిమిరపరిషత్, దూర్వాణాం పర్వాణి=దూర్వాపర్వాణి, తిమిరపరిషదేవ దూర్వాపర్వాణి=తిమిరపరిషద్దూర్వాపర్వాణి, తిమిరపరిషద్దూర్వాపర్వాణా మావలీ = తిమిరపరిషద్దూర్వాపర్వావలీ, తిమిపరిషద్దూర్వాపర్వావల్యా శబలీకృతాః = తిమిరపరిషద్దూర్వాపర్వావలీ శబలీకృతాః, తైః = తిమిరపరిషద్దూర్వా పర్వావలీ శబలీకృతైః.

రవిరుచాం-రవేః రుచః=రవిరుచః, తాసాం=రవిరుచాం.

గ్రాసాతిథ్యం- అతిథయే ఇదం=ఆతిథ్యం, గ్రాస ఏవ ఆతిథ్యం= గ్రాసాతిథ్యం, తత్=గ్రాసాతిథ్యం.

స్వవిహారిభిః- స్వస్మిన్ విహరన్తీతి=స్వవిహారిణః, తైః=స్వవిహారిభిః.

శిశిరక్షోదశ్రేణీమయైః- శిశిరస్య క్షోదాః=శిశిరక్షోదాః, శిశిరక్షోదానాం శ్రేణ్యః=శిశిరక్షోదశ్రేణ్యః, శిశిరక్షోదశ్రేణీనాం వికారాః = శిశిరక్షోద శ్రేణీమయాః, తైః=శిశిరక్షోదశ్రేణీమయైః.

ఉదసక్తుభిః - ఉదకమిశ్రితాః సక్తవః = ఉదసక్తవః, తైః = ఉదసక్తుభిః.

భావము :

ఆకసము ప్రభాతమున తనయందలి చీకట్లగుం పనెడి గరికల దలములచే కలుపఁబడి చిత్రవర్ణము గలవిగాఁ జేయఁబడిన నక్షత్రము లనెడి విఱుగని బియ్యపు గింజలచే ననగా నక్షత్రలచే మొదట రవికిరణముల కర్ఘ్య మొసంగి పిదప తనయెడ వ్యాపించి తిరుగుచున్న మంచు తుంపర లనెడి నీటఁ దడిపిన పేలాల చూర్ణములతో నాహారరూపమైన యతిథిసత్కారముఁ జేయుచున్నది. ఇంటికి విచ్చేసిన యతిథికై తొలుత నర్ఘ్యము నిచ్చి పిదప నన్నదానము చేయుట గృహస్థధర్మము గదా. ॥14॥

శ్లో. అసురహితమ ప్యాదిత్యోత్థాం విపత్తి ముపాగతం
దితిసుతగురుః ప్రాణై ర్యోక్తుం న కిం కచవత్తమః,
పఠతి లుఠతీ కణ్ఠే విద్యా మయం మృతజీవనీ
యది న వహతే సన్ధ్యామౌనవ్రతవ్యయభీరుతామ్. 15

ప. వి. అసురహితమ్-అపి-ఆదిత్యోత్థాం- విపత్తిమ్-ఉపాగతమ్- దితిసుతగురుః-ప్రాణైః-యోక్తుం-న-కిం-కచవత్- తమః-పఠతి-లుఠతీ-కణ్ఠే-విద్యామ్-అయం-మృతజీవనీ-యది-న- వహతే- సన్ధ్యామౌనవ్రతవ్యయభీరుతామ్.

అర్థము : దితిసుతగురుః-దితిసుత=దితికుమారులగు రాక్షసులకు, గురుః = గురువైన శుక్రాచార్యుఁడు, అసురహితమపి=రాక్షసులకు హితముఁ గావించునదైనను, పక్షాంతరమున-అసు=ప్రాణములతో, రహితమపి= శూన్యుఁడైనను, ఆదిత్యోత్థాం; ఆదిత్య=సూర్యునివలన, ఉత్థాం= ఉద్భవించిన, పక్షాంతరమున, ఆదిత్య=దేవతలచే, ఉత్థాం=ఏర్పడిన (దేవతలు పంపుటచేతనే, కచుడు వెళ్లుటవలన నతనికిఁ గల్గిన యాపద దేవతా మూలకమని యర్థము) విపత్తిం = ఆపదను, (వినాశమును) ఉపాగతం=పొందిన, తమః = చీకటిని, కచవత్ = బృహస్పతి కుమారుఁడగు కచునివలె. (బృహస్పతిపుత్రుడు కచుఁడు. దేవతలచేఁ ప్రేరేపింపఁబడినవాడై సంజీవని యను విద్యను నేర్పుటకు శుక్రుని

చెంతకుఁ బోయెను, అతఁడు రాక్షసులచేఁ జంపబడినవాడై మరల శుక్రునిచే బ్రతికింపఁబడెనని భారత కథ), ప్రాణైః=ప్రాణములతో, యోక్తుం=చేర్చుటకు, కణ్ఠే=కుత్తుకయందు, లుఠతీం=ఆడుచున్న, మృతసఞ్జీవనీం = మృత సంజీవని యను, విద్యాం = విద్యను (మంత్రమును), న పఠతి కిం = చదువడా యేమి? అనగా తప్పక చదువునని యర్థము, అయం = ఈ శుక్రుడు, సంధ్యామౌనవ్రత వ్యయభీరుతాం - సంధ్యా = సంధ్యాకాలమందలి, మౌనవ్రత = మౌనమైన వ్రతమునకు, వ్యయాత్=భంగమువలన, భీరుతాం = భయశీలత్వమును, న వహతే యది=వహించుట లేక పోయినచో యని యర్థము. అట్లు కానిచో, నెదుటనున్నట్టి తనశిష్యులగు నా రాక్షసులకు మేలునుఁ గల్గించు నంధకారము నశించుట నెట్లు ఉపేక్షించును?

సమాసములు :

అసురహితమ్ - అసురాణాం హితం=అసురహితం, తత్=అసురహితమ్, పక్షాంతరమున - అసునా రహితః=అసురహితః, తమ్=అసురహితమ్.

దితిసుతగురుః - దితేః సుతాః=దితిసుతాః, దితిసుతానాం గురుః=దితిసుతగురుః.

కచవత్ - కచమివ=కచవత్.

సంధ్యామౌనవ్రతవ్యయభీరుతామ్ - సంధ్యాయాం మౌనం=సంధ్యామౌనం, సంధ్యామౌనమేవ వ్రతం=సంధ్యామౌనవ్రతమ్. సంధ్యామౌనవ్రతస్య వ్యయః=సంధ్యామౌనవ్రతవ్యయః, సంధ్యామౌనవ్రతవ్యయాత్ భీరుతా, సంధ్యామౌనవ్రతవ్యయభీరుతా, తామ్ = సంధ్యామౌనవ్రతవ్యయభీరుతామ్.

భావము :

రాక్షసులకు గురువైన శుక్రాచార్యుడు అసురహితమున ననగా రాత్రి రాక్షసులకు హితమును గూర్చునదియును, (అసువులతో శూన్యమైనవాడును

ననగా ప్రాణములు తొలగినవాడును) ఆదిత్యునివలనఁ గల్గినదియు, చీకటి పక్షమున-సూర్యునివలనఁ గల్గినదియును, కచపక్షమున-దేవతలవలన గల్గినదియు నగు నాపద నొందిన చీకటిని కచునివలెఁ బ్రాణములతో సంధిల్లఁ జేయుటకు, తన కుత్తుకయందు నిరంతరము తిరుగుచున్న మృతసంజీవని యను విద్యను ననగా మంత్రమును పఠింపఁడా యేమి? తప్పక చదువఁగలఁడు. కాని యా శుక్రుడు తన సంధ్యాచరణమందలి మౌనవ్రతమునకు భంగము కలుగునని భయపడకయుండుట యవసరము. అతడు తన మౌన వ్రతభంగమువలన భయపడకయున్నచో, నామృతసంజీవనీమంత్రమునుఁ బఠించి, తన శిష్యులైన రాక్షసులకు హితముఁ గూర్చునట్టి యంధకారము నశించుట నుపేక్షించును.

శ్లో. ఉదయశిఖరప్రస్థాన్యహ్నా రణేఽత్ర నిశః క్షణే
దధతి విహరత్పూషా ణ్యుష్మద్రుతాశ్మజతుస్రవాన్,
ఉదయదరుణప్రహ్వీభావాదరా దరుణానుజే
మిలతి కిము తత్సజ్జాచ్ఛఙ్కయా నవేష్టకవేష్టనా. 16

ప.వి. ఉదయశిఖరప్రస్థాని-అహ్నా-రణే-అత్ర-నిశః-క్షణే-దధతి - విహరత్పూ షాణి - ఉష్మద్రుతాశ్మజతుస్రవాన్ - ఉదయదరుణప్రహ్వీభావాదరాత్-అరుణానుజే-మిలతి-కిమ్-ఉ-తత్సజ్జాత్-శఙ్కయా-నవేష్టకవేష్టనా.

అర్థము: అత్ర=ఈ, క్షణే=సమయమందు, ననగా నుదయకాలమునందు, నిశః=రాత్రికి, అహ్నా (సహ)=పగటితోడ, రణే సతి=యుద్ధము జరుగగా, విహరత్పూషాణి- విహరత్=యుద్ధము చూచుటకై సంచరించు, పూషాణి=సూర్యుడు గల్గిన, ఉదయశిఖరిప్రస్థాని-ఉదయశిఖరి=ఉదయ పర్వతముయొక్క, ప్రస్థాని=సానుప్రదేశములు, ఉష్మద్రుతాఽశ్మజతు స్రవాన్- ఉష్మ=వేడిచే, ద్రుత=కఱగిన, అశ్మజతు=శిలాజతువనెడి ధాతువులయొక్క, స్రవాన్=ప్రవాహములను, దధతి = రక్తప్రవాహ ములవలె ధరించుచున్నవి. తేన=దానిచే, ఉదయదరుణప్రహ్వీభావాత్-ఉదయత్=ఉదయించుచున్న, అరుణ=సూర్యసారథియైన యనూరుని యొక్క, ప్రహ్వీభావ=వందనమునందు, ఆదరాత్=ఆసక్తివలన, అరుణానుజే=అరుణుని సోదరుఁడగు రక్తవర్ణముగల్గిన గరుడుఁడు,

మిలతి సతి=కలియుచుండగా, నవేష్టకవేష్టనా; నవ=నూతనములైన, ఇష్టక=ఇటుకలు కల్గిన, వేష్టనా=ప్రాకారము, శఙ్క్యా కిము=శంకింపఁ దగినదాయేమి? ఏల యనగా, రక్తవర్ణుఁడగు గరుడుని కాంతి కొండకు సమీపమున నున్నది. అందువలన కొండకు నెఱ్ఱని యిటుకలతో ప్రాకారము గట్టిన ట్లున్నదని యర్థము.

సమాసములు :

ఉదయశిఖరిప్రస్థాని-ఉదయస్య శిఖరీ=ఉదయశిఖరీ, ఉదయశిఖరిణః ప్రస్థాని=ఉదయశిఖరిప్రస్థాని.

విహరత్పూషాణి - విహరన్ పూషా యేషు తాని=విహరత్పూషాణి.

ఉష్మద్రుతాశ్మజతుస్రవాన్ - ఉష్మణా ద్రుతాని = ఉష్మద్రుతాని, అశ్మనః జతూని=అశ్మజతూని, ఉష్మద్రుతాని చ తాని అశ్మజాతూని చ=ఉష్మద్రుతాశ్మజతూని, ఉష్మద్రుతాశ్మజతూనాం స్రవాః=ఉష్మద్రుతాగ్మజతుస్రవాః; తాన్=ఉష్మద్రుతాశ్మజతుస్రవాన్.

ఉదయదరుణప్రహ్వీభావాదరాత్ - ఉదయం శ్చాసౌ అరుణశ్చ= ఉదయదరుణః, ఉదయదరుణస్య ప్రహ్వీభావః = ఉదయదరుణ ప్రహ్వీభావః, ఉదయదరుణ ప్రహ్వీభావే ఆదరః; ఉదయదరుణ ప్రహ్వీభావాదరః, తస్మాత్=ఉదయదరుణప్రహ్వీభావాదరాత్.

అరుణానుజే - అరుణస్య అనుజః=అరుణానుజః, తస్మిన్=అరుణానుజే.

నవేష్టకవేష్టనా - నవాః ఇష్టకాః యస్యాం సా=నవేష్టకా, నవేష్టకా చ సా వేష్టనా చ=నవేష్టకవేష్టనా.

భావము :

ఈ యుదయకాలమునందు తమ తమ యధికారమును స్థాపించుకొనుటకై రాత్రికిఁ బగటితో యుద్ధమేర్పడుచున్నది. ఆయుద్ధమునుఁ జూచుటకై సూర్యుడు, ఉదయపర్వతపు చఱియలయందు సంచరించుచున్నాడు. ఆ చఱియలయందు, సూర్యకిరణములచే కఱగిన శిలాజతుద్రవములు ప్రవహించుచున్నవి. ఆ ప్రవాహములు ఉదయభాగమ్ములచే నెఱ్ఱబారియున్నవి. ఆ సమయమున, రక్తవర్ణముగల్గిన

గరుడుఁడు సూర్యసారథియైన తనయన్నయగు నరుణునికి నమస్కరింప రాగా నాతని యొడలిరక్తపువన్నెనుఁబట్టి యెఱ్ఱనియిటుకలతో గట్టిన ప్రాకార మచ్చట యేర్పడినదా యని భావింపఁదగియున్నది. ॥16॥

శ్లో. రవి రథహయా నశ్వస్యన్తి ధ్రువం బడబాబల
ప్రతిబలబలావస్థాయిన్యః సమీక్ష్య సమీపగాన్,
నిజపరిబృఢం గాఢప్రేమా రథాఙ్గవిహఙ్గమీ
స్మరశరపరాధీనస్వాన్తా వృషస్యతి సమ్ప్రతి. 17

ప. వి. రవిరథహయాన్- అశ్వస్యన్తి- ధ్రువం- బడబాపి- బలప్రతిబలబలావస్థాయిన్యః - సమీక్ష్య - సమీపగాన్ - నిజపరివృఢం - గాఢప్రేమా-రథాఙ్గవిహఙ్గమీ-స్మరశర పరాధీనస్వాన్తా-వృషస్యతి-సమ్ప్రతి.

అర్థము: బలప్రతిబల బలావస్థాయిన్యః- బల=బలుడను రాక్షసులకు, ప్రతిబల=శత్రువైన యింద్రునియొక్క, బల=సైన్యములయందు, స్థాయిన్యః=ఉన్నటువంటి, బడబాః=ఆడుగుఱ్ఱములు అనగా తూర్పు దెసయందున్న గుఱ్ఱములని యర్థము, సమీపగాన్ = దగ్గరనున్న, రవిరథహయాన్- రవిరథ=సూర్యరథముయొక్క, హయాన్=గుఱ్ఱములను, సమీక్ష్య= చూచి, అశ్వస్యన్తి = సంభోగమునకై కోరుచున్నవి, ధ్రువం = నిశ్చయము, తథా=అట్లే, గాఢప్రేమా=గట్టి యనురాగము గల్గిన, (కావుననే) స్మరశర పరాధీనస్వాన్తా; స్మరశర = మన్మథబాణములకు, పరాధీన=స్వాధీనమైన, స్వాన్తా=చిత్తముగల్గిన, రథాఙ్గవిహఙ్గమీ = ఆడుచక్రవాకపక్షి, నిజపరిబృఢం- నిజ = తనకు సంబంధించిన, పరిబృఢం = ప్రభువును ననగా ప్రియుని, సమ్ప్రతి = ఈ యుషఃకాలమునందు, వృషస్యతి=సంభోగమునకై కోరుచున్నది. రాత్రి యెడబాపు గల్గిన చక్రవాకములు పగటియందే సంభోగించును.

సమాసములు :

రవిరథహయాన్ - రవేః రథః=రవిరథః, రవిరథస్య హయాః= రవిరథహయాః, తాన్=రవిరథహయాన్.

అశ్వస్యన్తి - మైథునార్థ మశ్వ మిచ్ఛన్తీతి = అశ్వస్యన్తి.
బలప్రతిబల బలావస్థాయిన్యః - బలస్య ప్రతిబలః = బలప్రతిబలః, బలప్రతిబలస్య బలం = బలప్రతిబలబలం - బలప్రతిబలబలే అవతిష్ఠన్తీతి = బలప్రతిబల బలావస్థాయిన్యః.
సమీపగాన్ - సమీపం గచ్ఛన్తీతి = సమీపగాః, తాన్ = సమీపగాన్.
నిజపరిబృఢం - నిజశ్చాసౌ పరిబృఢశ్చ = నిజపరిబృఢః, తం = నిజపరిబృఢమ్.
గాఢప్రేమా - గాఢం ప్రేమ యస్యా స్సా = గాఢప్రేమా.
రథాఙ్గవిహఙ్గమీ - రథాఙ్గ ఏవ విహఙ్గమః = రథాఙ్గవిహంగమః, రథాంగ విహంగమస్య స్త్రీ = రథాంగవిహఙ్గమీ.
స్మరశరపరాధీనస్వాన్తా - స్మరస్య శరాః = స్మరశరాః; స్మరశరాణాం పరాధీనంస్వాన్తం యస్యా స్సా = స్మరశరపరాధీనస్వాన్తా.
వృషస్యతి - వృషం మైథునార్థ మిచ్ఛతీతి = వృషస్యతి.

భావము :

బలాసురుని శత్రువైన యింద్రుని సైన్యమునందలి యాడుగుఱ్ఱములు, అనగా తూర్పుదిక్కునందలి యాడుగుఱ్ఱములు, సమీపమందున్న సూర్యుని రథమును లాగెడి యేడు గుఱ్ఱములనుఁ జూచి సంభోగమునకై కోరుచున్నవి. అట్లే గాఢమైన యనురాగము గల్గినదై మన్మథబాణములకు గురియైన యాడు చక్రవాకము తన ప్రియుని యుషఃకాలమున సంభోగమునకై కోరుచున్నది. చక్రవాకపక్షులు రాత్రులు వియోగమునొంది పగటియందే కలియుచున్నవి.॥17॥

శ్లో. ఉడుపరిషదః కిం నార్హత్వం ? నిశః కిము నౌచితీ ?
పతి రిహ న యత్తాభ్యాం దృష్టో గణేశరుచీగణః,
స్ఫుట ముడుపతే రాశ్మం వక్షః స్ఫురన్మలినాశ్మన
చ్ఛవి యదనయో ర్విచ్ఛేదేఽపి ద్రుతం న మృతం బత. 18

ప. వి. ఉడుపరిషదః-కిం-న-అర్హత్వం-నిశః-కిమ్-ఉ-న-ఔచితీ-పతిః-ఇహ-న-యత్-తాభ్యాం-దృష్టః-గణేశరుచీగణః-స్ఫుటమ్-ఉడుపతేః-ఆశ్మం-

వక్షః-స్ఫురన్మలినాశ్మనచ్ఛవి-యత్-అనయోః-విచ్ఛేదే-అపి-ద్రుతం - న-మృతం-బత.

అర్థము: ఉడుపరిషదః=నక్షత్ర సమూహమునకు, అర్హాత్వం = పూజ్యురై యుండుట, యనగాఁ బ్రశంసింపఁదగియుండుట, న కిమ్=లేదా యేమి? అనగా తప్పక యున్నదని యర్థము. నిశః = రాత్రికిని, ఔచితీ = ఔచిత్యము, న కిమ్=లేదా యేమి? అనగా తప్పకయున్నది, యత్= ఎందువలన, ఇహ = ఈ ప్రభాతకాలమునందు, గణేయరుచీగణః, గణేయ=గణింపఁదగిన, (పరిమితమైన) రుచీగణః=కాంతిచయము గల్గిన, అనగా క్షీణమైన కాంతిచయము గల్గిన, పతిః = భర్తయగు చంద్రుఁడు, తాభ్యాం=ఆ నక్షత్ర సమూహము చేతను, రాత్రిచేతను, న దృష్టః = చూడఁబడలేదు. ("ధన్యాః స్త్రాత! న పశ్యన్తి పతిభఙ్గం కులక్షయమ్" అని చెప్పిన ప్రకారము) ధన్యులైనవారు తమ భర్త యొక్క మరణమును, వంశనాశమునుఁ జూడరు. కాన తారల సమూహము, రాత్రి తమ భర్తయగు చంద్రునియొక్క అస్తమయరూప వినాశమునుఁ జూడలేదు. ఏలయనగా, చంద్రాస్తమయమునకు మునుపే నక్షత్రము లస్తమించుచున్నవి. రాత్రియుఁ గడచిపోవుచున్నది) కిఞ్చ= మఱియు, స్ఫురన్మలినాశ్మనచ్ఛవి, స్ఫురత్=(కుందేటిని కళఙ్కముగాఁ గల్గియుండుట వలన) నల్లగాఁ బ్రకాశించు, మలిన=నలుపువన్నెగల్గిన, అశ్మన=శిలారూపమైన, యనగా శిలవలె కఠినమైన, ఛవి = కాంతిఁ గల్గిన, ఉడుపతేః=చంద్రునియొక్క, వక్షః=హృదయము, అశ్మం= బండతోఁ జేయఁబడినది, స్ఫుటం=స్పష్టము, యత్ = ఏలయనగా, అనయోః=తన ప్రియురాండ్రగు తారలయొక్కయు రాత్రియొక్కయు, విచ్ఛేదేఽపి=వియోగమందును, ద్రుతం=శీఘ్రముగా, న మృతం = పగిలిపోలేదు, బత=కష్టము, ప్రియురాండ్ర వియోగముచే చంద్రుడు గుండె పగిలి మరణింపవలసినది. అట్లు జరుగనందువలన నతని హృదయము బండవంటిది.

సమాసములు :

ఉడుపరిషదః—ఉడూనాం పరిషత్ = ఉడుపరిషత్, తస్యాః = ఉడు పరిషదః.
అర్హత్వం—అర్హతీతి=అర్హన్తీ, అర్హన్త్యాః భావః=అర్హత్వం.
ఔచితీ—ఉచితస్య భావః=ఔచితీ.
గణేయరుచీగణః—గణయితుం యోగ్యాః=గణేయాః, గణేయాశ్చ తాః రుచ్యశ్చ=గణేయరుచ్యః, గణేయరుచీనాం గణః యస్య సః=గణేయ రుచీగణః.
ఉడుపతేః—ఉడూనాం పతిః=ఉడుపతిః.
ఆశ్మం—అశ్మనః వికారః=ఆశ్మమ్.
స్ఫురన్మలినాశ్మనచ్ఛవి-ఆశ్మనః ఇయం=ఆశ్మనీ, ఆశ్మనీ చ సా ఛవిశ్చ=ఆశ్మనచ్ఛవిః, మలినా చ సా ఆశ్మనచ్ఛవిశ్చ=మలినాశ్మన చ్ఛవిః; స్ఫురన్తీ మలినాశ్మచ్ఛవిః యస్య తత్=స్ఫురన్మలినాశ్మనచ్ఛవి.

భావము :

చంద్రు డస్తమింపక మునుపే, తారల సంఘ మస్తమించుటయందును, రాత్రి గడచిపోవుట యందును నౌచిత్య మున్నది. చంద్రుఁ డస్తమింపఁబోవు నప్పు డతని కాంతి యంతయు తఱిగిపోయినది. కాన నతడు క్షీణమగుచున్న దశయం దున్నాడు. ఇట్టి దశయం దున్న భర్తను భార్యలగు తారలును రాత్రి యునుఁ జూడకయుండుట వారి భాగ్యము. భర్తయగు చంద్రు డస్తమింపక మునుపే భార్యలైన తారానిశ లస్తమించిరి. అందువలన వారు భర్తయగు చంద్రుని దుర్దశనుఁ జూడలేక పోయిరి. అందువలన వారు ధన్యులైరి. ఎవరు భర్త యొక్క వినాశమును వంశక్షయముఁ జూడరో వారు ధన్యులని స్మృతులు చెప్పుచున్నవి. కాని కుందేటిని కళంకముగా వహించుటచే నల్లనివన్నె గల్గి ఱాయివలె కఠినమగు కాంతిగల చంద్రుని హృదయము ఱాయివంటిది. కావుననే యది యతని ప్రియురాండ్రగు తారానిశలు నశించినను, వారివియోగముచే పగిలిపోక నిలిచియున్నది. అట్లు కానిచో నతని హృదయ మీ తరుణమున భగ్నమైపోవుట యుచితముగదా! ॥19॥

శ్లో॥ అరుణకిరణో వహ్నౌ లాజా నుడూని జుహోతి యా
పరిణయతి తాం సన్ధ్యా మేతా మవైమి మణి ర్దివః
ఇయమివ స ఏవాగ్నిభ్రాన్తిం కరోతి పురా యతః
కరమపి న క స్తస్యైవోత్కః సకౌతుక మీక్షితుమ్. 20

ప.వి. అరుణకిరణః-వహ్నౌ-లాజాన్ - ఉడూని-జుహోతి - యా - పరిణయతి-తాం-సన్ధ్యామ్-ఏతామ్-అవైమి-మణిః-దివః - ఇయమ్-ఇవ-సః - ఏవ-అగ్నిభ్రాన్తిం-కరోతి-పురా - యతః - కరమ్-అపి-న-కః-తస్య - ఏవ-ఉత్కః-సకౌతుకమ్-ఈక్షితుమ్.

అర్థము: యా=ఏ ప్రాతఃకాలపు సంధ్య, అరుణకిరణే; అరుణ=అనూరు వనెడి సూర్య సారథియొక్క, కిరణే=కిరణమనెడి, వహ్నౌ=అగ్నియందు, ఉడూని=నక్షత్రములనెడి, లాజాన్=పేలాలను, జుహోతి=ఆహుతులుగా నిచ్చుటవలన కానరానివానినిగాఁ జేయుచున్నాడు. (హోమమునుఁ గావించుచున్నది) ఉదయకాలపు వెలుగులచే నక్షత్రములు క్షీణమగుచున్నట్లును, శుభ్రముగా నున్నట్లునుఁ గానఁబడుచున్నందువలనఁ బేలాలతోఁ బోలిక సరిపడుచున్నది. తాం=ముందుఁ జెప్పబడిన, ఏతాం=ఈ కానఁబడుచున్న, సన్ధ్యాం=ప్రాతఃసంధ్యయను వధువును, దివః=ఆకాశమునకు, మణిః=రత్నమైన సూర్యుఁడు, పరిణయతి; పరి=అంతట, నయతి=కొనిపోవుచున్నాడు. (పెండ్లియాడుచున్నాడు) అని భావింతును, యతః=ఏలయనగా, ఇయమివ=ఈ సంధ్య యను వడుచువలె, సోఽపి=ఆ వరుడైన సూర్యుఁడును, పురా=ముందు (రాబోవు కాలమందు) (తొలుత సంధ్య, రాబోవు కాలమందు సూర్యుఁడని యర్థము) అగ్నిభ్రాన్తిం=ఎఱ్ఱగా నుండుటవలనఁ దనయెడ యగ్నియను భ్రాంతిని (లాజహోమమైన పిదప నగ్నినిఁ బ్రదక్షిణముగాఁ దిరుగుటను) కరోతి=చేయును (చేయఁబోవుచున్నాడు), ఒక పక్షమున, సంధ్యయు సూర్యుడును నగ్నియొక్క వర్ణమువంటి వర్ణమునుఁ గల్గి యుండుటవలన నుభయులును తమయెడ నట్టి భ్రాన్తిని కల్గింతురు. మఱియొక పక్షమున, మొదట కన్యయు, ఆమె వెనుక వరుడును నగ్నికిఁ బ్రదక్షిణముఁ

గావింతురని యర్థము. (కాన) క ఏవ జనః=ఏ జనము, సకౌతుకం= కుతూహలముతోడఁ (కఙ్కణ సూత్రము తోడను) తస్య=ఆ వివాహ మాడునట్టి సూర్యునియొక్క, కరమపి=కిరణమును (హస్తమును), ఈక్షితుం=చూచుటకు. నైవ ఉత్కః=ఔత్సుక్యముగలవాడు గాడు. ఒక పక్షమున అరుణోదయకాలపు హోమములు మున్నగు నిత్యకర్మలనుఁ జేయుటకును, మఱియొక పక్షమున- మనస్సును వినోదపఱచుట కని యర్థము. కాన నందఱు నౌత్సుక్యము గల్గిన వారుగనే యుందురని యర్థము. అనగా నరుణోదయమైనది. నక్షత్రము లరుణుని కాంతియందు లీనములై పోయినవి. సంధ్యాకాల మేర్పడినది. ఇఁక సూర్యు డుద యింపఁ బోవుచున్నాడని యర్థము.

సమాసములు :

అరుణకిరణే- అరుణస్య కిరణః=అరుణకిరణః, తస్మిన్=అరుణకిరణే.

అగ్నిభ్రాన్తిం- అగ్నేః భ్రాన్తిః=అగ్నిభ్రాన్తిః, తాం=అగ్నిభ్రాన్తిం.

సకౌతుకం- కౌతుకేన సహితం యథా తథా=సకౌతుకం.

భావము :

ప్రాతస్సంధ్య యను కన్యక యరుణుని కిరణము లనెడి యగ్నియందు నక్షత్రము లనెడి లాజములను ననగా పేలాలను వ్రేల్చుచున్నది. అనగా నావిధముగా వ్రేల్చుటచే నానక్షత్రములను దృష్టిపథమునుండి దూరము చేయు చున్నదని యర్థము. అట్టి సంధ్యయను నీకన్యకను, వరుడైన సూర్యు డన్ని ప్రదేశములకునుఁ గొనిపోవుచున్నాడు (పరిణయమాడుచున్నాడు)అని భావింతును. ఏలయనగా, నీ సంధ్యాకన్యవలె యావరుడైన సూర్యుడును పూర్వమునందును, రాఁబోవుకాలమందును నెల్లగానుండుటవలన నగ్ని యను భ్రాన్తిని గల్గించుచున్నాడు (అగ్నిచుట్టును ప్రదక్షిణము గావించుటను గల్గియున్నాడు). అనగా నీసంధ్యయు, సూర్యుడు నెల్లగా నుండుటవలనఁ జూపరుల కగ్నియను భ్రాన్తినిఁ గల్గించుచున్నారు. పక్షాంతరమున-నగ్నిభ్రాన్తిని వివాహకాలమునందుఁ దొలుత కన్యకయు వెనుక వరుడును నగ్నిని ప్రదక్షిణముగాఁ జుట్టుట చేయు

దురు. కావున నెవ్వఁడు కుతూహలముతోఁ బరిణయ మాడెడి యాసూర్యుని యొక్కయు కజ్కణసూత్రముతోఁ గూడిన వరునియొక్కయు కిరణమును (హస్తమును) జూచుట కుత్కంఠగలవాడు కాడు? ఒక పక్షమున నరుణోదయ కాలమునఁ గావించెడి హోమాదులనుఁ జేయుటకును, మఱియొక పక్షమున, మనో వినోదమునకును నౌత్సుక్యముగలవాడుగాఁ గాడు? అనగా తప్పక యగునని యర్థము.

అనగా నరుణుని కిరణమనెడి యగ్నియందు ప్రాతస్సంధ్యయను కన్యక, సూర్యుఁ డనెడు వరుని వివాహమాడు సందర్భమున నక్షత్రము లనెడి పేలాలతో లాజహోమము గావించుచున్నది. అట్టి హోమమునందలి భస్మములై పోవుటవలన నదృశ్యములై పోయినవి. ఆ ప్రాతస్సంధ్యయను కన్యక నాసూర్యుఁడు పరిణయ మాడుచున్నాడు. పరి = అంతట, నయతి = కొనిపోవుచున్నాడని యర్థము. ఏలయనగా-ఈ సంధ్యాకన్యక యెట్లు పూర్వము తానెఱ్ఱగానుండుటవలన నగ్ని భ్రాంతినిఁ గల్గించినదో, యట్లే యీసూర్యుడును నెఱ్ఱగా నుండుటవలన భావి కాలమునందును నగ్నిభ్రాంతినిఁ గల్గింపఁగలడు. (వివాహ మగుచున్న యీ సందర్భమున పూర్వము సంధ్యాకన్యకయు వెనుక వరుడైన సూర్యుడును (అగ్నిభ్రమ) నగ్నియను భ్రాన్తిని నగ్నిచుట్టునుఁ బ్రదక్షిణముగాఁ దిరుగుట చేయుచున్నారు. కావున నెవ్వఁడు కుతూహలముతోకూడిన (కజ్కణసూత్రముతోఁ గూడిన) కరమును (సూర్యకిరణమును, హస్తమును) జూచుట కౌత్సుక్యము గల్గియుండఁడు ?

శ్లో. రతిరతిపతిద్వైతశ్రీకౌ! ధురం బిభృమస్తమాం
ప్రియవచసి య న్నగ్నాచార్యా వదామస్తమాం తతః,
అపి విరచితో విఘ్నః పుణ్యద్రుహః కిల నర్మణః
పరుష మరుషే నైకస్యై వా ముదేతు ముదేஉపి తత్.

ప.వి. రతిరతిపతిద్వైతశ్రీకౌ-ధురం-బిభృమస్తమాం-ప్రియవచసి-యత్-నగ్నాచార్యాః-వదామస్తమాం-తతః-అపి-విరచితః-విఘ్నః - పుణ్యద్రుహః - కిల-నర్మణః-పరుషమ్-అరుషే-న-ఏకస్యై-వామ్-ఉదేతు-ముదే-అపి - తత్.

అర్థము: రతిరతిపతిద్వైతశ్రీకౌ; రతి=రతీదేవియు, రతిపతి=మన్మథుడు నను వీరియొక్క, ద్వైత=ద్వితీయత్వము గల్గినటువంటి, శ్రీకౌ=సౌంద ర్యముగల్గిన అనగా నట్టి రెండవ రతీమన్మథులారా! అనగా నట్టి దమయన్తీ నలులారా! ప్రియవచసి=స్తోత్రరచనమునందు, ధురం= భారమును, బిభృమ స్తమాం=చక్కగా వహింతుము. మిమ్ములను సంతోష పఱచెడి మాటలనుఁ జెప్పుటకే మేము నియమింపఁబడితి మని యర్థము. తథాపి=అయినను, యత్=ఎందువలన, నగ్నాచార్యాః; నగ్న= వందులకు అనగా స్తుతిపాఠకులకు, ఆచార్యాః = ఉపదేశముఁజేయు గురువులమైన మేము, తతః=అందువలన, వదామ స్తమాం=లెస్సగా చెప్పుచున్నాము. ఔచిత్యము ననుసరించి ప్రియము గాకపోయినను హితమునుఁ జెప్పుచున్నాము. పుణ్యద్రుహః = సన్ధ్యాదేవతార్చనాది పుణ్యకార్యములకు భంగము గల్గించునట్టి, నర్మణః=మీ యిరువురి సుఖ విహారమునకు, విఘ్నః=విఘ్నము, అపి విరచితః = చేయఁబడినదే యగుచున్నది, అతః = ఇందువలన, తత్=అటువంటి, పరుషం = సుఖ విహారమునకు భంగము గల్గించెడి కఠినవచనమును, వాం = మీ యిరువురిలో, ఏకస్యై=ఒక్కతెయగు దమయన్తికి, అరుషే= రోషము లేక యుండుటకై, న ఉదేతి=ఏర్పడదు, ఆ దమయంతి దీక్ష స్వీకరింపనందువలన సంధ్యాదులు చేయ నవసరము లేనందువలన నామెకు మాత్రము మా మాట కోపమునే గలిగించును, ముదేఽపి = సంతోషముకొఱకు ననగా - సంధ్యాపూజాదులకుఁ బ్రేరకమైయుండుట వలన సంతోషముకొఱకును మామాట కారణముగా, ఉదేతు = అగునుఁగాత. అప్రియముగానున్నను హితమునే చెప్పవలయునని యాశయము.

సమాసములు :

రతిరతిపతిద్వైతశ్రీకౌ - రతిశ్చ రతిపతిశ్చ = రతిరతిపతీ, రతి రతిపత్యోః ద్వైతం యస్యాం సా = రతిరతిపతిద్వైతా, రతిరతిపతి ద్వైతా శ్రీః యయో స్తౌ=రతిరతిపతిద్వైత శ్రీకౌ!

విభ్రమ స్తమాం- అతిశయేన విభ్రమః = విభ్రమ స్తమాం.

ప్రియవచసి - ప్రియం చ తత్ వచశ్చ = ప్రియవచః, తస్మిన్ = ప్రియవచసి.

నగ్నాఽఽచార్యాః- నగ్నానా మాచార్యాః = నగ్నాచార్యాః.

పుణ్యద్రుహః- పుణ్యాయ ద్రుహ్యతీతి = పుణ్యద్రుట్, తస్య = పుణ్యద్రుహః.

భావము ;

రతీదేవికిని కామదేవునకు రెండవస్థానము నాశ్రయించిన సౌందర్యముగల యో దమయన్తీనలులారా ! మీకు ప్రియమగు వచనముఁ జెప్పవలసిన భారమును నెక్కువగా మేము వహించుచున్నాము. అయినను మేము స్తుతిపాఠకు లకు గురువులమై యుండుటవలన నౌచిత్యము ననుసరించి మీకు, ప్రియము కాకపోయినను హితమునే యెక్కువగా వచింతుము. దమయన్తీ నలులైన మీ యిరువురి యొక్క సుఖ విహారములు, సంధ్యా దేవపూజాది పుణ్యములకు భంగమునుఁ గల్గించుచున్నవి. అట్టి పుణ్య విఘాతకములగు మీ సుఖ విహారము లకు మా వచనములు భంగకరములు కాన మిక్కిలి కఠినములు. మీ యిరువురి లోను దమయన్తికి మావచనములు క్రోధ హేతువులు. ఏలయనగా, నామె కర్మ దీక్షనుఁ బొందనందువలన నామెకు సంధ్యా పూజాది ప్రసక్తి లేదు. సన్ధ్యా దేవ పూజలు చేయవలసిన నీకుఁ బ్రేరకములుగా ననగా నలుఁడవైన నీకు ప్రేరక ములు గాన నీకు సంతోషదాయకములు కాన నప్రియమైనను హితముగాన మేము చెప్పెదము ॥21॥

శ్లో. భవ లఘు యుతాకాన్తః సంధ్యా ముపాస్య తపోమయ
త్వరయతి కథం సంధ్యేయం త్వాం ననామ నిశానుజా?
ద్యుతిపతి రథావశ్యాఙ్కారీ దినోదయ మాసితా
హరిపతి హరిత్పూర్ణ ఘ్రాణాయితః కియతః క్షణమ్॥ 22

ప. వి. భవ- లఘుయుతాకాన్తః- సంధ్యామ్- ఉపాస్య- తపోమయ-త్వరయతి- కథం- సంధ్యా - ఇయం - త్వాం-ననామ- నిశానుజా - ద్యుతిపతిః- అథ- ఆవశ్యంకారీ- దినోదయమ్- అసితా - హరిహరిత్పూర్ణ భ్రూణాయితః- కియతః- క్షణమ్.

అర్థము :- హే తపోమయ = ఓ తపోనిష్ఠ గల్గిన మహారాజా! (కావుననే విధింపఁబడిన సమయమునందు సంధ్యాద్యనుష్ఠానమునందు శ్రద్ధను వహింపుమని యర్థము), లఘు = శీఘ్రముగా, లఘు యుతాకాన్తః, లఘు=శీఘ్రముగా, యుత = వియుక్తమైన, కాన్తః = ప్రియురాలిని గల్గిన వాడవుగా, భవ=కమ్ము, సన్ధ్యాం= ప్రాతస్సన్ధ్యను, ఉపాస్య= ఉపాసింపుము, ఇయం = ఈ సమీపించినట్టి, నిశానుజా = రాత్రికిఁ దర్వాతిదైన ప్రాతస్సంధ్య, త్వాం = నిన్ను, కథం నామ=ఎట్లు, న త్వరయతి= తొందర పెట్టదు. (సంధ్యోపాసన కెట్లు త్వర పెట్టదని యర్థము) యతః=ఎందువలన, అథ = వెంటనే, దినోదయం=దినము యొక్క ప్రారంభమును, అవశ్యంకారీ= తప్పక చేయనున్న, హరిపతి హరి త్పూర్ణ భ్రూణాయితః — హరిపతి = ఇంద్రుడనే భర్తగాఁ గల్గిన, హరిత్ = తూర్పునకు, పూర్ణభ్రూణాయితః - పూర్ణభ్రూణ= నిండుగర్భముగా, ఆయితః=ఆచరించినట్టి, ద్యుతిపతిః = సూర్యుడు, కియతః = ఎన్ని, క్షణాన్=క్షణములు, ఆసితా= ఉండగలడు-ఒక క్షణము గూడా నుండలేడని యర్థము. శీఘ్రముగనే సూర్యుడు దయించును కాన సూర్యోదయమునకు మునుపే సంధ్య నుపాసించుటకు లెమ్మని యర్థము.

సమాసములు :

లఘుయుతాకాన్తః—లఘు యుతా కాన్తా యస్య సః=లఘుయుతాకాన్తః
నిశానుజా—నిశాయాః అనుజా=నిశానుజా
ద్యుతిపతిః—ద్యుతీనాం పతిః=ద్యుతిపతిః
అవశ్యంకారీ-అవశ్యం కరిష్యతీ త్యవశ్యంకారీ
దినోదయమ్-దినస్య ఉదయః=దినోదయః, తమ్=దినోదయం.

హరిపతి హరిత్పూర్ణ భ్రూణాయితః-హరిః పతిః యస్యా స్సా=హరిపతిః. హరిపతి శ్చాసౌ హరిచ్చ = హరిపతిహరిత్, పూర్ణ శ్చాసౌ భ్రూణశ్చ = పూర్ణభ్రూణః, హరిపతిహరితః పూర్ణభ్రూణ ఇవ ఆచరితః=హరిపతిహరిత్పూర్ణభ్రూణాయితః.

భావము :

తపోనిష్ఠగల యో నలమహారాజా ! నీవు విహితకాలమునందు సంధ్యోపాసనాది ధర్మము నాచరించెడివాడవు కాన శీఘ్రముగా ప్రియురాలి యెడబాపుఁ బొందుము. ప్రాతస్సంధ్య నాచరింపుము. ఈ సమీపించునట్టి ప్రాతస్సంధ్య నిన్నేల త్వరపెట్టదు ? ఏలయనగా, వెంటనే, దినము ప్రారంభించెడి సూర్యుడు తూర్పు దిక్కనెడి స్త్రీకి పూర్ణ గర్భముగా నాచరించుచున్నవాడై శీఘ్రముగా వచ్చుచున్నాడు. కాన నా సూర్యోదయమున కంటెఁ బూర్వము సంధ్యోపాసనకై శీఘ్రముగా లెమ్మని యర్థము. ॥22॥

శ్లో. ముషితమనస శ్చిత్రం భైమి ! త్వయాఽద్య కలాగ్రహై
ర్నిషధవసుధానాథస్యాఽపి శ్లథశ్లథతా విధోః,
అజగణదయం సన్ధ్యాం వన్ధ్యాం విధాయ న దూషణం
నమసితు మనా యన్నామ స్యా న్న సమ్ప్రతి పూషణమ్. 23

ప. వి. ముషితమనసః-చిత్రం-భైమి-త్వయా-అద్య-కలాగ్రహైః- నిషధవసుధానాథస్య - అపి - శ్లథశ్లథతా-విధోః-అజగణత్ -అయం-సన్ధ్యాం-వన్ధ్యాం విధాయ - న - దూషణమ్ - నమసితుమనాః-యత్ - నామ-స్యాత్-న-సమ్ప్రతి-పూషణమ్.

అర్థము: హే భైమి=ఓ దమయన్తీ ! అద్య = నేడు, కలాగ్రహైః, కలా= ముద్దిడుకొనుట, కౌగలించుకొనుట మున్నగు కామక్రీడలకు, గ్రహైః= నెలవైన; త్వయా= నీచే, ముషితమనసం, ముషిత = అపహరింపఁబడిన, మనసః=మనస్సుగల్గిన, నిషధ వసుధా నాథస్యాపి = నిషధదేశప్రభులైన నల మహారాజునకును ననగా పరమధార్మికునకును,

విధౌ=వేదవిహితములగు సంధ్యోపాసన మున్నగు నిత్యకర్మల ననుష్ఠించు విషయమున, శ్లథశ్లథతా=మిక్కిలి శైథిల్యము, చిత్రం=ఆశ్చర్యకర మైనది. యత్=ఏలయనగా, అయం = ఈ నలుఁడు, సమ్ప్రతి= ఇప్పుడు (అనగా నింతకు పూర్వము కాదని యర్థము) సన్ధ్యాం=ప్రాతః కాలపు పూజను, వన్ధ్యాం=వ్యర్థముగా, విధాయ=చేసి, దూషణం = దానివలని దోషమును, న అజగణత్=లెక్కింపలేదు. తథా=అట్లే, పూషణం=వెంటనే యుదయింపనున్న సూర్యుని, నమసితుమనాః= నమస్కరింపఁ గోరిక గలవాడుగను, న స్యాన్నామ = కాకను పోవచ్చును.

సమాసములు :

ముషితమనసః-ముషితం మనః యస్య సః=ముషితమనాః, తస్య = ముషితమనసః.

కలాగృహైః-కలానాం గృహాః=కలాగృహాః, తైః=కలాగృహైః

నిషధ వసుధానాథస్య-నిషధానాం వసుధా=నిషధవసుధా, నిషధవసు ధాయాః నాథః=నిషధవసుధానాథ, తస్య=నిషధవసుధానాథస్య.

శ్లథశ్లథతా-అతిశయేన శ్లథః=శ్లథశ్లథః, శ్లథశ్లథస్య భావః=శ్లథశ్లథతా.

నమసితుమనాః-నమసితుం మనః య స్యసః=నమసితుమనాః.

భావము :

ఓ దమయన్తీ! నేడు, ముద్దిడుకొనుట, కౌగలించుకొనుట మున్నగు కామ కలలకు స్థానమైన నీవు తన చిత్తము నపహరించుటవలనఁ బరమ ధార్మికుడుగా నుండి నప్పటికిని, ఆ నలమహారాజునకు, వేదవిహితములగు సంధ్యోపాసనాది కర్మల ననుష్ఠించు విషయమున శ్రద్ధ మిక్కిలి తగ్గిపోయినది. ఇది యాశ్చర్య కరము. ఏల యనగా-నీనలమహారాజు ఇప్పుడు ప్రాతఃకాలిక సంధ్యోపాసననుఁ గావింపక దానివలని దోషమును సైతము లెక్కించుట లేదు. అట్లే వెంటనే యుదయింపఁబోవు సూర్యభగవానుని సైతము నమస్కరింపఁ గోరికను వహింపక పోవచ్చును. ॥౨౭॥

శ్లో. న విదుషితరా కాఽపి త్వత్త స్తతో నియతక్రియా
పతనదురితే హేతు ర్భర్తు ర్మనస్విని! మా స్మ భూః!
అనిశభవదత్యాగా దేనం జనః ఖలు కాముకీ
సుభగ మభిధాస్య త్యుద్దామాఽపరాజ్ఞ్యవదావదః. 24

ప. వి. న-విదుషితరా-కా - అపి - త్వత్తః - తతః - నియతక్రియాపతనదురితే-హేతుః-భర్తుః-మనస్విని-మా-స్మ-భూః- అనిశభవదత్యాగాత్ - ఏనం-జనః-ఖలు-కాముకీసుభగమ్- అభిధాస్యతి-ఉద్దామా-అపరాజ్ఞ్యవదావదః.

అర్థము: మనస్విని = ఓ పరిశుద్ధ హృదయురాలా ! (కావుననే నీవు భర్తను, విహితకర్మల ననుష్ఠింపనందువలని పాపమునుండి రక్షింతువని యర్థము) త్వత్తః=నీకంటె, విదుషితరా=గొప్ప విద్వాంసురాలు, కాఽపి= ఒక్కతెయు, న=లేదు, తతః=అందువలన, భర్తుః=భర్తకు, నియతక్రియాపతనదురితే; నియతక్రియా=సంధ్యాదినిత్యకర్మలయొక్క, పతన=భ్రంశమువలని, దురితే=పాపము విషయమున, హేతుః= కారణముగా, మా స్మ భూః=కావలదు, తథాహి=అది యుక్తమే, ఉద్దామా = విశృంఖలమైన యనగా సద్దులేని, అపరాజ్ఞ్యవదావదః; అపర=ఒరులపై, అజ్ఞ్య=అపవాదమును, వదావదః=అతిశయించి చెప్పుచున్న, జనః=జనము, ఖలు=నిశ్చితముగా, అనిశభవదత్యాగాత్; అనిశ=ఎల్లప్పుడు, భవత్=నిన్ను, అత్యాగాత్=వదలిపెట్టనందువలన, ఏనం=ఈ నలుని, కాముకీసుభగం; కాముకీ=పురుషుని గోరెడి స్త్రీకి, సుభగం=ప్రియమైనవానినిగా, అభిధాస్యతి=చెప్పఁగలదు. అనగా నీ నలుని స్త్రీలోలునిగాఁ జెప్పగలదు. కాన, క్షణకాలము వానిని వదిలి పెట్టుము.

సమాసములు :

విదుషితరా-అతిశయేన విదుషీ= విదుషితరా.

నియతక్రియాపతనదురితే–నియతా చ సా క్రియా చ = నియతక్రియా, నియతక్రియాయాః పతనం = నియతక్రియాపతనం, నియతక్రియాపతనాత్ దురితం = నియతక్రియాపతనదురితం, తస్మిన్ = నియతక్రియాపతనదురితే.

అనిశభవదత్యాగాత్–భవత్యాః అత్యాగః = భవదత్యాగః, అనిశం భవదత్యాగః = అనిశభవదత్యాగః; తస్మాత్ = అనిశభవదత్యాగాత్.
కాముకీసుభగం–కాముక్యాః సుభగః = కాముకీసుభగః, తం = కాముకీసుభగమ్.

ఉద్దామా–ఉద్గతం దామ యస్య సః = ఉద్దామా.
అపరాజ్ఞ్యవదావదః – అపరేషు అజ్ఞః = అపరాజ్ఞః, అతిశయేన వదతీతి = వదావదః, అపరాజ్ఞస్య వదావదః = అపరాజ్ఞ్యవదావదః.

భావము :

ఓ పరిశుద్ధహృదయురాలవగు దమయన్తీ ! నిన్ను మించిన గొప్ప విద్వాంసురాలు మఱియొకృతె లేదు. కావున భర్తను, సంధ్యోపాసనాది నిత్య కర్మల ననుష్ఠింపనందునవలనఁ గల్గెడి పాపమునకు కారణము కాక యుందుము. ఇది యుక్తమైన విషయము. ఏలయనగా-విశృఙ్ఖలమై యొరులపై నపవాదము లను వైచెడి జనము, ఆ నలుడు నిరంతరము నిన్ను వీడనందువలన నతనిని స్త్రీలోలునిగాఁ జెప్పఁగలరు. కాన వీని నొక క్షణము వదలిపెట్టుము. ॥24॥

శ్లో. రహః సహచరీ మేతాం రాజన్నపి శ్రితరాం క్షణం
తరణికిరణైః స్తోకోన్మక్తైః సమాలభతే నభః
ఉదధినిరయద్భాస్వత్స్వర్ణోదకుమ్భ దిదృక్షితాం
దధతి నలినం ప్రస్థాయిన్యః శ్రియః కుముదా న్ముదా. 25

ప. వి. రహః-సహచరీమ్-ఏతాం-రాజన్-అపి-శ్రితరామ్-క్షణం-తరణికిరణైః-స్తోకోన్మక్తైః-సమాలభతే - నభః - ఉదధినిరయద్భాస్వత్స్వర్ణోదకుమ్భ దిదృక్షుతాం-దధతి-నలినం-ప్రస్థాయిన్యః-శ్రియః-కుముదాత్-ముదా.

అర్థము: హే రాజన్ = ఓ రాజా; స్త్రీతరామపి = ఉత్తమస్త్రీయైనను, సహచరీం = సహచరియగు, ఏతాం = ఈమెను, క్షణం = కొంచెముకాలము, రహ = వదలుము, నభః = ఆకసము, స్తోకోన్ముక్తైః; స్తోక = కొంచెము, ఉన్ముక్తైః = ప్రకటితములైన, తరణికిరణైః = సూర్యకిరణములచే, సమాలభతే = కుంకుమ పువ్వుముతో నెట్లో యట్లు తన్నలదుకొనుచున్నది. కిఞ్చ = మఱియు, కుముదాత్ = కలువనుండి, నలినం = తామరపూవును(గూర్చి, ప్రస్థాయిన్యః = బయలుదేరుచున్న, శ్రియః = శోభలు (ఉదయకాలమందు కలువపూలు ముడుచుకొనుటవలన నందలి శోభ లప్పుడే వికసించుచున్న పద్మములకు((బోయినట్లుండును) ముదా = సంతోషముతో, ఉదధినిరయ ద్భాస్వత్స్వర్ణోదకుంభదిదృక్షుతాం; ఉదధి = సముద్రము నుండి, నిరయత్ = వెలుపలికి వచ్చుచున్న, భాస్వత్ = సూర్యు డనెడి, స్వర్ణోద కుంభ = పసిడి నీటిపంటిని, దిదృక్షుతాం = చూడ(గోరి యుండుటను, దధతి = దాల్చుచున్నవి. ప్రయాణకాలమందు పూర్ణకుంభదర్శనము మంగళకరమని యర్థము.

సమాసములు :

సహచరీం - సహ చరతీతి = సహచరీ, తాం = సహచరీం.
స్త్రీతరామ్ - ఉత్కృష్టా స్త్రీ = స్త్రీతరా, తాం = స్త్రీతరామ్.
తరణికిరణైః - తరణేః కిరణాః = తరణికిరణాః, తైః = తరణికిరణైః.
స్తోకోన్ముక్తైః-స్తోక మున్ముక్తాః = స్తోకోన్ముక్తాః, తైః = స్తోకోన్ముక్తైః.
ఉదధినిరయద్భాస్వత్స్వర్ణోదకుమ్భ దిదృక్షుతాం-ఉదధేః నిరయన్ = ఉదధినిరయన్, ఉదధినిరయం శ్చాసౌ భాస్వాంశ్చ = ఉదధినిరయద్భా స్వాన్, ఉదకస్య కుమ్భః = ఉదకుమ్భః, స్వర్ణమయ శ్చాసౌ ఉద కుమ్భశ్చ = స్వర్ణోదకుంభః, ఉదధినిరయద్భాస్వా నేవ స్వర్ణోదకుంభః = ఉదధినిరయద్భాస్వత్స్వర్ణోదకుంభః, ద్రష్టు మిచ్ఛవః = దిదృక్షవః, ఉదధినిరయద్భాస్వత్స్వర్ణోదకుంభం దిదృక్షవః = ఉదధినిరయద్భాస్వ త్స్వర్ణోదకుంభ దిదృక్షవః, ఉదధినిరయద్భాస్వత్స్వర్ణోదకుంభ దిదృ క్షూణాం భావః = ఉదధినిరయద్భాస్వత్స్వర్ణోదకుంభ దిదృక్షుతా, తామ్ = ఉదధినిరయద్భాస్వత్స్వర్ణోదకుమ్భ దిదృక్షుతామ్.

భావము :

ఓ రాజా! నీ ప్రియురాలగు దమయన్తి యుత్తమజాతికిఁ జెందినదైనను క్షణకాలము విడచిపెట్టుము. అట్లు చేసినచో నీవు నీ సంధ్యోపాసనాది నిత్యకృత్యములనుఁ జేసికొనగలవు. ఆకసము కొద్దికొద్దిగా వెలువడుచున్న సూర్యకిరణములచే కుంకుమపూవుతో నలదుకొనునట్లు తన్నలదుకొనుచున్నది. మఱియు కలువ పూలనుండి శోభలు పద్మములవంకకు బయలుదేరుచున్నవి. అనగా నుదయకాలమందు కలువలు ముకుళించుటచేతను పద్మములు వికసించుటచేతను కలువల శోభలు పద్మము నుద్దేశించి వెళ్లుచున్నట్లున్నవై, సముద్రమునుండి వెల్వడు సూర్యుఁడనెడి పసిడినీటికుండను చూడగోరిక గల్గియున్నవి. అనగా నప్పుడే సూర్యుడు నుదయించుటవలన కలువలశోభలు పద్మములవైపునకు బయలుదేరి, ప్రయాణకాలమందు ఉదయసూర్య డనెడి జలపూర్ణస్వర్ణకలశములను శుభ శకున మను భావనతోఁ జూడఁగోరుచున్నవని యాశయము. ॥25॥

శ్లో. ప్రథమకకుభః పాన్థత్వేన స్ఫుటేక్షితవృత్రహా
ణ్యనుపద మిహ ద్రక్ష్యన్తి త్వాం మహాంసి మహఃపతేః,
పటిమవహనా దూహాపోహక్షమాణి వితన్వతా
మహహ! యువయో స్తావ ల్లక్ష్మివివేచనచాతురీమ్. 26

ప. వి. ప్రథమకకుభః- పాన్థత్వేన- స్ఫుటేక్షితవృత్రహాణి- అనుపదమ్- ఇహ- ద్రక్ష్యన్తి-త్వాం- మహాంసి-మహఃపతేః-పటిమవహనాత్- ఊహాపోహక్షమాణి-వితన్వతాం-అహహ-యువయోః-తావత్-లక్ష్మివివేచనచాతురీమ్.

అర్థము: మహఃపతేః, మహః = వెలుగులకు, పతేః = ప్రభువైన సూర్యుని యొక్క, మహాంసి = వెలుగులు, ప్రథమకకుభః = మొదటిదిక్కైన తూర్పునకు, పాన్థత్వేన = ఎల్లకాలపు బాటసారియగుటచే, స్ఫుటేక్షిత వృత్రహాణి, స్ఫుట = స్పష్టముగాఁ జూపఁబడిన, వృత్రహాణి = ఇంద్రుని గల్గినవియు, అనుపదం = ఇంద్రుఁడు జూచినవెంటనే, ఇహ = ఈ ప్రదేశమందు, త్వాం = నలుడైన నిన్ను, ద్రక్ష్యన్తి = చూడగలవు, పటిమవహనాత్, పటిమ = తీక్ష్ణత్వమును, వహనాత్ = వహించుటవలన,

పశ్చాత్తరమున, పటిమ = చాతుర్యమును అనగా నిశితమైన ప్రజ్ఞను, వహనాత్ = వహించుటవలన, ఊహాపోహక్షమాణి; ఊహ = ఊహలో సరియైన విషయములను గ్రహించుట, అపోహ = సరికాని విషయములను బరిత్యజించుట యను కార్యములందు, క్షమాణి = శక్తిగల్గిన, తాని = ఆ, మహాంసి = వెలుగులు, యువయోః = ఆ యింద్రునకును, నీకును, లక్ష్మీవివేచన చాతురీం; లక్ష్మీ = శోభయొక్క, వివేచన = తారతమ్య విచారణయందలి, చాతురీం = నేర్పును, తావత్ = సంపూర్ణముగా, వితన్వతాం = విస్తరింపఁజేయును గాక, అహహ = ఆశ్చర్యము.

సమాసములు:

ప్రథమకకుభః - ప్రథమా చ సా కకుప్చ = ప్రథమకకుప్, తస్యాః = ప్రథమకకుభః.

పాన్థత్వేన - పన్థానం గచ్ఛతీతి = పాన్థః, పాన్థస్య భావః = పాన్థత్వం, తేన = పాన్థత్వేన.

స్ఫుటేక్షితవృత్రహాణి - స్ఫుట మీక్షితః = స్ఫుటేక్షితః, స్ఫుటేక్షితః వృత్రహా యై స్తాని = స్ఫుటేక్షితవృత్రహాణి.

మహఃపతేః - మహసాం పతిః = మహఃపతిః, తస్య = మహః పతేః.

పటిమవహనాత్ - పటిమ్నః వహనం = పటిమవహనం, తస్మాత్ = పటిమవహనాత్.

ఊహాపోహక్షమాణి - ఊహశ్చ అపోహశ్చ = ఊహాపోహౌ, ఊహాపోహయోః క్షమాణి = ఊహాపోహక్షమాణి.

లక్ష్మీవివేచనచాతురీం - లక్ష్మ్యాః వివేచనం = లక్ష్మీవివేచనం, లక్ష్మీవివేచనే చాతురీ = లక్ష్మీవివేచన చాతురీ, తాం = లక్ష్మీవివేచన చాతురీం.

భావము :

సూర్యునివెలుగులు మొదటిదిక్కైన తూర్పున సంచరించుటచే నింద్రుని వలనఁ జక్కఁగా చూడఁబడినవై, పిదప నీభూమియందు సంచరించుటవలన ననగా వ్యాపించుటవలన నలుదివైన నిన్నునుఁ జూడగలవు. ఆ వెలుగులు,

తీక్ష్ణత్వమును (నిశితమైన ప్రజ్ఞను) వహించుటవలన శ్రేష్ఠమైన వస్తువును, శ్రేష్ఠముకాని వస్తువును, వివేచించి యందు శ్రేష్ఠమైన వస్తువును పరిగ్రహించుట యందును, శ్రేష్ఠముకాని వస్తువును బరిత్యజించుటయందును శక్తి గల్గినవి. కాన నావెలుగులు మీయొక్క యనగా నింద్రుని యొక్కయు, నలునియొక్కయు శోభాతారతమ్యమును విచారించుటయందలి నేర్పును పూర్తిగా విస్తరింపఁ జేయునుఁ గాత. ॥26॥

శ్లో. అనతిశిథిలే పుమ్భావేన ప్రగల్భబలాః ఖలు
ప్రసభమలయః పాథోజాస్యే నివిశ్య నిరిత్వరాః,
కిమపి ముఖతః కృత్వాఽఽనీతం వితీర్య సరోజినీ
మధురస ముషోయోగే జాయాం నవాన్న మచీకరన్. 27

ప. వి. అనతిశిథిలే - పుమ్భావేన - ప్రగల్భబలాః - ఖలు - ప్రసభమ్-అలయః-పాథోజాస్యే-నివిశ్య-నిరిత్వరాః-కమ్-అపి- ముఖతః- కృత్వా- ఆనీతం-వితీర్య-సరోజినీమధురసమ్-ఉషోయోగే-జాయాం-నవాన్నమ్-అచీకరన్.

అర్థము : పుమ్భావేన = పుంస్త్వము అనగా మొగతనా మనెడి కారణముచే, ప్రగల్భబలాః = పెంటి తుమ్మెదలకంటెను నధికబలముగల, అలయః = తుమ్మెదలు, అనతిశిథిలే = కొంచెము వికసించిన, పాథోజాస్యే; పాథోజ = పద్మముయొక్క, ఆస్యే = ముఖమునందు, అనగా పైభాగమునందు, ప్రసభం = బలవంతముగా, నివిశ్య = నెలకొని, నిరిత్వరాః = వెడలివచ్చుచున్నవై, ముఖతః = ముఖమువలన ననగా ముఖమునందు ధరించి, ఆనీతం = తేఁబడిన, సరోజినీమధురసం; సరోజినీ = తామర యొక్క, మధురసం = మకరన్దరసమును, వితీర్య = ఇచ్చి, ఉషోయోగే = ప్రాతఃకాలమునందు, జాయాం = తన ప్రియురాలగు పెంటితుమ్మెదను, కిమపి = అనిర్వాచ్యమగు రుచిగల్గిన, నవాన్నం = నూతనాహారమును, అచీకరన్ = చేయించినవి అనగా భుజింపఁజేసినవని యర్థము. అనగా బలవంతుఁడగు పురుషుఁడు మఱియొక స్త్రీయొక్క నోటనున్న యిష్టమైన యాహారమ్మును లాగి తన ప్రియురాలి కిచ్చునని యర్థము.

సమాసములు :

అనతిశిథిలే - అత్యన్తం శిథిలం=అతిశిథిలం, న అతిశిథిలమ్= అనతిశిథిలమ్, తస్మిన్ = అనతిశిథిలే.
పుమ్భావేన - పుంసః భావః=పుమ్భావః, తేన=పుమ్భావేన.
ప్రగల్భబలాః - ప్రగల్భం బలం యేషాం తే=ప్రగల్భబలాః.
పాథోజాస్యే - పాథసి జాయత ఇతి = పాథోజం, పాథోజస్య ఆస్యం=పాథోజాస్యం, తస్మిన్=పాథోజాస్యే.
నిరిత్వరాః - నిష్క్రమ్య యన్తీతి=నిరిత్వరాః.
సరోజినీమధురసం - సరోజిన్యాః మధురసః = సరోజినీమధురసః, తం=సరోజినీమధురసం.
ఉషోయోగే - ఉషసః యోగః=ఉషోయోగః, తస్మిన్ =ఉషోయోగే.
నవాన్నం - నవం చ తత్ అన్నం చ=నవాన్నం, తత్=నవాన్నం.

భావము :

మగతనమువలనఁ దుమ్మెదలలోని స్త్రీ జాతులకంటె నధికబలము గల్గిన తుమ్మెదలు కొలదిగా వికసించిన పద్మముయొక్క ముఖమునందు (పై భాగమునందు) బలవంతముగాఁ గూర్చుండి వెలుపలికి వచ్చుచున్నవై, నోటఁ బట్టుకొని వచ్చునట్టి తామరపూవులయొక్క తియ్యని మకరన్దరసము నొసంగి, ప్రాతఃకాలమునందు, తమ ప్రియురాలగు నాడు తుమ్మెదను నెప్పుడునుఁ జవి చూడనట్టి మిక్కిలి చవిగల్గిన మధురమగు నూతనాహారమునుఁ దినిపించినవి. ॥27॥

శ్లో. మిహిరకిరణాభోగం భోక్తుం ప్రవృత్తతయా పురః
కలితచులుకాపోశానస్య గ్రహార్ధ మియం కిము ?
ఇతి వికసితే నైకేన ప్రాగ్దలేన సరోజినీ
జనయతి మతిం సాక్షాత్కర్తుర్జనస్య దినోదయే. 28

ప. వి. మిహిరకిరణాభోగం- భోక్తుం- ప్రవృత్తతయా- పురః- కలితచులుకాపోశానస్య-గ్రహార్థమ్-ఇయం-కిమ్- ఉ- ఇతి- వికసితేన- ఏకేన-ప్రాగ్దలేన-సరోజినీ-జనయతి-మతిం-సాక్షాత్కర్తుః-జనస్య-దినోదయే.

అర్థము: ఇయం=కొలందిగా వికసించిన, సరోజినీ=తామరతీగె, దినోదయే=ఉదయకాలమునందు, ప్రాక్ = మఱియొక దలము వికసించుట కంటె పూర్వము, వికసితేన=వికసించిన, ఏకేన=ఒక, దలేన=దలముచే, అనగా కలసియున్న మఱియొక దలముచే, మిహిరకిరణాభోగం = మిహిరకిరణ=సూర్యరశ్మి యనెడి, ఆభోగం=భోజ్యమైన యాహార మును, భోక్తుం = తినుటకై, ప్రవృత్తతయా = ప్రారంభించుటచే, పురః=ఆ భోజనమున కంటె ముందు, ఆపోశానస్య=ఆపోశనమునకు అనగా-భోజన ప్రారంభమున- "అమృతోప స్తరణమసి స్వాహా" యను మన్త్రముతో జలమును బానము గావించి యన్నమునకుఁ గావించెడి యమృతా స్తరణ రూపకార్యమును, గ్రహార్థం=చేయుటకు, కలితచులుకా, కలిత=చేయఁబడిన, చులుకా=చిటికెన వ్రేలిని వదిలి తక్కిన వ్రేళ్లతో నరచేతిని గుంటగాఁజేసి పెట్టుకొనుటను గల్గినదిగా, కిము=(అయినదా) యేమి?, ఇతి=ఇట్లు, సాక్షాత్కర్తుః=చూచునట్టి, జనస్య=జనమునకు, మతిం=బుద్ధిని, జనయతి = కల్గించుచున్నది, ఆపోశనమునుఁ బట్టెడి వ్యక్తి, చేతి చిటికెన వ్రేలినిఁ జాపి, తక్కిన వ్రేళ్లను ముడిచి యరచేత జలముఁ ద్రాగుట సంప్రదాయము. తొలుత వికసించిన యాకు విడి పోయిన చిటికెన వ్రేలికి సమానముగా నుండుట చేతను, పద్మము చాపిన యఱచేయివలె నుండుటచేతను, పోలిక సరిపడుచున్నది.

సమాసములు :

మిహిరకిరణాభోగం - మిహిరస్య కిరణః, మిహిరకిరణః, ఆభుజ్యత ఇతి=ఆభోగః, మిహిరకిరణ ఏవ ఆభోగః= మిహిరకిరణాభోగః, తం=మిహిరకిరణాభోగం.

కలితచులుకా-కలితం చులుకం యస్యా సా=కలితచులుకా.

గ్రహార్థం-గ్రహాయ=గ్రహార్థం.

దినోదయే-దినస్య ఉదయః=దినోదయః, తస్మిన్=దినోదయే.

భావము :

కొలదిగా వికసించిన యీ తామరతీగె నేటి యుదయమున, కొలుత వికసించిన యనగాఁ దొలుత విడిపోయిన యొక యాకుచే, సూర్యరశ్మి యను నాహారమునుఁ దినుటకుఁ బ్రారంభించుటచే, భోజనమునకు పూర్వము, ప్రారంభమునఁ జేయవలసిన యాపోశనమునకు ననగా సమన్త్రక జలపానమునకు నర చేతినిఁ జాపినదో యనునట్లు చూచుజనమునకు బుద్ధిని గల్గించుచున్నది. ॥28॥

శ్లో. తటరుహ ఖగశ్రేణీ సాంరావిణై రివ సాంప్రతం
సరసి విగలన్నిద్రాముద్రా ఽజనిష్ట సరోజినీ,
అధరసుధయా మధ్యే మధ్యే వధూముఖలబ్ధయా
ధయతి మధుపః స్వాదుఙ్కారం మధూని సరోరుహమ్. 29

ప. వి. తటరుహఖగశ్రేణీసాంరావిణైః-ఇవ-సాంప్రతం- సరసి - విగలన్నిద్రా ముద్రా - అజనిష్ట - సరోజినీ-అధరసుధయా-మధ్యే-మధ్యే- వధూముఖ లబ్ధయా-ధయతి-మధుపః-స్వాదుఙ్కారం-మధూని-సరోరుహమ్.

అర్థము: సాంప్రతం = ఇప్పుడు, సరసి = కొలనియందు, సరోజినీ = తామర తీగె, తటతరు ఖగశ్రేణీసాంరావిణైః, తట = గట్టునందలి, తరు = చెట్ల యందున్న, ఖగశ్రేణీ = పక్షుల సమూహముయొక్క, సాంరావిణైః = గట్టికూతలచేతనో యనునట్లు, విగలన్నిద్రాముద్రా, విగలత్ = తొలగి నట్టి, నిద్రా = నిద్రవంటి, ముద్రా = ముడుచుకొనుట కల్గినదిగా, అజ నిష్ట = ఏర్పడినది, (తథా = ఇట్లే) మధుపః = తుమ్మెద, సరోరుహాం = పద్మములయొక్క, మధూని = మకరందములను, మధ్యే మధ్యే = మధ్య మధ్య, వధూముఖే = ప్రియురాలినోట, లబ్ధయా = పొందఁబడిన, అధర సుధయా = పెదవియందలి యమృతముచే, స్వాదుఙ్కారం = రుచి గలవిగాఁజేసి, ధయతి = త్రాగుచున్నది.

సమాసములు :

తటతరుఖగశ్రేణీ సాంరావిణైః- తటే తరవః = తటతరవః, ఖగానాం శ్రేణ్యః = ఖగశ్రేణ్యః, తటతరుషు ఖగశ్రేణ్యః = తటతరుఖగశ్రేణ్యః,

తటతరుఖగశ్రేణీనాం సాంరావిణాః, తటతరుఖగశ్రేణిసాంరావిణాః,
తైః=తటతరుఖగశ్రేణీసాంరావిణైః.
విగలన్నిద్రాముద్రా- నిద్రా ఇవ ముద్రా = నిద్రాముద్రా, విగలన్తీ
నిద్రాముద్రా యస్యాః సా=విగలన్నిద్రాముద్రా.
అధరసుధయా- అధరస్య సుధా = అధరసుధా, తయా = అధర
సుధయా.
వధూముఖలబ్ధయా-వధ్వాః ముఖం=వధూముఖం, వధూముఖే లబ్ధా=
వధూముఖలబ్ధా, తయా =వధూముఖలబ్ధయా.
స్వాదుఙ్కారం—స్వాదూన్ కృత్వా=స్వాదుఙ్కారం,

భావము :

ఇప్పుడు కొలనియందున్న తామరతీగె, గట్టునందలి చెట్లయందు నివసించు పక్షుల గట్టికూతలచేతనో యనునట్లు నిద్రవంటి దలముల మోడ్పును వీడినదై వికసించినది. తుమ్మెద తామరపూవుల మకరందములను, నడుమ నడుమ తన ప్రియురాలి పెదవియందలి యమృతముతోఁ గలిపి రసవంతములనుఁ గావించి పానము చేయుచున్నది. ॥29॥

శ్లో. గతచరదిన స్యాయుర్భ్రంశే దయోదయ సఙ్కుచ
త్కమలముకులక్రోడే నీడే ప్రవేశ ముపేయుషామ్,
ఇహ మధులిహాం భిన్నే ష్వంభోరుహేషు సమాయతాం
సహ సహచరై రాలోక్య న్తేఽధునా మధుపారణాః. 30

ప.వి. గతచరదినస్య - ఆయుర్భ్రంశే - దయోదయసఙ్కుచత్కమల ముకుల క్రోడే-నీడే-ప్రవేశమ్ - ఉపేయుషాం - ఇహ - మధులిహాం - భిన్నేషు- అంభోరుహేషు-సమాయతాం-సహ-సహచరైః - ఆలోక్యన్తే - అధునా - మధుపారణాః.

అర్థము: గతచరదినస్య, గతచర =పూర్వము గడిచిపోయిన, దినస్య=దినము నకు, ఆయుర్భ్రంశే సతి; ఆయుః=జీవితమునకు, భ్రంశే సతి=పతన

మేర్పడగా, అనగా నవసాన మేర్పడగా ననగా సాయంకాలమునందు, దయోదయ సఙ్కుచత్కమలముకులక్రోడే; దయోదయ=కనికరము గల్గుటవలననో యనునట్లు, సఙ్కుచత్ = ముడుచుకునిపోవుచున్న యనగాఁ గనికరముచే వాడుబారుచు ముడుచుకొని పోవుచున్నదో యను నట్లున్న, కమల = పద్మములయొక్క, ముకుల=మొగ్గలయొక్క, క్రోడే=లోపలిప్రదేశమను, నీడే=గూడునందు, ప్రవేశం=ప్రవేశ మును, ఉపేయుషాం=పొందుచున్న అనగా రాత్రులందు, నచ్చటనే బంధింపఁబడినవియు కావుననే యచ్చట నుపవాసములనుఁ గావించిన, ఇహ = ఈ యుదయమున, భిన్నేషు=వికసించిన, అంభోరుహేషు= తామరపూలయందు, సమాయతాం=వచ్చుచున్న అనగా నిటు నటు తిరుగుచున్న, మధులిహాం=తుమ్మెదలకు, అధునా=ఇప్పుడు, సహ చరైః = చెలికాండ్రతో, మధుపారణాః, మధు = మకరందముచే, పారణాః=ఉపవాసము తర్వాతి భోజనములు, ఆలోక్యన్తే=చూడఁబడు చున్నవి.

సమాసములు :

గతచరదినస్య-పూర్వం గతం=గతచరం, గతచరం చ తత్ దినం చ=గతచరదినం, తస్య=గతచరదినస్య.

ఆయుర్భ్రంశే-ఆయుషః భ్రంశః=ఆయుర్భ్రంశః, తస్మిన్=ఆయు ర్భ్రంశే.

దయోదయసఙ్కుచత్కమలముకులక్రోడే- దయాయాః ఉదయః = దయోదయః, దయోదయేన సఙ్కుచన్తి = దయోదయసఙ్కుచన్తి, దయోదయసఙ్కుచన్తి చ తాని కమలాని చ=దయోదయసఙ్కుచత్క మలాని, దయోదయ సఙ్కుచత్కమలానాం ముకులాః=దయోదయ సఙ్కుచత్కమలముకులాః, దయోదయ సఙ్కుచత్కమలముకులానాం క్రోడః = దయోదయ సఙ్కుచత్కమలముకులక్రోడః, తస్మిన్= దయోదయసఙ్కుచత్కమల ముకులక్రోడే.

మధుపారణాః-మధునా పారణాః=మధుపారణాః.

భావము :

గడచిన దినమునకు జీవిత మంతమొందగా ననగా నాటిసాయంకాలము నందు దాని దుర్దశనుఁ జూచి కనికరముచేతనో యనునట్లు వెతఁ జెంది, రాత్రి, స్వభావముచే ముకుళించిన తామరమొగ్గల లోపలి ప్రదేశములనుఁ బ్రవే శించుచున్నవియు, రాత్రియందు వానియందే బంధింపఁబడినందువలననే యుప వాసము చేసినవో యనునట్లున్నవియునుఁ, బ్రభాతకాలమునందు వికసించిన తామరపూవులపై నిటునటు తిరుగుచున్న తుమ్మెదల కిప్పుడు వెలుపలనుండిన తమ చెలికాండ్రతో మకరందరసముచే ఉపవాస సమాప్తి కాలమందలి భోజనము లైన పారణలను జనులు గాంచిరి.

శ్లో. తిమిర విరహాత్ పాణ్డుాయన్తే దిశః కృశతారకాః
కమల హసితైః శ్యేనీ వోన్నీయతే సరసీ న కా,
శరణ మిలిత ధ్వాంతధ్వంసి ప్రభాఽఽదరధారణా
ద్గగనశిఖరం నీల త్యేకం నిజై రయశోభరైః. 31

ప.వి. తిమిరవిరహాత్-పాణ్డుాయన్తే-దిశః-కృశతారకాః-కమలహసితైః- శ్యేనీ- ఇవ-ఉన్నీయతే-సరసీ-న-కా-శరణమిలిత ధ్వాన్తధ్వంసి ప్రభాఽఽదర ధారణాత్-గగనశిఖరం- నీలతి- ఏకం-నిజైః-అయశోభరైః.

అర్థము: దిశః = తూర్పు మున్నగు దిక్కులు, తిమిరవిరహాత్ = చీకటితో చ్ఛేదముఁ బొందుటవలన, కృశతారకాః, కృశ = క్షీణించిన, తారకాః=నక్షత్రములుగలవై, పాణ్డుాయన్తే=పాణ్డువర్ణమునుఁ బొంది నవిగా నాచరించుచున్నవి. విరహముచే పాణ్డు వర్ణము గల్గును గదా. కా=ఏ, సరసీ = కొలను, కమలహసితైః= వికసిత కమలములనెడి నవ్వులచే లేదా కమలము యొక్క వికాసములనెడి నవ్వులచే, శ్యేనీ ఇవ=తెలుపువన్నె గలదానివలె, న ఉన్నయతే= చూడఁబడదు? అనగా తప్పక చూడఁబడునని యర్థము. కిన్తు=కాని, ఏకం=ఒక్కటియగు, గగన శిఖరం=ఆకాశముయొక్క పై భాగము అనగా నెత్తైన గగన మండలము, శరణమిలిత ధ్వాన్త ధ్వంసి ప్రభాఽఽదరధారణాత్; శరణ=

రక్షకుడుగా, మిలిత=లభించిన, ధ్వాన్త=చీకట్లను, ధ్వంసి=నాశము చేయు, ప్రభా=వెలుగులైన సూర్య కిరణములను, ఆదర=పట్టుదలతో, ధారణాత్=ధరించుటవలన ననగా సూర్యకిరణములకు తన యెద స్థానము నిచ్చుటవలన, నిజైః=తనవియగు, అయశోభరైః=అపకీర్తి భారములతో, నీలతి=నల్లగ నున్నది. శరణాగతులను రక్షింపనందు వలని యపకీర్తితో నల్లదైన దని యర్థము.

సమాసములు :

తిమిరవిరహాత్ - తిమిరాణాం విరహః = తిమిరవిరహః, తస్మాత్= తిమిరవిరహాత్.

పాణ్డూయన్తే- పాణ్డవ ఇవ ఆచరన్తి=పాణ్డూయన్తే.

కృశతారకాః- కృశాః తారకాః యాసాం తాః=కృశతారకాః

కమలహసితైః — కమలాన్యేవ హసితాని=కమలహసితాని, లేదా, కమలానాం హసితాని= కమలహసితాని, తైః= కమలహసితైః.

శరణమిలిత ధ్వాన్త ధ్వంసి ప్రభాఽదరదారణాత్ — శరణం మిలితాని=శరణమిలితాని, శరణమిలితాని చ తాని ధ్వాన్తాని చ= శరణమిలిత ధ్వాన్తాని, శరణమిలితధ్వాన్తానాం ధ్వంసిన్యః=శరణమిలిత ధ్వాన్త ధ్వంసిన్యః, శరణమిలిత ధ్వాన్తధ్వంసిన్యశ్చ తాః ప్రభాశ్చ= శరణమిలిత ధ్వాన్తధ్వంసిప్రభాః, శరణమిలిత ధ్వాన్త ధ్వంసి ప్రభాసు అదరః= శరణమిలిత ధ్వాన్తధ్వంసి ప్రభాదరః, శరణమిలిత ధ్వాన్త ధ్వంసి ప్రభాదరస్య ధారణం=శరణమిలితధ్వాన్త ధ్వంసి ప్రభాఽఽదర ధారణం, తస్మాత్=శరణమిలిత ధ్వాన్త ధ్వంసి ప్రభాదరధారణాత్।

గగనశిఖరం - గగనస్య శిఖరం = గగన శిఖరం

అయశోభరైః— అయశసాం భరాః= అయశోభరాః, తైః= అయ శోభరైః.

భావము :

తూర్పు మున్నగు దిక్కులు, చీకట్లు తొలగిపోవుట వలన క్షణములైన నక్షత్రములు గల్గి పాణ్డువర్ణములు గలవిగా నాచరించుచున్నవి. సరస్సులు

వికసిత కమలము లనెడి నవ్వులచే తెల్లఁబడి యున్నవి. అనగా ప్రియుడైన సూర్యుని సమాగమముఁ బొందుటవలన, నవ్వులచే వికసించిన ముఖములు గలవిగా నున్నవని యర్థము. కాని యెత్తైన యాకాశమణ్డలము, తన్ను శరణుఁ జొచ్చిన చీకట్లను నాశము గావించెడి సూర్యకిరణములయం దెక్కువ పట్టుదలనుఁ జూపుటవలన నపకీర్తులను బొందినదై వానిచే నల్లబారి యుండినది. ॥31॥

శ్లో. సరసిజఘనా న్యుద్యత్పక్షార్యమాణి హసన్తు న?
క్షతరుచిసుహృచ్చన్ద్రం తన్ద్రీ ముపైతు న కైరవమ్?
హిమగిరిదృషద్దాయాదశ్రీ ప్రతీతముదః స్మితం
కుముదవిపినస్యాధో పాథోరుహై ర్నిజనిద్రయా. 32

ప. వి. సరసిజఘనాని-ఉద్యత్పక్షార్యమాణి-హసన్తు-న-క్షతరుచిసుహృచ్చన్ద్రం-తన్ద్రీమ్-ఉపైతు-న-కైరవమ్-హిమగిరి దృషద్దాయాదశ్రీప్రతీతముదః-స్మితం-కుముదవిపినస్య-అధో-పాథోరుహైః-నిజనిద్రయా.

అర్థము : ఉద్యత్పక్షార్యమాణి; ఉద్యత్=ఉదయమునుఁ బొందుచున్న, పక్ష=సహాయుఁడైన, అర్యమాణి=సూర్యుని గల్గిన, సరసిజవనాని=కమల వనములు, న హసన్తు = వికసింపవా లేదా హాస్యముఁ జేయవా? చెలి కాంద్రయొక్క యభ్యుదయమందు నందఱును నవ్వుదురు గదా!, క్షతరుచిసుహృత్; క్షత=నశించిన, రుచి=కాన్తిగల్గిన, సుహృత్=మిత్రుఁడైన, చంద్రం = చంద్రుని గల్గిన, కైరవం = కలువ, తన్ద్రీం = కునుకుపాటువంటి మోడ్పును అనగా దుఃఖమును, న ఉపైతు=పొందదా? తప్పక పొందునని యర్థము, అధో=మఱియు, పాథోరుహైః=పద్మములతో, హిమగిరి దృషద్దాయాదశ్రీప్రతీతముదః; హిమగిరి=చలిమలయొక్క, దృషత్ = ఱాళ్లయొక్క, దాయాద = భాగమును హరించెడి, శ్రీ=కాంతిచే, ప్రతీతముదః, ప్రతీత=వెల్లడి యైన, ముదః=సంతోషముగల, కుముదవిపినస్య= కలువల యడవికి సంబంధించిన, నిజనిద్రయా=తమ నిద్రచే ననగా రాత్రియందు తాము ముడుచుకొని పోవుట యనెడి నిద్ర యిప్పుడు కలువల వనమునకు

బోవునను హేతువుచే, స్మితం=నవ్వు, వికాసము స్వీకరింపఁబడినదని యర్థము.

సమాసములు :

సరసిజవనాని - సరసి జాయన్త ఇతి = సరసిజాని, సరసిజానాం వనాని=సరసిజవనాని.

ఉద్యత్పక్షార్యమాణి-ఉద్యచ్చాసౌ పక్షశ్చ=ఉద్యత్పక్షః, ఉద్యత్పక్షః ఆర్యమా యేషాం తాని=ఉద్యత్పక్షార్యమాణి.

క్షతరుచి సుహృచ్చన్ద్రం - క్షతా రుచిః యస్య సః=క్షతరుచిః, క్షతరుచి శ్చాసౌ సుహృచ్చ=క్షతరుచిసుహృత్, క్షతరుచిసుహృత్ చంద్రః యస్య తత్=క్షతరుచి సుహృచ్చన్ద్రం.

హిమగిరిదృషద్దాయాదశ్రీప్రతీతముదః - హిమగిరేః దృషదః = హిమగిరిదృషదః, హిమగిరిదృషదాం దాయాదా = హిమగిరిదృషద్దాయాదా, హిమగిరిదృషద్దాయాదా చ సా శ్రీశ్చ = హిమగిరిదృషద్దాయాదశ్రీః, హిమగిరిదృషద్దాయాదశ్రియా ప్రతీతా ముత్ యస్య తత్ = హిమగిరిదృషద్దాయాదశ్రీప్రతీతముత్, తస్య = హిమగిరిదృషద్దాయాదశ్రీప్రతీతముదః.

కుముదవిపినస్య - కుముదానాం విపినం = కుముదవిపినం, తస్య= కుముదవిపినస్య.

పాథోరుహైః - పాథసి రోహన్తీతి=పాథోరుహాణి, తైః=పాథోరుహైః.

నిజనిద్రయా-నిజా చ సా నిద్రా చ=నిజనిద్రా, తయా=నిజనిద్రయా.

భావము :

ఉదయించు సూర్యుని సహాయముగాఁ గల్గిన కమలవనములు నవ్వవా? అనగా వికసింపవా? హాస్యము చేయవా? స్నేహితు లభ్యుదయముఁ బొందినప్పుడు వారి స్నేహితు లందఱును నానందముతో నవ్వుదురని యర్థము. ఇచ్చట మిత్రుఁడైన సూర్యుని యభ్యుదయముచే కమలవనములు హర్షముతో నవ్వగలవనియు, సూర్యకిరణములవలన వికసింపగలవనియు నర్థము. కాంతి

తుమ్మెదలసంఘము, మాధ్వీకం=కమలమకరందమును, ధయతు వా= త్రాగిన త్రాగుగాత, న ధయతు వా = త్రాగకపోయినచో త్రాగక పోవును గాత. రాత్రియందుఁ గడుపునిండ కలువల మకరన్దములనుఁ ద్రాగినందువలనఁ దృప్తినొందిన యతిథికి మఱల మకరన్దపానము లేనందువలన హాని యేమియును లేదు. తు=కాని, రథాఙ్గవిహఙ్గమాః= చక్రవాకపక్షులు, రాత్రీతర్షం=రాత్రియంతయు దాహబాధ ననుభవించి, యనగా ప్రియురాలివిరహముచే నేర్పడిన పిపాసలచే రాత్రినిఁ గడపి ఇహ =ఈ, నిజవధూవక్త్రామ్బుజే, నిజ = తనవైన, వధూ= ప్రియురాండ్రయొక్క, వక్త్రామ్బుజే = ముఖపద్మముల యందలి, అధునా=ఈ ప్రభాతమందలి, అధరనామకం = పెదవి యను పేరు గల్గిన, మధు=మకరన్దమును, లిహతే=ఆస్వాదించుచున్నవి. ప్రభాత కాలమున చక్రవాక దంపతులు కలియును గదా. భుజించిన వ్యక్తి మఱల భుజించుటకంటె, భుజింపనివాడు భుజించుట సముచితము గదా!

సమాసములు :

అభినవాగతః–అభినవ మాగతః= అభినవాగతః.

కుముదమకరన్దౌఘైః – కుముదానాం మకరన్దాః = కుముదమకరన్దాః, కుముదమకరన్దానా మోఘాః, కుముదమకరన్దౌఘాః, తైః = కుముద మకరన్దౌఘైః.

కుక్షిమ్భరిః-కుక్షిం బిభర్తీతి=కుక్షిమ్భరిః.

భ్రమరోత్కరః–భ్రమరాణా ముత్కరః=భ్రమరోత్కరః.

రాత్రీతర్షం–రాత్రిం వ్యాప్య తృషిత్వా=రాత్రీతర్షం.

రథాఙ్గ విహఙ్గమాః-రథాఙ్గా ఇతి విహఙ్గమాః=రథాఙ్గవిహఙ్గమాః.

నిజవధూవక్త్రామ్బుజే-నిజాశ్చ తాః వధ్వశ్చ=నిజవధ్వః, వక్త్రమేవ అమ్బుజం=వక్త్రామ్బుజం, నిజవధూనాం వక్త్రామ్బుజం=నిజవధూ వక్త్రామ్బుజం, తస్మిన్=నిజవధూవక్త్రామ్బుజే.

అధరనామకమ్ - అధర ఇతి నామ యస్య తత్=అధరనామకం, తత్= అధరనామకమ్.

తుమ్మెదలసంఘము, మాధ్వీకం=కమలమకరందమును, ధయతు వా=త్రాగిన త్రాగుగాత, న ధయతు వా = త్రాగకపోయినచో త్రాగక పోవును గాత. రాత్రియందుఁ గడుపునిండ కలువల మకరన్దములనుఁ ద్రాగినందువలనఁ దృప్తినొందిన యతిథికి మఱల మకరన్దపానము లేనందువలన హాని యేమియును లేదు. తు=కాని, రథాఙ్గవిహఙ్గమాః=చక్రవాకపక్షులు, రాత్రీతర్షం=రాత్రియంతయు దాహబాధ ననుభవించి, యనగా ప్రియురాలివిరహముచే నేర్పడిన పిపాసలచే రాత్రినిఁ గడపి ఇహ =ఈ, నిజవధూవక్త్రామ్బుజే, నిజ = తనవైన, వధూ=, ప్రియురాండ్రయొక్క, వక్త్రామ్బుజే = ముఖపద్మముల యందలి, అధునా=ఈ ప్రభాతమందలి, అధరనామకం = పెదవి యను పేరు గల్గిన, మధు=మకరన్దమును, లిహతే=ఆస్వాదించుచున్నవి. ప్రభాత కాలమున చక్రవాక దంపతులు కలియును గదా. భుజించిన వ్యక్తి మఱల భుజించుటకంటె, భుజింపనివాడు భుజించుట సముచితము గదా !

సమాసములు :

అభినవాగతః–అభినవ మాగతః=అభినవాగతః.

కుముదమకరన్దౌఘైః – కుముదానాం మకరన్దాః = కుముదమకరన్దాః, కుముదమకరన్దానా మోఘాః, కుముదమకరన్దౌఘాః, తైః = కుముద మకరన్దౌఘైః.

కుక్షిమ్భరిః-కుక్షిం బిభర్తీతి=కుక్షిమ్భరిః.

భ్రమరోత్కరః–భ్రమరాణా ముత్కరః=భ్రమరోత్కరః.

రాత్రీతర్షం–రాత్రిం వ్యాప్య తృషిత్వా=రాత్రీతర్షం.

రథాఙ్గ విహఙ్గమాః–రథాఙ్గా ఇతి విహఙ్గమాః=రథాఙ్గవిహఙ్గమాః.

నిజవధూవక్త్రామ్బుజే-నిజాశ్చ తాః వధ్వశ్చ=నిజవధ్వః, వక్త్రమేవ అమ్బుజం=వక్త్రామ్బుజం, నిజవధూనాం వక్త్రామ్బుజం=నిజవధూ వక్త్రామ్బుజం, తస్మిన్=నిజవధూవక్త్రామ్బుజే.

అధరనామకమ్-అధర ఇతి నామ యస్య తత్=అధరనామకం, తత్= అధరనామకమ్.

భావము :

తుమ్మెదల గుంపు రాత్రియందు కలువల మకరందవాహినులచేఁ బొట్ట నింపుకొనినవి. కాన నది కమల మకరందమునుఁ ద్రాగిననుఁ ద్రాగకపోయినను హాని లేదు. కాని చక్రవాక దంపతులు, రాత్రి యెంతయు నొండొరుల నెడ బాయుటచే, దాహతాపములకు గుఱియై యిప్పుడు తెల్లవారగనే ప్రియురాలి ముఖకమలమందలి పెదవి యగు మకరందమునుఁ బానము చేయుచున్నవి. ఇది సముచితమైనది. రాత్రియంతయు నెడబాటుచే నిరాహారములై సొక్కి సోలిన చక్రవాక దంపతులు భుజించుట యుక్తము. అవి యుదయకాలమందే తిరిగి కలుసుకొనుచున్నవి. కాన వాని భోజనమే వాంఛనీయమని యాశయము. ॥౩౩॥

శ్లో. జగతి మిథునే చక్రావేవ స్మరాగమపారగౌ
నవమివ మిథః సమ్భుఞ్జాతే వియుజ్య వియుజ్య యౌ
సతత మమృతాదేవాఽఽహారాత్ యదాప దరోచకం
తదమృతభుజాం భర్తా శమ్భు ర్విషం బుభుజే విభుః॥ 34

ప.వి. జగతి-మిథునే-చక్రౌ-ఏవ-స్మరాగమపారగౌ-నవమ్ - ఇవ-మిథః-సమ్భుఞ్జాతే-వియుజ్య-వియుజ్య-యౌ-సతతమ్- అమృతాత్-ఏవ - ఆహారాత్-యత్-ఆపత్-అరోచకం-తత్-అమృతభుజాం - భర్తా-శమ్భుః - విషం-బుభుజే-విభుః.

అర్థము : జగతి=ప్రపంచమునందు, మిథున=స్త్రీ పురుషుల దంపతులయందు, చక్రావేవ=చక్రవాకదంపతులే, స్మరాగమపారగౌ; స్మరాగమ=కామ శాస్త్రముయొక్క, పార=ఆవలిగట్టును, గౌ=పొందినవి. అనగా కామ శాస్త్ర పారంగతములు (ఏలయనగా), యౌ=ఏ దంపతులు, మిథః= ఒండొరులను, వియుజ్య వియుజ్య=విడచి, విడచి యనగా ప్రతి రాత్రియు నొండొరులను స్వేచ్ఛతోడనే వదిలి వదిలి, నవమివ=ప్రతి దినము క్రొత్తదో యనునట్లు, సమ్భుఞ్జాతే=సంభోగించుకొనుచున్నవి. అట్లు కానిచో ప్రతిదినము విడవక సంభోగించినందువలన విసుగు కలిగి యరోచకమను నరుచి యేర్పడును. యత్=ఏలయనగా, అమృత

భుజాం = అమృతమును ద్రాగెడి దేవతలకు, భర్తా = ప్రభువైన, విభుః = సమర్థుఁడైన, శమ్భుః = శివుడు, సతతం = ఎల్లప్పుడు, అమృతాత్ = అమృత మనెడి, ఆహారాత్ = ఆహారమువలన, అరోచకం = అరుచి యనెడి రోగమును, ఆపత్ = పొందెనో, తత్ = అందువలన, విషం విషమును, బుభుజే = తినెను. ప్రతిదినము తీపుగల పిండి వంటలను తినినచో నరుచి యేర్పడును. దానినిఁ బోగొట్టుకొనుటకై తీపునకు విపరీతములైన కారము, చేదుగల్గిన పదార్థములను భక్షించుట లోక ప్రసిద్ధము.

సమాసములు :

స్మరాగమపారగౌ-స్మరస్య ఆగమః = స్మరాగమః, స్మరాగమస్య పారం గచ్ఛత ఇతి = స్మరాగమ పారగౌ.

అమృతభుజాం-అమృతం భుఞ్జత ఇతి = అమృతభుజః, తేషా మమృతభుజామ్.

భావము :

మూడు లోకములయందునుఁ బరిశీలించినచో చక్రవాకపక్షుల దంపతులే కామశాస్త్ర పారంగతులు. ఏలయనగా, నవి ప్రతిదినము రాత్రులయందు నొండొరులను వీడి, వీడి పగలు కలియుచున్నవి. అందువలన వాని కలయిక ప్రతి దినము క్రొత్తఁదనమునుఁ గల్గియుండును. అందువలన వానికి తమ సంగమము నందు ఆరోచకము లేదు. అమృతమునుఁ బానముచేయు దేవతలకుఁ బ్రభువైన శివుడు, ఎల్లప్పుడును తాను పానము చేయునట్టి యమృతమువలన విసుగుఁజెందిన వాడై యరోచకమను రోగమునకు గుఱియాయెను. అందువలన నాయరోచకమునుఁ దొలగించుకొనుటకై విషమునుఁ బానము గావించెను. లోకమునఁ దీపు గల్గిన పిండివంటలనుఁ దినెడివారలు దానివలనఁ గల్గెడి యరుచినిఁ దొలగించుకొనుటకై దానికి విపరీతములైన కారము, చేదు మున్నగు రసములుగల పదార్థమునుఁ దినుట ప్రసిద్ధము గదా! ॥84॥

శ్లో. విశతి యువతిత్యాగే రాత్రీముచం మిహికారుచం
దినమణిమణిం తాపే చిత్తాన్నిజాచ్చ యియాసతి,
విరహతరలం జిహ్వే బహ్వోహ్వాయ న్త్యతివిహ్వలా
మిహ సహచరీం నామగ్రాహం రథాఙ్గవిహఙ్గమాః. 35

ప. వి. విశతి-యువతిత్యాగే-రాత్రీముచం-మిహికారుచం-దినమణిమణిం-తాపే-చిత్తాత్-నిజాత్- చ-యియాసతి- విరహతరలజిహ్వా-బహు-ఆహ్వాయ న్తి-అతివిహ్వలామ్-ఇహ-సహచరీం-నామగ్రాహం-రథాఙ్గవిహఙ్గమాః.

అర్థము. ఇహ=ఈ యుదయకాలమందు, రథాఙ్గవిహఙ్గమాః=పురుష చక్రవాకములు, యువతిత్యాగే=తమ తరుణియగు ప్రియురాలియొక్క, త్యాగే=వియోగమునందు, రాత్రీముచం=ఇప్పుడే రాత్రియను భార్యను విడుచుచున్న, మిహికారుచం = మంచుయొక్క కాంతివంటి కాంతి యనగా విరహమువలని తెల్లని కాంతిగల్గిన చంద్రుని, విశతి సతి=ప్రవేశింపఁగనే, తాపే=వేడిమి, విరహమువలన గల్గిన చిత్తసంతాపము, నిజాత్=చక్రవాకమునకు సంబంధించిన, చిత్తాచ్చ = మనస్సునుండియు, దినమణి మణిం=సూర్యకాంతమణిని, యియాసతి సతి=ప్రవేశింపఁగోరుచుండగా, విరహతరలజిహ్వా, విరహ = వియోగముచే, తరల = చంచలమైన, జిహ్వాః=నాలుకలుగలవై, అతివిహ్వలాం=చాలాకాలము కానరానందువలన మిక్కిలి దుఃఖించిన, సహచరీం = ప్రియురాలగు చక్రవాకిని, నామగ్రాహం=పేరును గ్రహించి, బహు=పలుమారులు, ఆహ్వాయ న్తి=పిలుచుచున్నవి. సూర్యుడుదయించెను, శీఘ్రముగా లెమ్మని చెప్పుచున్నవని యర్థము.

భావము :

ఈ యుదయకాలమందు చక్రవాకపక్షులు అనగా మగచక్రవాకములు రాత్రియందలి వియోగబాధచే, చంచలములగు నాలుకలుగలవై చాలకాలము కానరానందువలన మిక్కిలి దుఃఖించుచున్న ప్రియురాలినిఁ బేరెత్తి పిలుచుచు, ''సూర్యు డుదయించెను. శీఘ్రముగా మేల్కొని లెమ్మని'' చెప్పుచున్నవి. ఆ

సమయమునందే యాచక్రవాకముకు, తమప్రియురాలితోటి వియోగము, రాత్రి యనెడి భార్యను విడచుచున్న చంద్రునిఁ బ్రవేశించుచున్నది. ఆ చంద్రుఁడు మంచువంటి కాంతిగల్గి తనప్రియురాలగు రాత్రివలని విరహముచే నేర్పడిన పాండువర్ణమును ధరించినట్లు కానవచ్చుచున్నాడు. రాత్రి, చంద్రునికిఁ బ్రియురాలని ప్రసిద్ధి. ఇఁక నాచక్రవాకముల విరహమువలని వేడిమి, తమ మనస్సుం నుండి తొలగి సూర్యకాంతమణినిఁ బ్రవేశింపఁగోరుచున్నది. సూర్యకాంతమణులు పగలు సూర్యకిరణసంపర్కముచే జ్వలించుట ప్రసిద్ధమైనది. చక్రవాకపక్షులు రాత్రియం దెడఁబాపు పొందుట ప్రసిద్ధి. సూర్యు డస్తమింపగనే యవి యొండొంటితోఁ గలియఁజాలవు. మఱల సూర్యు డుదయింపగనే యవి యొండొంటితోఁ గలియుచుండును. కాన నిక్కడ సూర్యు డుదయింపఁగనే రాత్రి యెడఁబాసిన చక్రవాకములు కలిసినవి. వానికి రాత్రియందలి వియోగము చంద్రునిఁ బ్రవేశించినది. ఏలయనగా, నత డస్తమించుటవలన నతనికి ప్రియురాలగు రాత్రితో నెడఁబాపు గల్గినది. అతనిని తెల్లనిమంచు కమ్ముటవలన నాయెడఁబాపువలని తెల్లఁదనముగూడ నతని కంటినట్లు భావింపఁబడినది. ఇక నాచక్రవాకములకు రాత్రి యేర్పడిన విరహాగ్నిజ్వాలలు, పగలు సూర్యకాంతిచే మండుచున్న సూర్యకాంతమణులనుఁ బ్రవేశించినవనియు నాశయము. ॥౩౫॥

శ్లో. స్వముకులమయై ర్నేత్రై రన్ధంభవిష్ణుతయా జనః
కిము కుముదినీం దుర్వ్యాచష్టే రవే రనవేక్షికామ్,
లిఖితపతితా రాజ్ఞో దారాః కవిప్రతిభాసు యే
శృణుత శృణుతాఽసూర్యమ్పశ్యా న సా కిల భావినీ. 36

ప. వి. స్వముకులమయైః-నేత్రైః-అన్ధమ్భవిష్ణుతయా-జనః-కిమ్-ఉ-కుముదినీం-దుర్వ్యాచష్టే- రవేః - అనవేక్షికాం - లిఖితపతితా - రాజ్ఞః-దారాః - కవిప్రతిభాసు - యే-శృణుత-శృణుత-అసూర్యమ్పశ్యా-న-సా-కిల-భావినీ.

అర్థము : జనః = లోకము, స్వముకులమయైః, స్వ = తనయొక్క, ముకులమయైః = మొగ్గల రూపముననున్న యనగా ముడుచుకొనిపోయిన, నేత్రైః = కన్నులతో, అన్ధంభవిష్ణుతయా = గ్రుడ్డితనమునుఁ బొందిన

దగుటచే, రవేః=సూర్యుని, అనవేక్షికాం=చూడనట్టి, కుముదినీం= కలువతీగెను అనగా నొకరాజ భార్యను, కిము=ఏమని, దుర్వ్యాచష్టే= నిందించును? కలువ జగములను పవిత్రపఱచునట్టి సూర్యునిఁ జూడదు, ఆశ్చర్యము. ఇది మిక్కిలి యనుచితము. అని యీ విధముగ నూరక యపవాదము నేర్పఱచుచున్నది. కవిప్రతిభాసు, కవి= కవులయొక్క, ప్రతిభాసు=ప్రజ్ఞలయందు ననగా వారి ప్రతిభచే నుల్లసిల్లు కావ్యముల యందు, యే=ఏకుముదిని యను పేరుతో ప్రసిద్ధినొందిన, రాజ్ఞః=రాజు యొక్కయు, చంద్రునియొక్కయు, దారాః=భార్యలు, లిఖితపఠితాః- లిఖిత=కవులచే లిపిరూపముగా చేయఁబడినవారై, పఠితాః=పాఠకులచేఁ జదువఁబడిరో కవులు ఎవతెను రాజభార్య యని చెప్పుదురో వారి శిష్యులును నట్లే తెలిసికొనుచున్నారని యర్థము. సా=ఆ రాజభార్యగా వర్ణింపఁబడిన కుముదిని, అసూర్యమ్పశ్యా=సూర్యునిఁ జూడనిదిగా, న భావినీ కిల= కాఁబోదు గదా, శృణుత శృణుత=(ఓ దుర్వాదము చేయు జనులారా!) వినుఁడు, వినుఁడు, రాజభార్యలు రాజనీతి ననుసరించి యసూర్యం పశ్యలై యుండుట యుక్తమైనచో నప్పుడు చంద్రునకు 'రాజ' నెడి పేరుండుటవలన చంద్రుని దర్శించినంత మాత్రముననే వికసించెడి స్వభావము గల్గిన కలువను చంద్రపత్నిగాఁ గవులు చెప్పుటవలన కలువ గూడ రాజభార్య యనియే సిద్ధించుచున్నది. కాన- రాజభార్య యగుట వలన నామె సూర్యునిఁ జూడక యుండుట యుక్తమేకాన, సూర్యునిఁ జూడకపోవుటవలన జనులు చేసెడి నిందయు నసంబద్ధమగుచున్నది. కాని వాస్తవ స్థితిలో ''అసూర్యమ్పశ్యత్వ'' మనగా సూర్యునిఁ జూడక యుండుట గాదు. మఱేమనగా, పరపురుషునిఁ జూడక యుండుట. కాన సూర్యదర్శన నిషేధము తాత్పర్య విషయము గాదు.

సమాసములు :

స్వముకులమయైః - స్వస్య ముకులాః=స్వముకులాః, స్వముకులానాం రూపాణి=స్వముకులమయాని, తైః=స్వముకులమయైః.

అన్ధంభవిష్ణుతయా - అనన్ధాః అన్ధాః భూతాః = అన్ధంభవిష్ణుః, అన్ధం భవిష్ణోః భావః=అన్ధంభవిష్ణుతా, తయా=అన్ధంభవిష్ణుతయా.

అనవేక్షికాం - న అవేక్షికా=అనవేక్షికా, తాం=అనవేక్షికాం.

లిఖితపఠితాః - లిఖితాశ్చ తే పఠితాశ్చ=లిఖితపఠితాః.

కవిప్రతిభాసు - కవీనాం ప్రతిభాః = కవిప్రతిభాః, తాసు = కవి ప్రతిభాసు.

అసూర్యమ్పశ్యా - సూర్యం పశ్యతీతి=సూర్యమ్పశ్యా, న సూర్యం పశ్యా=అసూర్యమ్పశ్యా.

భావము :

జనము, కలువ పగటియందు తన పూవులనెడి కన్నులు ముడుచుకొనుటచే గుడ్డితనమునుఁ బొంది సూర్యునిఁ జూడక పాపము నొడిగట్టుకొనుచున్నదని, యాకలువను నిందించుచున్నది. ఏలయనగా-

''లోకేఽస్మిన్ మంగలాన్యష్టౌ బ్రాహ్మణో గౌ ర్హుతాశనః
హిరణ్యం సర్పి రాదిత్య ఆపో రాజా తథాష్టమః,
ఏతాని సతతం పశ్యే న్నమస్యే దర్చయేత్తు యః
ప్రదక్షిణఞ్చ కుర్వీత తస్య చాఽఽయు ర్న హీయతే'' అని.

బ్రాహ్మణుడు-గోవు-అగ్ని-బంగారు-నేయి-సూర్యుడు - ఉదకము - రాజు - అని యెనిమిది మంగలపదార్థములు. వీని నెవ్వ డెల్లప్పుడు దర్శించునో, నమస్కరించునో లేదా పూజించునో లేదా ప్రదక్షిణము గావించునో అతని కాయుస్సు వర్థిల్లునని ధర్మశాస్త్ర వచనము ననుసరించి సూర్యదర్శనము గూడ విధింపఁబడియున్నది గాన దాని నాచరింపకపోయినచో కలువ నింద్యమగుచున్నది. కాని కవిప్రతిభచే నుల్లసితములగు కావ్యములయందు కుముదిని యనుపేరఁ బ్రసిద్ధమైన రాజభార్య యనగా నృపుని భార్య, చంద్రుని భార్య గలదో యామె వాస్తవస్థితిలో రాజభార్యయే యగుటవలన-అసూర్యంపశ్యయే కావలయును గాన నా రాజభార్యయగు కుముదిని యనగా కలువ, సూర్యునిఁ జూడకపోవుట దోషము గాదు. ''రాజ'' శబ్దమునకు నృపుడనియు, చంద్రుడనియు నర్థము లుండుటవలన, కలువ చంద్రు డుదయించునపుడు వికసించుట వలన నా చంద్రునికిఁ బ్రియురాలై రాజభార్యయై తక్కిన రాజపత్ను లెట్లు అసూర్యంపశ్యలుగ నున్నారో యట్లే యీామెయు, పగటిపూట సూర్యకిరణములచే తన పూవు లనెడి కన్నులు

ముడుచుకొనిపోవుటవలన నసూర్యమ్పశ్య యైనది. కాన నామె సూర్యదర్శనమునుఁ జేయకపోవుట దోషముగాదని యర్థము. ప్రజలు తమ నేత్రములు ముడుచుకొని పోవుటవలన నంధులై కలువపై నిట్టి యపవాదమును వేయుచున్నారనియు నర్థము.

వాస్తవ స్థితిలో 'అసూర్యమ్పశ్య' యనగా సూర్యునిఁ జూడకపోవునది గాదు. మఱేమనగా, క్షైముతిక న్యాయము ననుసరించి సూర్యునే చూడనపుడు మఱియొకరినిఁ జూచుట కవకాశమే లేదు కావున పరపురుషదర్శనము చేయనిది యని యర్థము. కాన కలువపూవు విషయమునందును నదియే తాత్పర్యము కాన దానికి సూర్యదర్శనాభావము దోషముగాదు. ఆ యర్థమునందే 'ఖశ్' ప్రత్యయము విహితము మఱియు కౌశికయందు గూడ "గుప్తిపరం చైతత్" యని చెప్పఁబడినది. ॥36॥

శ్లో. చులుకితతమస్సింధో ర్భృఙ్గైః కరాదివ శుభ్యతే
నభసి బిసినీబంధో రన్ధ్రిచ్యుతై రుదబిందుభిః,
శతదలమధుస్రోతః కచ్ఛద్వయీ పరిరమ్భణా
దనుపద మదః పఙ్కాశఙ్కా మమీ మమ తన్వతే. 37

ప. వి. చులుకితతమస్సింధోః-భృఙ్గైః-కరాత్-ఇవ-శుభ్యతే-నభసి-బిసినీబంధోః-రన్ధ్రిచ్యుతైః-ఉదబిందుభిః - శతదలమధుస్రోతః కచ్ఛద్వయీపరిరమ్భణాత్-అనుపదమ్-అదః-పఙ్కాశఙ్కాం-అమీ-మమ-తన్వతే.

అర్థము: నభసి = ఆకాశమునందు, భృఙ్గైః = ఎగురుచున్న తుమ్మెదలచే, చులుకితతమస్సింధోః- చులుకిత = పానముచేయుటకై యరచేతఁ బట్టుకొనఁబడిన, తమస్సింధోః = చీకటి యనెడి కడలి గల్గిన, బిసినీబంధోః- బిసినీ=పద్మములకు, బంధోః=చుట్టమైన సూర్యునియొక్క, కరాత్=కిరణము నుండి (హస్తమునుండి), రంధ్రచ్యుతైః- రంధ్ర= వ్రేళ్ళ సందులనుండి, చ్యుతైః=జారినటువంటి, ఉదబిందుభిరివ=నీటి బొట్టులో యనునట్లు, శుభ్యతే= తెలియఁబడుట (సంభవించుచున్నది)

(తుమ్మెదలు చీకటితో సమానమగు రంగును(గల్గియుండుటవలనను, తుమ్మెదలు నల్లని వన్నెగల్గిన పెద్దవగు నీటిబిందువులవలె నుండుట వలనను నిట్లు చెప్ప(బడినది), కిఞ్చ=మరియు, అమీ=ఈ తుమ్మెదలు, అనుపదం=ప్రతిక్షణమంతును, (పోల్చ(బడిన ప్రకారము(దెలియ(బడిన వెంటనే) శతదల మధుస్రోతః కచ్ఛద్వయీ పరిరమ్భణాత్- శతదం= పద్మములయొక్క, మధు=మకరందములయొక్క, స్రోతః=ప్రవాహ ములవలని, కచ్ఛద్వయీ=తేమనేలలను రెంటిని, పరిరమ్భణాత్= తాకుటవలన ననగా మకరంద ప్రవాహము రెండు వైపుల ప్రవహించుట వలన, అదః పఙ్కాశఙ్కాం- అదః=ఈ మకరన్ద ప్రవాహముయొక్క, పఙ్కాశఙ్కాం=అడుసనెడి భ్రమను, మమ=స్తుతిపాఠకు(డనైన నాకు, తన్వతే=కలిగించుచున్నది.

సమాసములు :

చులుకిత తమస్సింధోః- తమ ఏవ సింధుః=తమస్సింధుః; చులుకితః తమస్సింధుః యేన సః=చులుకిత తమస్సింధుః, తస్య=చులుకిత తమస్సింధోః.
బిసినీబంధోః - బిస మాసా మస్తీతి=బిసిన్యః, బిసినీనాం బంధుః= బిసినీబంధుః, తస్య=బిసినీబంధోః.
రంధ్రచ్యుతైః-రంధ్రేభ్యః చ్యుతాః = రంధ్రచ్యుతాః, తైః = రన్ధ్ర చ్యుతైః.
ఉదబిందుభిః- ఉదకానాం బిందవః=ఉదబిందవః, తైః=ఉదబిందుభిః.
శతదలమధుస్రోతః కచ్ఛద్వయీ పరిరమ్భణాత్ - శతం దలాని యస్య తత్=శతదలం, శతదలస్య మధూని=శతదలమధూని, శతదల మధూనాం స్రోతాంసి=శతదల మధుస్రోతాంసి, శతదల మధు స్రోత సాం కచ్ఛౌ=శతదల మధుస్రోతః కచ్ఛౌ, శదదల మధుస్రోతఃకచ్ఛయోః ద్వయీ=శతదలమధు స్రోతఃకచ్ఛద్వయీ, శతదల మధుస్రోతః కచ్ఛ ద్వయ్యాః పరిరమ్భణం = శతలమధుస్రోతః కచ్ఛద్వయీ పరిరమ్భణం, తస్మాత్=శతదలమధుస్రోతః కచ్ఛద్వయీ పరిరమ్భణాత్.
అనుపదమ్ -పదే పదే=అనుపదమ్.

అదఃపఙ్కాశఙ్కాం- అముష్య పఙ్కః=అదఃపఙ్కః, అదః పఙ్కస్య ఆశఙ్కా=అదఃపఙ్కాశఙ్కా, తాం=అదఃపఙ్కాశఙ్కామ్.

భావము :

ఉదయకాలమందు నాకసమునం దెగురుచున్న తుమ్మెదలు, సూర్యుఁడు తన కిరణము లనెడి యరచేయిచేతఁ జీకటి యనెడి సముద్రమునుఁ బానము చేయగా నాతని వ్రేళ్ళ సందులనుండి జారిపడిన నీటి బొట్టులగాఁ భావింపఁబడినవి. (తుమ్మెదలును చీకట్లు సమానమగు వన్నెనుఁ గల్గియుండుట వలనను తుమ్మెదలు నల్లని నీటి బిందువులవలె నుండుటవలనను నిట్టిభావన యేర్పడినది) మఱియు నీ తుమ్మెద లీ విధముగాఁ దెలియఁబడిన పిదప, పద్మమకరన్ద ప్రవాహముల కిఱుగెడలనుఁ గూర్చుండుట వలన నవి యీ మకరంద ప్రవాహము వలన గల్గిన యడుసనెడి భ్రమను స్తుతి పాఠకుడనగు నాకుఁ గల్గించుచున్నది.॥37॥

శ్లో॥ ఘుసృణసుమనః శ్రేణి శ్రీణా మనాదరిభిః సరః
పరిసరచరై ర్భాసాం పత్యుః కుమారతరైః కరైః,
అజని జలజామోదానందోత్పతిష్ణు మధువ్రతా
వలిశబలనా ద్గుఞ్జా పుఞ్జశ్రియం గృహయాలుభిః. ॥38॥

ప. వి. ఘుసృణసుమనఃశ్రేణీశ్రీణాం- అనాదరిభిః- సరఃపరిసరచరైః-భాసాం- పత్యుః – కుమారతరైః- కరైః- అజని - జలజామోదానందోత్పతిష్ణు మధువ్రతావలి శబలనాత్-గుఞ్జాపుఞ్జశ్రియం- గృహయాలుభిః.

అర్థము: ఘుసృణ సుమనః శ్రేణి శ్రీణాం; ఘుసృణసుమనః=కుఙ్కుమపూల యొక్క, శ్రేణి=వరుసలయొక్క, శ్రీణాం=శోభలను, అనాదరిభిః= తిరస్కరించుచున్న అనగా కుఙ్కుమపూలవన్నె కంటెను నధికమైన యెఱ్ఱఁదనము గల్గినవియు, సరఃపరిసరచరైః; సరఃపరిసర = కొలని చుట్టు ప్రక్కల, చరైః=సంచరించుచున్న, కుమారతరైః = అప్పుడే యుదయించుటవలన మిక్కిలి లేతదఁనము గల్గిన, భాసాం పత్యుః= కాంతులకు ప్రభువైన సూర్యునియొక్క, కరైః=కిరణములచే, జలజా

మోదా నన్దోత్పతిష్ణు మధు వ్రతావలి శబలనాత్; జలజ = పద్మముల యొక్క, ఆమోద=సువాసనచే నేర్పడిన, ఆనంద=సంతోషమువలన, ఉత్పతిష్ణు=పైకెగురునట్టి, మధువ్రతావలి = తుమ్మెదల బారువలన, శబలనాత్ = చిత్రవర్ణముఁ బొందించుటవలన, గుఞ్జాపుఞ్జశ్రియం; గుఞ్జా=గురువిందలయొక్క, పుఞ్జ=రాశియొక్క, శ్రియం=శోభను, గ్రహయాలుభిః=గ్రహించునవిగా, అజని=ఏర్పడుట (యైనది). నల్లని తుమ్మెదలతోఁ గలసిన యెఱ్ఱని బాల సూర్యుని కిరణము లట్లు శోభించిన వని యర్థము. గురువిందలు పైన నల్లగను దిగువ యెఱ్ఱగను నుండుట వలనఁ బైన తిరుగు నల్లని తుమ్మెదల సంసర్గముచే దిగువనున్న యెఱ్ఱని బాల సూర్యకిరణములు గురువిందల పోలికనుఁ బొందినవని యర్థము.

సమాసములు :

ఘుసృణసుమనః శ్రేణిశ్రీణాం- ఘుసృణస్య సుమనాంసి=ఘుసృణ సుమనాంసి, ఘుసృణసుమనసాం శ్రేణయః, = ఘుసృణ సుమనః శ్రేణయః, ఘుసృణ సుమనః శ్రేణీనాం శ్రియః = ఘుసృణ సుమనః శ్రేణిశ్రియః, తాసాం=ఘుసృణసుమనఃశ్రేణిశ్రీణామ్.

అనాదరిభిః- న ఆదరః=అనాదరః, అనాదరః ఏషా మస్తీతి=అనాదరిణః, తైః =అనాదరిభిః.

సరఃపరిసరచరైః- సరసః పరిచరాః=సరఃపరిచరాః, సరః పరిసరేషు చర న్తీతి=సరఃపరిసరచరాః, తైః=సరఃపరిసరచరైః.

కుమారతరైః- అత్యంతం కుమారాః,కుమారతరాః, తైః =కుమారతరైః.

జలజామోదానన్దోత్పతిష్ణు మధువ్రతావలి శబలనాత్ - జలజానా మామోదః=జలజామోదః, జలజామోదాత్ ఆనన్దః=జలజామోదానన్దః, జలజామోదానన్దేన ఉత్పతితుం శీల మేషా మస్తీతి = జలజామోదానన్దో త్పతిష్ణవః, జలజామోదానన్దోత్పతిష్ణవశ్చ తే మధువ్రతాశ్చ = జలజా మోదానన్దోత్పతిష్ణు మధువ్రతాః, జలజా మోదానన్దోత్పతిష్ణు మధువ్రతానా మావలిః = జలజామోదానందోత్పతిష్ణుమధువ్రతావలిః, జలజామోదా నన్దోత్పతిష్ణు మధువ్రతావల్యా శబలనం = జలజామోదానన్దోత్పతిష్ణు

మధువ్రతావలి శబలనం, తస్మాత్=జలజామోదానన్దోత్పతిష్ణు మధువ్రతావలి శబలనాత్.

గుఞ్జాపుఞ్జశ్రియం - గుఞ్జానాం పుంజః = గుఞ్జాపుఞ్జః, గుఞ్జాపుఞ్జస్య శ్రీః=గుఞ్జాపుఞ్జశ్రీః, తాం=గుఞ్జాపుఞ్జశ్రియం.

భావము :

కుంకుమపూవుకంటెను నెఱ్ఱని బాలసూర్యుని కిరణము లచ్చటి తామర కొలని పరిసరములలోఁ బడుచుండగా నా కిరణముల మధ్య నల్లని తుమ్మెదలు, పద్మ గంధముల పరిమళముల వలని యానందముతోఁ బైకెగురు చుండినవి. బాల సూర్యుని కిరణము లరుణ వర్ణములుగను, తుమ్మెదలు నీలవర్ణములుగను నుండుటవలన నవి రెండును కలియుట వలన పైన నలుపు వన్నెయు నడుగున నెఱుపు వన్నెయు గల్గిన గురువిందల రాశియొక్క శోభ గలవిగా నుండినవి. ॥38॥

శ్లో. రచయతి రుచిః శోణీ మేతాం కుమారితరా రవేః
యదలిపటలీ నీలీకర్తుం వ్యవస్యతి పాతుకా
అజని సరసీ కల్మాషీ తద్ధ్రువం ధవలస్ఫుట
త్కమల కలికాషణ్డైః పాణ్డూకృతోదర మణ్డలా. 39

ప. వి. రచయతి-రుచిః-శోణీమ్-ఏతామ్ - కుమారితరా-రవేః-యత్-అలిపటలీ-నీలీకర్తుం-వ్యవస్యతి-పాతుకా-అజని-సరసీ-కల్మాషీ- తత్ - ధ్రువం - ధవలస్ఫుటత్కమలకలికాషణ్డైః - పాణ్డూకృతోదరమణ్డలా.

అర్థము: యత్=ఎందువలన, కుమారితరా = మిక్కిలి లేతదైన, రవేః = సూర్యునియొక్క, రుచిః=కాన్తి, ఏతాం=ఈ, సరసీం=కొలనును, శోణీం=ఎఱ్ఱని వన్నెగలదానినిగా, రచయతి=చేయుచున్నదో, తథా= అట్లే, పాతుకా = సరస్సునకుఁ బైన పడనున్న, అలిపటలీ; అలి = తుమ్మెదల యొక్క, పటలీ = సమూహములు, నీలీకర్తుం = తమ

కాంతిచే సరస్సును నీలి వర్ణముగల దానినిగా జేయుటకు, వ్యవస్యతి = ప్రయత్నించుచున్నదో, తత్ = అందువలన, సరసీ = కొలను, ధవల స్ఫుటత్కమల కలికాషణ్డైః; ధవల = తెల్లని, స్ఫుటత్ = వికసించిన, కమలకలికా = తామర మొగ్గల యొక్క, షణ్డైః = సమూహములచే, పాణ్డూకృతోదరమణ్డలా, పాణ్డూకృత = తెల్లఁబరుచఁబడిన, ఉదర మణ్డలా = మధ్యభాగములను గల్గినదై, కల్మాషీ = వివిధ వర్ణములు గల దిగా, అజని = ఏర్పడినది.

సమాసములు :

కుమారితరా-అతిశయేన కుమారీ, కుమారితరా.

అలిపటలీ-అలీనాం పటలీ = అలిపటలీ.

నీలీకర్తుం-అనీలాం నీలాం సమ్పద్యమానాం కర్తుం = నీలీకర్తుం.

ధవలస్ఫుటత్కమల కలికాషణ్డైః-స్ఫుటన్తి చ తాని కమలాని = స్ఫుటత్కమలాని, ధవలాని చ తాని స్ఫుటత్కమలాని = ధవలస్ఫుటత్కమలాని, ధవలస్ఫుటత్కమలానాం కలికాః = ధవలస్ఫుటత్కమల కలికాః, ధవలస్ఫుటత్కమల కలికానాం షణ్డాః = ధవలస్ఫుటత్కమల కలికాషణ్డా, తైః = ధవళస్ఫుటత్కమలకలికాషణ్డైః.

పాణ్డూకృతోదరమణ్డలా-అపాణ్డు, పాణ్డు సమ్పద్యమానం కృతం = పాణ్డూకృతం, ఉదరస్య మణ్డలం = ఉదరమణ్డలం, పాణ్డూకృత ముదర మణ్డలం యస్యాః సా = పాణ్డూకృతోదరమణ్డలా.

భావము :

బాల సూర్యునిచే లేత యెండవలన కొలనును నెఱ్ఱబాఱునట్లును, తుమ్మెదల బారు తమ నల్లకాంతిచే కొలనును నల్లబారునట్లును, వికసించిన తెల్లదామర పూవులు కొలని మధ్యభాగమునుఁ దెల్లఁబడునట్లునుఁ జేయుటవలన నీ వివిధ కాంతులచే నా కొలను చిత్రవర్ణము గలదిగా నేర్పడినది. ॥89॥

శ్లో. కమలకుశలాధానే భానో రహో పురుషవ్రతం
యదుపకురుతే నేత్రాణి శ్రీగృహత్వ వివక్షుభిః
కవిభి రుపమాదానా దమ్భోజతాం గమితా న్యసా
వపి యదతథాభావా న్ముఞ్చ త్యులూకవిలోచనే. 40

ప. వి. కమలకుశలాధానే-భానోః-అహో - పురుషవ్రతం-యత్ - ఉపకురుతే - నేత్రాణి-శ్రీగృహత్వవివక్షుభిః-కవిభిః - ఉపమాదానాత్-అమ్భోజతాం-గమితాని-అసౌ-అపి-యత్-అతథాభావాత్-ముఞ్చతి - ఉలూకవిలోచనే.

అర్థము: కమలకుశలాధానే, కమల = పద్మములకు, కుశల = క్షేమమును, ఆధానే=కల్పించుటయందు, అనగా వికాసమును గల్పించుటయందు, భానోః= సూర్యునియొక్క, పురుషవ్రతం = పురుషాభిమానము గల వాని యొక్క, వ్రతం=నియమము అనగా దృఢ నిశ్చయము, అనగా పౌరుషము, అహో = ఆశ్చర్యకరము, లేదా- అహోపురుష=పురుషాభిమానము గల్గిన వానియొక్క, వ్రతం = వ్రతము, అనగా దృఢ నియమము, యత్=ఎందువలన, అసౌ= ఈ సూర్యుడు, శ్రీగృహత్వం = శోభకు నెలవగుటను, నేత్రములయొక్క సౌందర్యమును వర్ణించుటయందు నుపమానమై యుండుటను, వివక్షుభిః = చెప్పగోరుచున్న, కవిభిః = కవులచే, ఉపమాదానాత్, ఉపమా = నేత్రములకు సాదృశ్యము గలదిగా వర్ణించినంత మాత్రము వలన, అంభోజతాం = తామరపూవుగా నుండుటను, గమితాని=పొందింపఁబడిన, నేత్రాణ్యపి= కన్నులనుగూడ అనగా, సౌందర్యాతిశయమును బ్రకటించుటకై పద్మములతో సమానములుగా వర్ణింపఁబడిన జనుల నేత్రములనుగూడ, ఉపకురుతే = వికసింపఁ జేయుటచే నుపకరించుచున్నాడు. వెలుగుతోఁ గూడినపుడే జనుల నేత్రములు విషయములనుఁ జూడఁగలవు. సూర్యోదయమునందు సమస్త ప్రాణులును నిద్రను వదలి కనులనుఁ దెఱచుటవలన సూర్యుడు కమలములతోఁ బోల్చబడిన కన్నులకు క్షేమమునుఁ గల్పించుచున్నాడు. ప్రకృతములైన పద్మములకు వికాసమునుఁ గల్పించి క్షేమమును సమకూర్చుచున్నాడు. యదపి=ఏ కారణము వలనను, అతథా

భావాత్ = ఉపమానమునకు సంబంధించిన కమలత్వము లేకపోవుటవలన, ఉలూకవిలోచనే; ఉలూక = గుడ్లగూబయొక్క, విలోచనే = నేత్రములను ననగా గుండ్రములును చిన్నవియునగు నేత్రములను, ముఞ్చతి = వదలుచున్నది, కాని వికసింపఁజేయుటచే నుపకరించుట లేదు. సూర్యకిరణములను సహింపనందువలన కనులను గుడ్లగూబ మూసియే యుండును. పద్మములతో సమానములైన జనుల నేత్రములను వికసింపఁజేసి యుపకారమునుఁ జేకూర్చుటవలనను నాకమలములతో సాటికాని గుడ్లగూబ కన్నులకు వికాసమునుఁ గల్గింపనందువలన క్షేమమును సమకూర్చకపోవుటవలనను సూర్యభగవానునకు పద్మములకు క్షేమమునుఁ గల్పించుటయను వ్రతమునుఁ గూర్చి చెప్పవలసిన దేమియున్నది! ఉదయకాలమున కమలములను కమలమువంటి జనుల నేత్రములను సూర్యభగవానుఁడు వికసింపఁజేయుచున్నాడని యర్థము.

సమాసములు :

కమలకుశలాధానే - కమలానాం కుశలం = కమలకుశలం, కమలకుశలస్య ఆధానం = కమలకుశలాధానం, తస్మిన్ = కమలకుశలాధానే.

పురుషవ్రతం - పురుషస్య వ్రతం = పురుషవ్రతం.

శ్రీగృహత్వవివక్షిభిః - శ్రియః గృహం = శ్రీగృహం, శ్రీగృహస్య భావః = శ్రీగృహత్వం, వక్తుమిచ్ఛవః = వివక్షవః, శ్రీగృహత్వస్య వివక్షవః = శ్రీగృహత్వవివక్షవః, తైః = శ్రీగృహత్వవివక్షిభిః.

ఉపమాదానాత్ - ఉపమాయాః దానం = ఉపమాదానం, తస్మాత్ = ఉపమాదానాత్.

అమ్భోజతాం-అమ్భసి జాయత ఇతి = అమ్భోజం, అమ్భోజస్య భావః = అమ్భోజతా, తాం = అమ్భోజతాం.

అతథాభావాత్ - తథా-భావః = తథాభావః, న తథాభావః = అతథాభావః, తస్మాత్ = అతథాభావాత్.

ఉలూకవిలోచనే - ఉలూకస్య విలోచనే = ఉలూకవిలోచనే, తే = ఉలూకవిలోచనే.

భావము :

సూర్యుడు కమలములకు క్షేమమును గల్పించుటయందలి దృఢమగు వ్రతము ఆశ్చర్యకరము. ఏలయనగా, నీ సూర్యుడు, కవులచే, నేత్రముల సౌందర్యమును వర్ణించుటయందు నుపమానముగాఁ జేకొనఁబడిన కమలముల ధర్మమును, బొందింపఁబడిన జనుల నేత్రములను సైతము వికసింపఁజేసి యుపకరించుచున్నాడు. అనగా సూర్యోదయమందు ప్రాణులన్నియు నిద్రను వదలి కన్నులను తెఱచుచున్నవి. కాన నీ విధముగా కమలములకు సమానము లైన ప్రాణుల నేత్రములను, కమలములను వికసింపఁజేయుటచే సూర్యభగవానుని క్షేమమును సమకూర్చుట యను వ్రతము స్పష్టమగుచున్నది. ఉపమానమగు కమలత్వము లేనందువలన, గుడ్లగూబయొక్క గుండ్రని చిన్న కన్నులను వికసింపఁజేయుట లేదు. ఏలయనగా, గుడ్లగూబ కన్నులు సూర్య కిరణములను సహింపఁజాలవు. కమలములవలెనున్న జనుల లోచనములను వికసింపఁజేయుట వలనను నట్లు కాని గుడ్లగూబ కన్నులను వికసింప జేయకపోవుట వలనను సూర్యభగవానుని కమలకుశలాధాయకత్వ వ్రతము సిద్ధమగుచున్నది. అనగా సూర్యోదయ కాలమున, తామరపూవులను వలె జనుల నేత్రములనుఁగూడ సూర్యుడు వికసింపఁజేయుచున్నాడని యాశయము. ॥40॥

శ్లో. యదతిమహతీ భక్తి ర్భానౌ తదేన ముదిత్వరం
త్వరిత ముపతిష్ఠ స్వాధ్వన్య! త్వ మధ్వరపద్ధతేః,
ఇహ హి సమయే మన్దేహేషు వ్రజ న్త్యుదవవ్రజతాం
అభి రవి ముపస్థానోత్క్షిప్తా జలాఞ్జలయః కిల. 41

ప. వి. యత్- అతిమహతీభక్తిః - భానౌ- తత్- ఏనం- ఉదిత్వరం- త్వరితమ్ - ఉపతిష్ఠస్వ-అధ్వన్య-త్వం-అధ్వరపద్ధతేః- ఇహ- హి - సమయే- మన్దేహేషు-వ్రజన్తి- ఉదవవ్రజతామ్- అభి - రవిమ్- ఉపస్థానోత్క్షిప్తాః- జలాఞ్జలయః - కిల.

అర్థము : అధ్వర పద్ధతేః, అధ్వర=యజ్ఞముయొక్క, పద్ధతేః=మార్గమునకు, అధ్వన్య=నిత్యపు బాటసారీ! అనగా నిరన్తరము యజ్ఞము నాచరించు

ఓ మహారాజా! యత్ = ఎందువలన, త్వం = నీవు, భానౌ = సూర్యుని యందు, అతిమహతీభక్తిః – అతిమహతీ = మిక్కిలి మెండైన, భక్తిం = భక్తిగలవాడవుగ నున్నావో, తత్ = అందువలన, ఉదిత్వరం = ఉదయించుచున్న, ఏనం = ఈ సూర్యుని, త్వరితం = శీఘ్రముగా, ఉపతిష్ఠస్వ = కొలువుము, హి = ఏలయనగా, ఇహ = ఈసమయమునందు ననగా నీ సూర్యోదయకాలమందు, రవిముఖి = సూర్యు నుద్దేశించి, ఉపస్థానోత్క్షిప్తాః; ఉపస్థాన = ఉపాసనయందు, ఉత్క్షిప్తాః = పైకిఁ జల్లఁ బడిన, జలాఞ్జలయః = జలముతో నిండిన దోసెళ్లు, మన్దేహేషు = మన్దేహా లను రాక్షసులయందు, ఉదవజ్రతాం = ఉదకరూపమైన వజ్రాయుధ ముగ నుండుటను, వ్రజన్తి కిల = పొందుచున్నవిగదా? ఈ విషయమున- "తదుహ వా ఏతే బ్రహ్మవాదినః పూర్వాభిముఖాః సంధ్యాయాం గాయత్ర్యాఽభిమన్త్రితా ఆప ఊర్ధ్వం విక్షిపన్తి తా ఏతా ఆపో వజ్రీ భూత్వా తాని రక్షాంసి మందేహారుణే ద్వీపే ప్రక్షిపన్తి" అను శ్రుతి పైనఁ జెప్పిన యర్థమునే చెప్పుచున్నది.

సమాసములు :

అతిమహతీభక్తిః - అత్యన్తం మహతీ = అతిమహతీ, అతిమహతీ, భక్తిః యస్య సః = అతిమహతీభక్తిః.

ఉదిత్వరం - ఉదేతీతి = ఉదిత్వరః, తం = ఉదిత్వరం.

హే అధ్వన్య - అధ్వాన మలం గచ్ఛతీతి = అధ్వన్యః, తస్య సంబుద్ధిః = హే అధ్వన్య.

అధ్వర పద్ధతేః - అధ్వరస్య పద్ధతిః = అధ్వరపద్ధతిః, తస్యాః = అధ్వరపద్ధతేః.

ఉదవజ్రతాం - ఉదకమయః వజ్రః = ఉదవజ్రః, ఉదవజ్రస్య భావః = ఉదవజ్రతా, తామ్ = ఉదవజ్రతామ్.

ఉపస్థానోత్క్షిప్తాః - ఉపస్థానే ఉత్క్షిప్తాః = ఉపస్థానోత్క్షిప్తాః.

జలాఞ్జలయః - జలానా మఞ్జలయః = జలాఞ్జలయః.

భావము :

నిత్యము యజ్ఞమార్గ నిరతుఁడవైన యో నల మహారాజా! నీవు సూర్య భగవానుని యందు మిక్కిలి గొప్ప భక్తి గలవాఁడవు, కావున నుదయించు నీ సూర్యుని శీఘ్రముగాఁ గొలువుము. ఏలయనగా, సూర్యోదయకాలమందు సూర్యు నుద్దేశించి యుపాసనాకాలమందు పైకి వెదఁజల్లఁబడిన యుదకాఞ్జలులు మన్దేహాలను రాక్షసులపై వజ్రాయుధత్వమును వహించి పడుచున్నవి. ప్రతి దినము సూర్యు నుపరోధించుటకై వచ్చెడి యారాక్షసులను మన్దేహారుణ మనెడి ద్వీపమునందు బడద్రోయుచు సూర్య మార్గమునకుఁ బ్రతిబంధకములనుఁ దొలగించుచున్నవి. ఇట్లు ప్రతిసంధ్యయందును గాయత్రీమన్త్రముతో నభిమంత్రితములగు నుదకములు వజ్రాయుధములై సూర్యమార్గము నవరోధించు రాక్షసులనుఁ బారద్రోలునని శ్రుతి చెప్పుచున్నది. ॥41॥

శ్లో. ఉదయశిఖరి ప్రస్థావస్థాయినీ ఖనిరక్షయా
శితతరమహోమణిక్యానా మహర్మణిమణ్డలీ,
రజనిదృషదం ధ్వాన్తశ్యామాం విధూయ పిధాయికాం
న ఖలు కతమే నేయం జానే జనేన విముద్రితా. 42

ప. వి. ఉదయశిఖరిప్రస్థావస్థాయినీ- ఖనిరక్షయా- శితతరమహోమాణిక్యానాం - అహర్మణిమణ్డలీ-రజనిదృషదం-ధ్వాన్తశ్యామాం-విధూయ-పిధాయికాం- న-ఖలు-కతమేన-ఇయం-జానే-జనేన-విముద్రితా.

అర్థము. ఇయం = ఈ కనఁబడు, అహర్మణిమణ్డలీ, అహర్మణి = సూర్యుని యొక్క, మణ్డలీ=బిమ్బమనెడి, ఉదయశిఖరి ప్రస్థావస్థాయినీ, ఉదయ శిఖరి = ఉదయపర్వతము యొక్క, ప్రస్థ=సానువులయందు, అవస్థాయినీ=నెలకొనిన, అక్షయా =నాశములేని, శితతరమహోమాణిక్యానాం, శితతర=మిక్కిలి లేతనైన, మహః=కాన్తులనెడి, మాణిక్యానాం= పద్మరాగములనెడి రత్నములయొక్క. ఖని=గని, ధ్వాన్తశ్యామాం, ధ్వాన్త=చీకటిచే, శ్యామాం=నల్లనైన, పిధాయికాం = గనియొక్క ద్వారమునుఁ గప్పునట్టి, రజనిదృషదం; రజని = రాత్రియనెడు,

దృషదం = జాతిని, విధూయ = తొలగించి, కతమేన = ఏ, జనేన = జనముచే, విముద్రితా = తెఱువఁబడినది? ఇతి = అని, న జానే ఖలు = తెలియక యున్నాను గదా!

వి. ఇచ్చట సూర్యమండలాదులయందు అనిత్యము నారోపించుటవలన రూపకాలఙ్కారము.

సమాసములు :

ఉదయశిఖరి ప్రస్థావస్థాయినీ - ఉదయస్య శిఖరీ = ఉదయశిఖరీ, ఉదయ శిఖరిణః ప్రస్థాః = ఉదయశిఖరిప్రస్థాః, ఉదయశిఖరిప్రస్థేషు, అవతిష్ఠతీతి = ఉదయశిఖరి ప్రస్థావస్థాయినీ.

అక్షయా - అవిద్యమానః క్షయః యస్యాః సా = అక్షయా.

శిశుతరమహామాణిక్యానాం - అత్యన్తం శిశూని = శిశుతరాణి, శిశుత రాణి చ తాని మహాంసి చ = శిశుతరమహాంసి, శిశుతరమహాంస్యేవ మాణి కాన్యి = శిశుతరమహామాణిక్యాని, తేషాం = శిశుతరమహామాణిక్యానాం.

అహర్మణిమణ్డలీ - అహ్నః మణిః = అహర్మణిః, అహర్మణేః మణ్డలీ = అహర్మణి మణ్డలీ.

రజనిదృషదం - రజని రేవ దృషత్ = రజనిదృషత్, తాం = రజని దృషదం.

ధ్వాన్తశ్యామాం - ధ్వాన్తేన శ్యామా = ధ్వాంతశ్యామా, తాం = ధ్వాన్త శ్యామాం, లేదా ధ్వాన్తమివ శ్యామా = ధ్వాన్తశ్యామా, తాం = ధ్వాన్త శ్యామాం.

భావము :

ఈ సూర్యమండలము, ఉదయపర్వతపు చఱియలయందు నెలకొనినట్టి, తఱుగులేని, మిక్కిలి లేతకాన్తులనెడి పద్మరాగములకు గనివంటిది. ఇది చీకటిచే నల్లనిదియును, (చీకటివలె నల్లనిదియును), ప్రపంచపుగనికి ప్రవేశద్వారమును మూయుసదియునగు రాత్రియనెడి శిలనుఁ దొలగించి యెవనిచే వెలుపలికిఁ

దేఁబడినదో తెలియుటలేదు. గనికి శిలను అడ్డముగా వేయునట్లు సూర్యమండల మనెడి కాంతిరత్నములగనికి నల్లనిరాత్రియను శిల యడ్డము వేయఁబడినదనియు నది యుదయ కాలమున నెవ్వనిచే వెలుపలికిఁ దేబడినదో తెలియదనియు సారాంశము. ॥42॥

శ్లో. సురపరివృఢః కర్ణాత్ ప్రత్యగ్రహీత్ కిల కుణ్డల
ద్వయ మథ ఖలు ప్రాచ్యై ప్రాదా న్ముదా సహి తత్పతిః,
విధు రుదయభా గేకం తత్ర వ్యలోకి విలోక్యతే
నవతరకరస్వర్ణస్రావి ద్వితీయ మహర్మణిః. 43

ప. వి. సురపరివృఢః-కర్ణాత్- ప్రత్యగ్రహీత్-కిల- కుణ్డలద్వయమ్-అథ-ఖలు- ప్రాచ్యై-ప్రాదాత్- ముదా-సః- హి-తత్పతిః-విధుః-ఉదయభాక్-ఏకం- తత్ర-వ్యలోకి-విలోక్యతే-నవతరకరస్వర్ణస్రావి-ద్వితీయమ్-అహర్మణిః.

అర్థము: సురపరివృఢః; సుర=దేవతలకు, పరివృఢః=రాజైన ఇంద్రుఁడు, కర్ణాత్ = కర్ణునుండి, కుణ్డలద్వయం=కుండలముల జంటను ననగా సూర్యు డొసంగిన సహజము నక్షయమునగు కుండలముల జంటను, ప్రత్యగ్రహీత్ కిల=కోరిపుచ్చుకొనెను గదా, అథ=పుచ్చుకొనినపిదప, ప్రాచ్యై=తూర్పుదిక్కునకై, ముదా=సంతోషముతో, ప్రాదాత్ ఖలు= ఆ మండలములను రెంటి నిచ్చెను. హి=ఏలయనగా, సః=ఆ ఇంద్రుఁడు, తత్పతిః; తత్=ఆ తూర్పు దెసకు, పతిః=భర్త, భార్యకు భర్త సొమ్ము నొసంగుట యుక్తము గదా, తత్ర=ఆ కుణ్డలములకు రెంటికిని మధ్య, ఏక=ఒక కుణ్డలము, ఉదయభాక్=ఉదయమునుఁ బొందిన, విధుః (ఇవ)=చంద్రుడు వలె, వ్యలోకి=చూడఁబడుచున్నది. నవతరకర స్వర్ణస్రావి; నవతర=మిక్కిలి నూతనములై, కర=కిరణములను, స్వర్ణ=బంగారులను, స్రావి=కార్చునట్టి, ద్వితీయం=రెండవకుణ్డలము, అహర్మణిః (ఇవ)=సూర్యుడువలె, విలోక్యతే=చూడఁబడుచున్నది.

సమాసములు :

సురపరివృఢః- సురాణాం పరివృఢః=సురపరివృఢః.

కుణ్డలద్వయమ్ - కుణ్డలయోః ద్వయం=కుణ్డలద్వయమ్, తత్=కుణ్డలద్వయమ్.

తత్పతిః- తస్యాః పతిః=తత్పతిః.

ఉదయభాక్ - ఉదయం భజతీతి=ఉదయభాక్.

నవతరకరస్వర్ణస్రావి- అత్యంతం నవాః=నవతరాః, నవతరాశ్చ తే కరాశ్చ=నవతరకరాః, నవతరకరా ఏవ స్వర్ణాని, నవతరకరస్వర్ణాని నవతరకరస్వర్ణాని స్రావయతీతి=నవతరకరస్వర్ణస్రావి.

అహర్మణిః-అహ్నః మణిః=అహర్మణిః.

భావము :

దేవతలకు ప్రభువైన యింద్రుడు కర్ణునిఁ బ్రార్థించి యతనికి సూర్యుడొసంగిన (కవచమును) కుణ్డలద్వయమును సంపాదించెను. ఈ కవచకుణ్డలములు కర్ణుని శరీరమునందు సహజముగా నతికినవి. కాన వానిని కర్ణుఁడు వాడిమిగల కత్తితో కోసి శరీరమునుండి తీసి యింద్రున కొసంగెను. ఆ విషయమే- "తతో నికృత్య గాత్రాణి శస్త్రేన నిశితేన సః, ప్రాయచ్ఛ ద్దేవరాజాయ దివ్యం వర్మ సకుణ్డలమ్" అని భారతమునఁ జెప్పఁబడినది. అట్లు కుండలములనుఁ దీసికొనిన పిదప నింద్రుడు, ఆ రెంటిని, తన భార్యయగు తూర్పు దిక్కునకిచ్చెనేమో యని భావింపఁబడుచున్నది. భర్త భార్యకు సొమ్ము లొసంగుట యుచితముగదా! ఆ కుణ్డలములలో నొకటి యుదయకాలపు చంద్రుడువలెను, క్రొత్తవెలుగులను పసిడిధారలను స్రవింపఁజేయుచున్న మరియొక కుణ్డలము సూర్యుడువలెను జనులచేఁ జూపఁబడినది ॥43॥

శ్లో. దహన మవిశ ద్దీప్తి ర్యాఽ స్తజ్ఞతే గతవాసర
ప్రశమసమయప్రాప్తే పత్యౌ వివస్వతి రాగిణీ ।
అధరభువనాత్ సోద్ధృత్యైషా హఠా త్తరణేః కృతా
ఽమరపతిపురప్రాప్తి ర్ధత్తే సతీవ్రతమూర్తితామ్. 44

ప వి. దహనమ్-అవిశత్-దీప్తిః-యా-అస్తం-గతే - గతవాసర ప్రశమసమయ ప్రాప్తే-పత్యౌ-వివస్వతి-రాగిణీ-అధరభువనాత్-సా-ఉద్ధృత్య - ఏషా - హఠాత్-తరణేః-కృతామర పతిపుర ప్రాప్తిః-ధత్తే-సతీవ్రతమూర్తితాం

అర్థము: రాగిణీ = సాయంకాలమునకు సంబంధించినందువలన నెఱ్ఱనైనది యును, (అనురాగము గలదియు) నగు, యా=ఏ, దీప్తిః=సూర్యుని కాంతి, (ఒకానొక స్త్రీ) గతవాసరప్రశమ సమయప్రాప్తే; గతవాసర= కడచిన దినమునందు, ప్రశమ సమయ = తేజస్సునకును (జీవనమున కును) నవసాన సమయమును, ప్రాప్తే = సమీపింపగా, పత్యౌ = పాలకుఁడును (భర్తయు) నగు, వివస్వతి = సూర్యుడును, (ఒకానొక పురుషుడును), అస్తం=అస్త పర్వతమును, (కానరాక యుండుటను), గతే సతి=పొందగా, దహనం=అగ్నిని, అవిశత్ = ప్రవేశించినదో, సా=అట్టి. ఏషా=ఈ, దీప్తిః = కాన్తియు (ఒకానొక పతివ్రతయు) హఠాత్ = బలము వలన ననగా తన పుణ్యముయొక్క ప్రభావము వలన, అధరభువనాత్ = దిగువ లోకము నుండి అనగా పాతాలము నుండియు (నరకము నుండియు) ఉద్ధృత్య=పైకెత్తి, తరణేః=భర్త యగు పురుషని యొక్క, (ఒకానొక పురుషుని యొక్క) కృతామరపతి పురప్రాప్తిః; కృత=సంపాదింపఁబడిన, అమరపతి=ఇంద్రునియొక్క, పురప్రాప్తిః=తూర్పునందలి నగర లాభము (స్వర్గ లాభము) గల్గినదై, సతీవ్రతమూర్తితాం; సతీవ్రత = తీవ్రత్వముతోఁ గూడిన, సతీ = పతివ్రత యొక్క, వ్రత = ధర్మము లేదా నియమము గల్గిన, మూర్తితాం = ఆకారమును, రూపమును, గల్గియుండుటను, ధత్తే = ధరించుచున్నది.

వి. ఇచ్చట ప్రస్తుతమైన సూర్యదీప్తి యొక్క విశేషణముల సామ్యముచే నప్రస్తుతమగు పతివ్రత, ప్రతీయమాన మగుటవలన సమాసోక్త్య లఙ్కారము.

సమాసములు :

గతవానర ప్రశమ సమయప్రాప్తే - గతశ్చాసౌ వాసరశ్చ = గత వాసరః, గతవాసరే, ప్రశమః = గతవాసరప్రశమః, గతవాసరప్రశ

మస్య సమయః = గతవాసర ప్రశమ సమయః, గతవాసర ప్రశమ సమయం ప్రాప్తః=గతవాసర ప్రశమ సమయ ప్రాప్తః, తస్మిన్ = గతవాసర ప్రశమసమయప్రాప్తే.

రాగిణీ-రాగః అస్యాః అస్తీతి=రాగిణీ

అధరభువనాత్ - అధరం చ తత్ భువనం చ = అధర భువనం, తస్మాత్ = అధరభువనాత్.

కృతామర పుర ప్రాప్తిః-అమరాణాం పతిః=అమరపతిః, అమరపతేః పురం = అమరపతిపురం, అమరపతిపురస్య ప్రాప్తిః = అమరపతి పురప్రాప్తిః, కృతా అమరపతిపురప్రాప్తిః యయా సా = కృతామర పతిపురప్రాప్తిః.

సతీవ్రతమూర్తితాం- తీవ్రతయా సహ వర్తత ఇతి=సతీవ్రతా, సత్యాః వ్రతం యస్యాః సా = సతీవ్రతా,సతీవ్రతా చ సా సతీవ్రతా చ = సతీవ్రతా, సతీవ్రతా మూర్తిః యస్యాః సా=సతీవ్రతామూర్తిః, సతీవ్రతా మూర్తేః భావః=సతీవ్రతమూర్తితా, తాం=సతీవ్రతమూర్తితాం.

భావము :

రాగిణి యనగా రక్తవర్ణము గల్గినదియు ననురక్తురాలైనదియు నగు సూర్యదీప్తియు (ఒకానొకస్త్రీయు) నిన్నటిదినమున సాయంకాలము (అవసాన కాలము) ప్రాప్తింపగా, భర్తయైన సూర్యుడు (తన పురుషుడు) అస్తాద్రినిఁ (కానరాకపోవుటను) బొందగా నగ్నినిఁ బ్రవేశించినది. ''అగ్నిం వాఽఽదిత్యః సాయం ప్రవిశతి"యను శ్రుతి ననుసరించి సాయంకాలమున సూర్యు డనగా సూర్యునిదీప్తి యగ్నినిఁ బ్రవేశించును. అట్లే ''మృతే భర్తరి బ్రహ్మచర్యం తదన్వారోహణం వా'' అను స్మృతి ననుసరించి సహగమనమునుఁ గావింప వలయును. ఇచ్చట సూర్యు డస్తమింపగనే సూర్యదీప్తి యను నతని కాంత యగ్నినిఁ బ్రవేశించినది. అట్లే సూర్యకాన్తి యను స్త్రీ తన పురుషుడు మరణింపగా నతనితోడ తాను సహగమనముఁ గావించినదని యర్థము. పిదప నాసూర్యుని దీప్తియు నాసహగమనము గావించిన పతివ్రతయు తన పుణ్యప్రభావ బలమువలన తన భర్తయగు సూర్యుని పై కెత్తుకొని; తూర్పు దెసయందలి యింద్రలోకమునుఁ (స్వర్గలోకమును) బొందించుటనుఁ జేయగల్గినదై తీవ్రమైన పతివ్రతా ధర్మము

యొక్క రూపమును ధరించుచున్నది. ఇచ్చట సూర్యకాంతి పతివ్రతయగు స్త్రీ వలె నుండి భర్తయగు నా సూర్యుడు, అస్తమించుటయను మరణమునుఁ బొందగా నా కాంతి సహగమనముఁ జేయుటకై యగ్నినిఁ బ్రవేశించినది. పూర్వము భర్తలు మరణించినపుడు భార్యలు సహగమనము చేయుట ప్రసిద్ధము. సాయంకాలము సూర్యుని దీప్తి యగ్నినిఁ బ్రవేశించునని శాస్త్రము. అది యిచ్చట సహగమనము చేయునట్లుభావింపఁబడినది. ఆ కాంతి యనెడి పతివ్రత మఱుదినము తన పాతివ్రత్య ప్రభావముచే పాతాలమునఁ బడిన సూర్యుని (నరకమునుఁ బొందిన తన భర్తను) నుద్ధరించినది. ఆ సూర్యుని భార్యయగు కాంతి తన భర్తయగు సూర్యు నుద్ధ రించి తూర్పుదెసయందలి యింద్రనగరమునుఁ బొందింపఁ జేసినది. పతివ్రత యగు నాస్త్రీ తన భర్తను స్వర్గమును బొందింపఁజేసినది. కావుననే—

"వ్యాలగ్రాహీ యథా సర్పం బలా దుద్ధరతే బిలాత్ ।

తద్వ ద్భర్తార మాదాయ తేనైవ సహ మోదతే". యని స్మృతి వచనము ననుసరించి, పాములఁబట్టువాఁ డెట్లు పామునుఁ బుట్టనుండి పైకెత్తి దానితోడ సంతోషించునో యట్లే పతివ్రతయు తన భర్త నుద్ధరించి యతనితో నానందించునని తెలియుచున్నది. ఇట్లు సూర్యకాంతియు పతివ్రతా ధర్మమును వహించినదై సూర్యునిఁ బాతాలము నుండి యుద్ధరించి మఱుదినము తూర్పుదెస యందలి యింద్రనగరమునఁ బ్రతిష్ఠితునిఁ జేయుచున్నదనియు, క్రమముగా సూర్యుడు మింటిపైకిఁ బోఁగొలఁది యా కాంతియు రాగిణియగుచు ననగా రక్త వర్ణము నొందుచు సతీవ్రతమూర్తిత్వ మనగా తీక్ష్ణమగు దేహమునుఁ గల్గియుండు టను దాల్చుచున్నదనియు నాశయము ॥44॥

శ్లో. బుధజనకథా తథ్యైవేయం తనౌ తనుజన్మనః
పితృశితిహరిద్వర్ణాద్వ్యాహారజః కిల కాలిమా,
శమన యమునా క్రోడైః కాలై రిత స్తమసాం పిబా
దపి యదమలచ్ఛాయాత్ కాయా దభూయత భాస్వతః ॥45॥

ప. వి. బుధజనకథా-తథ్యా-ఏవ-ఇయం-తనౌ-తనుజన్మనః- పితృశితిహరిద్వర్ణా ద్వ్యాహారజః-కిల-కాలిమా-శమనయమునాక్రోడైః-కాలైః-ఇత-తమసాం- పిబాత్-అపి-యత్-అమలచ్ఛాయాత్-కాయాత్- అభూయత - భాస్వతః.

అర్థము: తనుజన్మనః;తను=శరీరమునుండి,జన్మనః=సంభవించిన బిడ్డకు, తనౌ =శరీరమునందు,కాలిమా=నల్లఁదనము,పితృశితిహారిద్వర్ణాద్యాహారజః; పితృ=తల్లిదండ్రులయొక్క, శితిహరిద్వర్ణాది = నలుపు, ఆకు పచ్చ యను, వర్ణ=రంగులు, ఆది=మొదలైనవిగల, ఆహారజః = ఆహారము వలన నేర్పడినవి. ఇయం కిల=ఇటువంటి, బుధజనకథా=పండితుల వచనము, తథ్యైవ=సత్యమైనదే. యత్= ఎందువలన, అమలచ్ఛాయాత్, అమల=మిక్కిలి నిర్మలమైన, ఛాయాత్ = కాంతిగల్గిన, తమసాం=చీకట్లను, పిబాత్ =పానము చేసెడి, ఇతః=ఈ కనబడుచున్న, భాస్వతః = సూర్యునియొక్క, కాయాత్ = శరీరమునుండి, కాలైః=నల్లనైన, శమనయమునాక్రోడైః=యముడును, యమునయు, శనైశ్చరుడను వారిచే, అభూయత=ఉద్భవింపఁబడుట (అభూనది).నల్లని చీకటిని ఆహారముగాఁగల్గిన వాడగుటచేతనే స్వచ్ఛకాన్తిగల సూర్యునకును సంతానములైన యముడును, యమునయు, శనైశ్చరుడును, నల్లని మైచాయతోడనే జన్మించిరి. కాన తల్లిదండ్రుల శరీరకాంతివలన బిడ్డలకు శరీరమునఁ గాంతి గలుగదు. మఱేమనగా - వారు తినెడి యాహారము నుండియే బిడ్డలకు శరీరకాంతి గలుగుచున్నది. సూర్యుడు తెల్లనివాడైనను నతని యాహారమైన చీకటి నల్లనైనందువలన నతని సంతానము నల్లని వన్నెతోఁ బుట్టినదని యాశయము.

వి. యమాదుల శరీరముల నల్లఁదనమునకు సూర్యునితమోభక్షణము కారణము కాకపోయినను కారణముగా నుత్ప్రేక్షించుటవలన నుత్ప్రేక్షాలఙ్కారము.

సమాసములు :

బుధజనకథా - బుధా ఏవ జనాః=బుధజనాః, బుధజనానాం కథా= బుధజనకథా.

తనుజన్మనః-తనోః జన్మ యస్య సః=తనుజన్మా, తస్య=తనుజన్మనః.

పితృశితిహరిద్వర్ణాద్యాహారజః-శితిశ్చ హరిచ్చ=శితిహరితౌ, శితిహరితౌ చ తౌ వర్ణౌ చ=శితిహరిద్వర్ణౌ, శితిహరిద్వర్ణౌ ఆదీ యస్య సః=శితిహరిద్వర్ణాదిః, శితిహరిద్వర్ణాది శ్చాసౌ ఆహారశ్చ=శితిహరిద్వర్ణాద్యాహారః, శితిహరిద్వర్ణాద్యాహారాత్ జాయతే ఇతి= శితిహరిద్వర్ణాద్యాహారజః,

శమనయమునా క్రోడైః- శమనశ్చ యమునా చ క్రోడశ్చ= శమన యమునా క్రోడాః, తైః=శమనయమునాక్రోడైః.
అమలచ్ఛాయాత్ - అమలా ఛాయా యస్య సః = అమల ఛాయః, తస్మాత్=అమలచ్ఛాయాత్।

భావము :

బిడ్డ యొడలియందు నల్లదనమునకు తల్లిదండ్రులు తినెడి నలుపు పసుపు మున్నగు వన్నెలుగల యాహారమే కారణముకాని తల్లిదండ్రుల శరీర కాంతి కారణముగాదని పండితులు చెప్పెడి విషయము సత్యమే యగుచున్నది. ఏలయనగా స్వచ్ఛమైన కాంతి గల్గిన సూర్యునకుఁ బుట్టిన యముడును, యమునయు శనైశ్చరుడును స్వచ్ఛముగా నుండక నల్లగనే యున్నారు. ఇందులకు కారణము సూర్యుని యాహారమగు చీకటి నల్లగ నుండుటయే. నల్లని చీకటినిఁ దిండిగాఁ గల్గిన సూర్యునికి నల్లని బిడ్డలు పుట్టుట యుక్తమే యగుచున్నది. ॥45॥

శ్లో. అభజత చిరాభ్యాసం దేవః ప్రతిక్షణదాఽత్యయం
దినమయమయం కాలం భూయః ప్రసూయ తథా రవిః
న ఖలు శకితా శీలం కాలప్రసూతి రసౌ పురా
యమయమునయో ర్జన్మాధానేఽప్యనేన యథోజ్ఝితమ్. 46

ప. వి. అభజిత - చిరాభ్యాసం-దేవః-ప్రతిక్షణదాత్యయం-దినమయమ్-అయం-కాలం - భూయః - ప్రసూయ-తథా-రవిః-న-ఖలు-శకితా-శీలం- కాల ప్రసూతిః - అసౌ - పురా-యమయమునయోః-జన్మాధానే-అపి-అనేన-యథా-ఉజ్ఝితుం.

అర్థము : అయం = ఈ యుదయించుచున్న, దేవః =ప్రకాశించు, రవిః = సూర్యుఁడు, ప్రతిక్షణదాత్యయం = ప్రత్యేక రాత్రియొక్క ముగింపునందు, దినమయం=దివసరూపమైన, కాలం = సమయమును (నలుపు వన్నెను) భూయః=మఱల మఱల, ప్రసూయ=ఉత్పాదించి, తథా=

అటువంటి, చిరాభ్యాసం=బహుకాలపు వాడుకను, అభజత=పొందెను, యథా=ఏ విధముగా, అనేన=ఈ సూర్యునిచే, అసౌ=ఈ చాలాకాలము అభ్యసింపఁబడిన, శీలం = స్వభావముగా నేర్పడిన, కాలప్రసూతిః, కాల=సమయమునకును (నలుపు వన్నెకును), ప్రసూతిః=ఉత్పాదన, పురా=పూర్వము అనగా వర్తమానమున కంటెను పూర్వము (సమయమును బుట్టించుటకుఁ దర్వాతను) యమ యమునయోః=తన బిడ్డలగు యమధర్మరాజునకు, యమునకును, జన్మాధానే=పుట్టుక నేర్పఱచుట యందును, ఉజ్ఝితుం = విడచుటకు, న శకితా ఖలు=సమర్థుఁడు కాని వానివలె నున్నాఁడు.

వి. కాలశబ్దముచే వాచ్యమగు సమయమునకును, ప్రతీయమానమగు కృష్ణ వర్ణమునకు నభేదము నధ్యవసించి సూర్యభగవానుడు ప్రతిదినము కాలము నుత్పాదించి సంపాదించిన, యభ్యాసముచే, తన బిడ్డలగు యమ యమునలయందు కాలమును (నల్లఁదనమును) నుత్పాదించినట్లు భావించుట వలన నుత్ప్రేక్ష కాలశబ్ద వాచ్యములగు సమయమునకును, కృష్ణవర్ణమునకు నభేదాధ్యవసాయముఁ జేయుటవలన అతిశయోక్తి. ఈ రెంటికిని నాశ్రయమొక్కటి యగుటవలన సఙ్కరము.

సమాసములు :

చిరాభ్యాసం - చిర మభ్యాసః=చిరాభ్యాసః, తం=చిరాభ్యాసం.

ప్రతిక్షణదాత్యయం- క్షణదానా మత్యయః = క్షణదాత్యయః, క్షణదాత్యయే క్షణదాత్యయే=ప్రతిక్షణదాత్యయం.

దినమయం - దినస్య రూపం యస్య సః=దినమయః, తమ్ = దినమయమ్.

కాలప్రసూతిః - కాలస్య ప్రసూతిః=కాలప్రసూతిః.

యమయమునయోః-యమశ్చ యమునా చ=యమ యమునే, తయోః= యమ యమునయోః.

జన్మాధానే - జన్మనః ఆధానం=జన్మాధానం, తస్మిన్=జన్మాధానే.

భావము :

ఉదయించుచున్న సూర్యభగవానుఁడు ప్రతి రాత్రియొక్క యవసానము నందును దినరూపమైన కాలమును, అనగా సమయమును (నలుపు వన్నెను) పలుమాఱు లుత్పాదించి గొప్ప యనుభవమును సంపాదించెను. ఆ యనుభవ మతనికి స్వభావముగనే యేర్పడినది. ఆ వాడుక పూర్వము తన బిడ్డలగు యముని యమున నుత్పత్తిచేయు సమయమందు విడువజాలక పోయినవాడై వారి యందును నట్టి కృష్ణవర్ణమునే కల్పించెను. ॥46॥

శ్లో. రుచిరచరణః సూతోరుశ్రీ సనాథరథః శనిం
శమనమపి స త్రాతుం లోకా నసూత సుతావితి,
రథపద కృపాసింధు ర్బంధు ర్దృశామపి దుర్జనై
ర్యదుపహసితో భాస్వా న్నాస్మాన్ హసిష్యతి కః ఖలః . 47

ప.వి. రుచిరచరణః-సూతోరుశ్రీసనాథరథః-శనిం-శమనమ్-అపి-సః-త్రాతుం-లోకాన్-అసూత-సుతౌ-ఇతి-రథపదకృపాసింధుః - బంధుః - దృశామ్-అపి-దుర్జనైః-యత్-ఉపహసితః-భాస్వాన్-న - అస్మాన్ - హసిష్యతి-కః-ఖలః.

అర్థము: రుచిరచరణః; రుచిర=రమ్యమైన, చరణః=ఆచరణ గల్గిన, అనగా లోకమునకు నాహ్లాదమునుఁ గల్గించు స్వభావము గల్గిన, విపరీత లక్షణ ననుసరించి, రుచిరచరణః; రుచిర=తీవ్రమైన యనగా సంతాపజనక మైన, చరణః=కిరణములు గల్గిన, సూతోరుశ్రీసనాథరథః; సూత= ఉత్పాదింపఁబడిన యనగా నుదయించిన పిదప ప్రకాశితమగు, ఉరు= గొప్పదైన, శ్రీ=శోభతోడను, పక్షాన్తరమున- సూత=సారథియైన అరుణుని యొక్క, ఊరు=తొడల రెంటియొక్క, శ్రీ=శోభతో (పరిహాస వచనము), సనాథ=కూడిన, రథః=రథముగలవాడును, రథా=అట్లే, రథపదకృపాసింధుః; రథపద=చక్రవాక పక్షులయందు, కృపాసింధుః=దయాసముద్రుఁడును (అనగా తాను ఉదయించుటవలనఁ

జక్రవాక దమ్పతులనుఁ గలుపుటచే నుపకరించువాడని యర్థము). తథా= అప్లే, దృశాం=జనుల నేత్రములకు, బంధుః=చుట్టమును, (తన యుదయముచే వానిని వికసింపఁజేయును), సః=జనులందఱి చేతను నమస్కరింపఁబడునట్టి, భాస్వాన్=సూర్యుడును, శనిం=శనైశ్చరుని, (క్రూరగ్రహమై లోకముల కనిష్టమునుఁ గల్గించుటచే మిక్కిలి పెద్ద పనులనుఁ జేయుటవలనను, కుంటివాడై నడచునపుడు వికారముగా గాన వచ్చుటచేతను సూర్యభగవానుని వంటి తండ్రికి తగనివానిని), తథా= అప్లే, శమనమపి=యముని (దమ్పతులలో నొక్కరి ప్రాణమును హరించి వారిమధ్య నెడబాపునుఁ గల్గించుటచేతను, దయలేనివా డగుట చేతను, జనుల ప్రాణములను హరించి వారికి నిరంతరము దుఃఖమునుఁ గల్గించి వారి కంధత్వమును గల్గించుటచే జనుల నేత్రములకు హానికరు డగుటవలన సూర్యభగవానునికిఁ దగిన పుత్రుడు కాని), సుతౌ=ఇద్దఱు పుత్రులను, లోకాన్=ప్రపంచమును, త్రాతుం=రక్షించుటకు అనగా విపరీత లక్షణముచే నాశముఁ జేయుటకు, అసూత=ఉత్పత్తిఁ గావించెను. ఇతి=ఇట్లు, దుర్జనైః=దుష్టులచే, యత్=ఎప్పుడు, ఉపహసితః= పరిహసింపఁబడెనో, తదా = అప్పుడు, కః ఖలః=ఏ దుష్టుడు, అస్మాన్=వన్దులైన, మమ్ములను, న హసిష్యతి = పరిహసింపఁడు. అనగా వందఱు మేము సూర్యుని వర్ణించినందువలన తప్పక పరిహ సింతురని యర్థము కాని దానివలన మాకేమియు హాని లేదు.

వి. సూర్యభగవానుడే యుపహసింపఁబడినప్డు వందులమైన మమ్ముల నెవ్వ డుపహసింపడని కైముతిక న్యాయముచే నర్థాంతరము సిద్ధించు చున్నది కాన నర్థాపత్త్యలఙ్కారము.

సమాసములు :

రుచిరచరణః- రుచిరాని చరణాని=రుచిరా శ్చరణాః, వా యస్య సః= రుచిరచరణః; లేదా రుచిరౌ చరణౌ యస్య సః=రుచిరచరణః.

సూతోరుశ్రీసనాథరథః- ఉర్వీ చ సా శ్రీశ్చ=ఉరుశ్రీః, సూతా చ సా ఉరుశ్రీశ్చ=సూతోరుశ్రీః, సూతోరుశ్రియా సనాథః రథః యస్య సః= సూతోరుశ్రీసనాథరథః.

పక్షాన్తరమున - సూతస్య ఊరూ=సూతోరూ, సూతోర్వోః శ్రీః=సూతోరుశ్రీః, సూతోరుశ్రియా సనాథ రథః యస్య సః=సూతోరుశ్రీసనాథరథః.

రథపదకృపాసింధుః- రథస్య పదాని=రథపదాని, రథపదేషు కృపా=రథపదకృపా, రథపదకృపాయాః సింధుః=రథపదకృపాసింధుః.

దుర్జనైః- దుష్టాశ్చ తే జనాశ్చ=దుర్జనాః, తైః=దుర్జనైః,

భావము :

సూర్యుడు జనుల కానందమునుఁ గల్గించుటవలన రమ్యమైన యాచరణ గలవాడు. రమ్యములైన పాదములు గలవాఁడు. మనోహరములైన కిరణములు గలవాడు. విపరీతలక్షణచే తీవ్రములైన కిరణములు గలవాడు. మఱియు నా సూర్యు డుదయించునపుడే యేర్పడిన గొప్ప శోభగల రథము గలవాడు. అదిగాక సారథియగు నరుణుని యొక్క తొడల రెంటివలనఁ గల్గిన శోభతో నలరారు రథము కలవాడు. ఇది పరిహాసవచనము. ఇంకను, చక్రవాకపక్షుల దంపతులను తా నుదయించిన వెంటనే కలుపుటవలన వానికి మేలొనరించిన దయాసముద్రుఁడు. అట్లే తా నుదయించుట వలన జనుల నేత్రములు విప్పారుటవలన వారి నేత్రములకు మిత్రుడు. అట్టి మహనీయుడగు సూర్యుడు శనైశ్చరుని, యముని లోకములను రక్షించుటకై యుత్పత్తిఁ చేసినాడు. విపరీత లక్షణచే లోకములను నాశముఁ జేయుటకై యుత్పత్తిఁ జేసినాడు. అంతటి గొప్పతనము గల సూర్యు డిట్టి వారినిఁ బుత్రులుగాఁ బడయుట హాస్యాస్పదము. ఏలయనగా, నతని పుత్రుఁడు శనైశ్చరుడు క్రూరగ్రహమై జనుల కెప్పుడు ననిష్టమునే గల్గించును. తండ్రియగు సూర్యు డెంత "రుచిర చరణుడో" వీడంత రుచిరహిత చరణుడు క్రూర కృత్యముల నాచరించుటచేతను, కుంటివా డగుటచేతను వీ డరుచిర చరణుఁడు. కుంటివాడై నడచునపుడు వికారముగా నుండును. ఇట్టి వేవియుఁ దండ్రియగు సూర్యుని యందు లేవు. కాన తండ్రికి విపరీతమైనవాడు. ఇఁక రెండవ పుత్రుఁడగు యముఁడు దమ్పతులలో నొక్కరి ప్రాణములను హరించి వారి కెడఁబాపును గల్గించుటచే క్రూర హృదయుఁడు, అట్లే జనుల ప్రాణములనుఁ దీయుచు వారిని నిత్యదుఃఖమునకు గురిఁజేయుచు, నా దుఃఖముచే వారి నంధులను గావించి వారి నేత్రములకు శత్రువగుచు, తండ్రి

యగు సూర్యునకు విపరీత స్వభావమును గల్గియున్నాడు. ఇటువంటి పుత్రులను లోకములను రక్షించుటకై యా సూర్యభగవాను డుత్పత్తి గావించెను. ఇదియు హాస్యాస్పదము. ఈ క్రూరు లిరువురు లోకమును రక్షింపరు గదా, పైపెచ్చు లోకమును నాశము గావింతురు. ఈ విధముగా దుర్జనులు సూర్యభగవానునే యపహసించునప్పుడు స్తుతిపాఠకులమైన మమ్ముల నేల యపహసింపరు. తప్పక యపహసింపఁగలరని యర్థము. కాని దానివలన మా కెవ్వరికిని హాని లేదు. కాన వారి యపహాస్యమును మేము లెక్కింపమని యాశయము. ॥47॥

శ్లో. శిశిరజరుజాం ఘర్మం శర్మోదయాయ తనూభృతా
మథ ఖరకరాశ్యానాస్యానాం ప్రయచ్ఛతి యః పయః,
జలభయజుషాం తాపం తాపస్పృశాం హిమ మిత్యయం
పరహితమిలత్కృత్యా వృత్తిః స భాను రుదఞ్చతి. 48

ప. వి. శిశిరజరుజాం-ఘర్మం-శర్మోదయాయ-తనూభృతాం-అథ - ఖరకరాశ్యానాస్యానాం-ప్రయచ్ఛతి-యః- పయః - జలభయజుషాం-తాపం - తాపస్పృశాం-హిమమ్-ఇతి-అయం-పరహిత మిలత్కృత్యా వృత్తిః - సః - భానుః-ఉదఞ్చతి.

అర్థము: యః=ఏ సూర్య భగవానుఁడు, శిశిరజరుజాం; శిశిరజ=శిశిర ఋతువు నందుఁ గల్గిన, రుజాం=రోగముగల, తనూభృతాం = దేహధారులగుఁ బ్రాహ్మణులకు, శర్మోదయాయ; శర్మ = సుఖము, ఉదయాయ = కలుగుటకై, ఘర్మం=వేడిమిని, అనగా వసంతగ్రీష్మకాలపు వేడిమిని, అథ = పిదప, ఖరకరాశ్యానాస్యానాం; ఖర = తీక్ష్ణములైన, కర = కిరణములచే, ఆశ్యాన=వాడిన, ఆస్యానాం=ముఖములు గల్గిన, తనూభృతాం = శరీరధారులకు, శర్మోదయాయ = సుఖము గలుగుటకై, పయః=ఉదకమును, ననగా వర్షర్తువునందు జలమును, తథా=అట్లే, జలభయజుషాం; జలభయ = వర్షర్తువునందు నుదకములచే భీతిని, జుషాం=పొందిన, తనూభృతాం = ప్రాణులకు, శర్మోదయాయ = సుఖము గలుగుటకై, తాపం=వేడిమిని ననగా శరదృతువు నందలి వేడిమిని, తాపస్పృశాం = శరదృతువు నందుఁ దాపమును పొందిన,

తనూభృతాం = శరీరధారులకు, శర్మోదయాయ = సుఖము గలుగుటకై, హిమం = హేమంతఋతువు నందలి చల్లదనమును, ప్రయచ్ఛతి = ఇచ్చుచున్నాడు. అనగా కాల చక్రమును ద్రిప్పుచు నాయా సమయము లకుఁ దగినట్లు సుఖముల నొసంగుచున్నాడని యర్థము. ఇతి = ఈ విధముగా, పరహిత మిలత్కృత్యావృత్తిః; పర = ఒరులయొక్క, హిత = మేలునకై, మిలత్ = కూడినట్టి, కృత్య = పనులయొక్క, ఆవృత్తిః = ఆవృత్తి గల్గిన అనగా పలుమారు చేయుటను గల్గిన, సః = ఆ ప్రసిద్ధుఁడైన, అయం = ఈ కానఁబడునట్టి, భానుః = సూర్యుఁడు, ఉదఞ్చతి = ఉదయించుచున్నాడు.

వి. ఇచ్చట ప్రధానార్థకమగు 'ప్రయచ్ఛతి' అను క్రియను ఘర్మాదులనెడి కర్మలకై యావృత్తిచేయుటవలన క్రియాసముచ్చయాలఙ్కారము.

సమాసములు :

శిశిరజరుజాం - శిశిరాత్ జాయన్త ఇతి = శిశిరజాః, శిశిరజాః రుజః యేషాం తే = శిశిరజరుజః, తేషాం = శిశిరజరుజాం.

శర్మోదయాయ - శర్మణః ఉదయః = శర్మోదయః, తస్మై = శర్మోదయాయ.

తనూభృతాం - తనూం బిభ్రతీతి = తనూభృతః, తేషాం = తనూభృతాం.

ఖరకరాశ్యానాస్యానాం - ఖరాశ్చ తే కరాశ్చ = ఖరకరాః, ఖరకరైః ఆశ్యానాని ఆస్యాని యేషాం తే = ఖరకరాశ్యానాస్యాః, తేషాం = ఖరకరాశ్యానాస్యానాం.

జలభయజుషాం - జలాత్ భయం = జలభయం, జలభయం జుషత ఇతి = జలభయజుషః, తేషాం = జలభయజుషాం.

తాపస్పృశాం - తాపం స్పృశన్తీతి = తాపస్పృశః, తేషాం = తాపస్పృశాం.

పరహిత మిలత్కృత్యావృత్తిః - పరేభ్యః హితం = పరహితం, పరహితాయ మిలన్తీ = పరహితమిలన్తీ, కృత్యానా మావృత్తిః = కృత్యావృత్తిః, పరహితమిలన్తీ కృత్యావృత్తిః యస్య సః = పరహితమిలత్కృత్యావృత్తిః.

భావము :

ఏ దైవము శిశిరఋతువువలనఁ గల్గెడి రోగములతో బాధపడు ప్రాణులకు సుఖము గలుగుటకై వసంతగ్రీష్మములయందలి వేడిమి నొసంగునో, ఏ దైవము తన వాడికిరణములచే శుష్కించిన వదనములుగల ప్రాణులకు వర్షర్తువునందలి యుదకములనొసంగునో, ఏ దైవము, వర్షర్తువునందలి జలములనుఁ జూచి భయపడు ప్రాణులకు శరదృతువునందలి తాపము నొసంగునో, ఏదైవము శరదృతువునందలి తాపముచే సొక్కిన ప్రాణులకు, హేమంతఋతువునందలి మంచు వలని చల్లఁదనము నొసంగునో, అట్టి పరోపకారశీలుఁడగు సూర్యభగవానుఁ డుదయించుచున్నాడు. ॥48॥

శ్లో. ఇహ న కతర శ్చిత్రం ధత్తే తమిస్రతతీ ర్దిశా
మపి చతసృణా ముత్సఙ్గేషు శ్రితా ధయతాం క్షణాత్,
తరుశరణతా మేత్య ఛాయామయం నివస త్తమః
శమయితు మభూ దానైశ్వర్యం యదర్యమరోచిషామ్. 49

ప. వి. ఇహ-న-కతరం-చిత్రం-ధత్తే-తమిస్రతతీః-దిశామ్-అపి-చతసృణామ్-ఉత్సఙ్గేషు-శ్రితాః- ధయతాం- క్షణాత్-తరుశరణతామ్- ఏత్య- ఛాయామయం-నివసత్- తమః-శమయితుమ్- అభూత్- అనైశ్వర్యం-యత్-అర్యమరోచిషాం.

అర్థము. చతసృణాం=నాలుగైన, దిశాం = దిక్కులయొక్క, ఉత్సఙ్గేషు= సమీపములయందు, శ్రితాః=ఉన్నటువంటి, తమిస్రతతీః, తమిస్ర= చీకట్లయొక్క, తతీః=సమూహములను, క్షణాత్=కొలదికాలమువలన, ధయతాం = పానము చేయునట్టి, అనగాఁ దొలగించునట్టి, అర్యమరోచిషాం = సూర్యకాంతులకు, తరుశరణతాం; తరు = వృక్షములనే, శరణతాం=రక్షకములుగాఁ గల్గియుండుటను, ఏత్య = పొంది, నివసత్=నెలకొనిన, ఛాయామయం = నీడయొక్క రూపము గల్గిన, తమః=చీకటిని, శమయితుం=సంహరించుటకు, యత్=ఏ, అనైశ్వర్యం=అసామర్థ్యము, అభూత్=ఏర్పడినదో, ఇహ=ఈ యసామర్థ్య

విషయమునందు, కతరః = ఎప్పుడు, చిత్రం = ఆశ్చర్యమును, న ధత్తే = మనస్సునందు ధరింపఁడు. తప్పక ప్రతిజనము ధరించును.

వి. తమోరాశిని నాశముచేయగల సూర్యునకు చెట్లనీడ లనెడి తమస్సును నాశము చేయుటలో సామర్థ్యము లేదని చెప్పుటచే విరోధాభాసాలంకారము. ఆ తమస్సు నీడయగుటవలన నాశము చేయ సాధ్యము కాలేదని చెప్పుటచే విరోధమునకు పరిహారము.

సమాసములు :

తమిస్రతతీః - తమిస్రాణాం తతయః = తమిస్రతతయః, తాః = తమిస్రతతీః.
తరుశరణతాం- తరవః శరణం యేషాం తే = తరుశరణాః, తరుశరణానాం భావః = తరుశరణతా, తాం = తరుశరణతాం.
ఛాయామయం- ఛాయా, రూపం యస్య తత్ = ఛాయామయం, తత్ = ఛాయామయం.
అనైశ్వర్యం- ఈష్టే ఇతి = ఈశ్వరః, న ఈశ్వరః = అనీశ్వరః, అనీశ్వరస్య భావః = అనైశ్వర్యం, తత్ = అనైశ్వర్యం.
అర్యమరోచిషాం- అర్యమ్ణః రోచీంషి = అర్యమరోచీంషి, తేషా మర్యమరోచిషామ్.

భావము :

నలుదెసలయందును నెలకొనిన చీకట్లగుంపును క్షణమునఁ బానముఁ జేసి తొలగించునట్టి సూర్యకిరణములకు, చెట్ల దిగువ భాగములను శరణుఁ జొచ్చి నీడల రూపమున నెలకొనిన చీకట్లనుఁ దొలగించుటలోని యసామర్థ్య మెవ్వనికి చిత్తమునం దాశ్చర్యమునుఁ గల్గింపదు ? తప్పక గల్గించును. ॥49॥

శ్లో. జగతి తిమిరం మూర్ఛా మజ్జ్రవజేఽపి చికిత్సతః
పితురివ నిజా దస్మా ద్దస్రా వధీత్య భిషజ్యతః
అపి చ శమన స్యాసౌ తాత స్తతః కిమనౌచితీ
యదయ మదయః కహ్లారాణా ముదే త్యపమృత్యవే ॥50॥

ప. వి. జగతి-తిమిరం - మూర్ఛాం - అబ్జవ్రజే-అపి-చికిత్సతః-పితుః - ఇవ-నిజాత్-అస్మాత్-దస్రౌ-అధీత్య-భిషజ్యతః-అపి-చ - శమనస్య-అసౌ-తాతః-తతః-కిమ్ - అనౌచితీ-యత్ - అయమ్-అదయః-కహ్లారాణాం-ఉదేతి - అపమృత్యవే.

అర్థము: దస్రౌ=అశ్వినులు, జగతి = లోకమునందు, తిమిరం=చీకటిని (కంటిజబ్బును), తథా=అట్లే, అబ్జవ్రజేఽపి=పద్మముల సమూహము నందును, మూర్ఛాం=ముడుచుకొని పోవుటను (మూర్ఛ యను రోగ మును), చికిత్సతః=చికిత్స చేయుచున్న, నిజాత్=తమకు సంబంధించిన, పితుః=తండ్రియైన, అస్మాత్=ఈ కనఁబడుచున్న సూర్యుని నుండి, అధీత్య (ఇవ)=చదివియో యనునట్లు అనగా నాయుర్వేదమునుఁ జదివియో యనునట్లు, భిషజ్యతః= (స్వర్గమునందు) చికిత్సఁ జేయు చున్నారా యేమి? అట్లు కానిచో వారి కది యెట్లలవడినది? అపి చ= మఱియు, అసౌ=ఈసూర్యుడు, యత్=ఎందువలన, శమనస్య= యమునకు, తాతః=తండ్రియో, తత ఇవ=అందువలననో యనునట్లు, అయం=ఈ సూర్యుడు, అదయః=దయలేనివాఁడై, కహ్లారాణాం= కలువలకు, అపమృత్యవే = అపమృత్యువునకై యనగా ముడుచుకొని పోవుట యను నకాల మరణమునకై, ఉదేతి=ఉదయించుచున్నాడు. సా=అది, అనౌచితీకిం=అన్యాయమా యేమి? ''కారణ గుణములు కార్యమునందు సంక్రమించునను న్యాయము ననుసరించి యెల్లప్పుడు ప్రాణులను సంహరించెడి పుత్రునికిఁ దండ్రియగు యమునకును నట్టి గుణములుండుట యుచితము కాన నందేమియు నన్యాయము లేదు. అశ్వినుల తండ్రివలె సర్వోపకారత్వ ముచితము. యముని తండ్రియగు రవికి కలువలను సంహరించుట యనుచితము కాదు.

వి. సూర్యుడు యముని తండ్రి యైనందువలన కలువలను సంహరింపక పోయినను నా విధముగా సంహరించునట్లు భావించుట వలన నుత్ప్రేక్షాలఙ్కారము.

సమాసములు :

అబ్జవ్రజే - అబ్జానాం వ్రజః = అబ్జవ్రజః, తస్మిన్ = అబ్జవ్రజే.
అనౌచితీ - ఉచితస్య భావః = ఔచితీ, న ఔచితీ = అనౌచితీ.

భావము :

అశ్వినులు లోకమందు చీకటికి, కంటిజబ్బునకు, పద్మములయందలి ముడుచుకొని పోవుటకు - మూర్ఛయను వ్యాధికి - చికిత్స చేయునట్టి తమ తండ్రియైన యీ కనఁబడు సూర్యునుండి యాయుర్వేదము నభ్యసించి స్వర్గమునందు చికిత్సఁ జేయుచున్నారా యేమి ? అట్లుకానిచో వారి కా నేర్పు ఎట్లు వచ్చినది ? మఱియు నీ సూర్యుడు యమునకుఁ దండ్రియైనందు వలననో యనునట్లు దయలేనివాఁడై కలువలకు ముడుచుకొనిపోవుట యనెడి యాకస్మిక మరణమునుఁ గల్గించుటకై యుదయించుటలో ననౌచిత్య మేమి యున్నది. "కారణమందలి గుణములు కార్యమందు గుణములను గల్గించు"నను న్యాయము ననుసరించి యెల్లప్పుడును ప్రాణిసంహారముఁ జేయు యమునకుఁ దండ్రియైన సూర్యునకును నట్టి గుణము లుండుట యుచితమేకాని యనుచితము గాదు. అశ్వినులకుఁ దండ్రి యైనందువలన సర్వోపకారిత్వ మెట్లతని కుచితమో, యమునికి తండ్రి యైనందువలన సర్వ సంహారకత్వము నతని కుచితమే. సూర్యు డుదయించినందువలన చీకటి తొలగినది. పద్మములు వికసించినవి. కలువలు ముడుచుకొని పోయినవని సారాంశము. ॥50॥

శ్లో॥ ఉడుపరివృఢః పత్యా ముక్తాం సతీం యదపీడయ
ద్యదపి బిసినీ భానో ర్జాయాం జహాస కుముద్వతీ,
తదుభయ మతః శఙ్కే సఙ్కోచితం నిజశఙ్కయా
ప్రసరతి నవార్కే కర్కన్ధూకణారుణరోచిషి. 51

ప. వి. ఉడుపరివృఢః-పత్యా- ముక్తాం- సతీం-యత్- అపీడయత్ - యత్ - అపి- బిసినీం-భానోః-జాయాం-జహాస- కుముద్వతీ- తత్ - ఉభయమ్- అతః - శఙ్కే- సఙ్కోచితం- నిజశఙ్కయా- ప్రసరతి- నవార్కే- కర్కన్ధూకణారుణరోచిషి.

అర్థము : ఉడుపరివృఢః = తారలకు భర్తయగు చంద్రుడు, పత్యా = భర్తయైన సూర్యునిచే, ముక్తాం = విడువఁబడిన యనగా సాయంకాలమునం దస్తమించుటవలన విడువఁబడిన, సతీం = పతివ్రతయైన, బిసినీం = పద్మినిని, యత్ = ఎందువలన, అపీడయత్ = పీడించెనో అనగా రాత్రి ముడుచుకొనునట్లు చేయుటచే బాధించెనో, తథా = అట్లే, కుముద్వతీ అపి = కలువయు, భానోః = సూర్యునియొక్క, జాయాం = భార్యయైన, బిసినీం = పద్మినిని, యత్ = ఎందువలన, జహాసేవ = పరిహసించెనో యనునట్లుండెనో అనగా రాత్రియందు తాము వికసించుటచేత నని యర్థము, అతః = ఈ కారణము వలన, కర్కన్ధూకణారుణ రోచిషి; కర్కన్ధూ = రేగిపండుయొక్క, కణ = చూర్ణమువలె, అరుణ = ఎఱ్ఱని, రోచిషి = కాన్తి గల్గిన, నవార్కే = బాలసూర్యుడు, ప్రసరతి సతి = ఆకాశమున వ్యాపింపగనే, తదుభయం; తత్ = ఆ చంద్రుని యొక్కయు, కలువయొక్కయు, ఉభయం = రెండును, నిజ శఙ్కయా = తాము పద్మినికిఁ గావించిన యపచారము వలని భయముచే, సఙ్కోచితం = తేజోరహితముగను, ముడుచుకొని పోయినదిగను నైనది. అందుఁ జంద్రుడు తేజోరహితుఁ డాయెను. కలువ ముకుళించుకొని పోయినది. (ఇతి = ఇట్లు) శఙ్కే = నేను తలంతును. అందఱు తమ తమ దుష్ట వ్యవహారములచే తమ్ముల కలుషితులను గావించుకొనెదరు.

వి. చంద్రుడును కలువయు క్రమముగా కాన్తి రహితు దగుటకును, ముడుచుకొని పోవుటకును, నవి పద్మినికిఁ గావించిన యపహాస్యాదులు కారణములు కాకపోయినను వాని నిటుఁ గాతణములుగాఁ జెప్పుటచే నుత్ప్రేక్ష. 'శఙ్కే' యని వ్యఞ్జకమునుఁ బ్రయోగించుట వలన నిది వాచ్యము.

సమాసములు :

ఉడుపరివృఢః - ఉడూనాం పరివృఢః = ఉడుపరివృఢః.

తదుభయం - తయో రుభయం = తదుభయం.

నిజశఙ్కయా - నిజా చ సా శఙ్కా చ = నిజశఙ్కా, తయా = నిజ శఙ్కయా.

నవార్కే - నవ శ్చాసౌ అర్కశ్చ = నవార్కః, తస్మిన్ = నవార్కే.

కర్కన్ధూకణారుణ రోచిషి - కర్కన్ధ్వాః కణః = కర్కన్ధూకణః, కర్కన్ధూకణ ఇవ అరుణం రోచిః యస్య సః = కర్కన్ధూ కణారుణ రోచిః, తస్మిన్ = కర్కన్ధూ కణారుణ రోచిషి.

భావము :

తారాపతియగు చంద్రుడు సాయంకాలమునం దస్తమించుటచే భర్తచే విడువఁబడిన పతివ్రతయగు పద్మినిని ముకుళింపఁజేయుటచే పీడించుట వలనను నట్లే కలువయు తాను రాత్రి వికసించుటచే, సూర్యుని భార్యయగు పద్మిని ముకుళించుటవలన దానినిఁ బరిహసించుట చేతను, నందువలని కోపముచేతనో యనునట్లు రేగుపండు చూర్ణమువలె నెఱ్ఱని కాంతిగల బాలసూర్యుడు గగనమధి రోహింపగనే, తాము రాత్రి పద్మినికిఁ జేసిన యపచారమువలని భయము చేతనో యనునట్లు చంద్రుడు కాంతిరహితుడై తెల్లబడిపోయెను. కలువయు, కాంతి రహితమై ముడుచుకొని పోయినది. అందఱును తాము చేసిన దుష్ట వ్యవహారము లచే కలుషితు లగుదురని యాశయము. ॥॥51॥

శ్లో. శ్రుతిమయతరో ర్భానోఽర్జానే వనే రధరాధ్వనా
విహరణకృతః శాఖాః సాక్షా చ్ఛతాని దశ త్విషామ్
నిశి నిశి సహస్రాభ్యాం దృగ్భిః శృణోతి సహస్వరాః
పృథ గహిపతిః పశ్య త్యస్యాఽక్రమేణ చ భాస్వరాః. 52

ప. వి. శ్రుతిమయతరోః-భానోః-జానే-అవనేః-అధరాధ్వనా - విహరణకృతః - శాఖాః-సాక్షాత్-శతాని-దశత్విషాం-నిశి-నిశి-సహస్రాభ్యాం - దృగ్భిః-శృణోతి-సహస్వరాః-పృథక్-అహిపతిః-పశ్యతి-అస్య-అక్రమేణ- చ - భాస్వరాః,

అర్థము: అవనేః=భూమియొక్క, అధరాధ్వనా = క్రింది మార్గముచే ననగా పాతాల మార్గముచే, విహరణకృతః = విహారముఁ జేసెడి, శ్రుతిమయ తరోః = వేద రూపమైన వృక్షమగు, శ్రుతిమయతనోః అను పాఠము ననుసరించి-శ్రుతిమయ=వేదరూపమైన, తనోః=శరీరము గల్గిన యని యర్థము. అస్య = ఉదయము నొందుచున్న, భానోః = సూర్యుని యొక్క, త్విషాం=కాంతులయొక్క, దశశతాని = సహస్రముగా పరిణమించిన, సహస్వరాః = ఉదాత్తాది స్వరములతోఁ గూడినవై, పృథక్=వేరుగా, భాస్వరాః=ప్రకాశించెడి, శాఖాః=వేద భాగములను చెట్ల కొమ్మలను, అహిపతిః=ఆదిశేషుఁడు, నిశి నిశి=ప్రతిరాత్రియు, సహస్రాభ్యాం=రెండువేలైన, దృగ్భిః=నేత్రములతో, అక్రమేణ= ఏక కాలమున, సాక్షాత్=ప్రత్యక్షముగా అనగా నేరుగా, శృణోతి= వినుచున్నాడు. పశ్యతి చ=చూచుచు నున్నాడు. (శేషనాగునకు వేయి పడగ లుండుట వలనను, నొక్కొక్క పడగకు రెండు కన్ను లుండుట వలన వేయి పడగలకు కలిసి రెండువేలు నేత్రములున్నవి కాన, రెండు వేల నేత్రములతో నతడు వినఁగలడు. శేషనాగునకు నేత్రములే చెవులు కాన వేదశాఖలు శబ్ద స్వరూపము లగుటవలన వినుట యుక్తమైనది. మఱియు నా వేదశాఖలు కిరణ పరిణామములని చెప్పుటవలన నేత్రము లతోఁ జూచుటయు సముచితమైనది) ఇతి=అని, జానే = తెలుసుకొను చున్నాను.

వి. వేదమయ వృక్షము సూర్యుని సహస్ర కిరణములుగాఁ బరిణమింపక పోయినను, బరిణమించినట్లు చెప్పుట వలనను, శేషనాగుడు సహస్ర నేత్రములతో సహస్ర శాఖలను ప్రతి రాత్రియు వినకపోయినను విని నట్లు చెప్పుటవలన నుత్ప్రేక్ష. "జానే" యని వ్యఞ్జకమునుఁ బ్రయో గించుటవలన నది వాచ్యము. వేదమును వృక్షముగా రూపించుట వలన రూపకము. ఆ యుత్ప్రేక్షకును రూపకమునకు నిట సఙ్కరము.

విశ్వేశ్వర భట్టారకుఁడు ఒక వేయి నేత్రములఁతో జూచునని వ్యాఖ్యానించెను. కాని యది చిన్త్యము. ఏలయనగా రెండువేల నేత్రము లను వినుటకును చూచుటకును వలసిన శక్తితోఁ గూడినవి. అనగా

నొకొక్క నేత్రమునకును శ్రవణశక్తియు దర్శనశక్తియు నుండుట వలన వానిలో నొక వేయిచే చూచుట, మఱియొక్క వేయిచే వినుటయు సంభవింపవు. కాన గ్రాహకములగు నేత్రములకు శ్రవణశక్తియు దర్శనశక్తియు నుండుటవలనను గ్రాహ్యములగు విషయములు శబ్ద రూపముగను, తేజోరూపముగ నుండుటవలనను సమస్త నేత్రములచే సమస్త వేదశాఖలను నేకకాలము నందే శేషనాగుఁడు చూచుననియు విననునియు చెప్పుటయే యుచితము.

సమాసములు :

శ్రుతిమయతరోః-శ్రుతిః స్వరూపం యస్య సః=శ్రుతిమయః, శ్రుతి మయ శ్చాసౌ తరుశ్చ=శ్రుతిమయతరుః, తస్య = శ్రుతిమయతరోః.
అధరాధ్వనా-అధర శ్చాసౌ అధ్వా చ = అధరాధ్వా, తేన = అధ రాధ్వనా.
విహరణకృతః-విహరణం కరోతీతి=విహరణకృత్, తస్య=విహరణ కృతః.
సహస్వరాః-సహ స్వరః యాసాం తాః=సహస్వరాః.

భావము :

భూమికి దిగువనున్న పాతాలాది లోకములలో సంచరించుచున్న వేద రూపమగు వృక్షమైన లేదా వేదరూపమగు శరీరము గల యీ యుదయించు సూర్యునియొక్క వేయి కిరణముల రూపముగ పరిణమించిన, యుదాత్తాది స్వర ములతోఁ గూడినట్టి సంకరము లేక వేరువేరుగా ప్రకాశించుచున్న వేదశాఖలను ప్రతిరాత్రియు శేషనాగుడు తన రెండువేల నేత్రములనెడి చెవులతోఁ జూచు చున్నాడు. వినుచు నున్నాడు. పాతాలాది లోకములకు సూర్యుడు పోయి నపుడు, అచ్చట నున్న శేషనాగునకు నా సూర్యభగవానుని వేయి కిరణముల రూపమున పరిణతి నొందిన వేదశాఖలను వినుటకు సౌకర్యము. ఆ సూర్యభగ వానుడు పాతాలమునం దున్నప్పుడు అచ్చట రాత్రి యుండదు. అప్పుడు భూలోకాదులయందే రాత్రి యుండును. కాన భూలోకమునందు రాత్రియున్న

ప్పుడు, అట్టి ప్రతిరాత్రియు పాతాలమున శేషనాగుడు వేదశ్రవణము గావించును. ఒకవేళ పాతాలమందు రాత్రి యున్నప్పుడు శేషనాగుడు వేదశ్రవణము చేయరాదా యనుట సరిగాదు. ఏల యనగా, పాతాలమందు రాత్రి యున్నచో నచ్చట సూర్యసంచార ముండదు. సూర్య సంచార మచట లేనపుడు, ఆ సూర్యుని సహస్ర కిరణ పరిణామ రూపములగు వేదములను శ్రవణము చేయుట కవకాశము లేదు గదా! కానఁ బాతాలమున సూర్యసంచార మున్నప్పుడే శేషనాగునకు వేద శ్రవణమున కవకాశమని యంగీకరింపవలయును. ॥52॥

శ్లో. బహునఖరతా యేషా మగ్రే ఖలు ప్రతిభాసతే
కమల సుహృద స్తేమీ భానోః ప్రవాలరుచః కరాః
ఉచిత ముచితం జాలే ష్వన్తః ప్రవేశిభి రాయతైః
కియదవయవై రేషా మాలిఙ్గితాఽఙ్గులివల్గుతా. 53

ప. వి. బహునఖరతా-యేషామ్-అగ్రే-ఖలు - ప్రతిభాసతే - కమలసుహృదః-తే-అమీ-భానోః-ప్రవాలరుచః-కరాః-ఉచితమ్ - ఉచితం - జాలేషు-అన్తః-ప్రవేశిభిః-ఆయతైః-కియదవయవైః-ఏషామ్-ఆలిఙ్గితా-అఙ్గులివల్గుతా.

అర్థము: యేషాం=ఏ కిరణముల యొక్క, అగ్రే=ఎదుట ననగా నూతన దశ యందు అనగా ప్రభాతమునందు, బహునఖరతా; బహు=అధికమైన, నఖరతా=తీక్ష్ణత్వము లేకయుండుట, పక్షాన్తరమున-అగ్రే = అగ్ర దేశమున, బహునఖరతా; బహు=అధికములైన, నఖరతా = గోళ్ళనుఁ గల్గియుండుట, ఖలు=నిశ్చయింపబడినదిగా, ప్రతిభాసతే = తెలియు చున్నది. కమల సుహృదః; కమల=పద్మములకు, సుహృదః=మిత్ర లైన, ప్రవాలరుచః=పగడపు కాంతులు గల్గిన, భానోః=సూర్యుని యొక్క, తే=అటువంటి, అమీ=ఈ కానవచ్చెడి, కరాః=కిరణములు (హస్తములు) (ప్రసర్పన్తి=ప్రసరించుచున్నవి. కావుననే) జాలేషు= గవాక్షములయందు,అంతః=లోపల,ప్రవేశిభిః=ప్రవేశించునట్టి,ఆయతైః పొడవైన, కియదవయవైః=కొన్ని యంశములచే, ఉచిత ముచితం= మిక్కిలి తగినట్లు, అఙ్గులి వల్గుతా; అఙ్గులి=వ్రేళ్ళయొక్క, వల్గుతా=

అందము, ఆలిఙ్గితా=పొందఁబడినది. కిరణములు హస్తరూపములుగా నుండుటవలన, కిరణాంశములు వ్రేళ్ళరూపములు గలవిగా భావింపఁబడినవి.

వి. వ్రేళ్ళ సౌందర్యము సూర్యకిరణముల యొక్క కొన్ని భాగములచే వహింపఁబడినదని చెప్పుటవలన నిదర్శనాలఙ్కారము, నఖరత-కరాది శబ్దములు నానార్థ సంశ్రయములగుటవలన శ్లేషాలఙ్కారము. ఈ శ్లేష నిదర్శనలకు సఙ్కరము.

సమాసములు :

బహునఖరతా - న,ఖరతా=నఖరతా,బహ్వీ చ సా నఖరతా చ=బహునఖరతా.పక్షాన్తరమున-బహవః నఖరాః యస్య సః=బహునఖరః, బహునఖరస్య భావః=బహునఖరతా.

కమలసుహృదః - కమలానాం సుహృదః=కమలసుహృదః.

ప్రవాలరుచః - ప్రవాలస్య రుగివ రుక్ యేషాం తే=ప్రవాలరుచః.

కియదవయవైః - కియన్తశ్చ తే అవయవాశ్చ=కియదవయవాః, తైః =కియదవయవైః.

అఙ్గులివల్గుతా - అఙ్గులీనాం వల్గుతా=అఙ్గులివల్గుతా.

భావము :

(ఆ సూర్యుని) కరములు-కిరణములు ప్రభాతమందు బహునఖరతలు. అనగా మిక్కిలి సుకుమారములు. కరములు-హస్తములు బహునఖరతలు-అనగా పెక్కు గోళ్లతోఁ గూడినవి. సూర్యకిరణములు మిక్కిలి సుకుమారములు. హస్తములు అగ్రభాగమందు పెక్కుగోరులతోఁ గూడినవి. మఱియు నా సూర్యకిరణములు కమలములను వికసింపఁజేయుటచే వానికి చుట్టములు. అందువలననే నఖరతలు అనగా మార్దవము గలవి. హస్తములు సౌందర్యము చేతను, మృదుత్వముచేతను, కమలములకు మిత్రములు. అనగా సదృశములు. ఇంకను నాకిరణములు పగడపు కాంతులు గలవి. హస్తములు పగడపు కాంతులు గలవి.

అట్టి సూర్యునికిరణములు ప్రసరించుచున్నవి. గవాక్ష రంధ్రముల యందు లోనఁ జొచ్చుకొనిన యీ కిరణములయొక్క (హస్తములయొక్క) పొడవైన యంశ ములచే, మిక్కిలి తగినట్లు వ్రేళ్ల సౌందర్యము పొందఁబడినది. అసలివ్విధముగా సూర్యకిరణములకు, హస్తముల సౌందర్య మబ్బినట్లు వర్ణింపఁబడినది. ॥53॥

శ్లో. నయ నయనయో ర్ద్రాక్ పేయత్వం ప్రతిష్ఠవతీ రమూః
భవన వలభీజాలాన్నాలా ఇవార్కకరాఙ్గులీః,
భ్రమదణుగణ క్రాన్తా భాన్తి భ్రమన్త్య ఇవాశు యాః
పునరపి ధృతాః కున్దే కిం వా న వర్ధకినా దివః. 54

ప. వి. నయ-నయనయోః-ద్రాక్-పేయత్వం-ప్రవిష్టవతీః-అమూః-భవన వల భీజాలాత్-నాలాః-ఇవ-అర్కకరాఙ్గులీః-భ్రమదణుగణక్రాన్తాః-భాన్తి-భ్రమన్త్యః-ఇవ-ఆశు-యాః-పునః-అపి-ధృతాః-కున్దే-కిం-వా-న-వర్ధకినా-దివః.

అర్థము: భవనవలభీజాలాత్; భవన=ఈ మేడయొక్క, వలభీ=పైభాగమందలి చంద్రశాలలయొక్క, జాలాత్=గవాక్షరంధ్రమునుండి, ప్రవిష్టవతీః=లోపలికిఁ బ్రవేశించిన, నాలా ఇవ=తామరతూండ్లవలెనున్న, అమూః=ఎదుటనున్న, అర్కకరాఙ్గులీః; అర్క=సూర్యునియొక్క, కర=కిరణము లనెడి హస్తములయొక్క, అఙ్గులీః=వ్రేళ్ళవలెనుండెడి యవయవములను, ద్రాక్=వెంటనే, నయనయోః=నేత్రములకు, పేయత్వం=పానము చేయఁదగియుండుటను, నయ=పొందింపుము, యాః=ఏసూర్యకిరణము లనెడి హస్తముల వ్రేళ్ళు; భ్రమదణుగణక్రాన్తాః; భ్రమత్=తిరుగుచున్న అణుగణ=త్ర్యణుక సమూహములచే, క్రాన్తాః=చుట్టఁబడినవై, ఆశు= శీఘ్రముగా, భ్రమన్త్య ఇవ=తిరుగుచున్నవో యనునట్లు, భాన్తి= ప్రకాశించుచున్నవి, పునరపి=మఱలను ననగా ముందువలె నిప్పుడును, దివః=స్వర్గముయొక్క, వర్ధకినా=చెక్కడపు పనిచేసెడి దేవతలశిల్పిచే, కుందే=సానపెట్టెడి యంత్రమునందు, ధృతాః వా న కిం?=చెక్కుటకై యుంచఁబడలేదా యేమి? ఒకసారి పూర్వము త్రోపుడు పట్టఁబడినవి. మఱల త్రోపుడు పట్టుటకై యుంచఁబడినవా? యని యర్థము. తప్పక

యుంచఁబడినవనియే యర్థము. మాటిమాటికిని తరిమిణి పట్టుటవలన నందుండి లేచిన సూక్ష్మములగు నంశములు తిరుగుచున్నట్లు కానఁబడు చున్నది. కావున తిరుగుట యుచితము.

పూర్వము స్వర్గమునందు సూర్యుని భార్యయైన సంధ్యాదేవికి సూర్యుడు తాకుట కశక్యముగా నుండెను. అప్పుడామె విశ్వకర్మను పిలచి యాసూర్యుని శాణయస్త్రమున, చెక్కించి, మెత్తదనము గలవానినిగాఁ జేయించుకొనినదని పురాణ కథ.

సమాసములు :

పేయత్వం - పాతుం యోగ్యం = పేయం, పేయస్య భావః = పేయత్వం, తత్ = పేయత్వమ్.

భవనవలభీజాలాత్ = భవనస్య వలభ్యః = భవనవలభ్యః, భవన వలభీనాం జాలం = భవనవలభీజాలం = భవనవలభీజాలం; తస్మాత్ = భవనవలభీజాలాత్,

అర్కకరాఙ్గులీః - అర్కస్య కరా ఏవ కరాః = అర్కకరాః, అర్కకరాణా మఙ్గుల్యః = అర్కకరాఙ్గుల్యః, తాః = అర్కకరాఙ్గులీః,

భ్రమదణుగణభ్రాన్తాః - భ్రమన్తశ్చ తే అణవశ్చ = భ్రమదణవః, భ్రమ దణూనాం గణాః = భ్రమదణుగణాః, భ్రమదణుగణైః భ్రాన్తాః = భ్రమ దణుగణభ్రాన్తాః.

భావము :

ఓ మహారాజా! నీ భవనముపైని చంద్రశాలలయొక్క గవాక్షరంధ్రముల నుండి, తామర తూండ్లవలెఁ బొడుగైన, సూర్యకిరణము లనెడి హస్తాంగులులు లోనఁ బ్రవేశించినవి. వానిని వెంటనే నీ నేత్రములతోఁ బానము చేయుము. ఆసూర్యకిరణములయందు త్ర్యణుకము లనఁబడు ధూళిరేణువులు తిరుగుచుండుట వలన వానితో నాకరాంగులులు చుట్టఁబడినవై తిరుగుచున్నవో యనునట్లు కనఁబడుచున్నవి. ఆ కరాంగుళులు పూర్వమువలె నిప్పుడును దేవశిల్పియగు విశ్వకర్మచే శాణయస్త్రమునందు నునుపుగలుగుటకై యుంచఁబడినవి గావా

యేమి? తప్పక కాగలవు. పూర్వము సూర్యుని శరీరము మిక్కిలి తీక్ష్ణముగా నుండుట వలనఁ దాకుటకు సాధ్యము గాకపోవుటవలన నతనిభార్యయగు సంధ్యాదేవి విశ్వకర్మకుఁ జెప్పి శాణయన్త్రముచే పలుమాఱులు సానఁబెట్టించి మృదువు గావించుకొన్నదని పురాణములు చెప్పుచున్నవి. ఇప్పుడు మఱల నావిధముగా నా సూర్య కరాగ్రములను సానబెట్టుటకై శాణయన్త్రమునం దుంచుట వలన రాలెడి పొడిగా యా త్రసరేణువులు కానవచ్చున్నవి. గవాక్షరంధ్రము నుండి లోనఁ బ్రవేశించిన సూర్యకిరణములలో తిరుగుచున్న కణములు త్రసరేణువులని చెప్పఁబడును. ॥54॥

శ్లో. దినమివ దివాకీర్తి స్తీక్ష్ణైః క్షురైః సవితుః కరై
స్తిమిర కబరీ లూనీం కృత్వా నిశాం నిరదీధరత్
స్ఫురతి పరితః కేశస్తోమై స్తతః పతయాలుభిః
ధ్రువ మధవలం తత్తచ్ఛాయచ్ఛలా దవనీతలమ్. 55

ప. వి. దినమ్-ఇవ -దివాకీర్తిః - తీక్ష్ణైః-క్షురైః- సవితుః - కరైః - తిమిరకబరీ లూనీం-కృత్వా- నిశాం- నిరదీధరత్-స్ఫురతి-పరితః- కేశస్తోమైః-తతః- పతయాలుభిః-ధ్రువమ్-అధవలం - తత్తచ్ఛాయచ్ఛలాత్ - అవనీతలమ్-

అర్థము : దినం=పగలు, దివాకీర్తి రివ=మంగలివలె, తీక్ష్ణైః=పదునైన, (తీక్ష్ణములైన), సవితుః=సూర్యునియొక్క, కరైః=కిరణము లనెడి, క్షురైః=కత్తులచే, నిశాం=రాత్రిని (వ్యభిచరించు భార్యనువలె), తిమిర కబరీలూనీం; తిమిరకబరీ=కొప్పువంటి చీకటిని, లూనీం=తెగగొట్టఁబడిన దానితోఁ గూడిన దానినిగా, కృత్వా=చేసి, నిరదీధరత్ (ఇవ)= వెడలఁగొట్టెనో యనునట్లున్నది. తత్తచ్ఛాయ చ్ఛలాత్; తత్తత్=ఆయా గృహములు మన్నగువాని యొక్క, ఛాయా=నీడయొక్క, ఛలాత్= నెపమువలన, పరితః=చుట్టును, పతయాలుభిః=పడునట్టి, కేశస్తోమైః= కురుల మొత్తములచే, అవనీతలం = భూమియొక్క పైభాగము, అధవలం = నల్లనిదిగా, స్ఫురతి = ప్రకాశించుచున్నది, ధ్రువం = నిశ్చయము.

వి. ఇండ్లు మున్నగువాని నీడలు కురులు గాకపోయినను కురులుగా భావింపఁ బడుటవలన నుత్ప్రేక్ష. ఆయా గృహములు మున్నగువాని నీడల'ఛలము' వలన నని చెప్పుటచే నపహ్నవాలఙ్కారము. ఈ యపహ్నవముచే నాయుత్ప్రేక్ష యనుప్రాణితము.

సమాసములు :

దివాకీర్తిః - దివా కీర్తిః యస్య సః = దివాకీర్తిః.
తిమిరకబరీలూనం - తిమిరం కబరీవ = తిమిరకబరీ, తిమిరకబరీ లూనా యస్యా స్సా = తిమిర కబరీ లూనీ, తాం = తిమిర కబరీలూనీం.
కేశస్తోమైః - కేశానాం స్తోమాః = కేశస్తోమాః, తైః = కేశస్తోమైః.
అధవలం - న ధవలం = అధవలం.
తత్తచ్ఛాయచ్ఛలాత్ - తేషాం తేషాం ఛాయా = తత్తచ్ఛాయం. తత్తచ్ఛాయస్య ఛలం = తత్తచ్ఛాయచ్ఛలం, తస్మాత్ = తత్తచ్ఛాయ చ్ఛలాత్.
అవనీతలం - అవన్యాః తలం = అవనీతలమ్.

భావము :

పగలనెడి మంగలి పదునైనవియు, తీక్ష్ణములైనవియునగు సూర్యకిరణము లనెడి కత్తులచే వ్యభిచరించెడి భార్యయో యనునట్లున్న రాత్రిని, కొప్పువంటి చీకటిని క్షౌరము గావించి యనగాఁ దలను ముండనము గావించి యింటినుండి వెడలఁగొట్టెను. పిదప నాయా గృహాదులయొక్క నీడల నెపమున చుట్టునుఁ బడుచున్న కురుల మొత్తములచే, భూతలము నల్లఁబడినదై ప్రకాశించుచున్నది. ఇది నిశ్చయము. ॥౮౮॥

శ్లో. బ్రూమ శ్శఙ్ఖం తవ నల! యశః శ్రేయసే సృష్టశబ్దం
యత్సోదర్యః స దివి లిఖితః స్పష్ట మస్తి ద్విజేంద్రః,
అద్ధా శ్రద్ధాకర మిహ కరచ్ఛేద మప్యస్య పశ్య
మ్లానిస్థానం తదపి నితరాం హారిణేయః కలఙ్కః. 56

ప. వి. బ్రూమః-శఙ్ఖం-తవ-నల- యశః- శ్రేయసే- సృష్టశబ్దం-యత్సోదర్యః-సః-దివి-లిఖితః-స్పష్టమ్- అస్తి- ద్విజేన్ద్రః- అద్ధా- శ్రద్ధాకరమ్- ఇహ-కరచ్ఛేదమ్-అపి-అస్య-పశ్య-మ్లానిస్థానం-తత్- అపి-నితరాం-హారిణేయః-కలఙ్కః.

అర్థము: నల=ఓ నలమహారాజా! తవ = నీయొక్క, యశః = కీర్తిని, శ్రేయసే=మంగలము కొఱకు, సృష్టశబ్దం = సృజింపఁబడిన ధ్వని గల్గిన యనగా దేవపూజ మున్నగు శుభకర్మలయందు శబ్దముఁ జేసిన, శఙ్ఖం = శంఖమునుగా ననగా శఙ్ఖముతో సమానమైన దానినిగా, బ్రూమః=చెప్పుదుము, శఙ్ఖధ్వని మఙ్గలప్రద మగుటవలన నలుఁడు పవిత్రమగు కీర్తి గలవాఁ డగుటవలన నతని కీర్తి లోకములకు శుభ దాయకము. మఱియు, శంఖము, నలునికీర్తి యను నీరెండును సమాన మైన తెల్లఁదనమునుఁ గల్గియున్నవి.

లేదా-శ్రేయసే=స్వర్గప్రాప్తికై, సృష్ట=సృజింపఁబడిన శబ్దము గల, శంఖం=శఁఖమును, యశః=తన కీర్తిగా, బ్రూమః=చెప్పుదుము. యత్సోదర్యః; యత్= ఏ కీర్తిని, సోదర్యః=సహోదరుడగు (శంఖ మును, చంద్రుడును సముద్రములో పుట్టినవారు),సః=ఆ ప్రసిద్ధుఁడగు, చంద్రః=చంద్రుఁడు, దివి=ఆకసమునందు, లిఖితః=చిత్రింపఁబడిన వాడుగా, స్పష్టం=స్పష్టముగా, అస్తి=కలదు, (అనగా సూర్యోదయ కాలమందు కిరణములు పోవుటవలన నా చంద్రుఁడు కాన్తిరహితుడై యాకసము చిత్తరువువలె వ్రాయఁబడెనని యర్థము), ఇహ=ఇప్పుడు అనగా నీ ప్రభాతకాలమునందు, అశ్రద్ధాకరం = కాంతి లేనందువలన నశ్రద్ధనుఁ గల్గించునట్టి లేదా శ్రద్ధాకరం=ప్రత్యక్షముగా నుండుటవలన విశ్వాసమును గల్గించు, అస్య=ఈ చంద్రునికి, అద్ధా=సత్యమైన, అనగా సూర్యకాన్తిచే తిరస్కరింపబడుటవలన యథార్థమైన, కర చ్ఛేద=కిరణనాశమును, పశ్య=చూడుము, కిఞ్చ=మఱియు, హారిణః= హరిణరూపమైన, యః=ఏ, కలఙ్కః=చిహ్నము (అత్ర=ఇచ్చట; విద్యతే=కలదు) తదపి = ఆ చిహ్నమును, నితరాం=మిక్కిలి, మ్లానిస్థానం, మ్లాని = మాలిన్యమునకు, స్థానం=స్థానము, ఏలయనగా

దానియందును ప్రభావము లోపించినది. పశ్య=చూడుము, ఇందువలన శీఘ్రముగా పడకనుండి లెమ్ము.

మఱియు, శ్రేయసే=ధర్మోపదేశరూపమైన మంగలమునకై, సృష్ట శబ్దం; సృష్ట=రచియింపఁబడిన, శబ్దం = స్మృతిగ్రంథము గల్గిన, శఙ్ఖం=శంఖుడని పేరుగల మునిని, తవ=నీ యొక్క, యశః= కీర్తితో సమానమైన వానిని, లేదా - శఙ్ఖం=శంఖుడను మునిని, తవ= నీయొక్క, యశఃశ్రేయసే; యశః=కీర్తియొక్క యుత్కర్షరూప మైన, శ్రేయసే=మంగలము కొఱకు, (అతడు రచియించిన విధి ననుస రించి కర్మ ననుష్ఠించుటవలన యశము వర్ధిల్లుటవలన) సృష్టశబ్దం= రచియింపబడిన ధర్మశాస్త్రమును, బ్రూమః=చెప్పెదము, యస్య=ఏ శంఖుని యొక్క, సోదర్యః=సోదరుఁడు, సః=ఆ ప్రసిద్ధుడైన, ద్విజేన్ద్రః = బ్రాహ్మణోత్తముఁడు, లిఖితః=లిఖితుడని పేరుగల ముని, దివి=స్వర్గమునందు, స్పష్టం=అందఱిచే దెలియఁబడి నందు వలన స్ఫుటముగా, అస్తి=ఉన్నాడు, ఇతి=ఇది, అద్ధా=సత్యము, కిఞ్చ=మఱియు, అస్మిన్=ఈ శంఖలిఖితుల చరిత్రము విషయమున, శ్రద్ధాకరం= విశ్వాసమును గల్గించెడి, అస్య=ఈ లిఖితునియొక్క, కరచ్ఛేదమపి=హస్తచ్ఛేదమును గూఁడ, ననగా దొంగతనమను నేర మునకు రాజాజ్ఞచేఁ జేయఁబడిన హస్తచ్ఛేదమును సైతము, పశ్య= చూడుము అనగా వివేచించుము. ఇది పురాణ ప్రసిద్ధమైనది. హారిణః= జ్యేష్ఠ సోదరుఁడైన శంఖమునియొక్క యాశ్రమమందు ఫలములను నపహరించిన లిఖితునకు, యః=ఏ, కలఙ్కః=ఫలములనుఁ జౌర్యముఁ జేయుటయను నపవాదము గలదో, తదపి=అదియు, నితరాం=మిక్కిలి, మ్లానిస్థానం = దుఃఖమునకు కారణమైనది. అని (జానీహి=తెలిసి కొనుము)

వి. ఇచ్చట విశేషణ విశేష్యములు రెండును శ్లేషతోఁ గూడినందువలన, నభిధా వృత్తి ప్రకృతార్థముచే నియంత్రితమైనందువలన నప్రకృతార్థము ధ్వని యగుచున్నది.

''మహాభారతమందలి శాంతిపర్వగత సుద్యుమ్నోపాఖ్యానమున.

''తతః స పృథివీపాలో లిఖితస్య మహాత్మనః ।
కరౌ ప్రచ్ఛేదయామాస ధృతదండో జగామ సః॥

యని ఫలములను దొంగిలించిన లిఖితమునికి రాజు కరచ్ఛేదమునుఁ జేయించెను. ఆ లిఖితు డా దండమును స్వీకరించి వెళ్ళెనని చెప్పఁబడినది.

సమాసములు :

సృష్టశబ్దం- సృష్టః శబ్దః యేన సః=సృష్టశబ్దః, తం=సృష్టశబ్దం.
యత్సోదర్యః- యస్య సోదర్యః= యత్సోదర్యః.
ద్విజేన్ద్రః- ద్విజానా మిన్ద్రః=ద్విజేన్ద్రః.
శ్రద్ధాకరం- శ్రద్ధాం కరోతీతి=శ్రద్ధాకరః, తం=శ్రద్ధాకరం.
కరచ్ఛేదం- కరాణాం కరయోః వా ఛేదః=కరచ్ఛేదః, తం= కరచ్ఛేదం.
మ్లానిస్థానం- మ్లానేః స్థానం=మ్లానిస్థానం, తత్=మ్లానిస్థానమ్.
హారిణః- హరిణస్య అయం=హారిణః.

భావము :

ఓ నలమహారాజా! నీ కీర్తిని, దేవపూజాది శుభకార్యములందు మంగళమునకై ధ్వని నొసంగెడి శంఖముతో సమానముగాఁ జెప్పెదము. లేదా స్వర్గసాధనమైన శబ్దముగల శంఖమును నీ కీర్తిగా వర్ణింతుము. నీ యా కీర్తికి ధావల్యము మున్నగు గుణముల చేతను, సముద్రమునందు శంఖముతోఁబాటు పుట్టుటవలనను సహోదరుఁడగు నా ప్రసిద్ధుడైన చంద్రు డాకసమునందు సూర్యకాంతిచేఁ బరాభూతుఁడై ప్రాణములేని చిత్తరువుగా వ్రాయఁబడియున్నాడు. మఱియు నీ ప్రభాతకాలమునందు నమ్మదగిన విషయ మేమనగా, నీ చంద్రుడు సూర్యకాన్తిచేఁ దిరస్కృతుఁడై కరచ్ఛేదమును ననగా కిరణనాశమునుఁ బొంది యున్నాడు. మఱియు నాతనియందు జింక యనెడి కలంకము గూడ నున్నది. అదియు మిక్కిలి మాలిన్యమునకు కారణమైనది చూడుము. కాన శీఘ్రముగా సెజ్జనుండి లెమ్ము.

పక్షాంతరమున-ధర్మోపదేశ రూపమగు మంగలమునకై స్పష్టశబ్దుడనగా స్మృతి గ్రంథమును రచియించిన శంఖముని నీయశస్సునకు తుల్యమైన యశస్వి. లేదా యాశంఖమునిని నీకీర్తియొక్క యాధిక్యరూపమగు మంగలమునకై ధర్మశాస్త్రమును రచియించిన వానినిగా జెప్పెదము. ఆశంఖుని సోదరుడగు నా ప్రసిద్ధుడైన లిఖితుడను బ్రాహ్మణోత్తముడు స్వర్గమునందుండుట యందఱికిని విదితమైన విషయము. ఈ శంఖలిఖితుల చరిత్ర విషయమున విశ్వసింపదగిన దొకటి కలదు. ఆలిఖితుడు సోదరుడగు శంఖుని యాశ్రమమునందు ఫలముల నపహరించుటవలన నతనికి రాజాజ్ఞచే గరచ్ఛేదము జరిగినది. అది కలఙ్కమై మిక్కిలి విషాద హేతువైన దనియు దెలిసికొనుము ॥56॥

శ్లో. తారాశఙ్ఖ విలోపకస్య జలజం తీక్ష్ణత్విషో భిన్దతః
సారమ్భం చలతా కరేణ నిబిడాం నిష్పీడనాం లంభితః,
ఛేదార్ధోపహృతామ్బుకమ్బుజ రజో జమ్బాల పాణ్డూభవ
చ్ఛఙ్ఖ చ్ఛిత్కరపత్రతా మిహ వహ త్యస్తంగతార్ధో విధుః.

ప. వి. తారాశఙ్ఖ విలోపకస్య-జలజం-తీక్ష్ణత్విషః- భిన్దతః- సారమ్భం-చలతా - కరేణ-నిబిడాం - నిష్పీడనాం - లమ్భితః - ఛేదార్ధోపహృతామ్బుకమ్బుజ రజో జమ్బాల పాణ్డూభవచ్ఛఙ్ఖ చ్ఛిత్కరపత్రతామ్- ఇహ - వహతి- అస్తం-గతార్ధః-విధుః.

అర్థము: తారాశఙ్ఖ విలోపకస్య; తారా = నక్షత్రములనెడి, శంఖ = శంఖములను, విలోపకస్య = ప్రభాత కాంతులచే నశింపజేయువాడును, (భేదించువాడును), జలజం = పద్మమును, శంఖమును, భిన్దతః = భేదించువాడును ననగా శంఖములను ఖండించువాడును, పద్మమును వికసింపజేయువాడును, శంఖమును జేతికి కంకణాది భూషణములుగా జేయుటచే రంధ్రములు వేసి మలచువాడును, తీక్ష్ణత్విషః = తీక్ష్ణమైన కాంతిగలవాడు, తీక్ష్ణమగు సాధనమును దాల్చిన యొక శంఖకారునికిని, సారమ్భం = ప్రయత్నముతో, చలతా = ప్రసరించెడి, అనగా భేదించు కార్యమున లగ్నమై యుండుటవలన ముందుకు వెనుకకు మాటిమాటికి

గదులుచున్నట్టి, కరేణ=కిరణము చేతను, హస్తముచేతను, నిబిడాం= గట్టి, నిష్పీడనాం=బాధించుటను, పట్టుకొనుటను, లమ్భితః=పొందింపఁ బడిన, అస్తం = కనఁబడకపోవుటను, గతార్ధః, గత = పొందిన, అర్ధః=సగపాలు గల్గిన, విధుః=చంద్రుఁడు, ఇహ=ఈ యర్ధాస్త మయపు సమయమునందు, ఛేదార్థోపహృతామ్బుకమ్బుజరజో జమ్బాల పాణ్డుభవచ్ఛఙ్ఖ చ్ఛిత్క్రరపత్రతాం; ఛేదార్థ= నక్షత్రరూపములైన శంఖములను ఛేదించుటకై, ఉపహృత = సమీపమునకుఁ దేఁబడిన, అంబు = ఉదకముతోడ, కమ్బుజ = ఛేదింపఁబడు శంఖములనుండి యేర్పడిన, రజః=అంపముతోఁ గోయుట వలన నేర్పడు పొడియొక్క, జమ్బాల=అడుసుతో, పాణ్డుభవత్=తెల్లఁబడుచున్న, శంఖచ్ఛిత్= శంఖములను ఛేదించునట్టి, కరపత్రతాం = అంపముగా నుండుటను, వహతి ఇవ=వహించుచున్నాడో యనునట్లున్నాడు. శంఖచ్ఛేదకమగు అంపము, అర్ధచంద్రాకారముగా నుండుటవలన నర్ధాస్తమయముఁ బొందిన చంద్రుడు ఆ అంపమువలె నున్నాడని యర్థము.

వి. అర్ధచంద్రుఁడు, శంఖచ్ఛేదకమగు అంపము గాకపోయినను నట్టి అంపముగా భావింపఁబడుటవలన నుత్ప్రేక్ష. వ్యఞ్జకమునుఁ బ్రయోగింప నందువలన నది గమ్యము.

సమాసములు :

తారాశఙ్ఖవిలోపకస్య - తారా ఏవ శఙ్ఖాః=తారాశఙ్ఖాః, తారాశఙ్ఖానాం విలోపకః=తారాశఙ్ఖ విలోపకః, తస్య=తారాశఙ్ఖవిలోపకస్య.

తీక్ష్ణత్విష - తీక్ష్ణా త్విట్ యస్య సః=తీక్ష్ణత్విట్, తస్య=తీక్ష్ణత్విషః.

సారమ్భం - ఆరమ్భేన సహితం యథా తథా=సారమ్భమ్.

ఛేదార్థోపహృతామ్బుకమ్బుజరజోజమ్బాల పాణ్డుభవచ్ఛఙ్ఖ చ్ఛిత్క్రర పత్రతాం - ఛేదాయ=ఛేదార్థం, ఛేదార్థ ముపహృతం= ఛేదార్థోపహృతం; ఛేదార్థోపహృతం చ తత్ అమ్బు చ=ఛేదార్థోపహృ తామ్బు, ఛేదార్థోపహృతామ్బునా కమ్బుజం = ఛేదార్థోపహృతామ్బు కమ్బుజం, ఛేదార్థోపహృతామ్బుజస్య రజః = ఛేదార్థోపహృతామ్బు

కమ్బుజరజః, ఛేదార్థోపహృతామ్బుకమ్బుజరజసః జమ్బాలః=ఛేదార్థోపహృతామ్బు కమ్బుజ రజోజమ్బాలః, అపాణ్డు పాణ్డు సమ్పద్యమానం భవత్ = పాణ్డూభవత్, ఛేదార్థోపహృతామ్బుకమ్బుజరజోజమ్బాలేన పాణ్డూభవత్ = ఛేదార్థోపహృతామ్బుకమ్బుజరజోజమ్బాలపాణ్డూభవత్, శంఖం ఛినత్తీతి=శంఖచిత్, శంఖచ్చిచ్చ తత్ కరపత్రం చ=శంఖచ్చిత్కరపత్రం, ఛేదార్థోపహృతామ్బుకమ్బుజరజోజమ్బాలపాణ్డూభవచ్చ తత్ శంఖచ్చిత్కరపత్రం చ=ఛేదార్థోపహృమ్బుకమ్బుజరజోజమ్బాల పాణ్డూభవచ్ఛంఖచ్చిత్కరపత్రం, ఛేదార్థోపహృతామ్బుకమ్బుజరజో జమ్బాలపాణ్డూ భవచ్ఛఙ్ఖచ్చిత్కరపత్రస్య భావః = ఛేదార్థోపహృతామ్బుకమ్బుజ రజోజమ్బాలపాణ్డూ భవచ్ఛఙ్ఖచ్చిత్కర పత్రతా, తాం = ఛేదార్థోపహృతామ్బుకమ్బుజరజోజమ్బాలపాణ్డూభవచ్ఛఙ్ఖచ్చిత్కర పత్రతామ్.

భావము :

సూర్యోదయముచే నక్షత్రములు లోపించినవి. అట్లు నక్షత్రములను నన్తర్ధానము గావించువాడును (ఛేదించువాడును) అట్లే పద్మమును, శంఖమును, భేదించువాడును ననగా పద్మమును వికసింపఁజేయువాఁడును, శంఖమును కఙ్కణములు మున్నగు భూషణములకై ఛేదించి రంధ్రములు వేయువాడుననగు తీక్ష్ణాంశువునకు - ననగా తీక్ష్ణకిరణములుగల సూర్యునకును (తీక్ష్ణమగు సాధనమును ధరించిన శంఖకారునకును) సంబంధించినదియు, ఛేదించు కార్యమందు ముందుకు వెనుకకు చలించునదియునగు కరముచే ననగా కిరణముచే (హస్తముచే) గట్టియైన బాధను పట్టుఁబొందింపఁబడినవాడై యస్తమయమునుఁ బొందిన తన యర్ధభాగముగల్గిన చంద్రు డీసమయమున నక్షత్రములనెడి శంఖములను ఖండించుటకు సౌకర్య మేర్పడుటకై తేఁబడిన జలముతోఁగూడిన శంఖపు పొదుల యడుసుతోఁ దెల్లఁబడిన శంఖచ్ఛేదకమగు అంపమై యున్నాడు. అనగా సూర్యుడుదయింపగనే నక్షత్రము లన్తర్ధానము నొందినవి. చంద్రుఁడును నస్తమింపఁ దొడగెను. అందులోను నతని మండలమున నగపాలు అస్తమించినది. సూర్యుడనెడి శంఖకారుఁడు నక్షత్రము లనెడి శంఖమును చెక్కి రంధ్రములను చేసి

భూషణములను నిర్మించుచున్నాడు. దాని కాశంఖములను కోయుటకుఁ దేఁబడిన నీటితోఁ గలసిన శంఖచూర్ణముతో నదు నైనది. అయదుసు, ఆ ఆంపము పైఁ బడుటచే తెల్లఁబడినది. శంఖాదులనుఁ గోసెడి అంపము లర్ధచంద్రాకృతినిఁ గల్గి యుండును. కాన నిప్పుడా యస్తమించు చంద్రుని యర్ధభాగ మాయదుసుపడిన అంపముగా నున్నదని యాశయము ॥67॥

శ్లో. జలజభిదురీభావం ప్రేప్సుః కరేణ నిపీడయ
త్యశిశిరకర స్తారాశఙ్ఖప్రపఞ్చవిలోపకృత్,
రజనిరమణ స్యాస్త క్షోణీధరార్ధపిధావశా
ద్దధత మధునా బిమ్బం కమ్బుచ్ఛిదః కరపత్రతామ్. ॥1॥

ప. వి. జలజభిదురీభావం- ప్రేప్సుః- కరేణ- నిపీడయతి- అశిశిరకరః-తారాశఙ్ఖప్రపఞ్చవిలోపకృత్ - రజనిరమణస్య - అస్తక్షోణీధరార్ధపిధావశాత్ - దధతమ్-అధునా-బిమ్బం-కమ్బుచ్ఛిదః-కరపత్రతామ్.

అర్థము : తారాశఙ్ఖప్రపఞ్చవిలోపకృత్; తారా = నక్షత్రములయొక్కయు, శఙ్ఖ = శంఖములయొక్కయు, ప్రపఞ్చ = ప్రపఞ్చమునకు, విలోపకృత్ = అన్తర్ధానముగావించిన, అశిశిరకరః = సూర్యుడు, జలజభిదురీభావం; జలజ = కమలమునకును శంఖమునకును, భిదురీభావం = వికాసత్వమును, విదారకత్వమును (వజ్రత్వమును) కరేణ = కిరణముచే, హస్తముచే, ప్రేప్సుః = పొందఁగోరినవాఁడై, నిపీడయతి = పీడించుచున్నాడు. మిక్కిలి ధారణఁ జేయుచున్నాడు. రజనిరమణస్య = రాత్రికి ప్రియుడైన చంద్రునియొక్క, బిమ్బం = మణ్డలము, అస్తక్షోణీధరార్ధపిధావశాత్; అస్తక్షోణీధర = అస్తాచలమునందు, పిధావశాత్ = మఱుగుపడుటవలన, కమ్బుచ్ఛిదః = శంఖమునుఁ గోయువానియొక్క, కరపత్రతాం = అంపముగానుండుటను, దధతం = వహించుచున్నాడని యర్థము.

సమాసములు :

జలజభిదురీభావం — అభిదురస్య భిదురస్య సమ్పద్యమానస్య భావః = భిదురీభావః, జలజస్య భిదురీభావః = జలజభిదురీభావః, తం = జలజభిదురీభావం.

తారాశఙ్ఖ ప్రపఞ్చ విలోపకృత్ - తారాశ్చ శంఖాశ్చ = తారాశంఖాః, తారాశంఖానాం ప్రపఞ్చః = తారాశంఖప్రపఞ్చః, తారాశంఖ ప్రపఞ్చస్య విలోపః = తారాశంఖప్రపఞ్చవిలోపః, తారాశంఖ ప్రపంచవిలోపం కరోతీతి = తారాశంఖ ప్రపంచ విలోపకృత్.

రజనిరమణస్య - రజనేః రమణః = రజనిరమణః, తస్య = రజని రమణస్య.

అస్తక్షోణీధరార్ధ పిధావశాత్ - క్షోణీం ధరతీతి = క్షోణీధరః, అస్త ఇతి క్షోణీధరః = అస్తక్షోణీధరః, అర్ధస్య పిధా = అర్ధపిధా, అస్తక్షోణీ ధరే అర్ధపిధా = అస్తక్షోణీధరార్ధపిధా, అస్తక్షోణీధరార్ధపిధాయాః వశః = అస్తక్షోణీధరార్ధపిధావశః, తస్మాత్ = అస్తక్షోణీధరార్ధ పిధావశాత్.

కమ్బుచ్ఛిదః - కమ్బునః ఛిత్ = కమ్బుచ్ఛిత్, తస్య కమ్బుచ్ఛిదః.

కరపత్రతాం - కరపత్రస్య భావః = కరపత్రతా, తాం = కరపత్రతామ్.

భావము :

తార లనెడి శంఖములను నాకసమునందు లోపింపఁజేసెడి సూర్యుడు జలజమునకు - అనగా పద్మమునకును, శంఖమునకును, భిదురత్వమును అనగా కమలమునకు వికాసకత్వముచేతను, శంఖమునకు విదారకత్వముచేతను, వజ్రత్వమును వహించును. వజ్రము భేదకము గదా ! చంద్రబింబ మస్తపర్వతమున సగపాలు మఱుగుపడినందువలన నది శంఖకారుని అంపపు టాకారమును వహించుచున్న చంద్రబింబము నా సూర్యుడు పీడించుచున్నాడు. అనగా తన కిరణములచే నతని కాన్తినిఁ దిరస్కరించుచున్నాడని యర్థము. ॥1॥

ఈ శ్లోకమునుఁ త్రికాళ వ్యాఖ్యాకారుడు వ్యాఖ్యానించెను. ఇచ్చటి 57 వ శ్లోకముతో సమానార్థకము. కాన ప్రక్షేపమని తోచుచున్నది ॥1॥

శ్లో. యత్పాథోజవిముద్రణప్రకరణే నిర్నిద్రయ త్యంశుమాన్
దృష్టీః పూరయతి స్మ యజ్జలమహోమఞ్జౌ సహస్రం హరిః,

సాజాత్యం సరసీరుహామపి దృశా మప్యస్తి తద్వాస్తవం
యన్మూలాఽఽద్రియతేతరాం కవితృభిఃపద్మోపమా చక్షుషః.

ప. వి. యత్పాథోజ విముద్రణ ప్రకరణే-నిర్నిద్రయతి- అంశుమాన్-దృష్టీః-పూరయతి-స్మ-యత్-జలరుహాం-అక్ష్ణా-సహస్రం- హరిః - సాజాత్యం-సరసీరుహామ్-అపి-దృశామ్- అపి-అస్తి -తత్ - వాస్తవం-యన్మూలా-ఆద్రియతేతరాం-కవితృభిః-పద్మోపమా-చక్షుషః.

అర్థము : యత్ = ఎందువలన, అంశుమాన్ = సూర్యుడు, పాథోజవిముద్రణ ప్రకరణే; పాథోజ = తామర పూవుల యొక్క, విముద్రణ = వికసింప జేయుటయొక్క, ప్రకరణే = ప్రసక్తియందు, దృష్టీః = జనుల నేత్రము లను, నిర్నిద్రయతి = నిద్రలేని వానినిగాఁ జేయుచున్నాడు. తథా = అట్లే యత్ = ఎందువలన, హరిః = విష్ణువు, జలరుహాం = శివపూజకై తెచ్చిన తామర పూవుల యొక్క సహస్రం = వేయిని, అక్ష్ణా = తన నేత్రముచే పూరయతి స్మ = (ఒకటి తక్కువకాగా) తన కంటితోఁ నింపుచునుండెనో అనగా తన కన్నులు గూడ పద్మముల వంటివి గాన నొకటి కొఱవ యైనప్పుడు దానికై తన కన్నులనుంచి యాకొఱతను దీర్చుచుండెనని యర్థము. కావుననే శివమహిమ్న స్తోత్రమునందు 'హరిస్తే సాహస్రం కమలబలి మాధాయ పదయోః, యదేకోనే తస్మిన్ నిజ ముదహర న్నేత్ర కమలమ్" అని చెప్పఁబడి యున్నది. తత్ = అందువలన; సరసీరుహా మపి = కమలములకును, దృశామపి = నేత్రములకును వాస్తవం = నిజ మైన, సాజాత్యం = సమానజాతిని కల్గియుండుట, అస్తి = ఉన్నది. హరియు సూర్యుడునుఁ జేసిన పైకార్యములనుఁ బట్టి పద్మములకు నేత్ర ములకును సమాన జాతీయత యున్నదను విషయమునందు సంశయము లేదు. కానిచో పద్మ వికాస ప్రకరణముతో బాధ యేర్పడును. అట్లు సాజాత్యమే లేనిచో పద్మములకు బదులు కన్నులనుంచుటయు సరిపడదు. బంగారు కొఱవ యైనప్పుడు బంగారునే పెట్టవలయును కాని సీసము నుంచము గదా ? కవితృభిః = కవులచే, యన్మూలా, యత్ = ఏసమాన జాతీయత్వము, మూలా = మూలముగా గల్గిన, చక్షుషః = నేత్రమునకు పద్మోపమా; పద్మ = కమలములతో, ఉపమా = సామ్యము, ఆద్రియతే

తరాం=మిక్కిలి యాదరింపఁబడు చున్నది మంచి వస్తువులైన బంగారు నకును, వెండికిని, వైజాత్యముచే, సామ్యము కుదురదు గదా ! జను లందఱును మేల్కాంచిరి. నీవును మేల్కాంచుమని యర్థము.

సమాసములు :

పాథోజవిముద్రణ ప్రకరణే - పాథస్సు జాయన్త ఇతి=పాథోజాని, పాథోజానాం విముద్రణం=పాథోజవిముద్రణం, పాథోజవిముద్రణస్య ప్రకరణం=పాథోజవిముద్రణ ప్రకరణం, తస్మిన్=పాథోజవిముద్రణ ప్రకరణే.

నిర్నిద్రయతి - నిర్గతా నిద్రా యాభ్య స్తాః=నిర్నిద్రాః; నిర్నిద్రాం కరోతీతి=నిర్నిద్రయతి.

సాజాత్యం - సమానా జాతిః యేషాం తే=సజాతయః, సజాతీనాం భావః=సాజాత్యం.

యన్మూలా - యత్ మూలం యస్యా స్సా=యన్మూలా.

పద్మోపమా - పద్మైః ఉపమా=పద్మోపమా.

భావము :

సూర్యుడు పద్మములను వికసింపఁజేయు సందర్భమునందే జనుల నేత్రము లను సైతము వికసింపఁజేయుచున్నాడు. అనగా వానినిద్రనుఁ తొలగించు చున్నాడు. అట్లే విష్ణువు శివపూజకై తెచ్చిన కమలములలో వేయింటి కొకటి కొఱవఁబడినదోఁ తనకంటినుంచి పూర్తిచేయుచున్నాడు. కావుననే-

హరి స్తే సాహస్రం కమలబలి మాధాయ పదయోః ।
యదేకోనే తస్మి న్నిజ ముదహర న్నేత్రకమలమ్ ॥ అని శివమహిమ్నః స్తోత్రమునందుఁ జెప్పఁబడినది. అట్లు సూర్యుడును విష్ణువును చేయుటవలన పద్మములకును, నేత్రములకు వాస్తవికమైన సాజాత్యము సిద్ధించుచున్నది. అట్లు కానిచో, సూర్యుడు పద్మములను వికసింపఁజేయుసందర్భమున జనుల నేత్రము లలోని నిదురనుఁ దొలగించి వానిని సైతము వికసింపఁజేయుటయు, విష్ణువు శివుని

పాదపూజఁ జేయుసందర్భమున పద్మ మొకటి కొఱవఁబడినచో తననేత్రముచే దానినిఁ బూరించుటయు, సరిపడదు. కాన నా పద్మములకును, నేత్రములకును, సాజాత్యము సిద్ధించినదని యర్థము. కవులు సైత మీ సాజాత్యము ననుసరించియే నేత్రములకు పద్మములతోటి సామ్యమును తమవర్ణనలయందుఁ గల్పించు చున్నాడు. కావున పద్మములు వికసించినవి. జనులు మేల్కొనిరి. నీవును మేల్కొనుమని యాశయము ॥58॥

శ్లో. అవైమి కమలాకరే నిఖిలయామినీయామిక
శ్రియం శ్రయతి యత్ పురా వితతపత్త్రినేత్రోదరమ్।
తదేవ కుముదం పునర్దిన మవాప్య గర్భభ్రమ
ద్ద్విరేఫరవఘోరణాఘన ముపైతి నిద్రాముదమ్. 59

ప. వి. అవైమి- కమలాకరే- నిఖిలయామినీయామికశ్రియం- శ్రయతి- యత్- పురా-వితతపత్త్రి నేత్రోదరం- తత్- ఏవ-కుముదం- పునః- దినమ్- అవాప్య-గర్భభ్రమ ద్ద్విరేఫరవ ఘోరణాఘనమ్- ఉపైతి-నిద్రాముదమ్.

అర్థః- యత్ = ఏ, కుముదం = కలువ, పురా = దీనికంటెఁ బూర్వము, కమలాకరే = తామరకొలనియందు, పక్షాన్తరమున, కమలా = ధనధాన్యరూపమైన లక్ష్మికి, ఆకరే = వసతిస్థానమగు ధనగృహమునందు, వితతపత్త్రి నేత్రోదరం, వితత = విస్తరించిన, పత్త్రి = దళములనెడి, నేత్ర = కన్నుల యొక్క, ఉదరం = మధ్యభాగమునుఁ గల్గిన, నిఖిలయామినీ యామిక శ్రియం; నిఖిల = సమగ్రమైన, యామినీ = రాత్రియందలి, యామిక = జాము జామునకు మేల్కొని గంటలు కొట్టెడివానియొక్క, శ్రియం = శోభను, శ్రయతి స్మ = పొందుచుండెను. తదేవ = ఆ కలువయే, పునః = మఱల నిపుడు, దినం = పగటిని, అవాప్య = పొంది, గర్భభ్రమ ద్ద్విరేఫ రవ ఘోరణాఘనం; గర్భ = లోపల, భ్రమత్ = తిరుగుచున్న, ద్విరేఫ = తుమ్మెదలయొక్క, రవ = శబ్ద మనెడి, ఘోరణా = నిద్ర లోని గురకచే, ఘనం = గాఢముగా, నిద్రాముదం, నిద్రా = నిద్రవలని కనుమోడ్పు యొక్కయు, నిద్ర యొక్కయు, ముదం = సుఖమును, ఉపైతి = పొందుచున్నదని, అవైమి = ఇట్లు తెలుసుకొనుచున్నాను. అనగా

తలంచు చున్నాను. రాత్రియందు మేల్కొనిన వ్యక్తి పగటియందు నిద్రించును గదా !

వి.. కలువ, రాత్రియందలి కావలివానియొక్క శోభను వహించుచున్నదని చెప్పుటవలన నిదర్శనాలఙ్కారము. ఒక్క కలువయందు ననేకములగు నిద్రా జాగరణములను క్రమముగాఁ జెప్పుటచే పర్యాయాలఙ్కారము. కలువ తుమ్మెదల రొదయను గురకచే నిద్ర పోకపోయినను, నట్లు చెప్పుటవలన నుత్ప్రేక్ష. "అవైమి" అని వ్యఞ్జకమునుఁ జెప్పుటవలన నది వాచ్యము. ఈయలఙ్కారముల కన్నిటికి నిట సఙ్కరము.

సమాసములు :

కమలాకరే - కమలానా మాకరః=కమలాకరః, తస్మిన్=కమలాకరే.

నిఖిల యామినీ యామిక శ్రియం - నిఖిలా చ సా యామినీ చ=నిఖిల యామినీ, నిఖిల యామిన్యాం యామికః = నిఖిల యామినీయామికః, నిఖిల యామినీ యామికస్య శ్రీ రివ శ్రీః = నిఖిల యామినీ యామిక శ్రీః; తాం=నిఖిల యామినీ యామిక శ్రియమ్.

వితత పత్త్ర నేత్రోదరం - వితతాని చ తాని పత్త్రాణి చ వితత పత్త్రాణి, నేత్రాణా ముదరాణి=నేత్రోదరాణి, వితత పత్త్రాణ్యేవ నేత్రోదరాణి యస్య తత్=వితత పత్త్ర నేత్రోదరం.

గర్భ భ్రమ ద్ద్విరేఫ రవఘోరణా ఘనం. - గర్భే భ్రమన్తః = గర్భ భ్రమన్తః, గర్భ భ్రమన్తశ్చ తే ద్విరేఫాశ్చ=గర్భ భ్రమ ద్ద్విరేఫాః, గర్భభ్రమద్ద్వి రేఫాణాం రవః=గర్భభ్రమ ద్ద్విరేఫరవః, గర్భభ్రమ ద్ద్విరేఫ రవ ఏవ ఘోరణా=గర్భభ్రమ ద్ద్విరేఫ రవఘోరణా, గర్భ భ్రమ ద్ద్విరేఫ రవ ఘోరణయా ఘనం యథా తథా=గర్భభ్రమ ద్ద్విరేఫ రవ ఘోరణాఘనం.

నిద్రాముదం - నిద్రాయాః ముత్=నిద్రాముత్, తాం నిద్రాముదం.

భావము :

కలువ యింతకంటె పూర్వము కమలాకరమందు ననగా తామర కొలని యందును, ధన సంపత్తి రూపమగు కమలకు, ననగా లక్ష్మికి వసతి స్థానమగు బొక్కసము నందును, తన దళములనెడి నయన మధ్య భాగములు గల్గినదై రాత్రి యంతయు జాము కావలివాడుగ మేల్కొనినదై, యాతని శోభనుఁ బొందుచున్నది. ఆ కలువయే యిప్పుడు పగటినిఁ బొంది తనలోని భాగమునఁ దిరిగెడి తుమ్మెదల రొదయనెడి గురకలచే గాఢ నిద్రవలని సుఖమునుఁ బొందు చున్నదని భావింతును. రాత్రి యంతయు లక్ష్మినివాస స్థానమైన బొక్కసముగా నున్న తామర కొలనికిఁ గావలి యుండినందువలన కలువ నిదురపోలేదు. అందు వలన పగలు నిద్రపోవ నారంభించినది. ఆ కలువ రాత్రి పూచి యున్నందు వలన నందు తుమ్మెదలు జొరఁబడి పగలు ముడుచుకొని పోవుటచే నందు తుమ్మెద లట్లే యుండి రొదఁ జేయుచుండినవి. ఆ తుమ్మెదల రొదయే, ఆ కలువ నిద్రలోని గురకగా భావింపబడినది. అట్లు గురక లిడుచు గాఢ నిద్రాసుఖము నాకలువ యనుభవించుచుండినదని యాశయము ॥59॥

శ్లో. ఇహ కిముషసి పృచ్ఛాశంసికింశబ్దరూప
ప్రతి నియమిత వాచా వాయసే నైష పృష్టః,
భణ ఫణిభవశాస్త్రే తాతజః స్థానినౌ కా
వితి విహితతుహీవాగుత్తరః కోకిలోఽభూత్. 60

ప. వి. ఇహ- కిమ్- ఉషసి- పృచ్ఛాశంసికింశబ్దరూపప్రతినియమితవాచా-వాయ సేన-ఏషః- పృష్టః- భణ- ఫణిభవశాస్త్రే- తాతజః- స్థానినౌ- కౌ-ఇతి- విహితతుహీవాగుత్తరః-కోకిలః-అభూత్.

అర్థము : ఇహ = ఈ, ఉషసి = వేకువన, పృచ్ఛాశంసికింశబ్దరూపప్రతినియమిత వాచా; పృచ్ఛా = ప్రశ్నను, శంసి = సూచించు, కింశబ్ద = 'కిమ్' అనెడు సర్వనామశబ్దముయొక్క, రూప = రూపమైన, ''కౌ'' యను ప్రథమాద్వివచనాన్తపదనిష్పత్తియందు, ప్రతినియమిత = ఎల్లప్పుడును నియమింపఁబడిన, వాచా = వాక్కుగల్గిన అనగా ''కౌ'' యను వ్యక్త

మగు వాక్కు గల్గిన, వాయసేన = కాకిచే, ఫణిభవశాస్త్రే; ఫణి = శేషునివలన, భవ = ఏర్పడిన, శాస్త్రే = శాస్త్రమునందు ననగా పాణినీయ మహాభాష్యమునందు, తాతజః = 'తాతజ్' అను నాదేశమునకు, స్థానినౌ = స్థానులైనవి, కౌ = ఏవి? భణ = చెప్పుము. ఇతి = ఇట్లు, పృష్టః ఇవ = ప్రశ్నింపఁబడినవాఁడో యనునట్లు, ఏషః = ఎదుట జెట్టుపైనున్న, కోకిలః = కోకిల, విహితతుహీవాగుత్తరః; విహిత = విధింపఁబడిన యనగా ప్రయుక్తమైన, 'తుహీ' = 'తు' అనెడి 'హి' యనెడి, వాక్ = తన ధ్వనియే, యుత్తరః = బదులుగాఁ గల్గినదై, అభూత్ కిం = అయినదా యేమి? "తుహ్యోస్తాతఙ్ఙాశిష్యన్యతరస్యాం" యను పాణినిసూత్రము నందు తు-హి యనువానియొక్క స్థానమున "తాతఙ్" యని యాదేశము విధింపఁబడియున్నది. ఉదయమున కాకి తన "కా" యను శబ్దముచే "తాతఙ్జునకు స్థాను లెవ్వి యని ప్రశ్నించుచున్నదా యేమి? కోకిలయు 'తు హీ' యను తనశబ్దముచే నాప్రశ్నకు సమాధాన మిచ్చుచున్నదా యేమి? యని యర్థము. పక్షులు మున్నగునవి చేయునట్టి యస్ఫుటధ్వనులు ఎవని కెట్లు వినఁబడునో యత డట్లే తనమనస్సుచేఁ గల్పించి వెల్లడి పఱచును. కాన నీకవి - కాకధ్వనిని 'కా' యనియు, కోకిలధ్వనిని 'తుహీ' యనియుఁ గల్పించి 'కా' యనెడి కాకికూతచేతను, 'తుహీ' యను కోకిలకూతచేతను, ముందుఁజెప్పిన ప్రశ్నను దాని కీయఁబడిన యుత్తరమును కల్పించి యుత్ప్రేక్షించెనని యర్థము. తెల్లవారినది, కాకులు మొదలగు పక్షులు కూయుచున్నవని యాశయము.

సమాసములు :

పృచ్ఛాశంసికింశబ్దరూపప్రతినియమితవాచా - పృచ్ఛాం శంసతీతి = పృచ్ఛాశంసీ, కిమితి శబ్దః = కింశబ్దః, పృచ్ఛాశంసీ చాసౌ కింశబ్దశ్చ = పృచ్ఛాశంసికింశబ్దః, పృచ్ఛాశంసికింశబ్దస్య రూపం యస్యాస్సా = = పృచ్ఛాశంసికింశబ్దరూపా, ప్రతినియమితా చ సా వాక్ చ = ప్రతినియమితవాక్, పృచ్ఛాశంసికింశబ్దరూపా చ సా ప్రతినియమితవాక్చ = పృచ్ఛాశంసికింశబ్దరూపప్రతినియమితవాక్, తయా = పృచ్ఛాశంసికింశబ్ద రూపప్రతినియమితవాచా.

ఫణిభవశాస్త్రే - ఫణినః భవతీతి = ఫణిభవం, ఫణిభవం చ తత్ శాస్త్రం చ=ఫణిభవశాస్త్రం, తస్మిన్ = ఫణిభవశాస్త్రే.
విహితతుహీవాగుత్తరః - తుశ్చ హిశ్చ=తుహీ, తుహీ ఇతి వాక్ = తుహీవాక్, తుహీవాగేవ ఉత్తరం = తుహీవాగుత్తరం, విహితం తుహీవాగుత్తరం యేన సః=విహితతుహీవాగుత్తరః.

భావము :

ఈ ప్రభాతకాలమునందు ప్రశ్నవాచకమగు కింశబ్దమునకు ప్రథమా ద్వివచనరూపమైన ''కౌ'' యనెడి తనశబ్దముచే కాకి పాతఞ్జలమహాభాష్యముతోఁ గూడిన పాణినివ్యాకరణమందలి ''తాతఙ్'' నకు స్థాను లెవ్వి యని ప్రశ్నింపగా నెదుట చెట్టునందున్న కోకిల ''తు హీ'' యను తనశబ్దముచే నుత్తర మొసంగు చున్నది. అనగా పాణిని వ్యాకరణమునందు 'తు-హి' యను ప్రత్యయములకు, ఆశీరర్థమునందు ''తుహ్యోస్తాతఙ్ఙాశిష్యన్యతరస్యాం'' (7-1-35) అను పాణిని సూత్రముచే, ''తాతఙ్'' ఆదేశముగా విధింపఁబడియున్నది. ఉదయకాలము కాకి 'కౌ' 'కౌ' యను ప్రశ్నవాచకశబ్దముచే ''తాతఙ్'' వేనికి ఆదేశముగా వచ్చునని ప్రశ్నింపగా నెదుటనున్న కోకిల "తుహీ'' ''తుహీ'' యను తన కూతలచే ''తు-హి'' అనువాని కాదేశముగా వచ్చునని యుత్తరమిచ్చినట్లు కాకధ్వనిని కోకిలధ్వనిని కవి యుత్ప్రేక్షించుచున్నాడు. తెల్లవారినది. కాకులు మున్నగు పక్షులు కూయుచున్నవి. మేల్కొనుమని యాశయము ॥60॥

శ్లో. దాక్షీపుత్రస్య తన్త్రే ధ్రువ మయ మభవత్
కోఽప్యధీతీ కపోతః
కణ్ఠే శబ్దౌఘసిద్ధిక్షతబహుకఠినీశేష భూషానుయాతః,
సర్వం విస్మృత్య దైవాత్ స్మృతి ముషసి గతాం ఘోషయన్
యో ఘు-సంజ్ఞాం
ప్రాక్సంస్కారేణ సంప్రత్యపి ధువతి శిరః పట్టికాపాఠనేన
॥61॥

ప. వి. దాక్షీపుత్రస్య- తన్త్రే- ధ్రువమ్- అయమ్- అభవత్- కః- అపి- అధీతీ- కపోతః- కణ్ఠే- శబ్దౌఘసిద్ధిక్షతబహుకఠినీశేషభూషానుయాతః - సర్వం

విస్మృత్య - దైవాత్ - స్మృతిం- ఉషసి- గతాం- ఘోషయన్- యః-
ఘుసంజ్ఞాం- ప్రాక్సంస్కారేణ- సప్రవృతి- అపి- ధువతి- శిరః- పట్టికా
పాఠనేన.

అర్థము : అయం = ఈ కానఁబడు. కోపి = ఒకానొక, యనగా పూర్వ వృత్తాంతము తెలియని, కపోతః = పావురము, దాక్షీపుత్రస్య = దక్షగోత్రమున జన్మించి యామెకు పుత్రుఁడైన లేదా దాక్షియనెడి యామెకు పుత్రుడైన పాణినియొక్క, తన్త్రే = శాస్త్రమైన వ్యాకరణమునందు, ధృవం = నిశ్చయముగా, అధీత = అధ్యయనము గావించినదిగా, అభవత్ = ఉండినది. యః = ఏ పావురము, కణ్ఠే = కుత్తుకయందు, శబ్దౌఘసిద్ధిక్షత బహుకఠినీ శేష భూషానుయాతః; శబ్దౌఘ = శబ్దరాసుల యందు ననగా 'రామః' 'రామౌ' 'రామాః' ఇత్యాది శబ్ద సమూహముల యందు, సిద్ధి = అభ్యాసముఁ బడయుటకై, క్షత = విఱిగిపోయిన, బహు = పెక్కులైన, కఠిన = బలపములకు, శేష = మిగిలిన మొటిక లనెడి, భూషా = ఆభరణములచే, అనుయాతః ఇవ = కూడినదో యనునట్లున్నదై అనగా బలపములపిండిచే కంఠమునందుఁ బూయఁబడినదో యనునట్లున్నదై, (పావురము మెడచుట్టును కొంచెము తెల్లనైన పట్టి వంటి గీత యుండును. అది బలపపు జాయిరంగుగా నధ్యవసానము చేయఁబడినది):
సర్వం = పఠింపఁబడిన శాస్త్రమునంతటిని, విస్మృత్య = మఱచి, (తిర్యగ్జంతువుగా జన్మించినందువలన మఱచి యని యర్థము) ఘట్టికా పాఠనేన; ఘట్టికా = ఱాతిపలకలయందు, పాఠనేన = వ్రాయఁబడిన విషయములనుఁ జదివించుటచే నేర్పడిన, ప్రాక్సంస్కారేణ = పూర్వజన్మపు సంస్కారముచే, దైవాత్ = దైవమువలన ననగా హఠాత్తుగా, స్మృతిం = స్మరణమును, గతాం = పొందిన, ఘుసంజ్ఞాం = 'ఘు' యని ''దాదాఘ్వదాప్' యను పాణినిసూత్రముచే విధింపఁబడిన పేరును, ఘోషయన్ = 'ఘు' 'ఘు' యను ధ్వనిని బిగ్గరగాఁ గూయుచు, సప్రవృత్యపి = ఈ వేకువయందు గూడ, శిరః = తలను, ధువతి = విదలించుచున్నది లోకమునందు, మఱచిన విషయము జ్ఞప్తికి రాగనే మనుష్యుడు తలను విదలించుట ప్రసిద్ధము.

సమాసములు :

దాక్షీపుత్రస్య- దక్షస్య గోత్రాపత్యం స్త్రీ=దాక్షీ, దాక్ష్యాః పుత్రః= దాక్షీపుత్రః, తస్య=దాక్షీపుత్రస్య.

అధీతీ- అధీత మన్య అస్తీతి= అధీతీ.

శబ్దౌఘ సిద్ధిక్షత బహుకఠినీ శేష భూషానుయాతః- శబ్దానామోఘః= శబ్దౌఘః, శబ్దౌఘస్య సిద్ధిః=శబ్దౌఘసిద్ధిః=శబ్దౌఘసిద్ధ్యై క్షతాః= శబ్దౌఘ సిద్ధిక్షతాః, శబ్దౌఘసిద్ధిక్షతాశ్చ తాః కఠిన్యశ్చ=శబ్దౌఘసిద్ధిక్షత కఠిన్యః. శబ్దౌఘ సిద్ధిక్షత కఠినీనాం శేషః=శబ్దౌఘసిద్ధిక్షత కఠినీశేషః శబ్దౌఘ సిద్ధిక్షత కఠినీ శేష ఏవ భూషా=శబ్దౌఘ సిద్ధిక్షత కఠినీశేష భూషా, శబ్దౌఘ సిద్ధిక్షతకఠినీ శేషభూషయా అనుయాతః=శబ్దౌఘ సిద్ధిక్షతక్షఠినీ శేషభూషానుయాతః.

ప్రాక్సంస్కారేణ-ప్రాక్ దాసౌ సంస్కారశ్చ = ప్రాక్సంస్కారః, తేన=ప్రాక్సంస్కారేణ.

పట్టికాపాఠనేన-పట్టికాయాం పాఠనం=పట్టికాపాఠనం, తేన=పట్టికా పాఠనేన

భావము :

తనపూర్వవృత్తాంతమునుఁ దెలియని, యీయెదుటనున్న పావురము. జన్మాంతరమున,పాణినివ్యాకరణమును నిశ్చయముగా నధ్యయనముఁ గావించినది, ఏలయనగా నాపావురము 'రామః రామౌ రామాః' ఇత్యాది శబ్దరాశులయందు నభ్యాసము గలుగుటకై జాతిపలకలపై వ్రాసి వ్రాసి విఱిగిపోయిన బలపముల చూర్ణముచే మెడచుట్టునుఁ బట్టె రూపమున నలదుకొనినదై చదివినదంతయు మఱచి పలకయందు వ్రాయఁబడిన విషయములనుఁ బఠించుటచే, బూర్వజన్మమందలి సంస్కారముయొక్క యుద్బోధమునుఁ బొందినది. అందువలన తనకు జ్ఞప్తికి వచ్చిన 'దాదాఘ్వదాప్' అను సూత్రముచే విధింపఁబడిన "ఘు" సంజ్ఞను "ఘు" "ఘు" అని బిగ్గరగాఁ గూయుచు నీయుషఃకాలమునందును, దీనిని జ్ఞప్తికి తెచ్చు కొనుటవలనఁ దలను విదలించుకొనుచున్నది. లోకమున మఱచిన విషయము జ్ఞప్తికి రాగనే తలను విదలించుట సహజముగదా. పావురము సహజముగా "ఘు"

"ఘు" యని కూయుచుండును. పాణినివ్యాకరణమున కొన్నిశబ్దములకు "ఘు" సంజ్ఞ విధింపఁబడినది. పూర్వ జన్మమున పలకపై బలపముచే శబ్దమును వ్రాసి వ్రాసి యా చూర్ణమును మెడకుఁ బూసుకొనినది. చక్కగా కంఠమున శబ్దో చ్చారణ యేర్పడుట కాబలపముల పొడినిఁ గంఠమున కలదుకొను పద్ధతి యుండి నట్లు తెలియుచున్నది. జన్మాంతరమం దావిధముగా మెడకు పట్టించిన బలపపు పొడియొక్క పూత యట్లే యీజన్మమున దాని కనువర్తించి కానఁబడుచున్నది. ఆ పావురమునకు దైవవశమున పూర్వజన్మపు సంస్కార ముద్బుద్ధమైనందు వలన నప్పుడు తా పఠించిన 'ఘు' సంజ్ఞ జ్ఞప్తికిరాగా, వేకువన దానిని గట్టి పఱచుకొనుచున్నది. లోకమున చదివిన పాఠములను గట్టిపడుటకై వేకువన చింతనఁ జేయుట గలదు గదా! అవ్విధముగనే యీపావురము జ్ఞప్తికి వచ్చిన 'ఘు' సంజ్ఞాది వ్యాకరణాంశములను బిగ్గరగా నఱచి చింతన చేయుచున్నది. కాన నీవు మేల్కొనుమని యాశయము ॥61॥

శ్లో. పౌరస్త్యాయాం ఘుసృణ సుమనః శ్రీజుషో వైజయన్త్యా
స్తోకైశ్చిత్తం హరతి హరితి క్షీరకణ్ఠై ర్మయూఖైః,
భాను ర్జాముబ్బూనదరుచి రసౌ శక్రసౌధస్య కుమ్భః
స్థానే పానం తిమిరజలధే ర్భాభి రేతద్భవాభిః. 62

ప. వి. పౌరస్త్యాయాం-ఘుసృణసుమనః శ్రీజుషః-వైజయన్త్యాః-తోకైః-చిత్తం-హరతి-హరితి - క్షీరకణ్ఠైః- మయూఖైః - భానుః- జాముబ్బూనదరుచిః - అసౌ-శక్రసౌధస్య- కుమ్భః- స్థానే- పానం- తిమిరజలధేః- భాభిః- ఏత ద్భవాభిః.

అర్థము : జాముబ్బూనద=ఉదయించుటచే పసిడియొక్క, రుచిః = కాంతివంటి కాన్తిగల్గిన, శక్రసౌధస్య=ఇంద్రుని మేడయగు వైజయన్తమునకు, కుమ్భః=మేడపై కొనయం దుంచఁబడిన కలశమైన, అసౌ=ఈకానఁ బడు, భానుః=సూర్యుఁడు, పౌరస్త్యాయాం=ముందునున్న తూర్పునెడి, హరితి=దిక్కునందు, ఘుసృణ సుమనః శ్రీజుషః; ఘుసృణ=కుంకుమ

యొక్క, సుమనః=పుష్పములయొక్క, శ్రీ=కాన్తిని, జుషః=పొందు చున్న యనగా నెట్టిటి వన్నె గల్గిన, వైజయన్త్యాః = ధ్వజముయొక్క, తోకైః=బిడ్డలైన, క్షీరకణ్ఠైః=పాలు త్రాగునట్టి యనగా లేతవైన, మయూఖైః=కిరణములచే, చిత్తం=మనస్సును, హరతి=ఆకర్షించు చున్నది, కిఞ్చ=మఱియు, ఏతద్భవాభిః; ఏతత్ = కలశరూపమైన సూర్యునుండి, భవాభిః=కల్గినట్టి, భాభిః=కాన్తులచే, తిమిరజలధేః= చీకటి యను కడలిని, పానం=త్రాగుట, స్థానే=యుక్తము, కుంభమునఁ బుట్టిన యగస్త్యుడు ఎట్లు తన యరచేతఁ గడలినిఁ ద్రాగెనో యట్లే యాకుమ్భసమ్భవుడుగూడ చీకటి కడలినిఁ ద్రావుట యుచితమని యర్థము.

వి. ఇచ్చట సూర్యుని ఇంద్రభవనము యొక్క కలశముగను, చీకటి సముద్రముగను రూపించుటవలన రూపకాలఙ్కారము.

సమాసములు :

పౌరస్త్యాయాం - పురః భవా=పౌరస్త్యా, తస్యాం=పౌరస్త్యాయాం.
ఘుసృణసుమనఃశ్రీజుషః - ఘుసృణస్య సుమనాంసి = ఘుసృణ సుమనాంసి, ఘుసృణసుమనసాం శ్రీః=ఘుసృణసుమనఃశ్రీః, ఘుసృణ సుమనఃశ్రియం జుష్టే ఇతి = ఘుసృణసుమనఃశ్రీజుట్, తస్యాః= ఘుసృణసుమనఃశ్రీజుషః.
క్షీరకణ్ఠైః - క్షీరం కణ్ఠే యేషాం తే=క్షీరకణ్ఠాః, తైః=క్షీరకణ్ఠైః.
జామ్బూనదరుచిః - జామ్బూనదస్య రుచిరివ రుచిః యస్య సః = జామ్బూనదరుచిః.
శక్రసౌధస్య - శక్రస్య సౌధః=శక్రసౌధః, తస్య=శక్రసౌధస్య.
తిమిరజలధేః - తిమిరాణాం జలధిః=తిమిరజలధిః, తస్య = తిమిర జలధేః.
ఏతద్భవాభిః - ఏతస్మాద్భవన్తీతి = ఏతద్భవాః, తాభిః = ఏతద్భ వాభిః.

భావము :

పసిడి కాంతులను విరజిమ్మట వలననే యింద్రుని మేడయగు వైజయంత మునకు శిఖర భాగమునందలి సువర్ణ కలశమైన యీ కనఁబడునట్టి సూర్యుడు తూర్పు దిక్కునందు, కుఙ్కుమ కుసుమ కాంతులుగల వైజయన్తియను ధ్వజమునకు బిడ్డలో యనునట్లున్న లేత కిరణములతో మనస్సు నాకర్షించు చున్నాడు. మఱియు నీ సువర్ణ కలశ రూపమగు సూర్యునుండి యుద్భవించిన ప్రభలచే చీకటి కడలినిఁ బానముచేయుట యుక్తము. పూర్వము కుంభసంభవుఁడగు నగస్త్య మహర్షి సముద్రపానము గావించెను. నేడీ సూర్యుడనెడి సువర్ణకుంభమునుండి యుద్భవించిన కిరణములు గూడ చీకట్ల సముద్రమును పానము చేయుట సముచితమే యని యాశయము ॥62॥

శ్లో. ద్విత్రైరేవ తమస్తమాల గహన గ్రాసే దవీభావుకై
రుస్రై రస్య సహస్రపత్ర సదసి వ్యక్రాణి ఘస్రోత్సవః,
ఘర్మాణాం రయచుమ్బితం వితనుతే తత్ప్రిష్ట పిష్టీకృత
క్ష్మాదిగ్వ్యోమ తమోఽఘమోఘమధునా మోఘం నిదాఘద్యుతిః.

ప. వి. ద్విత్రైః-ఏవ-తమస్తమాలగహనగ్రాసే- దవీభావుకైః- ఉస్రైః- అస్య-సహస్రపత్రసదసి-వ్యక్రాణి-ఘస్రోత్సవః-ఘర్మాణాం-రయచుమ్బితం-వితనుతే-తత్ప్రిష్టపిష్టీకృతక్ష్మాదిగ్వ్యోమతమోఽఘమ్- ఓఘమ్- అధునా-మోఘం-నిదాఘద్యుతిః.

అర్థము:- తమస్తమాల గహనగ్రాసే; తమః=చీకటియనెడి, తమాల=చీకటి చెట్లయొక్క, గహన = అరణ్యమును, గ్రాసే = కబళించుటయందు ననగాఁ దొలగించుటయందు, దవీభావుకైః = కారుచిచ్చుగా నున్నట్టి, అస్య=ఈ సూర్యునియొక్క, ద్విత్రైరేవ = రెండు లేదా మూడగు, ఉస్రైః=కిరణములచే, సహస్రపత్రసదసి = కమలముల సభయందు ననగా పద్మసమూహమునందు, యస్మాత్=ఎందువలన, ఘస్రోత్సవః= దినోత్సవము, అనగా వికాసమునుఁ బొందుటవలనఁ గల్గిన యానన్దము నాచరించుట, వ్యక్రాణి = ఈయఁబడినదో, తత్=అందువలన ననగా

రెండు మూడు కిరణములచేతనే సకలకార్యములను సాధించుటవలన, నిదాఘద్యుతిః=సూర్యుఁడు, పిష్టపిష్టీకృత......తమోఘం; పిష్టపిష్టీకృత; పిష్ట=పిండిని, పిష్టీకృత=మఱలపిండిగాఁ జేయునట్లు, అనగా రెండుమూడు కిరణములచేఁ జీకటిఁ దొలగింపబడినను, మఱల నితర కిరణములచే, నినుమడింపుగాఁ దొలగింపబడిన, క్ష్మాదిగ్వ్యోమ తమోఽఘం; క్ష్మా = భూమి యొక్కయు, దిక్=దిక్కులయొక్క, వ్యోమ=ఆకసము యొక్కయు, తమః = చీకటియనెడి, అఘం= పాపముగల్గిన, రయ చుమ్బితం; రయ = వేగముచే, చుమ్బితం= స్పృశింపఁబడిన యనగా వేగముగా ప్రసరించు స్వభావముగల్గిన, ఘర్మాణాం = ఎండలయొక్క, ఓఘం=సమూహమును, అధునా= ఇప్పుడు, అనగా నీయుదయమున, మోఘం=వ్యర్థముగనే, వితనుతే= విస్తరింపఁజేయుచున్నాడు. గాఢాన్ధకారనాశమును, కమలవికాసమును, ప్రభాతకాలపు రెండుమూడు కిరణములచేతనే చేయుటవలన సూర్యుడు కిరణసమూహమును వ్యాపింపఁజేయుట పిష్టపేషణమువలె వ్యర్థమని భావము.

సమాసములు :

ద్విత్రైః - ద్వౌ వా త్రయో వా= ద్విత్రాః, తైః=ద్విత్రైః.
తమస్తమాల గహనగ్రాసే - తమాలానాం గహనం=తమాలగహనం; తమ ఏవ తమాలగహనం=తమస్తమాలగహనం, తమస్తమాలగహనస్య గ్రాసః=తమస్తమాల గహనగ్రాసః, తస్మిన్=తమస్తమాలగహనగ్రాసే.
దవీభావుకైః-అదవాః దవాః సమ్పద్యమానాః భవన్తీతి=దవీభావుకాః, తైః=దవీభావుకైః.
సహస్రపత్రసదసి - సహస్రం పత్రాణి యేషాం తాని = సహస్ర పత్రాణి, సహస్రపత్రాణాం సదః = సహస్రపత్రసదః, తస్మిన్= సహస్రపత్రసదసి.
ఘస్రోత్సవః - ఘస్రేణ ఉత్సవః=ఘస్రోత్సవః.
రయచుమ్బితం - రయేణ చుమ్బితః=రయచుమ్బితః, తం = రయ చుమ్బితం.

పిష్టపిష్టీకృత క్ష్మాదిగ్వ్యోమతమోఽఘం - అపిష్టం పిష్టం సమ్పద్యమానం కృతం = పిష్టీకృతం, పిష్టస్య పిష్టీకృతం=పిష్టపిష్టీకృతమ్, తత్=పిష్టపిష్టీకృతమ్, క్ష్మా చ దిశశ్చ, వ్యోమ చ=క్ష్మాదిగ్వ్యోమాని, క్ష్మాదిగ్వ్యోమ్నాం తమః, క్ష్మాదిగ్వ్యోమతమః, క్ష్మాదిగ్వ్యోమతమ ఏవ అఘం = క్ష్మాదిగ్వ్యోమతమోఽఘం, పిష్టపిష్టీకృతం క్ష్మాదిగ్వ్యోమ తమోఘం యస్య సః=పిష్టపిష్టీకృత క్ష్మాదిగ్వ్యోమ తమోఘః, తం= పిష్టపిష్టీకృత క్ష్మాదిగ్వ్యోమ తమోఽఘం.

నిదాఘద్యుతిః - నిదాఘః ద్యుతిః యస్య సః=నిదాఘద్యుతిః

భావము :

సూర్యుని రెండు మూడు కిరణములే దావాగ్నియై చీకట్లనెడి యడవిని గబలించి కమలసమూహములకు పగటిపండుగ నిచ్చుచున్నవి. అట్టిసందర్భమున నాసూర్యుఁడు, వేగముతోఁ గూడిన తనకిరణములతో భూమియందును, దిక్కుల యందును, నాకసమునందును నలముకొనిన చీకటియనెడి పాపమునుఁ దొలగించుటకై తనకిరణములను విస్తరింపఁజేయుట పిష్టపేషణమువంటిదై వ్యర్థమగుచున్నది. చేత నలిపి ముద్దఁజేసిన పిండిని మఱల నలిపి ముద్దఁజేయుట యెట్లు వ్యర్థమో, అట్లే సూర్యుఁడు రెండుమూడుకిరణములచే దొలగింపఁగల్గిన చీకటిని నశింపఁజేయుటకై తనకిరణముల నంతటిని వినియోగించుట నిష్ప్రయోజనమని యాశయము. ॥63॥

శ్లో. దూరారూఢ స్తిమిరజలధే ర్బాడబ శ్చిత్రభానుః
భాను స్తామ్యద్వనరుహవనీకేలివైహాసికోఽయమ్,
న స్వాత్మీయం కిమితి దధతే భాస్వర శ్వైతిమానం
ద్యా మద్యాఽపి ద్యుమణికిరణశ్రేణయః శోణయన్తి. 64

ప. వి. దూరారూఢః-తిమిరజలధేః- బాడబః-చిత్రభానుః- భానుః- తామ్యద్వనరుహవనీకేలివైహాసికః- అయం-న-స్వాత్మీయం-కిమ్- ఇతి-దధతే-భాస్వరశ్వైతిమానం-ద్యామ్-అద్య-అపి-ద్యుమణికిరణశ్రేణయః-శోణయన్తి.

అర్థము: తిమిరజలధేః = చీకటియను కడలికి, బాడబః = సముద్ర మధ్యమందున్న గుఱ్ఱము ముఖమునుండి యుద్భవించిన, చిత్రభానుః = అగ్నియు, తథా = అట్లే, తామ్యద్వనరుహవనీ కేలివైహాసికః; తామ్యత్ = కష్టపడుచున్న అనగా రాత్రి, భర్తయగు సూర్యుని యెడబాపుచే కష్ట మనుభవించుచున్న, వనరుహ = తామరలయొక్క, వనీ = వనముయొక్క, కేలి = ఆటల యందు, వైహాసికః = విహాసమనెడి మధ్యమహాసము గల్గిన యనగా తామరపూవులకు వికాసరూపమగు హాసముఁగల్గించువాఁడును నగు, అయం = ఈకానఁబడు, భానుః = సూర్యుఁడు, దూరారూఢః; దూర = ఆకసమున దూరదేశమును, అరూఢః = ఎక్కెను. ద్యుమణి కిరణ శ్రేణయః; ద్యుమణి = ఆ సూర్యునియొక్క, కిరణ = కిరణముల యొక్క, శ్రేణయః = పంక్తులు, అద్యాపి = ఇప్పుడును, ద్యాం = ఆకసమును, శోణయన్తి = ఎఱ్ఱఁబఱచుచున్నవి. ఇతి = ఇట్లైనను ననగా నాకసము నెఱ్ఱఁబరచినను, స్వాత్మీయం = తనకు సహజమైన, భాస్వరశ్వేతిమానం; భాస్వర = మిక్కిలి ప్రకాశించు, శ్వేతిమానం = తెల్లఁదనమును, న దధతే కిం = ధరించుట లేవా యేమి? అనగా శీఘ్రముగనే ధరించు చున్నవని యర్థము. కావున నీవు పడకనుండి లేచుట కిది సరియైన సమయమని యర్థము.

సమాసములు :

దూరారూఢః – దూర మారూఢః = దూరారూఢః।

తిమిరజలధేః – తిమిరాణాం జలధిః = తిమిరజలధిః, తస్య = తిమిర జలధేః.

బాడబః – బడబా ముఖాత్ భవతీతి = బాడబః।

తామ్యద్వనరుహ వనీ కేలివైహాసికః – తామ్యన్తి చ తాని వనరుహాణి చ = తామ్యద్వనరుహాణి, తామ్య ద్వనరుహాణాం వనీ = తామ్యద్వన రుహవనీ, తామ్య ద్వనరుహవన్యాః కేలయః = తామ్యద్వనరుహ వనీ కేలయః, తామ్య ద్వనరుహ వనీకేలిషు విహాసః (ప్రయోజనం) యస్య యస్య సః తామ్యద్వనరుహవనీకేలి వైహాసికః।

స్వాత్మీయం-స్వ శ్చాసౌ ఆత్మా చ = స్వాత్మా, స్వాత్మనః అయం= స్వాత్మీయః, తమ్=స్వాత్మీయం।

భాస్వరశ్వేతిమానం - భాస్వరశ్చాసౌ శ్వేతిమా చ=భాస్వర శ్వేతిమా, తం=భాస్వర శ్వేతిమానం।

ద్యుమణి కిరణశ్రేణయః - ద్యుమణేః కిరణాః = ద్యుమణికిరణాః, ద్యుమణికిరణానాం శ్రేణయః=ద్యుమణికిరణశ్రేణయః।

భావము :

చీకట్ల కడలికి బడబాగ్నియు, రాత్రి భర్తయైన సూర్యుని యెడ బాపుచే బాధపడు కమలవనములకు వికాసమనెడి హాసము నొసంగువాడునునగు నీ సూర్యుడు మింట దూరమునకుఁ బోయెను. సూర్యుని కిరణ పంక్తు లిప్పటికిని గగనము నెఱ్ఱఁబఱచుచున్నవి. ఇట్లు గగనము నెఱ్ఱఁబఱచినను నా కిరణములు, తమకు సహజమైన యత్యుజ్జ్వలమగుఁ దెల్లఁదనమును ధరింపవా యేమి? అనగా శీఘ్రముగనే ధరింపఁగలవు. కాన నీవు పడకనుండి లేచుట కిది తగిన సమయ మని యాశయము ॥64॥

శ్లో. ప్రాతర్వర్ణనయాऽనయా నిజవపుర్భూషా ప్రసాదానదాద్
దేవీ వః పరితోషితేతి నిహితా మన్తఃపురీభిః పురః,
సూతా మణ్డన మణ్డలీ పరిదధు ర్మాణిక్యరోచిర్మయ
క్రోధావేగ సరాగలోచనరుచా దారిద్ర్య విద్రావిణీమ్. ॥65॥

ప. వి. ప్రాతర్వర్ణనయా-అనయా- నిజవపుః- భూషాప్రసాదాన్ - అదాత్-దేవీ-వః-పరితోషితా -ఇతి నిహితామ్ - అన్తఃపురీభిః-పురః-సూతా - మణ్డన మణ్డలీ - పరిదధుః - మాణిక్యరోచిర్మయక్రోధావేగసరాగలోచనరుచా - దారిద్ర్యవిద్రావిణీమ్।

అర్థము : హే వందినః=ఓస్తుతిపాఠకులారా!, అనయా=ఈ మీచేఁ జెప్పఁబడిన, ప్రాతర్వర్ణనయా=ఉదయకాలపువర్ణనముచే, పరితోషితా=సంతోష పెట్టఁబడిన, దేవీ=దేవియగు దమయంతి, వః=మీకొఱకు, నిజవపు

ర్భూషాప్రసాదాన్; నిజ=తనదగు, వపుః=శరీరముయొక్క, భూషా ప్రసాదాన్=ఆభరణము లనెడి పారితోషికములను, అదాత్=ఇచ్చినది. దేవి యిచ్చినదని చెప్పుటవలన నలుడు, భవనమును వీడి సంధ్య నుపాసించుటకై దానికి ముందే వెళ్లెనని సూచితము. ఇతి=ఇట్లు, ఉక్త్వా=చెప్పి, అన్తఃపురీభిః=అంతఃపురమందు నియమింపఁబడిన చెలికత్తెంతో, పురః = స్తుతిపాఠకులయొక్క యెదుట, నిహితాం = ఉంచఁబడిన, మాణిక్యరోచిర్మయక్రోధావేగసరాగలోచనరుచా; మాణిక్య=పద్మరాగములయొక్క, రోచిర్మయ=కాన్తిరూపమైన, క్రోధావేగ=దారిద్ర్యమునుఁ గూర్చిన కోపవశముచేతనో యనునట్లు, సరాగ = ఎఱ్ఱఁదనముతోఁ గూడిన, లోచనరుచా=నేత్రకాన్తిచే, (ననగా భూషణములయందలి కాన్తిచే నని యర్థము) దారిద్ర్యవిద్రావిణీం; దారిద్ర్య=పేదరికమును, విద్రావిణీం=తఱుమగొట్టునదియో యనునట్లున్న, మణ్డనమణ్డలీం=భూషణముల సమూహమును, సూతాః=స్తుతిపాఠకులు, పరిదధుః=తమశరీరమునందు దాల్చిరి.

సమాసములు :

ప్రాతర్వర్ణనయా - ప్రాతః వర్ణనా = ప్రాతర్వర్ణనా, తయా = ప్రాతర్వర్ణనయా.

నిజవపుర్భూషాప్రసాదాన్ -నిజం చ వపుశ్చ = నిజవపుః, నిజవపుషః భూషాః=నిజవపుర్భూషాః, నిజవపుర్భూషా ఏవ ప్రసాదాః=నిజవపుర్భూషాప్రసాదాః, తాన్=నిజవపుర్భూషాప్రసాదాన్.

మణ్డనమణ్డలీం - మణ్డనానాం మణ్డలీ=మణ్డనమణ్డలీ, తాం=మణ్డనమణ్డలీం.

మాణిక్యరోచిర్మయ క్రోధావేగసరాగ లోచనరుచా - మాణిక్యానాం రోచీంషి=మాణిక్యరోచీంషి, మాణిక్యరోచిషాం రూపం యస్యాః సా= మాణిక్యరోచిర్మయీ, క్రోధస్య ఆవేగః=క్రోధావేగః, రాగేణ సహ వర్తన్త ఇతి = సరాగాణి, సరాగాణి చ తాని లోచనాని చ=సరాగలోచనాని, సరాగలోచనానాం రుక్ = సరాగలోచనరుక్, క్రోధావేగేన సరాగలోచనరుక్=క్రోధావేగసరాగలోచనరుక్, మాణిక్యరోచిర్మయీ,

నిర్గమః=మేడనుండి వెలుపలికి వచ్చుట గల్గిన, భూపతిః=నలమహారాజు, స్వర్గఙ్గామ్బుని; స్వర్గఙ్గా=ఆకాశగంగయొక్క, అమ్బుని = ఉదకమునందు; కృతదినారమ్భాప్లుతిః,కృత=చేయఁబడిన,దినారమ్భ= ప్రాతఃకాలమందలి, ఆప్లుతిః=స్నానము గలవాడై, ప్రియాయౌతుకప్రాప్తం; ప్రియా=ప్రియురాలగు దమయంతియొక్క, యౌతుక = వివాహకాలమందలి యరణముగాఁ, ప్రాప్తం=లబ్ధమైన, అతిపుష్పకం= పుష్పకవిమానము నతిశయించిన, రథం=రథమును, అధిష్ఠాయ= ఎక్కి, ఆనన్దాత్=ఆనందమువలన దమయంతితోటి సమాగమమువలని సంతోషముతో, ఆగచ్ఛన్ = తిరిగివచ్చుచున్నవాడై, ఉషః = వేకువయందు, భణతాం=అట్లే వర్ణించుచున్న, వన్దినాం=స్తుతిపాఠకుల యొక్క; దృశాం=నేత్రములకు, ఆతిథ్యం=విషయమును, క్షణం= కొంచెముకాలము భవనములోపలికిఁ ప్రవేశించుటకు పూర్వమువరకును, ఆనశే=పొందెను, అనగా వారిచేఁ జూడఁబడెనని యర్థము. కావుననే నలుడు స్నానమునకై వెళ్లుటవలన, పూర్వశ్లోకమునందు దేవియగు దమయన్తియే వందులకుఁ బారితోషికము నిచ్చెనని చెప్పఁబడినది.

సమాసము :

ఆతిథ్యం- అతిథేః భావః=అతిథ్యం, తత్=ఆతిథ్యమ్.

స్వర్గఙ్గామ్బుని- స్వః గఙ్గా=స్వర్గఙ్గా, స్వర్గఙ్గాయాః అమ్బు, స్వర్గఙ్గామ్బు, తస్మిన్=స్వర్గఙ్గామ్బుని.

కృతదినారమ్భాప్లుతిః- దినస్య ఆరమ్భః = దినారమ్భః, దినారమ్భే ఆప్లుతిః = దినారమ్భాప్లుతిః, కృతా దినారమ్భాప్లుతిః యేన సః = కృతదినారమ్భాప్లుతిః.

భూపతిః- భువః పతిః=భూపతిః.

అతిపుష్పకం- పుష్పక మతిక్రాన్తః=అతిపుష్పకః, తం=అతిపుష్పకం.
ప్రియాయౌతుకప్రాప్తః - ప్రియాయాః యౌతుకం = ప్రియాయౌతుకం, ప్రియాయౌతుకే ప్రాప్తః = ప్రియాయౌతుకప్రాప్తః, తం=ప్రియాయౌతుకప్రాప్తం.

అవరాగతైః- అవర మాగతాః=అవరాగతాః, తైః=అవరాగతైః.
అవిదిత ప్రాసాదతో నిర్గమః- ప్రాసాదతః నిర్గమః = ప్రాసాదతో నిర్గమః, న విదితః=అవిదితః, అవిదితః ప్రాసాదతో నిర్గమః యస్య సః=అవిదితప్రాసాదతోనిర్గమః.

భావము :

దమయంతి స్తుతిపాఠకులకుఁ బారితోషికము నిచ్చిన పిదప స్నానమునకై నలుడు భవనము వెలుపలికి పోయిన తర్వాత వచ్చినట్టి వైతాళికులకు తెలియకుండ వెలుపలికి వచ్చిన నలమహారాజు గంగా ప్రవాహమునందుఁ బ్రాతః స్నానము గావించినవాఁడై, ప్రియురాలగు దమయంతియొక్క వివాహకాలమందర్పణముగా సంపాదింపఁబడినట్టిదియు పుష్పకవిమానమును మించినదియు నగు తేరునెక్కి, దమయంతితో సమాగమము గల్గుననెడి యాశచే నేర్పడిన యానన్దము వలనఁ దిరిగి వచ్చుచున్నవాఁడై తాను భవనములోపలికిఁ బ్రవేశించునంతవరకు ప్రభాతకాలమును వర్ణించెడి వైతాళికుల దృష్టియందుఁ బడెను. ॥౬౬॥

శ్లో. శ్రీహర్షం కవిరాజరాజిమకుటాలఙ్కారహీరః సుతం
శ్రీహీరః సుషువే జితేన్ద్రియచయం మామల్లదేవీ చ యమ్.
ఏకాం న త్యజతో నవార్థఘటనా మేకాన్నవింశో మహా
కావ్యే తస్య కృతౌ నలీయచరితే సర్గోఽయ మస్మి న్నగాత్.
॥67॥

ప. వి. శ్రీహర్షం- కవిరాజరాజిమకుటలఙ్కారహీరః- సుతం-శ్రీహీరః-సుషువే- జితేన్ద్రియచయం-మామల్లదేవీ-చ- యం- ఏకాం- న- త్యజతః- నవార్థ ఘటనాం-ఏకాన్నవింశః-మహాకావ్యే-తస్య-కృతౌ- నలీయచరితే- సర్గః- అయమ్-అస్మిన్-అగాత్.

అర్థము: కవిరాజరాజిమకుటాలఙ్కారహీరః; కవిరాజ = కవిశ్రేష్ఠులయొక్క, రాజి=పఙ్క్తిలో, మకుట = శ్రేష్ఠులైనవారికి, అలఙ్కార=భూషణమైన, హీరః = వజ్రమణియగు, శ్రీహీరః=శ్రీహీరుడు, జితేన్ద్రియచయం=

జిత=జయింపఁబడిన, ఇంద్రియచయం = ఇన్ద్రియసమూహముగల్గిన, శ్రీహర్షం=శ్రీహర్షుడను పేరుగల, యం=ఏ, సుతం=కుమారుని, సుషువే=ఉత్పత్తి గావించెనో, మామల్లదేవీ చ = మామల్లదేవియను తల్లియు, యం=ఎవనిని, సుషువే=కనెనో, ఏకాం=ముఖ్యమైన, నవార్థఘటనాం = అపూర్వమగు సృష్టిని, న త్యజతః=విడువనట్టి, తస్య=శ్రీహర్షుని యొక్క, కృతౌ=కృతియైన, మహాకావ్యే=మహా కావ్యమైన, అస్మిన్=ఈ, నలీయచరితే = నైషధీయచరిత్రమునందు, ఏకాన్నవింశః=ఊనవింశమైన, స్వర్గః=సర్గ, అగాత్ =కడచినది.

సమాసము :

నవార్థఘటనాం- నవాశ్చ తే అర్థాశ్చ=నవార్థాః, నవార్థానాం ఘటనా= నవార్థఘటనా. తాం=నవార్థఘటనాం.
ఏకాన్నవింశః- ఏకేన న వింశః=ఏకాన్నవింశః. తక్కిన సమాసములు భావములు పూర్వశ్లోకములకు వలెనే గ్రహించునది. ॥62॥

ఇతి

శ్రీమదాత్రేయగోత్ర శ్రీముదాలి నృసింహశాస్త్రి తనూజ

విక్రమసింహపురీ వేదసంస్కృత కళాశాలా

భూతపూర్వప్రధానోపాధ్యాయ

శ్రీ సుబ్బరామశాస్త్రి

విరచితమగు

నైషధాంధ్రవ్యాఖ్యకు

ఊనవింశసర్గ

సమాప్తము.

॥శమ్॥

